# ఆంధ్రదీపిక

రచయితలు

"పండితరాయ" "బాలామర" "సాహిత్యచక్రవర్తి"

శ్రీ మామిడి వేంకటార్యులు

పరిష్కర్తలు

శ్రీ శుద్ధచైతన్యస్వాములవారు

ప్రకాశకులు

శ్రీ వాసవీ గ్రంథప్రచారణ సమితివారు

మచిలీపట్టణము

ప్రతులకు

శ్రీ వాసవీ గ్రంథ ప్రచారణ సమితి

మచిలీపట్టణము

L 7465

ఈ ఆంధ్రదీపిక కు సశేషామరకోశము అను మహోక గ్రంథమునకు కేంద్రప్రభుత్వమువారు 8250 రూపాయలు సబ్సిడీ యిచ్చిరి వీరికి మా సమితి - ధన్యవాదములు

Copy
25091
Hyderabad 500 044

విశ్వావసు - శ్రీరామనవమి

ప్రథమ ముద్రణము

వేయి ప్రతులు

1965

గ్రంథకర్త

శ్రీ మామిడి వేంకటార్యులు

[illegible] 1764 నిర్యాణము 1834

ఓమ్

# శ్రీ మన్మామిడి వేంకటార్యులవారి జీవిత సంగ్రహము*

ఆ॥వె॥ తెలుఁగు సీమయందు వెలుఁగు గోదావరీ
మండలమున మంచి వండితులకు
విలయ మగుచు సంపదల కాటపట్టుగా
'పాలకొల్లు' నాఁగఁ బ్రోలొకండు. 1

క॥ అందున్ ధనదాభ వణి
జ్మందారంబులకు నెలవు మామిడి కులమొ
ప్పుం దానధర్మములలో
ముందడుగిడు కామిసెట్టి మూలపురుషుఁడై 2

ఆ॥వె॥ విజయలక్ష్మియందు వేంకనార్యునకుద్భ
వించె "వేంకటార్య" విబుధుఁడందుఁ
జంద్రువలనఁ బాలసంద్రంబు వలెఁ బేరు
గాంచి మించె వితవి కతనఁ గులము 3

గీ॥ నిర్మలులె యిర్వురును గణనిధులె సర్వ
విచ్ఛిరోధార్యులే యవివేకతిమిర
హరణశౌండులె, కాని చందురునకట్లు
వంక లే దీతఁడతి విష్కళంకమూర్తి 4

మూర్చి పదియాఱు-వేదర్తు మౌని విధు వి
భాసి [illegible]బ్దమునఁ(1764)బుట్టి బాలుఁడీతఁ
డెల్ల [illegible]లను సంతసిల్లఁజేసె,
ము[illegible] ఒన్నదిన మల్లె యొప్పఁగాదె 5

వాపికూపతటాకముల్ విలిపి, విప్రతోౖ[illegible] [illegible],
ద్వ్యపాకమ్ము లొనర్చి. దాతలయి, యే[illegible] మే
లౌ పుణ్యంబె [illegible]న విఖ్యాపిర్భు[illegible] వా
నతఁడుద్దీపించెఁ జిన్న[illegible] 6

రచించిన (సం. 1929న ముద్రిత
న[illegible] బడి వ్రాయబడినది.

మ తగు కాలమ్మున సంస్కృతుల్ వదివి మేధాశాలి యాతండు శ్రీ
బగళోపాసననో గుహేశకృపనో ప్రాగ్జన్మ భాగ్యోదయ
ప్రగతిం జేసెనొ దేశికాళి యనుకంపాశ్రీనొ వే నేరిచెన్
నిగమంబుల్ స్మృతులభ్యసించె బహుమానించెఁ గళల్ శాస్త్రముల్ 7

ఆ॥వె యుక్తకాలమందు నుద్వాహమై సువ
ర్లక్ష్మియందు స్వగృహలక్ష్మియందు
సుతచతుష్టయంబు సుత గల్గ ఋణవిము
క్తుండు నాయె గూకుమందు నాయె 8

సీ॥ అమరకోశము ధారణము సేసి యింతప్డె
బాలామర ఖ్యాతి లీల దాల్చె
సాహితీప్రియులు ప్రశంసింప సాహిత్య
చక్రవర్తి మహాయశము గడించె
ప్రతిభమై విరచించి ప్రౌఢనిఘంటువుల్
పండితరాయ లన్ ప్రథ వహించె
కోరి శ్రీవిక్టోరియారాణి యిడు వేయి
దీనారముల బహుమాన మందె

గీ॥ గ్రామదొర మున్నుగా గల ప్రాజ్ఞజనుల
మన్ననల గనె పేర్గన్న చెన్ననగర
పండితులలోన నగ్రగణ్యుండు నాయె
మేటి వేంకటబుధుడు మామిడి కులుండు 9

ఉ అష్టశతావధానముల నద్భుతరీతి నొనర్చుచున్ మహా
కష్టములైన ప్రశ్నలడుగన్ సభయందున పృచ్ఛకుల్ తదీ
యేషమె తీర్చు వేంకటబుధేంద్రుడు మామిడి వంశ్యుఁ డెంత వి
దుష్ట కవిత్వ మంచు విబుధుల్ తను మెచ్చి బహూకరింప గన్. 10

శా॥ సంసారంబిటు సౌఖ్యదాయకముగా సాగంగ
మాంసన్ గాలముఁ బుచ్చు నా బుధున కిమ
హం సోఽహమ్మను ధ్యానవేళ నొకనా డన్నాత్మ
ధ్వంసంబంద గనేల వైదికకృతుల్ వైశ్యుల్ ద్విజమ్ముల్ గవా

ఉ దీని విచారమున్ సలిపి ధీరులతో నెటు వైశ్యజాతిలో
మానిత వేదసంస్కృతులు మాసెనొ తేలెదు దాఁక నిద్దురన్
బోనని గట్టి పట్టుదల బూని సహాయులు లేమి స్వస్థలిన్
జ్ఞాని యతండు చేరె నిజసంఘము స్వాగతమీయ బందరున్ 2

ఉ బందరు సుప్రసిద్ధమగు పట్టణ మందలి వైశ్యజాతిలో
గొందఱు సంస్కృతప్రియులు గొందఱు వైదికధర్మతత్పరుల్
కొందఱు పండితుల్ కవులు కొందఱు కొందఱు ధీరు లంట నా
నందము జెంది యాతఁడు కనంగలిగెన్ జయలక్ష్మి ముంగలన్ 3

క ద్విజులకె వేదోక్తంబులు
ద్విజశబ్దార్థంబు ధరణిదేవులు భూమీ
భుజులున్ వైశ్యులు గాఁగ వ
ణిజులకు లోపింపనేల నిగమోక్తవిధుల్ 4

శా అన్యాయంబిది యంచు న్యాయసభలం దామ్నాయ ఘంటాపథా
ధ్వన్యుల్ నిండినచోట రచ్చల వివాదం దేర్పడంగా మహో
పన్యాసంబు లొనర్చుచున్ గెలిచి స్వప్రత్యర్థులన్ వెండియున్
మాన్యుండీతఁడు నిల్పె వైశ్యులకు నామ్నాయోక్త సంస్కారముల్ 5

క పంచశిఖ లిడుచు బాలుర
కంచితగతిఁ దా బురోధ యయి వడుగులు చే
యించె నిత దల్లరుల కే
తెంచిన కుటిలుల నెదిర్చి ధీరత మెఱయన్ 6

మ ప్రతినం బూనె స్వజాతి బాదుకొను దౌర్భాగ్యంపు టాచారమున్
నిత గావింప స్వజన్మదేశ సుఖమున్ వీడెన్ బరావాసమే
గతి గాఁగన్ మసలెన్ వ్యయించె ధనమున్ గష్టాలకుం బాల్పడెన్
మతిమన్ముఖ్యుఁడు వేంకటార్యుఁడు స్వధర్మస్థాపనాచార్యుఁడై 7

తమ యత్నంబిటు వ్యర్థమై చెడఁగ బ్రత్యర్థుల్ మహేర్ష్యాళువుల్
క్షమ గోల్పోయి తదీయ పుస్తక విమర్శల్ సల్ప నవ్వానికిన్
గ్రమమౌ నుత్తరమిచ్చె బండితుఁడు తత్కార్యంబు తత్కీర్తికే
గమకం బాయెను సత్ఫలంబు లిడ నెక్కాలంబునన్ దుష్కృతుల్ 8

గీ॥ బందరుపురీ వసద్వైశ్యబృంద మిట్లు
సాయపడి యెల్ల విధముల జయము గూర్ప
వేంకటార్యుండు శిష్టజీవితము వటనె
కడపె హాయిగ స్వీయులు గారవింప 9

గీ॥ ద్విజులగుట వైశ్యులకు వేదవిహిత సంస్కృ
తులను వెలయించె బూజించె బలుకు బోటిఁ
గృతిసుమంబుల వీక్షించె సుతుల వృద్ధి
మించు కీర్తి గడించె మామిడి కులుండు 20

గీ॥ శ్రీమదాత్మూరి లక్ష్మీనృసింహసోమ
యాజివైశ్యసమాజ మీ యనఘు కృతుల
గర్భమున దాల్చి కాపాడె నర్భకులను
గన్న తల్లి విధంబుగా నెన్ని యేండ్లో 21

సీ॥ గణ్యమౌ శబ్దార్థకల్పతర్వాఖ్య కో
శ మ్మాంధ్రదీపికా సాధుకృతియు
ఆంధ్రలక్షణము పేరలరు లక్షణశాస్త్ర
మలఘు రేఫంబుల దెలుపు కృతియు
తన పేరితో వెలసిన వ్యాకరణము వి
నూత్నమౌ పర్యాయరత్నమాల
శ్లాఘనీయ విశేషశబ్ద చింతామణి
యమరకోశంబున కనతి వివృతి

గీ॥ వైశ్యధర్మప్రకాశికా ప్రకటితార్య
తత్కులాచారబోధి సుధామణియును
మొదలుగా గల కృతిరత్నములు జనించె
నమల వేంకటబుధ కలశాబ్ధియందు 22

గీ॥ వీని వాసవి సమితియే వెలయ జేయు
తలఁపుతో మచ్చునకుఁ దొలుదొలుతగా బ్ర
కాశిత మొనర్చె శబ్దార్థకల్పతరువు
శుద్ధచైతన్యయతి పరిశోధకు డుగ 23

గీ ఆంధ్రదీపిక రెండవదందు వేంక
టార్య జీవితమును సంగ్రహముగ వ్రాయ
నడిగె నను శుద్ధచైతన్య యతివరుండు
మాకు *మిత్రుండు పూర్వాశ్రమమ్మునందె 24

ఉ ఈ యతివర్యు వాంఛితము నేనెటు తీర్పక యుందు నక్కటా
కాయము జాడ్యపీడితము గావున వించుక సంశయించితిన్
వ్రాయఁగ లేఖినిం గొన నపారముగా నది సాగె సాయమై
శ్రీయుత శుద్ధచిద్యతివరేణ్యు డె యీ పని నిర్వహించెనో 25

గీ ఏతదుత్తమకోశ విఖ్యాతనిధుల
జ్ఞానభక్తి విరాగాద్యనూనమణులు
కొల్లగానుండె బుధులేఱుకొను డు సాంద్ర
చంద్రికాచ్ఛాయ గల్పద్రుశాఖనీడ 26

ఇట్లు
కవిశేఖర, శతావధాని
పళ్లె పూర్ణప్రజ్ఞాచార్యులు

7-4-65
గుంటూరు

ఆచార్యులవారికడ నేను పూర్వాశ్రమమున భారవికావ్యమును వైయాకరణసిద్ధాంతకౌముదిని కొంత కొంత చదువుకొని యుంటిని శిష్యుడు పుత్రసముడు ఐనను ప్రాప్తే తు షోడశే వర్షే పుత్రం మిత్రవదాచరేత్ అనెడి సూక్తి ననుసరించి ఆచార్యులవారు నన్ను మిత్రుడనిరి
— స్వామి

# గ్రంథప్రాశస్త్యము

అకారాద్యక్షర క్రమమున గూర్చిన అన్ని తెలుగు నిఘంటువులకు ఈ యాంధ్రదీపిక తల్లి యనిన అతిశయోక్తి కాజాలదు.

1. ఎ. డి. కాంబెలు అను నాంగ్లపండితుని తెలుగు–ఇంగ్లీషు నిఘంటువు, 2. బ్రౌనుదొర కూర్చిన బ్రౌణ్యము (తెలుగు–ఇంగ్లీషు నిఘంటువు), 3. లక్ష్మీనారాయణీయము (అచ్చాంధ్ర నిఘంటువు), 4. శబ్దార్థచంద్రిక, 5. ఆంధ్రవాచస్పత్యము, 6. శబ్దార్థదీపిక (ఈ మూడు మిశ్రాంధ్ర నిఘంటువులు) ఇవి ఆంధ్రదీపికా సాహాయ్యమును పొందిన నిఘంటువులన్న సంగతి ఈ నిఘంటువుల కర్తలు తమ నిఘంటువుల పీఠికలలో వ్రాసిన దానినిబట్టి సుస్పష్టమే.

వావిళ్ల నిఘంటువు, శబ్దరత్నాకరము, సూర్యరాయాంధ్ర నిఘంటువు– ఇవి ఆంధ్రదీపికా సాహాయ్యమును పొందినట్లు వితద్గ్రంథ కర్తలు తెలుపలేదు. ఐనను పైనిపైని అంతస్తులకు క్రిందిక్రింది అంతస్తులవలె ఉత్తరోత్తర నిఘంటువులకు పూర్వపూర్వ నిఘంటువు లాధారములు గావున కొంచెమో గొప్పయో ఆధునికనిఘంటువులు బ్రౌణ్య నిఘంటు సాహాయ్యమును తప్పక పొందియే యుండును. ఆ బ్రౌణ్యము ఆంధ్రదీపికను సహాయముగా గొనినది గావున అన్ని నిఘంటువులకును సాక్షాత్తుగాగాకున్నను పరంపరగానైనను ఆంధ్రదీపిక ఆదర్శప్రాయము ఆధారమునై యున్నదన్న సంగతిని ఒప్పుకొనక తప్పదు గావున అన్ని నిఘంటువులకు ఆంధ్రదీపిక తల్లి యనవలెను. తల్లిపోలిక బిడ్డలయందు గనబడునట్లు అన్ని నిఘంటువులయందును ఆంధ్రదీపికలోని పదములు యథాతథము కొన్ని, *కొలది మార్పులతో కొన్ని కనబడుచున్నవి. ముద్రితమయిన ఆంధ్రదీపిక యొకటి గలదు. అది కొద్దిమార్పులుగలిగి చాలవఱకీ యాంధ్రదీపికను బోలియేయున్నది. వ్రాతప్రతిలోగల చాల పదములు ముద్రితప్రతిలో లేవు. ఆంధ్రదీపిక–వ్రాతప్రతి యొకటి పశ్చిమ

* పర్వతమునకు కొండయని. ఉదకమునకు జలమని. ఏనుగునకు గజమని, లతకు తీగెయని, తీగెకు లతయని సంగ్రహముగా నున్నవానిని విస్తరించియు, విస్తృతముగా నున్నవానిని క్షిప్తపఱచియు ఇప్పటి నిఘంటువులలో కొన్ని యర్థములు గన్పట్టుచున్నవి.

గోదావరిజిల్లాలోని "రాయకుదురు" గ్రామమున శ్రీ వట్లూరి జమీందారుగారి గృహమున గలదు. మఱొకటి రాజమండ్రి-శ్రీగౌతమీ విద్యాపీఠమున నున్నట్టు తెలిసినది. ఇంకను అనేకులయొద్ద ఈ వ్రాత ప్రతు లుండియుండును. మాకు లభించిన ప్రతి బందరు శ్రీ ఆత్మూరి లక్ష్మీ నృసింహసోమయాజి వైశ్యసమాజము వారిచే వారి లైబ్రరీ యందు కాపాడబడియున్నట్టిది. దానినే మేము సంస్కరించి ఏతద్గ్రంథ రూపమున ముద్రింపించితిమి.

## అచ్చాంధ్ర మిశ్రాంధ్ర నిఘంటువులు

| | |
|---|---|
| చౌడప్ప సీసపద్యనిఘంటువు | ఆంధ్రపదాకరము |
| శ్రీవేంకటేశాంధ్రము | ఆంధ్రపద పారిజాతము |
| ఆంధ్రనామసంగ్రహము | లక్ష్మీనారాయణీయము |
| ఆంధ్రనామశేషము | శబ్దరత్నాకరము |
| సాంబనిఘంటువు | శబ్దార్థచంద్రిక |
| ఆంధ్రభాషార్ణవము | శబ్దార్థదీపిక |

## సంస్కృతనిఘంటువులు

| | |
|---|---|
| అమరకోశము | శబ్దార్థకల్పతరువు (మేము ముద్రింపించినది) |
| త్రికాండశేషము | శబ్దార్థచింతామణి |
| నానార్థరత్నమాల | తారానాథవిరచిత |
| విశ్వనిఘంటువు | వాచస్పత్యము |
| మేదినీకోశము | హారావళి |
| శబ్దకల్పద్రుమము | |

వ్రాతప్రతిలోలేని కొన్నిపదములను ఈ నిఘంటువులలోనుండి యిందు చేర్చియున్నాము. వృద్ధయయినతల్లికి పెద్దవారైన బిడ్డలవలె ఈ యాంధ్రదీపికకు ఇప్పటి ఆంధ్రనిఘంటులు ఇంచుక అక్కఱకువచ్చెను. ఎవడో పోకిరి వ్రాతప్రతిలో అక్కడక్కడ కొన్ని బూతులు వ్రాసియున్నాడు. పదములను వర్గాంతరములలోజేర్చి వ్యత్యస్తము చేసియున్నాడు. "అంసకూటము"ను "హంసకూటము"అని. ఇత్యాదులు. వర్గ ద్వితీయ చతుర్థాక్షరములను ర-ఱ లను సైతము వ్యత్యస్తముల గావించెను. అట్టివానిని చాల కష్టపడి సవరింప వలసి వచ్చెను.

అన్ని నిఘంటువులలోను దోషములుండియేయున్నవి యథాశక్తి వానిని సవరణచేసి యిందు చేర్చుకొంటిని సంస్కృతనిఘంటువులలోని పదములు కొన్నిమాత్రము ఇందుగలవు చాలవఱకు అన్నిపదములను అన్ని అర్థములను విపులముగ—విశదముగ—సమగ్రముగ—మేము ముద్రింపించిన శబ్దార్థకల్పతరువునందు జూడదగును

తల్లిదండ్రులకంటె బిడ్డలు కొన్నికొన్ని విషయములలో ప్రాజ్ఞులయ్యును తల్లిదండ్రులయందు సదా కృతజ్ఞులు వినయవిధేయతలు గలవారును అయియేయుండవలెను దశరథునియెడ రామచంద్రునివలె. ఆధునిక నిఘంటువులు (శబ్దరత్నాకరము వావిళ్ల నిఘంటువు సూర్యరాయాంధ్రనిఘంటువు) కొన్ని కొన్ని విషయములలో వైశిష్ట్యము గలిగినవియయియున్నను తల్లియయిన ఆంధ్రదీపికయందు కృతజ్ఞములయియుండవలెను అన్ని తెలుగు నిఘంటువులును సహాయకగ్రంథములలో ఆంధ్రదీపికనుచూపి తమ సహృదయతను ప్రకటించుకొనినవి అధికమగుగాక అల్పమగుగాక స్వల్పమగుగాక సాహాయ్యమది యెట్టిదయినను సాహాయ్యమేయగును బ్రౌను దొరగారి తెలుగు-ఇంగ్లీషు నిఘంటువు సాయపడలేదని ఆధునికమయిన యే పెద్ద నిఘంటువయినను అన సాహసింపగలదా? ఆ బ్రౌనుదొర తననిఘంటువులో ఆంధ్రదీపికను శబ్దార్థకల్పతరువును ఏతద్గ్రంథకర్తలయిన శ్రీ మామిడి వెంకయ్యగారిని స్మరించియు వ్రాసియు తన సహృదయతను చాటియున్నాడు అదిగదా సహృదయత మఱియు సుహృదయతయు

## ధ న్య వా ద ము లు

పూర్వము విక్టోరియా ప్రభుత్వమువలెనే యిప్పటి మన కేంద్రప్రభుత్వమువారును ఈ యాంధ్రదీపికకును ఏతద్గ్రంథకర్తృ కృతమగు పశేషామరకోశ మనెడి మఱొక గ్రంథమునకును 8250 రూపాయలు సాహాయ్యమొనర్చి ఏతద్గ్రంథ ముద్రణమునకు ప్రధానోపకారకులయి యున్నారు గావున వీరికి శ్రీ వాపవీసమితి ధన్యవాదము లర్పించుచున్నది నేమను

## కృ త జ్ఞ త

మేము వెలువఱిచియున్న శబ్దార్థకల్పతరు ముద్రణమువలెనే యీ నిఘంటు ముద్రణమును గుంటూరుపుర వాస్తవ్యులు సంపన్నులును వదాన్యులును నిత్యము గాయత్రీజప దేవతార్చనాది వేదోక్త

కర్మానుష్ఠానమహితులును ఔపనిషదతత్త్వాన్వేషణాసక్తులునైన శ్రీ చక్కా సుబ్బారావుగారు, శ్రీ కర్పూరపు వేంకటనారాయణగారు, శ్రీ కన్యకాపరమేశ్వరీ సత్రమువారు,మఱియు ప్రార్థనాసంఘ సభ్యులు-వీరి యౌదార్యముతో నిశ్చింతముగా పూర్ణము చేయగలిగితిని.

కల్పతరు పరిష్కరణమునవలెనే ఏతద్గ్రంథ పరిష్కరణమునను మిత్రుడు "న్యాయవేదాంతశిరోమణి" శ్రీనారాయణమూర్తి సహాయుడాయెను. వీరెల్లరియెడ వాసవీసమితి పక్షమున, నా పక్షమునను సదా కృతజ్ఞుడనయి యుండుటయేకాక వీరల కితోధికముగా శ్రేయః ప్రేయముల గూర్చును గాక యని మదిష్టదైవతమగు శ్రియఃపతిని ప్రార్థించుచున్నాను.

శబ్దార్థకల్పతరువువలె ఈ గ్రంథముగూడ అకారాద్యక్షరాను క్రమముతో బాటు కకారాది ప్రాసబద్ధముగా నుండి యించుక రచనా వైలక్షణ్యము గలిగి యున్నది. పదములకు అర్థములు వ్యావహారిక భాషలో వ్రాయబడియున్నవి. ఆంధ్ర భాషావైదుష్యముగాని గ్రంథ పరిష్కరణ సామర్థ్యముగాని ముద్రణ కార్యనిర్వహణశక్తిగాని నాకు లేకున్నను పెద్దలు సమర్థులైనవారు పూనుకొననందున సమితిమిత్రుల సదాశయము ననాదరింపక యీ భారమును శిరసావహించి యథా మతి యథాశక్తి గ్రంథమును పరిష్కరింపబూని హరికృపచే నేటికి కార్యక్రమమును సంపూర్ణము గావింపగలిగితిని. "యదత్ర సౌష్ఠవం కించిద్వేంకటార్యస్య నో మమ। యదత్రాసౌష్ఠవం కించిత్తన్మమైవార్యకస్య న॥" అని తెలుపుచు 'హంసో యథా క్షీర మివాంబుమిశ్ర'మ్మనెడి సూక్తిని స్మరించి పురోభాగులుగాక గుణగ్రహణశీలురయ్యెదరుగాక యని విబుధులను సవినయముగ ప్రార్థించుచున్నాను.

ఓం తత్ సత్

మకాము :
గోసంరక్షణసంఘము
గుంటూరు. 7-4-1965

ఇట్లు
శుద్ధచైతన్యస్వామి

## ఇష్టదేవతావందనము

వందే వందారుసందోహమందారం గిరిమందిరమ్ ।
కుందేందుసుందరం దేవం నందనందనవందితమ్ ॥

ఉ॥ శ్రీజగదీశ్వరు న్నిగమసేవితు సేవకసేవధిన్ హృదం
భోజమునందు నిల్పి మతిపుష్పము పాదమునందుఁ గొల్పి వి
భ్రాజితభక్తి సల్పి సుకరంబుగఁ గొల్చెద నిన్ను విశ్వమూ
ర్తీ జగతీసతీరథ రతీసుదతీశహృతీ సతీపతీ. ॥౧॥

చ॥ పరమకృపామతీ సుజనభక్తతతీ నిగమాంతసన్నుతీ
సరసశరాకృతీ వృషభచారుగతి ద్యుపదీసరస్వతీ
భరణసదారతీ విశదపాదధృతీ సుకృతీకృతాదృతి
స్థిర జగతీసతీరథ రతీసుదతీశహృతీ సతీపతీ. ॥౨॥

చ॥ శరణని మ్రొక్కెద న్మదల చారుమదీయహృదంబుజాంతరాం
తరగురుకర్ణికాప్రకటితారకతారనవాసనాంచిత
స్ఫురదగజోపగూహననిపూరితభూరితరోత్సవాప్త నిన్
స్థిర జగతీసతీరథ రతీసుదతీశహృతీ సతీపతీ. ॥3॥

క॥ త్వష్ట్రాభివందితపద సా
రాష్ట్రాంచద్గానగోల రాజమకుట సా
రాష్ట్రికకంఠా శ్రేయో
రాష్ట్రప్రద పాలకొలని రామేశ శివా. ॥౪॥

క॥ కృత్స్నామరవందిత శ
శ్వత్స్నపనప్రియ మహేశ సర్వగ సేవా
కృత్స్నిగ్ధదయాకరణ స
రత్స్నేహా పాలకొలని రామేశ శివా. ॥౫॥

క॥ ఉద్ధ్వస్తత్రిపురకుహూ
నిర్ధ్వాంతా నీలకంఠ నిర్మలనిలయా

క్రేద్ధ్వానాట్టహాసనగో
రాద్ధ్వజ శ్రీపాలకొలని రామేశ శివా. ॥౬॥

వాఃపతితూణా వేదవ
చఃపరిమాణాతిదూర శశధరదహనా
హాఃపనయన మునిహృదయస
రఃపద్మా పాలకొలని రామేశ శివా. ॥౭॥

నేను మామిడివంశాంబునిధివిధుండ
సూరనార్యాయు పౌత్రుండ సుజనహితుఁడ
వేంకనార్యుని పుత్రుండ వినుతయశుఁడ
వేంకటార్యసమాఖ్యచే వెలయువాఁడ. ॥౮॥

నా యొనర్పంబూనిన విన్నపం బవధరింపుము సంస్కృతశబ్దంబులు పర్యాయంబులు దెలియుటకై తొల్లి యమరసింహుం డొనర్చిన నామలింగానుశాసనత్రికాండంబు వేయునాలు నూఱు శ్లోకంబులలో విశేషపర్యాయంబులు నక్కడక్కడ ఫక్కికలు పూర్ణంబు లౌటకు నేను రెండువేల శ్లోకంబులు గూర్చి యంతయు మూఁడువేలు నాలు నూఱు శ్లోకంబులకు విశేషశబ్దచింతామణి యను వ్యాఖ్యానంబు రచియించి యా పిమ్మట సంస్కృతశబ్దంబులకు నానార్థములు దెలియుటకు పదునాలుగు నిఘంటు లేకీభావంబు చేసి వానియందుఁ గల శబ్దంబులు సంకేతరూపంబుగాఁ గూర్చి ముప్పదియైదు కాండంబులు మూఁడు భాగంబులుగా శబ్దార్థకల్పతరువను గ్రంథం బొనర్చి యున్నంత నస్మన్మిత్రులు విద్వజ్జనంబులుంగూడి యాంధ్రంబున పెక్కు నిఘంటులు లేవనియు నాంధ్రనామసంగ్రహంబు మిక్కిలి క్లిష్టంబనియును నీవు నన్నయభట్టకృతాంధ్రశబ్దచింతామణివ్యాకరణంబును తద్వివేచకంబులగు నహోబల పతీ(పండితీ) యాదిగ్రంథంబులు నాథర్వణవ్యాకరణంబు నాంధ్రకౌముదీవ్యాకరణంబు వికృతిచంద్రికావ్యాకరణంబు నప్పకవీయంబు మొదలగు ఛందోగ్రంథంబులందు పరిచితి గలవాఁడవు గావున నీ

యాంధ్రంబున సకలశబ్దంబులు సంకేతరూపంబులుగాఁ గూర్చి యేకార్థ నానార్థంబు లేర్పడునట్లుగా నొక గ్రంథంబు నిర్మింపుమని యుపదేశించు టంజేసి వారి యనుమతి యంగీకరించి యుండునంత స్వప్నంబున మద్గురు స్వామి దర్శనంబిచ్చి నీవు సేయు నుద్యోగంబు సమీచీనం బస్మదధిష్ఠ కరంబని యానతీయుడు నదియ గుహేశ్వరుండవగు నీ యనుగ్రహం బుగా గ్రహించి యాంధ్రశబ్దజాలసంకేతరచనాచాతురీధురీణంబగు నీ యాంధ్రదీపికానామకగ్రంథంబు సేయ సమకట్టితి సంకేతంబెట్టెదనిన సకలశబ్దంబులు నాద్యక్షర క్రమంబుచేత కూర్చఁబడుచున్నవి *

* ఇట అరటావు పరిమితి గల 12 పుటలలో వ్యాకరణవిషయములు కొన్ని వ్రాయబడి పిమ్మట అకారాదిగా గ్రంథ మారంభింప బడినది ఈ వ్యాకరణ విషయములొక చిన్న గ్రంథముగా ప్రకటింప దలంపు గలదు —స్వామి

# సంజ్ఞలు

అ క్రి అకర్మకక్రియ
అప అపదము
అప్ర అప్రసిద్ధము
అవ్య అవ్యయము
ఇం ఇంగ్లీషు
ఉప ఉపపదము లేక ఉపసర్గము
క్రి విశ క్రియావిశేషణము
గ్రా గ్రామ్యము
ద్రు ద్రుతము
ప్రే ప్రేరణము
బ బహువచనము
మి మిశ్రము
మొ మొదలైనది
రూ రూపాంతరము
వా వాడుక

వ్య వ్యవహారము
విశ విశేషణము
స సర్వనామము
సం సంస్కృతము
స క్రి సకర్మక క్రియ
హిం హిందుస్తాని
పర్యాయ పదము
భిన్నార్థకము
[ క్రింది పంక్తియొక్క శేషము
† చెట్టు చేమ మొ
? సంశయాస్పదములు లేదా (పూర్వకవి ప్రయోగములున్నను) వ్యాకరణవిరుద్ధములైన పదములు అర్థములును ( అక్షోహిణి ప్రౌఢిమ అను మొ*)

గ్రంథము మొత్తము చాలవఱకు దేశ్యములతోను విశేష్యములతోను నిండి యున్నందున ఎట్టిసంజ్ఞ ఉండని పదములు దేశ్యములు విశేష్యములు నని యెఱుగ దగినవి

---

* భద్రం కర్ణేభిః అక్షభిర్యజత్రా అనెడి శ్రుతివాక్కులవలె త్రియంబకం దదర్శ అనెడి ఋషి వాక్కులవలె అక్షోహిణి ఇత్యాది ప్రయోగములు నిరంకుశులయిన మహాకవులకే చెల్లునుగాని మనబోటివారి కట్టి నిరంకుశత తగదు మనము వ్యాకరణ విరుద్ధముగా పదప్రయోగము గావించిన ప్రత్యవాయమునకు లోనయ్యెదము

పరిష్కర్త—స్వామి.

# ఆంధ్రదీపిక

## అ

అ సం విష్ణువు బ్రహ్మ శివుడు ఓంకారము లోని మొదటిమాత్ర విశ్వుఁడనఁబడెడి స్థూలదేహాభిమానియగు జీవుడు వైశ్వానరుఁడు విరాట్టు ఒక భగవద్విభూతి అక్షర సమామ్నాయము నందలి మొదటి యక్షరము అవ్య శీఘ్రత వెంటనే ఆక్షేపము నిషేధము

అ సం అవ్య సాదృశ్యము అభావము అన్యత్వము అల్పత్వము అప్రాశస్త్యము వ్యతిరేకము విరోధము ఇవటి అకారము నకారము లోపింపగా వచ్చినట్టిది

అ ఇని తర్వాతి యక్షరమునకు ద్విత్వము పుట్టించి తచ్ఛబ్దార్థకమగును అక్కాలము అకోమలి అగ్దేశము అని)

అ అవ్య ఆశ్చర్యము ప్రార్థనార్థక క్రియలపై అనుప్రయుక్తమగునది అంగీకారము ప్రశ్న లేమి తనంతట బొత్తిగా ఎవి మాత్రము నిశ్చయార్థకము అర్జును డసుమ్మ అని

అఆలు బ అ ఆ లను రెండక్షరములు అచ్చులు

అంక ప్రక్క పార్శ్వము అణక

అంకంబువాఁడు రాజముద్రాధారి

అంకకాఁడు మి విణ మచ్చరీఁడు కళంక సహితుడు హారము గలవాఁడు

అంకకారము సం విణ పోరుసలుపునది ప్రతిఘటించునది ఔపమ్యవాచకము

అంకచండాలము రోత

అంకణము తొట్టికట్టు కక్ష్య నలుచదరపుచోటు రెండు దూలముల మధ్య ప్రదేశము

అంకన సం స్తుతి

అంకనము ఆనవాలు సం అంకవేయుట గుఱుతువేయుట ముద్రవేయుట అచ్చుపొడుచుట స్తుతించుట

అంకపాలి ళి సం ఆలింగనము కౌఁగిలి దాది వేదిక ఒకగంధద్రవ్యము బొమ్మ ఒడి తొడ పైభాగము

అంకపరము సం పీఠమువలె నుండెడు తొడ పైభాగము

అంక కాపొంకములు బ కోపము విరోధము శీఘ్రము అధికము విణ ఉగ్రము

అంకమాలికలు సం బ స్తుతులు

అంకము ఆక్షేపము సం ఒడి తొడ తొడ ముందటి భాగము చిహ్నము గుఱుతు యుద్ధము సమీపము ప్రకరణము నాటక భేదము అధ్యాయము దశరూపకముల లోనొకటి హృదయము బొమ్మ భాగము అంక సంఖ్య కళంకము తొమ్మిది మంత్రము కొండ యుద్ధభూషణము దేహము దోషము స్థానము తావు చిత్రయుద్ధము పరంపరాసంబంధముగల చిహ్నము స్తనభూషణము కటిప్రదేశము స్తోత్రము నాటక పరిచ్ఛేదము

అంకమ్మ ఒక గ్రామదేవత

అంకవంక విణ మెత్తనిది

అంకవన్నియ వన్నె రికాబు

అంకవిద్య సం గణితశాస్త్రము

అంకారించు హిం స క్రి లంగరు ఓడ చాఁప ఎత్తు

అంకాలమ్మ ఒక గ్రామదేవత

అంకించు అ క్రి ఉల్లసిల్లు స్తుతించు పూను స క్రి ఆడించు జళిపించు త్రిప్పు

అపహరించు పైకెత్తు పట్టుకొను భా
వించు కలిగించు సం పొగడు

అంకిణి ఒక మల్లబంధము [కారము

అంకిణీలు గుజ్జుపు జీనునకు వేయు అలం

అంకితము సం గ్రంథము నొకరికి కృతి
యిచ్చుట విణ ఎంచ బడినది గుర్తు వే
య బడిన నామాద్యంకితము

అంకియ అంకె అధీనత చేరిక

అంకియము అంకెము రికాబు

అంకిలి కలత ఆపద దౌడకింది ఎ
ఆటంకము ప్రతిబంధము [ఆగిపోవు

అంకిలిపడు అ క్రి అడ్డపడు ష్టపడు

అంకిలిపాటు అడ్డపాటు

అంకిలిపెట్టు స క్రి అడ్డగించు ల తెప్పె

అంకిళ్ళు బ దౌడ ళ్ళు

అంకు అంకమ్మ దౌడకీలు

అంకుడు వేలుపు పొందినవాడు

అంకుటము సం కుంచెకోల

అంకురము సం చిగురు నీళ్ళ నెత్తు
మొలక వెంద్రుక

అంకురార్పణము సం ప్రారంభము శుభ
కార్యములలో పంచపాలికలయందు నవ
ధాన్యములు చల్లుటగల ఒకసంస్కారము

అంకురించు సం అ క్రి మొల
కెత్తు కలుగు [గది

అంకురితము సం విణ అంకురించి

అంకురియు (ల్లు) సం అ క్రి అంకురించు

అంకులు బ దేవతలు

అంకుశబీజము సం క్రోం

అంకుశము సం ఏనుగును శిక్షించెడి
ఆయుధము ఆటంకము ఒకముద్ర

అంకునంబుమాద్రి మి మూలనక్షత్రము

అంకునము అంకుశము

అంకూరము సం చిగురు మొలకొన

అంకె లెక్క సంజ్ఞ ఒకటి మొదలైన
సంఖ్యలను దెలుపు రేఖ అంకము
వశము అధీనత చేరి సమయము అణక

అంకెకాడు విణ ముఖ్యుడు

అంకెగొను స క్రి కప్పుకొను మ్మోన

అంకెన ఒక ఫలవృక్షము

అంకెము ఎడ్డమీది యొక వైపు గోనె
రికాబు గుజ్జుమెక్కుడు సాధనము

అంకెవన్నియ వన్నె రికాబు

అంకోటరలము సం ఊడుగు†
చెట్టుకొలవ †?

అంకోలిక సం కౌగిలి

అంకోల్లిక సం ఊడుగు†

అంగ కాలుచాచి వేసిన యడుగు

అంగకము సం అగలు†

అంగకర్మ సం దేహ సంస్కారము
అభ్యంగము గంధలేపనము మొ

అంగజ సం కూతురు

అంగజము సం నెత్తురు రోమము
వెంట్రుక మదము రోగము విణ
శరీరమున కలిగినది [మన్మథుడు

అంగజుడు సం కొడుకు కాముడు

అంగజ్వరము సం క్షయరోగము

అంగజాల రాణివాసపు కావలివాడు
రూ అంగజాలుడు

అంగడి కర్మాగారము సభ కచ్చేరి
దుకాణము ఆపణము

అంగడికెక్కు అ క్రి రచ్చకెక్కు

అంగడివాడ బజారు

అంగడిపెట్టు స క్రి రచ్చకెక్కించు

అంగణము సం ముంగిలి

అంగద ఆకలి తిండిమీది అత్యాశ
ఆపద ఉత్సాహము ఉపద్రవము
కోపము దిగులు దుఃఖము సంతాపము,
సం దక్షిణ దిగ్గజముయొక్క భార్య

అంగదట్టము మి నాగరా స్త్రీలు
మొలకు కట్టుకొనెడి పావడ యోపాంత
రీయము శరీరము కప్పు ముదుగు బట్ట

అంగదము సం బాహుపురి

అంగదుడు సం వాలికొడుకు

అంగదేశము సం 56 దేశములలోనొకటి

అంగన సం ఆదుది ప్రశస్తమైన అవ
యవములుగల స్త్రీ ఉత్తరదిగ్గజముయొక్క
భార్య

అంగనము సం పోకడ ముంగిలి

అంగనాజనము సం స్త్రీసముదాయము

అంగనాప్రియము సం అశోకము†

అంగన్యాసము సం మంత్రవిశేషమునుచ్చ
రించి కరస్పర్శచేత చేయదగిన తంత్రో
క్తమగు న్యాసవిశేషము

అంగసాలి ళి సం కౌఁగిలి
అంగబిల్లమి ఆ డు బిడ్డల మెడలనుగట్టెడు వెండి బంగారముల బిల్ల
అంగభవుడు / అంగభువు } సం చూ అంగజుడు
అంగమచ్చము మి గుర్తు
అంగమర్దకుడు సం వి ఒడలుపట్టు సేవకుడు
అంగమర్దనము / అంగమర్దము } సం ఒడలుపట్టుట
అంగమర్ది / అంగమర్దుఁడు } సం అంగమర్దకుడు
అంగము అందము విధము సం శరీరము అవయవము అప్రధానము భాగము ఆలు లగ్నము మనస్సు ఉపాయము అంగదేశము గుణ అవయవములుగలిగి సమీపించినది చతురంగములు = రథగజతురగపదాతులు అంగపంచకము = ఉపాయము సహాయము దేశకాలవిభజనము ఆపదకు ప్రతిక్రియ కార్యసిద్ధి పంచాంగములు = తిథివారనక్షత్రయోగకరణములు షడంగములు = శిక్ష వ్యాకరణము ఛందస్సు నిరుక్తము జ్యోతిషము కల్పము సప్తాంగములు = స్వామి అమాత్యుడు సుహృత్తు కోశము రాష్ట్రము దుర్గము బలము అష్టాంగములు = కరములు చరణములు ఉరము లలాటము భుజములు మోకాళ్లు కాళ్లు చేతులు తొడలు మనస్సు శిరస్సు వాక్కు కన్నులు యోగ అష్టాంగములు = యమము నియమము ఆసనము ప్రాణాయామము ప్రత్యాహారము ధ్యానము ధారణము సమాధి పంచదశయోగాంగములు = త్యాగము మౌనము దేశము కాలము మూలబంధము దేహసామ్యము దృక్స్థితి యమాదు లెనిమిది
అంగమొల మి దిసమొల
అంగమొలవేల్పు మి శివుఁడు
అంగరంగభోగములు బ దేవతల విగ్రహములకును ఆలయమునకును చేయు భోగములు
అంగరకా హిం చూ కా
అంగరక్ష సం తాయెతు మంత్రించిన విభూతి మొ
అంగరక్షకుడు సం బంటు
అంగరాగము సం గంధాదులపై పూత అలుగ దీసిన గంధము [గోరు
అంగరుహము సం కేశము రోమము
అంగరేకు మి చొక్కా
అంగరొల్లెలు బ భక్ష్యవిశేషము
అంగలార్చు అ క్రి దుఃఖించు వెఱపుచే అలచు
అంగలార్పు దు ఖము విచారము
అంగలేపము సం పైపూఁత
అంగళ్లవాడ అంగళ్ల బజారు
అంగవము సం వరుగు [గుడ్డ
అంగవస్త్రము సం ఉత్తరీయము శాల్లాయి
అంగవి తృప్తి
అంగవించు అ క్రి యత్నించు స క్రి అతిక్రమించు
అంగవికలుడు సం వి అవయవవైకల్యము గలవాఁడు
అంగవికృతి సం మూర్ఛ
అంగవిక్షేపము సం నృత్యము
అంగసంస్కారము సం అంగరాగము అభ్యంగస్నానాది దేహసంస్కారము
అంగహారము / అంగహారి } సం నృత్యము
అంగహీనుడు సం వి అవయవలోపము గలవాఁడు మన్మథుఁడు
అంగాంగిభావము సం గౌణముఖ్యభావము ఉపకార్యోపకారకభావము
అంగారకమణి సం పగడము
అంగారకవారము సం మంగళవారము
అంగారకుడు సం కుజుడు
అంగారధాని సం కుంపటి
అంగారమంజరి సం నిప్పువన్నె గుత్తుల కానుగ†
అంగారము సం నిప్పు బొగ్గు
అంగారవల్లరి వల్లి సం భారంగి† గురివెంద† అంగారమంజరి†
అంగారశకటి సం కుంపటి
అంగారసింధువు సం వి నిప్పుటేఱు

అంగారి సం కుంపటి [దక్షి
అంగారిణి సం సూర్యుడు విడచిన
అంగారితము సం విణ కాలినది
అంగారుడు సం కుజుడు
అంగి అంగీ సం విణ అవయవ సహితము ముఖ్యము
అంగిక సం చొక్కా రవిక
అంగిచిముల్లు అంగిటనయ్యెడి వ్యాధి
అంగిరసుడు } సం ఒక ముని బృహ
అంగిరుడు } స్పతి తండ్రి
అంగిరస్సు సం బృహస్పతి - తండ్రి ఒక సంవత్సరము [భాగము
అంగిలి లోకుత్తుక జిహ్వమూలోర్ధ్వ
అంగిలిగుంట తాలు గళగర్తము
అంగీ మి గాళ్ళదాక జాలుచొక్కా
అంగీకరించు సం స క్రి సమ్మతించు ఇయ్యకొను
అంగీకారము సం సమ్మతి ఇయ్యకోలు
అంగీకృతము సం విణ అంగీకరింప ఇయ్యకొన బడ్డది
అంగీకృతి సం అంగీకరించుట
అంగు అందము విధము సం చేయి
అంగుటము బొటనవ్రేలు అంగుష్ఠము
అంగుడుదుడుదుడుపు విణ తంటాలమారి
అంగుదారు విణ సహాకరించువాడు
అంగురి సం వ్రేలు
అంగురీయకము } సం ఉంగరము
అంగురీయము }
అంగులము సం వ్రేలు ఎనిమిది యవోదరముల పరిమాణము అంగుళి బొటనవ్రేలు [తొండము చివర
అంగులి సం వ్రేలు బొటనవ్రేలు
అంగులి తోరణము సం అర్ధచంద్రాకృతిగల చందనాది తిలకము
అంగులిత్రము త్రాణము సం అత్రైము వ్రేలితొడుగు అంగుళి కవచము
అంగులిముద్ర ముద్రిక సం ముద్దుటుంగరము [చిటిక
అంగులిమోటన సందేశము సం
అంగులీకము }
అంగులీయకము } సం ఉంగరము
అంగులీయము }
అంగుష్ఠము సం బొటనవ్రేలు అంగుళము
అంగుళిస్ఫోటనము సం రెండువ్రేళ్ళతో చేసెడి చప్పుడు [కొలత
అంగుళీనామము సం జేనమూర మొదలైన
అంగూరు హిం ద్రాక్ష†
అంఘస్సు సం పాపము
అంఘ్రి } సం పాదము చెట్టువేరు
అంఘ్రి }
అంఘ్రినామకము సం వేరు వృక్షమూలము
అంఘ్రిపము సం వృక్షము
అంఘ్రిపర్ణి వల్లి సం కోలపొన్న†
అంచలము సం బట్టయంచు మైజాలుకొన
అంచించు అ క్రి అంచనవేయు
అంచితము సం విణ పూజింప బడ్డది ఒప్పుచున్నట్టి [వాడు
అంచితుడు సం విణ పూజింప దగిన
అంచియ } దారిలోని మకాము
అంచె }
అంచెలు బవరస మకాము దఫా దఫాలు
అంచ హంస
అంచెగుఱ్ఱపుజోదు } హంసవాహనుడు
అంచతత్తడి } బ్రహ్మ
అంచెతత్తడి చెలియ హంస వాహన సరస్వతి
అంచెతేజీమేటి బ్రహ్మదేవుడు
అంచెన నా ఉజ్జాయింపు పంటనగాని వెలనుగాని ఇంతియని ఊహించు
అంచెనకట్టు అ క్రి ఊహచేయు
అంచెన నా వారుడు విణ ఉజ్జాయించువాడు చేను కొయ్యకమునుపు పంట ఆకలింపు చేయువాడు
అంచెనవేయు అ క్రి ఊహచేయు
అంచెపదము మి హంసపాదము
అంచెయాన మి హంసయాన హంసవంటి నడకగల ఆడుది స్త్రీ

అంచె యేనుగు మావంతు బ్రహ్మ
 మన్మథుడు ? [నుడు
అంచెరవుతు రౌతు బ్రహ్మ హంసవాహ
అంచెల ప్రక్క
అంచెలము కోపము
అంచెల విడిది సంగ
అంచు బట్టకొంగ బట్టలు మొదలగు
 వాని వెడల్పు చివర విధము కొన
 తుద బండికంటి ఆకు చనుమొన
 సమీపము ఓర ప్రేపు పుచ్చు ఆజ్ఞా
 పించు పంపించు అరుగఁజేయు
అంచులవాఁడు చిత్రకారుడు
అంచులుమోయు అ క్రి ఇరుప్రక్కలను
 సందులేకుండ నిండియుండు
అంజన సం హనుమంతునితల్లి ఉత్తర
 దిగ్గజము భార్య
అంజనకాడు అంజనము వేసి అగోచర
 మైనవానిని కనుగొనెడి మాంత్రికుడు
అంజనకేశి సం గువ్వగుత్తి†
అంజనక్రియ సం కాటుకపెట్టుట
అంజనము సం కాటుక రసాంజనము
 సౌవీరాంజనము బల్లి వరుణదిగ్గజము
 మిశ్రము చేయుట పూయుట మాలి
 న్యము గమనము వ్యక్తము చేయుట
 సిరా వ్యంజనావృత్తి అగ్ని ప్రక్ష
 ణము అభ్యంజనము
అంజనాధిక సం నల్లబల్లి [భార్య
అంజనావతి సం ఈశానదిగ్గజముయొక్క
అంజని సం మైపూఁతచే శోభించెడిస్త్రీ
అంజనిక సం చిట్టెలుక కాటుకబల్లి
 నలికండ్లపాము ? [పరిమాణము
అంజలి సం చేమోడ్పు దోసిలి కుడవ
అంజలికారిక సం అత్తిపత్తి† బొమ్మ
 పుత్తలిక
అంజసము సం విణ సరళమైనది
అంజి బాలికాక్రీడావిశేషము సం
అంజిక భయము [ప్రేరకుడు
అంజిష్ఠుఁడు ష్ఠువు సం సూర్యుడు
అంజీరము సం అంజూరు† కాకిమేడి†
అంజె పాదము అడుగు సమీపము
అంజెమెడపట్టు మల్లబంధవిశేషము

అఁజేలి–కి దోసిలి
అంజేలిగుంజేలి విణ శ్రమనొందినది
 అవ్య చీకాకుపడునట్లు క్షోభపడునట్లు
అఁజాయించు అ క్రి సందేహించు
అఁజు అ క్రి భయపడు
అంజూరు మేడి† మేడివంటి ఫలములు
 గల ఒక వృక్షము [అవ్య అట
అంట అనట అడ కుట్టుడాకు చెట్టుపట్ట
అంటగట్టు స క్రి అంటునట్లు కలిపి
 కట్టు అణచు ఆరోపించు బలవంత
 ముగా కూర్చు చేర్చు [అశుచియగు
అంటగు అ క్రి బహిష్ఠయగు ఎంగిలియగు
అంటనిజేజే అగ్ని
అంటనిది విణ ముట్టుత స్పృశింపరానిది
అంటనివేల్పు అగ్నిదేవుడు
అంటరానివాడు విణ అస్పృశ్యుడు
అంటరానివేల్పు అగ్నిదేవుడు
అంటలు బ గుంపు గుబురు
అంటసిల్లు అ క్రి చేరు సమీపించు
అంటాకు అరటియాకు
అంటి అరటి గంథ†
అంటించు స క్రి తేలు మొ కుట్టు
 కాలు పొడుచు ప్రే అంట జేయు
 తగిలించు
అంటికుంచి శే బ్రాయము చిఱుతతనము
అంటిగది కులట [సంబంధము
అంటిన గుడ్డల కంటుకొను ఒక గడ్డి
అంటు స్పర్శము తాకరానివస్తువుయొక్క
 స్పర్శ అన్నాదుల లేపము బాంధవము
 అతుకు కూడిక స్నేహము మైల
 అశౌచము మట్టి శాఖాలతాది బీజము
 చెట్టగుటకు చెట్టునుండి వంచిపాతు నట్టి
 కొమ్మ చెట్టునుండి కొమ్మ మొ వంచి
 పాతి పైరుచేసినచెట్టు స్నేహితుడు
 ఒక మొలకను వేఱొక చెట్టుకొమ్మకు
 చేర్చి కట్టుట స క్రి తాకు అత్తు
 పొందు నూనె మొ రాచు పట్టుకొను
 అ క్రి తగులు తగులుకొను కలియు
 అబ్బు [విటకత్తె
అంటు కత్తియ కత్తె ప్రియురాలు
అంటుకాఁడు ప్రియుఁడు విటుడు
 వలపుకాడు

అంటుకొనిపోవు స క్రి అపహరించికొని పోవు
అంటుకొను స క్రి అగ్ని ముట్టుకొను తగులుకొను పట్టుకొను [కంపు
అంటుకొలుపు స క్రి అంటుకొన జేయు
అంటుజోడు అంటుపోఁగుల జత కర్ణాభరణవిశేషము [మంచినూనె
అంటునూనియ నూనె తలంటుకొను
అంటుపడు అ క్రి అశుచియగు మైలపడు [ముత్తైదు
అంటుపూస ముత్తైపు జిప్పయుం దంటిన
అంటుపేను తలపై నంటియుండు చిన్న పేను యూకాభేదము
అంటుపోగులు బ చెవినంటి యుండెడి పురుషుల కర్ణాభరణ విశేషము
అంటుప్పు బిడలవణము
అంటుమెద అణగినమెద పొట్టిమెద
అంటుజొయి నూదంటు బొయి
అంటురాలు బ అయస్కాంత శిలలు
అంటులు బ అంట్లు శాఖా లతాది బీజములు
అంటుసంటు కన్నవారు చుట్టాలు
అంటుసేయు స క్రి పొంగడుచు
అంటుల్లు వా తగులము సంబంధము
అంటెలు బొంతి ముడుతలు
అంట్రొయి అంటుబొయి
అంట్రింత అం పత్
అంట్లు బ పండి కడుగని పాత్రములు అంటుశేలు అంటులు [సమీపము
అండ అపరా ఆశ్రయము వెనుక
అండకోశము సం వృషణము
అండగొట్టు అ క్రి జాగుచేయు
అండగొను అ క్రి జాగుచేయు స క్రి ఆశ్రయించు
అండజ సం కస్తూరి [తల్పము
అండజంబుపాన్పు మి హంసతూలికా
అండజము సం చే ప తొండ పక్షి పాము విణ గ్రుడ్డునుండి పుట్టినది
అండజశయ్య సం అండజంబుపాన్పు
అండనము డాలు
అండము సం గుడ్డు వృషణము వీర్యము కస్తూరి

అండా గుండిగ నీళ్లుకాఁచు పెద్దపాత్ర లోహ టాహము
అండాలవు సం చే ప అండి లోహపాత్ర విశేషము గౌరవార్థకమైన ఒకపదము [గ్రోవి
అండియ వసంతము లాడెడు చిమ్మన
అండియము అంకము
అండీ అండి
అండీరుఁడు సం పురుషుఁడు సమర్థుఁడు
అండుకము సం లకుముకిపిట్ట
అండె అండియ
అండెము అంకము కంట్లములో నొక భాగము ఎద్దుమీఁది బరువులో సగము
అంత పరిమాణార్థకము ఆ కొలది ఆయుద్దేశ్యముకొలఁది అంతన్ అప్రము ఎదప
అంతన్ అఖిలము సర్వము అంతట తరువాత అనంతరము
అంతంతన్ అవ్య కొంతదూరమున
అంతఃకరణచతుష్టయము సం మనస్సు బుద్ధి చిత్తము అహంకారము
అంతఃకరణము సం లోపలి కరణము, మనస్సు
అంతఃకలహము సం లోపలిపోరు తన పక్షమువారిలోఁ గలుగు భేదాభిప్రాయము
అంతఃపురము పురి సం రాణివాసము రాజస్త్రీ లుండుచోటు రాణి రాజస్త్రీలు [కుఁడు
అంతఃపురికుఁడు సం అంతఃపురరక్ష
అంతఃప్రజ్ఞుఁడు సం తైజసుఁడు
అంతకంతకు అవ్య క్రమక్రమముగా
అంతకక్షయము సం యమగృహము
అంతకము అంతు మొత్తము సం విణ నశింప జేయునది
అంతకరము సం విణ నశింప జేయునది
అంతకాలము సం అంత్యకాలము
అంతకుఁడు సం యముఁడు విణ నశింప జేయువాఁడు [చావు
అంతగమనము సం తుదముట్టుట
అంతగుఁడు సం విణ అంతుచూచిన వాఁడు మృతుఁడు

అంతటన్ అవ్య అంతట తదనంతరము
అంతటా అవ్య వా సర్వత్ర
అంతటికిన్ అవ్య ఎల్లన్
అంతము సం చివర మరణము నడుము స్వభావము స్వరూపము నాశము హద్దు శేషావయవము తుద నిశ్చయము విణ సమీపము అతిసుందరము శేషము అంత్యము
అంతరంగము సం మనస్సు హృదయము విణ లోపలిది తనతో సంబంధము గలిగి మిక్కిలి ప్రియమైనది సన్నిహితమై ఉపకరించునది
అంతరంగుడు సం విణ ఆత్మీయుడు
అంతరగ్ని సం జఠరాగ్ని
అంతరతమము సం విణ పరమప్రేమాస్పదము ఆత్మ బ్రహ్మము
అంతరదామర మి శైవాల విశేషము భూస్పర్శ లేకుండ బావులలో నీటిపై తేలియుండు ఒక తెగ చిన్న మొక్క ఆకాశ తామర
అంతరపల్లవి మి ఒక పావురము
అంతరప్రభవుడు సం సంకర జాతి వాడు
అంతరము సం భేదము తారతమ్యము తేడా తీసివేత ఎడము విరామము మినహాయింపు వెలుపల వ్యసనము అవకాశము నడుము నడిమిచోటు మఱుగు పాయు మేర సందు సమయము తాదర్థ్యము కోసము ఉత్తరీయము కట్టుబట్ట అంతరాత్మ విణ అన్యము సమానము ఆత్మీయము అంతర్గతము
అంతరవల్లి సం ఆకాశవల్లి
అంతరాక్కర మి జాతిపద్య విశేషము అంతరాక్కర అల్పాక్కర మధ్యాక్కర మధురాక్కర మహాక్కర
అంతరాత్మ సం మనస్సు సమస్తమునకు లోపలనుండెడి పరమాత్మ
అంతరాపత్య సం గర్భిణి
అంతరాభవసత్త్వము సం అంతరపిశాచము యాతనా శరీరము
అంతరాయము సం విఘ్నము ఆటంకము
అంతరారాముడు సం విణ అంతరాత్మయందు ఆనందించువాడు
అంతరాళము సం మధ్యప్రదేశము సం గజాతి [దము దాటు
అంతరించు స అక్రి నశించు సక్రి
అంతరింద్రియము సం మనస్సు
అంతరిక్షము సం నక్షత్రములుండు స్థలము ఆకాశము
అంతరితము సం విణ మఱుగుపడినది నశించినది నడుమనున్నది తొలగింపఁబడినది తిరస్కరింపబడినది శేషించినది వ్యవధానముగలది కప్పబడినది స్వీకరింపబడినది
అంతరీపము సం నీళ్ళనడిమితిప్ప
అంతరీయము సం కట్టుబట్ట
అంతరువు తారతమ్యము మఱుగు చోటు అంతస్తు
అంతర్గతము సం విణ మఱవబడినది నడుమనున్నది లోన చేరినది మనస్సులోనున్నది దేహములోపలనున్నది [ము
అంతర్గృహము సం అన్య గృహమధ్య
అంతర్ఘణము సం నడవ అలిందము
అంతర్నిఖాతము సం విణ మనస్సులో నాటఁబడినది
అంతర్దృష్టి సం లోచూపు
అంతర్ధి } సం కప్పుట కప్పు
అంతర్ధానము } మఱుగుపాటు
అంతర్భవము సం విణ లోపలిది లోపలనున్నది [జొచ్చియుండు
అంతర్భవించు సం అక్రి లోపలఁ
అంతర్భాగము సం నడుమ లోపలి ప్రదేశము
అంతర్భావము సం అంతర్భవించుట మఱుగుపాటు సహజభావము
అంతర్భూతము సం విణ లోనున్నది అప్రధానము
అంతర్మనస్కుఁడు } సం విణ సమాహిత చిత్తుడు
అంతర్మనుడు } వ్యాకులచిత్తుడు
అంతర్ముఖుఁడు సం విణ బహిర్దృష్టి లేనివాడు
అంతర్యము సం విణ నడుమనుండునది

అంతర్యాగము సం మానసికపూజ
అంతర్యామి సం అంతఃకరణ నియామకుం
డైన పురుషుడు ఆత్మ అవిద్యా
మాయా సహిత చైతన్యము
అంతర్లాప సం లోపల జవాబు ఇమిడి
యుండునట్లు ప్రశ్నించు విషమసమస్య
అంతర్వంశికుడు సం అంతఃపురపు
కావలివాడు
అంతర్వత్ని సం గర్భిణి
అంతర్వాణి సం లోపలివాక్కు విణ
పండితుడు శాస్త్రము తెలిసినవాడు
అంతర్వాహిని సం భూమిలో ప్రవ
హించునది [శ్లేష్మ నడిమి
అంతర్వేది సం బ్రహ్మావర్తదేశము అవ్య
అంతర్వేశ్మికుడు సం కంచుకి మొ
అంతర్హితము సం విణ దఱుగుపడినది
అంతలపొంతల అక్కడక్కడ ఒక
దానితో నొకటి సంబంధములేమి
అంతఃపొంతఃవాడు దూరపుచుట్టము
అంతలు బ విణ ఆ పరిమాణముగలవి
అంతవంతము సం విణ అంతముగలది
అంతవట్టు స యావత్తు అంతయు
అంతమాత్రము
అంతవట్టువారు బ అందఱు
అంతవాసి సం శిష్యుడు
అంతశయ్య సం భూమి శయ్య
మృత్యువు స్మశానము
అంతస్తు మఱుగుచోటు తొట్టికట్టు
కక్ష్య నిలువు మిద్దెకట్టు అంతువు
పరువు తారతమ్యము
అంతస్థములు సం య ర ల వ లు
అంతస్సత్త్వ సం గర్భిణి
అంతస్సన్నిధి సం మనస్సునందు గలి
గించుకొను దేవతా సాన్నిధ్యము
అంతస్సు సం అంతర్భాగము అంత
కరణము
అంతా అవ్య వా సమస్తము
అంతావశాయి సం చండాలుడు
మంగలవాడు మునివిశేషము
అంతిక సాటోక్తి యందు అక్క
ప్రాయి స్త్రీ కాతల †
అంతికము సం సమీపము విణ దగ్గరది
అంతికలు బ గడ్డిచాప తడిలు
అంతిపురము పురి అంతఃపురము
అంతిమము సం విణ కడపటిది దగ్గఱది
అంతియ స అంతమాత్రము అంతే
అంతు మొత్తము వెరసి తుద
అంతె స అంతే
అంతే స అంతియ
అంతేవాసి సం శిష్యుడు చండాలుడు
విణ సమీపస్థుడు
అంత్యజుడు సం శూద్రుడు అంత్య
జులు—రజక-చర్మకారి నట-వరుడ-
కైవర్త మేద-భిల్లులు
అంత్యభము సం రేవతి మీనరాశి
అంత్యము సం దశసాగర సంఖ్య విణ
అధమము చివరది
అంత్యావసాయి సం కాటికాపరి బ
చండాల శ్వపచ క్షత్త్ర సూత వైదే
హక-మాగధ ఆయోగవ జాతులు
అంత్యేష్టి సం అపరకర్మ
అంత్రము సం ప్రేగు
అందందన్ అవ్య మటిమటి అచ్చటచ్చట
అందన్ అవ్య అందు తత్రార్థకము
అందంబు గూడుకొను అ క్రి లసికొను
అందచేయు స క్రి అందునట్లుచేయు
అందకత్తియ కత్తె విణ సౌందర్యముగల
స్త్రీ [వాడు
అందగాడు విణ సౌందర్యము గల
అందగించు అ క్రి రమ్యమగు
అందగింపు ఇంపు సౌందర్యము
అందచందము సౌందర్యము విణ
సుందరము
అందదుకు విణ మిక్కిలి యదుకుగలది,
సంపూర్ణము గానిది
అందనుకన్ అందాకన్
అందపడు అ క్రి రమ్యమగు
అందము సౌందర్యము విధము విణ
మనోహరము [జనపశ్వాది
అందమైనది విణ సుందరమైనది స్త్రీ
అందమైనవాడు విణ సుందరుడు
అందఱు స బ ఎల్లవారు సమస్త స్త్రీ
పురుషులు అంతసంఖ్యగలవారు

అందలము పార్శ్వముల మఱుగు లేని పల్లకి ఆందోళిక
అందలములు బ బాలక్రీడావిశేషము
అందలి విణ అందున్న
అందాఁకన్ అవ్య అంతవఱకు
అందించు స క్రి అందజేయు
అందిక విణ సమీపము సం నాట్యోక్తి యందు అక్క
అందికోలు సమీపము [చుట్టము
అందిపొందిన పొందువాడు దూరపు
అందియ అందె నూపురము
అందు స క్రి పొందు కైకొను గ్రహించు
అందున్ అవ్య అచ్చట తత్ప్రదేశమున సప్తమీవిభక్తి రామునియందు భూమియందు అని
అందుకము సం అందె ఏనుగుసంకెల
అందుకొను స క్రి గ్రహించు పుచ్చుకొను
అందుకోలు గ్రహించు విణ అతి సమీ
అందుగు పల్లకి† పము
అందుపాటు విణ సమీపము
అందుబడి విణ లభించిన నది ఫలప్రదము సమీపము సులభము
అందుఁకున్ అవ్య అచ్చోటికి దానికి
అందువు అందుగు† సం ఏనుగుసంకెల
అందె పాదభూషణము మొలత్రాడు
అందె స్త్రీలు కాళ్లనుధరించెడి ఒకసొమ్ము నూపురము [ములు
అందెబందెలు బ చిక్కులు ఇబ్బంది
అందొలు స అందలు
అంధంకరణము సం విణ గ్రుడ్డివానిని గాఁజేయునది [జేయువాఁడు
అంధంభావుకుఁడు సం విణ గ్రుడ్డిఁగా
అంధకరిపుడు వు) సం శివుడు
అంధకారము సం చీకటి
అంధకుడు సం విణ అంధకాసురుడు గ్రుడ్డివాడు
అంధకూపము సం చీకటిబావి
అంధతామసము సం దిమ్మచీకఁటి కటికచీకటి మిక్కిలి చీకటి
అంధతామిస్రము సం కటికచీఁకటి ఒక నరకము దేహమునశింప నేనే నశింతుననెడిబుద్ధి

అంధము సం చీఁకటి జలము విణ గ్రుడ్డిది
అంధమూషిక సం దేవతాళము†
అంధస్సు సం అన్నము
అంధాతమసము సం పెంజీఁకటి
అంధావా సం సుచిక ఒకచేప
అంధిక సం ఒక జూదము చీకటి రాత్రి అవ† ఒకస్త్రీ కనుమసక ఒకరోగము
అంధుడు సం విణ గ్రుడ్డివాడు వివేకములేనివాడు నేత్రేంద్రియ నిగ్రహముగలయతి
అంధువు సం నుయ్యి బావి
అంధ్రము సం ఆంధ్రదేశము
అంధ్రుఁడు సం ఆంధ్రుఁడు వ్యాధుడు వైదేహునకు వరస్త్రీయందుఁ బుట్టిన సంకరజాతివాడు
అంప బాణము
అంపకము అంపుట ప్రేషణము కాఁడు
అంపకాడు విణ విలుకాడు గుఱి
అంపకోల బాణము
అంపగరి బాణమునకు గట్టిన యీక
అంపపెట్టు బాణపుదెబ్బ హము
అంపఱ బాణము అమ్ములు బాణసమూ
అంపాచేరము } వఱద
అంపాజాలము }
అంపించు స క్రి పంపించు
అంపియ చింపిగుడ్డ
అంపు ఉత్సవవిశేషము స క్రి ఆజ్ఞాపించు పంపు వాఁడు
అంపుదోడు విణ తోడుగాపంపబడు
అంపె అంపియ
అంబ సం అమ్మ కాశిరాజుకూఁతురు పార్వతీదేవి అంబష్ఠ†
అంబకము సం కన్ను బాణము రాగి
అంబకళము జావ అంబలి
అంబటకుంప అంబలివండెడికుండ
అంబటిజోరిగాఁడు ఒకపక్షి
అంబరమణి సం సూర్యుడు
అంబరము సం ఆకాశము వస్త్రము, వ్యసనము దూది అంబర.

అంబరరత్నము సం సూర్యుఁడు
అంబరాంబరుఁడు సం శివుఁడు
అంబరిషము సం వేపుడుచట్టి
అంబరీషము సం మంగలము యుద్ధము ఒకనరకము అంబాళము† పశ్చాత్తాపము
అంబరీషుఁడు సం విష్ణువు శివుఁడు సూర్యుఁడు బాలుఁడు విష్ణుభక్తుఁడగు ఒకరాజు
అంబరు ఒకసుగంధిద్రవ్యము
అంబలము కోలాహలము
అంబలి జావలోభేదము పిండియునూక లనుచేర్చి పలుచగాకాచినజావ
అంబష్ఠ సం పులిచింత† చిఱుబొద్ది† అడవిమొల్ల† బిరుసద్దసరము†
అంబష్ఠిక సం బ్రాహ్మి† పొరంగి†
అంబష్ఠుఁడు సం బ్రాహ్మణునివలనవైశ్య స్త్రీయందు పుట్టినవాఁడు (చికిత్సోపజీవి మంగలి వైద్యుఁడు) మావటీఁడు ఒకకాయస్థజాతివాఁడు
అంబస్తు నిష్కపటుఁడు
అంబారము ధాన్యరాశి
అంబారి ఏనుగుమీఁది ఒరము
అంబారు ధాన్యరాశి
అంబారుఁడు జెడు పశువులమేననంటికొని రక్తము ఎల్పెడి ఒకపురుగు
అంబాలిక సం తల్లి పాండురాజుతల్లి
అంబాళము ఎతనము†
అంబిక సం పార్వతి తల్లి ధృతరాష్ట్రుని తల్లి ఒకజైన దేవత
అంబికాత్రయము సం జ్ఞానప్రసూనాంబిక భ్రమరాంబిక మూకాంబిక
అంబికేయుఁడు సం ఆంబికేయుఁడు
అంబు బాణము మేదరవానియొక్క అమ్మువంటి ఒకఇనుపకోలముట్టు
అంబుకణము సం నీటితుంపురు
అంబుజము సం పద్మము† ఎఱ్ఱగన్నేరు† శంఖము
అంబుదము సం మేఘము
అంబుధి సం సముద్రము
అంబుధీమధి సం శివుఁడు
అంబుపక్కైత ఒకచేప ప్రసాదనము
అంబుప్రసాదము చిల్ల రూ అంబు
అంబుమర్కటము సం ఎదళ మొసలి
అంబురుహము సం పద్మము†
అంబులపొది తూణీరము
అంబువాహము సం మేఘము
అంబువాహిని సం దోనె ఎత్తుడునీరు పోయుచక్కై తొలిచికాలువ మొదట నుంచెడుతాటిమ్రాను మొ
అంబువు సం ఉదకము
అంబువేతసము నీరుప్రబ్బ†
అంబుసేచని సం బొక్కెన
అంబుస్ఫోటము సం బుద్బుదము బుడగ
అంబూకృతము సం విణ తుంపరలతోఁ గూడినమాట
అంబే ఆవుదూడకూఁత
అంవేద విణ ఎటికి కొఱగానివాఁడు దిట్టతనములేనివాఁడు
అంబ్లము సం పులుపు విణ పుల్లనిది
అంభస్సు సం ఉదకము
అంభా ఆవుల యఱపు అనుకరణధ్వని)
అంభోజము సం పద్మము†
అంభోజిని చూ కమలిని
అంభోధి } సం సముద్రము
అంభోనిధి }
అంభోభృత్పథము సం మేఘమార్గము
అంభోరాశి సం సముద్రము
అంభోరుహము సం పద్మము†
అంశకుఁడు సం దాయాదుఁడు
అంశము సం పాలు భాగము నాలవవంతు అవయవము అవయవి
అంశి సం విణ భాగముగలవాఁడు
అంశుకము సం పైపంచె దోవతి బట్ట సన్నబట్ట
అంశుమంతుఁడు సం సూర్యుఁడు
అంశుమతి సం ముయ్యాకుపొన్న†
అంశుమత్ఫల సం అరటి†
అంశుమాలి సం సూర్యుఁడు
అంశులుఁడు సం చాణక్యముని
అంశువు సం కిరణము కాంతి లేశము దారము అణువు
అంసకూటము సం ఎద్దుమూఁపురము
అంసము సం మూఁపు

అంనలుఁడు సం విణ బలిసినవాఁడు
అంహతి సం దానము రోగము త్యాగము [విఘ్నము
అంహస్సు సం పాపము దుఃఖము
అట అవ్య ఆక్షేపమహత్వమిథ్యాత్వ వృత్తాంతాదుల సూచించు ప్రత్యయము
అక అక్క పూజ్యస్త్రీ వంటకత్తె
అకంటకము సం విణ కంటకముగానిది కంటకరహితము [తము
అకచము సం కేతుగ్రహము విణ కేశరహి
అకట టా అవ్య అయ్యో సంతాపార్థ
అకటకట అవ్య అయ్యయ్యో [కము
అకట వా వికటము విణ తాఱుమాఱు
అకథ్యము సం విణ చెప్పనలవిగానిది వాక్కునకందనిది
అకము సం దుఃఖము పాపము
అకరణి సం శాపము
అకరికుఁడు సం సుంకరి
అకరు తామరదుద్దమున్నగు వానిమెట్టు నుండునది రూ అకరువు
అకరుణము సం విణ దయారహితము
అకర్ణము సం చెవులులేనిది బ్రహ్మము
అకర్త సం విణ కర్తకానివాఁడు సాక్షి
అకర్మ సం కర్మాభావము అప్రశస్తమైన చెడ్డ కర్మ విణ కర్మలేనిది ఆత్మ బ్రహ్మము
అకర్మకము సం విణ కర్మలేనిది ధాతువు [గ్యము
అకర్మణ్యము సం విణ కర్మకు అయో
అకర్ముఁడు సం విణ నిష్కర్ముఁడు పనికిరానివాఁడు స్వేచ్ఛాచారి
అకలకత్తు అక్కలకర్ర [వికము
అకల్పితము సం విణ సత్యము స్వాభా
అకస్మాత్తు సం అవ్య ఉన్నట్టుండి తటాలున [వాఁడు
అకాముఁడు సం విణ కోరికలులేని
అకాయము సం విణ శరీరములేనిది శరీరముకానిది ఆత్మ బ్రహ్మము
అకాయుఁడు సం రాహువు
అకారణము సం బ్రహ్మము విణ కారణములేనిది అవ్య కారణములేక
అకార్యము సం ఆత్మ బ్రహ్మము కుకార్యము విణ చేయరానిది కార్యము కానిపదార్థము
అకాలకౌముది సం ఉత్సవవిశేషము [నది
అకాలజము సం విణ అకాలమునఁగలిగి
అకాలము సం అప్రశస్తమైన అనువు గాని కాలము యోగ్యకాలమును మించిన సమయము
అకించనత సం కాసైనను కూడబెట్టకుండుట ఒకయమము
అకించనుఁడు సం విణ నిఱుపేద లేశమును కూడబెట్టనివాఁడు వ్యర్థుఁడు అతిలోభి
అకించిజ్జ్ఞుఁడు సం విణ అజ్ఞాని [నము
అకించిత్కరము సం విణ నిష్ప్రయోజ
అకీర్తి సం అపకీర్తి
అకుంఠుఁడు సం విణ ప్రతిబంధరహితుఁడు నేర్పరి
అకుతోభయుఁడు సం విణ దేనివలనను భయములేనివాఁడు జ్ఞాని
అకూపారము సం సముద్రము కూర్మరాజు కూర్మము [సూర్యుఁడు
అకూపారుఁడు సం సముద్రుఁడు
అకృతము సం కారణము మోక్షము విణ నిత్యము స్వాభావికము
అకృతాభ్యాగమము సం చేయనిదే వచ్చుట ఒకదోషము
అకృత్యము సం విణ అకార్యము
అకృపుఁడు సం విణ నిర్దయుఁడు
అకృష్టపచ్యము సం విణ దున్నకయే పండు నివ్వరిమొ॥ [తుఁడు
అకృష్టకర్ముఁడు సం విణ పాపరహి
అకో } అవ్య వితర్కార్థకము ఏమకో
అకో } ఏలకోయని
అక్క పెద్దతోబుట్టువు జ్యేష్ఠభగిని అక చూ అవ్య ఔర ఆశ్చర్యార్థకము సం తల్లి
అక్కజపడు అ క్రి ఆశ్చర్యపడు
అక్కజము విణ అధికము అశక్యము ఆశ్చర్యము
అక్కజోఁడు విణ అధికుఁడు
అక్కజోరాలు విణ అధికురాలు

అక్కట టా) అవ్య అకట చూ
అక్కటపడు అ క్రి దుఃఖపడు
అక్కటి విణ దయగలవాఁడు దయగలది
అక్కటిక } కనికరము జాలి
అక్కటికము } దయారసము
అక్కటికించు అ క్రి జాలిగొను
అక్కడ అవ్య ఆ ప్రదేశము ఆవల
అక్కడన్ అవ్య అందు
అక్కయ్య అక్క అగ్రజ
అక్కరము అక్షరము అకారము మొ
అక్కఱ అపేక్ష కార్యము అవసరము శ్రద్ధ ప్రయోజనము నిమిత్తము సంభ్రమము త్వర
అక్కఱకాఁడు } విణ అక్కఱగల
అక్కఱగండు } వాఁడు
అక్కఱగొను } అ క్రి అపేక్షపడు
అక్కఱపడు }
అక్కఱపాటు అక్కఱపడుట
అక్కలకర జ్ఞ). ఒకమూలి †
అక్కలి తరంగము [దుగఁజేయు
అక్కళించు స క్రి సగ్గించు కడుపును
అక్కసము కారుణ్యము సంతాపము
అక్కసి విణ కోపముగలవాఁడు
అక్కసు కోపము
అక్కసుకాఁడు విణ కోపి
అక్కాయి అక్క అగ్రజ
అక్కాలము మి అకాలము
అక్కి ఒకవ్యాధి
అక్కిచిక్కిదంత ఒకబాలక్రీడ
అక్కిలి కిలఁగ [యము
అక్కు రొమ్ము వక్షస్థలము హృద
అక్కుగొట్టు అక్కుముల్లు హృదయశల్యము
అక్కుపక్షి } అజ్ఞుఁడు బక్కవాఁడు
అక్కుపక్షి మి }
అక్కుముల్లు హృదయకంటకము
అక్కుళ్లు బ అట్టగిడలు ఒకధాన్యము
అక్కొమలి అకోమలి ఆస్త్రీ
అక్తము సం విణ చేరినది పోయినది యుక్తము వ్యక్తము [విరుద్ధము
అక్రమము సం క్రమములేమి విణ క్రమ
అక్రియుఁడు సం విణ క్రియాశూన్యుఁడు, సోమరి
అక్రోధము సం కోపములేకుండుట దైవీసంపదలో నొకటి
అక్లిష్టకర్ముఁడు సం విణ అనాయాసముగా పనులు చేయఁగలవాఁడు రూ అక్లిష్టకారి
అక్లేద్యము సం విణ తడుపరానిది
అక్లిష్టము సం విణ క్లేశరహితము ఆయాసములేనిది
అక్షత సం బియ్యము
అక్షతము సం పేడి పేలాలు యవధాన్యము విఱుగని బియ్యము అక్షింతలు విణ నొప్పింపఁబడనిది ఖండింపఁబడనిది
అక్షతలు సం బ పేలాలు అక్షింతలు
అక్షదర్శకుఁడు | సం న్యాయాధిపతి రూ
అక్షదృక్కు | అక్షదృశుఁడు
అక్షదేవి } సం జూదరి
అక్షద్యూత }
అక్షద్యూతము సం జూదము [దము
అక్షద్యూతికము సం జూదమందలి జగ
అక్షధూర్తిలము సం ఎద్దు
అక్షధూర్తుఁడు సం జూదరి
అక్షపాదుఁడు సం గౌతమఋషి
అక్షమాల సం జపమాల రుద్రాక్షమాల అకారాదిక్షకారాంతవర్ణమాల, అరుంధతి
అక్షము సం రుద్రాక్షము† ఇంద్రాక్షము† తాండ్ర† జ్ఞానము పాము వ్యవహారము 16 మాషముల 80 గురిగింజల పరిమాణము పాచిక వ్యాప్తి ఆత్మ ఒకజూదము బండి బండిగాను ఎఱుఁగఁబడినయర్థము, బండియిరుసు ఇంద్రియము నల్లఉప్పు మైలతుత్తము పాల్లు కన్ను ఒకరాశిచక్రావయవము దక్షిణోత్తరధ్రువమధ్య ప్రదేశము
అక్షముఁడు సం విణ అసమర్థుఁడు
అక్షయ సం ఒకయోగము సోమవారముతో గూడిన అమావాస్య ఆదివారముతోఁగూడిన సప్తమి మంగళవారముతోఁగూడిన చవితి

అక్షయతృతీయ సం వైశాఖశుద్ధ తదియ
అక్షయపాపిష్ఠుఁడు సం విణ మిక్కిలి పాపి
అక్షయము సం ఒకయోగము పరమాత్మ
విణ నాశములేనిది నిత్యము
అక్షయుఁడు సం విణ నిత్యుఁడు ఇల్లు
లేనివాఁడు
అక్షరచంచువు } సం వ్రాఁతకాఁడు రూ
అక్షరచణుఁడు } అక్షరచుంచువు
అక్షరజనని సం కలము గంటము
అక్షరజీవికుఁడు సం వ్రాతకాఁడు
అక్షరతూలిక సం కలము గంటము
అక్షరవిన్యాసము } సం లిపి వ్రాఁత
అక్షరసంస్థానము }
అక్షరము సం పరబ్రహ్మము కూటస్థ
చైతన్యము మూలప్రకృతి ఆకాశము
ధర్మము తపస్సు అకారాదివర్ణము
మోక్షము విణ నాశములేనిది
అక్షరముఖుఁడు } సం శిష్యుఁడు విణ
అక్షరాస్యుఁడు } చేదివినవాఁడు పండి
తుఁడు [నాశములేనివాఁడు
అక్షరుఁడు సం కూటస్థము ప్రకృతి విణ
అక్షవతి సం జూదము
అక్షవాటము సం మల్లభూమి జూదపు
పలక [జూదరి
అక్షశౌండుఁడు సం విణ నేర్పరియగు
అక్షసూత్రము సం జపమాల
అక్షాంతి సం ఈర్ష్య
అక్షారలవణము సం ఒకహవిష్యాన్నము
సైంధవలవణము
అక్షావాపము సం జూదపు పలక
అక్షి సం కన్ను
అక్షింతలు బ తలబ్రాలు పసుపుగాని
కుంకుమగాని రాచినబియ్యము అక్షతలు
అక్షికౌక్షేయుఁడు సం శివుఁడు
అక్షిగతుఁడు సం శత్రువు [ఉప్పు
అక్షికీబము సం మునగ్† సముద్రపు
అక్షీవుఁడు సం విణ అమత్తుఁడు
అక్షుఁడు సం గరుడుఁడు పుట్టుగ్రుడ్డి
అక్షేత్రము సం పండనిభూమి ఉపదేశా
ర్హుఁడుగాని శిష్యుఁడు అపాత్రుఁడు
అక్షోటము సం కొండగోగు†
అక్షోభము సం ఏనుగునుకట్టుకంబము

అక్షోభ్యుఁడు సం విష్ణువు విణ ఎదుర్కొన
శక్యముగానివాఁడు కలతఁలేనివాఁడు
అక్షౌహిణి సం సేనావిశేషము 21870
రథములు అన్నియేనుగులు 65610
గుఱ్ఱములు 109350 కాల్బలమునుగల
సే- రూ అక్షోహిణి దీపము
అఖండదీపము సం ఎల్లప్పుడు వెలిఁగెడు
అఖండము సం విణ ఖండముకానిది
సర్వము సంపూర్ణము వా అఖండదీపము
అఖండుకము సం పొట్టికొంకాయచెట్టు
చెన్నంగి† ? [యము
అఖాతము సం దేవతాఖాగ్రమగు జలాశ
అఖాతివాసు పెద్దతివాసి పెద్దగొన్నెకంబళి
అఖిలము సం విణ సర్వము దున్నిని గోల
అఖిలర్తువులు సం బ అన్నిఋతువులు
సర్వకాలము
అగంధపాకు ఒకచెట్టు
అగంధము సం విణ గంధముకానిది
గంధములేనిది ఆత్మ బ్రహ్మము
అగచేల్లపోతు } విణ పెక్కుకడగండ్లు
అగచేల్లమారి } పడినవాఁడు
అగచేట్లు బ ఆపద కష్టము
అగచ్ఛము సం చెట్టు
అగచు స క్రి కలచు పాడుచేయు
అగజ సం పార్వతి అగజాత
అగడారు నింద అపవాదము
అగడిత అగడ్త
అగడు అవ్య నింద దూఱు నెగడు
కలత తొట్రుపాటు విణ నింద్యము
అగడుఁగాకి తుంటరి పడు
అగడుపడు అ క్రి దూఱుపడు తొట్రు
అగడుపఱుచు స క్రి అల్లరిచేయు
నిందించు నలగఁజేయు
అగడుసేయు స క్రి నిందించు నిరసించు
అగడ్త పరిఖ కోటచుట్టు త్రవ్వఁబడిన
జలాధారము
అగణితము } సం విణ ఎంచేపీలుకానిది
అగణ్యము }
అగతి సం గతిలేమి విణ గతిలేనిది
అగత్యము వా అవశ్యకత క్రి విణ
అవశ్యము
అగదంకారుఁడు సం వైద్యుఁడు

అగడగులు అ క్రి కనబడు సమావేశ
మగు తటస్థమగు [రహితము
అగదము సం ఔషధము విణ రోగ
అగప అబక
అగపడు అ క్రి కనిపించు దృశ్యమగు
అధీనమగు లభించు
అగపఱచు స క్రి చూపించు
అగపాటు బా టు అగపడుట
అగమము సం అగము విణ స్థావరము
అగము సం పర్వతము వృక్షము
అగమ్య సం పరస్త్రీ
అగమ్యము సం విణ వెళ్లరానిది పో
శక్యముకానిది ఎఱుగరానిది ఒక
లెక్క?
అగరి సం దేవతాడి† [అగురువు
అగరు పొగరు గాటు అగలుచెక్క
అగరువు సం అగలుచెక్క
అగలము వైకాల్యము
అగలించు స క్రి పెల్లగించు పగుల
గొట్టు బద్దలుచేయు
అగలు అగురువు అ క్రి భేదిల్లు పెల్ల
గిల్లు నశించు కలగు దుఃఖించు
అగలుచు స క్రి భేదించు పెల్లగించు
అగలుసత్తు ఒక గంధద్రవ్యము
అగలుసొంటి ఏకాక్షీల†
అగల్చు అగలుచు
అగవాళ్ళు బ ఒంటిఅట్టచెప్పులు
అగవు కార్యము అ క్రి
అగవులగవులు బ వివాహాదులలో
తెచ్చెడు కానుకలు
అగసాలి లె కమసాలె [కారుడు
అగసాలెవాడు కమసాలెవాడు స్వర్ణ
అగసి అగిసె†
అగస్తి సం అగస్త్యుడు అగస్త్యము †
ఆశ్వయుజమాసము
అగస్త్యమంత్రము సం భోజనానంత
రము ఎఱింప దగిన ఒక మంత్రము
అగస్త్యము సం బకపుష్పము† అగిసె†
అగస్త్య నక్షత్రము
అగస్త్యుడు సం కుంభసంభవుడు ఒక
బ్రహ్మర్షి [ముందటి
అగాడి హిం గుఱ్ఱపు బందము క్రి విణ

అగాదు అగ్న్యస్త్రములయందు నిప్పు
తగిలించుట అగ్న్యస్త్రముల ప్రేలుడు
ధ్వని
అగాధము సం రంధ్రము విణ మిక్కిలి
లోతైనది అతిగంభీరము దురో
ధము అసాధ్యము?
అగారము సం ఇల్లు గృహము
అగావు తాకట్టు నింద అవ్య అక
స్మాత్తుగా
అగిని అగ్ని
అగినియ అగిసె అగిసి †
అగిసె నల్లయగిసె నూనెయగిసె†
అగిసెనూనె అగిసె విత్తులచేత తీసిన
నూనె
అగు అ క్రి అవు ఔ కలుగు జరుగు
గతించు నెఱవేఱు ప్రాప్తించు తగు
ఉండు కలవాడగు పరిణమించు
శక్యమగు
అగున్ అవ్య అవును అంగీకారార్థకము
అగుగదే అవ్య అవుఁగదే ఆశ్చర్యార్థ
కము నిశ్చయార్థకము
అగుగాక అవ్య పరే అంగీకారార్థకము,
అగుగాక ఆశీరాద్యర్థకము
అగుఁగాత అవ్య అగుగాక
అగుగాములు బ అగుటయును కాక
పోవుటయును [కారార్థకము
అగుఁబొమ్ము అవ్య పరే పరిపో అంగీ
అగుదెంచు అ క్రి అగు కావచ్చినది
యగు కానున్నదియగు
అగుర అవ్య ఔర
అగురగుర అవ్య ఔరౌర
అగురా అవ్య ఔరా
అగురు అవురుగడ్డి†
అగురువు సం ఇరుగుడు† గంధద్రవ్య
విశేషము అగలుచెక్క సుగంధికాష్ఠ
విశేషము విణ గురువుకానిది బరువు
లేనిది
అగురుశింశప సం ఇరుగుడు†
అగుర్పు అతిశయము భయంకరము విణ
గొప్పది అధికము
అగులు అ క్రి రాలు ఊడు పగులు,
సడలు

అగులుపొట్టు నూకలు సగ్గుబియ్యము మొ మాడ్చి తయారుచేసిన తిలకవిశేషము
అగోచరము సం విణ కానరానిది
అగౌకనము సం సింహము శరభము పక్షి [అధీనమగు
అగ్గపడు అ క్రి అగపడు పట్టుబడు
అగ్గపాటు అగ్గపడుట
అగ్గము విణ స్వాధీనము అనుకూలము గోచరము సమావేశమైనది
అగ్గలము అతిశయము విణ వెక్కసము అధికమైనది దుస్సహము
అగ్గలించు అ క్రి ఎక్కువగు అతిశయించు పూను ఉత్సహించు
అగ్గలికము ఆధిక్యము పూనిక శౌర్యము ఉబలాటము విలాసము
అగ్గి అగ్ని
అగ్గించు స క్రి స్తోత్రముచేయు
అగ్గింపు స్తుతి
అగ్గికంటి శివుడు ఫాలాక్షుడు
అగ్గిచూలి కుమారస్వామి అగ్నిభవు
అగ్గితత్తడి పొట్టేలు అగ్నివాహనము
అగ్గిపాపడు అగ్గిచూలి
అగ్గిబొడి కరదీపము కాగడా
అగ్గువ చేవుక వా అధికము
అగ్గెసన్ అందన్
అగ్నాయి సం అగ్నిభార్య
అగ్ని సం అగ్నిహోత్రుడు అగ్ని మూల కధిపతి పంచభూతములలో నొకటి జఠరాగ్ని రూపతన్మాత్ర అగ్న్యభిమానిదేవత నిప్పు ఎఱ్ఱచిత్రమూలము† నల్లజీడి† నిమ్మ† పిత్తము బంగారు కృత్తిక మూడు
అగ్నికణము సం నిప్పురవ మిణుగురు
అగ్నికార్యము స యథావిధి అగ్నియందు ప్రాత సాయంకాలముల గో సమిధలను వేల్చుట
అగ్నికాష్ఠము సం అగ్గిపుల్ల అగురుచెక్క
అగ్నికోణము సం అగ్ని మూల తూర్పు దక్షిణముల నడిమిదిక్కు
అగ్నిచిత్తు సం అగ్నిచయనము చేసిన వాడు
అగ్నిజారము స జఠరాగ్ని నివృద్ధి నొందించెడి ఒక ఓషధి
అగ్నిజిహ్వలు సం బ కాళి కరాళి మనోజవ సులోహిత సుధూమ్రవర్ణ స్ఫులింగిని విశ్వరుచి యనునవియేడు
అగ్నిజ్వాల సం నిప్పుమంట ధాతకుసుమము† ఆరె†
అగ్నిత్రయము సం దక్షిణాగ్ని గార్హపత్యము ఆహవనీయము అనెడిమూడు
అగ్నిదుడు సం ఇంటికి నిప్పంటించువాడు
అగ్నిదృక్కు సం శివుడు
?అగ్నినక్రజరాయువు సం అగ్నిజారము
అగ్నినామకము సం అగ్ని పేర్లుగలది నల్లజీడి† చిత్రమూలము†
అగ్నినిర్యాసము సం అగ్నిజారము†
అగ్నిపరీక్ష ఒక దివ్యము అగ్నిచే చేయు దోషాదోషముల పరీక్ష
అగ్నిప్రతిష్ఠ సం అగ్నిస్థాపనము
అగ్నిబీజము సం బంగారము రం
అగ్నిభట్టారకుడు సం అగ్నిదేవుడు
అగ్నిభువు సం కుమారస్వామి
అగ్నిమంథము సం నెల్లి†
అగ్నిమణి సం సూర్యకాంతము
అగ్నిమాంద్యము సం జఠరాగ్ని సన్నగిలుట
అగ్నిముఖము ముఖి సం జీడి† [వేలుపు
అగ్నిముఖుడు సం బ్రాహ్మణుడు
అగ్నిరక్షణము సం అగ్నిహోత్రము
అగ్నిలింగము సం పొగ [పోతు
అగ్నివాహము వాహనము సం మేక
అగ్నివేత్త సం అగ్నిహోత్రి
అగ్నిశిఖ సం తరిగొట్టు† తరిగొఱ్ఱు† గంగేటచేలంకూర† అగ్నిజ్వాల
అగ్నిశిఖము సం కుంకుమపువ్వు కుంకుమము† కుసుమపువ్వు సిందూరము?
అగ్నిష్టోమము సం ఒక యజ్ఞము
అగ్నిష్వాత్తులు సం బ పితృగణవిశేషము
అగ్నిసఖుడు సం వాయువు
అగ్నిసహము సం కప్ప?
అగ్నిసాక్షికము సం విణ అగ్నిని సాక్షిగా నుంచుకొని చేసినట్టిది

అగ్నిస్తంభనము సం మంత్రౌషధులచే అగ్నియొక్క దహనశక్తిని నిరోధించుట అట్టిఒక విద్య

అగ్నిహోత్రము సం ఒకయజ్ఞము అగ్ని నిప్పు హవిస్సు హోమము చెయ్య దగ్గ ద్రవ్యము [వాడు

అగ్నిహోత్రి సం అగ్నిచయనము చేయు

అగ్నిహోతుడు సం అగ్ని

అగ్నీధ్రుడు సం ఒకఋత్విక్కు

అగ్నీషోమీయము సం అగ్నియు సోముడును దేవతలుగా గల యాగము మొ

అగ్న్యస్త్రము సం ఆగ్నేయాస్త్రము తుపాకి మొ

అగ్న్యాధానము సం యథావిధి అగ్ని సంస్కారము అగ్నిహోత్రము

అగ్న్యుత్పాతము సం అశుభసూచకమైన లోకముక్కు ఉల్కాపాతము మొ ఉపద్రవము [ప దగినది

అగ్రగణ్యము సం విణ మొదటలెక్కిం

అగ్రగణ్యుడు విణ శ్రేష్ఠుడు

అగ్రగామి } సం విణ ముందడుగు వేయు
అగ్రగుడు } వాడు ముఖ్యుడు

అగ్రజ సం అక్క జ్యేష్ఠభగిని

అగ్రజన్ముడు సం అన్న బ్రహ్మ బ్రాహ్మణుడు

అగ్రజాతకుడు } సం బ్రాహ్మణుడు
అగ్రజాతి }

అగ్రజుడు సం అన్న బ్రాహ్మణుడు

అగ్రణి సం విణ శ్రేష్ఠుడు

అగ్రతసరుడు సం విణ అగ్రగామి

అగ్రధన్వుడు సం ఇంద్రుడు

అగ్రబీజము సం విత్తు అగ్రమందు గల చెట్టు ముంత జీడి మామిడి మొ

అగ్రభుక్కు భుజుడు సం విణ తిండిపోతు

అగ్రము సం చివర పైభాగము శేషభాగము శిరస్సు శిఖరము ఎదురు ముందు లక్ష్యము ముందటి నాలుగు ఎదుచేలయన్నము ఆశ్రయము పలపరిమాణము ప్రాంతము కొన సమూహము విణ శ్రేష్ఠము ప్రధానము అధికము మొదటిది మొదలు

అగ్రయాయి సం విణ అగ్రగామి

అగ్రసంధాని సం జీవుల శుభాశుభకర్మలు లిఖించినయమునిపుస్తకము యమపంజిక

అగ్రసరుడు సం విణ అగ్రగామి

అగ్రహాయణము సం మార్గశిరము

అగ్రహారము సం బ్రాహ్మణునకై తీసిన పొలములోని పంట మొ గురుకులము నుండి మరలివచ్చిన బ్రహ్మచారికి ఈయదగిన పొలము మొ స్వాధ్యాయసంపన్నులగు బ్రాహ్మణులుండు గ్రామము

అగ్రాహ్యము సం విణ గ్రహింపరానిది జ్ఞానేంద్రియముల కందనిది ఆత్మ బ్రహ్మము [శ్రేష్ఠము

అగ్రిమము సం విణ ప్రధానము

అగ్రిముడు సం అన్న విణ శ్రేష్ఠుడు

అగ్రియము సం విణ ప్రధానము

అగ్రియుడు సం అన్న విణ శ్రేష్ఠుడు

అగ్రేదిధిషువు సం మారుమనువుదాని మొదటి మగడు అక్కకంటె ముందు పెండ్లాడిన చెల్లెలు

అగ్రేసరుడు సం విణ ముందరవెళ్ల వాడు శ్రేష్ఠుడు [మగు జలము

అగ్రోదకము సం దేవపూజకుపయుక్త

అగ్ర్యము సం విణ ప్రధానము

అఘటనము } సం విణ సంభవింప
అఘటమానము } నిది ఘటిల్లనిది అసాధ్యము

అఘమర్షణము సం స్నానము చేయునపుడు పాపపరిహారార్థము పఠించెడిఒక సూక్తము అశ్వమేధయాగాంగ - అవభృథస్నానమంత్రము విణ పాపనాశము గావించునది

అఘము సం పాపము వ్యసనము దుఃఖము అశౌచము

అఘాయువు సం ఎల్లప్పుడు పాపములు చేయువాడు

అఘోర సం భాద్రపదకృష్ణచతుర్దశి

అఘోరము సం విణ సౌమ్యము అతి భయంకరము

అఘోరించు అ క్రి వా ఏడ్చు

అఘ్న్య సం ఆవు

అచండి సం సాధువైన ఆవు
అచల–కీల సం భూమి
అచలము సం పర్వతము మేకు విణ కదలికలేనిది
అచలుఁడు సం శివుడు
అచాపలము సం చాపల్యములేకుండుట దైవసంపదలలో నొకటి
అచింత్యము సం విణ మనస్సునకందనిది విచారింప శక్యముగానిది ఆత్మ బ్రహ్మము ఒకలెక్క
అచిత్తు సం విణ అచేతనము
అచిరద్యుతి సం మెఱుపు
అచిరము సం అవ్య శీఘ్రము విణ క్షణికము
అచిరాంశువు సం మెఱుపు
అచేతనము సం. విణ చిత్తుమాత్రముండి
అచైతన్యము చిదాభాసములేని జడ) పదార్థము
అచ్చారము బయానా
అచ్చి అచ్చిమట్టము దేశవిశేషము
అచ్చిక కొఱఁత వెలితి లోపము
అచ్చికముచ్చిక కలుపుగోలుతనము అభేదము
అచ్చికబుచ్చికము అభేదము ఇచ్చికము
అచ్చికమచ్చిక అభేదము
అచ్చికము అభేదము అచ్చిక
అచ్చినవాడు విణ అధమర్ణుడు అప్పు పుచ్చుకొన్నవాఁడు
అచ్చివచ్చు అ క్రి ఋణముండు కలసివచ్చు మేలైవచ్చు శ్రేయస్కరమగు
అచ్చులు సం బ స్వరములు అకారాదులు
అచ్చెరియము ఆశ్చర్యము
అచ్చెరుపడు అ క్రి ఆశ్చర్యపడు
అచ్చెరుపాటు ఆశ్చర్యపడుట
అచ్చెరువు ఆశ్చర్యము
అచ్చెరువుపడు అ క్రి ఆశ్చర్యపడు
అచ్చెరువుపాటు అచ్చెరుపాటు
అచ్ఛభల్లము సం ఎలు గుగొడ్డు
అచ్ఛము సం ఎలు గుబంటి స్ఫటికము తెలుపు విణ నిర్మలము స్వచ్ఛము కలితిలేనిది

అచ్ఛావాకుఁడు సం సోమయాగమందలి ఒకఋత్విక్కు [రహితము
అచ్ఛిద్రము సం విణ దోష లోప
అచ్ఛుడు సం విణ కళంకములేనివాఁడు
అచ్ఛేద్యము సం విణ ఛేదింపరానిది
అచ్ఛోదము సం కుబేరునిక్రీడాసరస్సు
అచ్యుతము సం విణ చ్యుతిలేనిది ఆత్మ బ్రహ్మము ఇంద్రుడు
అచ్యుతాగ్రజుడు సం బలరాముఁడు
అచ్యుతుఁడు సం కృష్ణుడు విష్ణువు విణ జాఱనివాఁడు
అచ్చేన్ అవ్య అందన్ తత్ప్రదేశమున.
అచ్చేటు ఆచోటు
అచ్చోటము విణ విరివియైనది
అచ్చోటు ఆచోటు
అచ్ఛ అచ్ఛము కేవలము అవ్య బొత్తిగా
అచ్ఛగుండ్లపేరు చాటుకారము ముత్యాల హారము స్ఫటికమాల
అచ్చటన్ అవ్య తత్ప్రదేశమున
అచ్చటు అవ్య ఆచోటు
అచ్ఛన అచ్ఛనగాయ అర్చన బ బాలికాక్రీడావిశేషము
అచ్ఛనగంగుండ్లు } బ అచ్ఛనగండ్లాటలో నుపయో-
అచ్ఛనగాయలు } గించు గోళిలు గిరియకములు
అచ్ఛము విణ స్వచ్ఛము కేవలము కలితిలేనిది తెల్లనిది తేరినది స్వదట్టము
అచ్చెర అప్సర స్త్రీ
అచ్చెరము అక్షరము [స్త్రీలు
అచ్చెరలు బ దేవవేశ్యలు అప్సర
అచ్చెరు అచ్చెరువు
అచ్చెరుపడు అ క్రి ఆశ్చర్యపడు.
అచ్చెరువు అచ్చెరువు ఆశ్చర్యము
అచ్ఛలము కోపము ఉత్సాహము పట్టుదల
అచ్ఛలించు అ క్రి ఆగ్రహించు
అచ్ఛోడి సం విణ నిర్మలుడు శ్రేష్ఠుడు స్వచ్ఛము శ్రేష్ఠము
అచ్ఛాఫీసు ముద్రణాలయము.

అచ్చేవునెయ్యి కలితి లేని ఆవునెయ్యి
అచ్చేలు విణ జంజాటములేనివాఁడు
అచ్చు బెల్లము మున్నగువాని అచ్చు
చట్రము పోఁతపోసిన అక్షరముమొ
వాణెము రూపు ప్రతిబింబము దృష్టాం
తము నియమము ముద్ర ప్రతిరూపము
కల్పించునది విధము సామ్యము బట్ట
చేయుటకు సాధ్యమైనది విణ అచ్చము
పరిశుద్ధుడు అ క్రి అప్పపడు స క్రి
ఇచ్చు దండుగగా చెల్లించు
అచ్చుకట్టు స క్రి ఏర్పఱచు మడి
మడిగా గవిమ తీయు
అచ్చుకుప్ప విణ ధనవంతుఁడు
అచ్చుకూటము ముద్రాక్షరశాల
అచ్చుకొను అ క్రి పూచిపడు
అచ్చుగా అవ్య ఒప్పుగా ?
అచ్చుటెద్దు ఆ బోతు
అచ్చుతుఁడు అచ్యుతుఁడు [వచ్చుట
అచ్చుదల అప్ప అచ్చుకొనుట అచ్చి
అచ్చుపడు అ క్రి ఏర్పడు విశదపడు
ఉపయోగపడు ముద్రితమగు రూపు
దాల్చు సార్థకమగు నిరూపితమగు
అచ్చుపఱచు స క్రి ఏర్పఱచు నియ
మించు
అచ్చుపాటు ఏర్పాటు అచ్చుపడుట
అచ్చుబెల్లము అచ్చులుగాపోసిన బెల్లము
అచ్చోటన్ అవ్య అక్కడ
అచ్చోటు ఆచోటు ఆ దుగుతి ఆవైపు,
ఆదిక్కు
అచ్చొత్తు స క్రి అచ్చువేయు ముద్రించు.
అచ్చోన్ / అచ్చోటన్ } అవ్య అందవ్ అక్కడ
అచ్చోటు అచ్చోటు
అజ సం ఆడుమేక ప్రకృతి
అజక సం మేకమెడక్రిందిచన్ను మేక
పెంటిక
అజకవము సం శివధనుస్సు [ధనుస్సు
అజకావము సం ఒకయజ్ఞపాత్ర, శివ

అజక్షీరము సం మేక గొఱ్ఱె పాలు
అజగంధిక సం వాయింట†
అజగము సం శివధనుస్సు [పాము
అజగరము సం పెను బాము ఒకజాతి
అజగర్దము సం నీరుపాము
అజగావము సం శివుని విల్లు
అజనని సం శాపము
అజన్యము సం ఉత్పాతము విణ. జన్యము
కానిది [రూపము
అజప సం హంసమంత్రము అర్ధనరనారీ
అజపాగాయత్రి సం హంసమంత్ర
విశేషము చదువువాఁడు
అజపుడు సం వైదికముగాని గ్రంథము
అజమాయిషి హిం అంచనా.
అజము సం పెంగమేఁక పోట్టేలు విణ
పుట్టుకలేనిది ఆత్మ బ్రహ్మము కైవ
ల్యము
అజమోద సం ఓమము వాము †
అజయము సం ఓటమి [గానిది.
అజయ్యము సం విణ జయింపశక్యము
అజరము సం విణ ముదిమిలేనిది
అజర్యము సం చెలిమి
అజశృంగి సం జట్టుపు†
అజస్రము సం అవ్య నిత్యము,ఎల్లప్పుడు
విణ ఎడతెఱపిలేనిది
అజహ సం దూలగొండి†
అజహత్స్వార్థ / అజహల్లక్షణ } సం విడువనిలక్షణ తన యర్థమును విడువకయే
ఇతరార్థమును బోధించు శబ్దశక్తి
అజహల్లింగము సం విశేష్యము ననుస
రించి మార్పునొందని లింగము గల
పదము నిత్యనపుంసకలింగము మొ
అజాంత్రి సం బొద్దికూర†
అజాగరము సం గుంటకలగర†
అజాగ్రత్త సం ప్రమత్తత
అజాజీవి జీవుడు సం. కురుమవాఁడు,
మేక గొఱ్ఱెలు బ్రదుకుఁదెరువుగాఁ
గలవాఁడు
అజాతము. సం విణ పుట్టనిది పుట్టుక
లేనిది ఆత్మ, బ్రహ్మము
అజాతవాదము సం దేనికిని (ఉన్న

దానికిఁగాని లేనిదానికిఁగాని పుట్టుక సంభవింపదనెడి అద్వైతవాదము
అజాతశత్రువు (డు) సం ధర్మరాజు వి॥ శత్రువులులేనివాఁడు
అజాతి సం వి॥ జాతి జన్మము లేనిది ఆత్మ బ్రహ్మము
అజానేయము సం ఉత్తమాశ్వము
అజితుఁడు సం విష్ణువు బుద్ధుఁడు జైన విశేషము
అజినపత్త్రతి సం చీఁకురువాయి
అజినము సం చర్మము జింకమొ॥వాని చర్మము
అజినయోని సం జింక
అజిరము సం ఇంటిముంగిలి కప్పగాలి శరీరము విషయము
అజిహ్మగము సం బాణము
అజిహ్మము సం కప్ప వి॥ వంకరలేనిది
అజిహ్వము సం కప్ప వి॥ నాలుక లేనిది హాముగల యతి
అజిహ్వుఁడు సం జిహ్వేంద్రియ నిగ్ర
అజీకవము } సం శివధనుస్సు
అజీగావము }
అజీర్ణము సం అజీర్తి
అజీర్తి సం అజీర్ణము
అజీర్తి వా అన్నమఱుఁగని వ్యాధి
అజీవని సం శాపము చావు
అజీవము సం వి॥ నిర్జీవము
అజుఁడు సం బ్రహ్మ విష్ణువు శివుఁడు మన్మథుఁడు రఘుమహారాజుకొడుకు వి॥ పుట్టుకలేనివాఁడు ఆత్ముఁడు
అజేయుఁడు సం వి॥ జయింపరానివాఁడు
అజైకపాత్తు } సం ఒకరుద్రుఁడు
అజైకపాదుఁడు }
అజ్ఝుక సం నాట్యోక్తియందు వేశ్య
అజ్ఝుట సం నేలయుసిరిక†
అజ్ఞత సం అజ్ఞానము
అజ్ఞాతము సం మూలప్రకృతి అజ్ఞానము వి॥ ఎఱుఁగఁబడనిది
అజ్ఞానము సం ఎఱుగమి తెలియక పోవుట గీతోక్తమైన అమానిత్వాది వింశతి 20 గుణములకు వ్యతిరిక్తము ప్రపంచోపాదానకారణము అవివేకము విపరీతదృష్టి ఆవరణవిక్షేపశక్తిద్వయవిశిష్టము అనాదిసాంతమునైనది; అనృతము సర్వానర్థమూలమునైనది ఆత్మాశ్రయము ఆత్మవిషయమునైనది అవిద్య అహంమతి మాయ తమస్సు మోహము మహామోహము తామిస్రము అంధతామిస్రమనెడి పంచవిధాజ్ఞానము సత్తనికాని అసత్తనికాని సదసత్తనికాని నిర్వచింప వీలుకానిది త్రిగుణాత్మకము జ్ఞానవిరోధి వి॥ జ్ఞానరహితము.
అజ్ఞాని సం వి॥ జ్ఞానము లేని వాఁడు
అజ్ఞుఁడు సం వి॥ మూర్ఖుఁడు తెలియనివాఁడు జ్ఞానరహితుఁడు
అజ్మాయిష్ హిం పరీక్ష తనిఖీచేయుట
అజారము మొగసాల కొలువుకూటము.
అజారె రే అవ్య బళీ
అజ్జె అడుగు సమయము అవ్య బళీ
అజ్జెము అనువాకము
అజ్జెరె రే అవ్య బళీ
అజ్జెవాలు కోడి
అజ్జా } అవ్య బళీ
అజ్జారె రే }
అజ్జోడించు సక్రి మాఱుమాటాడకుండ ఆలస్యముచేయక పనిచేయు
అఝ్ఝురె } అవ్య ప్రశంసార్థకము
అఝ్ఝూరె }
అఁట అవ్య అంట కిలార్థకము వచ్చెనట పోయెనఁటయని మహత్వబోధకము ఆశ్చర్యాద్యర్థకము
అట సం పర్యటనము
అటన్ అవ్య అక్కడ ఆ స్థలమందు అవల అనంతరము
అటక అటుక చూ [బస్తాంత్రి†
అటకమామిడి అటికమామిడి †,
అటకలి నలుఁగుపిండి ఒకరకముజొన్న? బ అటకండ్లు
అటకాయించు హిం సక్రి అడ్డగించు
అటకావు హిం అటంకము

అటకు అవ్య అక్కడకు
అటతాళము సం ఒక సంగీతతాళము
అటనము సం తిరుగుట సంచారము
అటని సం వింటికొప్పు వింటిబద్దచివర
అటను భయము
అటమట-ము అపలాపము మఱుగు
మాట మోసపుమాట కలత దుఃఖము
మాయ వంచన విణ అసత్యము
మోసము వ్యర్థము
అటమటకాడు విణ వంచకుడు
అటమటించు స క్రి వంచించు అపహ
రించు దాచు అ ( చలించు
దుఃఖించు
అటమటింపు అటమట
అటమటీడు విణ మోసకాడు
అటమర పాటిపోవుట వ్యర్థము
అటమరింపు పాటిపోవుట
అటయితే అవ్య అలాగయితే
అటరుషము సం అడ్డసరము †
అటవి సం అడవి
అటాట్య సం పర్యటనము
అటి విణ అట్టి
అటిక కె చట్టి చిన్నకుండ
అటికమామిడి ఒక ఓషధి ? మండలచ్ఛ
దము† అక్కడకు
అటు అవ్య ఆప్రకారము ఆవైపు
అటుక ఇంటిసరంబీ ఇంటిలో దూలము
లపై ఏర్పఱిచిన మంచె [అడుకలు
అటుకులు బ వా పృథుకములు చూ
అటులన్ అవ్య అట్లు
అటులు అవ్య ఆప్రకారము అలాగు
అటువంటి విణ అట్టి
అటువంటిది విణ అట్టిది తాదృశము
అటువంటివాఁడు విణ అట్టివాడు
అటువలెన్ అవ్య అటులు
అటె అవ్య ఆశ్చర్యాద్యర్థకము ఆశ్చ
ర్యము దుఃఖము నిశ్చయము పరి
హాసము మహత్త్వము సంశయము
వీనిని తెలుపును
అటే అవ్య ఆక్షేపార్థకము
అట్ట శరీరపుమొండెము చెప్పులకు అడు
గునవేయు తోలుముక్క పుస్తకములకు
పైనవేయు దళసరికాగితముతోలుమొ
ఒకదానితో నొకటి అంటుకొనిపోయిన
పదార్థము [ఒక ఆట
అట్టచెమ్మ నాలుగు గవ్వలతో ఆడెడి
అట్టడి కోటకొత్తడము కోటబురుజు
మీఁ దిగడి బ అట్టళ్లు
అట్టము సం అన్నము అట్టడి అట్టము
మేడ ఉపరిగృహము మేడవెనుకఁగట్టిన
యిల్లు వంటచెఱకు విణ ఉన్నతము
అధికము శుష్కము
అట్టహాసము సం పెద్దనవ్వు వీరరౌద్ర
రసముల వలన బుట్టెడు నవ్వు వా
ఆడంబరము
అట్టాలకము సం ఉపరిగృహము మేడ
కొత్తడము కోటవాకిటిమీఁదిగృహము
అట్టాలిక సం రాజభవనము
అట్ట విణ అటువంటి
అట్టిడు విణ అటువంటివాఁడు
అట్టిక అటిక
అట్టిటుట్టు అటునిటు తాఱుమాఱుగా
అట్టిది విణ అటువంటిది
అట్టిపెట్టు స క్రి మిగుల్చు ఉంచు
అట్టియ గుంపు
అట్టిరు బ అట్టివారు
అట్టివాడు విణ తాదృశుడు
అట్టు దోసె కాందవము పెనము
మీఁదవండినది అవ్య చూ అటు
అట్టుక అటుక
అట్టుపుట్టానవాళ్లు బ పుట్టుపూర్వోత్త
రాలు పూర్తివివరములు
అట్టుప్పు వంటయుప్పు పాక్యము
అట్టులన్ లు అవ్య అట్లు
అట్టువ అటుక
అట్టువోలెన్ అవ్య అట్లు.
అట్టె చూ అటె
అట్టెడ గోనెసంచి వంటెన బద్దలతో
అల్లినతట్ట జల్లెడవంటి తడిక కాయ
ధాన్యములను శుభ్రపఱపచుటకు కట్టిన
గోగుకట్టెలు మున్నగువాని మోపు.
అట్టెడి అట్టడి
అట్టె అవ్య అంతలోనే అధికముగా
అట్ఠము. వేదభాగము

అట్యా సం. పర్యటనము
అట్లపోలె అవ్య. ఆప్రకారము
అట్లు అవ్య. ఆప్రకారము ప్రకారము
అట్లువోలెన్ అవ్య. ఆప్రకారము అలాగు
అట్లొట్లు బ. వానవెలిసిన పిమ్మట చూరు నుండి పడు నీటిబొట్లు
అడ ముద్ద ఆకృతి పోఁకచెక్క అప్పె చింతపండు రేగుపండ్లు మున్నగువి త్రొక్కిచేసిన ఉండ
అడంగు విణ. తగులుబడియైన అ. క్రి.
అడగు హిం. మొదటి చోటు
అడంచు స. క్రి. కొట్టు నశింపఁజేయు
అడకువ వినయము
అడగారు అ. క్రి. అడఁగు తగ్గు క్రుంగు
అడగించు స. క్రి. అడఁగునట్లు చేయు నశింపఁజేయు
అడగు అ. క్రి. తగ్గు అణగియుండు ఉపశమిల్లు నమ్రమగు నశించు లోఁపడు
అడఁగుబొద్దు చేలుదారి లోపల నణగియుండునట్లు గోడ యంచుల యందు గీటి ఏర్పఱచెడు బొద్దు
అడచు ప్రే. అడఁగఁజేయు అపహరించు చూ. అడంచు
అడకత్తు వా. అడకత్తెర
అడకత్తెర పోకలం కత్తిరించు కత్తెర
అడకము విణ. అంతర్హితము
అడకర్త ఓర్పు
అడకించు స. క్రి. అపహసించు పరిహసించు వంచించు
అడకు స. క్రి. దాఁచు
అడకొత్తు అడకత్తెర
అడగొంటు పోకముక్క పుప్పిచెక్క
అడగొను అ. క్రి. అడ ముద్ద కట్టు
అడగోలుకొను స. క్రి. అపహరించు వశపఱచుకొను
అడచిపడు అ. క్రి. గర్వించు
అడచిపాటు వడి వేగము
అడపేడి దుఃఖము
అడపేడిపెట్టు స. క్రి. దుఃఖపెట్టు
అడదడి అప్రప్రభుత్వము
అడది పసుపుపచ్చన
అడప అడపకత్తె అడుప
అడపకత్తియ } తాంబూలద్రవ్యములపాకుల
అడపకత్తె } సంచి పట్టుకొను స్త్రీ
అడపకాఁడు. తాంబూల ద్రవ్యముల పాకుల సంచి పట్టుకొనువాఁడు
అడపట్టియ } అడ్డమాను
అడపట్టె }
అడపతడప వా. అప్పుడప్పుడు
అడపది అడపకత్తె
అడపము తాంబూల కరంకము ద్రవ్యముల పాకుల సంచి బరిణె మంగలి పొది
అడపర అడ ముద్ద
అడపాడ జాడ స్వరూపము
అడబాల విణ. వంటవాఁడు వంటలక్క
అడలించు ప్రే. బాణాదుల ప్రయోగించు
అడరు ఆధిక్యము కష్టము దుఃఖము విచారము అ. క్రి. అతిశయించు ఉత్సహించు పూను ఒప్పు ప్రకాశించు కలుగు త్వరపడు వర్ధిల్లు విజృంభించు వ్యాపించు
అడరుచు ప్రే. అదరించు [అదర
అడరుదెంచు అ. క్రి. అతిశయించు
అడర్చు చూ. అదరించు
అడలది అలజడి దుఃఖము
అడలించు అ. క్రి. అదరించు
అడలు భయము శోకము అ. క్రి. భయపడు ఏడ్చు ధ్వని యుక్తముగా రోదనము చేయు విలపించు శోకించు
అడలుకొను అ. క్రి. భయపడు దుఃఖపడు
అడవి అరణ్యము వనము
అడవికంద స్థూలకందము వనకందము†
అడవికాఁకర వనకారవెల్లము†
అడవికాఁపు వనవాసి
అడవికాకి ద్రోణకాకము
అడవికిక్కన క్షేత్రవాళము†
అడవికుక్క శో. డేలు [ధాన్యము
అడవికుసుమ వనకుసుంభము† ఒక
అడవికోడి వనపసకోడి వనకుక్కుటము
అడవిగెనసు ఒకగెనసు†

అడవిచిచ్చు కార్చిచ్చు దావాగ్ని
అడవిచెఱకు కాంతారము†
అడవిచేమ ఒకచేమ†
అడవితిరుగుడు కోఁతి
అడవితొగరి వనతువరి†
అడవితొల(ళ సి వనతులసి†
అడవిత్రిమ్మరి కోఁతి [వము
అడవిదున్న కారెను బోతు వనమహి-
అడవిదోమ అరణ్యమశకము
అడవిధాన్యము నీవారము
అడవినట్టు కోఁతి
అడవినువ్వులు బ కారునువ్వులు†
అడవినెలవరి } వనవాసి వానప్రస్థుడు
అడవినెలవు }
అడవిపంది వరాహము
అడవిపిచ్చుక వనచటకము
అడవిపిల్లి వనమార్జాలము
అడవిపెసలు మకుష్టకము†
అడవిప్రత్తి భారద్వాజి†
అడవిబచ్చలి వనోపోదకి†
అడవిబీఱ కోశఫల†
అడవిమనికిపట్టు వనవాసి వానప్రస్థుడు
అడవిమల్లె గిరికాలత†
అడవిమామిడి వనామ్రము† [మిడి† ?
అడవిమామెన వనకారిబ† అటకమా
అడవిమునగ వనశిగ్రువు†
అడవిమేక వనచ్ఛాగము
అడవిమొల్ల మాగధీలత†
అడవియరటి గిరికదళి†
అడవియులవలు వనకులుత్థము†
అడవినదాప వనకాశేయము†
అడవీగ దంశము
అడసాల వంటయిల్లు
అడావుడి హిం అల్లరి ఆడంబరము తొందర తొట్రుపాటు
అడి విణ అధికము అందనిది వ్యర్థము ఉప పాదము క్రిందిభాగము
అడిగండ్లు బ వియ్యము మొ॥ చెరఁగఁగా అడుగున నిలిచిన ఱాళ్లు
అడిగము భారవిశేషము పరిమాణభేదము
అడిగఱ్ఱ పాదుక
అడిగించు స క్రి ఒకరిచే అడిగించు
అడిగికొను స క్రి తానుప్రార్థించు ముష్టియెత్తుకొను యాచించు
అడిగికోలు ప్రార్థన యాచన భిక్షాటనము
అడిగినొసగెడియావు కామధేనువు
అడిగొంటు } విణ కుత్సితుఁడు
అడిగొట్టు }
అడిచిపడు అ క్రి త్వరపడు మండిపడు మిడిసిపడు ?
అడిచిపాటు త్వర
అడితి కమీషను ఇతరుల సరకులను అమ్మిపెట్టుటకును వారికి కావలసినవి కొనిపెట్టుటకును ఏర్పఱచుకొనిన లాభము నూటికింతయని పుచ్చుకొనెడు తఱుగు కట్టలు మొ॥ అమ్ముచోటు
అడిత్రాగుడు కఱవు [మృగము
అడిదపుమెకము ఖడ్గమృగము కరత
అడిదము కత్తి తరవారు
అడిబండ విణ దుష్టుడు
అడిబీరము మత్తు మదము
అడిమోహము మి అధికప్రేమ
అడియఁడు పాదసేవకుడు
అడియరి సేవకుడు లోభి
అడియాల(ళ)ము గుఱుతు ఆనవాలు
అడియాన కలుగునపెడియాశ ప్రత్యాశ అత్యాశ అందనికోరిక
అడియేను దాసత్వము
అడియొత్తు పాదుక [తీరము
అడిసాటా తఱుగుబేరము అమానతు
అడుకు దొంతి వరుస భయము స క్రి దొంతరగాఁపేర్చు
అడుకులు బ నానఁబోసి వేఁచి దంచిన వడ్లు అటుకులు
అడుగంటు అ క్రి అడుగునఁగూడు ఇగిరిపోవు పట్టు మొదలంటాఁకు మొదలు నశించు క్రిందికిపోవు
అడుగంట్లు బ అడుగుననిలిచినఱాళ్లు మొ॥ అధమములు
అడుగిడు స క్రి అడుగుపెట్టు ప్రవేశించు
అడుగు క్రిందు పాదము పాదప్రమాణము విణ అధమము స క్రి ప్రశ్నించు యాచించు
అడుగుఁదమ్మి పాదపద్మము

అడుగుఁబుట్టువు గంగ శూద్రుడు
అడుగుకొను అడిగికొను
అడుగుకోలు అడిగికోలు
అడుగుచెమ్మటలాఁడు విష్ణువు
అడుగుతాటించు స క్రి తన్ను కాళ్ల కొట్టుకొను [పెండ్లాడు
అడుగుత్రొక్కు స క్రి కాలుఁద్రొక్కు
అడుగుదాఁటు స క్రి మీఱు అతిక్రమించు
అడుగుది విణ క్రిందనున్నది అధస్థ్సము
అడుగుదీయు స క్రి వెనుదీయు అడుగు కదల్చు
అడుగుదోదుమి కోడి
అడుగుపట్టు } అ క్రి క్రిందగు అధ
అడుగుపడు } మమగు నశించు
అడుగుపఱచు ప్రే అడుగుపడఁజేయు
అడుగు పుట్టువు అడుగుఁ బుట్టువు
అడుగుపెట్టు అడుగిడు
అడుగుమాలిపోవు అ క్రి నిర్మూలమగు మొదలు నశించు [అడుగంటు
అడుగు ముట్టు అ క్రి నిర్మూల మగు
అడుగువాఁడు విణ క్రిందనున్నవాఁడు అధస్థితుఁడు [యుధము
అడుగువాలుపులుఁగు కోడి చరణా
అడుచు స క్రి కొట్టు మోదు
అడుజే ఒక దేగ
అడుప పశుపాదరోగము
అడుపు దెబ్బ ఇంటిపరంబీ ?
అడువ విణ ప్రాఁత
అడువరి అరువరి వస్త్రము
అడువు పాదము స క్రి ప్రశ్నించు
అడువుఁబుట్టువు అడుగుఁబుట్టువు
అడుసు బురద పంకము
అడుసు పుట్టువు తామర పంకజము†
అడ్గు అడుగు
అడ్డ గుంటకమున్నగువాని దిండు మంచములో సగము రెండుమానికెలకొలది వాలుగు. విణ అడ్డముగానున్నట్టిది తిరశ్చీనము
అడ్డంకి అడ్డు ఆటకావు
అడ్డకట్ట ఆనకట్ట చేలకునీళ్లు నిలుచుటకై కట్టిన గట్టు.
అడ్డకట్టు స క్రి అడ్డగించు
అడ్డకత్తి పట్టాకత్తి పట్టిసము
అడ్డకమ్మి గుమ్మముకమ్మి ద్వారబంధపు లత్తికమ్మి అడ్డముగా నుండు కమ్మి
అడ్డకఱ్ఱ అడ్డు ఒకనుఖరోగము
అడ్డకొడమ చేఁపల బట్టు ఒకసాధనము
అడ్డగఱ్ఱ తలుపుగడియ
అడ్డగాలు అడ్డు
అడ్డగించు స క్రి నిరోధించు
అడ్డగింత అడ్డము
అడ్డగోలు అడ్డదిడ్డము
అడ్డచేవు అడ్డవాసపు దూలము
అడ్డణము అడ్డనము
అడ్డతలది విణ తిర్యఙ్ముఖి అడ్డతలగల స్త్రీ శిరాలి? [శిరాలు డు?
అడ్డతలవాఁడు విణ తిర్యఙ్ముఖుఁడు
అడ్డదిడ్డము విణ అక్రమము అసందర్భము
అడ్డన పల్లెములు మున్నగునవియుంచుఁట
అడ్డనము కేడెము బెత్తములోనగుదాని చేత చేయ బడిన డాలు
అడ్డపత్తియ అడ్డపట్టె [ముగా బట్టు
అడ్డపట్టు స క్రి శిశువును చేతులపై అడ్డ
అడ్డపట్టె మడి చదును పఱచెడి పలక
అడ్డపడు అ క్రి అడ్డమువచ్చు
అడ్డపాటు అడ్డపడుట తప్పు మూఁత
అడ్డపాప చేతులపై అడ్డముగా పట్ట దగిన శిశువు దూరవస్తువు చూడలేని వాని కన్నులలోని పాప [బెట్టు.
అడ్డపెట్టు అడ్డు స.క్రి అడ్డగించు కుదువఁ
అడ్డబాస బులాకి, నాసాభరణవిశేషము
అడ్డబొట్టు తిర్యక్పుండ్రము
అడ్డమాడు అ క్రి అడ్డుచెప్పు
అడ్డమాను అడ్డపట్టె, దూలము
అడ్డము అడ్డు, చాటు తాకట్టు పూఁట శిశువులను అడ్డముగా పట్టుకొనుటకై వంపుగా పట్టిన రెండుచేతుల నడిమి భాగము విణ. తిర్యక్కు నిరోధకము
అడ్డరి అడ్డుగా వచ్చి మాటాడువాడు.
అడ్డరిక సం అప్ర ఒకరకము పోరీ
అడ్డవాట్లు బ అడ్డుదెబ్బలు అడ్డు.
అడ్డవాతియమ్ము వాయి అడ్డముగాఁగల ఒకబాణము

అడ్డవేడెము ఒక గుఱ్ఱపు నడక
అడ్డనరము. అటరూషము †
అడ్డపారె పాచిక
అడ్డపాళులు } బ సొగటాలపాచి లు
అడ్డపాళ్లు—లు }
అడ్డాదిడ్డి విణ అడ్డాడ్డము [భేదము
అడ్డాయుధము వంకరకత్తి ఆయుధ
అడ్డి అడ్డు వ్యవధానము
అడ్డిగ రూకలో సగము పదార్థము
అడ్డిగలు బ స్త్రీలుధరించు ఒక కంఠాభరణము
అడ్డిపడు } అ క్రి ఆగిపోవు నిలిచిపోవు
అడ్డిపోవు }
అడ్డీ అసుకైనవస్తువుయొక్క పూఁత దవ ద్రవ్యముల లేపము అప అమానతు
అడ్డు అడ్డగింత చోటు స క్రి అడ్డగించు
అడ్డుకొను అ క్రి అడ్డపడు
అడ్డుగ అడ్డిగ చిన్నములో సగము
అడ్డుఁగట్టు విఘ్నము గడియ(య్రాను విణ విఘాతము
అడ్డుగొను అ క్రి అడ్డపడు
అడ్డుగోడ చాటుకోసముపెట్టిన గోడ
అడ్డేఁడు రెండుమానికల సరకు
అడ్వాన్సు ఇం బయానా అగ్రిమచుల్లము
అడ్వోకేటు ఇం ప్లీడరు
అణకువ వినయము
అణగారు అ క్రి అడగారు
అణఁగించు స క్రి అణచు
అణగు అ క్రి అణఁగియుండు, అడగు శాంతిబొందు నశించు
అణఁచు స క్రి అడచు క్రిందికిఅదుము నశింపఁజేయు శాంతినొందించు
అణక మెడమీఁదనున్న కాఁడి మున్నగు వానిని మెడక్రిందికి తెచ్చుకొనుట
అణకించు స క్రి అడకించు కృష్టుడు
అణకుఁడు సం విణ మత్సరుఁడు ని
అణవీనము } సం చిఱువడ్లు పండెడు
అణవ్యము } పొలము
అణా హిం అణకము రూపాయలో పది యాఱవ వంతు
అణి సం ఇఱుసుతుదిచీల అంచు ఎల్ల మూదిమొ॥ కొన మొన

అణిమ } సం శివునిఒక లీలావిభూతి
అణిమము } అణుత్వము అణువంత కేశములో సహస్రాంశము యగుట అణుస్వరూపు డగుట ఐశ్వర్య విశేషము ఒకసిద్ధి
అణిష్ఠము సం విణ అన్నిటికంటె చిన్నది సూక్ష్మతమము
అణీయము } సం విణ సూక్ష్మతరము
అణీయస్సు }
అణుకము సం విణ అణువు అల్పము చిన్నది
అణుకుడు సం విణ అల్పుడు నేర్పరి
అణుజే అడుజే ఈకలుఁరాల్చినపక్షి
అణువీక్షణము సం దుర్భిణి
అణువు సం చిఱువడ్లు వల్లవరి విణ లేశము సూక్ష్మము స్వల్పము అణుపరిమాణము
అతంత్రము సం విణ కారణాధీనము గానిది చెప్ప దలంప బడనిది
అతడు స ఆమనుష్యుడు ఆయన తత్పదార్థము
అతకరించు స క్రి క్రిందుపఱచు మించు అతిక్రమించు నిందించు
అతగాఁడు స అతఁడు
అతగుఁడు విణ అజ్ఞాని బక్కవాఁడు బీద
అతత్త్వబుద్ధి సం అధ్యాస అదికాని దానియందదియనెడి బుద్ధి
అతద్వ్యావృత్తి } సం అదికాని దానిని
అతన్నిరసనము } అనాత్మను త్రోసి పుచ్చుట
అతనుఁడు సం మన్మథుఁడు. విణ. గొప్పవాడు [మీఱిన కార్యము
అతర్కణము వా అపరాధము మట్టు
అతర్కితము సం విణ అనుకొననిది; తల చుకొన బడనిది
అతల లా కుతలము క్రమ తాఱుమాఱు; విణ తాఱుమాఱైనది
అతలము సం ప్రథమఖండపాతాళము భూలోకమునకు క్రిందిలోకము
అతలసు హిం వస్త్రవిశేషము ఒక పట్టుబట్ట [అగాధము
అతలస్పర్శము స్పృక్కు సం విణ

అతసి సం అగిసె†
అతి సం అవ్య అధికము
అతికించు స క్రి అదికించు
అతికృచ్ఛ్రము సం ప్రాయశ్చిత్తవ్రత విశేషము
అతిక్రమణము సం అతిక్రమించుట.
అతిక్రమము సం శత్రువునెదుర్కొనుట అతిక్రమించుట
అతిక్రమించు } సం స క్రి మించిపోవు
అతిక్రమిల్లు } మీఱు దాటు క్రమము నుల్లంఘించు
అతిక్రాంతము సం విణ మీఱినది [దాఁటినది
అతిక్రాంతి సం అతిక్రమించుట
అతిక్రామకుడు సం విణ అతిక్రమించువాఁడు
అతిగండము సం ఒకయోగము
అతిగము సం విణ అతిక్రమించినది
అతిగ్రహము సం కర్మేంద్రియము జ్ఞానేంద్రియము సమ్యక్జ్ఞానము విణ గ్రహింపరానిది
అతిచర సం మెట్టతామర†
అతిచారము సం శీఘ్రగమనము అతిక్రమించివెళ్లుట గ్రహగతివిశేషము
అతిచ్ఛత్ర సం పెద్దసదాప†
అతిచ్ఛత్రము సం గొడుగుగడ్డి†
అతిజగతి సం పదుమూఁడవ ఛందస్సు
అతిథి సం విందు అంతకుమున్ను పరిచయములేక ఇంటికి వచ్చిన వ్యక్తి ధర్మార్థము ఇంటికి వచ్చిన యాచకుడు
అతిదిష్టము సం విణ అతిదేశముగలది
అతిదేశము సం అన్యధర్మములనున్యత్ర ఆరోపించుట
అతిధృతి సం పందొమ్మిదవ ఛందస్సు
అతినువు సం విణ ఓడనతిక్రమించినది
అతిపత్తి సం అతిక్రమణము
అతిపథము సం మంచిత్రోవ
అతిపన్నము సం విణ దాఁటిపోయినది
అతిపాతము సం అతిక్రమణము క్రమము తప్పుట విడివడుట
అతిబల సం చిట్టాముదము† రామునకు విశ్వామిత్రుఁడుపదేశించిన ఒక విద్య
అతిబలము సం గాలివాన
అతిభూమి సం అతిశయము
అతిమధురము సం ఒక మందుదినుసు
అతిమాత్రము సం ఎక్కువ విణ అధికము క్రి విణ పెల్లు
అతిమానము } సం దురభిమానము
అతిమానిత }
అతిమానుషము సం విణ మనుష్యులకుందని దివ్య రూప కర్మాదికము
అతిముక్తకము సం నెమ్మి†
అతిముక్తము సం పువ్వుల గురువెంద† తినాస† విణ కూడికలేనిది
అతిమృత్యువు సం అమరత్వము మోక్షము
అతిరథుఁడు సం విణ పెక్కు విలుకాండ్రతో యుద్ధము చేయువాఁడు
అతిరసము సం అరిసె భక్ష్యవిశేషము
అతిరిక్తము సం ఆధిక్యము శ్రేష్ఠత్వము విణ భిన్నము శ్రేష్ఠము ఎక్కువైనది
అతిరేకము సం ఆధిక్యము శ్రేష్ఠత్వము
అతిరోగము సం క్షయ
అతివ ఆ ఉుది
అతివర్ణాశ్రమి సం ఆత్మదర్శనము చే వర్ణాశ్రమధర్మములదాటిపోయినవాఁడు
అతివర్తులము సం బటానీలు†
అతివన ఒక ఓషధి శుక్లకంద†
అతివాదము సం అప్రియముగాఁబలుకుట
అతివానము వా శ్రాద్ధదినమునకు ముందుదినము
అతివిష సం అతివస†
అతివృష్టి సం మితి మీఱిన వాన ఒక ఈతిబాధ [గల సంబంధవిశేషము
అతివేధము సం ఏకాదశికి దశమితోఁ
అతివేలము సం అవ్య అతిక్రమము అతిశయము విణ అతిశయించినది
అతివ్యాప్తి సం ఒకదోషము లక్ష్యము కానిచోట గూడ లక్షణము ప్రవర్తించుట
అతిశయనము } సం ఎక్కువ అధికము
అతిశయము }
అతిశయించు } సం అ క్రి హెచ్చు
అతిశయిల్లు }
అతిశయితము సం విణ మీఱినది

అతిశయోక్తి సం కొంచెమునుగొప్పచేసి చెప్పుట ఒక అర్థాలంకారము
అతిశాయనము సం ఆధిక్యము ప్రశంస
అతిశాయి సం విణ అతిశయించినది
అతిశోభను డు సం విణ మిక్కిలికాంతి గలవాఁడు మిక్కిలి మంచివాఁడు
అతిసర్గము సం దానము స్వేచ్ఛయొసగుట విణ నిత్యము ముక్తము
అతిసర్జనము సం ఈవి హింస
అతిసాంతపనము సం ఒకవ్రతము
అతిసారకి } సం విణ అతిసారరోగముగల
అతిసారి } వాడు [నాలగుట
అతిసారము సం పాచనాలు నీళ్లవిరేచ
అతిహసితము } సం ఒడలు కదలునట్లు
అతిహసనము } నవ్వుట పెద్దనవ్వు
అతీంద్రియము సం మనస్సు పరమాత్మ విణ ఇంద్రియగోచరముగానిది ఆత్మ (బ్రహ్మము)
అతీతము సం భూతకాలము విణ కడచినది మీఱినది అతిక్రమించినది
అతీతుడు సం విణ మీఱి మించియున్నవాడు
అతీసారము సం అతిసారము
అతుకు అతికిన తావు మాసిక అక్రి జతపడు అంటుకొను అనుకూలపడు కలియు సరిపడు సక్రి జతపఱచు అతికించు విణ జతపఱచినది
అతులము } అతులితము } సం విణ సాటిలేనిది
అత్త భార్య భర్త యొక్క తల్లి శ్వశ్రువు సం పరమేశ్వరుడు తల్లి అక్క విణ తినువాడు
అత్తగంతు వేశ్యామాతలసముదాయము
అత్తగారు అత్తమ్మ
అత్తడము అట్టె కాగితపు అట్టె
అత్తడి గోడిగయెద
అత్తపత్తి సో కుదుముడుగు లజ్జాలువ†
అత్తమామలు శ్వశ్రూశ్వశురులు
అత్తమిల్లు సక్రి అనుకొను అక్రి క్రుంకు ఒఱగు తగ్గు నశించు పరుండు వ్యాపించు [అరఁటిగెలలోనొకభాగము
అత్తము గుత్తి గుంపు అర టిపండ్లగుత్తి

అత్తమ్మ అత్తయ్య
అత్తయ్య అత్తగారు
అత్తరము అత్రము [తైలము
అత్తరు-వు సువాసనాద్రవ్యము సుగంధి
అత్తఱి ఆకాలము ఆసమయము అప్పుడు
అత్తలకము ఈటె బల్లెము
అత్తల్లి ఆ తల్లి
అత్తళువు ఎదను వచ్చిన ఆ డుగుల్లము విణ ఎదకు వచ్చినది [అపేక్ష
అత్తి మేడి† ఏనుగు సం అత్తి
అత్తిక సం తల్లి నాట్యోక్తియందుఅక్క
అత్తు మైనపుగుడ్డ అక్రి కలుగు కలసి పెలసియుండు తగు యుక్తముగు
అత్తుకొను అక్రి అత్తు
అత్తుగడ పొందుట
అత్తెము అత్తము అత్తు హస్తకవచము
అత్తెనరు గంజివార్చకుండ అన్నములో ఇగిరిపోవునట్లు పెట్టెడి యెసరు
అత్యంతము సం క్రి విణ మిక్కిలి విణ అధికమైనది
అత్యంతాభావము సం ఎన్నడును ఎచ్చటను బొత్తిగాలేకుండుట [వాఁడు
అత్యంతీను డు సం విణ మిక్కిలినడచు
అత్యనడ్వాహము సం విణ ఎద్దునతిక్రమించి ది చినవాడు
అత్యనడ్వాహుడు సం ఎద్దునతిక్రమిం
అత్యయము సం అతిక్రమము కష్టము జరిమానా దోషము నాశము మరణము
అత్యర్థము సం క్రి విణ అతిశయము విణ అధికమైనది
అత్యర్థిన్ అధికభక్తితో
అత్యష్టి సం పదునేడవ ఛందస్సు
అత్యాకారము సం తిరస్కారము
అత్యాచారము సం ఆచారము నుల్లంఘించుట అయోగ్యముగా ప్రవర్తించుట అన్యాయ్యము [గలవాడు
అత్యాచారుఁడు సం విణ అత్యాచారము
అత్యాశ సం పేరాస గొంతెమ కోరిక
అత్యాశ్రమి సం సంన్యాసి
అత్యాహితము సం మిక్కిలిభయము బ్రదుకుకోరని సాహసకార్యము విణ కూడఁబడినది

అత్యుక్త సం రెండవ ఛందస్సు
అత్యుక్తి సం అతిశయోక్తి
అత్రి సం సప్తఋషులలో నొకఋషి
అత్రినేత్రజుఁడు సం చంద్రుఁడు
అథర్వణము సం నాల్గవవేదము
అథర్వణి సం అథర్వవేదజ్ఞుఁడు పురోహితుఁడు
అథర్వణుఁడు సం శివుఁడు
అథర్వము సం అథర్వణము
అథర్వుఁడు సం ఒకముని బ్రాహ్మణుఁడు
అథవా సం అవ్య అట్లుగాకున్న పక్షాంతరమున
అదంత్రము విణ స్వాతంత్ర్యము తప్పనది నడుమ భగ్నమైనది
అదంభి సం విణ దంభములేనివాఁడు
అదక ప్రా తిచెప్ప
అదక్షిణము సం విణ దక్షిణలేనిది
అదటు గర్వము మదము
అదత్త సం పెండ్లికానిది
అదనము విణ అధికము సం తినుట
అదను కాలము సమయము
అదనైనవాఁడు ఆ కలిగొనినవాఁడు
అదపు హిం గద్దింపు భయము
అదభ్రము సం విణ ఎక్కువైనది
అదయుఁడు సం విణ దయలేనివాఁడు
అదరము పెదవి
అదరవైచు } స క్రి భయపెట్టు
అదరించు }
అదరిపడు అ క్రి అదిరిపడు ఉలికిపడు
అదరిపాటు అదిరిపాటు
అదరు చంచలత్వము చలనము జంకు అ క్రి కంపించు చలించు త్రుళ్లిపడు
అదరుగడ భయము
అదరులు బ మిణుగురులు
అదర్శనము సం కనబడకపోవుట లోపించుట నశించుట చూడకుండుట
అదలించు స క్రి భయపెట్టు నివారించు
అదలు అ క్రి భయపడు
అదలుచు పు } ప్రే అదలించు
అదల్చు ల్పు }
అదవ అద్ద కోన
అదవద కలత చింత పరాధవము విణ వ్యత్యస్తము
అదవదపడు అ క్రి కలతపడు
అదసీయము సం విణ దీపినికి సంబంధించినది దీపిని సంబంధమైనది
అదాటు వా అవ్య ఉన్నట్టుండి
అదాహ్యము సం విణ దహింపరానిది
అది అవశ్యకార్థకము పలుకునది చేయునది వలయునది అని స ఆమె అయ్యది తచ్ఛబ్దార్థకము ఇది యేదియుఁ గానిది బ్రహ్మపదార్థము (ఇయ్యది స్త్రీవాచకము పశుపక్ష్యాదివాచకము జడవాచకమునగు సర్వనామము
అదిగాక అవ్య మఱియు
అదిగో గోన్ అవ్య చూపుటను తెలుపునది సూచనార్థకము
అదితి సం భూమి దేవతలతల్లి కశ్యపునిభార్య పునర్వసు నక్షత్రము
అదితినందనులు సం బ దేవతలు
అదిర(రా అవ్య ఔరా ఆశ్చర్యార్థకము [పిఱుదగు
అదిరిపడు అ క్రి ఉలికిపడు భయకం
అదిరిపాటు అదిరిపడుట గర్వము అవ్య అస్మాత్తుగా
?అదీనము సం ఏనుఁగు
అదుఃఖనవమి సం భాద్రపదశుద్ధనవమి
అదుకకపోవు అ క్రి పిండిమొదలగునది హత్తక విరవిరవోవు
అదుకు చూ అణుకు
అదుగో వా అదిగో
అదుము స క్రి క్రిందికి అణఁచు నొక్కు
అదుముడు అదుముట
అదురు చూ అదరు
అదురుఁగ్రోవి ప్రానియందు ఇనుపగొట్టములు నాటి వానియందు మందుదట్టించి అదురుఁట్లు వేసెడు వేటు
అదురు ద్రిక్కు పశురోగ విశేషము
అదురుగడ అదిరిపాటు
అదురుగుండియ గుండె) విణ పిఱికి
అదురుచు } చూ అదరు
అదుర్చు }

అదురుపేటు అదురునట్లు కొట్టెడుదెబ్బ చూ అదురు (గ్రోవి
అదుర్గము సం విణ కోటలేనిది
అదువ విణ అస్థిరము అస్థిరుడు
అదువ వు)కాఁపు అద్దకా పు
అదృక్కు సం విణ గ్రుడ్డివాడు దృక్కుకానిది జడము, దృశ్యపదార్థము అనాత్మ
అదృశ్యకరణి సం ఉండియు కన బడకుండునట్లు చేసెడి ఒకసిద్ధి [హితము
అదృశ్యము సం దృశ్యముకానిది తిరో
అదృష్టచర పూర్వ)ము సం విణ మున్నెన్నడును కనఁబడనిది
అదృష్టము సం అగ్నిజలము వ్యాధి దుర్భిక్షము మున్నగువానివలని దైవకృతమగు ఆపద భాగ్యము సుఖదుఃఖములకు కారణమయిన పుణ్యపాపరూపమగు పూర్వజన్మకర్మ విణ కనఁబడనిది అహమాది సర్వదృశ్యములకంటె వేరైనది ఆత్మ బ్రహ్మము
అదృష్టవంతుఁడు సం విణ భాగ్యవంతుఁడు
అదృష్టి సం కోపముతోఁగూడిన వక్రదృష్టి పాడుచూపు అట్టిచూపుగలకన్ను
అదెదె అవ్య అదిగో
అదేమొ మో అవ్య ఎందుకో
అదేశము సం అయోగ్యమైన ప్రదేశము
అద్ద అరసోల నూర్చుకవేసిన కుప్పయొక్క క్రింది సగముభాగము విణ సగము
అద్దకము బట్టలకు వేయు రంగు
అద్దగడియ అర్ధఘటిక
అద్దగోద మణుగుగోద సగముగోద
అద్దపావు నాటాకు
అద్దమణుగు మణుగులో సగము
అద్దమరాతిరి రేయి) అర్ధరాత్రము
అద్దము ముఖము చూచుకొను ముఖాదులు ప్రతిబింబించు గాజుబిల్ల ముకురము దర్పణము
అద్దరి ఆవల అక్కడ
అద్దరూపాయి రూపాయిలో సగము
?అద్దలవాడ ఉప్పుచేయుటకు అరంభము

అద్దసేరు సేరులో సగము
అద్ది అది అయ్యది
అద్దించు స క్రి అద్దు ఊహించు
అద్దికము కావలి
అద్దిటి-య్య అవ్య బళిరా
అద్దియ అద్ద [కము
అద్దిర రా) అవ్య ఔరా ఆశ్చర్యార్థ
అద్దిరపాటు అబ్బురపాటు
అద్దిరన్న } అవ్య ఔరా ఆశ్చ
అద్దిరమ్మ య్య } ర్యార్థకము
అద్దు అద్దకము అద్దుడు స క్రి తోఁచుపూయు ముంచు రంగువేయు పీల్చుకొనునట్లుచేయు [కాగితము
అద్దుకాకితము సిరాను ఎల్పుకొనెడి
అద్దువ అదువ
అద్దె బాడుగ ఇల్లు బండిలోనగువానికి నియమిత కాలమున ఇచ్చు సొమ్ము
అద్దెఱ అవ్య ఔరా
అద్దెస ఆదిక్కు తత్ప్రదేశము
అద్దా సం అవ్య సత్యముగా
అద్దాన్నము వా అధ్వానము అర్ధాన్నము
అద్భుతపడు సం అ క్రి ఆశ్చర్యముఁజెందు
అద్భుతము సం విస్మయస్థాయి భావకము నవరసములలో నొకటి ఆశ్చర్యము ఆకస్మికమగు ఉల్కాపాతాద్యుత్పాతము విణ ఆశ్చర్యజనకము
అద్మరుడు సం విణ తిండిపోతు
అద్యతనము సం కడచినరాత్రి రెండు జాములతోను మఱిజాముతోను రాబోవు రాత్రి రెండు జాములతోను తొలిజాముతోను చేరినదినము నేఁడు విణ నేడు ఉండునది ఈనాఁటిది
అద్యత్వము సం ఇప్పుడు
అద్రి సం పర్వతము చెట్టు సూర్యుఁడు
అద్రిజ సం పార్వతి
అద్రిరాజము రాజు సం మంచుకొండ హిమవంతుఁడు
అద్రుచు అ క్రి అదురు చలించు [ఇందు మొదటి యక్షరము 'అ'లఘువే యగును]
అద్రువ చలింపఁగా

అద్రోహము సం మనోవాక్కాయముల చే ఏ ప్రాణికిని చెఱుపు చేయమి దైవీసంపదలో నొకటి

అద్వయము సం అద్వైతము

అద్వయవాది } సం అద్వైతి బుద్ధుడు
అద్వయుఁడు }

అద్వితీయ సం దేవి

అద్వితీయము సం విణ రెండవదిలేనిది తోడులేనిది సాటిలేనిది ఆత్మ బ్రహ్మము

అద్వితీయుడు సం విణ తోడులేనివాడు సాటిలేనివాడు అద్వైతి పరమాత్ముఁడు

అద్వేష్ట సం విణ ఏ ప్రాణిని ద్వేషింపనివాడు భగవంతునకు ప్రియమైన భక్తుఁడు

అద్వైతము సం అభేదము జహదజహల్లక్షణాను సారముగా జీవేశ్వరుల కైక్యము చెప్పెడి మతము విణ రెండు కానిది ఏకము అద్వితీయము

అద్వైతవాది సం విణ అద్వైతి

అద్వైతి సం విణ అద్వైతమతస్థుడు బ్రహ్మమే సత్యమని జీవుడు ఈశ్వరుడు జగత్తు ప్రకృతియు పర్యవసానమున బ్రహ్మమే యనియు బ్రహ్మాభిన్నముగా ఏదియు సత్యము కాదనియు వచించువాఁడు

అద్వైతుఁడు సం విష్ణువు దక్షిణామూర్తి విణ భేదరహితుడు అద్వైతి

అధఃకరణము సం తక్కువ పఱచుట క్రిందుపఱచుట

అధఃకరించు మా అతిక్రమించు

అధఃకృతము సం విణ క్రిందు తక్కువ పఱపఁబడినది [వస్తువు

అధఃక్షిప్తము సం విణ క్రిందఁబడవేసిన

అధఃపతనము సం అధోగతి

అధఃపాతి సం విణ అధోలోకమును బొందువాఁడు నరకమొందువాఁడు

అధనుడు సం విణ ధనములేనివాఁడు

అధమ సం విణ ప్రియుడు హితకరుడే యయ్యును అహితము చేయునాయిక అధమస్త్రీ

అధమపాఱులు మి బ నీచులైన బ్రాహ్మణులు

అధమము సం విణ తక్కువైనది నీచము

అధమర్ణుఁడు } సం విణ అచ్చినవాఁడు
అధమర్ణికుడు } అప్పుతీసికొనినవాఁడు

అధమాధమము సం విణ మిక్కిలితక్కువది

అధముడు సం విణ కుత్సితుఁడు నికృష్టుడు హీనుడు దయ భయము సిగ్గు కర్తవ్యాకర్తవ్య విచారమును లేని ఒక ఉపపతి

అధర సం క్రింది దిక్కు

అధరము సం పైపెదవి క్రిందిపెదవి యోని విణ హీనము నీచము క్రిందిది ఈవలిది

అధరామృతము సం మోవితేనె చొల్లు

అధరీణము సం విణ తిరస్కృతము ధిక్కరింపబడినది క్రిందిది ఈవలిది

అధరోత్తరము సం విణ ఎచ్చుతగ్గులుగలది ఎగుడు దిగుడు

అధరోష్ఠము సం క్రిందిపెదవి

అధర్మ సం ధర్మరహితుఁడు

అధర్మము సం ధర్మవిరోధి శాస్త్రనిషిద్ధమైన కార్యము ప్రాణిహింసమొదానిచేతఁ గలుగు పాపము నేరము అనర్థహేతువు ధర్మాతీతము బ్రహ్మపదార్థము

అధర్మి సం పాపి

అధర్మిష్ఠుడు సం పాపిష్ఠుఁడు

అధవ సం విధవ

అధస్తనము సం విణ క్రిందిగి ఈవలిది

అధి సం ఆధి మనోవ్యథ

అధికతమము సం విణ అన్నింటను తిరేకమైనది [ఉత్కృష్టమైనది

అధికతరము సం విణ రెండింటిలో

అధికమాసము సం రవిసంక్రాంతులు రెండుగలమాసము రవిసంక్రాంతి లేని మాసము రవిసంక్రమణములేని అమావాస్యలు రెండు గల మాసము

అధికము సం ఒక అర్థాలంకారము ఎక్కువ విణ ఎక్కువది గొప్పది పెద్దది ప్రధానము శ్రేష్ఠము అసాధారణము

అధికరణము సం ఆధారము, క్రియా శ్రయమైన కారకము ఏదేనొక న్యాయ మును ప్రతిపాదించుటగలయది సంగతి సందేహము ఆక్షేపము సమాధానము నిర్ణయము - అను వీని వివేచనగల గ్రంథము పూర్వమీమాంస ఉత్తర మీమాంస కమ్మరవాని దాగలి

అధికరణికుఁడు సం తీర్పరి

అధికరించు సం స క్రి చేయు చేర్చు సంపాదించు [వాడు

అధికర్ధి సం విణ అధికమైన సంపదగల

అధికర్మికుడు సం సుంకరి

అధికాంగము సం యోధులనడికట్టు 21 వ్రేళ్ల మొ

అధికారము సం రాజా మొదలైనవారికి గొడుగు పట్టుట మొ॥ ప్రకరణము దొర తనము పెత్తనము ఆధిపత్యము హక్కు కర్మానుష్ఠానము గాని తత్కర్మ ఫలానుభవము గాని కలయధికారము అర్హత ఆరంభము అధికారమునొందిన దేశము గ్రామము స్థలము పదార్థము మొ కర్తవ్యము నియమితమైన కార్యము ఉద్యోగము అనువృత్తి వ్యాకరణ సూత్రాధికారము శాస్త్ర విధి ని పురుషునకునుగల సంబంధము

అధికారి సం అధికారముగల వాడు వేదాంత శాస్త్రోక్త అనుబంధ చతుష్టయ ములో నొకటి సాధన చతుష్టయ సంపత్తిగల ప్రమాత భావంబు దొర హక్కుగలవాడు

అధికృచ్ఛ్రము సం నెలనాళ్లనుష్ఠించు నట్టి ఒక వ్రతము [గూడినది

అధికృతము సం విణ అధికారముతోఁ

అధికృతి సం అధికారము

అధికృతుఁడు సం అధ్యక్షుడు అధికారి

అధిక్షిప్తము సం విణ ఉంచబడినది నిందింపబడినది తిరస్కరింపబడినది ప్రేరణ చేయబడినది వేయబడినది బెదరింపబడినది

అధిక్షేపము సం తిరస్కరించుట ఉంచుట వేయుట ప్రేరణచేయుట ఆక్షేపించుట బెదరించుట

అధిగతము. సం విణ పొందఁబడినది తెలిసికొనఁబడినది

అధిగమము సం తెలిసికొనుట పొందుట స్వీకరించుట

అధిజ్యధన్వుడు సం విణ ఎక్కుపెట్టఁబడిన విల్లుగలవాఁడు

అధిజ్యము సం విణ ఎక్కుపెట్టఁబడిన నారిగలది ధనుస్సు

అధిత్యక సం పర్వతముమీది భూమి

అధిదేవత సం అధిష్ఠాత్రియైన దేవత పరమేశ్వరుడు

అధిదేవతలు సం బ మనోబుద్ధీంద్రి యాదుల ననుగ్రహించెడి చంద్రుడు బృహస్పతి మొదలైన దేవతలు మనస్సు నకు చంద్రుడు బుద్ధికి బృహస్పతి చిత్తమునకు క్షేత్రజ్ఞుడు అహంకారము నకు రుద్రుఁడు చెవికి దిగ్దేవతలు, త్వగింద్రియమునకు వాయువు, నేత్రము నకు సూర్యుడు జిహ్వకు వరుణుఁడు ఘ్రాణేంద్రియమునకు అశ్వినీదేవతలు వాక్కునకు అగ్ని హస్తమునకు ఇంద్రుడు పాదమునకు విష్ణువు పాయువునకు మృత్యువు, ఉపస్థేంద్రియమునకు ప్రజా పతి, పంచప్రాణములకు సద్యోజాత వామదేవ అఘోర తత్పురుష ఈశా నులు [గర్భుడు అధిదేవత

అధిదైవతము సం పురుషుఁడు హిరణ్య

అధిదైవము సం అధిదేవత

అధినగ్నిక సం పదునొకండేండ్ల యీడు గల కన్యక

అధినాథుడు సం అధీశ్వరుఁడు

అధిపతి } సం విణ అధికారి ప్రభువు
అధిపుడు } ఏలిక
అధిభువు }

అధిభూతము సం సకల భూతములు

అధిమాసము సం అధికమాసము మల మాసము [మేశ్వరుఁడు

అధియజ్ఞము సం అంతర్యామియైన పర

అధిరాజు రాట్టు సం చక్రవర్తి

అధిరోహణము సం ఎక్కుట

అధిరోహిణి సం నిచ్చెన

అధిరోహించు సం స క్రి ఎక్కు

అధివచనము సం పక్షపాతముతోఁ బలుకుట [ఉండు
అధివసించు సం అ క్రి నివసించు
అధివాసనము సం ధూపా గంధ మాల్యాదులచే సంస్కరించుట వాసెన కట్టుట
అధివాసరము సం అతివాసము
అధివాసము సం గృహము నివాసము ఉనికి పరిమళయుక్తము గావించుట పరిమళము యజ్ఞారంభ పూర్వదినమున చేసెడి దేవతావాహన పూజనాది కార్యము అధివాసనము
అధివిన్న సం పెద్దభార్య మొదట పెండ్లిచేసికొనఁబడిన స్త్రీ [వాడు
అధివేత్త సం మాఱుపెండ్లి చేసికొనిన
అధివేదము వేదనము సం భార్యయుండఁగా మఱొక పెండ్లి చేసికొనుట
అధిశ్రపయణము సం పాకముచేయుట
అధిశ్రయణి సం ప్రొయ్యి
అధిశ్రయము సం పాకముచేయుట
అధిశ్రవణము సం శ్రాద్ధకాలమున వినదగిన వేదమంత్ర సముదాయ విశేషము
అధిష్ఠాత సం అధ్యక్షుడు కర్తృత్వము లేక కృతాకృతములఁ బరికించువాడు నియంత నియామకుడు అధిదేవత సాన్నిధ్యమాత్రమున నడుపు వాడు అధికారి [దుర్గ
అధిష్ఠాత్రి సం అధిష్ఠానదేవత పరదేవత
అధిష్ఠానము సం పట్టణము చక్రము రాష్ట్రము ప్రభావము నివాసము అధిష్ఠించుట ఆధారము ఆశ్రయము నియంతృత్వము తానుచేయకయే సాన్నిధ్యమాత్రమున నియత కార్యమున నియమించునది వాఁడు గానుండుట ఆరోప స్థానము అధ్యాసనసామగ్రిలో నొకట దేహము సన్నిధిమాత్రము సన్నిధిమాత్రమున నియమింపఁబడునది ఉంచుట?
అధిష్ఠించు సం అ క్రి ఎక్కు కూర్చుండు ఉండు స క్రి ఆశ్రయముగా జేసికొను
అధిష్ఠితము సం విణ. ఎక్కఁబడినది సన్నిధిమాత్రమున నియోగింపఁబడినది స్థానము చేసికొనఁ బడినది
అధీకారము సం అధికారము
అధీతము సం అధ్యయనము విణ పఠింపఁ అభ్యసింప బడినది
అధీతి సం అధ్యయనము విణ అధ్యయన మొనర్చినవాడు
అధీనము సం విణ అగ్గము వశమందున్నది లో బడినది
అధీనుడు సం వశుడు లోబడినవాడు
అధీయానుడు సం విణ పఠించువాడు
అధీర సం నాయికావిశేషము
అధీరము సం విణ చంచలము
అధీరుఁడు సం విణ భయపడువాడు పిఱికి వ్యాకులచిత్తుడు
అధీశుడు సం అధిపతి రాజు
అధీశ్వరుడు సం సమస్త సామంతులచే నమస్కరింపఁబడెడి మహారాజు
అధునాతనము సం విణ ఇప్పటిది
అధృతుడు సం విష్ణువు [లేనివాఁడు
అధృష్టుఁడు సం విణ సిగ్గరి దిట్టతనము
అధృష్యుడు సం విణ ఎదిరింపరాని వాఁడు అధృష్ణుఁడు
అధైర్యము సం ధైర్యములేమి ధీరతలేమి
అధోంశుకము సం కట్టుబట్ట
అధోక్షజుఁడు సం పరమాత్మ, విష్ణువు
అధోగతి సం నరకాదిప్రాప్తి అధమస్థితి
అధోదిక్కు సం దక్షిణదిక్కు
అధోదృష్టి సం విణ నాసికాగ్రమున దృష్టి నిలిపినవాడు [పాతాళము
అధోభువనము సం అధోలోకము
అధోమర్మము సం యోని
అధోముఖనక్షత్రములు సం బ భరణి కృత్తిక-ఆశ్లేష-మఘ - పుబ్బ - విశాఖ- మూల-పూర్వాషాఢ పూర్వభాద్ర
అధోముఖము సం ఒకముద్ర [వాఁడు
అధోముఖుడు సం విణ తలవంచుకొనిన
అధోలోకము సం పాతాళము
అధోవాయువు సం అపానవాయువు
అధ్యండ సం దురదగొండి† పిల్లయుసిరిక† [జ్ఞానము విణ ప్రత్యక్షము
అధ్యక్షము సం ప్రత్యక్ష ఇంద్రియజన్య)

అధ్యక్షించు సం స క్రి పాలించు

అధ్యక్షుడు సం అధికారి రాజసంబంధి ఛత్రధారణాది వ్యవహారముల యందధికారముగలవాఁడు వ్యాపకుడు అధిష్ఠాత సన్నిధి మాత్రమున నియమించువాఁడు

అధ్యగ్ని-కృతము సం స్త్రీధన విశేషము అగ్నిసన్నిధిని వివాహాదులలో స్త్రీకి జదివించిన సొమ్ము

అధ్యధోభువనము సం పాతాళలోకము

అధ్యయనము సం గురువుచ్చరించినదాని ననుసరించిన ఉచ్చారణము గురుముఖత గ్రహించుట పఠనము అక్షరమాత్రపాఠము అర్థయుక్తముగ అక్షరగ్రహణము వేదాధ్యయనము బ్రాహ్మణుల షట్కర్మలలో నొకటి [చేయు

అధ్యయనించు సం స క్రి అధ్యయనము

అధ్యయము సం అధ్యయనము

అధ్యర్ధము సం ఒకటిన్నర రూపాయి ఒకటిన్నర

అధ్యవసాయము సం నిశ్చయము ఇది కర్తవ్యమనెడి బుద్ధివృత్తి విశేషము ఉత్సాహము ప్రయత్నము

అధ్యశనము సం అజీర్తియున్నను అతిగా తినుట [గావించు

అధ్యసించు సం స క్రి అధ్యాసము

అధ్యస్తము సం విణ అధ్యసింపఁ ఆరోపింప బడినది మిథ్యయైనది

అధ్యాత్మము సం స్వభావము బహ్మము తానే జీవుని రూపముతో నుండుట ఆత్మ బ్రహ్మము

అధ్యాత్మవిదుడు సం విణ బ్రహ్మసాక్షాత్కారముఁ బడసినవాఁడు

అధ్యాపకుడు సం అధ్యయనము చేయించువాడు ఉపాధ్యాయుఁడు

అధ్యాపనము సం చదువు చెప్పుట వేదము నేర్పుట బ్రాహ్మణుల షట్కర్మలలో నొకటి

అధ్యాపించు సం ప్రే వేదముచదివించు

అధ్యాయము సం అధ్యయనము గ్రంథపరిచ్ఛేదము [వును ఆరోపించుట

అధ్యారోపము సం వస్తువునందు అవస్తు

అధ్యావాహనికము సం సా రి స్త్రీధన విశేషము [ద్బుద్ధి అవిద్య ఆరోపణము

అధ్యాసము సం మిథ్యాజ్ఞానము అతత్త

అధ్యాసి సం విణ అధిష్ఠించినవాడు

అధ్యాహరణము సం అధ్యాహారము

అధ్యాహారము సం ఉత్ప్రేక్ష ఊహ అస్పష్టార్థమును శబ్దాంతరముచే స్పష్టము చేయుట బదులు ప్రతినిధి

అధ్యుష్ట్రము సం ఒంటెల బండి

అధ్యూఢ సం అధివిన్న

అధ్యేత సం అధ్యయనముచేయువాఁడు

అధ్యేతవ్యము సం విణ అధ్యయనము చేయ దగినది

అధ్యేషణము సం ప్రార్థనాపూర్వకముగా పెద్దలను పనిలో నియమించుట ప్రవర్తించుట యాచన

అధ్రువము సం కర్మ విణ అస్థిరము

అధ్వ సం మార్గము

అధ్వగుడు
అధ్వనీనుడు
అధ్వన్యుడు } సం బాటసారి తెరువరి దారినడచువాడు విణ ప్రయాణముచేయుటకు సమర్థుడు

అధ్వము సం మార్గము

అధ్వరము సం యజ్ఞము

అధ్వర్యువుఁడు సం యజుర్వేదజ్ఞుడై హోమము -దపెడి ఋత్విక్కు

అధ్వర్యువేదశాఖ సం యజుర్వేదశాఖ

అధ్వానము సం మార్గము వా ఎటును గానిచోటు అమార్గము అపమార్గము విణ ఎటును ఏమియు తేలని స్థితిలో నున్నది కష్టదశలోనున్నది [దారి

అధ్వానపు బట్టు త్రోవ ప్రదేశము నడు

అధ్వాయనము సం యాత్ర

అనంగ ద్రు అనఁగా [దశి

అనంగత్రయోదశి సం చైత్రశుద్ధ త్రయో

అనంగము సం ఆకాశము మనస్సు విణ ఆకారములేనిది ఉపకరణము గానిది

అనంగా ద్రు అనఁగా

అనంగుఁడు సం మన్మథుఁడు

అనంత సం భూమి దుర్గ తీటకసింద† నాఁగేటిచాలుకూర† తిఱిగొట్టి† గఱిక†

అనంతము సం ఆకాశము ఒకలెక్క అసంఖ్యేయము విణ మేరలేనిది నాశములేనిది బ్రహ్మము దేశ కాల వస్తు పరిచ్ఛేద రహితము
అనంతముడుపు మి నాగపోగులు
అనంతరము సం క్రి విణ పిమ్మట విణ వెనుకటిది తరువాతిది అంతరము కాలేనిది నిరవకాశము నిరవధి ము నగు బ్రహ్మపదార్థము [రాయము
అనంతరాయము సం విణ నిరంత
అనంతవిజయము సం ధర్మరాజుయొక్క శంఖము
అనంతవ్రతము సం అనంత చతుర్దశి
అనంతశయనము సం ఒకవిష్ణుక్షేత్రము ఒకపట్టణము
అనంతశయనుడు సం విష్ణువు
అనంతుడు సం విష్ణువు శేషుడు బలరాముడు కృష్ణుడు
అనంత్యము సం బ్రహ్మపదవి
అనంశుమత్ఫల సం అరటి
అనఁగఁగా అనిన అనినతరువాత అనగా అనగా పతిసప్తమ్యర్థము
అనఁగా అనఁగా కథారంభసూచకము
అనగి పెనగియుండు అ క్రి కలసి మెలసియుండు
అనఁచు అ క్రి కలయు
అనటి అరటి రంభావృక్షము
అన అనకట్ట అన్న చాఁగునట్టి మిక్కిలి లేఁతకొమ్మ
అనకట్ట అనకట్ట
అనకుడు సం విణ అధముడు
అనక్షరము సం అనరానిమాట తిట్టు బూతు దుర్వాక్యము.
అనక్షరుడు సం విణ నిరక్షరుడు
అనగట్టు అడ్డకట్ట [స్థుడు
అనగ్ని సం అగ్నిహోత్రములేని గృహ
అనఘము సం విణ నిర్మలము రమ్యము పాపరహితము దుఃఖరహితము
అనఘుడు సం విణ పాపరహితుడు దుఃఖరహితుఁడు నిర్మలుడు
అనడుహము సం ఎద్దు
అనడుహి సం ఆవు

అనడ్వాహము సం ఎద్దు
అనడ్వాహి సం ఆవు
అనతికాలము సం కొద్దిసమయము
అనద విణ అనాథ విధవ అల్పుడు అధముఁడు
అనద్యతనము సం విణ నేటిది కానిది భూతకాలమునకు గాని భవిష్యత్కాలమునకు గాని సంబంధించినది
అనధికారి(కృతుఁడు సం విణ అధికారి కానివాఁడు [పొంద బడనిది
అనధిగతము సం విణ ఎఱుఁగఁబడనిది
అనధీనకుడు సం ఒకరికి అధీనుడుగాక తనయింటనుండి కూలిపని చేయువడ్రంగి
అనధ్యయనము } సం అధ్యయనము
అనధ్యాయము } లేమి అధ్యయననిషిద్ధ కాలము పాడ్యమి అష్టమి చతుర్దశి పూర్ణిమ అమావాస్య నిత్యములు నైమిత్తికములునయిన అధ్యయన నిషిద్ధ సమయములు ఆటవిడుపురోజు
అనన్ అనఁగా
అననము సం జీవించుట
అననుపస్థలము సం నీరులేని చోటు
అననురూపము సం విణ అనురూపము కానిది తగనిది
అనన్యచింతుడు చిత్తుడు సం విణ అన్యమును తలంపనివాఁడు అనన్య భక్తుఁడు
అనన్యజుడు సం మన్మథుడు
అనన్యధనము సం ఇతరుల కుఁ దక్కగొనని సొమ్ము [షుని గూడని స్త్రీ
అనన్యపూర్వ సం మున్నెన్నడును పురు
అనన్యప్రకాశనీయము సం విణ ఇతరులకుఁ దెలుపఁదగనిది
అనన్యభక్తుడు } సం విణ అన్యుని
అనన్యభాక్కు } సేవింపనివాడు రూ అనన్యభాజుఁడు [మనస్కుఁడు
అనన్యమనస్కుడు సం విణ ఏకాగ్ర
అనన్యము సం విణ అన్యము కానిది అన్యములేనిది సాటిలేనిది
అనన్యవిషయము సం విణ ఇతరులకు విషయము కానిది ఇతరులు చేయ శక్యము కానిది అన్యవిషయములు లేనిది

అనన్యవృత్తి సం విణ ఏకాగ్రచిత్తుఁడు
అనన్యవ్యాపారుఁడు సం విణ ఇతర
వ్యాపారము లేనివాఁడు
అనన్యశరణుఁడు సం విణ ఇతరుఁడు
రక్షకుఁడుగా లేనివాఁడు ఇతరమును
శరణు చొచ్చనివాఁడు
అనన్యసాధారణ సామాన్యము సం విణ
ఒరులకు దొరకనిది సామాన్యముగా
ఇతరులకుండనిది
అనన్వయము సం ఒక అర్థాలంకారము
విణ అన్వయములేనిది
అనపకర్మ క్రియ సం ఇచ్చి తిరుగ
తీసికొనుట ఋణాదులు తీర్చకుండుట
అనపత్యుఁడు సం విణ సంతతిలేనివాఁడు
అనపభ్రువము సం విణ ఉత్కృష్టము
ప్రశస్తము నిర్దోషము పాపరహితము
అనపము సం విణ కొద్దిజలముగల
గుంటమొ
అనపరము సం విణ కార్యము కానిది
కార్యములేనిది ఆత్మ బ్రహ్మము
అనపహార్యము సం విణ అపహరింప
నశక్యము [లేనిది
అనపాయము సం విణ అపాయము
అనపాయి సం విణ ఎడబాటులేనిది
స్థిరము
అనపాశ్రయుఁడు సం విణ ఆశ్రయము
లేనివాఁడు దక్షతలేనివాఁడు
అనపేక్షుఁడు సం విణ ఇచ్ఛలేనివాఁడు
అనపేతము సం విణ తప్పనిది తొలఁ
గనిది కూడియుండునది
అనభిజ్ఞుఁడు సం విణ జ్ఞానరహితుఁడు
అనభినంధి సం కర్మఫలోద్దేశము
లేకుండుట
అనభ్యావృత్తి సం అభ్యాసములేమి
అనము సం జీవించుట ప్రాణము
అనయము సం అశుభము ఆపద దుర
దృష్టము ద్యూతాదివ్యసనము దైవము
వ్యసనము విణ నీతికానిది నీతిలేనిది
అనయమున్ అవ్య అత్యంతము కడు
అవశ్యము తప్ప మఱియు మఱియు
సతతము ఎల్లప్పుడు
అనరు సంకటము దుర్బలత మస్తి
అనరులు బ అయము జీవస్థానము
అనర్గళము సం విణ అడ్డులేనిది
అనర్ఘము సం విణ అమూల్యము
అనర్ఘ్యము సం విణ అత్యంతపూజ్యము
అనర్థకము సం విణ నిరర్థకము పొసఁ
గనిమాట
అనర్థము సం అధర్మము విణ అనిష్టము
అనర్హము సం విణ అర్హముకానిది
తగనిది
అనర్హుఁడు సం విణ అయోగ్యుఁడు
అనల సం అనల సంవత్సరము
అనలద్రావితము సం విణ అగ్నిచే
నీఱుగా చేయబడినది
అనలము సం అగ్ని [వసువు
అనలుఁడు సం అగ్నిహోత్రుఁడు ఒక
అనవకాశము సం అవకాశములేమి
విణ అవకాశములేనిది
అనవగాఢధము సం విణ ఆకళింపు
లేనిది దురవగాహము [చల్లార
అనవవిల్లు అ కి అన్నము పక్వమై
అనవద్యము సం విణ దోషములేనిది
నింద్యముకానిది [గలవాఁడు
అనవద్యశీలుఁడు సం విణ మంచిశీలము
అనవధానత సం తప్పుపోవుట ఏమఱు
పాటు కర్తవ్యకార్యమున ప్రమత్తత
అనవరతము సం అవ్య ఎల్లప్పుడు
నిరతము విణ ఎడతెగనిది
అనవరార్ధ్యము సం విణ ప్రధానము
అనవసరము సం అవసరములేమి విణ
అవకాశము లేనిది అవసరము గానిది
అనవస్కరము సం విణ పరిశుభ్రము
గావింప బడినది
అనవస్థ సం అనవస్థాదోషము ప్రతిపా
దించునది ప్రతిపాదింప బడునది యను
వీనికి తెంపులేకుండుట నిలుకడలేమి
అనవస్థితి సం నిలుకడలేమి
అనవుడు అవ్య అనినపిమ్మట అనగా
అనవేక్ష సం అపేక్షలేమి
అనశనము సం పస్తు ఉపవాసము
అనసూయ సం అసూయలేమి అత్రి
ముని భార్య [వాఁడు
అనసూయుఁడు సం విణ అసూయలేని

అనస్సు సం బండి
అనహంకృతి సం అహంకారములేమి విణ అహంకారములేనివాఁడు
అనహంవాది సం విణ గర్వరహితుడు
అనాకారము సం పరమాత్మ విణ ఆకారము లేనిది
అనాకులము సం విణ చెదరనిది కలఁత లేనిది సంకీర్ణముకానిది
అనాగతము సం విణ రానిది భవిష్యత్తు, రాఁబోవునది
అనాగతార్తవ సం సమర్తాడనిది
అనాచారము సం దురాచారము
అనాచారుఁడు సం దురాచారముగలవాఁడు
అనాతపము సం నీడ [వాఁడు
అనాతురుఁడు సం విణ. రోగము లేని
అనాత్మ సం విణ ఆత్మ తాను కానిది (దేహేంద్రియాదులు [స్త్రీ, విధవ
అనాథ సం విణ నాథుఁడు దిక్కు లేని
అనాథనాథుఁడు సం విణ దిక్కులేని వారికి దిక్కైనవాఁడు పరమాత్మ
అనాథము సం విణ నాథుఁడు ప్రభువు లేనిది
అనాథుఁడు సం విణ ఆశ్రయములేని వాఁడు ప్రభువులేనివాఁడు రక్షకుఁడు లేనివాఁడు
అనాదరము సం అవమానము, తిరస్కారము విణ ఆదరములేనిది
అనాది సం విష్ణువు ఆత్మ బహ్మము విణ ఆదిలేనిది పుట్టుకలేనిది సనాతనము పదసాదులు—శుద్ధచైతన్యము, ఈశ్వరుఁడు జీవుఁడు, మాయ భేదము సంబంధము
అనాదిజటిలుఁడు సం శివుఁడు
అనాదినిధన సం శ్రుతి దుర్గ
అనాదినిధనము సం చావు పుట్టుకలు లేనిది (ఆత్మ, బ్రహ్మము
అనాదినిధనుఁడు సం విణ జననమరణములు లేనివాఁడు
అనాదిమత్తు సం విణ ఆదిలేనిది కార్యవర్గముకంటె వేఱయినది.
అనాదృతము సం అవమానింపఁబడినది
అనాధ సం విణ అనాథ
అనాధారము సం విణ ఆధారములేనిది, ఆధారముకానిది సర్వాధారము (ఆత్మ, బ్రహ్మము
అనాధుఁడు సం విణ దిక్కులేనివాఁడు
అనాధేయము సం విణ అనాశ్రితము (ఆత్మ, బ్రహ్మము)
అనామ సం అనామిక
అనామకము సం మూలవ్యాధి
అనామకుఁడు సం విణ పేరులేనివాఁడు మూలవ్యాధిగలవాఁడు
అనామతు హిం నమ్మకము మీద అల్పకాలమొకవస్తువునిచ్చుట ఒకవస్తువును వాడుకొనక ఊరకయుంచుట
అనామధేయము సం విణ. పేరులేనిది
అనామయము సం ఆరోగ్యము, నీరోగత్వము విణ రోగము లేనిది, నిరామయము ఆత్మ, బ్రహ్మము)
అనామిక సం దర్భవేలు, ఉంగరపువ్రేలు, చిటికెన వ్రేలి ప్రక్కవ్రేలు
అనాయకము సం విణ అరాజకము నాయకుఁడు లేనిది
అనాయాసము సం విణ శ్రమలేనిది ప్రయత్నము లేనిది
అనాయుష్యము సం విణ ఆయుష్యమును క్షీణింపఁ జేయునది [చేయమి
అనారంభము సం చేయకుండుట
అనారతము సం సంతతము నిత్యము
అనారోగ్యము సం వ్యాధి
అనార్తవ సం విణ రజస్వల కానిది
అనార్తవము సం విణ ఋతు సంబంధము లేక యేర్పడెడి ఫల పుష్పాదికము
అనార్యతిక్తము సం నేలవేము †
అనార్యుఁడు సం విణ ఆర్యుఁడు కానివాఁడు [బడనిది
అనాలోచితము సం విణ ఆలోచింపఁ
అనావర్షము సం అనావృష్టి
అనావిద్ధము సం విణ తొలవేయఁబడినది
అనావిలము సం విణ స్వచ్ఛము
అనావృత్తి సం పునరావృత్తి లేమి జన్మరాహిత్యము మోక్షము

అనావృష్టి సం వఱపు వాన లేమి ఈతి బాధలలో నొకటి
అనాశి సం విణ నాశము లేనిది ఆత్మ బ్రహ్మము
అనాశ్రమి సం విణ బ్రహ్మచర్యాద్యాశ్రమములలో నొకటియు లేనివాఁడు
అనాశ్రితుడు సం విణ ఆశ్రయింపనివాఁడు
అనాస మొగలి పనస ఒక ఫలవృక్షము
అనాహతము సం ద్వాదశ దళ పద్మాకారమై హృదయమున విరాజిల్లెడి చక్రము యోగషట్చక్రములలో నొకటి క్రొత్తబట్ట విణ కొట్టబడనిది
అని యుద్ధము అల్లిక మొదలు స అన్న అవ్య ఈ ప్రకారము ప్రకారము కారణము ప్రసిద్ధి శబ్ద స్వరూపము వాక్యార్థ స్వరూపము అనుకరణము అను వీనిని తెలుపును [గాలు బాన
అనికి అల్లిక నీళ్ళ కాఁగు గంగాళము
అనికేతుడు సం విణ గృహము నియమితమైన నివాసము లేనివాడు
అనిక్షువు సం రెల్లుగడ్డి †
అనిత్యము సం విణ నశ్వరము అస్థిరము నియతము గానిది
అనిదంపూర్వము సం విణ ఇంతకు పూర్వము లేనిది
అనిద్రము సం విణ అలసతలేని నిద్ర లేనిది ఆత్మ బ్రహ్మము
అనిన క్రియ అనఁగా
అనిపించుకొను అ క్రి అనుపునట్లు చేసికొను పిలపుకొను, అనునట్లు చేసికొను తిట్టువడు మాటపడు కనఁబడు నటించు [కారణము లేనిది
అనిమిత్తము సం దుర్నిమిత్తము విణ
అనిమిత్తాగమము సం నిమిత్తము లేక వచ్చునది కారణము లేక సంభవించునది
అనిమిషము సం చేఁప మత్స్యము
అనిమిషుడు సం దేవత వేలుపు విష్ణువు విణ రెప్పపాటు లేనివాడు అప్రమత్తుడు
అనియతము సం విణ అనిత్యము కట్టుబడనిది నియమితమైన రూపము లేనిది క్రమము లేనిది
అనిరుక్తము సం విణ నిర్వచింపఁబడనిది వాక్కున కందనిది ఆత్మ బ్రహ్మము
అనిరుద్ధపదము సం ఆకాశము
అనిరుద్ధుడు సం ఉషాపతి, మనస్సునకధిదేవత వ్యూహ విశేషము విణ అడ్డులేనివాడు
అనిర్వచనీయము సం విణ వాక్కునకందనిది ఆత్మ బ్రహ్మము ఉన్నదని కాని లేదనికాని నిర్వచింప నలవి కానిది జగత్తు అజ్ఞానము
అనిర్వాచ్యము సం విణ వాక్కున కందనిది ఆత్మ బ్రహ్మము [తంత్ర్యము
అనిర్వృతి సం దారిద్ర్యము అస్వా
అనిలము సం వాయువు
అనిలుడు సం వాయువు ఒక వసువు
అనివార్యము సం విణ నివారింపరానిది
అనిశము సం సంతతము నిత్యము
అనిష్టము సం దుఃఖము దుఃఖ సాధనము పాపము అపకారము మొ॥ విణ ఇష్టము కానిది [యుద్ధము
అనీకము సం చతురంగ బలము
అనీకస్థము సం యుద్ధమునందలి సైన్యము చిహ్నము జయభేరి
అనీకస్థుఁడు సం యుద్ధమునగనున్న వాఁడు
అనీకిని సం సేన 2187 రథములును అన్ని యేనుగులును 6561 గుఱ్ఱములు 10935 కాల్బలమునుగల సేనాభేదము
అనీశ్వరము సం విణ ఈశ్వరుడు లేనిది
అనీహమానుడు సం విణ కోరిక లేనివాడు ఉపేక్షించువాఁడు
అను స క్రి అని చెప్పు చెప్పు అనియడుగు అని తలచు ప్రసిద్ధుఁడగు చదువు వినిపించు పలుకు పాడు
అను గు విణ మనోహరము ఇంపు మొదటిది ముఖ్యుడు స్నేహితుడు స్నేహితురాలు
అనుఁగుఁగత్తియ గత్తె చెలికత్తె
అనుఁగుఁదనము మైత్రి
అనుకంపనము సం దయ జాలి

అనుకంపకుఁడు సం విణ దయ గలవాఁడు [పాత్రుఁడు
అనుకంప్యుఁడు సం విణ దయకు
అనుకరణము సం అనుకరించుట ఒకరు చేయునట్లు చేయుట ఒకరు చెప్పిన మాటల నట్లే చెప్పుట ఒకదాని ధ్వనిని సూచించు శబ్దము పోలిక
అనుకరించు సం స క్రి అనుకరణము చేయు పోలు
అనుకర్త సం విణ అనుకరించువాఁడు
అనుకర్తవ్యము సం విణ అనుకరింప దగినది
అనుకర్షణము కర్షము సం కోడిఁటి బండినొగ దిగువనుండు కొయ్య ఆకర్షణము
అనుకల్పము సం గౌణకల్పము ప్రధానమైన దానికి బదులుగాఁ జెప్పిన విధి
అనుకామీనుఁడు సం విణ ఇచ్చవచ్చినట్లు మెలఁగువాఁడు
అనుకారము సం అనుకరణము
అనుకారి సం విణ అనుకరించువాఁడు
అనుకీర్తనము సం కీర్తించుట
అనుకు విణ ముద్దుగాక పలుంచనైనది
అనుకుఁడు సం విణ స్త్రీ కాముకుఁడు కోరిక గలవాఁడు
అనుకూలత సం అనుకూలముగా నుండుట అనుగ్రహము దయ సాహాయ్యము
అనుకూలము సం అర్థాలంకార విశేషము విణ ఇష్టము సహాయము ప్రతికూలము కానిది
అనుకూలించు సం అ క్రి సహాయపడు
అనుకూలుఁడు సం పతి విశేషము పరాంగనావిముఖుఁడై స్వస్త్రీనిసంతోషపరచు నాయకుఁడు విణ సహాయుఁడు ఇష్టమైనవాఁడు
అనుకృతి సం అనుకరణము
అనుకొను స క్రి తలచు భావించు
అనుక్తము సం విణ చెప్పబడనిది
అనుక్రమణము సం అనుసరించుట వరుసగాఁబోవుట
అనుక్రమణి సం అనుక్రమణిక
అనుక్రమణిక సం భూమిక గ్రంథాదియందలి ముఖబంధము పురాణాదులలో వివరముగా చెప్పినదానిని మరల సంగ్రహముగాఁజెప్పుట విషయసూచిక గ్రంథమందలి విషయములను క్రమముగా సూచించు పట్టీ
అనుక్రమము సం వరుస అనుక్రమణిక క్రమము తప్పకుండుట విణ క్రమము తప్పనిది
అనుక్రోశము సం దయారసము
అనుక్షణము సం ప్రతిక్షణము అనవరతము
అనుగంత సం విణ అనుసరించి పోవువాఁడు వెంబడించువాఁడు
అనుగతము సం విణ ఆశ్రితము అధీనము వెంబడించినది అనుసరించినది
అనుగతి / అనుగమనము } సం అనుసరించుట, వెంబడించుట తోడ్పడుట
అనుగమము సం అనుగతి ఒకలక్షణము పెక్కింటికి పరిదాకుట
అనుగమించు సం స క్రి అనుసరించు వెంబడించు [అనుసరించునది
అనుగము సం విణ వెంబడించునది,
అనుగలము విణ అనుకూలము సమానము సహాయము ఆప్తుఁడు అధీనుఁడు
అనుగలించు అ క్రి ప్రియపడు
అనుగవీనుఁడు సం గోపాలుఁడు
అనుగామి సం విణ సహచరుఁడు వెంబడించువాఁడు
అనుగీతి సం ఆర్యావృత్తభేదము
అనుగుంఫము సం రచన వాక్యరచన
అనుగుఁడు సం అనుచరుఁడు, సహచరుఁడు
అనుగుణము సం విణ తగినది అనుకూలము అనుగలము అనుగతము
అనుపలము అనుగలము
అనుగ్రహము సం ఏలుకొనుట ప్రీతిపూర్వకముగా గ్రహించుట అనిష్టనివారణపూర్వకముగా అభీష్టముల నెఱవేర్చుట [చేయు ఏలుకొను
అనుగ్రహించు సం స క్రి అనుగ్రహము

అనుగ్రాహ్యుఁడు సం విణ అనుగ్ర
హింపఁదగినవాఁడు
అనుచరుఁడు సం విణ కూడ దిరుగు
వాఁడు తోడు సహాయుఁడు
దాసుఁడు [వాఁడు సేవకుఁడు
అనుచారకుఁడు సం విణ వెంబడించు
అనుచారిణి సం సేవకురాలు
అనుచింతనము సం ఎడతెగని చింత
ధ్యానము ఆలోచించుట [చితము
అనుచితము సం విణ తగనిది అపరి
అనుచు క్రి చూ అంచు చేయించు
అనుచ్ఛిత్తి సం ఎడతెగకయునికి
అనుచ్ఛిష్టము సం విణ పవిత్రము
అనుజ సం చెల్లెలు [గుఁడు
అనుజీవి సం విణ సేవకుఁడు ఆశ్రి
అనుజుఁడు సం తమ్ముఁడు
అనుజ్ఞ సం సెలవు అనుమతి ఆజ్ఞ
అనుజ్ఞాతుఁడు సం విణ అనుమతిని
పొందినవాఁడు ఆజ్ఞాపింపబడిన
వాఁడు
అనుజ్ఞానము సం అనుజ్ఞ
అనుడు అనవుడు అనఁగా
అనుతర్షణము సం మద్యపానపాత్రము
కల్లుకుండకు మూఁకుడు
అనుతర్షము సం కల్లు కల్లుత్రాగెడి
గిన్నె మద్యపానము మద్యపానేచ్ఛ
ఇచ్ఛ
అనుతాపము సం పశ్చాత్తాపము
అనుతాపించు అ క్రి పశ్చాత్తాపపడు,
ఉత్తలపాటునొందు
అనుత్తమము సం విణ సర్వోత్తమము
అనుత్తముఁడు సం విణ అత్యుత్త
ముఁడు
అనుత్తరము సం జవాబులేమి విణ
అనుత్తమము అధమము జవాబులేనిది
అనుత్సాహము సం ఉత్సాహములేమి
విణ నిరుత్సాహము
అనుదగ్రము సం విణ మృదువైనది
ఉన్నతముగానిది అత్యున్నతము
అనుదరుఁడు సం విణ కృశోదరుఁడు
అనుదాత్తము సం వేదగానమున క్రిందు
గాఁ ఉచ్చరింపఁబడెడి స్వరము

అనుదారుఁడు సం విణ మిక్కిలి
త్యాగి లోభి మిక్కిలి గొప్పవాఁడు
అధముఁడు [నావాఁడు
అనుదినము సం అవ్య ప్రతిదినము
అనుద్రుతము సం ఒక తాళము విణ
వెంటఁబరుగెత్తినది [లేనిది
అనుద్విగ్నము సం విణ వ్యాకులత
అనుద్వేగము సం వ్యాకులతలేమి
అనుధావనము సం వెంట బరుగెత్తుట
అనుధావ్యమానుఁడు సం విణ తఱు
మఁబడినవాఁడు
అనునయము సం ఓదార్పుట మంచి
మాటలాడుట బతిమాలుట
అనునయించు సం స క్రి బతిమాలు
ఓదార్చు [మయవలలు
అనునాసికములు సం ఙ ఞ ణ న
అనుపదము సం విణ వెంబడించువాఁ
డు అవ్య అడుగడుగున మాటమాటకు
వెంబడిగా [గొనిన చెప్పు
అనుపదీన సం కాలికి సరిపడ తొడుగు
అనుపధి సం నిష్కాపట్యము విణ నిష్క
పటుఁడు [వాఁడు
అనుపనీతుఁడు సం విణ వడుగు కాని
అనుపపత్తి సం యుక్తిలేమి అసంగతత
పొసఁగమి
అనుపపన్నము సం విణ యుక్తియుక్తము
గానిది అసంగతము పొసఁగనిది
అనుపమ సం నైరృత దిగ్గజ భార్య
అనుపముఁడు సం విణ సాటిలేనివాఁడు
సర్వోత్తముఁడు
అనుపయోగము సం ఉపయోగములేమి
అననుకూలత విణ ఉపయుక్తముగానిది
అనుపరి నుంకరి
అనుపలబ్ధి సం లేమి ప్రత్యక్షాది
జ్ఞానము లేమి [పాట
అనుపల్లవి వా పల్లవి తరువాత పాడెడి
అనుపసూది గుండుసూది
అనుపాతకము సం బ్రహ్మహత్యాది
మహాపాపసమాన పాపవిశేషము
అనుపానము సం అన్నముతోఁ గాని
ఔషధముతోఁగాని చేర్చి పుచ్చుకొనెడి
పదార్థము.

అనుపాలనము సం పరిపాలించుట
అనుపాల్యము సం విణ ఏల దగినది
అనువు ప్రయాణమై పోవువారికిఁ దోడు పంపుట సుంకము స క్రి ఆజ్ఞాపించు పుచ్చు పంపు
అనుప్రవేశము సం ప్రవేశించుట జయించిన వాని అభిప్రాయమునకు లోఁగి యుండుట
అనుప్రాసము సం శబ్ద సామ్యము గల్గి యుండునట్లు చెప్పిన ఒక శబ్దాలంకారము అచ్చులు భిన్నముగా నున్నను వచ్చిన హల్లే మరల మరల వచ్చుట సదృశము [తోడు
అనుప్లవుఁడు సం విణ సహాయుఁడు
అనుబంధకము సం వెక్కిళ్లు
అనుబంధము సం దోషోత్పత్తి ప్రకృతి ప్రత్యయాగమాదేశములు నశించునది ప్రకృతము ననుసరించుట ప్రయోజన విశిష్టమై ఉపదేశమున నుండి తరువాత లోపించు వర్ణము బంధము ఆరంభము లేశము అభ్యాసము బంధించుట అనుసరించుట నిరంతర సంబంధము తరువాత నేర్పడెడి శుభాశుభములు తరువాతి సంబంధము పుస్తకానుబంధము దోషాభ్యాసము అనుబంధ చతుష్టయము — అధికారి సంబంధము విషయము ప్రయోజనము
అనుబంధి సం వెక్కిళ్ళు దప్పి
అనుబంధుడు సం విణ ముఖ్యుల ననుసరించి యుండువాఁడు శిశువు
అనుబింబించు సం అ క్రి ప్రతిఫలించు
అనుబోధము సం పరిమళము లోపించిన చందనాదులను ప్రయత్న విశేషముచే మరల పరిమళింప జేయుట
అనుభవము సం ఎఱుక అనుభవించుట సాక్షాత్కారము స్మరణమునకంటె వేఱయిన జ్ఞానము ఇంద్రియములకు దెలియుట ప్రత్యక్షాది ప్రమాణముల చేత నేర్పడెడి జ్ఞానము
అనుభవించు సం స క్రి కుడుచు భోగించు అనుభవము సేయు పొందు
అనుభావము సం భావమును దెలిపెడి ముఖవికాసము మొ నిశ్చయము ప్రభావము తేజస్సు సత్పురుషులకు సంబంధించిన మనోనిశ్చయము అనుభవము [దగినది
అనుభావ్యము సం విణ అనుభవింపఁ
అనుభాషణము సం ముచ్చటించుకొనుట
అనుభూతము సం విణ అనుభవింపఁబడినది
అనుభూతి సం అనుభవము
అనుమంత సం విణ ఆమోదించెడివాడు సాక్షి ఆమోదించువానివలె నుండెడి యాత్మ
అనుమంతిగాడు హనుమంతునివంటి సామర్థ్యము గలుగుటచేత కక్కకీయఁబడిన పేరు
అనుమడు హనుమానుఁడు
అనుమ సం అనుమానప్రమాణము
అనుమతము సం విణ సమ్మతము ఆమోదింప బడినది
అనుమతి సం అనుజ్ఞ సమ్మతి ఒడఁబాటు ఏకకళాహీనుఁడైన చంద్రుఁడు గల పౌర్ణమి [ఒడబడు
అనుమతించు సం స క్రి సమ్మతించు,
అనుమతుఁడు సం విణ అనుమతి పొందినవాడు అనుమతించినవాఁడు.
అనుమరణము సం సహగమనము
అనుమానము అపోహ సంశయము సం అనుమానించుట ఊహ వ్యాప్తిజ్ఞానము చేతవ్యాపకమునిశ్చయించుట అట్టినిశ్చయమునకు కారణమైన ధూమాదికము అనుమితికరణము అనుమానప్రమాణము ఒక అర్థాలంకారము [ఊహించు
అనుమానించు స క్రి సంశయించు సం
అనుమితి సం అనుభవవిశేషము ఊహ
అనుము ఒప్పు [వము
అనుములు బ నిష్పావము ధాన్యవిశే
అనుమేయము సం విణ ఊహింప దగినది
అనుమోదనము, అనుమోదము } సం సమ్మతించుట
అనుమోదించు సం స క్రి సమ్మతించు
అనుమోదితము సం విణ అనుమతము
అనుయాత్రికుఁడు సం విణ వెంబడించు వాఁడు.

అనుయాయి సం విణ అనుచరుడు అనుబంధుడు సమానుడు
అనుయుక్తము సం విణ ప్రశ్నింపఁబడినది [వాడు
అనుయోక్త సం విణ ప్రశ్నించెడు
అనుయోగము సం ప్రశ్నము అడుగుట
అనుయోజ్యము సం విణ ప్రశ్నింపఁదగినది
అనురంజనము సం ప్రీతిపుట్టించుట సంతోషపెట్టుట అనురాగము
అనురక్తము సం విణ అనురాగము గలది
అనురక్తి సం అనురాగము
అనురక్తుడు సం విణ అనురాగము గలవాడు ఆసక్తుడు
అనురతము సం విణ అనురక్తిగలది
అనురతి సం అనురాగము
అనురతుఁడు సం విణ అనురక్తుడు
అనురాగము సం ఆసక్తి అత్యంతప్రీతి కూరిమి స్నేహము [ప్రేమించు
అనురాగించు సం అక్రి ఆసక్తిచేయు
అనురాధ సం ఒక నక్షత్రము
అనురుద్ధము సం విణ అపేక్షింపఁబడినది అనుసరింపబడినది అడ్డబడినది
అనురుద్ధుడు సం విణ అపేక్షించువాడు అనుసరించువాడు
అనురూపము సం యోగ్యత రూపసామ్యము విణ సమానరూపము గుణములు గలది తగినది
అనురోధము సం అనుసరించుట పూజ్యులయు ఇష్టులయు ఉద్దేశము నెఱవేర్పవలెనని యిచ్ఛ అవరోధము అడ్డు
అనురోధించు సం సక్రి అనుసరించు
అనులాపము సం ఆడినమాటయే ఆడుట మాటిమాటికి జెప్పెడిమాట
అనులాపించు సం సక్రి చెప్పినదేచెప్పు
అనులిప్తుడు సం విణ చందనాదులు పూసికొనినవాడు
అనులేపకుడు సం అంగరాగమొనర్చుకొనువాడు అనులేపనముచేయువాడు
అనులేపనము సం గంధాదులమైపూత తత్సాధనమైన చందనము మొ

అనులోమజుడు సం విణ పైవర్ణము వానివలన క్రిందివర్ణము దానియందుఁ బుట్టిన కుమారుడు సంకీర్ణజాతుఁడు
అనులోమము సం యథాక్రమము విణ యథాక్రమముగా నేర్పడినది అనురూపముగా నేర్పడినది క్రమమునను సరించినది అనుకూలము
అనువదించు సం సక్రి అనుసరించి చెప్పు తర్జుమాచేయు
అనువయించు సం సక్రి నేయు
అనువరి విణ ఉపాయశాలి
అనువత్సరము సం అధికఫలదమై దానాదుల కనుకూలము గానుండు సంవత్సరవిశేషము [వచించు
అనువర్తించు సం సక్రి క్రమముగా
అనువర్తనము సం అనురోధము అనుసరించుట అనువృత్తి
అనువర్తించు సం సక్రి అనుసరించు
అనువాకము సం వేదవిశేషము గానరహితమైన యొక ఋక్కు ఋగ్యజుస్సామ మంత్రసమూహము శస్త్రమునఁ బడు వేదాంశము
అనువాచనము సం అధ్యాపనము
అనువాచనీయుఁడు సం అధ్యాపకుడు
అనువాదకము సం విణ అనువదించునది
అనువాదకుడు సం విణ అనువదించువాడు
అనువాదము సం పునరుక్తి ఒకరు చెప్పినదాని ననుసరించి మరల జెప్పుట, కుత్సితమైన అర్థముగల వాక్యము తర్జుమా భాషాంతరీకరణము అనుక్షణము కీర్తించుట
అనువారము సం అవ్య మాటిమాటికి
అనువిద్ధము సం విణ సంబంధించియున్నది చేరియున్నది
అనువు ఉపాయము విధము, అవకాశము సొగసు విణ ఉచితము తగినది తగునట్టు యుక్తము అనుకూలము సిద్ధము
అనువుచేయు సక్రి సిద్ధపఱచు
అనువుపడు అక్రి ఒప్పు యుక్తమగు సరిపడు ఏర్పడు సానుకూలమగు

అనువృత్తి సం అనుసరించుట ఆమోదించుట సేవించుట అన్వయము సమన్వయము పూర్వసూత్రమునందలి పదము ఉత్తరసూత్రములోనికి అన్వయార్థము వచ్చుట
అనువ్రజనము సం పైనమై వెళ్లుచున్న వానివెంటఁ గొంత దూరమేగుట
అనుశయము సం దీర్ఘద్వేషము పశ్చాత్తాపము పూర్వవైరము అనుబంధము
అనుశాసనము సం ఆజ్ఞ ఉపదేశము క్రియాధారమును దెలుపుట నిరూపించుట కర్తవ్యము నుపదేశించుట అట్టిది గల శాస్త్రము
అనుశాసి సం విణ కర్తవ్యము నుపదేశించువాఁడు దండించువాఁడు
అనుశిష్టుఁడు సం విణ ఉపదేశింపఁబడినవాఁడు దండింపబడినవాఁడు
అనుశీలనము సం మరల మరల నభ్యసించుట మరల మరల సేవించుట అనవరతము ఆచరించుట
అనుశోకము } శోకము పశ్చాత్తాపము
అనుశోచనము }
అనుశ్రుతము వా పరంపరగావచ్చినట్టిది
అనుశ్రుతి వా వినికిడి వదంతి
అనుషంగము సం దయ ఒకచోట నన్వయించిన యర్థములను ఇతరత్ర అన్వయించుట ఆసక్తి న్యాయము ఒకయుద్దేశముతోఁగూడిన ప్రవృత్తియందు మఱొకటిగూడ సిద్ధించుట
అనుష్టుప్పు సం సరస్వతి ఒకఛందస్సు
అనుష్ఠాత సం విణ అనుష్ఠించువాఁడు
అనుష్ఠానము సం అనుష్ఠించుట శాస్త్రవిహిత కర్మాదుల జేయుట అనుశీలనము
అనుష్ఠాపనము సం అనుష్ఠింపఁజేయుట
అనుష్ఠించు సం సక్రి చేయు ఆచరించు పఠించు
అనుష్ఠితము సం శాస్త్రవిధిననుసరించి చేయబడిన కర్మము
అనుష్ణము సం విణ వేఁడిమిలేనిది
అనుష్ణుఁడు సం విణ అలసుఁడు మందుఁడు

అనుసంధానము సం అన్వేషణము, చింతనము ధ్యానము చేష్ట ప్రయత్నము
అనుసంధించు సం సక్రి కూర్చు నియమించు బోధపరచుకొను
అనుసరణము సం అనుసరించుట
అనుసరించు సం సక్రి కూడవెళ్లు వెంటబోవు వెంబడించు ఒకరు చేయునట్లు చేయు పోలు క్రమమును పాటించు [వెంటఁబోవువాఁడు
అనుసరుఁడు సం విణ అనుచరుఁడు
అనుసారము సం అనుసరణము
అనుసారి సం విణ అనుసరించువాఁడు
అనుసు కట్టు మున్నగువానికి వేసెడి పొన్ను
అనుసృతి సం అనుసరణము
అనుస్యూతము సం విణ ఎడతెగనిది కూర్చబడినది నిత్యసంబంధము గలది.
అనుస్వారము సం సున్న బిందువు
అనుహారము సం పోలిక పోలుట పరిపోలుట జన్మ ]
అనూకము సం కులము శీలము, గత
అనూచానుఁడు సం విచక్షణుఁడు సాంగవేదాధ్యయనము గావించిన వాఁడు వేదార్థప్రవచన నిపుణుఁడు, వినయసంపన్నుఁడు
అనూఢ సం పెండ్లిగాని పడుచు
అనూఢుఁడు సం అవివాహితుఁడు
అనూద్యము సం విణ అనువదింపఁదగినది.
అనూనము సం విణ వెలితిలేనిది పూర్ణము, సమగ్రము సమస్తము
అనూపము సం సముద్రము విణ జలసమృద్ధిగల దేశము
అనూరాధము సం అనూరాధానక్షత్రము
అనూరుఁడు } సం అరుణుఁడు, సూర్యునిసారథి
అనూరువు }
అనృజువు సం శఠుఁడు మోసకాఁడు
అనృజువు సం విణ శఠుఁడు కుటిలము
అనృణి } సం విణ అప్పు తీర్చిన వాఁడు
అనృణుఁడు }
అనృతము సం కృషి మిథ్య అబద్ధము, కృషిజీవనము
అనేకపము సం ఏనుగు ద్విపము

అనేక[illegible] సం అనేక దారువుల [illegible]

అనేకము సం వి పెక్కు

అనేకాంతము సం విశ నియమము లేని, నిశ్చయమైన ఫలము లేనిది

అనేకాగ్రత సం విశ ఒకనిశ్చయము లేకపోవుట

అనేడమూకుఁడు సం విశ చెవిటియు మూగయునైనవాఁడు చెప్ప విన నేరని శిశువు శఠుఁడు

అనేడుఁడు సం అవివేకి

అనేహము స్సు సం కాలము

అనైకాంతికము సం అనేకాంతము

అనైక్యము సం ఐక్యము లేమి

అనోకహము సం వృక్షము

అన్చు చూ అంచు

అన్న సం అగ్రజుఁడు జ్యేష్ఠభ్రాత అన్నయ్య తండ్రి వాత్సల్యముతో గూడిన సంబోధనమునందుపయుక్తము అవ్య ఆశ్చర్య విషాదాదులఁ దెలుపుట ప్రార్థనాద్యర్థమును దెలుపు వ్యతిరేక క్రియలమీఁద అనుప్రయుక్తము

అన్నన్ అనగా అనిన

అన్నగంధి సం ఆమాశయరోగ విశేషము విశ పక్వముగామింజేసి అన్నమువంటి గంధముగలది [రోజ్జ

అన్నగళ్ళు అ ప్ర నపుంసకుఁడు

అన్నగళమాట కటికవారల మాట

అన్నదమ్ములు బ అన్నయును తమ్ముఁడును

అన్నన్న భార్యయొక్క సోదరుఁడు అవ్య ఔరా మిక్కిలి ఆశ్చర్యార్థకము

అన్నన్నా అవ్య అన్నా మిక్కిలి ఆశ్చర్యార్థకము

అన్నప్రాశనము సం ఆఱవనెలలో శిశువులకు అన్నము పెట్టించెడి యొక సంస్కారము

అన్నపూర్ణ సం కాశీపురాధీశ్వరి

అన్నభేది వా ఒక మందు దినుసు

అన్నమయకోశము సం పంచకోశములలో మొదటిది, స్థూలదేహము

అన్నమువలనఁ బుట్టి అన్నముచే వృద్ధి నందెడి దేహము

అన్నమయము సం విశ అన్నవికారమైనది మనస్సు

అన్నము సం ధాన్యము వంటకము ఉడికించిన బియ్యము కూడు విశ తినబడి(డు నది తినునది భూమి

అన్నయ్య జ్యేష్ఠభ్రాత అగ్రజుఁడు

అన్నశాంతి వా అన్నదానముచేఁ దృప్తి పడుట

అన్నసూక్తము సం అన్నమును అన్నదానమును స్తుతించు వేదమంత్ర సముదాయ విశేషము

అన్నా అవ్య ఔరా ఆశ్చర్యార్థకము

అన్నాదమ్ములు బ అన్నదమ్ములు

అన్నాదుఁడు సం విష్ణువు విశ అన్నము దినువాఁడు

అన్ని అల్లిక మొదలు స అంత సంఖ్యగలవి అన్నియు సమస్తము

అన్నింటి తిండికాఁడు } అగ్నిదేవుఁడు
అన్నిదినువాఁడు }

అన్ను అఁడుది మైమఱుపు

అన్నుకొను అ క్రి పరవశమగు చొక్కు

అన్నుకొలుపు ప్రే పారవశ్యమునొందించు

అన్నువ అడుది విశ సూక్ష్మము సన్నము ఎన్న పిన్నవాఁడు

అన్నువబ్రహ్మచారి మి మనోహరుఁడైన బ్రహ్మచారి

అన్నువు అడుది మైమఱుపు

అన్నెకాఁడు } విశ అన్యాయము చేయువాఁడు
అన్నెకారి }

అన్నెము అన్యాయము స అన్యము

అన్ను స క్రి అనుపు అంచు

అన్ము అ క్రి అనుము ఒప్పు

అన్య సం పరకీయనాయిక ఇతరస్త్రీ విలక్షణ

అన్యతమము సం విశ అనేకములో నిర్ధారితమైన ఒకటి భిన్నతమము

అన్యతరము సం విశ రెంటిలో నిర్ధారితమైన ఒకటి భిన్నతరము అన్యము

అన్యత్ర సం అవ్య మఱియొకచోట

అన్యథా సం అవ్య మఱియొకవిధముగా

అన్యథాకరించు సం స క్రి మాఱు మఱొకవిధముగా జేయు వేఱుచేయు వ్యతిరేకముచేయు [అగుట చెడుట
అన్యథాకలన సం మఱియొక విధముగా
అన్యథాత్వము సం వేఱొక విధముగా అగుట వ్యతిరేకము
అన్యథాసిద్ధి సం మఱియొక విధముగా సిద్ధించుట కారణత్వ ప్రతిబంధకదోషములలోనొకటి [సంబంధించినది
అన్యదీయము సం విణ ఇతరునకు
అన్యము సం స మఱియొకటి వేఱయినది సమానము సాటి
అన్యాదృశకము సం విణ మఱియొకదానిని బోలినది [కొని చెప్పుట
అన్యాపదేశము సం ఒకటిని నెపముబెట్టు
అన్యాయము సం న్యాయము లేమి ఔచిత్యములేమి అయుక్తత అసంగతత విణ అన్యాయ్యము [లేనిది
అన్యాయ్యము సం విణ న్యాయము
అన్యార్థము సం ఇతరుని ల కొఱకు విణ ఇతరుని ల కొఱకైనది
అన్యుఁడు సం స మఱియొకఁడు ఇతరుఁడు సమానుఁడు
అన్యూనము సం విణ లోపములేనిది సంపూర్ణము [లంకారము
అన్యోన్యము సం పరస్పరము ఒక అర్థా
అన్యోన్యాభావము సం ఒకదానియందు మఱొకదానికిఁగల లేమి
అన్యోన్యాశ్రయము సం పరస్పరము ఒకదానినొకటి ఆశ్రయించుకొని యుండుట ఒకదోషము
అన్వక్కు } సం విణ వెంబడించువాఁడు
అన్వకుఁడు } అనుచరుఁడు
అన్వక్షము సం విణ ప్రత్యక్షము వెంబడించునది
అన్వయమగు సం అ క్రి వర్తించు సరిపడు బోధపడు తెలియు
అన్వయము సం వంశము కులము వంశపరంపర పొందిక పదములపొందిక భావమునకనుకూలముగ పదములను జేర్చుట కార్యములైన వానియందు ఉపాదానముగా కారణరూపేణ అనువర్తించుట అధ్యస్తములైనవానియందు అధిష్ఠానరూపేణ విరాజిల్లుట కారణమైనది యున్నచే కార్యమైనది యుండుట
అన్వయించు సం స క్రి భావానుకూలముగా పదములను కూర్చు భావమును వివరించు
అన్వర్థము } సం విణ యథార్థము,
అన్వర్థకము } సార్థకము అర్థమునను సరించినదియు వ్యుత్పత్తిగలదియునగు శబ్దము
అన్వవాయము సం గోత్రము వంశము
అన్వాచయము సం ముఖ్యమైనదియుండఁగా అప్రధానమైనదాని నిష్పత్తి(సిద్ధి
అన్వాదేశము సం అనువాదము అనుకథనము చెప్పినదానినే వేఱురీతిఁజెప్పుట, మరలఁజెప్పఁబడిన పదార్థము ఒకపని చేయుటకు స్వీకరింపఁబడినవానిని మఱియొక కార్యము చేయుటకు మఱలఁజెప్పుట [విశేషము
అన్వాధేయము సం సార స్త్రీ ధన
అన్వాహార్యము సం దర్శశ్రాద్ధము, మాసికశ్రాద్ధము.
అన్వితము సం విణ కూడుకొనినది అన్వయింపఁబడినపదమును పరస్పరసంబంధముగలది
అన్విష్టము సం విణ వెదకఁబడినది
అన్వీక్షణము సం వెదకుట వేదవాక్యశ్రవణానంతరము తదర్థనిశ్చయార్థము తదర్థపర్యాలోచనము
అన్వీతము సం విణ కూడుకొనినది.
అన్వేషణము సం వెదకుట తత్త్వానుసంధానము వస్త్రద్రవ్యదర్శనమునకైకాని తత్ప్రాప్తికై కాని చేయుప్రయత్నము [కుట.
అన్వేషము సం అనుసంధానము వెద
అన్వేషించు సం స క్రి అన్వేషణము చేయు [బడినది.
అన్వేషితము సం విణ అన్వేషింపఁ
అన్వేష్ట సం విణ అన్వేషించువాఁడు, వెదకెడివాఁడు
అప తల్లి తండ్రి అక్క, పేరుదివర చేర్పబడు పదములలో నొకటి

అపంచీకృతము సం విణ పంచీకరణము చేయఁబడనిది ఆకాశాది సూక్ష్మభూతము
అపత అగప
అపకర్మ సం దుష్కర్మ తొలగించుట
అపకర్షము సం తగ్గుదల హీనదశ
అపకారము సం కీడు ద్వేషము అత్యాచారము వాఁడు.
అపకారి సం. విణ అపకారముచేయు
అపకీర్తి సం చెడుపేరు దుర్యశము
అపకృతము, అపకృతి } సం అపకారము
అపకృతుఁడు సం విణ అపకారము గావింప బడినవాఁడు
అపకృష్టము సం విణ అధమము నింద్యము పాపము అపశబ్దము ఆకర్షింప బడినది పరసూత్రమునుండి పూర్వసూత్రాన్వయమునకై గ్రహింప బడినది ఉచిత కాలమునకు ముందే చేయఁబడినది
అపక్రమము సం పాఱిపోవుట క్రమము తప్పుట క్రమములేమి, విణ క్రమము తప్పినది
అపక్రమించు సం అ.క్రి. పాఱిపోవు
అపక్రియ సం అపకారము విపరీతప్రక్రియ [రింపు
అపక్రోశము సం నింద జుగుప్స బెద
అపక్వము సం పండనిది వండనిది పచ్చిది సిద్ధముకానిది
అపఖ్యాతి సం అపకీర్తి
అపగ సం నది
అపగతము సం విణ. పోయినది పాఱిపోయినది మరణించినది
అపగమము సం పోవుట తొలగుట రాలుట భంగము, చెడుట
అపఘనము సం శరీరము అవయవము
అపఘాతము సం దుష్టదు కారణము గాఁగల మరణము హత్య
అపచయము సం హాని అపహరించుట తగ్గుట వ్యయము పూజ.
అపచాయితుఁడు సం విణ పూజింపఁబడినవాఁడు
అపచారము సం అహితము గావించుట అపథ్యముసేవించుట వినాశము కర్తవ్యకర్మలోపరూపమగు దోషము
అపచితము సం పూజింప బడినది, హీనము అవయవలోపముగలది క్షీణించినది వ్యయించినది
అపచితి సం పూజ ప్రాయశ్చిత్తము, వ్యయము హాని నాశము
అపచితుఁడు సం విణ. పూజింపఁబడిన వాఁడు
అపజయము సం ఓటమి.
అపటుడు సం విణ రోగి పటుత్వము లేనివాఁడు
అపటువు సం విణ. అపటుఁడు పటుత్వములేనిది [మైన తలగడ
?అపతల్పకము సం అర్ధచంద్రాకార
అపతోక సం ఈచుకపోయిన అవుదు
అపత్నీకుడు సం భార్యలేనివాఁడు దగ్గఱ భార్య లేనివాఁడు
అపత్యము సం సంతానము
అపత్రప సం సిగ్గు, పరులవలనఁ గలిగిన లజ్జ సిగ్గు లేని స్త్రీ
అపత్రపుఁడు సం విణ సిగ్గులేనివాఁడు
అపత్రపిష్ణువు సం విణ సిగ్గరి లజ్జాశీలుఁడు [లేనిది
అపథము సం తప్పుత్రోవ విణ త్రోవ
అపథ్యము సం విణ అహితమైన ఆహారము విహారము మొం [కదిపినది
అపదాంతరము సం సామీప్యము విణ
అపదానము సం పరిశుద్ధాచరణము మంచి నడవడి
అపదిశము సం ఐమూల రెండుదిక్కుల నడుమ విదిక్కు.
అపదూఱు మి అపనింద
అపదేశము సం లక్ష్యము నెపము మిష స్వరూపాచ్ఛాదనము ఉపదేశము
అపధ్వని సం అపస్వరము విణ అపస్వరముగలది
అపధ్వస్తము సం నిందింపఁ బడినది విడిచిపెట్టఁబడినది
అపధ్వస్తుఁడు సం విణ. అతిదురాచారుఁడు తిరస్కరింపఁ బడినవాఁడు

అపనమ్మకము నమ్మిక మి అవిశ్వాసము అనుమానము
అపనయనము సం తొలఁగించుట దూరీకరించుట
అపనయము సం కీడు తొలగించుట దుష్టనీతి [పో గొట్టు
అపనయించు సం సక్రి తొలగించు
అపనింద సం మోపినదూఱు అభిశాపము
అపనీతము సం విణ తొలఁగింపఁబడినది
అపనుత్తి సం తొలఁగించుట పోగొట్టుట
అపనుదము సం విణ తొలగించునది పోగొట్టునది
అపనెపము మి అపదూఱు నింద
అపనోదనము సం తొలగించుట ఖండించుట విణ ఖండించునది తొలఁగించునది
అపనోదము సం తొలగించుట ఖండించుట [చదువుట తప్పు
అపపారము సం తప్పుపారము తప్పు
అపపాడి మి అన్యాయము
అపపాత్రుఁడు } సం వెలివేయ బడినవాడు
అపపాత్రితుఁడు }
అపప్రథ. సం అపఖ్యాతి.
అపభ్రంశము సం అపశబ్దము, భాషాభేదము గ్రామ్యభాష జాఱుట
అపమానము సం అవమానము
అపమార్గము సం తప్పుత్రోవ
అపమిత్యకము సం ఋణము తదుపయుంచి రొురువు తెచ్చుకొన్నది
అపమృత్యువు సం దుర్మరణము
అపయశము సం అపకీర్తి విణ కీర్తిలేనిది
అపయశస్సు సం అపకీరి
అపయానము సం పాఱిపోవుట
అపర సం పడమర అపరవిద్య స అన్యస్త్రీ
అపరంజి మేలిమిబంగారము
అపరకర్మ క్రియ సం ఉత్తరక్రియ మృతునిఉద్దేశించి చేసెడికర్మ అంత్యేష్టి
అపరపక్షము సం కృష్ణపక్షము
అపరభాగము సం ఉత్తరభాగము
అపరము సం ఏనుఁగు వెనుకభాగము శేషభాగము విణ భిన్నము, ఇతరము విరోధి వెనుకది తరువాతిది ఈవలిది తక్కువది కార్యము దేశకాలములయందు కడపటిది
అపరరాత్రము సం రాత్రిశేషము తెల్లవాఱు జాము [మైన విద్య
అపరవిద్య సం బ్రహ్మవిద్యకంటె భిన్న
అపరస్వరము సం మిథునము ఎడతెగని క్రియ విణ ఎడతెగనిక్రియగలది
అపరాఙ్ముఖుఁడు సం విణ పెడమొగము పెట్టనివాఁడు
అపరాజిత సం దుర్గ పార్వతి తక్కిలి† విష్ణుక్రాంత† సోమిద† నవమీశేషముతో గూడిన దశమి విజయదశమియందు పూజింపఁదగిన దేవీమూర్తి విశేషము ఈశాన్యమూల
అపరాజితము సం ఇంద్రుని రథము
అపరాజితుఁడు సం విష్ణువు ఒక రుద్రుడు ఈశానుఁడు విణ ఓటమిలేనివాడు [రాత్రము
అపరాతిరి మి గ్రా అర్ధమరేయి అర్ధ
అపరాద్ధపృషత్కుఁడు సం విణ గురితప్పిన బాణముగలఁవాడు
అపరాద్ధుఁడు సం విణ అపరాధి
అపరాధము సం తప్పు నేరము అకార్యము
అపరాధి సం విణ అపరాధముగలవాడు.
అపరాలు బ కందులు పెసలు మున్నగు పయిర ధాన్యము
అపరావతారము సం మాఱురూపము నొందినది మఱొక అవతారము
అపరాహ్ణ ష్టితనము సం విణ అపరాహ్ణమునఁ గలిగినది అపరాహ్ణమందైనది
అపరాహ్ణము సం రెండుగా విభజింపఁబడిన పగటిలో చివర(ఉత్తర భాగము, మధ్యాహ్నానంతర కాలము మూడుగా విభజింపఁబడిన పగటిలో మూడవ భాగము అయిదుగా విభజింప బడిన పగటిలో నాల్గవభాగము
అపరిగ్రహము సం స్వీకరింపమి, కూడఁబెట్టకుండుట

అపరిచితము సం విణ పూర్వమెఱుఁగ బడనిది పూర్వము అభ్యసింప బడనిది

అపరిచితుఁడు సం విణ పరిచయము లేనివాఁడు

అపరిచ్ఛిన్నము సం విణ దేశకాల వస్తు పరిచ్ఛేదరహితము సదా సర్వత్ర సర్వరూపమై భాసిల్లునది దేశకాల వస్త్వధిష్ఠానమగుటంజేసి దేశకాలవస్తువులు లేక విరాజిల్లెడి కేవలచైతన్యము ఆత్మ బ్రహ్మము

అపరిపక్వము సం విణ చక్కగా పక్వముగానిది

అపరిమితము సం విణ పరిమితములేనిది అమితము కొలదిలేనిది

అపరిహార్యము సం విణ పరిహరింప విడువ నలవిగానిది

అపరూపము సం విణ వికృతరూపము అద్భుతము ప్రశంసితరూపము

అపరోక్షము సం ప్రత్యక్షము విషయేంద్రియసన్నికర్షముచే నేర్పడిన జ్ఞానము విణ ఇంద్రియములకు గోచరమగునట్టిది స్వయంప్రకాశము ఆత్మ బ్రహ్మము

అపర్ణ సం పార్వతీదేవి తపస్సుచేయునపుడు ఆకులుగూడ తిననిది

అపర్యాప్తము సం విణ అపరిమితము అసమర్థము చాలనిది [క్రొత్తది

అపర్యుషితము సం అప్పుడు ఏర్పడినది

అపలపించు సం స క్రి అపలాపించు

అపలాపము సం మఱుగుమాట మోసపుబలుకు ఉన్నదానిని లేదనుట ఎఱిగినది కప్పిపుచ్చుట ప్రేమ

అపలాపించు సం స క్రి కప్పిపుచ్చి చెప్పు తక్కువపఱచు నిరసించు నిందించు [రానీయనిది

అపలితంకరణము సం విణ ముదిమి ని

అపవదించు సం స క్రి అపవాదము చేయు

అపవనము సం తోట

అపవరకము సం లోఁగది పడకటిల్లు దీపపుగ్లాను

అపవర్గము సం మోక్షము త్యాగము శేషము సమాప్తి

అపవర్జనము సం దానము మోక్షము త్యాగము

అపవాదము సం నింద అపకీర్తి మిథ్యావాదము విశేషవిధి విశ్వాసము ఆజ్ఞ మిథ్యయైనదానిని త్రోసిపుచ్చుటకై చేయునట్టి ఉపదేశవిశేషము రజ్జువివర్తమైన సర్పము రజ్జుమాత్రమైనట్లు వస్తు ఆత్మ వివర్తమైన అవస్తువు అనాత్మ వస్తుమాత్రమై యుండుట బాధకము నిరసించుట [మఱుగు

అపవారణము సం తిరోధానము

అపవారితకము సం అప్రకటము అప్రకాశము

అపవారితము సం విణ మఱుఁగుపడినది

అపవిత్రము సం విణ దూషితము అపరిశుద్ధము

అపవ్రతుఁడు సం విణ శౌచాదులు నిర్వర్తించుకొననివాఁడు

అపవిద్ధుఁడు సం విణ నిరాకరింప బడినవాఁడు వదలివేయ బడినవాఁడు

అపవ్యపాయుఁడు సం విణ నిరపాయుఁడు

అపశకునము సం దుశ్శకునము

అపశదుఁడు సం విణ నీచుఁడు హీనుఁడు

అపశబ్దము సం తప్పుమాట శాస్త్రశిక్షితముగాని శబ్దము అపభ్రంశము

అపష్ఠువు సం కాలము విణ ప్రతికూలము

అపసది మి అపనింద

అపసదుఁడు సం విణ నీచుఁడు అనులోమజుఁడు

అపసరణము, అపసరము సం తొలగుట

అపసరిల్లు సం అ క్రి తొలఁగు

అపసర్జనము సం మోక్షము త్యాగము దానము వధ

అపసర్పుఁడు సం గూఢచారుఁడు

అపసవ్యము సం పితృతీర్థము శరీరమున కుడిభాగము విణ ప్రతికూలము విపరీతము

అపసారణము, అపసారము సం త్రోసివేయుట తొలగించుట

అపసారితము సం విణ దూరముచేయఁ బడినది

అపసిద్ధాంతము సం ఒక దోషము సిద్ధాంతము చేసికొని దానినుండి తప్పుకొనుట [ర్థావయవము
అపస్కరము సం చక్రముకాక మిగిలిన
అపస్నాతుడు సం విణ మృతుని ఉద్దేశించి స్నానము చేసినవాడు సంస్కారార్థము స్నానము గావింప బడిన మృతుఁడు శవము)
అపస్నానము సం మృతుని ఉద్దేశించి చేయుస్నానము శవస్నానము స్నానముచేయగా మిగిలిన నీరు స్నానావశిష్ట జలస్నానము
అపస్మారము సం మూర్ఛ తెఱపు మఱపు మాటలు వెఱ్ఱి
అపస్వరము సం తప్పు జెప్పిన స్వరము
అపహతము సం విణ నశింపఁజేయఁబడినది
అపహతి సం నాశనము
అపహము సం విణ నశింప జేయునది
అపహరణము సం దొంగిలించుట అన్యాయ్యముగాఁ దీసికొనుట పోగొట్టుట విణ అపహరించునది
అపహరము సం విణ అపహరించునది
అపహరించు సం సక్రి అపహరణము చేయు
అపహర్త సం విణ అపహరించువాఁడు
అపహసించు సం అక్రి అకారణముగా నవ్వు సక్రి గేలిచేయు
అపహసితము సం దేహము ద్రువ కన్నీరు కాఱనవ్వెడి నవ్వు
అపహస్తము సం గెంటుటకు మెడమీఁద వేయఁబడినచేయి
అపహస్తితుడు | అపహస్తుఁడు } సం విణ మెడమీద చేయి వేసి గెంటి వేయఁబడినవాఁడు [వాడు
అపహారకుఁడు సం విణ అపహరించు
అపహారము సం తగ్గుదల హాని అపహరణము చౌర్యము కప్పిపుచ్చుట ధనస్వామికి ప్రయోజనము లేని వ్యయము నాశము
అపహాస్యము సం అపహసించుట పరియాచకము వేళాకోళము

అపహుతము సం తప్పుగా చేయు హోమము [బడినది
అపహృతము సం విణ అపహరింపఁ
అపహ్నవము సం ఒక అర్థాలంకారము అపలాపము
అపహ్నవించు సం సక్రి మర్మపెట్టు
అపహ్నుతి అపలాపము అపహ్నవము
అపాంక్తుడు | అపాంక్తేయుఁడు } సం సజ్జన పంక్తి భోజనానర్హుడు దొంగ నాస్తికుడు పతితుఁడు మొ
అపాంగము సం కడకన్ను బొట్టు
అపాంపతి సం సముద్రుఁడు వరుణుఁడు
అపాకరణము సం తీర్చుట తొలగించుట నిరాకరించుట దూరము చేయుట
అపాకరించుట సం అపాకరణము
అపాకృతము సం విణ అపాకరింపఁబడినది తొలఁగింపఁబడినది
అపాక్కు సం అవాక్కు
అపాచి సం అవాచి
అపాటవము సం రోగము జడత్వము విణ అసమర్థము
అపాత్రము సం విణ అపాత్రుఁడు
అపాత్రీకరణము సం పాపవిశేషము నిందితులనుండి ధనమును గైకొనుట వాణిజ్యము శూద్రసేవ అసత్య భాషణము
అపాత్రుడు సం విణ నిందితుఁడు అయోగ్యుడు, దానాదియోగ్యతలేని వాడు విద్యాతపోరహితుఁడు
అపాదానము సం ఎందుండి పాయునో అది [వాయుచేష్ట
అపాననము సం ప్రశ్వాస అపాన
అపానము సం మలద్వారము మూడి అందుండువాయువు ముఖనాసికలనుండి లోపలఁ బ్రవేశించు వాయువు
అపాపము సం విణ పాపరహితము
అపాపవిద్ధము సం విణ పాపముచే కొట్టు వడనిది ఆత్మ బ్రహ్మము
అపామార్గము సం ఉత్తరేణు
అపాయము సం విశ్లేషము తొలఁగుట,

చలనము పోకడ హాని చెడుపు
నాశము విడ దీయుట
అపాయి సం విణ చలనము గలది
అపారము సం ఈవలి యొడ్డు విణ. దరి
లేనిది అగాధము అంతములేనిది హద్దు
లేనిది దాటరానిది
అపార్థము సం తప్పర్థము విణ అర్థము
లేనిది వ్యర్థము
అపావృతము సం విణ తెఱవ బడినది
స్వతంత్రము [నది
అపావృత్తము సం. పొర్లాడినది మఱలి
అపాశ్రయము సం మధ్యభాగము
అపాశ్రయుడు సం విణ ఆశ్రితుడు
నిరాశ్రయుడు
అపాసనము సం వధ తొలగించుట
అపాస్తము సం. విణ నిరసింపఁబడినది
అపిధానము సం కప్పుట కప్పు
మఱుగు ఆచ్ఛాదనసాధనము
అపినద్ధము సం విణ ధరింప బడినది
అపుంస్క సం మగఁడులేని స్త్రీ
అపుడు అప్పుడు, తత్కాలము
అపుత్రకుడు సం అపుత్రుఁడు సంతతి
లేనివాఁడు
అపునర్భవము సం తిరుగ మఱల)
పుట్టమి మోక్షము విణ ముక్తినొంది
నది
అపురూపము విణ అరుదు
అపుష్పఫలదము సం పూవకయే ఫలిం
చెడి పనస మేడి మొ [భక్ష్యము
అపూపము సం అప్పము పిండివంట
అపూర్వము సం ఈశ్వరాధిష్ఠితము
సూక్ష్మావస్థాపన్నమునైన కర్మ చేఁగలి
గెడి అదృష్టము శాస్త్రవిహితములు
శాస్త్రనిషిద్ధములునైన కర్మలచే నేర్పడు
నవియు కాలాంతరమునఁగలుగునవియు
సుఖదుఃఖములకు కారణమైనవియునగు
పుణ్యపాపములు విణ మున్నెన్నడును
తెలియ బడనిది అద్భుతము పూర్వ
దిగ్దేశకాలములకు వేఱయినది కారణ
ములేనిది అధ్యస్తములైన అన్నింటికి
తానె కారణమై తనకు కారణమనునది
లేక విరాజిల్లునది ఆత్మ బ్రహ్మము

అపూర్వత సం శబ్దప్రమాణముచేఁగాక
బ్రహ్మము ప్రమాణాంతరములచే
తెలియఁగఁబడనిదిగా నుండుట షడ్లింగ
ములలో నొకటి
అపూర్వవాది సం మీమాంసకుఁడు
అపేక్ష సం కోరిక అనుసరించుట అను
రాగము [రించు
అపేక్షించు సం సక్రి కోరు అనుస
అపేక్షితము సం విణ కోరఁబడినది
అపేక్ష్యము సం అపేక్షణీయము, కోరఁ
దగినది
అపేతము సం విణ తొలగినది
అపేయము సం విణ త్రాగఁగూడనిది
అపోగండుడు సం విణ వికలాంగుఁడు
అపోసానము అపోశనము
అపోహనము సం స్మృతిజ్ఞానములు
మఱుగువడుట
అపోహము సం త్యాగము విడుచుట
అతద్వ్యావృత్తి విపరీతముగా ఊహిం
చుట అపోహనము
అపోహముపుచ్చు త్రోసిపుచ్చు పోగొట్టు
అపౌరుషేయము సం విణ పురుషప్రణీ
తము గానిది వేదము
అప్పు అపుడు
అప్ప తల్లి తండ్రి అక్క జ్యేష్ఠభగిని
స్త్రీపురుషుల పేళ్ళతుదిని జేర్పఁబడు
పదములలో నొకటి అవ్వ అప్పా
అప్పగించు సక్రి ఒకరియధీనముచేయు
ఒప్పగించు పదిలముగా కాపాడుమని
యొప్పగించు
అప్పగింత ఒప్పగింత అర్పణము
అప్పచి అప్పచ్చి ఒకబాలక్రీడ
అప్పచ్చి అపూపము భక్ష్యవిశేషము
అప్పటము విణ కలపదములేనిది అచ్చము.
అప్పచి అవ్వ మగల
అప్పటిది విణ. ఆకాలమునకు సంబంధిం
చినది [ధించినవాఁడు
అప్పటివాడు విణ ఆకాలమునకుసంబం
అప్పడము పర్పటము భక్ష్యవిశేషము
అప్పణ ఆనతి ఆజ్ఞ
అప్పతి సం వరుణుఁడు
అప్పన అనుమతి ఆజ్ఞ కానుక.

అప్పనము అప్పగింత అర్పణము కానుక పన్ను
అప్పనసేయు స క్రి అప్పగించు
అప్పప్ప అవ్య ఆశ్చర్యార్థకము
అప్పము గుడాపూపము భక్ష్యవిశేషము
అప్పళము అప్పడము చఱపు ఆస్ఫాలనము శీఘ్రము
అప్పళములు బ బాలక్రీడావిశేషము
అప్పళించు స క్రి చఱచు ఆక్రమించు కప్పు గ్రహించు తుడుచు మొత్తు స్పృశించు అ క్రి యత్నించు పూను ఉద్రేకించు ?
అప్పళింత చఱపు అప్పళించుట
అప్పనము చిన్న నీటికాలువ అవ్వ ఎల్లప్పుడు [యుక్తసంబోధనార్థకము
అప్పా అవ్య ఆశ్చర్యార్థకము వాత్సల్య
అప్పాట ఆ సమయముననే
అప్పిచ్చువాఁడు విణ ఉత్తమర్ణుడు
అప్పిత్తము సం అగ్ని
అప్పీలు ఇం న్యాయసభవారివిచారణకై చేసెడి విన్నపము
అప్పు ఋణము సం ఉదకము
అప్పుడు తత్కాలము ఆ సమయమున
అప్పులకాఁపు అప్పుపుచ్చుకొన్నవాఁడు
అప్పులపోతు అధమర్ణుడు
అప్పులవాఁడు అప్పిచ్చువాడు
అప్పులు సం బ నీళ్లు
అప్పువడు అ క్రి ఋణపడు బాకీపడు
అప్పుసప్పులు ఒ అప్పులు బాకీలు
అప్యయము సం లయము
అప్రకాండము సం పొద గుల్మము
అప్రకాశము సం పరోక్షము ప్రకాశము లేమి ప్రకటముకానిరీతి ఏకాంతము విణ ప్రకాశములేనిది అదృశ్యము రహస్యము [రినది
అప్రగుణము సం విణ ఆకులము చెది
అప్రజ్ఞము సం విణ తెలిసికొననిది
అప్రతర్క్యము సం విణ అనూహ్యము లింగాదులు లేమింజేసి అనుమాన ప్రమాణమునకు గోచరము గానిది ఆత్మ బ్రహ్మము [విణ ప్రతిక్రియలేనిది
అప్రతిక్రియాకారము సం ప్రతిక్రియలేమి
అప్రతిపత్తి సం ఏమియును తోఁచక పోవుట అర్థము చేసికొనలేకపోవుట
అప్రతిమము సం విణ సాటిలేనిది
అప్రతిముడు సం విణ సాటిలేనివాఁడు
అప్రతిష్ఠ సం అపఖ్యాతి అగౌరవము
అప్రతిష్ఠము సం విణ ఆధారములేనిది ఇతరముపై ఆధారపడనిది ఆత్మ బ్రహ్మము
అప్రతిహతము సం విణ అడ్డులేనిది
అప్రత్యక్షము సం విణ అగపడనిది, ఇంద్రియగోచరము గానిది
అప్రదక్షిణము సం ఎడమ ప్రక్కగా చుట్టివచ్చుట
అప్రధానము సం విణ ప్రధానము కానిది గౌణము [వాఁడు
అప్రమత్తుఁడు సం జాగరూకత గల
అప్రమాణము సం విణ ప్రమాణము కానిది ప్రమాణములేనిది శ్రుతిస్మృతి విరుద్ధమైన వాక్యము మొ
అప్రమాదము సం జాగరూకత
అప్రమేయము సం విణ పరిమితిచేయ శక్యముగానిది అపరిచ్ఛిన్నము ఇట్టిదని నిర్ణయింపనలవిగానిది ఏ ప్రమాణము చేతను ఎఱుఁగఁబడనిది స్వయంప్రకాశము (ఆత్మ బ్రహ్మము
అప్రయత్నము సం ప్రయత్నములేమి.
అప్రయోజకుడు సం విణ పనికిమాలిన వాఁడు
అప్రవృత్తి సం ప్రవృత్తిలేమి
అప్రశస్తము సం విణ శాస్త్రవిహితము కానిది దుష్టము నిందితము
అప్రసక్తము సం విణ ప్రసక్తిలేనిది
అప్రస్తుతప్రశంస సం ఒక అర్థాలంకారము
అప్రస్తుతము సం విణ ప్రకృతము ననుసరింపనిది
అప్రస్తుతవాది సం ప్రకృతమునకుసంబంధింపని మాటలాడువాఁడు
అప్రహతము సం విణ బీడు దున్నని నేల నూతన వస్త్రము
అప్రాకృతము సం విణ అసామాన్యము ప్రకృతికార్యము గానిది దివ్యము ఈశ్వరలీలాదికము

అప్రాగ్ర్యము సం విణ అధమము
అప్రాణము సం ప్రాణము కానిది ప్రాణములేనిది ప్రాణమునకు ప్రాణమైనది (ఆత్మ బ్రహ్మము
అప్రాప్త ప్రాప్తి సం ప్రాప్తముగానిది లేనిది లభించుట
అప్రాప్తము సం విణ లభింపనిది రానిది ప్రమాణాంతరముచే ఎఱుగబడనిది
అప్రాప్తవ్యవహారుడు సం విణ మైనరు
అప్రాప్యము సం సర్వవ్యాపకమై పొంద నశావశ్యకమై యుండునది ఆత్మ బ్రహ్మము విణ పొందరానిది
అప్రామాణికము సం విణ ప్రామాణ్యము లేనిది [మెఱుగనివాఁడు
అప్రామాణికుడు సం విణ ప్రమాణ
అప్రామాణ్యము సం ప్రామాణ్యము లేమి యథార్థమును బోధించునదిగా లేకుండుట
అప్రియము సం విణ ప్రియముకానిది
అప్రీతి సం ప్రీతిలేమి
అప్సర } సం అచ్చర దేవతా వేశ్య
అప్సరస } రూ అప్సరస్సు
అప్సరసాంపతి సం ఇంద్రుడు
అప్సరోజనము సం స్వర్గవేశ్యలు
అఫలము సం గొడ్డుమ్రాను విణ ఫలములేనిది
అఫేనము సం నల్లమందు
అబందర విణ చక్కనచెడినది అజ్ఞాడు
అబకి టెంకాయచిప్పగరిటె
అబద్ధము అనృతము అసత్యవచనము సం విణ పొసగనిమాట
అబద్ధముఖుడు సం విణ అప్రియముగాఁబలుకువాడు
అబల సం ఆడుది
అబలము సం విణ బలములేనిది
అబాధకము సం విణ అబాధము బాధించనిది [ధీరము అడ్డపాటులేనిది
అబాధము సం విణ బాధలేనిది అబా
అబాధితము సం విణ యథార్థము బాధింపఁబడనిది ప్రమాణాంతరముచే త్రోసివేయబడనిది

అబాధ్యము సం విణ అబాధము
అబాని విణ దుష్టుఁడు
అబాను అభాను [రాతులు
అబిసిలు బ అబిసీనియా దేశస్థులు
అబోధము సం ఎఱుకలేమి
అబ్జజుఁడు సం తమ్మిచూలి బ్రహ్మ
అబ్జము సం కల్పవృక్షము, పద్మము శంఖము శతకోటి
అబ్జయోని సం తమ్మిచూలి బ్రహ్మ
అబ్జారి సం చంద్రుడు
అబ్జుఁడు సం చంద్రుడు ధన్వంతరి
అబ్దము సం మేఘము సంవత్సరము అద్దము ?
అబ్ధి సం సముద్రము
అబ్ధికఫము సం సముద్రపు నురుగు
అబ్ధిజ సం లక్ష్మీదేవి
అబ్ధిజము సం లవణము శంఖము విణ సముద్రమున బుట్టినది
అబ్ధిజుడు సం అబ్జుడు
అబ్ధిజులు సం బ అశ్వినీసుతులు
అబ్ధినవనీతము సం అమృతము చంద్రుడు
అబ్ధిపల్లవము సం పగడము
అబ్ధిమేఖల సం భూమి
అబ్బ తండ్రి అవ్య బాధ ప్రశంస ఆశ్చర్యము ఆనందము వాత్సల్యము- వీని దెలుపునది
అబ్బకాడు విణ మూఢుఁడు
అబ్బగించు అ క్రి ఓర్చు సహించు
అబ్బబ్బా అవ్య అబ్బ-ఆమ్రేడితము
అబ్బరము విణ అపారము అద్భుతము
అబ్బాటు అకస్మికము జనసమ్మర్దము వలన గలిగెడి కాఁక [కుమారుఁడు
అబ్బాయి పిల్లవాఁడు బాలుఁడు
అబ్బాలాడు అ క్రి తడబడు
అబ్బి అబ్బాయి అవ్య సామాన్యసంబోధనార్థకము [సిద్ధించు స్వాధీనమగు
అబ్బు అ క్రి దక్కు దొరకు పట్టుపడు
అబ్బురపడు అ క్రి ఆశ్చర్యపడు
అబ్బురపాటు అబ్బురపడుట ఆశ్చర్యము
అబ్బురము విణ అపూర్వము అరిది ఆశ్చర్యము

అబ్బెంద వృక్షవిశేషము
అబ్బె అవ్య అభావము అనాదరము మున్నగు భావములను సూచించునది
అబ్బెనము అభ్యాసము
అబ్బో అవ్య అనాదరము ఆశ్చర్యము మున్నగు భావములను సూచించునది
అబ్రపడు అ క్రి ఆశ్చర్యపడు
అబ్రము అబ్బురము
అబ్రహ్మణ్యము సం మొఱ్ఱ అయ్యో పాపము చంపరాదనెడిమాట
అభయ సం ఒక దుర్గామూర్తి కరక†
అభయదానము సం అభయమొసఁగుట భయములేదని శరణమిచ్చుట
అభయము సం భయములేమి వట్టివేరు† అభయముద్ర భయపడకుమని చూపెడి హస్తముద్ర రక్షణము అద్వయమగు బ్రహ్మము విణ భయములేనిది
అభయహస్తము సం భయము లేదని సూచించు హస్తము
అభవము సం పుట్టుకలేమి మోక్షము
అభవుఁడు సం శివుడు విణ పుట్టుకలేనివాఁడు
అభాండము వా అపవాదము
అభాగ్యము సం అదృష్టములేమి విణ అదృష్టములేనిది [మరణము
అభావము సం లేమి లేకపోవుట
అభాషణము సం మౌనము
అభాసము, అభాసు } వా భంగము చెడుట రసభంగము అవమానము
అభికుఁడు సం విణ కాముకుఁడు
అభిక్రమము సం శత్రువుల మీఁద దండెత్తుట
అభిఖ్య సం నామము పేరు కీర్తి కాంతి
అభిగతము సం విణ పొందఁబడినది
అభిగమనము సం పొందు, పొందిక ఎదురుగా బోవుట సేవించుట
అభిగమ్యుడు సం విణ పొందఁదగినవాడు ఆశ్రయింపఁదగినవాఁడు, సేవింపఁదగినవాఁడు
అభిగ్రహణము సం కొల్లపెట్టుట
అభిగ్రహము సం అభిక్రమము

అభిఘరించు సం స క్రి సంస్కారార్థము కొంచెము నెయ్యివేయు
అభిఘాతి సం శత్రువు
అభిఘారము సం నెయ్యి
అభిచరుడు సం విణ సహాయుఁడు, అనుచరుఁడు
అభిచారము సం పంపు చిల్లంగిపెట్టుట తోడుబోతు పెట్టుట ప్రయోగము చేయుట పరహింసాకర్మ
అభిజనము సం జన్మభూమి గోత్రము వంశము కీర్తి
అభిజనుఁడు సం కులపెద్ద
అభిజాతుడు సం విణ పండితుఁడు ఉత్తమవంశసంజాతుఁడు
అభిజిత్తు సం పగటఁబదునాల్గు గడియలు మీఁద రెండు గడియల కాలము ఉత్తరాషాఢయొక్క చివరపాదమును శ్రవణముయొక్క మొదటి నాలుగుగడియలు కాలము సంజ్ఞగాఁగల ఒక నక్షత్రము కుతపకాలము
అభిజ్ఞానము సం ఆనవాలు, చిహ్నము, స్మృతి [నేర్పరి పండితుఁడు
అభిజ్ఞుడు సం విణ తెలిసినవాఁడు,
అభితస్థితము సం విణ ఎప్పుడును అంతటను ఉండునది
అభిద్రవణము, అభిద్రవము } సం వేగముగాఁబోవుట
అభిధ సం ఒకశబ్దవృత్తి నామము పేరు.
అభిధానము సం పేరు కథనము, చెప్పుట కోశము నిఘంటువు
అభిధేయము సం పేరు వాచ్యము ప్రతిపాదింపఁబడునది శబ్దార్థము
అభిధ్య సం పరద్రవ్యాభిలాష
అభినందనము సం ప్రశంస
అభినందించు సం స క్రి ప్రశంసించు, మెచ్చు [దగినది
అభినంద్యము సం విణ అభినందింపఁ
అభినయము సం అభినయించుట, నాట్యమునందు హస్తవిన్యాసము
అభినయించు సం స క్రి. అంగవిన్యాసాదులచే అర్థమును (భావమును) సూచించు

అభినవము సం విణ క్రొత్తది
అభిని నల్లమందు
అభినిర్ముక్తుఁడు సం సూర్యుఁడ స్తమించు వేళ నిద్రించువాఁడు [దండయాత్ర
అభినిర్యాణము సం బయలు దేఱుట
అభినివేశము సం పట్టు ఆగ్రహము చొరవ ప్రవేశము మరణభయకారణమైన అవిద్యా విశేషము
అభినీతము సం విణ న్యాయముతోఁ గూడినది యోగ్యము శెప్పఁగా సంస్కరింప బడినది ఓరిమిగలది
అభినుతించు సం స క్రి స్తుతించు ప్రశంసించు [నటుఁడు
అభినేత సం విణ అభినయించువాఁడు
అభినేత్రి సం అభినయించు స్త్రీ నటి
అభిన్నము సం విణ అనన్యము వేఱు కానిది
అభిపన్నుఁడు సం విణ అపరాధి శత్రువుచే ఆక్రమింపఁ బడినవాఁడు ఆపదనొందినవాఁడు
అభిప్రాయము సం ఆశయము తలఁపు తాత్పర్యము భావము [ఇష్టమైనది
అభిప్రేతము సం విణ తలప బడినది
అభిభవము సం తిరస్కారము
అభిభూతము సం విణ తిరస్కరింపఁ బడినది
అభిభూతి సం తిరస్కారము
అభిమంత్రణము సం పిలుపు మంత్రోచ్చారణచే సంస్కరించుట
అభిమంత్రించు సం స క్రి మంత్రముచే సంస్కరించు [త్రింప బడినది
అభిమంత్రితము సం విణ అభిమం
అభిమతము సం విణ ఇష్టము సమ్మతము ప్రియము [బంధించుట
అభిమరము సం చంపుట యుద్ధము
అభిమరుఁడు సం విణ ధనాశచే మరణభయమువీడి వ్యాఘ్రాదులతో పోరాడువాఁడు
అభిమర్శనము } సం స్పర్శ తిరస్కారము
అభిమర్శము }
అభిమానము సం ధనాదిగర్వము ప్రేమ మిథ్యాజ్ఞానము దేహాది అనాత్మలయందు ఆత్మబుద్ధి
అభిమానవతి ఆ మి అభిమానముగల స్త్రీ
అభిమానించు సం గౌరవించు అభిమానముచూపు [నది సమ్ముఖము
అభిముఖము సం విణ ఎదురుమొగమై
అభిముఖుఁడు సం సుముఖుఁడు అనుకూలుఁడు సన్నద్ధుఁడు సమీపించినవాఁడు ఎదురుమొగమైనవాఁడు సమ్ముఖుఁడు [జేసికొనుట
అభిముఖీకరణము సం అభిముఖునిగాఁ
అభియాతి సం శత్రువు
అభియానము సం ఎదుర్కొనుట
అభియుక్తుఁడు సం విణ శత్రువు ప్రతివాది అప్తుఁడు పెద్ద శత్రువులచే ఎదుర్కొన బడినవాఁడు
అభియోక్త సం విణ పగకెదిరించువాఁడు ఫిర్యాది వాది
అభియోగము సం పగకెదిరించుట దావా చేయుట ఫిర్యాదు చేయుట వ్యాజ్యెము [బడినది
అభిరక్షితము సం విణ అంతటను రక్షింపఁ
అభిరామము సం విణ చక్కనిది సుందరము ఆనందదాయకము
అభిరుచి సం అత్యాసక్తి కాంతి
అభిరూకము సం విణ కఠినము
అభిరూపము సం విణ మనోహరము
అభిరూపుడు సం పండితుఁడు
అభిలషణము సం అభిలాష
అభిలషణీయము సం విణ కోర దగినది
అభిలషించు సం స క్రి కోరు
అభిలషితము సం విణ కోర బడినది
అభిలాపము సం శబ్దము వాక్యము మాట, సంకల్పాంగమైన వాక్యము
అభిలావము సం కోఁత కోయుట
అభిలాషము సం ఇచ్ఛ శ్రద్ధ రుచి లోభము
అభిలాషి } సం విణ అభిలాషగలవాఁడు
అభిలాషుకుడు }
అభివందనము సం ప్రణామము
అభివంద్యుడు సం విణ నమస్కరింపఁ దగినవాఁడు

అభివర్ణించు సం స క్రి స్తుతించు
అభివర్షించు సం అ క్రి వానకురియు
అభివాదకుఁడు సం విణ అప్రియముగా మాటలాడువాఁడు మ్రొక్కునట్టివాఁడు
అభివాదనము సం ప్రవర చెప్పి చేయు నమస్కారము పాదములంటి మ్రొక్కుట
అభివాదము సం అప్రియముఁగా బలుకుట ప్రణామము
అభివాదితుఁడు సం విణ మ్రొక్కఁబడినవాఁడు
అభివృద్ధి సం పెంపు
అభివ్యంజకము సం విణ స్పష్టపఱచునది వ్యంజనావృత్తిచేత తెలుపునది
అభివ్యక్తము సం వి॰ స్పష్టమైనది కారణ రూపముననున్నది) కార్యరూపమున ఆవిర్భవించినది
అభివ్యక్తి సం అవ్యక్తముగనున్నది వ్యక్తమగుట ప్రతిబింబము
అభివ్యాప్తి సం అంతటను ఉండుట వ్యాపించుట [దోషారోపణము
అభిశంసనము సం నింద దూఱు
అభిశస్తి సం యాచన లోకాపవాదము
అభిశస్తుఁడు సం విణ పరస్త్రీగమనాది దోషములచే దూఱబడినవాఁడు అపనింద ఏర్పడినవాఁడు
అభిశాపము సం అపదూఱు తిట్టు శాపము
అభిషంగము సం తిరస్కారము ఒట్టు తిట్టు ఆసక్తి భూతాద్యావేశము
అభిషవము సం స్నానము సోమలతను దంచుట కల్లుతీయుట యజ్ఞము యజ్ఞస్నానము సోమపానము పులికడుగు
అభిషిక్తుఁడు సం విణ అభిషేకింపబడినవాఁడు
అభిషుతము సం పులికడుగు
అభిషువు సం కిరణము
అభిషేకము సం జలము స్నానము పట్టాభిషేకము దేవతాస్నానము మంత్రపూర్వకముగా నీళ్లుపోయుట
అభిషేకించు సం స క్రి అభిషేకము చేయు స్నానముచేయించు
అభిషేచనము సం అభిషేకము అభిషేకించుట

అభిషేచితము సం విణ అభిషేకింపఁబడినది [ఎదుర్కొనిపోవుట
అభిషేణనము సం సేనతో శత్రువు
అభిష్టుతము సం విణ స్తుతింప బడినది
అభిష్వంగము సం అత్యాసక్తి అనాత్మయందు అహంబుద్ధి [అభిసంధి
అభిసంధానము సం ఉద్దేశము రూ
అభిసంపాతము సం యుద్ధము
అభిసరుఁడు సం అనుచరుఁడు సహాయుఁడు
అభిసారిక సం ప్రియునిగూర్చి సంకేతస్థలమునకుఁ బోయెడి నాయిక
అభిహారము సం పగకెదిరించుట దొంగిలించుట ఆయత్తపడుట
అభిహితము సం విణ చెప్ప బడినది అభిధావృత్తిచే చెప్ప బడినది [యుఁడు
అభీకుఁడు సం విణ కాముకుఁడు నిర్భ
అభీతి సం అభయము
అభీప్సితము సం విణ అభీష్టము
అభీప్సువు సం విణ అభిలాషగలవాఁడు
అభీరుపత్రి సం పిల్లపీఁచర† [యుఁడు
అభీరువు సం ఎల్లవచర† విణ నిర్భ
అభీషంగము సం తిట్టు
అభీషువు సం పగ్గము కిరణము
అభీష్టము సం కోరిక విణ కోర బడినది ప్రియమైనది [వింపఁబడనిది
అభుక్తము సం విణ తిన బడనిది అనుభ
అభూతము సం విణ జరగనిది కానిది లేనిది [లేనిది
అభేదము సం భేదములేమి విణ భేదము
అభేద్యము సం విణ భేదింపరానిది
అభోజనము సం ఉపవాసము
అభ్యంగము సం తలంటు శరీరమంతయు నూనెరాచుకొనుట తైలమర్దనము
అభ్యంజనము సం తలంటు తైలము
అభ్యంతరము అడ్డు ఆటంకము సం ఎల్లదిక్కులకు నడిమిచోటు నడిమిచోటు లోపలిభాగము విణ లోపలిది
అభ్యక్తము సం విణ అభ్యంగము చేసినట్టిది
అభ్యగ్రము సం దాపు విణ దాపైనది
అభ్యమితుఁడు సం విణ రోగి

అభ్యమిత్రీణుఁడు } సం విణ శత్రువు
అభ్యమిత్రీయుఁడు } నెదుర్కొని పోవు
వాఁడు రూ అభ్యమిత్ర్యుడు
అభ్యర్ణము సం సమీపము విణ దాపైనది
అభ్యర్థన-ము సం కోరిక కోరుట వేఁడి
కొనుట [వాడు
అభ్యర్థి సం విణ కోరువాడు ప్రార్థించు
అభ్యర్హణ-ము సం పూజ పూజించుట
అభ్యర్హితుడు సం విణ పూజ్యుడు
అర్హుడు పూజితుడు
అభ్యవకర్షణము సం నాటికొనినముల్లు
మున్నగు వానిని ఊడదీయుట
అభ్యవస్కందనము } సం ముట్టడి
అభ్యవస్కందము } చేయుట శత్రువు
నెదుర్కొనుట శత్రువునుప్రహరించుట
అభ్యవహారము సం భోజనము
అభ్యవహరించు సం స క్రి భుజించు
అభ్యవహృతము సం విణ తినఁబడినది
అభ్యసనము సం అభ్యాసము అభ్య
సించుట ఆవృత్తి [దగినది
అభ్యసనీయము సం విణ అభ్యసింపఁ
అభ్యసించు సం స క్రి అలవాటుచేయు
మరలమరలచేయు మరలమరలచెప్పు
ధ్యానించు మరలమరల చింతనచేయు
మరలమరల చదువు [గుణకారము?
అభ్యస్తము సం విణ అభ్యసింపబడినది
అభ్యాంతుఁడు సం విణ రోగి
అభ్యాఖ్యానము సం కల్లజగడము
అసత్యపు వ్యాజ్యెము
అభ్యాగతుఁడు సం పూర్వపరిచయ
ముండి ఇంటికి వచ్చిన అతిథి
అభ్యాగమనము సం ఎదురేగుట పెద్దలు
వచ్చినపుడు గౌరవసూచకముగా ఆస
నాదులనుండి లేచి యెదురుగాఁబోవుట
అభ్యాగమము సం సమీపము వధ
ప్రహారము యుద్ధము వైరము అభ్యా
గమనము ణమునందాసక్తుడు
అభ్యాగారికుఁడు సం విణ కుటుంబపోష
అభ్యాధానము సం ప్రారంభము
అభ్యామర్దము సం యుద్ధము
అభ్యాశము. సం దాపు విణ దాపైనది

అభ్యాసపడు అ క్రి అలవాటుపడు,
వాడుకపడు
అభ్యాసము సం అలవాటు దాపు,
అభ్యసించుట సాధన ఆవృత్తి మరల
మరల చెప్పుట షడ్లింగములలోనొకటి
విణ దాపైనది
అభ్యాసాదనము సం అభ్యవస్కందనము.
అభ్యాసి సం విణ అభ్యసించువాఁడు
అభ్యాసముగలవాడు
అభ్యాసించు సం స క్రి అభ్యసించు
అభ్యుండి సం కుంకెనకత్తె
అభ్యుత్థానము సం అభ్యాగమనము
హెచ్చు పెరుగుట
అభ్యుదయము సం మేలుకాన్పు శుభో
దయము ఇష్టప్రాప్తి పరాక్రమము
వృద్ధినిమిత్తమగు కర్మ వివాహాది శుభ
కార్యము ధనజనాదులవృద్ధి ఉన్నతి
సమృద్ధి సంసారమునందలి మేలు
అభ్యుదయించు సం స క్రి ఉద
యించునట్లుచేయు
అభ్యుదితుడు. సం విణ సూర్యోదయ
సమయమున నిద్రించువాఁడు
అభ్యుద్గతుఁడు సం విణ అభ్యాగమనము
చేసినవాడు
అభ్యుపగతము సం విణ అంగీకరింపఁ
బడినది నిర్ధారితము సమీపించినది
అభ్యుపగమము సం అంగీకారము
సమీపించుట
అభ్యుపగమించు సం స క్రి అంగీక
రించు అధిగమించు పరిశీలించు
అభ్యుపపత్తి సం అనుగ్రహము
అభ్యుపేతము సం విణ అంగీకరింపఁ
బడినది
అభ్యుక్ష్యోషము } సం గుగ్గిళ్లు
అభ్యోక్ష్యోషము } రొట్టె
అభ్రంకషము } సం వాయువు విణ
అభ్రంలిహము } మిన్నంటినది అత్యున్న
తము
అభ్రకము సం బేగడ కాకిబంగారు
అభ్రపుష్పము సం ప్రబ్బలి
అభ్రమాతంగము సం ఐరావతము

అభ్రమము సం ఆకాశము మేఘము అభ్రకము

అభ్రమువల్లభము సం ఐరావతము

అభ్రమువు సం ఐరావతముయొక్క భార్య

అభ్రి సం పడవలోని మన్ను మన్నగు నవి తుడిచెడి సాధనము లవణాదులం త్రవ్వునట్టి త్రామినిగుద్దలి కొయ్యగుద్దలి గుద్దలి [జలము మొ

అభ్రియము సం విణ మబ్బున బుట్టినది

అభ్రేషము సం న్యాయము పాడి

అమ అమ్మ పూజ్యస్త్రీ సం అమావాస్య మహాకళ చిచ్ఛక్తి

అమంగళము సం అశుభము విణ అశుభముగలది

అమండము సం ఆముదపు చెట్టు

అమంత్రము సం విణ మంత్రము కాలేనిది

అమడ జంట

అమడలు బ కవలు కవబిడ్డలు తృణ ధాన్య విశేషము

అమతము సం విణ భావింప బడనిది ఆత్మ బ్రహ్మము [కంచము

అమత్రము సం గిన్నె పాత్రము

అమనము } సం మనస్సు కానిది
అమనస్కము } మనస్సు లేనిది ఆత్మ బ్రహ్మము

అమనీభావము సం సంకల్పవికల్పములు లేనిస్థితి బ్రాహ్మీస్థితి

అమనుడు సం విణ అమనస్కుఁడు మనోరహితుడు పరమాత్మ

అమయు అ క్రి ఉపయుక్తమగు

అమర సం అమరావతి అమృత

అమరకము అమరము ఈ నామములు మొదలగు సాగుబడి పొలములను పేద్య గాంధ్రకు సొమ్మునకు గానిధాన్యాదుల మక్తాలకుఁగాని కవులు కడపాలను వ్రాసికొని అమర్చుట

అమరము పాలెపట్టు వోగలకీయ బడు గ్రామాదిరూపమగు సన్మానము ఈనామము భటులకును రాజసంబంధుల కును ఇచ్చు మాన్యము

అమరలేమ మి దేవతాస్త్రీ

అమరశిలాగంధకము గంధక భేదము

అమరావతి సం ఇంద్రుని పట్టణము

అమరించు స క్రి అమర్చు

అమరిక ఒప్పు అందము అనుకూల్యము కుదిరిక విధము

అమరు అ క్రి ఒప్పు కుదురు పొందిక పడు నడుముగట్టుకొను నెఱకేలు

అమరుడు సం వేలుపు దేవత విణ చావులేనివాడు

అమరుచు స క్రి అమరజేయు

అమరులు సం బ సురలు దేవతలు

అమర్చు స క్రి కుదుర్చు కావించు, చేయు రచించు ఏర్పఱుచు పెట్టు నియోగించు నియమించు

అమర్త్యుడు సం వేలుపు

అమర్యాద సం మర్యాదలేమి

అమర్షణుడు సం విణ అమర్షముగల వాడు

అమర్షము సం కోపము అసహనము

అమల సం లక్ష్మి నేలయుసిరి †

అమలము సం అభ్రకము తెలుపు విణ నిర్మలము

అమలావతి సం వరుణపట్టణము

అమలు హిం అధికారము ప్రభుత్వము ఆచరణ విచారణ

అమలుదారు హిం తహశ్శీలుదారు

అమవస అమావాస్య

అమాంతగాఁడు చిల్లరబేగాడు

అమాంతము చిల్లరబేరము అకస్మాత్తు

అమాంసుఁడు సం విణ దుర్బలుఁడు

అమాత్యుడు సం మంత్రి రాజుతోఁ గూడ నుండు మంత్రి

అమానస్యము సం బాధ విణ బాధగలది

అమాని విణ దొరతనమువారి స్వతంత్ర విచారణగలది సం విణ అభిమానము లేనివాడు

అమానుదస్తా హిం తాంబూలము మొద లైనవి దంచుట హావయమైన రోలు రోఁకలియు

అమానుషము సం విణ మనుష్యకృత ముగానిది మనుష్యులులేనిది మనుష్య

లకు సంబంధింపనిది మనుష్యశక్తికిమించి
నది అవమానకరమైనది
అమామ మా ని సం అమావాస్య
అమారు ఓడ లంగరు మోకు వి॰
తయారు సిద్ధము
అమావాసి సం కృష్ణపక్షమున పదు
అమావాస్య నైదవతిథి సూర్యచంద్రా
దులు కలసియుండుతిథి రూ అమావస
అమాస అమావాస్య
అమిజి వెట్టి కూలిలేమి
అమితము సం విణ మితి హద్దు)లేనిది
ఎంచఁగ బడనిది
అమిత్రుడు సం శత్రువు
అమీన్ } హిం చిన్న ప్రదేశము మీఁద
అమీనా } న్యాయాధిపతి న్యాయాధి
కారి తీర్పులలోని విషయములను అమలు
జరుపువాడు జమీందారీ గ్రామము
లలో శిస్తు వసూల్లుచేయు గ్రామాధి
కార్లపై చిన్న అధికారి
అమీరు హిం ధనవంతుఁడు
అముకము సం విణ ఫలానా
అముష్కరుడు విణ మూర్ఖతలేనివాడు
అముష్యపుత్రుడు } సం విణ కులీనుడు
అముష్యాయణుడు } గొప్ప వంశమున
బుట్టినవాడు
అమూదృశము సం విణ ఇట్టిది
అమూర్తము సం విణ ఆకృతిలేనిది
ఆకాశము వాయువు
అమూలకము } సం విణ మూలములేనిది
అమూలము } ప్రమాణములేనిది
అమూల్యము సం విణ వెలలేనిది
మిక్కిలి వెలగలది [వట్టివేరు†
అమృణాలము సం వట్టివేరు† నీటి
అమృత సం తిప్పతీఁగె† గజె†
ఉసిరిక† కరక† తులసి† పిప్పలి†
ఒక సూర్యరశ్మి [భక్ష్యవిశేషము
అమృతకలశము సం అమృత ఘటము
అమృతపాణి ఒక అరటి† [విశేషము
అమృతఫలము భక్ష్యవిశేషము సం ఫల
అమృతము సం సుధ వేలుపుల బువ్వ
పాలు జలము నేయి విషము అమృత
రోగము ఆత్మ బ్రహ్మము అయా

చితవృత్తి అయాచితము బంగారము
మోక్షము యజ్ఞశేషము విణ మధు
రము చావులేనిది అమృత తుల్యము
అమృతాంధసులు సం బ దేవతలు
అమృతాయమానము సం విణ అమృ
తమువలెనుండునది
అమృతాశి } సం విణ అమృతము
అమృతాశుడు } తినువాడు
అమృతాహరణుడు సం గరుడుడు
అమృతుడు సం ధన్వంతరి వేలుపు
విణ చావులేనివాఁడు [విత్రము
అమేధ్యము సం మలము విణ అప
అమేయము సం విణ ఎంచఁగరానిది
అప్రమేయము
అమేషా హిం ఎల్లప్పుడు
అమోఘ సం కలిగొట్టు† కరక† వాయు
విడంగము† [కానిది సఫలము
అమోఘము సం విణ తప్పనిది వ్యర్థము
అమ్మ తల్లి పూజ్యస్త్రీ స్త్రీల పేళ్ల
తుదిని కదాచిత్తు పురుషుల పేళ్లతుదిని
చేర్పుపదము అవ్య ఆశ్చర్యాద్యర్థకము
అమ్మకచెల్ల అవ్య ఆశ్చర్య సంతాపా
దులఁ దెలుపునది
అమ్మకము అమ్మట విక్రయము
అమ్మగారు తల్లి పూజ్యురాలు రాజభార్య
అమ్మక్క } అవ్య అమ్మకచెల్ల
అమ్మచెల్ల }
అమ్మనబొంట్లు బ బాలికాక్రీడావిశేషము
అమ్మనములు } బ బాలికా క్రీడావిశే
అమ్మనలు } షము అమ్మనలాడు పరి
కరములు
అమ్మమ్మ అమ్మకుఅమ్మ అవ్వ మాతా
మహి అవ్య అమ్మ ఆశ్చర్యాద్యర్థకము
అమ్మయము సం విణ జలవికారము
అమ్మయ్యో అవ్య సంతాప సంతోషాద్య
ర్థకము
అమ్మరో రో అవ్య ఆశ్చర్య సంతా
పాద్యర్థకము అమ్మను సంబోధించుట
అమ్మవారు బ స్త్రీదేవత పూజ్యస్త్రీ
పూజ్యురాలగు బ్రాహ్మణస్త్రీ గ్రామ
దేవత రోగవిశేషము మారి మశూచిమొ
అమ్మాయి ఆఁడుపిల్ల బాలిక

అమ్మి అమ్మాయి అవ్య సామాన్యా
 సంబోధనార్థకము
అమ్మించు ప్రే విక్రయింపఁజేయు
అమ్మిక అంబిక పార్వతి [యించు
అమ్ము బాణము స క్రి వెలకిచ్చు విక్ర
అమ్ముడు అమ్మకము వెలకిచ్చుట
అమ్ముడువోవు అ క్రి వెలకీయ బడు
అమ్ములు బ నఖక్షత విశేషము
అమ్ముపేటునేల బాణము పోయి పడు
 నంత దూరముగల భూమి
అమ్మొత్తు అదుముడు
అమ్రము సం మామిడి †
అమ్రాతము } సం అంబాళము
అమ్రాతకము } ఆమ్రాతకము †
అమ్లు సం చింత † [పండు
అమ్లము సం పులుపు మజ్జిగ చింత
అమ్లలోణిక సం పులిచింత †
అమ్లవేతనము సం పుల్లప్రబ్బలి †
అమ్లానము సం పెద్దగోరింట † విణ
 వాడనిది నిర్మలము [త్రేపు
అమ్లిక సం చింత† చింతపండు పులి
అమ్లోద్గారము సం పులితేన్పు
అయ అయ్య విణ పూజ్యుడు
అయగారు ఆచార్యుఁడు గురువు
 ఉపాధ్యాయుఁడు పూజ్యుడగు
 బ్రాహ్మణుడు
అయథార్థవర్తుఁడు సం చారుఁడు
అయనము సం మార్గము గమనము
 సూర్యుని ఉత్తరదక్షిణ దిక్సంచరము
 సూర్య సంక్రాంతి - విశేషము ఆఱు
 మాసముల కాలము గృహము స్థానము
 ఆశ్రయము వ్యూహమునఁ బ్రవేశించు
 మార్గము
అయము సం శుభదాయకమైన దైవము
 విధి పూర్వజన్మసుకృతము ఇనుము
అయయొ యో అవ్య అయ్యొ అయ్యో
అయరె రే అవ్య అయ్యారె అయ్యారే
అయశము స్సు సం అపకీర్తి
అయశస్కుఁడు } సం కీర్తిలేనివాడు
అయశుడు }
అయస్కాంతము సం సూదంటుఱాయి
అయస్కారుఁడు సం కమ్మరి

అయస్సు సం ఇనుము
అయాచితము సం విణ కోరఁబడనిది
అయాజ్యుఁడు సం విణ యాగము
 చేయింపఁబడుటకు అర్హుఁడు కానివాఁడు
 పతితుఁడు [ద్యర్థకము
అయారె రే అవ్య ఆశ్చర్యప్రశంసా
అయితి అలవి శక్యము
అయితేన్ అవ్య చేదర్థకము వచ్చినట్ట
 యితే తెచ్చినట్టయితే అని) తు శబ్దా
 ర్థకము నీవయితే నేనయితే అని
అయిదన్ అవ్య వెంబడి వెనుక
అయిదవది విణ పంచమము
అయిదవవాడు విణ పంచముఁడు
అయిదు స ఐదు పంచసంఖ్య తత్సం
 ఖ్యేయము పంచకము
అయిదుగురు స బ ఐదుమంది స్త్రీలు
 గాని పురుషులు గాని
అయిదుపదిచేయు అ క్రి వెనుదీయు
 ఓడు నమస్కరించు
అయిదువ } ముత్తైదువ పుణ్యస్త్రీ
అయిదువరాలు }
అయినన్ అవ్య ఐనన్
అయినిల్లు న ట్టిల్లు అంతర్గృహము వా
 గొప్పవారి కుటుంబము
అయివు తప్పు నేరము బాధ
అయిపోవు అ క్రి సమాప్తమగు చెల్లు
 వెచ్చమై తీఱు
అయిమాయిఎ హిం అంచనా
అయిమూల ఐమూల రెండు దిక్కుల
 మధ్యభాగము
అయిర నేత్రరోగ విశేషము
అయిర కొను అ క్రి చక్కఁబడు,
 యుక్తమగు
అయిరేని బచ్చెనపనిచేసిన పెండ్లికుండలు.
అయిలారము ఒక మూలిక †
అయివచ్చు అ క్రి అచ్చివచ్చు
అయివ(వే జే హిం బదులు రాఁబడి,
 పొలమునఁ బండిన ధాన్యము మొ
అయుక్తము సం విణ తగనిది యుక్తము
 కానిది
అయుగ్మము సం విణ బేసిది

అయుతము సం పదివేలు విణ కూడు కొవనిది

అయొ } అవ్య అయ్యొ అయ్యో
అయో }

అయోగవుడు సం శూద్రునివలన వైశ్య స్త్రీ యందుఁ బుట్టినవాడు

అయోగ్యత సం అనర్హత యోగ్యతలేమి

అయోగ్యుఁడు సం విణ యోగ్యతలేని వాఁడు అనర్హుఁడు

అయోగ్రము సం రోకలి

అయోఘనము సం సమ్మెట లోహ ముద్గరము

అయోధ్య సం మోక్షదాయకములగు సప్తపురములలో నొకటి

అయోనిజుడు సం. విణ యోనినుండి శుక్రశోణితములనుండి పుట్టనివాడు

అయోమయము తెలియశక్యము గానిది సం విణ. ఇనుపది

అయోముఖము ముఖి సం రోకలి

అయ్య తండ్రి వాత్సల్యగౌరవపరిహాసాద్యర్థకము పురుషసంబోధనార్థకము సాక్షేపప్రశ్నార్థకము పురుషుల పేళ్ల తుదిని చేర్చెడిపదము యూనవుడు విణ. ఆర్యుడు పూజ్యుడు

అయ్యగారు గురువు పూజ్యుడు బాబుగారు (అధికారి అయగారు

అయ్యది స అది తచ్ఛబ్దార్థము

అయ్యయొ యో } అవ్య సంతాపా
అయ్యయ్యొ య్యో } ర్థకము మిక్కిలి కనికరముచే పలుకునది

అయ్యరె రే అవ్య ఆశ్చర్యాద్యర్థకము.

అయ్యలు అవ్య సంతాపార్థకము

అయ్యవారు అయగారు

అయ్యారె రే) అవ్య ఆశ్చర్యాద్యర్థకము ప్రశంసార్థకము మెచ్చుట)

అయ్యున్ అవ్య అయియున్ అయినను అప్యర్థకము [తత్రార్థకము

అయ్యెడన్ అవ్య అందన్ అక్కడ

అయ్యొ } అవ్య సంతాపాద్యర్థకము
అయ్యో } అహో అనుట

అర సగము అర్ధము సందేహము శంక

అరె సం బండికంటియాకు

అరంజోతి అరుంధతి

అరగు తిన్నె వేదిక

అరటి అనటి కదళి†

అరక ఎద్దుల గట్టి దున్నుటకు సిద్ధపఱచిన నాగలి మడక

అరకాడు సేద్యకాఁడు కర్షకుఁడు

అరకాని కానీలో సగము

అరకాలు పాదతలము

అరకుత్తుక సగముగొంతుక

అరకూక కూఁతపెట్టినయెడ నెంతదూరము వినిపించునో అంతలో సగము

అరఖు హిం ద్రవరూపమైన ఔషధము అర్క [ముదుసలి

అరగతము విణ వయసు చెల్లినది

అరగడి కుఱుచగోడ

అరగడియ అర్ధఘటిక

అరగన్ను సగముమూయబడి కన్ను

అరగలి సందేహము పెదమొగము

అరగలిగొను సందేహించు

అరగిద్ద గిద్దలో సగము

అరగూడు గోడయందేర్పఱచినగూఁడు.

అరగ్వధము సం ఆరగ్వధము†

అరఘట్టము సం పెనుబావి నీళ్లు పైకి తోడెడి గిలక ఏతము

అరచె చే యి అఱచేయి

అరచేప్ప పావడ అంగవస్త్రము చొక్కా

అరజెట్టు ఒకపందెపు కోడిపుంజు

అరద ఏఱుదాటుటకుపయోగించెడి సాధనము [ణము కుప్పె

అరదా కత్తియొఱమొదట కట్టెడి భూష

అరణము వివాహకాలమున అల్లునకు కూఁతునకు ఇయ్యబడుధనము(సామగ్రి హారణము [కొయ్య.

అరణి సం త్రచ్చి నిప్పుఁ బుట్టించెడి

అరణ్యము సం అడవి దండకారణ్యము నైమిశారణ్యము మొ

అరణ్యశునకము సం తోడేలు

అరణ్యాటుడు సం వానరుఁడు

అరణ్యాని సం పెద్ద అడవి

అరతన్ అవ్య సమీపమునందు

అరతావు అరతావు కాగితము

అరతి సం ఇష్టములేమి విరక్తి మనో వ్యాకులత సయింపమి, ఒక మన్మథావస్థ అనుత్సాహము అనుద్యమము
అరతులము తులములో సగము
అరత్ని సం చిటికెనవ్రేలుచాచినమూర ఓడికిలిమూర మోఁచేయి [సంకెల
అరదండ రెండు చేతులకు తగిలించెడి
అరదము రథము
అరదుద్దు ఏగాని
అరదేశి సి పరదేశి
అరప మంచె మంచము
అరపది సం ఐదు
అరపమీసలు బ నరసిన మీసములు
అరపు అఱపు పశుకంఠధ్వని
అరబంద రెండు పరదులు రెండుపావు రావుకాగితములు
అరబి అరేబియాదేశపు భాష
అరబ్బి అరేబియాదేశపు గుఱ్ఱము
అరమరము } అరమరిక } భేదము సంకోచము.
అరమీఱుమోన మల్లబంధ విశేషము
అరము సం బండికంటి ఆకు కోణము అంచు వేగము విణ శీఘ్రమైనది
అరముడి క్రి వి ః మాటి మాటికి
అరమోడుచు స క్రి కన్ను మొ॥) సగము మూడుచు
అరమోడుపు అరమోడుచుట
అరయిక అరయుట, విచారణ
అరయు స క్రి వెదకు విచారించు పరిశీలించు తెలిసికొను రక్షించు
అరరము } అరరి } సం తలుపు కవాటము
అరరె ప్రశంసాద్యర్థకము
అరరే అరర సం త్వరతోఁగూడిన సంబోధనము
అరలు అ క్రి వికసించు.
అరవ పర్వతమార్గము
అరవడి ఋణము
అరవము ద్రావిడము అరవభాష
అరవరలు బ విణ తునుకలు ముక్కలు
అరవలు బ ద్రావిడదేశీయులు.
అరవాయి అధైర్యము వెనుదీయుట సంకోచము సగము సగము మాట
అరవాయిగొను అ క్రి అధైర్యపడు సంకోచించు
అరవిందము సం పద్మము తామర, ఎఱ్ఱతామర నల్లకలువ ఎఱ్ఱకలువ ఒక మన్మథబాణము
అరవిందాక్షుడు సం విష్ణువు
అరవిందాలయ సం లక్ష్మి
అరవిందాననసుందరి సం సరస్వతి
అరవిరి సగము విరిసిన మొగ్గ
అరవీసము వీసములో సగము
అరవీసె వీసెలో సగము
అరవుడు తునుక ముక్క
అరసంజ ప్రదోషకాలము
అరసము పుం ము సం రసముకానిది, రసములేనిది అర్శ్మ, బ్రహ్మము
అరసావు మూర్ఛ
అరసు రాజు
అరసోల సోలలో సగము
అరహము అర్హము
అరహుఁడు అర్హుఁడు
అరళము సం తలుపు
అరళువు సం దుండిగము†
అరాజకము సం విణ రాజులేనిది.
అరాతి సం శత్రువు
అరాబా హిం ఫిరంగిబండి
అరాబు ఫిరంగులు మొదలైనవి ఉంచుటకై కోటముందు కట్టిన ఎత్తైన గోడ.
అరాళము సం మదపుటేనుగు సర్జరసము వక్రహస్తము విణ వంకరైనది
అరి కప్పము మతుబర్థము తెరువరి వెరవరి అని) శరసంధాన స్థానమైన అల్లెత్రాటినడిమిభాగము వింటినారి సం శత్రువు చక్రము [వాఁడు
అరిందముఁడు సం విణ శత్రువులనణఁచు
అరికట్టు స క్రి అడ్డగించు పరివేష్టించు
అరికట్టుకొను. స క్రి అరికట్టు.
అరికట్లు బ దుప్పటి మెలిపెట్టి రెండు బుజములయందును జందెపు వాటుగా వైచి కట్టిన కట్లు

అరిగ ఒక బిరుదు, ఒకరాజచిహ్నము
 చర్మఫలకము కేడెము
అరిగాపు కప్పముకట్టువాఁడు
అరిగాపు కస్తుకావలి పడిగాపు కని
 పెట్టుకొనిపడియుండుట కంచెకోట
అరిగాల్లు బ విలువులు
అరిగె అరిగ రాజులకు పట్టెడి అరిగ
అరిగొను అ క్రి అడ్డపడు
?అరిగోరులు అంబారము పాలు
అరిగోలు ఏఱుదాఁట దగిన సాధన విశే
 షము
అరిజె పొట్టిచేప
అరిణ (ఋ దోస కారము
అరితి కూటమి, ప్రేమ
అరితోని మార్వ్యమధ్యతంతుబంధము
అరిత్రము సం ఓడనడపెడుత్రెడ్డు
అరిదళము హరిదళము
అరిది విణ వింత అద్భుతము అపూర్వ
 ము అశక్యము దుర్లభము, దుస్సహము
అరిపడు అ క్రి అడ్డపడు
అరిపె మాషకభేదము
అరిపెట్టు స క్రి. కప్పముచెల్లించు
అరిపోస అరితోని [ఒకవస్త్రధి
అరిమి బిడ్డలకు గొంతునందుఁ గలిగెడి
అరిమిలి అర్మిలి [షములు
అరిమెనకుండలు బ అయికని విశే
అరిమేదము సం కంపుతుమ్మ తెల్ల
 తుమ్మ దుర్గంధముగల చంద్ర†
అరివాణము గిన్నె పళ్లెము
అరివి విణ కూలినట్టిది
అరిషడ్వర్గము సం కామము క్రోధము
 లోభము మోహము మదము మాత్స
 ర్యము-అనెడి లోపలిశత్రువు లాఱు
అరిష్టతాతి సం విణ శుభము చేయు
 వాడు
అరిష్టనేమి సం వైనతేయుడు
అరిష్టము సం పురిటిల్లు వేము†
 పుంఖుడు† వెల్లుల్లి† మజ్జిగ కాకి
 మరణచిహ్నము ఆసవము ద్రాక్షా
 రిష్టములోను విణ దేశోపద్రవము అశు
 భము శుభము
అరిసము హర్షము
అరిసియ } అతిరసము భక్ష్యవిశేషము
అరిసె }
అరిసెము సంతోషము హర్షము
అరీణుడు సం విణ అధికుడు
అరు మధ్యమపురుష బహువచనమునకు
 వచ్చు ప్రత్యయము
అరుంతుదము సం విణ ఆయమును
 నొప్పించునట్టి మాటలు
అరుంధతి సం వసిష్ఠునిభార్య నక్షత్ర
 విశేషరూపమున రాజిల్లెడి అవశిష్ఠపత్ని
అరుఁగు తిన్నె వేదిక
అరుగు అ క్రి వెళ్లు పోవు
అరుగుదెంచు అ క్రి వచ్చు వెళ్లు
అరుచము సం విణ రుచిలేనిది
అరుచి మాంసము సం రుచిలేమి
 రుచింపమి సయింపమి ఒకమన్మథదశ
అరుజాతి చెడుజాతి
అరుజె మత్స్యవిశేషము
అరుణ సం అతివస†
అరుణము సం ఎఱుపు ఇంచుకయెఱుపు
 రక్తము విణ ఇంచుక యెఱుపుగలది.
అరుణవారి సం నెత్తురు
అరుణానుజుడు } సం అనూరుని
అరుణావరజుడు } తమ్ముఁడు గరుత్మం
 తుఁడు
అరుణిమ సం ఎఱుపు రక్తిమ
అరుణుడు సం అనూరుడు సూర్యుడు
అరుణోదయము సం సూర్యోదయ
 మునకంటె పూర్వము నాలుగు గడియల
 కాలము [సుందరమగు
అరుదారు అ క్రి అపూర్వమగు అతి
అరుదు ఆశ్చర్యము విణ అరిది
అరుగుపడు అ క్రి ఆశ్చర్యపడు
అరుదెంచు అ క్రి వచ్చు పోవు
అరులు వాత్సల్యము
అరులుమరులు మదియందుఁ గలిగెడి
 మది తబ్బిబ్బు
అరువము ఇచ్ఛ
అరువరి అప్పుపుచ్చుకొనువాడు
అరువు జ్ఞానము ధాన్యాదుల అప్పు
 సం అరుస్సు

అరువుడు తునుక ముక్క
అరువుఁద్రిక్క పశురోగవిశేషము
అరువు బూఁట రొక్కపుపూట
అరుష్కరము సం జీడి† విణ వ్రణముఁ గలుగఁజేయునది
అరుసము హర్షము
అరుసు రాజు
అరుస్సు వ్రణము కురుపు గాయము
అరుహుఁడు అర్హుఁడు
అరూపము సం అమూర్తము విణ రూపము లేనిది రూపముకానిది ఆత్మ బ్రహ్మము
అరెరే అవ్య ప్రశంసాద్యర్థకము
అరోకము సం విణ కాంతిలేనిది
అరోచకము సం అన్నము సయింపమి ఒకరోగము విణ సయింపనిది అసహ్యము
అర్కజుఁడు సం శని
అర్కపర్ణము జిల్లేడు†
అర్కబంధువు సం బుద్ధుడు
అర్కము సం జిల్లేడు† స్ఫటికము
అర్కరాజము సం తెల్లజిల్లేడు†
అర్కారా హిం దూత
అర్కాహ్వము సం జిల్లేడు†
అర్కుఁడు సం సూర్యుడు ఇంద్రుడు అన్న
అర్కోపలము సం సూర్యకాంతశిల
అర్గళము సం గడియమ్రాన ప్రతిబంధకము అడ్డు
అర్గు అ క్రి అరుగు గమనము అణుగు
అర్ఘము సం ధర పూజించుట
అర్ఘువు సం అర్ఘము వెల
అర్ఘ్యపాత్ర సం అర్ఘ్యము నిచ్చుపాత్ర
అర్ఘ్యము సం విణ పూజకొఱకైన జలము ఒక ఉపచారము విణ పూజకు తగినది యోగ్యము
అర్చ సం పూజ ప్రతిమ ప్రతినిధి
అర్చకత్వము సం పూజారితనము
అర్చకుఁడు సం పూజచేయువాఁడు పూజారి
అర్చనము సం పూజ
అర్చనీయుఁడు సం విణ పూజ్యుఁడు
అర్చి సం అర్చిస్సు
అర్చించు సం స క్రి పూజించు
అర్చితము సం విణ పూజించబడ్డది
అర్చితుఁడు సం విణ పూజింపఁబడినవాఁడు ఆదరింపబడినవాఁడు
అర్చిరాదిమార్గము సం దేవయానము
అర్చిష్మంతుఁడు సం విణ కాంతిగలవాఁడు
అర్చిష్మతి సం అగ్నిదేవుని పట్టణము
అర్చిస్సు సం అగ్నిజ్వాల కిరణము అగ్ని వెలుగు
అర్జకము సం తెల్లగగ్గెర†
అర్జకుఁడు సం విణ సంపాదించువాఁడు
అర్జనము సం సంపాదనము
అర్జి } హిం వ్రాతపూర్వకమైన మనవి
అర్జీ } దరఖాస్తు
అర్జుక సం అజ్జుక
అర్జునము సం ఏరుమద్ది† కసవు గడ్డి తెలుపు బంగారము విణ తెల్లనిది
అర్జుని సం ఆవు బాహుదానది
అర్జునుఁడు సం కార్తవీర్యార్జునుఁడు ధర్మరాజు-తమ్ముఁడు
అర్ణము సం జలము అక్షరము
అర్ణవము సం సముద్రము
అర్ణస్సు సం జలము
అర్తనము సం రోయుట రోత
అర్తి సం ఆర్తి వింటికొప్పు
అర్థకాంక్షి సం ధనమును కోరువాఁడు
అర్థగౌరవము సం పెద్ద అర్థము గలిగి యుండుట
అర్థజ్ఞుఁడు సం విణ తెలివరి
అర్థన సం యాచన అడుగుట
అర్థనము సం యాచన ఇచ్చ
అర్థప్రయోగము సం వడ్డిచేతఁబ్రదుకు
అర్థము సం అభిధేయము శబ్దార్థము ధనము వస్తువు విషయము ప్రయోజనము నివృత్తి తొలగుట పురుషార్థములలో రెండవది
అర్థవంతము సం విణ అర్థముగలది
అర్థవాదము సం స్తుతి ప్రకరణప్రతిపాద్యమైన విషయమును మరలమరలఁ బ్రశంసించుట షడ్లింగములలో నొకటి

అర్థశాస్త్రము సం భూమి ధనము మున్నగు వానినిగూర్చి విశదపఱచునట్టి చాణక్యాదివిరచితమైన నీతిశాస్త్రము
అర్థశౌచము సం ద్రవ్యశుద్ధి పదార్థముల పవిత్రత [కారము
అర్థాంతరన్యాసము సం ఒక అర్థాలం
అర్థాంతరము సం మఱియొక అర్థము
అర్థాపత్తి సం ఒక అలంకారము బ్రతికి యున్న చైత్రుడు ఇంటిలోఁగన బడకుండుటనుబట్టి వెలుపల వానియునికిని ఊహించుట అను మొదలగునది ఆఱు ప్రమాణములలో నొకటి
అర్థి కోరిక సం వేడువాడు యాచకుడు వాది ధనవంతుడు కొలువుడు కాఁడు సేవకుడు [యాచించు
అర్థించు సం స క్రి కోరు వేడు
అర్థితము సం విణ కోరఁబడినది వేడఁబడినది
అర్థిత్వము సం యాచకభావము
అర్థిసాత్కృతము. సం. విణ యాచకులకియ్యబడినది
అర్థ్యము సం శిలాజతు విణ అర్థము వలన తొలఁగనిది వేడదగినది
అర్థ్యుడు సం విణ ఆత్మవంతుడు
అర్దన } సం వేడికోలు యాచన
అర్దనము } గమనము హింస
అర్దితము సం విణ యాచింపబడినది బాధింపబడినది
అర్ధకుడ్యము. సం అర్ధగోడ
అర్ధగంగ సం కావేరినది
అర్ధగుచ్ఛము సం ఇరువదినాలుగు పదునాలు) పేటల ముత్యాలహారము
అర్ధచంద్ర సం నల్లతెగడ
అర్ధచంద్రము సం గోటిచెలవంక అర్ధచంద్రాకారబాణము తిలకవిశేషము కళహస్తము నెమిలికన్ను
అర్ధచంద్రుఁడు సం అష్టమిచంద్రుడు
అర్ధణా మి అణాలో సగము
అర్ధతూరము సం రణభేరి
అర్ధనారీశ్వరుఁడు సం ఉమామహేశ్వరుడు, హరగౌరీరూపమైన శివమూర్తి విశేషము

అర్ధనావము సం ఓడలో సగము
అర్ధమాణవకము సం పండ్రెండు (పది పేటల ముత్యాలహారము
అర్ధమానము సం పక్షము
అర్ధము సం అర సగము తునుక
అర్ధరథుడు సం ఒక్క విలుకానితోను పోరలేని యోధుడు
అర్ధరాత్రము సం నడికిరేయి
అర్ధరాత్రి వా నడిరేయి
అర్ధర్చము సం అర్ధఋక్కు, ఋక్కునకు వైదిక మంత్రార్ధ భాగము
అర్ధలక్ష్మీహరి సం హరిలక్ష్మీరూపమైన విష్ణుమూర్తి విశేషము
అర్ధవిసర్గము సం ౕ జిహ్వామూలీయము ఉపధ్మానీయము [వము
అర్ధశనము సం అర్ధాశనము అర్ధభోజ
అర్ధహారము సం అఱువది యేఁబది) నాలుగు పేటల ముత్యాలహారము.
అర్ధాసనము సం కూర్చుండుటకై ఆసనార్ధదాన రూపమైన స్నేహవ్యంజకమగు సమ్మాన విశేషము
అర్ధాంగీకృతము సం సగము అంగీకరించుట [చంద్రుఁడు
అర్ధేందువు సం అర్ధచంద్రము అర్ధ
అర్ధోదయము సం పుష్యమాసము అథవా మాఘమాసము అమావాస్య ఆదివారము శ్రవణనక్షత్రము వ్యతీపాతము-ఇవి కలసిన యోగవిశేషము
అర్ధోరుకము సం ఉత్తమస్త్రీలు సగము తొడలవఱకు తొడుగుకొనెడి చల్లాడము లాగు అట్టి వస్త్రవిశేషము
అర్పణము సం అర్పించుట స్వత్వత్యాగము ఉంచుట
అర్పించు సం స క్రి అప్పగించు, సమర్పించు ఉంచు [ఉంచబడినది
అర్పితము సం విణ అర్పింపబడినది
అర్బుదము సం. మాంసపుకండ పెరుగుట ఒక రోగము పదికోట్లు కోటి
అర్భకుఁడు సం శిశువు బాలుఁడు, చిన్నవాడు కుమారుఁడు
అర్మము సం నేత్రరోగవిశేషము
అర్మిలి అపేక్ష ప్రేమ వాత్సల్యము.

అర్మ అఱుము

అర్య సం వైశ్యజాతి స్త్రీ

అర్యమ్ణము సం ఉత్తర ఫల్గుని

అర్యముఁడు సం సూర్యుడు పితృ దేవతలలో నొకఁడు

అర్యాణి సం అర్య

అర్యి సం వైశ్యుని భార్య

అర్యుఁడు సం వైశ్యుడు స్వామి ప్రభువు అధిపతి విణ శ్రేష్ఠుఁడు పూజ్యుఁడు

అర్లు అరులు వాత్సల్యము

అర్లుమర్లు బ అరుసుమరులు

అర్వము సం గుఱ్ఱము విణ కుత్సితము

అర్వాచీనము సం విణ తరువాత నేర్పడినది ఇప్పటిది క్రింద నుండునది

అర్శము సం అర్శస్సు

అర్శసుఁడు సం మూలవ్యాధిగలవాఁడు

అర్శస్సు సం మొలక ఆసనమునందలి దుర్మాంస విశేషము గుదాంకురము మూలవ్యాధి

అర్శోఘ్నము సం కంద† జీడి†

అర్శోఘ్ని సం నేలతాడి

అర్హణ సం పూజ

అర్హంతుఁడు సం శివుఁడు బుద్ధుడు క్షపణకుడు విణ పూజ్యుడు

అర్హత సం యోగ్యత

అర్హము సం విణ తగినది అమూల్యము

అర్హితుఁడు సం విణ పూజితుడు

అర్హుఁడు సం విణ తగినవాఁడు యోగ్యుడు

అర్హువు సం విణ అర్హము

అఱ గది పడకటిల్లు ధర్మము పెట్టె మొదలగువాని లోపలి యఱ గడి కొంచెము సగము కొఱత కపటము కీడు చింపిగుడ్డ గూడు అడ్డు భేదము మఱుగు సందేహము చెఱువు మొదలైనవాని కట్టకు లోపలి వైపు ఎల్ల దిక్కుల నడిమిచోటు పాదాదితలము అఱకాలు అఱచెయ్యి అని ప్రసిద్ధము

అఱక మూఁపు అరక

అఱకడ—ము మూఁపు

అఱకము అజీర్తి

అఱకలి మూపు

అఱకాలు పాదతలము

అఱకువ అజీర్తి తక్కువ

అఱగమి అజీర్తి

అఱగొండెతనము అరగొడ్డెతనము

అఱగొండెము } సాహసకృత్యము
అఱగొట్టెము }

అఱగొడ్డియము అకార్యము దుండగము

అఱగొడ్డె విణ దుండగీడు

అఱగొడ్డెతనము దుండగము దౌష్ట్యము

అఱగొడ్డెము దుండగము [న్యూనము

అఱగొఱ కొఱత న్యూనత విణ.

అఱచు అ క్రి కూయు విలపించు, ధ్వనితో రోదనము చేయు బొబ్బలు పెట్టు బిగ్గరగా మాటలాడు ప్రేలు వాగు ఆవు కప్ప మొ॥ అర్చు

అఱచేయి చెయ్యి కరతలము

అఱజాతి మి దుష్టుడు భ్రష్టుడు

అఱటి రంభావృక్షము

అఱడా ఒక కంఠాభరణము జడకుచ్చు మీది పూస పల్లకీబొంగ కొనకు వేసెడు సింహలలాటపు తగడు ఇంటి దూలము క్రింది భాగమున వేయు స్తంభము చివరఁ దగిలించెడి గుండ్రని కఱ్ఱపూస

అఱడు అఱడా

అఱప జొన్న చేలు మొదలగు వానిని కాచునప్పుడు కూర్చుండుటకై యెత్తుగా కట్టిన మంచె [శివుఁడు

అఱపదిమోములవేలుపు పంచవక్త్రుఁడు

అఱపు అఱచుట కూత మొఱ ఆర్తధ్వని [పొట్టిది

అఱపొఱడు గూను విణ వామనుఁడు

అఱమపాఱుడు దుష్టబ్రాహ్మణుడు

అఱమర } కాపట్యము దాపఱికము
అఱమరిక } సందేహము భేదము

అఱమఱ ఊహించుట విణ అపోహము లేనిది

అఱమి అజీర్ణవ్యాధి

అఱవ సాధువుకాని అవు విణ దుష్టుఁడు దుష్టము ద్రవిడదేశస్థుఁడు బ [ద్రావిడులు, కఠినులు నిర్దయులు

అఱవడు సస్యవిశేషము
అఱవత ద్రావిడస్త్రీ
అఱవము తమిళము ద్రావిడభాష
అఱవఱలు బ తునియలు
అఱవఱసేయు స క్రి ఖండించు ధ్వంసముచేయు
అఱిముఱి సంభ్రమము త్వర కలఁత అవ్య ముందువెనుకలు
అఱిముఱితనము కలవరము తొందర
అఱిముఱిపడు సంభ్రమించు కలతపడు
అఱిమెనకుండలు బ అయిరేని విషయములు
అఱిసియ } అరిసె అతిరసము
అఱిసె }
అఱు కంఠము మెడ సమీపము అ క్రి క్షయించు నశించు తగ్గు
అఱు దెవులు క్షయ
అఱుకువ అకీర్తి పక్వముగామి విణ అజీర్ణము అపక్వము [వచ్చు
అఱుక్రమ్ము అ క్రి కవియు మీఁదికి
అఱుగుదీయు స క్రి అఱుగునట్లు చేయు తోము రాచు
అఱుగు వేదిక
అఱుగు అ క్రి అఱిగిపోవు అన్నాదులు జీర్ణమగు క్షయించు తఱుగు
అఱుగుడు అఱువుడు
అఱుగుఁదెవులు క్షయ [హీనమగు
అఱుగువడు అ క్రి క్షయించు నశించు
అఱుగుళ్ళు బ శిథిలములు తూట్లు
అఱుట విడుపు విసర్జనము
అఱుతన్ అవ్య సమీపమున కంఠమందు
అఱుపు స క్రి దక్కించు
అఱుపుకొను స క్రి దక్కించుకొను
అఱుము అభివృద్ధి అ క్రి మణము శౌర్యము స క్రి ఆక్రమించు ప్రతీక్షించు సన్నద్ధుడగు
అఱువంద్రు స బ అఱువదిమంది (స్త్రీలుగాని పురుషులుగాని
అఱువది స అఱువదులు షష్టి
అఱువు అ క్రి అఱుగు [ఖండము
అఱువుడు విణ అఱిగినది శిథిలము
అఱువుఁదెవులు క్షయ

అఱువుళ్ళు బ శిథిలములు
అఱ్ఱ గది పడకటిల్లు పెట్టె మున్నగు వానిలోపలి అఱ ప్రయాసమున పాలు పిండ దగిన యావు కరట
అఱ్ఱము ముండ్లమోపు మొ
అఱ్ఱాఁక మిక్కిలి నిర్బంధము మఱుఁగు
అఱ్ఱాఁకలి మిక్కిలి ఆఁకలి
అఱ్ఱాడు అ క్రి చేరువ చుట్టి చుట్టి తిరుగు
అఱ్ఱియము అకీర్తి [సమీపము
అఱ్ఱు ఉపద్రవము ఆపద కంఠము
అఱ్ఱెము అకీర్తి
అల తరంగము విణ ప్రసిద్ధిని తెలుపునది అది తచ్ఛబ్దార్థకము అలవాఁడుఅని నిర్దేశార్థకము అవ్య సంబోధనార్థకము
అలంకరణము సం అలంకరించుట నగ
అలంకరించు సం స క్రి కైసేయు శృంగారించు [వముగలవాఁడు
అలంకరిష్ణువు సం విణ కైసేయు స్వభా
అలంకర్త సం విణ అలంకరించువాఁడు
అలంకర్మీణుఁడు సం విణ పనులలో నేర్పరి
అలంకారము సం కైసేత నగ యమకాది శబ్దాలంకారము ఉపమాద్యర్థాలంకారము
అలంకారించు సం స క్రి అలంకరించు
అలంకృతము సం విణ అలంకరింపఁబడినది
అలంకృతి సం అలంకారము
అలంకృతుడు సం అలంకరింపఁబడినవాడు
అలంక్రియ సం అలంకృతి శృంగారము
అలంగము కోటచుట్టువేయు మట్టితిన్నె వప్రము
అలంఘ్యవర్ణలేఖనకరుడు సం దాఁటరాని వర్ణములు లిఖించువాఁడు బ్రహ్మ
అలంజరము సం కాఁగు బాన
అలందురు దు ఖము
అలంభూష్ణువు సం విణ సమర్థుడు
అలగు అ క్రి వెనుదీయు శ్రమపడు శోకించు సంకోచించు [పఱచు
అలఁచు స క్రి అలఁగఁజేయు శ్రమ

అలత బాధ శోకము శ్రమము
అలతి తేలిక విణ కొంచెము అల్పము సూక్ష్మము అల్పుడు
అలఁతికి దెచ్చు స క్రి కొలంచు
అలఁతినగవు మందహాసము
అలదు స క్రి చందనము మున్నగువానిని పూయు
అలదురు అ క్రి దుఃఖించు
అలక విణ సూక్ష్మము సం కుబేరుని పట్టణము
అలకన సూక్ష్మత విణ సూక్ష్మము
అలకనంద సం పెండ్లి కానిపడుచు భారతవర్షీయగంగ
అలకములు సం బ నెఱికురులు
అలకలు సం బ ముంగురులు
అలకి కుండ పాత్ర విశేషము
అలకువ శ్రమము విముఖత
అలక్తము సం లత్తుక లక్క
అలక్షణము సం విణ చిహ్నములు లేనిది అనుమాన ప్రమాణమునకందనిది
అలక్ష్మి సం పెద్దమ్మ జ్యేష్ఠాదేవి ప్రేతకళ
అలక్ష్యము అనాదరము నిరసనము సం లక్ష్యములేమి విణ లక్ష్యము కానిది లక్షణాచే ఎఱుఁగ బడుదానికంటె వేఱైనది
అలక్ష్యముచేయు స క్రి అనాదరించు
అలగర్దము సం నీరుపాము
అలఘువు సం విణ లఘువుకానిది
అలచందలు వా రాజమాషము†
అలజడి ఆపద క్లేశము దుఃఖము విచారము
అలది అలఁది
అలపు అలయిక శ్రమము
అలబలము కలకలధ్వని వ్యాకులము
అలభ్యము సం విణ లభ్యముగానిది
అలమట చింత క్లేశము
అలమటపడు, అలమటించు, అలమరు } అ క్రి చింతపడు చింతించు వగచు
అలమార అల్మారా
అలమారుచు స క్రి బండియొద్దను మార్చి [కట్టు

అలము ఆక్రమణము కాయ పిందె శాకవిశేషము సం కొండి కొండిమల్లె అరిదళము అ క్రి కవియు క్రమ్ము స క్రి ఆక్రమించు కౌఁగిలించు పరిగ్రహించు సమీపించు పరివేష్టించు కప్పు కప్పుకొను పూయు వ్యాపించు
అలముకొను అ క్రి కవియు పైకొను వ్యాపించు
అలయిక శ్రమము బడలిక
అలయు అ క్రి అలస్యముచేయు విసుగు శ్రమపడు
అలరమ్ము పుష్పబాణము
అలరారు అ క్రి ఒప్పు ప్రకాశించు
అలరింత నవ్వు
అలరు వికాసము పుష్పము సంతోషము ఒప్పు ప్రకాశము అ క్రి వికసించు పుష్పించు సంతోషించు ప్రకాశించు ఒప్పు
అలరుఁబోడి, అలరుబోణి } పూబోడి పూవుయొక్క సౌకుమార్యము వంటి సౌకుమార్యముగల స్త్రీ స్త్రీ
అలరుచు స క్రి చేయు ప్రే వికసింపఁజేయు సంతసింపఁజేయు ఒప్పఁజేయు
అలరుపాయము బాల్యము
అలరువిలుకాఁడు, అలరువిలుతుడు } పుష్పధన్వుఁడు మన్మథుడు రూ అలరువిల్తుఁడు
అలరుసాయకవైరి మి పుష్పబాణునకు వైరి శివుఁడు
అలర్కము సం వెఱ్ఱికుక్క తెల్ల [జిల్లేడు†
అలవ దడి గోడ
అలవడు అ క్రి అభ్యస్తమగు తగు యుక్తమగు అబ్బు సిద్ధించు లొంగు స్వాధీనమగు కుదురుపడు ఒప్పు
అలవడుట అలవాటు
అలవరి అలంగము
అలవరించు ద్వ ప్రే అబ్బునట్లుచేసికొను అలంకరించు పూను వహించు దిద్దు సవరించు సిద్ధపఱచు వశపఱచుకొను పట్టుకొను గ్రహించు ఒప్పించు

అలవఱుచు } స క్రి అలవడు ప్రే అలవడ జేయు అలవరించు
అలవర్చు } నేర్పు

అలవాటు అభ్యాసము సిద్ధి విణ అలవరించినది సిద్ధము

అలవాలము సం పాదు

అలవి కొలది పరిమితి విణ శక్యము

అలవు పరిశ్రమము బలము శ్రమము అభ్యాసము ఖడ్గము

అలవోక యదృచ్ఛ అప్రయత్నము క్రీడ లీల విలాసము అశ్రద్ధ ఉత్కంఠ స్వేచ్ఛ అలక్ష్యము

అలవందియలు } బ బొబ్బరలు రాజమాషము కాయధాన్య విశేషము
అలసందెలు }

అలసట అలపు బడలిక ఆయాసము

అలసత సం సోమరితనము మాంద్యము

అలసపడు అ క్రి మందమగు

అలసు వా తిరస్కారము

అలసుడు సం విణ సోమరి అవశ్య కర్తవ్యములయందు వెనుదీయువాడు

అలా అవ్య అల

అలాకు అలక్ష్యము

అలాతము సం కొఱవి నిప్పు

అలాబువు సం ఆనుగు సొరక

అలాయిదా హిం వేఱుగా

అలి సం అళి

అలింగము సం ఆత్మ, బ్రహ్మము విణ చిహ్నహీనము లు) లేనిది

అలింగసంన్యాసము సం బ్రాహ్మణేతరులు చేయఁదగినట్టి కాషాయదండధారణాది చిహ్నములులేని అంత్య సంన్యాసము

అలింజరము సం కాగు బాన

అలికము సం నొసలు నుదురు

అలికిడి చప్పుడు

అలిది పసుపువన్నె తెల్లతెగడ

అలిపకము సం కుక్క కోయిల తుమ్మెద

అలిఎరి విణ బక్కవాడు అల్పశరీరముగలవాడు మెల్లనిది

అలిపిరిది సన్ననూలు వడుకుసాధనము విణ పలుచనిది, బక్కది

అలియు అ క్రి, అలయు

అలివేణి సం తుమ్మెదవంటి వెండ్రుకలు గలస్త్రీ స్త్రీ

అలీకము సం అళీకము

అలుగు ఆయుధము ఖడ్గము చెఱువు నిండినపుడు నీళ్లుపోవుటకేర్పఱచినదారి జలోచ్ఛ్వాసము బాణాదుల ములికి ఫలము

అలుక కోపము ద్రోహచింత

అలుకు భయము అ క్రి భయపడు స క్రి ఇల్లు మొ అలుకు విలేపనము చేయు చల్లు బీజావాపముచేయు

అలుకుజుట్టు అలికెడిప్రాతగుడ్డ మొ

అలుకుడు అలిడి ధ్వని

అలుకువ కోపము

అలుగ అలుఁగు జలోచ్ఛ్వాసము

అలుగు అ క్రి కోపించు ద్రోహము తలచు

అలుగుల నలగుడు బాధ

అలుగులపడు -లగుడుపడు బాధపడు

అలుగులము అలుఁగుల

అలుచు విణ అధముడు దుర్బలుఁడు మందుడు

అలుపము విణ అల్పము

అలుపుడు విణ నీచుఁడు

అలువు అలుగు అ క్రి అలుగు

అలుసు వా అలసు లఘుత్వము చిన్నతనము

అలేపకము సం విణ అసంగము లిప్తముగానిది ఆత్మ బ్రహ్మము

అలోకము సం విణ దృశ్యములేనిది ఆత్మ బ్రహ్మము

అలౌకికము సం అప్రత్యక్షము ప్రత్యక్ష విశేషము అమానుషము లోకాతీతము

అల్క అలుక

అల్కా హిం విణ తేలికైన

అల్కుడు అలికిడి

అల్గు అలుగ బాణముములికి

అల్గోజా హిం ఎల్లనఁగ్రోవి

అల్జడి వేదన వేదనవలన గలుగుతొందర

అల్పతనువు సం విణ దుర్బలుఁడు

అల్పతమము సం విణ అల్పిష్ఠము

అల్పతరము సం విణ అల్పీయము.

అల్పదృష్టి } సం ఉదారబుద్ధి లేకుండుట
అల్పబుద్ధి } విణ విశాలదృష్టి లేనివాఁడు

అల్పమారిషము సం చిట్టికూర†

అల్పము సం విణ అలఁతి సూక్ష్మము సన్నము

అల్పహర్మ్యము సం అటుక

అల్పాక్కర మి అక్కరలలో నొకటి

అల్పావమానము వా మూత్రవిసర్జనము

అల్పాయువు సం మేఁకపోతు తక్కువ ఆయుర్దాయము విణ అల్పాయుష్కుడు

అల్పాల్పము సం విణ మిక్కిలి అల్పము

అల్పిరి విణ అలిపిరి

అల్పిష్ఠము సం విణ అన్నింట మిక్కిలి అల్పము

అల్పీయము సం విణ చాల అల్పము

అల్పుడు సం విణ తక్కువవాఁడు అధముడు

అల్మారా-రు హిం సామానులుంచుటకై గోడలో అమర్చిన కట్టిపెట్టె

అల్యూమినియము ఇం సీమవెండి

అల్ల విణ అల ప్రసిద్ధ్యర్థకము అదిశబ్దార్థకము అల్లవాఁడు అని నిర్దేశార్థకము మందము క్రి విణ కొంచెముగా సం తల్లి అల్లా

అల్లకము అల్లిక అల్లుట గో చి

అల్లకల్లోలము విణ తాఱుమాఱు

అల్లట కష్టము దుఃఖము

అల్లటపెట్టు స క్రి కష్టపెట్టు

అల్లదనము సౌందర్యము

అల్లది విణ ఇంచుక దూరములో నుండునది వెనుకఁజెప్పబడినది

ఆభానము సం ఛాయ, ప్రతిబింబము చిదాభాసము స్ఫూర్తి దుష్టమైన హేతువు మొ లేకయే తత్సమానముగా తోఁచునది.
అభాను వాస్తవముగాకపోయినను పైకి వాస్తవమైనదానివలె గనఁబడునది.
అభానుఁడు సం. చిదాభాసుఁడు తత్త్వం పదముల వాచ్యార్థము, తెలివి లేనివాఁడు

ఆభాస్వరులు సం బ 64 గురు గల దేవతాగణ విశేషము
ఆభిజాత్యము సం అభిజాతభావము
ఆభిజితము సం అభిజిన్నక్షత్రసంబంధమైనది [భావము
ఆభిముఖ్యము సం సముఖత అభిముఖ
ఆభీక్ష్ణ్యము సం ఎడతెగకుండుట
ఆభీరపల్లి సం గొల్లపల్లె
ఆభీరము సం ఒకదేశము
ఆభీరి సం గొల్లది గొల్లవానిభార్య
ఆభీరుఁడు సం గొల్లవాఁడు
ఆభీలము సం కష్టము భయంకరము
ఆభుక్తి సం ఆబూతి
ఆభోగము సం ఉత్సాహము ప్రయత్నము, పరిపూర్ణత, చిత్తపరిపూర్తి యత్నపూర్ణత్వము
ఆభ్యంతరము సం విణ లోనిది
ఆభ్యుదయికము సం విణ మంగళార్థమైన నాందీశ్రాద్ధాదికర్మ
ఆమండము సం ఆముదపుచెట్టు
ఆమంత్రణము సం పిలుచుట, సంతోషపెట్టుట అనుజ్ఞబడయుట శ్రాద్ధాదులయందు దౌహిత్రాదుల నియోగించుట స్వేచ్ఛనొసఁగుట స్వాగతము రహస్యసంభాషణము వీడుకోలు [చేయు
ఆమంత్రించు సం స క్రి ఆమంత్రణము
ఆమడ నాలుగుకోసుల దూరము యోజనము
ఆమతి పిలుపు [అప్పనముచేయు
ఆమతించు స క్రి పిలుచు పూజించు
ఆమతింపు ఆమతించుట.
ఆమతిల్లు అ క్రి పుట్టు
ఆమన్నస్యము సం దుఖము ప్రసవవేదన
ఆమని వసంతఋతువు గ్రీష్మఋతువు ఉత్సవము సమృద్ధి ఫలసమృద్ధి పం౨ యొబ్బిడిచేయించుట
ఆమనిచెలి, మన్మథుఁడు
ఆమము సం రోగము అజీర్ణరోగ విశేషము విణ పం (వం) డని పదార్థము పచ్చిది
ఆమయము సం రోగము

ఆమయావి సం రోగి
ఆమలకము } సం ఉసిరిక† ఉసిరిక
ఆమలకి } కాయ
ఆమవడ మెంతిపెరుగులోనానవేసినవడ
ఆమశ్రాద్ధము సం వండనిపదార్థములతో చేయుశ్రాద్ధము
ఆమాశయము సం నాభికి పైస్థానమున జీర్ణముకాని అన్నాదులుండు కోశము.
ఆమిక అను మదము, అహము
ఆమితతి ఆహ్వానము
ఆమిక్ష సం కూకు పాలవిఱుగుడు
ఆమిషము సం మాంసము కానుక నిమ్మపండు కామగుణము లంచము లాభము, లోభము, భోగము భోగ్యపదార్థము రమ్యమైన విషయము విడువఁదగిన ఆకు కూర లం
ఆమిష సం జటామాంసి†
ఆము ఆమిక, అహము, కొవ్వు
ఆముకవియు అ క్రి మదించు మిక్కిలి క్రమ్ముకొను
ఆముకొను అ క్రి పైకొను మదించు
ఆముక్తము సం విణ ధరింపఁబడిన వస్త్రము కవచము మొ
ఆముక్తి సం వస్త్రము ధరించుట అత్యముక్తిగలుగువఱకు [కాంగము.
ఆముఖము సం ప్రస్తావన ఒకనాట
ఆముటేనుఁగు మదపుటేనుఁగు
ఆముత్రికము సం విణ ఆముష్మికము.
ఆముదపుఁజెట్టు ఏరండము
ఆముదము ఏరండతైలము
ఆముదాలు బ ఏరండ బీజములు
ఆముష్మికము సం విణ పరలోక సంబంధమైనది
ఆముష్యాయణుఁడు సం విణ ప్రఖ్యాతిగల వంశమునఁబుట్టినవాఁడు
ఆమూలము సం క్రి విణ అవ్య మూలముట్టుగ మొదలంట.
ఆమూలాగ్రము సం క్రి విణ మొదటినుండి చివరదాఁక
ఆమృష్టము సం విణ చక్కఁగా విశోధింపఁబడినది
ఆమె స ఆ పూజ్యురాలు ఆ స్త్రీ.

ఆమెత పిలుపు, ఉత్సవము విందు
 భోజనము [చున్నది
ఆమోదమానము సం విణ పరిమళించు
ఆమోదము సం సంతోషము దూర
 ముగా వ్యాపించెడి పరిమళము ఆమో
 దించుట
ఆమోదించు సం అ క్రి పరిమళించు
 సంతోషించు, ఇది మంచిదేయను
ఆమ్నాతము సం అభ్యసించుట విణ
 పరంపరగా వచ్చినట్టిది స్మరింపఁబడి
 నది విచారింపఁబడినది అభ్యసింపఁబడి
 నది చెప్పఁబడినది
ఆమ్నాయము సం వేదము అధ్యయ
 నము వేదాంగము సంప్రదాయము
 తంత్రశాస్త్రము సదుపదేశము అభ్యా
 సము, సముదాయము వంశము
ఆమ్రము సం మామిడి
ఆమ్రవణము సం మామిడితోట
ఆమ్రాతకము సం అంబాళము†
ఆమ్రేడించు సం అ క్రి ద్విరుక్తమగు
ఆమ్రేడితము సం విణ రెండు మూడు
 మాఱులు పలుకబడిన మాట స్తుతింపఁ
 బడినది
ఆమ్లఖళము సం చేరు దప్పళము
ఆమ్లము సం పులుసు విణ పుల్లనిది
ఆమ్లలోణిక సం పులిచింత†
ఆమ్లవేతసము సం పుల్లప్రబ్బ†
ఆమ్లిక సం చింత†
ఆయత స ఆక ఆస్త్రీ [నిర్ణయము
ఆయకట్టు మి ధనమువచ్చుబడియొక్క—
ఆయకము రాకట్టు
ఆయకాఁడు మి పన్నువసూలుచేయు
 అధికారి కరణము మొ [సామగ్రి
ఆయగము కత్తిపిడి అశ్వాద్యలంకార
ఆయతనము సం గృహము గుడి ఆశ్ర
 యము యాగశాల బౌద్ధాలయము
 విశ్రామస్థానము
ఆయతము ప్రయత్నము సం విణ
 నిడుపైనది, తేబడినది లాగబడినది
ఆయతి కందాయము కారు సం
 నిడుపు, పొడుగు ప్రభావము, రాఁ
 బోవుకాలము, రాబడి

ఆయతికాఁడు మి విణ ధనార్జనము
 చేయువాఁడు [సంసిద్ధము
ఆయత్తము సం విణ అగ్గము అధీనము,
ఆయత్తి సం ఎల్ల రాక చెలిమి లోఁ
 కువ ఉపాయము ప్రభావము శయనము
ఆయత్తుఁడు సం విణ అధీనుఁడు
ఆయది స అది
ఆయన స అతఁడు ఆ పురుషుఁడు
ఆయప స ఆపె ఆమె ఆస్త్రీ
ఆయపఱచు స క్రి సాగుబడిచేయు
ఆయమ స ఆమె ఆస్త్రీ
ఆయము మర్మము, జీవస్థానము అశ్వ
 శాల సం రాబడి లాభము పన్ను
ఆయర్లు వాత్సల్యము
ఆయలె అవ్య అనాదరమును తెలిపెడిని
ఆయల్లకము సం ఎడఁబాటు తహతహ.
ఆయవారము ధాన్యయాచన
ఆయసము సం ఇనుము విణ ఇనుపది.
ఆయస్తము సం విణ కొట్టఁబడినది
 త్రోయఁబడినది దుఃఖపెట్టఁబడినది,
 సానపెట్టఁబడినది
ఆయా హిం సేవకురాలు
ఆయాతము సం విణ వచ్చినది
ఆయానము సం రాక స్వభావము
ఆయామము సం నిడుపు, విడివి
ఆయాసపాటు మి ఆయాసపడుట
ఆయాసపెట్టు మి స క్రి శ్రమపెట్టు
ఆయాసము సం శ్రమము ఉత్సాహము
ఆయిటి బూరుగు†
ఆయితపడు అ క్రి సిద్ధమగు
ఆయితపాటు సిద్ధమగుట
ఆయితపెట్టు స క్రి సిద్ధముచేయ
ఆయితము సన్నాహము విణ సిద్ధము.
ఆయితు ఆయిత్తు
ఆయిత్తపడు అ క్రి ఆయితపడు
ఆయిత్తపాటు ఆయిత్తపడుట
ఆయిత్తము విణ సిద్ధము
ఆయిత్తు విణ శక్యము సాధ్యము
ఆయిదము ఆయుధము
ఆయుగము ఆయగము
ఆయుధము సం కత్తి పోటుముట్టు
 అస్త్రము శస్త్రము మొ సర్వాయుధము

ఆయుధికుఁడు. సం విణ ఆయుధము చేతఁబట్టినవాఁడు రూ ఆయుధీయుఁడు
ఆయుర్దాయము వా ఆయుస్సు, జీవిత కాలము సం ఆయుస్సునిచ్చుట
ఆయుర్వేదము సం ధన్వంతరి ప్రణీతమైన చికిత్సాశాస్త్రము వైద్యకము
ఆయువు సం ఆయుస్సు ఉగము జీవిత కాలము" సెయ్య
ఆయుష్కర్మము సం మంగళిపని
ఆయుష్మాముఁడు సం విణ దీర్ఘాయుయుష్యముగలవాఁడు.
ఆయుష్మంతము సం ఒకయోగము.
ఆయుష్మంతుఁడు సం విణ దీర్ఘాయుష్యముగలవాఁడు [ఆయుష్కరము
ఆయుష్యము సం ఆయుస్సు విణ
ఆయుస్కరము సం విణ. ఆయుర్వృద్ధి ముగు ఆయుస్సాధనమునైనపథ్యము మొ.
ఆయుస్సు సం ఆయువు.
ఆయెడ అవ్య అక్కడ
ఆయెనా అవ్య. యదికబ్దార్థము (వచ్చినట్టాయెనా అని
ఆయోగము సం. ఒడ్డు తెలివి వ్యాపారము గంధమాల్యాదుల కానుక
ఆయోగవుఁడు సం చూ అయోగవుఁడు
ఆయోధనము సం యుద్ధము యుద్ధభూమి
అర బహువచన సంబోధనమునందు వచ్చెడి ఆగమము రాములార వనితలార వృక్షములార అని) సం ఆర నూది
అరంగపువక్క ఒకరకమువక్క
అరంజోతి అరుంధతి
అరంబము. ఆరంభము
అరంభణము సం ఆరంభము, ఆరంభించుట ఆరంభింపఁబడుచున్నది
అరంభము సం త్వర మదము వధము, ప్రయత్నము ప్రస్తావన ఉపక్రమము.
అరంభవాదము సం (జగత్కారణము పరమేశ్వరుఁడు గాక) పరమాణువులు జగత్కారణమనెడి తార్కికులయు కర్మము జగత్కారణమనెడి మీమాంసకులయు వాదము.
అరంభించే సం అ క్రి. కడఁగు ఉపక్రమించు
అరకాటి ఓడనడపువాఁడు
అరకూటము సం ఇత్తడి ఇత్తడినగ
అరక సం రక్ష విఘ్నములఁ బాలఁ దోలుట [క్రిందిచోటు
అరకము సం సేన" ఏనుఁగు కుంభముల
అరకుఁడు సం ఆరకుఁడు కావలివాఁడు
అరగించే స క్రి త్రాగు భుజించు
అరగింత వు నైవేద్యము భోజనము ఆహారము
అరగింపఁజేయు క్రే భుజింపఁజేయు
అరగ్వధము సం రేల† [నుయ్యి?.
అరఘట్టము సం ఏతము కపిల లోఁతు
అరజము సం వాద్యవిశేషము వస్త్రకాఁడితనము? [అదిగలది.
అరవము సం ఇంపు కలధ్వని విణ
అరట విశ్రాంతి?
అరటపడు అ క్రి పరితపించు
అరటపాటు అరటపడుట
అరటపెట్టు స క్రి పరితపింపఁజేయు.
అరటము అరాటము
అరటించే అ క్రి పరితపించు.
అరట్టజము సం పారసీకదేశపు గుఱ్ఱము.
అరట్టము సం పారసీక దేశము
అరడము. పూనిక ఉత్సాహము
అరడి నింద
అరణపక్కి ఆడేలు
అరణాలు బ. వేదమంత్ర విశేషములు
అరణేయుడు సం శుకమహర్షి.
అరణ్యకము. సం వేదభాగవిశేషము; వనపర్వము అరణ్యకాండము విణ అరణ్యమునఁ గలిగినది
అరణ్యము సం విణ. అరణ్యమునకు సంబంధించినది
అరతి నీరాజనము హారతి సం ఉడుకువ
అరనాళకము సం కలి పులియఁబెట్టిన కడుగునీళ్లు రూ అరనాళము
అరబము పైరు సస్యము.
అరబ్ధము సం విణ ఆరంభింపఁబడినది
అరభటము సం విశ్వాసము సాహసము

అరభటి. సం. ఒక కావ్యవృత్తి, ఒక నాట్యరచన; ప్రౌఢి; అతిశయము.
అరభటుఁడు. సం. విణ. వీరుఁడు; శూరుఁడు.
అరము. సం. అంగారక గ్రహము.
అరయు. స.క్రి. అరయు.
అరవము. సం. మ్రోఁత, ధ్వని.
ఆరా. ఆచూకి, జాడ.
ఆరాట. ఆరాటము.
ఆరాటము. పరితాపము; విరహవ్యసనము
ఆరాటించు. అ.క్రి. పరితపించు.
ఆరాతీయము. సం.విణ.దగ్గఱది; దూరపుది
ఆరాత్రికము. సం. హారతి; నీరాజనపాత్ర.
ఆరాధకుఁడు. సం.విణ.ఆరాధించువాఁడు
ఆరాధన. సం. సేవ, పూజించుట.
ఆరాధనము. సం. సిద్ధి; సేవ; పొందుట; వండుట; సంతోషపెట్టుట.
ఆరాధనీయము. సం. విణ ఆరాధ్యము.
ఆరాధించు. సం. స. క్రి. సేవించు; సంతోషపఱచు.
ఆరాధితము. సం.విణ. ఆరాధింపఁబడినది.
ఆరాధ్యము. సం.విణ. ఆరాధింపఁదగినది.
ఆరామము. సం. తోఁట. విణ. క్రీడించునది, ఆనందించునది.
ఆరామశాకము. సం. తోఁటకూర†.
ఆరాము. హిం. తోఁట; విశ్రాంతి.
ఆరాయు. అరయు.
ఆరావము. సం. మ్రోఁత, ధ్వని.
ఆరాళికుఁడు. సం. విణ. వంటవాఁడు.
ఆరిందా. హిం. నేర్పరి.
ఆరిక (కె)లు. బ. అర్కె, సస్యవిశేషము.
ఆరికెపొలము. అర్లుపండు భూమి.
ఆరితి. ఆర్తి, దుఃఖము. [మగు.
ఆరితేఱు. అ. క్రి. నేర్పరియగు; ప్రౌఢ
ఆరిప్స. సం. ఆరంభింపవలెనను ఇచ్ఛ.
ఆరియము. తోఁట.
ఆరివేరపుఁదపసి నారదుఁడు.
ఆరివేరము. కలఁత; కలహము; ద్వేషము.
ఆరు. రోమావళి. అ. క్రి. ఒప్పు; కలుగు; నిండు; అతిశయించు; పూర్తియగు; సార్థకమగు; సంతోషించు.
ఆరుక(గ)లు. బ. ఆరికెలు.
ఆరుచు. స క్రి. అడంచు; విసరు
ఆరుఁడు సం. అంగారకుఁడు, కుజుఁడు.
ఆరుదూఱు. అల్లరి.
ఆరుదొండ. తుజాలకము†.
ఆరుద్ర. ఆర్ద్రానక్షత్రము.
ఆరుద్రపురుగు. ఎఱ్ఱని పట్టువంటి దేహము గల ఒక పురుగు.
ఆరుపు. గీపెట్టు, ప్రణాదము.
ఆరుపోరు. ఎడతెగని కలహము.
ఆరుమూడు. వైకల్యము.
ఆరురుక్షువు. సం. విణ. ఎక్కఁగోరికగలవాఁడు; జ్ఞానయోగమును పొందఁగోరినవాఁడు.
ఆరులు. బ. ఆరిగదుబ్బులు.
ఆరుషేయము. ఆశ్లేయము.
ఆరూఢము సం ఎక్కుట, గజాద్యారోహణము. విణ ఎక్కినది; కలిగినది; మొలచినది; ఎక్కఁబడినది; ఉన్నతస్థితిని జెందినది; పరిణతిజెందినది.
ఆరూఢి సం. ఎక్కుట; ప్రసిద్ధి.
ఆరూఢుఁడు. సం. విణ. ఎక్కినవాఁడు; ఉన్నతస్థితిని జెందినవాఁడు; జ్ఞాని.
ఆరె ధాతకి†; చెప్పులుకుట్టెడునూది; బాణవిశేషము; ఆరెబొట్టె. విణ. మరాటివాఁడు. అవ్య. ప్రశంసార్థకము.
ఆరెకుఁడు. తలారి, ఆరక్షుఁడు.
ఆరెగోల. బరిగోల, తోత్రము.
ఆరెదేశము. మహారాష్ట్రదేశము.
ఆరెపువ్వు. ధాతకి†.
ఆరెబొట్టె. కోడికాలిక్రేళ్ళకు వెనుకతట్టున నూదివలె మిక్కిలి వాఁడియైయుండెడు ఒంటిగోరు.
ఆరెము. మహారాష్ట్రభాష; ఆరామము.
ఆరెవడ్లు బ. సూదులవంటి తోఁకలుగల ఒక దినుసు వడ్లు. [గాడినది.
ఆరేచితము. సం. విణ. కొంచెముముడువఁ
ఆరేవతము. సం. రేల†.
ఆరోగ(గి)ణము. భోజనము.
ఆరోగ్యము. సం. రోగములేమి, నీరోగత్వము.
ఆరోపకుఁడు. సం.విణ.ఆరోపించువాఁడు

ఆరోపణము సం. మిథ్యాజ్ఞానము; మోపు
దల; ఆరోపించు.
ఆరోపము. సం. ఆరోపణము.
ఆరోపించు. సం. స, క్రి. అసత్యమును
ప్రకటించు; మిథ్యాదృష్టిచేయు; లేనిది
మోపు, వస్తువునందు అవస్తువు నారో
పించు, సత్యమైనదానియందు అసత్య
మైనదానిని మోపు; ఎక్కించు; మోపు;
నాటు; మొలవేయు.
ఆరోపితము. సం. విణ ఆరోపింపఁబడి
నది; ఎక్కపెట్టఁబడినది. [రౌతు.
ఆరోహకుఁడు. సం.విణ. ఎక్కెడువాఁడు;
ఆరోహణము. సం. ఎక్కెడు;సోపానము,
మెట్టు; మొలచుట; ఆరోహించుట.
ఆరోహము. సం. దిగుట; నిడుపు,ఉన్నతి
త్వము; వస్త్రాదులపొడవు; మొలక;
ఉత్తమస్త్రీ పిఱుఁదు; ఆరోహించుట.
ఆరోహి. సం. విణ. ఆరోహుఁడు.
ఆరోహించు. సం. ఎక్కు; అధిష్ఠించు,
ఆక్రమించు.
ఆరోహుఁడు. సం. విణ. రౌతు, గుఱ్ఱపు
: రౌతు మావటీఁడు మొ. [కర్ణుఁడు.
ఆర్కి. సం. యముఁడు; సుగ్రీవుఁడు;
ఆర్చు. అ క్రి. అఱచు; కూయు; యోధులు
బొబ్బరించు. స. క్రి. ఆడించు; దీపము
మొ॥ ఆఱఁజేయు; నశింపఁజేయు.
ఆర్జకుఁడు. సం. విణ. లెస్సగా గడించు
(సంపాదించు) వాఁడు.
ఆర్జనము. సం. లెస్సగా గడించుట;
గడన, సంపాదనము. రూ. ఆర్జన.
ఆర్జవము. సం. మోసగింపమి; తిన్న
దనము, చక్కన, సరళత; పొడవు.
ఆర్జించు. సం. స క్రి. లెస్సగా గడించు.
ఆర్జితము. లెస్సగా గడింపఁబడినది.
ఆర్డరు. ఇం. క్రమము; ఆజ్ఞ.
ఆర్తగళము. సం. నల్లగోరంట†; ఆరు
: దొంద†. [ఉచ్ఛము, సత్తలేనిది.
ఆర్తము. సం. విణ. దుఃఖము నొందినది;
ఆర్తవము. సం. ఋతువు; స్త్రీ ఋతువు;
: పువ్వు. విణ. ఋతుసంబంధమైనది.
ఆర్తి. పారతి. సం. నాశము; కష్టము;
పీడ, బాధ; వ్యాధి; వింటికొప్పు.
ఆర్తుఁడు. సం విణ. ఆర్తినొందినవాఁడు.
ఆర్త్విజ్యము సం. ఋత్విగ్భావము
ఋత్విజుని కర్మయు. [ధించినది.
ఆర్థికము. సం. విణ. అర్థమునకు సంబం
ఆర్దుము. అఱుతూములు.
ఆర్ద్ర. సం. ఒకనక్షత్రము.
ఆర్ద్రకము. సం. అల్లము†.
ఆర్ద్రము. సం. తడిసినది; సరసము: అను
కూలము; మృదువైనది.
ఆర్నెల్లు. బ. ఆఱునెలలు.
ఆర్పు. ఆఱుపు.
ఆర్భాటము. ఆడంబరము.
ఆర్భటము. సం. ప్రోఁత; ఆడంబరము.
రూ. ఆర్భటి, ఆర్భాటము.
ఆర్మ(ర్మా)డగు. అ. క్రి ఆఱుమాడగు.
ఆర్య. సం. దుర్గ, పార్వతీదేవి; పూజ్యు
రాలు; అత్త; ఛందస్సు. [పెనిమిటి.
ఆర్యపుత్రుఁడు. సం. నాటోక్తియందు
ఆర్యమిశ్రుఁడు. సం. విణ. పూజ్యుఁడు.
ఆర్యాణి సం. పూజ్యురాలు.
ఆర్యానాథుఁడు. సం శివుఁడు.
ఆర్యావర్తము. సం. ఆర్యులుండు పుణ్య
భూమి, వింధ్యహిమవంతముల మధ్య
దేశము.
ఆర్యుఁడు. సం. పూజ్యుఁడు; స్వామి,
అధిపతి; పెద్ద; గురువు; శ్రేష్ఠుఁడు;
మామ; కులీనుఁడు; సుహృదుఁడు;
సదాచారసంపన్నుఁడు; ఉదారచరి
తుఁడు; నాటోక్తియందు మాన్యుఁడు.
ఆర్వేరము. ఆరివేరము. [దగినకోడె.
ఆర్షభ్యము. సం. ఆఁబోతుగా విడువఁ
ఆర్షము. సం. ఆర్షప్రయోగము; ఆర్ష
వివాహము. విణ. ఋషిప్రణీతము; వేద
విహితము; ఋషిదృష్టము; ఋషిది.
ఆర్షేయము. సం. ఋషిగణరూపమైన
ప్రవరవిశేషము. [విశేషము.
ఆర్హతుఁడు. సం. విణ. జైనుఁడు; బౌద్ధ
ఆఱఁగట్టు } స. క్రి. ఆఱవేయు, ఎండఁ
ఆఱఁబెట్టు } బెట్టు.
ఆఱడి. హాని, భంగము; అపకీర్తి, నింద.
విణ. దుష్టము, చెడ్డది; వ్యర్థము.

అఱడిపడు. అ.క్రి. నిందపడు; వ్యర్థమగు; హానినొందు.
అఱడిపుచ్చు. స. క్రి. అఱడిపోవఁజేయు; భంగపఱచు; వ్యర్థముచేయు.
అఱడిపోక. అఱడిపోవుట.
అఱడిపోవు. అ.క్రి. చచ్చు; నిందపడు; భగ్నమగు, వ్యర్థమగు.
అఱవతిథి. షష్ఠి.
అఱవతూరి. షష్ఠావృత్తి.
అఱవది. విణ. షష్ఠము.
అఱవనంద్రము. పాలసముద్రము
అఱావు. అరుపు, బొబ్బ.
అఱు. స. షట్సంఖ్య; ఐదు నొకటి, షట్కము. అ.క్రి. నశించు; ఎండు, తడి తీయు, నిర్జలమగు; ఉపశమించు.
అఱుగురు. స. ఆఱుమంది, ఆర్గురు (స్త్రీలుగాని పురుషులుగాని)
అఱుచు. అ.క్రి. అఱచు. స.క్రి. ఉపశమింపఁజేయు; తడితీయఁజేయు; నశింపఁజేయు. రూ. అర్చు.
అఱుదూము. ఆఱుతూముల ప్రమాణము.
అఱునూఱు. షట్శతము.
అఱుపు. కూఁత; పశువుల కంఠధ్వని; యోధుల బొబ్బరింత. స క్రి అఱచు. రూ. అర్పు.
అఱుమాఱులు షడావృత్తులు.
అఱుము. అర్దము
అఱుమూడగు. అ.క్రి. చెడు; క్షీణమగు; వికలమగు; వ్యస్త్యస్తమగు.
అఱుమోములవేలుపు } కుమారస్వామి
అఱుమోములసామి } షణ్ముఖుఁడు.
అఱురిక్కల్రపోఁడు. కృత్తికానక్షత్రము.
అఱురెట్లు షడ్గుణము.
అఱువ. ఎల్ల, సీమ.
అఱువాల్లు. బ. కొంచెము ఎండుట.
అఱువురు. స అఱుగురు.
అఱున. అఱుకుంచములు.
అలంకి. కురిచీవంటి పల్లకి; అలంకిగుడి.
అలంకిగుడి. బాల్రకీడావిశేషము.
అలంకులు. బ. అలంకిగుడి.
అలంబనము. సం. ఆశ్రయము, పట్టు, ప్రాపు; ఆశ్రయించుట; ఒక రసము. విణ. రసముల కాలంబనముగానుండెడు నాయకుఁడు మొ.
అలంబము. సం. ఆశ్రయము, పట్టు.
అలంబించు. సం. స.క్రి. ఆశ్రయించు, ఊఁదు.
అలంభనము } సం. స్నేహము; స్పర్శము,
అలంభము } తాఁకుడు; హింస.
అలకాపరి } గోపాలుఁడు; శ్రీకృష్ణుఁడు.
అలకాపు }
అలకించు. స. క్రి. ఆదరించు; విను.
అలకించు. సం.స.క్రి.కనుఁగొను, చూచు.
అలగోఁడుబాలగోఁడు. పెడబొబ్బలు.
అలజాలము. మీనపదము, చేఁప నీటిలోఁ పోవుచున్నప్పుడు మార్గమేర్పడి వెంటనే మానిపోవుట.
అలతి(త్తి). రాగాలాపము.
అలన. అలించుట (తెలు), వినుట.
అలపించు. స. క్రి. రాగమాలాపించు.
అలపుఁదిండ్లయగారు. నారదుఁడు, కలహభోజనుఁడు.
అలపుటాలము. వినోదార్థమైన యుద్ధము.
అలపోతు. ఆఁబోతు, వృషభము.
అలప్తి. సం. రాగాలాపము.
అలము. అలక్ష్యము, ఉపేక్ష; యుద్ధము; వినోదము.
అలమేకము. నక్క.
అలయము. వా.గుడి. సం. ఇల్లు; స్థానము.
అలరి. విణ. దుశ్శీలుఁడు; సాధుఁడు కేనిది;? అజ్ఞలేనిది.?
అలఱేఁడు. బసవఁడు, వృషభము.
అలవట్టము. గొడుగు; గుడ్డతో గుండ్రముగాఁ గూర్చిన విసనకఱ్ఱ.
అలవాలము. సం. పాదు. [చేయు.
అలసించు. అ. క్రి. తడయు, ఆలస్యము
అలస్యము. సం. జాగు; మాంద్యము, సోమరితనము. విణ. సోమరి.
అలాగు. అవ్య. ఆవిధము, తథార్థకము.
అలాగే కానీ. తథాస్తు అనుట.
అలానదండము. సం. ఏనుఁగును కట్టు స్తంభము. [కంబము పలుపును.
అలానము. సం. త్రాడు; ఏనుఁగును కట్టు

ఆలాపము సం రాగాలాపము నిందు మాట సస్నేహసంభాషణము దుఃఖముచే వనరుట ?

ఆలాపించు సం స క్రి రాగము౯ దిన్నఁగా దీర్చు ఆలాపముచేయు

ఆలాబువు సం సొర, అనుగ†

ఆలాయమగు ఊ క్రి. పాల్పడు ?

ఆలాయము, పాత్రము విద్దమగుట ?

ఆలావర్తము సం అలవట్టము

ఆలి భార్య హీనము సం పంక్తి చెలి త్తె

ఆలింగనము సం కవుగిలింత

ఆలింగి ఆలింగ్యము [బడినది

ఆలింగితము సం విణ కవుగిలింప

ఆలింగ్యము. సం గోపుచ్ఛము వంటి యాకారముగల మద్దెల విణ కౌఁగిలింప దగినది

ఆలించు స క్రి ఆలకించు విను

ఆలిఁజేయు స క్రి. చెఱచు భగ్నము చేయు కీడ్పఱచు నిరసించు చులకనఁగాఁజేయు

ఆలిఁబఱచు } ఆలి బుచ్చు } స క్రి అవమానపఱచు

ఆలిఖించు సం స క్రి వ్రాయు

ఆలిగొను స. క్రి అవమానించు తక్కువపఱచు

ఆలిచిప్ప కప్పచిప్ప, కంబూక

ఆలిపైడేడు. పెండ్లాముతోఁబుట్టువు

ఆలీఢము. సం. విలుకాఁడు కుడికాలు ముందఱకుచాఁపి నిలుచుట.

ఆలు భార్య (వృత్తియందు స్త్రీ) (జవరాలు ముద్దరాలు అని ఐ ఆవులు గోవులు

ఆలుకము సం శేషసర్పము? అనుగ† ఆలుగడ్డ బంగాళాదుంప†

ఆలుకి సం. గెనుసుగడ్డ చిలగడదుంప†

ఆలుగడ్డ ఉరలగడ్డ†

ఆలుడి మంచినడత శీలము

ఆలువు గిండిచెంబు లాకీచెంబు ఉరల గడ్డ† గెనుసుగడ్డ† పదవ

ఆలెగాఁడు క్రింది కొలువుగాఁడు

ఆలెప్రొయ్యి ఒకసారిగా వాలుగైదు పాత్రములు వేయు వేయుఁగాఁబెట్టి వండు నట్లేర్పఱచిన పొయ్యి పెద్దప్రొయ్యి

ఆలేఖనము సం వ్రాయుట చిత్తరువు వ్రాయుట.

ఆలేఖ్యము సం వ్రాఁత చిత్తరువు

ఆలోకము సం చూపు కాంతి వెలుఁగు

ఆలోకనము సం చూచుట

ఆలోకించు సం స క్రి చూచు

ఆలోకితము సం విణ చూడ బడినది

ఆలోచన-ము సం చూచుట చూపు వివేచన వివేచించుట

ఆలోచించు సం స క్రి చూచు వివేచించు ఏకితమాడు [బడినది

ఆలోచితము సం విణ ఆలోచింపఁ

ఆలోడనము సం గాలించుట పరామర్శించుట పరిశీలించుట మథించుట విచారించుట [డనము చేయు

ఆలోడించు సం స క్రి తరచు, ఆలో

ఆలోలము సం విణ చంచలము ఇంచుక చలించునది

ఆవ పల్లపునేల వరి పండు నేల, చీద, సర్షపము† స్మృతి? బ ఆవాలు ఆవగింజలు

ఆవంత స్వల్ప పరిమాణము

ఆవకాయ ఆవనూనె మొ॥ చేర్చి ఊరఁబెట్టిన మామిడికాయ ఉసిరికకాయ లోనగు ఊరఁగాయ

ఆవజము వాద్యవిశేషము

ఆవటము పొందిక విణ పొందికైనది

ఆవటముచేయు స క్రి పొందికపఱచు

ఆవటించు స క్రి పొందుపఱచు ఆవహించు

ఆవటిలు ల్లు అ క్రి పొందుపడు

ఆవడ చే దుగల బీఱ† వా అమవడ

ఆవడి ఉపద్రవము

ఆవనూనె సర్షప తైలము

ఆవపాలు అ క్రి తోఁచు జ్ఞప్తికివచ్చు వా యావపాలు

ఆవము కుమ్మరి కుండలు కాల్చెడి కావు ఆవాపము ఆవగింజ ?

ఆవరణము సం కప్పు మూఁత కంచె

కోట మొ॥ ఆచ్ఛాదనము అవిద్య
మున్నగు వానివలని బంధము జీవుని
సప్తావస్థలలో నొకటి కప్పుట
మూయుట క్రమ్ముట ఆక్రమించుట
ఆవరించుట చుట్టుకొనుట విణ ఆవ
రించునది బ అష్టావరణములు ప్రకృతి
మహదహంకారములు పంచభూత
ములు
ఆవరించు సం స క్రి ఆవరణముచేయు
ఆవరించుకొను మి స క్రి ఆవరించు
ఆవరణము చేసికొను
ఆవరింత ఆవలింత
ఆవర్జా హిం దినచర్య ప్రతిదినపులెక్క
ఆవర్జు ఆసామివారి యిచ్చిపుచ్చుకోలు
లెక్క
ఆవర్తకము సం మేఘనాయకవిశేషము
విణ మరలమరల త్రిప్పునది
ఆవర్తనము సం పారము వల్లించుట
మఱలుట విణ మరలమరల త్రిప్పునది
ఆవర్తము సం గుఱ్ఱపునుడి వాదులనుడి
నీటినుడి వెండ్రులనుడి మఱలుట
వల్లెవేయుట సంసారము
ఆవర్తి సం విణ తిరుగునట్టిది త్రిప్పు
నట్టిది మఱలివచ్చునది
ఆవర్తించు సం స క్రి వల్లించు మఱలి
వచ్చు మఱల్చు
ఆవర్తితము సం విణ వల్లింపఁబడినది
మఱలినది మఱల్పఁబడినది
ఆవల ఆ ప్రక్క పిమ్మట దూరము
ఆవలి ఉపద్రవము సం పంక్తి
ఆవలించు అ క్రి ఆవులించు
ఆవలింత ఆవులింత
ఆవలినాఁడు ఎల్లుండికి పరదినము
ఆవలిమొన్న మొన్నటికి పూర్వదినము
ఆవలియెల్లుండి ఎల్లుండికి పరదినము
ఆవశ్యకత }
ఆవశ్యకత్వము } సం ఆవశ్యకమగుట
ఆవశ్యకము సం అక్కఱ విణ అక్క
ఱైనది, తప్పక అనుసరింపఁదగినది
ఆవసథము సం॰ గృహము గ్రామము
విశ్రామస్థలము

ఆవసితము సం ముఱిచిన ధాన్యము
ఆవహము సం ఒక వాయువు విణ
కలిగించునది
ఆవహించు సం స క్రి కలిగించు చేయు
ఆవాహనముచేయు సోఁకు ఆవేశించు
ఆవహిల్లు సం అ క్రి కలుగు స॰ క్రి
ఆవహించు
ఆవళి ఆవడి [మురుగు మొ
ఆవాపకము సం ముంజేతి నగ గాజు
ఆవాపము సం పాదు విత్తుట చిమ్ముట,
గాజు కడియము పరరాష్ట్ర చింత
ఎగుడుదిగుడునేల ఆవము
ఆవాలము సం పాదు
ఆవాలు బ ఆవలు సర్షపములు
ఆవాసము సం ఇల్లు గృహము
ఆవాసించు సం అ క్రి జీవించు
నివసించు
ఆవాహనము సం పిలుపు పిలుచుట
షోడశోపచారములలో నొకటి
ఆవాహించు సం స క్రి ఆహ్వానముచేయు
ఆవాహితము సం విణ పిలువఁబడినది
ఆవి ఉష్ణము శ్వాసము తాపము
ఆవించు స క్రి వాహనమీఁదఁబెట్టి
ఆవికితో పక్వముచేయు [నొందినది,
ఆవిగ్నము సం కలివి విణ ఖేదము
ఆవిడె స ఆకె
ఆవిద్ధము సం విణ తొలువఁబడినది
వంకరయినది [పీడిపొంద మొ॥
ఆవిధము సం తొలిచెడు సాధనము
ఆవిరి ఆవి ఊష్మము,
ఆవిరిల్లు అ క్రి చెమర్చు
ఆవిర్భవించు } సం అ క్రి, కలుగు
ఆవిర్భవిల్లు } పుట్టు ప్రకటమగు
ఆవిర్భావము సం పుట్టుక, ప్రాకట్యము
ఆవిర్భూతము సం విణ ఆవిర్భవించినది
ఆవిలము సం॰ విణ కలఁకఁబాఱినది,
కలుషము
ఆవిలి మాంత్రికుఁడు ఉపయోగించెడు
కాచ పాత్రవిశేషము
ఆవిష్కరణము సం ప్రకటనము వెల్లడి

ఆవిష్కరించు సం స క్రి వెలయించు వెల్లడించు [బడినది
ఆవిష్కృతము సం విణ వెలయింప
ఆవిష్కృతి, ఆవిష్క్రియ } సం విణ ఆవిష్కరణము
ఆవిష్టము సం విణ ఆవేశింప బడినది ప్రవేశించినది వ్యాపించినది
ఆవీతి సం విణ జందెమునపసవ్యముగా వేసికొనినవాడు
ఆవు గోవు [తండ్రి
ఆవుకుడు సం నాట్యోక్తి యందు
ఆవుత్తుడు సం నాట్యోక్తియందు బావ
ఆవురింత ఆవరింత [తహతహ
ఆవురు ఏడ్పునందగు ధ్వన్యనుకరణము
ఆవులించు అ క్రి ఆవులింత విడుచు జృంభించు వికసించు తెఱచుకొను నోరుతెఱచు వా నోరు వెళ్ళబెట్టు చచ్చు
ఆవులింత ఆవులించుట జృంభణము
ఆవృతము సం విణ పొదుగ బడినది ఆవరింప బడినది వ్యాపింప బడినది గుప్తమైనది సురక్షితమైనది
ఆవృత్తము సం విణ తిరుగుడుపడినది ఆవృత్తిచేయ బడినది
ఆవృత్తి సం తడవ సారి తిరుగుడు వల్లె శ్రవణాద్యభ్యాసము
ఆవృత్తు సం అనుక్రమము సారిగి మరల మరల త్రిప్పుట అభ్యసించుట
ఆవేగము సం తహతహ తొట్రుపాటు త్వర కోపము
ఆవేగి సం బొద్దికూర
ఆవేదకుడు సం విణ తెలిపెడివాడు
ఆవేదనము సం తెలుపుట
ఆవేదించు సం స క్రి తెలుపు చెప్పు
ఆవేదితము సం విణ తెలుపఁబడినది
ఆవేశనము సం శిల్పశాల ఆవేశింపఁజేయుట ఆవేశము
ఆవేశము సం చొరబడ సంగము తొందర భూతాద్యావేశము ఒడలెఱుగమి అహంకారవిశేషము అభినివేశము [భూతాదులంసోకు
ఆవేశించు సం అ క్రి ప్రవేశించు చొచ్చు
ఆవేశికుడు సం అతిథి బంధువు
ఆవేష్టకము సం కంచెకోట
ఆశ సం దిక్కు తృష్ణ తీవ్రేచ్ఛ ఆస లభించియుండనిదానియందిచ్ఛ
ఆశంక సం సంశయము భయము అనర్థమును భావించుట [సంశయించు
ఆశంకించు సం అ క్రి భయపడు
ఆశంసనము సం ఆశ కోరిక హితేచ్ఛ
ఆశపడు మి అ క్రి ఆశించు
ఆశపాశలు బ ఆశాపాశములు ఆశానుబంధములు
ఆశపెట్టు మి స క్రి ఆశకలిగించు
ఆశయము సం అభిప్రాయము ఆశ్రయము హృదయము సంస్కారము స్థానము
ఆశయేశయుడు సం మన్మథుడు
ఆశరుడు స అగ్ని రాక్షసుడు
ఆశాబంధము సం ఊఱట ఓదార్పు ఆశయనెడి ముడి సాలెపట్టు
ఆశాసనము సం ఆశంస ఆశంసించుట
ఆశాసించు సం స క్రి కోరు హితము నాశించు ఆశీర్వదించు
ఆశాస్యము సం కోరిక దీవన విణ కోరదగినది ఆశీర్వదింప దగినది
ఆశి సం పాముకోఱ ఆశీస్సు విణ తినువాడు [ఆసించు
ఆశించు సం స క్రి అపేక్షించు
ఆశీర్వచనము సం ఆశీర్వాదము
ఆశీర్వదించు సం స క్రి దీవించు
ఆశీర్వాదము సం దీవన
ఆశీవిషము సం పాము
ఆశీస్సు సం ఆశీర్వాదము ప్రార్థన పాముకోఱ హితముకోరుట
ఆశుకవిత్వము సం ఆశుధారగాఁజెప్పెడు కవిత చతుర్విధ కవితలలోనొకటి
ఆశుగము సం గాలి బాణము
ఆశువు సం ఆశువ్రీహి శీఘ్రము విణ వేగముగలది
ఆశువ్రీహి సం సన్నకలు ఎఱ్ఱజిలవువడ్లు
ఆశుశుక్షణి సం అగ్ని
ఆశౌచము సం అశౌచము

ఆశ్చర్యము సం అచ్చెరువు విణ అచ్చెరువైనది అద్భుతము
ఆశ్రమము సం విష్ణువు మఠము తపోవనము మునులుండెడి స్థానము యతుల దశ నామములలో నొకటి బ్రహ్మచర్యాద్యాశ్రమము నాలుగాశ్రమములు-బ్రహ్మచర్యము గార్హస్థ్యము వానప్రస్థము సంన్యాసము
ఆశ్రమి సం విణ ఆశ్రమముగలవాఁడు
ఆశ్రయము సం ఆధారము ప్రాపు అండ ఇల్లు అవలంబించుట ఆశ్రయించుట బలవంతు నాశ్రయించుట ఆశ్రయింపఁదగినది [సేవించుట
ఆశ్రయణము సం ఆశ్రయించుట
ఆశ్రయణీయుఁడు సం విణ ఆశ్రయింపదగినవాఁడు
ఆశ్రయాశుడు సం అగ్నిహోత్రుడు
ఆశ్రయి సం విణ ఆశ్రయముగలవాఁడు
ఆశ్రయించు సం స క్రి అండగాను ఆశ్రయముచేయు
ఆశ్రవము సం అంగీకారము క్లేశము జ్ఞానవిశేషము
ఆశ్రవుడు సం విణ చెప్పినట్లువినువాఁడు
ఆశ్రితుడు సం విణ శరణుచొచ్చినవాఁడు ఆశ్రయించినవాడు ఆశ్రయింపఁబడినవాఁడు
ఆశ్రుతము సం విణ అంగీకరింపఁబడినది
ఆశ్రేష సం ఆశ్లేష
ఆశ్లిష్టము సం విణ కవుగిలింప బడినది
ఆశ్లేష సం ఆనిలేరు ఒక నక్షత్రము
ఆశ్లేషము సం ఆలింగనము
ఆశ్లేషించు సం స క్రి కౌగిలించు
ఆశ్వత్థము సం రావిపండు విణ రావిది
ఆశ్వయుజము సం ఒకమాసము
ఆశ్వలాయనుడు సం శ్రౌతసూత్రకర్త యైన ఒక ఋషి [స క్రి ఊఱడించు
ఆశ్వసించు సం అ క్రి ఊఱడిల్లు
ఆశ్వసనము సం ఓదార్చుట విణ ఓదార్చునది
ఆశ్వాసము సం గ్రంథపరిచ్ఛేదము ఊఱట ఓదార్చుట ఆశ్రయమిచ్చుట

ఆశ్వాసించు సం స క్రి ఆశ్వసించు.
ఆశ్వికుడు సం గుఱ్ఱపురౌతు
ఆశ్వినము సం ఆశ్వయుజమాసము
ఆశ్వినులు, ఆశ్వినేయులు సం బ ఆశ్వినీకుమారులు అశ్వినీదేవతలు
ఆషాఢము సం ఒకమాసము బ్రహ్మచారి పట్టుకొనెడు మోదుగుకోల
ఆస అశ ఆపేక్ష దిక్కు
ఆసంగము సం రాగము ఆసక్తి చేరిక అభినివేశము నేను కర్తననెడి యభిమానము
ఆసంది సం చౌకము మంచమువంటి ఆసనము గద్దె పెండ్లిపీట కటువుపాడె
ఆసకప్పెరగాడు పక్షివిశేషము
ఆసక్తము సం విణ ఆసక్తిగలది
ఆసక్తి సం అధికేచ్ఛ అనురాగము
ఆసక్తుడు సం విణ ఆసక్తిగలవాడు
ఆసచేయు స క్రి ఆశించు
ఆసత్తి ఆసక్తి సం చేరిక దగ్గఱ ప్రాప్తి ఇంద్రియసన్నికర్షము సన్నిహిత సంబంధము
ఆసన సం ఉండుట కూర్చుండుట
ఆసనము సం పీట యోగాంగమైన పద్మాసనము మొ కూర్చుండెడి దర్భాసనము కృష్ణాజినము మొ కూర్చుండుట ప్రయాణము నిలుపుట ఉనికి దాడి చేయమి ఏనుగుమూఁపు
ఆసన్నము సం దాపు దాపైనది సమీపించినది చక్కఁగా ఉన్నట్టిది ఆసత్తిగల వాక్యము [సమీపించు
ఆసన్నించు సం అ క్రి ఆసన్నముగు
ఆసపడు అ క్రి ఆశపడు ఆశించు
ఆసపాటు ఆశపడుట
ఆసరా అండ, ప్రాపు ఆశ్రయము
ఆసవము సం కల్లు సారాయి పూఁదేనె ద్రాక్షాద్యాసవము, కల్లుతీయుట కల్లుతీయుపాత్రము
ఆసాదనము సం ప్రాప్తి దగ్గఱకు చేర్చుట ఉంచుట, సాన్నిధ్యము పడయుట
ఆసాదిమాదిగ రూ ఆసాదివాఁడు
ఆసాదించు సం స క్రి ఆసాదనముచేయు

అసామ హిం ఆధారము
అసామి హిం అధిపతి
అసారము సం మిత్రరాజసైన్యము అంతటను నీరు వ్యాపించుట వ్యాపించుట వడిగలవాన జడివాన ఎడతెగని వర్షము
అసానలు బ అధికాళలు
అసించు స క్రి ఆశపడు
అసీనుడు సం విణ. కూర్చున్నవాడు
అసు దే తగాని ఒక కోలముట్టు
అసుగ్రోవి దే తగాడు అనుపోయునప్పుడు నూలు చొప్పించెడు గుల్ల
అసుపత్రి ఇం వైద్యశాల
అసుమ్రాను అసు నూలుపోగు వాటించుటకై పేర్పఱిచిన కొయ్యచట్టము
అసురము సం అట్టిపప్పు ఆసుర (రాక్షస వివాహము) బొంతకాకి విణ అసురసంబంధమైనది భయంకరత్వము
అసురి సం నల్లావలు† మూలానక్షత్రము రాక్షసస్త్రీ శస్త్రచికిత్స
అసురీణము సం నల్లావలు పండెడు పొలము [నిర్ఋతి
అసురుడు సం అసుర రాక్షసుడు
అసుపోయు స క్రి అసుమ్రానిమీద ఉకు నూలుపోగు వాటించు.
అసేకము సం చల్లుట తడుపుట
అసేచనకము సం విణ ఎంతచూచినను తనివితీఱని వస్తువు
అసేచనము సం చక్కగా చల్లుట (తడుపుట). విణ చల్లెడి తడిపెడి పాత్రము మొ॥ అసేచనకము
అసేద్ధ సం విణ. రాజాజ్ఞచే నిర్బంధింపబడువాడు
అసేధము. సం రాజాజ్ఞచేనిర్బంధించుట
అస్కందనము సం యుద్ధము తిరస్కారము ఆక్రమణము గుఱ్ఱపు రవనడ
అస్కందితము సం. గుఱ్ఱపురవనడ విణ అస్కందన మొనర్పబడినది
అస్కారము శక్తి ఆసరా ఆధారము
అస్తరణము సం పఱచిన పఱుపు ఆసనము చాపు పఱచుట విస్తరించుట పరిస్తోమము
అస్తరము సం ఆస్తరణము

అస్తి కూడబెట్టిన ధనము మొ- స్థిరాస్తి చరాస్తి
అస్తికత సం ఆస్తిక్యము
అస్తికత్వము సం ఆస్తిక్యము
అస్తికాడు వు విణ ధనికుడు
అస్తికుడు సం శ్రద్ధగలవాఁడు గురు వేదశాస్త్రవాక్యములు సత్యములని విశ్వసించువాడు
అస్తిక్యము సం ఆస్తికుడుగానుండుట
అస్తీర్ణము సం విణ పఱవఁబడినది విస్తరించినది
అస్తృతము సం విణ విస్తృతము
అస్థ సం ఉనికి శ్రద్ధ నమ్మిక అపేక్ష ఆదరము ఆశ్రయము అస్థానము ప్రయత్నము మిక్కిలి ఆసక్తి
అస్థానమగు మి అ క్రి సభ చేయు కొలువుండు [శ్రద్ధ విశ్రమస్థానము
అస్థానము సం సభ కొలువుకూటము,
అస్థాని సం సభ
అస్థికము సం వజ్రాయుధము
అస్థితుడు. సం విణ ఆరూఢుడు ఎక్కినవాడు
అస్పత్రి ఇం వైద్యశాల
అస్పదము సం స్థానము పదవి ప్రతిష్ఠ ప్రభుత్వము ఆశ్రయము కార్యము
అస్పిటాలు ఇం వైద్యశాల
అస్ఫాలనము సం భుజాదులు చఱచుకొనుట కదలించుట ఆటోపము ప్రౌఢి
అస్ఫాలితము సం విణ చఱవబడినది కదల్పఁబడినది [విష్ణుక్రాంత
అస్ఫోట సం అడవిమల్లె† దింటెన
అస్ఫోటనము సం చీలిక చఱుపు,పోటు భేదనము అస్ఫోటించుట
అస్ఫోటని సం అవిధము పిడిసాన
అస్ఫోటించు సం స క్రి చెఱంగు చఱుచు చీల్చు పొడుచు భేదించు విసింపఁజేయు [బడినది
అస్ఫోటితము సం విణ అస్ఫోటింపఁ
అస్మాకము } సం విణ మనది మాది.
అస్మాకీనము }
అస్యము సం ముఖము నోరు.
అస్రము సం అస్రము నెత్తురు.

ఆస్రవము సం క్లేశము
ఆస్వదనము సం ఆస్వాదించుట
ఆస్వదించు సం స క్రి ఆస్వాదించు
ఆస్వాదకుఁడు సం విణ ఆస్వాదించు
వాఁడు
ఆస్వాదనము సం ఆస్వాదించుట
ఆస్వాదించు సం స క్రి అనుభవించు
చవిచూచు తిను త్రాగు
ఆస్వాదితము సం విణ ఆస్వాదింప
బడినది [దగినది
ఆస్వాద్యము సం విణ ఆస్వాదింప
ఆహకము ఆయకము
ఆహతము సం ఢక్క చినిఁగినబట్ట
క్రొత్తబట్ట కల్లమాట విణ కొట్టఁబడి
నది త్రిప్పబడినది రెట్టింపబడినది
మర్దింపబడినది అభ్యసింపఁబడినది
ఆహతలక్షణుఁడు సం విణ సుగుణము
లచే ప్రసిద్ధుఁడు
ఆహరణము సం ఆహరించుట
ఆహరణీయము సం విణ తే దగినది
అనుష్ఠింపఁదగినది యత్నింపఁదగినది
అర్పింపఁదగినది కానుక
ఆహరించు సం స క్రి తెచ్చు అను
ష్ఠించు యత్నించు అర్పించు భుజించు
ఉద్ధరించు అపహరించు మ్రింగు
ఆహర్త సం విణ ఆహరించువాఁడు
ఆహవనీయము సం యజ్ఞవేదికకు
తూర్పుదిక్కున చతురస్రముగా నుండెడి
కుండమందలి అగ్ని
ఆహవము సం యజ్ఞము, యుద్ధము
ఆహా అవ్య ఓహో ఆశ్చర్యప్రశంసా
నిందా సంతాపసంతోషాదులను సూచిం
చును
ఆహారము సం అన్నము ఆరగింత
తెచ్చుట శబ్దాదివిషయజ్ఞానము
ఆహారించు సం స క్రి తిను తెచ్చు
అనుభవించు
ఆహార్యము సం లౌకికమైన ఉపాసనాగ్ని
విణ కృత్రిమము, తెచ్చుకొనఁదగినది
తినఁదగినది, గ్రహింపదగినది
ఆహావము సం అగ్ని పిలుపు, యుద్ధము
పశువులు నీరుత్రాగెడు తొట్టి
ఆవాహనము ఆవాహనమంత్రము
ఆహా ఆధి కుదువ
ఆహికము సం నోటితో ఊఁదునట్టి
సర్పాకారముగల ఒక వాద్యము
ఆహికుఁడు సం పాణినిమహర్షి కేతు
గ్రహము
ఆహితము సం విణ ఉంచఁబడినది
చేయబడినది సంపాదింపబడినది
ఆహితాగ్ని సం విణ అగ్న్యాధానము
చేసినవాఁడు [ధానము
ఆహితి సం నిలుపుట ఉంచుట అగ్న్యా
ఆహితుండికుఁడు సం పాములవాఁడు
ఆహితుఁడు సం ఆహితాగ్ని
ఆహావెట్టు స క్రి కుదువపెట్టు
ఆహుకుఁడు సం వసుదేవుఁడు
ఆహుతము సం విణ వేల్వఁబడినది
ఆహుతి సం అగ్నియందు వేల్చుట
ఆహూతము సం పిలుపు విణ పిలువఁ
బడినది
ఆహూతి సం పిలుపు పిలుచుట.
ఆహూతుఁడు సం విణ పిలువఁబడిన
వాఁడు
ఆహృతము సం విణ ఆహరింపఁబడినది
ఆహృతి సం ఆహరించుట
ఆహేయము సం విణ పాముది
ఆహోపురుషిక సం గర్వముతో
తన్నుతాను పొగడుకొనుట
ఆహ్నికము సం నిత్యకృత్యము స్నాన
ము సంధ్యమొదలైనవి మహాభాష్యప్రకరణము
ఒకరోజునకిచ్చెడు కూలి ఒకరోజుండెడి
జ్వరము విణ పగటియందలిది ఒక
రోజు సాధింపఁదగినది [కూలివాఁడు
ఆహ్నికుఁడు సం ఒకరోజునకు వచ్చెడి
ఆహ్లాదనము సం సంతోషపెట్టుట విణ
సంతోషపెట్టునది
ఆహ్లాదము సం సంతోషము
ఆహ్లాదించు సం అ క్రి సంతోషించు
ఆహ్వ సం పిలుపు పేరు
ఆహ్వయము సం పేరు ప్రాణులజూదము
ఆహ్వానము సం పిలుపు పిలుచుట

అళతి అలతి
అళి సం పంక్తి గట్టు కట్ట అడ్డకట్ట చెలికత్తె తుమ్మెద తేలు రేఖ వంతెన సంతతి విణ శుద్ధహృదయముగలది
అళిందకి సం ఉడుత
అళిందము సం చోపా
అళుగ అరుగ
అళులు బ అళ్లు
అళువ ఒకపక్షి కల్యాకము
అళువడి అలంగము వప్రము
అళువారు ఆళ్వారు
అళ్లకోన చెమురుకాకి
అళ్లు బహోద్రవము ధాన్యవిశేషము
ఆళ్వారు ఒక శ్రీవైష్ణవుడు

# ఇ

ఇ ఇది తరువాతియక్షరమునకు ద్విత్వము పుట్టించి ఏతచ్ఛబ్దార్థకమగును (ఇద్దేశము ఇక్కాలము అని [వాడు
ఇన్‌స్పెక్టరు ఇం పై విచారణ చేయు
ఇంకు అ క్రి నిర్జలమగు ఇనికిపోవు ఎండిపోవు కోష్ఠిల్లు స్త్రీ ఎ గు ఇం సిరా
ఇంకుడు ఇంకట విణ ఇంకినది ఎండిపోయినది క్షీణించినది
ఇంకువ చిహ్నము మిట్ట స్థానము
ఇంగనము సం ఇంగితము కదలిక కదల్చుట జ్ఞానము
ఇంగము సం ఇంగితము జ్ఞానము కదలిక జంగమము కదలికగలది ప్రాణి విణ అద్భుతము
ఇంగలము నిప్పు అంగారము
ఇంగళింపు మల్లయుద్ధములోని మెలకువ
ఇంగాలము సం బొగ్గు అంగారము
ఇంగితజ్ఞుఁడు సం విణ ఇంగితమెఱిగినవాడు
ఇంగితము సం అభిప్రాయము అభిప్రాయమును సూచించు చేష్ట బొమముడి మోఁ ముఖవికారము కదలిక నడక
ఇంగిలము ఇంగలము హింగుళము ?
ఇంగిలాయ దివిటీ కరదీపము
ఇంగిలాయి ఒకచేప
ఇంగిలీకము రాగద్రవ్య విశేషము ఒక పర్వతధాతువు హింగుళము
ఇంగిలీషు ఇం ఆంగ్లము
ఇంగిలీషులు ఆంగ్లేయులు
ఇంగుదలము సం గారf
ఇంగుదిలి సం గారf
ఇంగువ కూరలలోనగువానియందుపయుక్తమగు ఒక సంబారము హింగువు రామఠము
ఇంగ్లండు ఇంగ్లీషువారి రాజధాని
ఇంగ్లీషు ఇంగ్లీషుభాష
ఇంగ్లీషు ఇం ఆంగ్లభాష
ఇంగ్లీషుభాష ఆంగ్లేయభాష
ఇంచించుక అవ్వ కొంచెకొంచెము
ఇంచిమించి రుచిగల భక్ష్యవిశేషము
ఇంచు చెఱకు ఇక్షువుf ప్రేమ అల్పత్వము అ క్రి ఇంపగు సొంపగు అతిశయించు ఆనందించు స క్రి కోరు ఇచ్ఛించు
ఇంచుబడతి సుందరి స్త్రీ
ఇంచుబోడి } సుందరి స్త్రీ
ఇంచుబోణి }
ఇంచుక అవ్య కొంచెము కించిత్తు
ఇంచుకంత అవ్య కొంచెము విణ కొంచెము పరిమితిగలది
ఇంచువిలుకా ప్రణయకోపము
ఇంచుపాలకడలి ఇక్షుసముద్రము
ఇంచుమించు న్యూనాధికత రమారమి సుమారు
ఇంచుమించులాడు స క్రి న్యూనాధికతలు పలుకు తిరస్కరించు
ఇంచుమ్రాను చెఱకు ఇక్షువు

ఇంచువింటిచెంచు ఇక్షుధన్వుఁడు మన్మథుఁడు
ఇంచువిలుకాఁడు } ఇంచుధన్వుఁడు
ఇంచువిలుతుఁడు } రూ ఇంచువిల్తుఁడు
ఇంచువిలు ల్లు) చెఱకువిల్లు ఇక్షుధనువు
ఇంచువిల్తుకాఁడు } ఇంచువింటిచెంచు
ఇంచువిల్లుదాలుపు } మన్మథుఁడు
ఇంజినీయరు ఇం వాస్తుశాస్త్రజ్ఞుఁడు
ఇంజేపి ఈఁజేటి ఒక కంద†
ఇంటరము ఇఱుకు సంకటము
ఇంటాతఁడు పెనిమిటి
ఇంటాయన వా మగఁడు
ఇంటికాఁపు గృహస్థుఁడు
ఇంటికిఁగాకపోవు అ క్రి మ్రుగ్గు
ఇంటిగరిత గృహిణి భార్య
ఇంటిపట్టు గృహస్థధర్మము ఇంటిదగ్గఱ
ఇంటిపాప వెలకుఁగొన్న దాసి
ఇంటిపేరు వంశముపేరు
ఇంటిబిడ దాసి
ఇంటిమగఁడు గృహపతి గృహస్థుఁడు
ఇంటియయ్యాతఁడు మగఁడు
ఇంటియాలు గృహిణి భార్య
ఇంటిల్లిపాది ఇంటిలోనివారందఱు
ఇంటివాఁడు గృహస్థు
ఇంటివిడ దాసి
ఇంట్రపడు అ క్రి సంకటపడు
ఇంట్రము ఇఱుకు
ఇండి ఇఁడి అభావార్థకము
ఇండు ఈఁదు ఖర్జూరి †
ఇండుగు వా ఇండుగ†
ఇండె పూలమాల చీలి ఎముకకీలు
ఇండెవాయు అ క్రి చీలు
ఇండెవాఱు అ క్రి బీటవోవు
ఇంత స ఏతావన్మాత్రము ఈకొలది ఈవేళ ఇది ఈసమస్తము ఈగొడవ అవ్య అధికముగా స్వల్పముగా ఇంతవఱకు ఇక్కడ ఇంక
ఇంతకుమున్ను ఇక్కాలమునకంటె పూర్వము ఇతః పూర్వము
ఇంతంత విణ పరిమితము
ఇంతదనుక } ఇందనుక ఇందాఁక
ఇంతదాఁక } ఇంతపర్యంతము
ఇంతనాఁడు బాల్యము
ఇంతమాత్ర ఈకొలది ఈపాటి
ఇంతలేసి ఇంతేసి.
ఇంతవట్టు ఈమాత్రము ఇదియంతయు ఇంతకాలము
ఇంతవడి ఇంతసేపు
ఇంతి ఆ ఢుది స్త్రీ భార్య పెండ్లికూతురు చెలికత్తె [కొలది
ఇంతింత విణ ఈకొలదివాఁడు ఈ
ఇంతింతనరానిది ఇతంత యనరానిది అపరిమితము [అత్యల్పమైనది
ఇంతింతలు బ అల్పఖండములు విణ
ఇంతియ స ఇంతమాత్రము
ఇంతె స ఇంతియ రూ ఇంతే
ఇంతేసి విణ ఇంతటి ఇటువంటి
ఇందనుక ఇందాఁక ఇంత పర్యంతము
ఇంద ఇదిగో తీసికొనుము
ఇందండి బ ఇదిగో తీసికొనుఁడు
ఇందకో ఇంద
ఇందదవు ఇంతదనుక
ఇందనుక ఇందాఁక
ఇందము ఇంద
ఇందఱు స అందఱు వీరందఱు ఇంత సంఖ్యగలవారు
ఇందలి విణ ఇందున్న ఇందులోపలి
ఇందాఁక ఇంతవఱకు ఇంతకుపూర్వము
ఇంది సం లక్ష్మీదేవి
ఇందిందిరము సం తుమ్మెద
ఇందిర సం లక్ష్మీదేవి
ఇందీవరము సం తామర† నల్లకలువ†
ఇందీవరి సం పిల్లపీచర†
ఇందీవరుఁడు సం శ్రియపతి విష్ణువు
ఇందు ఇం దుగు అవ్య ఇక్కడ ఇచ్చోట అ క్రి అడగు ఇముడు అనుకూలపడు ఒంటబట్టు స్రవింపక నిలుచు బాగుగా స్రవించు రుచించు అవ్య ఈమెయందు దీనియందు వీనియందు వీరియందు ఈలోకమున ఈపనికి

ఇందుఁడు సం చంద్రుఁడు
ఇందుగ గు చిల్లగింజ కతకము†
ఇందుపు వా ఇంపువు†
ఇందుప్పు సైంధవలవణము
ఇందుభము సం మృగశిర
ఇందుల అవ్య ఇందు గల ఈచోటున
ఈలోకమున ఇందున
ఇందులకు అవ్య ఇచ్చోటికి దీనికి
ఇందువారము సం సోమవారము
ఇందువు చిల్లచెట్టు చిల్లగింజ సం
చంద్రుడు
ఇంద్ర సం ఇంద్రవారుణి† మరువము†
ఇంద్రకీలము సం ఒక పర్వతము
మందరగిరి
ఇంద్రకోశము సం మంచము మంటపము
ఇంద్రగణములు సం. ఐ మాత్రా గణ
ములు [గుడు పురుగు
ఇంద్రగోపము. సం.ఆరుద్రపురుగు మెఱు
ఇంద్రచ్ఛందస్సు ము . వేయి పేఁటలు
గల హారము
ఇంద్రజాలము సం కనుకట్టువిద్య
మాయవిద్య గారడము మాయ ఒక
విధమగు పదార్థమును మఱియొక విధ
ముగా జూపుట మోసగించుట
ఇంద్రజాలికుడు సం గారడీడు
మాయావి
ఇంద్రజి ఇంద్రజిత్తు
ఇంద్రజితుడు సం. ఇంద్రజిత్తు
ఇంద్రజిత్తు సం రావణుని కొడుకు
ఇంద్రజిత్తుడు. సం ఇంద్రజిత్తు.
ఇంద్రతూలము సం ఆకసమున ఎగిరెడు
దారము. [మల్లె†
ఇంద్రద్రువు సం ఏఱుమద్ది కొండ
ఇంద్రధనుస్సు సం వర్షఋతువున మేఘము
లపై నానా వర్ణములతో ధనురాకార
మునఁ గన బడు సూర్యరశ్మి రచనపు
విల్లు
ఇంద్రధ్వజము సం వర్షన కొఱకు
చేసెడు ఒక ఉత్సవము
ఇంద్రనక్షత్రము సం. జ్యేష్ఠా నక్షత్రము
ఇంద్రనీలము సం నల్లఱాయి మయూర
కంఠచ్ఛాయగల నీలరత్నము

ఇంద్రపదవి సం స్వర్గసౌఖ్యము
ఇంద్రభేషజము సం సొంటి
ఇంద్రయవము సం కొడిసెపండు
ఇంద్రలుప్తము కేశఘ్న పేనుకొరుకుట
గల రోగము బట్టతల [వాఁడు
ఇంద్రలుప్తకుడు సం విణ బట్టతల
ఇంద్రవజ్ర సం ఒక వృత్తము
ఇంద్రవల్లి సం ఇల్లింద† పారిజాతము†
పెద్ద పా పర†
ఇంద్రవారుణి సం పెద్దపాఁపర†
ఇంద్రశత్రువు సం వృత్రాసురుఁడు
ఇంద్రసావర్ణి సం పదునాల్గవమనువు
ఇంద్రసురసము సం వావిలి†
ఇంద్రాణి సం దుర్గ ఇంద్రునిభార్య
శచీదేవి ఒక మాతృక ఏలకి† నల్ల
వావిలి†
ఇంద్రాయుధము సం ఇంద్రధనుస్సు.
ఇంద్రారి సం వేల్పుదాయ అసురుడు
ఇంద్రావరజుడు సం వేగంటిసైదోడు
విష్ణువు
ఇంద్రియము సం జ్ఞానేంద్రియము
మనస్సు త్వక్కు చక్షువు శ్రోత్రము
జిహ్వ ఘ్రాణము కర్మేంద్రియము
వాక్కు పాణి పాదము పాయువు
ఉపస్థము రేతస్సు వీర్యము ఐదు.
ఇంద్రియార్థము సం శబ్దాదివిషయము.
ఇంద్రుడు సం పరమేశ్వరుడు అంత
రాత్మ వేల్పుఱేడు దేవేంద్రుఁడు
ఒక ఆదిత్యుడు విణ ప్రభువు
ఐశ్వర్యవంతుఁడు పదాంతమున శ్రేష్ఠ
వాచకము
ఇంధనము సం చిదుగు చిన్నపుల్ల
వంటచెఱకు రగుల్చుట విణ రగుల్చు
నది
ఇంపితము విణ ఇంపైనది
ఇంపు ఆనందము తీపి ఇచ్ఛ ప్రేమము
శోభ విణ హితము, ఇష్టము
యోగ్యము
ఇంపెసలారు అ క్రి శోభించు
ఇంబు ఇంపు
ఇక అవ్య ఇత పరము ఇందుమీద
మఱియు ఇంతవఱకు

ఇకమీఁద అవ్య ఈపైని ఇకమీఁదట
ఇఁక అవ్య ఇక ఈపైని
ఇడి ప్ర లేనిది లేనివాఁడు
ఇక్క గృహము స్థానము సంకేత స్థలము ఉనికి
ఇక్కట్టు ఆపద విణ ఇఱుకైన
ఇక్కడ ఈచోటు, ఏతత్ప్రదేశము ఈలోకము [క్షోభించు
ఇక్కడక్కడవడు అ క్రి కలఁగు
ఇక్కన్ను రెండుకన్నులు
ఇక్కపట్టు ఉనికిపట్టు
ఇక్కము ఇఱుకటము సంకటము
ఇక్కలువడు అ క్రి. చలించు
ఇక్కిలి మార్దవము
ఇక్కు ఇఱుకు నడినెత్తి ఆయుస్థానము
ఇక్కుపాటు ఇక్కట్టు
ఇక్కుముట్టి నడుముతాకి
ఇక్కువ ఉనికి జాడ, స్థానము ఉపాయము కళాస్థానము సంకేతస్థలము
ఇక్కువము విణ అనంతము
ఇక్షుధన్వ } సం ఇంచువిలుకాఁడు
ఇక్షుధన్వుడు } మన్మథుఁడు.
ఇక్షువణము సం చెఱకుతోఁట
ఇక్షువు సం. చెఱకు†
ఇక్షుశరాసనుడు మన్మథుడు
ఇక్షుశాకటము } సం చెఱకు పండెడు
ఇక్షుశాకినము } పొలము
ఇక్షుసాయకుడు సం మన్మథుడు.
ఇక్షూదము సం చెఱకుసముద్రము
ఇక్ష్వాకువు సం ఆదిరాజు వైవస్వత మనుకుమారుడు చేదుసొర†
ఇగము చల్లదనము హిమము మంచు
ఇగిడించు అ క్రి చిగిరించు కలఁగు ఎట్టువడు స క్రి ఇగిరిపోఁజేయు నశింపజేయు
ఇగిరిక కె హవిష్యాన్నము
ఇగిర్పించు ప్రే పల్లవింపఁజేయు
ఇగిలించు అ క్రి ఇగుళ్ళు కనఁబడునట్లు చేయు స క్రి పండ్లను వెలిపఱచు.
ఇగిలింత ఇగిలించుట
ఇగురాకు చిగురు పల్లవము

ఇగురాకుబోణి చిగురువలె అందమైన స్త్రీ స్త్రీ
ఇగురు ఇగురుకూర మొలక చిగుర పండ్లచుట్టునుండు కండ అ క్రి ఇంకు, నిర్జలమగు చిగిరించు ఆనందించు
ఇగురుగైదువుజోదు మన్మథుడు
ఇగురుబోడి } ఇగురకుఁబోణి
ఇగురుబోణి }
ఇగురుకూర పులుసులేకుండ ఉడికించి వార్చి పొగపులో చేసినకూర
ఇగురుకొను అ క్రి చిగురించు
ఇగురుచు అ క్రి చిగిరించు పొదము స క్రి ఇగురఁజేయు
ఇగురువిలుతుడు మన్మథుడు
ఇగురువెట్టు అ క్రి మోహముకను అనురక్తమగు
ఇగురొత్తు అ క్రి అలరు కలుగు చిగిరించు, అనురక్తమగు ప్రారంభమగు
ఇగుర్కొను అ క్రి చిగిరించు
ఇగుర్చు ఇగురుచు చెట్టు పల్లవించు
ఇగులుచు } స క్రి ఇగిలించు
ఇగుల్చు }
ఇగుళ్లు బ చిగుళ్ళు
ఇగో అవ్య ఇదిగో
ఇగ్గు అ క్రి ఒరఁగు వెనుకకొలఁగు స క్రి లాగు
ఇగ్గులాట ఇగ్గులాడుట [కీడ్చు
ఇగులాడు అ క్రి పెనఁగు స క్రి వెనుక
ఇగ్రుచు అ క్రి ఇగురుచు, పొదము. ఇచటి ఇ లఘుశేయగును)
ఇచ్చిపుచ్చుకోలు ఇచ్చిపుచ్చుకొనుట
ఇచట అవ్య ఇక్కడ
ఇచేటు ఇచ్చోటు
ఇచొటు ఇచ్చోటు
ఇచ్చ కాంక్ష ఇచ్ఛ చిత్తము క్రి విణ యథేచ్ఛముగా విణ ప్రియము
ఇచ్చకదారి విణ. ఇచ్చగొండి.
ఇచ్చకము ప్రియవచనము విణ. ప్రియము
ఇచ్చకాలమారి విణ. ఇచ్చగొండి

ఇచ్ఛేకుడు విణ ఇచ్ఛగొండి
ఇచ్ఛేగించు స క్రి ఇచ్ఛయించు సమ్మతించు
ఇచ్ఛేగింత ఇయ్యకోలు అంగీకారము
ఇచ్ఛేగొండి విణ ప్రియవచనములాడు వాడు ప్రియవాది
ఇచ్ఛేగొను స క్రి కోరు
ఇచ్చేట అవ్య ఇక్కడ
ఇచ్చేటు ఇచ్చోటు
ఇచ్ఛేమానికము చింతామణి [చేయు
ఇచ్చే స క్రి ఇడు ఒసగు దానము
ఇచ్చోటు ఈ స్థానము
ఇచ్చో అవ్య ఇక్కడ ఈ స్థానమున ఈ సమయమున
ఇచ్చోటు ఈ స్థానము
ఇచ్ఛ సం కోరిక ఇచ్ఛ
ఇచ్ఛావతి సం గంధపుష్పాద్యలంకారాభిలాష గల స్త్రీ
ఇచ్ఛావృత్తి సం—ఇచ్ఛవచ్చినట్లు ప్రవర్తించుట [కోరు
ఇచ్ఛించు సం అ క్రి ఇచ్ఛగించు స క్రి
ఇజ్జలము సం ఎఱ్ఱగన్నేరు†
ఇజ్య సం గోవు యాగము దానము పూజ ప్రతిమ [పూజ్యుడు
ఇజ్యుడు సం బృహస్పతి విణ
ఇజాఫా హిం వృద్ధి ఎక్కువ
ఇజారా గుత్త
ఇజారు చల్లడము లాగు
ఇజేకు శ్రమము సంకటము
ఇట ఇక్కడ ఇది అవ్య ఈవల
ఇట బట్టి అవ్య ఇంతటినుండి ఇది మొదలుకొని
ఇటక ఇటిక ఇష్టక
ఇటిక బంకమట్టితోఁ జేసి కాలజేసిన రాయి ఇష్టిక
ఇటికగోడ ఇటికలచేత కట్టినగోడ
ఇటికపగడము మట్టిపగడము
ఇటికె ఇటిక
ఇటీవల అవ్య ఈ నడుమను
ఇటు ఇధి అవ్య ఇట్లు ఈవైపు ఇక్కడకు
ఇటుక ఇటిక
ఇటుకు వా ఇక్కడకు
ఇటులు అవ్య ఇట్లు ఈలాగు ఈవైపు
ఇటువంటిది విణ ఇట్టిది ఏతాదృశము
ఇటువలె అవ్య ఇట్లు
ఇట్చరము సం అ బోతు
ఇట్టటు విణ తాఱుమాఱైనది అవ్య ఇటునటు
ఇట్టట్టను స క్రి ఈరీతి నారీతి పలుకు మాటాడు సామాన్యనిగా జూచు అపకరించు
ఇట్టట్టుపడు అ క్రి తత్తఱపడు
ఇట్టట్టువడన్ అవ్య ఇటనటనుగా
ఇట్టట్టువడ జేయు స క్రి కలచు
ఇట్టలము గొప్ప ఆధిక్యము విణ అధికము దృఢము స్థిరము
ఇట్టి ఆయుధవిశేషము విణ ఇటువంటి
ఇట్టిడు విణ ఇటువంటివాడు బ ఇట్టిరు
ఇట్టిక ఇటిక మట్టిరాయి ఇటికావము
ఇట్టికాడు విణ ఇట్టితో యుద్ధముచేయు వీరుడు
ఇట్టిది విణ ఇటువంటిది
ఇట్టిపాటి విణ ఇటువంటి
ఇట్టు అవ్య ఇటు ఈవైపు
ఇట్టుక ఇటిక
ఇట్టుపు జిట్టుపు†
ఇట్టులు అవ్య ఇట్లు ఈలాగు
ఇట్టువోలె అవ్య ఇట్లు
ఇట్టె అవ్య క్షణములో అతిశీఘ్రముగా రూ ఇట్టే
ఇట్లు అవ్య ఈలాగు ఈ ప్రకారము ఇకమీదఁ జెప్పబోవు ప్రకారము విణ ఇట్లాంటి
ఇడ సం బుధునిభార్య చంద్రనాడి ముక్కు ఎడమరంధ్రము పురోడాశము నుంచు పాత్రము వాక్కు ఆవు, భూమి స్వర్గము హవిష్యాన్నము ఒక దేవత దుర్గ
ఇడి సేవియ సేమ్య భక్ష్యవిశేషము
ఇడికుడక భక్ష్యవిశేషము
ఇడిక్రము సం పాట్టేలు
ఇడియు అ క్రి చీలు ఛేదిల్లు

ఇడు స క్రి ఇచ్చు ఉనుచు
ఇడుకొను స క్రి ఉంచుకొను
ఇడుగడ అనూయ కష్టము అవమానము
ఇడుపు చీలిక గోడ యిరుపార్శ్వముల మీది చోటు
ఇడుమ. ఆపద అలసట
ఇడుమపాటు ఇడుమపడుట [చేర్చు
ఇడుము కష్టము దారిద్ర్యము స క్రి
ఇడ్డవాఁడు విణ ఉంచినవాడు
ఇడ్డెన వాసెనకుడుము భక్ష్యవిశేషము
ఇతడు స ఈపూజ్యుడు ఈపురుషుడు
ఇతః పరము సం క్రి విణ ఇక మీఁద
ఇతః పురము } సం క్రి విణ ఇంతకు
ఇతః పూర్వము } ముందు
ఇతకరి విణ హితమైనది
ఇతము విణ హితము సం తలంపఁబడినది పొందబడినది
ఇతరము సం స అన్యమైనది
ఇతరవేల్పులు మి తక్కిన దేవతలు
ఇతరుడు సం స మఱియొకడు విణ అధముడు [స్వరము
ఇతరేతరము సం స ఒండొకటి పర
ఇతవరి విణ హితముచెప్పువాడు
ఇతవు విణ హితము
ఇతవుడు విణ హితుడు
ఇతికథ సం అపార్థవాక్యము
ఇతికర్తవ్యత సం ఇట్లుచేయదగినదనుట
ఇతిహాసకుడు } సం పూర్వచరిత్ర తెలి
ఇతిహాసపరుడు } సినవాఁడు
ఇతిహాసము సం పూర్వ(తొల్లిటి) కథ
ఇత్తడి(ళి) పిత్తళము ఒకలోహము
ఇత్తఱి ఈసమయము
ఇత్తిగ పాచికలమీది మూడుబొట్లజత
ఇత్వము సం ఇకారము
ఇత్వరము సం ఆబోతు
ఇత్వరి సం అంకుటాలు జారస్త్రీ
ఇత్వరుడు సం విణ బాటసారి నీచుఁడు క్రూరుడు దరిద్రుడు
ఇదమంశము సం నిర్విశేషాత్మ సామాన్యసత్త
ఇదమర్థము సం ఇది దృశ్యము అనాత్మ
ఇదమిత్థము సం ఇది యిట్టిది

ఇదానీంతనము సం విణ ఇప్పటిది
ఇది స ఈయది ఏ తచ్ఛబ్దార్థకము (స్త్రీ) జడపశ్వాది
ఇదిగొ } ద్ర ఇదియో చూపుటను తెలి
ఇదిగో } పెడిని
ఇద్దఱు స ఇరువురు స్త్రీలుగాని పురుషులుగాని
ఇద్ది స ఇది ఇదర్థకము
ఇద్దుగ పాచిమీది రెండు బొట్లజత
ఇద్దుము రెండుతూములు
ఇద్దెన ఇక్కడ
ఇద్ధపదము దీప్తిమంతమైనస్థితి ఉచ్చస్థితి
ఇద్ధము సం ప్రకాశము విణ పరిశుద్ధము ప్రకాశితము [సమిధ
ఇధ్మము సం చిదుగు వంటచెఱకు
ఇనాము హిం బహుమానముగా నొకవ్యక్తికి రాజులిచ్చెడు భూమి బహుమతి
ఇని స బ ఇన్ని
ఇను స రెంటికాదేశముగా వచ్చునది
ఇనుంపకత్తి ఇనుపకత్తి [డు
ఇనుడు సం సూర్యుడు రాజు మగఁ
ఇనుకు బొంతుచేత గప్పబడిన అల్పధాన్యము అ క్రి ఇంకు కోష్లు
ఇనుపకుందులు బ తలుపుబందులకాధారమైనయవి
ఇనుపచిట్టము మండూరము
ఇనుపదుడ్డు ముద్గరము
ఇనుమడి రెట్టి ద్విగుణము
ఇనుమడించు స క్రి రెట్టించు ద్విగుణించు
ఇనుమద్ది నల్లమద్ది [పౌత్రుడు
ఇనుమనుమడు మనుమని కొడుకు ప్ర
ఇనుమనుమరాలు ప్రపౌత్రి
ఇనుమాఱు రెండుమాఱులు
ఇనుమిక్కిలి విణ అత్యధికము
ఇనుము కృష్ణాయసము అయస్సు
ఇన్ని స ఈసమస్తము ఇంతసంఖ్యగలవి
ఇన్నూఱు స రెండునూఱులు
ఇన్మడి ఇనుమడి
ఇన్మడించు స క్రి ఇనుమడించు
ఇన్సాల్వెంటు ఇం దివాలాతీయుట
ఇపుడు ఇప్పుడు

ఇష్ట ఇపుడు
ఇప్ప మధూకము† రూ ఇప్పె
ఇప్పటిది విణ ఇదానీంతనము
ఇప్పటివాఁడు విణ ఆధునికుడు
ఇప్పపూరాడేనములు బ శాలి ధాన్య విశేషము
ఇప్పించు ప్రే ఇయ్యఁజేయు
ఇప్పుడు ఇదానీమర్థము ఈకాలము
ఇప్పెసారా ఇప్పెపువ్వులతో వండిన సారా
ఇబ్బంది ఇక్కట్టు మిక్కిలి నిర్బంధము
మూర్ఖుడు అడవిపందికిని ఊర బందికిని పుట్టిన పంది కీడువేళ
ఇబ్బందిగాడు బెబ్బులికిని చిఱుతపులికిని పుట్టిన పులి ఎలుఁగుబంటి
ఇబ్బడి ఇనుమడి ద్విగుణము
ఇబ్బడించు స క్రి ఇనుమడించు
ఇబ్బెద వృక్షవిశేషము
ఇభనిమీలిక సం నేర్పు చాతుర్యము
ఇభము సం ఏనుఁగు
ఇభ్య సం అందుగు† ఆడేనుగు విణ ఒడయురాలు
ఇభ్యుడు సం విణ ధనికుడు
ఇమిడిక అడకము పొందిక
ఇముడు అ క్రి అడగు పొందుపడు
ఇముడుకొను ప్రే ఇముడ్చుకొను అలుపుకొను
ఇముడుచు } ప్రే ఇముడ జేయు
ఇముడ్చు }
ఇమ్మడి ఇనుమడి ద్విగుణము
ఇమ్మడించు స క్రి ఇనుమడించు
ఇమ్ము గృహము స్థానము విరివి అనుకూల్యము ఇంపు ఉపాయము సుఖము విణ అనుకూలము అమూలము మనోజ్ఞము యుక్తము స్పష్టము
ఇమ్ముకొను అ క్రి వసించు
ఇమ్ముదప్పు ఇక్కట్టు సంకటము
ఇయత్త సం కొలది
ఇయ్య ఈయు
ఇయ్యకొను స క్రి సమ్మతించు.
ఇయ్యకొల్పు ప్రే సమ్మతింప జేయు
ఇయ్యకోలు అంగీకారము
ఇయ్యది స ఈయది ఇది
ఇయ్యసేయు అ క్రి సమ్మతించు
ఇయ్యెడ అవ్య ఇక్కడ
ఇయ్యేడు ఈ సంవత్సరము /
ఇర సం కల్లు నీళ్లు నేల మాట మేర.
ఇరమ్మదము సం మేఘమునందలి అగ్ని. పిడుగునిప్పు
ఇరవారు అ క్రి స్థిరపడు.
ఇరవు గృహము స్థానము విణ స్థిరము.
ఇరవుకొను అ క్రి నెలకొను స్థిరపడు
ఇరవుపడు అ క్రి ఇరవుకొను
ఇరవొందు అ క్రి ఒప్పు
ఇరసాలు } ప్రభుత్వమువారికి భూస్వాములు పన్ను చెల్లించుట
ఇరుసాలు }
ఇరసాలునామా హిం పంపబడినరూకల పట్టి
ఇరాఖు ఈటాఖు [వాయువు
ఇరింగణము సం వడగాలి చండ
ఇరిణము సం విణ చవుటినేల పాడైనది
ఇరివిలి పోగరతో జేయ బడినరంధ్రము
ఇరు స రెంటికాదేశముగా వచ్చునది
ఇరు దలపాము రెండుప్రక్కల తలలు గల ఒకపాము రాజిలము
ఇరు దలపులు గు రెండు తలలు గల ఒక పక్షి గండభేరుండము
ఇరు బుట్టువు పక్షి ద్విజుఁడు
ఇరుగడ ఉభయపార్శ్వ సమాహారము రూ ఇరుచక్కి ఇరుదెస ఇరువంక
ఇరుగడలు బ ఉభయపార్శ్వములు రూ ఇరుప్రేవులు ఇరుగెలకులు ఇరుచక్కియలు ఇరుదెసలు ఇరువంకలు
ఇరుగు ప్రక్కయిల్లు ప్రక్క
ఇరుగుడు శింశప†
ఇరుగురు స ఇద్దఱు,
ఇరుమూడు ఆఱు
ఇరుమేను రెండు శరీరముల సమాహారము
ఇరులు చీకటి అంధకారము
ఇరులుకొను అ క్రి చీకటిపడు
ఇరులుగొంగ వెలుఁగుఱేడు సూర్యుఁడు
ఇరువండ్రు స ఇరువది మంది
ఇరువది స రెండుపదులు వింశతి

ఇరువయి స ఇరువది [ఆసాహము
ఇరువాయికట్టు మలమూత్రబంధరోగము
ఇరువాయిపక్కి గండభేరుండపక్షి
ఇరువా చేలు దుక్కి రెండు మాఱులు దున్నిన పొలము
ఇరువు ఇరుగు
ఇరువుడు ఇరుగుడు†
ఇరువురు స ఇద్దఱు
ఇరున రెండు కుంచములు అర్ధాఢకము
ఇరుసు బండియిరుసు రథాక్షము ఏతపుమ్రాని నడిమి యడ్డుకొయ్య
ఇర్వది స ఇరువది
ఇఱి సూక్ష్మత్వము తనుత్వము ఇఱ్ఱి విణ ఇరుకైనది సన్ననిది
ఇఱికి బాలక్రీడా విశేషము
ఇఱికికొను అ క్రి ఇముడుకొను
ఇఱియు అ క్రి కదియు నలగు
ఇఱివిరి సంకోచవ్యాకోచములను చెందు టకు మినుకుమినుకు మనుట
ఇఱుకటము } ఇరుకుచోటు సంకుచిత
ఇఱుకాటము } స్థలము
ఇఱుకు ఇఱుకటము గొంది అ క్రి కొంచెపుతావున అడగు రెంటిసందున చిక్కి అదుముడ పడు ప్రే కొంచెపు తావున అడచు రెంటిసందున చిక్కఁ బట్టి అదుము
ఇఱుకుమ్రాను వెలుఁగు లోపలికిఁబోవు ద్వారమునందు ఒకొక్క మనుష్యు డుగా సంకటపడిపో దగినట్లు నాటిన పంగ గల గుంజ
ఇఱుతిగ స అఱు
ఇఱుమాము రెండుతూముల ప్రమాణము
ఇఱునాలుగు స ఎనిమిది
ఇఱుము మఱగు
ఇఱుముకొను అ క్రి మఱుగుపడు
ఇఱ్ఱి జింక హరిణము
?ఇఱ్ఱింతలు బ దృష్టివిశేషము
ఇఱ్ఱింకులు బ మిఱ్ఱిలి యింకటలు
ఇఱ్ఱింకులింకు అ క్రి ఇప్పస్తుపడు అడగు
ఇఱ్ఱింకులుచేయు స క్రి అణచు
ఇఱ్ఱిగోఱజము కస్తూరి
ఇఱ్ఱియలు బ ప్రక్క పార్శ్వము

ఇల్ ఇలు [భార్య
ఇల సం భూమి గోవు మాట బుధుని
ఇలకటచు స క్రి (మనస్సు మొ బిగ బట్టు పండ్లుబిగించు
ఇలకోడి ఈలపురుగు చిమ్మట
ఇలాకా హిం సంబంధము
ఇలాపతి సం బుధుడు రాజు
ఇలాయి చుట్టవత్తులు వేసెడు దివ్వటీ
ఇలారము ఇలువరము
ఇలి మెతుకు సం చిన్నకత్తి ఎలుక ?
ఇలిక సం భూమి
ఇలికము సం ఎలుక ? [కల బోను ?
ఇలిపాషాణము ఉల్లిపాషాణము ? ఎలు
ఇలు ఇల్లు వృత్తియందు కులము
ఇలుకు కీర్ణనరము బెణకుట
ఇలుగు అ క్రి ఈలుగు చచ్చు
ఇలునింపడము వధూవరుల నూతన గృహప్రవేశము
ఇలుపుట్టు ఇలువరుసను వచ్చినది
ఇలుపుట్టులెంక ఇంటిసేవకుడు
ఇలుజేడు గృహస్థుడు
ఇలువడి కలీనత మంచినడత మానము అభిమానము
ఇలువరము గోడలులేని మెత్తుడుగుడిసె తృణముచేఏర్పఱుప బడినపుట్టివంటిగూడ
ఇలువరుస వంశానుక్రమము
ఇలువారము ఇలువరము
ఇలువేలుపు కులదేవత
ఇల్కటచు స క్రి ఇలకటచు
ఇల్లంట్రము ఇల్లఱికము
ఇల్లటము ఇల్లఱికము
ఇల్లడ పదిలపఱచిపెట్టి అడిగినప్పుడు ఇమ్మని యేదేని యొక వస్తువును ఒకరి వద్ద దాచుట న్యాసము కాపురము ? అప్పగింత ?
ఇల్లడయిడు స క్రి న్యాసముపెట్టు
ఇల్లము రెండుపలములు
ఇల్లరి ఇంటికప్పు
ఇల్లఱికము అల్లుడు మామగారియింటనే వాసముగా నుండుట
ఇల్లవ ఒకచేప

ఇల్లాది మి ఇంటిల్లపాది
ఇల్లామల్లి కొండెగాడు ఎతునడు
ఇల్లాలు గృహిణి భార్య పతివ్రత స్త్రీ
ఇల్లి ఉపవాసము
ఇల్లింద ఇంద్రవల్లి†
ఇల్లిగులు బ మిక్కిలి వెనుకకొఱగుటలు
ఇల్లిముక్కు పగిలి నెత్తురు కాఱెడి ముక్కులోపలి భాగము
ఇల్లు ఉనికిపట్టు గృహము
ఇల్లువాసితిరుగు సంన్యాసి
ఇల్లెము ఆకుజెల్ల ఒకచేప
ఇల్వడి ఇలువడి
ఇల్వలలు బ మృగశిర శిరోభాగమున గల నక్షత్రగణవిశేషము
ఇవక శైత్యము
ఇవకల ఈవలిప్రదేశము ఈపిమ్మట
ఇవతాళించు అ క్రి చల్లనగు
ఇవతాళింపు శైత్యము
ఇవము మంచు హిమము శైత్యము
ఇవముకొను అ క్రి తడియు
ఇవముమేపరి సూర్యుడు
ఇవమునూడు సూర్యుడు
ఇవల ఈవల
ఇవి స బ ఇయ్యవి
ఇవిరించు అ క్రి చిగిరించు ఎఱ్ఱనగు
ఇవురు చిగురు అ క్రి ఇంకు
ఇవురుచు అ క్రి ఇగురుచు ఇవుర్చు
ఇవులుచు స క్రి ఇగులుచు ఇవుల్చు
ఇవ్వల ఈవల
ఇషణము సం ఇచ్ఛయించుట
ఇషము సం ఆశ్వయుజ మాసము
ఇషీక సం ఔల్లు దర్భయూచ ముండ్లదుబ్బ ఏనుగు కనుగుడ్డు కలము చిత్తరువు వ్రాసెడి కుంచె ముంజెనడుమనుండు గడ్డియూచ
ఇషుధి సం అమ్ములపొది
ఇషువు సం బాణము అమ్ము
ఇష్ట సం ప్రేయసి ప్రియురాలు భార్య
ఇష్టక సం ఇటుక ఇటికరాయి
ఇష్టకాపథము సం వట్టివేరు ఇటికలతో గట్టినదారి
ఇష్టగంధము నా గుదోస† సువాసన విణ సుగంధిద్రవ్యము
ఇష్టగోష్ఠ సం ఇష్టాగోష్ఠి
ఇష్టదేవత సం ప్రియదైవము
ఇష్టదైవము సం ఇష్టదేవత
ఇష్టపూర్తము సం ఇష్టాపూర్తము అన్నదానము॰ [వించుట
ఇష్టభోగము సం కోరిన సౌఖ్యములనుభ
ఇష్టము సం యజ్ఞము, యజ్ఞములో చేసెడి హోమదానాదిక్రియ సంస్కారము ఇటిక ధర్మకార్యము ప్రియము ఆత్మ బ్రహ్మము ఆముదము† విణ ప్రియమైనది పూజింపఁబడినది కోరఁబడినది సమ్మతము
ఇష్టలింగము సం విణ ఆరాధ్యులర్పించు త్రివిధలింగములలో నొకటి త్రివిధలింగములు—ఇష్టలింగము భావలింగము ప్రాణలింగము
ఇష్టసఖుడు సం ప్రియస్నేహితుడు
ఇష్టాగోష్ఠి సం ప్రియముగా స్నేహితులతో చేయు నిచ్ఛాప్రసంగము
ఇష్టాపూర్తము సం యాగాది రూపమగు శ్రౌతకర్మము వాపికూపతటాకాది రూపమగు స్మార్తకర్మము
ఇష్టి సం యజ్ఞము ఇచ్ఛ
ఇష్టిక సం ఇటిక
ఇష్టుడు సం ఆప్తుఁడు చెలికాఁడు విణ ప్రియమైనవాఁడు
ఇష్వాసనము సం విల్లు అమ్ములపొది
ఇష్వాసుడు సం విలుకాఁడు
ఇసిడిలు అ క్రి విసుగు
ఇసిరో అవ్య ఇసీ
ఇసిఱింతయు బ చలనము
ఇసిఱింతయువాఱు అ క్రి చలించు అదరు
ఇసీ అవ్య నిందించుటను తెలిపెడిని
ఇసుక ఒ టితో నొకటి యంటని పొడినూకలవంటి మట్టిదినుసు సమూహవాచకమైన సికత
ఇసుకదానరి ఒకకూర†
ఇసుకదిన్నియ } ఇసుకదిబ్బ పులినము
ఇసుకదిన్నె } ఇసుకదిబ్బ పులినము
ఇసుకదొందు ఒకచేఁప

ఇసుకపులకండము కండచక్కెర
ఇసుకబేలు ఒకతీగ
ఇసుకమ్రాను ఉలిమిరి†
ఇసుమంతలు స్వల్పపరిమాణము
ఇసుము ఇసుక వాలుక రూ ఇస్మ్రు
ఇసుళ్లు బ రెక్కచెదలు
ఇస్క్రూ ఇం మరమేకు
ఇస్త్రిరీ హిం చిన్న యినుపపెట్టెలో నిప్పులువేసి బట్టలమీద రాచి నునుపు చేయుట
ఇస్తిహారు హిం ప్రకటన
ఇస్తిహారునామా హిం ప్రకటనపత్రిక
ఇస్తువు పొత్తు స్వామ్యము
ఇస్పేటు ఇం చీట్లాటయందలి ఒక కాకితముపేరు
ఇస్సిరో అవ్య ఇసిరో
ఇస్సీ అవ్య ఇసీ విసుగునందలి ధ్వన్యనుకరణము ఇస్సీ ఎంతలుబుట్టె అని
ఇహపరములు సం ఈలోకము మఱియు పరలోకము
ఇహము సం అవ్య ఈలోకము ఈలోకమునందలి సుఖము
ఇహలలాటాక్షుడు సం ఈలోకమందలి శివుడు
ఇహాముత్రఫలము సం ఇహపరలోకములందలి కర్మఫలము
ఇహాముత్రలు సం అవ్య ఇహపరములు
ఇహిహీ నవ్వుటయందలిధ్వన్యనుకరణము అవ్య ఇసీ
ఇళ సం ఇల

## ఈ

ఈ ఎదుటనుండు దానిని దెలుపును స్వప్రకాశము అపరోక్షమునవెడి అర్థమును సూచించును అవ్య ప్రశ్నార్థము ఏరీ నీసాటి వేల్పులుఅని ప్రార్థనార్థకము పోషించుమీ అని
ఈండ్ర ఈడిగ సురాజీవి తాటిచెట్లు మున్నగువానిని గీచి జీవించెడు జాతి
ఈండ్రది ఈండ్రజాతిస్త్రీ
ఈండ్రము పీడనము
ఈండ్రవాడు సురాజీవి
ఈండ్రించు స క్రి ఎడించు
ఈక పక్షియొఱక రూ ఈఁక
ఈకు అ క్రి ఇంకు నిర్జలమగు
ఈగ మక్షిక
ఈగపులి ఈగనుపట్టెడు సాలీడు
ఈగు అ క్రి ప్రవేశించు స క్రి తొలఁగించు పోగొట్టు
ఈపే ఊచ
ఈజేటి ఇంజేటి
ఈటియ ఈఁటె
ఈటె ప్రాసము కుంతాయుధము
ఈఁటెకాడు ఈటె ఆయుధముగాఁగలవాడు కౌంతికుడు
ఈడు కలవాడు అనెడి అర్థమునందు వచ్చెడి ఒక పుం ప్రత్యయము
ఈత తరణము ఈదుట పశ్వాదులు ఈనుట
ఈఁతకల్లు ఈతచెట్టుకల్లు
ఈఁతకాఁడు ఈదువాడు తర్త
ఈతకాయ ఈఁదుటకు సహాయమగు సొఱకాయ పరూషీఫలము
ఈతకొట్టు అ క్రి ఈదు తరించు
ఈతచెట్టు ఈదు పరూషి ఖర్జూరిక†
ఈతబెల్లము ఈతకల్లుతో వండినబెల్లము
ఈద, ఈదర } చలిగాలి అత్యంత శీతల వాయువు
ఈదాడు గిఱకతాటిచెట్టు
ఈదు పరూషి ఈతచెట్టు గాలి అ క్రి ఈతకొట్టు స క్రి దాఁటు తరించు

ఈదులాడు అ క్రి ఈతకొట్టు క్రీలాడు
ఈకువ తడి ఆర్ద్రిత
ఈకె స ఈమె ఈస్త్రీ
ఈకొను స క్రి ఈయకొను
ఈకోలు ఈయకోలు
ఈక్ష సం దృష్టి
ఈక్షణము సం కన్ను చూపు చూచుట ఏతత్క్షణము
ఈక్షణిక సం సోదెకత్తె దైవజ్ఞ
ఈక్షించు సం స క్రి చూచు భావించు
ఈక్షిత సం దృష్టి
ఈగడ జాడ పోబడి
ఈగి ఈవి త్యాగము దానము
ఈగికాడు విశే ఈవికాడు త్యాగి
ఈగిమ్రాను ఈవిమ్రాను కల్పవృక్షము
ఈగు అ క్రి ఇగ్గు
ఈచ కాలుసేతుల వంకర
ఈచేపడు అ క్రి కాలుసేతులు వంకరగు
ఈచవోవు అ క్రి ఈచపడు
ఈచు అ క్రి పాడిపసులపాలు పట్టు
ఈమేకపోవు అ క్రి ఆవు చావుదూడ వేయు
ఈటు విశే వ్యర్థము శూన్యము
ఈటువోవు అ క్రి వ్యర్థమగు శూన్యమగు
ఈట్టు సం ఈశ్వరుడు
ఈడ ఒక ఎఱ్ఱకిత్తిలి పారేవతము† అవ్వ ఇక్కడ
ఈడవోవు అ క్రి వెనదీయు
ఈడము ఈళము లంక సింహళద్వీపము
ఈడముపేట సింహళద్వీప వాసులుండెడి పేట
ఈడాడు స క్రి మార్కొను
ఈడిక గడ్డిమున్నగువి తెచ్చెడి బండి పరమువంటిఒకపనిముట్టు కంపతోడుగు
ఈడిగ ఈంద్ర రూ ఈడిగె
ఈడిగది ఈడిగజాతి స్త్రీ
ఈడిగవాడు ఈడిగజాతివాడు
ఈడిగిలబడు అ క్రి భయాదులచే రానని మొండికేసికొని కూర్చుండు
ఈడిగిల్లు అ క్రి ఈడిగిలబడు
ఈడితము సం విశే స్తుతింప బడినది
ఈడు ప్రాయము యౌవనము విశే సమానము అ క్రి చాగు జాలు స కి ఎదుకు
ఈడుచే ప్రే తిగుచు ఆకర్షించు
ఈడుపడు అ క్రి సమానమగు
ఈడువు ఆకర్షణము విలంబనము, గోడదరికి బ బుగడల గొలుసు
ఈడుముంత పాలుపిదుక పాత్రము
ఈడె ఈడ పారేవతము†
ఈడేఱు అ క్రి యౌవనవతియగు వర్ధిల్లు నెఱవేఱు సఫలమగు
ఈడ్గిలబడు అ క్రి ఈడిగిలబడు
ఈడ్చు స క్రి లాగు
ఈడ్యము సం విశే పొగడదగినది
ఈతడు స ఇతడు ఈపురుషుడు
ఈతగాడు స ఇతడు స్వార్థమున కాడు
ఈతల ఈవలి ప్రదేశము
ఈతి సం అతివృష్టి మొ॥ వడీతులు—గాన వఱపు ఎలు చిలుక మిడుత చేరువరాజు దేశోపద్రవము ఊరు విడిచి పోవుట
ఈదృక్కు / ఈదృక్షము / ఈదృశము } సం విశే ఇట్టిది ఇటువంటిది
ఈదృశి సం ఇటువంటి యాడుది
ఈదృశుడు సం విశే ఇటువంటివాడు
ఈన చీపురుపుల్ల ఈనె
ఈనరాని పూర్ణముగా పండని వడ్లరాశి
ఈనాము ఇనాము
ఈనిక (పశువులు ఈనుట ఈత
ఈనికయావు ఈనుకట్టియావు
ఈనియ ఈనె
ఈను స క్రి పశ్వాదులు ప్రసవించు కలిగించు చేసుఈను
ఈనె ఆకులనరము చీపురుపుల్ల
ఈనెగాజులు ? బాలికాక్రీడావిశేషము
ఈపు తలయందుండెడుఈరు లిక్షు
ఈపె స ఈమె ఈస్త్రీ
ఈప్స సం ఇచ్ఛ కోరిక
ఈప్సితము సం కోరిక విశే కోరబడినది
ఈబరి విశే నిష్ప్రయోజకుడు

ఈబరిగొట్టు విణ ఈబరి
ఈబిడ స ఈమె రూ ఈబిడె
ఈమిరి తడి ఆర్ద్రిత
ఈము ఇవము
ఈమె స ఈ పూజ్యురాలు
ఈయ అపేక్ష
ఈయక ఈస్త్రీ రూ ఈయప ఈయమ
ఈయకొను స క్రి అంగీకరించు
ఈయకోలు ఈయకొనుట అంగీకారము
ఈయది స ఇది
ఈయన స ఈతడు
ఈయప ఈయమ
ఈరణము సం ప్రేరణము పోక చాటి
చేల విణ పురికొల్పునది
ఈరము పొదరిల్లు
ఈరస ఈర్ష్య కోపము ద్వేషము
ఈరసము అసూయ ఈర్ష్య
ఈరసించు అ క్రి ఈర్ష్యపడు కోపించు
ద్వేషించు
ఈరాలు స పండ్రెండు
ఈరిక మొలక చిరిక
ఈరిణము సం ఇరిణము
ఈరితము సం విణ చెప్పబడినది
ప్రేరేపింపబడినది త్రోయబడినది
ఈరు మీరు తమరు పేనుగ్రుడ్డు ఈవి
మాంసము వ్యతిరేకార్థకము ఈయ
గనుట విణ అల్పము హీనము వృత్తి
యందు అచ్చు పరమగుచో రెంటికా
దేశము [రూ ఈర్చు
ఈరుచు స క్రి ఈర్పెనతో ఈళ్లను ఈడ్చు
ఈరుపెన ప్రసాధని ఈళ్ళను ఈర్చెడు
దువ్వెన రూ ఈరుపేన
ఈరుబాలు యథేచ్ఛ
ఈరువాలు అసివాలు
ఈరువు ఎఱచి మాంసము
ఈరె పం పెనుచుట్టితీసిన నూలు
ఈరెండ కొంచెపాటి ఎండ
ఈరెలుఁగు హీనస్వరము
ఈరేడు స పదునాలుగు
ఈరేను స పది
ఈరైదు స పది,

ఈర్పెన ఈరుపెన కంకతిక
ఈర్మము సం కుఱుపు గాయము
ఈర్య సం ఈర్ష్య ఆచారము ప్రతాను
ష్ఠానము
ఈర్ష్య సం ఓర్వలేనితనము ఈరస
ఈర్ష్యాళువు సం విణ ఉడుకుఁబోతు
ఈర్ష్యపడు స్వభావముగలవాఁడు
ఈఱతాఱలు బ వక్రము పరుషము,
అఱువుల్గ హెచ్చుతగ్గులు?
ఈఱమి తీగలు మొదలగువానితఱచు
జొంపము విణ తఱచైనది
ఈఱము విణ తఱచు సాంద్రము
ఈల ఒకకూరాకు చిమ్మటకూత గోప
కులు మొదలైనవారి సంగీతధ్వని సిగ్గ
బోయవాఁడు మృగాదులకోసము
పెట్టెడి కూత
ఈలకఱచు స క్రి ఇలకఱచు
ఈలకూఁతలు బ బాలక్రీడా విశేషము
ఈలగ్రద్ద ఒకడేగ విణ లోభి
ఈలపురుగు ఇలకోడి చిమ్మట ఝిల్లిక
ఈలాగు ఈ విధము
ఈలుగు అ క్రి చచ్చు మరణించు
ఈలువు పాతివ్రత్యము ధైర్యము?
ఈల్గు అ క్రి ఈలుగు
ఈవ ఈగ
ఈవరి విణ ఈవికాఁడు త్యాగి
ఈవల ఈప్రక్క ఇటుపిమ్మట
ఈవి త్యాగము దానము
ఈవికాడు విణ త్యాగి
ఈవు ఇయ్యవనుట స నీవు
ఈవులమొదవు కామధేనువు
ఈవులమ్రాను కల్పవృక్షము
ఈవులరతనము చింతామణి
ఈశ సం ఈష
ఈశత్వము సం ఈశిత్వము
ఈశానము సం జ్యోతి [రుఁడు
ఈశానుడు సం శివుడు అష్టమదిక్పాల
ఈశిత సం ఈశిత్వము విణ ఒడయుఁడు
ప్రభువు [నియామకత్వము
ఈశిత్వము సం అష్టసిద్ధులలో నొకటి
ఈశుడు సం రాజు శివుడు

ఈశ్వర సం ఒక సంవత్సరము దుర్గ నియామకురాలు [విశేషము
ఈశ్వరప్రియములు సం బ ధాన్య
ఈశ్వరాగమములు సం బ శైవాగమములు
ఈశ్వరి సం పార్వతీదేవి ఒ ఓషధి†
ఈశ్వరుడు సం ధనవంతుడు ప్రభువు శివుఁడు పరమాత్మ
ఈష సం నాఁగటియేడికోల
ఈషణము సం ఇచ్ఛ
ఈషణాత్రయము సం పెండ్లాము బిడ్డలు ధనము-వీనియందాస పుత్ర విత్త లోకై షణలు [కుంచె ఒక అస్త్రము
ఈషిక సం ఏనుగు కనుగ్రుడ్డు కలము
ఈసడము దూఱు నింద
ఈసడించు అ క్రి రోతపడు కోపించు స క్రి నిందించు
ఈసపట్ట ఒక చేప
ఈసరుడు ఈశ్వరుడు
ఈసు ఈర్ష్య కోపము వైరము
ఈసుకాడు ఉడుకుఁబోతు ఈర్ష్యాళువు
ఈహ సం కోరిక కదక
ఈహమానుడు సం విణ కోరుచున్న వాడు విశేషము
ఈహామృగము సం తోఁడేలు నాటక
ఈహితము సం విణ కోరఁబడినది
ఈహి అవ్య ఇసీ
ఈళము సింహళద్వీపము రూ ఈళాము
ఈళిక సం కత్తిపట చురకత్తి
ఈళితము సం విణ పొగడఁబడినది

# ఉ

ఉ సం విష్ణువు ప్రణవమునందలి ద్వితీయమాత్ర
ఉంకించు అ క్రి పూను యత్నించు
ఉంకు సమ్మతి అ క్రి ఎగురు
ఉంకుటుంగరము వధూవరులు వివాహము చేసికొనుటకు పరస్పరము సమ్మతించి మార్చుకొనెడి ఉంగరము
ఉంకువ ఓలి అల్లుడు కన్యకకై మామకిచ్చెడు ధనము కన్యాశుల్కము
ఉంగ బిడ్డలకు పోసెడి ఉగ్గు
ఉంగరపువ్రేలు చేతి చిటికెన వ్రేలికి ముందు వ్రేలు అనామిక
ఉంగరము వ్రేలి యాభరణము ఊర్మిక
ఉంగిడి నామును ఆముదపాకులను మేయుటచే పశువులకు కలిగెడి ఒక వ్యాధి
ఉంగుటము బొటనవ్రేలు
ఉంగము ఉంగరము
ఉంచు వ్రే ఉనుచు పెట్టు ఉండ జేయు
ఉంచుకొను వ్రే పెట్టుకొను
ఉంఛము సం ఉంఛవృత్తి చోళ్లయొద్దఁగాని చేనుమళ్ళలోఁగాని అక్కడక్కడ పడిన ఒక్కొక్క గింజను ఏఱుకొని జీవించుట
ఉంట ఉండ ఉండుట విణ గుండ్రము
ఉంటగాలము సీసపుగుండు కట్టిన ఒక గాలము
ఉండ మన్ను మొదలైనవానిచే చేయఁబడిన గుళి గోళము విణ గుండ్రము, గుండ్రనిది
ఉండక్రోవి చేతికట్టె లాఠము
ఉండసరియ ఒక ఆయుధము
ఉండి ఒక ప్రత్యయము అవ్య మొదలుకొని అను నర్థమును తెలుపునది
ఉండించు స క్రి ఉండఁజేయు
ఉండు అ క్రి వసించు, వర్తించు శేషించు
ఉండ్ర వెలిచంద్ర†
ఉండ్రము విణ గుండ్రము, గుండ్రనిది

ఉండ్రములు బ ఉండ్రాలు మోదకములు
ఉండ్రన ఉండ్ర†
ఉందురము సం ఎలుక పందికొక్కు
ఉందురువు సం ఎలుక
ఉంపదము సం గుత్తగా వేశ్యనుంచుకొనుట
ఉంబ గోవుల అంభారవము
ఉంబళి } విణ పన్నులేని భూమి
ఉంబళిక } గ్రామము మొ
ఉక్కు ఉమ్మ ఉష్ణము
ఉక్కు ఒట్టు స క్రి వదలు
ఉక్కడగు అ క్రి ఉక్కుచెడు బలహీనమగు చచ్చు
ఉక్కడము విణ గొప్ప
ఉక్కడీడు విణ బంటు శూరుడు
ఉక్కణచు } స క్రి బలహీనము
ఉక్కణగించు } చేయు చంపు రూ ఉక్కడఁచు
ఉక్కణము కావలి
ఉక్కరి విణ శౌర్యవంతుడు
ఉక్కఱు అ క్రి ఉక్కడగు
ఉక్కలుడు విణ ధురంధరుఁడు
ఉక్కళము దండును చుట్టువేసిన కంపకోట శత్రువులెత్తివచ్చుటను తెలిసికొనుటకై ఉంచు కావలి కోవుగము పురాభిముఖమైన రాజమార్గము
ఉక్కిరిబిక్కిరి విణ ఊపిరితిరుగనిది
ఉక్కివము కపటము కుచ్చితము
ఉక్కివుడు విణ కపటి
ఉక్కిన పొడిదగ్గు
ఉక్కిఁడు విణ మూర్ఖుడు
ఉక్కు లోహసారము శరీరబలము శౌర్యము స్థైర్యము అ క్రి చచ్చు నలఁగు
ఉక్కుతిగ వీణె మొదలైనవానికి వేసెడు ఉక్కుతంతి
ఉక్కుతునిము } విణ ధీరుడు శూరుఁడు
కాటిఱేఁడు శ్మశానవాసియగు శివుఁడు.

కాటు. కఱచుట; కఱచిన గాయము; మాఁడి అడుగంటుట.

కాటుక. అంజనము.

కాటుకకొండ } అంజనాద్రి.
కాటుకగుబ్బలి

కాటుకపట్టు. అ. క్రి. నలుపు సాఱు.

కాటుకపిట్ట ఖంజరీటము.

కాటుకరాయి. సౌవీరాంజనము

కాటుకఱేకులపాము. పులిపెంజర.

కాటులాడు. అ. క్రి. కలహించు.

కాటువేవు. అ క్రి. మాఁడి యడుగంటు.

కాటెత్తి. ఒకానొక క్షుద్ర దేవత.

కాటేరి. కాటెత్తి

కాట్రగడ. కంచెకోట.

కాట్రేఁడు రూ. కాటిఱేఁడు.

కాడు. చితి; శ్మశానము; అడవి; నాశము; విస్మృతి.

కాడుచేయు. స. క్రి నాశము చేయు.

కాడుపడు. అ. క్రి. కలఁతపడు; స్మృతి తప్పు; కనఁబడక పోవు. ప్రే. కాడుపఱచు

కాడ్పడు అ. క్రి. రూ. కాడుపడు.

కాణము. ఉలవలు మొదలగు గుఱ్ఱము యొక్క భక్ష్యవిశేషము.

కాణయాచి } చిరకాలవాసస్థానము.
కాణాచి

కాణాదము సం. కణాదఋషి ప్రోక్త న్యాయశాస్త్రము.

కాణి. కాకిణి, డబ్బు.

కాణుఁడు. సం. ఒంటికంటివాఁడు.

కాత. ద్ర. ఆశీరర్థమునందు తద్ధర్మార్థ క్రియల కనుప్రయుక్తమగు శబ్దము.

కాతరిల్లు. ఉత్సహించు.

కాతరుఁడు. సం. విణ. భయపడువాఁడు.

కాతా. హిం. వ్యాపారములో సంబంధము, లెక్క. రూ. ఖాతా.

కాతాళము. కోపము.

కాత్యాయని. సం. పార్వతీదేవి ; సగము వయసు చెల్లి కావిచీరఁగట్టిన విధవ.

కాదంబము. సం. మధురముగా పలికెడి హంస; ధూమ్రవర్ణములైన ముక్కు, కాళ్లు ఱెక్కలును గల హంస; బాణము.

కాదంబరి. సం. ఒకానొక కావ్యము; ఆఁడుకోయిల; గోరువంక; మద్యము; సరస్వతి.

కాదంబిని. సం. మేఘపంక్తి.

కాదా. అవ్య. కదా. [కలుగునది.

కాదాచిత్కము సం. విణ. ఒకానొకప్పుడు

కాదు అవ్య నఞర్థకము, కాకాదు. రూ. కాదే. [పాము.

కాద్రవేయుఁడు సం. కద్రువ కొడుకు,

కాన అడవి. అవ్య. సంబోధనమున అనుప్రయుక్తమగు శబ్దము. ద్ర. కనుక.

కానఁబట్టు. అ. క్రి. కనఁబడు. [ముఖము.

కాననము. సం. అడవి; ఇల్లు; బ్రహ్మ-

కాననిది. గ్రుడ్డిది.

కాననివాఁడు. విణ. గ్రుడ్డివాఁడు.

కాననేఱువులు. సం. బ. అడవి చెఱకులు†

కానపుంజే. అడవికోడి.

కానరానడుగులు గల మేటి. ఉరగము, పాము. రూ. కానరాని కాళ్ళయది.

కానరానిచెక్క. అభిజిన్న క్షత్రము, బొమ్మఱెక్క.

కాని వీసములో నాలుగవ వంతు. అవ్య. వికల్పమును దెల్పును; లెక్కననునర్థమును దెలుపును; పర్యంతార్థకము (పోక కాని తీరదు. ఇచ్చినఁగాని పోఁడు అని).

కానిక. కానుక, ఉపహారము; ఉపాయ నము. రూ. కానికె.

కానికులము. చండాలజాతి.

కానిపించు అ. క్రి. ప్రత్యక్షమగు.

కానిమాట. ఆడరానిమాట, అభిశాపము.

కానివాఁడు. అప్రయోజకుఁడు.

కానీ. అవ్య వెలపించుట (మంచిది కానీ అని); అంగీకారమును దెలుపును; వికల్పార్థకము; అభ్యనుజ్ఞార్థకము. (అది అలాగు కానీ అని). రూ. కాని.

కానీనుఁడు. సం. పెండ్లికాని కన్యకకు పుట్టినవాఁడు (వ్యాసుఁడు, కర్ణుఁడు).

కానీరా. వెలపించెడు మాట.

కాను. చిక్కని మజ్జిగ, నీళ్లుకలియని చల్ల; ఉప్పుగడ్డి†. [ర్థము తెచ్చిన ద్రవ్యము.

కానుక. ఉపాయనము; రాజాది దర్శనా

కానుగు. కరంజము†.

కానుగునూనె. కానుగవిత్తుల నూనె.

కానుపించు. అ. క్రి. అగపడు.

కానుపు. ప్రసూతి;వీక్షణము. రూ. కాన్పు

కాన్క. రూ. కానుక.

కాన్పించు. కనిపించు.

కాపంతము. కుక్కను గట్టెడి కొయ్య.

కాపట్యము. సం. కపటము.

కాపథము. సం. నీటివట్టివేరు;చెడ్డత్రోవ.

కాపరి. రక్షకుఁడు. [రక్షించు.

కాపాడు. అ. క్రి. బాధలు తొలఁగించి

కాపి. ఇం. వ్రాఁతసేర్చుటకు పైన పెట్టు వఱవడి; నకలు. [శాస్త్రము.

కాపిలము. సం. కపిలముని ప్రోక్తసాంఖ్య

కాపిశాయనము. సం. మద్యము, కల్లు.

కాపిశేయము. సం. పిశాచము.

కాపు. ఫలించుట, చెట్టు కాయలు కాచుట; కాపాడుట, సంరక్షణము.

కాపుగడ. రక్షణము.

కాపురుషుఁడు. సం. కుత్సితపురుషుఁడు.

కాపేయము. కృపణత.సం.కపిస్వభావము

కాపోతము. సం. కపోతముల సమూహము

కాప్యకారము. సం. మనసున పాప ముంచి మాటాడుట.

కాఫి. ఇం. ఒక విత్తనము. రూ. కాఫీ.

కామ. తామర మొదలగు వానికాఁడ; గొడుగు మొదలగువాని దండము; మగ గుఱి; చూచుకము; దేనిలోనైనను గ్రుచ్చిన కఱ్ఱ (గొడ్డటికామ అని).

కామంచి. కత్తృణము†; కాకమాచి†.

కామంజిక. కామంచిగడ్డి†.

కామకూటము. సం. వేశ్యాస్నేహము; వేశ్యావిభ్రమము.

కామకేళి. సం. సురతము

కామకోటి. సం. దేవీపీఠ విశేషము.

కామగృహము. సం. ఆఁడుగుఱి.

కామదుఘము } సం. వేలుపుగిడ్డి,
కామధుక్కు } కోరిన వస్తువు లిచ్చెడి
కామధేనువు } వేల్పుటావు.

కామన. సం. ఇచ్ఛ. [గలది; చక్కనిది

కామనము. సం. అశోకము†. విశ. ఇచ్ఛ

కామనుఁడు. సం. విశ. ఇచ్ఛగలవాఁడు; చక్కనివాఁడు.

కామపాలుఁడు. సం. బలరాముఁడు.

కామము. సం. కామ్యము; రేతస్సు; కోరిక. క్రి. విశ. ఇచ్ఛ వచ్చినట్లు.

కామయిత. సం. విశ. కాముకుఁడు.

కామరూపి. సం. కోరిన రూపము ధరించు విద్యాధరాది; ఊసరవెల్లి.

కామల. సం. కామాల.

కామలము సం. కామాల; మరుభూమి; వసంతఋతువు. విశ. కాముకము.

కామలు. బ. చూచుకములు, అంచులు.

కామాంకుశము. సం. నఖము. గోరు.

కామాటము. మోటపని.

కామాటి. విశ. మోటపనిచేయు వాఁడు.

కామాల. నేత్రరోగవిశేషము, పసిరిక.

కామి. సం. ఇచ్ఛ; కాముకుఁడు; జక్కవ; పావురము.

కామిని. సం. ప్రియసంగమమునందు మిక్కిలి యాసగల ఆఁడుది; ఆఁడుది; ఆఁడుజక్కవ; ఆఁడుపావురము; బదనిక†.

కాముఁడు. సం. మన్మథుఁడు, మరుఁడు.

కాముకము. సం. ఇరుగుడు†; తినాసము†. విశ. ఇచ్ఛగలది. [ఆఁడుది.

కాముకి. సం. సంభోగమునందు ఇచ్ఛగల

కాముకుఁడు. సం. విణ. ఇచ్ఛగలవాఁడు; స్త్రీ కాముకఁడు.
కామెల కామాల, పసిరికరోగము.
కామ్యము. సం. అగ్నిహోత్రాది కామ్య కర్మ. విణ. కోరఁదగినది.
కాయ. చెట్టునఁగాచెడు కాయ; కఠిన వస్తు సంస్పర్శముచే హస్తాదులయందు కాచెడు కాయ, కిణము; నేత్రరోగ విశేషము; పొట్టు, తప్పధాన్యము, పెసలు మొదలగువానిపైతోలు, శింబ; జూదమునందలి (అచ్చునట్టి) సారెలోనగు నది; వీణెసొరకాయ; శలాటువు; శాక భేదము†.
కాయకంటి. కుబేరుఁడు.
కాయకన్ను. కాయకాచిన కన్ను.
కాయకన్నెటి. కుబేరుఁడు. [వృత్తి.
కాయకము. జీవనము; జీవనోపాయము,
కాయకూరలు. బ. శలాటుశాకములు†.
కాయజుఁడు. సం. మన్మథుఁడు.
కాయపెండలము. పెండలము దినుసు†.
కాయమానము. సం. పందిరి.
కాయము. బాలింతకిచ్చెడు మందు, సర్వస్వ. సం. శరీరము; సమూహము; స్వభావము; గుఱి. విణ. ఋషిదేవతాకము.
కాయలరాసి. తప్పధాన్యపురాసి.
కాయస్థ. సం ఉసిరిక†; కరక†.
కాయస్థుఁడు. సం. కరణమువాఁడు; పరమాత్ముఁడు.
కాయిక. సం నానాఁటివడ్డి.
కాయికము. అసారము. సం. జబ్బు; పని; వృత్తి. విణ. శరీర సంబంధి.
కాయిరా. హిం. నిర్ణయము, విధి.
కాయిలా. హిం. విణ. ఆరోగ్యములేని.
కాయు. అ.క్రి. ఎండ వెన్నెల మొదలగు నది ప్రకాశించు.
కాయువు, కాయ్వు } అనురాగము; కాంక్ష.
కార సం. చెఱ, చెఱసాల; దూతిక; వీణె కరివె; సువర్ణకారిక.
కారండవము సం. కన్నెలేడిపక్షి. [వాది
కారంధమి, సం, కంచు పనివాఁడు; రస
కారంభ. సం. ప్రేంకణము†. [చేయునది.
కారకము. సం. కర్మాది షట్కము. విణ.
కారకసివింద. కసింద†.
కారగ్గి. దావానలము.
కారడుగు. రెండవకారు; అల్పధాన్యము.
కారణ. సం. యాతన. [వధము.
కారణము. సం. హేతువు; కొలుముట్టు;
కారణికుఁడు. సం. విణ. పరీక్షకుఁడు.
కారపుఁజెక్క. ద్రాక్షాత్వక్క.
కారపుఁబడుగు. గట్టినూలి పడుగు.
కారపుమన్ను. ఊషరమృత్తిక, కారము.
కారము. కటురసము, ఆఱు రుచులలో నొకటి; చవుడు; నూలు తడిపెడి ఒకానొక ద్రవద్రవ్యము; బిడ్డలకుఁ బోసెడి మందు. సం. కప్పము; నిశ్చయము; మంచుకొండ; యత్నము; వధము.
కారయిత. సం. విణ. చేయించువాఁడు.
కారవల్లి. సం. కాఁకరతీఁగ†.
కారవి. సం. ఇంగువప్రమాను†; ఓమము†; నల్లజీలకఱ్ఱ†; సదాప†.
కారవెల్లము. సం. కాఁకర†.
కారాకు. పండుటాకు, జీర్ణపర్ణము.
కారాకూరము. విణ. కలఁగినది.
కారాట వ్యాప్తి.
కారామల్లు. బ. తెల్ల అలచందలు†.
కారించు. సం. స.క్రి. బాధపెట్టు.
కారిక. సం. సూత్రాది వివరణశ్లోకము; యాతన; చేయుట; మంగలి మొదలగు వాని పని; నట్టువుని పెండ్లాము.
కారికము. విణ. చలువచేయని క్రొత్త వస్త్రము, అనాహతము.
కారిజేము. కడుపులో నీరుతిత్తి క్రింద నుండెడు మాంసఖండవిశేషము.
కారిత. సం. అప్పుతీసికొన్నవాఁడు తన అక్కఱకొలఁదిని తానుగా ఏర్పఱచుకొన్న వడ్డి, ఒడఁబాటువడ్డి.
కారియ కృష్ణవర్ణము; బాధ.
కారియము. కార్యము.
కారీషము. సం. కరీషముల సమూహము.
కారు. అడవి; ఎండకాలమున చల్లెడు వరిధాన్యము; ముదిమి; నస; చాడు;

కాలము; వర్ష కాలము; జ్యేష్ఠమాసము మొదలు నాలుగేసి నెలల కాలము; నలుపు; పట్టుకారు, సందంశము; కృష్ణవర్ణము; చాటిసేల; ఉప్పన. విణ. ముదురు; జీర్ణము. బ. నిషేధార్థకము (రిపులు కారు అని).
కారుకంద. వనశురణ†.
కారుకొను. అ. క్రి. నల్లఁబాఱు.
కారుకొమ్ముమెకము. దుప్పి.
కారుకొట్టి (ల్లి). కాకోలి†.
కారుకోడి. అడవికోడి.
కారుఖానా. హిం. పనిచేయుస్థలము.
కారుగచ్చ. అవల్గుజము†.
కారుచిచ్చు. దావాగ్ని.
కారుచు. క్రి. కాఁడించు.
కారుచేనము. శణపుష్పిక†.
కారుణికుఁడు. సం. విణ. కనికరము గలవాఁడు, కృపాళువు.
కారుణ్యము. సం. కనికరము, దయ.
కారుదున్న. అడవిదున్న.
కారుసిల్లు. బ. క్షారోదకము.
కారునువ్వు } జర్తిలము†.
కారునూవు }
కారుపెసర. ముద్గపర్ణి†.
కారుపోఁక. శైలపూగము†. [మహిషము.
కారుపోతు. అడవిదున్న, కాసరము, వన
కారుబుడమ. తీవ్రగంధము†.
కారుమినుము. మాషపర్ణి†.
కారుమునగ. వనశిగ్రువు†.
కారుమొసలి. నక్రవిశేషము.
కారువు. సం. కాసెవాఁడు; విశ్వకర్మ. విణ. శిల్పి; చేయువాఁడు.
కారూరు. అడవిపల్లె.
కారె. క్షారతృణము.
కారెనుపోతు. అడవిదున్న.
కారెము. మళ్లకునీళ్లెత్తెడు తాటిదోనె.
కారేలకి. ఏలాపర్ణి†.
కారోత్తమము. సం. కల్లుతేట
కార్కరకము. సం. పాలనురుఁగు.
కార్కశ్యము. సం. కఱుకుఁదనము.
కార్కొను. అ. క్రి. నల్లఁబాఱు; సందడించు
కార్చిచ్చు. కారుచిచ్చు.
కార్చు క్రి. కారుచు; కాఱుచు.
కార్జము. కాలిజము.
కార్తవీర్యుఁడు. సం. కార్తవీర్యార్జునుఁడు
కార్తస్వరము సం. బంగారము.
కార్తాంతికుఁడు. సం. జోస్యుఁడు.
కార్తికము. సం కార్తికమాసము.
కార్తికములు. బ. వడ్లలో భేదము†.
కార్తికికము. సం. కార్తిక మాసము.
కార్తికేయుఁడు. సం కుమారస్వామి.
కార్తె కృత్తికానక్షత్రము; సూర్యుఁడుండు నక్షత్రము.
కార్పటికుఁడు. సం. తీర్థమును మోసికొని పోయెడు బాటసారి; కోమటి.?
కార్పణ్యము. సం. లోభము; అజ్ఞానము; దైన్యము. [నేయఁబడిన చీర మొ.
కార్పాసము. సం. ప్రత్తి. విణ. నూలిచేత
కార్పాసి. సం. ప్రత్తి చెట్టు†.
కార్భారి. కార్యకర్త.
కార్బీఱ అడవి బీఱ†.
కార్మణము. సం. చిల్లంగి, మూలికచేత చేసెడి ఉచ్చాటనాది క్రియ. విణ. నెఱవేఱుదాఁక పని చేయునది.
కార్ముఁడు. సం. విణ. కర్మశీలుఁడు.
కార్ముకము. సం. విల్లు; వెదురు. [నేర్పరి
కార్ముకుఁడు. సం. విణ. పనియందు
కార్మునగ. కారుమునగ†.
కార్యదర్శి. సం పనిని నిర్వహించువాఁడు
కార్యధార. సం. విణ. కార్యము చేయు విధానము. [జనము.
కార్యము. సం పని; హేతువు; ప్రయో
కార్యాలయము. సం. ఆఫీసు.
కార్శ్యము. సం. మద్ది†.
కార్షాపణము. సం. పదియాఱుపణముల యెత్తు; కర్షమెత్తు వెండిటంకము.
కార్షికము. సం. కర్షమెత్తు వెండిటంకము.
కార్షుఁడు. సం. దున్నుకొని బ్రదుకువాఁడు; కాఁపువాఁడు.
కార్ష్ణి. సం. మన్మథుఁడు; శుకుఁడు; ప్రద్యుమ్నుఁడు; పిల్లపీఁచు†.
కార్ష్యము. సం. మద్ది†.

కాఱడవి. దట్టమైన అడవి.
కాఱియ. కంపు; కష్టము; బాధ.
కాఱియపడు. అ. క్రి. యాతనపడు.
కాఱియపెట్టు. స. క్రి. యాతనపఱచు.
కాఱు. అజ్ఞానము; కట్టు. విణ. సాంద్రము. అ. క్రి. నీరుకాఱు; స్రవించు; రాలు. బ. అనృతవచనము; వ్యర్థ వచనము; పరుష వచనము; బహువచనార్థకము (వేరుకకాఱు, తెక్కలికాఱులని)
కాఱుకొను. అ. క్రి. సందడించు; క్రమ్ముకొను
కాఱుకోడి. పా. చివేటాడు నొకపక్షి.
కాఱుచు. ప్రే. కాఱఁజేయు.
కాఱొడ్డెము. పరుషోక్తి.
కాల. సం. కలిగొట్టు†; నల్లజిలకఱ†; నల్లతెగడ†; నీలి†; మంజిటి†.
కాలకంఠము. సం. పిచ్చుక; నెమలి; కాటుకపిట్ట; కూకురుగుండఁగి; శేఁగిస†.
కాలకంఠిక. సం పెద్దమ్మ.
కాలకంఠుఁడు. సం శివుఁడు.
కాలకము. సం. పుట్టమచ్చ.
కాలకాలుఁడు. సం. శివుఁడు.
కాలకూటము సం. సముద్రములో పుట్టిన ఒక విషము.
కాలక్రుద్ధుఁడు. సం. యముఁడు.
కాలక్షేపము సం. కాలమును వెళ్లఁబుచ్చుట
కాలఖండము. సం. కాలిజము.
కాలగోచరుఁడు. సం. మరణించినవాఁడు
కాలఘ్నము. సం. కోడి; కోయిల.
కాలజ్ఞుఁడు. సం. జ్ఞానవంతుఁడు; జోస్యుఁడు. [రించిన గ్రామము.
కాలటి. శ్రీ శంకర భగవత్పాదు లవత
కాలటుక. కుండలుంచుటకై రెండు మొనలు ఇరుప్రక్కల గోడలయందు పొడిగి ఊఁతగా కాల్లుఉంచి అడ్డముగా అమర్చిన ద్రాను.
కాలధర్మము. సం మరణము
కాలపత్రి. గచ్చ†.
కాలపృష్ఠము. సం. కర్ణుని విల్లు; విల్లు; ఒక ఇఱ్ఱి; గాపులుఁగు. [వర్ణము.
కాలము. సం. తఱి. సమయము; కృష్ణ
కాలమేషి. సం. కారుగచ్చ†.
కాలమేషిక. సం. నల్లతెగడ†; మంజిటి†.
కాలయాపన. సం. కాలవిలంబము,జాగు.
కాలరి కాలిబంటు; నడచువాఁడిచ్చెడి పన్ను; దూత. [కాలారివాఁడు.
కాలరివాఁడు. దారి నడచువాఁడు. రూ.
కాలరు ఇం. చొక్కామెడపట్టి.
కాలశాకము. సం. కతివేము†.
కాలశేయము. సం. గోరసము, చల్ల.
కాలసూత్రము. సం. ఒక నరకము.
కాలస్కంధము. సం. చీఁకటిమ్రాను†; తుమికి†; శేఁగిస†.
కాలస్థాలి. సం. కలిగొట్టు†.
కాలాంతకుఁడు. సం. శివుఁడు.
కాలానుసార్యము. సం. ఇగురుడు†; నల్ల అగరు†; తాతిపువ్వు†.
కాలాయసము. సం. ఇనుము.
కాలారి. జనులమీఁద జనుచేయు పన్ను.
కాలికంచెము అందలములు.
కాలిక. సం. కాళిక; ద్రౌపది; బొగ్గు; నలుపు; చీఁకటి; అఁడుకాకి; నూఁగారు; పొగమంచు; బంగారునందలి దోషము; మద్యము; శ్రోత్రము; మబ్బు; మబ్బుగుంపు; వైవర్ణ్యము; నెలవడ్డి; జటామాంసి†; తెలుకొండి†; పొట్లి†.
కాలిడు. అ. క్రి. చొచ్చు, ప్రవేశించు.
కాలిత్రోవ } ఒకఁడు నడచి పోఁదగిన
కాలిదారి } మార్గము, ఏకపది.
కాలినడ. పాదాచారము.
కాలిపాదువ. మల్లయుద్ధములోని మెలఁకువ
కాలిపుట్టువు. పాదజుఁడు; శూద్రుఁడు.
కాలిబంటు. పదాతి [యంత్రము.
కాలిబోను. మృగములను బట్టు కూట
కాలియ. పిశాచము.
కాలిచి. సం. న్యాయ విచారణ స్థలము.
కాలీయము. సం. నల్లఅగరు†. విణ. కాల సంబంధి.
కాలు. పాదము; పాతిక. నాల్గవ వంతు; మంచపుకోడు మొ॥ అ. క్రి. దగ్ధమగు.
కాలుఁడు. సం. యముఁడు; శనైశ్చరుఁడు; శివుఁడు. [కాలుకొలుపు.
కాలుకొను. స. క్రి. కాలూఁదు. ప్రే.

కాలుగడియ. పాతిక గడియ.
కాలుగిద్ద. గిద్దలో పాల్గవ వంతు.
కాలుచు. ప్రే. కాలఁజేయు, దహించు
కాలుదివియ. కాగడా.
కాలుద్రవ్వు. అ. క్రి. కారణము లేక యుద్ధమునకు యత్నించు; కాలితో నేలను త్రవ్వు. [వివాహమగు.
కాలుద్రొక్కు. వివాహము. అ క్రి కదియు;
కాలుపు. కాల్పుట, దహనము.
కాలుబలము. మి. కాలితో నడచు సేన, పదాతి సేన. రూ. కాల్బలము.
కాలుమడి. మూత్రము. [చేయు.
కాలుమడుచు. అ క్రి. మూత్ర విసర్జనము
కాలుమానిసి. పదాతి.
కాలువ. నీరు నిలిచిన ఊరదరి పల్లము; నీళ్లు పాఱుటకు త్రవ్విన మార్గము, కుల్య; పరంపర.
కాలువురు బ కాల్వురు. కాలిబంట్లు.
కాలుష్యము. సం. కలఁక.
కాలుసేతులు. బ. పాణిపాదము.
కాలేజి } ఇం. కళాశాల.
కాలేజీ }
కాలేయకము సం. గంధకాష్ఠవిశేషము; మ్రానిపసుపు†; కస్తూరిపసుపు†.
కాలేయము. సం. కాలిజము. [రాక్షసులు.
కాలేయులు. సం. బ. కాలకేయులనెడి
కాల్కొను కాలుకొను.
కాల్చు. స. క్రి. దగ్ధముచేయు.
కాల్ద్రవ్వు. కాలుద్రవ్వు.
కాల్ద్రొక్కు. కాలుద్రొక్కు.
కాల్నడ. కాలినడ.
కాల్పించు. స. క్రి. దహింపఁజేయు.
కాల్బంటు. పదాతి.
కాల్మడి. కాలుమడి.
కాల్మడుచు. కాలుమడుచు.
కాల్యకము. సం. కచోరము†.
కాల్యకరణీయము. సం. ప్రాతఃకాలమున చేయఁదగినపని.
కాల్యము. సం. కల్యము, ప్రాతఃకాలము; కచోరము†. విణ. ఆయాకాలమునకు సంబంధించినది.

కాల్వ. కాలువ.
కాల్వురు. బ. పదాతులు.
కావంచి. కామంచి†. [సమూహము.
కావచికము. సం. కవచము తొడిగినవారి
కావటి సం. కావడి.
కావడి. వివధము, నీళ్లు మొదలైనవి మోసికొని వచ్చుటకై రెండు కొనలయందును ఉట్లు అమర్చిన బద్ద.
కావడించు. స. క్రి. కావడియందు ఎత్తు.
కావడిచేఱులు. ఉట్లత్రాళ్లు.
కావడిబద్ద. విహంగిక
కావడిమట్లు. బ. ఉట్లయడుగులు.
కావడియుట్లు. బ. శిక్యములు.
కావరము. క్రొవ్వు, మదము.
కావరి. ధూర్తుఁడు.
కావరించు. అ. క్రి. క్రొవ్వు, మదించు.
కావరితనము. ధూర్తత్వము.
కావరుఁడు. విణ. దుర్మదుఁడు.
కావలము. పాపము; మదము.
కావలయు అ. క్రి. అవశ్యకమగు; అపేక్ష్యమగు; అగు
కావలి. రక్షణము.
కావలికాఁడు. కొత్వాలు. విణ రక్షకుఁడు.
కావలిబొట్టు. బిడ్డలకు రక్షగానుంచెడు నల్లని తిలకము.
కావలుఁడు. మత్తుఁడు.
కావా } గుఱ్ఱము నుడితిరుగుట, అశ్వ
కావాకదము } మండలాకారగతి.
కావారి. ఆకులగొడుగు.
కావి. ఎఱుపు; కాషాయ వస్త్రము.
కావించు ప్రే. కాఁజేయు; చేయించు.
కావిగాను. అ. క్రి. ఎఱ్ఱనగు.
కావిగోఁచిదారి }
కావితాలుపు } సంన్యాసి.
కావిబట్టలసామి }
కావిరి. నలుపు, పొగ లేకయే పొగవలె ముంచుకొనునది.
కావిరిబొట్టు. కావలిబొట్టు.
కావిఱాయి. ఎఱ్ఱనిమద్దఱాయి, జేగురుఱాయి, రక్తవర్ణపర్వతధాతువు.
కావు. అఱచుట ఏడ్చుట మొదలగు వాని

యందగు ధ్వన్యనుకరణము; పాఁతఱ మొదలగు వానిపైకప్పు; కావలిబొట్టు; బొట్టు.
కావుట. అగుట.
కావుత. ద్ర. కాత, అగుత.
కావున. ద్ర. కనుక, హేతువును దెలుపునది
కావుపాఁతఱ. ధాన్యముం చెడికుంట.
కావులు. బ. యతికాటీలు.
కావులుగలాఁడు. సంన్యాసి.
కావేరి. సం ఒకనది; పసుపు; వెలయాలు.
కావేషము. గ్రా. ద్వేషము, పగ.
కావ్యము. కవిరచించిన గ్రంథము; కబ్బము. (పంచ కావ్యములు — రఘువంశము, కుమారసంభవము, మేఘసందేశము, భారవి, మాఘము.)
కావ్యుఁడు. సం. శుక్రుఁడు; కవి, కావ్యకర్త
కాశము. సం. రెల్లు; ఒక దేశము.
కాశి. సం. ఒకమోక్షపురి, వారణాసీ క్షేత్రము.
కాశ్మరి
కాశ్మర్యము } సం గుమ్ముడు†.
కాశ్మీరజన్మము. సం. కుంకుమపువ్వు.
కాశ్మీరము సం. కుంకుమము, కుంకుమపువ్వు†; మెట్టతామరదుంప; 56 దేశములలో నొకటి.
కాశ్యపి. సం. భూమి; అనూరుఁడు. [గలది.
కాషాయము. సం. కావిబట్ట; కావిరంగు
కాష్ఠ. సం. దిక్కు; పదునెనిమిది రెప్పపాట్లకాలము; మేర; మ్రానిపసుపు†; అతిశయము.
కాష్ఠతక్షుఁడు. సం వడ్లవాఁడు.
కాష్ఠపాటలి. సం. తెల్ల కలిగొట్టు†.
కాష్ఠము. సం. కట్టె, కట్ట.
కాష్ఠీల. సం. కదళి†
కాస. కాసె.
కాసంత. స్వల్పము.
కాసమర్దము. సం. కసింద†.
కాసము. సం. దగ్గు
కాసర. ఒక చెట్టు† (కాసరకాయలు).
కాసరము. సం. దున్నపోతు.
కాసరవడ్లు. బ. శాలిధాన్య విశేషము.
కాసరవరుగు. ఎండఁ బెట్టిన కాసరకాయలు.
కాసా. దాసీపుత్రుఁడు.
కాసారము. సం. కొలను, మడుగు.
కాసించు. స. క్రి. కాసెగా కట్టు.
కాసియ. కాసె.
కాసీఁడు. ఔసి పనివాఁడు.
కాసీనము. సం. మైలుతుత్తము
కాసు. టోలి, దుగ్గానిలో సాల్గవ (పదవ) భాగము; ధనము; ఒక బంగారు నాణెము
కాసువు. సం. శక్తి - ఆయుధము.
కాసూధరుఁడు సం కుమారస్వామి.
కాసె. ఔయి తొలుచు పని; కచ్చ; దట్టి. రూ. కాసియ.
కాసెకోక. లాగుమీఁద కట్టుకొనెడి దట్టి.
కాసెనిల్కడ. మల్లబంధ విశేషము. [కము.
కాసెయులి. ఔయి తొలిచెడు ఉలి; టంకము.
కాసెవాఁడు. అశ్మకుట్టుఁడు, ఔసి పని చేయువాఁడు; శిల్పకారుఁడు, వ్యావహారిక స్త్రీ శూద్రజాతుఁడు; దేవాలయ శిలా దారు కర్మోపజీవి.
కాసెవోయు. అ. క్రి. వస్త్రమును గోఁచివలె వెనుక చెక్కు. [అచ్చర.
కాహళ. సం. కాళె, వాద్యవిశేషము; ఒక
కాహళము సం. కోడి; సద్దు. విశే. అసభ్యము; ఎండినది; పెద్దది; పెల్లయినది.
కాహళి. సం. కాళె; యువతి.
కాహళిక. సం. కాహళవాద్యము.
కాహళికుఁడు. కాళె ఊఁదువాఁడు.
కాళంజి. తమ్మపడిగము.
కాళయుక్త. సం. ఒక సంవత్సరము.
కాళాంజి. కాళంజి. [షము.
కాళి. సం. పార్వతీదేవి, దేవీమూర్తి విశే
కాళింగము. సం. ఏనుఁగు; నేలగుమ్మడి†.
కాళింగి. సం. పుచ్చ†.
కాళింగుఁడు. సం. ఒక సర్పము.
కాళింది. సం. యమునానది.
కాళిందీభేదనుఁడు. సం. బలరాముఁడు.
కాళిక. సం. కాళి; నలుపు; కాలిక.
కాళియ. కాహళి.
కాళియుఁడు. సం. ఒక సర్పము.

కాళె. కాహళావాద్యము. [భాగము.
కాళ్లకడ. మంచమున పాదములుంచెడి
కాళ్లకడియములు. బ. హంసకములు.
కాళ్లగొలుసులు బ. రశనలు ?
కాళ్లగ్రుచ్చు. స. క్రి. తన్ను.
కాళ్లచేనడచు. స. క్రి. కాళ్లనగ్రుమ్ము.
కాళ్లజెట్టి. అధారిక, ఒక విప్రక్రమి.
కాళ్లనుగ్రుమ్ము. స. క్రి. తన్ను.
కాళ్లు. బ. పాదములు.

## కి

కి. షష్ఠీవిభక్తియందువచ్చెడిప్రత్యయము.
కింక. కోపము; పశువులను మేఁకలను చంపెడు ఒక వ్యాధి.
కింకరి. సం. దాసి.
కింకరుఁడు. సం. బంటు, జీతగాఁడు.
కింకిణి. సం. గజ్జె, చిఱుగంట.
కింకిరాట(త)ము. సం. కోయిల; చిలుక; పచ్చగోరింట†; అశోకము†.
కింకిరాతుఁడు. సం. మన్మథుఁడు.
కింకిరి. కోపము; రోఁత, అపవాదము.
కింకిరిపడు. అ. క్రి. కోపగిల్లు, కోపించు; రోఁతపడు.
కింకిరిపాటు. కోపపడుట; రోఁతపడుట.
కింగిరి. విశే. అల్పము.
కించిత్తు. సం. అవ్య. ఇంచుక.
కించిద్విలగ్న. సం. కొంచెము (సన్నపు) నడుముగలస్త్రీ.
కించిలికము. సం. ఎఱ్ఱ.
కించులుకము. సం. ఎఱ్ఱ; మీఁదిగాలి.?
కించే. విశే. అల్పుఁడు.
కింజ. సం. వింటినారిమ్రోఁత.
కింజల్కము. సం. కేసరము, అకసువు.
కింజుఁడు. సం. విశే. వ్యర్థజన్ముఁడు.
కింనరుఁడు. సం. కిన్నరుఁడు.
కింనరేశుఁడు. కుబేరుఁడు
కింపచానుఁడు. సం. విశే. లోభి.
కింపచుఁడు. సం విశే. లోభి, పిసినిగొట్టు
కింపాకము. సం. కంబీరము†.
కింపాకుఁడు. సం. విశే. మూఢుఁడు నిరర్థకుఁడు.
కింపురుషము. భారతాది వర్షములలో నొకటి.
కింపురుషుఁడు. సం. కిన్నరుఁడు.
కింవదంతి. సం. లోకప్రవాదము, జనులాడుకొనమాట, వానుడి. [రాపులుఁగు.
కింశారువు. సం. బాణము; వరిముల్లు;
కింశుక. సం. మూసేరు†.
కింశుకము. సం. మోదుగ†.
కింస్తుఘ్నము సం. ఒక కరణము. [ణము
కిక(కా)కిక. నవ్వుటయందగు ధ్వన్యనుకర
కికి. సం. చాషము, పాలపిట్ట.
కికింకిరి. కోపవికారము; అసహ్యము.
కికీదివి. స. పాలపిట్ట.
కికురించు. స. క్రి. వంచించు; లాలించు.
కికురింత. వంచన; వంచనకరణము; కికురింపు.
కికురు. వంచన.
కికురువెట్టు. స. క్రి. వంచించు.
కికురుపొడుచు. స. క్రి. వంచించు.
కిక్కనగడ్డి. క్రోవివంటి నడతృణము†.
కిక్కురించు. స. క్రి కికురించు.
కిక్కురింత. కికురింత.
కిక్కురు. కికురు.
కిక్కురువెట్టు. స. క్రి. కికురు వెట్టు
కిక్కెస. మిక్కిలి కదియిక.
కిఖి. సం. కొంక నక్క, చిన్న నక్క.
కిగ్గాసి. విశే. అంబేద. [న్న విశేషము.
కిచిడీ. నానావస్తువులు చేర్చియుండిన చిత్రా
కిచకిచ పక్షులు మొదలగువాని కూఁత యందగు ధ్వన్యనుకరణము
కిచకిచ కొట్టు. అ. క్రి. కూయు.
కిచ్చడి. కిచిడీ [యందగుధ్వన్యనుకరణము
కిటకిట వీణె మొదలగువానిబిరడత్రిప్పుట
కిటకిటలాడు. అ. క్రి. క్రిక్కిఱియు.
కిటి. సం. పంది, వరాహము.
కిటికి(కీ). గవాక్షము.
కిటికిటి. గవాక్షము; దిడ్డివాకిలి
కిటుకు. కపటము; మర్మము.
కిట్టము. సం. మలసామాన్యము.
కిట్టికోల. ఇఱికించుటకుగా నొక తట్టు కొనలఁజేర్చి కట్టిన చిన్నకోలలతో నేర్పఱపఁబడిన సాధనము

కిట్టిమము. సం. ఉప్పునీళ్లు. [కూలమగు.
కిట్టు. అ. క్రి. స. క్రి. సమీపించు; అను
కిణము. సం. కఠిన వస్తు సంస్పర్శముచేఁ గాని వింటినారి మొదలగువాని ఒరయిక చేఁగాని కాఁచెడి కాయ.
కిణిహి. సం. ఉత్తరేను†; తెల్లగిలిజ†.
కిణ్వము. సం. పాపము; సురాబీజము.
కిత. దేవతార్పణమునకై కళ్లమున నొక దసఁబోసెడు మూఁడుదోసిళ్ల రాశి.
కితవము. సం. ఉమ్మెత్త†.
కితవుఁడు. సం. జూదరి విణ మోసకాఁడు
కితాబు. హిం. బిరుదు; పుస్తకము.
కిత్త. చేతవాచేతనాగ్ని.
కిత్తనార. చాఁగనార, మోఁటుగుడ్డ.
కిత్తలి. ఒక నారింజ, నాదేయి†.
కిత్తి. కిత్త.
కిదుకు. అ. క్రి. బిడ్డలు నిద్రలేచునపుడు ఆలస్యముచే నొకవిధముగా మూలుగు; తల్లిదండ్రులు మొదలగువారిని ఏదేని కావలెనని పీడించుచున్నప్పుడు బిడ్డలు ఒకవిధముగా మూలుగు.
కినియు. అ. క్రి. కోపించు; సమీపించు.
కినుక. అలుక, కోపము.
కినుకకాఁడు. విణ. కోపముగలవాఁడు.
కినుకము. కోపము.
కినుపు. కోపము.
కినువడు. అ. క్రి. కోపపడు.
కిన్క. కినుక, కోపము.
కిన్నర. సం. కిన్నెర.
కిన్నరుఁడు. సం. అశ్వముఖమును నరశరీరమునుగల దేవయోని విశేషము.
కిన్నరేశుఁడు.సం.పైఁడిఱేఁడు,కుబేరుఁడు
కిన్నెర. కిన్నర, తంత్రీవాద్య విశేషము.
కిన్వడు. అ. క్రి. కోపపడు.
కిఫాయతు. హిం లాభము.
కిముఖాబు. హిం. బంగారుపువ్వులతోఁ గాని, వెండి పువ్వులతోఁగాని కుట్టిన విలువగల యొకవిధమైన పట్టుబట్ట.
కిముడు. విణ. అల్పము.
కిమ్మతు. హిం. వెల. [వేయు.
కిమ్మను. మి. అ. క్రి. ఏమియను, ప్రశ్న



కిమ్మీరము. సం.చిత్రవర్ణము; నారదబ్బ†. విణ. చిత్రవర్ణముగలది.
కిమ్మీరుఁడు. సం. ఒక రాక్షసుఁడు.
కియ్య-ము } ఒక అక్షరము క్రింది
కియ్యవడి } యకారము.
కిరణము.సం.వెలుఁగు,సూర్యాదికిరణము
కిరము. సం. పంది.
కిరాటుఁడు. సం. కోమటి.?
కిరాతతిక్తము. సం. నేలవేము†.
కిరాతదేశము. సం.56 దేశములలోనొకటి.
కిరాతము. సం. అల్పతనువు; నేలవేము†.
కిరాతి. సం. కిరాతస్త్రీ; పార్వతి; గంగ; కుంటెనకత్తె.
కిరాతుఁడు. సం. ఎఱుకువాఁడు, నెమలి పింఛము ధరించి అడవియందు తిరిగెడు బోయ.
కిరానా. హిం. చిల్లర దినుసులు.
కిరాయి. హిం. బాడుగ, కూలి.
కిరి. సం. పంది.
కిరీటము. సం. బొమిడికము, కోటీరము, ఒక విధమైన రాజుల తలపాగ.
కిరీటి. సం. అర్జునుఁడు; కోడి.
కిరీటి పచ్చ. మరకతము; నీలమణి.
కిరుదెన. రొండిలోని వాతరోగము.
కిరుసు. ఇరుప్రక్కల వాదరగలిగిన వాటమైన కత్తి.
కిర్మీరము. సం. కిమ్మీరము
కిర్మీరుఁడు. సం. ఒక రాక్షసుఁడు.
కిర్లి. మల్లబంధ విశేషము.
కిఱకిఱ. రథనేమిధ్వని.
కిఱుఁజెప్పు. రూ. కఱ్ఱుఁజెప్పు. [నము.
కిఱుకు. వంచనము; భ్రమణము, పర్యట
కిఱుకుపాడుచు. అ. క్రి. సంచరించు.
కిఱుదు విణ. హీనము.
కిఱుపు. స. క్రి. కన్ను గిఱుపు.
కిఱుపులు. బ. కృత్రిమ బాధలు.
కిఱుమిట్లు. బ. కిఱ్ఱుఁజెప్పులు.
కిల్లలు. బ. త్రిప్పుళ్లు. [పిరుగుబాట్లు.
కిల్లు. రథాది ధ్వన్యనుకరణ విశేషము.
కిల్లుఁజెప్పు. కిల్లుమను చెప్పు, అడుఁజెప్పు.
కిలకిల. సంతోషముతో నవ్వులయు ధ్వన్యనుకరణ విశేషము.

కిలకిలలాడు. అ. క్రి. కిలకిల ధ్వనిచేయు; కిల కిలఁ బలుకు. [చెలఁగు.
కిలకొట్టు. అ. క్రి. శబ్దించు; మ్రోఁగు.
కిలాతము. గుఱ్ఱము.
కిలారము. పసుల మంద, ఘోషము.
కిలారి. గొల్లవాఁడు.
కిలారించు. అ. క్రి. కిలకిల మని మ్రోఁగు.
కిలారుచు / కిలార్చు } అ. క్రి. కిలకిల మని మ్రోఁగు; బొబ్బరించు.
కిలాసము. సం. సోబె, సిబ్బెము. విశే. సిబ్బెము గలది [గలవాఁడు.
కిలాసి. సం. విశే. సిధ్మలుఁడు, సిబ్బెము
కిలింజకము. సం. చాఁప.
కిలికించితము. సం. రోషాశ్రుహర్ష భీత్యాదుల సంకర రూపమగు స్త్రీల శృంగార చేష్ట. [చెడ్డవిషము.
కిల్బిషము. సం. పాపము; తప్పు; రోగము;
కిల్లాకు / కిల్లాకు చీటి } ఖండపత్రిక, చీటి.
కిల్లు. అ. క్రి. మరణించు.
కిళాకుచీటి. కిల్లాకు చీటి.
కివకివ. ధ్వన్యనుకరణ విశేషము.
కివ్వు. అ. క్రి. మడియు.
కిశోరము. సం. శిశువు; పిల్ల; గుఱ్ఱపుపిల్ల; తైలపర్ణి†. [యౌవనావస్థ కలవాఁడు.
కిశోరుఁడు. సం. సూర్యుఁడు. విశే.
కిష్కువు. సం. జేన; ముంజేయి; మూర.
కిస. నెమలికూఁత.
కిసమిస. వ్యథ, దుఃఖము.
కిసరు. అంటు సోఁకుటవలన పసిబిడ్డలకుఁ గలిగెడి దోషము; కోప వికారము.
కిసలము / కిసలయము } సం. పల్లవము, చిగురు.
కిసాలువ. అనుకరణ ధ్వని.
కిసుమిసు. లఘుద్రాక్ష, నిర్బీజ ద్రాక్ష†
కిస్తీ. హిం. పంట చొప్పున చెల్లించు ద్రవ్యము, వాయిదా.
కిస్తీ బంది. హిం. వాయిదాల ఏర్పాటు.
కిస్మసు పండుగ. క్రీస్తు జన్మదినోత్సవము.
కిస్మిసు. హిం. కిసుమిసు.

## కీ

కీఁచేట్లాడు. అ. క్రి. కలహించు.
కీఁచు. శుక మూషకాది ధ్వన్యనుకరణ విశేషము; అశ్రావ్య ధ్వని.
కీఁచుకళ్ళ / కీఁచుబుఱ్ఱ } అదిమినపుడు కీఁచుకీఁచను నట్లు లోపల విల్లు పెట్టి కుట్టిన బటువు తలగడ.
కీఁచుఁబాయి. ముదురు కుమ్మరపురుగు.
కీఁచులాడు. అ. క్రి. కలహించు.
కీక. గీఁక, గజ ఘీంకారము; కేక.
కీకటము. సం. గుఱ్ఱము; ఒకానొక దేశము. విశే. పిసినివాఁడు; పేదవాఁడు.
కీకసము. సం. ఎముక; నులిపురుగు.
కీచకము. సం. గాలి తాఁకున మ్రోఁగెడి (బొంగు) వెదురు†.
కీచకుఁడు. సం. ఒక రాక్షసుఁడు.
కీటకము. సం. సామాన్యముగా పురుగు. విశే. కఠినము.
కీటమణి. సం. మెఱుఁగుడు పురుగు.
కీటము. సం. పురుగు.
కీటరాజము. సం. కుమ్మరి పురుగు.
కీటు. ఉపేక్ష; గోడపెట్టునపు డొక తడవ యుంచెడు మట్టిపొడవు.
కీడు. అశుభము; తప్పు; దోషము; పాపము; అపకారము, ఆపద. విశే. అధమము; అశుభకరము; దుష్టము.
కీడుపడు. అ. క్రి. తక్కువపడు.
కీడుపాటు. కొఱఁతపాటు.
కీడుమేళ్ళు. బ. శుభాశుభములు. [కష్టపడు
కీడ్పడు. అ. క్రి. కీడు పడు; కీడు పొందు;
కీడ్పరచు. స. క్రి. పోఁగొట్టు; తిరస్కరించు; కీడుపొందించు.
కీడ్పాటు. కీడుపాటు; కీడు పొందుట.
కీత. విశే. తక్కువ, నికృష్టము.
కీతు. కొబ్బరియాకు చాఁప.
కీదృశము. సం. విశే. ఎటువంటిది. రూ. కీదృక్కు, కీదృక్షము.
కీనాశుఁడు. సం. యముఁడు; రాక్షసుఁడు విశే. ఒంటి నున్న చోఁ జంపెడువాఁడు; దున్నెడువాఁడు; పిసినివాఁడు; పేదవాఁడు.

కినీడ. పార్శ్వపు నీడ.
కినిరునేల. అనూపము.
కిరము. సం. చిలుక; ఒక దేశము.
కిరితి. యశము, కీర్తి.
కీర్ణము. సం. విణ. కప్పఁబడినది; చెదరినది; నొప్పింపఁబడినది. [గానము.
కీర్తనము. సం. స్తుతి, పొగడిక, గుణ
కీర్తనీయము. సం. విణ. పొగడఁదగినది.
కీర్తి. సం. యశస్సు;విరివి; తేట; అడుసు, పంకము, బురద. [గుణగానముచేయు.
కీర్తించు. సం. స.క్రి. నుతించు, పొగడు,
కీర్తితము. సం. విణ. పొగడఁబడినది.
కీల. సం. అగ్నిజ్వాల.[గట్టెడు గూటము.
కీలక. సం. ఒక సంవత్సరము; పసులఁ
కీలకము. మర్మము.
కీలము. సం. గసిక, మేకు; చిల్లకోల; మోఁచేయి; లేశము.
కీలరి. విణ. కీలెఱిఁగినవాఁడు.
కీలారము. పసులమంద.
కీలారి. విణ. గొల్లవాఁడు.
కీలాలము. సం. నీళ్లు; నెత్తురు.
కీలి. సం. అగ్ని.
కీలించు. సం. స. క్రి. గ్రుచ్చు.
కీలితము. సం. విణ. కట్టఁబడినది.
కీలు. సులభముగా ఇటునటు వంగుట తిరుగుట మొదలగువానికి అనుకూలముగా నేర్పఱచిన మఱ లేక సూత్రము; వాడకీలు, గ్రాను మొదలగు వానిపై పూసెడు ఒకానొక ద్రవ్యము; మర్మము; ఉపాయము; కపటము.
కీలుకత్తి. మఱకత్తి.
కీలుకాఁడు. సూత్రధారి. [కీలుకోలుపు.
కీలుకొను. అ. క్రి. తగులు; నాటు; గ్రే.
కీలుగంటు. జాఱుగా ముడిచిన వెండ్రుకల దూముడి, ధమ్మిల్లము, కేశబంధవిశేషము. రూ. కీల్గంటు,
కీలుపడు. అ. క్రి తగులు.
కీలుగుఱ్ఱము. మఱగుఱ్ఱము.
కీలుబొమ్మ. మఱబొమ్మ.
కీల్బొమ్మ. స్త్రీవిశేషము.
కీవాడ, ఊరుచుట్టునుండు పాటి పొలము.
కీశపర్ణి. సం. ఉత్తరేను†.
కీశము. సం. కోఁతి. విణ. దిసమొలది.
కీశవల్లి. కీశపర్ణి†.
కీశుఁడు. వానరుఁడు.
కీన. అవ్య. కొంచెము. [విణ. అల్పము.
కీనర. తిత్తి మొదలగు వానిలోపలి పొర.

## కు

కు. అప. షష్ఠీవిభక్తియందువచ్చెడు ప్రత్యయము. సం.భూమి. విణ. వృత్తియందు కుచ్చిత శబ్దమునకు వచ్చు ఆదేశము.
కుంక. విధవా స్త్రీ.
కుంకటి. జుట్టు; పిల్లజుట్టు; విణ. ప్రధానము. రూ. కూఁకటి.
కుంకటివేరు. తల్లివేరు.
కుంకట్లు. బ. ముంగురులు.
కుంకి. విధవ.
కుంకుడు. అరిష్టము, ఫేనిలము†.
కుంకుడుఁబురుగు. ఒకానొక యొఱ్ఱ పురుగు. [షము; తిలకవిశేషము.
కుంకుమ. సం. రక్తవర్ణముగల చూర్ణవిశే
కుంకుమపువ్వు } మి. ఒకానొక అంగడి
కుంకుమపూవు } దినుసు, అగ్నిశిఖము.
కుంకుమము.సం.కుంకుమ,కుంకుమపువ్వు.
కుంకుము. చెందిరము, కుంకుమ; కుంకుమపువ్వు.
కుంచిక. సం. కుంచెకోల.
కుంచితము. సం. విణ. వక్రము; వంకరైనది; ముడువఁబడినది.
కుంచితుఁడు. సం. విణ. వంగువాఁడు.
కుంచిని. చిత్తరువులు వ్రాసెడు కలము.
కుంచియ. కుచ్చు, చిత్రము వ్రాసెడు తూలిక; కుచ్చెయిడిన వస్త్రము; కురటి; కోతకాఁడు పడుగు సరిచేసెడిసాధనము; కుంచె.
కుంచె. కూర్చ, కుంచియ; కుంచిక; గోడకు సున్నము గొట్టెడు మట్ట.
కుంచెకాళంజి. పొరి; తమ్మ పడిగము.
కుంచెకోల. కుంచిక, బీగము తీసెడువంకర యినుపకమ్మి. [నాలుగు మానికలు.
కుంచెము. నాలుగు సేరులు; బల్ల, బళ్ళ,

కుంచే. స. క్రి. క్రుంగఁజేయు, తక్కువ చేయు, ముడుచు.

కుంజము. సం. పొదరిల్లు; ఏనుఁగు కటు మఱలు; ఏనుఁగుకొమ్ము. [గొట్టు†.

కుంజర. సం. అరటి†; ఏఱుబాజి†; కలి

కుంజరము. సం. ఏనుఁగు; వెంద్రుక; ఉత్తరపదమైనచో శ్రేష్ఠము.

కుంజరాశనము. సం. రావి, అశ్వత్థము†.

కుంజలము. సం. పులియఁబెట్టికడిగిననీరు

కుంట. కొలను; పల్లము; చెఱువు; కుంట నేల. చూ. అల్పతటాకము.

కుంటదూలము. కదదూలమునకును గోడకును అడ్డముగా నుంచు చిన్న దూలము.

కుంటనేల. పదియాఱు బారల పొడవు వెడల్పును గల భూమి.

కుంటముక్కు. మత్స్య విశేషము.

కుంటి. విణ. కాలు లేక చేయి విఱిగిన వాఁడు, ఖంజుఁడు; స్వభావమునఁగాలు లేనివాఁడు, పంగువు.

కుంటికత్తె. కుట్టని, కుంటెనకత్తె.

కుంటిగాము. శనిగ్రహము.

కుంటిది. పంగు స్త్రీ, ఖంజ.

కుంటినకత్తియ } కుట్టని, కుట్టిని.
కుంటినకత్తె }

కుంటు. అ. క్రి. కాలు నేలఁ జక్కగా మోపక నడచు. విణ. కాలు లేనివాఁడు పంగుత్వము.

కుంటుగించు. అ. క్రి. కుంటు.

కుంటువడు. అ. క్రి. కుంటియగు; చెడు; తగ్గు; తెగు.

కుంటుపిచ్చుక. విణ. కాలు లేనివాఁడు, పిచ్చుకకుంటు, కుంటి. [పడు.

కుంటువడు. అ. క్రి. కుంఠితమగు, కుంటు

కుంటువాఱు. అ. క్రి. బలహీనమగు.

కుంటెన. విటదూతి; అంటుజోడు; విటీ విటుల సంధానము.

కుంటెనకత్తియ. కుంటెనకత్తె.

కుంటెనకత్తె. కుట్టిని, తార్చెడు స్త్రీ, విటీ విటులను కూర్చెడు దూతిక. [దూతి.

కుంటెనకాఁడు. తార్పువాఁడు, విటవిటీ

కుంటెన కుచ్చెలు. బ. ఈడ్పులనెడు కర్ణ భూషా విశేషము.

కుంటెనముడి. తాటాకులపుస్తకముయొక్క దారము నడుమ నుండెడి ముడి.

కుంటెనీఁడు. కుంటెనకాఁడు.

కుంఠనము. సం. మొక్కపోవుట.

కుంఠము. సం. విణ. మొక్కపోయినది; మొద్దుది. [సోమరి.

కుంఠితము. సం. విణ. మూఢుఁడు;

కుండ. మట్టి పాత్రము; మేడమీఁది కలశము; ఇరుసు తగిలించెడు బండి కంటి నడిమి గుబ్బ; వర్తుల భాండము. బ. ఏనుఁగు కుంభస్థలము.

కుండంగి. గోలాంగూలము.

కుండకిటుఁడు. సం. చెడిపోయిన బ్రాహ్మణస్త్రీయొక్క కొడుకు; దాసిని గామించిన వాఁడు. [నికుఁడు.

కుండగోఁకరి. విణ. వంటవాఁడు, ఔద

కుండగోలదాల్పు. సన్న్యాసి.

కుండపోఁగులు. కుండల విశేషము.

కుండమార్చు. స. క్రి. ఒకటి నిచ్చి మఱియొకటిని పుచ్చుకొను.

కుండమార్పు. ఒకటిని ఇచ్చి మఱియొకటిని పుచ్చుకొనుట, వినిమయము.

కుండము. సం. వంటకుండ; గుడిలోని గంట; నిప్పుల గుండము; తూనిక గుండు; కొండ.

కుండరాశి. సం. కుంభరాశి. [శ్రోత్రుడు.

కుండలము. సం. పోఁగులు; గుండ్రన;

కుండలి. సం. పాము; ఉప్పి†; తిప్ప తీఁగ †; కుండలాకారనృత్యము, గొండ్లి; నెమలి; వరుణుఁడు. విణ. పోఁగులు గలవాఁడు.

కుండలించు. సం. స. క్రి. సున్నచుట్టు; వలయాకారమగునట్లు వంచు.

కుండలీంద్రుఁడు. సం. విణ. ఆదిశేషుఁడు

కుండలీకరణము సం. సున్న చుట్టుట.

కుండలు. ఏనుఁగు కుంభస్థలము.

కుండానుగు. గోరక్షతుంబి†.

కుండి. సం. కమండలువు, గిండి.

కుండినము. సం. కుండిన నగరము.

కుండుఁడు. సం. మగఁడుండ అంకు వగనికిఁబుట్టిన కొడుకు.

కుంద్రుణాచి. సం. తెల్లబగ్గి.
కుండె. తంతువు.
కుండెవల. జాలభేదము. గోదుమ†.
కుంతము. సం. ఈఁటె; బల్లెము; అడవి
కుంతలము. సం. తలవెండ్రుక; నాఁగలి; యవలు; ఒకానొక దేశము.
కుంతాలము. సం. శ్రీతాళము†.
కుంతి. సం. గొంతి, పాండురాజు పెండ్లాము; రేణుకయనుగంధద్రవ్యము† గుగ్గిలపుఁజెట్టు†.
కుంతిసుత మధ్యముఁడు. అర్జునుఁడు.
కుంథనము. సం. మూలుఁగు.
కుంద. స్తంభము.
కుందకము. అభ్యంతరము; లోపము.
కుందనము. మేలిమి బంగారము.
కుందము. సం. మొల్ల†; ఒకనిధి; బండి కంటి తిరుగుడు.
కుందారము. సం. వరాహము, పంది.
కుంది. రాయి మొదలగువానిచేఁ జేయఁబడిన కుదురు, వ్రీహ్యులూఖలము; దీపపాత్ర విశేషము.
కుందికాళ్ళు. బ. బాలక్రీడా విశేషము.
కుందియన. కుంది.
కుందు. తక్కువ; దుఃఖము, విచారము; శోకము; అ. క్రి. క్రుంగు; చచ్చు; తగ్గు; దుఃఖించు; కాలుచక్కగా కేలసానించక నడచు
కుందుఁడు. సం. వెన్నుఁడు; విష్ణువు.
కుందురుకి. సం. అందుగు†.
కుందురువు. సం. కుందురుష్క మనెడి గంధద్రవ్యము.
కుందుతెల్లు. ఇష్వారిక†. [ద్రవ్యము.
కుందురువు. కుందురుష్క మను గంధ
కుందెన. కుంది; లోలగుంట; ఒక చెట్టు†
కుందెనకొమ్ము. కుందేటికొమ్ము.
కుందెనగిలి } బాలక్రీడావిశేషము.
కుందెనగుడి }
కుందెలు. కుందేలు.
కుందేటికొమ్ము. గడ్డిగినుసు†. విణ. శూన్యము, అత్యంతాభావము గలది.
కుందేటివల. కుందేళ్ళనుపట్టువల.
కుంధేలు. చెవులపిల్లి, శశము.
కుంపటి. హసంతి, చలికాఁచుకొనుటకై నిప్పులుంచెడుపాత్ర విశేషము.
కుంపినీ. ఇం. కంపెనీ.
కుంపె. తాంబూలపాత్రము.
కుంపెన. కర్ణభూషావిశేషము.
కుంపెరుఁగు. ద్రప్పము, అడుగుపెరుగు.
కుంఫిణీ. ఇం. ఆంగ్లేయప్రభుత్వమువారు.
కుంబ. సం. యూపముచుట్టు; మిక్కిలి దుర్గమముగా నిండిన వెలుగు; యజ్ఞశాలకుఁ జుట్టునిడిన వెలుగు.
కుంభకము. సం. ఊపిరి బిగఁబట్టుట, ప్రాణాయామవిశేషము, పూరకము. కు ద్విగుణసమయము గాలిని కుంభించి కుక్షిలో నిలుపుట.
కుంభకారుఁడు. సం. కుమ్మరవాఁడు.
కుంభజుఁడు. సం. కుంభసంభవుఁడు.
కుంభము. సం. కుండ; ఏనుఁగు కుంభస్థలము; కుంభరాశి; అన్నపురాశి; గుగ్గిలపుఁజెట్టు†.
కుంభవర్షము. సం. కుండలతోఁగుమ్మరించినట్లు పడు వర్షము.
కుంభసంభవుఁడు. సం. అగస్త్యుఁడు; ద్రోణుఁడు.
కుంభాండము. సం. గుమ్మడి†.
కుంభాండుఁడు. సం. ఒకరాక్షసుఁడు.
కుంభాభిషేకము. సం. క్రొత్తగా గుడికట్టించి అందుప్రతిష్ఠచేసిన దేవతకు కుంభమునందుదకమునుంచి మంత్రపూతమైన ఆ యుదకముచేత చేయించెడుస్నానము.
కుంభారతి. అలఘారతి.
కుంభి. సం. ఏనుఁగు; కలిగొట్టు†; పినగుమ్ముడు†; కుంభిక, తీఁగపాఁచి; వంటకుండ; కుమ్మరవాఁడు; మొసలి.
కుంభించు. సం. స. క్రి. (ఊపిరి) బిగఁబట్టు, కుంభకముచేయు.
కుంభిక. సం. తీఁగపాఁచి, వారిపర్ణి†.
కుంభిని. సం. భూమి, నేల.
కుంభీనసము. సం. పాము; విషజ్వాలలు గ్రక్కెడు పాము.
కుంభీపాకము. సం. ఒక నరకము.

కుంభీరము. సం. మొసలి, నక్రము.
కుంభుఁడు. సం. వైశికుఁడు; కుంభకర్ణుని కొడుకు. [గలవాఁడు.
కుకరుఁడు.సం.విణ. ఈచఁబోయిన చేయి
కుకీలము. సం. పర్వతము.
కుకుందరము. సం. పిఱుఁదిమీఁది గుంత.
కుకురము. సం. కుక్క. [కుమ్ము.
కుకూలము. సం. పసిపాటిన గుంట;
కుక్క. వేపి, కుర్కురము, శునకము. విణ. కుత్సితము.
కుక్కగొడుగు పుట్టకొక్కు, ఛత్రాకము.
కుక్కతులసి. మి. ఫణిర్జకము †.
కుక్కపాల. వటపత్రిక †.
కుక్కబూరుగు. బూరుగుదినుసు †.
కుక్కముల్లు. వ్యాధివిశేషము.
కుక్కమూతిపిందె. కాపుడిగినప్పుడు కలిగెడు కుక్కమూతివంటి మూతిగలపిందె.
కుక్కమేడి. కాకోదుంబరిక †.
కుక్కవాయింట. పూతిమయూరి, శ్వానబర్బర †. రూ. కుక్కవావింట.
కుక్కి. పల్లము; త్రాళ్ళువదలి పల్లముపడిన మంచము. విణ. లోఁతు.
కుక్కిపడు. అ. క్రి. పల్లముపడు.
కుక్కు. వా. స. క్రి. అణఁచు; త్రోయు.
కుక్కుటధ్వజుఁడు. సం. కుమారస్వామి.
కుక్కుటము. సం. కోడి; కటము; మిణుఁగురులు; కుక్క.
కుక్కుటాండము. సం. కుక్కుటి గ్రుడ్డు.
కుక్కుటి. సం.ఆఁడుకోడి; అసత్యపుఁదక
కుక్కుడు. పీడనము. [పులుఁగు.
కుక్కుభము. సం. అలజము. గంప
కుక్కురము. సం. గండివనము †; మాచిపత్రి †; కుక్క.
కుక్షి. సం. కడుపు, ఉదరము.
కుక్షింభరి } సం. విణ. పొట్టపోసికొనుటతప్ప వేఱేమియు
కుక్షింభరుఁడు } తెలుఁగనివాఁడు. [బుజపత్రి †.
కుచందనము.సం ఎఱ్ఱగంధము †;కుష్ఠము †;
కుచము సం. స్తనము. [చెప్పెడువాఁడు.
కుచరుఁడు. సం. విణ. పరుల దోషము మ
కుచేలము. సం. (భూమికి వస్త్రమైనది) సముద్రము.

కుచోద్యములు. బ. కుచ్చితపుపనులు.
కుచ్చలి. ఘోలి †.
కుచ్చులి గంత } సన్యాసులు మొదలగు
కుచ్చులి బొంత } వారు ధరియించెడు బొంత.
కుచ్చి. చిన్న గుడిసె.
కుచ్చితము. విణ. కుత్సితము, వాలి.
కుచ్చితుఁడు. విణ. కుజనుఁడు, చెనఁటి.
కుచ్చిళ్లు. బ బట్ట కట్టుకొనునప్పుడు ముడిచిన బట్టముడుతలు. [కుచ్చు; కూర్చము.
కుచ్చు. గుచ్ఛము; పట్టు మొదలగువాని
కుచ్చుమీను. గండోలము, మిక్కిలి పుచ్ఛముగల చేఁప.
కుచ్చులమెకము. చమరీ మృగము.
కుచ్చులు. బ. కొనచెవి నుంచుకొనెడి భూషణము; స్త్రీలు జడగొందుఁ జేర్చి అల్లుకొనెడి భూషణ విశేషము.
కుచ్చె. వస్త్రభంగము, నెఱి; కచ్ఛభేదము: కెంపులతోఁ జేసినపని.
కుచ్చెతియు.స. క్రి. సానఁబట్టు.
కుచ్చెల. 64 కుంటలకొలఁది, ఎనిమిది గొఱ్ఱుల కొలఁది: కంకులతోడి జొన్న చొప్ప మొదలగువాని ప్రోఁగు; కచ్చు.
కుచ్చెలి. కుచ్చలి, ఘోలి †.
కుచ్చెళ్లు. బ కుచ్చిళ్లు; అంజె.
కుజ. సం. సీత; పార్వతి. [దొంగ.
కుజంభిరుఁడు సం. చంపిదోఁచుకొను
కుజనుఁడు సం దుర్జనుఁడు.
కుజము. సం. చెట్టు.
కుజవారము సం. మంగళవారము.[రుఁడు.
కుజుఁడు. సం. అంగారకుడు, నరకాసు
కుటకము. సం. తిరికంబము.
కుటజము. సం. కొడిసె, కొండమల్లె †; తుమ్మి †; అగిసె †.
కుటజుఁడు సం. అగస్త్యుఁడు, ద్రోణుఁడు.
కుటన్నటము. సం. కయివడిముస్తె †; దుండిగము †. [విశేషము.
కుటపము. సం ఇంటితోఁట; ధాన్యమాన
కుటపుఁడు సం. ఒకముని.
కుటము. సం. కుండ; గుడిసె; చెట్టు; ఇల్లు.

కుటరము. సం. పెరుగుచిలికెడుకంబము, తరిగంబము.
కుటరాజము. సం. సరస్వతిజెట్టి.
కుటాక. పక్షివిశేషము.
కుటి. సం. గుడిసె,బుడిపి; నీళ్ళుమోసెడు పనికత్తె;మురయనెడు గంధద్రవ్యము†.
కుటిక. సం. గుడిసె
కుటిల. సం. ఒకయేఱు
కుటిలము. సం. విణ. వంకరైనది; వక్రస్వభావముగలది.
కుటిలిక. సం. తండసము, మంగలవాఁడు వెండ్రుకలూడఁదీసెడు సాధనము.
కుటీరము. సం.గుడిసె. [మొదలగువారు.
కుటుంబము. సం పెండ్లాము బిడ్డలు
కుటుంబి. సం. కుటుంబపోషకుఁడైన వాఁడు. [స్త్రీ.
కుటుంబిని. సం. కుటుంబపోషకురాలగు
కుటుఁము. సం. జాతిపనివాఁడు.
కుట్టకుఁడు. సం. విణ. ఛేదించువాఁడు.
కుట్టడము. కుట్టుపని.
కుట్టనము. సం. ఛేదనము.
కుట్టని. సం. కుంటెనకత్తె.
కుట్టమితము.సం.దంతపీడనాదులచే కోపభావమభినయించినను లోపల మిక్కిలి ఆనందము పొందునట్టి స్త్రీల యొక్క శృంగారచేష్టావిశేషము.
కుట్టాకము. సం. విణ. ఛేదించునది.
కుట్టాకుఁడు. సం విణ. కుట్టకుఁడు.
కుట్టారము. సం. పర్వతము, కొండ.
కుట్టారుగలు. బ. కోద్రవవిశేషము†.
కుట్టావలు. బ. సర్పవిశేషము†.
కుట్టిమము. సం. జాతికట్టడపు నేల; దానిమ్మ†.
కుట్టియ. గుదస్థానము.
కుట్టు. కుట్టుడు; కుట్టుకూలి; పొయ్యిలోఁ క్రిక్కిఱిసియుండు బూడిద మొదలగునది; కొంచెపు కడుపునొప్పి. స. క్రి. గ్రుచ్చు; ఆకుకుట్టు;గడ్డలుకుట్టు;కరచు, చీమ తేలు మొదలగునవి కుట్టు;పొడుచు.
కుట్టుకాఁడ. చెవికట్టుకమ్మి.
కుట్టుదాకు.పుల్లియ,విస్తరి,పత్రపాత్రము.
కుట్టుడు. ఛేదనము; భేదనము; దంశనము; సీవనము, కుట్టుట.
కుట్టుతేలు. క్షుద్రుఁడు; కంటకము.
కుట్టుపోఁగులు. బ. ఉంగరమువంటి వట్టి పోఁగులు.
కుట్టుపోయు. స. క్రి. కుట్టు. [ప్రాణము.
కుట్టుసురు. కొంచెము మిగిలియున్న
కుట్టె. రూ. కుట్టియ
కుట్మలము. సం. నరకవిశేషము; అరవిరి మొగ్గ; కొంచెము వికసించిన మొగ్గ.
కుట్ర. వంచన; విణ. కుత్సితము.
కుట్రపువాఁడు. కుట్టుపనిచేయువాఁడు.
కుఠరము. సం కుటరము.
కుఠారము. సం. గొడ్డలి; గండ్రగొడ్డలి.
కుఠేరకము. సం. నల్లగగ్గెర†.
కుడంగము. సం. పొదరిల్లు; బోదతెరము†.
కుడక. నారికేళశకలము; గంధము మొదలగునవి ఉంచు పాత్ర.
కుడతా. హిం. చొక్కాయి. [షము.
కుడపము. సం. మానిక. ధాన్యమాన విశే
కుడి. కడుపు.విణ.అపసవ్యము,దక్షిణము.
కుడిచేయి. దక్షిణ హస్తము.
కుడితి. బియ్యము జొన్నలు మొదలగువాని కడుగు నీరు.
కుడిది. విణ. అపసవ్యము, దక్షిణము.
కుడినీరు. త్రాగఁదగిన జలము.
కుడిపి. విణ. కురూపి.
కుడిమిగాఁ(వా)డు. పాములవాఁడు.
కుడియడుగుపడువడి. మల్లబంధ విశేషము
కుడిశము. సం. మత్స్య విశేషము.
కుడుంగము. సం. కుడంగము.
కుడుక. తక్కెడ తట్ట.
కుడుచు. స. క్రి. అనుభవించు; భక్షించు, తిను; త్రాగు, పానముచేయు; పండు చన్ను మొ॥ చీకు. [భుజించువాఁడు.
కుడుపరి. విణ. అనుభవించువాఁడు;
కుడుపు. తిండి, భోజనము; అనుభవము. ప్రే. కుడుచఁజేయు.
కుడుము. మోదకము, భక్ష్య విశేషము.
కుడుముల తిండికాఁడు. వినాయకుఁడు.
కుడ్పు. స. క్రి. రూ. కుడుచు.

కుద్యకారుఁడు. సం. గోడపెట్టువాఁడు.
కుద్యమత్స్యి. సం. బల్లి.
కుద్యము. సం. గోడ; పూఁత.
కుణంజము. సం. కొయ్యతోఁటకూర†.
కుణకము సం. పిల్ల.
కుణపము సం. శవము; దుర్గంధము.
కుణి. సం. నందివృక్షము†. విణ. ఈచఁ
 బోయిన చేయిగలవాఁడు.
కుణుంజము. సం. వనవాస్తుకము,
 చెంచలికూర†. [సుకరణము.
కుతకుత. సం. ఉడుకుటయందగు ధ్వన్య
కుతపము. సం. మధ్యాహ్నకాలము;
 దినముయొక్క ఎనిమిదవ భాగము;
 వాద్యము; మేఁకతుప్పటికంబళి;దర్భ.
కుతపుఁడు.సం.సూర్యుఁడు; తోఁడఁబుట్టిన
 దాని కొడుకు.
కుతస్త్యము. సం. విణ. అసభ్యము.
కుతి. శోకము.
కుతిక. రూ. కంఠము.
కుతికంటు. బంగారురేకుతో పట్టెగా
 మెడకు అంటి యుండునట్లు చేసియుంచు
 కొనెడి భూషణము.
కుతికలపాటు. విచారము,దుఃఖము,బాధ.
కుతిని. కుత్తినీ, ఒక దినుసు పట్టుబట్ట.
కుతిల. బాధ.
కుతిలపడు. అ. క్రి. బాధపడు. ప్రే
 కుతిలపఱచు.
కుతిలపాటు. కుతిలపడుట.
కుతిలపెట్టు. స. క్రి. బాధపెట్టు.
కుతిలము. శోకము.
కుతుక. కంఠము.
కుతుకము. సం. వేడుక, తమి.
కుతుపము. సం. చిన్న (చేతి) సిద్దె.
కుతువు. సం. సిద్దె.
కుతూహలము. సం. అనుభవింపని కోరిక
 యందలిఆస, తమి, వేడుక; నాయికకు
 మనోజ్ఞమైన వస్తువును చూచుటయందుఁ
 గల లోలత్వము. విణ. ప్రశస్తము.
కుత్తిక. కంఠము.
కుత్తికంటు. కంఠభూషావిశేషము.
కుత్తుక. కంఠము. [శివుడు
కుత్తుకగందువాఁడు. నీలకంఠుఁడు,
కుత్తుకబంటి. కంఠముపర్యంతము.
కుత్స. సం. నింద, దూఱు.
కుత్సనము. సం. కుత్స. [స క్రి. దూఱు.
కుత్సించు సం. అ. క్రి. రోఁతపడు
కుత్సితము. సం విణ.నికృష్టము,కీడ్పడినది
కుత్సితుఁడు సం. విణ. నికృష్టుఁడు.
కుథము. సం. దర్భ; ఏనుఁగు మీఁదఁ
 బఱచెడి రొజ్జుకంబళి.
కుదప. పెరుఁగు గడ్డ; నీళ్లుకట్టి అడుసు గా
 దున్నుట, రొంపిదుక్కి; పెరుఁగుచిదప.
కుదరము. సం. గుల్లము. [యిల్లడ.
కుదవ. ఉపనిధి, చెప్పక చూపక ఉంచిన
కుదించు. ప్రే. తగ్గించు, సనగలు మొ॥
 కుదియించు.
కుదికిలఁబడు } అ. క్రి. ముఖము పైకెత్తు
కుదికిలు } కొని ముడ్డి నేల మోప
 గొంతు కూర్చుండు. [మరలు.
కుదియు. అ. క్రి అడఁగు; క్రుంగు; తగ్గు;
కుదిర. గుల్లము.
కుదిరిక. అమరిక; నిలుకడ, నెమ్మది;
 విధము; సౌందర్యము; పొందిక.
కుదిలిక. కుములుట
కుదుకనగోలు. వంచన.
కుదుచు ప్రే. కుదించు.
కుదుప. దుర్మాంసపిండము; వంచన;
 పెరుఁగు చిదప.
కుదుపు. విణ. పంగువు.
కుదురు. అమరిక; అగసాలెవాని కుంపటి;
 నిలుకడ; స్థానము; నెమ్మది; కుండ
 మొదలగునవి కుదిరికగా నిలుచుట కేర్ప
 ఱచిన పీఠము; ఆలవాలము, పాదు;
 ప్రాపు; సౌందర్యము. అ. క్రి. అమరు;
 అనుకూలమగు; స్థిరమగు; స్వస్థమగు.
కుదురుకొను. అ. క్రి. కదలక నిలుచు.
 ప్రే. కుదురుకొలుపు.
కుదురుచు ప్రే. కుదిరించు.
కుదురునిండు. స. క్రి. వ్యాపించవలసిన
 చోటు అంతయు వ్యాపించు; సంచరించు
కుదురుపడు అ. క్రి. స్థిరపడు; నెలకొను.
 రూ. కుదుర్పడు.
కుదురుపాటు. కుదురుపడుట.

కుదుర్చు. స. క్రి. కుదురఁజేయు.
కుదులు. అ. క్రి. చలించు.
కుదువ. అధి, తాకట్టు, అప్పు నిమిత్తము ఉంచిన ఆస్తి వస్తువు.
కుదువపెట్టు. స. క్రి. తాకట్టుంచు.
కుద్దాలము. సం. త్రవ్వనట్టి ఒకానొక సాధనము, గుద్దలి; కాంచనము †
కుధరము } సం. పుదమి తాలుపు,
కుధ్రము } కొండ.
కునటి. సం. మణిశిల.
కునస్టి పంగువు
కునాశకము. సం. తీఁటకసింద†.
కునికిపడు. అ. క్రి. తూఁగిపడు, నిద్రించు [నిద్రా వికారము.
కునికిపాటు. తూఁగిపడుట, ప్రమాల,
కునుకు. నిద్ర. అ క్రి తూఁగు, నిద్రించు
కునుస్టు. పంగువు.
కున్న. రూ. కూన.
కున్నఁడు బాలుఁడు.
కున్ననము. సం. గాజు చిప్ప; పెద్దకుండ.
కున్నారము. సం. గాజు చిప్ప.
కుపనము. అరచట్ట; నిడుచట్ట; అవిక; పాముయొక్క పైతోలు.
కుపితుఁడు. సం. విణ కోపపడినవాఁడు.
కుపూయము. సం. విణ. కుత్సితము.
కుప్ప రాశి; వరి మొదలగువాని ప్రోఁగు.
కుప్పఁగూర. కుప్పవడుట.
కుప్పగూల. కుప్పలగునట్టు. [గింజలు.
కుప్పడుగు. కుప్పలక్రింద నేలను రాలిన
కుప్పతిలు అ. క్రి. కుప్పఁగూర.
కుప్పతెప్పలుగా. కుప్పలు తేలునట్టు.
కుప్పనఁగూర. కుప్పవడుట.
కుప్పము గ్రామము; చెంబడివారిపల్లె.
కుప్పవడు. అ. క్రి. కుప్పగాఁజేరు.
కుప్పసము. అవిక. రూ కుపసము.
కుప్పి. అవాక్పుష్పి†; కాచఘుటకము, పింగాణి చిప్ప [ఊపిరిపట్టు.
కుప్పించు. అ క్రి. దాఁటునప్పుడు
కుప్పిగంతుకొను. అ. క్రి. దుముకు.
కుప్పిగంతులు. బ. బాలక్రీడావిశేషము.
కుప్పియ. మెడనిడుపుగాఁగల కాచపాత్ర విశేషము; తాంబూల పాత్రము; గొడుగు మీఁది గుబ్బ; ఒక దినుసు మట్టి పాత్ర; ఇత్తడి మొదలగు వానితోఁ జేసి యెద్దు కొమ్మునఁ దగిల్చెడు గుబ్బ; స్త్రీ శిరో భూషా విశేషము; గిండి మొదలగు వాని మీఁది మూఁత.
కుప్పిలు. బ. బాలక్రీడా విశేషము.
కుప్పె. రూ. కుప్పియ.
కుప్పెంట. హరితమంజరి†.
కుప్పెకోల. బాణ విశేషము, క్షుద్రకము; రూపగంధ†. [తక్కిన లోహము.
కుప్యము సం. వెండి, బంగారుఁ దక్క
కుబుసము. సర్పకంచుకము; చొక్కాయి; తెలుపునకుఁ గ్రిందుమీఁదుల నుంచెడు కూచము.
కుబేరకము. సం. నంది వృక్షము†.
కుబేరాక్షము. సం. బాలక్రీడా విశేషము.
కుబేరాక్షి. సం. కలిగొట్టు†. [దిగధిపతి.
కుబేరుఁడు. సం. పైడిఱేఁడు, ఉత్తర
కుబ్జ. సం. పొట్ల†; కంసునిదాసి.
కుబ్జము. సం. గజవిశేషము; గొజ్జంగి, ఒక చెట్టు†. [బొమ్మవాఁడు.
కుబ్జుఁడు. సం. విణ. మరుగుజ్జు, బొక్కి
కుబ్జిక. సం. గొజ్జఁగ†.
కుమందమన్. కుమందాను.
కుమందరులు. ఇం. కమెండెంట్.
కుమారము. సం. చొక్కపు బంగారు; గుజ్జపు పిల్ల; చిలుక; ఉలిమిరి†.
కుమార్గము. సం. విణ. అపమార్గము, చెడుమార్గము.
కుమారి. సం. కూఁతురు; ఎనిమిదేండ్ల చిన్నది; పార్వతి; ఒక యేఱు; జంబూ ద్వీపము; నల్లపిచ్చుక; కలబంద†; చేమంతి†; పిన్నగోరంట†; విరజాజి†.
కుమారిక. సం. కుమారి, కూఁతురు.
కుమారిత ఆఁడుపడుచు.
కుమారిలు. అ. క్రి. కుములు.
కుమారుఁడు. సం. కొడుకు; బాలుఁడు; కుమారస్వామి; (నాట్యోక్తియందు) యువరాజు.
కుమి. కుమూలవిశేషము.

కుముటు. ఓకరకైకంఠబిలమున ఎత్తువికారము. అ. క్రి. ఓకరకై కంఠబిలమున వికారమెత్తు; కక్కు_వాయి.
కుముద. సం. గుమ్ముడు†; ఓఁడు†.
కుముదబాంధవుఁడు. సం. కలువవిందు, చంద్రుఁడు.
కుముదము. సం. తెల్లగలువ, కలువ† ఎఱ్ఱదామర†;నిర్ఋతిదిగ్గజము;ఒకపాము.
కుముదిక. సం. పినగుమ్ముడు†.
కుముదిని. సం. తెల్లగలువతీఁగ†; కలువలకొలను. [నుఁడు.
కుముదుఁడు. సం. ఒకకోఁతి; ఒకరాక్షసుఁడు.
కుముద్వంతము. సం. విశే. తెల్లకలువలు తరచు గాఁగలది (ప్రదేశము).
కుముద్వతి. సం. తెల్లకలువ తీఁగ†; కుశుని పెండ్లాము.
కుములు. అ. క్రి. కుమారిలు, లోలోపల దహించు. [ఉముకనిప్పు.
కుమ్మ. నీరుపోసిననిప్పు; జ్వాలలేనినిప్పు;
కుమ్మకు. హిం. సహాయము, తోడు.
కుమ్మర. కుండలు చేసి జీవించెడి (కుంభకార) జాతి. విశే. నలుపు.
కుమ్మరగువ్వ. ఒకపక్షి, ఖంజరీటము.
కుమ్మరచెట్టు. కృష్ణముంజము†
కుమ్మరత. కుమ్మరది, కులాలస్త్రీ.
కుమ్మరపురుగు. ఒకానొకపురుగు, యమకీటము.
కుమ్మరపానిక. కుమ్మరచెట్టు†.
కుమ్మరపొలికచెట్టు. ఒకచెట్టు.
కుమ్మరవాఁడు. ఘటనిర్మాణోపజీవి;శిల్పకారస్త్రీవ్యావహారికజాతుఁడు, కులాలుఁడు.
కుమ్మర సారె. కలాల చక్రము.
కుమ్మరసారె చుక్క. విశాఖ నక్షత్రము
కుమ్మరసారెలు. బ. బాలక్రీడా విశేషము.
కుమ్మరి. కుంభకారుఁడు,కుమ్మరవాఁడు.
కుమ్మరించు. ప్రే. కుమ్మరిలఁజేయు.
కుమ్మరింపు. మల్లబంధ విశేషము
కుమ్మరిలు. అ. క్రి. నీళ్ళు మొదలగునవి కుండ మొదలగు వానియందుండిపడు; రాలు.
కుమ్మి. రూ. కుమి.
కుమ్ము. స క్రి. నలియఁగొట్టు; పొడుచు; పొట్టు నిప్పు; కుకూలము.
కుమ్ముసుద్ది. సంకేత వృత్తాంతము.
కుమ్మె. పోటు.
కుమ్మెలువేవు. అ. క్రి. గాయమగు
కుయ్యాలించు. అ. క్రి. మొఱ విను.
కుయి. మొఱ; రక్షణము.
కుయ్యి. కుయి.
కురంగటు. సమీపము
కురంగమము సం. హరిణము, జింక.
కురంగము. సం. జింక; కోఁతి.
కురంటు. సమీపము.
కురంటక. సం. తుమ్మి †
కురంటకము. సం పచ్చ గోరంట†; పచ్చ చేమంతి † పచ్చ పువ్వులములు గోరంట†; పచ్చ పువ్వుల పెద్ద గోరంట†.
కురండము. సం. అండవృద్ధి, బుడ్డ.
కురపము సం. గుబ్బమును దో మె డు గొఱపము. [రోగము.
కురము పశువులకుఁ గలిగెడు రోగము
కురరము. సం. లకుముకి పిట్ట; నల్ల ముక్కు ఎఱ్ఱ కాళ్ళును గల హంస.
కురరి. సం. గొర్రె; ఆఁడు లకుముకి.
కురవ. పర్వత మార్గము.
కురవకపులుఁగు. ఖండనము మందపిచ్చుక.
కురవకము. సం. ఎఱ్ఱగోరంట†; ఎఱ్ఱ చేమంతి†. [దనవస్త్రము.
కురాళము. చప్పరము; అశ్వాద్యాచ్ఛా
కురాసాని. ఒక దేశము.
కురాసానియోమము. యవాని†.
కురించి. ద్వితీయావిభక్తి ప్రత్యయము.
కురిచీ. హిం. కుర్చీ, కూర్చుండునట్టి యున్నతపీఠవిశేషము.
కురుచిపీఁట. కుర్చీవలెఎత్తుకాళ్లుగలపీఁట.
కురిడి(డీ). లోపలనీరింకిన కొబ్బరి.
కురిమిడి } నీళ్లునిలుచుటకై మడిచుట్టు
కురిమిడిగట్టు } వేసినకట్ట, గనిమ.
కురియు. అ.క్రి.వర్షించు. ప్రే.కురియించు.
కురు. ఊరువు, తొడ.

కురుక. నిద్ర.
కురుంబరము. సం. సమూహము.
కురుజీ. చినకంట్లము.
కురుఁజే. మంచె; వామనుఁడు. బ. ఇంటి శ్రేణీలక్రింద నిలువగానుంచెడి దూలము మీఁది గుజ్జులు.
కురుజే. జున్ను; శ్యేనవిశేషము; బాణపు సంచునగు; ఈఁకలురాల్చినపక్షి; స్థిరరథము.
కురుజేతేనె. క్షౌద్రభేదము.
కురుప గొఱ్ఱెత్రుప్పటకంబళి నేయుగొల్ల.
కురుపగొఱ్ఱె. దేహమునందు నిడుపు బొచ్చుగల గొఱ్ఱె.
కురుపు. వ్రణము.
కురుబిస్తము. సం. పలమెత్తుబంగారము.
కురుమ. కురుప.
కురుమగొఱ్ఱె. కురుపగొఱ్ఱె.
కురుమవాఁడు. జాబాలుఁడు, గొంగళ్లు నేయువాఁడు.
కురుమాడు. ఇంటిపార్శ్వములకప్పు.
కురుమాపు. కొంచెపుమాపు.
కురుమిండ. క్షుద్ర జలచరము.
కురులు. బ. ముంగురులు; శిరోజములు.
కురువ. కొండమీఁది కాలిత్రోవ.
కురువడాలు. అక్కుళ్లు †.
కురువిందము. సం. కెంపు, మాణిక్యవిశేషము; అద్దము; ఇంగిలీకము; నిడుముస్తె; వ్రీహి విశేషము.
కురువు. సం. తొడ; ఒక వర్షము; ఒక రాజు; ఒక దేశము; అన్నము.
కురువేరు. ఒక వేరు, హ్రీబేరము, కేశాంబు నామము†
కురువేరు దంటనారి. మన్మథుని నల్లవది యగు వింటియొక్క నారి.
కురుళము. సం. ముంగురులు.
కుర్కురము. సం. గండివనము†; కుక్క.
కుర్చీ. కురిచీ.
కుర్దనము. సం. క్రీడ. రూ. కూర్దనము.
కుర్పరము. సం. కూర్పరము, మోఁచేయి.
కుర్వాణుఁడు. సం. పనివాఁడు. విణ. చేయువాఁడు.

కుఱంగట } దగ్గఱ.
కుఱఁగట }
కుఱఁగలి. సమీపము.
కుఱకుఱ. విణ. అల్పము.
కుఱినువ్వులు. బ. తిల విశేషము†.
కుఱు. విణ. కుఱుచశబ్దముయొక్క లుప్త రూపము; హ్రస్వత్వము; కొంచెము; త్వర.
కుఱుకు. రాశి, కుప్ప.
కుఱుకొని. త్వరపడి.
కుఱుగడ దండము.
కుఱుచ హ్రస్వస్వరము; తొడిగికొనున్న వస్త్రవిశేషము. బ. నాట్యవిశేషము. విణ. హ్రస్వము.
కుఱుచఁదనము. కుబ్జత్వము; వామనత్వము
కుఱుచది. పొట్టిది, హ్రస్వము; హ్రస్వ.
కుఱుచపడు. అ. క్రి. తగ్గు.
కుఱుచలు. బ. నాట్యభేదము.
కుఱుచవాఁడు. పొట్టివాఁడు, వామనుఁడు
కుఱుదూలములు. బ. ఇంటిచిప్ప పెణకల వేసిన దూలములు.
కుఱునువ్వులు. కుఱినువ్వులు†.
కుఱుపు. కురుపు, వ్రణము.
కుఱుమట్టము. వినమ్రము, వినతము.
కుఱుమాడు. ఇంటి మూలకప్పు.
కుఱువు. కురు.
కుఱువేరు. కురువేరు, హ్రీబేరము†.
కుఱ్ఱ. కోడెయైనపోతు; కొడుకు; శిశువు, బాలుఁడు.
కుఱ్ఱఁడు. కొడుకు; బాలుఁడు; బిడ్డఁడు.
కుఱ్ఱి. పాఁడియావు, ధేనువు.
కుఱ్ఱు. అ. క్రి. కూయు, అఱచు.
కులకము. సం. ఒక క్రియతో ముగిసెడు పద్యముల సమూహము; చేఁదుపొట్ల†; కాకితుమ్మిక†; పుట్ట.
కులకాంత. సం. కులస్త్రీ.
కులకుల. ధ్వన్యనుకరణవిశేషము.
కులకుఁడు. సం. విణ. కులశ్రేష్ఠుఁడు.
కులట. సం. అసతి, ఱంకుటాలు.
కులదీపకుఁడు. సం. విణ. కులమును ప్రకాశింపఁజేయువాఁడు.

కులదేవత. సం. ఇలు వేల్పు, వంశక్రమముగా ఉపాసింపఁబడెడు దేవత రూ. కులదైవతము.
కులనగము. సం. కులపర్వతము.
కులపతి. సం. మునికులమునకు ప్రభువైన వాఁడు; పదివేల శిష్యుల కన్నవస్త్రము లిచ్చి వేదాధ్యయనము చేయించువాఁడు.
కులపర్వతములు. సం.బ. మహేంద్రము మలయము సహ్యము శక్తిమంతము ఋక్షము వింధ్యము పారియాత్రము.
కులపాలిక. సం. తల్లిదండ్రులచే నిచ్చి పెండ్లిచేయఁబడిన స్త్రీ, కులస్త్రీ.
కులబ్రాహ్మణుఁడు. సం. వంశక్రమముగా వచ్చిన పురోహితుఁడు.
కులభ్రష్టులు. సం.బ. కులముచెడినవారు.
కులము. సం. కొలము, బ్రాహ్మణాది వర్ణము; వంశము; తెగ; ఇల్లు; ఊరు; శరీరము; చేదుపొట్లా.
కులవిద్య. సం. వంశక్రమాగతమగువిద్య.
కులవిప్రుఁడు. సం. వంశక్రమముగా వచ్చిన పురోహితుఁడు.
కులసంభవుఁడు. సం.విశే. మంచివంశమునందుఁబుట్టినవాఁడు.
కులస్త్రీ. సం. కులపాలిక, మానవతి.
కులహీనులు.సం.బ.కులముతక్కువవారు.
కులాయము. సం. పక్షిగూఁడు; చోటు.
కులాలము. సం. పక్షివిశేషము, గంపపులుఁగు.
కులాయి. హిం. తలమీఁదనుంచు టోపీ.
కులాలి. సం. కనుపాలవిత్తులు.
కులాలుఁడు. సం. కుమ్మరవాఁడు.
కులి. సం. వాఁడుడు; చేయి.
కులిపి. మేఁకలు కాచుకొనువాఁడు.
కులిరు. చల్లఁదనము.
కులిరుగొను. అ.క్రి. శీతలమగు;చల్లఁబడు.
కులిశము. సం. వజ్రాయుధము; మత్స్యవిశేషము.
కులీనుఁడు. సం. విశే. మంచికులమునఁ [బుట్టినవాఁడు.
కులుకు. విలాసము; శృంగారపు కదిలిక; వణఁకుట.అ.క్రి. శృంగారముగకదులు. స.క్రి. పూయు, చందనము మొదలగు దానిని అలఁదు; పోయు; వెదచల్లు; వేయు. ప్రే. కదిలించు.
కులుకులాఁడి. కులుకుగలస్త్రీ; స్త్రీ.
కులుప. శోఫ, ఉల్బద.
కులుపురాయి. రాజావర్తపురాయి.
కుల్మాషము. సం. పులియఁబెట్టిన కడుగునీరు; గుగ్గిళ్ళు; గోధుమవిశేషము.
కుల్య. సం. కాలువ; నీళ్లుపోయెడిత్రోవి; తిప్పతీఁగ.
కుల్యము. సం. ఎముక; తొలిచినకొండదొన; మాంసము; మానవిశేషము. విశే. మంచికులమునఁబుట్టినది; కులమునకు హితమైనది. [మనుష్యుఁడు.
కుల్యుఁడు. సం. గౌరవింపఁదగిన
కువ. రూ. కువ్వ. [రేఁగు;రేఁగుఁబండు.
కువలము. సం. కలువ; ముత్యము;
కువలయము. సం.కలువ;భూవలయము.
కువలాయికము. సం.హంసజాతివిశేషము
కువాదము. కపటము. [పలుకువాఁడు.
కువాదుఁడు. సం. విశే. పరులదోషముసు
కువాళము. కపటము; వాహనము మొదలగు వాని గవుసెన.
కువిందుఁడు. సం. సాలెవాఁడు.
కువేణి. సం. చేఁపఁలఁబట్టి వేయుబుట్ట.
కువ్వ. కుప్ప, రాశి.
కువ్వాదము. కాపట్యము.
కుశ. సం. త్రాడు; దర్భ.
కుశము. సం. నీళ్లు; ఒక ద్వీపము; పలుపు; దర్భ.
కుశలము. సం. శుభము, క్షేమము; తృప్తి; పుణ్యము. విశే. నేర్పరి. [గలవాఁడు.
కుశలుఁడు. సం. విశే. నేర్పరి; కుశలము
కుశాగ్రీయము. సం. విశే. కుశాగ్రము వంటిది.
కుశాలు. హిం. సంతోషము. [వస్తువు.
కుశి. సం. కఱ్ఱు; ఇనుముతోఁ జేసిన
కుశికము. సం. అయోవికారము.
కుశికుఁడు. సం. విశ్వామిత్రుని తండ్రి.
కుశీలవుఁడు. సం. ఆటపాటలచే జీవించు నట్టువుఁడు; నానాదేశ సంచారకుఁడైన బట్టువాఁడు; వాల్మీకి.

కుశుఁడు. సం. రాముని పెద్దకొడుకు. విణ. పాపము చేసినవాఁడు; మదించినవాఁడు.
కుశేశయము. సం. పద్మము.
కుషి. హిం. సంతోషము రూ. ఖుషీ.
కుష్ఠము. సం. వ్యాధివిశేషము, పులుము; చెంగల్వకోష్టు†; విషభేదము.
కుసి. కూచము; గడియందుఁ జొప్పించుటకుఁగాను సన్నగాఁజెక్కిన మంచపుపట్టె మొదలగువాని చివర; దుఃఖము.
కుసిగుంపులు. బ. శ్రమము.
కుసిలించు. అ. క్రి. అతృప్తిచే దుఃఖించు
కుసిలింత. అతృప్తిచే దుఃఖించుట.
కుసిని. వంటయిల్లు.
కుసీదము. సం వడ్డికిచ్చి జీవనముజేయుట
కుసీదకుఁడు. సం.విణ. వడ్డికిచ్చి జీవనముచేయువాఁడు.
కుసుంబా. కుసుంభపుష్పము.
కుసుంభము.సం.కుసుమపువ్వు;బంగారు; కమండలువు.
కుసుంభరాగము. సం. బయటికిమాత్రము విశేషముగాఁ గనఁబడి లోపల బొత్తిగా లేని అనురాగము.
కుసుమ. ఒక చెట్టు†; సస్యవిశేషము†; కుసుంభపుష్పము, కుసుంభవర్ణము; ఆర్తవము; పుండులోఁదలి మొలక బ. శాలిధాన్యవిశేషము. [కొప్పు.
కుసుమగర్భము. సం. పువ్వులు ముడిచిన
కుసుమపూవు. కుసుంబా. [విశేషము.
కుసుమపూరాజనాలు. బ. శాలిధాన్య
కుసుమము. కుసుంభవర్ణము. బ. శాలిధాన్యవిశేషము సం. పుష్పము; కంటితెవులు; స్త్రీరజస్సు; పండు.
కుసుమేషువు. సం. మన్మథుఁడు.
కుసుమాంజనము. సం. పుష్పాంజనము.
కుసుమాపచయము. సం. పువ్వులు కోయుట సంగ్రహించుట.
కుసులి. వామనుఁడు.
కుసులు. కొయ్యల నొకదానితో నొకటి జేర్చియుండు నతుకులు. అ.క్రి కుసిలించు
కుసూలము. సం. ధాన్యముంచెడు గరిసె.
కుసృతి. సం. నికృతి, కుత్సితభావము.
కుస్తు. కుష్ఠము.
కుస్తరించు. స. క్రి. ఊఁటడించు; సమాధానపఱచు; సవరించు; చఱచు.
కుస్తుంబరి, కుస్తుంబురువు } సం. ధాన్యకము, కొత్తిమిరి†.
కుస్తుభము. సం. సముద్రము.
కుస్తుభుఁడు. సం. విష్ణువు.
కుహకము. సం. వంచన.
కుహకుఁడు. సం వంచకుఁడు.
కుహాఖుఁడు. సం జారుఁడు,అంకుమగఁడు
కుహన. సం. అర్థాపేక్షచేతనగుకపటచర్య
కుహనము. సం. ఎలుక; పాము. విణః ఈర్ష్యగలది.
కుహరము.సం.గుహ;రంధ్రము;ఒకపాము
కుహళ. సం. కాశివాద్యము.
కుహళి. సం. పోఁకపొత్తి.
కుహాళ. సం. కాశివాద్యము.
కుహువు. సం. చంద్రకళ కానరాని అమావాస్య; కోకిలధ్వని.
కుహూరటము. సం. కోయిల
కుహేళిక. సం. ధూమిక, మూడమంచు.
కుళాయి. కుల్లాయి, కులాయి.
కుళము కొలను; చెఱువు.
కుళింగము. సం. అడవిపిచ్చుక; కాకి.
కుళీరము. సం. పీత, ఎండ్రకాయ.
కుళుత్థము. సం. ఉలవలు†.
కుళుత్థిక. సం. కనుపాలవిత్తులు.
కుళువు. ఉంగరమునకుఁ బొదిగెడువిశాలముగు మణివిశేషము.
కుల్లా—యి. కుల్లాయి.
కుల్లాయి. పటరచితమకుటము.
కుళ్లు. అ క్రి. దుఃఖించు; అవియు; కాలమతిక్రమించుటచే ఫలాదులు నలుపు పాఁటి చెడు. రూ. క్రుళ్లు.
కుళ్లుపోతు. విణ. క్రుళ్లగించు స్వభావము గలవాఁడు, రూ. క్రుళ్లుపోతు.

## కూ

కూ. అవ్య. పిలువఁగా పామరజనులెచ్చరించుకొనుటయందు వచ్చును.
కూఁక. అఱపు

కూఁకట. మయూరశిఖ. [సము
కూఁకటి. జుట్టు; పిల్లజుట్టు. విణ. ప్రధా
కూఁకటికువ్వ పక్షివిశేషము.
కూఁకటిగుడ్డంగి. దాత్యూహము.
కూఁకటిగువ్వ. ఏటిరింత.
కూఁకటిమువ్వ ధూమ్యాటము.
కూఁకటిమూఁగ. కళింగము, ధూమ్యాటము, ఒకపక్షి.
కూఁకటివేరు. కుంకటి వేరు.
కూఁకరించు. అ క్రి. కూఁకలు వేయు.
కూఁకలు. అతిశయవాగ్ధ్వనులు.
కూఁకవేటులు. బ పాములలో నొక భేదము.
కూఁకు. అ.క్రి. అస్తమించు
కూఁకురుగుండఁగి } పక్షివిశేషము,
కూఁకురుగుండె } దాత్యూహము.
కూఁత. కూయుట; మృగాదిధ్వని; సరిగమాది స్వరము.
కూఁతకైదువు శంఖము.
కూఁతనేల. కోసునేల, క్రోశము. రూ. కూఁతపట్టు కూఁతవేటు.
కూఁతు. కూఁతురు, పుత్రిక.
కూఁతు(రి)కూఁతురు. దౌహిత్రి.
కూఁతు(రి)కొడుకు. దౌహిత్రుఁడు.
కూఁతుబిడ్డ. దేవగంగ
కూఁతురిబిడ్డ. ఆకాశగంగ; దౌహిత్రి.
కూఁతురు. పుత్రిక.
కూఁతురుబుడమ. ఏలావాలుకము†.
కూకిపలుకు. మణితము,రతికాలమునందలి గళరవము.
కూకిలు. బ. పారావతములు.
కూకు. పాలవిరుగుడు.
కూకుదుఁడు. సం విణ. వరునిసత్కరించి యలంకృతురాలగు కూఁతునిచ్చినవాఁడు.
కూకువు. సం. ఎనిమిదేండ్లకన్య.
కూచి. విణ యుద్ధయాత్రకు సైనికుల హెచ్చరికపడుటకై యుద్ధవాద్యములను మ్రోయించుట; వాఁడి.
కూచిమారుఁడు. సం. పురుషజాతుల నాల్గింటిలో నొకజాతివాఁడు.
కూచిసేయు. హిం. దండయాత్రవెడలు.
కూపేము. గూటము; స్తంభము; పట్టికాగ్రము.
కూజా. హిం. మృత్పాత్రవిశేషము.
కూటకము. సం. గొడగ, ఏఁడికోలలేని నాఁగలి; వెంట్రుకల కొప్పు.
కూటపాకలము. సం. ఏనుఁగులకు వచ్చెడి ఒక జ్వరము.
కూటమి. కూడిక; రతి, సంగమము.
కూటము. చావడి; కొలువు కూటము. సం. దాగలి; పురద్వారము; అమ్మ్ర; ఆకాశము మొదలగునది; సమ్మెట; మాయ; కపటము; కల్ల; పర్వత శిఖరము; గారడము; దుఃఖము; రాశి, ప్రోగు; బొంకు; బోను; ఇల్లు; విరిగిన కొమ్ములుగల ఎద్దు; మండపము.
కూటశాల్మలి. సం. కొండబూరుగు†.
కూటస్థము. సం. అక్షరము,మూలప్రకృతి విణ.ఎల్లకాలము నొక రూపమై యుండునది, ఆత్మ, బ్రహ్మము.
కూటస్థుఁడు. సం. మూలపురుషుఁడు.?
కూటాకము. సం. సమ్మెట.
కూటాగారము. సం మేడమీఁది ఇల్లు.
కూటాము. రూ. కూటము.
కూటికుండ. కుండము, అన్నము వండుకొనెడి కుండ.
కూటినీళ్లు. బ. పుల్లనీళ్లు, పులిగంజి.
కూటిపేద. విణ. తిండిలేనిది; తిండిలేని వాఁడు.
కూటిముత్యము. మనుష్యులచే జేయఁబడునట్టి ఒక దినుసు ముత్యము.
కూటిసారా. అన్నముచేతఁజేసిన సారా.
కూటు. ధాన్యముంచుటకు వెంటితో నేర్పఁగ చెడు గరిసె. [కాసీఁడు.
కూటుఁడు. సం త్రాయి తొలుచువాఁడు,
కూటువ. గుంపు; ప్రోగు, రాశి; చతురంగ బలముగల సేన.
కూటువమూఁక. ప్రోత్సాహపఱచి అక్కడక్కడ వెదకి తెచ్చిన పితికి బలము.
కూటువు. గుంపు; ప్రోగు
కూడ. ద్ర. సహితమను నర్థమునుఁ దెలుపునది; సహార్థకము.
కూడఁబడు అ క్రి. చేరు, సమీపించు.
కూడఁబెట్టు. స.క్రి. చేర్చు; తార్చు.

కూడముట్టు. స.క్రి. తెలుసుకొనఁబోవు.
కూడలి. రెంటిమూటి కూడికగలది.
కూడలిదారి. రెండు మూడు త్రోవలు గలసిన దారి.
కూడలిబాయి. ఎల్లరాయి.
కూడలివాయి. రెండుపంచలు చేరెడుమూల నేర్పరచిన నీటిదారి.
కూడిక. చేరిక, సంయోగము
కూడు. అన్నము. అ.క్రి. తగు. స.క్రి. పొందు, సంగమించు; గుణించు; లెక్క కలియుఁగూడు.
కూడుదల. లాభము.
కూడుసీరలు. బ. అన్నవస్త్రములు.
కూణి. సం.విణ. రూ. కుణి
కూన. శిశువు, పిల్ల, బిడ్డ, కందు; కుక్కపిల్ల; పిల్లిపిల్ల.
కూనగుంత. మీట మొదలుఅనెడిపల్లము.
కూని. హిం. నరహత్య,ఖూని.
కూపకము. సం. ఓడకంబము; పిరిదిమీఁది గుంత; దొరువు, చెలమ; చేతిసిద్దె.
కూపము. సం. నుయ్యి; చెలమ; ఓడకంబము; పిరిదిమీఁది గుంత.
కూపారము. సం. సముద్రము.
కూపి. సం. కుప్పె; గాజుకుప్పె.
కూపెట్టు. అ.క్రి. అఱచు; మొఱయిడు, రోదించు. [విణ. మనోజ్ఞము.
కూబరము. సం. బండి (రథము) నొగ
కూబరి. సం. రథము.
కూయి. మొఱ; రక్షణము.
కూయు. అ.క్రి. మొఱపెట్టు;మృగాదులు ధ్వనిచేయు [వంకాయ మొ†.
కూర వ్యంజనము; శాకము, తోటకూర,
కూరట. పొరలుట.
కూరపసుపు. కూరలో చేర్చెడు పసుపు.
కూరము. సం. అన్నము, వంటకము.
కూరముక్కు. మత్స్యభేదము.
కూరాడు కాఁచినకలి.
కూరిచి. అవ్య. ఉద్దేశార్థమునందు ద్వితీయావిభక్తితో చేరివచ్చునది. రూ.కూర్చి.
కూరిమి. చెలిమి, ప్రేమ.
కూరు. అ.క్రి. కలుగు; దుస్సిపోవు స.క్రి. పొందు; గొయ్యి మొ॥ కూరు.

కూరుకు. నిద్ర. అ.క్రి. నిద్రించు.
కూరుకుపాటు నిద్ర.
కూరుకువాఁడు. నిద్రాళువు. [ప్పించు.
కూరుకొను. అ.క్రి. చొచ్చు. ప్రే. చొ
కూరుచు. అ.క్రి. ప్రియపడు. ప్రే కూడఁబెట్టు.
కూరుచుండు. అ.క్రి. ఆసీనుఁడగు.
కూరుపరి విణ.కూర్పరి,కూర్చునట్టివాడు.
కూరుపు. కూర్పు, ఘటన.
కూరుమొన. యుద్ధసన్నద్ధసేన.
కూర్కు. నిద్ర. అ.క్రి. నిద్రించు.
కూర్కుపాటు. కూర్కు.
కూర్కువాఁడు. కూరుకువాఁడు.
కూర్కొను. కూరుకొను.
కూర్చ. సం.విణ. పెరిగిన గడ్డముమీసము.
కూర్చము. సం. పట్టుకుచ్చు మొ; దర్భ పిడికిలి; కనుబొమలనడుము; పెరిగినమీసగడ్డములు; మెచ్చు; మోసము.
కూర్చశీర్షము. సం. జీవకమనెడి గంధద్రవ్యము†.
కూర్చి. తూలిక; కూరిచి.
కూర్చిక. సం. కుంచెకోల;జున్ను;వాగర; చిత్తరువువ్రాసెడుతూలిక; బొమమడి; మొగ్గ; సూది.
కూర్చినవాఁడు. విణ. గ్రథనమొనర్చినవాఁడు; ఇష్టుఁడైనవాఁడు.
కూర్చు. స.క్రి. యోజించు, రెంటినొక్కటిగాకూర్చు; పొందించు.
కూర్చుండఁబడు. అ క్రి. కూరుచుండు.
కూర్చుండు. అ.క్రి. ఆసీనుఁడగు.
కూర్చువాఁడు. ఇష్టుఁడైనవాఁడు.
కూర్నిషాతు. హిం. వందనము; సలాము.
కూర్పరము. సం. మోఁచేయి;మోఁకాలు.
కూర్పరి. కూరుపరి; సంధానముచేయునది; మాక్వమధ్యతంతుబంధము, అరితోసి.
కూర్పాసకము. సం. అరచట్ట; అవిక.
కూర్పు. గ్రథనము, కూరుపు.
కూర్మము. సం. తాఁబేలు; ఒకయుపవాయువు.
కూర్మి. కూరిమి.
కూలంకష. సం. ఏఱు, నది.

కూలంకషము. సం. సముద్రము.
కూలఁబడు. అ. క్రి. పడు; చదికిలఁబడు.
కూలము. సం. దరి; గుంట; మట్టి మొదలగువానిదిబ్బ; మూఁక వెనుక.
కూలముద్రుజము సం. విణ. ఒడ్డును భేదించునది.
కూలి. కూలివానికిచ్చెడి ద్రవ్యము; వేతనము; పన్ను, భాగధేయము
కూలియాలు. వెలయాలు, వేశ్య.
కూలివాఁడు వైతనికుఁడు.
కూలు లవిత్రమూలము. అ క్రి. చచ్చు; ఇల్లుచెట్టు మొ॥ పడు.
కూలుచు స. క్రి. చంపు ప్రే. పడఁజేయు. రూ. కూల్చు. [రూపము.
కూలు రూపు. అమాంతముగా పడినట్టి
కూశ్మాండము. సం. గుమ్మడి.
కూష్మాండము. సం. గుమ్మడి†; పిశాచభేదము; భ్రూణవిశేషము.
కూసముఅవిక బ. తలుపుక్రింద మీఁదను ఉంతునవి; స్తంభములకుమర్చి బోదెలు తగిలించునవి. [కుత్సితస్త్రీ; కట్టెడి.
కూళ. విణ. కుత్సితుఁడు; అవివేకి;
కూళతనము. కుచ్ఛితము.
కూళుఁడు. కుత్సితుఁడు; మూఢుఁడు.
కూళ్ళపిడలు. పిండివంటలలోనిభేదము.

## కృ

కృకణము. సం. పక్షివిశేషము, కక్కెర.
కృకము. సం. కంఠనాళము, బొండుగు; ముచ్చిలిగుంటమీఁది బుడిపి.
కృకరము సం. ఒక యుపవాయువు; కక్కెర.
కృకలాసము. సం. ఊసరవెల్లి; తొండ.
కృకవాకువు సం. ఊసరవెల్లి, మయిలుచాయగొండ; కోడి; నెమలి.
కృకాటిక సం. పెడతల; ముచ్చిలిగుంట.
కృచ్ఛ్రము. సం. కష్టము; పాపము; సాంతపనాది వ్రతము.
కృతకము. సం. విణ. కృత్రిమము.
కృతకర్ముఁడు. సం. విణ. నేర్పరి.
కృతకాద్రి. సం. క్రీడించుటకొఱకు నేర్పఱపఁబడిన పర్వతము, చేఁతగట్టు.
కృతకృత్యుఁడు. సం. విణ. కృతార్థుఁడు.
కృతఘ్నత సం. చేసినమేలు మఱచిపోవుట.
కృతఘ్నుఁడు సం. విణ. చేసిన మేలు మఱచినవాఁడు. [పోకుండుట.
కృతజ్ఞత సం. చేసిన మేలు మఱచి
కృతజ్ఞము. సం. శ్వానము, కుక్క.
కృతజ్ఞుఁడు. సం. విణ. ఒరులుచేసినమేలు మఱవనివాఁడు.
కృతపడు మి. స. క్రి. కడచు; విడఁబడు.
కృతపుంఖుఁడు సం. విణ. గురితప్పక వేయువాఁడు.
కృతమాలకము. సం నల్లగూబ
కృతమాలము. సం రేల†.
కృతము. సం. ఉపకారము; కృతయుగము; నాలుగంకెగలపాచిక. క్రి.విణ. పెల్లు విణ. చేయఁబడినది; నొప్పింపఁబడినది.
కృతముఖుఁడు. స .విణ. నేర్పరి.
కృతలక్షణుఁడు. సం.విణ. గుణములచేతఁ ప్రసిద్ధిచెందినవాఁడు.
కృతసాపత్నిక. సం. మొదటిపెండ్లాము.
కృతహస్తుఁడు. సం.విణ.గురితప్పకయేయువాఁడు; నేర్పరి.
కృతాంతము. సం. అశుభకర్మము; భాగ్యము; సిద్ధాంతము.
కృతాంతుఁడు. సం. యముఁడు.
కృతార్థుఁడు. సం.విణ. నెరవేరినపనిగలవాఁడు, ధన్యుఁడు.
కృతి. సం. చేయుట, ప్రబంధము, కావ్యము, గ్రంథము; ఒకఛందస్సు; నొప్పించుట; పండితుఁడు. విణ కృతార్థుఁడు; నేర్పరి.
కృతుఁడు. సం. కడుపుకూటివాఁడు.
కృత్తము. సం.విణ.ఛేదింపఁబడినది;నరకఁబడినది; త్రుంచఁబడినది.
కృత్తి సం. ఒకదేవత; చర్మము; చెట్టుపైపట్ట; బుజపత్రి†.
కృత్తిక. సం. ఒక నక్షత్రము.

కృత్తివాసుఁడు సం. శివుడు. [దేవత.
కృత్య. సం. క్రియ; చేయుట; క్షుద్ర;ఒక
కృత్యము. సం. పని. విణ ధనాదులచే భేదింపఁదగినది.
కృత్రిమధూపకము సం. అనేక పరిమళ వస్తువులంకూర్చి చేసిన ధూపము.
కృత్రిమము సం. ఉప్పవినుము; చిల్లమడ్డి. విణ. స్వతఃపుట్టినదిగాక ఒకరిచేఁజేయఁబడినది. [అంతయు, సమస్తము.
కృత్స్నము సం. కడుపు; నీళ్ళు. విణ.
కృప. సం. కనికరము, దయ. [అజ్ఞాని.
కృపణుఁడు. సం విణ.లోభి;కుచ్చితుఁడు;
కృపాణము సం. కరవాలము, కత్తి.
కృపాణి. సం. కత్తి; కత్తెర.
కృపాళువు(ఁడు).సం.విణ దయగలవాడు.
కృపీటము. సం. కడుపు; జలము.
కృపీటయోని. సం. అగ్ని.
కృపుఁడు. సం. ద్రోణుని మఱఁది.
కృమి సం. పురుగు; చెట్టుమీఁది నల్ల పురుగు; లక్క.
కృవి. సం. సాలెవాఁడు.
కృశము. సం విణ. బక్క; సన్నము.
కృశానువు (ఁడు). సం అగ్నిహోత్రుఁడు
కృశానురేతసుఁడు. సం. శివుఁడు.
కృశాశ్వి. సం. నటుఁడు, నట్టువుఁడు.
కృశించు. సం. అ. క్రి. చిక్కు, బక్కటిల్లు; సన్నగిల్లు.
కృశుఁడు. సం. విణ. చిక్కినవాఁడు.
కృషకము. సం కఱ్ఱు.
కృషకుఁడు. సం కృషికుఁడు.
కృషాణుఁడు. సం. సేద్యకాఁడు.
కృషి. సం. సేద్యము, దున్ని పండించుట
కృషికము. సం. కఱ్ఱు.
కృషికుఁడు సం. సేద్యకాఁడు.[వాఁడు.
కృషీవలుఁడు, సం. దున్నుకొని జీవించు
కృష్టము. సం. విణ. ఒకసారి దున్నఁబడినది (నేల); ఈడువఁబడినది.
కృష్టి. సం. దుక్కి; చదువరి.
కృష్ణ. సం. కృష్ణానది; ద్రౌపది; ద్రాక్ష†; నిలి†; పిప్పలి†.
కృష్ణకర్ముఁడు. సం.విణ. దురాచారుఁడు.
కృష్ణపాకఫలము. సం. కలివె†.
కృష్ణపాకి. సం. నల్లగురిగింజ†.?
కృష్ణఫల. సం. కారుగచ్చ†.
కృష్ణభేరి. సం. కటుకరోహిణి†.
కృష్ణము. సం. ఇనుము; మిరియము†; నలుపు; కాకి; కోకిల; దున్న; అశుభకర్మ; కృష్ణపక్షము; నల్లని కడుపుగల మందపిచ్చుక. విణ. నల్లనిది.
కృష్ణల. సం. గురిజే.
కృష్ణలోహితము. సం. నలుపుమించఁగలిసినయెఱుపు. విణ. అట్టివన్నెగలది.
కృష్ణవర్త్మ. సం. అగ్ని; దురాచారుఁడు; రాహువు. [నల్లతీఁగ†.
కృష్ణవల్లి. సం. కమ్మరాఁకుతీఁగ,
కృష్ణవృంత. సం. కలిగొట్టు†; కారుమినుము†.
కృష్ణసర్పము. సం. నల్లత్రాఁచు.
కృష్ణసారకము. సం. నల్లవెదురు†,
కృష్ణసా(శా)రము. సం. ఇఱ్ఱి; ఇరుగుడు†; జెముడు†. [నల్లపిచ్చుక.
కృష్ణిక. సం. తవిఁదలు†; నల్లావలు†;
కృష్ణుఁడు. సం. విష్ణువు; అర్జునుఁడు; వ్యాసుఁడు.
కృసరము. సం. పులగము; శ్రాద్ధమున నిమంత్రితులకుఁ అభ్యంజన కాలమందు కలిపియిచ్చెడు నువ్వులు బెల్లము.

## క్ల

క్లప్తము. సం. విణ. ఏర్పాటుచేయఁబడినది; రచితమైనది; నిర్మితమైనది; కూడుకొనినది; ఛేదింపఁబడినది.
క్లప్తి. సం. ఏర్పాటు; కల్పనము.

## క్లె

క్లె. విభ. కెంపు శబ్దము యొక్క లుప్తరూపము. (దీనికి పరుషసరళములు పరమగునప్పుడు) నుమాగమమును తదితరములు పరమగునప్పుడు మీఁదిదానికి ద్విత్వమును వచ్చును; ఒక స్త్రీ ప్రత్యయము (ఆక, ఈక అని).

కెం. రక్తవర్ణము.
కెంగట. తాళబీజము.
కెంజాయ. రక్తవర్ణము.
కెంజిగురు. ఎఱ్ఱని చిగురు.
కెందమ్మి, కెందామర } ఎఱ్ఱదామర, రక్తోత్పలము†.
కెందొగ. ఎఱ్ఱగలువ, రక్తోత్పలము†.
కెంపు. పద్మరాగమణి; ఎఱుపు; అధరమందలి దంతక్షతము. విణ. ఎఱ్ఱనిది.
కెంపుకనులపులుఁగు, కెంపుకంటి } కోయిల.
కెంపుగాతు, కెంపుగాము } అంగారకుఁడు, కుజగ్రహము.
కెంపురా. అరుణుఁడు, సూర్యుఁడు.
కెంపునవతు. స్వాతినక్షత్రము.
కెడ. పార్శ్వము. రూ. కెడను.
కెడపు. ప్రే. పడఁజేయు; త్రోయు; చంపు.
కెడయిక. పడుట; చావు. [ఉద్దేశించు.
కెడయు. అ.క్రి. చచ్చు; పడు; భేదమగు;
కెడవు. పాటు, పతనము.
కెమ్మోవి. అధరము, పెదవి.
కెమ్మోవిగురి. కప్పు, దంతక్షతము.
కెరకొట్టు. కలకలకూయు.
కెరలియాడు. అ.క్రి. చెలరేఁగు.
కెరలు. అ.క్రి. కోపించు; కూయు; అతిశయించు; విజృంభించు; సంభ్రమించు.
కెరలుపు. ప్రే. కరలఁజేయు.
కెరలుపొడుచు. అ.క్రి. వర్ధిల్లు; విజృంభించు.
కెర్జంబు. పక్షిభేదము.
కెర్ల. తాపము.
కెర్లి. మల్లయుద్ధవిన్నాణము.
కెలఁకు. దిక్కు; పార్శ్వము. స.క్రి. కలపెట్టు; పెల్లగించు.
కెలన. సమీపము.
కెలను. పార్శ్వము.
కెలయు. అ.క్రి. విజృంభించు.
కెలవు. అనురాగము; పార్శ్వము.
కెలనము. కోరిక; సంతోషము; ఉత్సాహము; అక్కర; పని, కృత్యము.
కెల్లగించు. స.క్రి. పెల్లగించు; రేఁచు.
కెల్లి. మల్లబంధవిశేషము.
కెళకుళి. కేళాకూళి.
కెళగు. ఆర్తవము.
కెళవు. ఎడము; దూరము; పార్శ్వము.
కెళాకుళి, కెళానూళి } కేళాకూళి.

## కే

కే. ధ్వన్యనుకరణము.
కేక. పెద్దకూఁత. సం. నెమలికూఁత.
కేకయము. సం. 56 దేశములలోనొకటి
కేకరము. సం. కడకన్ను; మెల్లకన్ను.
కేకరించు. అ. క్రి. కేకలువేయు; సకిలించినట్లు శబ్దించు. సం. స. క్రి. కటాక్షించు.
కేకరింత. కేకలువేయుట; గొంతడుపు తీఱుటకు సకిలించినట్లు శబ్దించుట.
కేకరుఁడు. సం. విణ. మెల్లకంటివాఁడు.
కేకలువేయుచుఁ గేలుపట్టినవ్వు. అ. క్రి. చప్పట్లుగొట్టు.
కేకి. సం. నెమలి.
కేకిన. కిస.
కేకినలు బ. చప్పట్లు; అంజలులు.
కేకినల్గొట్టు. అ. క్రి. చప్పట్లుకొట్టుట.
కేజు. పంకము.
కేటత్రాడు. యమపాశము.
కేటాయించు. స. క్రి. వేఱుపఱుచు.
కేడ. విణ. ధూర్తుఁడు.
కేడము. ఖేటకము, డాలు.
కేడములుచ. ధూర్తుఁడు.
కేడములువడదనము. ధూర్తత్వము.
కేడించు. అ.క్రి. స.క్రి. రూ. క్రేడించు.
కేడెము. డాలు, ఖేటకము.
కేతకి. సం. మొగలి, పచ్చపూమొగలి†.
కేతనము. సం. ధ్వజము, టెక్కెము; గుఱుతు; ఇల్లు; నిమంత్రణము; భూమి; స్థానము.
కేతు. సం. కేతువు, జెండా.
కేతుమాలము. సం. ఒకవర్షము.
కేతువు. సం. కేతుగ్రహము; ధ్వజము, టెక్కెము; గుఱుతు; అగ్ని; కాంతి; ధూమకేతువు.

కేదరము. సం. రూ. కేదారము.
కేదారకంకణము. కేదారకటుక నిర్మితమైన కడియము.
కేదారకటుక. సం. ఒకజాతికటుకరోహిణి†
కేదారము. సం. వరిమడి; కొండ; పాదు; ఒక శివక్షేత్రము.
కేదారుఁడు. సం. శివుఁడు.
కేనము. మోసము; మాయ; కేనోపనిషత్తు.
కేనిపాతక(న)ము. సం. ఓడతెడ్డు.
కేమము. సం. పులిపిరికాయ.
కేయూరము. సం. బాహుపురి.
కేరపేము. ఒకపక్షి.
కేరడము. ఉపేక్ష; తిరస్కారము; తిరస్కారపుమాట; వంకరమాట; విలాసము.
కేరడించు. స.క్రి. వక్రముచేయు.
కేరళము. సం. 56 దేశములలోనొకటి.
కేరించు. అ.క్రి. విజృంభించు.
కేరింత. అలవరింత.
కేరిపేము. ఒకపక్షి.
కేరు. అ.క్రి. ఉత్సహించు; కుతూహలపడు; విజృంభించు. స.క్రి తిరస్కరించు; పరిహసించు; అతిశయముగనవ్వు.
కేరుపు. విజృంభణము.
కేర్జము. కేరిజము.
కేలు. తొండము; చేయి, హస్తము.
కేలుదమ్మి. కరారవిందము, పద్మమువంటి హస్తము.
కేలుమొగుచు. కేల్మొగుచు.
కేలుమొనుపు(వు), కేలుమొగ్గ, కేలుమొడుపు, కేలుమోడుపు, కేలుమోడ్పు } అంజలిబంధము, చేమోడ్పు, నతి, నమస్కారము.
కేల్గలుపు. అ.క్రి. చేతులుకలుపు.
కేల్పట్టు. పాణిగ్రహణము, వివాహము.
కేల్మొగుచు. నమస్కరించు. రూ. కేల్మొగుడ్చు.
కేల్మొగుపేట, కేల్మొగుపు(వు), కేల్మొగ్గ, కేల్మొ(ల్మో)డుపు, కేల్మో(ల్మొ)డ్పు } ఎఱఁగుడు, నతి.
కేవడము. కేడెము.
కేవరి. కేవుపుచ్చుకొనువాఁడు.
కేవలనులు. బ. కావలిబంటులు, కోట గుమ్మముకాచువారు.
కేవలము. సం. నిర్ణయింపఁబడినది. విశే. అంత; అద్వితీయము, ఒకటి; బొత్తిగా.
కేవలుఁడు. సం. అద్వితీయుఁడు, పరమాత్మ.
కేవ. సమీపము.
కేవు. ఆతరము, ఓడకిచ్చెడుకూలి.
కేశకారము. సం. కరఫలము, గొఱపము.
కేశఘ్నము. సం. బట్టతల; పేనుకొఱికెడి రోగము.
కేశపక్షము. సం. కొప్పు.
కేశపద్ధతి. సం. పాపట.
కేశపాశము. సం. కొప్పు, సిగ, చూడ.
కేశబంధము. సం. పువ్వులుముడిచినకొప్పు
కేశమార్జనము. సం. దువ్వెన.
కేశము. సం. తలవెండ్రుక; కురువేరు†.
కేశముష్టి. సం. తేనెమ్రాను†.
కేశవము. సం. పొన్న†.
కేశవుఁడు. సం. విష్ణువు. విశే. ప్రశస్తమైన వెండ్రుకలు గలవాఁడు.
కేశవేశము. సం. కబరి, కొప్పు.
కేశాంబునామము సం. కురువేరు†.
కేశి. సం. ఒకరాక్షసుఁడు. విశే. కేశికుఁడు.
కేశికుఁడు. సం. విశే. మంచి వెండ్రుకలు గలవాఁడు.
కేశిని. సం. కట్లతీఁగ†; పద్మపుతీఁగ†. విశే. మంచి వెండ్రుకలుగలస్త్రీ; స్త్రీ.
కేశుఁడు. సం. వరుణుఁడు.
కేస. కిస, నెమిలి కూఁత.
కేసరము. సం. ఇంగువ; కింజల్కము, అకరువు; జూలు, సింహము మొదలగు వాని మెడమీఁది వెండ్రుక; నాగకేసరము†; పొన్న†; పొగడ†.
కేసరి. ఒకానొకమృగము; ఒకదినుసు వరి పైరు†. సం. సింహము; ఒకవానరుఁడు; గుఱ్ఱము; నాగకేసరము†; పొన్న†.
కేసరులు. బ. ఒక శాలిధాన్యము.
కేళకుళి, కేళకూళి } కేళాకూళి.

కేళాకూళి. క్రీడాసరస్సు, నలుచదరముగా నుండి నాలుగువైపుల దిగునది.
కేళి. సం. ఆట; పురుషులు స్నేహమున స్త్రీలు మొదలగువారిని గద్దించుట కొట్టుట పరిహసించుట మొదలుగాఁ గలది; ప్రియునితోడి విహారము నందలి నాయిక యొక్క క్రీడ.
కేళిక. ఆట; నృత్యము.
కేళికిలుఁడు. సం. విణ. నవ్వించువాఁడు.

## కై

కై. చేయి, హస్తము; తొండము. అప. చతుర్థీవిభక్తియందు వచ్చెడు ఒక ప్రత్యయము; హల్లునకు యతి. రూ. కయి.
కైంకర్యము. సం. ఊడిగము; భగవంతునికిని భగవద్భక్తులకును జేసెడి యూడిగము.
కైక. కైకేయి.
కైకట్టు. సందర్భము.
కైకలవాఁడు. కరిణలు.
కైకానుక. రూ. కయికానుక.
కైకేయి. సం. కేకయరాజు కూఁతురు.
కైకొను. అ.క్రి పూను స.క్రి. గ్రహించు; లక్ష్యపెట్టు.
కైకొలుపు ప్రే. కైకొనఁజేయు.
కైకోల. రూ. కయికోల.
కైకోలు. అంగీకారము; గ్రహణము.
కైచేఁపులు బ. నమస్కృతి.
కైజీతకాఁడు. కంబలాయుధసేవి.?
కైజీతము. బత్తెము. రూ. కయిజీతము.
కైజో. గుఱ్ఱపు ముఖచేష్ట; వాగెను వెనుకకు ఈడ్చికట్టుట.
కైజామోర. అశ్వశిరఃకంపము.
కైజేరు. అ.క్రి. ఒఱగు.
కైజే. కపింజలము.
కైటభారి. సం. హరి, వెన్నుఁడు.
కైడర్యము.సం.కటిపేము†;పినగుమ్మడ†
కైత. కవిత్వము.
కైతవము. సం. కపటము; జూదము.
కైతట్టు. భృంగారము.
కైతప్పు. చేపొరపాటు.
కైతాళము. చేతవాయించుకంచుతాళము.
కైదండ. రూ. కయిదండ.
కైదార(రి)కము } సం. కేదారముల
కైదార్యము } సమూహము.
కైది. ఖైదీ.
కైదు. కపింజలము.
కైదువ }
కైదువు } ఆయుధము.
కైపదము. మి. కవిపరిజ్ఞాన పరీక్షార్థము పూరింపనిచ్చెడి పద్యాంతము, సమస్య.
కైపాల. అడపము; కక్షపాల.
కైపు. లాహిరి; అందము; విజృంభణము; విధము.
కైఫీయతి. హిం. ఒకసంగతి వివరము.
కైముడి. వాద్యవిశేషము.
కైమోడుపు. నమస్కృతి. రూ. కైమోడ్పు.
కైరఁడు. పేరుగల గుఱ్ఱము.
కైరవడి. కవిరియుండ.
కైరవము, సం. తెల్లకలువ†.
కైరవిణి. సం. తెల్లగలువల సమూహము; తెల్లగలువలుండు కొలను.
కైరవుఁడు.సం. జూదరి; పగవాఁడు.
కైలాగు కైదండ [పాయముగలవాఁడు.
కైలాటకాఁడు. విణ. కుత్సితుఁడు,మాయో
కైలాటము. మాయోపాయము.
కైలాసము. సం. కుబేరుని యునికిపట్టు; శివుఁడుండెడి వెండికొండ.
కైలు. హిం. పండిన ధాన్యపు కొలఁత.
కైలుదార్లు. బ. నూర్చినధాన్యము కొలిపించువారు.
కైవడి. విధము; పోలిక.
కైవడిముస్తె తుంగముస్తె†.
కైవర్తము }
కైవర్తి } సం. కైవడిముస్తె†.
కైవర్తుఁడు. సం. పల్లెవాఁడు; చేఁపలఁబట్టువాఁడు, జాలరి.
కైవల్యము. సం. కేవలభావము, అద్వితీయ స్థితి, మోక్షము.
కైవసము. అధీనము.
కైవళి. కైవడి.
కైవారపు చేతులు. బ. నతివిశేషము.

కైవారము. స్తోత్రము, పొగడ్త; చుట్టు; గనిమయంచు. సం. వందిస్తోత్రము.?
కైవారముచేయు. స క్రి. స్తుతించు.
కైవారవాక్యములు. మి. స్తోత్రముచేయు వాక్యములు.
కైవారి. సం. వంది.?
కైవు. ఉన్మాదము, కైపు.
కైవ్రాలు. అ. క్రి. రూ. కయివ్రాలు.
కైవ్రాలుచు. క్రి. కైవ్రాలఁజేయు.
కైశికము. సం. వెండ్రుకల సమూహము.
కైశికి. సం. ఒక కావ్యవృత్తి.
కైశోరము. సం. పదిమొదలు పదునైదేండ్ల వఱకుగల వయస్సు.
కైశ్యము. సం. కైశికము.
కైనన్న ఆహ్వానము. [గూరుపరి.
కైనరుఁడు. కవీశ్వరుఁడు, కబ్బపుఁ
కైసాటిచుక్క. హస్తనక్షత్రము.
కైసేఁత. అలంకారము.
కైసేయు. స. క్రి. అలంకరించు;పూజించు.

## కొ

కొంకనక్క. చిన్నజాతినక్క, గుంట నక్క, కిఖి.
కొంకర. వంపు.
కొంకరలువోవు. అ. క్రి శైత్యాదులచేతఁ గాళ్లు చేతులు మొదలగునవి సిగిడికొను.
కొంకి. వంపుచీల; దోఁటి. బ. మచ్చిలి గుంతకు పార్శ్వమున ఉండెడిఎముకలు; మోఁకాలిచిప్పకు లోతట్టు రెండుప్రక్కల నుండెడి ఎముకలు.
కొంకు. భయము; వెనుదీయుట; సంకోచము. అ.క్రి. భయపడు; వెనుదీయు; సంకోచించు. [స్ఖలనము.
కొంకుపాటు. భయపడుట;సంకోచపడుట;
కొంకువోవు. అ.క్రి. కొంకరలువోవు.
కొంగ. బకము, క్రౌంచము.
కొంగకాళ్లవాఁడు. విణ.నిడుపుమోఁకాళ్ల వాఁడు, ఊర్ధ్వజ్ఞువు.
కొంగవాలు. మాదిగకత్తి.
కొంగు. వస్త్రమునకు మొదటను చివరను ఉండెడిది, చెఱగు.
కొంగుమాయు. అ.క్రి. బహిష్ఠయగు.
కొంగోడువడు / కొంగోడువోవు } అ. క్రి.ఒడ్డిగిల్లు; ఒఱగు.
కొంచె. క్రౌంచపర్వతము; క్రౌంచపక్షి; కొంగు.
కొంచెగుబ్బలి. క్రౌంచపర్వతము.
కొంచెదీవి. క్రౌంచద్వీపము.
కొంచెమల. క్రౌంచపర్వతము.
కొంచెమలగొట్టినజాణఁడు. క్రౌంచదారణుఁడు, కుమారిస్వామి.
కొంచెమొగ్గరము. క్రౌంచవ్యూహము.
కొంచెసారము. క్రౌంచ(మధ్యమ)స్వరము.
కొంచించు. అ.క్రి. సంకోచించు.
కొంచియము. న్యూనత. విణ. అల్పము.
కొంచు. మలినస్వేదము.అ.క్రి. సంకోచించు.
కొంచుఁబోవు స.క్రి. పట్టుకపోవు.
కొంచువచ్చు. స క్రి. తెచ్చు.
కొంచెకత్తె. విణ అల్పురాలు; సామాన్యురాలు. [న్యుఁడు. రూ. కొంచెగాఁడు.
కొంచెకాఁడు. విణ.అల్పుఁడు; సామా
కొంచెతనము. అల్పభావము. [ముగు.
కొంచెపడు. అ. క్రి. తక్కువపడు; సన్న
కొంచెపుది. అల్పము.
కొంచెపువాఁడు. అల్పుఁడు.
కొంచెము. కించిత్తు, అల్పము; న్యూనత.
కొంజు. అ.క్రి. సంకోచించు.
కొంట. కొనుట. [కీలుఁడు; భ్రష్టుఁడు.
కొంటె. విణ. తుచ్ఛుఁడు; అకార్య
కొంటెతనము. తుచ్ఛత్వము.
కొండ. మల, పర్వతము
కొండకంది. సస్యవిశేషము†. బ. అధాన్యము.
కొండకాకి. ఒక దినుసు కాకి.
కొండకాలువ. సెలయేఱు, ఝరము, పర్వతమునుండి పుట్టిన ప్రవాహము.
కొండకొమ్ము. పర్వతశృంగము [దుర్గము.
కొండకోట. వరణాకారమైన పర్వతము,
కొండకోఁతి. బాలక్రీడావిశేషము.
కొండకోలు. కొద్దియగుట.

కొండంగి. కొండముచ్చు.
కొండగీఁడు. కొండెము చెప్పువాఁడు.
కొండగుద్దలి. ఱాళ్లు పెకలించు గుద్దలి.
కొండగుఱుతు. సామాన్యలక్షణము.
కొండగోనుగు. అక్షోటము†.
కొండగొఱి(ఱ్ఱి)య. కొండగొఱ్ఱె.
కొండగొఱ్ఱె. రోహిషము, గాడిదవంటి మృగవిశేషము.
కొండగోఁగు } కర్ణికారము†.
కొండగోను }
కొండగోల. మృగవిశేషము. [గోనసము.
కొండచిలువ. కొండపాము, అజగరము;
కొండచీమ. ఒకదినుసు చీమ, ఉద్దీపకము
కొండచూలి. పార్వతి. [న్యము.
కొండజొన్న. సస్యవిశేషము†. బ. అ ధా
కొండతంగేడు. ఒకదినుసు తంగేడు†.
కొండతేనె. కొండఱాళ్ళనుబట్టెడు తేనె.
కొండత్రిమ్మరి. కోఁతి, అగచరము.
కొండదిగు. అ. క్రి. కొండమీఁదినుండి దిగు.
కొండనాలుక. అంగిటనుండెడి చిఱు నాలుక, గళశుండిక.
కొండపగతుఁడు. ఇంద్రుఁడు, గోత్రారి.
కొండపలుకు. పర్వతబిలమునందలి ప్రతిధ్వని.
కొండపిండి. వృక్షవిశేషము, నగభేది.
కొండప్రత్తి. ఒకదినుసుప్రత్తి†.
కొండబూరుగు. కూటశాల్మలి†.
కొండబెండ. కచ్ఛూరకము, తిన్త్రిణి†.
కొండమల్లయ్య. శివుఁడు.
కొండమల్లె. గిరిమల్లిక†.
కొండమామిడి. కోశామ్రము†.
కొండమారేఁడు. గంధగర్భము†.
కొండము. గుండము.
కొండముచ్చు } గోలాంగూలము, నల్లని
కొండమునువ } మూఁతిగలకోఁతి.
కొండ్రముచ్చు }
కొండయల్లుఁడు. శివుఁడు.
కొండరాచూలి. అమ్మిక, పార్వతి.
కొండఱెక్కలుగొట్టినదంటి. గోత్రభిదుఁడు, ఇంద్రుఁడు.
కొండఱేఁడు. నగాధిరాజు, హిమవంతుఁడు.

కొండల్లము. తృణపుష్పిక, ఒకదినుసు అల్లము†. [వ్యాధజాతివిశేషము.
కొండవారు. కొండయందుండు బోయలు,
కొండవీటిజంగము. కైలాసవాసి, పార్వతీపతి, శివుఁడు.
కొండసికి. పర్వతశృంగము.
కొండాటము. సంతోషము.
కొండాడు. స. క్రి. స్తుతించు.
కొండి. అలము, తేలుకొండి; ఱెక్క తలుపు నంచులయందుఁ గట్టెడు తేలు తోఁకవంటి యినుప గొళ్లెము.
కొండిక. బాలుఁడు; బాలిక. విణ. చిన్న.
కొండికది. బాలిక.
కొండికనాఁడు. బాల్యకాలము.
కొండికవాఁడు. బాలుఁడు.
కొండియ. రాజులు మొదలగువారు మొగము తట్టుచేసికొనెడుముడి, కొండె.
కొండియము. కొండెము; పిశునత్వము.
కొండియఁడు. విణ కొండెకాఁడు.
కొండీఁడు. విణ కొండెకాఁడు.
కొండె. కొండి; కొండియ.
కొండెంగ. కుండంగి.
కొండెకత్తె. విణ. కొండెము చెప్పు స్త్రీ.
కొండెకాఁడు. విణ. పిశునుఁడు, కొండెము చెప్పెడువాఁడు; తంత్రవాది.
కొండెము. చాడి, పైశున్యము.
కొండెవల. చేఁపలఁ బట్టుటకు ఒకఁడు వేసెడు వల. [మతికొంత.
కొండొక. విణ. బాలుఁడు; చిన్న; కొంచెము,
కొంద్ర. మళ్ళించి దున్నినచాలు.
కొంద్రకైదువు. నాఁగలి.
కొంత. ఇంచుక, కొలఁది, కించిత్తు.
కొంతము. కుంతము, ఆయుధ విశేషము.
కొందఱు. బ. కొంతమంది.
కొందలపడు. అ. క్రి. కలఁతపడు.
కొందలపాటు. కొందలపడుట.
కొందలము. విచారము, దుఃఖము; క్షోభము
కొందలించు. అ. క్రి. కలఁతపడు.
కొందాఁక. కొంతవఱకు.
కొందు. స. క్రి సజ్జగ నఱకు.
కొంప. ఇల్లు.

కొంపచెఱుపు. అప్రయోజకుఁడు.
కొంపోవు. స. క్రి. తీసికొనిపోవు.
కొంసీలు. ఇం. కవున్సిలు.
కొకిబికి. విణ. చక్కనితప్పినది [కొక్కెర.
కొక్కరాయి. కొంగ, బకము, బలాక,
కొక్కరించు. అ. క్రి. (కోఁతి) వెక్కిరించు; పక్షులు కాళ్లతో పెల్లగించు.
కొక్కరింత. కొక్కరించుట.
కొక్కి. విణ. హెచ్చు తక్కువైనది.
కొక్కిన. మల్లబంధవిశేషము.
కొక్కు. కొంగ; పందికొక్కు, మూషకము
కొక్కురౌతు. మూషికవాహనుఁడు, వినాయకుఁడు. రూ. కొక్కురవుతు.
కొక్కెర. కొక్కరాయి.
కొక్కెరతొలివేల్పు. బకాసురుఁడు.
కొక్కెన. ఒకచెట్టు †.
కొక్కొరొకో. కోడి కూయుటయందగు ధ్వన్యనుకరణము. రూ. కొక్కొక్కో
కొచ్చెమాటలు. గర్వోక్తి, తొందరమాట.
కొజ్జ. మందుఁడు.
కొజ్జా. హిం. అంగజాల, రాణివాసపు కావలివాఁడు; మందుడు. [చోటు.
కొటారము. ధాన్యాదిరాసు లుంచెడు
కొటారి. ఉగ్రాణపువాఁడు.
కొటారు. కొటారము; ఉప్పురాసులుండు స్థలము, ఉప్పుకొఠారు. [నుఁడు.
కొటిక. గ్రామము, కొట్టిక; లోభి; వామ
కొటికాఁడు. రూ. కొట్టికాఁడు.
కొటికాండ్రు. బ. రూ. కొట్టికాండ్రు.
కొట్టకొన. అన్నిటికిఁగొన, మిక్కిలిచివర.
కొట్టడి. సామగ్రులుంచెడు గది, కోష్ఠము.
కొట్టము. నృత్యవిశేషము; హల్లీసకము; అనుకూలకాల; పసులు మొదలగువానిని గట్టెడుచోటు, కోష్ఠము.
కొట్టరువు. రూ. కొటారు
కొట్టాడు. అ. క్రి. కలహించు; బాధపడు.
కొట్టాము. ఒకదేశము; పసులు మొదలగు వానిని కట్టెడుచోటు.
కొట్టి. వేగు. రూ. కోటి.
కొట్టించు. స. క్రి. ప్రహరింపఁజేయు.
కొట్టిక. కొటిక.

కొట్టికాంఢ్రు. వేగరులు.
కొట్టికాఁడు వేగరి.
కొట్టు. దెబ్బ, ప్రహరణము; సామగ్రి యుంచెడి యిల్లు, కోష్ఠము; చతురుపాయములలో నాల్గవది. స. క్రి ప్రహరించు, ప్రహరణముచేయు.
కొట్టుపడు. అ. క్రి. వ్యయమగు.
కొట్టులాఁడు. అ. క్రి. కలహించు.
కొట్టులాట. కొట్టులాడుట, కలహము.
కొట్టె. మట్టియొఱల యంతటి దళముగల కాఁగు; కనూలవిశేషము
కొట్నము. వడ్లదంపకము; వివాహతంత్ర విశేషము; ఊడిగము.
కొట్ర. వానరుఁడు; పిండి మొదలగువాని నుదుకఁబెట్టుటకుఁ బెట్టెడి యెసరు.
కొట్లమారి. విణ. కొట్లుపడు స్వభావము గలవాఁడు
కొట్లాట రూ. కొట్టులాట.
కొఠాము. కోష్ఠము.
కొఠే. సాహుకారి ఇల్లు; వర్తకసంఘము.
కొడమ. ముఖభాగమునఁగట్టు లేక నడుమ వలవలె నల్లికగల యీఁతవంటి మత్స్య గ్రహణసాధనవిశేషము.
కొడవండ్లు. బ. కొడవళ్లు, లవిత్రములు.
కొడవలి. లవిత్రము, గడ్డి వరి మొ॥ కోసెడు సాధనము.
కొడన. కొండమల్లె†.
కొడి. దీపశిఖ.
కొడిద. నికుంచ్య చతురంగుళి.
కొడిది ఒక చెట్టు. [పుడిసిలి.
కొడిదిలి. వంచినచేర; నికుంచ్యహస్తము,
కొడిమె. పాపము; అబద్ధోక్తి; అపవాదము, అపనింద; కష్టము; కువేణి, చేఁపలబుట్ట; దురవస్థ.
కొడిమెలాఁడు. విణ. పాపాత్ముఁడు.
కొడివె. రూ. కొడిమె
కొడిన, కొడిసె } కుటజము†.
కొడిసెపాల, కొడిసెవిత్తు } ఇంద్రయవము. రూ. కొడిసెప్రాలు.
కొడుకఁడు, కొడుకు } కన్నకొడుకు, పుత్రుఁడు.

కొడుకుకూఁతురు. పౌత్రి.
కొడుకుకొడుకు. పౌత్రుఁడు.
కొడుఁగురు. దీపముయొక్క చిట్టెము.
కొడుపు. గంట మొదలగునవి వాయించెడు సన్నకొయ్య; బలపము మొదలగువాని కోపు; కోణము, వీణాదులతంతి మీటుటకు బంగారు మొదలగువానితో జేసి వ్రేలికి వేసికొనెడు గోరు; వెదురు కనుపుల నడిమిభాగము.
కొడుము. బిందెవంటి కుండ.
కొడ్కు. రూ. కొడుకు.
కొడ్డి. రూ. కొడిది.
కొణజా. వాకిటికావలియిల్లు.
కొణత. కుక్కనుఁగట్టెడుకొయ్య; మల్లపరికర విశేషము
కొణతము. కంబము. కొణత.
కొణిఁగె. కుప్ప; దిబ్బ.
కొణిగ. మంజూరు. రూ. కొణిగె.
కొణిత. మల్లపరికర విశేషము.
కొణిది. జాతిభేదము.
కొణిదిలి. రూ. కొడిదలి.
కొణిదెఁడు. అరగుప్పెఁడు.
కొణుఁగురు. దీపముయొక్క చిట్టెము.
కొణుజా. పిడుఁజా, పశువులదేహమందు చేరి రక్తము పీల్చెడు జంతువు.
కొణుదురు. రూ. కొణుఁగురు.
కొతిమిరి. కుస్తుంబురువు. రూ. కొత్తిమెరి†
కొతిమెర } రూ. కొతిమిరి|.
కొతిమెరి }
కొతుకు. గ్రస్తము, వర్ణలోపముగలమాట; సంకోచము. అ. క్రి. వర్ణలోపముగా మాటాడు; సంకోచించు.
కొతుకుపడు. అ. క్రి. (మాట) లుప్తవర్ణమగు; సంకుచితమగు.
కొత్తడము. కాలావయవము, బురుజు
కొత్తడి. స్త్రీ సమూహము.
కొత్తమిరి. కొతిమిరి, దనియాలపైరు†. బ. దనియాలు.
కొత్తెము. తాటిపండు విత్తులోని కండ.
కొత్తముట్టు. నూలిపోగు అతుకు.
కొత్తళము. బురుజు.
కొత్తి. స్త్రీ.

కొద. న్యూనత, కొదువ.
కొదమ. పశుపక్ష్యాదులపిల్ల; ఆఁడుమేఁకపిల్ల. విణ. యౌవనము తలచూపినది; దృఢము.
కొదమటేనుఁగు. కరికలభము.
కొదమల్లు. బ. కొత్తిమిరి విత్తులు.
కొదరు. అ. క్రి. అతిశయించు; చెదరు, రేఁగు
కొదవ. కొఱఁత, న్యూనత.
కొదుక. కొదవ. విణ. తక్కువ.
కొదుకు. అ. క్రి. వెనుదీయు.
కొదుగు. పరాఙ్ముఖము.
కొదుపు. స. క్రి. ఏదేని నోటవేసికొని మ్రింగక యూరక నములు.
కొదువ. కొదవ, తక్కువ. [సూక్ష్మము.
కొద్ది. పరిమితి; కొంచెము, అల్పము,
కొద్దికొద్ది. కొంచెకొంచెము, అల్పార్థకము.
కొద్దికాఁడు. అల్పుఁడు; క్షుద్రుఁడు.
కొద్దిగా వినుట. ఈషచ్ఛ్రవణము.
కొద్దిది. విణ. కొంచెమైనది.
కొద్దిపడు. అ. క్రి. కొంచెపడు.
కొద్దివాఁడు. కొంచెపువాఁడు.
కొన. అగ్రము; చెట్టుకొమ్మ చివర.
కొనకొను. అ. క్రి. యత్నించు.
కొనచెవి. కర్ణోర్ధ్వభాగము, చెవికొనక
కొనటి. రూపహీనుఁడు.
కొనరిక్క. రేవతీ నక్షత్రము.
కొనలిడు } అ. క్రి. వర్ధిల్లు.
కొనలొత్తు }
కొనసాగు. అ. క్రి. సిద్ధించు; కొనలొత్తు, వృద్ధిబొందు.
కొని. రూ. కొన్ని.
కొనిపించు. ప్రే. కొనునట్లొనర్చు.
కొనిపోవు. స. క్రి. కొంపోవు, పట్టుకపోవు రూ. కొనుచుఁబోవు.
కొనియాట. నుతించుట; ఆదరించుట; కాపాడుట; కొలుచుట.
కొనియాడు. స. క్రి. స్తుతించు; ఆదరించు; కాపాడు; కొలుచు.
కొనివచ్చు. స. క్రి. తెచ్చు.
కొను. అ. క్రి. నాటు; సరిపడు. స. క్రి. అపహరించు; క్రయము చేయు. వెలకుఁ

దీయు; తీసికొను, పుచ్చుకొను,
గ్రహించు, పట్టుకొను; పరిగ్రహించు;
లక్ష్యపెట్టు; క్రేయు. [పించుట.
కొనుగోలు. క్రయము; నట్టువుఁడు కొలి
కొనుచేవచ్చు. స. క్రి. తెచ్చు.
కొనుజు. పిడుఁజు. రూ. కొణుజు
కొనుట. కొనుగోలు, క్రయము.
కొనుబడి. కొనుట.
కొలుమొదలు. కొనుటకిచ్చిన ధనము.
కొన్నాళ్ళు. బ కొన్ని దినములు.
కొన్ని. స. (కొంతశబ్దమునకు అమహ
దర్థక బహువచనాదేశము.) కొంత
సంఖ్యగలవి. [రము.
కొపురు. శిఖరము; ఔన్నతి. రూ. కొప్ప
కొప్పరము. శిఖరము; ఉన్నతి; విజృంభ
ణము; విజృంభితము; అంసము. [భించు
కొప్పరంచు. అ. క్రి. అతిశయించు; విజృం
కొప్పరింత. అతిశయించుట; విజృంభ
ణము.
కొప్పు తలయందుదోఁపిన వెండ్రుకల
ముడి. కేశబంధము; ఇంటి నడికొప్పు;
వింటికొన.
కొప్పువల. ఒగిడిగ, బాలపాశ్య.
కొప్పెర. వెడల్పుముఖము గల పెద్ద
పాత్రము, కటాహము; నారికేళ పేశము;
కుడక.
కొప్రము. కొప్పగము, శిఖరము.
కొబ్బరి. కుడక, నారికేళము రూ. కొబ్బెర
కొబ్బరికల్లు. నారికేళాసవము.
కొబ్బరికాయ. బొండము ఒలిచిన నారి
కేళ ఫలము. [కాయలోని గుంజు
కొబ్బరిగుంజు. మొక్క మొలచిన కొబ్బరి
కొబ్బరిచెట్టు. నారికేళము †.
కొబ్బరినూనె. నారికేళ తైలము.
కొబ్బరిపువ్వు. మొక్క మొలచిన కొబ్బరి
కాయలోని పువ్వు. [బెల్లము.
కొబ్బరిబెల్లము. కొబ్బరికల్లువండి చేసిన
కొబ్బరిబొండము. నారికేళఫలము.
కొబ్బరియుండలు. బ. మాండములు,
భక్ష్యవిశేషము
కొబ్బెర. కొబ్బరి, చిప్పతీసిన టెంకాయ.

కొబ్బెరకాయ కొబ్బరికాయ, టెంకాయ.
కొబ్బెరపండు. కొబ్బెరకాయ.
కొబ్బెరయుండ. కొబ్బరియుండ.
కొమ. శాఖ; అంకుది. రూ. కొమ్మ.
కొమరసామి కుమారస్వామి.
కొమరాలు. యౌవనవతి; సౌందర్యవతి.
కొమరిత కూఁతురు.
కొమరితె. కొమరాలు.
కొమరు. వృత్తియందు కొమిరెశబ్దమున
కగు ఆదేశము; సౌందర్యము, మనోజ్ఞత.
విణ. మనోజ్ఞము, సుందరము.
కొమరుడాలు. అజ్జవాలు, కోడి.
కొమరుఁడు. కన్నకొడుకు; కుమారస్వామి;
పిన్నవయసువాఁడు.
కొమరుఁదనము. ఈడు.
కొమరుఁబాయము. ఈడు.
కొమరులు. బ. ఇంటి వెన్నుపట్టె క్రింది
కురుఁజాలు; కొడుకులు.
కొమరుసామి. కుమారస్వామి.
కొమరుసామిరథము. మి. కుక్కుటము.
కొమరె. కొమరాలు; పుత్రిక, కుమారి.
కొమారిత. కూఁతురు.
కొమార్తె. కూఁతురు.
కొమిరె. యౌవనముగల స్త్రీ; స్త్రీ.
కొమ్మ. కోటకొమ్మ, కపిశీర్షము; శాఖ; స్త్రీ
కొమ్మటెంకిమెకము. శాఖామృగము, కోఁతి
కొమ్మతారుపుగుల్ల. ఎడకత్తియ, దూతిక.
కొమ్మత్రిమ్మరి. శాఖామృగము, కోఁతి.
కొమ్మవాటుమెకము అడవితిరుగుడు, కోఁతి
కొమ్మనఁటి. కదళీవిశేషము †.
కొమ్మనగొట్టెపండిచెట్టు. పూతిక †.
కొమ్మనగొలిమిడి. మూలఫల †.
కొమ్మనగోర వృక్షవిశేషము †.
కొమ్మమెకము. శాఖామృగము, కోఁతి.
కొమ్మరఁటి. కదళీవిశేషము †.
కొమ్మి ఎఱ్ఱగోరంట †.
కొమ్ము. ఉకారాంతముయొక్క రూపాం
తర నామము; శృంగము, ఎద్దు మొద
లగువాని కొమ్ము; మాదిగవాఁడు
క్రొవ్వుంచుకొనెడు పాత్రము; పనువు
మొదలగువాని ఎండిన నిడుపాటి గడ్డ;

చిమ్మనఁగ్రోలి; పల్లకిబొంగు; ఏనుఁగు యొక్క దంతము; పందికోఱ; ఊదెడి సుషిరవాద్య విశేషము; శాఖ; శిఖరము; కొన; ఉత్సాహము; బలము; గవుండ్ల వాఁడు బందము తగిలించెడు కత్తిపిడిక లోని వంకర కొయ్య; అగ్రము; అందో ళికోభయ దండము.

కొమ్ముకాఁకర. కారవేల్లవిశేషము †.

కొమ్ముకాటు. వరాహము.

కొమ్ముకాఁడు. వరాహము; అగసాలె వాఁడు; కొమ్మువాఁడు.

కొమ్ముచేఁప. ఒకజాఁడు చేఁప, శృంగి.

కొమ్ముటేనుఁగు. మగయేనుఁగు.

కొమ్ముపెసర. సస్యవిశేషము †. బ. అ ధాన్యము.

కొమ్ముపొట్లతీఁగె. కన్యాకబ్జలత †

కొమ్మమాచకమ్మ. స్తనములు గలిగి రజోదర్శనము లేని స్త్రీ. [సేయు.

కొమ్ములుసూపు. స. క్రి. అలక్ష్యము

కొమ్మువాఁడు. కొమ్ముఁదెసు మాఁదిగ వాఁడు.

కొయుఁగూర. కోయఁదగినసల్లతోఁటకూర †

కొయ్య. కఱ్ఱ, మ్రాను, దారువు.

కొయ్యగాలు. కోఁత కోసినమోడు.

కొయ్యగూట(టా)ము. దున్నిన మంటి గడ్డలు చిదుకఁ గొట్టునది.

కొయ్యగూర. కొయుగూర †.

కొయ్యతోఁటకూర. కొయ్యగూర †.

కొయ్యదిప్ప. అడిబండ, దుష్టుఁడు

కొయ్యనగాండ్రు. బ. మూర్ఖులు.

కొయ్యుగూర. కొయుగూర †.

కొరక. అప్రహతభూమి.

కొరడా హిం. జాటీ, చబుకు, కశ.

కొరదు. వంకరగాక సరిగానుండెడిఇంద్ర ధనుస్సు; గుడ్లగూబ; మత్స్యభేదము.

కొరద. మత్స్యవిశేషము

కొరన. కొరక.

కొరవంజి. ఎఱుకవాఁడు; ఎఱుకత.

కొరవి. కడిమి †; ఎఱ్ఱగోరంట †.

కొరవితాల్పు. పిశాచము.

కొరసానిగండు. క్రూరమృగ విశేషము.

కొరి. తెప్ప. డిమి వెండ్రుక, అర్మము

కొర్నవగండు. కొరసానిగండు

కొఱ. కొఱఁత; ప్రయోజనము; మత్స్య విశేషము; శిల్పము; పాఠీనమత్స్యము; కొఱ్ఱ, ప్రియంగువు †; న్యూనత; అప్ర యోజనము. విశే. అప్రయోజకము; కొంచెము; యోగ్యము.

కొఱఁకు రూ. కొరను.

కొఱఁత. తక్కువ, న్యూనత.

కొఱఁతనుఱుకు. స. క్రి. అకార్యము చేయు. విశే. అకార్యము చేయువాఁడు.

కొఱకచ్చు. కొఱవి.

కొఱకు నిమిత్తము, చతుర్థీవిభక్తియందు వచ్చెడు ప్రత్యయము.

కొఱకొఱ. కోపవికారము.

కొఱకొఱలాడు. అ. క్రి. కోపగించు.

కొఱగానిది. విశే. కొఱమాలినది.

కొఱగానివాఁడు. అప్రయోజకుఁడు.

కొఱగామి. అకార్యము; దుర్లక్షణము; దోషము. [కొరడు.

కొఱడు. ఆయుధవిశేషము; మ్రానిమోడు;

కొఱడుకోల. ఆయుధవిశేషము.

కొఱడుపాఱు. అ. క్రి. తిమురుపట్టు.

కొఱను. పసులు మేయుకంచె, వివీతము; పక్షులెర యేరి తిను చోటు.

కొఱనోము. తక్కువనోము.

కొఱపము. గొఱపము, అశ్వక్రకచాంకము

కొఱప్రాణము. మి. కుట్టుసుఱు.

కొఱప్రాణులు. మి. కొనయూపిరిగలవారు

కొఱమాలినవాఁడు. పనికిమాలినవాఁడు, అయోగ్యుఁడు.

కొఱముట్టు. పనిముట్టు, ఉపకరణము.

కొఱలు. అ. క్రి. నిండు; ఉండు; ప్రకా శించు; ఒప్పు. స. క్రి. పొందు.

కొఱవ. ఒక తక్కువజాతి.

కొఱవత. కొఱవది.

కొఱవి. కొంతకాలినకఱ్ఱ, అలాతము.

కొఱవిచీమ. పెద్ద యెఱ్ఱచీమ.

కొఱవిదయ్యము. పిశాచభేదము.

కొఱవోవు. అ. క్రి. మూర్ఛిల్లు

కొఱనంది. ఆయము, జీవస్థానము.

కొఱు. రూ. కొఱ్ఱు.
కొఱుకు. మేహరోగవిశేషము. స. క్రి. కఱచు, దష్టముచేయు.
కొఱుకుపుండు కొఱుకు.
కొఱ్ఱ. మత్స్యభేదము; ప్రియంగువు, సస్యవిశేషము†. బ. కంగుధాన్యము.
కొఱ్ఱు. మేకు, శూలము.
కొల. పాపము; హింస; కొలిచినకొల.
కొలఁకు } కొలను, సరస్సు.
కొలకువు }
కొలఁది. లోఁతుయొక్క ప్రమాణము; పరిమితి. విణ. శక్యము.
కొలకొల కలకలధ్వని.
కొలగాఁడు. ధాన్యము కొలుచువాఁడు.
కొలగారము. ధాన్యముకొలతకిచ్చెడుకూలి
కొలత. పరిమాణము; ధాన్యము మొదలగు వానిని కొలుచుట.
కొలనిమేఘము మి. వస్త్రవిశేషము.
కొలను. మడుగు, సరస్సు.
కొలము. కులము, సజాతీయప్రాణి సమూహము; వంశము.
కొలవేళులు. బ. వట్టివేళ్లు.
కొలారకము. కొలత.
కొలారము } చతుశ్శాలము, నడుమ బయలును నాలుగు ప్రక్కలఁ
కొలారు }
గట్టడమును గల యిల్లు.
కొలారుబండి. గంత్రి, ఎడ్లబండి.
కొలి. బిల్లగోడాడునపుడు బిల్లఁబెట్టికొట్టుటకఁ త్రవ్విన చిన్న పల్లము.
కొలికి ముక్కునంటినకంటిమూల; హారము మొదలగువానికి తగిలెచ్చెడు వంకరకమ్మి; పరిపాకము; కంఠము [లించెడు పూస.
కొలికిపూస. హారమధ్యమణి, కొలికి దగి
కొలికిముడి. వదలుముడి.
కొలిపించు అ. క్రి నట్టువఁడు కొను గోలుచేయు. ప్రే. ధాన్యాదికము కొలువఁ జేయు.
కొలిమి. కమ్మరి నిప్పుంచెడు పల్లము.
కొలిమితిత్తి కొలిమి యూఁదెడు తిత్తి, భస్త్రి, భస్త్రిక.
కొలుచు. ధాన్యము; పరిధాన్యము. స. క్రి. దేవాదులను పూజించు; సేవించు; వస్త్రధాన్యాదికము కొలతచేయు.
కొలుపు గ్రామదేవతకు చేసెడు ఉత్సవము. అ. క్రి నట్టువఁడు కొలిపించు; సమ్మతించు; సరిపడు; చెల్లు. ప్రే. పురికొలుపు; పుట్టించు; (కను) గీటు; అనుప్రయుక్తమైన కొను ధాతువునకు ప్రేరణమునందు వచ్చెడి రూపము.
కొలువడి. కొలత
కొలువానములు. మత్స్య విశేషము.
కొలువు. రాజాదిసభ, ఆస్థానము, చాకిరి. సేవ; ఉత్సవవిశేషము.
కొలువుకాఁడు. సేవకుఁడు.
కొలువుకూటము. సభాస్థానము. [హించు
కొలువుగొను. స. క్రి. సేవకునిగా పరిగ్ర
కొలువుడుకాఁడు. సేవకుఁడు. [తెలుపునది
కొలె. ద్ర. మొదలుకొని అను నర్థమును
కొల్ది విణ. రూ కొలఁది.
కొల్ను. రూ. కొలను.
కొల్పుడుచేయి. నతివిశేషము.
కొల్ల. చూఱ, దోఁపుడు, అపహరణము.
కొల్లకత్తె. విణ. కొల్లపెట్టుస్త్రీ.
కొల్లకాఁడు విణ. కొల్లపెట్టువాఁడు.
కొల్లకొట్టు. స.క్రి. అపహరించు; (అధికలాభముగ) సంపాదించు.
కొల్లగొను. స.క్రి. కొల్లపెట్టు.
కొల్లపెట్టు. స.క్రి. అపహరించు.
కొల్లలాడు. స.క్రి. దోఁచుకొను.
కొల్లవోవు. అ.క్రి. చూఱవోవు.
కొల్లాడు. స.క్రి. కొల్లపెట్టు.
కొల్లాపురి. ఒక పట్టణము.
కొల్లాబండి. గాడీ, ఎడ్లబండి.
కొల్లాయగుడ్డ. చిన్న అంగవస్త్రము. రూ. కొల్లాయి.
కొల్లారము } కొలారము; నాలుగిండ్ల
కొల్లారు } బవంతి.
కొల్లారుబండి. గంత్రి, ఎడ్లబండి.
కొల్లి ఒక చెట్టు†.
కొల్వు. కొలువు.
కొల్వుడుకాఁడు. సేవకుఁడు. [స్థలము.
కొళాయి. గొట్టముద్వారా నీరులభించు

కొవ్వు. మేదస్సు,మాంససారము,దర్పము.
కొన. పురితునుక; ఉపయుక్తముకాని తృణాదుల అగ్రాంశము; కొన, చివర, అగ్రము; పట్టికాగ్రము; కేసరము.
కొనగలముత్తెము. కొస ముంతమామిడి వలె నుండుముత్యము.
కొనరు. కోరిక; ఏదేని ఒకవస్తువుతీసికొన్న దానికిచ్చెడుపెచ్చు; ప్రార్థనము; అనులాపము; సంకోచము; అతిశయము. అ. క్రి. విజృంభించు; సంకోచించు. స.క్రి. మిక్కిలికోరు, ప్రార్థించు.
కొస్సె. దర్భ.

## కో

కో. అఱపునందగు ధ్వన్యనుకరణము.
కోంకణము. సం. ఆయుధ విశేషము; ఒక దేశము.
కోగిరి. హిం. గుఱ్ఱపుజీను, ఖోగిరి.
కోఁగు. స.క్రి. గోఱుగు; వాప్యాంకురాళి.
కోఁచ. పిఱికి.
కోఁచెవాఱు. అ. క్రి. భయపడు.
కోఁడు. స. క్రి. బియ్యము మొదలగు వానిని చేటలోఁ బోసికొని ప్రక్కవాటుగా నిటునటు త్రిప్పు
కోఁత. ఛేదించుట,కోయుట; చేనుకోయుట
కోఁతపట్టు. అ. క్రి. కోఁతకోయ నారంభించు.
కోఁతపడు. అ. క్రి. ఖండితమగు.
కోఁతి. వానరము.
కోఁతికొమ్మచ్చి. బాలక్రీడావిశేషము.
కోఁతిపిఱ్ఱమామిడి. రసాలవృక్షవిశేషము†
కోఁతిపుల్లలు. బ. మగ్గపుపలక దారములను మీఁదికిఁదగిలెడు పుల్లలు.
కోఁతిమామిడి. అంబాళము, కపీతనము†.
కోఁతివన్నె. కపిలవర్ణము.
కోఁదాడు. తాళవృక్ష విశేషము†.
కోక. వలువ, వస్త్రము; చీర, స్త్రీలు కట్టుకొను వస్త్రము. [తామర †.
కోకనదము. సం. ఎఱ్ఱకలువ †; ఎఱ్ఱ
కోకము. సం. చక్రవాకము, జక్కవ; తోఁడేలు; బల్లి; కప్ప; ఈఁదు †.
కోకిలము. సం. కోయిల; చిలుక. రూ. కోకిల.
కోకిలాక్షము. సం. ములుగోలిమిడి †.
కోగట ముండనము.
కోగెల. కోకిల.
కోచ. సందేహము.
కోచించు. సం. అ. క్రి.సంకుచించు; సందేహము లేకుఁడ మాట్లాడు. [మూర్ఖులు.
కోజేలు. నీచులు. దయలేనివారు;
కోట. సాలము; పట్టణము చుట్టుఁగల ప్రహరీ, దుర్గపురము, (రాజ్య సప్తాంగములలో ఆఱవది)
కోటకొమ్ములు. కోటమీఁది దళములు.
కోటఁడు. గుడ్లగూబ.
కోటము సం గుడ్లగూబ.
కోటరము. కోదఱికము. సం. చెట్టుతొఱ్ఱ
కోటరింపు పెద్దపులి కూఁత.
కోటరికము. కోటరము.
కోటఱికము కోదఱికము.
కోటవి. సం. దిసమొలది.
కోటానఁగోటులు. మి. బ. అసంఖ్యములు.
కోటి. వేగు; కాష్ఠక్రీడ. సం. అంచు; అతిశయము; చివర; వింటికొప్పు; సంఖ్యావిశేషము; సమూహము.
కోటికాఁడు. వేగువాఁడు.
కోటికాండ్రు బ. వేగువాండ్రు.
కోటివర్ష. స. పిక్కచెట్టు †.
కోటిశము. సం. మట్టిగడ్డలు కొట్టెడు కొయ్య రూ. కోటీశము.
కోటీరము. సం కిరీటము.
కోటు. ఇం. చొక్కాయి; కంచుక విశేషము, బొత్తములతో తొడుగుకొనునది
కోటేరు దుక్కికిపోవునపుడుగాని దుక్కియై మరలివచ్చునపుడుగాని దుంప మీఁదుగా కాఁడికి తగిలించిన నాఁగలి.
కోట్టము. సం. దుర్గపురము.
కోట్టారము. సం. నీటిపల్లము.
కోట్రము }
కోడంట్రము } కోదరికము.
కోడంట్రికము }

కోదంద్రమము
కోదరికము } కోడిలితనము, స్నుషాత్వము.
కోదఱికము
కోరము. సం. గుండ్రకుస్తు, మండలాకారమైన కుష్ఠము.
కోడలు. స్నుష, కొడుకు యొక్క పెండ్లాము. బ. కోడండ్రు.
కోడాడు' అ క్రి. బాధపడు.
కోడి. కుక్కుటము; కుక్కుటి
కోడిగ. రత్నముల యిరువదింటి సంజ్ఞ.
కోడిగము. విలాసచేష్ట; అపహాస్యము.
కోడిగీఁడు. విణ. కోడిగముచేయువాడు.
కోడిటెక్కమువాఁడు. కుక్కుటధ్వజుఁడు; కుమారస్వామి.
కోడిటెక్కమువానన్న. వినాయకుఁడు.
కోడిడెగ. వన్నెకల పందెపు కోడిపుంజు భేదము.
కోడిఁపిట. అనుకర్షము, నొగ చివరక్రింద ఎత్తుగానుంచెడు మోపుడుకొయ్య.
కోడిగెము. ఎగతాళి.
కోడిపందెము. ప్రాణిద్యూతవిశేషము.
కోడిపుంజు. కుక్కుటము, మగకోడి.
కోడిపెట్ట. కుక్కుటి, ఆఁడుకోడి.
కోడిపోరు. ప్రాణిద్యూతవిశేషము.
కోడిబడి. పసిపిల్లలకు చేసి యిచ్చెడు భక్ష్యవిశేషము.
కోడిబుడమలు. బ ధాన్యవిశేషము.
కోడియ. కోడెదూడ.
కోడీ. కోడిగ; ధ్వజము.
కోడీఁడు. కొమరుఁడు.
కోడు. మంచము మొదలగు వానికంబము; ఊరిదరినీటి పల్లము. [యొండు.
కోడుతాలు అ క్రి పండినపైరు మిక్కిలి
కోడె. కాఁడిమరపఁదగినదూడ; విటుఁడు. విణ. యౌవనముగలది, తరుణము. రూ. కోడియ. [కొమరుఁడు.
కోడెకాఁడు. విటుఁడు; పడుచువాఁడు,
కోడెత్రాఁచు. పురుషసర్పము; సర్పభేదము.
కోడెదూడ. పాలువిడిచినగిత్త, వత్సతరము
కోడెరవుతు. ప్రమథవాహనుఁడు, శివుఁడు
కోణంగి. అంగములను వికారముగాఁ జూపి నవ్వుపుట్టించెడుదాసరి; హాస్యనాటకుఁడు.
కోణంగివాఁడు. కోణంగి.
కోణాంగి. కోణంగి.
కోణపుఁడు. సం. మూలఱేఁడు, నైరృతుఁడు
కోణము. సం. అంచు; ఇల్లు మొదలగువాని మూల; గంట మొదలగువానిని వాయించెడు కోడుపు; దుడ్డుగోల; వాద్యవిశేషము; వీణెకోడుపు.
కోణాశ్వుఁడు. సం యముఁడు.
కోణుఁడు. సం. శనైశ్చరుఁడు.
కోదండము. వాలుదనుదండించుటకై పట్టుకొని వ్రేలాడునట్లు మీఁదగట్టెడు త్రాడు. సం. విల్లు; నాలుగుమూరలవిల్లు; వెదురువిల్లు; కనుబొమ; ఒకానొక దేశము.
కోదండరామములు. బ. ధాన్యవిశేషము.
కోద్రంగము. సం. మంచె.
కోద్రవములు. సం. బ. అర్లు†.
కోన. అడవిలోనుండెడి పల్లె; గోసమూహము; అడవి; కోన; మూల; కొండల యందలి మూఁలచోటు; దేశవిశేషము; ఇఱుకు; శైలాగ్ర కోణము; అగ్రము.
కోనత్రిమ్మరి } వనచరము, కోఁతి.
కోనమనికి
కోనఱేఁడు కోణపుఁడు, నైరృతుఁడు.
కోనెఱు. రూ. కోనేఱు.
కోనేఱు. పుష్కరిణి, నాలుగువైపుల దిగునట్లు నలుచదరముగఁగాని దీర్ఘచతురస్రముగఁగాని త్రవ్విన జలాశయము.
కోపకత్తె. మి. విణ. కోపన, కోపముగలస్త్రీ
కోపకాఁడు. మి. విణ కోపనుఁడు, కోపముగలవాఁడు
కోపగించు } స. క్రి కోపించు.
కోపగిల్లు
కోపన. సం. కోపస్వభావముగల స్త్రీ.
కోపనుఁడు సం. విణ. కోపకాఁడు.
కోపపడు. స. క్రి. కోపించు.
కోపము. సం క్రోధము, కినుక.
కోపి. సం. విణ. కోపముగలవాఁడు.
కోపించు. సం. స. క్రి. కోపపడు.

కోపు. బలపము మొదలగువాని కడ్డీ; కడ్డీ; అందము; వింటికొప్పు; నాట్యము; నిమిత్తము; ఒకవైపు. పార్శ్వము; విధము; సమయము; చేపలగుది గ్రుచ్చు నట్టి సూది; మద్యము; నాట్యము తీరుపు [భేదములు
కోపుదారుఁడు సరకులను బైటనుండి తెచ్చి యమ్మెడువాఁడు.
కోపులు. బ. నమస్కారము; నాట్యగతి
కోపువాఱు. అ. క్రి. అందగించు. [స్త్రీ.
కోమ గోపురమువలె పెరిఁగిన పుట్టచివర;
కోమటి వైశ్యుఁడు.
కోమలము. సం. త్రిలి. విణ మృదువు.
కోమలి. సుందరి, చక్కదనముగల స్త్రీ; స్త్రీ,
కోమలికము. చక్కఁదనము.
కోయ. వ్యాధజాతి విశేషము, బోయ, కోయవాఁడు.
కోయష్టికము. సం. చీకగొక్కర.
కోయితోటకూర. కోసినప్పటికి పునః ప్రరోహముగల శాకీః†.
కోయిల. గుడి, ఒకదివ్యస్థలము; కోకిలము.
కోయు. స. క్రి. లవించు, తీగలు మొదలగు వానిని ఛేదించు; పండ్లు పువ్వులు మొదలగు వానిని గిల్లు. [ము; తట్ట.
కోర. గిన్నె; కల్లుత్రాగెడి గిన్నె, చషక
కోరంగి సం. చిట్టెలకి†.
కోరకము సం. మొగ్గ. అవివిరిమొగ్గ; తామరతూఁడు; తక్కోలము†
కోరకొండె. బిడ్డలు మొదలగువారికి ముఖ పార్శ్వమున వేసెడు కొండె (జడ).
కోరగించు. అ. క్రి. ముకుళించు; మొలకెత్తు
కోరటు. ఇం. కోర్టు. [గోడ, కరగోడ.
కోరడి. ఆవరణముగా వేసిన పొడిమట్టి
కోరదూషములు. సం. అర్లు†.
కోరవాయి కోష్ఠశిరిష్ఠమగు వాయువు.
కోరవోవు. అ. క్రి. కొంకరులు వోవు.
కోరసిగ. కొరకొండె. [(వస్త్రము)
కోరా. విణ. కొరికము, అనాహతము
కోరాడు. స. క్రి. ఏనుఁగు మొదలగునవి కొమ్ములతో నేలఁ బొడిచి దుమ్మెత్తి పైకిఁ జల్లు; పంది ముట్టెతో నేల కెల్లగిచు; దుమ్ము మొదలగువానిని ఎత్తి పైకిఁ జల్లు; క్షతిచేయు.
కోరాడుట. ఉత్ఖాతకేళి.
కోరాబంగారు. మట్టుపుబంగారు.
కోరించు ప్రే కాంక్షింపఁజేయు.
కోరింద. లక్కగలిగెడి యొకానొకతీఁగ, జతూక†.
కోరిందపొద. ఆధారిక†.
కోరిక. కాంక్ష, ఇచ్ఛ; కోరుట; వరము. విణ. అభీష్టము.
కోరికి } కాంక్ష
కోరికె }
కోరికెలు. బ. కోరికలు.
కోరు. పండినపంటలో రైతునకు వచ్చెడి పాలు; ధనేతరవస్తురూపమైన కప్పము; తాకట్టు. స. క్రి. కాంక్షించు, ఇచ్ఛించు; కోరాడు. [గాజుపూసలు.
కోరెందపూసలు. బ. ఆటవికులు ధరించు
కోర్కి. కాంక్ష.
కోర్టు. ఇం. న్యాయసభ, న్యాయస్థానము.
కోఱ. దంష్ట్రి, పార్శ్వదంతము; సర్ప దంతము. విణ. పెద్ద.
కోఱడము. బాధ; అపహాస్యము. బ. అప హాస్యవచనములు.
కోఱమీసములు. పెద్దమీసములు.
కోఱుదుపాఱ. అవధారణవిశేషము.
కోల. దండము; బాణము; వంటకట్టె; మగుడి. విణ. దీర్ఘము. సం. చవ్యమను గంధద్రవ్యము†; పిప్పలి†. [గము.
కోలంబకము. సం. వీణయొక్క సర్వాం
కోలకంరుఁడు. సం. వరాహమూర్తి, విష్ణువు. [యము†.
కోలకము. సం. క్కోలపుచెట్టు†; మిరి
కోల్కోఁతులు. బ. కోఁతికొమ్మంచియను కాలక్రీడావిశేషము.
కోలగగ్గెర. కాళ్లకుదారమును పెనఁచి యెద్దులను మాటకట్టుగాకట్టెడుకట్టు.
కోలజెన్ను ఒకదినుసుజొన్న, ఔద్దాలకము
కోలతపేల. ఇత్తడి పాత్రభేదము.
కోలదబ్బ. ఒక దినుసుదబ్బ†.
కోలదిపియ } వెలుతురు కట్టెలదివటీ.
కోలదివ్వె }

కోలన. కోల, దైర్ఘ్యము.
కోలనిమ్మ. నిడుపుదినుసునిమ్మ†.
కోలపాల. అగ్రపుష్పిక†.
కోలపొన్న. పృశ్నిపర్ణి†.
కోలము. దేశ్యము. సం. తెప్ప; రేఁగు బండు; పంది; ఒక; కౌఁగిలి
కోలమెఱుఁగు. నిలువుమెఱుఁగు, ఐరావతి
కోలలవారు. బ. క్షేత్రధరులు.
కోలవల్లి. సం. గజపిప్పలి†.
కోలవస. జటిల†.
కోలాట. కోలాటము.
కోలాటకమ్మ. ఒక దినుసు చెవికమ్మ.
కోలాటము. హల్లీసకము, స్త్రీలు చేతులఁ గోలలుంచుకొనియాడెడిఆట. [మోఁత.
కోలాహలము. సం. గుంపునఁబుట్టిన పెద్ద
కోలి. సం. రేఁగు†; గంగరేఁగు†.
కోలు. అనుప్రయుక్తమైన కొనుధాతువునకు భావార్థకరూపము; కోల్లు. విశె. పెద్ద క్రి. విశె. మిక్కిలి.
కోలుకాఁడు. నియమించెడి అధికారి; కావలివాఁడు; సుంకరి క్రిందిబంటు.
కోలుకొను. అ. క్రి. ఉత్సహించు; తేఱుకొను; పరిల్లు. [(యుద్ధ) సన్నాహము
కోలుతల. ఎదుటనిలిచి యుద్ధముచేయుట
కోలుపడు. అ. క్రి. చెడు, నశించు; అగపడు. స. క్రి. పోఁగొట్టుకొను; ఓటుపడు. ప్రే. కోలుపఱుచు. [అశుభము.
కోలుపాటు. చేటు; పోఁగొట్టుకొనుట;
కోలుపాక. పోఁగొట్టుకొనుట.
కోలుపోవు. అ. క్రి చెడు. స. క్రి. పోఁగొట్టుకొను; ఓటుపడు. ప్రే కోలుపుచ్చు.
కోలుమసగు. అ. క్రి. విజృంభించు.
కోలె. వెన్నుకోసినకాఁడ. ద్ర. అవ్య. మొదలుకొని.
కోలెముక } కశేరుక, వెన్నెముక.
కోలెమ్ము }
కోలెమ్ముక. వెన్నెముక.
కోశంరము సం. గాడిద ?
కోల్కొను. అ. క్రి. కోలుకొను.
కోల్తల కోలుతల.
కోల్పడు. కోలుపడు.
కోల్పాటు కోలుపాటు
కోల్పులి. పెద్దపులి, వ్యాఘ్రము.
కోల్పుచ్చు. స. క్రి. నాశముచేయు.
కోవ. బిడ్డలకు గొంతునందుఁ గలిగెడు వ్యాధి విశేషము, పుట్టకోవ.
కోవరము. ఉక్కళము; కోపురము.
కోవి. సస్యాదినాశము; నాశము. [ర్థ్యము.
కోవిదత. సం. విశె. నైపుణ్యము; సామ
కోవిదారము. సం. కాంచనము† [నుఁడు.
కోవిదుఁడు. సం తెలిసినవాఁడు; విద్వాం
కోవు అరుపునందగు ధ్వన్యనుకరణము.
కోవురము. శత్రువును బట్టుటకై పొంచెడు పొంచు.
కోవెల. కోకిల; దేవాలయము.
కోవెలసారము. పంచమ స్వరము.
కోశకారము. సం. ఒక దినుసు చెట్టు†; పట్టుపురుగు.
కోశఫలము. సం. తక్కోలపు చెట్టు†.
కోశము. సం. కత్తిఒఱ; గ్రుడ్డు; జాజికాయ బెరడు; ఒక దివ్యము; పుస్తకము, నిఘంటువు; బొక్కసము; ధనము; కరఁగి పోసిన వెండి బంగారముల ముద్ద; ముష్కము; మొగ్గ. (పంచ కోశములు—అన్నమయము, ప్రాణమయము, మనోమయము, విజ్ఞానమయము, ఆనందమయము.) [రేను; పొట్ల†.
కోశాతకి. సం. బీర, ఆవడ†; ఉత్త
కోశామ్రము. సం. కొండమామిడి.
కోషము సం. కోశము.
కోష్టు. ముంగదినుసు, చెంగల్వకోష్టు†.
కోష్ఠము. సం. లోకడుపు; సామగ్రులుంచెడుకొట్టు; గాదె
కోష్ఠసీమ. సం. సిద్ధుల నివాసస్థానము.
కోష్ణము. సం. ఇంచుక వేఁడి. విశె. ఇంచుక వేఁడిగలది.
కోసము అవ్య. నిమిత్తమును దెలుపునది.
కోసరము. వా. నిమిత్తము, కోసము.
కోసలము. సం. ఒకదేశము. [కొలఁది.
కోసు. క్రోశము, రెండు మైల విండ్లపట్టు
కోసెఁడు విశె. క్రోశప్రమాణముగలది.
కోష్టు. కోష్టు†.

కోస్తా. ఇం. సముద్రతీరము.
కోహకము. సం. దేహమణంచుకొన్న పిల్లి.
కోహళము. సం. కాహళమను వాద్యము; బజారుమాట.
కోహళి. కుళ్లాయి, టోపి.
కోహళుఁడు. సం. నాట్యశాస్త్ర ప్రవర్తకుఁడైన ఒక ముని. [కరణము.
కోహో. పరిహాసమునందగు ధ్వన్యను
కోళదళము. సం. నలియనెడు గంధద్రవ్యము†.
కోళె. భయశీలుఁడు. విణ. ఆశ్చర్యము నొందినవాఁడు.
కోళెతనము. భయశీలత్వము.

## కౌ

కౌ. కౌనుశబ్దముయొక్క లుప్తరూపము. రూ. కవు.
కౌంతి. సం. రేణుక†
కౌంతికుఁడు. సం. విణ. ఈఁటెకాఁడు.
కౌఁగిలి. కవుఁగిలి. భుజాంతరము.
కౌఁగిలించు. స. క్రి. ఆలింగనముచేయు.
కౌఁగిలింత } ఆలింగనము.
కౌఁగిలింపు }
కౌఁజు. ఒక పక్షి, కపింజలము.
కౌకృత్యము. సం. అకార్యముచేయుట; పశ్చాత్తాపపడుట.
కౌక్కుటికుఁడు. సం. కపటముకలవాఁడు; చేరువ చూచుచుఁబోయెడివాఁడు.
కౌక్షింభర్యము. సం. పొట్టపోసికొనువాని తనము.
కౌక్షేయకము సం. ఖడ్గము, కత్తి
కౌచు. కవుచు. [చేయు వడ్రంగి.
కౌటతక్షుఁడు. సం. స్వతంత్రముగా పని
కౌటికుఁడు. సం. మృగపక్ష్యాదులనుఁజంపి విక్రయించి జీవించువాఁడు. [త్వము.
కౌటిల్యము. సం వంకరతనము, కుటిల
కౌడు. కపటము. [తుఁడు.
కౌణపుఁడు. సం. మాలవాఁడు, నైరృ
కౌతుకము. సం. వేడుక, కౌతూహలము, కోరిక; కంకణము; పెండ్లియందు చేతఁగట్టుకొనెడు తోరము; పండుగ; స్త్రీపురుషపరిహాసము; పైపైనవచ్చిన మేలు; సంతోషము; పాట మొదలగు సుఖము.
కౌతూహలము. సం. అనుభవింపని కోరికయందలి ఆశ, తమి.
కౌద్రవీణము సం. అల్లుపండునది(పొలము)
కౌను. నడుము; వింటినడుము
కౌపము సం. నూతి జలము.
కౌపీనము సం. గోఁచి; అకార్యము; గుహ్యప్రదేశము. [దినుసు పిండివంట.
కౌబేరము. సం. చెంగల్వకోష్టు†; ఒక
కౌమారము. సం. ఐదేండ్లవఱకు గల వయస్సు; బాల్యమునకు అవలి వయోవస్థ ?
కౌమారి. సం. ఒక మాతృక.
కౌముదము. సం. కార్తికమాసము.
కౌముది. సం. చంద్రిక, వెన్నెల.
కౌమోదకి. సం. విష్ణువుయొక్క గద.
కౌయ. క్షుద్రజలచరము; చేఁపమీఁది పొలుసు.
కౌరు. వర్ణాధిక్యము.
కౌరులు. కోపులు, నతి.
కౌలటినేయుఁడు. సం. భిక్షుకియైన పతివ్రతయొక్క కొడుకు. [టేరుఁడు.
కౌలటేయుఁడు. కౌలటినేయుఁడు; కౌల
కౌలటేరుఁడు. సం. అంకుటాలి కొడుకు.
కౌలవ. సం. ఒక కరణము.
కౌలీనము. సం. గొప్ప వంశమునందలి పుట్టుక; గుహ్యము; పశుపక్ష్యాదుల జగడము; జగడము; నిందింపఁదగినది.
కౌలు హిం. రాజులు మొదలగువారు ప్రజలు మొదలగువారికి ఇచ్చునట్టి యొడంబడిక; అభయపత్రము.
కౌలేయకము. సం. కుక్క. విణ. మంచి కులమునఁ బుట్టినది
కౌశలము. సం. నేర్పు; పనివానితనము.
కౌశలి. సం. కుశలప్రశ్నము.
కౌశల్యము. సం. కౌశలము. [ముంగిస.
కౌశికము. సం. గుడ్లగూబ; గుగ్గిలపుచెట్టు;
కౌశికి. సం. ఒకానొకరాగము; పార్వతి.
కౌశికుఁడు. సం. ఇంద్రుఁడు; విశ్వామిత్రుఁడు; నిఘంటువు తెలిసినవాఁడు; పాములవాఁడు.

కౌశేయము. సం. పట్టుబట్ట.
కౌసీద్యము. సం. కుసీదభావము; అల స్యము; కునికిపాటు.
కౌసు. మాంసము.
కౌసుమేపరి. మాంస భక్షకుఁడు. [మణి.
కౌస్తుభము. సం. విష్ణు వక్షఃస్థలమునందలి
కౌళికుఁడు. సం. కులాచార తంత్రము ననుసరించినవాఁడు; శ్రీవిద్యాసంప్రదాయజ్ఞుఁడు
కౌళుత్థీయము. సం. విణ. ఉలవలు పండు నది (పొలము).

# క్ర

క్రంగు. క్రోఁగుటయందగు ధ్వన్యను కరణము.
క్రంచఱ. అవ్య. ద్ర. శీఘ్రముగా.
క్రంత. పెండ్లికొడుకువారు పెండ్లికూఁతు నకుఁ దీసికొని పోయెడు ప్రధాన ద్రవ్యము; రచ్చ; సందుత్రోవ; రంధ్రము; అంగడి.
క్రందనము } సం. ఆర్పు; ఏడ్పు;
క్రందితము } పిలుపు.
క్రందిల్లు. అ. క్రి. క్రోఁగు.
క్రందు. ఎక్కువ; శబ్దము; అతిదారుణ ధ్వని; పందడి; ఉపద్రవము; క్రందనము; తఱచు. అ.క్రి.శబ్దించు;విలపించు.
క్రందుకయ్యము. దొమ్మియుద్ధము; ఎడ తెగనికలహము.
క్రందుకొను. అ. క్రి. అతిశయించు; తఱచగు. ప్రే. క్రందుకొలుపు.
క్రంప. కంప, ఎండినముండ్లమండ; కంట కాదిభారము.
క్రకచపత్త్రము. సం. టేఁకు†.
క్రకచము సం. అంపము; వెణుతురు†.
క్రకచారకము. సం. గుజ్జుపుకొఅపము.
క్రకరము. సం. కక్కెర; అంపము; వెణుతురు†.
క్రకరుఁడు సం.విణ దీనుఁడు;బీదవాఁడు
క్రక్కన. విణ. కఠినము.
క్రక్కు. కడుపున వికారమెత్తి తిన్నది వెడల నుమియుట; వ్యాధి విశేషము.
స. క్రి. కడుపున వికారమెత్తి తిన్నది వెడల నుమియు.
క్రక్కున. ద్ర. క్రంచఱ.
క్రక్కెర. కక్కెర, క్రకరము.
క్రచ్చు. కాంక్ష.
క్రచ్చఱ. ద్ర.అవ్య. క్రి.విణ. నివ్వెఱ్ఱపా టుగా; శీఘ్రముగా, క్రంచఱ.
క్రచ్చు. కాంక్ష; మాలిన్యము; పేనిన తాడు మొదలగు వానియందు ఉపయుక్తముకాని తృణాదుల అంశము. స. క్రి. చుట్టుకొను; కాంక్షించు.
క్రచ్చుకొను. స. క్రి. చుట్టుకొను.
క్రతుధ్వంసి. సం. జన్నపుగొంగ,శివుఁడు
క్రతుభుజుఁడు. సం. జన్నపుఁదిండి, దేవత.
క్రతువు. సం. యజ్ఞము; ఒకానొకఋషి.
క్రథనము. సం. వధ; కొల.
క్రథము. సం. ఒక దేశము.
క్రన్న. ద్ర. క్రి. విణ. అవ్య. పిమ్మట, పశ్చాదర్థకము; మరల, పునరర్థకము; శీఘ్రముగా.
క్రన్నన. అవ్య. శీఘ్రముగా.
క్రమణము. సం. అడుగిడుట.
క్రమము. సం. వరుస, శేడుగిడుట; ఆఱు ముట; బలిమి; వడఁకు. [అక్రమించు.
క్రమించు. సం. స. క్రి. అతిక్రమించు;
క్రముకము. సం. పోఁక; తమ్ములము; పోఁకచెట్టు†;ఎఱ్ఱలొద్దుగు†;గంగరావి†; నాగముస్తె†; ప్రత్తిచెట్టు†.
క్రమేలకము. సం. ఉష్ట్రము, ఒంటె.
క్రమ్మఱ. అవ్య. ద్ర. మరల, తిరుగ, పునరర్థకము. రూ. క్రమ్మఱఁ
క్రమ్మఱఁబడు } అ. క్రి. మరలు, నివర్తిల్లు.
క్రమ్మఱిలు(ల్లు) }
క్రమ్మఱు }
క్రమ్మఱుచు. ప్రే. మరలించు, మరల్చు.
క్రమ్మఱువెంచు. అ క్రి. మరలు, మరలి వచ్చు. [వ్యాపించు.
క్రమ్ము. అ. క్రి. కవియు; పైకొను;
క్రమ్ముదల. క్రమ్ముట.

క్రమ్ముదెంచు. అ. క్రి. క్రమ్ము. [కొనుట.
క్రయము. సం. వెల; (వెలయిచ్చి)
క్రయవిక్రయికుఁడు. సం. (సరకును) కొని అమ్మెడువాఁడు, బేహారి.
క్రయించు. సం. స. క్రి. కొను, విలుచు.
క్రయికుఁడు. సం. కొనువాఁడు.
క్రయ్య. కాలువ.
క్రయ్యఁబడు. అ. క్రి. కలయు.
క్రయ్యము. సం. విణ. కొనుటకు అంగడియందు పఱపఁబడినది.
క్రయ్యు. అ. క్రి. కలయు.
క్రల్లవడు. అ. క్రి. ఎండు.
క్రవ్యము. సం. మాంసము.
క్రవ్యాత్తు, క్రవ్యాదుఁడు, క్రవ్యాశి } సం. రాక్షసుఁడు. విణ. మాంసముతినువాఁడు.

## క్రా

క్రాంతి. సం. క్రమణము.
క్రాఁక. కాఁక.
క్రాఁగు. అ. క్రి. కాఁగు.
క్రాఁగుడు. కాఁగుడు.
క్రాఁచు. క్రే. కాఁచు.
క్రాయకుఁడు. సం. కొనువాఁడు.
క్రాయు. స. క్రి. ధ్వనిపూర్వకముగా కళ్ల మొదలగువానిని కంఠమునుండి నోటికిఁ దెచ్చుకొను; క్రక్కు; ఊమియు.
క్రార, క్రారవడి } జడ్డయై యొక అక్షరముతో కలయు రేఫము.
క్రాలు. అ క్రి (ఔక్కము) అల్లలాడు; గిరగిరఁదిరుగు; చెదరు; సంచరించు; సంచలించు; సంభ్రమించు; వర్తిల్లు; ప్రవర్తిల్లు; ఒప్పు, ప్రకాశించు.
క్రాలుగంటి. తరళేక్షణ, చలించునట్టి కన్నులు గల స్త్రీ; స్త్రీ.

## క్రి

క్రి. విణ. క్రిందుశబ్దము యొక్క లుప్త రూపము.
క్రించు, క్రించుఁడు } విణ. అల్పుఁడు; దుష్టుఁడు, దుర్మార్గుఁడు.
క్రింద. అవ్య. అధస్సంజ్ఞ.
క్రిందట. క్రిందను, పూర్వము.
క్రిందటికత. పూర్వపు కథ.
క్రిందటిది. విణ. క్రిందిది.
క్రిందల. క్రిందగుతల.
క్రిందిది. విణ. క్రిందనున్నది; పూర్వమునకు సంబంధించినది. [ములు.
క్రిందిలోకములు. బ. వి. అధోలోక
క్రిందు. అధోదేశము, అధోభాగము; గతకాలము, పూర్వకాలము.
క్రిందుపడు. అ క్రి. అడుగుపడు. క్రే. క్రిందుపఱుచు.
క్రిక్కు. బట్టువాఁడు, వంది.
క్రిక్కులు. బ. పారకులు, వందిజనము.
క్రిక్కిఱించు. అ. క్రి. క్రిక్కిఱియు.
క్రిక్కిఱియు. అ క్రి. ఎడములేక వ్యాపించు; సక్తమగు; మిక్కిలికదియు.
క్రిక్కు. కిఱుకు.
క్రితము. పూర్వము; మునుపు. [లక్క.
క్రిమి. సం. పురుగు; చెట్లమీఁదినల్లపురుగు;
క్రిమిఘ్నము. సం. వాయువిళంగము†.
క్రిమిజము. సం. అగురువు, అగరు.
క్రిమినల్. ఇం. విణ. నేరముల సంబంధమైన.
క్రియ. విధము. సం. భ్వాదిధాతువు; పని; చేయుట, చేష్ట, ఆరంభము; పూజ; ఉపాయము; చికిత్స; ప్రాయశ్చిత్తము; వ్యవహారమునందు నిశ్చయమును బుట్టించునట్టి లిఖితము సాక్ష్యము మొదలగునది; శిక్ష.
క్రియాకారము. సం. ప్రతిజ్ఞ.
క్రియాకారుఁడు. సం. క్రొత్తశిష్యుఁడు. విణ. పనులు చేయువాఁడు.
క్రియవంతుఁడు. సం. విణ. పనియందు పూన్కి గలవాఁడు.
క్రియ్యు. అ. క్రి. కృశించు.
క్రియ్యాట. క్రిందియాట.

## క్రీ

క్రీ. క్రింద శబ్దముయొక్క లుప్తరూపము
క్రీఁగడుపు. పొత్తికడుపు.
క్రీఁదొడ. తొడకు లోపలి భాగము.
క్రీడ. సం. పరిహాసము; దూఱు; విహారము; ఆట
క్రీడాదురము. సం అచ్చనగాయలాట.
క్రీడి కిరీటి, అర్జునుఁడు.
క్రీడిచెలితేరు. విష్ణురథము, గరుత్మంతుఁడు
క్రీడించు. సం. స క్రి. ఆటాడు.
క్రీతము. సం. విశే కొనఁబడినది.
క్రీనీరు. కీనీరు (ఆర్ద్రిము).
క్రీవాడ. పాటిపొలము.

## క్రు

క్రుంకు. మునుక, మజ్జనము, స్నానము; అస్తమానము. అ. క్రి. తగ్గు; మునుఁగు; అస్తమించు; చచ్చు.
క్రుంకుకొండ. అస్తాద్రి.
క్రుంకుడు అస్తమయము.
క్రుంకుడుగట్టు, క్రుంకుమల, క్రుంకుమెట్ట } అస్తపర్వతము, అస్తాద్రి.
క్రుంగఁబడు. అ.క్రి. క్రుంగు.
క్రుంగిలు. అ.క్రి. క్రుంగు.
క్రుంగు. అ.క్రి. క్రిందికి అడఁగు;దిగఁబడు
క్రుంచము. సం. క్రౌంచపక్షి.
క్రుక్కి. వంచనము.
క్రుక్కిదము. విశే. నిండినది; పూడినది.
క్రుక్కు. స. క్రి. వేలు మొదలగువానిని చేతి బొటనవ్రేలితో చదుపు; అడఁచు; తుఱుగు; బలవంతమున లోపల వేసి క్రుక్కు.
క్రుక్కుడు. క్రుక్కుట.
క్రుధ. సం. కోపము.
క్రుద్ధుఁడు. సం. విశే. కోపపడినవాఁడు.
క్రుమ్మరిలు, క్రుమ్మరిల్లు, క్రుమ్మరు } అ. క్రి. సంచరించు.
క్రుమ్ము. (కొమ్ముల) పొడుపు. స. క్రి. పొడుచు.
క్రుమ్ముడు. క్రుమ్ముట.
క్రుమ్ముడువడు. అ. క్రి. పోటుపడు.
క్రుమ్ములాడు. అ. క్రి. క్రుమ్ముకొని పోట్లాడు.
క్రుయ్యఁబాఱు. అ. క్రి. క్రుయ్యు.
క్రుయ్యు. అ. క్రి. కృశించు; అయిదుపదిచేయు; వెనుదీయు.
క్రుష్టము. సం. ఏడుపు; సద్దు.
క్రుళ్లగించు. అ. క్రి. (మనస్సులో) దుఃఖించు.
క్రుళ్లగింత. (మనసులో) దుఃఖించుట.
క్రుళ్లు. అ. క్రి. అంగలార్చు; అవియు; (కాలమతిక్రమించుటచే ఫలాదులు) నలుపుపాటి చెడు.
క్రుళ్లుపోతు. విశే. క్రుళ్లగించుస్వభావము గలవాఁడు.

## క్రూ

క్రూరము. సం. విశే. నొప్పించునది; భయంకరమైనది; గట్టిది.
క్రూరు. విశే. వాఁడి.
క్రూరుఁడు. సం. పరులను పీడించువాఁడు.

## క్రే

క్రే. విశే. క్రేవ శబ్దము యొక్క లుప్తరూపము.
క్రేఁటు. అ. క్రి. గొంతదుప్పు తీయుటకు సకిలించినట్లు శబ్దించు; తొట్రుపడు.
క్రేఁటుకొను. అ. క్రి. క్రేఁటు.
క్రేగన్ను. కటాక్షము, కడకన్ను.
క్రేగయి. హస్తాగ్రము; వామహస్తము.
క్రేడి. సంబావుతోఁగలసిన కారు మొదలగు ఎఱ్ఱవడ్లు.
క్రేడించు. అ. క్రి. తొలఁగు. స. క్రి. అలక్ష్యము చేయు.
క్రేడిసేయు. స. క్రి. పరిహాసముచేయు.
క్రేణి. ఉన్నతపదము; పరిహాసము,

క్రేణించు. స. క్రి. అలక్ష్యముచేయు.
క్రేణిసేయు. స. క్రి. పరిహాసముచేయు
క్రేతొట్టు. అ. క్రి. గట్టొరయు.
క్రేపు. మేతపట్టినదూఁడ; పర్వతశిఖరము.
క్రేయము. సం. విణ. కొనఁదగినది.
క్రేయో. వెడలఁగొట్టుటయందగు ధ్వన్యనుకరణము.
క్రేవ పార్శ్వము, ఒకవైపు. [కరణము.
క్రేవు. సింహనాదమునందలి ధ్వన్యను
క్రేళ్లు. బ. ఉన్నతి; గంతులు; పరుగులు.
క్రేళ్లుదాఁటు అ. క్రి. ఎగిరిపడు; గంతులిడు.
క్రేళ్లుబ్బు. అ. క్రి. అతిశయించు.
క్రేళ్లువాఱు అ. క్రి. గంతులిడు.
క్రేళ్లుఱుకు. అ క్రి. ఎగిరిపడు; గంతులిడు; దూఁకు.

## క్రై

క్రైలు. ధాన్యమునుతెచి కొలుచుట, ఒబ్బిడి.
క్రైలుదారి. క్రైలుచేయించెడి అధికారి
క్రైస్తవుఁడు. ఇం. క్రిస్టియన్, క్రీస్తుమతస్థుఁడు.

## క్రొ

క్రొ. విణ. క్రొత్తశబ్దముయొక్క లుప్తరూపము.
క్రొం. నూతనమైనది.
క్రొంకి. కొంకి
క్రొంచె. కొంచ.
క్రొంజాయ. నూతనకాంతి.
క్రొంజిగురు. లేఁజిగురు. [మన్మథుఁడు.
క్రొంజిగురులవిల్కాఁడు. పల్లవాస్త్రుఁడు,
క్రొంజిలుఁగుసేల్వు. క్రొత్తసన్నవస్త్రము
క్రొంజీఁకటి. మునిచీఁకటి.
క్రొందావి. క్రొత్తతావి, నూతనపరిమళము
క్రొందొడిమ. క్రొత్తతొడిమ.
క్రొంబట్టు. క్రొత్తపట్టు.
క్రొంబని. నూతన శిల్పము.
క్రొంబిడి. క్రొత్తపిడి.
క్రొంబువ్వు. క్రొత్తపువ్వు.
క్రొంబులకలు. క్రొత్తపులకలు. [కాఁడు.
క్రొంబూవిలుకాఁడు. క్రొత్త పూ విలు
క్రొంబెరుగు. నూతనదధి.
క్రొంబొగ. క్రొత్తపొగ.
క్రొక్కారము. కోడికూఁత.
క్రొక్కారు. క్రొత్తకారు, వర్షాకాలము.
క్రొత్త. విణ. నూతనము; అపూర్వము.
క్రొత్తడము కోటబురుజు.
క్రొత్తడి మగనాలు; పతివ్రత.
క్రొత్తముట్టు. వడక నారంభించినప్పుడు ఏకుననుండి ఫరిలేక చాఁగదీసి కదురున కంటించెడు నూలు; ప్రథమార్తవము.
క్రొత్తళము. క్రొత్తడము.
క్రొత్తావి. క్రొందావి.
క్రొన్ననవిలుకాఁడు. పుష్పధన్వుఁడు.
క్రొన్ననవిలుకానితండ్రి. విష్ణువు.
క్రొన్నెలలు. బ. కపోలోరుకటోపరి ప్రదేశములయందలి నఖక్షతములు.
క్రొమ్మి. ఎఱ్ఱగోరంటి.
క్రొమ్ముడి కేశబంధవిశేషము.
క్రొవ్విదము. దుష్కార్యము; ప్రాయము.
క్రొవ్వు. మదము; గర్వము; బొడ్డుక్రింద నుండెడు పొర మాంసము; బలము; మెదడు. అ. క్రి. మదించు, దర్పితుఁడగు.
క్రొవ్వుగొను. అ. క్రి. మదించు.
క్రొవ్వెద. కబరి, కొప్పు.

## క్రో

క్రోఁత. కోఁతి.
క్రోడము. సం. ఒడి; రొమ్ము; పంది.
క్రోడాడు. స. క్రి. కోరాడు. [కరించుట.
క్రోడీకరణము. సం. ఆలింగనము; క్రోడీ
క్రోడీకరించు సం స క్రి ఒకటిగాచేర్చు.
క్రోడుఁడు. సం. శనిగ్రహము; వరాహమూర్తి. [విణ కోపముఁగలది.
క్రోధన. సం. బెండు; ఒక సంవత్సరము.
క్రోధనుఁడు. సం. విణ. కోపస్వభావము గలవాఁడు.
క్రోధము. సం, కోపము; కినుక.

క్రోధి. సం. ఒక సంవత్సరము. విణ. కోపముగలవాఁడు.
క్రోధించు. సం. స. క్రి. కోపగిల్లు.
క్రోయు. స, క్రి. విషమముగా చాఁచు.
క్రోల. క్రోవి.
క్రోలగచ్చు. వాకుచి†.
క్రోలు. క్రోవి. స.క్రి. అనుభవించు; తిను; త్రాగు; గ్రహించు; తామరనాళము.
క్రోలుకనవు తృణవిశేషము†.
క్రోలుచు. అ. క్రి. శబ్దించు. ప్రే క్రోలఁజేయు. రూ. క్రోల్చు.
క్రోవ. సరము; దర్భామయము.
క్రోవి. వెదురుగొట్టము; అనుపోసెడు గొట్టము; పిల్లనగ్రోవి; తుపాకి; బుడ్డి; భూమిలోపల నీళ్లువచ్చుటకు ఏర్పఱచిన మార్గము; మూస; ఎఱ్ఱగోరంట†; కానుగు†; కురవకము†.
క్రోవెముక. కోవెముక.
క్రోశము. సం. కోసు.
క్రోష్టము. సం గనుసు†. [గాడి†.
క్రోష్టుపుచ్ఛిక. సం. కోలపొన్న, పొల్ల
క్రోష్టువిన్న సం. నక్కతోఁకపొన్న†.
క్రోష్టువు. సం జంబుకము, నక్క.
క్రోష్ట్రి. సం. ఆఁడునక్క; తెల్లనేల గుమ్మడి†; లాంగలి†.
క్రోసు. కోసు, క్రోశము.

## క్రౌ

క్రౌంచదారణుఁడు. సం. కుమారస్వామి.
క్రౌంచము. సం. ఒకకొండ; ఒకద్వీపము; ఒకపక్షి.
క్రౌర్యము. సం. క్రూరభావము.

## క్ల

క్లమథము } సం. బడలిక; వాడిపోవుట.
క్లమము. }

## క్లా

క్లాంతము. సం.విణ. బడలినది; అలసినది.
క్లాంతి. సం. క్లమము, బడలిక.

## క్లి

క్లిన్నము. సం. విణ. తడిసినది.
క్లిశితము. సం. విణ. దారిద్ర్యాదులచేత క్లేశము నొందినది.
క్లిష్టము సం. ఒక చిత్తవృత్తి; ఒక శబ్ద దోషము. విణ. క్లేశమునొందినది, అసంగతము (వాక్య).

## క్లీ

క్లీతకము. సం. అతిమధురము.
క్లీతకిక. సం. నీలిచెట్టు†. [మము లేనిది.
క్లీబము. సం నపుంసకము. విణ. విక్ర
క్లీబుఁడు. సం. నపుంసకుఁడు; పంద.

## క్లే

క్లేదము. సం. ఆర్ద్రత, తడి. [సాయము.
క్లేశము. సం. దుఃఖము; కోపము; వ్యవ

## క్లై

క్లైబ్యము. సం. పిఱికితనము; మగతనము లేమి.

## క్లో

క్లోమము. సం. కడుపులో నొకప్రక్కనుండెడి యెఱ్ఱని మాంసము; నీరుతిత్తి.

## క్వ

క్వణనము } సం. వీణె మొదలగువాని
క్వణము } మ్రోఁత.
క్వథితము. సం.విణ. అగ్ని చేత చక్కగా మఱఁగినది (కాఁగినది).
క్వయినా. ఇం. శీతజ్వరముల కౌషధము.

## క్వా

క్వాణము. సం. వీణాది ధ్వని.
క్వాథము. సం. బాధ; కషాయము.
క్వాథోద్భవము. సం మ్రాని పసుపున వండిన అంజనవిశేషము.

## క్వ్ర

క్వ్రొంటు. ఇం. మాన్యములమీఁద నీయఁబడు అల్పమైన పన్ను.

## క్ష

క్షంత. సం. విణ. ఓర్పరి, ఓర్పుగలవాఁడు

క్షణద. సం. రాత్రి.

క్షణదము. సం. నీళ్లు.

క్షణదుఁడు సం. జోస్యుఁడు.

క్షణనము. సం. వధము, కొల.

క్షణప్రభ. సం. తటిత్తు, మెఱపు.

క్షణభంగురము. సం. విణ. త్రుటిలో నశించునది.

క్షణము. సం. పది విగడియల కాలము; ఉత్సవము, తిరునాళ్లు; పండుగ; వ్యాపారలేమి; సమయము.

క్షణిక. సం. మెఱపు.

క్షణియించు. సం. స. క్రి. భోజనార్థము వరించు. రూ. క్షణించు.

క్షతజము. సం. నెత్తురు.

క్షతము. సం. గాయము. విణ. గాయము నొందినది; నాశమునొందినది.

క్షతి. సం. గాయము; నాశము.

క్షత్త. సం. క్షత్రియస్త్రీ యందు శూద్రునకుఁ బుట్టినవాఁడు; దాసీపుత్రుఁడు; సారథి; ద్వారపాలకుఁడు; బ్రహ్మ.

క్షత్రబంధువు. సం. విణ. స్వధర్మములేక క్షత్రియునకు బంధుమాత్రుఁడైనవాఁడు

క్షత్రము సం. శరీరము; క్షత్రియజాతి

క్షత్రియ, క్షత్రియాణి } సం. రాచది, క్షత్రియస్త్రీ

క్షత్రియి. సం. రాచవాని పెండ్లాము.

క్షత్రియుఁడు. సం. రాచవాఁడు.

క్షత్తుఁడు. సం. క్షత్రియుఁడు.

క్షప. సం. రాత్రి.

క్షపణకుఁడు. సం. బౌద్ధమతస్థుఁడు.

క్షపణము. సం. అశుచిభావము. విణ సిగ్గులేనిది.

క్షపాకరుఁడు. సం. చంద్రుఁడు.

క్షపాత్యయము. సం. ప్రాతఃకాలము.

క్షమ. సం. ఓర్పు; భూమి.

క్షమము. సం. విణ. యుక్తము; సమర్థము.

క్షమి. సం. ఓర్పరి, ఓర్పుగలవాఁడు.

క్షమించు. సం. క్షమియించు. స. క్రి. ఓర్చు, మన్నించు.

క్షమిత. సం. విణ. క్షమి.

క్షమియించు. సం. స. క్రి. మన్నించు; శమింపఁజేయు; అడఁచు.

క్షముఁడు. సం. విణ. శక్తుఁడు; హితుఁడు

క్షయ. సం. ఒకసంవత్సరము; ఒకరోగము.

క్షయము. సం. అఱుదెవులు; తగ్గుదల; నాశము; ప్రళయము; ఇల్లు. [నశించు.

క్షయించు. సం. స. క్రి. క్షీణించు; తగ్గు;

క్షయ్యము. సం. విణ. క్షయింపఁదగినది.

క్షరపురుషుఁడు. సం. క్షరుఁడు.

క్షరము. సం. నీళ్లు; మబ్బు; సమస్తభూత సముదాయము. విణ. నాశముగలది.

క్షరియించు. అ. క్రి. నశించు; స్రవించు; కాఱు; పుట్టు.

క్షరుఁడు. సం. క్షరపురుషుఁడు, నశించు స్వభావముగల సమస్త భూత సముదాయము.

క్షవథువు. సం. తుమ్ము; దగ్గు.

క్షవము. సం. తుమ్ము; నల్లావలు†.

## క్షా

క్షాంతము. సం. విణ. ఓర్వఁబడినది.

క్షాంతి. సం. క్షమ, ఓర్పు.

క్షాత్రము సం. క్షత్రధర్మము. [కృశము.

క్షామము. సం. దుర్భిక్షము, కఱవు. విణ.

క్షారకము సం. కసుగాయ; (పక్షులు, మత్స్యములు మొదలగువానిని బట్టి వేసెడి) బుట్ట; లేఁతమొగ్గ; మొగ్గలగుమి.

క్షారణము. సం. తిట్టు.

క్షారము. సం. ఉప్పు; కారణము; గాజు; బూడిద; ఉమ్మెత్త.

క్షారాబ్ధి. సం. ఉప్పుసముద్రము.

క్షారితము. సం. విణ. కాఱినది.

క్షారితుఁడు. సం. విణ పరస్త్రీ గమనాది దోషములచేత దూఱఁబడినవాఁడు.

క్షారోదము. సం. క్షారాబ్ధి.
క్షాళనము. సం. కడుగుట.
క్షాళితము. సం. విశే. కడుగఁబడినది.

## క్షి

క్షితి. సం. భూమి; ఉనికి; చిటికె వేయు నంత కాలము; నాశము; సంఖ్యా విశేషము, ఒకటి.
క్షితిధరము. సం. నేలతాలుపు, పర్వతము
క్షితిపతి. సం. నేలఱేఁడు.
క్షిప. సం. క్షేపణము, ప్రేరేఁపించుట.
క్షిప్తము. సం. విశే. త్రోయఁబడినది; ఉంచఁబడినది; వైవఁబడినది.
క్షిప్నువు. సం. విశే. తిరస్కరించువాఁడు.
క్షిప్రము. సం. క్రి. విశే. వేగము, శీఘ్రము; వడిగలది.
క్షిప్రశ్యేనము. సం. ఏట్రింత.
క్షియ. సం. క్షయము, తగ్గుదల.

## క్షీ

క్షీణము. సం. విశే. తగ్గిపోయినది.
క్షీణించు. సం. అ. క్రి. క్షీణమగు.
క్షీబము. సం. విశే. మత్తిల్లినది.
క్షీబుఁడు సం. విశే. క్రొవ్వినవాఁడు; సురాపానాదిమత్తుఁడు.
క్షీరకంఠము. సం. హంస.
క్షీరకాకోలి. సం. పిన్నపాల†.
క్షీరగ్రాహి. సం. నీలరత్నము, హంస.
క్షీరము. సం. పాలు, నీళ్ళు.
క్షీరమోరట. సం. చేకొణద†.
క్షీరవిదారి. సం. నల్లనేలగుమ్మడు†.
క్షీరశుక్ల. సం. తెల్లనేలగుమ్మడు†.
క్షీరాకరము. సం. క్షీరాబ్ధి
క్షీరాబ్ధి. సం. పాలసముద్రము.
క్షీరాబ్ధితనయ. సం. లక్ష్మీదేవి.
క్షీరావి. సం. చిఱుపాల†.
క్షీరాశము. సం. హంస.
క్షీరిక. సం. పాలచెట్టు.
క్షీరోదకన్యాయము. సం. నీళ్ళును పాలును గలసి వట్లొక్కటిగాఁ గలసియుండు ధర్మము.
క్షీరోదకముపట్టు. మి. వస్త్రవిశేషము.
క్షీరోదజ. సం. లక్ష్మీదేవి.
క్షీరోదము. సం. పాలసముద్రము.

## క్షు

క్షుణ్ణము. సం. విశే. పొడిచేయఁబడినది; గుణించఁబడ్డది.
క్షుణ్ణుఁడు. సం. విశే. వ్యుత్పన్నుఁడు.
క్షుతము. సం. తుమ్ము.
క్షుతాభిజననము. సం. నల్లావలు.
క్షుత్తు. సం. ఆఁకలి.
క్షుద్ర. సం. ఈఁగ; తేనెటీఁగ; వేశ్య; అంగహీనురాలు; నాట్యమాడెడుస్త్రీ; హింసించెడుస్త్రీ; పులిచింత†, వాఁకుడు†
క్షుద్రకము. సం. కుప్పికోల, బాణ విశేషము.
క్షుద్రము. సం. విశే. అల్పము; తుచ్ఛము
క్షుద్రమూలకము. సం. పిన్నముల్లంగి†.
క్షుద్రశంఖము. సం. నత్తగుల్ల.
క్షుద్రుఁడు. సం. విశే. నీచుఁడు, అధముఁడు; అల్పుఁడు; లోభి; హింసకుఁడు
క్షుధ. సం. ఆఁకలి.
క్షుధితుఁడు. సం. ఆఁకలిగొన్నవాఁడు.
క్షుపము. సం. కుఱుచకొమ్మలును ఊడలునుగలచెట్టు†.
క్షుబ్ధము, క్షుభితము. సం. విశే. కలఁతపెట్టఁబడినది.
క్షుమ. సం. నీలిచెట్టు†; నూనె అగిసె†.
క్షురకము. సం గొలిమిడి†; పల్లేరు†; బొట్టుగు†.
క్షురకుటి. సం మంగలిపొది.
క్షురప్రము. సం. అర్ధచంద్రబాణము.
క్షురము. సం. మంగలికత్తి; గొలిమిడి†; పల్లేరు†.
క్షురి. సం. మంగలి.
క్షురిక. సం. మంగలికత్తి.
క్షుల్లకము. సం. నత్తగుల్ల. విశే. అల్పము; నీచము.
క్షుల్లకుఁడు. సం. విశే. నీచుఁడు; కొంచెపు వాఁడు; పేద.

## క్షే

క్షేత్రజుఁడు. సం. మగని ఆజ్ఞచేత అన్యు ఎకుఁ బుట్టిన కొడుకు.

క్షేత్రజ్ఞుఁడు. సం జీవుఁడు; ఆత్మ.

క్షేత్రపాలుఁడు. సం. భైరవుఁడు.

క్షేత్రము. సం పొలము; పరిమడి; గణితశాస్త్రవిశేషము; భార్య; శరీరము; పుణ్యభూమి; సిద్ధస్థానము. బ. ఏనుఁగుయొక్క హస్త వదన దంత శిరో నయన కర్ణ గ్రీవా గాత్రోరః కాయ మేఢ్ర పాదములు.

క్షేత్రాజీవుఁడు. సం. విణ. దున్నుకొని [బ్రదువాఁడు.

క్షేత్రియము. సం. విణ. మడియందుఁ బుట్టినది. (తృణము)

క్షేత్రియుఁడు. సం. విణ. పరదారరతుఁడు.

క్షేపణము. సం ప్రేరేఁపించుట; చిమ్ముట; త్రోయుట.

క్షేపణి. సం. ఓడనడుపు గడ; ఒక వల.

క్షేపము. సం. చిమ్ముట; త్రుళ్లు; తిరస్కారము; కడపుట; దూఱు; పూఁత; ప్రేరణము.

క్షేపిష్ఠము } సం. మిక్కిలి వడిగలది.
క్షేపీయము }

క్షేమ. సం. పార్వతి.

క్షేమంకరుఁడు. సం. విణ. మేలుచేయు [వాఁడు.

క్షేమకారి. సం. విణ. క్షేమము కలిగించువాఁడు; గరుత్మంతుఁడు.

క్షేమతండులములు. సం. బ. త్రోవకు కట్టిన బియ్యము.

క్షేమము. సం. కలిగినది చెడకుండుట; శుభము; బలురక్కసి†.

క్షేమ్యుఁడు సం. గరుత్మంతుఁడు.

## క్షై

క్షైత్రము. సం. క్షేత్రముల సమూహము.

## క్షో

క్షోణి. సం. భూమి; ముంజతృణముచే నల్లిన బ్రహ్మచారి మొలత్రాడు; సంఖ్యావిశేషము; ఒకటి.

క్షోణిజము. సం. చెట్టు†.

క్షోణీరథుఁడు. సం. శివుఁడు.

క్షోదము. సం. నూఱుట; పొడి.

క్షోదిష్ఠము } సం విణ. మిక్కిలిక్షుద్రము.
క్షోదీయము }

క్షోభము సం. కలఁత, దోఁపుడు; అలజడి.

క్షోభించు. సం. స. క్రి. కలఁతపడు.

క్షోభితము. సం. విణ. కలఁతపెట్టఁబడినది.

## క్షౌ

క్షౌద్రము. సం. తేనె; నీళ్లు

క్షౌమము. సం. తెల్లపట్టువస్త్రము; నారచీర; నూనెయగిసె నారచీర; కుందేటి త్రుప్పటిచీర; తెల్లచీర; యుద్ధార్థము కోట వాకిటి మండపముమీఁద గాని కొత్తళముమీఁద గాని యేర్పఱచిన గది.

క్షౌరము. సం. గొఱుగుట, మంగలిపని.

క్షౌరికుఁడు. సం. మంగలవాఁడు.

## క్ష్ణు

క్ష్ణుతము. సం. విణ. వాఁడిచేయబడినది.

## క్ష్మా

క్ష్మా. సం. భూమి; స్థానము; నిద్ర; ఒకటి యను సంఖ్య.

క్ష్మాజము. సం. చెట్టు†.

క్ష్మాపాత్రుఁడు. సం. రాజు.

క్ష్మాభృత్తు. సం. కొండ; రాజు.

## క్ష్వి

క్ష్వింక. సం. ఎఱ్ఱనిమొగముగల ఆఁడు కోఁతి.

క్ష్వింకము. సం. ఎఱ్ఱనిమొగముగల మగ [కోఁతి.

## క్ష్వే

క్ష్వేడ. సం. వెదురుసలాక; పెదబొబ్బ, సింహనాదము.

క్ష్వేడము. సం. ఆవదపువ్వు; ఎఱ్ఱజిల్లేడుకాయ; చెవుడు; మ్రోఁత; విషము. విణ. పొందరానిది; వంకరైనది.

క్ష్వేడితము } సం. సింహనాదము.
క్ష్వేళ }

క్ష్వేళము. సం. విషము.

క్ష్వేళితము. సం. సింహనాదము.

## ఖ

ఖంగు. కంరఘంటాది ధ్వన్యనుకరణము.
ఖంగుఖింగు. ఆయుధము లొకటితో నొకటి తాఁకునప్పుడు కలిగెడు ధ్వన్యనుకరణము.
ఖంజ సం. ఛందోవిశేషము. విణ. కుంటిది.
ఖంజనము. సం. మందపిచ్చుక.
ఖంజపాదము సం. బాలక్రీడావిశేషము
ఖంజరి. సం. వాద్యవిశేషము.
ఖంజరీటము సం. కుమ్మెద; కాటుకపిట్ట
ఖంజుఁడు. సం. కుంటివాఁడు.
ఖండ సం. గర్భాధానాది విధి ప్రతిపాదక గ్రంథము; వేదములో నొకభాగము.
ఖండకము. సం గోఁచి
ఖండనము. సం. నఱుకుడు.
ఖండపరశువు(ఁడు). సం. శివుఁడు; పరశురాముఁడు; రాహువు; సున్నము పూయువాఁడు; ఖండాలకమ్మెడు మందు.
ఖండము. సం. తునుక; పులకండము; రత్నదోషము.
ఖండశర్కర సం. పులకండము.
ఖండా. పెద్ద కత్తి
ఖండించు. సం. స. క్రి. తునుకలు చేయు, నఱుకు; ఇట్టిదియని నిష్కర్షగా చెప్పు
ఖండిక } చిన్న పల్లె.
ఖండ్రిక }
ఖండికము. సం. ధాన్యవిశేషము.
ఖండిత. సం. నాయకుఁడు రాత్రి మఱియొక దాని యింటికి పోయి ఆ చిహ్నములతో రాఁగా చూచి కోపమునొందిన నాయిక. [నిష్కర్షచేయఁబడినది.
ఖండితము. సం. విణ. నఱకఁబడినది;
ఖండీ. హిం. పుట్టి
ఖండీరము సం. పచ్చపెసలు.
ఖండువా. పై వస్త్రము.
ఖంబు. సం. ఆకాశము; స్వర్గము; అభావము; ఇంద్రియము; తెలివి; పట్టణము; వరిమడి; సుఖము; సున్న.
ఖగము సం. పక్షి; బాణము; గ్రహము.
ఖగుఁడు. సం. సూర్యుఁడు; వేలుపు.
ఖగేశ్వరుఁడు. సం. గరుత్మంతుఁడు.

ఖచరము. సం. పక్షి; మేఘము; గాలి.
ఖచరుఁడు. సం. దేవుఁడు; సూర్యుఁడు
ఖచించు. సం. స. క్రి. కూర్చు, చెక్కు, పొదుగు. [పొదుగఁబడినది.
ఖచితము సం. విణ. చెక్కఁబడినది,
ఖజపము. సం మిల్లి; కొయ్యతెడ్డు.
ఖజాక. సం. గరిటె.
ఖజానా. హిం ధనాగారము.
ఖటము సం. పిడికిలి.
ఖటిక } సం. బలపము.
ఖటిని }
ఖట్టి. సం పాడె.
ఖట్టిక. సం. గద్దియ; పాడె.
ఖట్టికుఁడు. సం. వేఁటకాఁడు.
ఖట్వా. సం. మంచము.
ఖడ్గము సం. ముప్పదియాఱంగుళములకత్తి; ఖడ్గమనెడుమృగము; ఖడ్గమృగము కొమ్ము.
ఖడ్గాఖడ్గి. సం అవ్య. ఒండొరులుకత్తులతో చేయు యుద్ధము. [వాఁడు.
ఖడ్గి. సం. ఖడ్గమృగము. విణ. కత్తిగల
ఖతమాలము. సం. పొగ; మబ్బు.
ఖతలము. సం. ఆకాశము.
ఖతిలకము. సం. సూర్యుఁడు.
ఖత్తు హిం. రీతి; దస్తూరి.
ఖదిర. సం. ముడుఁగుఁదామర†.
ఖదిరము. సం. చంద్ర†.
ఖదిరుఁడు. సం. ఇంద్రుఁడు
ఖద్దరు. ఖాదీ, నూలువడికి నేసిన వస్త్రము
ఖద్ది బలము.
ఖద్యోతము సం. మెఱుఁగుఁబురుగు.
ఖద్యోతుఁడు. సం. సూర్యుఁడు.
ఖనకము. సం. ఎలుక; పందికొక్కు. రూ. ఖానకము.
ఖనకుఁడు. సం. ఉప్పరవాఁడు; కన్నపుదొంగ. విణ. త్రవ్వెడువాఁడు.
ఖనము. సం. అత్యుష్ణము.?
ఖని. సం. గని, రత్నాదులు పుట్టెడు చోటు. రూ. ఖాని.
ఖనిత్రము. సం. గడ్డపాఱ; గుద్దలి.

ఖనిత్రి. సం. పాఱ.
ఖపుటుఁడు. సం. అన్నము ఆకులోఁ బెట్టుకొనక చేతఁ బెట్టుకొని భుజించు వ్రతము గలవాఁడు.
ఖపురము. సం. పోఁకజబర; పోఁకచెట్టు; మ్రానిబంక; వాగముస్తె†. [త్సరము.
ఖర. సం. డావరదంగిచెట్టు; ఒక సంవ
ఖరకరుఁడు. సం. సూర్యుఁడు.
ఖరకుటి. సం. మంగలి యిల్లు
ఖరక్వాణము. సం, తీతువుపిట్ట.
ఖరదా. అధికారి.
ఖరణసుఁడు. స. విశ. వాఁడి ముక్కువాఁడు, గద్ద ముక్కువాఁడు.
ఖరదండము. సం. జలపుష్పము; కమలము; ఆయుధము; ఖరనాళము.
ఖరపుష్ప. సం. వాయింట†.
ఖరమంజరి. సం. ఉత్తరేన†.
ఖరము. సం. గాడిద; ఎండుపోఁక; వాఁడిమి; వేఁడిమి. విశ. వాఁడిమిగలది; వేఁడిమిగలది.
ఖరాగా. హిం. క్రి.విశ. సరిగా, స్థిరముగా.
ఖరాబు. హిం. చెడ్డవాఁడు; చెడ్డది.
ఖరారము. సం. కోఅపము.
ఖరాశ్వ. సం. ఓమము†. [జూదము.
ఖరిఖలము. సం. పందెము వేసి ఆడెడు
ఖరీదు. హిం. వెల, మూల్యము.
ఖరుఁడు. సం. ఒకరాక్షసుఁడు.
ఖరువు. సం. గర్వము; గుఱ్ఱము; పల్లు; శివుఁడు. విశ. తెల్లనిది; వాఁడిమిగలది.
ఖర్చు. హిం. వ్యయము.
ఖర్జువు. సం. దురద; ఒకపురుగు; చిట్టీఁదు†
ఖర్జూరము. సం. వెండి; తేలు; పేరీఁదు, ఫలవృక్షవిశేషము†. బ ధాన్యవిశేషము.
ఖర్జూరి. సం. ఓట్టీఁదు†. [తలపుఱ్ఱె.
ఖర్పరము. సం. బిచ్చమెత్తెడు కప్పెర;
ఖర్పరి. సం. పాలతుత్తము.
ఖర్పరుఁడు. సం దొంగ.
ఖర్వటము. సం. పాలెము; నన్నూఱు ఊళ్ల కసుబా; కొండదాన నాశ్రయించి యుండెడు పల్లె.
ఖర్వము. సం. ఒకనిధి; సంఖ్యావిశేషము. విశ. అధమము; పొట్టిది.

ఖర్వాటుఁడు. సం. విశ. బట్టతలవాఁడు.
ఖర్వుఁడు. సం. విశ. పొట్టివాఁడు.
ఖలతి. సం. విశ బట్టతలవాఁడు.
ఖలపువు. సం. విశ. కళ్లమూడ్చువాఁడు.
ఖలము. సం. కళ్లము; చోటు; నేల; పాపము. విశ. అధమము; క్రూరము; నీచము.
ఖలినము. సం. కళ్లెము.
ఖలిని. సం కళ్లములసమూహము; ఖలులసమూహము; మురయనెడు గంధద్రవ్యము†.
ఖలీనకము, ఖలీనము } సం. గుఱ్ఱపు కళ్లెము.
ఖలుఁడు సం. దుర్జనుఁడు.
ఖల్య. సం. కళ్లములసమూహము; ఖలులసమూహము.
ఖల్లము. సం. తోలు; పల్లము; వస్త్రవిశేషము; వానకోయిల.
ఖల్వటము. సం. బట్టతల.
ఖసూచి. సం. విశ. ఆకాశము చూపువాఁడు, మందమతి.
ఖస్తనము. సం. గసగసా†
ఖశూరిక. సం. సామకూటము, గఁడీపాల

## ఖా

ఖాండవము. సం. ఇంద్రునియొక్క ఒక వనము.
ఖాటి. సం పాడె. రూ. ఖాటిక.
ఖాణము, ఖాణా } గుఱ్ఱము మొదలగువానియొక్క యులవలు మొదలుగాఁగల భక్ష్యము. [ఉలవలు.
ఖాణాదిను. హిం. అశ్వాదులకుఁ బెట్టెడు
ఖాతకము. సం. అగడ్త. రూ. ఖాతిక.
ఖాతము. సం. పుష్కరిణి, కోనేఱు.
ఖాతకుఁడు. సం. విశ. త్రవ్వెడువాఁడు; అప్పుతీసెడువాఁడు.
ఖాతిరు. హిం లక్ష్యముచేయుట.
ఖాదకుఁడు. సం. విశ. తినువాఁడు; అప్పుతీసెడువాఁడు.
ఖాదనము. సం. తినుట; తిండి; పల్లు.
ఖాదితము. సం. విశ. తినఁబడినది.

ఖాదిరము. సం. కవిరియుండ.
ఖాదీ. ఖద్దరు.
ఖాద్యము. సం. తినఁదగిన ఖండము. విశ. [తినఁదగినది.
ఖాను } హిం. తురుష్క ప్రభువు.
ఖానుఁడు }
ఖాన్నిషూలు. బ. భయముగొల్పు పనులు.
ఖాన్మహాలు. ఖానుని స్వంత సిబ్బంది.
ఖామందు. హిం. యజమాని. [గట్టిగా.
ఖాముఖా. హిం. క్రి.విశ. అగత్యముగా,
ఖాయము. హిం. విశ. స్థిరము.
ఖాయిదా. హిం. కాయిదా
ఖాయిలా. హిం. విశ. కాయిలా.
ఖారి. సం. పుట్టి; ఇద్దుము.?
ఖారీకము. సం. విశ. పుట్టెఁడు విత్తులు విత్తఁదగినది. (పొలము)
ఖాళి } హిం. విశ. ఆక్రమింపఁబడని,
ఖాళీ } ఉత్త.
ఖావందు. హిం. ఖామందు.
ఖ్వాందు. హిం. ఖామందు.
ఖాసా. హిం. విశ. స్వంత.

## ఖి

ఖిన్నము. సం. విశ. ఖేదమునొందినది.
ఖిన్నుఁడు. సం. విశ. అవమానపడి యూరకున్న వాఁడు
ఖిరదారు. కృషి; వ్యవసాయము లెక్క.
ఖిలము. సం. దున్నని బీటినేల. విశ. చెడినది.
ఖిలీభవించు. సం. అ.క్రి. చెడు.

## ఖు

ఖుదా. హిం. దేవుఁడు; స్వయంభువు.
ఖుద్దున. హిం. క్రి. విశ. స్వంతముగా.
ఖురణసుఁడు. సం. విశ. ముక్కు [గంధద్రవ్యము†.
వాఁడు.
ఖురము. సం. డెక్క, గొరిజ; నఖము సెడు
ఖురముఖము. సం. బూరగొమ్ము.
ఖురళి. సం. సాము; గరిడీశాల.
ఖురాకము. సం. మృగవిశేషము.
ఖురాలకము. సం. ఇనుపబాణము.
ఖుర్దనము. సం. వనవిహారాదిక్రీడ, ఆట.
ఖులాసా. హిం. సౌఖ్యము, నెమ్మది.
ఖుల్లకము. సం. విశ. క్షుల్లకము, అల్పము
ఖులసు. హిం. వివరము.
ఖుసి. హిం. సంతోషము.
ఖూని. హిం. నరహత్య, ఖూని.
ఖూబు. హిం. సెబాసు, బళీ.

## ఖే

ఖేంఖాణము. సం. గుఱ్ఱము.
ఖేచరము. సం. మృగవిశేషము.
ఖేచరుఁడు. సం. వేలుపు. విశ. ఆకాశమునఁ సంచరించువాఁడు. [విశేషము.
ఖేటకము. సం. డాలువాలు; గ్రామ
ఖేటము. సం. పాలెము; పంటకాపులుండెడుపల్లె; డాలువాలు; కఫము. విశ. అధమము; ఆకాశమున సంచరించెడి గ్రహాది.
ఖేటాయించు కేటాయించు.
ఖేటించు. స.క్రి. విడిచిపెట్టి.
ఖేదము. సం. శోకము, దుఃఖము.
ఖేదిల్లు. సం. అ. క్రి. దుఃఖించు. రూ. ఖేదించు. [గట్టిన ఆనకట్ట.
ఖేయము. సం. అగడ్త; నీళ్లు పాఱుటకు
ఖేల. సం. క్రీడ. ఆట. రూ. ఖేలనము.
ఖేవిహరుఁడు. సం. ఆకాశవిహారి.

## ఖై

ఖైదీ. హిం. ఖైదీ, చెఱలో నుంచఁబడిన వాఁడు.
ఖైదు. హిం. ఖైదు, చెఱ, కారాగృహము

## ఖో

ఖోగిరి. హిం. గుఱ్ఱపు జీను, కోగిరి.
ఖోడుఁడు. సం. విశ. కుంటివాఁడు.
ఖోలకము. సం. కుళ్లాయి, పోఁకచిప్ప; పుట్ట.

## ఖ్యా

ఖ్యాతము. సం. విశ. ప్రసిద్ధము, వాసికెక్కినది.
ఖ్యాతి. సం. ప్రసిద్ధి, వాసి.

# గ

గంగ. విణ. పూజ్యము; పెద్ద. సం. గంగానది (పంచగంగలు — కావేరి, తుంగభద్ర, కృష్ణవేణి, గౌతమి, భాగీరథి).
గంగచిప్పలు. బ. దృఢకర్పరములు.
గంగడోలు. సాస్న, గోవు మెడక్రింద వ్రేలాడు తోలు.
గంగనమ్మ. ఒక గ్రామదేవత.
గంగమయిలావు. నలుపును పసుపును గల పిచ చాయగల ఆవు.
గంగమ్మ. ఒక గ్రామదేవత.
గంగరావి. బ్రహ్మదారువు†.
గంగరేగు } బదరీభేదము, పెద్ద రేగు,
గంగరేను } బదరీచము†.
గంగాజలములు. సం. బ. ధాన్య విశేషము. [శివుడు.
గంగాధరుడు. సం. మిన్నువాక తాలుపు,
గంగానమ్మ. ఒక గ్రామదేవత.
గంగాళము. ఇత్తడి రాగి మొదలగు వానితోఁ జేసిన నీళ్ళ కొప్పెర.
గంగి. విణ. పూజ్యము. యజ్ఞీయము; బిచ్చపు దాసరులు శృంగారించి తీసికొని వచ్చెడి ఎద్దు, గంగెద్దు.
గంగిరెడ్లవాఁడు. బ. గంగెద్దులను ఆడించువాఁడు.
గంగిరెద్దు } ఆట నేర్చిన ఎద్దు.
గంగెద్దు }
గంగెద్దులాట. బాల క్రీడావిశేషము.
గంజ. సం. కల్లు ఉండెడి యిల్లు, మద్యశాల; గని.
గంజము. సం. బండారము; తిరస్కారము
గంజె. కృషికి యోగ్యమైన భూమి.
గంజెన } ఖంజపాదక్రీడ.
గంజెనగాలు }
గంజా. గాంధారి†; గంజాయి.
గంజాయి. కలంజము, గంజావి†; గంజాయిపత్రితోఁ జేసినపదార్థము, బంగు
గంజావి. గంజా, కలంజము.
గంజి. అన్నరసము.
గంజిగుల్ల. నీటి బుగ్గవలె లేచెడి బొబ్బ.
గంజితొరక. గంజిమీఁది మీఁగడ.
గంజిఫాచీట్లు. పేకాటవంటి ఒక యాట.
గంజె. బజారు.?
గంట. గడ్డిదుబ్బు; కంచుగంట, వాద్యవిశేషము; కాలవిశేషము, ఘంట.
గంటకట్టు. అ. క్రి. గంటఏర్పడినదియగు.
గంటకత్తి. సస్యగుచ్ఛము.
గంటము. అయోలేఖని, తాటాకు వ్రాయుటకు ఉపయుక్తమైన యుక్కుసాధనము
గంటమొలనూలు. కింకిణీమేఖల.
గంటలమ్మ. ఒక గ్రామదేవత.
గంటవేఁట వేఁటలో భేదము.
గంటి. క్షతము, గాయము; దుఃఖము.
గంటిపోట్లాటలు. బాలక్రీడావిశేషము.
గంటీలు. కర్ణవేష్టనవిశేషములు.
గంటు. గనుపు; ముడి; రూకలముడి; వెండ్రుకలముడి; క్రోధము; కణుపు; క్షతి. స. క్రి. గాయముచేయు. [చెట్టు†
గంటుబారంగి. భార్గి, ఒకానొక మందు
గంటువెట్టు. స. క్రి. (కోపముచే మొగము) ముడుఁచు.
గంటె. గరిఁటె; సజ్జపైరు†.
గంటెలు బ. సజ్జలు.
గంటెకామ. ఒక చెట్టు.
గంటెనేల. సజ్జలు పండెడి భూమి.
గంటెనము. అస్ఖలితోక్తి.
గంట్లకచోరము. మద్గ్రంథిక†.
గంట్లకానుగు. మద్గ్రంథము†.
గంట్లము. గర్భిణులకోరిక, దోహదము.
గండ. క్రొంకు బడి. [గండండ్రు.
గండఁడు. శూరుఁడు; ధీరుఁడు. బ.
గండకత్తెర. మెడకత్తిరించెడి యొకదినుసు కత్తెర.
గండకము. సం. ఖడ్గమృగము; చేఁపపిల్ల; జోస్యము; భేదము; విఘ్నము; సంఖ్యావిశేషము.
గండగొడ్డలి. పరశువు.
గండగొడ్డలితాలుపు. పరశురాముఁడు.

గండడఁగు. అ. క్రి. పరాక్రమహీనుఁడగు; చచ్చు.
గండదల. దేవతాప్రార్థన.
గండదీపము. వి. మ్రొక్కుబడినిమిత్తము పెట్టుదీపము.
గండపెండరము, గండపెండారము, గండపెండియరము } బిరుదు అందె, శూరులు కవులు మొదలగు వారు కాలను బిరుదముగా ధరించు నందె.
గండపెండెము, గండపెండెరము, గండపెండేరము } బిరుదుఅందె.
గండభేరుండము. సం ఏనుఁగులను తన్నుకొనిపోవు రెండుతలల పక్షి.
గండమాల. సం. మెడచుట్టు గడ్డలు లేచెడు వ్యాధివిశేషము.
గండము. సం. చెక్కిలి; ఎనుఁగుచెక్కిలి; అపాయము, ఒక గ్రహయోగము; ఖడ్గమృగము; గుండ్రాయి; గుఱుతు; గుట్టపుసొమ్ము; పుండు; పొక్కు; నీటిమీఁది బుగ్గ; ప్రమాదము.
గండమృగము. సం ఖడ్గమృగము.
గండరగండఁడు. శూరులకెల్లశూరుఁడు.
గండరించు. అ. క్రి. ఆవిర్భవించు, పుట్టు. ప్రే. పుట్టించు.
గండరులు. బ. తునుకలు, చెక్కులు. రూ. గండ్రలు.
గండరువు పడియచ్చు.
గండవడము. తెగ.
గండశైలము. సం. కొండనుండిజాఱిపడిన పెద్దఱాయి; కోయిల; నొసలు.
గండాడు. దమించు
గండారు. చెఱసాల.
గండాలి. సం. తెల్ల గఱిక†.
గండి, గండిక } జలాతిశయముచేత తెగిన చెఱువుకట్ట సందు; సందు; రంధ్రము; బిలము.
గండిదొంగ. కన్నపుదొంగ.
గండివనము. గ్రంథిపర్ణము†.
గండీరము. సం. చిట్టికూర†, ఏలువంగ†; తురుజికూర†.
గండీరి. సం, చిట్టికూర†;ములుజెముడు†

గండు. పరాక్రమము; పౌరుషము; బలము; పశుజాతియందు మగది; కష్టము; తిర్యక్స్పృష్టమధ్యమందు నాపచారికము. అసాధ్యము.
గండుఁగోయిల. పొగరుఁగోయిల.
గండుఁజీమ. ఉలంగవము†?
గండుఁడు. సం. శూరుఁడు.
గండూపదము. సం. కించులికము; ఎఱ్ఱ.
గండూపది. సం. శలి, ఆఁడు ఎఱ్ఱ.
గండూషము. సం. పుక్కిలింత; పుడిసిలి; తొండముచివర.
గండూషించు. స. స. క్రి. పుక్కిలించు.
గండె చేఁపపిల్ల
గండోలము. సం. కుచ్చుల మీను
గండోలి. సం. ఎఱ్ఱతుమ్మెద; కణుదురీఁగ
గండ్ర. విశ. అభేద్యుఁడు; ధృష్టుఁడు; పెద్దది; (గండ్రచీమ మొ॥) చెఱువు మొదలగువాని ఖండము. బ. ఖండములు, పరుషము.
గండ్రగత్తెర. గండకత్తెర.
గండ్రగొడ్డలి. పరశువు.
గండ్రచీమ. పెద్ద నల్లచీమ, గండుచీమ.
గండ్రనూకలు. బ. తిండుల ఖండములు, అర్ధ తండులములు.
గండ్రిక. ఖండము.
గండ్రించు. స. క్రి. ఖండించు.
గండ్రికలు. అరవరలు.
గంత. మెత్తగాఁ బలుచుగానుటకై ప్రాత గుడ్డలనుఁ జేర్చి దట్టముగాఁగుట్టిన బొంత; కంథకము; ఎద్దు మొదలగు వానిమీఁద వేసెడు గంత. సం. విశ. పోవువాఁడు.
గంతవ్యము. సం. విశ. వెళ్ళఁదగినది.
గంతవ్యుఁడు. సం. విశ పోఁదగినవాఁడు
గంతు ఎగిరిదాఁటుట, దుముకు; ప్లుతగతిభేదము.
గంతుకొను. అ. క్రి. దుముకు; చచ్చు.
గంత్రి. సం. గాడీబండి, ఎడ్లబండి.
గందకము. గంధకము.
గందపటక చందనలేపనము.
గందపట్టె. గందపటక; స్కంధపట్టిక, బలముకోసము తలుపునకువచ్చెడు అడ్డకొయ్య.

గంధపుకుడక. చందనము ంచుకొను పాత్రము. [పర్వతము.
గంధపుఁగొండ. చందనాచలము, మలయ
గంధపుఁగొండతెంకి. వాయువు.
గంధపుపొడి. బుక్కా.
గంధపుమ్రాను. చందనవృక్షము.
గంధపుఁబొడి. కొన్ని గంధద్రవ్యములఁ జేర్చి చేసిన చూర్ణము.
గందపొడి. గంధపుఁబొడి.
గందము. చందనము, మంచిగందము; పరిమళము. [బలము.
గందరగోళము. అభాసు; అలికిడి; అల
గందవొడి. గందపొడి.
గందసరులు. ధాన్యవిశేషము.
గందపట్టె. గండపటక; స్కంధపట్టిక.
గంధకము. సం. అంగడి మందుదినుసు.
గంధకారి. సం. ముడుఁగుఁదామర†.
గంధకుటి. సం. మురయనెడు గంధద్రవ్యము†.
గంధగజము. సం. మదపుటేనుఁగు.
గంధగర్భము. సం. కొండమారేడు†.
గంధనము. సం. ఎతిఁగించుట; నలుగిడుట; నొప్పించుట; వెలిగించుట.
గంధనాకులి. సం. సర్పాక్షి†.
గంధపిండితకము. సం. వెలికి†.
గంధఫలి. సం. ప్రేంకణము†; సంపెఁగమొగ్గ.
గంధమాదనము. సం. ఒకకొండ; ఒక కోఁతి; మగతుమ్మెద; మదపుటేనుఁగు.
గంధము. సం. చందనము; వాసన; గంధకము; గర్వము; లేశము; సంబంధము
గంధమూలము. సం. అడవికచోరము†; కొండతెంగ†.
గంధమాలి. సం. గంట్లకచోరము†.
గంధమూషి. సం. చుంచు, చుచుందరి.
గంధమృగము. సం. కస్తురిపిల్లి; పునుఁగుపిల్లి.
గంధరసము. సం. బోళము, గోపము.
గంధరాజము. సం. ఒక గంధద్రవ్యము†
గంధర్వనగరము. సం. ఆకాశమున నగరాకారముగా గోచరించు మేఘచిత్రములు.
గంధర్వము. సం. మృగవిశేషము; గుఱ్ఱము; అంతరపిశాచము; మగకోయిల.
గంధర్వహస్తకము. సం. ఆముదపుచెట్టు†
గంధర్వుఁడు. సం. ఒకదేవతాజాతి; పాటపాడువాఁడు.
గంధలేశిక. సం జవ్వాదిపిల్లి.
గంధవతి సం. కల్లు; వ్యాసునితల్లి; నేల; వాయుపట్టణము.
గంధవహ. సం. నాసిక.
గంధవహము. సం. వాయువు; నాసిక.
గంధవహుఁడు. సం. వాయువు.
గంధవాహము, గంధవాహుఁడు } స. వాయువు.
గంధసారము. సం. చందనము.
గంధాఖువు సం గంధమూషిక, చుంచు.
గంధాశ్మము. సం. గంధకము
గంధిక. సం గంధకము.
గంధిని సం. గంధకుటి†.
గంధిలము. సం. పెద్దజాతినక్క, వఱడు. విణ. వాసనగలది.
గంధోత్తమ. సం. మద్యము, కల్లు.
గంధోళి. సం కందురీఁగ.
గంప. కండోలము.
గంపపులుఁగు. కుక్కుభముపక్షి.
గంబుర, గంబురము, గంబురా } కర్పూరము.
గంబూరరాజనాలు. ధాన్యవిశేషము.
గంబూరు. గంబుర.
గంభారి. సం. గుమ్ముడు†.
గంభీరము సం. విణ. లోఁతుగలది.
గంభీరవేది. సం. తోలు దోఁగునట్లును నెత్తురు కాఱునట్లును కండ యూడునట్లును బరిగోలలతోడను అంకుశముల తోడను పొడిచి ఎంత బాధపెట్టినను ఒళ్లెఱుఁగకుండునట్టి మదపుటేనుఁగు.
గంభీరిమ. సం. గంభీరభావము.
గగననిమ్నగ. సం. ఆకాశనది. [శము.
గగనము. విణ. దుర్లభము. సం. ఆకా
గగురు పులకాంకురము, భయహర్షాదుల చేత మేని వెండ్రుకలు నిక్కపొడుచుట, రోమాంచము.

గగురుపాటు. రోమాంచము కలుగుట.
గగురుపాడుచేు. అ.క్రి. రోమాంచితమగు
గగురుపాడుపు } గగురుపాటు.
గగుర్పాటు }
గగుర్పు. గగురు.
గగుర్పొడుపు. గగుర్పాటు.
గగ్గు. అ. క్రి. సంకోచించు; సంతోషాదులచేతఁ గలిగెడు గొంతడుపు, గద్గదిక
గగ్గురు. రూ. గగురు. [సమూహము
గగ్గులకాఁడు. ధాన్యమురాల్చిన కంకుల
గగ్గులు. బ. గింజలురాల్చిన కంకులు.
గగ్గెర. కరింజరము, ఒక చెట్టు†.
గగ్గెరగడ్డ. కరింజరముదుంప
గగ్గోలు. క్షోభము, కలఁత; భయము.
గగ్గోలుపడు. అ క్రి క్షోభించు.
గచ్చ. గ్రచ్చ, యక్షాక్షి†.
గచ్చకాయ. యక్షాక్షిశలాటువు.
గచ్చకాయాట. బాలక్రీడా విశేషము.
గచ్చపొద. యక్షాక్షి†.
గచ్చు. కాంతి; పూఁత; గారపూఁత, దంభము; గ్రస్తోక్తి. విణ. గ్రస్తము. వర్ణలోపము గాని పదలోపము గాని కలిగినది.
గచ్చుకొను. స. క్రి. పట్టుకొను, వాయు రోగము మొదలగువానిచేత బిగిసికొను.
గచ్చులాఁడి. దాంభికురాలు, బయటకు యోగ్యురాలివలె నటించునట్టి స్త్రీ.
గచ్చువిచ్చగు.అ.క్రి. కార్యవైకల్యమగు.
గచ్చువిచ్చు. అలుమూడు, వ్యత్యస్తము.
గజకర్ణము. సం. ఏనుఁగు చెవివంటి ఒక దినుసు విసనకఱ్ఱ.
గజత సం. గజసమూహము. [షము.
గజదంతము. సం. అభినయహస్త విశే
గజనిమీలనము. సం. కపటము.
గజనిమీలిక. సం. లేదని ఉడాయించుట.
గజనిమ్మ. లకుచము†. [పిప్పలి†.
గజపిప్పలి. సం. ఏనుఁగుపిప్పలి, పెద్ద
గజభక్ష్య. సం. అందుగు†.
గజము. సం. ఏనుఁగు; సంఖ్యావిశేషము, ఎనిమిది.
గజయాన. సం. ఏనుఁగు నడకవంటి నడక గల స్త్రీ; స్త్రీ.
గజరిపువు. సం ఏనుఁగుగొంగ,సింహము
గజస్నానము. సం. ఒక న్యాయము, ఏనుఁగుచేసెడి స్నానమువలె వ్యర్థము (నిష్ఫలము)
గజాననుఁడు. సం. వినాయకుఁడు.
గజిబిజి. చిక్కు; కలఁత; నలఁగుడు; సందడి; క్షోభము; పీడనము. విణ. కలఁగినది; నలఁగినది.
గజిబిజించు. అ. క్రి. కలఁగు.
గజిబీజి. గజిబిజి, కలవరము.
గజిముచ్చు. పెద్దదొంగ.
గజ్జి. తీఁటకురుపు, పామ, కచ్ఛువు.
గజ్జియ. గజ్జి.
గజ్జెలు బ కింకిణులు.
గజ్జెగొలుసు. స్త్రీపాదాభరణ విశేషము.
గజె. విణ. పెద్ద.
గజెగజె. వణఁకుటయందగు అనుకరణము.
గజెనిమ్మ. లకుచము†.
గజను. కపటము.
గజెము. తుపాకికి మందుగట్టించెడి ఇనుపసలాక; వాస్తుమానములలో నొకటి; రెండు మూరల కొలఁది.
గజ్జెలు. బ. తొడసందులు,వంక్షణములు.
గజ్జు మదము.
గజ్జురము. ఖర్జూరము†.
గటక. పిండితోఁ జేసిన జావ.
గట్ట. పిడ్డనోటికివేసి గట్టించెడు బిరడ.
గట్టన. గట్టించుట, ఘట్టనము.
గట్టి. కాఠిన్యము; దృఢత్వము; శౌర్యము. విణ. కఠినము; గట్టిది, దృఢము; ఉచ్చైర్నాదముకలది
గట్టించు. స. క్రి. గట్టనచేయు.
గట్టిదెందమువాఁడు. ధీరుఁడు.
గట్టినబోది. బాలక్రీడావిశేషము.
గట్టివ. ధూర్తుఁడు.
గట్టివయసుది. ప్రౌఢ.
గట్టివా. గట్టిగా మాటలాడు వాఁడు; గట్టిగా మాటలాడునది; ధూర్తుఁడు; ధూర్తస్త్రీ.

గట్టివాచేన. జారస్త్రీ.
గట్టివాఁడు. విణ. సమర్థుఁడు, గడుసువాఁడు
గట్టివాతనము. ధూర్తత.
గట్టివాయి గయ్యాళి, ధూర్తస్త్రీ.
గట్టివాయితనము. స్త్రీధూర్తత.
గట్టివాల్బోటులు బ. పువ్వులావికలు.
గట్టివాలు. సైరంధ్రి.
గట్టు. పర్వతము; ఘట్టము; నద్యాది తీరము; చెఱువుకట్ట; మళ్ళకుకట్టినకట్ట.
గట్టుఁద్రిమ్మరి. అగచరము, కోఁతి.
గట్టుతాలుపు. నగధరుఁడు, విష్ణువు, కృష్ణుఁడు.
గట్టువాయి. నగవైరి, ఇంద్రుఁడు.
గట్టుపట్టి. పార్వతి; మైనాకుఁడు.
గట్టురాకొమరుసఁగాచిన నేర్పరి సముద్రుఁడు.
గట్టురాచూలి. హైమవతి, పార్వతి.
గట్టురాపట్టి. పార్వతీదేవి; మైనాకుఁడు.
గట్టులఱేఁడు. నగాధిరాజు, హిమవంతుఁడు.
గట్టులరాయఁడు గట్టులఱేఁడు.
గట్టువా. గట్టివా.
గట్టువాలు. సైరంధ్రి, విచ్చలవిడియై ఒకరి ఇండ్లనుండి శృంగారించుట మొదలగు పనులు చేయునట్టి స్త్రీ.
గట్టువిలుకాఁడు. } మేరుధన్వుఁడు;
గట్టువిలుతుఁడు } శివుఁడు. రూ. గట్టువిల్తుఁడు, గట్టువిల్దారి.
గట్రాచూలి. గట్టురాచూలి.
గట్లయెకిమీఁడు. గట్టులఱేఁడు.
గట్లయేలికమనుమఁడు. కుమారస్వామి.
గట్లరాయఁడు. కొండఱేఁడు, గట్లయెకిమీఁడు.
గట్లఱేనిబిడ్డ. హైమవతి, పార్వతి.
గట్లమాడు. నగవైరి, ఇంద్రుఁడు.
గడ. గణనము; నిడుపాటి కోల; సమూహము; ఓడకంబము; కంబము; ఇక్ష్వాది కాండము; వెదురుగడ.
గడగడ. వణఁకుటయందగు అనుకరణము. వా. గళగళ.
గడగడలాడు. అ. క్రి. వణఁకు, కంపించు.

గడచీల. ఏతపు బానయందు అమర్చియుండెడు దండెపుఁ బీటలు తగులుచుటకు గడతలనుండు చీల.
గడన. ఆర్జనము; లెక్క; లక్ష్యము; ఎన్నిక; స్తోత్రము.
గడనకత్తె } గణిక, భోగముది, వేశ్య.
గడనపడఁతి }
గడనములు. బ. సమూహము.
గడప. వాకిటి క్రిందిభాగము, దేహళి.
గడబడ } అల్లరి, అతితొందర.
గడబిడ }
గడము. కుండమొదలగువాని మూఁత. సం గండెచేఁప; విఘ్నము.
గడమంచె } హిం. మూఁటలక్రింద నుంచునది.
గడవంచె }
గడసాదన. వ్యాయామము.
గడసె. అటుక. [షము; బలము; గురియూద.
గడి. సీమ, ఎల్ల; గడము; వాహ్యాంకుర విశే
గడించు స. క్రి. సంపాదించు, కల్పించు.
గడింపుపడఁతి. గణిక; వేశ్య.
గడికాళ్ళువేయు. స. క్రి (రెండు రెండు పశువులను) ఒక్కొక్క కాలు చేర్చి లంకె వేయుట.
గడితపడు. అ. క్రి. గట్టిపడు.
గడితము. తఱుచు; ముదుగు, లావు; ముతక బట్ట; సాంద్రవస్త్రము. విణ. తఱుచైనది; ముదుగైనది.
గడిత్రాడు. గడికాళ్లు వేయు బంధము.
గడిదేఱు. అ. క్రి. సమర్థుఁడగు; (స్త్రీ) ప్రౌఢయగు.
గడిదొంగ. కన్నగాఁడు; గొప్ప దొంగతనములు చేయువాఁడు.
గడిపోతు. విణ. ఆఁబోతు.
గడిమెకము. (వేటునకు చిక్కని మెకము.
గడియ. ఘటిక, ఇరువదినాలుగు నిమిషముల కాలము; విష్కంభము; తలుపును లోపల బంధించెడి కఱ్ఱమాను.
గడియారము. కాలపరిమాణము నుఁ దెలుపునట్టి ఒక యంత్రము.
గడివడ. కఠినము గానుండునట్టి వడియము.
గడివాఁడు; ఎల్లలవద్ద కాఁపున్నవాఁడు.

గడిపోతు. ఉడుప కుక్క.
గడీ. గడి; దుర్గము, కోట.
గడు. దారువిశేషము.
గడుచు. వా. అతిక్రమించు. ప్రే. గడుపు
గడులుఁడు. సం. విణ. బొక్కి బొమ్మ
వాఁడు. [మించఁబడు.
గడువఁబడు. అ. క్రి. మిగులఁబడు;
గడువు. వాయిదా, నిర్ణయకాలము; మ
ర్యాద. స. కంతి, కణఁతి.
గడుసరి. అసాధ్యుఁడు; కఠినుఁడు;
ధైర్యముగలవాఁడు; శూరుఁడు.
గడుసు. కాఠిన్యము; ధైర్యము; కుత్సి
తుఁడు; కుత్సితస్త్రీ. విణ. కఠినము;
అసాధ్యము.
గడుసుమాట. కుత్సితప్రౌఢోక్తి.
గడుసురాలు గడుసుతనముగల స్త్రీ.
గడుసువడు. అ. క్రి ధీరుఁడగు.
గడె. గడియ.
గడెకారి బల్లెముగలవాఁడు; పోకిరి.
గడ్డ మూలము, దుంప; మంటిపెల్ల,
లోష్టము; కురుపు, వ్రణము, ద్వీపము.
గడ్డపలుగు } గుంటకపలుఁగు, నేల పెల్ల
గడ్డపార } గించెడు సాధనవిశేషము,
ఖనిత్రము. [ప్రొయ్య.
గడ్డప్రొయ్య గడ్డలుగా ఏర్పఱచిన
గడ్డము. చిబుకము, చిబుకముమీఁది
వెండ్రుకలు, శ్మశ్రువు. [గడ్డి.
గడ్డి. కసవు, తృణము; వరి మొదలగువాని
గడ్డిపరక. తృణవిశేషము.
గడ్డిపాము. ఒకవిధమైన పాము.
గడ్డిపిట్ట. పక్షివిశేషము.
గడ్డిబొద్దు. చుట్టకుదురు.
గడ్డిమొలత్రాడు. మాంజి.
గడ్డు. బలాత్కారము; ప్రయాసము విణ.
దుర్లభము; అసాధ్యము; మిక్కిలి.
గడ్డుకొను. అ. క్రి. అతిశయించు,
గడ్డెసబొద్దు. బాలక్రీడా విశేషము
గణకుఁడు. సం. జోస్యుఁడు; కరణము
వాఁడు; క్షత్రియస్త్రీయందు బ్రాహ్మ
ణునకు పైశాచ వివాహమువలనఁబుట్టి
జాబులుమోయు వృత్తిగలవాఁడు.
గణగణ. ఘంటాది ధ్వన్యనుకరణము.

గణన. సం. ఎన్నిక; లెక్కపెట్టుట; పరవా.
గణనీయము. సం. విణ. ఎంచఁదగినది.
గణపతి. సం. వినాయకుఁడు.
గణము. సం. సమూహము; ప్రమథుల
సమూహము; సేనావిశేషము.
గణరాత్రము. సం. పెక్కు రాత్రుల
సమూహము.
గణరూపము. సం. జిల్లేడు†. [రక్కస†.
గణహానకము. సం. నల్లకచోరము†; బలు
గణాధిపతి. సం. గణపతి.
గణాధిపుఁడు. సం. వినాయకుఁడు; శివుఁడు
గణి. సం. సాంగముగా వేదాధ్యయనము
చేసినవాఁడు; వర్ణాకరస్త్రీయందు రజ
కునకుఁ బుట్టి హీనజాతులకు తిథివార
నక్షత్రములను తెలియఁజెప్పువాఁడు.
గణించు. సం. స. క్రి. లెక్కపెట్టు,
ఎంచు; లక్ష్యపెట్టు.
గణిక. సం. వేశ్య; ఆఁడేనుఁగు; అడవి
మొల్ల†; నెల్లి†.
గణికారిక. సం. నెల్లి†.
గణితము. సం. విణ. ఎంచఁదగినది.
గణిల్లు. ఎద్దు అంకెవేయుట మొదలగు
వానియందగు ధ్వన్యనుకరణము.
గణుతి. ఎన్నిక; స్తోత్రము; లక్ష్యము.
గణుతించు. స. క్రి. ఎంచు; స్తోత్రము
చేయు; లక్ష్యముచేయు.
గణుతిచేయు. స. క్రి. ఎంచు.
గణెము. వేసగాండ్లు ధరించెడి లక్క
సొమ్ము (భూషణసామగ్రి).
గణేయము. సం. విణ. ఎంచఁదగినది.
గణ్యుఁడు. సం. విణ. ఎంచఁదగినవాఁడు.
గతపడు. అ. క్రి. కడచు; చచ్చు
గతము. సం. పోక. విణ. గతించినది,
పోయినది; తెలియఁబడినది.
గతి. విధము. సం. మార్గము; శరణము;
ఉపాయము; పోక, గమనము; జ్ఞానము;
దారిపుంటి కంటిత్రోవ; బాల్యము
మొదలగు దశ.
గతించు. సం. అ. క్రి. కడచు; చచ్చు.
గతుకు. ఎంగిలి తినుట; కుక్కతిండి. స.
క్రి. ఎంగిలి తిను; కుక్క గతుకు.

గత్తె. ఎఱ్ఱవు.—రూ. గత్తెము.
గత్తర. ఉపద్రవము (కలరావ్యాధి).
గత్తు. మూత్రగంధము. [బాణా.
గద. సం. గుదియ, బాణాడు ఇనుప
గదమాయించు. స. క్రి. గద్దించు
గదము. సం. తెవులు, రోగము.
గదరు దుర్గంధము. [కృష్ణుడు.
గదాగ్రజుడు. సం. గదునియన్న,
గదాధరుడు. సం. విష్ణువు.
గది. శయనగృహము; ఇంటిలోపలి అఱ; రెండు దూలములమధ్యప్రదేశము.—సం. గదను ధరించినవాడు, విష్ణువు. విణ. తెగులుగలవాడు.
గదుడు. కృష్ణుని తమ్ముడు.
గదుకు. రూ. గతుకు.
గదుగుడు. గళనము, జాఱుడు.
గదుము. స. క్రి. గద్దించు.
గదుముకొను. స. క్రి. గదుము.
గదురు. చెడుకంపు. స. క్రి. పొందు.
గదురుకొను. స. క్రి. గద్దించు; దప్పించు.
గద్గదము. సం. కంఠమూలమున పలుకునట్టి వాక్కు. విణ. డగ్గుత్తిక పడినది(మాట).
గద్గదస్వరము. సం. ఎనుపోతు; డగ్గుత్తిక పడిన (కంఠ) స్వరము.
గద్గదిక. సం. డగ్గుత్తిక.
గద్ద. గృధ్రము, పక్షివిశేషము.
గద్దకాడు. గదుమువాడు.
గద్దగోరు. చోరసాధనవిశేషము.
గద్దన. గద్దింపు. [వాడు, ఖరణనుడు.
గద్దముక్కువాడు. విణ. వాడిముక్కు
గద్దరి. విణ. దిట్టతనము కలది.
గద్దరికాడు. విణ. గదుమువాడు, దిట్టతనము కలవాడు, ధీరుడు.
గద్దించు. అ. క్రి. కోపమున అదలించు; ధిక్కరించు.
గద్దియ కురిచీ మొ॥ ఉన్నత పీఠము; సింహాసనము; పీఠము; ఎఱుక.
గద్దువ. గద్దము, చిబుకము.
గద్దె. కురిచీ; సింహాసనము; పరపు; సోది
గద్దెకొలువుది. అరజట్టు.
గద్దెనగర్భులు. బ. లింగధారులు ధరించు లింగము చిలుకడగామందు పేటిక; పజ్జ.
గద్దెపొంకము. పరువునకుదగిన గౌరవంపు మాట
గద్య. సం. వచనకవిత్వము, గద్యము.
గద్యము సం. వచనము. విణ. చెప్పదగినది. [నాణెము.
గద్యాణము. సం. వరహా, ఒక బంగారు
గనగన. తపించుట యందగు ధ్వన్యనుకరణము; మండుటయందగు ధ్వన్యనుకరణము.
గనప. విణ. పెద్ద [ములుకులు.
గనపరాకులు. గన్నేరాకులవంటి
గనము. అధికము.
గనయము. పోక ముడి; వింటికొప్పు.
గని. ఖని, బంగారు మణులు ధాతువులు మొదలగునవి పుట్టుచోటు; బిలము.
గనిమ. మడికట్టు నేర్పఱచిన గట్టు, సేతువిశేషము.
గనిమె. గట్టు.
గనియ. ఖండము; ఇక్ష్వాది ఖండము.
గనిబు. ఒఱ.
గనుపు. వెదురు చెఱకు మొదలగువాని యందు ఎడనెడ నేర్పడియుండు ముడి, పర్వము.
గనె. రూ. గనియ [గల బాణవిశేషము.
గన్నెరాకమ్ము. గన్నేరాకువంటి యలుగు
గన్నెర / గన్నెరు / గన్నేరు } కరవీరము†.
గపటిక. సం. తరిగ పైరు. [మాటలు.
గప్పాలు. హిం. జంభాలు, అతిశయపు
గబగబ. త్వర.
గబాలున. హఠాత్తుగా.
గభీలు. మంటయందగు ధ్వన్యనుకరణము.
గబ్బ. కపటము. [యైనది.
గబ్బాటు. కలత. విణ. వెల తక్కువ
గబ్బి. గాంభీర్యమునుబట్టి మక్కకియ్యబడిన పేరు; కపటము. విణ. గర్వి, గర్వము కలవాడు.
గబ్బిడము / గబ్బిడా / గబ్బిడాయి } గబ్బిలము.

గబ్బిరాయి
గబ్బిలము } పరోష్ణి, తైలపాయిక.
గబ్బిలాయి
గబ్బిలి. పిడికిలి.
గబ్బిన. ఒకానొకమూలిక. రూ. గబ్బిసి.
గబ్బు. గర్వము; దుర్గంధము; మదము; గంధము; మక్కళము
గబ్బుచీఁకటి గాఢాంధకారము.
గబ్బుచెంపమెకము. ఏనుఁగు.
గబ్బుపులుఁగు. ఒక శకునపక్షి.
గభస్తి. సం. అగ్ని పెండ్లాము; సూర్య కిరణము; సూర్యుఁడు.
గభీరము సం. విణ. లోఁతుగలది.
గభీరిమ. సం. గాంభీర్యము.
గభోళి. సం. ఓఱుగుదిండు.
గమకము. యత్నము. విణ. అధికము; మనోజ్ఞము; స్థూలము. సం. సంగీత శాస్త్రమునందు స్వరవిన్యాస భేదము. విణ. తోఁపఁజేయునది.
గమకించు. అ. క్రి. యత్నించు.
గమగమ. వాసనకొట్టుటయందగు అనుకరణము. [వాసనకొట్టు.
గమగమించు. అ. క్రి. గమగమ యని
గమనము. సం. గతి, నడక, పోక; ప్రయాణము; తలఁపు.
గమనించు. సం. అ. క్రి. పోవు; తలఁచు.
గమనిక విధము. సం. నడపు.
గమము. సం. పోక; ప్రయాణము; త్రోవ.
గమల్లవాఁడు. క్షత్రియస్త్రీకి శూద్రునకుఁ బుట్టి అయిదు విధముల సారాయి అమ్మువాఁడు; కల్లు అమ్మువాఁడు.
గమాయించు. అ. క్రి. గమగమించు.
గమి. సమూహము. విణ. తఱచు.
గమించు. సం. అ. క్రి. పోవు.
గమికత్తె. అంతఃపురమునందు కావలి యుండెడు స్త్రీ.
గమికాఁడు అధిపతి; అల్పసేనాధిపతి; ముఖ్యజనుఁడు; దళపతి.
గమికొను. అ. క్రి. ప్రోగుపడు.
గమ్మత్తు. హిం. వేడుక; చమత్కారము.
గమ్ము. వాసనకొట్టుటయందగు అనుకరణము.
గమ్యము. సం. విణ. పొందదగినది.
గయ. సం. తీర్థవిశేషము, ఒక మోక్షపురి.
గయము. సం. పశువు.
గయాళము. గయ్యాళము.
గయాళి. విణ. గయ్యాళి.
గయాళించు. అ. క్రి. గయ్యాళించు.
గయాళు. సేద్యముచేయుటకుఁ దగని పొలము.
గయుఁడు ఒక చక్రవర్తి.
గయ్యాళము. ధిక్కారపు మాట.
గయ్యాళి. విణ. ధిక్కరించిమాటాడునది, ధూర్తస్త్రీ. [మాటాడు.
గయ్యాళించు. అ. క్రి. ధిక్కరించి
గర. గడ్డ, ముద్ద. విణ. బరుసు.
గరకట్టు
గరకొను } అ. క్రి. ముద్దకట్టు, గడ్డకట్టు.
గరగ చిన్నకుండ, నీళ్ళు త్రాగుట మొదలగు వాని కుపయోగించెడు చిన్న పాత్రము, కరంటిక.
గరగడ. నూనె పొదలరునవి చిన్ననోరు గల పాత్రములలోఁ బోయుటకు అడుగున ఆఁదోఁకవలె త్రోవితమర్చి చేసిన విశాల ముఖపాత్ర విశేషము.
గరగర. విణ. నిర్దోషము, నిర్మలము.
గరగరనివాఁడు. మేదురుఁడు.
గరగరిక. నైర్మల్యము; అందము; శృంగారము; నేర్పు; తెలివి; జాగరూకత.
గరజి. సం. ఒక కరణము.
గరదుఁడు. సం. విణ. విషముపెట్టువాఁడు, ఆతతాయి విశేషము.
గరము. సం. ఒక కరణము; విషము; కృత్రిమ విషము.
గరవడు. అ. క్రి. గడ్డకట్టు [కొఁలది.
గరళము. సం. విషము; కసవు ప్రోగు.
గరాగరి. సం. డావరదంగిక. రూ. ఖరాగరి.
గరాసు. విణ. దుష్టుఁడు; కుత్సితుఁడు; కుత్సిత స్త్రీ; రాక్షసి.
గరాసులు. బ. రాక్షసులు.
గరింబె, గరిఁటె.

గరిఁటె. గంటె, ఇనుముతోఁగాని ఇత్తడితోఁగాని కఱ్ఱతోఁగాని చేసినతెడ్డు, కంబి.
గరి. వాఁడి; బరువు; బాణముఱెక్క.
గరిగె. గరగ.
గరిడి. గరడి, సాము; సాముకూటము; చోటు; సమీపము; గరిడీలు.
గరిడిముచ్చు. మంచివానివలె దగ్గఱఁజేరియుండి సమయముచూచి దొంగిలించెడు దొంగ.
గరిడియ. బుట్ట, కరండిక
గరిడీ. గరిడి.
గరిడీసాల. సాముచేసెడి యిల్లు.
గరిత స్త్రీ; ఇల్లాలు; పతివ్రత
గరిమ. సం. గొప్పతనము; బలువు; గురుత్వము. రూ. గరిమము.
గరిమిడి. దూర్వాతృణము; ఎల్లెలుక.
గరిమిడికొక్కు. పందికొక్కు.
గరియ. అర్బుదఫలి†.
గరివడి } ఖాదిరపటకము.
గరివడియము }
గరివించు. అ. క్రి. గర్వపడు.
గరిష్ఠము. సం. విణ. మిక్కిలి గురువు. మిక్కిలి బలువైనది.
గరిష్ఠుఁడు. సం. విణ. మిక్కిలి గురువు; మిక్కిలి బలువైనవాఁడు.
గరిసె. కుసూలము, ధాన్యముంచెడుకొట్టు, మానవిశేషము.
గరిసెబావి. మెల్లలతో గరిసెవలె నల్లి భూమిలోపలికి కుంచి ఎత్తెడు నూయి.
గరీబు. హిం. బీదవాఁడు.
గరీబులు. హిం. బీదవారు; పరాయివారు.
గరు. రోమాంచము, పులకాంకురము.
గరుగు. గరియ.
గరుజు. హిం. అగత్యము, అక్కర.
గరుటామంతుఁడు } మి. గరుత్మంతుఁడు
గరుటాలమంతుఁడు }
గరుటి. గరుడి.
గరుడఁడు. అరజుట్టు. [స్తంభము.
గరుడకంబము. మి. (గుడియందలి) గరుడ
గరుడధ్వజుఁడు. సం. విష్ణువు.
గరుడపచ్చ. మి. గారుత్మతమణి, మరకతము. [ధాన్యవిశేషము.
గరుడనరులు. మి. బ. మేలయిన శాలి
గరుడాగ్రజుఁడు. సం. అనూరుఁడు, గరుత్మంతుని అన్న.
గరుడారతి. ఆరాత్రికా విశేషము.
గరుడి గరుత్మంతుఁడు.
గరుడిరవుతు గరుడవాహనుఁడు, విష్ణువు
గరుడుఁడు. సం. గరుడి, గరుత్మంతుఁడు.
గరుత్తు. సం పక్షము, ఱెక్క.
గరుత్మంతము సం. పక్షి.
గరుత్మంతుఁడు. సం. గరుడుఁడు.
గరుదాల్పు. రోమాంచము. [గల భూమి.
గరుపనేల. ఇసుకయు రాతిమొరమును
గరుపాటు. గగురుపాటు.
గరుపాటుమొన. పందిమూతి ముట్టె.
గరుపాఱు. అ. క్రి. రోమాంచితమగు.
గరుము. విణ. గులకరాలచేత గట్టియైనది.
గరులు. బ. ఱెక్కలు.
గరువతనము. నియతి; శృంగారగర్వము.
గరువము గర్వము; గౌరవము; విరివి; శృంగారగర్వము
గరువు. చెంప; గరువము; గరుపనేల.
గరుసు. మర్యాద, మేర; ముఖభీతి; తోలు. విణ. గరుము. [కుండ.
గర్గరి. సం. తరిగడవ, పెరుగుతరిచెడు
గర్జ. సం. ఉఱుము; (మేఘము లోనగువాని) ధ్వని; సింహనాదము.
గర్జనము. సం. (మేఘము లోనగువాని) ధ్వని; కోపము.
గర్జించు. సం. అ. క్రి. (మేఘము మొదలగునవి) ధ్వనించు; కోపించు.
గర్జితము సం. ఉఱుము; ఏనుఁగు ఘీంకారము; మదపుటేనుఁగు.
గర్తము. సం. పిఱుఁదులమీఁది గుంతలు; త్రిగర్తదేశవిశేషము; గొయ్యి; పల్లము; బొక్క.
గర్తాటము. సం. ఎలుక; పందికొక్కు.
గర్దభము. సం. తెల్లగలువ; గాడిద; గంధవిశేషము.
గర్దభాండము. సం. కలజువ్వి†.
గర్ధనము. సం. విణ. ఇచ్ఛగలది, గృధ్నువు.

గర్ధనుఁడు సం. విణ. ఇచ్ఛగలవాఁడు.
గర్పాడు. అ.క్రి. తిండితిను.
గర్భకము. సం. వెండ్రుకలలోపల ముడుచుకొన్నపూదండ.
గర్భము. సం. కడుపు; కడుపులోని పిండము; బిడ్డ; ఒక నాటకసంధి.
గర్భాగారము. సం. లోపలిగది, ఓవరి; శయనగృహము.
గర్భాశయము. సం. మావి; గర్భమును చుట్టుకొనియుండెడు సంచి.
గర్భిణి సం. చూలాలు, కడుపుతోనున్న స్త్రీ.
గర్భిణి. సం అర్ధచంద్రాకారమైన తలగడ.
గర్ముత్తు సం. చామలు మొ|| గడ్డిపంట; ఎండఁబెట్టిన వరుగులు; గంటె, తృణ సస్యవిశేషము†.
గర్వము. సం. దర్పము, అహంకారము, మదము.
గర్వి. సం విణ. గర్వముకలవాఁడు.
గర్వించు. సం. అ.క్రి. గర్వపడు, క్రొవ్వు
గర్వితుఁడు. సం. విణ. గర్వించినవాఁడు.
గర్హణము. సం. నింద.
గర్హించు. సం. స. క్రి. నిందించు.
గర్హితము సం. విణ. నిందింపఁబడినది.
గర్హ్యవాది. సం. విణ. కద్వదుఁడు, నిందితమైన మాటలుగలవాఁడు.
గర్హ్యము సం. విణ. పనికిమాలినది.
గర్హ్యుఁడు. సం. విణ. అధముఁడు; నిందింపఁదగినవాఁడు.
గఱగఱ. భక్ష్యములు నములుటయందగు ధ్వన్యనుకరణము; శాతిన్యము.
గఱగఱలాడు. అ. క్రి. గఱగఱ అని మ్రోఁగు.
గఱగొఱ. తక్కువ, వెలితి, న్యూనత.
గఱి. పక్షిఱెక్క; బాణముఱెక్క.
గఱిఁటె. గంటె.
గఱిక (కె). దూర్వ, ఒక దినుసు కసవు†.
గఱికచెక్క / గఱికచెక్కు } పచ్చికతోడి మంటి పెల్ల.
గఱికపూజలమెచ్చు గబ్బివేల్పు. వినాయకుఁడు.
గఱికమ్మి. గఱిబద్ద.
గఱిచిప్ప. ముత్యపుఁజిప్ప.
గఱిబద్ద గఱులతోడి తాటాకుబద్ద.
గఱి యాఁక. విహంగపక్షము.
గఱిసె. వెదురు లోనగువాని బద్దలతో కట్టఁబడి మూఁడుపుట్లు ధాన్యము పట్టెడి గాదె, కసూలము; మూఁడుపుట్ల ప్రమాణము.
గఱుకు. కొడవలి మొదలగువాని కక్కు.
గఱుగు. గరియ, ఒక వృక్షము.
గఱువ. పెద్ద. విణ. గొప్పవాఁడు.
గఱువు. పృథువు; ఘనుఁడు.
గఱ్ఱు. త్రేఁచుటయందగు ధ్వన్యనుకరణము
గఱ్ఱె. మత్స్యములఁబట్టెడుసాధనవిశేషము
గలఁతియ. గిండిచెంబు, గళంతిక.
గలగల. కదలుటయందగు ధ్వన్యనుకరణము; అందెలు మువ్వలు మొ|| భూషణములు మ్రోయుటయందగు ధ్వన్యనుకరణము.
గలజర. గలిజేరు.
గలతరించు. అ. క్రి. శరీరము జల్లుమను.
గలపడింపు. అప్రయోజకుఁడు.
గలబ. కలఁత; అల్లరి; గందరగోళము.
గలబరించు. అ. క్రి. కలఁగు.
గలబా / గల్బా } హిం. కలఁత; తాఱుమాఱు.
గలామ. కళ్లెము.
గలిజర / గలిజెరు / గలిజేరు } పునర్నవ†.
గలిబిలి. సందడి; శబ్దము; దొమ్మి.
గలిబు. హిం. ఒఱ, తలగడ మొదలగువానితొడుగు; కత్తియొఱ తొడుగు గాసెన.
గల్ల. బొల్లి; మాదిగవాఁడు తోలు నాన వేసెడి చట్టి.
గల్లము. సం. చెక్కిలి; కంఠము.
గల్లు. భూషణములు మ్రోయుటయందగు ధ్వన్యనుకరణము
గవక / గవఁకు } దుర్గమపురద్వారము. రూ. గవను.
గవతము. కసవు.
గవని / గవను } దుర్గమపురద్వారము.

గవయము. సం. కణితి, అడవిగోవు, గురుపోతు.
గవత. జాదపు పాటిక.
గవరన. ఎఱుపు. [మైన.
గవర్న్మెంటు. ఇం. విణ. ప్రభుత్వ సంబంధ
గవర్నమెంటు. ఇం. ప్రభుత్వమువారు.
గవర్నరు. ఇం. దేశప్రభువు, రాష్ట్ర ప్రభువు. [బోతు.
గవలము. సం. గేదెపోతు; నల్లయెనుఁ
గవలవాఁడు. గవుళ్లవాఁడు.
గవాక్షము. సం. కిటికీ.
గవాక్షి. సం. పిన్నపాపరకి; బుడమకి.
గవాక్షుఁడు. ఒక కోఁతి. [పెద్దపాఁపరకి.
గవాదని. సం. పసులుమేయుకంచె;
గవి. గుహ; పల్లము.
గవిని. గవను. [పెసువిత్తులు.
గవిలెములు. బ. గంధములోటాది కలి
గవిసె. కుసూలము.
గవిసెన. వీణె మొదలగు వానితొడుగు.
గవీదము. సం. విణ. అంతకుముందు అవులు మేసినది ఉండినది (చోటు).
గవుండ్లవాఁడు. ఈండ్రవాఁడు
గవుఁడు. సారాయి అమ్ము వాఁడు; గౌడపువారి పట్టపు పేరు.
గవుకు. దుర్గముపురద్వారము.
గవుడనరము. స్త్రీ భూషావిశేషము.
గవుద. కపోలము.
గవుర. వర్తకుఁడు.
గవురు. కపటము; ఏనుఁగు; కాళియ.
గవులు. దుర్గంధము; గంధము.
గవుళి. శకునములు తెలుపు బల్లి.
గవుసెన. వీణె మొదలగువాని యొఱ.
గవేధుక } సం. అడవి గోదుమలు, వట్టి
గవేధువు } వడ్లు. [వెదకుట.
గవేషణ. సం. అమంత్రణార్థము వెదకుట;
గవేషించు. సం. వెదకు, అరయు.
గవేషితము. సం. విణ. అన్వేషితము, వెదకఁబడినది.
గవ్య. సం. ఆవులమంద.
గవ్యము. సం. అల్లెత్రాడు; రాగద్రవ్యము విణ. ఆవుపాలు మొ॥; ఆవునకు హితవైనది. [పంచగవ్యములు—(ఆవు యొక్క) పాలు, పెరుఁగు, నేయి, పంచితము, పేడ]
గవ్యూతి. సం. రెండుక్రోసుల దూరము.
గవ్వ. శంఖమువిధము, కపర్దకము; వరాటకము.
గవ్వచౌకము. వెలిగారము.
గవ్వము. క్షుద్రజలచరము.
గవ్వనరులు. ధాన్యవిశేషము.
గశికము. సం. గసి.
గస. ఉబ్బసము.
గసగసలు } నల్లమందు విత్తులు, అహి
గసగసాలు } ఫేన బీజములు.
గసి. మేకు; ఘృతాది కల్కము.
గసిక. కొయ్యమేకు, త్రవ్వటకనువుగా కొనచెక్కిన కొయ్య; శలాక; బాణము.
గసిబిసి. సందడి. విణ. గజిబిజి.
గసిరా. ప్రవాళము.
గస్తాలు. మల్లవిద్యాభేదము.
గస్తీలు. బ. కావలివారు; రైతులను మహనూలు దార్లను కనిపట్టువాండ్లు.
గస్తు. (రాత్రివేళ దొంగతనము మొదలగునవి జరుగకుండుటకై) కావలివారి నగర శోధన, ఊరు తిరిగి కాచు కావలి.
గహనము. సం. అడవి; గుహ; దుఃఖము; అశక్యము. విణ. నిబిడము; దుష్ప్రవేశము; చొరరానిది; పొందరానిది.
గహరము. స . పొయికిఁ బెట్టెడు కట్టె.
గహ్వరము. సం. అడవి; గుహ; లోపము; పొదరిల్లు
గహ్వరి. సం. భూమి.
గళంతిక సం. గిండిచెంబు; గరిగెపిడత.
గళకంబళము. సం. గంగడోలు, సాస్న.
గళకర్తెర. సం. మల్లబంధ విశేషము.
గళగండము. సం. గండమాల.
గళగళ. సం. చెప్పుటయందగు ధ్వన్యనుకరణము. వా. త్రాగుట యందగు ధ్వన్యను కరణము.
గళగ్రాహి. సం. విణ. గొంతుకపట్టుకొను వాఁడు, శత్రువు; ఎదుటవారి గళధ్వని విని మరలకూయునది, కోయిల; వెంటనే గ్రహించువాఁడు.

గళచుళిక. సం. ఉపజిహ్వక.

గళనము, సం. జాఱుట.

గళము. సం. కంఠము, కుత్తుక; సర్జరసము.

గళశుండి. సం. గొంతుకపోక.

గళశుండిక. సం. కొండనాలుక.

గళాంకురము. సం. ఆ గిటిముల్లు

గళితము. సం. విణ. జాఱినది; తినఁబడినది?

గళ్య. సం. కంఠముల సమూహము; పోట గళముల సమూహము.

గళ్ల. కళ్ల.

గళ్లుగళ్లు. కింకిణ్యాదిధ్వని.

గళ్లెము. పాలమీఁగడవంటి లేఁతకొబ్బెర.

## గా

గాంగము. సం. విణ. గంగది.

గాంగుఁడు. సం. గాంగేయుఁడు.

గాంగేయము. సం. బంగారు; ఒక చేఁప.

గాంగేయుఁడు. సం. కుమారస్వామి; భీష్ముఁడు.

గాంగేరుకము. సం. బలుసు†.

గాంగేరుకి. సం. బీఱ†.

గాంజె. గంజా.

గాండివము. సం. గాండీవము.

గాండివి. గాండీవి. సం. అర్జునుఁడు.

గాండీవము. సం. అర్జునుని విల్లు.

గాండీవి. సం. అర్జునుఁడు.

గాండ్రించు. అ. క్రి. (ముఖము) ఉబ్బు; పులి గాండ్రుమని అఱచు.

గాండ్ల. నూనె అమ్మి జీవించెడు జాతి.

గాండ్లవాఁడు తిలఘాతకుఁడు.

గాంధర్వము. సం. కన్యావరులు పరస్పరేచ్ఛచేతఁ జేసికొను వివాహము; దినము యొక్క ఏడవభాగము; సంగీతము.

గాంధర్వుఁడు. సం. గంధర్వుఁడు.

గాంధారము. సం సప్తస్వరములలో నొకటి; సిందూరము; 56 దేశములలో నొకటి. [భార్య.

గాంధారి. సం. గంజాయి; ధృతరాష్ట్రుని

గాంభీర్యము. సం. గంభీరభావము.

గాఁజేవ. ఒకానొక దుంప.

గాఁడి. తొలిచికాని త్రవ్వికాని నిడుపుగా నేర్పఱచిన పల్లము; ఎనులు నీరు త్రాగుటకు గాఁడి యేర్పడ ఱాతితోఁ గట్టిన తొట్టి; పసులఁగట్టుచోటఁగసవు వేయుటకుఁబలకలు మొదలగువానితోఁ గాఁడి నేర్పఱచిన స్థానము; కట్టుకు చేసిన గాఁడి. [కమ్మి.

గాఁడికమ్మి. బల్లగోడకు నడుమ నమర్చెడు

గాఁడిగడుగు స. క్రి. సంచయనము చేయు.

గాఁడిప్రాయి. గాఁడి త్రవ్వి ఏర్పఱచిన ప్రాయి.

గాఁడు. నీచార్థకము (అచ్చిగాఁడు, సుబ్బిగాఁడు అని). గుదము; కామమదము. స. క్రి. గ్రుచ్చు; నాటు.

గాక. (ద్రుతపూర్వకము) ఆశీరర్థము (ఇచ్చుఁగాక అని); కాక.

గాగర. స్త్రీలు కట్టుకొను పావడ.

గాజె. కుసూలము, ధాన్యము పోయుటకు మట్టిరేకులచే నేర్పఱచిన గాదె.

గాజాపరుఁజు. రూ. పరుఁజు.

గాజు. కాచము; ఒకదినుసుమన్ను. బ. కాచ (గాజుమట్టితోఁజేసిన) వలయములు; సువర్ణకటకభేదములు, హస్తభూషావిశేషములు.

గాజుకప్పెరలు. బ. ధాన్యవిశేషము.

గాజుగిన్నె. కాచపాత్రము.

గాజుప్పు. ఒకఉప్పు, కాచము, గాజు వండినముద్ద, కాచలవణము

గాజుఱాయి. హలాకు.

గాజులగాఁడు. ఒకపందెపు కోడిపుంజు.

గాజులవాండ్రు. గాజులమ్మెడు బలిజెలు, శూద్రులలో నొక తెగవారు.

గాజువాఱు. అ. క్రి. కాంతిహీనమగు.

గాటము. కాఠిన్యము. విణ. అధికము; అతిశయము; సాంద్రము.

గాటు. కారము.

గాడి. రథవిశేషము; ప్రాయి.

గాడిద. గాడిదె. [వాఁడు.

గాడిదకాళ్లవాఁడు. విణ. గాడిదకాళ్ల

గాడిదగడపర. గాడిదగదపర†.

గాడిదగ్రుడ్డులు. బ., ఖరనందన సంవత్సరములు (వ్యంగ్యముగా తెలుఁగులో వాడుక).

గాడిదపిల్ల కోమలము. మి. మొదట మనోహరముగానుండి తరువాత పాడైనది.
గాడిదపులి. దుమ్ములగొండి, ఒకపులి.
గాడిదె. గార్దభము. [మోఁకాళ్లవాఁడు.
గాడిదెకాళ్లవాఁడు. విణ. సంజ్ఞావు, ముట్టు
గాడిదెగడపర. పిండీతకము† [వాహనము.
గాడి. హిం. బండి, ఎద్దునుకట్టి యెక్కెడి
గాడు. కాడు, చేటు, హాని.
గాడుపు. గాలి, వాయువు.
గాడుపుకొడుకు, గాడుపుచూలి, గాడుపుపట్టి. వాయుపుత్రుఁడు. (భీముడు, హనుమంతుఁడు.)
గాడుపుమేపరి. పవనాశనము, సర్పము.
గాడుపునంగడీఁడు. వాయుసఖుఁడు, అగ్ని.
గాఢ. గాడిద.
గాడ్పు. గాడుపు, వాయువు.
గాడ్పుకొడుకు. గాడుపు కొడుకు.
గాడ్పుటరదపుదొర. మన్మథుఁడు.
గాడ్పుపట్టి. గాడుపు కొడుకు.
గాఢము. సం. క్రి. విణ. అతిశయము, పెల్లు. విణ. అధికము.
గాణ. గాయనుఁడు, పాటకాఁడు; గాయని, పాటకత్తె. బ. గాణలు.
గాణాపత్యము. సం. ఒక మతము.
గాణి. గాయని, పాటకత్తె.
గాణిక్యము. సం. గణికల సమూహము, వేశ్యాబృందము.
గాణి. గాణ.
గాణు. గాడు, కాడు, చేటు, హాని.
గాణుఁడు. గాయనుఁడు, పాటకాఁడు.
గాణేయము. సం. విణ. గణనీయము.
గాత. దెబ్బ (ద్రుతపూర్వము, ద్రుతాంతము) ఆశీరర్థము (అవును గాత అని).
గాత. సం. విణ. పాటపాడెడివాఁడు.
గాతము. పల్లము.
గాతి. తిండి.
గాతుకలఁగు. అ. క్రి. ఢేల్లు.
గాత్ర. సం. ఏనుఁగుయొక్క ముందటి పిక్కలు మొదలగుచోటు.
గాత్రము. విణ. స్థూలము.

గాత్రము. సం. శరీరము; అవయవము;
గాత్రి. విణ. గాయకసంబంధి.
గాత్రవాలు. అస్కందితము.
గాత్రసంకోచి. సం. తొండ; పిల్లి.
గాథ. సం. పద్యము; పాట; చక్కఁగ బఱపఁబడని భాష; పూర్వులైన పుణ్యాత్ముల చరిత్రము; వాక్యము.
గాథకుఁడు. సం. పాటకాఁడు.
గాద. చెమటకాయల తఱుచు.
గాదము. జొన్న మొ॥ మెరకచేలలో మొలచినగడ్డి, పైరులోని కసవు; అసు; తృణము; కదుము.
గాదిలి. ప్రేమ; బంధువు
గాదె. గాజె, గరిసెకంటె చిన్నదియగు పాణక, కుసూలము.
గానము. సం సంగీతము.
గానిగ. నూనెతీసెడి యంత్రము, గానుఁగ.
గానుఁగ. గానుఁగు.
గానుఁగపిండి. తిలకల్కము.
గానుఁగు. గానిగ, తిలయంత్రము. [పిండి.
గానుఁగుపిండి. తెలికపిండి. రూ. గాన్గ
గానుఁగెద్దు. గానుఁగు త్రిప్పెడి ఎద్దు.
గాబ. తృణవిశేషము. రూ. గాబము.
గాబరా. హిం. భయము, తొందర, కలవరము.
గాబు. కొప్పెర.
గామ. పిపీలికావిశేషము.
గామము. ఊరు.
గామికాఁడు. గామిడికాఁడు.
గామిడి. విణ. శ్రేష్ఠుఁడు.
గామిడికాఁడు. ఘృష్టిగతేకుఁడు.
గాము. (సూర్యాది) గ్రహము; పిశాచము
గాముగానాలు. గ్రామవారిలెక్కలు.
గాములఱేఁడు. గ్రహపతి, సూర్యుఁడు.
గాములఱేనిపట్టి. అర్కజుఁడు, శని.
గాయకము. ప్రియము; గూఢము; మర్మము.
గాయకుఁడు. గ్రహణశక్తిగలవాఁడు, గ్రాహకుఁడు సం. పాటపాడువాఁడు. (బ్రాహ్మణ స్త్రీ పురుషులకు గాంధర్వవివాహమువలనఁబుట్టి నృత్తగీతవాద్యములు వృత్తిగాఁగల ఒకజాతి.)

గాయత్రి. సం. వేదమాత; మంత్రవిశేషము; యజ్ఞోపవీతము; ఒకఛందస్సు; చంద్రక†.
గాయని. సం పాటపాడునది.
గాయనుఁడు. సం. పాటపాడువాఁడు.
గాయమానము. శస్త్రవిద్యావిశేషము.
గాయము. అవుపు, ఈర్మ్మము; కత్తి మొదలగువాని తాఁకుడు, క్షతి.
గార. సున్నపుబెండడి, గోడ మొదలగువాని పూఁతకై యిసుకఁజేర్చి దంచిన సున్నము; ఇంగుదిక†; మణిదోషవిశేషము.
గారకాఁడు సున్నమును లేపనముచేయువాఁడు.
గారడము విషమంత్రము; మాయ; వంచనము.
గారడి. పాములవాఁడు.
గారడివాఁడు కడమిగాఁడు; మాయాజీవి.
గారడీఁడు. పాములవాఁడు.
గారము. చిన్నవాండ్లయందలిప్రేమ; గారవము.
గారవము. గౌరవము, గొప్పతనము; ప్రీతి, ప్రేమము, మిత్రభావము.
గారవించు. స క్రి. గౌరవపఱచు, ఆదరించు; ప్రీతిచేయు.
గారవింపు ప్రేమము; గరువము.
గారవిలు(ల్లు). అ. క్రి. గౌరవపడు.
గారాబము. గౌరవము, గొప్పతనము; ప్రేమము; చిన్నవాండ్లయందలి ప్రేమ.
గారాబు, గారాము } గౌరవము; చిన్నవాండ్లయందలి ప్రేమ.
గారియ. ఘూరిక.
గారు. అప. పూజ్యత్వమును దెలుపునది (అయ్యగారు అమ్మగారు అని).
గారుడము. సం. మరకతము, గరుడపచ్చ; విషమంత్రము. విశే. గరుడునిది.
గారుడికుఁడు సం. పాములవాఁడు
గారుత్మతము. సం. పచ్చ, మరకతమణి.
గారె. మాషాపూపము, అచ్చము మినుపపప్పువడ.
గార్దభము. సం. గాడిద, రాసభము.
గార్దభికము. సం. తెల్లకలువ.
గార్భిణము. సం. గర్భిణుల సమూహము.
గార్హపత్యము. సం. ఒక శ్రౌతాగ్ని.
గార్హస్థ్యము. సం. గృహస్థధర్మము.
గాలకాఁడు. చేఁపలనుపట్టువాఁడు.
గాలకురాలు. ప్రౌఢ.
గాలము. చేఁపలఁ బట్టుటకు ఉక్కుకమ్మితో వంకరగాఁజేసిన సాధనము, బడిశము.
గాలవము. సం. లొద్దుగు†.
గాలవుఁడు. సం. ఒక ముని.
గాలాము. రూ. గాలము.
గాలి. వాయువు; మృగముల దేహవాసన; పిశాచము.
గాలించు. స. క్రి. బియ్యము మొ॥నీళ్లలో పోసి రాళ్లు లేక శోధించు; వెదకు.
గాలింపు. శోధనము, నీళ్లుపోసి బియ్యము మొ॥ గాలించుట.
గాలికుంటు. పశువులకు గొరిజలయందు పుండు పడెడు వ్యాధి.
గాలిగాఁడు. గాడిద.
గాలిగుడి. పరివేషము, సూర్యచంద్రాదులకుఁ జుట్టుకేర్పడెడు మండలము.
గాలిగొను. అ. క్రి. గాలిపాఱు.
గాలిగ్రుడ్డు. విశే. పేద.
గాలిచూలి. అగ్ని; భీముఁడు; హనుమంతుఁడు.
గాలితండ్రి. ఆకాశము.
గాలితేరెక్కుమన్నీఁడు. మన్మథుఁడు.
గాలిదిండి. పవనాశనము, సర్పము.
గాలినెచ్చెలి. వాయుసఖుఁడు, అగ్నిదేవుఁడు, అగ్ని.
గాలిపంట. నిర్ణయములేని పంట.
గాలిపటము, గాలిపడగ } ఒక బాలక్రీడాసాధనము, గాలిలో నెగురవేసెడు ధ్వజము.
గాలిమాట. లోకప్రవాదము.
గాలిమేఁతరి, గాలిమేపరి } గాలిదిండి, పాము.
గాలివాన. ఝంఝూవాతము, గాలితోడి వాన.
గాలివేఁత. గాలికొట్టుట; జ్వరభేదము.
గాలిసూడు. మేఘము.
గావ. ఒక పక్షి.
గావు. బలి.
గావుకోడి. ఒక మూలిక,

గావుత. (ద్రుతపూర్వకము, ద్రుతాంతము) ఆశీరర్థము (చేయుఁ గావుత అని).
గావుపట్టు. గట్టిపట్టు. స. క్రి. చంపు; నాశము చేయు.
గ్గానటబీవట. సలక్షణముగాని చదువు.
గానము. గ్రాసము, ఆహారము,
గాసి. శ్రమము; దుఃఖము, బాధ.
గాసిఁబడు. అ. క్రి. బాధపడు.
గాసిఁబెట్టు. స. క్రి. బాధించు.
గాసిచేయు. స. క్రి. నాశముచేయు.
గాసియగు. అ. క్రి. నాశమగు.
గాసిలు, గాసిల్లు } అ. క్రి. బాధపడు; శ్రమపడు; కోపపడు. ప్రే. గాసించు.
గాహనము సం. స్నానము.
గాహము. స్నానము.
గాహితము. సం. మునిఁగినది.
గాళకుఁడు ధీరుఁడు; ప్రౌఢుఁడు.
గాళ్లవాఁడు. గాండ్లవాఁడు.

## గి

గి. అప. నిందయందు ప్రహస్వాగ్రయైన ఆమ్రేడితశబ్దము యొక్క ఆద్యక్షరమునకు వచ్చెడి ఆదేశము.
గింగుర. వింటినారినుండి బాణము వెడలుట యందగు ధ్వన్యనుకరణము.
గింజ. బీజము, విత్తు. బ. ధాన్యము.
గింజలేఱుమనికి. ఉంఛవృత్తి.
గింజుకొను. బిడ్డలు వెలికిలఁబండుకొని యేడ్చునప్పుడు కాళ్లు విదిలించు; ఆపద చేత కాళ్లు చేతులు లాగికొను.
గింటెన. దింటెన†.
గింటెము. జంటనేఁతవస్త్రము. [రము.
గిండి. సన్నపు మెడగల చెంబు, భృంగా
గిచ్చు. స. క్రి. గోళ్లను ఒక్కు; గీచు.
గిజిగాఁడు. పచ్చపిట్ట.
గిజ్జిగాఁడు. బండారుపిచ్చుక, గిజిగాఁడు.
గిజగిజ. తన్నుకొనుటయందగు ధ్వన్యనుకరణము.
గిజగిజగొను, గిజగిజలాడు } అ. క్రి. సంభ్రమించు.
గిజురు. గింజ; గుజ్జు.

గిటక. వామనుఁడు. [కరణము.
గిటగిట. పండ్లుకొఱుకుటయందగు ధ్వన్యను
గిటగిటన. విణ. అల్పము; కృశము; సూక్ష్మము.
గిటగిటమను. అ. క్రి. వడఁకు.
గిట్ట. ఖురము, పశువుల కాలిగోరు; బాణము
గిట్టమి. విరోధము. [చావఁజేయు.
గిట్టించు. అ. క్రి. గిట్టుబడియగు. ప్రే.
గిట్టింపు. గిట్టుబడి; చావు [చచ్చు; తాఁకు.
గిట్టు. అ. క్రి. అనుకూలించు; నశించు;
గిట్టుబడి. అమ్మకమునందలి లాభము.
గిడస. విణ. పొట్టి.
గిడిగి. మడువు, పటహవిశేషము.
గిడిగిళ్లు. బ. నమస్కారము.
గిడిబిడి. చర్మవాద్యవిశేషము.
గిడియ. రూ. గిడిగి.
గిడుగు. కామలేని గొడుగు. [వాండ్లు.
గిడ్డ. పొట్టివాఁడు; పొట్టిది. బ. కుఱుచ
గిడ్డంగి. అవ్య. చెఱసాల; సామగ్రి యుంచెడి యిల్లు.
గిడ్డతనము. కుఱుచదనము.
గిడ్డది. పొట్టిది.
గిడ్డవాఁడు. పొట్టివాఁడు.
గిడ్డి. వామనుఁడు; గోవు; వామనగవి.
గిడ్డు. శ్యేనవిశేషము, డేగ.
గిత్త. ఎద్దుపట్టనికోడె; వృషభము.
గిత్తతత్తడిజోఁడు. వృషభ వాహనుఁడు, శివుఁడు.
గిద్ద. సోలలో నాలుగవ వంతు.
గిద్దు. శ్యేనభేదము.
గిద్దె. గిద్ద.
గిఱియ. కటభి†.
గినుమాడు. స. క్రి. వంచించు.
గినుము. వంచన.
గిన్నియ. గిన్నె.
గిన్నె. పాత్రము; చషకము.
గిబ్బ అచ్చువేసిన ఆఁబోతు, వృషభము
గిబ్బటీఁడు ఆఁబోతు, వృషభము.
గిబ్బరౌతు. వృషవాహనుఁడు, శివుఁడు.
గిబ్బరౌతునకుఁడు. త్ర్యంబక సఖుఁడు, కుబేరుఁడు.

గిర. సం. వాక్కు. [పొట్టిది.
గిరక. నూతిరాట్నము; పొట్టివాఁడు;
గిరకతనము. కుబ్జత్వము.
గిరకత్రాడి. హింతాలము†.
గిరకది. పొట్టిది.
గిరకలు. బ. పొట్టివారు.
గిరకవాఁడు. పొట్టివాఁడు.
గిరగిర. వలయాకారముగ తిరుగుటయందగు ధ్వన్యనుకరణము.
గిరణము. సం. మ్రింగుట.
గిరదా. హిం. జుట్టును చుట్టియుండు వెండ్రుకలు. విణ. గుండ్రని.
గిరవు కుదువ, తాకట్టు.
గిరవ. విణ. పిరికి. [మైన, మహార్ఘము.
గిరాకి హిం. విశే. ప్రియమైన, వెల అధిక
గిరాటువేయు. (టాయి) ఉఫ్వా.
గిరి సం. మ్రింగు; పర్వతము; అచ్చనగాయలు; నేత్రరోగ విశేషము. విణ. పూజ్యము.
గిరిక. సం. పార్వతి; చిట్టెలుక; జలగ; వసురాజు భార్య; విధవ; అడవిమల్లె†
గిరికము. సం. బొంగరము.
గిరికర్ణి. సం. దింటెన†. [కంచుతాళము.
గిరిగిటలు. బ. ఆడునప్పుడు వాయించెడు
గిరిజ. సం. పార్వతీదేవి; మాదిఫలము†.
గిరిజము. సం. అభ్రకము; లోహము; శిలాజిత్తు; విణ. కొండయందుఁబుట్టినది.
గిరిధరుఁడు. సం. విష్ణువు, కృష్ణుఁడు.
గిరిభిత్తు. సం. వజ్రాయుధము.
గిరిమల్లిక. సం. కొండమల్లె†.
గిరియకములు. సం. బ. అచ్చనగాయలు
గిరిశుఁడు. సం. శివుఁడు.
గిరిసింగన్నవృత్తి. బాలక్రీడావిశేషము.
గిరిసెము దిరిసెము, శిరీషము†.
గిరిస్తని. సం. భూమి. [బృహస్పతి.
గిరీశుఁడు. సం. శివుఁడు; హిమవంతుఁడు;
గిర్గిటలు. బ. రూ. గిరిగిటలు.
గిలక. నూతిమీఁద నమర్చిన నీళ్లుతోడుకొనెడి రాట్నము. విణ. గిటక.
గిలకతాడు. హింతాలము†.
గిలి. వలయాకార రేఖ.
గిలికొను. స. క్రి. చుట్టుకొను; కుప్పగొను.
గిలిపిల్లాఁడి. స్త్రీలు కాలధరించెడి మూడవ వ్రేలి పిల్లాణి
గిలుకు. దుడుకు. స. క్రి. అక్షరములు బటువుగా చేర్పక వ్రాయక వంకరటింకరగా గీచు; తప్పువ్రాతను దుడుచు.
గిలుక్కు. మరలుటయందగు అనుకరణము
గిలువు. స. క్రి. (కన్ను) త్రిప్పు; కదలించు.
గిల్లున. వలయాకారముగా తిరుగుటయందగు అనుకరణము.
గిల్లుపురుగు. చెట్లయందుండి యెల్లప్పుడు గిల్లుమని కూయునట్టి ఒకపురుగు
గిలక గిలగిలమ్రోఁగు బాలక్రీడా సాధనము; గిలగిలమని మ్రోఁగెడి యినుపతగటి బిల్ల; ఘంటారవ†; గిలక, నూతినుండి నీరు చేదుటకు త్రాడు క్రిందికి మీఁదికి దిగుట కనువైన సాధనము.
గిలకచెట్టు. ఘంటారవ†.
గిలకబండి. చిన్నచక్రముల బండి.
గిలకరించు స. క్రి. గిలకొట్టు; చిలుకు, మథించు; మ్రోఁగు, శబ్దించు.
గిలకొట్టు. స. క్రి. నేర్పుతో కలఁచు; కుదిలించు; నేర్పుతో త్రుణుకు.
గిలగింతచెట్టు } గిలకచెట్టు.
గిలగిచ్చె }
గిలగిల. గిలగిచ్చ†. వా. బాధయందగు అనుకరణము.
గిలాబు. హిం. గచ్చుచేయుట.
గిలి. భయము.
గిలిగించు. స. క్రి. గిలిగింత పెట్టు.
గిలిగింత. చక్కిలిగింత.
గిలిగింతచెట్టు. గిలకచెట్టు.
గిలిగిచ్చె. గిలిగింతచెట్టు.
గిలిగిట్ట. గిలిగిచ్చ.
గిలిగిలి. గిలిగిలింత.
గిలిగిలింత. చక్కిలిగింత.
గిలుక త్రాగ; శణపుష్పి†.
గిలుకు. శబ్దము; మెట్టెలు మొదలగువాని యందగు ధ్వన్యనుకరణము.
గిలుకుపలుకు. కూకిపలుకు.
గిలుగాడు. స. క్రి. దొంగిలించు.
గిలుగిచ్చ. గిలక, శణపుష్పి†.

గిలుపు. స. క్రి. (కన్ను) గిఱుపు.
గిలుబాడు. స. క్రి. దొంగిలించు.
గిలుబు. అపహరణము, చౌర్యము.
గిలుబుకొను. స. క్రి. దొంగిలించు.
గిలుబుకోలు. చౌర్యము.
గిలుబుసేయు. స. క్రి. దొంగిలించు.
గిలువు. గిలుబు, చౌర్యము.
గిల్లకన్ను. మెల్లకన్ను.
గిల్లచూపు. మెల్లచూపు.
గిల్లాలాట. బాలికాక్రీడావిశేషము.
గిల్లాలు. బాలికా క్రీడాసాధనవిశేషము.
గిల్లు. నఖక్షతము. స. క్రి. నఖక్షతము చేయు; అకులు మొదలగువానిని కోయు
గిల్లుడు. నఖక్షతము; పత్రపుష్పాద్యపచయము.
గివులు. స. క్రి. గీఱు; భేదించు.
గిసరి. కేసరి.
గిళనము. సం. తినుట, మ్రింగుట. [బడ్డది.
గిళితము. సం. విణ. తినఁబడినది, మ్రింగఁ

## గీ

గీ. అవ. నిందయందు దీర్ఘాదియైన ఆమ్రేడిత శబ్దముయొక్క అద్యక్షరమునకు వచ్చెడి ఆదేశము.
గీఁక. ఏనుఁగుకూఁత, ఘీంకారము.
గీఁకు స. క్రి. గోకు; కత్తి మొదలగు వానితో గీచు. [గిఱుపు; చిమ్ము.
గీఁటు. స. క్రి. (పండ్లు) కొఱుకు; (కన్ను)
గీఁత. గీటు, రేఖ.
గీఁతకట్టియ. కర్లవాఁడు గీఁతలు గీయుట కుపయోగించెడి పలక. రూ. గీఁతకట్టె.
గీచు. స. క్రి. గీటుగీచు; గోళ్ళను గిచ్చు.
గీటడఁగు. అ. క్రి. చచ్చు.
గీటడఁచు. స. క్రి. చంపు.
గీటనఁబుచ్చు. స. క్రి. అనాదరించు.
గీటు. గీఁత, రేఖ; ఉపేక్ష (గీటునం బుచ్చు అని).
గీట్లబద్ద. రేఖలు వ్రాసెడి బద్ద, కాగితములు మొదలగు వానియందు గీట్లు వేయుట కుపయోగించెడి కోల. రూ. గీట్లబ్రద్ద.
గీత. సం. భగవద్గీత. [పలుకఁబడినది.
గీతము. సం. సంగీతము, పాట విణ.
గీతి. సం. పాట, సంగీతము; ఒకపద్యము.
గీపెట్టు. అ. క్రి. ఏనుఁగుకూయు; మొఱ పెట్టు; శబ్దించు; ఆర్తరవము.
గీము ఇల్లు, గృహము.
గీయు. స. క్రి. గీఁత గీయు.
గీరణగింజెలు } బ. అచ్చన గాయలు.
గీరనగింజెలు } రూ. గీరనం గింజలు.
గీర్ణి సం. మ్రింగుట.
గీర్వాణము. సం. దేవభాష.
గీర్వాణుఁడు సం. దేవుఁడు, దేవత.
గీఱ. గీఁత
గీఱు. స. క్రి. గోఁకు; భేదించు; పండ్లతో గీఱు; బాణములు వేయు; కొట్టు.
గీఱుగాజులు. బ. ఒకవిధమైన గాజులు.
గీఱుడు. గోఁకుడు; భేదనము.
గీఱునామము. గీఱ గలిగిన నామము.
గీలు. అ. క్రి. స్రవించు.
గీలుకొను. అ. క్రి. అభిముఖమగు.
గీలుకొలుపు. స. క్రి. పొందించు, పుష్పాదుల ధరించు.
గీల్కొను. అ. క్రి. గీలుకొను.
గీల్కొలుపు. స. క్రి. గీలుకొలుపు.
గీవు. తాకట్టు. రూ. గిరవు.
గీష్పతి. సం. బృహస్పతి. రూ. గీఃపతి.
గీసినమామిడికాయ. గీసి యూఱఁబెట్టిన మామిడికాయ.

## గు

గుంఛము. సం. పువ్వులగుత్తి.
గుంజ సం. పూసగురివెంద; గురిజ; అవ్యక్త మధురధ్వని; ఉప్పు పండెడి భూమి, ఉప్పరము; తప్పెట.
గుంజిలిపెట్టు. స. క్రి. గోపనముసేయు.
గుంజిళ్ళు. బ. దండనవిశేషము, చేతులు కట్టుకొని రెండు కాళ్ళు చేర్చిపెట్టి కూర్చుండి లేచుట; నతి. [మఁడు.
గుంజిళ్ళుపెట్టించుకొనువేల్పు. వినాయ
గుంజె. స్తంభము; కట్టుగొయ్యి.

గుంపెనుసుఁగు. స. క్రి పరిహాసముచేయు; ఎలుఁగుగొడ్డాట.
గుంజాటన. వ్యసనము.
గుంజు. తాడు ఈఁదు మొదలగువాని మోవుమొదలు; తాటితేగ మొనయందు బుఱ్ఱలోనుండెడి గిజురు. స. క్రి. లాగు; ఈడ్చు; ఊదుకు.
గుంజులాడు. స. క్రి. పెనఁగొను.
గుంట. కొలను; గొయ్యి, పల్లము; భూపరిమాణ విశేషము; చెఱువు; అల్పతటాకము; కొంద్ర; పిఱిదిమీఁదిగుంట.
గుంటక. దున్ని విత్తులు చల్లినవెనుక నేల సవరచేయు సాధనము.
గుంటకగుజ్జులు. బ. గుంటక యడ్డకు పండ్లవలె నుండునవి.
గుంటకపలుగులు. బ. గుంటకగుజ్జులకు చేయఁబడి నేల గీచుకపోవునవి.
గుంటకయడ్డ. గుంటకకు అమర్చిన అడ్డ.
గుంటకలగర. భృంగరాజము†.
గుంటక్రోవ ఒక దినుసు పిరంగి.
గుంటగలగర } భృంగరాజము†.
గుంటగలిజేరు }
గుంటచేళ్లు. బ. బాలక్రీడావిశేషము.
గుంటదూలము. గృహవిశేషములయందు కడయొత్తుల మీఁదనుండి గుజ్జులనడిమికిఁ జొప్పించెడి చిన్నదూలము.
గుంటనక్క. చిన్నజాతినక్క. [పాయి.
గుంటప్రాయి. గుంటత్రవ్వి ఏర్పఱచిన
గుంటి. చేనిభాగము; దున్నుట మొదలగువానికేర్పఱచుకొన్న భాగము(పాలము)
గుంటుగు. గుటక.
గుంఠితము సం. విణ. మూయఁబడినది; (ధూళి మొదలగువానిచే) కప్పఁబడినది.
గుండ. గుడ్డ; పొడి. ద్ర. పంచమీవిభక్తి ప్రత్యయము.
గుండంగి } నీరుకోడి, జలకుక్కుటము.
గుండఁగి }
గుండఁగొయ్య. విణ. దుష్టుఁడు.
గుండఁడు. దానుఁడు.
గుండకము సం. దుమ్ము; నూనెపాత్రము; అవ్యక్తమధురధ్వని.

గుండతుంగ. దీర్ఘరాజము†. [గర్తము.
గుండము. నిప్పులగుంట; గొయ్యి,
గుండా. విణ. ధీరుఁడు.
గుండిగ. వెడల్పు నోరుగల లోహపాత్రము; నీరుపోసికొనెడియిత్తడిపాత్ర.
గుండియ. గుండె.
గుండిలము. సం. మద్దెల ప్రోఁత.
గుండీ. బగణి; బొత్తాను.
గుండు. గోళము, గుండ్రని వస్తువు; గుండ్రపుటాయి; తూనికటాయి; పిరంగి గుండు; కపిలెగుండు; పెద్దటాయి; పర్వతము; గుల్మము; అశ్మము.
గుండుకొను. స. క్రి. వేష్టించు, చుట్టుకొను.
గుండుగిలు. అ. క్రి. చుట్టువడు.
గుండుగుత్త. సమస్తస్వాతంత్ర్యముతోడ నిచ్చెడు గుత్త.
గుండుపెల్ల. పెద్దగంప [పాత్ర.
గుండుతపెల నీళ్ళుపోసికొనెడి ఇత్తడి
గుండుపులుఁగు. చక్రవాకము.
గుండుములుపుగాఁడు. పక్షివిశేషము.
గుండె హృదయము; మనస్సు.
గుండెకాయ. హృదయము.
గుండెకుళ్లు. అప్రయోజకుఁడు.
గుండెతల్లడము. భయంకరము.
గుండ్ర. గుండ్రముయొక్క లుప్తరూపము. విణ. గుండ్రనిది.
గుండ్రతనము. వర్తులత. [ముస్త.
గుండ్రతుంగ. దీర్ఘవాళము; ఒక దినుసు
గుండ్రదనము. గోళత్వము; వలయాకారము.
గుండ్రన. వర్తులత, గుండ్రదనము.
గుండ్రనిది. విణ గోళాకారమైనవస్తువు.
గుండ్రము. విణ. వర్తులము.
గుండ్రలు. బ పిండికొట్టి చెరుగఁగా వెనుక నిలిచినఉండలు; చెఱకురాట్నపు కంబములు. [కూయు.
గుండ్రలుకొలుపు. అ. క్రి. గుడ్లగూబ
గుండ్రా. గుఁదతుంగ.
గుండ్రాయి. పొత్తరము; పచ్చడి మొ॥ నూరెడు టాయి; చట్రాయి.
గుండ్రించు. అ. క్రి. కదుపుత్రిప్పు.

గుంౘడింపు గుంౘడించుట. [గుంట.
గుంత. పల్లము; పిఱిదిమీఁది గుంట. రూ.
గుంౘద. సం. నాగముస్తె†; ౘేంకణము†
గుంౘదము. సం. శాకిచెట్టు†.
గుంఠము సం. గుంజ. [మించు
గుంపించు. స. క్రి. కుప్పవేయు; అతిక్ర
గుంపు. సమూహము, ప్రాణిసమూహము; చతురంగబలయుతసేన.
గుంపెన. ఒకానొక చెట్టు; విజృంభణము.
గుంఫనము. సం. మాటలు మొదలగు వానిని కూర్చుట.
గుంఫము. సం. కూర్చుట; మాటలు మొదలగు వాని కూర్పు; బాహుభూషణము.
గుంఫించు. సం. అ. క్రి. గుంఫితమగు. స. క్రి. పుష్పములు కూర్చు.
గుంఫితము. సం. విణ. కూర్పఁబడినది.
గుంబము రూ. గుమ్మము.
గుగ్గిలపుఁజెట్టు. గుగ్గులువృక్షము.
గుగ్గిలము. గుగ్గులువృక్షపు బంక.
గుగ్గిళ్లు. ఉడుకబెట్టిన సెనగలు మొదలగునవి, అభ్యవహము.
గుగ్గులువు. సం. కౌశికము, గుగ్గిలపుఁజెట్టు.
గుచ్చలి. కుచ్చలి.
గుచ్ఛకము. సం. పూగుత్తి; సెమలిపురి; పొద; ముప్పదిరెండుమణులు గ్రుచ్చిన హారము.
గుచ్ఛపుష్ప. సం. బంతిచెట్టు.
గుచ్ఛఫలిక. సం. ద్రాక్ష†.
గుచ్ఛము. సం. పూగుత్తి; ముప్పదిరెండు పేటల ముత్యాలహారము; సమూహము.
గుజరాష్ట్రముపట్టు. మి. వస్త్రవిశేషము.
గుజస్తా. హిం. విణ. కడచిపోయిన.
గుజారతు. హిం. వశము.
గుజిరిఅంగడి. బజారు స్థలము; సాయంత్రము తెఱచు అంగడి, దొంగబజారు. రూ. గుజరి, గుజిరి, గుజిలీ.
గుజ్జనగూళ్లు బ. గుజ్జనగూడు.
గుజుగుజు. విణ. పీడితము.
గుజుగుజుఱేకులు. బ. బాలక్రీడావిశేషము
గుజుగుజులాడు. అ. క్రి. క్రొక్కుటపడు.
గుజుగుజులు బ. గుసగుసలు.
గుజుగుజుపోవు } అ. క్రి. సంకటపడు.
గుజుగుజులుపోవు }
గుజరాతి ఘూర్జరదేశము; ఘూర్జరభాష; నాట్యవిశేషము. [సమర్పించు.
గుజరానుపఱచు. హిం. స. క్రి. ఇచ్చు;
గుజరాయించు. గుజరానుపఱచు.
గుజిరి. సంతచోటు.
గుజిరీ. ఘూర్జరదేశము.
గుజాతి. విణ. ధనవంతుఁడు.
గుజారు. రూ. గిజారు.
గుజ్జనగూడు. పిల్లలవంట, బాలికలాడుకొనునప్పుడు గురుగులతో వండిన వంటకము.
గుజ్జరాతి. రూ. గుజరాతి. [దేశమువారు.
గుజ్జరాతులు. బ. ఘూర్జరులు; గుజరాతి
గుజ్జరి. ఘూర్జర దేశము.
గుజ్జరివాఁడు. ఘూర్జరుఁడు.
గుజ్జు. చిక్కని రసము; అనుకగు రసద్రవ్యము; కుబ్జత్వము; పొట్టియెద్దు; గుంటకగుజ్జు; దూలపుగుజ్జు; బండి పఱపు గుజ్జు; పాపటపుగుజ్జు. విణ. పొట్టివాఁడు; పొట్టిది.
గుజ్జుతనము కుఱుచఁదనము, కుబ్జత్వము.
గుజ్జుది. పొట్టిది. [గల పొట్ల.
గుజ్జుపొట్ల. కన్యాకుబ్జము; పొట్టికాయలు
గుజ్జుమామిడి. రాజామ్రము, పొట్టిదినుసు మామిడి†.
గుజ్జువాఁడు. పొట్టివాఁడు.
గుజ్జువేలుపు. వినాయకుఁడు.
గుజ్జువేలుపుతండ్రి. శివుఁడు.
గుజ్జునయిదోడు. కుమారస్వామి.
గుజ్జెనగూళ్లు. బ. గుజ్జనగూళ్లు.
గుటక ఒకతూరి నోటఁబోసికొని మింగదగు నీళ్లు మొదలగువాని కొలఁది.
గుటగుట. అన్నము దుడుకుట నీళ్లుత్రాగుట మొదలగువానియందగు ధ్వన్యనుకరణము; పందికూఁత. బ. పెద్దతిక పుమాటలు
గుటుకు. రూ. గుటుక్కు.
గుటుక్కను. అ. క్రి. చచ్చు.

గుటుకుగుటుకు } మ్రింగుటయందగు ధ్వ
గుటుక్కు } న్యనుకరణము.

గుట్ట. చిన్నకొండ; రాశి; కొండ.

గుట్టు. మర్మము; గాంభీర్యము; తాత్ప ర్యము బయలుపుచ్చమి. [పడుట.

గుట్టుఁబేడు. రాజమంత్రము బయలు

గుట్టుసాకిరి. విణ. వాదిగాన వ్యవహారము గెలుచుటకొఱకు రప్పింపఁగా వచ్చి డాఁగియుండి ప్రతివాదియొక్క మాట లన్నియుఁ జక్కఁగా విన్న సాక్షి.

గుడ. సం. గుళిక; జెముడు†, ద్రాక్ష†

గుడక. వెంకాయబుఱ్ఱ మొదలగునది; పాలడ.

గుడత్వక్కు } సం. లవంగపుఁ బట్ట.
గుడత్వచము }

గుడపుష్పము. సం. ఇప్ప†.

గుడఫలము. సం. గోనుగు†. [కవచము.

గుడము. సం. బెల్లము; గోలి; ఏనుఁగు

గుడాక. సం. నిద్ర. [చిన పొగాకు.

గుడాకు. మి. బెల్లముతోఁ జేర్చి మర్దిం

గుడాకేశుఁడు. సం. అర్జునుఁడు; శివుఁడు.

గుడారము. పటగృహము, డేరా, వస్త్రముచేత నేర్పఱచిన యిల్లు

గుడారు గుడారము.

గుడారులు } గుడారములు, ఎఱ్ఱపట్టు
గుడార్లు } గుడారములు.

గుడి. ఇకార రూపాంతరనామము; పరి వేషము; వలయాకార రేఖ; దేవాలయము

గుడిక. సం. గుళిక. [యెల్లల యేర్పాటు

గుడికట్టు. గ్రామము నాలుగు దిక్కుల

గుడికొను. అ.క్రి. క్రమ్ము [వస్త్రకవచము.

గుడిగి. మోఁకాలివఱకుఁ దొడిగికొను

గుడిగుడి. విణ. అల్పము.

గుడిగుడిగుంజెము. బాలక్రీడావిశేషము.

గుడిగుడీ. హుక్కాగొట్టము.

గుడిచుట్టు పరివేషము; చంద్రసూర్యు లకుఁ జుట్టు నేర్పడు మండలాకారము.

గుడిజెల్ల. మత్స్యవిశేషము.

గుడిదిరుగు. అ. క్రి. గుండ్రముగాఁదిరుగు.

గుడిసె. కుటి, కుటీరము, గట్టి తాటాకులు వేసి గుండ్రముగా చేసినది, స్తంభములు గోడలు నుంచక మెల్లెలు నాటి తృణా దులతో నేర్పఱచిన చిన్నయిల్లు; ఒక విత్తు చింతపడు.

గుడిసెవాటు. కులట.

గుడిసెవాటుది కువేశ్య.

గుడుక్కు. గుటుకు.

గుడుగుడు. చిన్నహుక్కా; పరుగెత్తుట యందగు ధ్వన్యనుకరణము. [షము.

గుడుగుడుగుంచెములు, బ. బాలక్రీడావిశే

గుడుగురావిలము. పక్షివిశేషము.

గుడుప ఇనుప దుడ్డు.

గుడునరి. కపటముగలవాఁడు.

గుడుసు పరివేషము. విణ. వలయాకార మైన వస్తువు, గుండ్రము; గుడిసె.

గుడుసుకయిదువు. విష్ణుచక్రము.

గుడుసుపఱచు. స. క్రి. కొంచెముసేయు, కొంచెపఱచు.

గుడుసువడు. అ. క్రి. గుండ్రమగు.

గుడుసువాలు. చక్రాయుధము.

గుడూచి సం. తిప్పతీఁగ.

గుడెము. బోయపల్లె.

గుడ్డ. వస్త్రము; కర్పటము, బట్టతునుక.

గుడ్డము } చేను, క్షేత్రము; చేనుతునుక.
గుడ్డాము }

గుడ్డి. గుడ్డివాఁడు, అంధుఁడు; గుడ్డిది; అట్టచెమ్మ ఆటలో వెలికిలఁబడు ఒంటి కాయ.

గుడ్డికన్ పాదుసా. కుబేరుఁడు

గుడ్డికొక్కురాయి } కొయష్టికము. రూ.
గుడ్డికొక్కెర } గుడ్డికొక్కురాయి.

గుడ్డితనము అంధత్వము.

గుడ్డిది. అంధురాలు.

గుడ్డివాఁడు. అంధుఁడు.

గుడ్డు అండము.

గుడ్లగుబ్బలి. ఘూకము.

గుడ్లగూబ. ఉలూకము.

గుణకము. సం. పెంచెడు లెక్క.

గుణనిక. సం. వల్లెవేయుట, అభ్యాసము; అనేకమైన రెట్లుగలది.

గుణపడు. మి. అ. క్రి. చక్కఁబడు.

గుణము. సం. ఐశ్వర్యాది (షడ్గుణ ములు—ఐశ్వర్యము, వీర్యము, యశము,

శ్రీ, జ్ఞానము, వైరాగ్యము); త్యాగ
శౌర్యాది; త్రాడు; పదము; వింటినారి;
నాలిపోగు; మడుఁగు; శబ్దాది (భూత
గుణములు—శబ్దము,స్పర్శము,రూపము,
రసము, గంధము); నీలపీతశుక్లాది;
సంధ్యాది (ఇవి ఆఱు—సంధి, విగ
హము, యానము, ఆసనము, ద్వైధము,
ఆశ్రయము); సత్త్వాది (ఇవి మూడు—
సత్త్వము, రజస్సు, తమస్సు); ఇంద్రి
యము; అప్రధానము; అలవాటు;
కావ్య గుణములు—శ్లేషము, ప్రసా
దము, మాధుర్యము, సౌకుమార్యము,
సమత, అర్థదీపనము, ఔదార్యము,
కాంతి, ఓజస్సు, సమాధి అని పది.

గుణలయని. సం. జేరా. [పురుషుఁడు.

గుణవంతుఁడు. సం. సుగుణములుగల

గుణవతి. సం. గుణవంతురాలు, సుగుణ
ములుగల స్త్రీ. [నడిమికంబము.

గుణవృక్షకము. సం. ఓడకంబము, ఓడ

గుణాలయము సం. కుడారము.

గుణి. సం. విల్లు విణ. గుణముగలవాఁడు.

గుణించు. సం. స. క్రి. గుణకముచేయు,
రెట్లుచేయు.

గుణితము. సం. హల్లులతో అచ్చులను
హల్లులనుజేర్చి చెప్పుట. విణ. గుణింపఁ
బడినది, రెట్లుచేయ్యఁబడ్డది. [వాఁడు.

గుణుఁడు. సం. భీముఁడు. విణ. వంట

గుణోత్కర్షము. సం. గుణాతిశయము.

గుణ్యము. సం. విణ. గుణింపఁదగినది.

గుత్త. వస్త్రము; ఫలప్రదమైన యొక
సొత్తును ఆ సొత్తుగలవానికి తత్ఫలార్థము
తగిన ధనమిచ్చి అనుభవమునను౦చు
కొనుట, ఇజారా. [వాఁడు.

గుత్తకాఁడు. గుత్తకారుఁడు, గుత్తయిత్తిన

గుత్తగ. ఇజారా.

గుత్తగొను. స. క్రి. గుత్తయెత్తు.

గుత్తము కచ్చితము; బిగువు.

గుత్తవ. గుత్తగ, ఇజారా.

గుత్తి. పుష్పాదుల గుచ్ఛము; చీలమండ.

గుత్తికగువ్వ. గువ్వగుత్తిక†.

గుత్తికవ్వము. గుత్తిగాఁగట్టిన కవ్వము,
వెదురుకొయ్య చివరను చీల్చి దార
ములోఁగట్టి యేర్పఱచిన కవ్వము.

గుత్తిపండ్లు. బ. గుత్తులు గుత్తులుగ
పండెడు ఒక విధమైన పండ్లు.

గుత్తిమల్లెలు. బ. ధాన్యవిశేషము.

గుత్తిలుగుత్తులు } బ. గుత్తిమల్లెలు.
గుత్తులు }

గుత్తివడు. అ. క్రి. ముడుఁగు.

గుత్సకము. సం. పూగుత్తి.

గుత్సము. సం. వరి మొదలగువానిగంట;
పూగుత్తి; ముప్పదిరెండు మణులు
గ్రుచ్చిన హారము; గండివనము†.

గుదగుదలాడు. అ.క్రి. దగ్గుత్తికతో నేడ్చు.

గుదము. సం. పాయువు, మూడి, మల
ద్వారము.

గుది. ఆకులు మొదలగువాని గ్రుచ్చిన
సరము; గుత్తి, గుచ్ఛము; పశుబంధన
రజ్జువు. [పాదము వెనుకటి భాగము.

గుదికాలు. చీలమండకు దిగువనుండు

గుదికూర్పు. గుంఫనము.

గుదిగట్ట. దుష్టమగు ఆవు మొదలుగాఁగల
వానికి మెడను గట్టెడు కొయ్య; త్రా
త్రావు మెడకుఁ గట్టునది.

గుదిగాలు రూ. గుదికాలు.

గుదిగుంజెలు. బ. పసులదొడ్డి మొదలగు
వాని ద్వారమందు నిలువుగాఁ బాతిన
కంబములు.

గుదిగొను. అ. క్రి. అతిశయించు; దట్ట
మగు; మూటకట్టుగాఁ గూలఁబడు.

గుదిత్రాడు దూడకాలికి కట్టిపెట్టెడి
త్రాడు.

గుదిత్రోయు. స. క్రి. కాళ్ళుకట్టిత్రోయు

గుదియ. గద; దండము, నాలుగుమూరల
నిడివిగల దండము; తడకట్టునది, గుది
గట్ట; ఇనుపదుడ్డు.

గుదియకట్టలు. బ గుదిగుంజల కడ్డముగా
జొప్పించెడు కట్టలు, పశువులదొడ్డి
ద్వారమునకు అడ్డముగా వేసిన కట్టలు.

గుదియతాలుపు. దండధరుఁడు; యముఁడు

గుదియించు. స. క్రి. నిలుపు

గుదివడు. అ. క్రి. కట్టువడు.

గుదె. రూ. గుదియ.
గుదెవాల్పు దండధరుఁడు; యముఁడు
గుద్ద. కుట్టియ, గుదము.
గుద్దలి. కుద్దాలము, నేలత్రవ్వెడి సాధనము, వేళ్ళు మొదలగునవి పెల్లగించెడు సాధనము. బ. గుద్దండ్లు.
గుద్దలించు. స.క్రి. నేలత్రవ్వు; గుద్దలితోఁ బెల్లగించు; వెదకు.
గుద్దు. ముష్టిఘాతము. స. క్రి. పిడికిటఁగుద్దు.
గుద్దులాట. ముష్టీముష్టి; కరాకరము.
గునకలు. బ. తృణధాన్యభేదము.
గునగున. వేగముగా నడచుటయందగు ధ్వన్యనుకరణము.
గునపనకోడి. అడవికోడి.
గునపము. గడ్డపాఱ. [సూత్రవిశేషము
గునామొలనూలు. బిడ్డలకుకట్టుకొనెడుకటి
గునియు అ. క్రి. నర్తించు; కులుకు.
గునిసాడు. అ. క్రి. గునియు.
గునిసె వామనుఁడు.
గునుక. అల్పధావనము. [పరువెత్తు
గునుకు. అంటీస; గునుక. అ.క్రి. కొద్దిగా
గునుకుఁడు. గునుక.
గునుకులు. బ. తృణధాన్యవిశేషము.
గునుగుడు గునుక.
గునుగుపరుగు గునుక, కొంచెపు పరుగు
గునుపము ఇనుపదుడ్డు.
గునువు. విలాసవిశేషము
గున్న. పిల్ల; వామనుఁడు; కరికలభము; క్షుపము, కురుచచెట్టు.
గున్నంగి. పక్షివిశేషము.
గుపారము. అంజమెడపట్టు.
గుపాకు. ఉప్పత.
గుప్త. సం. వైశ్యుని ఉపపదము.
గుప్తకేళి. దాఁగిలిమూఁతలు, దాగుఁడుమూఁతలాట [దాఁచఁబడినది.
గుప్తము సం.విణ. రక్షింపఁబడినది;
గుప్తరాగము, సం. మొగలి†.
గుప్తి. సం. కాపాడుట; దాఁచుట; చెఱసాల; పాఁతఱ.
గుప్పవగూర. చిందరవందర.
గుప్పళించు స. క్రి. వస్త్రము మొదలగువానిని ఉసుము; పుక్కిలించు; ఉంచు.
గుప్పించు. స. క్రి. (బాణాదులను) ప్రయోగించు; కురియు.
గుప్పిలి. పిడికిలి, ముష్టి.
గుప్పు. స. క్రి. విస్తరించిచేయు; ఉంచు; చల్లు; (దూడ పాలుత్రాగునప్పుడు తలతో) పొదుఁగును పొడుచు; గుప్పించు, బాణాదులను ప్రయోగించు; విసరివైచు; ఎగయుటయందును గ్రమ్ముటయందును వాసనకొట్టుట యందును వైచుటయందునునగు అనుకరణము. [ముగా.
గుప్పున. క్రి. విణ. దబ్బున, శీఘ్ర
గుప్పెఁడు. పిడికెఁడు.
గుబ. కొరడు.
గుబక. తలుపుగందపట్టెమీఁది గుబ్బ.
గుబగుబ. కోకిల ధ్వన్యనుకరణము. బ.ధ్వనితోఁగూడిన పరుగులు.
గుబారము. మల్లయుద్ధ విశేషము.
గుబాలు. రూ. గుబేలు.
గుబాలున. క్రి. క్రి. విణ. దబ్బున.[శించు
గుబాళించు. అ. క్రి. వాసనకొట్టు; ప్రకా
గుబిలి. ఒక శకునపక్షి; గులిమి, కర్ణమలము
గుబుకు. స. క్రి. రూ. గుముకు.
గుబురు. దట్టము; సమూహము; వృక్షవిటపము, చెట్టువిరివి.
గుబులు. గుప్పని కొట్టువాసన; భయము, గుండెకొట్టుకొనుట.
గుబులుకొను. అ క్రి. గుప్పనివాసనకొట్టు
గుబుసు. కిటుకు. [ధ్వన్యనుకరణము.
గుబేలు. పగులుట, పడుటయందగు
గుబ్బ. కుచము; గొడుగుమీఁదిగుబ్బ; తలుపు గందెపట్టెమీఁదిగుబ్బ; బాణమునలుఁగుక్రిందిగుబ్బ. విణ. గుండ్రమైనది.
గుబ్బకాయ. వీణాగ్రశలాటువు.
గుబ్బటిలు(ల్లు). అ. క్రి. తిరుగుడుపడు.
గుబ్బతిలు(ల్లు). అ.క్రి. ఉప్పొంగు, అతిశయించు.
గుబ్బన. క్రి. విణ. శీఘ్రముగా.
గుబ్బపేట. క్రేపు, కొండచరియ.
గుబ్బమేకులు. బ. గంధపట్టెలకు వేసెడి మేకులు.

గుబ్బ్రమాను. కుండలు చేయు సాధనము.
గుబ్బలాఁడి. యౌవనముగల స్త్రీ.
గుబ్బలి. పర్వతము.
గుబ్బలికాఁడు. ఒక శకునపక్షి.
గుబ్బలిదొర. నగాధిరాజు, హిమాద్రి.
గుబ్బలిపట్టి. పార్వతి.
గుబ్బలిపట్టిగుజ్జము. సింహము.
గుబ్బలివిలుకాఁడు. శివుఁడు, మేరుధన్వుఁడు.
గుబ్బలు బ. చూచుకములు; స్త్రీ కుచములు. [ములు
గుబ్బసరము. పెక్కు దినుసు మణులు గ్రుచ్చిన సరము.
గుబ్బిక. ఉచ్చు.
గుబ్బిరి. ఒక చెట్టు.
గుబ్బిలికాఁడు. గుబ్బలికాఁడు.
గుబ్బు. గుండె అదురుటయందగు ధ్వన్యనుకరణము.
గుబ్బుమను } అ. క్రి. గుండె గుబ్బురను } గుబ్బుకొనియదురు.
గుబ్బెత. యువతి.
గుమగుమ. గుమ గుమ యను వాస ; వాసనకొట్టుటయందగు అనుకరణము.
గుమాను. హిం. అనుమానము.
గుమాస్తా. హిం. క్రింది ఉద్యోగస్థుఁడు
గుమి. పోగు, గుంపు; కుమి.
గుమికాఁడు. కాకి.
గుమితి. ఆయుధవిశేషము.
గుమిలి. ఒక శకునపక్షి.
గుముకు. స.క్రి. పిడికిటితో పొడుచు.
గుముడు. రూ. గుమ్ముడు.
గుమురు. రూ. గుబురు.
గుమ్మ. క్షీరధార, పాలు పిండునప్పుడు వచ్చెడు ధార; స్త్రీ; గాజెవంటి బొట్టు.
గుమ్మఁడు. విణ. అలంకరించుకొనువాఁడు
గుమ్మటము. దీపము ంచెడు కాగితపు గూఁడు.
గుమ్మడి. కూష్మాండము†. [సొమ్మ.
గుమ్మతిలు. బ. చెవితమ్మల నుంచెడు
గుమ్మము. వాకిలి, ద్వారము.
గుమ్మాళి. పాదరక్ష.
గుమ్మి. కుసూలము, గాదె.
గుమ్మితి. ఆయుధవిశేషము.

గుమ్ము. పిడికిటిపోటు; వాసనకొట్టుటయందగు అనుకరణము. స.క్రి. పిడికిటితోఁ బొడుచు.
గుమ్ముడు. కాశ్మర్యము, శ్రీపర్ణి†.
గుమ్మెట. వాద్యవిశేషము.
గుమ్మెత. గుమ్మెట; కుంభవాద్యము; అల్పపటగృహము. [వాఁడు.
గుమ్మెతకాఁడు. గుమ్మెత వాయించు
గుమ్మెతము. తుడుమువాద్యము.
గురగుర. పందికూఁత, ఘుర్ఘురధ్వని; కంఠధ్వని విశేషము.
గురణము. సం. యత్నము.
గురపిడి. అడవిగోవు.
గురపోతు మగ గవయము.
గురికొప్పు. తెలివి. [పిడత.
గురిగి. ఆఁడుపడుచులు ఆడుకొను చిన్న
గురిగింజ. గురిజపూస.
గురిజ. గుంజ, గురిగింజ; గుంజాలత; శ్రీహస్తినిలత.
గురిమాని. కైజీతకాఁడు.
గురియ. రూ. గురిగి.
గురువెంద. గుంజ†
గురు. మృగవిశేషము, గవయము.
గురుఁడు. సం గురువు.
గురుక. విద్ర.
గురుకు పశువ్యాధిభేదము.
గురుగింజ. గురిగింజ. [చెట్టు.
గురుగు. శ్రీహస్తిని, ఒకదినుసుకూరాకు
గురుగుకూర. ఒకానొక శాకము.
గురుగుపల్లిక. గురుచ, శ్రీహస్తిని†.
గురుచె. గురుగుపల్లిక. [చెట్టు.
గురుజె. ఉత్తుండి, ఒకదినుసుకూరాకు
గురుజో. వజ్రము.
గురుతు. చిహ్నము.
గురుదా. కత్తి.
గురుపోతు. గురపోతు.
గురులు సం. బ. తలిదండ్రులు.
గురువారము. సం. బేస్తవారము, లక్ష్మీవారము, బృహస్పతివారము.
గురువు. పెగపుపరుగు. సం. విద్యచెప్పినవాఁడు, ఉపాధ్యాయుఁడు; మంత్రము

చెప్పినవాఁడు; తత్త్వము నుపదేశించు వాఁడు; బృహస్పతి; కులముపెద్ద; తండ్రి; తండ్రితోడఁబుట్టినవాఁడు; తాత; అన్న; మామ; మేనమామ; రాజు; కాపాడువాఁడు; గుర్వక్షరము, అలఘువు. విశే. ఘనము, గొప్పగ; బలువు, భరింపఁగూడనిది.
గురువుదేఱు. అ. క్రి. జిఱ్ఱున చిప్పిలు.
గురువులు. బ. కురుగులు.
గురువులువాఱు. అ. క్రి. వేగపుపరువుగా పాఱు; అతిశయించు.
గురువెంద. గురిగింజ.
గురుసు. జీవస్థానము; మేగ; శౌర్యము; పశువుల తోఁకచివర పొడుగు వెండ్రుకలు మొలుచుట కాధారముగా నుండు తావు.
గురుసులు. బ. కేశమూలములు.
గుర్గురించుమెకము. పంది.
గుర్గురింత. పంది.
గుర్తించు. స. క్రి. గుఱుతుపట్టు.
గుర్తు చిహ్నము, గుఱుతు.
గుర్విణి. సం. చూలాలు, గర్భిణీస్త్రీ.
గుర్వు. విశే. అధికము.
గుర్వెట్టు. అ. క్రి. గుఱకపెట్టు.
గుఱక. నిద్రయందలి ధ్వని; నిద్ర.
గుఱగుఱ ఒకవిధమైన దురద; కంఠధ్వని విశేషము.
గుఱాలగోచె. అశ్వపాలకుఁడు.
గుఱి. లక్ష్యము; గుఱుతు; దృష్టాంతము; నిర్ణయము; మితి; బాణాదుల లక్ష్యము; సరిహద్దు; వాయిదా.
గుఱించు. స. క్రి. ఉద్దేశించు; నిర్ణయించు.
గుఱికట్టు. అంచు; మితి.
గుఱికాఁడు. విశే. కృతహస్తుఁడు.
గుఱికొండి. మర్మము, ఆయము; న్యూనత.
గుఱికొను. స. క్రి లక్షించు.
గుఱిచి. అప. కూరిచి, కూర్చి.
గుఱుకొను. అ. క్రి. ఉద్యోగించు, యత్నించు. [కరణను.
గుఱుగుఱు. ఒఱలుటయందగు ధ్వన్యను
గుఱుతు. ఆనవాలు, చిహ్నము; మేర.
గుఱుపెట్టు } అ. క్రి. గుఱకపెట్టు.
గుఱుపొడుచు }
గుఱుములు. బ. గింజలు, విత్తులు.
గుఱువెట్టు. అ క్రి. గుఱకయిడు.
గుఱ్ఱపుఁజెక్కు. అశ్వినీనక్షత్రము.
గుఱ్ఱపుఁజెంగ. హాలాహలము.
గుఱ్ఱపుఁబీటలు. బ. ద్వారబంధముమీఁద నుంచెడు గుఱ్ఱప్రమూతి కొయ్యలు.
గుఱ్ఱపుపెరజేలు. బ. పాములలో నొక భేదము.
గుఱ్ఱపుమూతివారు. బ. కింపురుషులు.
గుఱ్ఱపుమోమువేల్పు. కింపురుషుఁడు.
గుఱ్ఱపుసారము. ధైవతస్వరము.
గుఱ్ఱపెకుఱ్ఱడు. అందలములు.
గుఱ్ఱము. అశ్వము.
గుఱ్ఱు. కోపము; కోపమునందగు అనుకరణము; నిద్రాధ్వని; నిద్రయందగు ధ్వన్యనుకరణము.
గులక } ఒక దినుసుకాయి.
గులకకాయి }
గులకరించు అ. క్రి. రమ్యమగు.
గులకరింత. క్షుద్రజలచరము.
గులగుల. పుట్టలను కోరాడుటయందగు అనుకరణము. బ. చూర్ణము; నలఁగుడు; దురద.
గులప. గుఱ్ఱపువాఁడు.
గులాబి. హిం. పువ్వువృక్ష విశేషము, లాక్షాపుష్పము†. [బిచ్చము.
గులాము. దాసుఁడు; దాసురాలు;
గులి. సం. గోలీ; చీఁటగుల్ల.
గులిబి(మి). తోకము, కర్ణమలము.
గులిమికదురు. గులిమితీసికొనెడు వెండి మొదలగువానిపుల్ల.
గుల్పము. సం. చీలమండ.
గుల్మము. సం. తుప్ప, బోదలేని చెట్టు; కడుపులోని పిత్తజమాంసగ్రంథి, వ్యాధి విశేషము; సేనావిశేషము; సైన్యరక్షణగు; పురాభిముఖమైన రాజమార్గము.
గుల్మి. గుబిలి, గులిమి. [ఉలపము; పొదరు
గుల్మిని. సం. దట్టముగాఅల్లుకొనెడితీఁగ,
గుల్ల. కప్పచిప్ప, క్షుద్రశంఖము. విశే.

అల్పము; బోలు, లోపల ఏమియు లేనిది; బొబ్బ, తెల్లవ్రణము.
గుల్లకాఁడు. విణ. ఏమియు లేనివాఁడు.
గుల్లపడు. అ క్రి. అవమానపడు.
గుల్లపుటికె. చిన్నగంప.
గుల్లాము. గులాము; గుత్తాలవాఁడు.
గువాకము. సం. పోఁక చెట్టు. రూ గూవాకము.
గువ్వ. కపోతపక్షి; అడవిపావురము; పక్షి.
గువ్వకరిగొను. స. క్రి. చుట్టుకొను.
గువ్వకుత్తుక. (అఁకటి చేతఁగలుగు) హీన స్వరము. [హీనస్వరముగు.
గువ్వకుత్తుకపడు. అ. క్రి (అఁకటిచేత)
గువ్వకోలుకొను } స. క్రి. చుట్టుకొను.
గువ్వకోల్కొను }
గువ్వగుత్తి } ఒక గడ్డి, కపోతాంఘ్రి†
గువ్వగుత్తుక }
గునగున. రహస్యవాక్యముల చప్పుడు.
గునగునలువోవు. అ. క్రి. గుసగుస యని మాటలాడు.
గుహ. సం. కొండగవి, కొండయందు తొలుచఁబడిన గొప్పబిలము; పల్లము; నక్కతోఁకపొన్న†.
గుహరు. అపవాదము. [ఎలుఁగుమంటి.
గుహాశయము. సం. సింహము; పెద్దపులి;
గుహుఁడు. సం. కుమారస్వామి; ఒక వ్యాధుఁడు, శ్రీరాముని చెలికాఁడు.
గుహ్యకుఁడు. సం. మణిభద్రాది దేవయోని విశేషము.
గుహ్యకేశ్వరుఁడు. సం. కుబేరుఁడు.
గుహ్యతమము. సం. విణ. మిక్కిలి రహస్యమైనది.
గుహ్యము. సం. ఏకాంతము; ఉపస్థము. స్త్రీ పురుషుల గుఱి; తాఁబేలు; నెపము. విణ. దాఁచఁదగినది, రహస్యము.
గుళిక. సం. ఉండ, రసమణి మొ.
గుళిగ. గుళిక.
గుళుంఛము. సం. వికసించిన పూగుత్తి.
గుళుచ్ఛము. సం. పువ్వు మొదలగువాని గుత్తి.
గుళూచి. సం. తిప్పతీఁగె; గుగ్గులువృక్షము
గుల్లు జ. కుందెనగుడియను బాలక్రీడా విశేషము.

## గూ

గూంట్ర గుడ్లగూబకూఁత.
గూంట్రించు. అ. క్రి. (గుడ్లగూబ) కూయు.
గూఁటి పంది, ఘృష్టి.
గూఁటిగువ్వ. ఈఁకలు రాల్చినపక్షి.
గూఁడు కులాయము, పిట్టగూడు; గోడయందు త్రవ్వినగూడు; గోడయందు దీపము ంచుట కేర్పఱచిన చోటు; (పెంపుడు చిలుకలు మొదలగునవి యుండు) పంజరము; అఱుగుడికె.
గూఁడుకానుపు. పక్షి.
గూఁడుబండి. చాఁప కట్టిన బండి.
గూటము } ఉలిమీఁదఁ గొట్టెడి వడ్లవానియొకానొక కొఱముట్టు;
గూటాము }
గుంజ; మేకు; మందిగవాని ఒక కొఱముట్టు
గూడ. వానకు తలమీఁద వేసికొనుటకై యల్లిన జమ్ముగూడ; తిరుపగూడ, తిరువారాధన యుంచునది; నీళ్లు చల్లెడు వెదురుబుట్ట; పూవులు మొదలగునవి యుండెడు బుట్ట; మత్స్యములనుపట్టెడి సాధనవిశేషము; గొప్ప. [యద్దకట్టు.
గూడకట్టు. కచ్చము లేక కట్టిన కోవతి
గూడపాల. మామెన, కారిబ†.
గూడబాతు బకవిశేషము.
గూడారము } రూ. గుడారము.
గూడారు }
గూడెము గ్రామసమీపమున నుండెడి చిన్న పల్లె; కొండదొన నాశ్రయించి యుండెడు బోయపల్లె. [పాము.
గూఢపాత్తు. సం. కానరాని కాళ్లు గలది,
గూఢపురుషుఁడు. సం. వేగువాఁడు.
గూఢమణి. సం. బాలికాక్రీడావిశేషము.
గూఢము. సం. రహస్యము; స్త్రీ పురుషుల గుఱి. విణ. దాఁగియున్నది; దాఁచఁబడినది.
గూఢసాక్షి. సం. విణ గుట్టుసాక్షి.
గూథము. సం. పురీషము, మలము.
గూద. క్రిందికి దిగిన గుదము, వ్యాధి విశేషము.

గూన. పెద్దకుండ.
గూనిది. కుబ్జ.
గూనివాఁడు విణ. కుబ్జుఁడు.
గూను. వంగిన నడుము; నడుముమీఁది వంపు; కుఱుచఁదనము.
గూనుఁడు సం విణ. ఏరిగిన వాఁడు.
గూనుగిల్లు. అ.క్రి. గూను కలుగు.
గూబ. కర్ణమూలము; కౌఁకు; గుడ్లగూబ, ఉలూకము.
గూటతడ. మహాబల†.
గూబరి. మాదిగవాఁడు.
గూబు. అశ్వవిశేషము.
గూవనాలు. బ. బాలక్రీడావిశేషము.
గూహనము. సం. గోపనము.

## గృ

గృంజనము. సం. విషము తిన్న పశువు యొక్క మాంసము; వెల్లుల్లి.
గృధ్నువు. సం. విణ. ఇచ్ఛగలవాఁడు.
గృధ్రము. సం, గద్ద విణ పిసినివాఁడు.
గృధ్రసి. సం. కిరుదసి†. [తీఁగ; పంది ?
గృష్టి. సం. తొలి యీఁతి యావు; పాఁచి
గృహకచ్ఛపము. సం. (నూతెఁడు) సన్నెకల్లు.
గృహగోధిక. సం. బల్లి.
గృహద్రుమము సం. ఓఁకు; పాలతీఁగ†
గృహపతి. సం. గృహస్థు; మంత్రి; విడువక యిచ్చువాఁడు.
గృహభూదారము. సం. పందికొక్కు.
గృహమణి. సం. దీపము.
గృహము. సం. ఇల్లు; పెండ్లాము.
గృహమృగము. సం. శునకము.
గృహమేధి. సం. గృహస్థుఁడు.
గృహస్థు సం. భార్యగలవాఁడు, గృహస్థుఁడు.
గృహస్థుఁడు. సం. భార్యను పరిగ్రహించి ధర్మార్థకామములనడపుచు వేదపారము వైశ్వదేవాదిహోమము అతిథిపూజ పితృతర్పణము బలియు ననెడు పంచయజ్ఞములనుజేయుచు ప్రవర్తించువాఁడు
గృహస్థూణము. సం. ఇంటి నడిమికంబము
గృహావగ్రహణి. సం. దేహళి, గడప.
గృహి. సం. గృహస్థు.
గృహిణి. సం. భార్య, ఇల్లాలు; ఎఱ్ఱతుమ్మెద; కణుఁదుతీఁగ
గృహీతము. సం. విణ. గ్రహింపఁబడినది.
గృహీతి. సం. గ్రహింపఁజాలిన బుద్ధి.
గృహ్యకము. సం. పెంచిన మృగపక్షులు. విణ. పరాధీనము.
గృహ్య. సం. పేఁట, శాఖానగరము.
గృహ్యము. సం. కర్మబోధక గ్రంథము; పెంపుడు మృగము మొ. విణ. స్వాధీనము; పరాధీనము; గ్రహింపఁదగినది.

## గె

గెంగెటు. కొంగట.
గెంజాయి గజా.
గెంటనము. పరుషవచనము; కంటకము.
గెంటించు. అ. క్రి. చలించు.
గెంటు. అ. క్రి. చలించు; తొలఁగు. స.క్రి.ద్రొబ్బు, త్రోయు;ప్రయోగించు.
గెంటువడు. అ.క్రి. తప్పు. [దట్టము.
గెంటెము జంటనేఁత వస్త్రము. విణ.
గెండ. గండకము; పౌరుషము.
గెండె. గండె.
గెగ్గలు. గేలి.
గెచ్చు. గచ్చు.
గెజ్జె. అంబుపక్షుర.
గెట్టి. గుట్టపుడెక్క.
గెడ. జతి; సమీపము; వేఁటకాఁడగిన యొకానొక సాధనము.
గెడ్డలు వా. బ. లోష్టములు.
గెనయు. అ. క్రి. పుష్టియగు.
గెనసు. మధ్యాలువు†.
గెనుసుదుంప. గెనసు, చిలగడదుంప.
గెబ్బు. స. క్రి. అపహరించు; గ్రహించు; గర్వము.
గెఱ. రేఖ. [యొక్కయు గుత్తి.
గెల. గొల, పండ్లయొక్కయు కాయల
గెలిపించు. స క్రి. జయింపఁజేయు.
గెలివి. సంతోషము.
గెలివికాఁడు. రసికుఁడు.
గెలివిడి. సంతోషము; యుద్ధజయము.

గెలుచు. అ. క్రి. పోవు; పోఁ జేయు. స. క్రి. జయించు. ప్రే. పుచ్చు.
గెలుపము జయము.
గెలుపు. జయించుట; జయము.
గెలుపుకాఁడు. విణ. జయశీలుఁడు.
గెలుపుకొను. స. క్రి. జయించు. [డు.
గెలుపుపేరుగలాఁడు. విజయుఁడు, పార్థుఁ
గెలుపుబానయొడయఁడు. పార్థుఁడు.
గెలువము. జయము.
గెలువుమను. స. క్రి. పంపు.
గెల్పు. గెలువము, జయము.
గెల్పుకొను. స. క్రి గెలుచు.
గెల్లి. ఉప్పరాశి.
గెల్లు. కలకలధ్వని
గెల్వడి. ఓరుపు.

## గే

గేందుకము. సం. చెండు, బాలురు ఆడు కొనెడుబంతి (గుడ్డ తోలు చెండు).
గేడించే. కదకొత్తు.
గేడెకాళ్లవాఁడు. విణ. కొంగకాళ్లవాఁడు.
గేదఁగి. కేతకి, పచ్చపూమొగలి, బంగారు వన్నె మొగలి†.
గేదె. పడ్డ; బఱ్ఱె, మహిషి.
గేదెచెలప. మూడేండ్ల ఎనుపదూడ.
గేదెదూడ. ఏఁడాదిలోపల గేదెదూడ.
గేదెపడ్డ. నాలుగేండ్ల గేదెపడ్డ.
గేదెపెయ్య. రెండేఁడ్ల గేదెదూడ.
గేమ్సు ఇం. బ. ఆటలు. [నది, పాడునది
గేయము. సం. పాట. విణ పాడఁదగి
గేరంజము. సం. కేజము.
గేలి. పరిహాసము, అపహాస్యము.
గేలికొట్టు. స. క్రి. పరిహసించు.
గేస్తు ఇంటికాఁపు, గృహస్థు.
గేస్తుఁడు. గృహస్థుఁడు.
గేస్తురాలు. ఇల్లాలు; గృహస్థురాలు.
గేహము. సం. ఇల్లు గృహము
గేహళి, సం. దేహళి.?
గేహి. స. గృహస్థుఁడు.
గేహిని. సం. ఇల్లాలు..
గేహేనర్ది. సం. ఇంటిలోనుండి. ప్రగల్భ ములు పలుకువాఁడు.

## గై

గైరికము. సం. జేగురు, పర్వత ధాతు విశేషము; బంగారు.
గైరేయకము. సం. కారుపోఁక†.
గైరేయము. సం. సిలాజిత్తు.
గైసేత. వా. అలంకరించుట.

## గొ

గొ. అవ్య. చూపుటయందు వచ్చును.
గొంగ. సహజశత్రువు, గర్భశత్రువు.
గొంగడి. కంబళి, ఉన్నితో నేసినదుప్పటి
గొంగడికాఁడు. పక్షివిశేషము.
గొంగళి. కంబళి.
గొంగళిపురుగు. కంబళిపురుగు.
గొంజ గొబ్రాలు.
గొంటరి. విణ. కుత్సితుఁడు; కఠినుఁడు.
గొంటి. విణ. దుష్టురాలు.
గొంటు. విణ. దుష్టుఁడు; బందనలేనివక్ర కుత్సితుఁడు; కుత్సితురాలు; కుత్సితము.
గొంటుకాఁడు. విణ. కఠినుఁడు.
గొంటుతనము. గడుసుతనము.
గొంటుపోఁక. క్రముక భేదము, గొట్టువక్క
గొంట్ర. కొంద్ర. [నృత్యము.
గొండిలి. మండలాకార నృత్యము; నర్తకి;
గొండీలు. బ. వతి. [రూ. గొండిలి.
గొండ్లి. ఉత్సవము; గానము; కేళి, క్రీడ.
గొండెము. గొండ్లెము.
గొండ్లెము. తలుపుచిలుకు. [స్త్రీ.
గొంతి. కుంతీదేవి, పాండురాజు భార్య;
గొంతు కంఠము; కంఠధ్వని.
గొంతుకూర్చునుట కుక్కుటాసనము.
గొంతుక. కంఠము.
గొంతుకపోఁక. కంఠము ముందటిప్రక్క పోఁకవలె నుండెడి యెముక.
గొంతుకోలు. కంఠనాళము.
గొంతుక్రోవి. గొంతుకోలు.
గొంతుపోఁక కంఠము ముందటిపోఁక.
గొంతుమాలు. మల్లబంధవిశేషము.
గొంతుముడి. గొంతుపోఁక. [గోరుట.
గొంతెమకోరిక. కోరఁదగని కోరికల ను

గొంతెమగోరు. ప్రసారణి†.
గొంది. మూల; సంది: పర్వతముయొక్క అత్యల్పకోణము.
గొంల్లి. క్రీడ. [అరణ్యమార్గము.
గొగ్గి విశే. ఎచ్చుతక్కువైనది; వక్రమ్రము;
గొగ్గిట. బర్బరత్వము.
గొగ్గిపండ్లవాఁడు. బర్బరదంతుఁడు.
గొజ్జఁగ. కుబ్జకము, ఒకపూఁజెట్టు. బ. గొజ్జంగిపూలు.
గొజ్జంగి. కుబ్జకము†.
గొజ్జంగినీరు. హిమాంబువు, పన్నీరు.
గొజ్జంగిపువ్వు. పన్నీరు పువ్వు.
గొజ్జఁగ. గొజ్జంగి†.
గొజ్జఁగిబ్రాలు. ధాన్యవిశేషము.
గొజ్జు. ఇగిరిన పులుసు కూర మొ.
గొటగొట. గొంగ్రించుట మొదలగువాని యందగు ధ్వన్యనుకరణము.
గొట్టపుతాళము. తలుపు గొళ్లెము తగిలించి వేసెడి ఒక తాళము.
గొట్టము. క్రోవి; పెదురుగొట్టము.
గొట్టి. ఒగడినుసు గడ్డ. కశేరుకము.
గొట్టికాండ్రు. బ. గొట్టికాండ్రు
గొట్టు. దౌష్ట్యము; విరోధి. విశే. కఠినము; దుర్లభము; దుష్టము.
గొట్టె. ఘోటజటి†.
గొట్లియ. బదరి†.
గొట్లె. రేఁగుచెట్టు.
గొడఁగు. స క్రి. గొణఁగు.
గొడగ. ఏఁడికోల తేరి నాఁగలి.
గొడగర. చెప్పులుకుట్టి జీవించెడు (చర్మకార) జాతి. [స్త్రీ కులాల జాతుఁడు.
గొడగరవాఁడు. చర్మకారుఁడు; క్షారక
గొడగరి. మాదిగవాఁడు, చర్మకారుఁడు.
గొడవ. ఆపద; తప్పు; దుఃఖము; అడ్డి; కలఁత, క్రోధము; కులకలహము; కలహము.
గొడారి } గొడగరి, చర్మకారుఁడు
గొడారివాఁడు }
గొడిగ. గులకరాయి.
గొడియ. అందలముయొక్క ఒక అవయవము
గొడివె. కష్టము; ఆపద; ఉపద్రవము.

గొడుగు. ఎండచాటుపుట్టువు, ఆతపత్రము, ఛత్రము.
గొడుగుగడ్డి. గుడ్డికామంచి, అతిచ్ఛత్రము†
గొడుగుపానలు. బ. పాదుకలు.
గొడుగుబల్ల తలుపుమీఁది కలుసము తిరిగెడు పట్టె; ద్వారముమీఁది చెక్క.
గొడుగుమెట్టెలు. బ. వాటముపెట్టి ఓరలు సన్నముగా దీర్చిన వెడలుపు మెట్టెలు.
గొడువు. గొడుగు.
గొడె. రూ గొడియ. [సైనవాఁడు.
గొడ్డ. బిఱుసు; బిఱుసుమాట. విశే. బిఱు
గొడ్డంటిచిప్ప. గొడ్డలియొక్క చిప్ప.
గొడ్డగము. విశే. బాధించునది.
గొడ్డతనము. మూఢత్వము. [నము.
గొడ్డలి. కురారము, చెట్లు నఱకెడు సాధ
గొడ్డలు. బ. బిఱుసుమాట.
గొడ్డావు. వంధ్యగోవు.
గొడ్డు. పశువు; వంధ్యత్వము; వంధ్యాత్వము, గొడ్రాలితనము; ఈననిపశువు; గొడ్రాలు. విశే శూన్యము.
గొడ్డుఁగాఁకర. కర్కటకి†.
గొడ్డుఁబోతు. విశే. వంధ్యపురుషుఁడు, నిష్ప్రయోజకుఁడు.
గొడ్డుచెట్టు. కాయనివృక్షము.
గొడ్డురాలు. బిడ్డలు కనని స్త్రీ.
గొడ్డువోవు. అ. క్రి వ్యర్థమగు.
గొడ్డొను. స. క్రి గుత్తరొత్తు.
గొడ్రాలు. గొడ్డురాలు, వంధ్యాస్త్రీ.
గొడ్లు. బ. పశువులు.
గొణఁగు. అ క్రి. మాట వెడలనీక నోటను గొణగొణయను.
గొణగ. రూ. గొడగ. [కరణము.
గొణగొణ. గొణఁగుటయందగు ధ్వన్యను
గొణగొణలాడు. అ. క్రి. గొణగొణయను.
గొణిగలు. బ. నతి.
గొణిపె } తలుపు గ్రిందతగిలించెడి యినుపచీల.
గొణివ }
గొన్టెము. గొండెము; తలుపుపైట బంధించునది.
గొతుపు నీలమణి విశేషము.
గొత్తడి. సాధ్వి. [కంపు; గుచ్ఛము.
గొత్తు. వెన్న మొదలగునవి పాసి పోయిన

గొద. అఁకలి; కోపము. [పడు; విజృంభించు.
గొదకొను. అ. క్రి. అతిశయించు; త్వర
గొదగొద. వైరము.
గొనకొని. అవ్య. ఒప్పగా. [గొనకొలుపు
గొనకొను. అ. క్రి. యత్నించు. ప్రే.
గొనను. వామనుఁడు.
గొనప. అతిగిన వాఁగెలు. విణ. పొట్టి.
గొనపు. విలాసము.
గొసబ. వామనుఁడు. [మనోజ్ఞము.
గొనబు. విలాసము; మనోజ్ఞత. విణ.
గొనబుకాఁడు. విణ. సుందరుఁడు.
గొనబుపాట. సంచుపాట.
గొనమ. రూ. గొనప.
గొనము. గుణము, శౌర్యాదిగుణము; మంజులము; వింటినారి; మడుఁగు.
గొనయము. వింటినారి, వింటికొప్పు
గొనిసె వామనుఁడు.
గొనుగు. గుదఫలము†.
గొప్ప. లావు, స్థౌల్యము. విణ అధికము, ఘనము, పెద్ద; పృథువు.
గొప్పగుడారము. మహాపటగృహము.
గొప్పది. విణ. ఘనమైనది; స్థూలమైనది.
గొప్పబొజ్జగలాఁడు. లంబోదరుఁడు, వినాయకుఁడు.
గొప్పమెయిప్రోడ. వినాయకుఁడు.
గొప్పబొజ్జమెకము } మహామృగము,
గొప్పయజ్జమెకము } ఏనుఁగు.
గొప్పయెద్దు. మహోక్షము.
గొప్పవాఁడు. ఘనమైనవాఁడు.
గొప్పలు. బ. వరిమడి పెండలగువాని యందు కొంచెము పొదవుగానుండు చోట్లు; గోపానసి.
గొబ. గుహ; గొంది.
గొబది. పక్షివిశేషము.
గొబ్బండు. పెద్ద పండు.
గొబ్బరము. ఎరువు.
గొబ్బి. ధనుర్మాసదినముల సాయంకాల సమయములందు గడపలకుముందు బాలికలు పాటలుపాడి చేతులుతట్టుచుఁ జుట్టి వచ్చి జరిపించెడు నొకవేడుక; సమర్తాది నప్పుడు బాలికలు పాటలుపాడి చేతులు తట్టుచుఁ జుట్టివచ్చి జరపించెడి ఒక వేడుక; కోకిలాక్షము, ఇక్షురకము†.
గొబ్బికాయలు. ధాన్యవిశేషము.
గొబ్బిళ్లు. బ. బాలక్రీడావిశేషము; బాలికాక్రీడావిశేషము; నమస్కారము; అల్లోనేరెళ్ళు. [సహసార్థకము.
గొబ్బున. క్రి. విణ. వేగముగా. అవ్య.
గొయ్యి. పల్లము, గర్తము,
గొరక. ఇనుపబాణము; మృగవిశేషము; అల్పకుంతము; గొరగ.
గొరకకత్తి అలుఁగుగల చేతికత్తి; గొరక.
గొరంక. శారిక.
గొరగ. మైలారుని గొలిచెడి ఒకానొక మతస్థుఁడు; శైవభిక్షుకుఁడు.
గొరగొర. వేగము.
గొరవంక గోరంక, శారిక.
గొరవంక తెగడరి. మన్మథుఁడు.
గొరవక. గోరంక.
గొరిజియ
గొరిజె } అశ్వాది పశుజాతి ఖురము,
గొరిపె } పశువుల కాలి గిట్ట.
గొరిసె
గొరిసెగాలి. పశువుల గొరిసెల నడుమ పుండై పురుగులు పడెడి ఒక వ్యాధి.
గొరువంక. రూ. గోరువంక.
గొఱకకత్తి అలుఁగుగల చేతికత్తి.
గొఱకు. విణ. నీచుఁడు.
గొఱగొఱ. గొణగొణ.
గొఱపము. గుఱ్ఱమును దోమెడుసాధనము
గొఱబోతు. గవయమృగము.
గొఱపె. గుడారము.
గొఱియ గొఱ్ఱె.
గొఱియలనూడు. అడవికుక్క.
గొఱుగు స. క్రి. క్షౌరముచేయు.
గొఱుగుట. కోఁగుట.
గొఱె. రూ. గొఱ్ఱె.
గొఱ్ఱికఱ్ఱులు. గొఱ్ఱిపట్టెలకు వేయుకఱ్ఱులు
గొఱ్ఱినేల. గొఱ్ఱు, ముప్పదిరెండు కుంటల పొలము. [లించునది.
గొఱ్ఱినొగలు. బ. అడ్డకువేసి కాఁడికిఁ దగి

గొత్తిపట్టెలు. గొత్తిఅడ్డకు వేసి తగిలించెడు పట్టెలు. [నాగవాసములు.
గొత్తిమ్రొలలు. బ. గొత్తికట్టులకు వేసెడి
గొత్తియడ్డ గొత్తికి పండ్లుతగిలించెడియడ్డ.
గొత్తియడ్డపట్టె. నాగలు పైనవేసి గొత్తి పండ్ల మొలలకుఁ గట్టునది.
గొట్టియ. గొట్టె.
గొఱ్ఱు. ముప్పదిరెండు కుంటల కొలఁది; దున్నిన పొలముమీఁద దున్నెడు యంత్రము.
గొఱ్ఱె. మేషము; మేషి.
గొఱ్ఱెనుచ్చు. గొఱ్ఱెవెంట్రుకలు.
గొల. పండ్ల, కాయల గెల.
గొలక. కలకలధ్వని. బ. తాటిచన్నులు
గొలకు. నీరాదుల కలకలధ్వని [శబ్దము.
గొలగొల. కలకలధ్వని; ధ్వన్యనుకరణము;
గొలిమిడి. కోకిలాక్షము, ఇక్షురకము†.
గొలివె. తృణవిశేషము. బ. తృణధాన్య విశేషము.
గొలుగు. గొనుగు, పీలువు†.
గొలుసు. చేత ధరించెడి యొక సొమ్ము; ఏనుఁగుకాలుగట్టెడు నిగళము; సంకెల; తీగెలతో అల్లినది; పురుషులు కంఠమందు ధరించునట్టి బంగారపు గొలుసు.
గొలుసుకట్టు } విడివిడిగా లేక గొలుసు
గొలుసుమోడి } వలె నొకటితో నొకటి పెనఁగొన్న వ్రాలు.
గొల్మిడి. గొలిమిడి.
గొల్ల. ద్వారపాలకుఁడు; ధనపాలుఁడు, పశువులను మేపియు పాలు పెరుఁగు అమ్మియు జీవించెడు (గోపాలక) జాతి.
గొల్లఁడు. గొల్లవాఁడు, గోపాలకుఁడు.
గొల్లకి(కీ)లారి. గొల్లఁడు.
గొల్లజిడ్డు. కూలిక†.
గొల్లత(ది). గోపిక, గోపాలస్త్రీ.
గొల్లదొందు. మత్స్యవిశేషము.
గొల్లపల్లె. ఘోషము.
గొల్లమాట. గ్రామ్యోక్తి.
గొల్లవాఁడు. గోపాలకుఁడు, ఆవులు గేదలు కాయువాఁడు; వైశ్య స్త్రీ శూద్రజాతుఁడు; పాలు పెరుగు అమ్మెడి నాలుగు వర్ణములను మోసెడి వృత్తి గలవాఁడు.
గొల్లము. లోఁతుగల పల్లము.
గొల్లియున గొల్లెన. గుడారము.
గొల్లు. కలకలధ్వని, కోలాహలము.
గొల్లెత. గొల్లత.
గొల్లెన. చిన్నడేరా, గుడారము.
గొల్లెనబండి. గాడీ.
గొవరు. తాపము.
గొవరువోవు. అ. క్రి. తపించు.
గొహారు. ఉపద్రవము.
గొష్ఠి. గానము; క్రీడ. [చునది.
గొళ్లెము. గొండెము, తలుపుబైట బంధిం

## గో

గో. అవ్య. చూపుటయందు వచ్చును.
గోండుఁడు. సం. పామరజాతివాఁడు. విణ. ఉబుకుడుబొడ్డువాఁడు. [కూయు.
గోండ్రించు. అ.క్రి. పులికూయు; ఎలుఁగు
గోండ్రిలు(ల్లు). అ. క్రి. పులికూయు.
గోండ్రు. అంగలార్పుటయందగు ధ్వన్యనుకరణము.
గోండ్రుకప్ప. పెద్దకప్ప.
గోందు. హిం. తుమ్మజిగురు.
గోఁకు. స.క్రి. గీఁకు, గీఱు, గోళ్లనుగోఁకు.
గోఁకుడు. పాలు కాఁచినప్పుడడుగు నంటి కొనిన దాని సత్వము.
గోఁకుడుపాలు. దోఁకుడుపాలు.
గోఁగడి. పక్షివిశేషము.
గోఁగు. కర్ణికారము†. రూ. గోను.
గోఁగుట. కోగట, ముండనము.
గోఁగునారపట్టా. గోగునారచేత చేసినగోను
గోఁగువిత్తులు. బ. కర్ణికారబీజములు.
గోఁచి. కౌపీనము.
గోఁచికట్టు బ్రహ్మచారి.
గోఁచికాఁడు. బ్రహ్మచారి. విణ. నిర్ధనుఁడు
గోఁచిబాఁపఁడు. బ్రహ్మచారి.
గోఁజాట. గోజాడుట.
గోఁజాడు. స.క్రి. పీడించి యడుగు.
గోఁజె. గోఁజాట; గోండు. స.క్రి. గోఁజాడు
గోఁటు. కోకయంచున చేర్చికుట్టెడుసన్నని.

పతిగపట్టె; రవికలమీఁద వేయునది; ఒయ్యారము; రేఖ; సువర్ణకటకభేదము. బ. గోఁట్లు.
గోఁటుగత్తె. విణ. ఒయ్యారము గలది.
గోఁటుకాఁడు. విణ ఒయ్యారము గల వాఁడు.
గోఁదు. బందన, గొందు.
గోఁదురు. పెద్దకప్ప. రూ. గోఁదురుకప్ప
గోకంటకము. సం. పల్లేరు†; ఏనుఁగు పల్లేరు†; గోవులకొరిసె.
గోకర్ణము. సం. కడితిమృగము; జాత్త; కంచరగాడిద; పాము.
గోకర్ణి సం. చాఁగ†.
గోకర్ణుఁడు. సం. ప్రమథగణవిశేషము.
గోకిలము. సం. రోఁకలి; నాఁగలి.
గోకులము. సం. ఆవులమంద.
గోకులికము. సం, అడుసునఁబడిన యెద్దు.
గోక్షురకము. సం. పల్లేరు†; ఏనుఁగుపల్లేరు.
గోగంధనము సం. ఎదురుగాలి.
గోగ్రంథి. సం. పసుల కొట్టము; ఏఱు పిడక; పెండ†.
గోచరము. సం. ఇంద్రియముల కగపడు నది; ఇంద్రియార్థము, విషయము.
గోచరించు. సం. అ క్రి. అగపడు. ప్రే. అగపఱచు.
గోచారము. సం. సూర్యాదిగ్రహముల యొక్క మేషాదిరాసులలో సంచారము.
గోజిహ్వ. సం. ఎద్దునాలుకచెట్టు, బెండ.
గోటదొర్లుడుకాయ. బాలక్రీడావిశేషము.
గోటరింపు. వ్యాఘ్రధ్వని.
గోటాపన. పక్షియీఁక; విజృంభణము.
గోటినాటులు }
గోటినొక్కులు } బ. నఖక్షతములు.
గోటిమొన. నఖాగ్రము.
గోడ. కుడ్యము.
గోడకాలు. కరగోడ.
గోడగము. బాధాకరము, దుఃఖకరము.
గోడగించు. అ. క్రి మాటాడు; శబ్దించు. స. క్రి. తిరస్కరించు.
గోడచేరుపు. విణ. జడుఁడు.
గోడదొల్కులప్రోడ. ఎలుక.
గోడపురుగు. నల్లి, మత్కుణము.
గోడము. గుడెము.
గోడవాదము. యుద్ధము.
గోడా. గుఱ్ఱము, ఘోటకము.
గోడాడు అ. క్రి. దుఃఖించు.
గోడి. అణఁగుడు; వంపు.
గోడిగ(గె). ఆఁడుగుఱ్ఱము, ఘోటిక.
గోడిపట్టెలు బాలక్రీడావిశేషము.
గోడిపెట్టు నెత్తిమీఁద కొట్టు దెబ్బ.
గోడివడు. అ. క్రి. అణఁగు; వంపగు.
గోడివెట్టు. స. క్రి. వంచు.
గోడు. దుఃఖము; రోదనము. [కరణము.
గోడుగోడు. ఏడ్చుటయందగు ధ్వన్యను
గోడెము. కొండదొన నాశ్రయించి యుండెడు బోయపల్లె.
గోణము. గోవణము, కౌపీనము.
గోణముదారి. సన్న్యాసి.
గోణాము. కౌపీనము.
గోణి. ఎద్దు. సం. గోనె.
గోతము. జనుపనారసంచి; మల్లులు సాధనకొఱకు ఊక నించి యుంచుకొనెడు గోనె.
గోతముఁడు సం. ఒక ముని. [గోనెసంచి.
గోతాము. గోతము; దబ్బులు పోసికొనెడి
గోతి. ఆఁడుది. [బుడమ†.
గోతుంబ. సం. పిన్నపాఁపర†; పుచ్చ†;
గోత్ర. సం. నేల, భూమి; గోవుల గుంపు.
గోత్రభిత్తు }
గోత్రభిదుఁడు } సం. ఇంద్రుఁడు.
గోత్రము. సం. వంశము; పేరు; గొడుగు; అడవి; బలిమి; వరిమడి; కొండ. [వాఁడు
గోత్రుఁడు. సం. విణ. గోవులఁగాచు
గోద. ఎద్దు. సం. ఆండాళమ్మ, గోదాదేవి.
గోదము. సం. మస్తిష్కము, మెదడు.
గోదరి. చర్మకారుఁడు.
గోదారణము. సం. హలము.
గోదారి. వెన్నకాఁచిన మడ్డి.
గోదావరి. సం. ఒకనది.
గోదు. హిం. తుమ్మబిగురు.
గోదుమ. గోధూమము, సస్యవిశేషము. బ. ధాన్యవిశేషము. [విశేషము.
గోదుమపూసలు. బ. స్త్రీ కంఠ భూష

గోధ. సం. ఉడుము; అల్లెత్రాటిదెబ్బ తాఁకకుండుటకై యుడుముతోలుతోఁ గుట్టి చేతికిఁ దొడిగికొన్న కవచము.
గోధనము. సం. ఆవుల మంద.
గోధాపది. సం. చెప్పుతట్ట†.
గోధి. సం. నొసలు, నుదురు.
గోధిక. సం. ఉడుము; నీరుడుము.
గోధుహుఁడు. సం. గొల్లవాఁడు.
గోధూమఘరట్టుఁడు బిరుద వాచకము (తిరుగలిలో గోదుమలు విసిరినట్లు శత్రువులను నురుమాడువాఁడు).
గోధూమము. సం. గోదుమ†; నారదము†
గోధూమములు. సం. బ. యవలు.
గోనర్దము. సం. కయివడిము స్త్రీ†; బెగ్గురుపక్షి.
గోన(నా)నము. సం. కొండచిలువ.
గోనియ. గోనె.
గోను. గోఁగుచెట్టు.
గోనె అడ్డముగా నడుమఁగుట్టుపోసి ధాన్యము నించి యెద్దుమీఁద వేసెడు జనుపనారపట్టలసంచి; ఎద్దుమీఁదికి పట్టాలు కూర్చి కుట్టినది; ముత్తుము ధాన్యాదులు పట్టునది.
గోనెయెద్దు. ధాన్యపుగోనెలు మోసెడియెద్దు
గోనెసంచి. గోతము, పట్టాలుకుట్టిచేసినది.
గోనెపణము. పుఁటితో నేసిన పట్టాలు కుట్టి పరుచుకొనునది.
గోనెపరదా. అడ్డము కట్టెడి గోనె.
గోపతి. సం. ఆఁబోతు; స్వర్గాధిపతి, ఇంద్రుఁడు; రాజు; శివుఁడు; సూర్యుఁడు.
గోపనము. సం. దాఁచుట; కాపాడుట.
గోపము. సం. బోళము.
గోపానసి. సం. చూరుపట్టె, చూరుకమ్మి.
గోపాయితము. సం. విశ. కాపఁబడినది.
గోపాలుఁడు. సం. గొల్లవాఁడు; విష్ణువు; రాజు.
గోపి. సం. గొల్లది, మాసెన†.
గోపిక. సం. గొల్లది.
గోపీచందనము. సం. ఒకదినుసుసుద్దమన్ను.
గోపీరము. సం. ప్రభాతము, వేకువ.
గోపీథము. సం. సోమపానము; తీర్థము; కాపాడుట; నీటిదొన; ప్రభాతకాలము; నూతివద్దగాడి.
గోపు. దుష్టుఁడు.
గోపుఁడు. సం గొల్లవాఁడు; రాజు; గోవులకధిపతి; అనేకగ్రామాధికారి. విశ. రక్షించువాఁడు; దాఁచువాఁడు.
గోపుచ్ఛము. సం. కోఁతి; ఆవుతోఁక.
గోపురము. సం. గవను, పట్టణద్వారము; వాకిలి; కైవడిము స్త్రీ†. [దగినది.
గోప్యము. సం. విశ. దాఁచఁదగినది; కావఁ
గోప్యుఁడు. సం. ఊడిగపువాఁడు. విశ. కాపఁదగినవాఁడు.
గోమంతుఁడు సం. గోవులకొడయఁడు.
గోమయచ్ఛత్రము సం. కుక్కగొడుగు.
గోమయము. సం. పేఁడ; ఆవుపేఁడ.
గోమాయువు. సం. నక్క.
గోమారి. చెక్కపిడుఁజు, పశువులకుఁ బట్టెడి ఒక పురుగు.
గోమి. సం. గోవులకొడయఁడు; నక్క, విశ. గోవులు గలవాఁడు.
గోమించు స. క్రి. గోము చేయు.
గోమిని సం. లక్ష్మి. [గారవము.
గోము శ్రమమెఱుఁగనితనము; మృదువు;
గోముఖము. సం. అలుకుట, గోముఖాకారముగా ఇల్లు అలుకుట; మొసలి; వాద్యవిశేషము; సురంగవిశేషము.
గోమేదము. సం. గోమేదికము.
గోమేదికము. పసుపువన్నెగల రత్నము, నవరత్నములలో నొకటి.
గోమేధము. సం. ఒక యజ్ఞము.
గోయి. గర్తము. [తాంశము.
గోర. గోరువంక; కదళీకేసరాగ్రవృం
గోరంక / గోరంకి / గోరఁకి } శారికాఖగము.
గోరంకువు. సం. గోరువంక; దిసమొలవాఁడు; బట్టువాఁడు.
గోరంట. కురంటవృక్షము.
గోరంత స్వల్పపరిమాణము.
గోరఁట. కురంటకము†.
గోరక్షకుఁడు. సం. గోపాలకుఁడు.

గోరకము. సం. గోరక్షణము; రాజస్త్రీ సంరక్షణము; భరతశాస్త్రోపజీవనము
గోరక్షుఁడు. సం. క్షత్రియపురుష వైశ్య స్త్రీ జాతుఁడు, మాహిష్యుఁడు.
గోరగింత. భయంకరత్వము.
గోరచనము. గోరోచన.
గోరజము. గోరచనము.
గోరడము. అపహాస్యము.
గోరతనము. దాష్ట్యము.
గోరవ. కట్టిమోఁత.
గోరపడు. అ. క్రి. అసహ్యపడు.
గోరపన. అపవాదము.
గోరము. దేహముయొక్క అస్వాస్థ్యము; ఆపద; రోఁత. విణ రోఁతగలది; భయంకరము, ఘోరము.
గోరవంక. గోరంకి.
గోరసము. సం. ఆవుపాలు; ఆవుపెరుఁగు; ఆవుమజ్జిగ (చల్ల).
గోరి. హిం. కట్టిన సమాధి.
గోరింక. గోరఁకి, శారిక.
గోరించు. అ. క్రి. ఎగయు.ఉత్పతనమగు.
గోరింపు. ఎగపు; గర్వము.
గోరిక. సం గోరంకి
గోరీ. హిం. తురకల సమాధి.
గోరు. నఖము; తంతి మీటుటకు బంగారు చెందలగు వానితోఁజేసి ప్రేలికి జేసికొనెడు ప్రతినఖము; అరఁటిపువ్వు లోపలనుండు వస్తువిశేషము. విణ. అల్పము. [సాధనములు.
గోరుగండ్లు. బ. గోళ్లు మొదలైనవి తీయు
గోరుగల్లు. నఖనికృంతనము, (మంగలి గోళ్లుతీసెడి) యినుప సలాక.
గోరుగాలము. చేఁపలనుబట్టుటకు ఉక్కు కమ్మితో వంకరగాఁ జేసిన గాలము, బడిశము.
గోరుగొంది. గోరుగల్లు రూ. గోర్గొంది.
గోరుచిక్కుడు. చిన్నదినుసుచిక్కుడు†
గోరుచిరణము. గోటివరె కానయందు వంపు గల ఉలి. [ఒకదినుసుగడ్డ.
గోరుచుట్టు. గోటిచుట్టలేచెడు పుండు,
గోరుపథము. కంబళి.
గోరుపిల్లాడు } స. క్రి. పుట్టచెండాడు;
గోరుపులాడు } ఎగురవేయు.
గోరుముద్ద. గోటిమీఁదికితీసికొని పిల్లలకుఁ బెట్టు అన్నపుముద్ద.
గోరులు } బ. గోళ్లు.
గోర్లు }
గోరువంక. గోరంకి.
గోరువంకలు. బ. గోటిపాటులు
గోరువెచ్చ. ఇనుమంతకాఁకగు,మందోష్ణము.
గోరొత్తు. నఖక్షతము.
గోరోచన. సం. గోరోజనము.
గోరోజనము. ఆవులకడుపులోనుండి యెత్తెడి ఒకవస్తువు.
గోర్ధము.సం. (శిరస్సులోనుండెడి) మెదడు
గోర్పడము. ఏనుఁగుమీఁద పఱచెడి ఒక ఎఱ్ఱని కంబళి; కంబళి.
గోర్పిల్లాడు. గోరుపిల్లాడు.
గోర్మెపు. స. క్రి. గోరు మోపు.
గోర్వంక. గోరువంక. బ. గోటిపాటులు.
గోర్వెచ్చ. గోరువెచ్చ.
గోలజము. గోరోజనము; మృగవిశేషము.
గోలడము. అపహాస్యము.
గోల. కోలాహలము; గొప్పదియైన ఆర్త ధ్వని; ఉపశాఖ; స్త్రీ. విణ. ముగ్ధుఁడు; ముగ్ధస్త్రీ. సం. కాఁగు; గోదావరి; మణిసిల.
గోలకము. సం. కాఁగు; గోళీ.
గోలకొండ. ఒక పట్టణము. [పిట్ట.
గోలత్రిక. సం. ఆఁడుమంఁదపిచ్చుక, ఉవ్వ
గోలాంగూలము సం. కొండముచ్చు; కోఁతి.
గోలించు. స. క్రి. చమురుపోసి వేఁచు.
గోలియము. పెద్దబాన.
గోలిహము. సం. పెంకఁపుఁజెట్టు.
గోలీ. గోలకము, బాలురాడుకొను చిన్న తాతియుండ; తురకల సమాధి.
గోలు. పేము బొద్దునకు ప్రక్క చేర్పబడెడు సన్నని పేము బొద్దు. [ణము.
గోలుగోలు ఏడ్పుటయందగు ధ్వన్యనుకర
గోలురించు. అ. క్రి. (పులి) కూయు.
గోలె. నుండి, అరంభకాల కిశ్చయార్థ మందు వచ్చు విపాకము.

గోలెము. కటాహము; కాఁగు; నీళ్లు పోసెడి మంటిపాత్ర.
గోలోమి. సం. తెల్లగఱిక†; మరులుజెడ†; వస†; శేల గొలిమిడి†.
గోల్లోలు. రూ. గోలుగోలు.
గోవ గవయమృగము; యౌవనము. విణ. మనోజ్ఞము, అందము.
గోవందిని. సం. ప్రేంకణము†.
గోవణము. కౌపీనము. రూ గోణము.
గోవమొలత్రాడు. మగవాని మొలనూలు.
గోవావు. సాధువు కాని యావు.
గోవాళ్లు. బ. పడుచువాఁడు; విటుఁడు.
గోవిందగంతులు. మి. గోవింద గోవింద యని గంతులు వేయుట.
గోవిందద్వాదశి. సం. పుష్యనక్షత్రముతోఁ గూడిన ఫాల్గున శుద్ధ ద్వాదశి.
గోవిందములు. అల్లోనేరేళ్లు.
గోవిందుఁడు. సం. విష్ణువు, కృష్ణుఁడు; గోవులకొడయుఁడు; బృహస్పతి.
గోవిందభగవత్పాదులు. సం. శ్రీ శంకర భగవత్పాదుల గురువు.
గోవిట్టు. సం. గోమయము.
గోవు. సం. ఆవు; కన్ను; దిక్కు; బాణము; భూమి; వాక్కు; నీళ్లు; ఎద్దు; కిరణము; స్వర్గము; చంద్రుఁడు; వజ్రాయుధము.
గోవృషము. సం. ఆఁబోతు.
గోశాల. సం. పశువుల కొట్టము. [నము.
గోశీర్షము. సం. పసుపువన్నెగల చంద
గోశ్రేణి. సం. తంగేడు†
గోషా. హిం. అంతఃపురము.
గోషుపేషు పాగామీఁద సొగసుగా కట్టుకొనఁబడిన వస్త్రము.
గోష్ఠము. సం. పశువుల దొడ్డి, గోవుల మంద యుండు చోటు.
గోష్ఠశ్వుఁడు. సం. విణ. తానుండెడుచోట నుండుకొని పరులను ద్వేషించువాఁడు.
గోష్ఠి సం. సభ; పరస్పరసల్లాపము.
గోష్పదము. సం. గోవుపాదము; గోవు యొక్క అడుగుకొలఁది; గోవు గొరిసె యిడిన గుంట; గోవులు తిరిగెడిచోటు.
గోసంఖ్యుఁడు. సం. గొల్లవాఁడు.
గోసంగి. మాలవాఁడు. [భేదము.
గోసంగివాండ్లు. బ. మాదిగవాండ్లలో
గోసఁగి. మాలవాఁడు.
గోసడుచు. స. క్రి. నిందించు.
గోసన. చాటించుట, ఘోషణ.
గోసము. సం. బోళము, వేకువ.
గోసర్గము. సం. ప్రభాతము; వేకువ.
గోసాయి. గోస్వామి, చైతన్యమత మవలంబించిన సన్న్యాసి.
గోసు. అపదూఱు; దూఱు; దోషము.
గోసున. చాటించుట.
గోస్తనము. పరి. నలువది పూసల సరము.
గోస్తని. సం. ద్రాక్ష†.
గోస్వామి. సం. గోవుల కొడయుఁడు; (నాట్య పరిభాషయందు) ఇతర రాజు యొక్క కొడుకు; గోసాయి. [వాఁడు.
గోహత్యగాఁడు మి. విణ. గోహత్య చేసిన
గోహరి. సం. పరాక్రమము.
గోళకుఁడు. సం. విధవకు ఱంకుమగని యందు పుట్టిన కొడుకు.
గోళము. సం మండలము; ఉండ; బొక్క.
గోళి. కూరాకు దినుసు.
గోళులు. బ. నఖములు. [షము.
గోళ్ళకుతికంటు. స్త్రీ కంఠభూషా విశే
గోళ్ళగొండి. తృణవిశేషము. బ. తృణధాన్య విశేషము.
గోళ్ళు. బ. నఖములు.

## గౌ

గౌండ్లవాఁడు. రూ. గవుండ్లవాఁడు.
గౌఁడు. సారా యమ్ము వాఁడు; కాఁపు వారి పట్టపుపేరు. [కర్త.
గౌడపాదులు. సం. మాండూక్యకారికా
గౌడము. సం. ఒక దేశము.
గౌడలి. వృద్ధాంగన.
గౌడసరము. స్త్రీ భూషావిశేషము.
గౌడి. సం. పద్యములయొక్క యొక రీతి.
గౌడిగెదె. ఒకజాతి గేదె.
గౌణము. సం. విణ. అముఖ్యము.
గౌతమి. సం. గోదావరి, నదీవిశేషము.
గౌతముఁడు. సం. ఒక ముని; జినుఁడు.

గౌద. చెంప, గవుద.
గౌధారము } సం. ఉడుముయొక్క పిల్ల.
గౌధేయము } రూ. గౌధేరము.
గౌపుచ్ఛికము. సం. సంగడి; ఏఱుదాఁటు నది. విణ. గోపుచ్ఛముచేత కొనఁబడినది; గోపుచ్ఛముచేత దాఁటించునది.
గౌర. చేహాగ, వర్తకుఁడు.
గౌరము. సం. అరుణము; తెల్లావలు; తెలుపు; పచ్చన; పాటలవర్ణము. విణ ఎఱ్ఱనిది; తెల్లనిది; పసుపుపచ్చనిది; స్వచ్ఛమయినది. [వినయము.
గౌరవము. సం. గొప్పతనము; గురుత్వము;
గౌరవించు. సం. స. క్రి. గొప్పపఱచు.
గౌరి. సం. పార్వతి; సమర్తాదని కన్యక; పదియేండ్ల కన్యక.
గౌరికుంకుమలు బ ధాన్యవిశేషము.
గౌరిగనయము. మి. వస్త్రవిశేషము.
గౌరీకుంకుమలు. సం.బ వడ్లలో భేదము.
గౌరిపాషాణము సం. పాషాణములలో భేదము. [కాళియ; గృహగోధిక.
గౌరు. పార్వతి; కపటము; ఏనుఁగు;
గౌరుఁడు. సం. చంద్రుఁడు.
గౌర్నరు. ఇం. గవర్నరు.
గౌలు. దుర్గంధము; గంధము
గౌలేయకము. సం. కారపోఁక†.
గౌష్ఠీనము. సం. అంతకుముందు గోవుల మంద యున్నచోటు.
గౌసెన. వీణె మొదలగువానిమీఁదిరొబ్బు.
గౌళదేశము.సం. 56 దేశములలోనొకటి
గౌళి. శకునములు చెప్పెడు బల్లి.

## గ్ర

గ్రంత. కందరము. [లయము.
గ్రంథకుటి. సం వ్రాసెడి గది; గ్రంథా
గ్రంథనము. సం. రచన.
గ్రంథము. సం. శాస్త్రము; కావ్యము; ముప్పదిరెండక్షరముల శ్లోకము;ధనము.
గ్రంథి. సం. కంతి; కణుపు; ముడి; గండి వనము†.
గ్రంథిక. సం. కట్లతీఁగ.
గ్రంధికము. సం. పిప్పలివేరు; గండి వనము†; గుగ్గిలపుఁజెట్టు; వెణుతురు†.
గ్రంధికుఁడు. సం. జ్యోస్యుఁడు; యుధిష్ఠిరుని కడగొట్టు తమ్ముఁడు.
గ్రంధితము. సం. విణ. కూర్పఁబడినది.
గ్రంథిపర్ణము. సం. గండివనము†; పచ్చాకు†; మాచిపత్రి†.
గ్రంధిపొత్తు. సం. లొట్టిపిట్ట.
గ్రంధిలము. సం. ములువెలఁగ†; వెణుతురు† విణ. గనుపులు గలది.
గ్రందె దారబందము మొదలగువాని నిలువలయందు బిగఁగొట్టిన చీలలకు తగిలించెడి తలుపులయందలి యినుప పట్టె.
గ్రక్కతిల్లు. అ. క్రి. బెదరు.
గ్రక్కదలు అ. క్రి. మిక్కిలి కదలు.
గ్రక్క(కు్క)న. ద్ర.క్రి. విణ. శీఘ్రముగ.
గ్రగ్గులకాఁడు. పలాయితుఁడు; భయక్రాంతుఁడు.
గ్రచ్చ. కాలపత్రి†.
గ్రచ్చకాయలు. బాలక్రీడావిశేషము.
గ్రచ్చు. విణ. గ్రస్తము,వర్ణలోపముగాని పదలోపముగాని కలిగినది (మాట).
గ్రథనము. సం. కూర్పు,గద్యపద్యాదులు కూర్చుట; పుష్పాదులు గ్రుచ్చుట.
గ్రథితము. సం. విణ. కూర్పఁబడినది; గ్రువ్వఁబడినది.
గ్రద్ద. గృధ్రము, గద్ద.
గ్రద్దగోరు. చోరసాధనవిశేషము.
గ్రద్దన. ద్ర. క్రి విణ. శీఘ్రముగా.
గ్రద్దముక్కువాఁడు. గద్దముక్కువాఁడు.
గ్రమ్మన. ద్ర. క్రి. విణ. శీఘ్రముగా.
గ్రసించు } సం. స. క్రి. కప్పు; తిను;
గ్రసియించు } మింగు; లోఁగొను.
గ్రసిష్ణువు. సం. విణ. తినువాఁడు; మ్రింగువాఁడు. [మ్రింగబడినది; గ్రచ్చు.
గ్రస్తము. సం. విణ. తినఁబడినది;
గ్రస్తు. ఇంటికాఁపు, గృహస్థు.
గ్రహచారము. సం. గ్రహములయొక్క తిరుగుదల; ఒకానొకయవస్థ.
గ్రహణము. సం. రాహువు సూర్యచంద్రులను బట్టుట; పుచ్చుకొనుట, గ్రహిం

చుట; ఆదరించుట; చెఱపడిన ప్రాణి; చేయి; బుద్ధి, జ్ఞానము.
గ్రహణి. సం. అతిసారరోగము.
గ్రహపతి. సం. సూర్యుఁడు.
గ్రహము. సం. సూర్యాది; గ్రహించుట; అనుగ్రహము; చెఱ; రాహువు సూర్య చంద్రులను బట్టుట; పిశాచము, పూతనాది; ఊర్ధ్వాకారమైన యజ్ఞపాత్ర విశేషము; యుద్ధప్రయత్నము; రాహువు. [వాఁడు.
గ్రహయాళువు. సం. విణ. గ్రహించు
గ్రహరాజు. సం. సూర్యుఁడు; చంద్రుఁడు; బృహస్పతి.
గ్రహించు. సం. స. క్రి. పుచ్చుకొను; తెలిసికొను; రూ. గ్రహియించు.
గ్రహిళుఁడు. సం. విణ. గ్రహించువాఁడు.
గ్రహీత. సం. విణ. గ్రహించువాఁడు.
గ్రహీనుఁడు. సం. విణ. గాలి సోఁకినవాఁడు.

## గ్రా

గ్రాంథికము. సం. విణ. గ్రంథమునది.
గ్రాంజే. ఒకానొకచెట్టు.
గ్రాద. కదుము.
గ్రామటిక. సం. పల్లె, కుగ్రామము.
గ్రామణి. సం. మంగలి. విణ అధికారి, గ్రామాధిపతి; ముఖ్యుఁడు.
గ్రామత. సం. గ్రామముల సమూహము.
గ్రామతక్షుఁడు. సం. గ్రామమున కధీనుఁడైన వడ్లంగి.
గ్రామదేవత. ఊరిని రక్షించు శక్తి.
గ్రామధానము. సం. పాలెము.
గ్రామము. ఊరు; పల్లెటూరు; షడ్జాది స్వరము; సమూహము.
గ్రామసింహము. సం కుక్క.
గ్రామసూకరము. సం. ఊరఁబంది.
గ్రామాంతము. సం. మాలపల్లె.
గ్రామిణి. సం. నీలిచెట్టు; వేశ్య. విణ. ఊరిది. [తము.
గ్రామ్యధర్మము. సం. సంగమము; సుర
గ్రామ్యము. సం. ఒక అర్థదోషము; ఒక శబ్దదోషము; రతిబంధభేదము. విణ. అసభ్యమైనది (మాట); పామరము; గ్రామమందు పుట్టినది.
గ్రావము. సం. పర్వతము; ఱాయి.
గ్రానము. కబళము. [నది.
గ్రాహకము. సం. డేగ. విణ. గ్రహించు
గ్రాహము. సం. గ్రహించుట; చెఱ; సొగడు, ఒకనీటిపాము; మొసలి; పంది.
గ్రాహి. స. వెలఁగ †.
గ్రాహ్యము సం. విణ. గ్రహింపఁదగినది.

## గ్రి

గ్రిక్కిర. ఓకర.

## గ్రీ

గ్రీటు. బలవంతము.
గ్రీవ సం. కంఠము; మెడ; మెడనరము.
గ్రీవము. సం. కిరణము.
గ్రీవాదఘ్నము. సం. విణ. కుత్తుకబంటి.
గ్రీష్మము సం. ఎండవేఁడిమి; వేసంగి, గ్రీష్మఋతువు.

## గ్రు

గ్రుక్క. మ్రింగుట; ఊపిరి; నోటినిండుగా, నోరెఁడు; కుంభకము, ఊపిరిపట్టుట.
గ్రుక్కగొను. స. క్రి. మ్రింగు, కబళించు.
గ్రుక్కలుమ్రింగు. అ. క్రి. అపేక్షపడు; సంకోచించు.
గ్రుక్కిలి. గ్రుక్క.
గ్రుక్కిళ్లుమ్రింగు. గ్రుక్కలు మ్రింగు.
గ్రుక్కుమిక్కను, గ్రుక్కుమిక్కుమను } అ. క్రి. మాటాడ నోరెత్తు.
గ్రుక్కెఁడు. నోరెఁడు.
గ్రుచ్చికౌఁగిలించు. స. క్రి చిక్కఁబట్టి ఆలింగనము చేయు.
గ్రుచ్చు. అ. క్రి. నాటు; కౌఁగిలించు. ప్రే. నాటించు; తూర్చు.
గ్రుడ్డి. విణ. అంధకుఁడు; అంధభావము
గుడ్డింగిలాయి. ఇంగిలాయిభేదము.

గ్రుడ్డికామంచి. గొడుగుగడ్డి
గ్రుడ్డికొక్కులాయి. లోయష్టికము
గ్రుడ్డివాటు. దైవికము.
గ్రుడ్డు. గుడ్డితనము; కనుగ్రుడ్డు; పక్షి మొదలగువాని అండము.
గ్రుడ్డుకానుపు. అండజము, పక్షి;సర్పము.
గ్రుడ్లగూబ. ఘూకము. [పొడుచు.
గ్రుద్దు. పిడికిటిపోటు. స. క్రి. పిడికిటితో
గ్రుద్దులాట. గ్రుద్దులాడుట, నియుద్ధము.
గ్రుద్దులాడు. అ క్రి ఒకరినొకరు గ్రుద్దుచు పోట్లాడు.
గ్రువ్వకరి. గువ్వలగుంపు.

## గ్రే

గ్రేటు. గద్గదకంఠసాధుధ్వని.
గ్రేవి. పరిహాసము, అపహాస్యము.

## గ్రై

గ్రైవము. సం. మెడనుగట్టెడి త్రాడు.
గ్రైవేయకము. సం. మెడను బెట్టెడు సొమ్ము స్త్రీలుకంఠమునధరించెడితీఁగె, సాను మొ.
గ్రైవేయము. సం. గ్రైవము; గ్రైవేయకము

## గ్రొ

గ్రొచ్చు. గుద్దలి మొదలగువానితో పల్లము చేయు; త్రవ్వు.
గ్రొప్పించు. ప్రే. త్రవ్వించు.
గ్రొయ్యి. అ. క్రి. పల్లము పడు.

## గ్రో

గ్రోవులు. భూషణవిశేషము.

## గ్ల

గ్లహము. సం. పందెము; జూదమునందలి పందెము.

## గ్లా

గ్లాని. సం. శ్రమ, బడలిక, శ్రమముచేతఁ గలిగిన దౌర్బల్యము; పీడ; రోగాదుల చేతఁగలుగు అలపు.
గ్లానుఁడు. సం. విణ. తెవులుగొంటు.
గ్లాసు. ఇం. అద్దము.
గ్లాస్నువు. సం. విణ తెవులుగొంటు.

## గ్లౌ

గ్లౌ. సం. చంద్రుడు.

## ఘ

ఘంట. సం. గంట, కాలపరిమాణవిశేషము; రాగవిశేషము; మొక్కుపుఁజెట్టు; వాయించెడిగంట.
ఘంటాపథము. సం. పదిబారలు వెడల్పుగల రాజమార్గము; మల్లినాథకృతమగు కిరాతార్జునీయవ్యాఖ్య.
ఘంటారవ. సం. గిలగిచ్చ†. [ఘటనము.
ఘట. సం. సమూహము; ఏనుఁగులగుంపు;
ఘటము. సం. ఎళనీరుకాయ; కుండ; ఏనుఁగుకుంభస్థలము; శిఖరము; పాదునుయ్యి; ఊపిరి లోనికిఁదీసి నిలుపుట.
ఘటకుఁడు. సం విణ. ఘటిల్లఁజేయువాఁడు. [యింతి.
ఘటదాసి. సం. విటీవిటులను తార్చెడి
ఘటన. సం. కూర్పు, కూర్చుట.
ఘటయంత్రము. సం. నూతి గిరక.
ఘటయోని. సం. కుంభసంభవుఁడు.
ఘటశాని. సం. తార్కికుఁడు.
ఘటి సం. చిన్నకుండ.
ఘటించు } సం. స. క్రి. కూర్చు;
ఘటియించు } పొందించు.
ఘటిక. సం. గడియ; ఇరువదినాలుగు నిమిషముల కాలము; గడెమ్రాను.
ఘటిల్లు. సం అ. క్రి. కలుగు; సమకూరు; పొందు.
ఘటీకారము. సం. గడియారము.
ఘటీకారుఁడు. సం. కుమ్మరవాఁడు.
ఘటీయంత్రము. సం. ఏతము, నీళ్లు చేఁదెడు రాట్నము; నూతిమీఁదగిరక.
ఘట్టన. సం. గట్టించుట.
ఘట్టము. సం. తీరము; సుంకము కొందరైనవి తీయుచోటు; వనగిరిప్రాయదేశము; స్థానము; పరిస్థితి.

ఘట్టితము. సం. విణ. గట్టింపఁబడినది.
ఘనంపఱచు. మి. స. క్రి. స్థిరపఱచు; గొప్పసేయు.
ఘనము. సం. నృత్యాదిమధ్యమానము; కంచుతాళము మొదలగు వాద్యము; నడిమిపెరుగు; తుంగముస్తె †; దిటవు; మబ్బు, మేఘము; దట్టన, తఱచు; గొప్ప; విరివి; సమ్మెట. విణ. దట్టమైనది; దిటవుగలది.
ఘనరసము. సం. మునగచెట్టు; నీళ్లు; కర్పూరము; గులిక; వెట్టుబంక; మజ్జిగ; చాఁగ†. విణ. దట్టమైనది.
ఘనశ్రేణి. సం. భూమి.
ఘనసారతరువు. సం. కర్పూరపగఁటి†.
ఘనసారము. సం. కర్పూరము.
ఘనాఘనము. సం. వర్షించెడి మేఘము; హింసించెడి మదపుటేనుఁగు.
ఘనాఘనుఁడు. సం. ఇంద్రుఁడు.
ఘనాత్యయము. సం. శరత్కాలము.
ఘనీభవించు. సం. అ. క్రి. ముద్దకట్టు, గడ్డకట్టు. [మేఘుఁడు.
ఘనుఁడు. సం. విణ. గొప్పవాఁడు;
ఘనోపలము. సం. వడగల్లు.
ఘరట్టము. సం. తిరుగలి, తిరుగల్లు.
ఘర్ఘరము. సం. గుడ్లగూఁబ; కొండవాగి; వాకిలి; కడుపులో ధ్వని.
ఘర్ఘరి. సం. చిఱుగంట; వీణావిశేషము; స్వరభేదము.
ఘర్ఘరీకము. సం. గుడ్లగూఁబ.
ఘర్మము. సం. ఎండ; చెమట; ఏనుఁగు హృదయమునందలి మదము; వేఁడిమి; వేసంగికాలము; ఎండవేఁడిమి.
ఘర్షణము. సం. ఒరయిక.
ఘర్షణాలము. సం. పాత్రము.
ఘర్షించు. సం. క్రి. రాయిడిచేయు.
ఘస్మరుఁడు. సం. విణ. తిండిపోఁతు; చంపినవాఁడు.
ఘస్రము. సం. దినము.విణ.నొప్పించునది.

## ఘా

ఘాంటికుఁడు. సం. వేకువను రాజులనిద్ర మేల్కొలిపెడువాఁడు.
ఘాట. సం. పెడతల. [యము.
ఘాటు. ఇం. సంరక్షక భటుల సముదా
ఘాతకుఁడు. సం. విణ. చంపువాఁడు.
ఘాతము. సం. దెబ్బ; బాణము.
ఘాతించు. సం. స. క్రి. చంపు.
ఘాతిని. సం. విణ. చంపునట్టి స్త్రీ.
ఘాతుకుఁడు. సం. విణ. చంపువాఁడు; నొప్పించువాఁడు. [గారె.
ఘారిక. సం. అప్పము, భక్ష్యవిశేషము,
ఘాసము. సం. లేఁతపచ్చిక, గడ్డి.

## ఘి

ఘిరాయించు. హిం. స. క్రి. చుట్టడించు.

## ఘీ

ఘీంకారము. సం. ఏనుఁగు గీఁక.
ఘీంకృతి. సం. ఘీంకారము.

## ఘు

ఘుటము. సం. చీలమండ.
ఘుటి. సం. మడమ.
ఘుటిక. సం. కాలిగుత్తి, చీలమండ; ఉండ; బద్ధమయిన పాదరసపు ఉండ.
ఘుణము. సం. మ్రానతొలుచు పురుగు, నుసిపురుగు.
ఘుణాక్షరన్యాయము. సం. మ్రానియందు నుసిపురుగు తొలువఁగా నేర్పడిన యక్షరముయొక్క న్యాయము.
ఘుర్ఘురము. సం. అడవిపంది కూఁత.
ఘుర్ఘురించు. సం. అ. క్రి. (పంది)కూయు.
ఘుర్మురము. సం. కుమ్మరపురుగు.
ఘుష్టము. సం. విణ. చాటింపఁబడ్డది.
ఘుసృణజలము. సం. కాశ్మీరనీరము.
ఘుసృణము. సం. కుంకుమపువ్వు.

## ఘూ

ఘూకము. సం. గుడ్లగూబ.
ఘూర్జరము. సం. ఒకానొక దేశము.
ఘూర్ణనము } సం. తిరుగుడు, తిరుగుట,
ఘూర్ణి } గిరగిర-తిరుగుట.
ఘూర్ణితము. సం. విణ. తిరుగుడుపడినది; కూరుకుపాటు పడినది; త్రిప్పఁబడ్డది.
ఘూర్ణిల్లు. సం. అ. క్రి. తిరుగుడుపడు: మ్రోఁగు.

## ఘృ

ఘృణ. సం. దయ, కనికరము; రోఁత.
ఘృణి. సం. కిరణము.
ఘృతకోశాతకి. సం. చేఁతిబీఱ†
ఘృతము. సం. నెయ్యి; నీరు. విణ. వెలిఁగినది.
ఘృతస్పృక్కు. } సం. అగ్ని,
ఘృతస్పృశుఁడు. } అగ్నిహోత్రుఁడు.
ఘృతాచి. సం ఒక దేవతావేశ్య.
ఘృతేళిక. సం. ఎఱ్ఱచీమ.
ఘృతోదము. సం. నేతిసముద్రము.
ఘృష్టి. సం. పాఁచితీఁగ; పోటి; రాయిడి; కిరణము; పంది.

## ఘో

ఘోంట. సం. పోఁక†; రేఁగు†.
ఘోటకము. సం. గుఱ్ఱము.
ఘోటజటి. సం. గొట్టెచెట్టు.
ఘోటము. సం. గుఱ్ఱము.
ఘోటి } సం. ఆఁడుగుఱ్ఱము.
ఘోటిక. }
ఘోట్టాణము. సం. గుఱ్ఱము; ఒకానొక దేశము.
ఘోణ. సం నాసిక, ముక్కు.
ఘోణి. సం, ఏనికదోము; పంది.
ఘోర. సం. గుఱ్ఱపుముక్కు.
ఘోరదర్శనము. సం. పెద్దపులి.
ఘోరము. సం. నక్క. విణ. భయంకరము.
ఘోరుఁడు. సం. శివుఁడు. విణ. భయంకరుఁడు.
ఘోలి. సం. గోళి, ఒకదినుసుకూరాకు.
ఘోష. సం. సదాప†; ధ్వని.
ఘోషకము. సం. చేఁతిబీఱ†.
ఘోషణ. సం. చాటించుట; చాటింపు.
ఘోషము. సం. గొల్లపల్లె; ఆవులమంద; ఉఱుము; కంచు; చేఁతిబీఱ†.
ఘోషవతి. సం వీణె; పార్వతివీణె.
ఘోషా. హిం. గోషా, రాణివాసము, స్త్రీలు పరులకు కనఁబడకుండుట.
ఘోషించు. సం. అ.క్రి. మ్రోయు స.క్రి ధ్వనిచేయు; చాటు.
ఘోషుఁడు. సం గొల్లవాఁడు.
ఘోళము సం. చల్ల.

## ఘ్రా

ఘ్రాణతర్పణము. సం. విణ. మంచివాసన గలది.
ఘ్రాణనము. సం. మూర్కొనుట, వాసన చూచుట.
ఘ్రాణము. సం. ముక్కు. విణ. మూర్కొనఁబడినది.
ఘ్రాణించు. సం. స. క్రి. ఆఘ్రాణించు.
ఘ్రాతము. సం. విణ. మూర్కొనఁబడినది.

---

## చ

చంతరము. సం తేరు; చెట్టు.
చంక్రమణము. సం. దాఁటుట.
చంగము. సం. విణ. నేర్పరి; చక్కనిది.
చంచ. సం. చాఁప; కసవుతోఁ జేసినబొమ్మ.
చంచరీకము. సం. తుమ్మెద.
చంచల. సం. మెఱపు; లక్ష్మి.
చంచలము. సం. గాలి; మందపిచ్చుక. విణ. చలించునది, కదలునది.

చంచలించు. సం. అ. క్రి. చలించు.
చంచలుఁడు. సం. విణ. కాముకుఁడు, చపలచిత్తుఁడు.
చంచుఁడు. సం. చెంచువాఁడు.? [చెట్టు.
చంచువు. సం. పక్షిముక్కు; ఆముదపు
చండ. సం. నల్లకచోరము†; బలురక్కసి†
చండకము. సం. వ్యాఘ్రము.
చండము. సం. చింతచెట్టు. విణ మిక్కిలి కోపముగలది; తీవ్రము.
చండాంశువు. సం. సూర్యుఁడు.
చండాతకము. సం. వేశ్యల చల్లడము, చేల్లాడము.
చండాతము. సం. గన్నేరు†.
చండాలుఁడు సం. మాలవాఁడు, బ్రాహ్మణస్త్రీ శూద్రజాతుఁడు; మలోత్సారణజీవి. రూ. చాండాలుఁడు.
చండి. సం. పార్వతి; కోపముగల స్త్రీ; మిక్కిలి ప్రేమగలస్త్రీ; చంపునట్టిస్త్రీ
చండించు. సం. అ. క్రి. మిక్కిలికోపించు స. క్రి. బ్రద్దలుచేయు.
చండిక. సం. పార్వతి; కోపముగల స్త్రీ.
చండిమ. సం. వాఁడిమి.
చండిలము. సం. వాస్తూకము†.
చండిలుఁడు. సం. మంగలి; శివుఁడు.
చండుఁడు. సం. ఒకరాక్షసుఁడు; యమకింకరుఁడు. విణ మిక్కిలికోపము గలవాఁడు; వాఁడిమిగలవాఁడు.
చందన. సం. మాయెన†. [గంధము†.
చందనము. సం. కుంకుమపువ్వు; మంచి
చందనాచలము } సం. మలయపర్వతము
చందనాలయము }
చంద్రకము. సం. నెమలిపురికన్ను.
చంద్రకాంతము. సం. కపటము; చలువ ఱాయి; చంద్రకాంతమణి.
చంద్రకి. సం. నెమలి; శివుఁడు.
చంద్రకితము. సం విణ. నెమలిపురికన్నులవంటి జాడగలది.
చంద్రగోళి. సం. వెన్నెల.
చంద్రచ్ఛందము. సం. వేయిపేటల ముత్యాలహారము.
చంద్రజ్యోతి. సం. పకలువత్తి.
చంద్రబాల. సం. పెద్దయేలకి†.
చంద్రబీజము. సం. వెండి.
చంద్రభాగ. సం. ఒకానొకయేఱు.
చంద్రము. సం. కర్పూరము; నీళ్లు; బంగారు; కంపిల్లము†
చంద్రముఁడు. సం. చంద్రుఁడు.
చంద్రవంకలు. మి. ధాన్యవిశేషము; గోటిగాటులు. [యిల్లు.
చంద్రశాల. సం. పైమేడ; వెన్నెల; మిద్దె
చంద్రశేఖరుఁడు. సం. శివుఁడు.
చంద్రసంజ్ఞము. సం. కర్పూరము.
చంద్రహాసము. సం. కత్తి; రావణుని కత్తి; కుబేరుని ఖడ్గము.
చంద్రాతపము. సం. వెన్నెల; మేలుకట్టు.
చంద్రాపీడుఁడు. సం. చంద్రశేఖరుఁడు.
చంద్రాలోకము. సం. వెన్నెల; ఒక అలంకారగ్రంథము.
చంద్రిక. సం. వెన్నెల; కుసుమపువ్వు.
చంద్రికవన్నె. మి. కౌసుంభ వస్త్రము.
చంద్రుఁడు. సం. చందమామ.
చంద్రోదయము. సం ఉల్లెడ, మేలుకట్టు; ఔషధవిశేషము.
చంపకము. సం. సంపెఁగ, సంపంగి†.
చంపువు. సం. గద్యపద్యములు గల కావ్యము.
చకారగుళ్ళు. బ. చీవాట్లు ఏక చకారగుడి. ("చీవాట్లు" లోని చకారమునకు గుడి యిచ్చినచో యగును)
చకితము. సం. భయము; నాయికకు దేని చేతనైనను ప్రియుని ఎదుట కలిగెడు భయసంభ్రమము.
చకితుఁడు. సం విణ. భయపడినవాఁడు.
చకోరకము } సం. వెన్నెలపులుఁగు.
చకోరము }
చకోరాశి. సం. వెన్నెల.
చక్రకారకము సం. పులిగోరు†.
చక్రడోల. సం. ఉంకులరాట్నము.
చక్రధరము. సం. సర్పము. [హితుఁడు.
చక్రధరుఁడు. సం. విష్ణువు; గ్రామపురో
చక్రపక్షము సం. హంస.
చక్రపాణి. సం. విష్ణువు.
చక్రబంధుఁడు. సం. సూర్యుఁడు.

చక్రమర్దనము. సం. తగిరసు†.
చక్రము. సం. ఆయుధవిశేషము; విష్ణు సుదర్శనము; గానుగు; జక్కువ, చక్రవాకము; బండికల్లు; గుంపు; దండు; రాష్ట్రము; గ్రామ పౌరోహిత్యము; కుమ్మరిసారె; నీటిసుడి; చిన్నవాగెము.
చక్రయాగము. సం. మధుపానగోష్ఠి; మండలార్చనము.
చక్రల. సం. వట్రువముస్తె†.
చక్రవర్తి. సం. రారాజు, సప్తద్వీపములు ఏలినరాజు.
చక్రవర్తికూర. వాస్తూకము†.
చక్రవర్తిని. సం. సార్వభౌమురాలు; కోరింద†.
చక్రవాకము. సం. జక్కువపక్షి.
చక్రవాళము. సం. చుట్టుఁగొండ; చక్రవాళపర్వతము; గుంపు; మండలము; గుండ్రనిది.
చక్రవృద్ధి. సం. వడ్డీకి వడ్డీ.
చక్రాంగము సం. జక్కువ; హంస.
చక్రాంగి. సం. ఆఁడుహంస; కటుకరోహిణి†.
చక్రాలత్రిప్పుడు.మి.బాలక్రీడావిశేషము.
చక్రి. సం. విష్ణువు; జక్కువ; పాము; రారాజు; కుమ్మరి.
చక్రీవంతము. సం. గార్దభము.
చక్షువు. సం. నేత్రము
చక్షుశ్శ్రవము. సం. కనువినికి, పాము.
చక్షుష్య. సం. కనుపాల; అండకత్తె.
చక్షుష్యము సం. పెంకలి†; పుండరీకము†. విణ. కంటికి హితమైనది.
చక్షుస్సు. సం. నేత్రము.
చటక. సం. ఆఁడుపిచ్చుక; ఆఁడుపిచ్చుక పిల్ల; పిప్పలివేరు.
చటకము. సం. ఊరఁబిచ్చుక.
చటకారి. ఈ దేశమునఁబుట్టిన ఆంగ్లేయ సంతతివాఁడు.
చటకాశిరము. సం. పిప్పలివేరు.
చటాకు.హిం. సేరులోపదునాఱవవంతు.
చటులము. సం. విణ. చంచలము, చలించునది.
చణకము. సం. సెనగ†

చణకములు. సం. బ. సెనగలు.
చఞ్చుఁడు. సం.విణ. నేర్పరి. [రంగము.
చతురంగము. సం చదరంగము; చదు
చతురంగుళము. సం. రేల†.
చతురంత. సం. భూమి.
చతురంతము. సం. పాలకీ.
చతురంతయానము. సం. పల్లకి.
చతురము. సం. గజశాల; అభినయహస్త విశేషము. విణ. నేర్పరి.
చతురశ్రము. సం. నాలుగుమూలలుకలది
చతురశ్రికము సం. ములువెలఁగ†.
చతురస్రము. సం. విణ. చదరము.
చతురాననుఁడు. సం. బ్రహ్మ, నలువ.
చతురిమ. సం. నేర్పరితనము.
చతురుఁడు. సం.విణ. నేర్పరి;సమర్థుఁడు.
చతురుపధాశుద్ధుఁడు. సం. విణ కామ రహితుఁడు.
చతుర్గతి. సం. తాఁబేలు.
చతుర్థము. సం. విణ నాలుగవది.
చతుర్థి. సం. చవితి. [దిగ్గజము.
చతుర్దంతము. సం. ఐరావతము, ఇంద్ర
చతుర్దశము. సం. విణ. పదునాలుగవది.
చతుర్దశి. సం. పక్షమునందు పదునాలవ తిథి, పదునాలుగుతంతులు గల వీణ, పరివాదిని. [మోక్షములు.
చతుర్భద్రము. సం. ధర్మార్థ కామ
చతుర్భుజుఁడు సం. విష్ణువు.
చతుర్ముఖుఁడు, సం. బ్రహ్మ. [ములు.
చతుర్వర్గము. సం. ధర్మార్థకామ మోక్ష
చతుర్విధకవిత. సం. విణ నాల్గు విధము లైన తెలుఁగు కవిత్వము. [లైనది.
చతుర్విధము. సం. విణ. నాలుగు విధము
చతుర్హాయణి. సం. నాలుగేండ్ల ఆవు.
చతుశ్శాల } సం. నాలుగిండ్ల బవంతి.
చతుశ్శాలము } [నాలుగు.
చతుష్కము. సం. చదుకము; చవిక,
చతుష్కి. సం. పెద్దకోనేఱు; దోమతెర; నాలుగు పేటలుగల హారము.
చతుష్టయము. సం. స. నాలుగు.
చతుష్పథము. సం. చదుకము, నాలుగు త్రోవలు కలసినదారి; మంచవిశేషము.
చతుష్పథుఁడు. సం. బ్రాహ్మణుఁడు.

చతుష్పదము. సం. ఒక కరణము, చతుష్పాత్తు; నాలుగుకాళ్ల జంతువు, చతుష్పాదము. [దము

ఝంగనడక(పు). కాలుచాచిపెట్టి నడచు నడక.
జంగపిల్లి. అడవిపిల్లి.
జంగము. జంగమువాఁడు; కులమక్కఱలేని శైవుఁడు.
ఝంగాళము. విణ. నిడువాలు.
ఝంగి. అగ్నిప్రసారణము.
ఝంగియ. ఒక దినుసుగజ్జె.

జంగిలి. గోసమూహము; పశుసమూహము; జంగిలిగమికాఁడు.?
జంగిలిగమికాఁడు. అల్పసేనాధిపతి.
జంగుపి(బి)ల్లి. అడవిపిల్లి.
జంగె. ఒక దినుసుగజ్జె.
జంజెడ. చీల; కొల్లు.
జంజా. గుంపు. [శ్రమ; ఆడంబరము.
జంజాటము. తగులము; సంసార వృద్ధి
జజాంవి(శి). రూ. జముదాడి.
జంట. జోడు, జత, ద్విత్వము, ద్ర. వెంట; సమీపమునకు.
జంటపిట్ట. చక్రవాకము.
జంటముక్కాలి. తుమ్మెద, షట్పదము.
జంటమోములదంట } అగ్ని దేవుడు,
జంటమోములవేలుపు } ద్విశీర్షుఁడు.
జంటరాసి. మిథునరాశి
జంటి } సరిగపట్టె,
జంటీ }
జంటు. అ. క్రి. జంటపండు. ?
జంత. విణ. ధూర్తురాలు.
జంతపట్టు. అ. క్రి. కలుపు తెగి వక్కఁగా పండుటకై పైరునడుమ దున్ను.
జంతక. జంతిక, పారసత్తు. [వ్రణము.
జంతికపుండు. అనేక రంధ్రములుగల
జంతికె. పారసత్తునువంటిడి యినుప పనిముట్టు.
జంతికెలు. బ. పారసత్తులు.
జంతె. ధూర్త స్త్రీ; కలుపుపోవునట్లు దున్ను పనిముట్టు.
జంత్రకాఁడు. సూత్రధారుఁడు.
జంతము. సూత్రము; సూత్రపుబొమ్మ.
జంఏయము. } జన్నిదము, యజ్ఞోప
జందెము. } వీతము.
జంపతి. ఇలునింపుట.
జంపము. రికాబుతగిలించెడి దారము మొ.
జంపాడు. అ. క్రి. కదలు.
జంపారు. అ క్రి. మందమగు.
జంపాలు. జోలపాట.
జంపు ఆలస్యము; ముత్యముమొదలగువాని వచ్చు(లేక) జాలరు; సన్నదనము. విణ. నిడివైనది; మల్లయుద్ధములోని మెలఁకువ.

జంపునడపు. స. క్రి. ఆలస్యముచేయు.
జంపులు. బ. చెంపసరులు.
జంపె. తాళభేదము(పదిమాత్రలకాలము)
జంబు. జమ్ము; జంబువు; తృణవిశేషము.
జంబుగూడ. జమ్ముతో గూడవలెనల్లినది.
జంబేరు. జంబూనది.
జక్కర. నది; ప్రవాహము.
జక్కరరాయఁడు. సముద్రుఁడు, సరిత్పతి
జక్కలించె. స. క్రి. గేలిసేయు.?
జక్కవ. చక్రవాకము.
జక్కవకవవివ్వు } చంద్రుఁడు.
జక్కవగొంగ }
జక్కవచెంటి. స్త్రీ విశేషము.
జక్కవలమేలు }
జక్కవలయంటు } సూర్యుఁడు.
జక్కవలతేఁడు }
జక్కి. గుజ్జము; తిరుగలి.
జక్కించె. అ. క్రి. కట్టుపడు.
జక్కిణి. ఒకదినుసుఆట; జాతివిశేషము; పేరంటాలు.
జక్కిని. కుబేరునిభార్య; పేరంటాలు.
జక్కినీఁడు. కుబేరుఁడు.
జక్కిమోరవేలుపు. కింపురుషుఁడు.
జక్కు. యక్షి.
జక్కులదొర } కుబేరుఁడు, యక్ష
జక్కులఱేఁడు } రాట్టు.
జక్కులఱేనిచెలి-కాఁడు. శివుఁడు.
జక్కులవాండ్రు. బ. కామేశ్వరని కొలుచు నొకజాతివారు.
జక్కులు. బ. యక్షులు; జక్షులవాండ్రు.
జక్కువ. రూ. జక్కవ. [రూపము.
జగ. విణ జగము శబ్దముయొక్క లుప్త
జగజంటు జగత్తులో ఎన్నికగన్న శూరుఁడు.
జగజంత. మాయలాఁడు; మాయలాఁడి.
జగజంపు. జంపు.
జగజంబు. అతిశయము.?
జగజెట్టి. బిరుదు వేసినజెట్టి.
జగడగొండి. విణ. కలహశీలుఁడు; కలహశీలురాలు.
జగడమాడు. అ. క్రి. కలహించు.

జగడము. కలహము; యుద్ధము..
జగడాలమారి. విణ. జగడగొండి.
జగడించు. అ. క్రి. కలహముచేయు; యుద్ధముచేయు.
జగతి. తిన్నె.
జగతిజోతులు. బ. కరదీపికావిశేషము.
జగము. జగత్తు; లోకము. విణ. పెద్ద.
జగముకన్ను. జగచ్చక్షువు, సూర్యుఁడు
జగముట్టము. లోకబాంధవుఁడు, సూర్యుఁడు.
జగముతల్లి. లోకమాత; లక్ష్మి; పార్వతి
జగములబుట్టించుజాణఁడు బ్రహ్మ; విశ్వస్రష్ట.
జగా. విణ. రూ జగ.
జగిలె. తిన్నె.
జగిలెఁడు } వడ్డకుఁడు,
జగిలెకాఁడు } తోడియల్లుఁడు.
జగ్గిలె. తిన్నె.
జగ్గు. తళతళ, ప్రకాశించుట యందగు ధ్వన్యనుకరణము.
జగ్గుగొడుగు. ఛత్రవిశేషము.
జజాయి. ఒకదినుసు ఫిరంగి.
జజ్జర వంచన. [జజ్జరకత్తె,
జజ్జరకత్తియ. విణ. వంచకురాలు, రూ.
జజ్జరకాఁడు వంచకుఁడు.
జజ్జు. మిక్కిలిచింపి; మణిదోషవిశేషము. విణ. మిక్కిలి చినిఁగినది.
జజ్జుకొను. అ. క్రి. బలహీనమగు.
జట్టి. పారావతభేదము; వెల; అమ్మకము; క్రయనిర్ణయము.
జట్టింగ. దొంగలలోభేదము.
జట్టికత్తియ. కొనియమ్మెడి స్త్రీ; కొనెడి స్త్రీ. రూ. జట్టికత్తె.
జట్టికాఁడు. విణ. కొని యమ్మువాఁడు; కొనువాఁడు; క్రయనిర్ణయము చేసికొన్న వాఁడు.
జట్టికొను. స. క్రి. వెలకుతీయు.
జట్టియిచ్చు. స. క్రి. అమ్ము.
జట్టు. జనసమూహము.
జడ. జట; ఒకటితో నొకటి యంటుకొన్న వెండ్రుకలచుట్ట; సింహము మొదలైన వాని మెడమీఁది వెండ్రుక; వెండ్రుకల అల్లిక, (అల్లిన) వేణి.
జడక. బొంత.
జడకట్టు. అ. క్రి. జడయగు.
జడగాఁడె. గంజాయిచెట్టు.
జడగొను. అ. క్రి. జడకట్టు.
జడదారి. జటి, జడలుధరించిన ఋషి; వానప్రస్థు
జడదారిచెలిబుగ్గ. దేవగంగ, జాహ్నవి.
జడదారియింటికోడి. ఇంద్రుఁడు.
జడను. ఆలస్యము, జడత.
జడనుపడు. అ. క్రి. మందమగు, బలహీనమై మందపడు.
జడప్రత్తి. కార్పాసభేదము.
జడబిళ్ల. ఆఁడువారి శిరోభూషణము.
జడముడి. గుండ్రముగా ముడిచిన జడల ముడి; కపర్దము. [ఈశానుఁడు.
జడముడిజంగము. కపర్ది, శివుఁడు,
జడలదారి. జడదారి.
జడలమెకము. కేసరి, సింహము.
జడి బాధ; వాన, వర్షము. విణ. నిరంతరము; తప్తలోహము.
జడిగొను. అ. క్రి. నిరంతరమగు; అతిశయించు. ప్రే. జడిగొలుపు.
జడితి. శీఘ్రము, ఝడితి.
జడిపించు. ప్రే. జడియఁజేయు.
జడియు. అ. క్రి. భయపడు; చలించు; తొలఁగు; మ్రోఁగు; వర్షించు; స. క్రి. కొట్టు; త్రోయు; నివారించు.
జడిసామి. వానదేవుఁడు, వర్షాధిదేవత, వరుణుఁడు.
జడుపు భయము; హింస.
జడ్డ. సంకటము. విణ. ఒకటితో నొకటి గూడినది (హల్లు).
జడ్డన. ద్ర. తటాలున. [గట్టెడిత్రాళ్లు.
జడ్డిగపుత్రాళ్లు. బ. గొట్టమును పిడుతకుఁ
జడ్డి. ఏదేనిఒకమోపు మోసికొనిపోయెడు కట్టె.
జడ్డిగపుకట్టలు బ. గొత్తిపట్టెలను జడ్డిగపు పిడుతను గ్రుచ్చిన గొట్టములు.
జడ్డిగము. పిడతకుమూడు గొట్టములమర్చి

విత్తుటకుపయోగించెడి యంత్రవిశేషము; మదము.
జేడ్డు జాడ్యము; తగులము; జోలి.
జడ్డుఁదనము. తగులము, కాంక్ష.
జడ్డుపడు. అ. క్రి. మందమగు.
జత జంట; జోడు; సామ్యము.
జతన. యత్నము.
జతనపడు. అ. క్రి. యత్నపడు.
జతనము. యత్నము; త్రిశక్తులలో రెండవది; ఉత్సాహము; ఉపాయము విణ పదిలము.
జతను. జతనము.
జతనుపడు. అ క్రి. యత్నపడు,సిద్ధమగు. ప్రే. జతనుపఱచు. [జతపడును.
జతపడు. అ. క్రి పరిపడు ; సిద్ధించు ప్రే.
జతి. గాన నాట్య యోగ్య శబ్ద సంతతి.
జతిగెలు. బ. ఎద్దుల మెడను తగిలించి కాఁడికిఁ గట్టెడు పట్టెడలు.
జత్తిగె. జడ్డిగము.
జద్దు. కఠిన హృదయత్వము. [పైరు
జనము. శణము, భంగ, ఒక విధమైన
జనుపనార. జనుమునుండి తీసిన నార.
జనుపనారపట్టా. జనుపనార పురితో నేసిన గోనె.
జనుపవిత్తులు. బ. శణబీజములు.
జనుము. రూ. జనము.
జన్న. భూజంబువు†. [శివుఁడు
జన్నంపు వేఁటకాఁడు. క్రతుధ్వంసి,
జన్నఁడు. ఒకానొక గుఱ్ఱపు పేరు.
జన్నవుఁజుక్క. మఘానక్షత్రము.
జన్నపుఁదిండి. క్రతుభుక్కు, వేలుపు.
జన్నపుగొంగ. క్రతుధ్వంసి, శివుఁడు.
జన్నపుటొజ్జ. ఋత్విక్కు.
జన్నపురిక్కనెల. మాఘమాసము.
జన్నము. యజ్ఞము.
జన్ని. సన్నిపాతము.
జన్నిగట్టు. బ్రహ్మ,యజ్ఞార్థములైన నియమముల నడపు బ్రాహ్మణుఁడు.
జన్నిదము. యజ్ఞోపవీతము
జన్నియ. దేవతాదుల నుద్దేశించియుంచిన వస్తువు; దేవతార్థము చేసిన నియమము; దేవతాదుల నుద్దేశించి యథేచ్ఛముగా విడిచిన గోవు (ఎద్దు); వ్రతము.
జన్నియపట్టు. స. క్రి. దేవతాదులను ఉద్దేశించి యేదేనొకవస్తువు నెత్తియుంచు.
జన్నియవిడుచు. స. క్రి. దేవతాదులను ఉద్దేశించి గ్రొద్దుమొదలగువానిని యథేచ్ఛముగా విడుచు.
జన్నియావు. హోమధేనువు.
జన్నె రూ. జన్నియ.
జప్తి. హిం జప్తు.
జప్తీదారుఁడు. జప్తుచేయువాఁడు.
జప్తు హిం. రాజాజ్ఞచే సొత్తునుబలవంతముగా పట్టుకొనట.
జబర. పోఁకమీఁది నార; ఉపశాఖ.
జబురుజంగి. ఒకవిధమగు ఫిరంగి.
జబ్బ. భుజము; తొడపెలిమీఁదిభాగము.
జబ్బు. రోగము. విణ.మందము;నీరసము.
జబ్బుపడు. అ. క్రి. మందమగు; రోగయుక్తమగు.
జమ. } హిం. రాఁబడి.
జమా.
జమట. జంట.
జమటపాత్ర. డేగను చేతనుంచుకొనునపుడు దానిగోళ్లుగుచ్చుకొనకుండ వేసికొనెడు మదత గుడ్డ
జమలి. విణ. జంట
జమలించు. స. క్రి. రెట్టించు.
జమలిక. చర్మవాద్య విశేషము.
జమలిముక్కాలి. షట్పదము, తుమ్మెద.
జమళిగ. ఒక చర్మవాద్యము;
జమాబంది. హిం. సిస్తుఏర్పాటుచేయుట
జమిడివిసోపు. వింజామర.
జమిడి } ద్వంద్వము; ద్వికము.
జమిలి
జమిలిక(కె). ఒక చర్మవాద్యము.
జమిలిముక్కాలి. షట్పదము, తుమ్మెద.
జమిలిముక్కాలివిలుకాఁడు. మన్మథుఁడు
జమిలిముత్తల. షణ్ముఖుఁడు, కుమార స్వామి.
జమీను. హిం. భూమి.

జమీన్దారి. హిం. జమీన్ దారు క్రింద నుండు భూమి. [కారి.
జమీన్దారు. రాజుకు సిస్తుకట్టు ఒక అధి
జముఁడు. యముఁడు.
జముకాణము. క్రిందవేసి కూర్చుండెడి ముతకనూలితో నేసిన పట్ట.
జముతండ్రి. సూర్యుఁడు.
జముదళము / జముదాడి } నిడుపుపదుఁజాగల కత్తి.
జమున. యమునానది.
జమునగొంగ. బలరాముఁడు, కాళిందీభేదనుఁడు. [ముఁడు.
జమునతోఁబుట్టు. యమునాభ్రాత, య
జమునయ్య. సూర్యుఁడు.
జమునసైఁదోఁడు. యముఁడు.
జమునెక్కురింత. దున్న, మహిషము.
జముపట్టి. ధర్మరాజు, యుధిష్ఠిరుఁడు.
జములు. బ. ద్వంద్వము.
జమ్మి. శమీ†.
జమ్ము. తృణవిశేషము; జంబువు.
జమ్ముఖాణము. జముకాణము.
జమ్మేఱు. జంబూనది.
జర. కత్తిపిడి, త్సరువు.
జరగు. ప్రాఁకుడు. అ. క్రి. బొమ్మతో ప్రాఁకు; జాఱు; జీవనము నడచు; ప్రవర్తిల్లు; కదచు; ఉఱుకు; పోవు; మెల్లగా పోవు.
జరత. జలతారు
జరపు. ప్రే. జరగఁజేయు.
జరపోసు. జలతారు. [వస్త్రము.
జరబాజు. విణ. వెండి జలతారుతో నేసిన
జరబు. చేలసింది.
జరి / జరీ } వెండి బంగారములతో మొలాము చేసిన నూలిపోఁగు; వెండి బంగారముల మొలాము,
జరిమానా. హిం. జుల్మానా.
జరీన / జరీలున } ద్ర. క్రి. విశే. శీఘ్రముగ.
జరుగు. అ. క్రి. రూ. జరగు.
జరుగుఁబాటు. జీవనము.
జరుగుడాట. జీరుకుబండాట.
జరుగుడు. జాఱుడు, గళనము.

జరుగుబడి. జీవనము.
జరుపు. ప్రే. జరపు.
జరుపుడు. దినములను జరుపుట.
జరూరు. హిం విణ. ఆగత్యమైన.
జఱజఱ. ఈడ్చుట జాఱుటమున్నగువాని యందగుధ్వన్యనుకరణము; శీఘ్రము.
జఱభి. అసతి, కులట.
జఱభుఁడు. విణ పాపి; దుష్టుఁడు.
జఱ్ఱున. ద్ర. క్రి. విణ. శీఘ్రముగ, దబ్బున
జలకట్టియ / జలకట్టె } ఒకానొక డేగ.
జలకమాడు. అ. క్రి. స్నానముచేయు. ప్రే. జలకమార్చు.
జలకము. ఉదకము; స్నానము.
జలగ. నెత్తురు పీల్చెడి యొకానొకజలజంతువు.
జలగంటె. వేఁటపులుఁగు.
జలగడుగు. స. క్రి. బంగారురవ్వలు మొదలగునవి వెదకియెత్తుటకుఁగాను ఇసుకను నీళ్లలోఁబోసి గాలించు.
జలగడుగువాఁడు / జలగరి. } మన్నుగడిగి ద్రవ్యార్జనముచేయువాఁడు.
జలజల. ప్రవహించుట రాలుట వడియుట ఉరలుట కాఱుట చల్లుట మొదలగువానియందగు ధ్వన్యనుకరణము; శీఘ్రము.
జలతారు. వెండి బంగారములనీరు పూసిన నూలుపోఁగు; బంగారుతీఁగె.
జలదరము. కంపము.
జలదరించు. అ. క్రి. కంపించు.
జలదరింపు. భయము.
జలదారి. ఇంటిలోని మురికినీరుపోయెడు కట్టడపు కాలువ.
జలపరించు. అ. క్రి. కంపించు.
జలపోఁత. జరీ.
జలపోసనము. జరీ.
జలుబు. శైత్యము.
జలుబుకారు. వర్షఋతువు.
జలువు. జలుబు.
జలేరి. పానవట్టము.
జల్దారి. జలదారి. [పెద్ద గంప.
జల్ల. మోఁతబండిమీఁదిగూడ, బండిజల్ల;

జల్లను. అ. క్రి. జల్లుమను.
జల్లి. చామరము; కుచ్చు; జాలరు; జడబిల్ల; అసత్యవచనము; జల్లెడ; వర్షము; ఇటికపొడి బొఱ్ఱు. విణ. అసత్యము.
జల్లించు. అ. క్రి. కాఱు. స. క్రి. ధాన్యాదులను జల్లెడలోపోసి గుండ్రముగా త్రిప్పు; శోధించు.
జల్లికాఁడు. కల్లరి.
జల్లిపెండెము. పాదభూషావిశేషము.
జల్లిమూకుడు. సగమువఱకు చిల్లులుగల మూకుడు.
జల్లితోకమెకము } చమరీమృగము
జల్లిమెకము }
జల్లివాలుమెకము }
జల్లివేరు. శల్లకొనను కుచ్చువలె నుండెడు వేరు.
జల్లు. ఉమియుట రాలుట మొదలగు వానియందగు ధ్వన్యనుకరణము; వర్షము; వర్షముపడునపుడు చెదరిపడునీళ్లు, ధారావర్షము. [జల్లుమను.
జల్లుమను. అ. క్రి. భయాదులచే గుండె
జల్లెడ. చాలని, జల్లించెడు సాధనము; చామరము.
జవ. జడబిల్ల మొదలగువానికి చుట్టు చేర్పబడెడి అంచు; యంత్రభేదము.
జవజవ. వణకుటయందగు అనుకరణము.
జవట. తాటిమట్టకు అడుగునుండెడి పంగ, తాటిగెలను పొదిగియుండెడిది.
జవదాఁటు. స. క్రి. మీఱు, అతిక్రమించు.
జవనిక. తెరచీర, యవనిక.
జవర. జవట. ? విణ. మృదువు; ఋజువు.
జవరన. మృదుత్వము; ఋజుభావము.
జవరము. తరుచుదనము.
జవరాలు. యౌవనస్త్రీ.
జవలి. వేదిక ?
జవలు. బ. ధాన్యవిశేషము, యవలు.
జవళి. అమ్మఁదగిన క్రొత్తవస్త్రము.
జవాజి. } జవ్వాజి.
జవాది. }
జవాదిపిల్లి. సంకువు, వేదముఖ్య.
జవాబు. హిం. ప్రత్యుత్తరము.
జవాబుదారి. హిం. ఉత్తరవాదము.
జవాహిరి. రూ. జావాహిరి.
జవిలె. వేదిక. [మెత్తగిల్లు.
జవుకు. పంపకము అ. క్రి. మిక్కిలి
జవుజవ్వు. పాదుటయందును క్రుంగుట యందునగు ధ్వన్యనుకరణము
జవురు. తుపాకి. స. క్రి. కొట్టు; చేతులు కుప్పచేసియెత్తు.
జవ్వనము. యౌవనము, ప్రాయము.
జవ్వని. జవరాలు.
జవ్వాజి. సంకుమదము.
జవ్వాజిపిల్లి. సంకువు.
జవ్వాజివంకెలు. బ. ధాన్యవిశేషము.
జవ్వాడు. అ. క్రి. చలించు.
జవ్వాది } జవ్వాజి.
జవ్వాదు }
జవ్వు. దుర్మదజలము; సౌందర్యము.
జళిపించు. ప్రే. జడియఁజేయు.
జళుకు. బెదరు.
జళ్లు. బ. జడులు, వర్షములు.

## జా

జాండ్ర. తంతువాయ భేదము.
జాగా. విణ. గొప్ప. [జాగరము
జాగారము రాత్రి మేలుకొని యుండుట,
జాగిడు. అలస్యము చేయు.
జాగిలంబులమిత్తి. వరాహము.
జాగిలము. పంది మొదలగువానిని బట్టెడు వేఁటకుక్క; కుక్క.
జాగిలు. నమస్కరించు.
జాగు. ఆలస్యము.
జాగుచేయు. అ. క్రి. ఆలస్యము చేయు.
జాజము. పాలికలయందుఁ బోసిన నవధాన్యముల నాఱు.
జాజర. వంచన.
జాజెరకాఁడు. తస్కరుఁడు; వంచకుఁడు.
జాజెరపాటలు. బ. జాదరపాటలు.
జాజేము. రూ. జాజము.
జాజాలపాలికలు. బ. మి. వివాహాదుల యందు ధాన్యాదు లంకురించుటకు నుంచిన మూకుళ్లు, పంచపాలికలు.
జాజి. జాతి†.

జాజికాయ. జాతీఫలము.
జాజిపత్తిరి. జాజిపత్రి.
జాజిపత్రి. జాతిపత్త్రిక.
జాజిరాజనములు. బ. ధాన్యవిశేషము.
జాజె. ఎఱుపు; కావిరంగు.
జాజెవాఱు. అ. క్రి. ఎఱ్ఱనగు.
జాటి. కళ, బండిగుఱ్ఱములు దుక్కి ఎద్దులు మొదలగువానిని గొట్టెడు చేఱుకోల.
జాడ. అడుగుల గుఱుతు, పాద విన్యాసము; సైఁగ; పోఁబడి; త్రోవ; విధము.
జాడకాఁడు. త్రోవగుర్తెఱిఁగినవాఁడు.
జాడా. క్రి. విణ. అమూలముగా.
జాడాచేయు. స. క్రి. నాశముచేయు.
జాడి. ఒకదినుసుమట్టి పాత్రము.
జాడించు. స. క్రి. కంపమొందఁజేయు; గుడ్డలునీళ్ళలోవేసి అటునిటు పొర్లించి యెత్తు.
జాడీ. రూ. జాడి.
జాడు. గింజపట్టని జొన్నకఱ్ఱ.
జాణ. విణ. నేర్పరి. (నేర్పుగలవాడు, నేర్పుగలది).
జాణఁడు. విణ. జాణయగువాఁడు.
జాణెత. విణ. ధూర్తురాలు.
జాతర. గ్రామదేవతోత్సవము;ఉత్సవము
జాదర. జాదర జాదరఅనువిధమైన పల్లవి గల పాట.
జాది. రూ. జాజి†.
జాదిలి. బుడుబుడుక్కలవాఁడు.
జాదు. ఎఱుపు; కావిరంగు.
జాదుకాను. అ. క్రి. తెలుచుకొను.
జామరజాదురంబు. అవ్య. మిక్కిలిచాతుర్యము.? [చెడు నిప్పుముట్టించుత్రాడు.
జానకి. కర్ణాటకపుతుపాకుల చెవియందుం
జానము. గుఱ్ఱపుపల్లము మీఁదిమెత్త.
జాను. అందము; సౌందర్యము.
జానుగు. చెవి.
జానువు. అందము; సౌందర్యము.
జాప. వస్త్రమకుటభేదము.
జాపత్తిరి } జాతిపత్రిక.
జాపత్రి }
జాపితము } ఆలస్యము.
జాప్యము }



జాబిలి. చంద్రుఁడు.
జాబిలితాలుపు } చంద్రశేఖరుఁడు,
జాబిలితాల్పు } శివుఁడు.
జాబిలిమేపరి. రాహువు,విధుంతుదుఁడు.
జాబిలిరిక్క. మృగశీర్ష నక్షత్రము.
జాబిలిఱాయి. చంద్రకాంతము.
జాబిల్లి. చంద్రుఁడు.
జాబిల్లికెసాన. ఒకానొకవస్తువు.
జాబిల్లిపట్టి. బుధగ్రహము.
జాబిల్లిరిక్క. జాబిలిరిక్క.
జాబిళ్ళు బ. బాలికాక్రీడావిశేషము.
జాబు. పత్రిక, లేఖ.
జాబుర(రా). ఒకానొకచెట్టు; తావిగట్టిన గంధపు చొక్కపొడి.?
జామ. ఒకఫలవృక్షము. [వస్త్రము.
జామారు. పెల్ల, అంచుకమ్ములులేని తెల్ల
జామీను. హిం. పూఁట, ప్రతిభూత్వము.
జామీనుదారుఁడు. హిం. పూఁటపడువాఁడు; ప్రతిభువు. [కాలము†.
జాము. యామము, ఏడున్నర గడియల
జారి. గిండి; కమండలువు.
జారు } గళనము.?
జారుడు }
జారుముడి. కేశబంధవిశేషము.?
జార్చు. ప్రే. రూ. జాఱుచు.
జాఱు. జాఱుడు. అ.క్రి. జరగు; ఊఱు; వదలు; స్ఖలించు; స్రవించు.
జాఱుచు. ప్రే. జాఱఁజేయు.
జాఱుడు. గళనము.
జాఱుపాటు. స్ఖలనము, స్ఖాలిత్యము.
జాఱుపు. జాఱుడు; కొండచఱి.
జాఱువాఱు. అ. క్రి. జారు.
జాల. జాలము; చేఁపలనుబట్టువల; కిటికి; ఏనుఁగునిబ్బెము.
జాలకట్టు. నల్లజాతియందు బెజ్జములేర్పఱచి యుంచిన కిటికి. [జాలరి.
జాలకాఁడు.విణ ఆలస్యముచేయువాఁడు;
జాలంచేలవిడిది. దేవగంగ.
జాలము. ఆలస్యము.
జాలములుసేయువాఁడు. బిరుసులు గల వాఁడు. [జలగనుగువాఁడు.
జాలరి. ధీవరుఁడు, చేఁపలఁబట్టువాఁడు;

ఝాలరివాఁడు. పల్లెవాఁడు.
ఝాలరు. గొడుగు మొదలగువాని కొసను చుట్టు వ్రేలెడు జల్లి మొ. [తట్టు.
ఝాలవల్లిక. చిత్రపుపని చేసిన తమలపాకుల
ఝాలారి. హింస్రక; జలదారి.
ఝాలి. ఖేదము; మనఃఖేదము; విచారము; కారుణ్యము; శ్యేనభేదము.
ఝాలికాఁడు. లూత.
ఝాలిఁబడు. అ. క్రి. జాలిగొను.
ఝాలిచెట్టు. స క్రి. దుఃఖపెట్టు. [పడు.
ఝాలిగొను. అ. క్రి. దుఃఖపడు; విచార
ఝాలియ. జాలె.
ఝాలియము. జాలెము.
ఝాలీ. జాలరు.
ఝాలు. ఏఱు; చిన్నకాలువ; నీళ్లు మెల్లగా పాఱుట; జలము, జాముయొక్క బహు వచనము.
ఝాలుకొను. అ. క్రి. ప్రవహించు
ఝాలుదొడుకు మేఘము. [తము.
ఝాలుపుట్టువు. ఉచ్చైశ్శ్రవము; ఐరావ
ఝాలువా. అపరంజి.
ఝాలువాఱు. అ. క్రి. ప్రవహించు.
ఝాలువు. రూ. జాలు.
ఝాలె. ఒకజాతిడేగ; వరాలుపోసెడియొక దినుసుసంచి; బొంగరపుత్రాడు.
ఝాలెత్రాడు. మల్లుని యుపకరణవిశేషము
ఝాలెము. అశ్వగతివిశేషము.
ఝాల్గొను. అ. క్రి. ప్రవహించు.
ఝాల్పుట్టువు. రూ. జాలుపుట్టువు.
ఝాల్మోలక కల్పవృక్షము.
ఝావ. నూకలు, యవాగువు, పిండి మొదలగువానిని జేర్చి పలుచగాఁగాఁచినగంజి
ఝావడము, అపౌరుషము; పిఱికితనము; గుజ్జుపుతట్టు; ఒకజాతిడేగ.
ఝావడి. చాకలవాఁడు.
ఝావళము. గుజ్జుపుతట్టు.
ఝావళి. గీతవిశేషము.
ఝావాహిరి రత్నపుసొమ్ము.
ఝాళించు స. క్రి. రూ. జాడించు.
ఝాళియ. రేచితము, అశ్వగతి విశేషము
ఝాళియము. ఝాళియ; వరహాలు పోసెడి సంచి.

ఝాళువ
ఝాళువా } అపరంజి.
ఝాళె. రూ. జాళియ.
ఝాళెము. జాళియము.
ఝాళ్వా రూ. జాళువా.

## ఝు

ఝుం. తావిపీచుట మొదలగువాని యందగు ధ్వన్యనుకరణము; తుమ్మెదల మొదలగునవి మ్రోయుటయందగు ధ్వన్యనుకరణము.
ఝుంటము
ఝుంఝాము } దీపావళిపండుగనాటిరాత్రి బాలురు కాల్చి త్రిప్పెడు తెల్లు విడవలి మొదలగువాని నిడుపాటి సన్నకట్టె; కరదీపము.
ఝుంఝుం. ఝుం; భ్రమరాది ధ్వని.
ఝుంఝుఱు. చింపిరిజుట్టు; జుంజుఱుకట్టు.
ఝుంఝుఱుకట్టు. వెలుతురు పుల్లలు మొదలగువానితో ఏర్పరచిన దివటీ.
ఝుంటితేనె. జుంటీఁగలు కూర్చిన తేనె.
ఝుంటీఁగ. తేనెటీఁగ.
ఝుజుఱు. గుబురు.
ఝుజుఱుకొను. అ. క్రి. గుబురుకొను.
ఝుట్ట. ప్రాదేశము, జుట్టిలి.
ఝుట్టనవ్రేలు
ఝుట్టవ్రేలు } చూపుడువ్రేలు, తర్జని.
ఝుట్టిలి. చాఁపఁబడిన బొటనవ్రేలి చూపుడువ్రేలి నడిమికొలత.
ఝుట్టు. మయూరశిఖ; శిఖ.
ఝుట్టుబులుఁగు
ఝుట్టుపక్కి
ఝుట్టుపిట్ట } నెమలి, శిఖి.
ఝుట్టుపిట్టతాలుపు. శిఖివాహనుఁడు, కుమారస్వామి.
ఝుట్టుపు. అజశృంగి.
ఝుట్టె. జుట్ట.
ఝుట్టెనవ్రేలు. చూపుడువ్రేలు.
ఝుడుఁగు. వంచనము; పరాఙ్ముఖము. అ. క్రి. భయాదుల చేఁబడుఁగు; దాఁగు; వెనుదీయు.

ఝుణుఁగు. అ. క్రి. జాఱుఁగు.
ఝుణుఁగుఁడు. వంచనము.
ఝుత్ర. గోకర్ణము, ప్రసృతాంగుష్ఠానామికా పరిమాణము.
ఝుత్తనవ్రేలు, జుట్టనవ్రేలు.
ఝుత్తిలి } రూ. జుట్టిలి.
ఝుత్తె }
ఝుత్తెఁడు. ద్వాదశాంగుళప్రమాణము.
ఝున్ను. నవప్రసూత గోక్షీరము వండి చేసినది, జున్నుఁబాలు; జున్నుగడ్డ; తేనె తెట్టె; తేనె.
ఝున్నుఁబాలు. బ. ఈనినతరువాత వారము రోజులలోఁగా పిదికినపాలు; ధాన్యవిశేషము.
ఝున్నుగడ్డ. కాఁగిగడ్డకట్టినజున్నుఁబాలు.
ఝుబ్బ. బాహుపురి.?
ఝుబ్బన. దబ్బున [పట్టు.
ఝుమాయించు. స. క్రి. (వాగను) ఈడ్చి
ఝుమికిలు. బ. స్త్రీకర్ణభూషావిశేషము; పుష్పవిశేషము.
ఝుమ్మ. పక్షివిశేషము.
ఝుమ్మఁడు } విటుఁడు.
ఝుమ్మకాఁడు }
ఝుఱకు. ఉరుము.
ఝుఱకులు. బ. చెట్లయందుండు చీమలు.
ఝుఱుకు. నెత్తురు మొదలగునవి లోపల నుండి పైకి వేగముగా వచ్చుటయందగు ధ్వన్యనుకరణము.
ఝుఱ్ఱు. చూషణము, పీల్చుట యందగు ధ్వన్యనుకరణము. స. క్రి. పీల్చు.
ఝులిమి. దార్ఢ్యము.
ఝులుము. దుండగము.
ఝుల్మానా. హిం. అపరాధము; దండుగ.
ఝువ్వ. ఉచ్చు.?
ఝువ్వరించు. అ. క్రి. విజృంభించు.
ఝువ్వి. ప్లక్షము†.
ఝువ్విదీవి. ప్లక్షద్వీపము.
ఝువ్వు. వైచుటయందును ఇంకుటయందు నగు ధ్వన్యనుకరణము.

## ఝూ

ఝూఁక. తత్తఱపాటు.
ఝూఁకించు. అ. క్రి. తత్తఱపడు.
ఝూజకత్తియ. జూదమాడెడి స్త్రీ.
ఝూజకాఁడు, జూదకాఁడు.
ఝూజము జూదము; మోసము.
ఝూజరి. జూదరి.
ఝూజి. దూతిక.
ఝూజేగులు ఘటవిశేషము.
ఝూటాడు. స. క్రి. మోసముచేయు.
ఝూటు. వంచకుఁడు; జాలు; మోసము.
ఝూటుఁదనము. మోసము.
ఝూద. అసత్యము.
ఝూదకత్తియ } విణ. జూదమాడెడుస్త్రీ.
ఝూదకత్తె }
ఝూదకాఁడు. విణ. జూదరి.
ఝూదము ద్యూతము. [ద్యూతకారుఁడు.
ఝూదరి. విణ. జూదమాడెడువాఁడు,
ఝూలు. సింహము మొదలగువాని మెడ మీఁది వెంట్రుకలు; ఏనుఁగుమీఁదఁ బఱచెడి యెఱ్ఱ కంబళి.
ఝూవరము. సంతాపము; వ్యగ్రత.

## ఝొ

ఝొంపము. ఆకులు కొమ్మలు మొదలగువాని గుంపు; రెమ్మ; నిరంతరధార. విణ. నిరంతరము; ఝల్లరి.
ఝొంపు. కొండయందలి యూట నీరు.
ఝొగు. భిక్షము. రూ. ఝొగ్గు.
ఝొటఝొట. వడియుట కురియుట మొదలగువాని యందగు ధ్వన్యనుకరణము.
ఝొతుకు. పంకము, అడుసు.
ఝొత్తిలు(ల్లు). అ. క్రి. ఎఱ్ఱవాఱు; రంజిల్లు
ఝొత్తు. ఎఱుపు. [బిడ్డ
ఝొత్తుపాప. మేననెత్తురు దేఱుచున్న లేఁత
ఝొన్న. జూర్ణము, సస్యవిశేషము. బ. దేవధాన్యము. [ఉప్పతిల్లు.
ఝొబ్బిలు(ల్లు). అ. క్రి. స్రవించు; నిండారు;
ఝొట్టిఁగ. రూ. జొట్టిఁగ.

జొల్ల. చిన్నయేఱు.
జొల్లు. చొంగ, లాల.
జొల్లెము } కబరీ విశేషము.
జొళ్లెము }
జొహరు-వు. నమస్కారము.

## జో

జోక. సామ్యము; బాగు; జత; విధము; ఉత్సాహము; వర్గము, మొత్తము; స్వరూపము; స్వభావము; సౌందర్యము. విణ. మంజులము; సమానము; స్వాధీనము; యుక్తము.
జోకచేయు. స.క్రి. సంపాదించు; సిద్ధపఱచు
జోకపడు. అ. క్రి. జతపడు. ప్రే. జోకపఱచు.
జోకపఱచు. ప్రే. జతపఱచు.
జోకు. శాపము; అసత్యము; ఓడ; తిట్టుట. స. క్రి. తిట్టు; శపించు.
జోకొట్టు. స. క్రి. బిడ్డలు నిద్రపోవుటకుఁగాను జోజోయని చేత మీఁదను మెల్లగా తట్టుచు చఱచు.
జోగపట్టియ } యోగపట్టము.
జోగపట్టె }
జోగము. యోగము.
జోగి. భిక్షుకుఁడు; యోగి.
జోగిణి. యోగిని, ఒకానొక స్త్రీ దేవత; సోదకత్తె.
జోగిపట్టియ. యోగపట్టము.
జోగు. భిక్షము, జనులెక్కిపోయెడియోడ
జోగురాలు. భిక్షుకురాలు; యోగిని.
జోజో. అవ్య. సుఖముగానుండుమని చెప్పెడి మంగళము.
జోటి } యోషిత్తు, స్త్రీ.
జోటిక }
జోటికత్తియ. చెలికత్తియ. రూ జోటికత్తె
జోటిపని. మిథునకృత్యము. [వేఁటకుక్క.
జోడఁగి. మిక్కిలివేగముగా పరుగెత్తెడి
జోడగించు. స.క్రి జోడనవడతో నడిపించు
జోడన. అశ్వగతివిశేషము.
జోడమ్మి. చేయమ్మి.
జోడాలు. బ. నతివిశేషము.
జోడించు. స. క్రి. జతచేయు, చేర్చు.
జోడింపు. మల్లబంధవిశేషము.
జోడు. కవచము; జత, ద్వయము. విణ. సమానము.
జోడుకోడియ } విణ. జత; సమానము;
జోడుకోడె } సమానుఁడు.
జోడువెల్పులరిక్క. విశాఖనక్షత్రము.
జోణఁగి రూ. జోడఁగి.
జోతము } నమస్కారము.
జోతాము }
జోతి. జ్యోతి, కాంతి; దీపము.
జోదాలు } బ. నతివిశేషము.
జోదిళ్లు }
జోదు. యోధుఁడు, దిట్ట.
జోనఁగి. ఒకజాతి కుక్క.
జోనడ. రూ. జోడన.
జోబిళ్లు బ. నతి, నమ్రత.
జోరావరి. బలాత్కారము.
జోయి. కురియుటయందగు ధ్వన్యనుకరణము; బలాత్కారము.
జోటీఁగ. పశుమక్షిక.
జోఱుటీఁగ. జోటీఁగ.
జోఱు. ధ్వన్యనుకరణము. [పాట.
జోల. బిడ్డల నిద్దురపుచ్చునప్పుడు పాడెడు
జోలి. సంగతి, సంబంధము; వృత్తాంతము; ప్రయోజనము; నిమిత్తము; రీతి.
జోలియ జోలె.
జోలె. కత్తుపాల, చౌకపుగుడ్డ నాలుగంచులను జతజతగాఁ జేర్చి ముడివేసి కట్టి చంకను వ్రేల వేసికొనెడు సంచి.
జోవ రూ. జోల.
జోసి. జోస్యుఁడు, జ్యోతిష్కుఁడు.
జోస్యము. జ్యోతిశ్శాస్త్రము, జ్యోతిషము
జోస్యుఁడు. జ్యోతిషము తెలిసినవాఁడు; జోస్యము చెప్పెడివాఁడు.
జోహరు-వు. నమస్కారము.

## జౌ

జౌకు. బురద. అ.క్రి. మిక్కిలి మెత్తగిల్లు.
జౌజెవ్వు. పాఱుటయందగు ధ్వన్యనుకరణము; క్రుంగుటయందగుఅనుకరణము
జౌరు. స. క్రి కొట్టు; చేతులతో కప్పు చేసియెత్తు.

## ఝ

ఝంకరణము. సం. ఝంకారము; ఝంకరించుట. [చేయు.
ఝంకరించు. సం. అ. క్రి ఝంకారము
ఝంకారము / ఝంకృతము / ఝంకృతి } సం. తుమ్మెద రొద (ధ్వని).
ఝంఝ. సం. గాలివాన; ధ్వనివిశేషము.
ఝంప. సం. జంపెతాళము; దూఁకుడు.
ఝట. సం. నేలయుసిరిక†.
ఝరము. సం. సెలయేఱు, కొండకాలువ
ఝరసి. చేఁతరాసి†.
ఝరి. సం. సెలయేఱు.
ఝర్ఝరము / ఝర్ఝరి } కయిముడి, జేగంట.
ఝల్లరి. సం. ఉడుక; వాద్యవిశేషము; గొడుగుజాలరు.
ఝష. సం. బీఱ†.
ఝషకేతుఁడు / ఝషధ్వజుఁడు } సం. మన్మథుఁడు.
ఝషము. సం. చేఁప; మొసలి; అడవి.
ఝషలోచన. సం. స్త్రీ; మచ్చెకంటి.

## ఝా

ఝాటము. సం. సమూహము; కుంచె; అడవి; పొద; చీఁపురుకట్ట.
ఝాటలము / ఝాటలి } సం. మొక్కపుచెట్టు.
ఝాబుకము. సం. నున్నపాకులపక్కి†.

## ఝి

ఝింటి. సం. నల్లపూవులగోరంట†; పచ్చపూవులతులంగోరంట†; ము అం గోరంట†.
ఝిల్లి / ఝిల్లిక } సం. చిమట, ఈలపురుగు; ఎండజిగి; పుండుతుడిచెడుగుడ్డ

## ఝీ

ఝీరుక. సం. ఈలపురుగు.

## ట

ట. భావార్థము. (రక్షించుట, పోషించుట అని).
టంకకము. సం. వెండినాణెము.
టంకణము. సం. వెలిగారము.
టంకము. పదియారుడబ్బుల బంగారు నాణెము. సం. వెలిగారము; గడ్డపాఱ; గర్వము; రాళ్లుమలిచెయులి; నల్లవెలగ†; కత్తి; పిక్క; ధనకోశము; ఇరువదిగురిగింజలయెత్తు. [మ్రోయించు.
టంకరించు. సం. స. క్రి. టంఅని నారిని
టంకవాటు. ఒకానొకబంగారునాణెము.
టంకశాల. సం / టంకసాల. వి } నాణెములు ముద్రించెడుచోటు.
టంకసాలవాటు. ఒకబంగారునాణెము.
టంకారము. సం. వింటినారిధ్వని; ఆశ్చర్యము; ప్రసిద్ధి.
టంకు. విణ. మాయావి, ధూర్తుఁడు; సొగరకతెగలవాఁడు; డాంబికుఁడు.
టంకృతము / టంకృతి } సం. వింటినారిధ్వని.
టంగణ. అశ్వములలో నొకజాతి.
టంగనా. మట్టసపు గుఱ్ఱము.
టంగు. / టంగువాఱు. } గుఱ్ఱములమీఁది గంతి జాఱకగిఁగట్టెడువారు.
టంటం. వింటినారి మొదలగువాని అనుకరణధ్వని.
టకటంకు. మాయావి.
టకటొంకు. మాయావి. విణ. కుత్సితము.
టక్కరి. విణ. కుత్సితుఁడు, దగాకోరు; కుత్సితురాలు; వంచకుఁడు; వంచకురాలు.
టక్కరికాఁడు. విణ. మోసకాఁడు.
టక్కియము. ధ్వజము.

టక్కు. అసత్యము; వంచన, దగా.
టక్కుబాజీతనము. టక్కరితనము.
టక్కులాఁడి. విణ. మాయలాఁడి.
టక్కులాఁడు. విణ. మాయావి.
టక్కెము ధ్వజము.
టపా-లు. హిం. అంచె.
టపాకాయ. బాణసంచావిశేషము.[ధ్వని
టప్పుటప్పు. తుపాకులు మొదలగువాని
టలాయించు. క్రి. అటునిటు తిరుగు.
టవటవ } అసత్యము.
టవలి }
టవళి అసత్యము;ధూర్తుఁడు;ధూర్తత్వము
టవళిక కపటము.
టవళికాఁడు. ధూర్తుఁడు; కల్లరి.
టస్సా. హిం. రీతి.
టుఋ. అపానవాయుధ్వని.

## టా

టాంగను. అశ్వములలో నొకజాతి.
టాకనా. హిం. మట్టసపుగుబ్బము.
టాకు. ఉంగరము మొదలగునది జాతి
రాకుండ బంగారు మొదలగువానితో
చేసి వేసికొనెడుసన్నని సాదా ఉంగరము;
ఓర.
టాటోటు. కపటము; కుజనుఁడు; కుత్సిత
స్త్రీ; తబ్బిబ్బు.
టాటోటుకత్తె. చెడుగు; కుచ్చితురాలు.
టాటోటుకాఁడు. విణ కుచ్చితుఁడు, దగా
కోరు; వంచకుఁడు.
టాపు. ఇం. ఇల్లు బండి మొ॥ వానిపైకప్పు.
టాలాటోలితనము గ్రా. టక్కరితనము.

## టి

టింగ-ణా. వామనుఁడు. [డు.
టింగణాసామి. గుజ్జువేలుపు, విఘ్నేశ్వరు
టికము. త్రికము, మడ్డిపూస.
టికాణా. హిం. స్థానము, ఉండుచోటు.
టికెట్టు. ఇం. రైలు అధికారులు ప్రయా
ణికులకిచ్చు చీటీ.
టిట్టిభము. సం. లకుముకిపిట్ట.
టిప్పణము. సం. లఘుటీక.
టిత్తి. మోసెడు జంతువు; దున్నుచున్న
యెద్దులలో వలపలి యెద్దు.

## టీ

టీక. సం. వ్యాఖ్యాన గ్రంథము.
టీకము. ఒరగిల్లు.
టీకా. ఒకదినుసు పతకము; స్ఫోటకము
పొడిపించుట.
టీకు. నడచుటయందలి నిక్కు.
టీచరు. ఇం. ఉపాధ్యాయుఁడు.
టీపు. మంచినడవడికకు పూటగాఁగట్టిన
ధనము.
టీవి. విలాసము.

## టూ

టూకి. సంగ్రహము.
టూకించు స. క్రి. సంగ్రహించు.

## టె

టెంక. మామిడికాయలోని విత్తు.
టెంకణదేశము. మి. 56 దేశములలో
నొకటి.
టెంకణము. నతి.
టెంకాణాలు బ. నతివిశేషము.
టెంకాయ. నారికేళఫలము.
టెంకాయచెట్టు. నారికేళము†.
టెంకి. స్థానము; తాటాకులకు బెజ్జము
వేసెడు సాధనము; గృహము.
టెంకియ } మాదిగవాఁడు రంధ్రములు
టెంకె } వేసెడు సూది.
టెక్కి. దాసరికుల్లాయి.
టెక్కియము. టెక్కెము.
టెక్కు. (యౌవనాదుల వలనఁ గలుగు)
గర్వచేష్ట; విలాసము; మల్లయుద్ధము
లోని మెలఁకువ.
టెక్కులాఁడి. విణ టెక్కులుగల స్త్రీ.
టెక్కులాఁడు. విణ. టెక్కులుగలవాఁడు.
టెక్కువ. టెక్కు.
టెక్కెపుగాము. కేతుగ్రహము.
టెక్కెము ధ్వజము.
టెక్కెమెగురఁగొట్టు. అ క్రి. మరణించు.
టెక్యము. జెండా.

## టే

టేంకణము. సం. ఒకానొక దేశము.
టేఁకి. మత్స్యభేదము.
టేఁకు. గృహద్రుమము, శాఖోటము†.
టేఁకుదివి. శాకద్వీపము.
టేపు. ఇం. నాడా.
టేమ్రాను. కొబ్బరిచెట్టు.
టేవు. మండుటయందగుధ్వన్యనుకరణము.

## టై

టైము. ఇం. కాలము.
టైలరు. ఇం. దర్జీ, కుట్టుపనివాఁడు.

## టో

టోకు. మొత్తము; జెట్లు భుజముతో భుజము తాఁకించుట; సమీపము.
టోపి } పట్టు మొదలగువానితో చేర్పర
టోపీ } చిన కిరీటము; కుళ్ళాయి.
టోలా. హిం. గుంపు.
టోలి. హిం. పైసలో ఎనిమిదవభాగము.

## ర

రంగన. వామనుఁడు; పొట్టిది.
రంగురింగు. ఖంగుఖంగు.
రక్కుఁడు. సం. విణ మోసకాఁడు.
రక్కురుఁడు. సం. దేవత. [తిఱుఁగు.
రలాయించు. హిం. అ. క్రి. అటునిటు
రవరవ. శ్రమము; అసత్యము; అడ్డంకి.
రవణించు. ప్రే. కావించు.
రవణిల్లు. అ. క్రి. ప్రవర్తిల్లు; ఒప్పు.
రవర. విణ. చేర్వరి, నేర్పుగలది;ధూర్తస్త్రీ
రవళి. కపటము.
రవళికత్తె. కుత్సితిరాలు.
రవళికాఁడు. విణ. మాయావి; వంచ కుఁడు, కుత్సితుఁడు.
రవిజ (జె). ఢక్క.

## రా

రాకురు. గ్రా. దేవత; అధిపతి; తండ్రి. వా. గురువు.
రాణము. స్థానము.
రాణా. హిం. కావలిస్థలము; జమిందారీ యుద్యోగస్థులకచ్చేరి.
రాణియ } గృహము; స్థానము.
రాణె }
రాణెవారు. పరిగణామీఁదినిఘావాను.
రాన. తమి.?
రాయము } గ్రా. స్వరస్థాయి.
రాయి }
రాయు. గాబరా; గొప్ప.
రావు. స్థానము; గృహము.

## రి

రింగణా. విణ. బాలుఁడు; వామనుఁడు.
రికానా. హిం. ఆశ్రయము.

## రీ

రీవి. వైభవము; ఉదారత్వము.

## రే

రేవ. ఒప్పిదము; విధము; ప్రాభవము.

## రో

రోలా. తెగ, సమూహము.

## డ

డంక. విణ. దిట్ట; ఢక్కా.
డంకా. ఢక్కా.
డంగి. ఎఱ్ఱపగడ†.
డంగు. అ. క్రి రూ. దంగు.
డంగురము. చర్మవాద్యవిశేషము.
డంచు. గ్రా. దంచు.
డంబము. స్థితికిమించిన వేషము; ప్రతిష్ఠ; కపటము.
డంబరము. సం విజృంభణము
డంబు. ప్రకాశము; గర్వము; దంభము; విధము. విణ. అధికము.
డంభము. సం. దంభము.
డక్క. ఢక్కా.
డక్కి, డక్కీ } ఢక్కా; డమరుకము.
డక్కు. అ. క్రి రూ. దక్కు.
డక్కొను. అ. క్రి. రూ దక్కొన.
డగర పిశాచము. విణ. గండు; సమీపము
డగరము. అశుభము.
డగ్గర. దగ్గఱ.
డగ్గఱ. విణ. దగ్గఱ; సమీపము.
డగ్గఱించు, డగ్గఱు } అ. క్రి. సమీపించు.
డగ్గు. దగ్గు.
డగ్గుత్తిక. గద్గదిక.
డజను. ఇం. పంద్రెండు.
డప్పి. దప్పి; శ్రమ.
డప్పు. తప్పెట.
డబడబ. ఉద్ధతి.
డబ్బ. అసత్యము; భరణి; పాసీలుపెట్టె.
డబ్బఱ. దబ్బఱ.
డబ్బా. తుపాకిమందు మొదలగునవి యుంచుకొనెడు తోలుపెట్టె; సత్తు డబ్బా. [అకస్మాత్తుగ.
డబ్బాటు. అకస్మికము. క్రి. విణ. అవ్య.
డబ్బాటుసాకిరి. విణ. డబ్బాటునవచ్చి యొల్లకార్యములు తెలిసికొనినసాక్షి.
డబ్బి. డబ్బ; భరణి.
డబ్బు. బొంకు; కర్షమెత్తు రాగిముద్ర; రెండుదుగ్గానుల రాగినాణెము; ధనము; దబ్బరయున్న; ఒకానొ. శకునపుఁబక్షి;
డంబము. స. క్రి. బొంకాడు. విణ. అసత్యమైనది.
డబ్బుగలవాఁడు. ధనికుఁడు.
డబ్బుడుబ్బు. ఖంగుఖంగు.
డబ్బర. వెడలుపాటి నోరుగల లోహపాత్రవిశేషము; గిన్నె. [ద్రవము.
డమరము. సం. కొల్ల మొదలగు దేశోప
డమరుకము. సం. డమరుగము.
డమరుగము. చర్మవాద్యవిశేషము.
డమరువు. సం. డమరుగము, డక్క; చమత్కారము.
డమామి, డమాయి, డమారము } డిండిమము; చర్మవాద్యవిశేషము.
డమాను. హిం. తెఱచాప.
డమ్మను. అ. క్రి. చచ్చు.
డమ్మారము. ఒక చర్మవాద్యము,
డయనము. సం. బాలకాదుల క్రీడాశకటము; పక్షిగతి, పక్షి మింటికెగయుట.
డయ్యు. అ. క్రి. అలయు; బలహీనమగు; కృశించు; ఉపశమిల్లు.
డలాయతు. హిం. బిళ్ళబంట్రౌతు.
డల్లి. హిం. ముద్ద. [పట్ట.
డవాలీ. హిం. బంట్రౌతు బిళ్ళ తగిలించు
డవిణా. ఢంకా; డమామి.
డవులు. మదింపు, రీతి. స. క్రి. ఇంతయని వెల మొదలగువాని నూహించు.
డస్సిన. విణ. అలసిన.
డహువు. సం. గజనిమ్మ†.

## డా

డా. విణ. ఎడమ.
డాండాం నగారాయొక్క పిరంగుల యొక్క ధ్వని.
డాంబికుఁడు. ఇంద్రజాలాది మాయలు చేయువాఁడు. [డాఁకొలుపు.
డాఁకొను. అ. క్రి. దాఁగుకొను. ప్రే

డాఁగనమ్రుచ్చులు
డాఁగిలిమూఁతలు
డాఁగిలిమ్రుచ్చులు } బ. దాఁగుడు మూఁతలు.

డాఁగు. అ. క్రి. అదృశ్యమగు, దాఁగు.

డాఁగుడుమూఁతలు. బ. దాఁగుడు మూఁతలు.

డాఁగురించు. క్రే. దాఁచు; వంచించు.

డాఁగురింత. దాఁచుట; వంచించుట. బ దాఁగుడుమూఁతలు.

దాఁగురుమూఁతలు. బ. దాఁగుడు మూఁతలు.

డాఁచు. క్రే. దాఁచు.

డాఁవు. క్రే. దాఁపు.

డాక. విజృంభణము; శౌర్యము; పక్షము.

డాకడ. ఎడమపార్శ్వము; ఉత్తర పు దిక్కు.

డాకలి. దాగలి.

డాకల్లు. బండికంటి కడకమ్మి.

డాకిని. సం. పిశాచస్త్రీ.

డాకురు. స. క్రి. కాళ్లు తేలగిల వేయు.

డాకొను. అ. క్రి. సమీపించు.

డాక్టరు. ఇం. పెద్దవైద్యుఁడు; పండితుఁడు

డాగు. గురుతు; వాఁతి; మఱక.

డాత్కాటము. సం, చేఁదుగల చేఁప.

డాపల. ఎడమభాగము.

డాపలించు. అ. క్రి. ప్రదక్షిణమగు.

డాపలి. విణ. ఎడమ.

డాపు. సమీపము; భయము విణ. దాపైనది.

డాపురము. ప్రాప్తి. విణ. దాపురము.

డాబ. పక్షివిశేషము; జంటెముపరిశేసి కొనెడుతో లంపట్టె.

డాబా. బోడిమిద్దె; అపవాదము.

డాబు. దినసులపట్టిక; డంబము.

డామరము. సం. దేశోపద్రవము; శివోక్తతంత్రవిశేషము.

డాయి. దాగలి.

డాయు. అ. క్రి. కదియు, సమీపించు.

డాల్. రూ. డాలు.

డాలించు. స. క్రి. డాలుతాల్చు.

డాలు. కాంతి; ధ్వజము; వర్ణము; ఖేటకము

డాలుకాఁడు. డాలుచేఁ బట్టినవాఁడు.

డాలువాలు. డాలు, కేడెము.

డావర
డావరడంగి } ఎఱ్ఱపగడ, దేవతాళము†.

# డి

డింకవేయు
డింకాకొట్టు } అ. క్రి. మరణించు.

డింకీలు. బ. మల్లవిద్యావిశేషము.

డింకు. అ. క్రి. చచ్చు.

డింగరీఁడు. సేవకుఁడు; భక్తుఁడు.

డింగరుఁడు. సం. సేవకుఁడు, భృత్యుఁడు.

డింగిల్లు. బ. నమస్కార విశేషము.

డించు. క్రే. దించు, క్రిందికిదించు.

డిండి. గొప్పపాములలో భేదము.

డిండిమము. సం. ఢమామిక, రాయడి గిడిగిడి, ఒక వాద్యము.

డిండీరము. సం. సముద్రపు నురుఁగు.

డిందు. అధఃకరణము; న్యూనత; అడఁకువ. అ. క్రి. అడఁగు; ఇంకు; క్రుంగు; చచ్చు; క్రుంగు

డిందుపడు. అ. క్రి శమించు; సమాధానపడు; భ్రమగొను; బలహీనమగు; క్రే. డిందుపఱచు.

డిందుపాటు. ఉపశాంతి.

డింపు. దింపు.

డింబము. సం. కొల్ల మొదలగు దేశోపద్రవము; భయము; పక్షిగ్రుడ్డు; బొమ్మునందు ఎడమప్రక్క నుండెడు మాంసగోళము; కడుపు నెడమప్రక్కనుండెడు మలాశయము.

డింభము. సం. పిల్ల; శిశువు; గ్రుడ్డు.

డింభుఁడు. సం. విణ. వెలికిలఁదిరిగిపరుండినవాఁడు (బిడ్డ); చిన్నవాఁడు; మూర్ఖుఁడు.

డిగఁద్రావు. అ. క్రి. దిగు స. క్రి. విడుచు.

డిగఁబడు. అ. క్రి. దిగఁబడు.

డిగనాడు. స క్రి. దిగనాడు.

డిగనుఱుకు. అ. క్రి. దిగువకు దుముకు.

డిగియ. నడబావి, దీర్ఘిక.

డిగు. అ. క్రి. దిగు; తిగ్గు.

డిగుడు. దిగుడు.

డిగువ. విణ. దిగువ.

డగ్గఁదాఁటు. అ. క్రి. దిగువకు దుముకు.
డిగ్గఁద్రావు. అ. క్రి. దిగు. స. క్రి. విడుచు.
డిగ్గన. క్రి. వి. విణ. దిగ్గన, తటాలున.
డిగ్గనాడు. స. క్రి. దిగనాడు.
డిగ్గనుఱుకు. అ. క్రి. దిగువకు దుముకు.
డిగ్గి. అగ్ని.?
డిగ్గియ. నడబావి, దీర్ఘిక, బొడ్డనబావి.
డిగ్గు. తక్కువ. అ. క్రి. దిగు.
డిగ్గుడు. దిగుడు.
డిగ్గువడు అ. క్రి. తక్కువపడు
డిమము. సం. రూపక భేదము.
డిమ్మరి. దిమ్మరి.
డిమ్మి. ఇం. ఒకవిధమైన కాగితము.
డిల్లపడు. అ. క్రి. (భయాదులచే) సత్వహీనమగు; నిశ్చేష్టుఁడగు.
డిల్లపాటు. డిల్లపడుట.
డిల్లవోవు అ. క్రి. డిల్లపడు. [మైనది
డిల్లము. విణ. (భయాదులచే) సత్వహీన
డిస్ట్రిక్టు. ఇం. కలెక్టరుక్రిందనుండు దేశము, జిల్లా.

## డీ

డీ. అవ్య. తలతో పొడుచుట.
డీకు. ప్రేరేఁపణ.
డీకొను. అ. క్రి. పురికొను; కవియు. స. క్రి. ఎదిరించు. ప్రే. డీకొలుపు.
డీకోలు. డీకొనుట. [కెగయుట.
డీనము సం మీఁది కెగురుట; పక్షి మింటి
డీలించు. ప్రే. సడలించు.
డీలు. అ. క్రి. డిల్లపడు. విణ. డిల్లము.
డీలుపడు అ. క్రి. డిల్లపడు; బలహీనమగు. ప్రే. డీలుపఱచు.
డీలుపాటు. డీలుపడుట.

## డు

డు. అప. ప్రథమైకవచనము (రాముఁడు, శంభుఁడు అని); ఆశీరర్థము (చేయుడు అని) మరియు నిది క్రియలయందువచ్చును
డున్ అప. అవ్య. అనంతరార్థమునందు వచ్చును (కొట్టుడున్, తిట్టుడున్ అని) ఆశీరర్థము(అయ్యెడు, అగుఁగాకయని).

డుంకు. అ. క్రి. తగ్గు.
డుండుకము. సం. దుండిగము†.
డుండుకుఁడు. సం. విణ. అల్పుఁడు; క్రూరుఁడు. [తలలపాము.
డుండుభము. సం. ఇరుదలపాము, రెండు
డుక్క. హుడుక్క.
డుక్కు. అ. క్రి. మఱుఁగుపడు. [యని)
డుము. ఆశీరర్థము (అయ్యెడును, అవుగాక
డుబుడక్క. బుడుబుడుక్క, ఉడుక.
డుబుడక్కవాఁడు. బుడుబుడుక్కలవాఁడు, వేషమువేసికొని డుబుడక్కను వాయించుచు మేలు కీళ్ళను దెలిపెడి యొకజాతి బిచ్చపుబోగి
డుయ్యు. అ. క్రి. స. క్రి. దుయ్యు; విప్పు.
డుఱ్ఱుచ్చి. అవ్య. యుద్ధమునకు పిలుచుట యందు ప్రయోగింపఁబడునది, యుద్ధాహ్వానము. [ణము.
డుండుల. డుల్లుటయందగు ధ్వన్యనుకర
డులి. ఆఁడుతాఁబేలు.
డులుచు. ప్రే. పడవేయు; వదలించు.
డుల్లు. అ క్రి. పడు; ఊడు.

## డూ

డూయు. అ. క్రి దూయు.

## డె

డెంకణము. నతివిశేషము.
డెందము. హృదయము, మనస్సు.
డెందమ్ముచూలి. మనసిజుఁడు, మన్మథుడు.
డెక్క. ఖురము, పశువుల కాలిగిట్ట.
డెక్కి. వస్త్రమకుటభేదము. [యించు.
డెక్కు. స. క్రి. నివారించు, అటకా
డెక్కొను. అ. క్రి. నెలకొను.
డెప్ప నెత్తము.
డెప్పరము. ఆపద. విణ అశక్యము, దుర్లభము; దుస్సహము.
డెప్పరించు. అ. క్రి. అశక్యమగు.
డెప్పు. స. క్రి. దెప్పు.
డెబ్బండ్రు. స డెబ్బదిమంది,
డెబ్బది. స. సప్తతి, ఏడుపదులు.
డెబ్బదిమంది. స. డెబ్బండ్రు.

## డే

డేఁగురఁ జయఘంటిక, జేగంట
డేక్చా. హిం. పెద్దవంటపాత్ర.
డేగ. శ్యేనము, సాధారణపక్షులను కుందేలు మొదలగు స్వల్పమృగాలను వేఁటాడెడు ఒకదినుసుపక్షి.
డేగాట. పెండ్లిఅయిదవనాడు చేసెడి ఒక యుత్సవము. (సమీపబంధువులు పెండ్లికొడుకును, పెండ్లికూఁతును మూఁపుల మీఁద నెత్తుకొని వారిచేమాలలుమార్పింప డేగలవలె ఎగిరియాడెడిఆట.)
డేగిశా. వా. డేక్చా.
డేరా గుడారము, పటమంటపము.

## డై

డైరీ. ఇం. దినచర్య.
డైలీ. ఇం. ప్రతిదినము.

## డొ

డొంక నడిచిపల్లముగా నేర్పడిన కాలిదారి; పొద; కోన.
డొంకవల. జాలభేదము. [అడఁగు; తగ్గు.
డొంకు. వంకర. అ. క్రి. ఇంకు; ఎండు;
డొంకెన వంకరఅలుఁగుగల యీఁటె.
డొంగ. దొంగ. [తిరోహితమగు.
డొంగు. చెట్టులోనితొఱ్ఱ. అ.క్రి. దాఁగు,
డొకారము. లోను; అంతరాళము.
డొకారముసొచ్చు. అ. క్రి. లోనగు, లోపడు.
డొక్క. కంకాళము, ఒదలి యెముకల గూఁడు; అరగడము; కడుపు; నారికడపు బొందపుచెక్క.
డొక్కబుఱ్ఱ. తేగపాతిపీడిన తాటివిత్తు.
డొక్కర–ము. మల్లబంధవిశేషము.
డొక్కు. అ. క్రి. ముదియు. విశే. ముదిసినది
డొగరు. అపరాధము; నింద.
డొప్ప. దొప్ప.
డొలుచు. ప్రే. డొల్లఁజేయు, రూ. డొల్చు
డొల్ల. బుఱ్ఱ; చేటవలె మూఁడుప్రక్కల యందు అడ్డుపలకగల బల్ల మొదలగునది.
డొల్లు. అ. క్రి. పొర్లు; పడు.

## డో

డోఁకు. ఓకిలింత. అ. క్రి. ఓకిలించు. స. క్రి. దోఁకు.
డోఁగాడు. } అ. క్రి. దోఁగాడు.
డోఁగియాడు. }
డోఁగు. అ. క్రి. దోఁగు.
డోకడా. (రూపాయలో) నూఱవపాలు.
డోరము. సం. వ్రతసూత్రము, తోరము.
డోరములు. బ. కత్తిమీఁదిచారలు.
డోరియా. హిం. చారల. రూ. డోర్యా.
డోల. సం. ఉయ్యేల; డోలి, చాతా; నీలిచెట్టు.
డోలనము. సం. ఊఁపు; ఊఁచుట.
డోలము. సం. అభినయహస్తవిశేషము.
డోలా. డోలు.
డోలాబ్జము. సం. కలువపువ్వు.
డోలి. ఉయ్యాలవంటి అందలము, డోల.
డోలిక. సం. డోలి. [షము.
డోలు. హిం. ఢోలము, చర్మవాద్యవిశే
డోసు. ఇం. మద్యపానము; ఔషధ పరిమాణము.
డోసుగాఁడు. త్రాఁగుబోతు.

## డౌ

డౌలు. మదింపు, రీతి.

## డ్రె

డ్రెస్సరు. ఇం. సహాయవైద్యుఁడు.

# ఢ

ఢంకము. ఆఁబోతు.
ఢంకా. డంకా, యశఃపటహము.
ఢక్క. ఢంకా.
ఢక్కాముక్కి. హిం. సంకటము,ఇబ్బంది
ఢమామిక. సం. డమాయి.

## ఢా

ఢాక. ఔద్ధత్యము.
ఢాలము. సం. డాలువాలు, ఫలకము.

## ఢి

ఢిల్లీ. హస్తినాపురము, భారతీయులరాజధాని.

## ఢు

ఢుండి. సం. గణపతిమూర్తి విశేషము.
ఢులి. సం. ఆఁడుతాఁబేలు.

## ఢో

ఢోలము. సం. డోలు.

## ఢౌ

ఢౌకనము. సం. కానుక.

---

# త

త. అప, ఇది జాతివాచకమగుస్త్రీ ప్రత్యయము (కమ్మరత, కుమ్మరత, చాకలత అని); ఆశీరర్థము (చేయుత, కావుతఅని)
తంకర. తుచ్ఛధాన్యము
తంగు. రూ. టంగు.
తంగువాలు. రూ. టంగువాలు.
తంగె(గే)డు. గోక్షేణి†.
తంట. తంటా.
తంటలమారి. తంటాలమారి.
తంటనము. చిమటా, కేశోత్పాటిని.
తంటా. కలహము; చాడీ; శ్రమము; అప్పు; మోసము; అధర్మము.
తంటాలమారి. కలహకారి; చాడీగొట్టు, పిశునుఁడు.
తంటియము } నీలిగూనలో వేసెడి విత్తులచెట్టు, తగిరిస†.
తంటిము }
తంపకము. మిద్దెటింటికి అడ్డముగా వేసెడి దంతె; వృత్తివిశేషము.
తండనము. చిమటా, మంగలవాఁడు వెంట్రుక ఊడఁబెఱికెడు సాధనము.
సం. కమ్మరికొలిమి.
తండా. లంబాడీల సమూహము; సరకు నింపిన గోనెల సమూహము.
తండిరి. తండ్రి. [పోయి అడుగు.
తండు. స. క్రి. (ఇయ్యవలసిన ధనమును)
తండుఁడు. సం. నందికేశ్వరుఁడు.
తండుగోల. చేఁపలఁబొడిచెడు చిల్లకోల, మండము. [బొబ్బరలు.
తండురీణము. సం. కడుగునీరు; పురుగు;
తండులము. సం. బియ్యము; వాయువిడంగము†.
తండులీయము. సం. ధాన్యము;చిఱ్ఱికూర.
తండువు. సం. నందికేశ్వరుఁడు; త్రెడ్డుకొయ్య. [పెత్తనముచేయువాఁడు'
తండె(డే)లు. నావికుఁడు, ఓడమీఁద
తండ్రి. జనకుఁడు, కన్నవాఁడు.
తండ్రితండ్రి. పితామహుఁడు, తాత.
తండ్రితల్లి. నాయనమ్మ, పితామహి.
తండ్రిసైదోడు. తండ్రితోఁ దఁబుట్టినవాఁడు; మేనత్త.
తంతి. తంత్రి, వీణె మొదలగు వానికి వేసెడు ఉక్కుకమ్మి.
తంతియ. సోపానము. బ. మెట్లు.

తంతివాద్దెము. తంత్రీవాద్యము.
తంతిపు. సంభ్రమము.
తంతు. ఉత్సవవిశేషము; తంత్రము, ఉభయార్థసాధకమైన ఉపాయము; వివాహాదులలోఁ జేయు కార్యవిశేషము.
తంతుకాష్ఠము. సం. సాలెవానిసాడె; నూలువడికెడు కదురు.
తంతుకీటము. సం. పట్టుపురుగు.
తంతునాగము. సం. నెగడు, సర్పాకారమైన జలజంతువిశేషము.
తంతునాభము. సం. సాలెపురుగు.
తంతుభము. సం. ఆవాలు.
తంతువాయము. సం. సాలెపురుగు.
తంతువాయుఁడు. సం. సాలెవాఁడు.
తంతువు. కుండె, నూలు. సం. నూలిపోఁగు; తంతునాగము.
తంతె. తంతియ. బ. వీణెమెట్లు.
తంత్రకము. సం. క్రొత్తబట్ట.
తంత్రము. సం. ఒరులఆశయము ననుసరించిపోవుట; అధినము; సైన్యము; ఉభయార్థసాధకమైన ఉపాయము; వంశము; ఇల్లు; సాలెపురుగు; దారము; ధనము; ప్రబంధము; రాష్ట్రము; శపథము; శైవాదిశాస్త్రము; సామాన్యవిధి; స్వరాష్ట్రచింత; సిద్ధాంతము; వ్యాకరణశాస్త్రము; కుటుంబవ్యాపారము; ఉత్తమమైనఔషధము; ప్రధానము; సాలెవానిమగ్గము; నూలిపడుగు; పరివారము; ఒకానొకవేదశాఖ; హేతువు; ఈలాగు చెయ్యవలెననెడి విచారము. [నరము.
తంత్రి. సం. తంతి; వీణెతీఁగె; తిప్పతీఁగె;
తందనము. మాటిమాటికి తానశబ్దపూర్వకముగా చేసెడు రాగాలాపము.
తందర. తంద్ర, తూఁగు; తత్తరపాటు.
తంద్ర, తంద్రి. సం. తూఁగు, కునికిపాటు; అలసత్వము.
తంపర. తామరగుంపు.
తంపి. దాలిగుంట; కలహము; చెత్తయు ముకపోసి నీళ్లుకాఁచుకొనెడిగుంట.
తంబ. తమ్మ, ఒకానొకతీఁగ.
తంబలవాఁడు. తంబళవాఁడు,
తంబళ. శివార్చనచేసి బ్రతికెడుజాతి.
తంబళవాఁడు, తంబళి, తంబిగ. శివార్చకుఁడు.
తంబు. తమ్ముఁడు.
తంబుగ. మెగ నిడుపుగానుండెడు చెంబు
తంబుర(రా) తంబుఱ.
తంబుఱ(ఱా). పాటపాడువారు శ్రుతికైయుంచుకొనెడు తంత్రీవాద్యవిశేషము.
తకతక. తాళమునందగు ధ్వన్యనుకరణము.
తకపికలాడు. అ. క్రి. ఇట్టట్టుచలించు.
తకరారు. హిం. వివాదము,
తకావి. హిం. సేద్యముచేయుటకై సహాయముగా నీయఁబడుసొమ్ము. [యని)
తక్క. అవ్య వినార్థకము(వినా, అదిదక్క
తక్కటి. మూడుముఖములుగల దీపారాత్రికపు పళ్లెము; ఇతరము.
తక్కటె. ఇతరము.
తక్కన. విసర్జనము.
తక్కరి. విణ. టక్కరి.
తక్కలి. తక్కిలి, తర్కారి.†
తక్కిడి. తర్కారి†; మోసము.
తక్కిడికాఁడు. విణ. మోసకాఁడు.
తక్కినది. విణ. మిగిలినది; అన్యమైనది.
తక్కినవాఁడు. మిగిలినవాఁడు; అన్యుఁడు
తక్కిలి. తర్కారి. †
తక్కు. మిగులు; న్యూనత; టక్కు; అసత్యము. అ.క్రి. తప్పు; టక్కుచేయు. స. క్రి. మానుకొను; విడుచు. విణ. ఇతరము
తక్కుడు. తక్కుట.
తక్కులాఁడి. విణ. టక్కులాఁడి.
తక్కులాఁడు. విణ. టక్కులాఁడు.
తక్కువ. న్యూనత.
తక్కువకంటి. ఐకము.
తక్కువగు. అ. క్రి. అల్పతనొందు.
తక్కువది. విణ. హీనమయినది.
తక్కువపడు. అ. క్రి. కొఱఁతపడు
తక్కువపాటు. కొఱఁతపాటు.
తక్కువవాఁడు. విణ. హీనుఁడు,

తక్కె. రెండుపీసెలయెత్తు; తక్కెలి†
తక్కెడ. తుల, తూఁచెడి సాధనము, పేముతట్టలుఁగుచ్చి క్రేలవేసినత్రాసు; తర్కారి †
తక్కెడు. రెండుపీసెల యెత్తు.
తక్కెఱ. విణ. స్వల్పము.
తక్కెల. తక్కెలి. † [తక్కెడ.
తక్కెడ (ల). తక్కెలి. తర్కారి † రూ.
తక్కొను. అ. క్రి. యత్నించు.
తక్కోలకము } కంకోలకము, కోశ
తక్కోలము } ఫలము †.
తక్తు. హిం. సింహాసనము. [చల్ల.
తక్రము. సం. పాతికపాలు నీళ్ళు కలసిన
తక్రాటము. సం. కవ్వము.
తక్సీరు. హిం. నేరము; అపరాధము.
తక్షకుఁడు. సం. దేవయోనిసర్పవిశేషము; వడ్లవాఁడు, వడ్రంగి.
తక్షణము. సం. (మాను) చెక్కుట.
తక్షణి. సం. బాడిస, (మాను) చెక్కెడి సాధనము.
తక్షుఁడు. సం. వడ్లవాఁడు.
తగటి(టీ). విణ. సరిగది, జలతారుగలది.
తగటు. సరిగ, జలతారు.
తగడు. బంగారు మున్నగువాని రేకు.
తగనివాఁడు. చాలఁడు.
తగరము. రంగము, వంగలోహము; పొట్టేలు. సం. నందివర్ధనము.
తగరు. పొట్టేలు, గొఱ్ఱెపోతు.
తగరుబాబాస్వామి. అగ్ని.
తగరురవుతు } అగ్ని, మేషవాహనుఁడు.
తగరురౌతు }
తగవరి. న్యాయాధిపతి.
తగవు. తగుట; న్యాయము; ధనాది నిమిత్తమైన జగడము; పెండ్లప్పుడు పెండ్లికూఁతునకు తల్లిదండ్రులిచ్చెడు బహుమానము. విణ. తగినది.
తగవుగోరి. విణ. సంధిచేయువాఁడు.
తగాదా. హిం. దావా, వ్యాజ్యము.
తగినది. విణ. యోగ్యమైనది.
తగినవాఁడు. విణ. యోగ్యమైనవాఁడు.
తగిరన } ప్రపున్నాటము†.
తగిరిన }
తగిలించు. ప్రే. అంటించు; పొందించు; తగులఁజేయు, తగుల్చు. [మగు.
తగు. అ. క్రి. అర్హమగు; ఒప్పు; యుక్త
తగుకత్తి. సాధనకుపయుక్తమైన ఆయుధవిశేషము.
తగునది. విణ. యోగ్యమగునది.
తగులఁగట్టు. స. క్రి. తగిలించు.
తగులఁబడు. అ. క్రి. తగులు; కాలు, దగ్ధమగు. [దహించు.
తగులఁబెట్టు. స. క్రి. తగిలించు; కాల్చు,
తగులము. అడ్డపాటు; ఆసక్తి, కాంక్ష; వలపు. [సంగిని.
తగులాటకత్తె. తగులాటము గల స్త్రీ,
తగులాటము. బంధము, సంగము.
తగులు. ఆసక్తి; అభిలాష; వలపు; కాంక్ష; తగులాటము. అ. క్రి. చిక్కు, పట్టువడు; పట్టు, తాఁకు; పొందు, సక్తమగు; అంటు; పొసఁగు. స. క్రి. కూడపోవు, వెంబడించు. ప్రే. తగుల్చు.
తగులుకొను. అ. క్రి. తగులుకొను. స. క్రి కామించు.
తగులుకోలు. తగులుకొనుట.
తగులుగొండి. విణ. తగులుకొనునట్టిది.
తగులుచు } ప్రే. తగులఁజేయు.
తగుల్చు }
తగులుడు } తగులుట.
తగులుదల }
తగులుబడి. పట్టుబడి.
తగులువడు. అ. క్రి చిక్కు.
తగులువాటు. తగులువడుట.
తగుల్పడు. అ. క్రి. పట్టువడు.
తగువరి. వా. తగవులు తీర్చెడివాఁడు.
తగువాఁడు అర్హుఁడు; యోగ్యమైనవాఁడు
తగువు. వా. తగవు; ఉచితప్రకారము.
తగ్గు. తక్కువ, న్యూనత; త్రివర్గమునందొకటియగుక్షయము. అ. క్రి. తక్కువగు; వెనుకకుఁదీయు; తెగిపడు.
తగ్గుదల. తక్కువ.
తగ్గురవలి. మంద్రధ్వని.
తచ్చన. కపటము; పరిహాసము; తంత్రము.
తచ్చనలాడు. అ. క్రి } పరిహసించు.
తచ్చనసేయు. స. క్రి }

తజివీ(వీ)జు. హిం. ఆలోచన; తీర్పు, పరిష్కారము; ఊహ; తలఁపు.
తటకా. నిశ్చేష్టత
తటకాపడు. అ. క్రి. చేష్టలుడుగు.
తటకాపాటు. ఆశ్చర్యము, తటకాపడుట.
తటతట. గుండెలదరుట మొదలగు వాని యందలి ధ్వన్యనుకరణము.
తటమట. మోసము. విణ. మోసము గలది; కలఁతనొందినది. [కలఁచు.
తటమటించు. స. క్రి. మోసపుచ్చు;
తటము. సం. వరిమడి; దరి, ఏటిఒడ్డు; ప్రదేశము; కొండచఱియ, పర్వతశిఖరము క్రింది మెరక.
తటవట, రూ. తటమట.
తటవటచేయు. స. క్రి. మోసపుచ్చు.
తటస్థము. సం. విణ. సమీపమునందున్నది; ఒనఁగూడినది. [గూడు.
తటస్థించు. సం. అ. క్రి. సమీపించు, ఒనఁ
తటస్థుఁడు. సం. విణ. న్యాయస్థుఁడు.
తటాక(గ)ము. సం. చెఱువు.
తటాన. ద్ర. క్రి. విణ. తటాలున.
తటాయించు. స. క్రి. అడ్డగించు.
తటారించు. అ. క్రి. ప్రవేశించు.
తటాలు. తటతట. [దబ్బున.
తటాలున. ద్ర. క్రి. విణ. అతిశీఘ్రముగ,
తటి. సం. దరి, ఏటిఒడ్డు; ప్రదేశము.
తటిత్తు. సం. మెఱపు.
తటిత్పతి. సం. మేఘుఁడు.
తటిత్వంతము. సం. మేఘము.
తటిని. సం. నది.
తటుకు(క్కు)న. ద్ర. క్రి. విణ. తటాలున
తటుకుపాటు. ఆశ్చర్యము.
తట్ట. వెదురుబద్దలు మొదలగువానితో నల్లిన పల్లిక; ఇత్తడి లోహముతో చేసిన తబుకు; చిన్న గంప.
తట్టగిల్లు. అ. క్రి. తట్టయగు.
తట్టము. టంగువాఱు.
తట్టన. ధైర్యము.
తట్టాడు. స. క్రి. ఇట్టట్టు (అడుగులు) ఇడు.
తట్టి. కుంచెము; వేఁటతెర.
తట్టు. శబ్దభేదములలో నొకటి; సద్యాది తీరము, దరి; పార్శ్వము. అ. క్రి. కలుగు; తోఁచు. స. క్రి. కొట్టు, చఱచు, హిం. పొట్టి గుఱ్ఱము.
తట్టుచేయి. కోటకొమ్మ మీఁది అవయవ విశేషము. [పునుఁగు.
తట్టుపునుఁగు. తట్టి యొత్తిన మేలైన
తట్టుముట్టాడు. స. క్రి. (దారిద్ర్యము) చుట్టుకొను.
తట్టువ. గుఱ్ఱము, కుత్సితాశ్వము.
తట్టువడు. అ క్రి. బాధపడు.
తట్టువము. రూ. తట్టువ.
తట్టువా. అశ్వము.
తట్టువిఱుగఁబడు. అ. క్రి. ఆనతమగు.
తట్ర. స్వర్ణకారజాతి.
తట్రవాఁడు. స్వర్ణకారుఁడు
తడ. అడ్డి; కడ; ధన్వము †.
తడఁబడు. అ. క్రి. తొట్రుపడు; వ్యత్యాసపడు; చలించు. ప్రే తడఁబఱచు.
తడఁబాటు. వ్యత్యాసము; చలనము.
తడక. గుడిసెకు తలుపుగా వేయునట్టిది. రూ. తడిక.
తడకట్టు. అడ్డగింత. స. క్రి. అడ్డగించు.
తడక ద్రోపరి. తడిక త్రోసివేసి గుడిసెలలో దొంగిలువాఁడు. [కడుపు.
తడకవాటుతెరడొక్క. అంటుకొనిపోయిన
తడకాలు. మల్లబంధ విశేషము.
తడగము. రూ. తణగము.
తడ. ధన్వ వృక్షము.
తడప. పట్టగానుండు నార.
తడపెట్టు. స. క్రి. తడఁబఱచు.
తడయు. అ. క్రి. ఆలస్యము చేయు; తడవులాడు ?
తడవ. తేప, ఆవృత్తి (ఒక తడవ అని).
తడవాడు. అ. క్రి. దోఁగాడు; తడఁబడు.
తడవియాడు. అ. క్రి. దోఁగాడు.
తడవిల్లు. తడబద్దలతోఁ జేసిన విల్లు.
తడవు. ఆలస్యము; చిరకాలము. అ. క్రి. చేతులతో అట్టిట్టు ప్రాకులాడు; దోఁగాడు; స. క్రి. నిమురు; వెదకులాడు; ప్రస్తావించు; విచారించు; రక్షించు.
తడవుఁగనినపట్టిఁగన్నయ్య. శివుఁడు.
తడవుట. అన్వేషణము.

తడవుడు. కెదకుట; విమర్శ.
తడవుదాల్పు. ఒంటిజందెపువాఁడు.
తడవులనిడుపఁడు. శేషుఁడు.
తడి. ఆర్ద్రత, తేమ; నీరు. విణ. తేమగలది, ఆర్ద్రము.
తడిక ఆకులు వెదురుబద్దలు మున్నగువానితోఁ జాఁపవలెఅల్లి దడితలుపు మున్నగువానివలె ఉపయోగించుకొను సాధనము; పక్షులను వేటాడువాఁడు మఱుఁగుగానుంచుకొను సాధనము. రూ. తడక.
తడికద్రోపరి. తడకద్రోపరి.
తడిపొడి. విణ. కొంచెముతడిగలిగి పొడిగానుండునది.
తడియు. అ. క్రి. ఆర్ద్రమగు.
తడియొత్తు. తడితుడుచుకొను గుడ్డ.
తడుక. తడక.
తడుకు. తోఁటమొదలగువానిచుట్టు నేర్పఱచెడు వెలుగు; బొండెము.
తడుకున. ద. క్రి. విణ. తటుకున.
తడుపంచ. భుజశిరమునందు వైచుకొను బట్ట.
తడుపు. గోఁచి; చిన్నవస్త్రము; ఆర్ద్రత్వము; తడుపంచె. విణ. తడిసినది. ప్రే. తడియఁజేయు.
తడుపుదాలుపు. బ్రహ్మచారి, కౌపీనదారి.
తడుము. అ. క్రి. ఆలోచించు. స. క్రి. నిమురు.
తడువు. తడవు ?.
తడువుతిర్పు. విలంబితము ?
తడువులనిడుపఁడు. శేషుఁడు.
తణగ(గా)ము. ఎద్దుమీఁద నీళ్లుతెచ్చెడి తోలుసంచి (తోలుబరువు).
తణగాయెద్దు. నీళ్లుతెచ్చెడి యెద్దు.
తతకము. సం. వాయువు.
తతచ్ఛదము. సం. అఱఁటి†
తతము. సం. వీణ మొదలగు వాద్యము. గాలి. విణ. విస్తృతము, విరివియైనది; వ్యాపించినది.
తతి. సమయము. సం. సమూహము.
తతిమ్మా. హిం. విణ. మిగత, మిగిలిన.
తత్తడి. గుఱ్ఱము.
తత్తడినెక్కుదంట. కుబేరుఁడు, అశ్వవాహనుఁడు.
తత్తబడ పరివారము.
తత్తరపాటు. సంభ్రమము.
తత్తరము. సంభ్రమము.
తత్తఱ. తొట్రుపాటు, సంభ్రమము.
తత్తఱపడు. అ. క్రి. తొట్రుపడు.
తత్తఱపాటు తత్తఱపడుట, సంభ్రమము.
తత్తఱపెట్టు. స. క్రి. తత్తఱపఱచు.
తత్తఱము. స్ఖలనము; సంభ్రమము.
తత్తఱించు. అ. క్రి. సంభ్రమించు; చలించు
తత్తఱిలు(ల్లు). అ క్రి. తొట్రుపడు.
తత్తళి. తత్తడి, గుఱ్ఱము.
తత్తాదృక్కు. సం. సాటిలేనిది.
తత్తెర. సారాపోసెడు తిత్తి
తత్పరుఁడు. సం. విణ ఆసక్తుఁడు.
తత్పురుష. సం. ఒక సమాసము.
తత్రత్యము. సం. విణ. అక్కడ కలిగినది.
తత్త్వజ్ఞుఁడు. సం. విణ. తత్త్వము తెలిసిన వాడు.
తత్త్వము. సం. పరమాత్మ; స్వరూపము; స్వభావము; నృత్యాదివిలంబితమానము.
తత్సమము. సం. సంస్కృతముతోసమమై తెనుఁగు విభక్తిగల శబ్దము.
తత్సము. సం. మృగపక్షుల కొసము చేసిన యెర మాంసము ?
తథాగతుఁడు. సం. బుద్ధదేవుఁడు.
తథ్య. తథ్యము. ప్రథమావిభక్తి ప్రత్యయ లోపము.
తథ్యము. సం. యథార్థము, సత్యము. విణ. సత్యమైనది.
తదాత్వము. సం. ఆకాలము.
తదియ. తృతీయ, పక్షమునందు మూడవ తిథి.
తదీయము. సం. తత్సంబంధమైనది.
తద్గుణము. సం. ఒక అర్థాలంకారము; ఆ గుణము.
తద్ద, తద్దయు. క్రి. అవ్య. ఎంతయు, అత్యంతము.
తద్దినము. సం. ఆ దినము. వా. మృతి బొందిన దినము, ఆబ్దికము.
తద్దె. ఒక పండుగ.
తద్ధర్మము. సం. భూతభవిష్యద్వర్తమానములను చెప్పెడి క్రియ.
తద్భవము. సం సంస్కృత శబ్దమునుండి కలిగిన శబ్దము.

తనకలి. చిక్కు. విణ. చిక్కు గలది; చిక్కులఁబెట్టువాఁడు.

తనఖా. హిం. దత్తపత్రము, తాకట్టు.

తనఖీ. హిం. విమర్శ

తనంతగలయతఁడు. స్వయంభువు.బ్రహ్మ

తనంతగలయది. బ్రహ్మము, స్వయంప్రకాశము.

తనదు. స్వసంబంధి

తనదుపలుకు. తనమాట.

తనధర్మము. మి. స్వధర్మము.

తనము. అప. భావార్థమునందువచ్చెడు ఒక ప్రత్యయము (పెద్దతనము, చిన్నతనముఅను మొ).

తనము. సం. చందనము; చిత్తము?.

తనయ. సం. పుత్రిక, కూఁతురు.

తనయుఁడు. సం. పుత్రుఁడు, కొడుకు.

తనరారు. అ. క్రి. ఉన్నతమగు; అతిశయించు. [విజృంభించు; ఒప్పు.

తనరు మంజులము. అ.క్రి. అతిశయించు;

తనరుచు. అ.క్రి. రూ. తనరు. ప్రే. తనరఁజేయు.

తనరుపు. అతిశయము;పాదవు;విశాలము.

తనర్చు. రూ. తనరుచు

తనర్పు. తనరుపు; వెడలుపు;సంతోషము.

తనావి. స్తంభములమీఁది గోడకు క్రింద వేసెడు పెద్ద కొయ్య దూలము.

తని. విణ. అల్పము; సూక్ష్మము.

తనిఖీ. హిం. విమర్శ. [శరీరత.

తనిమము. సం. కార్శ్యము; విస్తారము;

తనియు. అ. క్రి. తృప్తిపడు.

తనివి }
తనివు } తృప్తి.

తనివెచ్చ. ఇనుమంత కాఁక.

తనివోవు }
తనిసను } అ. క్రి. తృప్తిపడు.

తను. విణ. తనువు శబ్దము యొక్క లుప్త రూపము. వా. స. తాను.

తనుకు. తాపము. అ. క్రి. కలగు, ప్రాప్తించు; జ్వలించు; ప్రకాశించు; తపించు.

తనుత్రము }
తనుత్రాణము } సం. కవచము, బొందలము.

తనుధర్మము. సం. దేహధర్మము. జననమరణాది. [పడు.

తనుపారు. అ. క్రి. చల్లనయగు; తృప్తి

తనువు తర్పణము, తనివి, తృప్తి నొందించుట; శైత్యము; శైత్యోపచారము; పితృయజ్ఞము; తడి; సంతోషము; వజ్రకాంతి. ప్రే. తనియఁజేయు. రూ. తన్పు. [స్త్రీ

తనుమధ్య. సం. సన్ననినడుముగల స్త్రీ;

తనుయాత్ర సం. శరీర యాత్ర.

తనువడు. అ. క్రి. చల్లఁబడు.

తనువు. సం. దేహము; తోలు. విణ. చిన్న; బక్క; సన్నము.

తనువెచ్చ. ఇనుమంత కాఁక.

తనూజుఁడు సం. కొడుకు.

తనూనపాత్తు. సం. అగ్నిహోత్రుఁడు.

తనూభవుఁడు. సం. కొడుకు.

తనూరుహము. సం. వెంట్రుక; ఱెక్క. రూ. తనురుహము.

తన్కు. తనుకు. [నిచ్చు.

తన్నిడు. అ. క్రి. స్వాధీనమగు; తన్నుదా

తన్ను. పాదఘాతము. స. క్రి. కాళ్లగ్రుచ్చు, పాదముతో తాడనముచేయు; ఒరయు. [కోల.

తన్నుఁగోల. ఏటవాలుగా పోటి పెట్టిన

తన్నుబల్ల. ద్వారముయొక్క అరిగాళ్ల మీఁద వేసెడు పలక.

తన్నుబిల్ల. బాలక్రీడావిశేషము. [కొను.

తన్నులాడు. అ. క్రి. ఒకరినొకరు తన్ను

తన్మయము. సం. తత్స్వరూపమైనది.

తన్మాత్రము. సం. శబ్దాది. (పంచతన్మాత్రములు—పంచమహాభూతములు— శబ్దతన్మాత్రము, స్పర్శతన్మాత్రము, రూపతన్మాత్రము, రసతన్మాత్రము, గంధతన్మాత్రము. [గల స్త్రీ; స్త్రీ.

తన్వి. రూ, తనివి. సం. పలుచని శరీరము

తపతప. ఱెక్కలు కొట్టుకొనుటయందగు ధ్వన్యనుకరణము. [తపించు.

తపతపలాఁడు. అ.క్రి. ఆఁకలిచే ప్రాణము

తపన. వా. తపనము.

తపనము. సం. తాపము; నాయిక కు

ప్రియవియోగకాలమందు మన్మథావేశ
ముచే కలిగెడు చేష్ట; వేసంగికాలము;
నరకవిశేషము; జీడి†.
తపనీయము. సం. బంగారు.
తపనుఁడు. సం. సూర్యుఁడు.
తపము. సం. వేసంగికాలము; కాయశోష
ణము, ఉపవాసాదిరూపమైన తపస్సు;
ఒకలోకము; చాంద్రాయణాది వ్రతము;
శిశిరఋతువు; మాఘమాసము; ఆలో
చన; గీతోక్తమైన త్రివిధమగు తపస్సు.
తపముపడు. సం. స. క్రి తపస్సుచేయు.
తపసి. ఋషి, తపస్వి; గార†.
తపసి కన్నుపవ. అత్రినేత్రజుఁడు,
చంద్రుఁడు.
తపస్య. సం. వ్రతచర్య.
తపస్యము. సం. ఫాల్గునమాసము.
తపస్వి. సం తపస్సుచేసెడిముని. విణ.
కనికరింపఁదగినవాఁడు.
తపస్విని. సం. తాపసురాలు; కటుక
రోహిణి†, జటామాంసి†.
తపస్సు. సం తపము
తపారము, తపారు } ఒకదినుసు కుల్లాయ.
తపాలా అంచెలద్వారా జాబులంపుట.
తపాలాకచ్చేరి. పత్త్రాలయము.
తపించు. సం. అ క్రి. ఎండు; కాలు;†
జ్వరాదులచే తాపమునొందు; తపస్సు
చేయు. రూ. తపియించు.
తపేల. వండుకొనెడి యిత్తడిపాత్ర.
తపోధనుఁడు సం తపస్సే ధనముగాఁగల
వాఁడు, ఋషీశ్వరుఁడు.
తప్తము. సం విణ కాఁచఁబడ్డది; కాల్పఁ
బడ్డది; ఎండించఁబడ్డది.
తప్తవాలుకము సం. నరకభేదము.
తప్ప. గింజపట్టని ధాన్యము అవ్య. విచా
ర్థకము, తక్క. [ించు, పారఁజూచు.
తప్పకన జూచు. స క్రి. నిదానించి విలో
తప్పకాయ విత్తుపట్టనికాయ.
తప్పట. పప్పెట.
తప్పఁద్రొక్కుట. అపస్మారప్రవర్తనము;
ఆజ్ఞోల్లంఘనము చేయుట.

తప్పనవారి. తప్పుత్రోవ. [ధాన్యములు.
తప్పలు. బ. కొంత గింజపట్టిన సకల
తప్పిదము. తప్పు
తప్పు. అపరాధము, నేరము, దోషము.
అ. క్రి తప్పుచేయు; తక్క. స. క్రి
అతిక్రమించు; పరాకగు.
తప్పుడు. తప్పట.
తప్పుడుగాయి. పక్షివిశేషము.
తప్పుడువడు అ క్రి. తప్పుపడు; పరితప్పు
తప్పుత్రోవ. పెడదారి, అపమార్గము
తప్పుపల. తప్పట.
తప్పుదారి. అపథము, తప్పుత్రోవ.
తప్పుదెబ్బలు. బ బళ్లయందు ప్రొద్దెక్కి
వచ్చినఁదులకై వచ్చిన క్రమమును పట్టి
బాలురను ఉపాధ్యాయులు కొట్టెడు
ఒకటి రెండు మొదలగు దెబ్బలు.
తప్పెట. పటహవాద్యము; పనకుకుర్తము†
తప్పెల. తపేల, వంటగిన్నె రూ తప్పేలా
తఫావతు. హిం. భేదము.
తఫసీలు. హిం. వివర్ణము.
తబక తుచ్ఛధాన్యము.
తబము. తపస్సు.
తబిసి. ఋషి
తబిసీళ్ళు. తేడా.
తబుకు. తాంబూల పాత్రము; పాత్రము
తబుసు. తపస్సు.
తబేలా. హిం అశ్వశాల.
తబ్బిబ్బు. విపర్యయము; తొట్రుపాటు. బ.
నిలుకడలేని రచనలు
తబ్సీలు. హిం. మార్పు.
తమంగము. సం. మంచె.
తమకపడు అ. క్రి. సంభ్రమించు, త్వర
పడు; మోహపడు.
తమకము. త్వర; మోహము; ప్రేమము.
తమకి. విణ. త్వరగలవాఁడు; మోహము
గలవాఁడు.
తమకించు. అ. క్రి. త్వరపడు; చలించు.
తమకు. విధము. అ. క్రి. చలించు; వెను
దీయు.
తమగము. మంచె; మంటపము.
తమట. జ్వాల.

తమటము. తప్పెట.
తమమయము. మీ మయము.
తమము. సం. చీఁకటి; ఒకగుణము; శోకము; రాహుగ్రహము.
తమరకము / తమరము } సం. తగరము.
తమరు. తాము.
తమలపాకుతీఁగె. నాగవల్లి†.
తమలపాకులు. బ. నాగవల్లీదళములు
తమలము. తాంబూలము.
తమస్విని సం. రాత్రి.
తమస్సు. సం. చీఁకటి; తమోగుణము; అజ్ఞానము, మోహము.
తమాము. హిం. విశే. అంత, పూర్తిగా.
తమాయించు. అ. క్రి. శమించు, స్తిమితపడు. [పత్రము; చీఁకటిచెట్టు.
తమాలపత్రము సం. బొట్టు; మకరికా
తమాలము. సం. బొట్టు; కత్తి; ఉలిమిరి†; చీఁకటిచెట్టు.
తమాషా హిం. వేడుక.
తమి త్వర; కుతూహలము; అపేక్ష; వలపు. సం. రాత్రి. చీఁకటి.
తమిఁద. రాగిపైరు.
తమిఁడ(దె)లు. బ. రాగులు, చోళ్లు.
తమికొను. అ. క్రి. త్వరపడు; కుతూహలపడు; అపేక్షపడు; మోహపడు. ప్రే. తమికొల్పు.
తమిదెలు బ. చోళ్లు.
తమిరె. కాఁడినడిమిచీల.
తమిస్ర. సం. చీఁకటిరాత్రి; దిమ్మచీఁకటి
తమిస్రము. సం. చీఁకటి; కోపము.
తముకు. తుడుమువాద్యము.
తములపాకు. నాగవల్లీదళము.
తములపుటాకు తములపాకు.
తములము. తాంబూలము.
తమోఽపహుఁడు. సం. సూర్యుఁడు; చంద్రుఁడు; అగ్నిహోత్రుఁడు.
తమోమణి. స. మెఱుఁగుఁడుఁబురుగు.
తమ్మ. చర్వితి (నమలిన) తాంబూలము; పింబి, తఁటు†.
తమ్మంటు కుండలము.
తమ్మకఱ. తాఁబూలపు మఱక.
తమ్మటము. తప్పెట.
తమ్మతనుకు / తమ్మపడిగ-ము } పతద్గ్రహము, తాంబూలము ఉమియు పాత్రము.
తమ్మలము. తాంబూలము.
తమ్మళ. తంబళ.
తమ్మళి తంబళవాఁడు. [హము.
తమ్మి. పద్మలత; పద్మము; పద్మవ్యూ
తమ్మికంటి. పద్మాక్షి, కమలము వంటి కన్నులు గల స్త్రీ; స్త్రీ; కమలాక్షుఁడు, విష్ణువు.
తమ్మికెంపు. పద్మరాగమణి. [హస్తము.
తమ్మికేలు. కరకమలము, పద్మము వంటి
తమ్మిగద్దియ దళవాయి / తమ్మిగద్దియసామి } బ్రహ్మ, కమలాసనుఁడు.
తమ్మి చక్కలిగింత / తమ్మిచుట్టము } సూర్యుఁడు, పద్మినీవల్లభుఁడు.
తమ్మిచూలి. బ్రహ్మ, పద్మభవుఁడు.
తమ్మిచెలి. సూర్యుఁడు, కమలాప్తుఁడు.
తమ్మిదీవి. పుష్కరద్వీపము
తమ్మిదొర. పద్మినీవల్లభుఁడు, సూర్యుఁడు
తమ్మిపగతుఁడు. అబ్జారి, చంద్రుఁడు.
తమ్మిపుట్టు. బ్రహ్మ, పద్మభవుఁడు.
తమ్మిబిడారంపు గరితమిన్న. లక్ష్మి, పద్మాలయ.
తమ్మి మోహరము. పద్మవ్యూహము.
తమ్మియ. చెవితమ్మె; పలుపుతమ్మె.
తమ్మియింటిగరిత. పద్మాలయ, లక్ష్మి.
తమ్మిజాయి. కెంపు, పద్మరాగము.
తమ్మివాల్గంటిమగఁడు. సూర్యుఁడు, పద్మినీవల్లభుఁడు.
తమ్ము. తమ్ముఁడు.
తమ్ముఁడు. అనుజుఁడు, కనిష్ఠభ్రాత
తమ్ములపగవాఁడు చంద్రుఁడు, అబ్జారి.
తమ్ములము తాంబూలము. [ప్తుఁడు.
తమ్ములవిందు. సూర్యుఁడు, కమలా
తమ్మువాఁడు. తమ్ముఁడు.
తమ్మె. చెవియొక్క అడుగు భాగము; పలుపుయొక్క ముందు భాగము.
తయారు. హిం. విశే. సిద్ధమైన.
తయినాతి. హిం. కాచికొనియుండుట.

తయిరు. దధి, పెరుగు.
తరంగ. తరంగము.
తరంగము. సం. అల, కెరటము.
తరంగిణి. సం. నది.
తరంతకము. సం. ఏరుదాఁటెడిపుట్టి.
తరండము. సం. ఓడ; పుట్టి; గాలపు దారముకట్టినకొయ్య మొ.
తరఁగ. అల. బ. తరంగములు.
తరకటించు. అ. క్రి తర్కించు.
తరకటింపు. తర్కము.
తరకనము } అమ్ముల పొది.
తరకసా }
తరక్షము } సం. సివంగి.
తరక్షువు }
తరగంపియ } ఒకదిన సుఖంపము.
తరగంపె }
తరగతి. మి. గ్రా. తరిమను దెలి పెడు భాగము. [కొనెడి సొమ్ము.
తరగతిగుండ్లు. మి. గ్రా. బ. మెడకుకట్టు
తరటు. కళ; అశ్వాదుల శీఘ్రలంఘనము; తోలుసారి.
తరణము. సం. దాఁటుట; ఓడ.
తరణి. సం. ఓడ; దాఁటుట; పిన్నగోరంటి; సూర్యుఁడు; సముద్రము.
తరణికాంతము. సం. సూర్యకాంతశిల.
తరతర. ప్రప్రథమము.
తరతరము. అవ్య క్రి విణ. క్రమముగా; నానాటికి; పరంపరగా.
తరపణ్యము. సం. రేవు, ఓడనడపువాని కిచ్చెడు కూలి.
తరపు స. క్రి. హరించు, పోఁగొట్టు.
తరఫు. హిం. పక్షము; వైపు.
తరబడి. తరము; మానము; సామ్యము; వరుస; వస్తువు.
తరబియ్యతు. హిం. నేర్పు.
తరమిడి. శీఘ్రము; అత్యంతము.
తరము. పురుషాంతరము; సమూహము; మానము; సామ్యము; వరుస; దినుసు. విణ. శక్యము; శక్తము; సమానము; సంభ్రమము; శ్రేష్ఠము; ఇద్దరుమోయు బలువు. సం. దాఁటుట,

తరలిక. యాత్ర. [బయలు వెడలు.
తరలు. అ. క్రి. ప్రయాణమగు, కదలు,
తరలుడు. యాత్రి.
తరవరి } పట్టాకత్తి. రూ. తరవళి.
తరవలి }
తరవాణి. పుల్లనీళ్లు, పులిసినగంజి.
తరవాయి. సమయము; ఉపక్రమము; వరుస, అనుక్రమము; తడవ; మిగిలినది.
తరవారి సం. కత్తి; పట్టాకత్తి.
తరవు శీఘ్రము.
తరసము. సం. మాంసము.
తరస్వి. స.విణ. వేగముగ నడుచువాఁడు; బలిమిగలవాఁడు
తరస్సు. సం. బలిమి; వడి.
తరహా. హిం. విధము, రీతి.
తరళము. సం. హారమధ్యరత్నము; గంజి. విణ. చలించునది; అనురాగముగలది; ప్రకాశించునది.
తరళితము సం. విణ. చలించినది.
తరళేక్షణ. సం. క్రాలుగంటి.
తరాజు } త్రాసు, తుల.
తరాసు }
తరి. త్రచ్చుట; వెన్న. సం. ఓడ; పాగ; మబ్బు; మాగాని.
తరించు. సం. స. క్రి. (సముద్రము మొదలగువానిని ఓడ మొదలగు సాధనములచే) దాఁటు.
తరికంబము. చల్లకవ్వము.
తరికాఁడు. విణ. త్రచ్చువాఁడు.
తరిగంబము. కుటరము.
తరిగట్టు. కవ్వపుమల, మందరగిరి.
తరిగట్టుత్రాడు శేషఫణి.
తరిగట్టుదారి. విష్ణువు, కూర్మమూర్తి.
తరిగడవ. మంథని. [ఆవు.
తరిగలావు. చాలవెన్న వచ్చెడి పాలిచ్చు
తరిగొండ. మంథాద్రి, మందరాద్రి.
తరిగొట్టు. ఒకదినుసుకూరాకు, విశల్య.
తరిగోల. కవ్వము, మంథానము.
తరిమెట్టు. స.క్రి. పెరుగుని వేదనము చేయు
తరిటి. రెండుపెండెలు బిగించెడు గోనెపట్ట. రూ. తరిట్టె

తరితీపు ఉపేక్ష; అపేక్ష; ఆలస్యము; గర్వము; ప్రీతి. [ఉపేక్షించు.
తరితీపుసేయు. అ. క్రి. గర్వించు. స క్రి.
తెల్లయేనుఁగు. ఐరావతము.

తెల్లలొద్దుగు. జీర్ణవృంతము.
తెల్లవట్టివేరు. లామజ్జకము†.
తెల్లవస. హైమవతి†.
తెల్లవాఁడు. జాతివాఁడు, శ్వేతముఖుఁడు.
తెల్లవాఱగ. ప్రభాతకాలము.
తెల్లవాటి. తెల్లవాఱగ. [సారహీనమగు.
తెల్లవాఱు. అ. క్రి. ఉదయమగు; తెల్లనగు;
తెల్లవాఱుగడ. ప్రభాతకాలము.
తెల్లవావిలి. శ్వేతసురస†.
తెల్లసెనగలు. బ. సెనగలలో భేదము.
తెల్లావలు. సిద్ధార్థము†.
తెల్వికాఁడు. ఎఱుకవాఁడు.
తెవ. వర్గము, తెగ.
తెవడు. స. క్రి. తిరస్కరించు.
తెవులు. తెగులు, రోగము.
తెవులుగొంటు. విణ. రోగి.
తెవులుగొను, తెవులువడు } అ. క్రి. రోగగ్రస్తమగు.
తెవ్వగొంటు. తెవులుగొంటు.

## తే

తేఁకు. శాకోటము, టేఁకు†. [తెలివి.
తేఁకువ. ధైర్యము; భయము; జ్ఞానము,
తేఁజెట్టు. నారికేళ వృక్షము.
తేఁటి. తుమ్మెద.
తేఁటితెగదణి, తేఁటియల్లెవాఁడు, తేఁటియల్లెవింటిదొర } మన్మథుఁడు.
తేఁడు. అ.క్రి. శయనించు. స.క్రి. ఛేదకు.
తేగ. తాటిమొలక.
తేగవ వృద్ధి; నాశము.
తేగము. త్యాగము.
తేగాకత్తి. ఛురకత్తి.
తేజనకము. సం. శాకివెదురు†.
తేజనము. సం. వెదురు†
తేజని. సం. చాఁగ†.
తేజము. సం. తేజస్సు.
తేదరిలు(ల్లు). ప్రకాశించు.
తేజస్సు. సం. ప్రకాశము; దీప్తి; ప్రభావము; ప్రతాపము; రేతస్సు
తేజస్వి. సం. విణ. తేజస్సుగలవాఁడు.

తేజి. మేలుజాతిగుఱ్ఱము; గుఱ్ఱము.
తేజితము. సం. విణ. వాఁడిచేయఁబడ్డది.
తేజీ. తేజి. [గుఱ్ఱము.
తేజు. ఉత్తమాశ్వము, అరేబియా దేశపు
తేజో. ప్రకాశము; కాంతి; ప్రతాపము.
తేట. నైర్మల్యము; ప్రసన్నత; సౌందర్యము; తెలివి; తేటిన మజ్జిగ మొదలగునది. విణ. నిర్మలము, ప్రసన్నము; విశదము
తేటతెల్ల. విణ. మిక్కిలి స్పష్టము; స్పష్టము
తేటపడు. అ. క్రి. విశదమగు.
తేటిక. తెప్ప.
తేడా. పెచ్చు.
తేఁపు. ఉద్గారము.
తేది. తారీఖు, తిథి.
తేనియ. తేనె.
తేనియతిండి. మధుపము, తుమ్మెద.
తేనీఁగ. జుంటీఁగ. [యము.
తేనీర్లు బ. తేయాఁకువేసి కాఁచిన కషా
తేనె. మధువు.
తేనెగద్ద. పక్షివిశేషము.
తేనెగాజు. కాచవలయ విశేషము.
తేనెటీఁగ. తేనెకూర్చెడి యీఁగ, మధుమక్షిక.
తేనెతిండి మధుపము; తుమ్మెద.
తేచేతెట్టె, తేనెతెర } మధుపటలము.
తేనెతొన. విణ. మధుపూరితము. బ. భక్ష్యభేదములు.
తేనెతొల. భక్ష్యవిశేషము.
తేనెదానిమ్మ. తియ్యదానిమ్మ†.
తేనెపటికబెల్లము చిన్న పూఁదేనె.
తేనెపట్టు. మధుపటలము.
తేనెమామిడి. రసాలము, తియ్యమామిడి†.
తేనెమ్రాను. శేశముష్టి†.
తేనెయరఁటి. మధుకదళి, బూడిదవర్ణపు పండ్లుగల నల్ల అరఁటి†.
తేనెసారా. తేనెచేత చేసిన మద్యము.
తేప. అవృత్తి; తడవ; తెప్ప; ప్లవము; అతివృద్ధి; లఘుత్వము.
తేపిక. తెప్ప, ప్లవము
తేమ. తడి, ఆర్ద్రత. విణ. తడిగలది.
తేమగిల్లు. అ. క్రి. ఆర్ద్రమగు, చెమ్మగిల్లు.

తేమనము. సం. తడియుట; తిమ్మనము; మజ్జిగపులుసు.
తేమము. సం. తడియుట.
తేమానము. వడ్డి.
తేమ్రాను. తెంకాయమ్రాను.
తేయాకు. తే అను ఒక దినుసు ఆకు.
తేయు. అ. క్రి. అఱుగు
తేర. తేట; కానకుండ నిమిత్తము లేకుండ ఊరక వచ్చుట; సంబంధములేమి. విణ. సంబంధములేనిది. క్రి. విణ. వ్యర్థముగా; అనాయాసముగా.
తేరకత్తియ / తేరకత్తె } విణ. అన్యురాలు.
తేరకాఁడు. విణ. సంబంధములేనివాఁడు; అన్యుఁడు.
తేరకు. ద్ర. అవ్య. క్రి. విణ. వ్యర్థముగా; అనాయాసముగా.
తేరకుఁదేర. అవ్య. క్రి. విణ. అప్రయత్నముగా.
తేంగొను. అ. క్రి. తేటపడు.
తేరసగణములు. త్రయోదశగణములు.
తేరా. హిం. త్రయోదశవాచకము.
తేరినది. విణ. ప్రసన్నము.
తేరు. రథము; బండి. అ. క్రి. కలుగు.
తేరుకాఁడు. రథికుఁడు.
తేరుపూన్పరి. సారథి.
తేర్చు. రూ. తేఱుచు.
తేఱి. కాఁచి తేఱిన నెయ్యి.
తేఱికొనఁజూచు / తేఱిచూచు } స. క్రి. తెప్పగాచూచు.
తేఱిచూపు. తేటపడఁజూచుట.
తేఱు. జలాదుల నైర్మల్యము, ప్రసన్నత. అ. క్రి. తేటపడు; నిర్మలమగు; ప్రసన్నతనొందు; ఊఱడిల్లు; స్వస్థతనొందు; తెప్పిఱు; కలుగు; ముగియు; కడతేఱు; మరణించు.
తేఱుకొను. అ. క్రి. స్వస్థతనొందు.
తేఱుగడ. ముగియుట; తెలివిడి.?
తేఱుచు. ప్రసన్నతనొందించు; చంపు.
తేలగిలఁబడు / తేలగిలు(ల్లు) } అ. క్రి. పైకి తేలు; పరవశమగు.
తేలవేయు. స. క్రి. తేలగిలఁజేయు.
తేలాడు. అ. క్రి. తేలు.
తేలించు. స. క్రి. ఓడించు; తేలగిలఁజేయు
తేలిక. లఘుత్వము. విణ. లఘువు.
తేలిపోవు. అ. క్రి. హానిచేయక తొలఁగిపోవు; ఓడిపోవు; నిష్ఫలమగు.
తేలియాడు. అ. క్రి. తేలు.
తేలు. వృశ్చికము. అ. క్రి. నీళ్లలో మునఁగక మీఁదసంచరించు; నీళ్లలో క్రీడించు; స్నానముచేయు; తేలగిల్లు; పొడచూపు; సిద్ధించు; పరిష్కృతమగు.
తేలుకొండి. వృశ్చికాళి†.
తేలుచు. ప్రే. తేలఁజేయు. రూ. తేల్చు.
తేలుబాణము. బాణసంచులో భేదము.
తేలుమణి. తేలుకొండి†; వృశ్చికమణి.
తేలుమీను. చిలిచిమము.
తేలుమేవరి. ఉదుము.
తేలుమొన. తేలుకొండి†.
తేలురాసి. వృశ్చికరాశి.
తేలువాఱు. అ. క్రి. పుట్టు.
తేవ. ఉత్సవవిశేషము.
తేవనము సం. ఆటతోఁట; ఆట.

## తై

తైజసము. సం. బంగారువెండి మొదలగు ధాతుద్రవ్యము; రాజసగుణము.
తైజసావర్తని. సం. బంగారు మొదలగునవి కరఁగు మూస.
తైజసుఁడు. సం. సూక్ష్మదేహాభిమానియగు జీవుఁడు; హిరణ్యగర్భుఁడు.
తైతిలము. సం. ఒకకరణము; ఖండెఁగ.
తైత్తిరము. సం. తిత్తిరిపక్షుల సమూహము.
తైత్తిరీయము. కృష్ణయజుర్వేదము; ఒక ఉపనిషత్తు.
తైనాతి. హిం. ఎప్పుడు కనిపెట్టుకొనియుండెడిబంటు.
తైరు; పెరుఁగు, దధి.
తైర్థికుఁడు. సం. విణ. తీర్థసేవ చేయువాఁడు.
తైలపర్ణి. సం. చిల్లమద్ది; పీతచందనము†.
తైలపాయిక. సం. గబ్బిలము.
తైలము. సం. నూనె.
తైలికుఁడు. సం. తెలికలవాఁడు.
తైలీనము సం. విణ. తిలలుపండునది (పొలము).
తైషము. సం. పుష్యమాసము.

# తొ

తొంక. రూ. తొఁక. [స్రవించునది.
తొంగలి. ప్రకాశము. విణ. వాలునది;
తొంగలించు. అ. క్రి. అతిశయించు; ప్రకాశించు; వికసించు; వర్ధిల్లు; స్రవించు నిక్కు.
తొంగలిగొను. అ. క్రి. తొంగలించు.
తొంగలిపాట్లు. బ. నతి.
తొంగలిఱెప్ప. దట్టమగు వెండ్రుకలుగల కంటిఱెప్ప, ఘనపక్ష్మము.
తొంగిళ్లు బ. నీళ్లు మొదలగు వానిబొట్లు; తలంటునపుడు పసిబిడ్డలు బండుకొనఁ బెట్టుటకయి చాచిన యూరుద్వయము.
తొంగు. అ క్రి. వాలు;శయనించు,నిద్రించు
తొంట. చెట్టుపట్ట,త్వక్కు; కసవువెంటి.
తొంటచేతివాఁడు. కుకరుఁడు, ఈచుఁబో యినచేయిగలవాఁడు.
తొంటచేయి. ఈచుఁబోయిన చేయి.
తొంటి. విణ. తొల్లిటి.
తొంటె. పూర్వము.
తొండ. సరటము, కృకలాసము.
తొండపుఁద్రాడు. కపిలెబొక్కెనతోఁకకు కట్టెడుత్రాడు.
తొండపుదోమ. ఏనికదోమ, ఘోణి.
తొండము. గజహస్తము; కపిలెబొక్కెన తోఁక.
తొండరడిప్పాడి. పన్నిద్దఱాళ్వారులలో నొకఁడు, విప్రనారాయణుఁడు.
తొండరూపురిక్క. పుష్యమినక్షత్రము.
తొండాడు. స. క్రి. త్వరిపఱచు.
తొండి. రంధ్రము.
తొండు } విణ సోమరి, ప్రాలుమాలిన
తొండొరు } వాఁడు.
తొండుతనము } అలసత్వము, సోమరి
తొండొరుతనము } తనము.
తొండ్లి. ఒకానొకచెట్టు.
తొంద. తుందిలుఁడు, బొజ్జపెట్టినవాఁడు.
తొందర. మిక్కిలి సంభ్రమము; సంభ్రమము, త్వరితము; బాధ; స్ఖలనము.
తొందరచేయు. స. క్రి. బాధించు.
తొందరపడు. అ. క్రి. సంభ్రమించు.
తొందరపాటు. తొందరపడుట.
తొందరమాట. త్వరితోదితము.
తొందళము. రెండుమూడు దినుసుల కూరలు చేసిన దప్పళము.
తొందు. విణ తొంద.
తొంబ గ్రా. గుంపు.
తొంబంద్రు. స. బ. తొంబదిమంది.
తొంబది. స. తొమ్మిది పదులు, నవతి.
తొంబదినూఱు } స. తొంబది నూఱులు.
తొంబనూఱు }
తొంబందుము. ఆడకనవకము.
తొకతొక. విణ. తొక్కు, అవ్యక్తవాక్కు
తొక్క. త్వక్కు, చెట్టుమొదలగు వానితోలు
తొక్కట—ము. సంకటము, వ్యథ.
తొక్కటపడు. అ. క్రి. సంకటపడు.
తొక్కటపాటు. సంకటపాటు.
తొక్కిన. మల్లబంధ విశేషము.
తొక్కు. ఉప్పును కారమునుచేర్చి ఱోటిలోవేసి చిదియఁగొట్టిన చింతకాయ మొదలగువానిముద్ద. విణ. అవ్యక్తము. స. క్రి. ఉప్పును. కారమునుచేర్చి చింతకాయలు మొదలగు వానిని ఱోటిలోవేసి చిదియఁగొట్టు.
తొక్కుడు. విణ ఉప్పును కారమునుచేర్చి ఱోటిలోవేసి తొక్కినది.(చింతకాయ మొదలగునది. [కష్టము; ఒకపక్షి.
తొగ. కలువ; సమూహము; విధము;
తొగకంటి, కలువలవంటికన్నులుగలస్త్రీ; స్త్రీ.
తొగకొమ్మ తొలఁగుబావ. సూర్యుఁడు.
తొగచెలి—కాఁడు. కుముదబాంధవుఁడు; చంద్రుఁడు. [జాతి.
తొగట. గుడ్డలునేసి బ్రతికెడు ఒకానొక
తొగడు. లోపలి కణఁగుట.
తొగర. ఒగరు.
తొగరి. కందిచెట్టు; అడవికందితీఁగ; సురాష్ట్రదేశపుమన్ను.
తొగరు ఎఱ్ఱనూలు;ఎఱుపు. విణ. ఎఱ్ఱనిది
తొగరుకొను. అ. క్రి. ఎఱ్ఱనగు. ప్రే. తొగరుకొలుపు
తొగరుముక్కు పులుఁగు. } చిలుక.
తొగరుమోముపుల్గు. }

తొగఱేఁడు. చంద్రుఁడు, తొగదొర. రూ. తొగలఱేఁడు.

తొగలవాఁడు. తంతువాయభేదము

తొగవిందు. కుముదబాంధవుఁడు, చంద్రుడు

తొగసూడు. సూర్యుఁడు.

తొచ్చియము } తుచ్ఛవచనము.
తొచ్చెము }

తొటతొట. తొరఁగుటయందగు ధ్వన్యను కరణము.

తొట్ట విణ. స్థూలము; దుష్టుఁడు.

తొట్టిగిలఁబడు. అ. క్రి. సంభ్రమించు.

తొట్టగిలు (ల్లు). అ. క్రి. అతిశయించు; జనించు.

తొట్టి. నోరు వెడల్పును అడుగు సన్నము నైన గంపవంటి మట్టిపాత్రము; పశువులు కుడితినీళ్లు త్రాగుట కుపయుక్తముగ రాతితో కట్టినకట్టడము; కొప్పెర.

తొట్టికట్టు. కక్ష్య, రాజగృహముయొక్క అంతరువు. [కొను నాడె.

తొట్టియ. నేయువాఁడునూలుకండెనుంచు

తొట్టెల. ఉయ్యాలతొట్టి.

తొట్టు. చెఱువుక్రిందిపొలము, సంబంధము; పడుటయందగు ధ్వన్యనుకరణము; తెట్టువ; తీఁగ. అ. క్రి. వ్యాపించు; ప్రవహించు; స్రవించు; ఎగదట్టు; నిండుకొను; నాటు, జరగు. స. క్రి. స్పృశించు; అవలంబించు; మొదలుకొను.

తొట్టుకొను. అ. క్రి. తొట్టు.

తొట్టువ. తెట్టువ.

తొట్టె. దారుపాత్రము; కాఁగు; తొట్టియ.

తొట్టెనాళె. తురి, పటనిర్మాణమునకునూలు కండెనుంచు నల్పదారునాళము.

తొట్టెల. ఉయ్యాలతొట్టి.

తొట్ర. తొఱ్ఱ.

తొట్రగిల్లు. అ. క్రి. తడఁబడు, స్ఖలించు.

తొట్రిలఁబడు. అ. క్రి. తొట్రుపడు.

తొట్రిలు(ల్లు). అ.క్రి. స్ఖలించు, తడఁబడు; భేదిల్లు. [తొఱ్ఱ; చిన్నకంప.

తొట్రు. స్ఖలనము, తడఁబడుట; చెట్టు

తొట్రుకొను. అ. క్రి. తొట్రుపడు. ప్రే. తొట్రుకొలుపు.

తొట్రుపడు. అ. క్రి. స్ఖలించు, తడఁబడు.

తొట్రుపాటు. తొట్రుపడుట, స్ఖలనము.

తొట్ల } బిడ్డలు పండుకొను
తొట్లియ } ఉయ్యాల తొట్టి
తొట్లె }

తొడ. గజ్జకు మోఁకాలికి నడిమి భాగము, ఊరువు.

తొడఁకు అ క్రి. నీరు మొ॥ ఒలుకు.

తొడఁగు. అ. క్రి. ఆరంభించు; మొదలుకొను; యత్నపడు.

తొడప. త్వక్కు, అంట.

తొడపుట్టువు } ఊరుజాఁడు, వైశ్యుడు.
తొడబిడ్డ }

తొడబెల్లము. తొడగిల్లుట.

తొడయు. స. క్రి. తుడుచు; కడుగు.

తొడరిక. అనుసరణము.

తొడరు. అ. క్రి. కలుగు; యత్నించు; సక్తముగు; తడఁబడు, తొట్రుపడు; ఎదిరించు. స. క్రి. అనుసరించు; ఎదిరించు; చెనకు, ప్రాపించు; అనుకరించు

తొడరువు. యత్నము, విణ. మొదటి.

తొడలేనివాని సైదోడు. గరుత్మంతుఁడు, అనూరు సోదరుఁడు.

తొడవనము. త్వక్కు, అంట. [కము.

తొడవిల్లు. బాణమును సంధించిన కార్ము

తొడవు. భూషణము.

తొడి. త్వర. [తొట్రుపడు.

తొడిఁబడు. అ. క్రి. చలించు; చెదరు;

తొడికిలు. స. క్రి. ఒడియు. [కొను.

తొడికొను. స. క్రి. పిలుచుకొను; తోడు

తొడితెచ్చు. స. క్రి. పిలుచుకొనివచ్చు.

తొడిమ. ఆకు పూవు కాయ మొదలగు వాని కాఁడ, వృంతము.

తొడిమె. వా. తొడిమ.

తొడు. స. క్రి. సొమ్ములు మొదలగునవి ధరించు; బాణము సంధించు.

తొడుకు. గోమహిష్యాది; దొంగమేఁత. స. క్రి. పట్టు; ఒడిసిపట్టు; ఒడియు; గ్రహించు. [నుఁడు.

తొడుకుసామి. శివుఁడు, వృషభ వాహ

తొడుకు సాహిణిమామ. హిమాద్రి.

తొడుకొను. స. క్రి. రూ. తొడుకొను; తొడుగుకొను.

తొడుగఱ(ఱ్ఱ). ముండ్లకంప మోపు.

తొడుగు. ఆభరణము; కవచము; బాణము; గవిసెన; ముండ్లకంప మోపు. స. క్రి. (కవచభూషణాదులను) ధరించు; (వింట బాణము) సంధించు.

తొడుపు. కవచము; చెప్పినదిమరల చెప్పుట; అనుసు, పొన్ను.

తొడువు. స. క్రి. రూ. తొడుగు.

తొడుసు. సంబంధము; చిక్కు, బాధ.

తొడ్గు. స. క్రి రూ. తొడుగు.

తొణుఁకు. వా. అ. క్రి. నీళ్లు మొ॥ చిందు.

తొత్తడము. సాంకర్యము.

తొత్తజికము. తొత్తుఁదనము.

తొత్తు. దాసి, దానిస; లంజె.

తొత్తులమారి. విణ. తొత్తుఁయిండ్లకుఁ బోవు స్వభావము కలవాఁడు.

తొన. బద్ద, తొల. కణ. రక్షకము.

తొనఁకు. తొట్రుపాటు. అ.క్రి. తొలఁకు; చలించు.

తొన్నుండు. అ. క్రి. శయనించు.

తొపారము రూ తోపారము.

తొప్పఁదోఁగు. అధికముగా మునఁగు. ప్రే. తొప్పఁదోఁచు. [ప్రే తొప్పఁగఁదోఁచు

తొప్పఁగఁదోఁగు. రూ తొప్పఁదోఁగు.

తొప్పరిలఁబడు. అ. క్రి. అంతమగు.

తొప్పఱ. సంక్షోభము, కలఁత.

తొప్పఱిలు(ల్లు) } అ. క్రి. ఒఱగు.
తొప్పఱు

తొప్పలుదొరలు. విణ. బ. కోటానఁగోటులు.

తొప్పె. టోపి.

తొఱక. విణ. విత్తులురాలినది.

తొమ్మండ్రు. స. బ. తొమ్మిదిమంది.

తొమ్మందుము. తొమ్మిది తూములు, నవాఢకి. [నూఱులు.

తొమ్మనూ(న్నూ)ఱు. స. తొమ్మిది

తొమ్మాడు. నాశము.

తొమ్మిది. స. ఎనిమిదియునొకటి,నవకము.

తొయ్యలి. స్త్రీ. [త్వరితము.

తొర. త్వర, వేగిరపాటు; అపద. క్రి.విణ.

తొరఁగు. అ. క్రి. స్రవించు; ప్రవహించు; జాఱు; పడు; రాలు.

తొరపడు. అ. క్రి. వేగిరపడు, త్వరపడు.

తొరపణము. వా. వడ్లవాఁడురంధ్రములు వేయు సాధనము.

తొరలించు. ప్రే. చల్లార్చు.

తొరలు. అ. క్రి. కలయు; కలఁగు; మారు.

తొరలుచు. ప్రే.మార్చు. రూ. తొరల్చు.

తొరితొరి. అవ్య. క్రి విణ లెస్సగా.

తొరుఁగు. అ. క్రి. రూ. తొరఁగు.

తొరుపు స. క్రి. తొర్లించు.

తొర్లించు. ప్రే. చల్లార్చు

తొఱ. రూ. తొఱ్ఱ.

తొఱఁగు. విడిపడు. స. క్రి. విడుచు.

తొఱఁగుచొచ్చు అ. క్రి. (పసులు) తప్పించుకొనిపోవు.

తొఱఁగువోవు. అ. క్రి. తొఱఁగుచొచ్చు.

తొఱట. తొఱ్ఱ.

తొఱటలువాఱు. అ.క్రి. రంధ్రములుపడు.

తొఱతేనె. పుట్టతేనె

తొఱపు స. క్రి. తొఱఁగు.

తొఱ్ఱదొక్కు. గట్టిత్రొక్కుడు.

తొఱ్ఱ. చెట్లయందేర్పడు పెద్దరంధ్రము, కోటరము. [వెలితి; మొఱ్ఱి.

తొఱ్ఱి. ముందటి పండ్లులేని నోరు;తొడుకు;

తొఱ్ఱివాఁడు. విణ తొఱ్ఱినోటివాఁడు.

తొఱ్ఱు. ఆవు.

తొఱ్ఱుపట్టు. ఆవులమంద, గోష్ఠము.

తొల. పనసపండు మొదలగువానితొన.

తొలఁకాడు. అ. క్రి. తొనఁకు; చలించు; అతిశయించు; ప్రకాశించు.

తొలఁకు. చలనము; అల; ప్రకాశము; అతిశయము. అ. క్రి. తొనఁకు; చలించు; అతిశయించు; ప్రకాశించు.

తొలఁగఁబాఱు. అ. క్రి. తొలఁగు.

తొలఁగించు. స. క్రి. అవలికి పోఁజేయు; అపాకరించు.

తొలఁగు. అ.క్రి. అపసరిల్లు; స్వస్థానమును విడిచిపెట్టు; యుద్ధమునుండి విముఖుఁడగు; దారితప్పు.

తొలఁగుడు. తొలఁగుట, అపసరణము.

తొలఁగుబావ. శత్రువు. [తొలఁగఁజేయు

తొలఁచు. స. క్రి. కడుగు; తుడుచు. ప్రే

తొలకరి. (చైత్రవైశాఖ మాసములయందు కురియు) వాన; వర్షర్తువు.
తొలకరించు. అ. క్రి. (చైత్ర వైశాఖమాసముల యందు) వాన కురియు; వాన కురియు పుట్టు;
తొలకరి మెఋపు. మల్లయుద్ధ గతి భేదము; వర్ష కాలారంభ మందలి తటిత్తు.
తొలకరిగల్లుగువ్వ. హంస.
తొలకరిసూడు. హంస.
తొలకియాడు. అ. క్రి. ప్రకాశించు.
తొలకు. మృగముల వెనుక కాలిమూలమునకును ప్రక్కకును నడిమిచోటు, ఉపరంధ్రము.
తొలి. పూర్వకాలము; ముందు; మొదలు; రంధ్రము; చక్రమధ్య రంధ్రము; కందరము; కోటరము. విణ. ముందటిది; మొదటిది. రూ. తొల్లి.
తొలిక. రంధ్రము.
తొలిగట్టు. ఉదయగిరి.
తొలిచేదువులు. బ. వేదములు.
తొలిజాతివారు. బ. బ్రాహ్మణులు.
తొలిజాతియొడయఁడు. మి. బ్రహ్మ.
తొలిదిక్కు. తూర్పు, ప్రాగ్దిశ.
తొలిదుక్కి. అద్యకృషి, మున్నరక.
తొలినాఁడు. పూర్వదినము.
తొలియాతయావు. గృష్టి.
తొలివారము. ఆదివారము.
తొలివేలుపులు. బ. రాక్షసులు, పూర్వదేవులు.
తొలివేల్పుపగతురు. బ. దేవతలు, అసురారులు.
తొలు. విణ. 'తొలుత, తొలుకు' శబ్దముల లుప్తరూపము.
తొలుక. త్వక్కు, అంట.
తొలుకరి. వర్ష కాలము, వర్షర్తువు.
తొలుకారు. వర్షర్తువు; ముక్కారుపంటలలో మొదటి కారుపంట రూ. తొల్కారు.
తొలుకు. స. క్రి. కురియు.
తొలుకుడుపు అన్నప్రాశనము.
తొలుగట్టు. ఉదయాద్రి.
తొలుచేదువులు. బ. వేదములు.
తొలుచు.స.క్రి. ఛేదించు, రంధ్రముచేయు; తోఁకు. రూ. తొల్చు.

తొలుత. ముందు; మొదలు. విణ. మొదటిది. ద్ర. మొదట.
తొలుదీవి. జంబూద్వీపము.
తొలుతొలుత. ద్ర. మొట్టమొదట. రూ. తొలుదొల్త
తొలునాఁడు. పూర్వదినము.
తొలునీటిరిక్క. పూర్వాషాఢానక్షత్రము.
తొలుసంది.ఆదివరాహము.రూ.తొల్సంది
తొలుపక్కము. శుక్లపక్షము.
తొలుబలుకులు } బ. వేదములు.
తొలుమినుకులు }
తొలుమినుకులకడలు.బ. శ్రుతిశిరస్సులు, ఉపనిషత్తులు.
తొలుమొగులు. వర్షించుచున్న మేఘము, ఘనాఘనము.
తొలురిక్క. అశ్వినీ నక్షత్రము.
తొలురిక్కనెల. ఆశ్వయుజమాసము.
తొలువేలుపు. సురజ్యేష్ఠుఁడు, బ్రహ్మ; పూర్వదేవుఁడు, అసురుఁడు.
తొలుసంజె. ప్రాతఃసంధ్య.
తొల్కరి. తొలకరి.
తొల్కరించు. అ. క్రి. తొలకరించు.
తొల్చదువులు. బ. వేదములు.
తొల్చు. స. క్రి. తొలుచు.
తొల్జంగమయ్య. ఆదిభిక్షువు, శివుఁడు.
తొల్త. రూ. తొలుత.
తొల్నాఁడు. ముందటిదినము, తొలిదినము.
తొల్లి. ముందు; బిలము. విణ. ముందటిది.
తొల్లించు. ప్రే. రూ. తొర్లించు.
తొల్లింటిది. పూర్వకాలసంబంధమైనది.
తొల్లిక. త్రవ్వుట కుపయుక్తమైన పాఱవంటి చిన్న సాధనము; మత్స్యవిశేషము.
తొవ. కలువ. రూ. తొగ.
తొవర. విణ. రూ. తొగర.
తొవరి. రూ. తొగరి.
తొవరు. విణ. రూ. తొగరు.
తొన్న. ఉచ్చారణలోపము.
తొస్సె. విణ. బోసి.
తొళక. విణ. పలుచనిది.
తొళసి. తులసి.
తొళ్ళిక. నేల కుళ్ళగించెడి పనిముట్టు.

## తో

తో. అవ్య. తృతీయా విభక్తియందు వచ్చు ఒకానొక ప్రత్యయము (రామునితో, గోపునితో అని). ద్ర. కూడ; వెంబడి.
తోఁక. పశ్వాదులపుచ్ఛము. [స్తంభము.
తోఁకగుంజె. అడ్డోఁకగా చేర్పఁబడిన
తోఁకచిప్పు. నిప్పురిగిలించిన పిడకలవరుస
తోఁకచుక్క. ధూమకేతువు.
తోఁకపురువు. పుచ్ఛముగల క్రిమివిశేషము. రూ. తోకపుర్వు. [మరిచము.
తోఁకమిరియము. చలువమిరియము, వాల
తోఁగు. అ. క్రి. నిద్రించు; మునుఁగు; తడియు; నాను; స్రవించు; మిశ్రమగు.
తోఁచిగాఁడు. శ్వాన విశేషము.
తోఁచె. మాదిగవాఁడు.
తోఁచు. అ. క్రి. ఉదయించు; స్ఫురించు, భావ ముదయించు; భాసించు; ప్రత్యక్షమగు. ప్రే. తోఁగఁజేయు.
తోఁట. ఉపవనము; గృహోపవనము; తపోవనము; ఉద్యాన వనము.
తోఁటకాఁపు. ఉద్యాన పాలకుఁడు.
తోఁటకూర. ఒక దినుసు కూరాకు, మారిషము †.
తోఁటపోఁక. భూపూగము †.
తోఁటమాలియ } తోఁట కాఁపు. రూ.
తోఁటమాలె } తోఁట మాలి.
తోఁటమొల్ల. కుందము †.
తోఁటవాఁడు. ఉద్యాన పాలకుఁడు.
తోఁటీఁడు. ఉద్యాన పాలకుఁడు.
తోఁడు. స. క్రి. నీళ్లు మొ॥ చేఁదు; కల్లగించు; మాలిపోఁగు తీసిచుట్టు.
తోఁడుఁబోతు. కార్ముకము. విణ. పంపు చేయువాఁడు.
తోఁడెలు. రూ. తోఁడేలు. [భీముఁడు.
తోఁడేటి కడుపు మేటి. వృకోదరుఁడు,
తోఁడేలు. అడవి కుక్క, వృకము.
తోఁడేళ్ల గొంగ. రామ మృగము.
తోఁతెంచు. అ. క్రి. ఉదయించు; కనఁబడు; ప్రత్యక్షమగు; వచ్చు.
తోఁప. సంకటి, పిండి యుడుకఁ బెట్టినది.
తోఁపిక. తలఁపు; తోఁచుట.
తోఁపు. పెంపుడు వనము; ఎఱుపు; తోఁపిక; సుకియలు మొదలగు వాని మూఁత పిండి; చెట్ల గుంపు.
తోఁబుట్టు. తోఁబుట్టువు.
తోఁబుట్టుగు(వు). సోదరుఁడు; సోదరి.
తోకము. సం. అపత్యము, బిడ్డ.
తోకొను. స. క్రి. రూ. తోడుకొను.
తోక్మము. సం. గులిమి; పచ్చన; పచ్చయవలు. విణ. పచ్చనిది.
తోచు. రూ. తోఁచు. [సామాను.
తోటా. హిం. ఒక విధమైన మందు
తోటి. మాల, చండాలుఁడు.
తోడ. అవ. రూ. తో.
తోడంటు. చేమిరి.
తోడఁబుట్టినది. సోదరి.
తోడఁబుట్టినవాఁడు. సోదరుఁడు.
తోడఁబుట్టు. తోడఁబుట్టువు
తోడఁబుట్టుగు(వు). సోదరుఁడు; సోదరి.
తోడనము. సం. ఖండనము.
తోడా. కాలికి వేసికొను బిరుదు; బాల క్రీడా విశేషము. [భార్య, యాతి.
తోడికోడలు. మగని తోడఁబుట్టినవాని
తోడిమాలు. తోఁబుట్టువు.
తోడితెచ్చు. స. క్రి. పిలుచుకొని వచ్చు. ప్రే. తోడి తెప్పించు.
తోడియల్లుఁడు. సడ్డకుఁడు, షడ్డకుఁడు.
తోడివాఁడు. తోడనున్న వాఁడు
తోడు. అవ. శపథమునందు పలుకునది (దేవునితోడు,తండ్రితోడుఅని); తోడఁబుట్టువు; చేమిరి; త్వక్కు; మాట. విణ. సహాయము.
తోడుఁబాలు. పాలు పిండఁబోవునపుడు పాలకు త్తలో నుంచుకొనెడు నీళ్ళు.
తోడుకొను. అ. క్రి. (పాలు) పేరుకొను. స. క్రి. పిలుచుకొను. రూ. తోడికొను
తోడుచల్ల. చేమిరిపెట్టు మజ్జిగ.
తోడుత. ద్ర. తోడ; వెంటనే.
తోడుతోడ. ద్ర. వెంబడిని.
తోడునీడ. విణ. సహాయుఁడు; సహాయము.
తోడుపట్టు. త్వక్కు.

తోడుపడు. అ. క్రి. సహాయపడు.
తోడుపాటు. సాహాయ్యము
తోడుపెట్టు. స. క్రి. చేమిరిపెట్టు.
తోడువేయుట. ఆతంచనము.
తోడువోవు. అ. క్రి. సరియగు; సాయమగు.
తోడెము. కొంచెము.
తోడ్కొను. స. క్రి. రూ. తోడుకొను.
తోడ్తెచ్చు. స. క్రి. రూ. తోడితెచ్చు.
తోడ్తో. క్రి. శీఘ్రముగా, వెంబడిని; క్రమముగా.
తోడ్తోడ. క్రి. శీఘ్రముగా; వెంటవెంట
తోడ్పడు. అ. క్రి. రూ. తోడుపడు.
తోడ్పాటు. రూ. తోడుపాటు.
తోతెంచు. అ. క్రి. కనఁబడు; క్రమ్ము; పుట్టు; వినఁబడు; వచ్చు. స. క్రి. తీసికొనివచ్చు; తీసికొనిపోవు.
తోతెచ్చు. స. క్రి. తోడితెచ్చు.
తోత్రము. సం. (ఏనుగును పొడిచెడు) అరిగోల; (పసులను దోలెడు) ములుగోల.
తోదనము. సం. నొప్పించుట; (పసులను దోలెడు) ములుగోల.
తోధు. వరుసకట్టు.
తోనమ్ము. అల్పబాణము.
తోనిగాఁడు. శ్యేనవిశేషము.
తోపరా. హిం. ఉలవలసంచి.
తోపాటు. అవ్య. వలె. [తోలుగంత.
తోపారము. డేగల ముఖమునకుఁ గట్టెడు
తోపి. రూ. టోపి.
తోపు హిం. విణ. ఒకవిధమైన ఎఱుపు.
తోమకము. తోముట.
తోమరము. సం. ఈటె, చిల్లకోల.
తోమాలియ. తోమాలె. [మాలి.
తోమాలె. పత్రపుష్పనిర్మితమాల; తోఁట
తోము. స. క్రి. (మురికిపోవ) రుద్దు.
తోముడు. (మురికిపోవ)రుద్దుట, ధావనము.
తోయగాఁడు. విణ. విధముగలవాఁడు.
తోయజము. సం. తామర. [స్త్రీ; స్త్రీ.
తోయజాక్షి. సం. తామరవంటికన్నులుగల
తోయదము. సం. నెయ్యి; మేఘము; తుంగ†.
తోయధి. సం. సముద్రము.
తోయపిప్పలి. సం. నీరుపిప్పలి†.
తోయము. సామ్యము; విధము; తెగ; తరవ; పరివారము; సమయము; వేస. సం. జలము.
తోయరుహము. సం. తామర.
తోయలి. స్త్రీ.
తోయసూచకము. సం. కప్ప.
తోరణి. సం. స్త్రీ; తోరణము.
తోరణము. సం. తలవాకిటి ద్వారము, పుష్పమాలికాదులు గట్టుటకై గృహమునకు వెలుపల స్తంభద్వయముచేత నేర్పఱుపఁబడిన ద్వారము; మంగళార్థముగ ఆ తోరణమునకుఁ గట్టెడు మామిడాకు మొదలగువాని సరము. [రూ. తోరమల్లి
తోరమల్లెఱాయి. వజ్రమువంటి ఒకఱాయి.
తోరము. కంకణము, వ్రతసూత్రము; లావు. విణ. స్థూలము; మంజులము; అధికము; బలిష్ఠము.
తోరహత్తము. మల్లబంధవిశేషము.
తోరహత్తు. విణ. సమృద్ధము.
తోరెము. శ్యేన రజ్జువు.
తోలు. చర్మము, త్వక్కు. స. క్రి. (పసులు మొదలగువానిని) నడిపించు.
తోలుక. తోలు, చర్మము.
తోలుచే క్రియా. తోలించు.
తోలుదాలుపు. కృత్తివాసుఁడు, శివుఁడు. రూ. తోలుదాల్పు.
తోలువాద్దెము } ఆనద్ధము, తోలు
తోలువాయిదము } మూసిన సర్వవిధ వాద్యము.
తోలెము. అల్పము.
తోవ. కొణిగ, ముంజూరు.
తోసము. సంతోషము.
తోసిరాజు. వి. తొలఁగఁదగినరాజు.
తోస్తానము. సొమ్ము దాఁచుకొను తోలు పొరల తిత్తి.

## తౌ

తౌ. అ. క్రి. రూ. తగు.
తౌటిపాము. మలుఁగుచేఁప.
తౌడు. రూ. తవుడు. [మూడు,
తౌర్యత్రికము. సం. నృత్తగీతవాద్యములు

తొలఁబడు. అ. క్రి. రూ. తగులఁబడు.
తొలు. అ. క్రి. రూ. తగులు.
తొలుకొను. అ క్రి.స.క్రి.రూ. తగు(వు)లు కొను. ప్రే. తొలుకొలుపు.
తలుచు. ప్రే. రూ. తగు(వు)లుచు. రూ. తవుల్చు.
తొలువడు. అ. క్రి. రూ. తగు(వు)లువడు.
తౌల్యము. సం. సామ్యము.

## త్య

త్యక్తము. సం. విణ. విడిచిపెట్టఁబడ్డది.
త్యజనము. సం. విడుపు.
త్యజించు. సం. స. క్రి. విడుచు.

## త్యా

త్యాగధ్వజము. సం.దానధర్మములుచేయు దుఁగుని తెలియపఱచు చిహ్నము (జెండా).
త్యాగము సం. ఈవి; విడుపు.
త్యాగా. కత్తి, ఖడ్గభేదము.
త్యాగి. సం.విణ. ఈవికాఁడు; శూరుఁడు.
త్యాజ్యము. సం. వర్జ్యకాలము. విణ.విడువఁదగినది.

## త్ర

త్రంపి. దాలి.
త్రచ్చన. చిలుకుట; చెక్కుట.
త్రచ్చు. స. క్రి. రూ. తరుచు.
త్రప. సం. సిగ్గు, లజ్జ; లంకుటాలు.
త్రపిష్ఠుఁడు. సం. విణ. మిక్కిలి సిగ్గుగల వాఁడు.
త్రపుకర్కటి. సం. ములుదోస.
త్రపువు. సం. తగరము, సీసము.
త్రపుసము. తగరము.
త్రపుస. సం. చేఁదుగల దోస.
త్రపుసము. సం. తగరము.
త్రమ్మ. దుమ్మ. స. క్రి. దుమ్ముచేయు.
త్రయము సం. మూఁడు.
త్రయి. సం. మూఁడువేదములు; మూఁడు; ఏనుగుకాలిసంకెల; కుటుంబముగలస్త్రీ; మంచిమనస్సుగల స్త్రీ.
త్రయీతనువు(డు) సం. సూర్యుఁడు.
త్రయీధర్మము. సం. వేదవిహితధర్మము.
త్రయీమూర్తి. సం. సూర్యుఁడు.
త్రయోదశము. సం. పదుమూఁడవది.
త్రయోదశి సం. పక్షమునందు పదుమూఁడవ తిథి.
త్రవు. స. క్రి. రూ. త్రవ్వు.
త్రవుకోల. రూ. త్రవ్వుకోల.
త్రవ్వటము. త్రవ్వుట, ఖననము.
త్రవ్వటించు. స. క్రి. త్రవ్వు.
త్రవ్వితండము. విణ. అసంఖ్యము.
త్రవ్వు. స. క్రి. ఖననము చేయు; ఖండించు; పుట్టుపూర్వోత్తరములనెత్తు; ప్రస్తావమునకుఁదెచ్చు.
త్రవ్వుకోల. గుద్దలి.
త్రసకము. సం. గడ్డిపరక. [ప్రాణి.
త్రసము. సం. విణ. జంగమము, తిరిగెడి
త్రసరము సం. నూలుచుట్టుట; నూలు కండె; పంటెకఱ్ఱ. [ణువులకొలఁది.
త్రసరేణువు. సంజ్ఞాదేవి; ముప్పదిపరమా
త్రస్తము. సం. విణ. భయపడినది.
త్రస్నరి సం. పరిహాసము; క్రిందు.
త్రస్తరించు. అ. క్రి. పరిహాసమాడు.
త్రస్నువు. సం. విణ. భయపడువాఁడు.
త్రస్నబ్రహ్మబిందువు.

## త్రా

త్రాఁచు. సర్పభేదము.
త్రాగు. స. క్రి పానముచేయు.
త్రాగుడు. పానము; రజ్జువు, పాశము.
త్రాడు. పేనినదారము; కిరణము.
త్రాడుదాలుపు. పాశి, వరుణుఁడు.
త్రాడువడు. అ. క్రి. దారమగు; రజ్జుపడు; కృశించు; నిస్సత్త్వమగు. రూ.త్రాడ్వడు
త్రాణ. బలము, శక్తి.
త్రాణనము. సం. రక్షించుట.
త్రాణము. సం. కలంకానుఁగు†; రక్షణము. విణ. రక్షింపఁబడ్డది.
త్రాత. సం. విణ. రక్షించువాఁడు.

త్రాతము. సం. విణ. రక్షింపఁబడ్డది.
త్రాపుషము. సం.విణ. త్రపువుచేత చేయఁ
బడినది. [ క్రాంతి†.
త్రాయంతి. సం. కలుకానుఁగు†; కలు
త్రాయమాణ. సం. కలుకానఁగు †. విణ.
కావఁబడుచుండునది.
త్రావు. స. క్రి. రూ. త్రాగు.
త్రావుడు. రూ. త్రాగుడు.
త్రావులు. హిం. మిద్దె యింటికి వేయు
సన్న దూలములు. [షము.
త్రాసము. సం. భయము; రత్నదోష విశే
త్రాసు. తూఁచెడు తుల.
త్రాసురాసి. తులారాశి.

## త్రి

త్రింశత్తు. సం. స. ముప్పది.
త్రింశము. సం. ముప్పదవది.
త్రిక. సం. నూతిమీఁది గిరక; ఏతాము;
ముడ్డిపూస.
త్రికంటకము. సం. ముల్లుజెముడు †;
పెద్ద పల్లేరు†; మత్స్య విశేషము.
త్రికకుత్తు. సం. త్రికూట పర్వతము;
విష్ణువు; అభినయ హస్త విశేషము.
త్రికటుకము. సం. సొంటి పిప్పలి మిరి
యాలు; ఏలకులు ఆకుపత్రి లవంగ
ములు. రూ. త్రికటువు.
త్రికము. సం. మూటి సమూహము;
ముడ్డి పూస; సొంటి పిప్పలి మిరియాలు;
కరకతాడి యుసిరికలు; మూడు దారులు
కలియు చోటు
త్రికాష్ఠి. సం. త్రికట్టి ఆయుధము.
త్రికూటము. సం. ఇందుప్పు; త్రికూట
పర్వతము.
త్రికోణము. సం. ముక్కోణము.
త్రిక్క. రూ. తిక్క.
త్రిక్కటి. త్రికాష్ఠి.
త్రికుక్క. చిక్కు, బాధ. అ. క్రి. తక్కు.
త్రిగర్త. సం. ముంగటాలు. [నొకటి.
త్రిగర్తము. సం. 56 దేశములలో
త్రిగుణాకృతము. సం. విణ. మూడు
చాళ్లు (ముమ్మారు) దున్నిన పొలము.

త్రితయము. సం. స. మూడు.
త్రితలుఁడు. సం. మనోబుద్ధ్యహంకార
ములను జయించినవాఁడు.
త్రిదండము. సం. మనోదండము వాగ్దం
డము కాయదండము; ఇవిగల సంన్యా
సాశ్రమము. [దండములుగల సంన్యాసి
త్రిదండి. సం.మనోదండ వాగ్దండ కాయ
త్రిదశాలయము. సం. స్వర్గము.
త్రిదశుఁడు. సం. దేవత.
త్రిదివ. సం. ఒకయేఱు.
త్రిదివము సం. స్వర్గము.
త్రిదివేశుఁడు. సం. దేవత.
త్రిదోషములు .సం.వాతపిత్తశ్లేష్మములు.
త్రిద్యుస్పృక్కు. సం. మూడుదినములు
కలసిన తిథి. [ శివుఁడు; యముఁడు.
త్రిధాముఁడు. సం. అగ్ని; విష్ణువు;
త్రినేత్రుఁడు. సం. ముక్కంటి, శివుఁడు;
ఈశానుఁడు.
త్రిపతాకము. సం. మూడు రేఖలుగల
నొసలు; అభినయహస్తవిశేషము.
త్రిపథగ. సం. గంగానది.
త్రిపథము.సం.మూడుత్రోవలు కలసినది.
త్రిపది. సం. ఏనుఁగుకాలిసంకెల.
త్రిపుండ్రము. సం. నొసటనుంచినవిబూది
మొదలగువాని మూడు రేఖలు.
త్రిపుట. సం. చిట్టేలకి†; తెల్లతెగడ†;
మల్లె†; ఒకతాళము, ఏడు మాత్రల
కాలము.
త్రిపుటము. సం, దరి; నరము.
త్రిపురము. సం. మయునిచేనిర్మింపఁబడిన
మూడు పురములు; బంగి†.
త్రిపురసుందరి. రాజరాజేశ్వరి, దుర్గ.
త్రిపురాంతకుఁడు. సం. శివుఁడు.
త్రిపు(పూ)రుషము. సం. పితృపితామహ
ప్రపితామహులు.
త్రిప్పట. పర్యటనము, తిరుగుట.
త్రిప్పరి. విణ. త్రిమ్మరి. [త్రిప్పికొలుపు.
త్రిప్పికొను. అ క్రి. తిరిగికొను. ప్రే.
త్రిప్పియాడు. ప్రే. త్రిప్పు [మరలించు.
త్రిప్పు. తిరుగుడు. ప్రే తిరుగఁజేయు;
త్రిప్పుడుత్రాడు. తిరుగుడుత్రాడు.
త్రిప్పుత్రాడు. కవ్వపుత్రాడు.

త్రిఫల. సం. కరక తాడి యుసిరికలు; ద్రాక్షా కాశ్మర్య ఖర్జూరఫలములు; జాతిలవంగపూగఫలములు.
త్రిఖండి. సం. తెల్లతెగడ†.
త్రిభువనము. సం. మూడులోకములు.
త్రిమూర్తులు. సం. బ. బ్రహ్మ విష్ణువు మహేశ్వరుఁడు.
త్రిమ్మట. త్రిప్పట; ఆపద.
త్రిమ్మటకాఁడు } విణ. ఇచ్చవచ్చినట్టు తిరుగువాఁడు.
త్రిమ్మరి
త్రిమ్మరీఁడు
త్రిమ్మరు. అ. క్రి. సంచరించు. స. క్రి. చుట్టివచ్చు. [సరి.
త్రియామ. సం. రాత్రి; పసుపు; యమునా
త్రిర్మాత్ర. సం. ప్లుతము.
త్రిరాత్రము. మూడురాత్రులు; యాగ విశేషము.
త్రిలింగము. సం. శ్రీశైలదక్షారామకాళేశ్వరము లనెడు మూడు లింగస్థానములకు నడుమనుండు దేశవిశేషము. విణ. మూడులింగములు గలది.
త్రిలోకతంత్రము. సం. మూడులోకముల వ్యాపారములు.
త్రిలోకి. సం. లోకత్రయము.
త్రిలోచనుఁడు. సం. ముక్కంటి, శివుడు.
త్రివత్సము. సం. మూడేండ్ల కోడెదూడ,
త్రివర్గము. సం. ధర్మార్థకామములు; సత్త్వరజస్తమములు; క్షయస్థాన వృద్ధులు; త్రికటుకము; త్రిఫల.
త్రివిక్రముఁడు. సం. విష్ణువు, మూడు లోకములను మూడడుగులుగా కొలిచిన వాఁడు.
త్రివిష్టపము. సం. స్వర్గము.
త్రివృత(త్తు). సం. తెల్లతెగడ†. [నది.
త్రివేణి. సం. ప్రయాగక్షేత్రము; గంగా
త్రిశంకువు. సం. ఒకరాజు; పిల్లి; మిడుత
త్రిశిఖము. సం. త్రిశూలము; సిగదండ.
త్రిశిఖుఁడు. సం. ఒక రాక్షసుఁడు.
త్రిశూలము. సం. ముమ్మొనవాలు, ఒక ఆయుధము.
త్రిశృంగము. సం. పరికొండ.
త్రిషవణము. సం. మూడు సవనములు (ప్రాతస్సవనము, మాధ్యందినసవనము, సాయంసవనము); మూడు కాలములు.
త్రిష్టుప్పు. సం. ఒక ఛందస్సు.
త్రిసంధ్యము. సం. ప్రాతస్సంధ్య మధ్యాహ్నస్సంధ్య సాయంసంధ్య.
త్రిసీత్యము. సం. విణ. మూడుచాళ్లు దున్నిన పొలము. [వైదూర్య విశేషము.
త్రిసూత్రము. సం. బ్రహ్మసూత్రము;
త్రిస్రోత-స్సు సం. గంగానది; నదీవిశేషము. [దున్నిన పొలము.
త్రిహల్యము. సం. విణ. మూడుచాళ్ళు
త్రిహాయణి. సం. మూడేండ్ల పెయ్య.

## త్రు

త్రుంగు. అ. క్రి. తునుకలగు; నశించు; చచ్చు.
త్రుంగుడు నాశము; ప్రళయము.
త్రుంగుడుపడు. అ. క్రి. నశించు.
త్రుంచు. ప్రే. (త్రుంగఁజేయు) తునుకలు చేయు; చంపు; ఉత్తరించు.
త్రుంపుడు. ఖండము.
త్రుక్కు. గర్వము.
త్రుటనము. సం. తెగుట.
త్రుటి. సం. లఘ్వక్షరము యొక్క చతుర్థ భాగోచ్చారణము చేయునంతటి కాలము; ఇంచుక; సంశయము; చిట్టేలకి †.
త్రుటితము. సం. విణ. తెగినది.
త్రుట్టియ. } సమూహము.
త్రుట్టె.
త్రుప్పు. ఇనుము మీఁది మాలిన్యము; అరుచి.
త్రుప్పుడు. పశు పక్ష్యాదుల మేనిరోమము.
త్రుమ్ము. నీళ్లు చిమ్ముట యందగు ధ్వన్యనుకరణము.
త్రుళ్లగించు. అ. క్రి. ఎగురు.
త్రుళ్ళగింత ఎగురుట.
త్రుళ్ళించు. ప్రే. ఎగిరిపడఁజేయు.
త్రుళ్ళింత. ఎగురుట; గర్వము.
త్రుళ్ళియాడు అ.క్రి. ఎగిరిపడు; గర్వించు
త్రుళ్ళు. ఎగిరిపాటు; గర్వము. అ. క్రి. ఎగిరిపడు; గర్వించు. [వము గలవాఁడు.
త్రుళ్ళుఁబోతు. విణ. త్రుళ్ళునట్టి స్వభా

త్రుళ్ళుపిండి. స్ఫోటకము కనిపించినపుడు పోలేరమ్మకు కొట్టిపెట్టెడుపిండి.
త్రుళ్ళుమింత. త్రుళ్ళగింత.

## త్రె

త్రెంచు. క్రి. త్రెగఁజేయు.
త్రెంపు క్రి. రూ. త్రెంచు.
త్రెకొట్టు. అ. క్రి. ఎగఁదట్టు.
త్రెక్కొను. స. క్రి. చెఱచు; చంపు; కలఁచు; త్రాగు; మ్రింగు; పొందు.?
త్రెక్కొలు. త్రెక్కొనుట.
త్రెక్కొలుకొను స. క్రి. చంపు.
త్రెగు. అ. క్రి. తెగు.
త్రెడ్డు. తెడ్డు.
త్రెయ్యు. అ. క్రి. తెగు.
త్రెవ్వన. సౌందర్యము, చక్కన.
త్రెవ్వు. అ. క్రి. తెగు, ఖండితమగు.
త్రెళ్ళు. అ. క్రి. పడు.

## త్రే

త్రేఁచు. అ క్రి. ఉద్గారించు రూ. త్రేనుచు.
త్రేఁపు. ఉద్గారము. రూ. త్రేనుపు.
త్రేగుడు. జిగటపాఱిన యెంగిలి మెం.
త్రేజరి. ఇం. ట్రెజరీ, ప్రభుత్వ ధనాగారము; ద్రవ్యసంబంధమైన.
త్రేణి. సుందరము; పిదకు.?
త్రేత. సం. త్రేతాయుగము; అగ్నిత్రయము
త్రేనుచు. అ. క్రి. త్రేఁచు.
త్రేనుపు. త్రేఁపు.
త్రేన్చు. అ. క్రి. రూ. త్రేనుచు.
త్రేన్పు. రూ. త్రేనుపు.
త్రేవుడు. రూ. త్రేగుడు.

## త్రై

త్రైగుణ్యము. సం సంసారము; సత్త్వరజస్తమోగుణములు; త్రిగుణములస్థితి; శైత్యసౌగంధ్యమాంద్యములు.
త్రైపురుషము. సం. విణ. ముగ్గురు పురుషుల స్వరూపము.
త్రైలోక్యము. సం. ముల్లోకములు.
త్రైవర్గికుఁడు. సం. విణ ధర్మార్థకామములయందిచ్ఛ గలవాఁడు.
త్రైవర్ణికుఁడు. సం. మొదటిమూడువర్ణములలోనివాఁడు.
త్రైవిద్యుఁడు. సం. వేదవిదుఁడు.
త్రైవిష్టపము. సం. విణ. స్వర్గసంబంధమైనది.

## త్రొ

త్రొండి. విణ. లోఁతైనది.
త్రొక్కటము. సంకటము, వ్యథ.
త్రొక్కటపడు. అ. క్రి. సంకటపడు.
త్రొక్కటపాటు. సంకటపాటు.
త్రొక్కు. త్రొక్కుడు. స. క్రి. కాలితో నదుము. [రతి.
త్రొక్కుడు. త్రొక్కుట; ఆపద; పక్షుల
త్రొక్కుడుఁగమ్మి. కడపక్రిందిపలక.
త్రొక్కుడుపట్టె. త్రొక్కుడుఁగమ్మి. ఙ. సాలెవాఁడు నేయునప్పుడు త్రొక్కెడు చెక్కలు.
త్రొక్కుడుపలక. రాళ్ళపనివాని కాళ్ళక్రింది పలక.
త్రొక్కుడుబిల్ల. బాలక్రీడా విశేషము.
త్రొక్కుడువడు } అ. క్రి ఒత్తిడినొందు;
త్రొక్కువడు } కాలియదుముడునొందు.

## త్రో

త్రోచు అ. క్రి. పడిఁగొను; పూను; నడచు; కవియు; మీఱు. స. క్రి. త్రోయు; ఉపేక్షించు; చంపు. [ఓఁకు†.
త్రోటి సం. పిట్టముక్కు; చేఁపముక్కు.
త్రోద్రోపు. మిక్కిలిత్రోపు.
త్రోద్రోపులాడు. స. క్రి. మిక్కిలిత్రోయు, బలాత్కారముచేసి త్రోయు.
త్రోపడు. అ. క్రి. త్రోయఁబడు.
త్రోపనంగొలవి. విణ. ఉభయభ్రష్టుఁడు; ఉభయభ్రష్టురాలు.
త్రోపరి. విణ. త్రోయువాఁడు.
త్రోపాటు. త్రోపడుట.

త్రోపాడు. స. క్రి. త్రోయు. [ధము.
త్రోపు. త్రోయుట; నిరాకరణము; నిషే
త్రోపుడు. త్రోపు; చిత్రిక.
త్రోపుడుపెట్టు. స. క్రి. చిత్రికతో మ్రానును నునుపుపఱచు.
త్రోపువడు. అ. క్రి. త్రోయఁబడు.
త్రోపుసేయు. స. క్రి. నిరాకరించు.
త్రోయు. స. క్రి. తొలఁగనూకు, వెలికి పెట్టు; వదలించు.
త్రోలు. స. క్రి. తోలు.
త్రోవ. దారి, మార్గము [తెరువరి.
త్రోవరి. విణ. మార్గము ఎఱిఁగినవాఁడు;

## త్ర్య

త్ర్యంగటము. సం. ఒకదినము చిక్కము.
త్ర్యంగటుఁడు. సం. శివుఁడు.
త్ర్యంబకసఖుఁడు. సం. కుబేరుఁడు.
త్ర్యంబకుఁడు. సం. ముక్కంటి, శివుఁడు.
త్ర్యబ్ది సం. మూడేండ్ల పెయ్య.

## త్ర్యూ

త్ర్యూషణము. సం. సొంటి పిప్పలి మిరియాలు. రూ. త్ర్యుషణము.
త్వంకారము. సం. మైత్ర్యాది సూచకముగా నుపయోగించు త్వం శబ్దము.
త్వక్కు. సం. తోలు, చర్మము; లవంగపు పట్ట; చెట్టు పట్ట; నార. [వాకు.
త్వక్పత్రము. సం. లవంగపు పట్ట; ఇంగు
త్వక్కిర—ము. సం. వెదురునుండి కాని గోదుమ బియ్యమునుండి కాని తీయఁబడు గింజలవంటి సారము. రూ. త్వక్షీరి.
త్వక్పుష్పము. సం. పోబె.

త్వక్సారము. సం. వెదురు †. [చెట్టుపట్ట.
త్వచము. సం. లవంగపు పట్ట; తోలు,
త్వచిసారము. సం. వెదురు †.
త్వర. సం. వేగిరపాటు; తొందర
త్వరపడు. మి. అ. క్రి. తొందరపడు.
త్వరితపడు. సం. అ. క్రి. వేగిరపడు.
త్వరితము. సం. క్రి. విణ. శీఘ్రము; వేగము. విణ. వడిగలది.
త్వష్ట. సం. విశ్వకర్మ; ద్వాదశాదిత్యులలో నొకఁడు; వడ్లవాఁడు. విణ. చెక్కఁబడినది.

## త్వా

త్వాదృశము. సం. విణ. నీ వంటిది.
త్వాదృశుఁడు. సం. విణ. నీవంటివాఁడు.

## త్వి

త్విట్టు. సం. జిగి; మంట; వెలుఁగు.
త్విష. సం. తేజస్సు.
త్విషాంపతి. సం. సూర్యుఁడు.
త్విషి. సం. తేజస్సు, కిరణము.

## త్స

త్సరువు. సం. కత్తి మొ॥ వాని పిడి.

## థ

ధువనము. సం. చుట్టికొనుట; కప్పుట.
ధుత్కారము. / ధూత్కారము. } సం. ఉమియుట ననుకరించెడి శబ్దము, ధుఅనుట
ధౌణేయము. సం. గండివనము, పచ్చాకు, మాచిపత్రి †.

# ద

దంగు. అ. క్రి. బియ్యము మొదలగునది పైతవుడు పోవునట్లు మెదుగు.
దంగోడు. విణ. దంచినది.
దంచేన—ము. పెద్దపిరంగి. [జేయు.
దంచే. క్రి. (వడ్లు మొ॥) దంపు, దంగ
దంచుట. అవహననము.
దంటి. జంట. విణ. ప్రౌఢపురుషుఁడు, దిట్టతనముగలవాఁడు, నేర్పరి; ప్రౌఢస్త్రీ
దంటమోములదేవర. అగ్ని, ద్విశీర్షుఁడు.
దంటు. జొన్న మొదలగువాని కాఁడ.
దండ. సమీపము; ప్రాపు; ఎద్దుముడ్డి మీఁద ముల్లుకోలతోఁ బొడువఁగా నేర్పడినబారును; హారము; పుష్పమాలిక.
దండక. సం. దండకావనము; ఒక స్థానము.
దండకడియము. కేయూరము, భుజవలయము.
దండకము. సం. ఛందోవిశేషము, ఆంజనేయదండకము మొ॥; దేశవిశేషము. విణ. దండించునది.
దండకవిలియ. ప్రాఁత లెక్కలపుస్తకపు కట్ట; రూ. దండకవిలె. [ఊఁత.
దండగోల. అవలంబము, ఆలంబము,
దండచెయ్యి } ప్రగండము, భుజము
దండచేయి } క్రింది సందిలి.
దండచేరు. పందిటఁగట్టుకొనెడు తోరము
దండధరుఁడు. సం. యముఁడు; రాజు; కఱ్ఱపట్టినవాఁడు.
దండనము. సం. దండించుట.
దండనాయకుఁడు. సం. సేనాధిపతి.
దండనీతి. సం. కామందకీయాద్యర్థ శాస్త్రము; చాణక్యాదులు చెప్పిన నీతి శాస్త్రము.
దండపడు. అ. క్రి. సమీపించు; ఎద్దుముడ్డిమీఁద ముల్లుకోలతోఁ బొడువఁగా బారుగా నేర్పడు.
దండపాటు. సమీపించుట.
దండపాశికుఁడు. సం. తలారులు, చోరోపద్రవములేకుండ పట్టణమును కాపాడెడి అధికారి.
దండము. నమస్కారము; పరోత్కర చేత నుండుమని మంగళము చేయుట. సం. దుడ్డుకఱ్ఱ; కోలకఱ్ఱ; చతురుపాయములలో నొకటి, రాజదండనము; జరిమానా; దండించుట; చెట్టుబోదె; కాఁడ; కవ్వము; వీణాదివాద్యము వాయించెడు కోడుపు; దండు; అడ్డముగాతీర్చిన వ్యూహము; గర్వము; పీడనము; వధము; బారెఁడు; గుఱ్ఱము; హారమునందలి పేట; కప్పము; సమూహము; దేహము; గడియ; వటువు (యతి) ధరించుదండము; బారి; జత; చిలుక.?
దండయాత్ర. సం. దిగ్విజయయాత్ర, యుద్ధయాత్ర; అధ్వరయాత్ర.
దండయాముఁడు. సం. అగస్త్యుఁడు; యముఁడు. [కోలాటము.
దండలాసకము. సం. నృత్యవిశేషము,
దండవిష్కంభము. సం. తిరిగంబము.
దండనిలు(ల్లు). అ. క్రి. ఇఱుకుకొను; అణఁగు; అదుముదువడు. [కపటము.
దండాజినము. సం. దండకృష్ణాజినములు;
దండాట. (పెండ్లిలో) డేగాట.
దండాడింపు. దండాట, పెండ్లిలో ఐదవనాఁడు వధూవరుల, నెత్తుకొని బుక్క భర్గుండ జల్లుకొనుచు నాడెడి యాట.
దండాహతము. సం. మజ్జిగ, చల్ల.
దండి. ప్రతాపము; శౌర్యము. విణ. ప్రతాపవంతుఁడు; శౌర్యవంతుఁడు; గొప్ప; సమృద్ధము. సం. ఒక కవి; యముఁడు; ద్వారపాలకుఁడు. విణ. కఱ్ఱ పట్టినవాఁడు.
దండించు. సం. స. క్రి. శిక్షించు.
దండిక. సం. కిన్నరము; హారమునందలి పేట
దండితుఁడు. సం. విణ. దండింపఁబడిన వాఁడు.
దండియ. కిన్నెర; వీణె, తంబురి; పల్లకి బొంగు; త్రాసుకోల; పడుగు నేల రాచుకొనకుండ మగ్గపుగుంతకెదుట అడ్డముగా పాఁతిన కొయ్య; ఏఁతపుకదపకుమీఁద నడ్డముగానుంచి కట్టెడు కొయ్య.

దండియము. బట్టలు అఱవేయుట కొంద లగు వానికిఁగాను అడ్డముగా కట్టెడు దారము (లేక) కొయ్య; గరిడిసాదన లలో ఒక విధము. [బలయుతసేన.

దండు. సమూహము; సేన; చతురంగ

దండుఁడు. సం. సూర్యుని ప్రక్కనుండు వారలలో నొకఁడు; యముఁడు.

దండుగ(గు). రాజు ధనవంతుని బలాత్కారము చేసి పుచ్చుకొనెడు ద్రవ్యము; అధికారి తప్పుచేసిన వానినుండి అపరాధము నకుఁగాను పుచ్చుకొనెడు ద్రవ్యము; నష్టము.

దండుదారి. రాజమార్గము.

దండుదివియ. దీపపుసెమ్మె.

దండుబాట. రాజమార్గము.

దండులంజె. ఖజాతి.

దండువ(వు) రూ. దండుగ.

దండె. రూ. దండియ.

దండెత్తు. అ క్రి. యుద్ధప్రయత్నముచేయు

దండెపుఁబీఁటలు. బ. గడచీలతగుల్చుటకు దండెకుఁగడుమఁగ్రుచ్చిన రంధ్రములుగల రెండు పీఁటలు. [దండియము.

దండెము. బట్టలుఅఱవేసెడిత్రాడు. రూ.

దండోరావేయు. హిం. తప్పెటకొట్టి చాటించు. [వాఁడు.

దండ్యుఁడు. సం. విణ దండింపఁదగిన

దంతధావనము. సం. పలుదోముట; చంద్రకి. [భాగము.

దంతభాగము. సం. ఏనుఁగుముందటి

దంతము. సం. పల్లు; పెద్దపల్లు; కొండ నడుము; పొదరిల్లు; పొడవుబాయి.

దంతశర. సం. పులిచింతకి.

దంతశరము. సం. నిమ్మకి; కొలఁగ; చింతకి; నారదముకి.

దంతావళము. సం. ఏనుఁగు.

దంతి. ప్రత్యక్పర్ణికి; జాంబవతికి.? సం. దంతెచెట్టు; ఏనుఁగు; కొండ. విణ. కోఱపండ్లవాఁడు.

దంతియ. మిద్దెటింటికి అడ్డముగావేసెడు పట్టె; అచ్చుకట్టుదంతె; పైరుమీఁద దున్నెడి కొయ్యపండ్లుగల ఒకపనిముట్టు

దంతురము. సం. విణ. ప్రక్కలఁగి నడుము పొడవైనది.

దంతురించు. అ. క్రి. ప్రకాశించు.?

దంతురుఁడు. సం.విణ. మిట్టపండ్లవాఁడు

దంతె. రూ. దంతియ. [నది.

దంత్యము. సం. విణ. దంతమునరదు పుట్టి

దందడి. తెలుగు. విణ. తఱచైనది.

దందడించు. అ. క్రి. తఱచగు.

దందడివెట్టు. స. క్రి. రాయిడిచేయు.

దందన. మాయ; ఆలస్యము, కాలయాపనము. [రూ. దందనకత్తె

దండనకత్తియ. విణ మాయచేయునది.

దందనకాఁడు. విణ. మాయచేయువాఁడు.

దందశూకము. సం. పాము.

దందశూకుఁడు. సం. రాక్షసుఁడు.

దంధనము. సం. విణ. అశాశ్వతము.

దంపకట్టు. దంపనాఁగలి.

దంపకట్టు. దమ్మునాఁగటికి వేసినకట్టు.

దంపతి. సం. దంపతులు.

దంపతులు. భార్యాభర్తలు.

దంపనాఁగలి. అడుసునదున్నెడు నాఁగలి.

దంపు. దంపుడు. ప్రే. రూ. దంచు.

దంపుటిల్లు. వడ్లు దంచునట్టి యిల్లు.

దంపుడు. దంచుట, అవహననము.

దంభము. సం. కపటము; తప్పు.

దంభోళి. సం. వజ్రాయుధము.

దంశ(స)నము. సం. కాటు; కవచము; పల్లు. [కవచము.

దంశము. సం. అడవి యీఁగ; కాటు;

దంశి. సం. అడవిదోమ.

దంశిక. సం. పటుకాఱు.

దంశితుఁడు. సం. విణ. కాటుపడ్డవాఁడు; కవచముతొడిగినవాఁడు.

దంష్ట్ర-ము. సం. కోఱపల్లు.

దంష్ట్రాయుధము. సం. అడవిపంది.

దంష్ట్రి. సం. అడవిపంది.

దక్కించుకొను. స. క్రి. అనుభవించు; వశపరచుకొను; ప్రాప్తమయిన దానిని నిలుపుకొను.

దక్కినంపుద్రోవ. దక్షిణాయనము.

దక్కినంపురాయఁడు. దక్షిణదిక్కునకధిపతి, యముఁడు.

క్షిణపుతేఁడు(సామి). యముఁడు.
క్షిణము. దక్షిణదిక్కు.
క్కు. అ. క్రి. అనుభవయోగ్యమగు. విణ. అనుభవయోగ్యము.
క్కను. అ క్రి. స్వతంత్రుఁడగు; కలుగు; దాఁచు.?
క్కలు. దక్కనుట. విణ. స్వాధీనము
క్కలుపడు. అ. క్రి. దక్కను.
క్షకన్య. సతీదేవి, పార్వతి.
క్షత. సం. ఇంటిలో పెద్దదిక్కు; సమర్థత.
క్షాయ్యము. సం గద్ద.
క్షిణ. సం. యజ్ఞము మొదలగు వాని యందు ఋత్విజులు మొదలగువారి కిచ్చెడు ధనము; కుడిదిక్కు; దానసాద్గుణ్యార్థము ఇచ్చెడి ధనము.
దక్షిణము. సం. విణ. కుడి భాగము; దక్షిణ దిక్కు. విణ. కుడి; కుడిదిక్కుది.
దక్షిణస్థుఁడు. సం తేరునడపువాఁడు.
దక్షిణహస్తము. సం. కుడిచేయి.
దక్షిణాగ్ని. సం. ఒక శ్రౌతాగ్ని.
దక్షిణాధిపుఁడు. సం. యముఁడు.
దక్షిణాపథము. సం. వింధ్య పర్వతము మొదలుకొని సేతువు వఱకుఁగల దేశము
దక్షిణీయుఁడు. సం.విణ. దక్షిణ యియ్యఁదగినవాఁడు.
దక్షిణుఁడు. సం. అనేక నాయికలయందు సమముగా ప్రవర్తించు నాయకుఁడు. విణ కుటిలము గాక చక్కనైన మనస్సు కలవాఁడు; దాక్షిణ్యము కలవాఁడు; నేర్పుగలవాఁడు; పరోపకారి.
దక్షిణేర్మము. సం. బోయవాని చేత కుడి ప్రక్క గాయము చేయఁబడిన మృగము.
దక్షిణ్యుఁడు సం. విణ. దక్షిణకుఁ దగిన వాఁడు.
దక్షుఁడు. సం. దక్ష ప్రజాపతి; ఒక ముని. విణ. నేర్పరి; సమర్థుఁడు; తెలిసినవాఁడు.
దఖలు. హిం. ప్రవేశము.
దగ. తాపము; దప్పి.
దగదగ. మెఱయుట మొదలగువానియందగు అనుకరణము.
దగదగమను. అ. క్రి. మిఱుమిట్లు గొలుపునట్లు ప్రకాశించు.
దగర. విణ. రూ. దగ్గఱ.
దగరము. రూ. దగరము.
దగరు యుద్ధ సాధన విశేషము.
దగల్బాజీ. హిం. దొంగ; మోసకాఁడు.
దగళా. కవచము.
దగా. హిం. మోసము.
దగ్గఱ. సమీపము.
దగ్గఱించు. } అ. క్రి. సమీపించు.
దగ్గఱు. }
దగ్గు. కాసము. అ. క్రి. కాసముచేయు.
దగ్ధ. సం. సూర్యుఁడున్న దిక్కు.
దగ్ధము. సం. విణ. కాల్పఁబడ్డది.
దగ్ధిక. సం. కూఁడు.
దచ్చి అష్టకము.
దచ్చికడలు. బ. అష్టదిక్కులు.
దచ్చికాళ్ళమెకము. అష్టపాదము, శరభ మృగము.
దచ్చెవుక. స. ఎనిమిది.
దటాయించు హిం. స. క్రి. కోపగించు.
దట్ట. దట్టా.
దట్టన. అదలుపు; సాంద్రత.
దట్టము. పావడ; సమూహము; (అశ్వాదుల) దట్టి; ఖండము. విణ. సాంద్రము: తఱచు; అధికము; బడుగు; విరళము.
దట్టా. తోలు; సిద్ధమూతికి వేసెడు మంటి మూఁత. [చల్లడము.
దట్టి. దట్టీ, కాసె, వడికట్టు; కచ్చము;
దట్టించు. దట్టికట్టు. స. క్రి. అదలుచు.
దట్టీ. రూ. దట్టి. [గలవాఁడు.
దట్టుఁడు విణ. ధృష్టుఁడు; దిట్టతనము
దడ. పఱుకు; కొయ్యచ్రాను; ధారా.
దడకట్టు. స. క్రి. (నెయ్యి నూనె మొదలగునవి తీయు పాత్రములనుగాని అవి యుంచియున్న పాత్రములనుగాని) సరి ఎత్తు తాలను దడకట్టనుంచి తూఁచు.
దడదడ. క్రి విణ. వడిగా, శీఘ్రముగా.
దడదడమను. అ. క్రి. దడదడకొట్టుకొను
దడబడ. ఆవేగము, ఆటోపము.
దడము. సేన; సమూహము. విణ. దట్టము. [నేర్పఱచిన మఱుఁగు.
దడి. తాటాకులు మొదలగు వానితో

దడిగ. డాలు, ఖేటకము.
దడిబము. శయ్య.
దడిమము. శయ్య. విణ. సన్నము,
దడియ. పర్వతసమీపభూమి.
దడియఁబడు. అ. క్రి. దడియఁగఁబడు.
దడియము కట్టు, పదిసేరులరొత్తు.
దడియు. అ. క్రి వణఁకు.
దడివము. శయ్య; సన్నము.
దడెము } దడియము, కట్టు
దడ్డియము } దడియము, కట్టు
దడ్డెము. శరావవిశేషము.
దణా. సేన.
దణాయఁడు. సేనానాయకుఁడు.
దణి–య ప్రభువు; సేనానాయకుఁడు. రూ. దణె.
దణ్డెము. వా. దండెము.
దత్తకుఁడు. సం. దత్తపుత్రుఁడు.
దత్తము సం. ఈవి విణ ఇయ్యఁబడినది.
దత్తి. చెప్పినట్లునడచుకొనువాఁడు; సేవకొఱకు పెంపీయఁబడినవాఁడు. సం. దానము.
దత్తు. దత్తస్వీకారము, పెంచుకొనుట.
దత్తుఁడు. సం. ఒక రాజు; దత్తాత్రేయుఁడు; పెంపుడుకొడుకు; ఒకజాతి పురుషుఁడు. విణ. కుదువయుంచఁబడినవాఁడు.
దత్తురము పంచసాభేదము, ఆకర్షణము.
దద్దడము. చిన్నగుడి; బోడిమిద్దె.
దద్దఱిల్లు } అ. క్రి. తత్తఱపడు.
దద్దఱు } అ. క్రి. తత్తఱపడు.
దద్దళము. రూ. దద్దడము.
దద్దిర్లు. అ. క్రి. రూ. దద్దఱిల్లు.
దద్దు. దద్రురోగము; చీమకుట్టుట మొదలగువానిచేఁగలిగెడి బుడిపి.
దద్దురు. దద్రురోగము.
దద్రుఘ్నము. సం. తగిరిసగ్రా. [వాఁడు.
దద్రుణుఁడు. సం. విణ. దద్రురోగముగల
దద్రువు. సం. దద్రురోగము.
దధి. సం. పెరుఁగు; సరళమను ధూపద్రవ్యము; వస్త్రము; మద్దిగ్రా.
దధిత్థము } సం. వెలఁగగ్రా.
దధిఫలము } సం. వెలఁగగ్రా.
దధిబునము. సం. మీఁగడతీసినపెరుఁగు.
దధీచి. సం. ఒక ముని.
దధ్యన్నము. సం. దధ్యోదనము.
దధ్యుదము. సం. పెరుఁగుసముద్రము.
దధ్యోదనము. సం. మిరియములు పెరుఁగు లోనగువానితో సంస్కరింపఁబడిన యన్నము; నైవేద్యవిశేషము.
దనియము. కొతిమిరి, ధాన్యాకము. బ. కొత్తిమిరివిత్తులు
దనియు. స. క్రి. సంగమించు, కూడు.
దనివు. సంగమము, కూడిక.
దనుక. ద్ర. అవ్య. పర్యంతార్థకము. వఱకు. [దనుక.
దనుకు. స. క్రి. తాఁకు; పొందు; రూ.
దనుజుఁడు. సం. దానవుఁడు, దనుసుతుఁడు, అసురుఁడు, రాక్షసుఁడు.
దనువు. సం. దానవులతల్లి.
దప్పము. విణ. సాంద్రము, దట్టము.
దప్పళము. కాయగూరలు వేసి పలుచగా కాఁచిన పులుసు, చోష్యము.
దప్పి. పిపాస, శ్రమము.
దప్పిక. దప్పి.
దఫా. హిం. తడవ.
దబకాయించు. హిం. స. క్రి. అదుము.
దబదబ. తలుపు బల్లమొదలగునవి తట్టుట పరుగెత్తుట మొదలగువాని యందగు ధ్వన్యనుకరణము.
దబము. తపస్సు.
దబరా. హిం. వెడల్పైనగిన్నె.
దబాయించు. హిం. స. క్రి. అదుము.
దబ్బ. జంబీరవిశేషముగ్రా; దర్భగ్రా; తొఁస; బద్ద; వెదురుబద్ద; ఈదగ్రా.
దబ్బడము. మూకుడు.
దబ్బడించు స. క్రి. మూకుటితోమూయు; చేతులతో చఱచు.
దబ్బనము. గోనెలుకుట్టెడు సూది.
దబ్బపాన్పు. దర్భశయ్య.
దబ్బయుంగరము. పవిత్రపు మాడివలె బంగారముతో చేసిన యుంగరము.
దబ్బర. అరివాణము; గిన్నె.
దబ్బఱ. బొంకు, అబద్ధము; మోసము

విపత్తు; తప్పు. విణ. బొంకుకాఁడు; మోసకాఁడు. [మోసకత్తె.
దబ్బఱకత్తియ. విణ. బొంకులాడునది;
దబ్బఱకాఁడు. విణ. బొంకులాడువాఁడు; మోసకాఁడు. [కాఁడు;
దబ్బఱి. విణ. దబ్బఱకత్తియ; దబ్బఱ
దబ్బవాఁడు. విణ. మేదరవాఁడు.
దబ్బవ్రేలు. అనామిక.
దబ్బళము. గోనెలు కుట్టెడు సూది.
దబ్బాటు. రూ. దబ్బాటు. [సాధనము.
దబ్బిచిప్ప. తాటిచెట్టు బద్దలు చేసెడు
దబ్బిలి. ధూర్తుఁడు; బాధ; కయ్యము.
దబ్బు. మాట; దబ్బడము; బల్లలు మొ॥ చఱచుట మొదలగు వానియందగు ధ్వన్యనుకరణము; అసత్యము. స. క్రి. చెప్పు.
దబ్బుడు. మాఁత, మూకుడు.
దబ్బున. ద్ర. క్రి. విణ. శీఘ్రముగా.
దబ్బుర. రూ. దబ్బుర.
దబ్బువెట్టు. స. క్రి. తూయు.
దభ్రము. సం. విణ. సన్నము; కొంచెము.
దమథము. సం. క్లేశము నోర్చుతనము; దండనము.
దమనము. సం. అణఁచుట; దవనము †
దమనుఁడు. సం. ఒక ముని; శూరుఁడు. విణ అణఁచువాఁడు.
దమము. సం. దండోపాయము; క్లేశము నోర్చుతనము; ఇంద్రియ నిగ్రహము; అణఁచుట; అడుసు.
దమయంతి సం. నలుని భార్య.
దమి. సం. విణ. అణఁచువాఁడు.
దమించు. సం. స క్రి. అణఁగఁద్రొక్కు. రూ. దమియించు.
దమితుఁడు. సం. విణ అణఁపఁబడినవాఁడు; తపఃక్లేశసహనము గలవాఁడు.
దమునసుఁడు. సం. అగ్నిహోత్రుఁడు.
దమ్మఁడు. విణ కపటము లేనివాఁడు.
దమ్మము. నాలుగు కాసుల నాణెము; ధర్మము.
దమ్మిడి. అయిదు కాసుల నాణెము.
దమ్ము. పంకము, బురద.
దమ్ముకొను. అ. క్రి. పంకిలమగు.
దమ్ముచేసిన పొలము. ఊడ్చుటకు సిద్ధము చేసిన పొలము. [సాధనము.
దమ్మునాఁగలి. మడికి నీరుకట్టి దున్నెడి
దమ్ముపలక. పొలము పదరచేసెడి సాధనము.
దమ్యము సం. మోయుటకు దున్నుటకును బనుపఱపఁ దగిన వయసుగలకోడె.
దయ సం. కనికరము, కరుణ.
దయచేయు. మి. అ. క్రి. కరుణించు. స. క్రి. ఇచ్చు. రూ. దయసేయు.
దయచేయుఁడు. రండు; పొండు.
దయవాఁడు. మి. దయగలవాఁడు.
దయా దాక్షిణ్యములు. సం. కనికరము; ఔదార్యము. [వాఁడు.
దయాళువు(ఁడు). సం. విణ దయగల
దయిత. సం. ప్రియురాలు; స్త్రీ.
దయితుఁడు. సం. ప్రియుఁడు. విణ. ఇష్టుఁడు. [లిపాటు.
దయివాటు. అ. క్రి అతిశయించు; పొర
దయ్యము. దైవము, వేలుపు; విధి; పిశాచము.
దయ్యు. అ. క్రి. రూ. దయ్యు.
దర వెల, విలువ.
దరఖాస్తు. హిం. విన్నపము.
దరణము. ఎనిమిదిదబ్బుల నాణెము, వేడ.
దరదము. సం. ఇంగిలీకము.
దరబారు. హిం. దర్బారు.
దరము. సం. భయము; శంఖము; గొయ్యి అవ్య. ఇంచుక.
దరహాసము. చిఱునవ్వు.
దరాం. ఇం. ఒకకొలఁత; మద్యపానము.
దరి. మేర; సమీపము; నద్యాదితీరము; పార్శ్వము; అంతము. సం. గుహ.
దరికొను. అ. క్రి. మండు, కాలు. ప్రే. దరికొలుపు.
దరితుఁడు. సం. విణ. భయపడినవాఁడు.
దరిద్రుఁడు. సం. విణ. బీదవాఁడు.
దరిబేసి. దీనుఁడు; ఫకీరు; లోభి.
దరిమిల. హిం. తరువాత. [నిచ్చు.
దరిసించు. స. క్రి. చూచు; కానుకగా
దరిసెనము. రాజులు మొదలగువారిని

చూడఁబోవునపుడు తీసికొనిపోయి యిచ్చెడు కానుక.
దరీభు. ధనవంతుడు.
దరుజె. గచ్చుపూతతో జొర్రిన కలుపుట
దరువు. గీతివిశేషము; తాళము.
దరువుచేయు. అ. క్రి. తాళము వేయు.
దరోబస్తు. హిం. అంత.
దర్జా. హిం., మెట్టు, స్థితి.
దర్జీ. హిం. కుట్టుపని చేయువాఁడు.
దర్దుర. సం. దుర్గ.
దర్దురము. సం. కప్ప; మబ్బు.
దర్పకుఁడు. సం. మన్మథుఁడు.
దర్పణము. సం. అద్దము.
దర్పము. సం. క్రొవ్వు, గర్వము; కస్తూరి
దర్పించు. సం అ క్రి. గర్వించు.
దర్బారు. హిం. ఒకరాగము; కచ్చేరి, కొలువుకూటము.
దర్భ. సం. కుశము, దర్భగడ్డి,
దర్భపోటు. మి. శ్రాద్ధములయందు భోక్తలు తిను నాహారము.
దర్భముద్రిక. సం. దబ్బయుంగరము.
దర్యాప్తు. హిం. విచారణ. [పడగ.
దర్వి. సం. మిల్లి; గరిఁటె; పాముయొక్క
దర్వీకరము. సం. పాము.
దర్శకుఁడు. సం. ద్వారపాలకుఁడు. విణ. చూపెడువాఁడు; నేర్పరి
దర్శనము. సం కన్ను; అద్దము; బుద్ధి; తెలివి; కల; శాస్త్రము; ధర్మము; చూచుట; చూపుట.
దర్శని. సం. ఉపరథ్య.
దర్శనీయము సం. విణ, చూడఁదగినది
దర్శము. సం. అమావాస్య; అమావాస్యనాఁడు చేయఁదగిన యిష్టి; చూపు.
దర్శయిత. సం. విణ. చూపువాఁడు.
దర్శించు. సం. స. క్రి. చూచు.
దర్శితము. సం. విణ. చూపఁబడినది.
దర్శనంబిచ్చు. స.క్రి. కానుకగా నిచ్చు.
దర్శనము. దరిసెనము.
దలపము. ముఖత్రాణ(కవచ)ము
ధలారి(లి). హిం. తఱుగరి.
దలిమము రూ. దడిమము.
దల్లు. చూ. జల్లు.

దవ. దుమ్ము; ఇత్యగ్రము.?
దవంత్రి. కందకము, అగడ్త.
దవగడు. ఎండాకు.
దవతి. హిం. సిరాబుడ్డి.
దవనపున్నమ. చైత్రశుద్ధపూర్ణిమ.
దవనము. దేవశేఖరము†.
దవము. సం. కార్చిచ్చు; అడవి.
దవనము ధాన్యము.
దవళము. గీతివిశేషము.
దవిష్ఠము } సం. విణ. మిక్కిలి దూరమందున్నది.
దవీయము }
దవు. దూరము.
దవుడ దౌడ, తాలువు.
దవుడనరాలుపట్టుకొను. అ. క్రి. తాలువాడీ బంధనమగు. [ప్లుతము.
దవుడు ధావనము, పరుగు; అశ్వాదుల
దవురు. కాంతి.
దవ్వ. మ్రానినడిమి మెత్తనిభాగము.
దవ్వు. విణ. దూరము; దూరప్రదేశము.
దశ. సం. అవస్థ; వత్తి; బ. బద్దె; ప్రభుత్వము, అధికారము.?
దశకము. సం. స. పది. [శిఖరము.
దశనము. సం. కవచము; నోటిపల్లు;
దశనవాసస్సు. సం. పెదవి.
దశబలుఁడు. సం. బుద్ధదేవుఁడు.
దశమము. సం. పదియవది.
దశమి. సం. పక్షమునందు పదియవ తిథి. విణ. తొంబదియేండ్ల వృద్ధు.
దశమిస్థుఁడు. సం. విణ. నష్టవీర్యుఁడు; వృద్ధుఁడు.
దశరథుఁడు. శ్రీరాముని తండ్రి.
దశార్ణము. సం. 56 దేశములలో నొకటి.
దశాస్యుఁడు సం. రావణాసురుఁడు.
దశాహము సం. మృతిపొందినవానికి పదియవ నాఁడు చేయు శ్రాద్ధము,
దష్టము. సం. విణ కఱవఁబడినది.
దసరా. దశరాత్రము, అశ్వయుజశుద్ధ పాడ్యమి మొదలు విజయదశమివఱకుఁ గల పదిరోజులు.
దసిలీ. ఒకదినుసు పట్టు; పదలు.
దసుకు. ఇం. వ్రాతబల్ల. [వాఁడు.
దసువంధి. గ్రుద్దులాటను జెట్టీలను గూర్చు

దసెన. ఆయుధవిశేషము.?
దస్ఖతు. హిం. చేవ్రాలు.
దస్తరము. హిం. వ్రాసిన కాగితాలకట్ట. రూ. దస్త్రము.
దస్తా. హిం. ఇరువదినాలుగు తావుల కాగితములు; ఇరువదినాలుగు బాణములకట్ట
దస్తావేజు. హిం. వ్రాతపూర్వకమైన సాధనము.
దస్తు. హిం. వసూలయినసొమ్ము; ధనము
దస్తూరి హిం. చేతివ్రాఁత
దస్యుఁడు. సం. శత్రువు; దొంగ.
దస్రాభోగములు. బ. వడ్లలో భేదము.
దస్రులు. సం. అశ్వినీదేవతలు.
దహనము. సం. కాల్చుట; అగ్ని; చిత్రమూలము†; జీడి†. [దుష్టుఁడు.
దహనుఁడు. సం. అగ్నిహోత్రుఁడు. విణ.
దహనోపలము. సం. చెకుముకిరాయి.
దహరము. సం. హృదయము.
దహరాకాశము. హృదయగుహ.
దహించు. సం. స. క్రి. కాల్చు. రూ. దహియించు.
దళకొను } అ. క్రి. అధికమగు; దట్టమగు.
దళగించు }
దళనము. సం. ఖండించుట; భేదించుట.
దళమెత్తు. స. క్రి. యుద్ధ ప్రయత్నము చేయు.
దళము. ఆధిక్యము. విణ. అధికము; తఱచు; దట్టము. సం. ఆకు; సేన; హరిదళము; భాగము; బద్ద.
దళముకొను. అ. క్రి. అధికమగు. ప్రే. దళము కొలుపు.
దళవరి. ధాన్యవిశేషము; సేనాధిపతి.
దళవాయి. సేనాధిపతి; సుంకరికి సహాయుఁడైన యుద్యోగస్థుడు.
దళసంచు. దళముజాతి.
దళసరి. ఘనత. విణ. తరచు; మందము.
దళించు. సం. స. క్రి. ఖండించు; భేదించు.
దళితము. సం. విణ. ఖండింపఁబడినది; బద్దలు చేయఁబడ్డది; వికసించినది.

## దా

దా. విణ. రూ. డా.
దాంతి. సం. ఇంద్రియనిగ్రహము.
దాంతుఁడు. సం విణ. అదపఁబడినవాఁడు ఇంద్రియనిగ్రహముగలవాఁడు.
దాంపత్యము. సం. దంపతిభావము.
దాంభికుఁడు. సం. విణ. దంభముగలవాడు
దాఁక. ద్ర. పర్యంతము, దనుక.
దాఁకొను. అ. క్రి. మఱుఁగుపడు.
దాఁగన్రముచ్చులు. బ. దాఁగిలిమూఁతలు
దాఁగర. ఒరుగులు మొదలగునవి రొండఁబెట్టు తట్ట, ప్రసేవము. [మైనది.
దాఁగలి. కమ్మరవాని పనులకు ఆధార
దాఁగిలి మూఁతలు } బ. బాలక్రీడావిశేషము.
దాఁగిలి ముచ్చులు }
దాఁగు } అ. క్రి. అదృశ్యమగు, మఱుఁగుపడు.
దాఁగుకొను }
దాఁగురించు. స. క్రి దాఁచు; వంచించు.
దాఁగురింత. దాఁగురించుట. బ. దాఁగురుమూఁతలు.
దాఁగురు మూఁతలు. బ. దాఁగిలిమూఁతలు
దాఁచు. ప్రే. దాఁగఁజేయు, గుప్తము చేయు.
దాఁటడుగు పరువడి } మల్లబంధ విశేషము.
దాఁటడుగు మొన }
దాఁటు. లంఘనము; సమూహము; నద్యాది తరణము; సేన. అ. క్రి. లంఘించు. స. క్రి. తరించు; ఉల్లంఘించు.
దాఁటుకట్టు. అ. క్రి. గుంపుగూడు.
దాఁటుకొను. అ. క్రి. లంఘించు.
దాఁటుడు వల. జాలవిశేషము.
దాఁపన. దాఁచుట, గోపనము.
దాఁపరము. దొంగిలించుట.
దాఁపరించు. స. క్రి. దొంగిలించు.
దాఁపరిఁడు. దొంగ.
దాఁపటికము. గోపనము.
దాఁపు ప్రే. దాఁచు.
దాఁపుడు. దాఁచుట, గోపనము.
దాఁపురము. దాఁచుట; గోపనము; దాఁచిన సొమ్ము. [ద్రాక్ష†.
దాక. వెడల్పు నోరుగల యటిక; బోగిణి;

దాకలి. దాగలి; కాఁచి సాగఁ గొట్టెడు ఇనుము బంగారు మొదలగువానికి ఊఁతగా క్రిందనుంచెడు యినుప ముద్ద మొ.
దాకల్లు. బండి కంటి కడకమ్మి, నేమి.
దాకొను. అ. క్రి. సమీపించు; చేరు.
దాక్షాయణి. సం. సతీదేవి; దేవి; పార్వతీదేవి; రోహిణీ నక్షత్రము; అశ్విన్యాది నక్షత్రము; భూమి.
దాక్షిణాత్యుఁడు. సం. దక్షిణ దేశస్థుఁడు.
దాక్షిణ్యము. సం. మొగమోటము; పరకార్యము నిర్వహించెడిశక్తి. [వాఁడు.
దాక్షిణ్యుఁడు. సం. విణ. దక్షిణకు తగిన
దాఖలా. హిం. రుజావు, నిదర్శనము.
దాగలి. రూ. దాకలి, కూటము.
దాటరి. కప్ప.
దాట్రాయి. బాలక్రీడా విశేషము.
దాడి. దండయాత్ర, శత్రు జయార్థము దండెత్తి పోవుట, ధాటి; గడ్డము.
దాడింబ. దానిమ్మ.
దాడింబము. సం. దానిమ్మ. [వాఁడు.
దాడికాఁడు. పేగులవాఁడు; దండెత్తు
దాడిచేయు. అ. క్రి. దండెత్తు, యుద్ధప్రయత్నము చేయు.
దాడినిమ్మ. దానిమ్మ†.
దాడిమ పుష్పకము. సం. ములు మోదుగు†.
దాడిమము. సం. దానిమ్మ†; ఏలకి†.
దాడిమ్మ. దానిమ్మ†.
దాడియాడు. స. క్రి. మార్కొను.
దాఢ. సం. కోఱపల్లు; సమూహము.
దాణ. గుఱ్ఱపు ఆహారము, ఉలవలు మొ.
దాణము. సుంకము.
దాత. సం. విణ. ఇచ్చువాఁడు.
దాతికట్టు. ఉద్ఘనము. [వానకోయిల.
దాత్యూహము. సం. కూకురు గుండఁగి;
దాత్రము. సం. కొడవలి.
దాదాపు. మిక్కిలిసమీపము.
దాది-లి. పాలిచ్చి పెంచుస్త్రీ, ఉపమాత.
దాదినిజొన్న. జొన్నలలో భేదము.
దాదుంగ. దాతికట్టు, ఉద్ఘనము.
దానము. సం. ఈవి, ఇచ్చుట; ఏనుఁగు కపోలమదము; పాలనము; ఛేదనము; శుద్ధి; చతురుపాయములలో నొకటి. (దశదానములు—గోదానము, భూదానము, తిలదానము, హిరణ్యదానము, ఆజ్యదానము, వస్త్రదానము, ధాన్యదానము, గుడదానము, రౌప్యదానము, లవణదానము. షోడశమహాదానములు—గోదానము, భూదానము, తిలదానము, హిరణ్యదానము, రత్న దానము, విద్యాదానము, కన్యాదానము, దాసీదానము, శయ్యాదానము, గృహదానము, అగ్రహారదానము, రథదానము, గజదానము, అశ్వదానము, ఛాగదానము, మహిషీదానము.)
దానవారి. సం. దేవత; విష్ణువు.
దానవుఁడు. సం. దనుజుఁడు.
దానశౌండుఁడు. సం. విణ. వదాన్యుఁడు, చాలాయిచ్చెడివాఁడు.
దాని. సం. దాత; ఏనుఁగు.
దానిమ్మ. దాడిమవృక్షము. [చుట.
దాపనము. సం దండుగగొనుట; ఇప్పిం
దాపరము. ప్రాప్తి.
దాపరించు అ. క్రి. ప్రాప్తించు.
దాపల. ఎడమ, వామభాగము.
దాపలించు. అ.క్రి. ప్రదక్షిణమగు. స.క్రి. ఎడమవైపుగ నుంచు; ప్రాప్తింపఁజేయు
దాపించు. అ. క్రి. సమీపించు; గుప్తము చేయించు ? [వాఁడు.
దాపితుఁడు. సం. విణ. దండుగగొనఁబడిన
దాపు. సమీపము; ఆధారము; భయము. స. క్రి. చేర్చు; చెక్కు.
దాపురమగు. అ. క్రి. ప్రాప్తించు.
దాపురము. ప్రాప్తి.
దాప్యము. సం. విణ.దండుగగొనఁదగినది.
దామని. సం. దామెనత్రాడు.
దామము. సం. (పసులఁగట్టెడు) పలుపు; ఉఱుత్రాడు; దండ.
దామర. ఉరిత్రాడు;మండలాకారకుష్ఠము
దామెన. పదియిరువది యెడ్ల మెడలకు కట్టెడి నిడివిత్రాడు.
దామెర. మండలాకారకుష్ఠము.
దామోదరుఁడు. సం. విష్ణువు.
దాయ. జ్ఞాతి; శత్రువు.

దాయఁగట్టు. స. క్రి. ఉఱ్ఱుకట్టు.
దాయకుఁడు. సం. విణ. ఇచ్చువాఁడు.
దాయము. పాచికలు గవ్వలు మొదలైన వానియందలి పందెము; గవ్వలాట; విపత్తు. సం. పంచుకొనఁదగిన తండ్రి సొత్తు; ఈవి; అరణము; కట్నము, ఉల్ల కుట్టుమాట.
దాయాదుఁడు. సం. జ్ఞాతి; పుత్రుఁడు.
దాయి. దాగలి. సం. విణ. ఇచ్చువాఁడు.
దాయు అ. క్రి. సమీపించు.
దార. నీటిచాలు; దానము; క్రమము; కత్తి యంచు. సం.బ. అగ్నిసాక్షిగా పెండ్లాడిన భార్య.[పారథి.విణ చీల్చువాఁడు'
దారకుఁడు. సం. బాలకుఁడు; కృష్ణుని
దారణ. వెల.
దారణము. సం. చీల్చుట [ఇంగిలీకము.
దారదము. సం. విషభేదము; పాదరసము
దారబందము. ద్వారబంధము.
దారము. నూలిత్రాడు, నూత్రము.
దారి. మార్గము. విణ. ధరించువాఁడు.
దారించు. సం. స. క్రి. చీల్చు.
దారితము. సం. విణ. చీల్పఁబడినది; బ్రద్దలు చెయ్యఁబడ్డది.
దారిద్ర్యము. సం. బీదతనము.
దారుకీటము. సం. ఘుణము.
దారుణము. సం. భయానకరసము. విణ భయంకరమైనది.
దారున. క్రి. క్రి విణ తటాలున.
దారువు. సం.కఱ్ఱ, కొయ్య; దేవదారువు† ఇత్తడి.
దారుహరిద్ర సం. మ్రానిపసుపు.
దారుహస్తకము సం. కొయ్యతెడ్డు.
దారోగా. హిం. పైయధికారి.
దార్ఢ్యము. సం. దిటవు.
దార్ధుతికుఁడు సం. కుమ్మరవాఁడు.
దార్వాఘాటము. సం. వడ్లంగి పిట్ట
దార్వి. సం. మ్రానిపసుపు† ; బెండ†.
దార్వికి. సం. బెండ†; మ్రానిపసుపున వండిన అంజన విశేషము.
దాలి. పాలు కాఁచుట మొదలగువానికిఁ వేర్చిన పిడకల ప్రోగు



దాలిగుంట. పిడకలు ఉమక వేసి పాలు మొదలగునవి కాఁచుగుంట.
దాల్చిని. హిం. గుడత్వక్కు, సుగంధి ద్రవ్య విశేషము.
దావ. దావా, వ్యాజ్యేము.
దావంతము. దుఃఖము.
దావము సం. అడవి; కార్చిచ్చు.
దావరడంగి. రూ. డావరడంగి†.
దావరము. చౌర్యము.
దావరి } విణ. వీరుఁడు.
దావరీఁడు }
దావా. హిం. వ్యాజ్యేము, అభియోగము.
దావికము. సం. విణ. దేవికానది యందుఁ బుట్టినది.
దాశపురము. సం. కైవడిముస్తె†.
దాశరథి. సం శ్రీరామచంద్రుఁడు ; భరతుఁడు; లక్ష్మణుఁడు; శత్రుఘ్నుఁడు.
దాశార్హుఁడు. సం. కృష్ణుఁడు.
దాశుఁడు. సం. బెస్తవాఁడు, జాలరి.
దాసనము. జప†.
దాసరయ్య. తాఁబేలు.
దాసరి. విష్ణుసేవకుఁడైన శూద్రుఁడు.
దాసరికొయ్య. మత్స్యవిశేషము.
దాసరిగాఁడు. తాఁబేలు.
దాసరివాఁడు. విష్ణుదాసుఁడు, దాసరి.
దాసరిపాము. సర్పవిశేషము.
దాసి. సం. వెలకుఁగొన్న పనికత్తె, పరిచారిక; కాకి దొండ†; నల్లగోరఁట†.
దాసుఁడు. సం. వెలకుఁగొన్న పనివాఁడు, భృత్యుఁడు; శూద్రుఁడు; జ్ఞాని; జాలరి, చేఁపలఁ బట్టువాఁడు.
దాసేయి. సం. వ్యాసుని తల్లి.
దాసేయుఁడు. సం. దాసీపుత్రుఁడు;జాలరి
దాసేరకము సం. లొట్టిపిట్ట, ఒంటె.
దాసేరుఁడు. దాసీపుత్రుఁడు; జాలరి; శూద్రుఁడు.
దాస్టికము. అధికారమునందలి దిట్టతనము.
దాస్యము. సం. సేవ.
దాహకుఁడు. సం. విణ. కాల్చువాఁడు.
దాహము. కాలుట, దప్పి.
దాహరి. రూ. దాసరి.
దాళా. పడియొత్తి? పొచ్చుతక్కువ;

Vignana Kendram Library ... . ...

సెయ్యి నూనె మొ॥ లేయుపాత్రములను
గాని అవియుంచియున్న పాత్రములను
గాని సరిగాయెత్తు టాలనుదరతట్టనుంచి
తూచుట. [వాని పప్పు.
దాళి. సం. చేగలు, సెనగలు మొదలగు
దాళింబ } దానిమ్మ†.
దాళిమ్మ }
దాళీకుఁడు. విణ. కార్యకర్త.
దాళు. వర్ణలేశము.
దాళువ. దొడ.
దాళువాపంట. శరదృతువు మొదలుకొని
నీరానరాను పండెడు పల్లపుపంట.

## ది

ది. అప. సంబంధమును దెలుపునది. (వాది, నీది మొ.)
దింకము. ఈరు.?
దింకలు. మల్లవిద్యావిశేషము.
దించు. ప్రే. క్రిందికిదిగఁజేయు, అవతరింపఁజేయు.
దింటెన. గిరికర్ణి†. [దారువు.
దింపర. నాఁగలికి అడ్డముగా నమర్చిన
దిండీఁడు. విణ. కాసెకట్టినవాఁడు.
దిండీరము. నురుగు, ఫేనము.
దిండు. నిడుపాటి గుండ్రపుతలగడ, ఉపధానము; నిడుపాటి గుండ్రపుతలగడవలె చెక్కఁబడినమ్రాను; మెఱుఁగుబిళ్ల మొదలగునవి యంటించెడు టొళ్లపని వాని సానతిరుగుడుకొయ్య; కావె; అతిశయము.
డిండిం. మృదంగాదివాద్యధ్వనివిశేషము
దింపు. లంఘనము, ప్రేలుట. స. క్రి. దించు.
దింపులువోవు. అ. క్రి. ప్రేలాడు.
దిక్కుమొకములు } కాందిశీకులు,
దిక్కు(క్కా)మొగములు } భయముచేత
దిక్కునకొకరుగా పాఱినవారు.
దిక్కు. సం. దిశ; దెస; శరణ్యము, ప్రాపు
దిక్కుచెడు. అ. క్రి. దిక్కులేకపోవు.
దిక్కూలంధరము. సం. విణ. దిక్కులను ధరించినది. [కులు.
దిక్పతి. దిక్పాలకుఁడు. బ. అష్టదిక్పాల

దిగ. అప. దిగువశబ్దమునకు వ్యక్తియందు ఆదేశముగా వచ్చిన రూపము.
దిగంబరుఁడు. సం. శివుఁడు; భైరవుఁడు. విణ. దిస్సమొలగలవాఁడు.
దిగఁదీయు. స. క్రి. దిగఁదుడుచు.
దిగఁదుడుచు. స. క్రి. (దృష్టిదోషము మొదలైనవానికి ఉప్పు మిరపకాయ మొదలగు వానిని) చుట్టివేయు.
దిగఁదుడుపు. దిగఁదుడుచుట.
దిగఁద్రావు. అ. క్రి. దిగు. స. క్రి. విడుచు
దిగఁబడు. అ. క్రి. దిగు; అడఁగు; క్రుంగు; జాఱు.
దిగదిగ. వచ్చుట పోవుట విసరుట మెఱయుట మొదలగువానియందగు అనుకరణము.
దిగనాడు. } స. క్రి. విడుచు.
దిగవిడుచు }
దిగనన. ద్ర. క్రి. విణ. దిగువగా.
దిగాలుపడు. అ. క్రి. తెల్లబోవు.
దిగు. అ. క్రి. మీఁదనుండి క్రిందికి వచ్చు, అవతరించు; దిగుమతియగు; ప్రయాణమై పోవునపుడు దారిలో విడియు; దిగఁబడు
దిగుచు. ప్రే. దించు.
దిగుడు. విణ. అనతము; తక్కువ.
దిగుదల. అడుగు, క్రిందిభాగము.
దిగుమతి. ఓడ మొదలగు వానిలోనున్న సరకును దించుట.
దిగులు. గుండెయదరు, భయము.
దిగులుపడు. అ. క్రి. దిగులొందు.
దిగులుపాటు. దిగులుపడుట.
దిగువ. క్రింద. విణ. క్రిందైనది.
దిగువాటు. దిగువ.
దిగువాయి. విణ. తక్కువ. [పడు; కాఱు
దిగువాఱు. అ. క్రి. మీఁదనుండి క్రిందకు
దిగ్గజములు. బ. అష్టదిగ్గజములు.
దిగ్గన. ద్ర. క్రి. విణ. తటాలున, శీఘ్రముగ
దిగ్గనాడు. స. క్రి. విడుచు.
దిగ్గియ. రూ. డిగ్గియ. [రూ. దిగు.
దిగ్గు. స. క్రి. భయమునందగు అనుకరణము
దిగ్గుడు. విణ. రూ. దిగుడు.
దిగ్గున. ద్ర. క్రి. విణ. రూ. దిగ్గన.

దిగ్గురను. అ. క్రి. భయముచే హృదయము దిగ్గుమను.
దిగ్గోలు. కోయు పైరునకు ముందు పైరు.
దిగ్ధము సం. విషము పూసిన బాణము. విణ. పుయ్యఁబడ్డది.
దిగ్బంధము. సం. మంత్రముచే కట్టెడు దిక్కుల కట్టు; సాలెపురుగు.
దిగ్భ్రమ-ము. సం. దిక్కుల తబ్బిబ్బు. వా. భ్రమ.
దిగ్వాసుఁడు. సం విణ దిక్కులు వస్త్రముగాఁ గలవాఁడు, దిగంబరుఁడు.
దిచ్చేరి. కులట.
దిచ్చుమొగము. విణ. అదృశ్యము.
దిట. శక్తి. [దృఢము.
దిటము. అతిశయము; ధైర్యము. విణ.
దిటవరి. ధీరుఁడు.
దిటవు. శక్తి. విణ. దృఢము.
దిట్ట. శక్తి. విణ. దార్ఢ్యము గలవాఁడు; ధీరుఁడు; ధైర్యము గలవాఁడు; సామర్థ్యము గలవాఁడు.
దిట్టఁడు విణ. ధైర్యము గలవాఁడు.
దిట్టపడు. అ.క్రి. అలముకొను. [ధైర్యము
దిట్టము. నిర్ణయము; శక్తి. దృఢత్వము;
దిట్టరి. దిట్ట; ధీరుఁడు.
దిడ్డి. గవని మొదలగు వాని ప్రక్కనుండు చిన్న వాకిలి; పల్లకి మొదలగు వానికి వేయు తెర; చిన్న వాకిలి.
దిడ్డిగంత. దిడ్డికన్నము. [ద్వారము.
దిడ్డి వాకిలి. పెరటి గుమ్మము; పత్తు
దిడ్డివైచు. స. క్రి. పాలకీలు మొదలైన వాని వాకిలికి పరదా యమర్చు.
దితము. సం. విణ. నఱకఁబడినది.
దితి. సం. అసురుల తల్లి; నరకుఁడు.
దితినుతుఁడు. సం. దైత్యుఁడు, అసురుఁడు.
దిద్దిం. ధిం ధిమ్మను ధ్వన్యనుకరణము.
దిద్దు స. క్రి. శిక్షించు; సవరించు.
దిద్దుగడ., దిద్దుడు., దిద్దుపాటు., దిద్దుబడి. } శిక్షించుట; సవరించుట.
దిదృక్ష. సం. చూడనిచ్ఛ.
దిదృక్షువు. సం.విణ. చూడనిచ్ఛగలవాఁడు
దిధక్ష. సం. కాల్పనిచ్ఛ.
దిధక్షువు. సం.విణ. కాల్పనిచ్ఛగలవాఁడు
దిధిషువు. సం. మాఱు మనువుది; మాఱు మనువుదాని మగఁడు.
దినకరుఁడు. సం. సూర్యుఁడు.
దినగోల. దినబత్తెము.
దినచర్య. సం. ప్రతి దిన కార్యక్రమము; దినచర్య వ్రాయు పుస్తకము.
దినదినగండము. సం. ప్రతి దినమువచ్చెడి అపాయము. [నిచ్చెడి కూలి.
దినబత్తెము. మి. దిన భృత్య, దినదినము
దినమణి. సం. సూర్యుఁడు.
దినము సం. పగలు; అఱువది గడియల కాలము, రోజు; తిథి; ప్రతిదినము.
దినవెచ్చము. మి. ప్రతి దినము చేసెడి వ్యయము.
దిననరి. సస్య విశేషము.
దిననరులు. బ. ప్రతి దిన కార్యక్రమము; శాలిధాన్య విశేషము.
దినాంతము. సం. సాయంకాలము.
దినారి. దీనారము.
దినుసు. రకము, విధము; వస్తువు; సామ్యము
దినుస్సు. రూ. దినుసు.
దిన్నె. వృక్షవిశేషము. రూ. దిన్న.
దిబదిబ. అనుకరణ ధ్వని. [కుప్ప.
దిబ్బ. ద్వీపము; కొండ; ఉన్నత భూమి;
దిబ్బడము, రూ. దబ్బడము.
దిబ్బు. బల్లలు మొదలగువాని చప్పుడు?
దిబ్బె. దీపము. [ణము చేయు.
దిబ్బెమెత్తు. అ. క్రి. దీప మెత్తి ప్రమా
దిబ్బెము. దీపము.
దిమాకు. హిం. అధికారము; గర్వము.
దిమిదిమి డిండిం.
దిముకు. డిండిం.
దిమ్మ. తెలివి, దిబ్బ; భ్రమము; వర్గము; మంచపు కోడు మొదలగువాని క్రింద నుంచుఱాయి; కంసాలి బంగారు మొలక సాఁగఁగొట్టుట కుపయోగించెడి ఇనుప ముక్క; ఇటుక మొదలగు వానితోఁ గట్టెడి చిన్న స్తంభము.
దిమ్మరి. మత్తుగలవాఁడు; మత్తుగలది.

దిమ్మరీఁడు. విశ. మత్తుకలవాఁడు.
దిమ్మిన. శేలచదును. [మైన నొప్పి.
దిమ్ము. వర్గము; భ్రమ; మత్తు; ఒక విధ
దిమ్ముపట్టు } అ. క్రి. భ్రమగొను; మత్తు
దిమ్మువడు. } కొను.
దిమ్మె. తామరపూవ్వులోనిదుద్దు; కొయ్య
బిరడ; బాళ్ళుమొదలగువానితో చేర్చ
ఁబడిన చిన్న మిట్ట.
దిమ్మెన. శాసెవాని ఒకకొలముట్టు.
దిరదిర. ద్ర. గిరగిర తిరుగుటయందగు
అనుకరణము.
దిరిసెన–ము. } శిరీషము†.
దిరిసెము. }
దిర్దిర. ద్ర రూ. దిరదిర.
దిలాసా. హిం. హెచ్చరిక; ధైర్యము
దిలీపుఁడు. సం. ఒకరాజు. [చెడి దీపము.
దివటీ. ఇనుపసలాకకు గుడ్డలుచుట్టిముట్టిం
దివము; సం.స్వర్గము; ఆకాశము; పగలు
దివసము. సం. దినము.
దివస్పతి సం. ఇంద్రుఁడు.
దివాంధము. సం. గుడ్లగూబ.
దివాకరుఁడు. సం. సూర్యుఁడు.
దివాకీర్తి. సం. మంగలవాఁడు; మాల
వాఁడు, చండాలుఁడు.
దివాణము. రాజు. కొలువుకూటము;
కొలువుకూటము; రాజగృహము.
దివాను. హిం. మంత్రి. [కొలను.
దివాభీతము. సం. గుడ్లగూబ; కలువ
దివాభీతుఁడు. సం. దొంగ.
దివాలా. హిం. వ్యవహారమునందలి నష్ట
ముచే సర్వసంపద పోవుట, చేసిన
అప్పులు చెల్లించలేనిస్థితి.
దివి. సం. ఆకాశము; స్వర్గము; పాలపిట్ట
దివిజుఁడు. సం. దేవత.
దివిదారికొమ్ము. రెండిట్లకొమ్ములను ఇరు
ప్రక్కమొనలుగా జతపఱచి ఏర్పఱచిన
మల్లసాధనవిశేషము.
దివియ. దీపము; దివటీ
దివియకంబము. దీపస్తంభము.
దివియకోల. దివటీ.
దివిషదుఁడు. సం. దేవత.
దివు. అ. క్రి. రూ. దిగు.
దివె. దీపము; దివటీ.
దివెకంబము. దీపస్తంభము.
దివెదారికొమ్ము. దాసరుల దీపస్తంభము.
దివో(వౌ)కసము. సం. పక్షి; చాతకపక్షి.
దివో(వౌ)కసుఁడు. సం. దేవత.
దివ్య. దీపము; దివటీ. సం. ఉసిరిక†.
దివ్యచక్షువు. సం. కండ్లజోడు; సుగంధ
విశేషము; దివ్యదృష్టి. విశ. దివ్యదృష్టి
గలవాఁడు; మంచికన్నులుగలవాఁడు;
గ్రుడ్డివాఁడు.
దివ్యము సం. లౌకిక సాక్ష్యాదిప్రమాణ
ములు సరిగాలేనపుడు చేసెడి ఒక పరీక్ష,
గంగోదకాదులను తాఁకిచేసెడి శపథ
విశేషము, ప్రమాణముచేయుట; లవం
గము; ఉత్పాతవిశేషము. విశ. అప్రా
కృతము; దివియందుఁ బుట్టినది; ఒప్పు
నది; మనోహరము; ప్రకాశించునది.
(పంచదివ్యములు — తులా దివ్యము
(పరీక్ష), అగ్నిదివ్యము, జలదివ్యము,
విషదివ్యము, కోశదివ్యము.)
దివ్యాబుపు(బువ్వ. దివ్వెయార్పుమిడుత.
దివ్యులు. సం. బ. దేవతలు.
దివ్యోపపాదుకుఁడు. సం. విశ. అయోని
సంభవదేవాది.
దివ్వటి. రూ. దివటీ.
దవ్విటి } రూ. దివటీ.
దివ్విటి }
దివ్వియ. దీపము; దివటీ.
దివ్వియకంబము. దీపస్తంభము.
దివ్వియకోల. దివటీ.
దివ్వె. దీపము.
దివ్వెకంబము. దీపస్తంభము.
దివ్వెకోల. దివటీ.
దివ్వెచమురు. ఆముదము.
దివ్వెటీ. అగ్గిబొడి, దివటీ.
దివ్వెయార్పు. దివ్వెయార్పుమిడుత.
దివ్వెసుడి. గోడయందు దీపముపెట్టుటకై
అమర్చిన గూడు.
దిశ. సం. దెస, దిక్కు.
దిశి. దిక్కు.
దిశ్యకరుఁడు. సం. సూర్యుఁడు.
దిశ్యము. సం. విశ. దిక్కునందుఁబుట్టినది.

దిష్టము. సం. భాగ్యము; కాలము. విణ. ఉపదేశింపఁబడినది.
దిష్టాంతము. సం. మరణము.
దినంతడుచే. స. క్రి. దూఱు.
దినంతు. నింద. [దినంతులుకొట్టు
దినంతుకొట్టు. స. క్రి నిందించు. రూ.
దినమొల. వస్త్రహీనమైనమొల.
దినమొలవాఁడు. విణ. దిగంబరుఁడు, దిగ్వాసుఁడు, అంబరాంబరుఁడు.
దినమొలవేల్పు. శివుఁడు; కాలభైరవుఁడు
దిన్నమొల. రూ. దినమొల.
దిన్నమొలవాఁడు. విణ. దిగంబరుఁడు.
దిన్నమొలవేల్పు. రూ. దినమొలవేల్పు.
దిన్ను. పాముబుసకొట్టుట యందగుధ్వన్య నుకరణము.

## దీ

దీ. అవ్య. రూ. డీ.
దీకు. రూ. డీకు. [ర్కొను.
దీకొను. అ. క్రి. స. క్రి. డీకొను, ఎదు
దీకోలు. రూ. డీకోలు.
దీక్ష. సం. యజ్ఞాది క్రియారంభమునందు అనుష్ఠింపఁబూనుకొనెడు ఆచారనియమము; వ్రతాదులయందు నియమము చేయుట.
దీక్షించే. సం. అ. క్రి. దీక్షవహించు.
దీక్షితుఁడు సం. సోమముగల యజ్ఞమునందు దీక్షవహించినవాఁడు.
దీటు. స. క్రి. సరిచేయు; సామ్యము; ఆక్రమణము. విణ. సరి, సమానము.
దీటుకట్టు. అ. క్రి. దీటుకొను.
దీటుకొను. అ. క్రి. నిందుకొను స. క్రి. సవరించు; సరిపోలు. ప్రే. దీటుకొలుపు
దీదివి. సం. అన్నము; బృహస్పతి.
దీధితి. సం. వెలుఁగు, కిరణము.
దీన. సం. ఎలుక. విణ. దీనుఁరాలు.
దీనారము. సం. పైఁడిసాణెము, మొహరీ.
దీనుఁడు. సం. విణ. దరిద్రుఁడు; దర్పముడిగినవాఁడు. భయపడినవాఁడు.
దీపకము. సం. ఒక అర్థాలంకారము; ఓమము; దీపము; దీవము. విణ. వెలిఁగించునది.
దీపకిట్టము. సం. దీపపు కొణుఁగురు.
దీపగంబము మి. దీపస్తంభము.
దీపధ్వజము. సం. దీపస్తంభము.
దీపనము. సం. ప్రకాశింపఁజేయుట; రగులుకొలుపుట; జఠరాగ్నిని వృద్ధి చేయుట.
దీపని. సం. ఓమము; మెంతులు.
దీపము. సం. దివ్వె; తీఁగ; బయిరవాసము, మయూరశిఖి†.
దీపపాదపము. సం. దీపస్తంభము.
దీపవల్లి సం. దీపపువత్తి.
దీపవృక్షము, సం. దీపస్తంభము.
దీపశిఖ. సం. దీపపుకొడి.
దీపాంధము. సం. పందికొక్కు.
దీపావళి. నరకచతుర్దశి మఱునాటిపండుగ
దీపించు. సం. అ. క్రి. ప్రకాశించు.
దీపిక. సం. దీపము.
దీప్తము. సం. విణ. వెలిఁగినది; కాలినది; మండినది; ప్రకాశించినది.
దీప్తి. సం. కాంతి; ప్రకాశము.
దీప్యకము. సం. ఓమము; యవలబియ్యము; నెమిలిజుట్టు†.
దీప్యము. సం. ఓమము; జీలకఱ్ఱ.
దీమము. పక్షిమృగాదులను పట్టుటకై వేఁటకానిచేఁ బెంపఁబడిన పక్షిమృగము మొదలగునది; గృహము.
దీమసము. ధైర్యము; ఉపాయము.
దీము. రూ. దీమము. [లను పిలిచెడిపిట్ట.
దీముపిట్ట. తాను పెంచబడి స్వజాతి పక్షు
దీర్ఘకోశిక. సం. ఏనుఁగుజెలగ.
దీర్ఘజంఘము. సం. ఒంటె; కొంగ; బెగ్గురుపక్షి; విణ. నిడుపాటి పిక్కగలది.
దీర్ఘదర్శి. సం. విద్వాంసుఁడు; గద్ద. విణ దేశకాల లక్షణములు తెలిసినవాఁడు, దూరపు యోచన కలవాఁడు.
దీర్ఘదేహి. సం. పందికొక్కు.
దీర్ఘనిద్ర. సం. పెద్ద నిదుర, మరణము.
దీర్ఘపత్రము. సం. తెల్ల గలిజేరు†.
దీర్ఘపృష్ఠము. సం. సర్పము.
దీర్ఘము. సం. విణ. ఆయతము, నిడుద, నిడుపైనది.
దీర్ఘమూల. సం. తీఁగతుమడి †.
దీర్ఘవృంతము. సం. దుండిగము†.

దీర్ఘసూత్రుఁడు. సం. విణ. చిరక్రియుఁడు
దీర్ఘాయువు. సం. కాకి; మార్కండేయుఁడు; బూరుగు†; జీవక మను గంధద్రవ్యము విణ. పెక్కేండ్లు బ్రదుకువాఁడు.
దీర్ఘిక. సం. బొడ్డన బావి.
దీర్ణము. సం. విణ. చీల్పఁబడినది; భయపడినది; గాయము. ? [రూ. డీలు.
దీలు. అ. క్రి. డిల్లపడు. విణ. డిల్లము.
దీలుపడు. అ. క్రి. రూ. డీలుపడు.
దీవటి. కరదీపము.
దీవన. ఆశీర్వాదము.
దీవనప్రాలు. అక్షతలు, సేసలు.
దీవనము. ధైర్యము; ఉపాయము; ఆలోచన; అభిప్రాయము.
దీవి. జలమధ్య మందుండెడి ద్వీపము.
దీవించు. స.క్రి. ఆశీర్వదించు.
దీవియ. దీపము.
దీవియ కంబము. దీప స్తంభము.
దీవె రూ. దీవియ.
దీవెన. ఆశీర్వచనము.
దీవెనకోల. నమస్కారము.
దీవెనప్రాలు. మంత్రాక్షతలు.

## దు

దు. సంబంధార్థమందు యుష్మదస్మచ్ఛబ్దములకు వికల్పముగావగు ఆగమము(నీదు సొమ్ము నా దు సొమ్ము మొ)
దుంకము. రంధ్రము.
దుంగ. మ్రాని మొద్దు.
దుండగము. దౌష్ట్యము; కీడు; అపరాధము; ధూర్తత. [అపరాధి.
దుండగీఁడు విణ. దుష్టుఁడు; ధూర్తుఁడు;
దుండరికము. దుండగము.
దుండి. దొరసాని.
దుండిగము. శోణకము†.
దుండిలము. } దుండిగము †.
దుండుకము. }
దుండుబలి. విణ. సోమరి.
దుండుబలితనము. సోమరితనము.
దుండెకాఁడు. ధూర్తుఁడు; అపరాధి.
దుంత. మహిషము, దున్నపోతు.
దుంతరవుతు. మహిషవాహనుఁడు. యముఁడు.
దుందిలము } దుండిగము†.
దుందుకము }
దుందుడుకు. గర్వము;మిక్కిలి తొందర; మిక్కిలి తడఁబాటు; కష్టము.
దుందుభి సం. పాచికయందలి ఇత్తిగ; భేరి; వరుణుఁడు; ఒక సంవత్సరము; ఒక రాక్షసుఁడు.
దుందుము చక్రాకారపు దివటీ.
దుందుడు. రూ. జుంజుఱు.
దుంప. కందము, గెనుసు మొదలగువానిగడ; నాఁగేటి గొడగ; మూలము.
దుంపకూర. కందమూలము.
దుంపబచ్చలి. ఉపోదక†.
దుంపరాష్ట్రము. సుపహా, రాస్నా విశేషము, ఒక మందు దినుసు.
దుంబాలా. హిం. పన్నులేక ఈనాముగా ఇచ్చిన భూమి. [నున్నని కూర పిండి.
దుంబొడి. (మెంతి, జిలకఱ చేర్చి చేసిన)
దుఃఖపడు. మి. అ. క్రి. దుఃఖించు, నొగులు. ప్రే. దుఃఖపఱుచు.
దుఃఖపాటు. మి. దుఃఖపడుట.
దుఃఖపెట్టు మి. స. క్రి. దుఃఖపఱుచు.
దుఃఖము సం. బాధ, కష్టము; ఖే.
దుఃఖించు సం. అ. క్రి దుఃఖిల్లు.
దుకాణము అంగడి, ఆపణము.
దుకూలము. సం. తెల్లవస్త్రము; పట్టువస్త్రము; సన్నవస్త్రము
దుక్కి. దున్నుట; నాఁగేటిచాలు; దుక్కిమునఁగుటకుఁ దగిన వర్షము.
దుక్కిటెద్దు హాలికము, దున్నుటకుపయోగించెడి యెద్దు.
దుక్కిపొలము. దున్నినపొలము.
దుక్కిముచ్చు. కర్షకుఁడు.
దుక్కివాలు. హలము, నాఁగలి.
దుక్కివాలుదాలుపు. హలాయుధుఁడు, బలరాముఁడు.
దుగ. స. రెండు, ద్వయము.
దుగపదిరూపులదుండగీఁడు. ద్వాదశాత్మ, సూర్యుఁడు.

దుగపుట్టుక. ద్విజుఁడు; బ్రాహ్మణుఁడు.
దుగమొగములపులుఁగు } గండభేరుండ
దుగమొగంబులపులు } పక్షి.
దుగమోములవేల్పు } ద్విశీర్షుఁడు, అగ్ని
దుగమోములయ్య } రూ దుగమోము దుండగీఁడు.
దుగలము. పావులా
దుగానా. నమస్కారము.
దుగినుఁడు. బ్రహ్మ, ద్రుహిణుఁడు.
దుగుణము. స. ద్విగ. విణ రెండింతలు.
దుగులము రూ దుగలము.
దుగ్గ. కాళి; పార్వతి; దుర్గ
దుగ్గతండ్రి హిమవంతుఁడు.
దుగ్గాని ఏగాని.
దుగ్గి. పార్వతి, దుర్గ.
దుగ్గికన్నయ్య హిమవంతుఁడు.
దుగ్గు. తొక్కు, మార్గశాకము. విణ రూపము చెడినది (తృణము.
దుగ్ధ వా. అసూయ; ద్వేషము
దుగ్ధతుంబి సం. పాలానుగు†
దుగ్ధపాషాణము. సం. పాలలాయి.
దుగ్ధము సం పాలు. విణ పిదుకఁబడినది; నింపఁబడినది
దుగ్ధిక సం చిఱుపాల†.
దుగ్గల(వు). జుట్టుపు†.
దురిపిడి గుగ్గు.
దుంటిఁడు. బాలకుఁడు. విణ. దుష్టుఁడు.
దుడుకు. దౌష్ట్యము; ఉద్ధతి; అపరాధము. విణ దుష్టము; ఉదగ్రము; ఉద్ధతుఁడు; ఉద్ధతురాలు. [విణ మోటుకాఁడు
దుడ్డు. ధనము, డబ్బు; దండము; గద
దుడ్డుఁగఱ్ఱ } దండము, పరిఘము, లావు
దుడ్డుఁగోల } కఱ్ఱ.
దుడ్డె. బాలకుఁడు. విణ ధూర్తుఁడు; ధూర్తురాలు.
దుత్తు. ఏగాని. [ప్రాదేశము.
దుత్త. పాలకుండ, చిన్న మూతికుండ;
దుత్తాయి చిన్నదొక్కా, కూర్చము
దుత్తూరము. కపటము. సం. ఉమ్మెత్త†.
దుద్దు. కర్ణిక, తామరపువ్వు మొదలగు వానిలోని దిమ్మె; తాటాకుజాబుమీఁది చంద్రిక. బ. కర్ణాభరణ విశేషములు. విణ. అసత్యము
దుద్దెక్కు. అ. క్రి. అతిశయించు.
దుద్రుమము. సం. పచ్చనీరుల్లి†.
దునియు. స. క్రి. కృషి చేయు, దుక్కి చేయు, దున్ను.
దునీఁడు. శూరుఁడు; ప్రభువు.
దును. స. క్రి. దున్ను.
దునుకు. బాధ. [ధరించినవాఁడు.
దునె(నే)దారి విణ శూరుఁడు; కత్తి చేత
దున్న. మహిషము; మగపశువు.
దున్నపోతు దున్న; నిందార్థకము.
దున్ను. స. క్రి. కృషిచేయు, దుక్కిచేయు
దుప్పటము వెలగల సన్నపాటి వెడల్పు వస్త్రము; కవచము; ఉత్తరీయము; నిచోళము.
దుప్పటి. దుప్పటము; నిచోళము, పక్క మీఁద బరచుట కుపయోగించు మెత్తని బట్ట రూ దుప్పటీ. [షము.
దుప్పి పృషతము, రురువు, మృగవిశే
దుబారా హిం. విణ కట్టింపు; వ్యర్థము.
దుబాసి హిం. ద్విభాషి, భాషాంతరము చేయువాఁడు. రూ దుబాసీ.
దుబ్బ. అడుగుతి; పాత్ర విశేషము.
దుబ్బు. గడ్డి మొదలగువాని గంట, తృణ మూలము
దుమగతికేతు. ధూమకేతువు.
దుమదుమ. విణ. మిక్కిలి తడిగలది.
దుమా క్రాయుట యందగు ధ్వన్యనుకరణము.
దుమారము దుమ్ము.
దుమాలు. విణ. సమూలము.
దుము. రూ. దుమ్ము.
దుముకు ఉత్ప్లవనము, గంతు. అ. క్రి. ఉఱుకు; గంతువేయు.
దుముకులాడు. అ క్రి. గంతులువేయు.
దుముక్కు. ఉఱుకుట యందగు ధ్వన్యనుకరణము
దుముదారి. ఉక్కడీఁడు.
దుముదారు దండు, సేన.
దుముదుములాడు. అ. క్రి. దుమ్ములు రేగు; నిప్పులు రేగు.

దుమ్ము. ధూళి, పరాగము; ఎముక.
'దుమ్ముధూళి. విణ. నుగ్గు
దుమ్మురేఁచు. స. క్రి. కోరాడు.
దుమ్ములగొండి. కొర్నవగండు, మృగ విశేషము.
దుయుముడి రూ. దూయుముడి.
దుయ్యు. అ. క్రి. రూ. దూయు.
దురంగి హిం. రెండువన్నెలు గలిగినది.
దురంతము సం విణ. అంతము లేనిది.
దురతిక్రమము. సం. విణ అతిక్రమింపఁ గూడనిది.
దురత్యయము. సం. విణ. చేటులేనిది.
దురద. కండూతి, జిల; కనరు.
దురద కంద మహాకందము†.
దురదగొండి } దూలగొండి,
దురదగోవెల } కండూర†.
దురదుర. ద్ర క్రి. విణ. శీఘ్రముగా.
దురదృష్టము. సం దౌర్భాగ్యము.
దురధిగమము సం. విణ. కష్టముచేత పొందఁదగినది; కష్టముచేత చదువఁ దగినది; కష్టముచేత ఎఱుఁగఁ దగినది
దురధ్వము. సం. చెడ్డత్రోవ.
దురపిల్లు. అ. క్రి దుఃఖించు, శోకించు; తపించు; కలఁగు.
దురవుటోరెపు దానరి తండ్రి బ్రహ్మ.
దురభిగ్రహము. సం. ఉత్తరేను†. విణ గ్రహింపఁగూడనిది.
దురము యుద్ధము; వేగము.
దురవాపము సం. విణ పొందఁగూడనిది
దురా. రూ. దురాయి [అకృత్యముగా.
దురాకృతము. సం. అకృత్యము. క్రి విణ
దురాచారము సం. చెడ్డ నడవడి విణ. చెడ్డ నడవడి కలది. [కలవాఁడు
దురాచారుఁడు సం. విణ. చెడ్డ మనస్సు
దురాడము ఒఱగుదిండు.
దురాత్ముఁడు. సం. విణ చెడ్డ మనస్సు గలవాఁడు. [స్కరింపఁ దగనిది
దురాధర్షము. సం. తెల్లావలు. విణ తిర
దురాధర్షుఁడు. సం. విణ. తిరస్కరింపఁ దగనివాఁడు.
దురాపము. సం. విణ. పొందఁగూడనిది.
దురాయి. ఆజ్ఞ, ప్రతిఘటించు శక్తి.
దురారోహ. సం. బూరుగు†.
దురారోహము. సం. తొండ. విణ. ఎక్కఁ గూడనిది. [పనిది.
దురాలభ. సం తీఁటకసింద†. విణ. లభిం
దురాలాపము. సం. చెడుమాట.
దురాలోకము. సం విణ చూడఁగూడనిది.
దురాశ. సం. వ్యర్థమైన ఆశ.
దురాసదము. సం విణ. పొందఁగూడనిది.
దురితము సం. పాపము.
దురుసు కారిన్యము. విణ. కఠినము. క్రి. విణ. శీఘ్రము [దీపకాంతి
దురోణము. సం. కలశము; యాగశాల;
దురోదరము. సం. జూదము; పందెము.
దురోదరుఁడు. సం. జూదరి.
దుర్గ సం. పార్వతీదేవి; నల్లపిచ్చుక; నీలిచెట్టు [విణ గబ్బుగలది
దుర్గంధము. సం. గబ్బు, చెడువాసన.
దుర్గతి. సం. నరకము; బీదతనము.
దుర్గతుఁడు. సం. విణ. దరిద్రుఁడు.
దుర్గమము సం. విణ. పోఁగూడనిది; పొంద శక్యముగానిది. [నిది.
దుర్గము సం. ఖిల్లా, కోట విణ పోఁగూడ
దుర్గి. సం. దుర్గ.
దుర్గుణి సం. విణ. దుష్టబుద్ధిగలవాఁడు.
దుర్ఘటము సం. విణ ఘటింపనిది.
దుర్జనత. సం. దుర్జనత్వము.
దుర్జనుఁడు. సం. విణ. దుష్టుఁడు, కుజనుఁడు. [వాఁడు.
దుర్జయుఁడు. సం. విణ. గెలువఁగూడని
దుర్జాతి సం. విణ దుర్జనుఁడు.
దుర్జ్ఞేయము. సం విణ. ఎఱుఁగఁగూడనిది.
దుర్ణయము సం. దుర్నీతి.
దుర్దాంతము సం. విణ అణఁపఁబడనిది.
దుర్దినము సం మేఘముచేత సూర్యుఁడగ పడని దినము.
దుర్దురూటుఁడు. సం నాస్తికుఁడు.
దుర్ధరము. సం.విణ ధరింపశక్యముగానిది.
దుర్ధర. సం. నల్లయుప్పి†. [గానిది.
దుర్ధర్షము. సం. విణ. తిరస్కరింపశక్యము
దుర్నయము. సం. దుర్ణయము. [వ్యాధి
దుర్నామ. సం. ఏనుఁగు జలగ; మూల

దుర్నామము. సం. మూలవ్యాధి. [గానిది
దుర్నిరీక్ష్యము. సం. విణ. చూడశక్యము
దుర్నివారము. సం. విణ. నివారింపరానిది
దుర్బలుఁడు. సం. విణ. బలములేనివాఁడు
దుర్బిణి హిం. దూర (సూక్ష్మ) వస్తు దర్శనయంత్రము.
దుర్భగుఁడు. సం. విణ. దురదృష్టవంతుఁడు. [గానిది.
దుర్భరము. సం. విణ. భరింపశక్యము
దుర్భాగ్యుఁడు. సం. విణ. దుర్భగుఁడు.
దుర్భిక్షము. సం. క్షామము, కఱవు.
దుర్మతి. సం. ఒక సంవత్సరము. విణ. దుర్బుద్ధి కలవాఁడు.
దుర్మరణము. సం. (విషభక్షణాదులచేత చచ్చెడు) చెడ్డచావు.
దుర్మాని. సం. విణ మర్యాదలేనివాఁడు.
దుర్ముఖి. సం. ఒక సంవత్సరము.
దుర్ముఖుఁడు. సం ఒక రాక్షసుఁడు. విణ అసంబద్ధవచనములాడువాఁడు. [గానిది
దుర్లభము. సం. విణ. పొందశక్యము
దుర్లోకము. సం. విణ. చూడనలవిగానిది.
దుర్వర్ణము. సం. వెండి; నూఁగుదోస†. విణ. చెడ్డవర్ణముగలది.
దుర్వహము. సం. విణ మోయరానిది.
దుర్విధుఁడు. సం. విణ దరిద్రుఁడు; దుర్జనుఁడు.
దుర్వినీతుఁడు. సం. విణ. వినయము లేని వాఁడు; అవినీతుఁడు. [గలవాఁడు.
దుర్వ్యసని. సం. విణ. చెడు వ్యసనములు
దుర్హృదుఁడు. సం. పగవాఁడు. విణ చెడ్డమనస్సు కలవాఁడు.
దులదుల. సంభ్రమము.
దులాబి. హిం. దూబరదిండి.
దులి. సం. ఆఁడుతాఁబేలు; ఒక ముని.
దులుపు. స. క్రి. (ప్రక్కల నంటుకొని యుండు గింజలను) రాల్చు; విదిలించు.
దువ రూ. దుగ.
దువారము. వాకిలి; రంధ్రము.
దువాళము, దువాళి } వేగమున అంతమేరయు సమముగా పాఱెడి యశ్వధార. [చేయించు; ప్రసరింపఁజేయు.
దువాళము చేయు. స. క్రి. దువాళము
దువాళించు. అ. క్రి. ప్రసరించు; వేగము నొందు; ప్రకాశించు.?
దువ్వ. తువర; దుమ్ము; ధూళి; పుప్పొడి; కణము.
దువ్వగాలింపుజాణ. వాయువు.
దువ్వటము. దుప్పటము.
దువ్వలువ. దుప్పటము; కట్టుకోక.
దువ్వల్వ. నిచోళము.
దువ్వి. పులి; చిఱుత పులి.
దువ్వు. పులి; చిఱుతపులి. స. క్రి. (దువ్వెనతో తల) చిక్కుదీయు; నిమురు.
దువ్వెన. దువ్వుట కుపయుక్తమైన సాధనము, కంకతిక.
దుశ్చ్యవనుఁడు. సం. ఇంద్రుఁడు. [గానిది
దుష్కరము. సం. విణ. చేయశక్యము
దుష్కృతము. సం. పాపము. విణ. దుష్టముగా చేయఁబడినది.
దుష్టము. సం. విణ చెడ్డది.
దుష్టు. అవ్య దుష్టము.
దుష్టుఁడు. సం. విణ. చెడ్డవాఁడు.
దుష్టుపుతిఁగె. యుగ్మఫలిక†.
దుష్పత్రము. సం. నల్లకచోరము†; బలురక్కస†. [మార్గము.
దుష్పథము. సం. అధర్మము; చెడు
దుష్పర్ణ. సం. తీఁటకసింద†.
దుష్పర్శము. సం. విణ. స్పృశింపరానిది.
దుష్ప్రధర్షిణి. సం. ములక.†
దుష్ప్రభ సం. మైలచాయ తొండ.
దుష్ప్రాపము. సం. విణ. దురాపము.
దుష్పూరుషుఁడు. సం. దుష్టుఁడగు పురుషుఁడు. [కొను
దుసికిలు(ల్లు) అ. క్రి. జాఱు; తప్పించు
దుస్తరము. సం. విణ. దాఁటరానిది.
దుస్తు. వస్త్రము; అందము.
దుస్త్యజము. సం. విణ. విడువరానిది.
దుస్రా. హిం. విణ. ఇతరమైన.
దుస్సర. రూ. దూసరి†.
దుస్సేనుఁడు. దుశ్శాసనుఁడు. [గానిది.
దుస్సహము. సం. విణ. సహింపశక్యము
దుస్సాధము, దుస్సాధ్యము } సం. విణ. సాధింపరానిది
దుస్స్వర. దుస్సర†.

దుమ్ము. ధూళి, పరాగము; ఎముక.
దుమ్ముధూళి. విణ. నుగ్గు
దుమ్మురేఁచు స. క్రి. కోరాడు.
దుమ్ములగొండి. కొర్నవగండు, మృగ విశేషము.
దుయుముడి రూ. దూయుముడి.
దుయ్యు. అ. క్రి. రూ. దూయు.
దురంగి హిం. రెండువన్నెలు గలిగినది.
దురంతము సం విణ. అంతము లేనిది.
దురతిక్రమము. సం. విణ. అతిక్రమింపఁ గూడనిది.
దురత్యయము. సం. విణ చేటులేనిది.
దురద. కండూతి, జిల; కసరు.
దురద కంద మహాకందము†.
దురదగొండి } దూలగొండి,
దురదగోవెల } కండూర†.
దురదుర ద్ర క్రి. విణ శీఘ్రముగా.
దురదృష్టము. సం దౌర్భాగ్యము.
దురధిగమము సం విణ. కష్టముచేత పొందఁదగినది; కష్టముచేత చదువఁ దగినది; కష్టముచేత ఎఱుఁగఁ దగినది
దురధ్వము. సం. చెడ్డత్రోవ.
దురపిల్లు. అ. క్రి దుఃఖించు, శోకించు; తపించు; కలఁగు.
దురవుటొరెపు దానరి తండ్రి బ్రహ్మ.
దురభిగ్రహము. సం ఉత్తరేను†. విణ గ్రహింపఁగూడనిది.
దురము యుద్ధము; వేగము.
దురవాపము సం. విణ. పొందఁగూడనిది
దురా. రూ. దురాయి. [అకృత్యముగా
దురాకృతము. సం. అకృత్యము. క్రి. విణ
దురాచారము. సం చెడ్డ నడవడి విణ చెడ్డ నడవడి కలది. [కలవాఁడు.
దురాచారుఁడు. సం విణ. చెడ్డ మనస్సు
దురాదము ఒఱగుదిండు.
దురాత్ముఁడు. సం. విణ. చెడ్డ మనస్సు గలవాఁడు. [స్కరింపఁ దగనిది
దురాధర్షము. సం. తెల్లావలు. విణ. తిర
దురాధర్షుఁడు. సం. విణ తిరస్కరింపఁ దగనివాఁడు.
దురాపము. సం. విణ. పొందఁగూడనిది.
దురాయి. ఆజ్ఞ, ప్రతిఘటించు శక్తి.

దురారోహ. సం ఖూరుగు†.
దురారోహము. సం. తొండ. విణ. ఎక్కఁ గూడనిది. [పనిది.
దురాలభ. సం. తీఁటకసింద†. విణ. లభిం
దురాలాపము. సం. చెడుమాట.
దురాలోకము. సం విణ చూడఁగూడనిది.
దురాశ. సం. వ్యర్థమైన ఆశ.
దురాసదము. సం విణ. పొందఁగూడనిది.
దురితము. సం. పాపము.
దురుసు కారిన్యము. విణ కఠినము. క్రి. విణ. శీఘ్రము. [దీపకాంతి
దురోణము. సం. కలశము; యాగశాల;
దురోదరము. సం. జూదము; పందెము.
దురోదరుఁడు. సం. జూదరి.
దుర్గ సం. పార్వతీదేవి; నల్లపిచ్చుక; నీలి చెట్టు [విణ. గబ్బుగలది.
దుర్గంధము. సం గబ్బు, చెడువాసన.
దుర్గతి. సం. నరకము; బీదతనము.
దుర్గతుఁడు. సం. విణ. దరిద్రుఁడు
దుర్గమము సం. విణ పోఁగూడనిది; పొంద శక్యముగానిది. [నిది.
దుర్గము సం ఖిల్లా, కోట. విణ పోఁగూడ
దుర్గి. సం. దుర్గ.
దుర్గుణి. సం. విణ. దుష్టబుద్ధిగలవాఁడు.
దుర్ఘటము సం విణ. ఘటింపనిది.
దుర్జనత. సం. దుర్జనత్వము.
దుర్జనుఁడు సం విణ. దుష్టుఁడు, కుజనుఁడు. [వాఁడు
దుర్జయుఁడు. సం. విణ గెలువఁగూడని
దుర్జాతి సం విణ దుర్జనుఁడు.
దుర్జ్ఞేయము. సం. విణ. ఎఱుఁగఁగూడనిది.
దుర్ణయము సం. దుర్నీతి.
దుర్దాంతము సం విణ అణఁపఁబడనిది.
దుర్దినము సం మేఘముచేత సూర్యుఁడగ పడని దినము.
దుర్దురూటుఁడు. సం నాస్తికుఁడు.
దుర్ధరము. సం. విణ ధరింపశక్యముగానిది.
దుర్ధర్ష సం. నల్లయుప్పి†. [గానిది.
దుర్ధర్షము. సం. విణ. తిరస్కరింపశక్యము
దుర్నయము. సం. దుర్ణయము. [వ్యాధి
దుర్నామ. సం. ఏనుఁగు జలగ; మూల

దుర్నామము. సం. మూలవ్యాధి. [గానిది
దుర్నిరీక్ష్యము. సం. విశే. చూడశక్యము
దుర్నివారము. సం. విశే. నివారింపరానిది
దుర్బలుఁడు. సం. విశే. బలములేనివాఁడు
దుర్బిణి హిం. దూర (సూక్ష్మ) వస్తు దర్శనయంత్రము.
దుర్భగుఁడు. సం. విశే. దురదృష్ట వంతుఁడు. [గానిది.
దుర్భరము. సం. విశే. భరింపశక్యము
దుర్భాగ్యుఁడు. సం. విశే. దుర్భగుఁడు.
దుర్భిక్షము. సం. క్షామము, కఱవు.
దుర్మతి. సం. ఒక సంవత్సరము. విశే. దుర్బుద్ధి కలవాఁడు.
దుర్మరణము. సం. (విషభక్షణాదులచేత వచ్చెడు) చెడ్డచావు.
దుర్మాని. సం. విశే మర్యాదలేనివాఁడు.
దుర్ముఖి. సం. ఒక సంవత్సరము.
దుర్ముఖుఁడు. సం ఒక రాక్షసుఁడు. విశే అసంబద్ధవచనములాడువాఁడు. [గానిది
దుర్లభము. సం. విశే. పొందశక్యము
దుర్లోకము. సం. విశే. చూడనలవిగానిది.
దుర్వర్ణము. సం. వెండి; నూఁగుదోస†. విశే. చెడ్డవర్ణముగలది.
దుర్వహము. సం. విశే. మోయరానిది.
దుర్విధుఁడు. సం. విశే దరిద్రుఁడు; దుర్జనుఁడు.
దుర్వినీతుఁడు. సం. విశే. వినయము లేని వాఁడు; అవినీతుఁడు. [గలవాఁడు.
దుర్వ్యసని. సం. విశే. చెడు వ్యసనములు
దుర్హృదుఁడు. సం. పగవాఁడు. విశే చెడ్డమనస్సు కలవాఁడు.
దులదుల. సంభ్రమము.
దులాబి. హిం. దూబరదిండి.
దులి. సం. ఆఁడుతాఁబేలు; ఒక ముని.
దులుపు. స. క్రి. (ప్రక్కల నంటుకొని యుండు గింజలను) రాల్చు; విదిలించు.
దువ రూ. దుగ.
దువారము. వాకిలి; రంధ్రము.
దువాళము } వేగమున అంతమేరయు
దువాళి } సమముగా పాఱెడి యశ్వ
ధార [చేయించు; ప్రసరింపఁజేయు.
దువాళము చేయు. స. క్రి. దువాళము
దువాళించు. అ. క్రి. ప్రసరించు; వేగము నొందు; ప్రకాశించు.?
దువ్వ. తువర; దుమ్ము; ధూళి; పుప్పొడి; కణము.
దువ్వగాలింపుజాణ. వాయువు.
దువ్వటము. దుప్పటము.
దువ్వలువ. దుప్పటము; కట్టుకోక.
దువ్వల్వ. నిచోళము.
దువ్వి. పులి; చిఱుత పులి.
దువ్వు. పులి; చిఱుతపులి. స. క్రి. (దువ్వెనతో తల) చిక్కుదీయు; నిమురు.
దువ్వెన. దువ్వుట కుపయుక్తమైన సాధనము, కంకతిక.
దుశ్చ్యవనుఁడు. సం. ఇంద్రుఁడు. [గానిది
దుష్కరము. సం. విశే. చేయశక్యము
దుష్కృతము. సం. పాపము. విశే. దుష్టముగా చేయఁబడినది.
దుష్టము. సం. విశే చెడ్డది.
దుష్ట. అవ్య దుష్టము.
దుష్టుఁడు. సం. విశే చెడ్డవాఁడు.
దుష్టుపుతిఁగె. యుగ్మఫలిక†.
దుష్పత్రము. సం. నల్లకచోరము†; బలురక్కస†. [మార్గము.
దుష్పథము. సం. అధర్మము; చెడు
దుష్పర్ణ. సం. తీఁట కసింద†.
దుష్పర్శము. సం. విశే. స్పృశింపరానిది.
దుష్ప్రధర్షిణి. సం. ములక.†
దుష్ప్రభ సం. మైలచాయ తొండ.
దుష్ప్రాపము. సం. విశే. దురాపము.
దుష్పురుషుఁడు. సం. దుష్టుఁడగు పురుషుఁడు. [కొను
దుసికిలు(ల్లు) అ. క్రి. జాఱు; తప్పించు
దుస్తరము. సం. విశే. దాఁటరానిది.
దుస్తు. వస్త్రము; అందము.
దుస్త్యజము. సం. విశే. విడువరానిది.
దుస్రా. హిం. విశే. ఇతరమైన.
దుస్సర. రూ. దూసరి†.
దుస్సేనుఁడు. దుశ్శాసనుఁడు. [గానిది.
దుస్సహము. సం. విశే. సహింపశక్యము
దుస్సాధము } సం. విశే. సాధింపరానిది
దుస్సాధ్యము }
దుస్సిర. దుస్సర†.

దుస్థ్సుఁడు. సం. కష్టములో నున్న వాఁడు; నిలుకడ లేనివాఁడు.
దుహిత. సం. కూఁతురు.
దుహిలీ. హస్తాభరణ విశేషము.
దుహ్యము. సం. విణ. పిదుకఁదగినది.

## దూ

దూఁకలి. బాధ
దూఁకు. అ. క్రి. దుముకు.
దూఁకుడు. విణ. ఎగుడుదిగుడు.
దూఁకొను. స క్రి. ఆస్వాదించు; పొందు; లోపలికి చొచ్చు.
దూఁట. అరఁటి యూఁచ.
దూఁటు. స క్రి. పొడుచు.
దూఁటుకొను. అ. క్రి. ఎగురు.
దూబఱదిండి. విణ. మిగులఁ బెట్టక యెంత యున్నను అంతయు వెచ్చించి తినువాఁడు
దూఁబిడి. నూలు తోఁడునపుడు చీడు కలిగించుటకు నిలిపెడు పీరమమర్చిన కొయ్య.
దూగర. తుంపర; ధాన్యాదిపరాగము.
దూగఱ. కఱదూపము.
దూడ. పశుశిశువు, లేఁగ.
దూడపాల. శారిబ†. [రూ.దూతుఁడు.
దూత. సం, రాయబారి; కుంటెనకాఁడు.
దూతి–క. సం. కుంటెనకత్తె.
దూత్యము. దూతభావము దూతకర్మము.
దూది. తూలము, విత్తుతీసినప్రత్తి
దూదిదబ్బ. దళసరిగానుండెడు దబ్బ†.
దూదినిమ్మ. మాతులుంగకము†.
దూదేకులవాఁడు. తురుష్క విశేషము.
దూనము. సం.విణ.తపింపఁజేయఁబడినది,
దూప. దప్పి. [పించు.
దూపటిలు(ల్లు) అ. క్రి. దప్పిగొను; పరిత
దూపము. ధూపము. [ట్ట.
దూపార్తి. దూపమువేసెడి పాదము పెట్టిన
దూపింపు } అ.క్రి.దప్పిగొను; పరిత
దూపిలు(ల్లు) } పించు.
దూపె. ఉపస్థ; అవలక్షణము.
దూబ. అధముఁడు; మందుఁడు; అప్రయోజకుఁడు; ఖాళవిశేషము.
దూబూచి బాలక్రీడా విశేషమునందగు అనుకరణము. బ. బాలక్రీడా విశేషము.
దూముడి. రూ. దూయుముడి.
దూయు. అ. క్రి. పాఱు; ప్రవేశించు; బాణము నాటి వెడలు. స క్రి. పిడికిటితో ఆకులు మొదలగువానినూడఁదీయు; తీయు
దూయుతీఁగ. దూసర†.
దూయుముడి. సులభముగా నూడఁదీయునట్లు మొనముడిచి వేసిన ముడి.
దూరదర్శి. సం విద్వాంసుఁడు; గద్ద. విణ. దూరాలోచన కలవాఁడు.
దూరదృక్కు. సం.దూరదృష్టి కలవాఁడు.
దూరము. సం. విణ. దవ్వు.
దూర్చు. స. క్రి. దూఱఁజేయు.
దూర్వ. సం. గఱిక†.
దూఱు. నింద, ఉపాలంభము. స. క్రి. నిందించు. ప్రే. దూర్చు, ఖచించు.
దూఱుదుంకెన. బాలక్రీడా విశేషము.
దూఱువడు. అ. క్రి. నిందింపఁబడు.
దూల కండూతి, దురద.
దూలగొంది } దురదగొండి, ప్రావృషాయణి†.
దూలగోవెల }
దూలపోతు. ఎప్పుడును దురద గలవాఁడు
దూలము. ఇంటి కురుఁజాల కాడరువుగా నమర్చెడి మ్రాను.
దూషణము. సం. దోషము; దూషించుట
దూషణుఁడు. సం. ఒక రాక్షసుఁడు.
దూషించు.సం.స.క్రి నిందించు, దూఱు.
దూషిక. సం. కంటిపుసి; వాగర; పాఠెపురుగు. [తోలు మోకు.
దూష్య. సం. పీనుఁగునడుమునఁ గట్టెడు
దూష్యము సం. గుడారము, డేరా; వస్త్రము. విణ. దూషింపఁదగినది.
దూసర. సుదర్శనలత.
దూసరి. తృణవిశేషము; అపవాదు.
దూసరులు. బ. తృణధాన్య విశేషము.

## దృ

దృక్కు.సం. కన్ను; చూపు, దృష్టి; బుద్ధి. విణ. చూచువాఁడు.
దృగాయుధుఁడు. సం. శివుఁడు.

దృగ్ధము. సం. విణ. కూర్పఁబడినది.
దృఢవంశకము. సం. కారుమొసలి.
దృఢము. సం. క్రి. విణ. అత్యంతము; అతిశయము; బిగి. విణ. అధికము; దిటవుగలది; కఠినము; బలిసినది. [నది.
దృతము. సం. విణ. ఆదరింపఁబడినది;చీలి
దృతి. సం. తిత్తి.
దృన్ఫువు. సర్పవిశేషము.
దృప్తుఁడు సం. విణ. దర్పముగలవాఁడు.
దృబ్ధము. సం. విణ. గ్రువ్వఁబడినది.
దృశ్. సం. దృక్కు, దృష్టి, చూపు.
దృశి సం దృష్టి; అక్షి.
దృశ్యము. సం. విణ. చూడఁదగినది
దృషత్తు. సం. ఱాయి; సన్నెకల్లు.
దృషత్పుత్రి. సం. కల్వపుగుండు.
దృష్టము. సం. రాజునకు తన బలము వలనను పగవారివలనను పుట్టినభయము. విణ. చూడఁబడ్డది.
దృష్టరజ. సం పమర్తాడిన పడుచు.
దృష్టాంతము. సం. ఉదాహరణము; ఒక అర్థాలంకారము; శాస్త్రము; చావు, ప్రత్యక్షము ? [రించు.
దృష్టాంతీకరించు. సం. స. క్రి. ఉదాహ
దృష్టి.సం. చూపు;కన్ను;బుద్ధి. బ.దృష్టు.
దృష్టించు. సం. స. క్రి. చూచు.

## దె

దెంచేనము. పెద్దపిరంగి.
దెందము హృదయము, మనస్సు.
దెత్తి. పిశాచము. [స్త్రీత్రితు లక్ష్యము.
దెప్పము. బాణాదుల కెదుట నిల్చిన
దెప్పర. అశక్యము; అశుభము.
దెప్పరము. ఆపద; విణ. అశక్యము; దుస్సహము; అశుభము. బ. దుస్సహ వచనములు.
దెప్పరిలు(ల్లు) అ క్రి. ఆపదనొందు.
దెప్పతికము. దుస్సహత్వము.
దెప్పు. స. క్రి. (ఒకడు చేసిన కీడును మేలును) ఎదుటచెప్పు. ఎత్తిపొడుచు; ఉపాలంభించు.
దెప్పుడు. దెప్పుట, ఉపాలంభము.
దెబ్బ. కొట్టు, తాడనము.
దెబ్బనరులు. బ. ధాన్యవిశేషము.
దెబ్బాటు. బలిష్ఠమైనవాన.
దెస. దిక్కు, దిశ; అవస్థ; దురవస్థ; పార్శ్వము; కాపు; ఆశ్రయము.
దెసచెడు. అ.క్రి. దిక్కులేకపోవు.

## దే

దేంద్ర. జేంద్ర.
దేంద్రవాఁడు. తంతువాయ భేదము.
దేఁకు. స. క్రి. ముడ్డితోరాచు; కూర్చుండి జరుగు.
దేకిచ. హిం. పెద్దవంటపాత్ర.
దేబె. విణ దేవురుగొట్టు; దీనుఁడు.
దేయము. సం. విణ. ఇయ్యఁదగినది.
దేరిసెము } ఒకవిధమైన గుడారము.
దేరిజె } రూ.దేరిజ.
దేవకము. సం. పాచిక.
దేవకాంచనము. సం. కోవిదారవృక్షము.
దేవకి. సం. శ్రీకృష్ణుని తల్లి.
దేవకినందనుఁడు. సం. శ్రీకృష్ణుఁడు.
దేవకుసుమము. సం. లవంగము.
దేవఖాతకము. సం. అఖాతము.
దేవచ్ఛందము సం. నూఱుపేటల ముత్యాలహారము.
దేవజగ్ధకము. సం. కామంచి గడ్డి.
దేవత. సం. దేవి; దేవుఁడు.
దేవతరువు. కల్పవృక్షము.
దేవతాడి. దేవతాళము†.
దేవతాళము. సం. డావరదంగి†.
దేవత్వము. సం. దేవతాస్వరూపము.
దేవదత్తము. సం. ఒక ఉపవాయువు; అర్జునుని శంఖము.
దేవదారి. దేవదారువు†.
దేవదారువు. సం. ఒకానొక వృక్షము.
దేవదాసి. వా. వేశ్య.
దేవదేవుఁడు. సం. శివుఁడు.
దేవద్ర్యఙ్కు. సం. విణ. దేవతలనుగూర్చి పోవువాఁడు; దేవపూజకుఁడు.
దేవనము. సం. క్రీడ; జూదము; గెలువ నిచ్ఛ; స్వప్నము; వ్యవహారము;పాచిక.

దేవనాళము. సం. అడవికిక్కస కసవు†.
దేవభూయము. సం. దేవత్వము.
దేవమణి. సం. కౌస్తుభము; చింతామణి; గుఱ్ఱపుమెడ సుడి. శివుఁడు. [దేశము.
దేవమాతృకము. సం. వానలచేత పండెడి
దేవమానము. సం. గర్భాష్టమమాసము.
దేవయజ్ఞము. సం. హోమము, వైశ్వదేవము.
దేవయానము. సం. దేవతావిమానము; అర్చిరాదిమార్గము.
దేవర. ప్రభువు; దేవత.
దేవరింపు. పరిదేవనము.
దేవరుఁడు. సం. మగనితోడబుట్టినవాఁడు
దేవలుఁడు. సం. తంబళవాఁడు; నంబివాఁడు; కూలికి దేవపూజ చేయువాఁడు రూ. దేవలకుఁడు.
దేవవర్ధకి. విశ్వకర్మ.
దేవవల్లభము. సం. పొన్న†.
దేవసరులు. బ ధాన్యవిశేషము.
దేవసాయుజ్యము. సం. దేవత్వము.
దేవళము. దేవాలయము.
దేవళ్ళు. బ. దేవతలు.
దేవాంగులు. బ. జేంద్రవారు.
దేవాంబరముపొత్తి. మి. వస్త్రవిశేషము
దేవాజీవి. } సం. దేవలుఁడు.
దేవాజీవుఁడు. }
దేవానాంప్రియము. సం. మేఁక.
దేవానాంప్రియుఁడు. సం. విణ. మూర్ఖుఁడు
దేవాలయము. సం. గుడి.
దేవి. సం. పార్వతీదేవి; రాజభార్య; చాఁగ†; పిక్క†.
దేవిడి. హిం. కోటవాకిలి; రాజనగరు.
దేవు. స క్రి. నీళ్ళు మొదలగు వానియందుండి తడవియెత్తు; వెదకు.
దేవుఁడు. సం. దేవత; మేఘుఁడు.
దేవురించు. అ. క్రి. దీనవృత్తినియాచించు.
దేవురింపు } దేవురించుట, దైన్యము.
దేవురు }
దేవురుగొట్టు. విణ. దేబె, దీనుఁడు.
దేవులాడు. స. క్రి. వెదకులాడు.
దేవృఁడు. సం. మగని తోడఁబుట్టినవాఁడు

దేవె(వే)రి. దొరసాని; రాజపత్ని.
దేశము. సం. అనేకపట్టణములుంగల గొప్ప భూభాగము, అంగవంగకళింగాదిః ప్రదేశము; చోటు; భాగము.
దేశరూపము. సం. న్యాయము, పాడి.
దేశాహి. దేశాయి, పెద్ద.
దేశాహిమిరాశి. దేశాయీలమిరాశి.
దేశి. సం. సంగీతవిశేషము. [వాఁడు; పెద్ద.
దేశికుఁడు. సం. గురువు; దేశము తిరుగు
దేశియము సం. విణ. దేశమునఁ బుట్టినది.
దేశ్యము. సం విణ. దేశమునకుఁ దగినది; దేశమునఁ బుట్టినది.
దేసము. ద్వేషము.
దేహము. సం. శరీరము. [చావు.
దేహయాత్ర. సం. తిండి, జీవనోపాయము;
దేహరము. నివాసము.
దేహళి సం. (ఇంటి) గడప.
దేహాయ. నేల శిస్తు. [జీవుఁడు.
దేహి. సం. విణ. దేహముకలవాఁడు,

## దై

దైతేయుఁడు. సం. దితి సుతుఁడు.
దైత్యగురువు(ఁడు). సం. శుక్రుఁడు.
దైత్యారి. సం. విష్ణువు; వేలుపు.
దైత్యుఁడు సం. దితి సుతుఁడు, అసురుడు
దైన్యపడు. మి అ. క్రి. దీనత్వమునొందు.
దైన్యపాటు మి. దైన్యపడుట.
దైన్యము సం. దారిద్ర్యాదులచేతగలుగు దురవస్థ దీనత్వము.
దైర్ఘ్యము. సం. నిడుపు.
దైవజ్ఞ. సం. సోదకత్తె; బల్లి.
దైవజ్ఞుఁడు. సం జోస్యుఁడు, జ్యోతిష్కుఁడు
దైవతము. సం. దేవత. విణ. దేవతది.
దైవప్రశ్నము. సం. ఉపశ్రుతి,
దైవము. సం. దేవత; అదృష్టము; భాగ్యము; జ్యోతిష్టోమాదియజ్ఞముప్రారంభింపఁబడినప్పుడు యథావిధిగా తత్కర్మము నడపిన ఋత్విజుని నలంకరించి కన్యనిచ్చి చేయు వివాహము. విణ. దేవతలకు సంబంధించినది.

దైవాఱు. అ. క్రి. అతిశయించు; పొరలి పాఱు; ఒప్పు; ఉప్పతిల్లు.
దైవికము. సం. విణ. దైవమువలనఁగలిగినది; దేవతలకు సంబంధించినది.

## దొ

దొంకెన. రూ. డొంకెన.
దొంగ. చోరుఁడు; అరఁటిపువ్వులోని వస్తువిశేషము; తేగలోని యొక పదార్థము. విణ. వంచకము. [యన్నము.
దొంగకూడు. దొంగతనముగా తినెడి
దొంగతనము. చౌర్యము.
దొంగపని. దొంగతనము.
దొంగబీగము. మాఱుబీగము.
దొంగయినుక. క్రింది నీళ్ళు తెలియకుండ మీఁద వ్యాపించియుండెడి యిసుక.
దొంగరేయి. అర్ధరాత్రము.
దొంగటికము. దొంగపని.
దొంగలమిండగీఁడు. ఉడుపకుక్క.
దొంగసొమ్ము. దొంగిలినసొమ్ము.
దొంగిలించు } స. క్రి. ఒకరిసొత్తు నపహ
దొంగిలు } రించు.
దొంగు. అ. క్రి. డాఁగు.
దొండ. బింబికాలత.
దొండి. రంధ్రము.
దొందు. మీనభేదము. [పరగా వచ్చునది.
దొంతర. పరంపర; దొంతి. విణ పరం
దొంతరముద్దు. చుంబన విశేషము.
దొంతి. ఎత్తువరుస, ఒకటిమీఁదనొకటి గానుంచిన కుండలు మొదలగువాని వరుస; వరుస. విణ. దొంతిగానుండునది.
దొందడి. సందడి, సమ్మర్దము. [ర్దమగు.
దొందడించు. అ. క్రి. సందడించు, సమ్మ
దొందము. ద్వంద్వరోగము, వాతపిత్త శ్లేష్మములలో నేరెంటి ప్రకోపము వలననైనను గలిగిన రోగము. [స్థూలము.
దొందు. జత. విణ స్థూలకాయుఁడు;
దొంపు. మళ్ళవరుస, తలనట్టు.
దొంబులిగొట్టు. పిఱికి, భీరువు.
దొగ్గలి. రక్తబాష్పము†.
దొట్ట. తీఁగ.

దొడదొడ. కాఱుట మొదలగువానియందగు ధ్వన్యనుకరణము.
దొడవ విణ. కురూపి; నీచుఁడు.
దొడ్డ. విణ. గొప్ప, గొప్పది.
దొడ్డచిక్కణము. మిక్కిలి దట్టమైనది.
దొడ్డతనము. గొప్పతనము; మంచితనము; భాగ్యము.?
దొడ్డమెద్దు మహోక్షము.
దొడ్డవయసు. పెద్దవయసు.
దొడ్డవాఁడు. విణ. గొప్పవాఁడు.
దొడ్డి. పసులు మేయుకంచె; పసులకొట్టము; పెరడు; ఇంటి వెనుక స్థలము.
దొడ్డికట్టు. నాలుగిండ్లు కలిపి కట్టిన బవంతి
దొడ్డికాళ్ళవాఁడు. విణ. పంగటికాళ్ళవాఁడు ప్రజ్ఞుఁడు.
దొడ్డికాళ్ళు. బ. ఎడముగానుండు కాళ్ళు.
దొడ్డివల ఒక దినుసువల.
దొడ్డివాకిలి. పెరటి ద్వారము.
దొడ్డు విణ. రూ. దొడ్డ.
దొడ్డువాఱు. అ క్రి. అధికమగు.
దొత్త. విణ. వ్రేలాడునది.
దొద్ద. కొల్ల, దోఁపిడి.
దొద్దకత్తె. విణ. దోఁపిడికత్తె.
దొద్దకాఁడు. విణ. దోఁపిడికాఁడు.
దొద్దకొను. స. క్రి. కొల్లగొట్టు.
దొద్దవోవు. అ. క్రి. కొల్లపోవు.
దొద్దు. విణ. బొజ్జపెట్టినవాఁడు.
దొన. కొండమీఁది నీటిపల్లము; అమ్ముల పొది; ఇంద్రవాని కత్తులపొది; జల నిర్గమద్రోణము. కూయు.
దొనదొనమను అ. క్రి. దొనదొనయని
దొనయుప్పు. చౌటియుప్పు, రోమకము.
దొనరు. విణ. యోగ్యము.
దొనుకు దుఃఖము; విచారము.
దొన్నియ. } ద్రోణి, త్రాగుటకుపయుక్త
దొన్నె. } మైన దొప్ప.
దొప్ప. ఆకులతో కుట్టిన దొన్నె.
దొప్పదోఁగు. అ. క్రి. మునుఁగు.
దొప్పదొప్పు కొట్టుకొనుట యందగు ధ్వన్యనుకరణము.
దొబ్బ. మాంసఖండము; ముద్ద; పిండము.
దొబ్బలగొట్టు. అదురుగుండియ.

దొబ్బు. నింద. స. క్రి. సంభోగించు; అపహరించు. స.క్రి. దూషించి బుద్ధిచెప్పు.
దొమ్మ. పశువులయొక్క తొమ్మదుపు వ్యాధి; అవయవవిశేషము;మూర్ఛవంటి రోగము.
దొమ్మడోలు. అశ్వగంధి.
దొమ్మర. గడకట్టియాడి జీవనము చేసెడి యొకానొకజాతి.
దొమ్మరి. దొమ్మరవాఁడు.
దొమ్మి. సంకులసమరము, అందఱుకలియఁబడి చేయు యుద్ధము; సందడి; అందఱు కలియఁబడుట· [చేయు; పెనఁగులాడు.
దొమ్ములాఁడు అ. క్రి దొమ్మియుద్ధము
దొర. రాజు; ప్రభువు సేనానాయకుఁడు; యోధవరుఁడు; సామ్యము. విశే. గొప్పవాఁడు; సమానుఁడు.
దొరఁకునన్నాసి. నమ్మించి మోసపుచ్చి దొంగిలించికొనిపోయెడు దొంగ.
దొరఁకొను. అ. క్రి. యత్నించు. స. క్రి. ఆరంభించు.
దొరకు. అ క్రి. లభించు. ప్రే. దొరకించు
దొరకువడు. అ. క్రి. లభించు. [సిద్ధించు.
దొరకొను. అ. క్రి. లభించు; సంభవించు;
దొరకోలు. దొరకుట; యత్నించుట; ఆరంభించుట.
దొరకోలునన్నాసి. దొరఁకునన్నాసి.
దొరగడలు. గొప్పఅల.
దొరతనము ప్రభుత్వము.
దొరయు. అంటు; సమానమగు; ఒప్పు; కలుగు; జరగు. స. క్రి. పోలు
దొరలు. అ. క్రి. దొర్లు, పొర్లు; పడు; కలయు; మాఱుకొను.స.క్రి. అనుభవించు
దొరవి. కొలను.
దొరసాని రాణి, రాజభార్య.
దొరుగండి. నిండినప్పుడు నీళ్లు వెలుపలికిఁ బోవుటకై ఏర్పఱిచినదొరువు తూము.
దొరువు. నడబావి; కొలను; చెలమ.
దొరువుపట్టెడ. గంతయెద్దుల తోఁకక్రిందఁ దగిలించెడు పట్టెడ.
దొర్లు. అ. క్రి. పొర్లు రూ. దొరలు.
దొర్వు. దొరువు; చెలమ.
దొఱట } కోటరము.
దొఱ్ఱట }
దొఱయు. స. క్రి. పొందు.
దొలుఁపు. ప్రే. దొర్లఁజేయు.
దొసఁగు } పాపము; ఆపద; విఘ్నము;
దొసవు } దోషము.

## దో

దో. సం. బాహువు.
దోఁకిన. దోఁకుట.
దోఁకు. స. క్రి. నేలను ఎదురుగ చెక్కు.
దోఁకుడు. దోఁకుట.
దోఁకుడుఁబాఱ. దోఁకునట్టిపాఱ.
దోఁకుడుబార బాలక్రీడా విశేషము.
దోఁగాడు అ. క్రి. బిడ్డ నేలఁ జేతులూఁది మోకాళ్ళతో నడచు, దోఁగియాడు.
దోఁగు.అ క్రి.మేనితో లొలియు;దోఁగాడు
దోఁగురు. దొంగతనము.
దోఁచు స. క్రి. దొంగిలించు; కొల్లగొట్టు ఆకర్షించు. [బాణము.
దోఁటమ్ము. దోఁటివంటిపైన ఆలుఁగుగల
దోఁటి. అందనిపండ్లు మొదలగువానిని కోయుటకు ఉపయుక్తముగా వంకర చిల్లదోఁపినకోల, అంకుశి.
దోఁటిముక్కర. దోఁటివంటి ముంగర.
దోఁటు. వా. స. క్రి. ఇచ్చు.
దోఁపరి. దొంగ; కొల్లకాఁడు.
దోఁపిడి. దోఁచుకొనుట; కొల్ల, పశ్యతో హరణము; చౌర్యము. [తోహరుఁడు.
దోఁపిడికాఁడు. దొంగ; కొల్లకాఁడు,పశ్య
దోపు. దోఁచుకొనుట; చూఱ, కొల్ల; పూర్ణాఃకము. స. క్రి. చొప్పించు.
దోఁపుకాఁడు. దొంగ; దోఁపిడికాఁడు.
దోఁపుడు. దోఁపిడి.
దోఁపుడుకాఁడు. దోఁపిడికాఁడు.
దోగ్ధ సం. గొల్లవాఁడు; దూడ; కవిత్వముచెప్పి జీవించెడుకవి. విశే. పాలు పిదుకువాఁడు.
దోగ్ధ్రి సం. పాలిచ్చెడి యావు.
దోణ(ణా)ము భుజమునకు బలము వచ్చుటకై త్రిప్పెడు జెట్టివాని. యుపకరణ

విశేషము; మ్రానుసుకరముగా చీలం
టకై యక్కడక్కడ చెక్కిన మేకు
లను దిగఁగొట్టెడి యుపకరణవిశేషము.
దోతి. హిం. దోవతి.
దోదసి. ద్వాదశి.
దోదుమి (ము). రెండంచుల కత్తి.
దోదుముదారి. ఆయుధవిశేషము.
దోదుమ్మి(మ్ము) రెండంచులకత్తి.
దోనము. ద్రోణము.
దోనమ్ము. అల్పశరము. [విణ అల్పము.
దోని. దోన; దోనె; కాలువతూము.
దోనియ. దోనె.
దోనె. జలగడుగువాని సాధనము; చిన్న
యోడ, ద్రోణి; ఒంటికొయ్యపడవ;
సాలెవాఁడుచాఁపు చుట్టెడుమ్రాను.
దోమ మశకము.
దోమటి. అన్నము.
దోమతెర దోమలు చొరకుండ మంచము
చుట్టువేయువలగడ్డ, చతుష్కి.
దోము. ఆహారము దేహమునపట్టక పశు
వులు పాఱుకొనుట; కడుపువాఁపు?
దోయి. ద్వయి, జత; కలయిక; సాటి.
విణ. రెండు.
దోయికట్టు. అ. క్రి. జతకూడు.
దోయిడి. విణ. శూన్యము.
దోయిలి. దోసిలి.
దోయిలించు. స. క్రి. చేతులనజోడించు;
దోసిలిపట్టు.
దోర. రాశి; దొంతర. విణ. పండఁబాఱి
నది; ఒఱగినది.
దోరగలు(ల్లు). ఒద్దగాదవు.
దోరగలు(ల్లు)పడు. అ. క్రి. ఒద్దగాదవగు.
దోరగాయ, పండఁబాఱిన కాయ.
దోరగించు. ప్రే దోరగిల్లఁజేయు.
దోరగిలు(ల్లు) అ.క్రి. ఎఱ్ఱబాఱు; ఒఱగు
దోరణ. తోరణము [కమ్మి.
దోరణపుఁగమ్మి. ద్వారముమీఁది యడ్డ
దోరణపుఁబట్టె. కపిలెబిల్లక్రింది యడ్డపట్టె.
దోరణపుసాటిరిక్క. అనురాధానక్షత్రము
దోరణము. తోరణము.
దోరపాక. ఓరపాక.
దోరము. ద్వారము.

దోరు. అ. క్రి. మరణించు; ఒఱగు.
దోరుచు. ప్రే. చావఁజేయు; వ్రాల్చు.
దోరువా. పక్షివిశేషము.
దోరెము. డేగలకుఁగట్టెడు త్రాడు.
దోర్చు. రూ. దోరుచు. [ము; మోచేయి.
దోర్మధ్యము. సం. బాహువుల మధ్యభాగ
దోల. సం. రూ. డోల.
దోవతి. పురుషుఁడు కట్టుకొనెడి పంచె.
దోష. సం. భుజము; రాత్రి.
దోషకము. సం. దోసె, అట్టు.
దోషకారి. సం.విణ. దోషముచేయువాఁడు
దోషగ్రాహము. సం. ఇందుపుఁజెట్టు.
దోషజ్ఞుఁడు. సం.పండితుఁడు;వైద్యుఁడు.
విణ. దోషము నెఱిఁగినవాఁడు.
దోషము. సం. తప్పు; పాపము. (కావ్య
దోషములు—పదదోషములు, వాక్య
దోషములు, అర్థదోషములు.అందు పద
దోషములు — అప్రయుక్తము, అపుష్టా
ర్థము, అసమర్థము, నిరర్థకము, నేయా
ర్థము, చ్యుతసంస్కారము, సందిగ్ధము,
అప్రయోజకము, క్లిష్టము, గూఢార్థ
కము, గ్రామ్యము, అన్యార్థము,
అప్రతీతికము, అవిమృష్టవిధేయాంశము,
విరుద్ధమతికరము, అశ్లీలము, పరుషము.
వాక్యదోషములు — శబ్దహీనము, క్రమ
భ్రష్టము, విసంధి, పునరుక్తియుతము.
వ్యాకీర్ణము, వాక్యసంకీర్ణము, అపూ
ర్ణము, వాక్యగర్భితము, భిన్నలింగము,
భిన్నవచనము, న్యూనోపమము, అధికో
మము, భగ్నచ్ఛందము, యతిభ్రష్టము,
అశరీరము, అరీతికము, విసర్గలుప్తము,
అస్థానసమాసము, వాచ్యవర్జితము,
సమాప్తపునరాత్తము, సంబంధవర్జితము,
పతత్ప్రకర్షణము, అధికపదము, ప్రక్రమ
భంగము. అర్థదోషములు — అపార్థము,
వ్యర్థము, ఏకార్థము, ససంశయము,
అపక్రమము, భిన్నము, అతిమాత్రము,
పరుషము, విరసము, హీనోపమము,
అధికోపమము, అసమోపమము, అప్రసి
ద్ధోపమము, హేతుశూన్యము, నిరలం
కృతి, అశ్లీలము, విరుద్ధము, సహచర
చ్యుతము.)

దోషాకరుఁడు. సం. చంద్రుఁడు. [రుఁడు.
దోషాచరుఁడు. సం. చంద్రుఁడు; నిశాచ
దోషాటుఁడు. సం. రాత్రించరుఁడు, రాక్షసుఁడు. [త్ముఁడు.
దోషి. సం. విశే. తప్పుగలవాఁడు; పాపా
దోషించు. సం. అ. క్రి. దోషముపుట్టు.
దోస. కర్కటి†.
దోసకాయ. ఉర్వారుకము.
దోసకారి. విశే. దుష్టుఁడు; దుష్టురాలు; కుచ్చితుఁడు; కుచ్చితురాలు.
దోసము. దోషము, పాపము; తప్పు.
దోసి విశే. దోషి.
దోసియ. దోసె [చేరిక.
దోసిలి. అంజలి, వంపఁబడిన రెండుచేరల
దోసిలించు. అంజలి ఘటించు.
దోసె అట్టు, దోషకము.
దోసెఁడు. ప్రసృతి ద్వయము, రెండు చేరల ప్రమాణము.
దోహదము. సం. కోరిక; వేవిళ్ళు, గర్భచిహ్నము; ఎరువు; అకాలమున తరుగుల్మ లతాదులను ఫలపుష్పాదులను పుట్టించెడు స్త్రీల పాదతాడనాదిక్రియ ఎరువు వేయుట. [గర్భము
దోహదలక్షణము. సం స్త్రీలవయస్సంధి;
దోహదవతి. సం. వేవిళ్లుగల స్త్రీ.
దోహనము. సం. పాలుపితుకుట.
దోహరి. మాలవాఁడు.
దోహలము. సం. ఉత్సాహము.

## దౌ

దౌ. దూరము. క్రి. విశే. దూరముగా.
దౌడ. తాలువు, బుగ్గలోపలిభాగము.
దౌడు. జోదన; దండయాత్ర; పరుగు.
దౌత్యము. సం. దూతభావము; దూతకర్మము.
దౌరాత్మ్యము. సం. చెడ్డతనము.
దౌరు. కాంతి.
దౌర్జన్యము. సం. చెడ్డతనము.
దౌర్భాగ్యము. సం. దురదృష్టము.
దౌలతు(త్తు). భాగ్యము; అధికారము.
దౌవారికుఁడు. సం. ద్వారపాలకుఁడు.
దౌవు. దూరము.
దౌష్ట్యము. సం. చెడ్డతనము; అల్లరి.
దౌహిత్రుఁడు. సం. మనుమఁడు, కూఁతురికొడుకు.
దౌహృదము. సం. దోహదము, వేవిళ్లు.

## ద్యా

ద్యావాపృథువులు సం. మిన్నుమన్ను.

## ద్యు

ద్యుతి. సం. కాంతి; వెలుగు.
ద్యుమణి. సం. సూర్యుఁడు. [క్రమము
ద్యుమ్నము. సం. ధనము; బలము; పరా
ద్యుసదుఁడు. సం. దేవత.

## ద్యూ

ద్యూతము. సం. జూదము.

## ద్యో

ద్యోతకము సం. విశే ప్రకాశింపఁజేయునది; స్ఫురింపఁజేయునది.
ద్యోతనము. సం ప్రకాశించుట; ప్రకాశింపఁజేయుట; స్ఫురింపఁజేయుట.
ద్యోతమానము. సం. విశే ప్రకాశించుచున్నది; స్ఫురించుచున్నది.
ద్యోతము. సం. ఎండ; తేజస్సు.
ద్యోతించు. సం. అ. క్రి. ప్రకాశించు; స్ఫురించు.
ద్యోతితము. సం. విశే. ప్రకాశించినది; స్ఫురించినది.

## ద్ర

ద్రఢిష్ఠుఁడు. సం. మిక్కిలి దృఢమయినవాఁడు.
ద్రప్సము. సం. పలుచని పెరుఁగు; తుంపురు.
ద్రబ్బెడ. ధత్తూరవిశేషము.
ద్రవంతి. సం. ఎలుకచెవి†

ద్రవము సం తడి; రసము; పరిహాసము; పరుగు; యుద్ధమువలనఁ బాఱుట.
ద్రవించు.సం. అ.క్రి. కాఱు.
ద్రవిడము. సం. అరవదేశము, 56 దేశములలో నొకటి. [సము, సామర్థ్యము.
ద్రవిణము.సం.ధనము; బంగారు; పరాక్ర
ద్రవ్యము. సం. ఇత్తడి; పూఁత; మందు; మద్యము; లక్క; ధనము; గుణవత్తు; పృథివ్యాది. (ఇవి తొమ్మిది—పృథివి, అప్పు, తేజము, వాయువు, ఆకాశము, కాలము, దిక్కు, ఆత్మ, మనస్సు.) విణ భవ్యము; ద్రువికారము.
ద్రష్ట సం. చిదాభాసయుక్తమైన అహంకారము, చూచువాఁడు; సాక్షి, ప్రకాశింపఁజేయువాఁడు.

## ద్రా

ద్రాక. ద్రాక్ష†.
ద్రాక్ష సం. ఒకలత.
ద్రాఘిష్ఠము. సం. విణ. మిక్కిలి దీర్ఘము.
ద్రాబ. విణ. అసారము; అసారుఁడు; అసారోక్తి; అధమము; అధముఁడు.
ద్రావకము. సం. రసగంధక పాషాణాదులయందు తీసెడు రసవిశేషము; బరువైన తాయి.
ద్రావకుఁడు.సం.విణ.నేర్పరి;మోసకాఁడు
ద్రావిడము.సం.ద్రవిడభాష;కచోరము†.
ద్రావిడుఁడు. సం.విణ.ద్రవిడదేశమునందు బుట్టినవాఁడు.

## ద్రి

ద్రిందు. దిందు. [వాఁడు.?
ద్రిమ్మరి. సంచరించునది;? సంచరించు
ద్రిమ్మరీఁడు. సంచరించువాఁడు.?
ద్రిమ్మరించు. స. క్రి భ్రమ్మరించు.

## ద్రు

ద్రుంగు. అ. క్రి. తక్కువగు ? [గొడ్డలి.
ద్రుఘణము. సం. ఇనుపగుదియ; గండ
ద్రుఘణుఁడు సం. బ్రహ్మ.
ద్రుడ్డు. రూ. దుడ్డు. [తుమ్మెద; తేలు.
ద్రుణము. సం. కత్తి; విల్లు; ఒక దినుసు
ద్రుణి. సం. ఆఁడుతాఁబేలు.
ద్రుతము. సం. వేగము; ద్రుతలయకాలము; నకారము. క్రి. విణ. త్వరితము. విణ. వడిగలది; కరఁగినది; చీలినది.
ద్రుపదము సం. బొండకొయ్య.
ద్రుమము. సం. చెట్టు; పారిజాతము†.
ద్రుమామయము. సం. లక్క.
ద్రుముఁడు. సం. ఒక కింపురుష ప్రభువు.
ద్రుమోత్పలము. సం. కొండగోఁగు†.
ద్రువయము. సం. ద్రాసు మూర తూము మొ॥ మానము.
ద్రువు. సం. వృక్షము.
ద్రుహిణుఁడు. సం. బ్రహ్మదేవుఁడు.

## ద్రూ

ద్రూణము. సం. తేలు.

## ద్రె

ద్రెక్కొను, స. క్రి. ఎదిరించు.?
ద్రెయ్యు. అ. క్రి. తెగు.?

## ద్రొ

ద్రొబ్బు. స. క్రి. పడఁద్రోయు.

## ద్రో

ద్రోణకాకము. సం. బొంతకాకి.
ద్రోణదుఘ.సం.తూమెఁడుపాలిచ్చెడిఆవు.
ద్రోణము. రూ. దోణము. సం. తూము; నల్లము; ఒకకొండ; తుమ్మి†; బొంతకాకి; జలాశయవిశేషము; తేలు.
ద్రోణాము. రూ. దోణాము.
ద్రోణి. సం. దోనె; పసులుమేయు కంచె; రెండుకొండలనడిమి; దొన్నె;జలగడుగువాని సాధనము; దేశవిశేషము; నీలి.†
ద్రోణుఁడు. సం. ద్రోణాచార్యుఁడు.

ద్రోవది. ద్రౌపది.
ద్రోహము. సం. చంపనిచ్ఛ; కీడుతలఁపు.
ద్రోహి. సం. విణ. ద్రోహముచేయువాఁడు

## ద్రౌ

ద్రౌణికము. సం. విణ. నల్లుము విత్తులం వి త్తఁదగినది (పొలము).
ద్రౌపది. సం. పాండవుల భార్య.

## ద్వ

ద్వంద్వము. సం. స్త్రీ పురుషుల జత; ఇద్దఱొకరితోనొకరు చేయు యుద్ధము, రహస్యము; శీతోష్ణాది; సుఖదుఃఖాది; రెండు.
ద్వయము. సం. జత; రెండు.
ద్వయాతిగుఁడు. సం. రజస్తమోగుణ రహితుఁడు; ద్వైతరహితుఁడు.
ద్వయి. సం. రెండు.

## ద్వా

ద్వాదశకము. సం. స. పండ్రెండు.
ద్వాదశము. సం. విణ. పండ్రెండవది.
ద్వాదశాంగుళము. సం. జేన.
ద్వాదశాత్ముఁడు సం. సూర్యుఁడు.
ద్వాదశి. సం. పక్షమునందు పండ్రెండవ తిథి.
ద్వాపరము. సం. ద్వాపరయుగము; సంశయము.
ద్వారపాలకుఁడు / ద్వారపాలుఁడు } సం. వాకిటి కావలి వాఁడు.
ద్వారబంధము, సం. వాకిట నిరుప్రక్కలను క్రిందుమీఁదుల నమర్చిన ద్వ్రాని చట్టము.
ద్వారము స. వాకిలి; ఉపాయము.
ద్వారయంత్రము. తీలుపుతాళము.
ద్వార(రా)వతి. ద్వారికానగరము.
ద్వాస్థ(స్థి)తుఁడు. / ద్వాస్థ(స్థి)ుఁడు. } సం. ద్వార పాలకుఁడు.

## ద్వి

ద్వికము. సం. కాకి; జక్కువ. స. రెండు
ద్విగుణాకృతము సం విణ. రెండుచాళ్లు దున్నినది (పొలము). [ద్రవ్యము.
ద్విజ. సం బారంగి†; రేణుకయను గంధ
ద్విజన్మము. సం పక్షి; పల్లు.
ద్విజన్ముఁడు. సం. బ్రాహ్మణుఁడు; క్షత్రియుఁడు; వైశ్యుఁడు.
ద్విజము. సం. పక్షి; పల్లు; పాము.
ద్విజరాజు. సం. చంద్రుఁడు; గరుత్మంతుఁడు; శేషుఁడు.
ద్విజాతి. సం. ద్విజము; ద్విజుఁడు.
ద్విజిహ్వము. సం. సర్పము.
ద్విజిహ్వుఁడు. సం విణ కొండెగాఁడు.
ద్విజుఁడు. సం. బ్రాహ్మణుఁడు; క్షత్రియుఁడు; వైశ్యుఁడు.
ద్వితయము. సం. జత, రెండువస్తువులు.
ద్వితీయ. సం. భార్య; విదియ; ద్వితీయా విభక్తి.
ద్వితీయము. సం. విణ. రెండవది.
ద్వితీయాకృతము. సం. విణ. రెండు చాళ్లు దున్నినది (పొలము). [వాఁడు.
ద్వితీయుఁడు. సం. కొడుకు. విణ. రెండవ
ద్విధాగతి. సం. ఎండ్రకాయ; మొసలి.
ద్విపటి. సం. దుప్పటము; కప్పుడుదుప్పటి.
ద్విపద. సం. ఒకబుఱ్ఱ.
ద్విపది. సం. ఒకఛందస్సు.
ద్విపము. సం. ఏనుఁగు.
ద్విపాద్యము. సం. తగిన దండుగకంటె యినుమడియగు దండుగ. [వాఁడు.
ద్విభాషి. సం. రెండుభాషలు తెలిసిన
ద్విరదము. సం. ఏనుఁగు.
ద్విరసనము. సం. పాము.
ద్విరేఫము సం. తుమ్మెద.
ద్వివర్ష. సం. ద్విహాయని.
ద్విషత్తు. సం. శత్రువు.
ద్విషుఁడు. సం. శత్రువు.
ద్విసంధాగ్రాహి. సం. విణ. రెండుమాటలు స్మరింపఁగానే ధారణచేయఁగలవాఁడు.

ద్విసీత్యము } సం. విణ. రెండు చాళ్లు
ద్విహల్యము } దున్నినది (పొలము).
ద్విహాయని. సం. రెండేండ్ల ప్రాయముగల పెయ్య.

## ద్వీ

ద్వీపము. సం. పుట్టతోలు; పులి; నీళ్ళ నడుమనున్న దీవి. (సప్తద్వీపములు— జంబువు, ప్లక్షము, కుశము, క్రౌంచము, శాకము, శాల్మలి, పుష్కరము.)
ద్వీపవతి సం. నది. [ద్రము.
ద్వీపి. సం. పెద్దపులి; చిఱుతపులి; సము

## ద్వే

ద్వేషణుఁడు. సం. శత్రువు.
ద్వేషము. సం. పగ, శత్రుత్వము.
ద్వేషి. సం. ద్వేషముగలవాఁడు.
ద్వేషించు.సం.అ.క్రి విరోధించు;ఏవగించు
ద్వేష్ట. సం. విణ. ద్వేషించువాఁడు; పగగలవాఁడు. [గొనఁదగినవాఁడు.
ద్వేష్యుఁడు. సం. పగవాఁడు. విణ. పగ

## ద్వై

ద్వైతము. సం. జీవాత్మ పరమాత్మలకు భేదముచెప్పెడి యొకమతము; ఒకానొక వనము.
ద్వైతీయీకము. సం. విణ. రెండవది.
ద్వైధము. సం. షడ్గుణములలో నొకటి.
ద్వైపము. సం. విణ పులితోలుచేత కప్పఁబడినది (రథము); ద్వీపసంబంధమైనది; ద్వీపిసంబంధమైనది.
ద్వైపాయనుఁడు. సం. వేదవ్యాసుఁడు.
ద్వైమాతురుఁడు సం.వినాయకుఁడు.

## ద్వ్య

ద్వ్యష్టము. సం. రాగి.

# ధ

ధగిడీ హిం. నీచస్త్రీ.
ధట—ము సం. తక్కెడ
ధటి. సం. దట్టి; గోఁచి
ధటిని సం. నూలిమొలత్రాడు.
ధట్ట. సం. సేన; సమూహము.
ధట్టము. సం సమూహము.
ధత్తురము. సం. ఉమ్మెత్త†.
ధనంజయము. సం. ఒక ఉపవాయువు; సర్పవిశేషము; మద్ది†
ధనంజయుఁడు సం అర్జునుఁడు; అగ్ని.
ధనదుఁడు. సం.కుబేరుఁడు విణ ధనదాత.
ధనము. సం. విత్తము; ఆవుల మంద.
ధనవంతుఁడు సం. ధనముగలవాఁడు.
ధనహరి. సం. బలురక్కసి†; చోరనామక గంధద్రవ్యము
ధనాధిపుఁడు. సం. కుబేరుఁడు.
ధని. సం. విణ. ధనముగలవాఁడు.[స్త్రీ.
ధనిక సం. సాధ్వి;యౌవనముగల స్త్రీ;
ధనికము. సం. దనియాలు.
ధనికుఁడు. సం. విణ. ధనముగలవాఁడు; వర్తకుఁడు; అప్పులవాఁడు.
ధనిష్ఠ. సం. ధనిష్ఠానక్షత్రము.
ధనుఃపటము సం. మోరటి†.
ధనుర్ధరుఁడు. సం. విణ. విలుకాఁడు.
ధనువు. సం. విల్లు; ధనూరాశి; నాలుగు మూరల కొలఁది; మోరటి†. విణ. విలుకాఁడు.
ధనుశ్శ్రేణి. సం. చాఁగ†.
ధనుష్మంతుఁడు. సం. విలుకాఁడు.
ధనుస్సు. సం. విల్లు; ధనూరాశి.
ధన్నాసరి. తెన్నాసరి దేశమునకు సంబంధించినది.
ధన్య. సం. ఉసిరిక†; దాది;ధన్యురాలు.
ధన్యుఁడు. సం. విణ. పుణ్యవంతుఁడు; కృతార్థుఁడు.
ధన్వంతరము. సం. వింటిపట్టు.

ధన్వంతరి. సం. దేవవైద్యుఁడు; సూర్యుఁడు; మహేశ్వరుఁడు.
ధన్వము. సం. మెట్టనేల; విల్లు; నిర్జలభూమి
ధన్వయనము. సం. తీఁటకసింద†.
ధన్వి. సం. ఏఱుమద్ది†; అర్జునుఁడు. విశే. విలుకాఁడు; శేర్పరి.
ధఘవము. సం. శిక్కసకసపు†.
ధమని సం. నరము; నఖమనెడు గంధ ద్రవ్యము; మెడ; గొట్టము; అగసాలె వాని గొట్టము; సువ్వగుత్తిక†.
ధమనుఁడు. సం. అగ్ని. విశే. కొలిమి తిత్తి నూఁదువాఁడు; క్రూరుఁడు.
ధమ్మిల్లము. సం. కీలుగంటు, కొప్పు; ముత్తెములు పూలు మొదలగునవి ముడిచిన కొప్పు.
ధర. వెల. సం. భూమి; నాడి; మెదడు.
ధరణము. సం. ధరించుట; ఉన్మాన విశేషము.
ధరణి. సం భూమి.
ధరణీధరము. సం. కొండ. [రాజు.
ధరణీధరుఁడు సం. విష్ణువు; శేషుఁడు;
ధరణీశ్వరుఁడు. సం. రాజు; శివుఁడు.
ధరము. సం. కొండ; ఆదికూర్మము; దూది.
ధరాధరము. కొండ; ఆదివరాహము; ఆదిశేషుఁడు.
ధరామరుఁడు. సం. బ్రాహ్మణుఁడు.
ధరావత్తు. హిం. విలువయుంచుసొమ్ము.
ధరించు. సం. స.క్రి. తాల్చు; మోయు. రూ. ధరియించు.
ధరిత్రి. సం. భూమి.
ధర్త. సం. విశే. ధరించువాఁడు.
ధర్తవ్యము. సం. విశే. ధరింపఁదగినది.
ధర్తూరము. సం. ఉమ్మెత్త†.
ధర్మకవిలె. మి. ధర్మము కొనటకు కవిలె కెక్కినవాఁడు; దానపాత్రుఁడు.
ధర్మకాహళ. సం. యుద్ధవిరామ సూచక ముగా ఊఁదెడి బాకా. [వాఁడు.
ధర్మజ్ఞుఁడు సం. విశే. ధర్మమెఱిఁగిన
ధర్మధార. మి. ధర్మకాహళ.
ధర్మధ్వజి. సం. తాఁటదమ్ముఁడు.
ధర్మపుత్రుఁడు. సం. ధర్మరాజు.
ధర్మపత్తనము. మిరియము.

ధర్మము సం. పుణ్యము; న్యాయము; సామ్యము; స్వభావము; ఆచారము; ఉపనిషత్తు; యజ్ఞము; విల్లు; ఆత్మ; సత్సహవాసము; ఏకదేశవృత్తి; ధారణ పోషణములు చేయునది; అభ్యుదయ నిశ్శ్రేయస హేతువగు వేదోక్తకర్మ విశేషము; సత్యము శౌచము దయ దానము అను నాలుగు పాదములుగా గలది; బ్రహ్మచర్యము అహింస దానము మొదలగునవి
ధర్మరాజు. సం. యుధిష్ఠిరుఁడు; యముఁడు; బుద్ధదేవుఁడు. [శాస్త్రము.
ధర్మసంహిత. సం. స్మృతి, మన్వాదిధర్మ
ధర్మాత్ముఁడు సం. విశే. పుణ్యాత్ముఁడు.
ధర్మాధికరణము సం. న్యాయవిచారణ స్థలము. [రించువాఁడు.
ధర్మాధికృతుఁడు. సం. న్యాయము విచా
ధర్మాసనము. సం. విశే. ధర్మాధికారి కూర్చుండు పీఠము.
ధర్మి. సం. విశే. ధర్మముగలది.
ధర్ముఁడు. సం. యముఁడు; సోమయాజి; ఒకవసువు; బుద్ధుఁడు; ధర్మదేవత.
ధర్మువు. ధర్మము. [తొలఁగనిది.
ధర్మ్యము. సం. విశే. ధర్మమువలన
ధర్షణము. సం. తిరస్కరించుట.
ధర్షణి. సం. జారస్త్రీ.
ధర్షించు. సం. స. క్రి. తిరస్కరించు.
ధర్షుఁడు. సం. అంతఃపురపాలుఁడైన కొజ్జావాఁడు.
ధవము. సం. ఒక ఫలవృక్షము.
ధవళ. సం. ఆవు.
ధవళచామర. సం. విశే. ఛంజామర.
ధవళము. సం. తెలుపు; ఆఁబోతు. విశే. తెల్లనిది; చక్కనిది.
ధవళములు. గ్రా. ఒకదినుసు పాట.
ధవళాంగి. సం సరస్వతీదేవి.
ధవళిమ-ము. సం. తెలుపు.
ధవిత్రము. సం. యాగమునందు అగ్నిని ప్రజ్వలింపఁజేయుటకు కృష్ణాజినముతో చేయఁబడిన విసనకఱ్ఱ
ధవుఁడు. సం. మగఁడు; మనుష్యుఁడు; అధిపతి; మోసకాఁడు.

## ధా

ధాటి. సం. దాడి, దండయాత్ర; ముట్టడి చేయుట.

ధాత. సం. బ్రహ్మదేవుఁడు; ఒక ఆదిత్యుఁడు; ఒక సంవత్సరము. విశే. ధరించువాఁడు; రక్షించువాఁడు.

ధాతకి. సం. ఆరె†.

ధాతుపుష్పిక. సం. ఆరె†.

ధాతువు. సం. వాతాది (త్రిధాతువులు — వాతము, పిత్తము, శ్లేష్మము); రసాది (సప్తధాతువులు—రసము, అసృక్కు, మాంసము, మేదస్సు అస్థి, మజ్జ, శుక్లము); మణిసిల మొదలగు శిలావికారము; గైరిక ధాతువు; పృథివి మొ॥; శబ్దము మొ॥; త్వక్కు మొ॥; భూధాతువు మొ.

ధాత్రి. సం. భూమి; దాది; తల్లి; ఉసిరిక†.

ధాత్రేయి. సం. దూతి కాని శేషము; భూమి

ధాన. సం. దనియాలు; మొగ్గ. బ. బొంగులు.

ధానుష్కుఁడు. సం. విలుకాఁడు.

ధాన్యము. సం. దనియాలు; కొలుచు, వడ్లు మొ. (నవధాన్యములు—వడ్లు, గోధుములు, యవలు, పెసలు, సెనగలు, కందులు, బొబ్బరలు, నువ్వులు, మినుములు, ఉలవలు.)

ధాన్యసారము. మినుములు.

ధాన్యాకము సం. దనియాలు.

ధాన్యామ్లము. సం. పులియఁబెట్టిన కడుగు నీరు.

ధామనిధి. సం సూర్యుఁడు

ధామము సం. గృహము; చోటు; కిరణము; కాంతి; తేజస్సు; ప్రభావము; పుట్టువు; శరీరము.

ధామార్గవము. సం. అవద†; ఉత్తరేణి†.

ధాయ్య. సం. యాగమునందు అగ్నిని ప్రజ్వలింపఁ జేయునపుడు పఠించెడు ఋక్కు.

ధార. సం. పైనుండి పడు నీరు మొదలగు వాని చాలు; కత్తి మొదలగు వాని వాదర; కుండ మొదలగువాని చిల్లి; దండు ముందటి భాగము; ప్రవాహము; పరంపర; ధారానగరము; వర్షధార; అశ్వధార(గతి) (అశ్వగతి విశేషములు- ఆస్కందితము, ధౌరితకము, రేచితము, వల్గితము, ప్లుతము).

ధారణ. క్రయము, ధర. సం. భగవంతుని దప్ప మఱియొకటి నెఱుఁగమి; మేర; జ్ఞప్తియుందుంచుకొనుట.

ధారణము. సం. ధరించుట. [చేయు.

ధారనిలుపు మి. స. క్రి. ప్రస్తుతించునట్లు

ధారపోయు. మి. స. క్రి. చేత నీళ్ళు పోసి కొని దత్తముచేయు.

ధారము. సం. అప్పు; పర్వతవిశేషము.

ధారాకదంబము. సం. నీరుకడిమి†.

ధారాటము సం. గుఱ్ఱము; వానకోయిల.

ధారాధరము. సం. మేఘము; ఖడ్గము.

ధారానంపాతము. సం. ఎడతెగని వాన.

ధారాళము. సం. విశే. ధారగలది; అడ్డ పాటు లేనిది.

ధారిక. సం. చెవి చొరు పాము; జెఱ్ఱి.

ధారుణి. సం. భూమి. [గల హంస.

ధార్తరాష్ట్రము. సం. నల్లని ముక్కు కాళ్లు

ధార్తరాష్ట్రుఁడు. సం. ధృతరాష్ట్రుని కొడుకు; సర్పవిశేషము.

ధార్మపత్తనము. సం. తక్కోలము†.

ధార్మికుఁడు. సం. విశే. ధర్మాత్ముఁడు; విలుకాఁడు.

ధార్య. సం. ధాయ్య; కోరింద†.

ధార్యము. సం విశే. ధరింపఁదగినది.

ధార్ష్ట్యము. సం. దిట్టతనము.

ధావనము. సం. పరుగు; ఉరుకుట; కడుగుట; తోముట.

ధావని. సం. నక్కతోఁకపొన్న†.

ధావళ్యము. సం. తెలుపు.

## ధి

ధిక్కారము. సం. తిరస్కారము.

ధిక్కృతుఁడు. సం. విశే. తిరస్కరింపఁబడిన వాఁడు.

ధిక్క్రియ. సం. ధిక్కారము.

ధిషణ. సం. బుద్ధి.

ధిషణుఁడు. సం. బృహస్పతి.
ధిష్ణ్యము.సం. గృహము;స్థానము;బలము; నక్షత్రము.
ధిష్ణ్యుఁడు. సం. శుక్రాచార్యుఁడు.

## ధీ

ధీ సం. మతి, బుద్ధి. [మనస్సు.
ధీంద్రియము. సం. జ్ఞానేంద్రియము;
ధీమంతుఁడు. సం. విద్వాంసుఁడు;బృహస్పతి. విణ. బుద్ధిమంతుఁడు.
ధీమతి. సం. బుద్ధిమంతురాలు; విదుషి.
ధీర. సం. వ్యంగ్యముగా కోపప్రకాశము చేయు నాయిక; ధీరురాలు.
ధీరము. సం. కుంకుమ పువ్వు.
ధీరలలితుఁడు. సం.ధీరుఁడు కళాసక్తుఁడు నైన నాయకుఁడు, చతుర్విధ నాయకులలో నొకఁడు.
ధీరశాంతుఁడు. సం. ధీరుఁడు శాంతుఁడు నైన నాయకుఁడు, చతుర్విధ నాయకులలో నొకఁడు.
ధీరాధీర. సం వ్యంగ్యా వ్యంగ్యముగా కోపప్రకాశము చేయు నాయిక.
ధీరుఁడు. సం. విద్వాంసుఁడు. విణ. ధైర్యము గలవాఁడు; స్వాతంత్ర్యము గలవాఁడు; మనోవికార కారణము లుండియు మనోవికారమును పొందని వాఁడు.
ధీరోదాత్తుఁడు సం. చతుర్విధ నాయకులలో నొకఁడు, ధీరుఁడు ఉదాత్తుఁడు నైన నాయకుఁడు.
ధీరోద్ధతుఁడు.సం.చతుర్విధ నాయకులలో నొకఁడు, ధీరుఁడు ఉద్ధతుఁడు నయిన నాయకుఁడు.
ధీవరుఁడు. సం. జాలరి, పల్లెవాఁడు.
ధీసచివుఁడు. సం. కార్యాలోచన యోగ్యుఁడగు మంత్రి.

## ధు

ధుంధుమారము సం. ఇంద్రగోపము;పట్టుపురుగు. [విడువఁబడినది.
ధుతము. సం. విణ. కదలింపఁబడినది;
ధుని సం. నది, ఏఱు.
ధుర సం. బరువు. [యెద్దు గుఱ్ఱము మొ.
ధురంధరము. సం విణ బరువు మోపెడి
ధురంధరుఁడు సం. విణ. బరువు మోయువాఁడు; శ్రేష్ఠుఁడు.
ధురి. సం. బరువు.
ధురీణము. సం. విణ. ధురంధరము.
ధురీణుఁడు. సం. విణ. ధురంధరుఁడు.
ధురీనన్ } ద్ర.ఒక్కుమ్మడి, యుగపదర్థకము
ధురీలునన్ }
ధుర్యము సం. విణ. ధురీణము.
ధుర్యుఁడు. సం. విణ. ధురంధరుఁడు.
ధుస్తు(స్తూ)రము. సం. ఉమ్మెత్త.

## ధూ

ధూతము. సం. విణ. కదలింపఁబడ్డది; ఎగురఁగొట్టఁబడ్డది.
ధూననము. సం. కదలించుట.
ధూపటము. సం. ధూమరూప పటము.
ధూపము. సం. పరిమళించెడి గుగ్గిలము మొదలైనవాని పొగ; ధూపసాధనములైన అగరువత్తి మొ.
ధూపాయితము } సం. విణ. ధూపము వేయఁబడినది; తపింపఁజేయఁబడినది.
ధూపితము }
ధూమకేతువు. సం. తోఁకచుక్క, ఉత్పాతవిశేషము; అగ్ని.
ధూమధ్వజుఁడు. సం. అగ్నిహోత్రుఁడు.
ధూమపానము. సం. పొగత్రాగుట.
ధూమము. సం. పొగ.
ధూమయోని. సం. మేఘము; అగ్ని.
ధూమలము. సం. నలుపు మించఁగలసిన యెఱుపు. విణ. నలుపు మించఁగలసిన యెఱుపు గలది.
ధూమిక సం. పొగమంచు.
ధూము. హిం. కలఁత; జాడ్యము.
ధూమ్య. సం. ధూమ సమూహము.
ధూమ్యాటము. సం. కూఁకటిమూఁగపిట్ట.
ధూమ్రకము. సం. ఒంటె.
ధూమ్రపత్ర } సం. పొగాకు.
ధూమ్రపత్రిక }

ధూమ్రము. సం. ధూమలము.
ధూర్జటి. సం. శివుఁడు. [ఉమ్మెత్త†.
ధూర్తము. సం. ఒకదినుసు ఉప్పు;
ధూర్తుఁడు. సం. విటుఁడు; జూదరి. విణ మోసకాఁడు.
ధూర్వహము. సం. విణ. ధురంధరము.
ధూర్వహుఁడు. సం. విణ. ధురంధరుఁడు.
ధూళి. సం. దుమ్ము.
ధూళికుట్టిమము. సం. దున్నిన పొలము.
ధూళిగుచ్ఛకము సం. గందవొడి, బుక్కా.
ధూళిజంఘము. సం. కాకి.
ధూళిధ్వజుఁడు. సం. వాయువు.
ధూళీకదంబము. సం. నెమ్మి†; కడిమి†; ఉలిమిరి†. [విణ బూడిదవర్ణము గలది.
ధూసరము. సం. గాడిద; బూడిదవర్ణము.

# ధృ

ధృతము. సం. విణ. ధరింపఁబడ్డది.
ధృతరాష్ట్రుడు సం. దుర్యోధనుని తండ్రి; నాగసర్పవిశేషము; రాజు.
ధృతి. ధరించుట; ధైర్యము; సౌఖ్యము; ఒక యోగము; ఒకఛందస్సు; యజ్ఞము; ప్రీతి.
ధృవ సం. ముయ్యాకుపొన్న†.
ధృష్టుఁడు. సం. శృంగార నాయకులలో నొకఁడు. విణ. దిట్టతనము గలవాఁడు; ధూర్తుఁడు.
ధృష్టత సం. విణ. దిట్టతనము; ప్రతిభ.
ధృష్ణువు. సం. విణ. దిట్ట; ప్రతిభగలవాఁడు

# ధె

ధే. గుఱ్ఱమును తోలుటయందగు ధ్వన్యను కరణము.
ధేనుక సం. లేఁగటియావు; ఆఁడేనుఁగు; ఆఁడుగుఱ్ఱము; చిన్నకత్తి; పార్వతి.
ధేనుకము. సం. చీరపేను.
ధేనుకుఁడు. సం. ఒక రాక్షసుఁడు.
ధేనువు. సం. లేఁగటియావు.
ధేనుష్య. సం. కుదువపెట్టిన యావు.

# ధై

ధైనుకము. సం. ఆవుల మంద.
ధైర్యము. సం. ధీరత్వము, ధీమసము.
ధైవతము. సం. సప్తస్వరములలో ఆఱవది

# ధో

ధోరణము. సం. వాహనము
ధోరణి. సం. పద్ధతి; పంక్తి; పరంపర.
ధోరితకము. సం. ధారితకము, ధారితము.

# ధౌ

ధౌతము. సం. విణ. ఉదుకఁబడ్డది; కడుగఁబడ్డది, తోమఁబడ్డది.
ధౌతి. సం. హఠయోగ షట్క్రియలలో నొకటి.
ధౌరంధర్యము. సం. ధురంధరత్వము
ధౌరితకము. సం. ధారితము, అశ్వగమనములలో మిక్కిలి వడిగల గమనము. అస్కందిత మున కంటె నధికమై చతురమైన యొక అశ్వధార (పరుగు)
ధౌరేయము. సం. దురంధరము.
ధౌరేయుఁడు. సం. విణ. ధురంధరుఁడు.
ధౌర్త్యము సం. ధూర్తత్వము.

# ధ్మా

ధ్మాతము. సం. విణ. ఊఁదఁబడినది.

# ధ్యా

ధ్యాత. సం. విణ. ధ్యానించువాఁడు.
ధ్యాతము. సం. విణ. ధ్యానింపఁబడినది.
ధ్యాతవ్యము సం. విణ. ధ్యానింపఁదగినది
ధ్యానము. సం. తలఁపు; తలఁచుట; మనసు నిల్పి దేవుని చింతనచేయుట; మనస్సు నిర్విషయముగా నుండుట.
ధ్యానించు. సం స. క్రి. ధ్యానముచేయు.
ధ్యామము. సం. చిప్పకసవు†; దవనము†. విణ. నల్లనిది.

## ధ్యే

ధ్యేయము. సం. విణ. ధ్యానింపఁదగినది.

## ధ్రు

ధ్రువ. సం. గీతివిశేషము; స్రుక్ఛదము; గుజ్జుపుసుడి; గుజ్జుపుసుడియుండుచోటు; చాఁగి†; ముయ్యేకుపొన్న†.
ధ్రువము. సం. ఊహ; నిశ్చయము; మఱ్ఱి†; మోఁడు; గసిక; ఉత్తరధ్రువము; దక్షిణధ్రువము; గ్రహయోగవిశేషము; తాళవిశేషము. విణ. ఎడతెగనిది; కదలనిది; నిలుకడ గలది.
ధ్రువుఁడు. సం. ఒక భాగవత శ్రేష్ఠుఁడు; ఒకవసువు; విష్ణువు; శివుఁడు; నక్షత్రరూపమున నుండెడి ధ్రువుఁడు

## ధ్వ

ధ్వంసనము. సం. నాశము; నాశనము; చంపుట. విణ. నశింపఁజేయునది.
ధ్వంసము. సం. నాశము. [బడ్డది.
ధ్వంసితము. సం. విణ. ధ్వంసముచెయ్యఁ
ధ్వజద్రుమము. సం. తాటిచెట్టు.
ధ్వజము. సం. టెక్కెము, జెండా; టెక్కెపుకంబము; గుఱుతు; మగగుఱి; గర్వము. [సాగించు; కత్తిగట్టు.
ధ్వజమెత్తు. సం. స. క్రి. పోరాటము
ధ్వజిని. సం. సేన.
ధ్వజుఁడు. సం. కల్లమ్మెడువాఁడు.
ధ్వని. సం. చప్పుడు; వ్యంగ్య ప్రధాన శబ్దము.
ధ్వనించు. సం. అ. క్రి. శబ్దించు. [తము.
ధ్వనితము. సం. విణ. మ్రోసినది; వ్యంజి
ధ్వస్తము. సం. విణ. నశించినది; జాఱినది.

## ధ్వా

ధ్వాంక్షము. సం. కాకి; కొక్కెర.
ధ్వాంక్షి. సం. అఁడుకాకి.
ధ్వాంతము. సం. చీఁకటి.
ధ్వానము. సం. ధ్వని.

---

## న

న. అప. సప్తమ్యేకవచనమందు వచ్చెడి ఒకానొకప్రత్యయము (వనమున, పురపురమున అని). సం. లేమిని తెలుపునది
నంకు. ఉపవాసము స. క్రి. నేలనుకోరాడు
నంగ. విణ. నంగనాచి.
నంగనాచి. వడ్లచిలుక. విణ. దిట్టతనము కలిగియు బయటికి ఏమియు తెలియనిదానివలె నుండెడి స్త్రీ.
నంగి } ముక్కున నొత్తి పలికెడి
నంగిమాట } మాట.
నంగు. అ. క్రి. ముక్కుతో మాటాడు.
నంచె. ఉపసేచనము; నంజుకొనువస్తువు; ఊఁడుపుముడి.
నంజు. విషము; నెత్తురుచచ్చి తెల్లవాఱుట స. క్రి. ఉపసేచనముగొను, ఊరుగాయ మొ॥ తిను
నంజుడు. మాంసము.
నంజుడుదిండి. క్రవ్యాదుఁడు, రాక్షసుఁడు విణ. మాంసభక్షకుఁడు.
నంజువాఱు అ. క్రి. నెత్తురుచచ్చి తెల్లవాఱు
నంటు. స్నేహము. విణ. స్నేహితుఁడు.
నంటుకత్తె. విణ. స్నేహితురాలు.
నంటుకాఁడు. విణ. స్నేహితుఁడు.
నండ్రకాయ. ఎండ్రకాయ.
నంద. సం. తిథి విశేషము; ముంత; కలిమి; ఒక దుర్గామూర్తి.
నందకము. సం. విష్ణు ఖడ్గము. విణ. సంతోషపెట్టునది.
నందన. సం. కూఁతురు; ఒక సంవత్సరము
నందనము. సం. ఇంద్రుని యుద్యానవనము. విణ. ఆనందింపఁజేయునది.

నందనుఁడు. సం. కొడుకు. విణ. సంతోషపెట్టువాఁడు.
నందసుతుఁడు. సం. శ్రీకృష్ణుఁడు.
నంది. సం. శివుని వాహనము; నందికేశ్వరుఁడు; నందిచెట్టు; ధవవృక్షము; కలజువ్వి†.
నందించు. సం. అ. క్రి. సంతోషించు.
నందికేశ్వరుఁడు. సం. నంది, శివుని వాహనము; శివపార్శ్వచరుఁడు; శివుని ద్వారపాలకుఁడు
నందిని. సం. కామధేనువు కూఁతురు.
నందిముఖి. సం. నక్కతోఁక బియ్యము
నందివర్ధనము. సం నంద్యావర్తము†; పూర్ణిమ; అమావాస్య.
నందుఁడు. సం. శ్రీకృష్ణుని తండ్రి.
నంద్యావర్తము. సం. పడమటఁదక్కఁ దక్కిన మూఁడు దిక్కుల వాకిళ్ళు గల రాజగృహము; నందివర్ధనము†.
నంబరు. ఇం. సంఖ్య; వ్యాజ్యము.
నంబి. విష్ణుపూజకుఁడు; దేవలకుఁడు.
నంబెరుమాళ్ళు. బ. శ్రీరంగనాయకులు.
నకనకఁబడు, నకనకలాడు } అ. క్రి. కృశించు; వాడు; ఆఁకలిచే బాధనొందు.
నకనకలు. బ. కార్శ్యము.
నకనకలుగుడుచు. అ. క్రి. కృశించు.
నకలు. హిం. ఒకదానిని చూచి వ్రాసినది
నకారగుళ్ళు. బ. నియోగి.
నకాష్. హిం. రంగుపని చేయువాఁడు. రూ. నకాసి.
నకాసి(సీ). విణ. నకిషీపని చేసినది.
నకాసుతివాసు. చిత్రకంబళ విశేషము.
నకిషి. హిం. అలంకారపుపని; చెక్కడపు పని.
నకిబు. వేత్రధరుఁడు, చోపుదారుఁడు.
నకులము. సం. ముంగిస.
నకులుఁడు. సం. పాండవులలో నొకఁడు.
నకులేష్ట. సం. సర్పాక్షి†.
నక్క. జంబుకము. విణ. క్షుద్రము.
నక్కకొమ్ము. చిఱుతపులి గోళ్లు†.
నక్కతోఁక కనవు. సింహపుచ్ఛి†.
నక్కతోఁకపొన్న. క్రోష్టువిన్న†.
నక్కతోఁకబియ్యము. ధాన్యవిశేషము.
నక్కదోస. చిర్భటము†.
నక్కనరము. ఒకదినుసు వేరు.
నక్కనేరేడు. కాకినేరేడు†.
నక్కమోరు. కుదురని కంతి.
నక్కరేఁగు. కమ్మరేఁగు†. రూ. నక్కరేను
నక్కవిరిగి. క్షుద్ర శేలువు†.
నక్కి. హిం. మోటుజరీ.
నక్కిళ్ళు. బ. పక్కపండ్ల కీళ్లు.
నక్కు. క్రమానియుతుకు; బంగారుతునక; బంగారు నఱకఁగా నడుమఁ గనుపట్టెడు నిగ్గు; నాఁగటికఱ్ఱు. అ. క్రి. ఒదుఁగు; అపసరిల్లు.
నక్కెర. కంది†.
నక్కెఱు. కమ్మరేఁగు†.
నక్తంచరము. సం. గుడ్లగూబ.
నక్తంచరుఁడు. సం. రాక్షసుఁడు.
నక్తందివము. సం. రేపగలు.
నక్తకము. సం. చినిగినబట్ట; మాసినబట్ట; బట్ట; నల్లగూబ.
నక్తమాలము. సం. కానుఁగు†
నక్తము. సం. రాత్రి; నక్తవ్రతము.
నక్తవ్రతము. సం. పగలు ఉపవసించి రాత్రి భోజనము చేయుటగల వ్రత విశేషము.
నక్రము. సం. అడ్డకమ్మి, త్రొక్కుడుఁ గమ్మి; మొసలి.
నక్షత్రమాల. సం. ఇరువదియేడు ముత్యములు గ్రుచ్చిన యొంటిపేట హారము; ఇరువదియేడు పద్యములుగల కవితా విశేషము.
నక్షత్రము. సం. చుక్క; అశ్విన్యాది. (అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనురాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణము, ధనిష్ఠ, శతభిషము, పూర్వభాద్ర, ఉత్తరభాద్ర, రేవతి.)
నక్షత్రేశుఁడు. సం. చంద్రుఁడు.
నఖంపచము. సం. విణ. గోరువెచ్చనిది.
నఖము. సం. గోరు; గంధద్రవ్యవిశేషము.
నఖముఖాల. సం. క్రి. విణ. అన్నిదిక్కుల
నఖరము. సం. నఖము.
నఖరాయుధము. సం. కుక్క; పులి; సింహము.

నఖోత్పాటని. సం. గోరుగల్లు.
నగ. భూషణము; లోహపాత్రము; పొగాకు దూది మొదలగువాని కంట్లపు మూట; సిద్దెలజోడు; ఉన్మత్తము, అంగి.
నగదు. హిం. ధనము; చేతివెల, రొక్కము
నగధరుఁడు. సం. విష్ణువు.
నగము. సం. కొండ; చెట్టు
నగరము. సం. పట్టణము.
నగరి. సం. పట్టణము.
నగరు. రాజగృహము; దేవగృహము.
నగవరి. విణ. నవ్వుగలవాఁడు.
నగవు. నవ్వు.
నగవైరి. సం. ఇంద్రుఁడు.
నగాధిపుఁడు. సం. హిమవంతుఁడు.
నగారా. హిం. పెద్దఢంకా.
నగాసు. హిం. చిత్రము. [అపహసించు.
నగు. హాసము. అ. క్రి. నవ్వు, హసించు;
నగుఁబాటు. అపహాసము.
నగౌకనము. సం. పక్షి; సింహము; శరభము. రూ. నగౌకము.
నగ్గు. చూర్ణము, నుగ్గు
నగ్నంకరణము. సం. విణ. దిస్సమొలవానినిగా చేయుటకు సాధనమైనది
నగ్నహువు. సం. నానా ద్రవ్యములచేత చేయఁబడిన సురాబీజము.
నగ్నిక. సం. దిసమొల యాఁడుది; సమర్తాదని పడుచు.
నగ్నుఁడు. సం. బుద్ధదేవుఁడు; బట్టువాఁడు. విణ. దిసమొలవాఁడు.
నచ్చిక(గ). నమ్మిక.
నచ్చినవాఁడు. ఆప్తుఁడు, విశ్వాసపాత్రుఁడు
నచ్చు. బాధ; అలస్యము. స. క్రి నమ్ము.
నచ్చుకాఁడు. విణ. అలసుఁడు; బాధకుఁడు
నచ్చుకుప్ప, నచ్చుగొట్టు } విణ. బాధించువాఁడు.
నచ్చుపెట్టు. స. క్రి. బాధించు. [నుఁడు.
నజీబు. విణ. హిం. ఉత్తముఁడు; కులీ
నజరానా. హిం. అపరాధము, దండము.
నజరు. హిం. సముఖము; సౌందర్యము; కానుక.
నజ్జు. అణువు. విణ. మిక్కిలి నలఁగినది.
నజ్జునజ్జు. క్రి. విణ. విదకియుండు తునకతునకలు.
నటన. సం. కపటప్రవర్తనము.
నటనము సం. నాట్యము; నటన.
నటమండపము. సం. హరిదళము.
నటము. సం ఇరుగుడు†; దుండిగము†.
నటవాలు. రేచితము, అశ్వగతివిశేషము.
నటి. సం. వేశ్య; నట్టువుని పెండ్లాము; నాట్యకత్తె; కాకిదొండ†; కువ్వగుత్తిక
నటించు. సం. అ. క్రి. నర్తించు; కపటముగా ప్రవర్తించు. రూ. నటియించు.
నటుఁడు. సం. అభినయము తెలిసినవాఁడు; నాట్యము చేయువాఁడు.
నటుపెడ్డు ఇం. విణ. సొమ్ము చెల్లింపకుండ టపాద్వారా పంపఁబడినది.
నట్ట. పాచిక.
నట్టకడుము. సరినడుము.
నట్టకోఁతి. బాలక్రీడా విశేషము
నట్టడవి. అరణ్యమధ్యము.
నట్టనడుము. మిక్కిలి మధ్యము.
నట్టాడు అ క్రి. వర్తించు; చలించు.
నట్టిల్లు. గర్భగృహము; గృహమధ్యము.
నట్టు నివాసస్థానము; గృహము, స్థానము; అలస్యము; అటంకము; సస్యరోగ విశేషము; నటుఁడు.
నట్టుక. అటక.
నట్టుకొట్టు అ క్రి. అలస్యము చేయు.
నట్టుకొను అ. క్రి. కుదురుకొను.
నట్టుగుఁడు. నటుఁడు, నట్టువుఁడు.
నట్టుపులుఁగు. లాసకము, నెమలి.
నట్టువ. ఆట; ఆటకాఁడు.
నట్టువకాఁడు. ఆటకాఁడు.
నట్టువచావడి. నాటకశాల.
నట్టువడు. అ. క్రి. అడ్డిపడు.
నట్టువపిట్ట, నట్టువపులుఁగు } లాసకము, నెమలి.
నట్టువము నాట్యము, ఆట.
నట్టువాఁడు. నటుఁడు.
నట్టువాలు. బాలక్రీడా విశేషము.
నట్టువుఁడు. నటుఁడు.
నట్టువొజ్జ. నాట్యోపాధ్యాయుఁడు.
నట్టేఱు. నదీమధ్యము.

నట్టొట్లు బ. అట్లొట్లు.
నట్వాలు. రూ. నటవాలు.
నడ. నడక.
నడక. గమనము; ప్రవర్తనము; వృత్తి.
నడగఁడు. గుజ్జము.
నడఁగొండ. సంచరించెడి కొండ.
నడగొట్టు. అ. క్రి. నిలుచు.
నడచు. అ. క్రి. గమనించు; ప్రవర్తించు.
నడజోదు. పదాతి; కాలిబంటు.
నడత ప్రవర్తనము, నడవడి. [రించు.
నడతెంచు అ. క్రి. వచ్చు; పోవు; సంచ
నడదివియ. కరదీపము.
నడపీనుఁగు. జీవచ్ఛవము.
నడపు గమనము; ప్రవర్తనము; వృత్తి
ప్రే నడవఁజేయు. [ర్పఱచిన బావి.
నడబావి. దీర్ఘిక, నడచిపోవుటకు మెట్లే
నడము. సం. కిక్కసకసవు†. రూ. నళము
నడయాడు. అ. క్రి. సంచరించు; చలించు.
నడవ. సేతువిశేషము; మార్గము; అళిందము; తలవాకిటికిని నడిమి వాకిటికిని నడిమి చోటు. [క్రమము; వృత్తి.
నడవడి-క. నడత; ప్రవర్తనము; చరి
నడి. నడిమిశబ్దముయొక్క లుప్తరూపము; మధ్యము. విణ. మధ్యమము
నడికట్టు కటిబంధము, బిగువునకై నడుమునఁ గట్టెడు కట్టు. [గట్టెడు త్రాడు.
నడికట్టుత్రాడు. కక్ష్య, ఏనుఁగునడుమునఁ
నడికిరే-యి. అర్ధరాత్రము. బ. నడికిరేలు.
నడికొప్పు. ఇంటి నడికొప్పు.
నడితి. నడత.
నడినెత్తి. బ్రహ్మరంధ్రస్థానము.
నడిమి. నడి; మధ్యమము. [మధ్యవాఁడు.
నడిమివాఁడు. అన్నదమ్ములమధ్యవాఁడు;
నడిమిప్రేలు. నడిప్రేలు.
నడిప్రేలు మధ్యమ.
నడిరేయి. నిశిథము, నడికిరే.
నడు. నడుము శబ్దముయొక్క లుప్తరూపము, మధ్యము. విణ. మధ్యమము,
నడుఁకు-కంపము. అ. క్రి. కంపించు.
నడుకొన. మధ్యభాగము.
నడుకొను. అ. క్రి. కంపించు.
నడుగుంట. బ్రహ్మరంధ్రము.
నడుచు. అ. క్రి రూ. నడచు.
నడుచుతఱి. వర్తమానకాలము.
నడుచొచ్చు. అ. క్రి. నడుమ ప్రవేశించు.
నడుతీర్పు. మధ్యమ లయ.
నడుదింపు. మాంసవిశేషము.
నడుదిన్నె. ద్వీపము.
నడునడు. నడఁకుటయందగు అనుకరణము
నడునెత్తి శిరో మధ్యభాగము.
నడుపు. జరుపు, నడపు.
నడుప్రాయపుది. ప్రౌఢస్త్రీ.
నడుమంతరము. మి. కవును; మధ్యకాలము. విణ. మధ్యకాలమునఁ గలిగినది. రూ. నడుమంత్రము.
నడుము. కటిప్రదేశము; మధ్యభాగము, మధ్యప్రదేశము; మధ్యకాలము.
నడుముకట్టు. అ. క్రి. సిద్ధపడు.
నడురాతిరి, నడురే-యి } అర్ధమరేయి, నిశిథము.
నడువడి. రూ. నడవడి.
నడువీధి. రాజవీథి.
నడ్డి. పూర్వకాయము వెనుకకు వంగియుండుట; నడుము వెనుక క్రింది భాగము. విణ. చప్పట. [గుంత.
నడ్డిగుంట. కకుందరము, పిఱ్ఱఁదిమీఁది
నడ్డిముక్కుగలాఁడు, నడ్డిముక్కువాఁడు } విణ. అవటీటుఁడు, చిదుకముక్కువాఁడు.
నడ్తి. నడత.
నడ్మ. రూ. నడుము.
నడ్య. సం. కిక్కసవామి.
నడ్వంతము, నడ్వలము } సం. విణ. కిక్కసకసవు అధికముగఁగల దేశము.
నతము. సం. విణ. వంగినది; వంకరైనది; లోఁతైనది.
నతి. సం. నమస్కారము; వంపు; వంగుట
నతిజోబిల్లు. బ. ఒకవిధమైన పాటలు.
నతుఁడు. సం. వంగినవాఁడు; నమస్కరించినవాఁడు.
నత్త. గుల్లయందుండు పురుగు.
నత్తగుల్ల. క్షుద్రశంఖము.
నత్తగొట్టు. పక్షిభేదము.

నత్తి. తడఁబడుచు మాట్లాడెడువ్యాధి విశేషము. [లుఁడు.
నత్తివాఁడు. విణ నత్తిగలవాఁడు, లోహ
నత్తు. హిం. నాసాభరణ విశేషము; ముక్కుపోఁగు. అ. క్రి. తడఁబడుచు మాటాడు.
నదము. సం. ప్రోఁత; సముద్రము; శోణము సింధువు దామోదరము బ్రహ్మపుత్రము మొ.
నదరు నజరు.
నది. ఏఱు, ఆమడకు మీఁటి పాఱెడుఏఱు, గంగ గోదావరి మొ.
నదీకాంతుఁడు. సం. శివుఁడు;సముద్రుఁడు
నదీజారుఁడు. సం. శివుఁడు
నదీమాతృకము. సం. ఏటి ఆసరాను పండెడి దేశము.
నదీసర్జము. సం. ఏఱు మద్ది†.
నద్ధము. సం. విణ. కట్టఁబడ్డది.
నధ్రి. సం. టంగువాఱు.
నన. పువ్వము; మొగ్గ; చిగురు; మొలక.
ననంద. మగనితోడఁబుట్టినది, ఆఁడుబిడ్డ
ననఁబోఁడి. పూఁబోడి; స్త్రీ.
ననకారు. వసంతఋతువు, కుసుమాకరము.
ననసిరు. పువ్వురసము.
ననయు. అ. క్రి పుష్పించు; చిగురించు
ననవిలుకాఁడు. పుష్పధన్వుఁడు, మన్మథుఁడు.
ననవిలుకానన్న బ్రహ్మ. [ననవిల్తుఁడు.
ననవిలుతుఁడు. ననవిలుకాఁడు రూ.
ననాంద. సం. రూ. ననంద.
నను(బ్రాయి. చక్కఁగాతుడుకనిబియ్యము.
నను(బ్రాయివడు. అ. క్రి. నను(బ్రాయియగు.
ననుచు. అ. క్రి. ననయు; మొగ్గయెత్తు; అమరాగమొందు; అతిశయించు; ఇంపగు. [ఇంపు.
ననుపు. అనురాగము; అతిశయము;
ననుపుకత్తె. విణ ప్రియురాలు; జారస్త్రీ.
ననుపుకాఁడు. విణ. ప్రియుఁడు;విటుఁడు.
ననుపువడు. అ. క్రి. స్నేహపడు.
నన్ను. విణ. కుఱుచ
నన్నూఱు. స. చతుశ్శతి.

నన్పుకాఁడు. రూ. ననుపుకాఁడు.
నన్బ్రాయి. రూ. నను(బ్రాయి.
నపీరు. ఊఁదు వాద్యవిశేషము.
నపుంసకుఁడు. సం.మగతనము లేనివాఁడు.
నప్త. సం. కొడుకు; మనుమఁడు; మునిమనుమఁడు. [రాలు.
నప్త్రి. సం. మనుమరాలు; మునిమనుమ
నప్పు. బాలకుఁడు.
నఫరు. హిం. ఆసామి.
నఫా. హిం. లాభము.
నఫిరి. హిం. బాకా; బాకాఊఁదువాఁడు
నబాబు. హిం. మహమ్మదీయ ప్రభువు.
నభము. సం.ఆకాశము; శ్రావణమాసము మేఘము; వర్షాకాలము; బిసతంతువు; తమ్మపడిగము; ముక్కు.
నభవుఁడు. సం. పుట్టుక లేనివాఁడు.
నభశ్చరుఁడు. సం. దేవుఁడు; విద్యాధరుఁడు; మేఘుఁడు.
నభసంగమము. సం. పక్షి.
నభస్యము. సం. భాద్రపదమాసము.
నభస్వంతుఁడు సం. వాయువు.
నభస్వత్తు. సం. వాయువు.
నభోగిర. సం. ఆకాశవాణి.
నమనము. సం. వంగుట; నమస్కరించుట
నమలు. స. క్రి. చర్వణముచేయు.
నమలి. నెమిలి. [వాఁడు.
నమసితుఁడు. సం. విణ. పూజింపబడిన
నమస్కరించు. సం. స. క్రి చేమోడ్చు
నమస్కారము. సం వంగి చేతులు జోడించుట.
నమస్కారి. సం. ముడుఁగుఁదామర†.
నమస్కృతి. సం. నమస్కారము.
నమస్య. సం. పూజ. [వాఁడు.
నమస్యితుఁడు. సం. విణ పూజింపఁబడిన
నమస్సు. సం నమస్కారము.
నమించు. సం. స. క్రి. నమస్కరించు.
నమితము సం. విణ. వంగినది.
నమిలి. నెమిలి.
నముగాములు. బ. మంచిచెడ్డలు.
నముచి. ఒకరాక్షసుఁడు.
నమూచిసూదనుఁడు. సం. ఇంద్రుఁడు.
నమూదు. హిం. విణ. కనబఱచఁబడినది.

నమూనా. హిం. మాదిరి.
నమేరువు. సం. సురపొన్న †.
నమోదు. హి రూ. నమూదు.
నమ్మకము. విశ్వాసము.
నమ్మదుంప. కశేరుకము †. [త్కృతములు.
నమ్మలు. బ. వీఁపుమీఁదఁజేయు నఖ
నమ్మి. నెమిలి.
నమ్మిక(గ). నమ్మకము. [చిన వాఁడు.
నమ్మినవాఁడు. విణ. ఆప్తుఁడు; విశ్వసిం
నమ్ము. స. క్రి. విశ్వసించు; ఆశ్రయించు.
నమ్మువాఁడు. ఆప్తుఁడు; విశ్వసించు వాఁడు.
నమ్రత. సం. వినయము.
నమ్రము. సం. విణ. వంగినది.
నమ్రుఁడు సం. విణ వినయముగలవాఁడు.
నయ. అందము.
నయగారము. మనోజ్ఞత; విలాసము; మృదుత్వము; మృదువచనము. విణ. కృత్రిమము; అనుకూలము.
నయగారి. విణ. మనోజ్ఞము; మృదుత్వము గలవాఁడు; మృదువచనము గలవాఁడు.
నయనము. సం. కన్ను; పొందించుట.
నయము. లాభము; నునుపు; మృదుత్వము; అందము. విణ. చౌక; నునుపైనది; మేలైనది; మృదువైనది; అందమైనది. సం. నీతి; పొందించుట; ద్యూతవిశేషము.
నయించు. సం. స. క్రి. పొందించు.
నర. పలితము, ముదిమిచే వెండ్రుకల యందుఁ గలుగు తెలుపు; ముదిమిచే తెల్లబాఱిన వెండ్రుక.
నరకఁడు. విణ. నీచుఁడు; కోటువాఁడు
నరకము. సం. దుర్గతి; పాపఫలము ననుభవించెడి స్థానము (నరకములు — తామిస్రము, లోహశంకువు, మహానిరయము, శాల్మలి, రౌరవము, కుంభలము, పూతిమృత్తికము, కాలసూత్రము, సంఘాతము, లోహితోదము, సవిషము, సంప్రపాతనము, మహానరకము, కాకోలము, సంజీవనము, మహాపథము, అవీచి, అంధతామిస్రము, కుంభీపాకము, అసిపత్రవనము, తాపనము మొ.)
నరకాంతకుఁడు. సం. కృష్ణుఁడు.
నరకుఁడు. సం. ఒక యసురుఁడు.
నరగ—షేము. నగారా.
నరదేవుఁడు, నరపాలుఁడు } సం. రాజు, ప్రభువు.
నరపు. పలితము.
నరభోజనుఁడు. సం. రాక్షసుఁడు.
నరము. నాడి. సం. రామకర్పూరము †.
నరయు. అ. క్రి. పలితమగు; ముదిమిచే వెండ్రుకలు తెలుపగు.
నరవ. కొండతోవ.
నరవాహనుఁడు. సం. కుబేరుఁడు.
నరసింగఁడు. నరసింహస్వామి.
నరసింగము. మల్లబంధవిశేషము; నరసింహము.
నరాజి(జీ). కత్తి.
నరిగి. గొత్తిలశరీర వర్ణవిశేషము.
నరిడి. గుండెయుబ్బరపు పశురోగము.
నరియఁడు. నక్క.
నరియు. రూ. నరయు.
నరుఁడు. సం. మనుష్యుఁడు; మగవాఁడు; అర్జునుఁడు; నరఋషి; పరమాత్మ.
నరుజా. గుద్దు లెత్తుక వెలికి పుట్టలోనికి సాగు చీమల చాలు. [తలు.
నరులుగనని పెద్దలు. బ. నిర్జరులు, దేవ
నరుపు నరయుట, పలితము.
నరేంద్రుఁడు. సం. ప్రభువు; భూతవైద్యుఁడు; విషవైద్యుఁడు.
నర్తకి. సం. నాట్యమాడెడి స్త్రీ; ఆఁడేనాఁగు; సువ్వగుత్తి †. [వాఁడు.
నర్తకుఁడు. సం. నట్టువుఁడు. విణ. ఆడెడు
నర్త-ప్రియము సం. నెమిలి.
నర్తనము. సం. ఆట; నృత్యము.
నర్తించు, నర్తిలు(ల్లు) } సం. అ. క్రి. నృత్యము చేయు.
నర్మరుఁడు. సం. విటుఁడు; పరిహాసకుఁడు
నర్మద. సం. ఒకనది.
నర్మదుఁడు సం. వేడుక చెలికాఁడు.
నర్మము సం. పరిహాసము.
నర్మిలి. అపేక్ష.
నఱకు. నఱుకుడు స. క్రి. ఖండించు.
నఱకుడు. ఖండనము.
నఱకుడువడు. అ. క్రి. ఖండితమగు.

నఱమ విణ కపటముగల.
నఱవ. అఱవ
నఱుకు నఱకు; గాయము.
నఱుకుడు. నఱకుడు; గాయము.
నఱుకుపరువడి శస్త్రవిద్యాభేదము.
నఱుకుబియ్యము. నుచ్చ్రాయి.
నఱుకులాడు. స క్రి. ఒకరినొకరు నఱుకుకొను.
నఱుకుక్కు. దిగులుపడుట యందగు అనుకరణము.
నఱుసు. అణువు; సూక్ష్మము.
నఱుమాడు. స క్రి, పొడిచేయు.
నఱుము. పొడి స. క్రి. పొడిచేయు.
నఱ్ఱు. అఱ్ఱు, పెంకెయావు; పెంకెయెద్దు.
నఱ్ఱాడు అ క్రి. సంచరించు. ?
నల. విణ. నల్లనిది.
నలఁక } తాపము; వ్యాధి; శ్రమము;
నలఁకువ. } బాధ.
నలఁగు. అ. క్రి. నలియగు; పీడితమగు; చెడు; శ్రమపడు.
నలఁగుడు. పీడనము.
నలఁగుడువడు. అ. క్రి. పీడితమగు.
నలఁగుడువెట్టు. స. క్రి. పీడించు.
నలఁచు ప్రే నలఁగఁజేయు.
నలకూబరుఁడు. సం. కుబేరుని కొడుకు.
నలదము. సం వట్టివేరు; పూఁదేనె.
నలమేనిదొర. కృష్ణుఁడు
నలవడు. అ. క్రి. నలఁగు.
నలి రోగము. నలుసు; చూర్ణము. విణ. నలఁగినది; సన్నము. ద్ర. అత్యంతము. ద్ర. క్రి. విణ. యోగ్యముగా. సం. సువ్యక్తిక †.
నలికండ్లపాము రక్తపుచ్ఛిక, బ్రాహ్మణి.
నలికము. సన్నదనము, తనుత్వము.
నలికిరి(లి) } నలికండ్ల పాము.
నలికీఁచు }
నలిగులి. విణ. మిక్కిలి నలఁగినది.
నలిగొట్టు. విణ. మిక్కిలి సన్నమగునది.
నలితిండి. చిఱుదిండి.
నలితిండికాఁడు. విణ. తిండిపోతు; సోమరి.
నలినము. సం. పద్మము; నీరు.
నలిని. సం. తామర; తామరకొలను; తామరతీఁగ; తామరతంపఱ; మిన్నేఱు
నలియు. అ. క్రి. నలఁగు
నలిరేఁగు. అ. క్రి. విజృంభించు.
నలు. నాలుగునకాదేశముగా వచ్చురూపము.
నలుఁగు. ఉద్వర్తన ద్రవ్యము, స్నానమప్పుడు మేనరాచుకొనుటకు కొన్ని గంధ ద్రవ్యములు చేర్చి నూరెడుపిండి; ఉత్సాదనము, స్నానమప్పుడు పెండ్లి కూఁతునకును పెండ్లికొడుకునకును మేన నలుఁగుపిండి పెట్టి నలఁచుట. అ. క్రి. నలియగు.
నలుఁగుడు. రూ. నలగుఁడు.
నలుగుఁబిండి. ఉద్వర్తనము.
నలుఁడు. సం. నలచక్రవర్తి; ఒకవానరుఁడు; ఒక పితృదేవత.
నలుకువ. రోగము; బాధ.
నలుగడ. నాలుగుదిక్కులు.
నలుగురు. స. నలువురు; అందఱు.
నలుచదరము. చతురస్రము.
నలుచు. ప్రే. నలియఁజేయు.
నలుతుము. చతురాఢకి, నల్తుము.
నలుతుమునేల. నల్తుము విత్తులు విత్తెడి భూమి.
నలుదెనలు. మి. ఖ. నాలుగు దిక్కులు.
నలుపలము. చతుఃపలము.
నలుపు. కళంకము; నీలిమ, కృష్ణవర్ణము విణ. కృష్ణవర్ణముగలది. ప్రే. రూ. నలుచు.
నలుబది. స. నాలుగుపదులు, చత్వారింశత్తు.
నలుమడి. నాలుగురెట్లు, చతుర్గుణము.
నలుమాఱు. నాలుగావృత్తులు.
నలుమూల. నాలుగు మూలలు.
నలువ. చతుర్ముఖుఁడు, బ్రహ్మ.
నలువంద్రు. స. నలుబదిమంది.
నలువతేజి. హంస.
నలువది. స. నలుబది.
నలువపడతి. బ్రాహ్మి, సరస్వతీదేవి.
నలువు. విధము; సౌందర్యము, సామర్థ్యము విణ. ఒప్పిదమైనది.
నలువురు. స. నలుగురు.
నలుసంత. అల్పప్రమాణము.
నలుసాల. చతుశ్శాలము.
నలుసు, రేణువు; తృణాదిలేశము,

నల్గురు. స. నలుగురు.
నల్చదరము. నలుచదరము.
నల్తిగ. స. పంద్రెండు.
నల్తుము. నలుతుము, చతురాధికి.
నల్పలము. నాలుగుపలములు.
నల్బది. స. నలుబది.
నల్మోముదేవర. చతురాననుఁడు, బ్రహ్మ.
నల్ల. నెత్తురు,రక్తవిశేషము; నలుపు,కృష్ణ వర్ణము; నీలవర్ణము;హరిద్వర్ణము;బొగ్గు. విణ. నలుపైనది.
నల్లకచోరము. చోరము†.
నల్లకలువ. ఇందీవరము†
నల్లగగ్గెర. కతింజరము†.
నల్లగటిక. బాలతృణము.
నల్లగింటెన. నీలపుష్పి†.
నల్లగినియ. కటభి†.
నల్లగిసియ. అతసి†.
నల్లగురిగింజ, నల్లగురిజ } కృష్ణపాకి†.
నల్లగూబ. కృతమాలకము†.
నల్లగోలిమిడి. నీలదూర్వ†.
నల్లగోరంట. ఆర్తగళము†.
నల్లగ్రుడ్డు. కంటిలోని నల్లనిగ్రుడ్డు.
నల్లగ్రోలునట్టిటెంకి. నిర్ఋతి.
నల్లచీమ. పిపీలిక.
నల్లచెన్నఁగులు బ. ధాన్యవిశేషము.
నల్లచెఱకు. అనిక్షువు†.
నల్లచేమ. కృష్ణాలుకము†.
నల్లచ్చిగాఁడు ఏట్రింత, భరద్వాజపక్షి.
నల్లజీడి. జీడి, భల్లాతకి†.
నల్లజీలకఱ్ఱ. బహుగంధ†.
నల్లతీఁగ. సర్పాక్షి†.
నల్లతుమికి. శితిసారకము†.
నల్లతెగడ. కాలమేషిక†.
నల్లతోఁటకూర. కాలమారిషము†,
నల్లత్రాఁచు. కృష్ణసర్పము
నల్లఁదనము. నీలిమ, చామనచాయ.
నల్లదానరిగాఁడు. తాఁబేలు.
నల్లదింటెన నీలపుష్పి, నల్లగింటెన†.
నల్లదిరిసెనము. ఇరుగుడు†.
నల్లదోమ. తీక్ష్ణతుండము.
నల్లద్రాగుడు అంబాఱుపిడుజా.
నల్లద్రావుఁడు. అస్రపుఁడు, రాక్షసుఁడు.
నల్లద్రావువాఁడు. నిరృతి.
నల్లద్రావెడువాఁడు. రాక్షసుఁడు.
నల్లన. నీలిమ, నలుపు.
నల్లనయ్య. శ్రీకృష్ణుఁడు.
నల్లనయ్యరవాలు. గరుత్మంతుఁడు.
నల్లనాగు. నల్లత్రాఁచు.
నల్లనేల. రేగటినేల.
నల్లనేలగుమ్ముడు. క్షీరవిదారి†.
నల్లనైదువ. కాళి, పార్వతి.
నల్లనైదువగేస్తు. శివుఁడు, ఉమాపతి.
నల్లపిచ్చుక. పోతకి.
నల్లపులుగుడు. కృష్ణకాంభోజి.
నల్లపూస. ముత్తయిదువలు గ్రుచ్చి మెడను గట్టుకొనెడు చిన్న నల్లగాజుపూస.
నల్లపెసలు. శింబికములు.
నల్లప్రజ. నల్లమంది.
నల్లబుడమలు. బ. ధాన్యవిశేషము.
నల్లబుడునర కాకమాచి†.
నల్లమంది. ఆటవికసంఘము; గడిసీమనివసించువారు; పల్లకులు మోయుబోయీల జాతివారు.
నల్లమందు. అభిని.
నల్లమడుఁగు. మిక్కిలిలోఁతుగలమడుగు.
నల్లమద్ది. అశ్వకర్ణము.
నల్లయారెలు. బ. ధాన్యవిశేషము.
నల్లయిరుగుడు. కృష్ణశింశప†.
నల్లయుప్పి. దుర్గన్ధ†.
నల్లయుమ్మెత్త. హేమిక†.
నల్లయురగ. పందెపు కోడిపుంజాలలో భేదము.
నల్లరఁటి. కదళీభేదము, పచ్చరటి†.
నల్లవడు నల్లనగు.
నల్లవలువదాల్పు. నీలాంబరుఁడు, బలరాముఁడు.
నల్లవావిలి శేఫాలిక†.
నల్లవిష్ణుక్రాంత స్థూలపుష్పి.
నల్లవె(వే). అవ్య. ఔరా; అయ్యో.
నల్లవెదురు. కృష్ణసారము†.
నల్లసుగంధిపాల. శారిబాలత.
నల్లావలు రాజిక†.
నల్లి. పఱుపులయందుండి నెత్తురుద్రాగెడు పుఱుగు, మత్కుణము.
నల్లిండ్లు. బ. అగ్రహారము.

నల్లిక. నలికంఠ్ల పాము.
నల్లె. జేన.
నల్లెరు. నల్లేరు†.
నల్లేరు. ఒక దినుసు తీఁగ, వజ్రవల్లి.
నల్వాజకిక్కి. హంస.
నల్వాది. స. నలువది.
నల్వాము. సం. నన్నూఱుమూఁగలదూరము
నల్వురు. స. నలుగురు.
నల్వారాణి. బ్రాహ్మి, సరస్వతి
నవ. కందూతి, జిల.
నవఁత. నవయుట; దుఃఖము; క్షయము.
నవకము. మృదుత్వము. సం. తొమ్మిది; నూతనమయినది.
నవక్షారము. సం. నవాసారము
నవగోజి. గొప్ప గుడారము.
నవటాకు హిం. సేరులో ఎనిమిదవవంతు
నవతి. సం. తొంబది.
నవనము. సం.స్తోత్రము. [యొత్తిన వెన్న
నవనీతము. సం. వెన్న, అప్పుడు చిలికి
నవమము. సం. విణ. తొమ్మిదవది.
నవమాలిక. సం. విరజాజి†. [తిథి.
నవమి. సం. పక్షమునందు తొమ్మిదవ
నవము. సం. స్తోత్రము. విణ క్రొత్తది.
నవయు అ. క్రి. కృశించు; కుప్పించు.
నవరంగము. సం. గృహవిశేషము.
నవరు. రూ. సగరు. [కల్పన
నవల. స్త్రీ; కుసుపము, మానిక; ప్రబంధ
నవలా. స్త్రీ.
నవాతు. మిక్కిలి తెల్లని గడ్డ చక్కెర.
నవారు.హిం.మంచమున కల్లు నూలుపట్టె
నవాసాగరు } నవక్షారము ఒక దినుసు
నవాసారము } ఉప్పు.
నవి. కరగోడ పెట్టుటకు నిడుపున త్రవ్వి యొత్తిన మట్టి పల్లము.
నవీనము. సం. విణ. క్రొత్తది.
నవు. నవ్వు.
నవుకరి. హిం. కొలువు, సేవ.
నవుకరు.హిం. కొలువుకాఁడు,సేవకుఁడు
నవుకు. అంగన్యూనత. విణ. నిమ్నము, పల్లము. [భ్రమించు.
నవుడుకొట్టు. అ. క్రి. ఏమియు తోఁచక
నవుబత్తు. నౌబత్తు.

నవురు విణ. మృదువు.
నవ్యము. సం. క్రొత్తది; నుతింపఁదగినది.
నవ్వ. బాలకుఁడు.
నవ్వు. హాసము; వికాసము ; పరిహాసము. అ.క్రి. హసించు; వికసించు. స.క్రి. పరిహసించు; అపహసించు.
నవ్వుఁబాటు. ఎగతాళి, అపహాసము.
నవ్వుటాల. రూ. నవ్వులాట.
నవ్వులబండి. నవ్వేడు స్వభావముగలది.
నవ్వులాట. పరిహాసము.
నశించు. సం. అ. క్రి. నాశమగు.
నశ్వరము. నశించునది. [గు పడినది.
నష్టము. సం. నాశము నొందినది; మఱుఁ
నష్టి. సం నాశము, నష్టము.
నస. దురద; ఉపద్రవము. సం. నాసిక.
నసగూఁటి. జారుఁడు; జారిణి.
నసగూఁడు. కామోద్రేకము
నసిమిరి. దురద.
నసుకు. అసత్యపుమాట. విణ. అసత్యము.
నసుగు. అస్ఫుటవాక్కు. స. క్రి. అస్పష్టము గాఁజెప్పు.
నసువు. అంకురము.
నస్తితము. సం. ముకుద్రాడు కట్టినయెద్దు
నస్తోతము. సం. నసితము.రూ.నస్యోతము.
నహి. సం. అవ్య. అభావార్థకము, లేమిని దెలుపునది.

## నా

నా. స. నేను అనుదానికి ప్రాతిపదికము.
నాంచారు. ఒకదేవత.
నాంది. ప్రారంభము. సం దేవతలు బ్రాహ్మణులు మొదలగువారు చేయునట్టి ఆశీర్వాదము; నాటక ప్రారంభమునందు జరపెడి మంగళము; భేరి.
నాందీకరుఁడు. సం. విణ ఆశీర్వాదము చేయువాఁడు; భేరివాయించువాఁడు.
నాందీవాది. సం. విణ నాందీకరుఁడు.
నాఁగటిచేలుకూర. తతిగొట్టి, లాంగలి†.
నాఁగటిచేలుపెరియతివ. సీతాదేవి.
నాఁగటిచిప్ప. (నాఁగటి) పణత,నిరీషము.
నాఁగటిజోదు. హలి, బలరాముఁడు.

నాఁగటిదుంప } గొడగ, నాఁగటిచిప్ప
నాఁగటియూరు } రూ. నాఁగటిపణశ.
నాఁగటిచీల. ఏడికోల జాఱకుండుటకై బిగించినచీల [లము,ము న్నెడిసాధనము.
నాఁగలి. సర్వావయవములుగల లాంగ
నాఁగలివాల్జోదు. బలరాముఁడు,హలి.
నాఁగు. ధాన్యమునకుపడ్డిగానిచ్చుధాన్యము
నాఁగురు గొల్లజిడ్డు†.
నాఁగెలు. నాఁగలి.
నాఁగేలు. నాఁగలి.
నాఁచికోలు. అపహరించుట.
నాఁచు. వారిపర్ణి, తీఁగపాఁచి; దొంగ. స. క్రి. అపహరించు.
నాఁచుడు. ఒక క్షుద్రజలచరము. [దశ.
నాఁడు. ఆకాలము; ఆదినము; కాలము,
నాఁడెకత్తె. నాణెము గలది.
నాఁడెకాఁడు. నాణెము గలవాఁడు.
నాఁడెము నాణెము.
నాఁపణాయి విసశిల.
నాకబలి. సం. నాగవల్లి.
నాకము. స. స్వర్గము; ఆకాశము.
నాకిని. సం. దేవతా స్త్రీ.
నాకు. స. క్రి. లేహనము చేయు.
నాకులి. సం. సర్పాక్షి†
నాకువు. సం. పుట్ట; కొండ; ముని.
నాకేశుఁడు. సం. ఇంద్రుఁడు.
నాక్రము. సం. నక్రముయొక్క ముఖము వంటి ముఖముగల నక్క.
నాగ. విణ. పూజ్యము; పెద్ద.
నాగఁడు. శేషుఁడు.
నాగకంకణుఁడు. సం. శివుఁడు.
నాగకేసరము. సం. ఒకానొక చెట్టు.
నాగకేసరులు బ. ధాన్యవిశేషము
నాగగన్నేరు. ఒక దినుసు గన్నేరు†.
నాగచెముడు స్నుహీభేదము†
నాగజిహ్వక. సం. మణిశిల.
నాగదంతకము. సం. గోండ్లెము తగిలించెడు నాగవాసము; చిలుక కొయ్య
నాగదంతి. మకూలకము†. సం. కురుగు†; ఏనుఁగు తుమ్మి†.
నాగదాళి. ఒక దినుసు ముండ్లచెట్టు.
నాగనేరెడు. పెద్ద నేరేడు†. [విశేషము.
నాగపడగలదండ మి. స్త్రీ శిరోభూషా
నాగపడగలు. మి. బ. పాము-పడగవలె నేర్పడియుండు శిరోభూషావిశేషము.
నాగపసాని. నాగవల్లి నదపెడు ముత్తైదువ
నాగపాశము. సం. నాగాస్త్రము;వరుణుని యాయుధము; ఒక రతిబంధము.
నాగపెంజెర ఒక దినుసు పెంజెర(సర్పము)
నాగప్పసాని. రూ. నాగపసాని.
నాగబంధము. చిత్రకవిత్వములోని సర్పాకార బంధము.
నాగబల. సం. బీర†. [మైన చిన్న పేము.
నాగబెత్తము. పాము వేసిన మంత్రి పూత
నాగభూషణుఁడు. శివుఁడు.
నాగమల్లె. అష్టపత్రిక†.
నాగమల్లెలు. బ ధాన్యవిశేషము.
నాగమసాని నాగపసాని.
నాగము. సం. పత్తు; సీసము; తగరము; రతిబంధ విశేషము; పాము; ఏనుఁగు; కొండ; గ్రహము; గోండ్లెము తగిలించెడు నాగవాసము; మబ్బు; ఒక ఉపవాయువు ; ముస్తె† ; నాగకేసరము† ; పొన్న† ; (ఉత్తర పదమైనపుడు) శ్రేష్ఠము. (అష్టనాగములు—అనంతుఁడు, వాసుకి, తక్షకుఁడు, శంఖపాలుఁడు, కులికుఁడు, పద్ముఁడు, మహాపద్ముఁడు; కర్కోటకుఁడు).
నాగముస్తె. భద్రముస్తకము†.
నాగరంగము సం నారింజ†.
నాగరకత. సం. నాణెము; నైపుణ్యము.
నాగరకుఁడు. సం. దొంగ; ప్రవీణుఁడు; శిల్పి; చిత్రకారాది; కుచ్చితుఁడు. విణ. పట్టణమునఁ బుట్టినవాఁడు.
నాగరము. ఆఁడువారి శిరోభూషావిశేషము. సం. సొంటి; ముస్తె†; నాగరాకురము; గోరంట†. విణ. నగరమునకు హితమైనది; నగరమునఁబుట్టినది.
నాగరి. సం. నిపుణురాలు; నాగరిలిపి.
నాగరికుఁడు. సం. నగరాధ్యక్షుఁడు.
నాగరుఁడు. సం. మగని తోఁబుట్టువు.
నాగలోకము. సం. పాతాళము.
నాగవము. సం. ఒకకరణము,

నాగవలి. నాగవల్లి.
నాగవల్లి. పెండ్లిలో నాలవనాడు జరుగు శుభకార్యము. సం. తమలపాకుతీఁగ.
నాగవారికుఁడు. సం. గరుత్మంతుఁడు.
నాగవానము. గొండ్లెము తిగిలించెడు రెండుకొనలు వంచిన యినుపకమ్మి; వేశ్యాసమూహము; ఆటమేళము. సం పాతాళలోకము.
నాగసంభవము. సం. సిందూరము.
నాగసరము. నాగస్వరము.
నాగసుగంధ. సం. సర్పాక్షి†.
నాగస్వరము. సం. పాములవాఁడు ఊఁదెడు బుఱ్ఱ; సన్నాయి.
నాగసారము. నాగస్వరము.
నాగా. హిం. శూన్యము, సున్న, విడిచి పెట్టఁబడినది.
నాగాంతకుఁడు. సం. గరుత్మంతుఁడు.
నాగిని. లోకాంతరము పొంది దేవతాత్వము వహించిన ముత్తయిదువ. సం. గొల్లజిడ్డు†.
నాగు. పాము.
నాగుఁబాము. త్రాఁచు, నాగము
నాగులు. బ నాగుఁబాము; నాగములు.
నాగువు. నాగుఁబాము.
నాగోదము సం. ఉదరత్రాణము.
నాచి. స్త్రీ. [సున్నితమైన.
నాజూకు. హిం. విణ. నాణ్యమైన;
నాట. సం. రాగవిశేషము.
నాటకము. నాట్యప్రధానమై గద్యపద్యాత్మకమైన గ్రంథవిశేషము; నాటకగ్రంథముయొక్క నాట్యము.
నాటకసాల. నాట్యశాల.
నాటనము. నాటుట.
నాటిక. సం. క్ళప్తవృత్తముగల నాటకవిశేషము; ఆటకత్తె.
నాటు. నాటుట. అ. క్రి. గ్రుచ్చుకొను; స.క్రి. (నేలను) నాఱు మొదలగునది గ్రుచ్చు. ప్రే. గ్రుచ్చు. [కొలుపు
నాటుకొను. అ.క్రి. నెలకొను. ప్రే నాటు
నాటుపురము. పల్లెటూరు.
నాట్నము. నారు మొదలగువానిని నాటుట
నాట్యము. సం. నృత్యము; నృత్తగీతవాద్యముల కూడిక.
నాడా. హిం. సన్నవినూలుపట్టె.
నాడి. సం. నరము; ఇడాపింగళాసుషుమ్నాది; గడియకాలము; గొట్టము; నారికుఱుపు; ఈనె; కాఁడ; తెల్లగలిక; మోసకాని నడక.
నాడింధముఁడు. సం. అగసాలెవాఁడు.
నాడిక. దేశము. సం. గడియకాలము.
నాడీవ్రణము సం నారికుఱుపు.
నాడు. దేశము; జనపదము. అ.క్రి. నాటు. స క్రి స్థాపించు.
నాడె. తురి, నడుమ నూలి కండెనుంచి నేసెడు సాలెవాని సాధన విశేషము.
నాడెము. విణ. నాణెము.
నాణకము. సం. నాణెము, రూపాయిమొ.
నాణము. మాంసరసము.
నాణెకత్తె. నాణెముకల స్త్రీ.
నాణెకాఁడు. నాణెముకలవాఁడు; వైశ్యుఁడు రూ నాణెగాఁడు.
నాణెము. ముద్రింపబడిన రాగి వెండి బంగారముల బిళ్ళ; ఇచ్చి పుచ్చుకొనుట యందలి యోగ్యత; మంజులత; ద్రవ్యము; నాగరకత. విణ. మంజులము; శ్రేష్ఠము.
నాతము. బత్తెము.
నాతి } స్త్రీ.
నాతుక } స్త్రీ.
నాథము. సం. ముకుత్రాడు.
నాథవంతుఁడు. సం. విణ. పరాధీనుఁడు.
నాథుఁడు. సం. ఖామందు; ప్రభువు; భర్త
నాదము. సం. ధ్వని. [గల; చిక్కిన.
నాదారు. దారిద్ర్యము. హిం. విణ లేమిడి
నాదించు. సం. అ. క్రి. మ్రోఁగు.
నాదు ధ్వని. [ప్రేలు.
నాదుకొల్పు. స. క్రి. ధ్వనింపఁ జేయు;
నాదేయము సం. కైవడిమున్నై†. విణ. నదీ సంబంధమైనది.
నాదేయి. సం. కిత్తలి†; నారదము†; తక్కిలి; దాసనము†; నీరుప్రబ్బ†, కాకినేరేడు†; నేలనేరేడు†.
నాధుఁడు. సం. నాథుఁడు.

నాన. సిగ్గు.
నానఁబ్రాలు. నానబియ్యము.
నానగఁడ. విశే. సిగ్గుమాలినవాఁడు.
నానబియ్యము. లాజము, నానఁబెట్టిన చేరుడు బియ్యము. [గలది.
నానారూపము సం. విశే. పలుతెఱఁగులు
నాను కంఠాభరణ విశేషము అ. క్రి. ద్రవ ద్రవ్యము సోఁకిన బహుకాలముండు.
నాను కోవి. నాను (౨౮).
నానుచే. ప్రే. నానఁజేయు. రూ. నాన్చు
నానుడి. కింవదంతి; సామెత.
నానుడు. విశే. తడిసినది.
నానుడువాన. విసువక కురిసెడు పొడిపొడి చినుకల వర్షము.
నానుపు. ప్రే. చలువచేయు.
నానుబోర. మాంసముగల తొమ్ము.
నానొడి కింవదంతి. [పిండితాఁడ.
నాన్లె జంతికలు వత్తుచున్నప్పుడు జారెడి
నాన్తెల జంతికలలో భేదము.
నాపసాని. రూ. నాగపసాని.
నాపితుఁడు. సం. మంగలవాఁడు.
నాభి సం. కస్తూరి; బొడ్డు; వసనాభి; బండికంటినడిమితూము; తిలకము; క్షత్రియుఁడు; చక్రవర్తి
నాభిజన్ముఁడు. సం. బ్రహ్మ.
నాభిదఘ్నము } సం. విశే. బొడ్డెత్తుగలది;
నాభిద్వయసము } బొడ్డులంటి (లోఁతు).
నామకరణము. సం. బిడ్డలకు పేరుపెట్టుటగల యొక సంస్కారము.
నామకా. గ్రా. క్రి. విశే. పేరుకు.
నామగుంట. గళగర్తము.
నామగోప్యము. సం. పేరుగుప్తముచేయుట కవితా చమత్కారములలో నొకటి.
నామధేయము. సం. పేరు.
నామమడఁచు మి. స. క్రి. చంపు.
నామము. నొసటఁబెట్టుకొనెడు బొట్టు, ఊర్ధ్వపుండ్రము సం. పేరు.
నామరులు. బ. పాచికలు.
నామర్దా. హిం. విశే. పిరికివాఁడు, పుంస్త్వములేనివాఁడు.
నామా. హిం. వ్రాఁతపూర్వకమైనది.
నాము. జొన్న మొదలగువాని కొయ్యకాలున చిగురించిన మొలక. [మూషి.
నాముషి. హిం. అవమానము. రూ. నా
నాముకా. గ్రా క్రి. విశే. పేరుకు.
నాయఁకరము. ఆధిపత్యము.
నాయఁకవాడి(ళి). సేద్యపు పనులకు పరామరిక చేసెడు దివాణపు బంటు.
నాయఁడు. ప్రభువు; బలిజెలు మొదలగు వారి పట్టపుఁ బేరు. [మధ్యమణి.
నాయకము. సం. మేరువుపూస, హార
నాయకుఁడు. సం. అధిపతి. (సాధారణ నాయకులు నలుగురు—ధీరోదాత్తుఁడు, ధీరోద్ధతుఁడు, ధీరలలితుఁడు, ధీరశాంతుఁడు.) శృంగార రసాలంబన పురుషుఁడు. (వీరు నలుగురు—అనుకూలుఁడు, దక్షిణుఁడు, ధృష్టుఁడు, శఠుఁడు.) విశే. శ్రేష్ఠుఁడు. [(వత్సా—నాయనా అని).
నాయన. తండ్రి; కోమలామంత్రణము
నాయము. విశే. న్యాయయుక్తము. సం. నీతి; పొందించుట.
నాయి. కుక్క.
నాయిక. సం. శృంగారరసాలంబన స్త్రీ. (త్రివిధ నాయికలు — స్వీయ, పరకీయ సామాన్య. అష్టవిధ నాయికలు—స్వాధీన పతిక, వాసకసజ్జిక, విరహోత్కంఠిత, విప్రలబ్ధ, ఖండిత, కలహాంతరిత, ప్రోషిత భర్తృక, అభిసారిక.)
నార. చీల్చిన తాటిమట్ట మొదలగునది; జనుము మొదలగువాని పీఁచు; కూర మీఁదిపీఁచు; తాడు మొదలగువానిపీఁచు. బ. చెట్టుపట్ట, వల్కలము.
నారంగము. సం. నారింజ†; అనుదబిడ్డ; పిప్పలిరసము.
నారంగుఁడు. సం. విటుఁడు.
నారకము. సం. నరకము. [వస్త్రములు.
నారచీరలు. బ. వల్కలములు, ముని
నారట్టము. సం. బీటికసేల.
నారణపక్కి. నారాయణపక్షి.
నారదబ్బ. ఒకదినుసు దబ్బ†.
నారదము. సం. నారింజ†; మేఘము.
నారదుఁడు. సం. ఒక దేవర్షి. [వస్త్రము.
నారమడి. ఒకదినుసు నారతో నేసిన మడి

నారము. సం. నరులసమూహము; జ్ఞానము; అప్పుడుపుట్టిన దూడ. బ. జలము. విణ. నరసంబధమైనది. [బాణము
నారసము. నారాచము, అచ్చ యినుప
నారాచము. నారసము; నెగడు, నీటి ఏనుఁగు; గంటము.? [మైన త్రాను.
నారాచి. సం. చిరునారసము; లోహమయ
నారాజి(జీ). కత్తి.
నారాయణఋషి. సం. ముముక్షువులననుగ్రహించుటకై బదరికాశ్రమమున తపమొనర్చుచుండు పరమహంస పరమగురువు.
నారాయణపక్షి. సం. నారణపక్కి.
నారాయణము. సం. ఒక ఉపనిషత్తు: ఒక వేదభాగము; నారాయణతైలము.
నారాయణి. సం. దుర్గ, పార్వతి; లక్ష్మి; గంగ: పిల్లపీఁచర†.
నారాయణుఁడు సం. విష్ణువు, సర్వాంతర్యామియగు భగవంతుఁడు. [అఁడుది.
నారి. వింటినారి; నాడి. సం. భార్య;
నారింజ. నారంగము, నారదము†.
నారికడము నారికేళము†.
నారికాయ. అల్లెత్రాటి తాఁకుడువలన చేతఁగలిగిన కిణము
నారికుఱుపు. నెలపుండు, నాడీవ్రణము.
నారికెడము. కొబ్బరి†.
నారికేళము. సం టెంకాయచెట్టు.
నారుచు. క్రి. నాటఁజేయు రూ. నార్చు.
నారు. నాట్నముసకుఁగాను దట్టముగా విత్తులుపోసి మొలచిన మొలకలు.
నాలకి. హిం. పల్లకి. [వేయు ఇనుపబిళ్ల.
నాలము. హిం. లాడము, గుఱ్ఱపుగిట్టలకు
నాలవకొలము. శూద్రకులము
నాలవకొలమువాఁడు. శూద్రుఁడు.
నాలాయకు. హిం. విణ. తగని.
నాలి. కుత్సితపుపని. విణ కుత్సితము; మందము; వంచకము.
నాలిక. రూ. నాలుక.
నాలికచేఱు తృణవిశేషము; నాలికచేర్లు తినుటవలన పసులకు నాలికయందు ముండ్లవలె గలిగెడు వ్యాధివిశేషము.
నాళికి. హిం. పల్లకి. రూ. నాల్కి.
నాలిగాలి. మందమారుతము. [రాలు.
నాలిబూతము. విణ. కుత్సితుఁడు; కుత్సితు
నాలిముచ్చు. విణ. కుత్సితుఁడు.
నాలుక. జిహ్వ. బ. సర్వజిహ్వికలు; అగ్నిజ్వాలలు. [చకము.
నాలుగు. స. మూఁడునొకటి, చతుర్వా
నాలుగుకంబాలాట. బాలక్రీడావిశేషము.
నాల్క. రూ. నాలుక.
నాల్గు. నాలుగు.
నాల్గుకన్నులవేల్పు. అగ్ని, ద్విశీర్షుఁడు.
నావ. సం ఓడ.
నావి. సస్యరోగము.
నావికుఁడు. సం. ఓడనడుపువాఁడు.
నావుడు. అనవుడు.
నావురు. నాగిని, గొల్లజిడ్డు†. [నది.
నావ్యము. సం. విణ. నావచే దాఁటఁదగి
నాశము. సం. చేటు; కనఁబడమి; అనుభవములేమి; నశించుట
నాశిలు(ల్లు). సం. అ. క్రి. నవయు.
నాస. సం. ముక్కు; అడ్డకమ్మి, లక్ష్మికమ్మి.
నాసత్యులు. సం. అశ్వినీదేవతలు.
నాసాపుటము. ముక్కురంధ్రము.
నాసామణి సం. ముక్కర.
నాసి. పిల్లి విణ నికృష్టము.
నాసిక-ము. సం. ముక్కు.
నాసిరిల్లు. అ. క్రి. నశించు.
నాసీరము. సం. నాయకునకు ముందఱ నడిచెడిసేన; సేనకుముందటి భాగము.
నాసీరుఁడు. సం. విణ. అగ్రేసరుఁడు.
నాస్త హిం. ఉపాహారము. [దృష్టి.
నాస్తికత. సం. నాస్తికభావము; మిథ్యా
నాస్తికుఁడు. సం. వేదములను నిందించెడువాఁడు. బ. చార్వాక మాధ్యమిక యోగాచార సౌత్రాంతిక వైభాషిక దిగంబరులు.
నాస్తిక్యము. సం. నాస్తికత.
నాళము. లాడము. సం. తామర మొదలగువానికాఁడ; గ్రోవి; గొట్టము; చిన్నగ్రోవి. అగసాలెవాని ఊఁదు గ్రోవి.
నాళి. సం. కూరయొక్క నాగ.

నాళికేరము. సం. నారికేళము.†
నాళీకము. సం. తామర; తామరతంపర; బాణము; బాణపు ములికి.
నాళీకాసనుఁడు. సం. బ్రహ్మ.

## ని

ని. అప ద్వితీయైకవచనమందు వచ్చెడు ఒక ప్రత్యయము. (రాముని, శంభుని అని)
నింకు. అ. క్రి ఇఁకు, నశించు
నింకెఱ. అవ్య. క్రి. విణ శీఘ్రము.
నింగి. ఆకాశము.
నింగిచూలి. ఆకాశజుఁడు, వాయువు.
నింగిమిరి. సువర్చల†.
నింగివడు. అ క్రి. అస్తమించు.
నింగిసిగ. వ్యోమకేశుఁడు, శివుఁడు.
నించు. ప్రే. నిండఁజేయు.
నింజిలి. మనోవ్యథ.
నింట. జలపూరము. [నిండుకొను.
నింతఁబడు. అ. క్రి. నిండు, నిండారు,
నిండారు. అ. క్రి. నిండు.
నిండు. పూర్ణత. అ.క్రి పూర్ణమగు. విణ పూర్ణము. [కొలంపు.
నిండుకొను. అ. క్రి. నిండు. ప్రే. నిండు
నింద. సం. దూఱు; అపదూఱు.
నిందించు. సం. స క్రి. దూఱు.
నిందితుఁడు.సం.విణ.దూఱఁబడినవాఁడు.
నింద్యుఁడు. సం.విణ.దూఱఁదగినవాఁడు.
నింపాది. విణ, సమృద్ధము.వా.సుఖితము.
నింపారు. అ. క్రి పూర్ణమగు.
నింపిరి. మలము, ముఱికి. [చేయు.
నింపు. సమృద్ధి ప్రే. నించు, పూర్ణము
నింబతరువు సం. మందారము†; వేము†.
నింబము. సం. వేము, వేఁపచెట్టు.
నికటము. నిర్బంధము. సం. సమీపము. విణ. సమీపమైనది.
నికము. నిక్కము.
నికరము విణ త్రోపుడుపోఁగా మిగిలినది, సారభూతము. సం. సమూహము; నిధి; సారము. విణ. శ్రేష్ఠము.
నికర్షణము. సం. పట్టణాదులకు వెలుపల నుండెడి మైదానము; వాసయోగ్యమైన భూమి; దున్ననినేల.
నికష. సం. రాక్షసులతల్లి.
నికషము. సం ఒరగల్లు, బంగారము ఒరపెడి తాయి; సాన.
నికషాత్మజుఁడు సం నిరృతి.
నికామము. సం. క్రి. విణ. కోరినట్లు.
నికాయము. సం. లక్ష్యము;సమూహము, తెగ; గృహము; పరమాత్మ.
నికాయ్యము. సం. గృహము.
నికారణము. సం. కొల, వధము.
నికారము. సం. అపకారము; తిరస్కారము; ధాన్యమును తూర్పెత్తుట; బెదరించుట. [నము.
నికాశము సం. నిశ్చయము. విణ. సమా
నికుంచకము. సం. సోల.
నికుంజము. సం. పొదరిల్లు.
నికుంభము. సం. దంతి†.
నికుంభుఁడు. సం. కుంభకర్ణునికొడుకు.
నికురుంబము సం. సమూహము.
నికృంతనము. సం. ఖండనము, నఱుకుడు.
నికృతము. సం. విణ. దూఱఁబడినది; వంచింపఁబడినది; త్రోపుడు చేయఁబడినది.
నికృతి సం. బెదరుమాట; వంచన; త్రోపుడు.
నికృత్తము. సం. విణ. నఱకఁబడినది.
నికృష్టము. సం. విణ. అధమము.
నికృష్టుఁడు సం. విణ. హీనుఁడు.
నికేతనము. సం. గృహము.
నికేతము. సం. గృహము.
నికోచకము. సం. ఊడుగు†.
నిక్కచ్చి. నిర్బంధము; శ్రమము; సంకటము; సాహసము.
నిక్కపుషేగమేలు నేర్పుకాఁడు. బ్రహ్మ, సత్యలోకాధిపతి.
నిక్కము. నిర్ణయము; యాథార్థ్యము; సత్యము. విణ. సత్యమైనది; సార్థకము.
నిక్కలు. కన్నది యనుభవమునకు తెచ్చెడు కల.
నిక్కవుడు. నిష్కాపట్యము.
నిక్కవొడుచు. అ. క్రి. నిక్కానిలుచు.
నిక్కాఁక. మిక్కిలికాఁక.

నిక్కు. ఉన్నతి; గర్వము; విలాసము
అ.క్రి. ఉన్నతమగు; గర్వించు; అతిశ
యించు; వర్ధిల్లు; దీర్ఘమగు.
నిక్కుఁబోతు. విణ. గర్వి.
నిక్కుడు. ఉన్నతి.
నిక్కువము. నిక్కము.
నిక్కువీనులపకిక్కి } ఉచ్చైశ్శ్రవము;
నిక్కువీన్వాపురము } ఇంద్రుని గుఱ్ఱము.
నిక్కువీనులపకిక్కినెక్కురౌతు. ఇంద్రుఁడు
నిక్వణము } సం. వీణ మొదలగువాని
నిక్వాణము } మ్రోఁత, మ్రోఁత.
నిక్షేపము. సం. పాఁతిపెట్టినసొమ్ము, నిధి;
చెప్పి చూపియుంచిన యిల్లడ; ఉంచుట
నిక్షేపించు సం. స.క్రి. పాఁతు, పూడ్చు;
ఉంచు.
నిఖా. హిం. దీర్ఘదృష్టితో విచారణచేయుట
నిఖాతము. సం. విణ. త్రవ్వఁబడినది.
నిఖిలము. సం. విణ. సమస్తము.
నిగడము. రూ. నిగళము
నిగణము. సం. హోమధూమము.
నిగదము. సం. స్పష్టముగా చెప్పుట.
నిగదించు. సం. స.క్రి. స్పష్టముగా చెప్పు.
నిగనిగ. మెఱయుటయందగు అనుకరణము;
కాంతివిశేషము.
నిగమము. సం. వేదము; అంగడివాడ;
మార్గము; పట్టణము.
నిగమాత్ముఁడు. సం. శివుఁడు.
నిగముఁడు. సం. వణిజుఁడు, బేహారి.
నిగరణము. సం. మ్రింగుట; కంఠము.
నిగరము. పెల్లిక. విణ. శ్రేష్ఠము. సం.
మ్రింగుట. [సంకెల.
నిగళము. సం. ఏనుగుకాలి సంకెల;
నిగా. హిం. దృష్టి; విచారణ. రూ. నిఘా.
నిగాదము. సం. స్పష్టముగా చెప్పుట.
నిగారము. కాంతివిశేషము. విణ శ్రేష్ఠము
సం. మ్రింగుట, తినుట. [చోటు.
నిగాళము. సం. గుఱ్ఱపు మెడఁమీఁదపు
నిగిడారు. అ. క్రి. వ్యాపించు.
నిగిరిక. హ విప్పము ?
నిగుడు. అ. క్రి. వ్యాపించు; నిక్కు;
దాఁగు; పఱఁగు; విజృంభించు; తోర
పడు; కవియు; చక్కఁబడు; విచ్చిల్లు.
నిగుడుచు. ప్రే. నిగుడఁజేయు. రూ.
నిగుడ్చు.
నిగుడుదెంచు అ. క్రి. నిక్కు.
నిగుఱు. నిప్పులమీఁది బూది.
నిగూఢము. సం. విణ. మఱుఁగుపుచ్చినది.
నిగూహనము. సం. మఱుఁగుపుచ్చుట.
నిగ్గడి. విణ. కఠినము.
నిగ్గు. ఉత్కృష్టకాంతి; వర్ణలేశము;
సారము. అ. క్రి. నిర్వహిల్లు. విణ.
త్రోపుడుపోగా మిగిలినది.
నిగ్రహము సం. త్రోపాడుట; బెదరు
మాట; చెఱ; మేర; నిరోధించుట;
సంహరించుట.
నిగ్రహించు. సం. స. క్రి. త్రోపాడు.
నిఘంటువు. పదపదార్థములను తెలియఁ
జేయు గ్రంథము; వేదనిఘంటువు.
నిఘము. చదరపువస్తువు.
నిఘసము. సం. భోజనము.
నిఘాతిక. సం. దాఁగలి. [బడినది.
నిఘ్నము. సం. విణ. అధీనమయినది; గుణించ
నిఘ్నుఁడు. సం. విణ. అధీనుఁడు.
నిచయము. సం. గుమి, సమూహము.
నిచితము. సం. విణ. పఱపఁబడ్డది.
నిచులము సం. ఎఱ్ఱగన్నేరు; కప్పడు
దుప్పటి. [దుప్పటి.
నిచోళము. సం. గవుసెన; కప్పడు
నిచ్చెన. నిశ్రేణి, పైకెక్కఁదగిన సాధనము
నిచ్చెనపంజా. దివిటీకమ్ములమర్చిన నిచ్చెన
వంటి సాధనము.
నిచ్చ అవ్య. సదా; ప్రతిదినము.
నిచ్చయము నిశ్చయము.
నిచ్చలము. నిశ్చయము. విణ. నిశ్చలము;
నిర్దోషము; నిరంతరము.
నిచ్చలు. నిశ్చయము. అవ్య. సదా.
నిజము. సం. స్వభావము. విణ. తనది;
శాశ్వతమైనది.
నిజాయతీ. విణ. న్యాయమైన.
నిజేమరి విణ. సత్యశీలుఁడు.
నిజేము. సత్యవచనము; నిశ్చయము. విణ.
సత్యము, యథార్థము. [ప్రభువు.
నిజాం. నిజాము, ఒక మహమ్మదీయ
నిజోగి. మంత్రి.

నిటలము. సం. నుదురు.
నిటలాక్షుఁడు. సం. శివుఁడు.
నిటాలము. సం. రూ. నిటలము.
నిట్ట. ప్రవాహము; స్తంభము; స్థానము; నిక్కు; పార్శ్వము. విణ. నిక్కినది; సరియైనది.
నిట్టకనిలుచు. అ. క్రి. నిట్టనిలుచు.
నిట్టకనిలువు. సరినిలువు. రూ. నిట్టకనిల్వు.
నిట్టగ్రమ్ము. అ. క్రి. ఉప్పొంగు; రోమాంచితమగు; విజృంభించు.
నిట్టనిలుచు. అ. క్రి. సరిగానిలుచు.
నిట్టనిలుచుండు. అ. క్రి. సరిగానిలుచుండు
నిట్టవంట. నిష్కారణము.?
నిట్టరాడు. శిఖరము, దూలములేనియింటి నడిమివాదవు కంబము. [అధికము.
నిట్టలము. నిశ్చయము; నిలుకడ. విణ
నిట్టవొడుచు. అ. క్రి. ఉప్పొంగు; రోమాంచితమగు; విజృంభించు. [శుష్కము.
నిట్టు. ఉపవాసము; స్థానము. విణ.
నిట్టుపానము. శుష్కోపవాసము.
నిట్టూరుచు. అ. క్రి. నిట్టూర్పు విడుచు. రూ. నిట్టూర్చు. [నిట్టూర్పు.
నిట్టూరుపు. దీర్ఘనిశ్వాసము. రూ.
నిట్ర. నిలువు. రూ. నిట్రము.
నిట్రాడు. రూ. నిట్టరాడు.
నిట్రాయి. పొడువుటాయి.
నిట్రించు. స. క్రి. నిలువుగానుంచు.
నిట్రిల్లు. అ. క్రి. ఉపవాసముండు.
నిట్రు. ఉపవాసము. విణ. శుష్కము. రూ. నిట్టు.
నిట్రుపానము. నిర్జలోపవాసము.
నిడికుడకలు. పిండివంటలలో భేదము.
నిడివి. దైర్ఘ్యము, ఆయామము. విణ దీర్ఘము.
నిడు. నిడుదశబ్దముయొక్క లుప్తరూపము
నిడుచేను. అ. క్రి. చాఁగు.
నిడుద. దైర్ఘ్యము. విణ. దీర్ఘము.
నిడుపవెన్ను } దీర్ఘపృష్ఠము, సర్పము,
నిడుపఁడు } పాము.
నిడుపకమ్ములు. ద్వారశాఖలు, కదపకు ఇరుప్రక్కలనుండు నిలువులు.
నిడుపడుపాన్పుఱేఁడు. విష్ణువు, శేషశాయి
నిడుపు. దైర్ఘ్యము; నిడివి. విణ. నిడివియైనది, దీర్ఘము.
నిడుముస్తె. తుంగ†.
నిడువాలు విణ దీర్ఘము.
నిడువెంద్రుక. రోమాంచము. [మగు.
నిడువెంద్రుకవెట్టు. అ. క్రి. రోమాంచిత
నిడును. ఎడపెట్టు; చదువునప్పటి దీర్ఘాదుల ఉచ్చారణ ధ్వని.
నిడ్డ. దెబ్బ.
నితంబము సం. పిఱుదు; స్త్రీ యొక్క కటి వెనుకభాగము; మొల; కొండనడుము; మూఁపు; దరి. [స్త్రీ.
నితంబిని. సం. గొప్పపిఱుఁదులుగల స్త్రీ;
నితాంతము. సం. క్రి. విణ. అత్యంతము, పెల్లు, అతిశయము. విణ. అధికము.
నిత్తెమల్లె. మల్లికావిశేషము.
నిత్తెము. విణ. నిత్యము.
నిత్యనేమము. మి. నిత్యనియమము.
నిత్యపసి. మి. నిత్యమువచ్చు ప్రసాదము.
నిత్యపెండ్లికొడుకు. మి. ఎల్లప్పుడు పెండ్లికొడుకువలె నుండువాఁడు.
నిత్యము. సం. క్రి. విణ. ఎల్లప్పుడు. విణ. ఎడతెగనిది. [లంకారము.
నిదర్శనము. సం దృష్టాంతము; ఒక అర్థా
నిదాఘము. సం. గ్రీష్మఋతువు, వేసవి; వేఁడిమి; చెమట.
నిదానము. ఆత్రపడక విచారించుట. సం. ఆదికారణము; పెయ్యపలువు; రోగనిర్ణయము.
నిదానించు. అ. క్రి. ఆత్రపడక విచారించు
నిదిగ్ధము. సం. విణ. పెంపఁబడినది.
నిదిగ్ధిక. సం. వాఁకుడు†.
నిదిధ్యాసనము. సం. ఆత్మచింతనము, ధ్యానము. రూ. నిదిధ్యాసము.
నిదుర. నిద్ర. [స్వభావము కలవాఁడు.
నిదురపోతు. విణ. నిద్రాళువు, నిద్రపోవు
నిదురపోవు } అ. క్రి. నిద్రించు.
నిదురించు }
నిదేశము. సం. చెప్పుట; దాపు; ఆజ్ఞ.
నిదేష్ట. సం. ఆజ్ఞాపించువాఁడు.

నిద్ధము. విణ. స్నిగ్ధము, నునుపుగలది;
స్నేహము కలది.
నిద్ధా. నునుపుగలది.
నిద్దుర. నిద్ర.
నిద్దురపోతు నిద్రాళువు. [తలు.
నిద్దురలేనట్టి పెద్దలు. అస్వప్నులు, దేవ
నిద్దురపోవు. అ.క్రి. నిద్రించు,
నిద్ర. సం. కూర్కు, నిద్దుర; తత్త్వాజ్ఞానము, స్వరూపాజ్ఞానము; మూఢవృత్తి ఏమియును తోఁపకుండుట.
నిద్రపోవు. మి.అ.క్రి. నిద్రించు [వాఁడు.
నిద్రాణుఁడు. సం. విణ. నిద్రించుచున్న
నిద్రాళువు(ఁడు). సం. విణ. నిదురపోతు.
నిద్రించు. సం. అ. క్రి. నిద్రపోవు.
నిద్రిలు(ల్లు) సం. అ. క్రి. నిద్రించు
నిధనము. సం. కులము; చావు; చేటు; నైధనతార. [దాఁచుకొన్న సొమ్ము
నిధానము. సం. ఉంచుట; పాతఱ;
నిధి. సం. పద్మాది [నవనిధులు — పద్మము, మహాపద్మము, శంఖము, మకరము, కచ్ఛపము, ముకుందము, కుందము, నీలము, వరము (ఖర్వము) అనెడి అర్ధదేవతారూపములైన రత్నవిశేషములు]; వేదపారము; ఆధారము; సముద్రము; పాతఱ; విష్ణువు
నిధీశుఁడు. సం. కుబేరుఁడు.
నిధువనము. సం. వడఁకు; రతి.
నిధ్యానము. సం. దర్శనము, చూపు.
నినంసా. నమింపనిచ్ఛ
నినదము } సం. ధ్వని, మ్రోత.
నినాదము }
నిన్. అవ్య. మఱియు, చార్థకము
నినుచు క్రే. నించు
నినుపారు. అ. క్రి. పూర్ణమగు.
నినుపు. రూ. నింపు.
నిన్న. గతదినము, పూర్వదినము.
నిపరము. సం. పారము, చదువు.
నిపతించు. సం. స. క్రి. నిపాతముచేయు.
నిపము. సం కుండ, కలశము.
నిపారము. సం. పారము, చదువు.
నిపాతనము. సం. పడఁద్రోయుట,
నిపాతము. సం. పడుట; (వ్యాకరణమునందు) సాధారణవిధికి సంబంధింపక విధింపఁబడిన శబ్దము; అవ్యయము.
నిపాతించు. సం. స.క్రి. పడఁద్రోయు.
నిపానము. సం. పసులు మొదలగునవినీళ్లు త్రాగుటకై నూతివద్ద ఱాయి మొదలగువానితో నేర్పఱచిన తొట్టి.
నిపుణుఁడు. సం. విణ. నేర్పరి.
నివ్వచ్చు–రము. నాశము; దారిద్ర్యము. విణ శూన్యము; దీనము; బలహీనము.
నిప్పటి } అకులంగప్పి నిప్పులో వేసి
నిప్పట్టు } కాల్చెడు భక్ష్యవిశేషము.
నిప్పస్తు. నిర్జలోపవాసము.
నిప్పు. అగ్ని. బ. అంగారములు.
నిప్పుదిండి. పక్షివిశేషము, చకోరము.
నిప్పుక. అగ్ని. బ. అంగారములు.
నిప్పులనుమ్రింగుపులుఁగు. నిప్పుఁదిండి.
నిప్పువన్నెగుత్తులకానుగు అంగారవల్లరి†.
నిబంధన సం. గ్రంథము.
నిబంధనము. సం. ఏర్పాటు; కట్టు; హేతువు; వీణెకంతులు గట్టెడి బిరడ. విణ కూర్పఁబడ్డది మొ.
నిబంధము. సం. గ్రంథవృత్తి; మలమూత్రములు స్తంభించుట; బంధము; ఏటేటఁగాని నెల నెలకుఁ గాని ఇచ్చునట్లంగీకరింపబడిన వేతనము మొ. [గించు.
నిబంధించు. సం. స.క్రి. బంధించు; అడ్డ
నిబద్ధి. విణ. నిజము, సత్యము.
నిబద్ధించు } స.క్రి. నిజపఱచు; రుజావు
నిబద్ధిలించు } చేయు. [అడ్డగింపఁబడినది
నిబద్ధము. సం. విణ. బంధింపఁబడినది;
నిబర్హణము. సం. చంపుట.
నిబర్హితము సం. విణ. చంపఁబడినది.
నిబిడము. సం. విణ. దట్టమైనది.
నిబిడీకరించు. సం. అ. క్రి. దట్టముచేయు
నిబిడీకృతము. సం. విణ. నిబిడముగాఁ జేయఁబడినది.
నిబిరీసము. సం. విణ. దట్టమైనది.
నిబోధనము. సం. గ్రహించుట; బోధించుట.
నిబ్బద్ధి. విణ. సత్యము.
నిబ్బరము. అశ్వగతివిశేషము. క్రి. విణ. అతిశయము, వెల్లు. విణ. అధికము; నిశ్చలము.

నిబ్బరించు. అ.క్రి అతిశయించు; నిదానించు.
నిబ్బరికము. కరుణ. [ఉపాంగు.
నిబ్బరికించు. అ. క్రి కరుణించు;
నిభము. సం. నెపము. విణ. సమానము.
నిభాయించు హిం.స.క్రి సహించు,తాళు
నిభృతము. సం. విణ. తీర్పఁబడి-ది.
నిమంత్రణము. సం. శ్రాద్ధ భోజనాదుల యందు తగిన వారిని నియమించుట
నిమంత్రించు. సం స. క్రి. నిమంత్రణము చేయు.
నిమంత్రితుఁడు సం. విణ. నిమంత్రింపఁబడినవాఁడు. [లీనమగుట.
నిమజ్జనము. సం. మజ్జనము, మునుఁగుట;
నిమటాయి ఒకదినుసు తీఁగె.[మాఱకము.
నిమయము. సం. వినిమయము, వస్తువుల
నిమాజు హిం. ప్రార్థన రూ. నమాజు.
నిమితకాఁడు. బరువు మోసెడి పనివాఁడు; యుద్ధమునకు నియోగింపఁబడినవాఁడు; మందుపట్టడవలన జీవించువాఁడు.
నిమితము. నియమనము; బరువుమోసెడి వృత్తి; యుద్ధమునకు నియోగింపఁబడుట మందుపట్టడవలన జీవించుట. [గుఱుతు.
నిమిత్తము సం. హేతువు;శకునము; గుఱి;
నిమిషము. సం కనుఱెప్ప వాల్చుట; ఱెప్ప వేయునంత కాలము.
నిమీలనము. సం.కన్ను మూయుట; చావు
నిముకళా. కైలుచేసిన కళ్ళమునందలి యడుగుభాగ్యము; కొలత.
నిముకు. స. క్రి. పాలు కుడుచు.
నిమురు. స. క్రి తిగియు, ఆకర్షించు; తడవు, ప్రేమతో శరీరమునుస్పృశించు, వాత్సల్యముతో రాచు; ఆవరించు.
నిమునము. నిమిషము; నిమేషము.
నిమే. క్షేమము, సగము.
నిమేషము సం నిమిషము.
నిమ్నగ. సం. నది. [నీచము; పల్లము.
నిమ్నము. సం. క్రింద. విణ. లోఁతైనది;
నిమ్మ. జంబీరము†.
నిమ్మళము. విణ. నిశ్చింతము; స్వస్థము; నిష్కళంకము; శాంతము.

నిమ్మళి. శాంతము గీ. [మగు; శాంతించు.
నిమ్మళించు అ. క్రి నిశ్చింతమగు; స్వస్థ
నియంత. సం. రథసారథి. విణ. నియమించువాఁడు; నడపువాఁడు.
నియంతవ్యుఁడు. సం. విణ. అడ్డగింపఁదగినవాఁడు; ఆజ్ఞాపింపఁదగినవాఁడు.
నియంత్రణ సం అడ్డగింత. [నది.
నియంత్రితము స . విణ. అడ్డగింపఁబడి
నియతము. సం. విణ. నియమముగలది; నిత్యమైనది; నిగ్రహింపఁబడినది.
నియతి. సం. నియమము; భాగ్యము.
నియమనము. సం. నియమించుట.
నియమము. సం. ఏర్పాటు; నిశ్చలబుద్ధి; కట్టు; పనుపు; ప్రతిజ్ఞ; శరీరముకంటె భిన్నములైన మృజ్జలాదులు సాధముగాఁ గలిగి నిత్యముగా నాచరింపఁదగిన ఒక యోగాంగము. (దశనియమములు— తపము, సంతోషము, ఆస్తిక్యము, దానము, భగవదర్చన, సిద్ధాంతవాక్య శ్రవణము,లజ్జ మతి, జపము, హోమము (వ్రతము) పంచనియమములు—శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిధానము. పక్షాంతరము—కోపములేమి, గురుసేవ, శౌచము, మితాహారము, అప్రమత్తత.)
నియమించు. సం. స. క్రి ఆజ్ఞాపించు.
నియమితము సం. విణ. నియమింపఁబడినది; కట్టఁబడినది. [దగినది.
నియమ్యము. సం. విణ. నియమింపఁ
నియాతనము. సం. పదఁద్రోయుట.
నియామకుఁడు. సం. ఓడకాఁడు; తండేలు. విణ నియమించువాఁడు.
నియామము సం. నియమము. [వాఁడు.
నియుక్తుఁడు. సం. విణ. నియోగింపఁబడిన
నియుతము. సం. లక్ష.
నియుద్ధము. జెట్టిలపోట్లాట, బాహుయుద్ధము. [దగినది.
నియోక్తవ్యము. సం. విణ. నియోగింపఁ
నియోగము. సం. ఆజ్ఞ; నియమించుట.
నియోగి. సం. విణ. నియోగముగలవాఁడు; నియ్యోగి; రాజకీయకార్య నియుక్తుఁడు.

నియోగించు. సం. స. క్రి. ఆజ్ఞాపించు.
నియోగ్యుఁడు సం. విణ ప్రభువు.
నియోజనము. సం. పనుపు, ఆజ్ఞ.
నియోజ్యుఁడు స. పనివాఁడు; భృత్యుఁడు
నియోద్ధ. సం. విణ. బాహుయుద్ధము చేయువాఁడు.
నియ్యోగి. మంత్రి; ఒక తెగ బ్రాహ్మణుఁడు
నిరంకుశము. సం. విణ. అడ్డములేనిది; నివారింపరానిది.
నిరంజన. సం. పున్నమ.
నిరంజనము. సం యజ్ఞమునకుఁదగిన చిత్రవర్ణహరిణము. విణ. కాటుకలేనిది; లోపములేనిది; అజ్ఞానములేనిది; బ్రహ్మము.
నిరంజనుఁడు. సం. శివుఁడు.
నిరంతరము సం. విణ దట్టము; ఎడతెగనిది; ఎడములేనిది; తలుచు.
నిరకు హిం. నిర్ణయముచేసిన వెల [వాఁడు.
నిరక్షరకుక్షి. సం. పొట్టలో అక్షరములేని
నిరతము. సం. విణ. మిక్కిలి ఆసక్తిగలది.
నిరతి. సం. మిక్కిలి ఆసక్తి.
నిరత్యయము. సం. విణ. నాశములేనిది.
నిరపరాధుఁడు. సం. విణ. అపరాధములేనివాఁడు
నిరపాయము. సం. విణ. అపాయములేనిది.
నిరపేక్షము. సం విణ. అపేక్షలేనిది; దేనిపైనను అధారపడనిది, ఆత్మ, బ్రహ్మము.
నిరయము. సం దుర్గతి, నరకము.
నిరర్గళము. సం విణ అడ్డములేనిది.
నిరర్థకము సం విణ వ్యర్థమైనది.
నిరవగ్రహుఁడు. సం విణ. అడ్డపాటులేనివాఁడు, స్వతంత్రుఁడు.
నిరవధికము సం విణ. మేరలేనిది.
నిరసనము. సం. తిరస్కారము; కాదనట; ఆక్షేపము; వధము; ఉమియుట
నిరసించు సం. స. క్రి. తిరస్కరించు; విసుచు; చంపు; ఉమియు.
నిరస్తము. స. విణ. త్వరితముగాఁ జెప్పబడినది (మాట); తిరస్కరింపఁబడినది; విడిచిపెట్టఁబడ్డది; వెడలఁగ్రక్కఁబడినది; ప్రయోగింపబడినది (బాణము); నిరాకృతము.

నిరాకరణము. సం. తిరస్కారము
నిరాకరిష్ణువు. సం. విణ. తిరస్కరించువాఁడు. [శము; వాయువు; బ్రహ్మము.
నిరాకారము. సం. తిరస్కారము; ఆకా
నిరాకారుఁడు. సం. విష్ణువు; శివుఁడు; పరమాత్మ. విణ. ఆకారములేనివాఁడు.
నిరాకృతము. సం విణ. న్యాయముచే త్రోయఁబడినది,
నిరాకృతి. సం. తిరస్కారము. విణ. రూపములేనివాఁడు; వేదము చదువనివాఁడు. [బడ్డవాఁడు.
నిరాకృతుఁడు. సం. విణ. తిరస్కరింపఁ
నిరాఘాటము. సం. విణ. కొలఁదలేనిది; మేరలేనిది. [వ్యాధిలేనిది.
నిరాతంకము. సం. విణ. భయములేనిది;
నిరాపనింద. మి. గ్రా. అపదూఱు
నిరాబారి ముని | రోగములేనిది
నిరామయము సం రోగములేమి. విణ.
నిరాయాసము సం విణ. ఆయాసములేనిది.
నిరాయుధము సం. విణ ఆయుధములేనిది.
నిరాలంబము. సం. బ్రహ్మము; ఒక ఉపనిషత్తు. విణ. అవలంబములేనిది.
నిరాశము. సం విణ. ఆశలేనిది.
నిరాసకము. సం. విణ. నిరసించునది.
నిరాసనము సం నిరసనము.
నిరాహారము. సం. విణ. ఆహారములేనిది.
నిరీక్షణము. సం. చూపు.
నిరీక్షించు. సం. స. క్రి. చూచు
నిరీక్షితము. సం. విణ. చూడఁబడినది.
నిరీషము. సం. గొడగ, కఱ్ఱు ఏడికోలలేని నాఁగలి.
నిరు. అవ్య. గతార్థకము; అభావార్థకము.
నిరుకడము. ఒకానొక చెట్టు.
నిరుకళము. విణ. నిరర్గళము.
నిరుకు నిరకు; నిశ్చయము.
నిరుక్తము సం. ఒక వేదాంగము, వేదనిఘంటువు విణ. చెప్పఁబడినది.
నిరుక్తి. సం. అర్థనిర్వచనము; అలంకారవిశేషము.
నిరుడిమావియావు. గృష్టి.
నిరుడు. గత సంవత్సరము. [వాఁడు.
నిరుద్యోగి. సం. విణ. ఉద్యోగము లేని

నిరుద్యోగుఁడు. సం. విణ. ఉద్యోగము లేనివాఁడు.
నిరుద్ధము సం. విణ. నిరోధింపఁబడినది.
నిరుపద్రవము. సం విణ. ఉపద్రవము లేనిది
నిరుపమము. సం. విణ. ఉపమ లేనిది.
నిర్ఋతి. నిరృతి. [కెక్కినది.
నిరూఢము. సం. విణ. రూఢము, ప్రసిద్ధి
నిరూఢి. సం. రూఢి, ప్రసిద్ధి.
నిరూపణము సం. అరయిక; చూపు; తార్కాణము. [చేయు
నిరూపించు. సం. స. క్రి నిరూపణము
నిరూపితము సం. విణ. నిరూపింపఁబడినది
నిరూప్యము సం. విణ. నిరూపింపఁదగినది.
నిరూహము సం. ముగిసిన వాక్యము. విణ ఊహ లేనిది; నిశ్చయింపఁబడినది
నిరృతి. సం పెద్దమ్మ; మూలఱేఁడు, దిక్పాల విశేషము; ప్రేతకళ; దినము యొక్క పండ్రెండవ భాగము. విణ. ఉపద్రవము లేనిది.
నిరోధము సం అడ్డు; అడ్డుపెట్టుట; చేటు.
నిరోధించు సం స. క్రి అడ్డగించు.
నిర్గంధము. సం. విణ. గంధము లేనిది.
నిర్గతము. సం. విణ వెడలఁబడినది.
నిర్గతి, నిర్గమనము, నిర్గమము } సం. వెడలఁబాటు.
నిర్గమించు. సం. అ. క్రి. వెడలఁబడు.
నిర్గళనము. సం. వెలికిజాఱుట.
నిర్గళితము. సం. విణ. వెలికిజాఱినది.
నిర్గుండి. సం. వావిలి†; వల్లవావిలి†.
నిర్గుణము. సం. బ్రహ్మము. విణ. గుణములు లేనిది. [రహితుఁడు.
నిర్గుణుఁడు. సం. పరమాత్మ. విణ గుణ
నిర్గ్రంథనము. సం. చంపుట.
నిర్గ్రంథుఁడు. సం. విణ. దిగంబర జైనుఁడు; బీదవాఁడు; మూర్ఖుఁడు; విరక్తుఁడు; హృదయగ్రంథి విడిపోయిన వాఁడు. [అంగడి. విణ. ఘటము లేనిది.
నిర్ఘటము. సం. బహు జనసమ్మర్దముగల
నిర్ఘర్షణము. సం. విణ ఒఱపిడి; రాచుటకు సాధనమైనది.
నిర్ఘాతము. సం. పిడుగు; వజ్రము. [వాఁడు.
నిర్ఘృణుఁడు సం. విణ. కనికరము లేని
నిర్ఘోషము. సం ధ్వని.
నిర్జనము. సం. విణ. జనము లేనిది.
నిర్జర. సం. తిప్పతీఁగ; మురకి. [వాఁడు.
నిర్జరుఁడు. సం దేవత. విణ. ముదిమి లేని
నిర్జలము సం. విణ. జలము లేనిది.
నిర్జించు. సం. స. క్రి. గెలుచు.
నిర్జితుఁడు సం. విణ. గెలువఁబడినవాఁడు.
నిర్జీవుఁడు సం. విణ. జీవము లేనివాఁడు.
నిర్ఝరము. సం. ఝర్ఝరము, సెలయేఱు.
నిర్ఝరిణి. సం. ఏఱు, నది [తీర్పు.
నిర్ణయము. సం. ఏర్పాటు; నిశ్చయము;
నిర్ణయించు. సం. స. క్రి. ఏర్పాటుచేయు; నిశ్చయించు. [వాఁడు.
నిర్ణాయకుఁడు. సం. విణ. నిర్ణయము చేయు
నిర్ణిక్తము సం. విణ. శోధితము, కరకరయైనది.
నిర్ణిద్రము. సం. విణ. నిద్ర లేనిది.
నిర్ణీతము. సం. విణ. నిర్ణయింపఁబడినది.
నిర్ణేజకుఁడు. సం. చాకలవాఁడు
నిర్ణేత. సం విణ. నిర్ణయము చేయువాఁడు
నిర్ణేయము. సం. విణ. నిర్ణయము చేయఁదగినది.
నిర్దగ్ధము. సం. విణ. చక్కఁగా కాలినది.
నిర్దయుఁడు సం. విణ. కనికరము లేనివాఁడు
నిర్దళనము. సం. చక్కఁగా భేదించుట.
నిర్దళితము. సం. విణ. చక్కఁగా భేదింపఁబడినది.
నిర్దహనము. సం. చక్కఁగా కాలుట.
నిర్దహించు. సం స. క్రి చక్కఁగా కాలుచు.
నిర్దారణము. సం. చక్కఁగా చీల్చుట.
నిర్దారితము. సం. విణ. చక్కఁగా చీల్పఁబడినది.
నిర్దిష్టము. సం. విణ. నిర్దేశింపఁబడినది.
నిర్దేశము. సం. ఆజ్ఞ; చెప్పుట; సమీపము
నిర్దేశించు సం. అ. క్రి. ఆజ్ఞాపించు; చెప్పు
నిర్దేశ్యము. సం. విణ. నిర్దేశింపఁదగినది.
నిర్దేష్ట. సం. విణ. నిర్దేశించువాఁడు.
నిర్దోషము. సం. బ్రహ్మము. విణ. దోషము లేనిది.
నిర్ధనుఁడు. సం. విణ. ధనము లేనివాఁడు.

నిర్ధరించు. సం. స క్రి. నిర్ధారణచేయు
నిర్ధారణము. సం. నిశ్చయము.
నిర్ధారణీయము. సం. నిర్ధరింపఁదగినది.
నిర్ధారితము. సం. విణ. నిర్ధరింపఁబడినది
నిర్ధార్యము. సం విణ. నిర్ధారణీయము.
నిర్ధార్యుఁడు. సం.విణ శంకింపక కర్మలు చేయువాఁడు.
నిర్ధూతము సం. విణ. ధూతము.
నిర్ధూమము సం విణ. పొగకూడరాఁజకుండఁ బోయినది, పాడైనది.
నిర్బంధము. సం. బలాత్కారము.
నిర్బంధించు. సం.స.క్రి.బలాత్కరించు.
నిర్బుద్ధి. సం. విణ. బుద్ధిలేనివాఁడు.
నిర్భయము. సం భయములేమి. విణ. భయములేనివాఁడు.
నిర్భరము. సం. క్రి విణ. మెల్లు, అతిశయము. విణ అధికమైనది.
నిర్భర్త్సనము సం. అదలుపు; లత్తుక.
నిర్భర్త్సించు. సం. స. క్రి. అదలించు.
నిర్భర్త్సితము.సం.విణ.అదలింపఁబడినది.
నిర్భాగ్యదామోదరుఁడు.సం. విణ. దరిద్రనారాయణుఁడు. [వాఁడు.
నిర్భాగ్యుఁడు సం. విణ భాగ్యములేని
నిర్భిన్నము. సం. విణ. చక్కఁగా భేదింపఁబడినది. [విణ మదములేనిది.
నిర్మదము. సం. మదముడిగిన యేనుఁగు.
నిర్మలము. సం. నిర్మాల్యము, అభ్రకము. విణ తేటయైనది, తెల్లనిది.
నిర్మాణము. సం. యోగ్యత; సారము; నిర్మించుట, రచన.
నిర్మాత, నిర్మాయి } సం. విణ. నిర్మించువాడు.
నిర్మాల్యము. సం. దేవతలను పూజించి తీసివేయఁబడినది.
నిర్మించు. సం. స.క్రి. నిర్మాణముచేయు.
నిర్మితము. సం. విణ. నిర్మింపఁబడినది.
నిర్మితి. సం. నిర్మాణము.
నిర్మిమిష. సం. నిర్మింపనిచ్చ.
నిర్ముక్తము.కుబుసమువిడిచినపాము;విడిచిపెట్టఁబడ్డది. [సంగరహితుఁడు.
నిర్ముక్తుఁడు. సం. విణ. బంధరహితుఁడు;
నిర్మూలము.సం.విణ. వేరులేనిది; మూలములేనిది. [జేయు; నాశముచేయు.
నిర్మూలించు సం. స క్రి. వేరులేనిదిగాఁ
నిర్మృష్టము. సం. విణ. తుడువఁబడినది.
నిర్మోకము సం. పాము—కుబుసము; కుబుసము; విడుపు; ఆకాశము.
నిర్యంత్రణము. సం. విణ. అడ్డములేనిది.
నిర్యంత్రితము. సం విణ.అడ్డములేనిదిగాఁ జేయఁబడినది.
నిర్యాణము సం ఏనుఁగు కడకంటిప్రదేశము; చావు; ముక్తి; వెడలఁబాటు; ప్రయాణము.
నిర్యాతనము. సం. పగతీర్చుకొనుట; చంపుట; అప్పు మొ॥ తీర్చుట; దాఁచఁబెట్టినసొమ్ము మరల నప్పగించుట; ఈవి
నిర్యాతము సం. విణ వెడలఁబడినది.
నిర్యాసము. సం చెట్టుబంక; కషాయము.
నిర్యూహము. సం. సిగబంతి; చిలుకకొయ్య; కషాయము; వాకిలి.
నిర్లజ్జము. సం. విణ. లజ్జలేనిది.
నిర్లూత. క్షుద్రజలచరము ?
నిర్వచనము. సం. అర్థవివరణము. విణ. వచనము లేనిది. [దగినది.
నిర్వచనీయము. సం. విణ. నిర్వచింపఁ
నిర్వచించు. సం. స.క్రి. నిర్వచనముచేసి చెప్పు.
నిర్వపణము. సం. దానము.
నిర్వర్ణనము. సం. చూపు, చూచుట.
నిర్వర్తించు. సం. నెఱవేర్చు.
నిర్వర్తిల్లు. సం. అ. క్రి. నెఱవేఱు
నిర్వహణము. సం. ప్రస్తుత కథాసంహారరూపమైన యొకనాటకసంధి;ప్రకృతాభినయమును నిర్వహించుట; నెఱవేర్చుట.
నిర్వహించు సం. నెఱవేర్చు.
నిర్వహిల్లు. సం. స. క్రి, జరుగు; నెరవేఱు
నిర్వాణము. సం. మోక్షము; నాశము; సుఖము; ఏనుఁగు నీళ్ళలో మునుఁగుట. విణ చల్లారినది.
నిర్వాణుఁడు సం. విణ. ముక్తినొందినవాఁడు; శాంతిఁబొందినవాఁడు.
నిర్వాతము సం. విణ. గాలిలేనిది, గాలిలేనిచోటు మొ.

నిర్వాదము సం. లోకనింద; నిశ్చిత వాదము అవ్య. వాదములేమి; వాదము లేకుండ.
నిర్వాపణము. సం. చంపుట; ఈవి
నిర్వాసనము. సం. చంపుట; వెళ్ళఁగొట్టుట
నిర్వాసితము. సం. విణ వెళ్లఁగొట్టఁబడినది.
నిర్వాస్యము. సం. విణ వెళ్ళఁగొట్టఁదగినది. [వాఁడు.
నిర్వాహకుఁడు సం. విణ నిర్వహించు
నిర్వాహము. సం. శక్తి; జరగఁబాటు
నిర్వికల్పము. సం. విణ. కల్పనలులేనిది; భేదముపశమించినట్టిది; బ్రహ్మము.
నిర్వికల్పసమాధి సం. త్రిపుటీ రహితమై ప్రకాశించెడి జ్ఞానము, బ్రాహ్మీస్థితి
నిర్వికారుఁడు. సం. విణ. పరమాత్మ; వికారములేనివాఁడు; స్థితప్రజ్ఞుఁడు.
నిర్విఘ్నము. సం. విణ. విఘ్నములేనిది; అవ్య. విఘ్నములేమి; విఘ్నము లేకుండ.
నిర్విణ్ణుఁడు. సం. విణ. నిర్వేదమునొందిన వాఁడు
నిర్విశేషము. సం. విణ. విశేషములేనిది
నిర్విష. సం. అతివస. విణ. విషములేనిది.
నిర్విషయము. సం. నిరాలంబము, బ్రహ్మము. విణ. విషయము లేనిది.
నిర్విషయి. సం. విణ. విషయవాసనలేని వాఁడు. [పొందఁబడినది; నిలిచినది.
నిర్విష్టము. సం. విణ. చొరఁబడినది;
నిర్వీర్యము. సం. విణ. వీర్యములేనిది.
నిర్వృతము. సం. ఇల్లు. విణ. సుఖించునది; నశించినది.
నిర్వృతి. సం సుఖము; ఊరట; నాశము.
నిర్వృత్తము. సం. విణ. నెఱవేఱినది.
నిర్వృత్తి. సం. సంతోషము; మోక్షము; నెఱవేఱుట. విణ. వృత్తిలేనిది.
నిర్వేదము. సం. ఖేదము; పరమవైరాగ్యము; తన్నుదానిందించుకొనుట; పశ్చాత్తాపవిశేషము.
నిర్వేదించు సం. అ. క్రి. నిర్వేదపడు.
నిర్వేశము. సం. కూలి; జీతము; భోగము. మూర్ఛపోవుట.
నిర్వైరము. సం. విణ. వైరములేనిది.
నిర్వ్యథనము. సం. రంధ్రము.
నిర్వ్యాజము. సం. విణ. నెపములేనిది.
నిర్హరణము. సం నిశ్శేషముగా హరించుట; పీనుఁగును కాల్చుట.
నిర్హారము. సం. ఒంటినిసాటినములికెము. ఊడఁబెఱుకుట; మలమూత్రాదుల వెడలించుట. [నట్టిది, పరిమళము.
నిర్హారి సం. విణ. దూరముగావ్యాపించు
నిర్హృతము. సం. విణ. ఊడఁబెఱికినది.
నిర్హృతి సం. నిర్హారము.
నిర్హ్రాదము. సం. ధ్వని.
నిఱు. ఉప. మిక్కిలి; బొత్తిగా.
నిఱుపేద. మిక్కిలి పేద. [గర్వించు.
నిఱుసిలుగు అ క్రి. మిక్కిలి నీలుగు;
నిలఁబడు అ క్రి. నిలువఁబడు.
నిలక. నిలువు.
నిలయనము. సం. ఆధారము.
నిలయము. సం గృహము.
నిలింపుఁడు. సం. వేలుపు; బోయ.
నిలాయనము. సం. దాఁగుడుమూఁతలాట.
నిలీనము. సం. విణ. మిక్కిలి అడఁగినది.
నిలుకడ. స్థితి, ఉనికి; స్థైర్యము; విరామము. రూ. నిల్కడ.
నిలుగు. నిలుచుట. అ. క్రి. ఒళ్లువిఱుచుకొను
నిలుచు. అ. క్రి. స్థితమగు, నిలఁబడు; ప్రతిష్ఠితమగు; ఉండు; శేషించు; అడ్డిపడు. రూ. నిల్చు.
నిలుచుండు } అ. క్రి. ఉత్థితమగు, నిలఁ
నిలుచుకొను } బడియుండు.
నిలువు. ఉండుట, నిలుచుట; నిష్ఠ; నిలుపుట, ప్రతిష్ఠ; స్థైర్యము. ప్రే. నిలువఁబెట్టు; ప్రతిష్ఠించు; అడ్డగించు; స్థాపించు; నిరోధించు. విణ. నిలువునగు; స్థిరమైనది. రూ. నిల్పు.
నిలుపోవు. అ క్రి. ఓర్చు.
నిలువ. శేషము. రూ. నిల్వ.
నిలువఁబడు. అ. క్రి. నిలుచు; అడ్డిపడు; ప్రతిష్ఠితమగు రూ. నిల్వఁబడు.
నిలువరము విణ. స్థిరమైనది; నిజము. రూ. నిల్వరము.
నిలువరించు. అ. క్రి. చలింపక నిలుచు.

ప్రే. చలింపక నిలుపు; నిలుపు రూ. నిల్వరించు.

నిలువు నిలుచుట; చేయి మీఁదికెత్తుకొని నిలుచున్న పురుషుని చేయిపొడువు కొలఁది, పురుషప్రమాణము; మీఁది యంతస్తు; ఆకృతి; చేవలో కొంతకోసిన తరువాత కోయఁగల భాగము. బ. అరిగాళ్ళు.

నిలువుఁగొలువు నిలుచుండి చేయు సేవ.

నిలువుగాళ్లు బ. నావకాళ్ళను వెంక మూను మొదలైనవాని కాధారముగా నాటిన స్తంభములు

నిలువుజీతము నిలుచుండి సేవ చేయునట్లు ఏర్పాటుచేసికొని యిచ్చెడు జీతము.

నిలువోపు. అ. క్రి. ఓర్చు.

నివరి. రూ. నివ్వరి

నివర్తనము సం. మరలఁబాటు, మరలుట

నివర్తించు } సం. అ. క్రి. మరలఁ
నివర్తిలు(ల్లు) } బడు, మరలు ప్రే నివర్తిల్లఁజేయు.

నివసతి. సం ఇల్లు

నివసథము. సం. గ్రామము.

నివసనము. సం. ఇల్లు [చేయు.

నివసించు. సం. అ. క్రి. ఉండు, వాసము

నివహము. సం. సమూహము.

నివాతము. సం ప్రాపు. విణ బాణములచే ఛేదింపరానిది (కవచము); గాలిలేనిది.

నివాపము. సం. పితరులనుద్దేశించి నువ్వులు నీళ్లు విడుచుట మొదలుగాఁగల కర్మము [గించుట

నివారణము సం. అడ్డగింత, తొలఁ

నివారణీయము. సం. విణ. నివారింపఁదగినది. [తొలఁగించు

నివారించు సం. స. క్రి అడ్డగించు,

నివారితము సం. విణ నివారింపఁబడినది.

నివాసము. సం. ఇల్లు; నివసించుట.

నివాసి. సం విణ. వాసముచేయువాఁడు.

నివాళి. నీరాజనము, ఆరతి.

నివాళించు. అ క్రి. నీరాజనమిచ్చు.

నివాళిక. రూ. నివాళి.

నివాళికరములు. మి. బ. నతివిశేషము.

నివాళితము. సం, విణ. చుట్టఁబడినది,

నివిష్టుఁడు. సం. విణ. కూర్చున్నవాఁడు; ప్రవేశించినవాఁడు.

నివీతము. సం మెడను దండవలె వేలెడు జందెము విణ. కప్పుకొనఁబడినది (పై బట్ట).

నివీతి సం. నివీతము గలవాఁడు.

నివుడు. అ క్రి. రూ. నిగుడు.

నివుడుచు ప్రే నిగుడ్చు రూ. నివుడ్చు.

నివురు. స. క్రి. నిమురు

నివుఱు. నిప్పులమీఁది బూడి.

నివృతము. సం. విణ. నలుప్రక్కల చుట్టఁబడినది.

నివృతి సం. నలుప్రక్కల చుట్టుట.

నివృత్తము. సం. విణ మరలినది.

నివృత్తి. సం. మరలఁబాటు. మరలుట.

నివేదనము. సం ఎఱుక; సమర్పణము.

నివేదించు. సం. స క్రి ఎఱిఁగించు; సమర్పించు. [సమర్పింపఁబడినది.

నివేదితము. సం. విణ ఎఱిఁగింపఁబడినది;

నివేద్యము. సం విణ. ఎఱిఁగింపఁదగినది; సమర్పింపఁదగినది.

నివేశనము. సం. ఇల్లు; పురము; ప్రవేశము; ఉంచుట; ఉండుట; చొప్పించుట; వాసయోగ్యస్థానము.

నివేశము. సం. ఇల్లు; చొరవ; ఎత్తిన దండు నిలిపినపాళెము; పెండ్లి; ఇల్లడ.

నివ్వటించు } అ. క్రి. వెలవడు,
నివ్వటిలు(ల్లు) } సిద్ధించు; అతిశయించు; కలుగు; వ్యాపించు. ప్రే. నివ్వటిల్లఁజేయు

నివ్వరి తృణధాన్య విశేషము.

నివ్వాళి–క. ఆరతి, నీరాజనము

నివ్వెర. పారవశ్యము; నిశ్చేష్టత; భ్రాంతి; ఆశ్చర్యము.

నివ్వెఱ. మిక్కిలి భయము; నివ్వెర.

నివ్వెఱఁగు. పారవశ్యము; నిశ్చేష్టత; భ్రాంతి.

నివ్వెఱపడు. అ. క్రి. పరవశముగు; చేష్టలుడఁగు; భ్రాంతిపడు; మిక్కిలి భయపడు

నివ్వెఱపాటు. రూ. నివ్వెఱ.

నిశ. సం రాత్రి; పసుపు; మానిపసుపు.

నిశాంతము. సం. ఇల్లు; వేకువ. విణ. మిక్కిలి అడఁగినది,

నిశాకరుఁడు సం. చంద్రుఁడు.
నిశాఖ్య. సం హరిద్ర, పసుపు.
నిశాచరి. సం. రాక్షసి; అంకటాలు; పయిడికంటి పిట్ట.
నిశాచరుఁడు. సం. రాక్షసుఁడు.
నిశాటుఁడు. సం. రాక్షసుఁడు.
నిశాతము. సం. విణ. మిక్కిలి వాఁడి చేయఁబడినది.
నిశాదర్శి. సం. గుడ్లగూబ
నిశాన్. హిం. జెండా; చేవ్రాలు, గుఱుతు
నిశాని(సీ). హిం. చిహ్నము; జెండా.
నిశానీవారు హిం. రాజచిహ్నము ధరించి డప్పులు మొదలగు వానిని వాయించు వాఁడు; వ్రాలు చేయలేనివాడు, వ్రేలి ముద్ర వేయువాఁడు. [పెట్టగలవాఁడు
నిశానుదారు. హిం. గుఱుతు మాత్రము
నిశాపతి. సం. చంద్రుఁడు; కర్పూరము.
నిశామణి సం. చంద్రుఁడు
నిశామనము. సం. చూచుట; వినుట; ఆలోచించుట; తెలుపుట.
నిశారణము. సం. చంపుట.
నిశాహ్వ. సం. పసుపు.
నిశితము. సం. విణ వాఁడియైనది.
నిశీథ్య. సం. రాత్రి
నిశీథము సం. నడురేయి.
నిశీథిని. సం. రాత్రి.
నిశ్చయము సం. నిజము, నిర్ణయము.
నిశ్చయించు సం స.క్రి. నిర్ణయించు.
నిశ్చల. సం. నేల.విణ కదలనిది.[వాఁడు.
నిశ్చాయకుఁడు. సం. విణ. నిశ్చయించు
నిశ్చింతుఁడు. సం.విణ. చింతలేనివాఁడు.
నిశ్చితము. సం.విణ. నిశ్చయింపఁబడినది.
నిశ్చేష్టాకరణము. సం. మన్మథబాణము లలో నొకటి. [వాఁడు.
నిశ్చేష్టితుఁడు. సం. విణ. చేష్టలుదక్కిన
నిశ్రే(శ్శ్రే)ణి. సం. నిచ్చెన; ఈఁతచెట్టు.
నిశ్రే(శ్శ్రే)యసము. సం. మోక్షము; శుభము; జ్ఞానము; భక్తి.
నిశ్రేయసుఁడు. సం. శివుఁడు.
నిశ్వ(శ్శ్వ)సనము. సం. నిట్టూర్చుట.
నిశ్వ(శ్శ్వ)సించు. సం. అ.క్రి. నిట్టూర్చు.
నిశ్వా(శ్శ్వా)సము. సం. నిట్టూర్పు.

నిశ్వా(శ్శ్వా)సించు. సం. నిట్టూర్చు.
నిశ్శబ్దము. సం. తాలమానలఘుచతుష్టయ కాలము. విణ బ్రహ్మము; శబ్దములేనిది. అవ్య. శబ్దములేమి; శబ్దములేకుండ.
నిశ్శలాకము.సం.విణ.ఏకాంతము.[చేయు
నిశ్శేషపఱచు.సం.స క్రి.పూర్తిగాలేకుండ
నిశ్శేషము సం విణ సమస్తము. అవ్య. శేషములేమి; శేషములేకుండ.
నిశ్శోధ్యము సం.విణ శుద్ధపఱచఁబడినది.
నిషంగము. సం. అమ్ములపొది; మిక్కిలి సంగము.
నిషంగి. సం. విణ విలుకాఁడు.
నిషణ్ణము సం విణ ఉండినది; కూర్చుండినది [డుట.
నిషద్య స. అంగడి; బజారు; కూర్చుం
నిషద్వరము సం. అడుసు, బురద.
నిషద్వరి. సం. రేయి. [విణ. కఠినము.
నిషధము. సం. ఒకకొండ; ఒకదేశము.
నిషధేశుఁడు. సం. నలచక్రవర్తి.
నిషా. హిం. మత్తు.
నిషాదము. సం. ఒకస్వరము. [వాఁడు.
నిషాది. సం. మావటీఁడు విణ.కూర్చుండిన
నిషాదుఁడు. సం ఒకతెగ మాలవాఁడు; బోయ; శూద్రస్త్రీయందు బ్రాహ్మణునకు పుట్టినవాఁడు.
నిషిద్ధము. సం విణ నిషేధింపఁబడినది.
నిషూదనము. సం. చంపుట.
నిషేకము. సం. గర్భాధానము.
నిషేధము. సం. త్రోపుడు.
నిషేధించు. సం. స.క్రి. త్రోపుడు చేయు
నిషేవణము. సం చక్కఁగా సేవించుట; సోమపానము.
నిషేవితము సం.విణ.చక్కఁగా సేవింపఁబడినది. [దగినది.
నిషేవ్యము. సం విణ. చక్కఁగా సేవింపఁ
నిష్కము సం. మాడ; టంకము; నూట యెనిమిది మాడలు; పతకము; పలము; బంగారు; వెండి.
నిష్కర్ష. సం. నిశ్చయము.
నిష్కర్షించు. సం. స. క్రి. నిశ్చయించు.
నిష్క్రళ. సం. ముట్లుడిగిన స్త్రీ.

నిష్కళము. సం. అవయవరహితము, బ్రహ్మము. విణ. కళలేనిది

నిష్కాసితము. సం. విణ ఊనుపఁబడినది; వెడలింపఁబడినది.

నిష్కుటము సం. అంతిపురము; ఇంటి తోఁట; తలుపు; వరిమడి.

నిష్కుటి. సం. పెద్దయేలకులు.

నిష్కుహము. సం. తొఱ్ఱ.

నిష్కృతము. సం. విణ. ప్రాయశ్చిత్తము చేయఁబడినది.

నిష్కృతి సం. ప్రాయశ్చిత్తము.

నిష్క్రమణము. సం. గృహాదులనుండి బయలు వెడలుట; నాల్గవ మాసమున శిశువునకు సూర్యుని చూపించెడి ఒక సంస్కారము, [బలము; వెడలఁబోటు.

నిష్క్రమము. సం. చెడినకులము; బుద్ధి

నిష్క్రాంతము.సం.విణ బయలు వెడలినది.

నిష్క్రాంతి సం. బయలు వెడలుట.

నిష్క్రియము. సం. క్రియారహితము, బ్రహ్మము.

నిష్ఠ సం. ఉనికి; చేటు; తాత్పర్యము; నిశ్చలత; తుది; ముగియుట; వేఁడికోలు; ప్రస్తుత కథాసంహారరూపమయిన యొక నాటకసంధి; అభేదజ్ఞానము; బ్రాహ్మీస్థితి

నిష్ఠానము. సం. మజ్జిగపులుసు.

నిష్ఠించు. సం. అ. క్రి. స్థిరముగు.

నిష్ఠితము. సం. విణ. చక్కఁగానుంచఁబడినది.

నిష్ఠీవనము. సం. ఉమియుట.

నిష్ఠురము. సం. విణ. కఠినము; పరుషమైనది (మాట).

నిష్ఠేవము. సం. ఉమియుట.

నిష్ఠ్యూతము. సం. విణ. ఉమియఁబడినది; త్రోయఁబడినది.

నిష్ఠ్యూతి. సం. ఉమియుట.

నిష్ణాతుఁడు సం. విణ. నేర్పరి.

నిష్పందము సం. విణ. కదలిక లేనిది.

నిష్పక్వము సం.విణ చక్కఁగా కాఁగినది.

నిష్పత్తి. సం సిద్ధి; పరిసమాప్తి.

నిష్పన్నము. సం విణ. సిద్ధమైనది.

నిష్పాదనము. సం. నిష్పత్తి; సిద్ధి.

నిష్పాదించు. సం. స. క్రి. సిద్ధింపఁజేయు.

నిష్పాదితము. సం. విణ. సిద్ధించినది.

నిష్పాద్యము. సం. విణ. సిద్ధింపఁదగినది.

నిష్పావము.సం అనుములు; చేటమున్నగు వాని గాలి; తూర్పెత్తుట; పెసలు మొదలగు వాని పొట్టు; పొల్లు. విణ. నిర్వికల్పము. [బడినది.

నిష్పిష్టము. సం. విణ. చక్కఁగా నూఱఁ

నిష్పేషణము సం చక్కఁగా నూఱుట.

నిష్ప్రయోజనము. సం. విణ. ప్రయోజనము లేనిది.

నిష్ప్రవాణి. సం. విణ క్రొత్తబట్ట.

నిష్ఫలము సం. విణ ఫలము లేనిది.

నిష్యందము. సం. స్రవించుట. విణ. స్రవించునది. [ఈవి.

నిసర్గము. సం. స్వభావము; కలిగించుట;

నిసి. నిశ, రాత్రి; అర్ధరాత్రము.

నిసిందా. హిం. వ్రాయువాఁడు.

నిసివెలుఁగు నిశామణి చంద్రుఁడు.

నిసుగు(వు). శిశువు. [మధ్యస్థము.

నిసృష్టము సం. విణ దాఁచఁబెట్టినది;

నిస్తంద్రము. సం. విణ. చొరవగలది.

నిస్తరణము సం. దాఁటుట; వెడలఁబోటు; వెరవు. [దాఁటు.

నిస్తరించు సం స. క్రి. చక్కఁగా

నిస్తర్హణము. సం. చంపుట. [వైనది.

నిస్తలము. సం. విణ. కదలునది; వట్రు

నిస్తారకము.సం.విణ నిస్తరింపఁజేయునది.

నిస్తారము. సం. దాఁటుట

నిస్తుషితము. సం. విణ. చులకనగాచేయఁబడినది; పొట్టుపోఁగొట్టినది; విడువఁబడినది. [లేనిది.

నిస్త్రింశము. సం. కత్తి. విణ. కనికరము

నిస్పందము. సం. మిక్కిలి చలనము.విణ. స్థిరము; కదలిక లేనిది.

నిస్పృహము. సం. విణ. ఆశలేనిది.

నిస్యందము. సం. రూ. నిష్యందము.

నిస్రావము. సం. గంజి; స్రవించుట.

నిస్వనము, నిస్వానము } సం. ధ్వని. [వాఁడు.

నిస్వుఁడు. సం. విణ. ఉత్సాహములేని

నిస్సంతు. సంతానములేమి.

నిస్సత్త. సత్తాలేమి.

నిస్సత్తువ. శరీరదౌర్బల్యము.
నిస్సరణము. సం. ఇల్లు మొదలగువాని ముందటిభాగము; చావు; ముక్తి; బయలు వెడలుట; ఉపాయము.
నిస్సాణము }
నిస్సాణ(న)ము } చర్మవాద్యవిశేషము.
నిస్సారము. సం. విణ. సారములేనిది.
నిస్స్వుఁడు. సం. విణ. బీదవాఁడు.
నిహంత. సం. విణ చంపువాఁడు.
నిహతము. సం. గుణకారము; అనుదాత్త స్వరము. విణ. చంపఁబడినది; గుణింపఁ బడినది.
నిహతి. సం. చావు.
నిహననము. సం. చంపుట.
నిహాక. సం. ఉడుము; నీటియుడుము.
నిహింసనము. సం. చంపుట.
నిహితము. సం. విణ. ఉంచఁబడ్డది.
నిహీనుఁడు. సం. విణ. నీచుఁడు.
నిహ్నవము. సం. అపనమ్మిక; కపటము; మఱుఁగుమాట.
నిహ్నవించు. సం స.క్రి. మఱుఁగుపుచ్చు; మోసగించు; నమ్మకుండు.
నిహ్నుతి. సం నిహ్నవము.

## నీ

నీ. స.నీవు అనుదానికి ప్రాతిపదికము.
నీఁగు. స.క్రి. నివర్తించు.
నీఁడు. కమ్మవారిబిరుదుపేరు, నాయఁడు యొక్క మాఱురూపము.
నీకాశము సం. ప్రకాశము; నిశ్చయము. విణ. సమానమైనది.
నీగ. బాలక్రీడావిశేషము.
నీచము. సం. పల్లము. విణ. అధమము.
నీచు. ధూర్తుఁడు; అధముఁడు; పామరుఁడు; మాంసము.
నీచుఁడు. సం. విణ. పాపి; అధముఁడు; వామనుఁడు; తక్కువవాఁడు.
నీటికానుపు కృపీటయోని, అగ్ని.
నీటికుప్ప. జలరాశి.
నీటికెదురెక్కుపుట్టువు. చేఁప.
నీటిచూలి. కృపీటయోని, అగ్ని.
నీటితాత. వాయువు
నీటితాలుపు. జలధరము, మేఘము.
నీటిదయ్యము. జలగ్రహము, నెగడు.
నీటిపుట్టుగు. అబ్జము, తామర.
నీటిమోపరి. వారివాహము, మేఘము.
నీటియిక్క. కౌస్తుభము, విష్ణువక్షస్స్థలము నందలి మణి.
నీటిరాయఁడు. నీటిఱేడు.
నీటిరిక్క. పూర్వాషాఢా నక్షత్రము.
నీటిరిక్కనెల. ఆషాఢమాసము. [ద్రుఁడు.
నీటిఱేఁడు. అప్పతి, వరుణుఁడు; సముద్రుఁడు.
నీటిఱేనిరిక్క. శతభిషానక్షత్రము.
నీటివ్రాలు. అసత్యము; అస్థిరము.
నీటు. శృంగారగర్వము; విలాసము; అలంకారము.
నీటుకత్తియ. నీటుకత్తె.
నీటుకాఁడు. విణ. నీటుగలవాఁడు.
నీడ. ఛాయ; ఎండలేమి; రక్షకము; ప్రతిబింబము.
నీడము. సం. పిట్టగూఁడు.
నీడోద్భవము. సం. గూఁడుకానుపు, పిట్ట.
నీతకము. సం. రూ. నీతము.
నీతము. నియమము. సం. ధనము; ధాన్యము. విణ. పొందింపఁబడినది; శిక్షింపఁ బడినది; తేఁబడినది.
నీతి. సం. న్యాయము; పొందించుట.
నీధ్రము. సం. రూ. నీవ్రము.
నీపము. సం కడిమి†; మంకెన†; నల్ల యిరుగుడు†.
నీయంచె టెంకికాఁడ.
నీరంధ్రము. సం. బ్రహ్మము. విణ. సందు లేనిది, ఎడములేనిది, దట్టము.
నీరజము. సం. తామర; ముత్యము; చెంగల్వ కోష్టు. విణ. నీటఁబుట్టినది.
నీరదము. సం. మబ్బు; తుంగ†.
నీరధి. సం. సముద్రము.
నీరము. సం జలము; నీరు. [లేనిది.
నీరసము సం. దానిమ్మ†. విణ. రసము
నీరాకు. పాఁచి, వారిపర్ణి.
నీరాజనము. సం. ఆరతి.
నీరాట. స్నానము; జలక్రీడ. [జంతువు.
నీరాటము. సం. నీళ్ళయందు చరించు

నీరాడు. కూరాటిలో పోసెడు వేన్నీళ్ళు.
 అ. క్రి. స్నానముచేయు.
నీరామని. వర్షఋతువు.
నీరారుచు. ప్రే. నీరాడఁ జేయు. రూ నీరార్చు.
నీరిపె. ఒకానొక అడవి చెట్టు.
నీరిప్ప. మధూలకము†. [అల్పము.
నీరు. ఉదకము; కన్నీరు; మూత్రము. విణ
నీరుంగావి. నీరుకావి.
నీరుఁగట్టియ. నీరుకట్టె.
నీరుకట్టు. అశ్మరి, మూత్రబంధరోగము.
నీరుకట్టె. నీరుపాము
నీరుకడిమి. ధారాకదంబము†.
నీరుకాకి. మద్గువు.
నీరుకాయ. నీటిబుగ్గ, బుద్బుదము.
నీరుకాయవాఁడు. నీటిమనుష్యుఁడు.
నీరుకాలు. సందంశక విశేషము.
నీరుకావి. కొంచెమెఱుపు,అరుణ వర్ణము.
 రూ. నీర్కావి.
నీరుకావులు. బ. ధాన్య విశేషము.
నీరుకాళ్ళు. బ. శోణహరిత వర్ణములై ఉభయ సంధ్యలయందుఁ దోఁచెడు సూర్యకిరణములు.
నీరుకుక్క. జలశునకము.
నీరుకుప్ప. జలరాశి, సముద్రము.
నీరుకోఁతి. జలమర్కటము.
నీరుకోడి. జలకుక్కుటము.
నీరుగండి. తూము కాలువ, జలనిర్గమము
నీరుగన్నేరు. హిజ్జలము†.
నీరుగుట్టు. జలచర విశేషము.
నీరుగొబ్బి. ఒక చెట్టు.
నీరుచిమ్మె. బడబాగ్ని.
నీరుచిట్టి(ట్టి). జలతిందులీయము†.
నీరుచెంపలి. విదున్నకము†.
నీరుచేఱుకు. మూత్రము విడుచునపుడు మంటయెత్తెడు రోగవిశేషము.
నీరుటెంకి. జలాశయము.
నీరుడి. అతిమూత్రము.
నీరుడుము. నిహాక.
నీరుతాలుపు జలధరము, మేఘము.
నీరుతిట్ట. జలరాశి, సముద్రము.
నీరుతిత్తి. మూత్రకోశము, క్లోమము.
నీరుతుట్ర, నీరుదొత్త } అలగర్దము, నీరుపాము.
నీరుదోమ. జలమశకము.
నీరుద్రిమ్మరి. జలచరము, జలజంతువు.
నీరుపంది. జలసూకరము.
నీరుపదును. కొంచెపు పదును.
నీరుపాది. ఒక చెట్టు. [విశేషము.
నీరుపాప. అగ్ని;నీటి మనుష్యుఁడు;జలచర
నీరుపాపర మత్స్యవిశేషము
నీరుపాము. జలవ్యాళము; సర్పశఫరి, మత్స్యభేదము.
నీరుపాయము యావనము.
నీరుపిప్పలి. జలపిప్పలి†.
నీరుపిల్లి ఉద్రము.
నీరుపుట్టువు. అబ్జము, తామర; శంఖము; కౌస్తుభము; ఉచ్చైశ్శ్రవము; ఐరావతము; అగ్ని; చంద్రుఁడు మొ
నీరుప్రబ్బ. విదులము†.
నీరుబుగ్గ(డ్డ). బుద్బుదము.
నీరుబొడ్డి. వృద్ధదారిక విశేషము†.
నీరుమజ్జిగ. మూడుపాళ్లునీళ్లుగలసినమజ్జిగ.
నీరుమట్టము. జలవ్యాప్తిగల భూభాగము
నీరుమానిసి. నీటిమనుష్యుఁడు.
నీరుముంపు. విణ. జలప్రాయము.
నీరుముట్టు. అల్పాచమానము; అధికాచమానము. [వారివాహము.
నీరుమోపరి. కలశము; మేఘము. విణ.
నీరుల్లి. ఎఱ్ఱగడ్డ, పలాండువు.
నీరువంగ. వృంతాకము†.
నీరువట్టివేరు. లామజ్జకము†. [కొను.
నీరువట్టు. దప్పి, పిపాస. అ. క్రి. దప్పి
నీరువడి. ప్రవాహవేగము.
నీరువత్తిగ. భక్ష్యవిశేషము.
నీరువరి. నీవారతృణము.
నీరువామి. జలరాశి, సముద్రము.
నీరెండ లేఁతయెండ.
నీరెత్తువంగ. నీరువంగ†.
నీరెన. జలచరవిశేషము.
నీరేనుఁగు నీటియేనుఁగు.
నీరొట్టు. భక్ష్యవిశేషము.

నీరొట్టె. భక్ష్యవిశేషము.
నీర్కట్టె రూ. నీరుకట్టె.
నీర్కావి. రూ. నీరుకావి.
నీర్చిచ్చు రూ. నీరుచిచ్చు.
నీర్చిచ్చుకాఁడు. టిట్టిభభేదము.
నీర్పులి. జలచరవిశేషము.
నీర్వట్టు. రూ నీరుపట్టు.
నీర్వావి రూ. నీరువావి.
నీఱు. భస్మము. రూ. నివఱు.
నీలంగువు సం ఈఁగ; నక్క; పురుగు
నీఁడు. నీలాశ్వము.
నీలకంఠము. సం. ముల్లంగి†; నెమలి; ఊరఁబిచ్చుక;బంగారుపిచ్చుక; కాటుక పిట్ట; పాము.
నీలకంఠుఁడు. సం. శివుఁడు.
నీలకము. సం. నల్లకోఁతి. [గిల కెంపు.?
నీలగంధి. సం మాణిక్యవిశేషము;నల్లనీరు
నీఁదూర్వ. సం. నల్లగోలిమిడి†.
నీలపుష్పి. సం. నల్లగింటెన†.
నీలమణి. ఇంద్రనీలము; శ్రీకృష్ణుఁడు.
నీలము. సం.నల్లటాయి;నీలిచెట్టు;నలుపు; ఒకకొండ; ఒకనిధి. విణ. నల్లనిది.
నీలలోహితుఁడు. సం. శివుఁడు.
నీలాంగము. సం. పాలపిట్ట; బెగ్గురు; మంద్రగబ్బి;? తేలు.? [నిర్రుతి; శని.
నీలాంబరుఁడు సం. బలరాముఁడు;
నీలాబ్జము. సం. నల్లకలువ. [తట్ట.
నీలాలి. రెండుముఖముల దీపారాత్రికపు
నీలి. నల్లనూలు; నీలిచెట్టు. విణ. నల్లనిది; గారదముగలది; నీలవస్త్రము. సం. నల్లగోరంట†; నీలిచెట్టు.
నీలిగోతాము. ఒక మల్లవిద్యాసాధనము.
నీలిమందు. నీలియాకువండి చేసినవస్తువు.
నీలిమ. సం. నలుపు. రూ. నీలిమము.
నీలిమబ్బు. కేఁటసాధనవిశేషము.?
నీలిశాసము నల్లసేనపుటాయి.
నీలిరాగము. సం. బయటికి విశేషముగా కనఁబడక లోపల నెప్పటికి వీడకుండెడు గాఢానురాగము.
నీలుఁడు. సం. వానరుఁడు. [రూ. నీల్గు.
నీలుగు. అ.క్రి. ఒళ్లువిఱుచుకొను; చచ్చు.
నీలోత్పలము. సం. నల్లకలువ.
నీవరి. నివ్వరి†.
నీవాకము. సం. వ్యవహారాదులయందు న్యాయాధికతలులేక కలిగినది పలుకటు; మహార్ఘములైన ధాన్యాదులయందలి జనుల ఆదరాతిశయము.
నీవారము. సం. విత్తక పండెడు దూసరులు మొదలగు తృణధాన్యము, నివ్వరి.
నీవి. సం. స్త్రీయొక్క కోకముడి; అసలు సొమ్ము; చెఱసాల; పందెపుసొమ్ము.
నీవు. యుష్మచ్ఛబ్ద ప్రథమైకవచనము.
నీవృతము, నీవృత్తు } సం. జనపదము.
నీవ్రము. సం. ఇంటిచూరు; బండికంటి కడకమ్మి; అడవి; రేవతీనక్షత్రము.
నీశారము. సం కప్పుదుదుప్పటి;తెరచీర.
నీహారము. సం. మంచు.
నీళ. సం. నీళాదేవి, ఒక విష్ణుపత్ని.
నీళ్ళచివది. కాఁగు.
నీళ్లతేఁడు. వరుణుఁడు. [త్రము.
నీళ్ళతేనిరిక్క(చుక్క). శతభిషా నక్ష
నీళ్ళవరుగు. ఉప్పు.
నీళ్ళాడు. అ.క్రి. ప్రసవించు; స్నానము చేయు. ప్రే. నీళ్లార్చు.
నీళ్ళు. బ. ఉదకము.
నీళ్ళునములు. అ.క్రి. సంకోచించు.

## ను

ను. అప. నా శబ్దమునకు ప్రథమైక వచనమందు వచ్చెడు ప్రత్యయము (నేను అని); తుమర్థ భావ లక్షణాద్యర్థముల యందు వచ్చు ప్రత్యయము (వండను బోయెను అను మొదలగునది);ద్వితీయైక వచనమందు వచ్చెడు ప్రత్యయము; (వనమును, గోవును అని); క్రియలలో తద్ధర్మార్థక ప్రథమ పురుషైకవచనమందును తద్ధర్మ వర్తమాన భవిష్యద్వ్యతిరేకార్థకోత్తమ పురుషైక వచనముల యందును వచ్చెడు ప్రత్యయము (కొట్టును, కొట్టుదును, కొట్టుచున్నాను, కొట్టఁగలను, కొట్టను అని). అవ్య. సముచ్చయా.

ర్థమును అవధారణార్థమును వ్యతిరేకార్థ ద్యోతకమైన ప్రశ్నమునందు సహితార్థమును ఎటులం ఎట్టు ఎట్లు అను శబ్దముల కడపటఁజేరినపుడు ఏవిధముచేతనైననుఅను నర్థమును కొన్నిచోట్ల అర్థ విశేషమును వ్యతిరేక క్రియలమీఁద వికల్పార్థమును దెలుపును; పాదపూరణమందు అంత మొదలగు శబ్దములమీఁద వచ్చును; ఏని ఐన అనువానివలె వ్యతిరేకార్థద్యోతకమైన ప్రశ్నమునందు వచ్చును.

నుంకు. ఉపవాసము.

నుక్కుట. చలనము.

నుగ్గాట. హింస; ఖండించుట.

నుగ్గాడు.స. క్రి. ఖండించు; వధించు.

నుగ్గు చూర్ణము; ఖండము. బ. పిడక. అ. క్రి నలఁగు. [గాన్.

నుగ్గునూచేగాన్. ఊచకట్టి నుగ్గు చేసినట్టు

నుగ్గులువాఱు. అ.క్రి. నగ్గగు.

నుచ్చిళ్ళు. బ.నురుఁగు.

నుచ్చు. గొఱ్ఱెల మేఁకల పెంటిక. స.క్రి నుచ్చు పాఁతిలం చుట్టు.

నుచ్చుపాఁతలు. బ. గొఱ్ఱెల మేఁకల చన్నులకుఁ జాట్టెడు గుడ్డపేలికలం.

నుచ్చెన. బ్రహ్మ రంధ్రము.

నుజ్జు. విణ. క్షతి నొందినది.

నుడి. మాట, పదము; చెడ్డపేరు, అపప్రథ

నుడికారము. పదము,మాట; మాట మొదలగువానియందలి సొగసు, ఎరిసత్వము; పలుకుబడి, రచన. విణ. సరసమైనది.

నుడిపడఁతుక. వాగ్దేవి, సరస్వతి.

నుడివోనలుఁగు త్రిశూలము.

నుడు. నుడి.

నుడుగు. మాట స. క్రి చెప్పు.

నుడుగుపడఁతి వాణి, సరస్వతి

నుడుగుపడఁతిమామ. విష్ణువు.

నుడుగుఱేఁడు. గీష్పతి, బృహస్పతి.

నుడువరి.విణ.వాచాలుఁడు,మాటలమారి.

నుడువు. రూ. నుడుగు.

నుతము. సం. విణ. నుతింపఁబడినది

నుతి. సం. స్తోత్రము, పొగడిక. [చేయు.

నుతించు. సం. స.క్రి.పొగడు, స్తోత్రము

నుతిక. పెంత్తము; తెగ.

నుతియించు. రూ. నుతించు.

నుత్తము సం. విణ. త్రోయఁబడినది.

నుదురు. లలాటము, నొసలు.

నున్. అవ్య. చార్థకము. రూ. ను.

నును. విణ. నునుపు శబ్దముయొక్క లుప్త రూపము; అల్పార్థకము.

నునుపరి. విణ. నునుపుగలది.

నునుపు. మసృణత, స్నిగ్ధత, నున్నన. విణ. స్నిగ్ధము, నున్న. [స్నిగ్ధము.

నున్న. నున్నని ఉముక. విణ. నునుపైనది,

నున్నన. నునుపు, నున్నఁదనము.

నున్నము. సం. విణ త్రోయఁబడినది.

నుయి }
నుయ్యి } నూయి, కూపము.

నురుఁగు. ఫేనము; గతిలేని శరము.

నురుఁగుదబ్బ. కాలఖండము, కారిజము.

నురువు. నురుఁగు.

నురువుడు సస్యమంజరీచూర్ణము.

నుర్వు. నురుఁగు.

నుఱిచియాడు. స. క్రి. నాశముచేయు.

నుఱిపిడి. నుఱుచుట [త్రొక్కు నలుపు.

నుఱుచు. స.క్రి. ధాన్యాదికము కాళ్ళతో

నుఱుపు. స. క్రి. నుఱుచు; చంపు.

నుఱుమాడు. స. క్రి. పొడిచేయు; చంపు.

నుఱుము. చూర్ణము, పొడుము. స. క్రి. నఱుమాడు. [చంపు.

నుఱుముచేయు. స. క్రి. పొడిచేయు;

నులక. త్ర్యశ్రుత్రము, మంచమల్లెడు సన్నపు త్రాడు.

నులకమంచము. నులకఅల్లినమంచము.

నులి త్రేఁగులలోనొప్పి; చిక్కు. విణ. అల్పము.

నులించు. ప్రే. నులియఁజేయు.

నులికొమ్ముమెకము. కృష్ణమృగము, ఇఱ్ఱి.

నులిగుల్ల. జలచరవిశేషము. [పడు.

నులిగొను. అ క్రి. దారము మొ॥ చిక్కు

నులితడ. గూబతడ†. [ఎమిడికలు.

నులిపురుగులు. బ. కడుపులోని సన్నని

నులియు. అ.క్రి. ఏదైననొకటి తాఁకుటచే స్థానముతప్పి యిట్టట్టు తొలఁగు; పొడియగు.

నులివాళ్ళు. బ. కొంచెమువాడుటలు.
నులివాళ్లువాడు. అ. క్రి. కొంచెమువాడు.
నులివు. నులియుట; ధ్వని?.
నులివెచ్చ—న. ఇనుమంత కాక, కోష్ణము.
నులివెట్టు } స. క్రి నులియఁజేయు రూ.
నులుచే } నులుపు.
నులుము స క్రి. రెండువ్రేళ్ళతో కందను గట్టిగాఁబట్టి యటునిటు త్రిప్పు; ఉన్మూలించు; చంపు;
నులుసు. న్యూనత.
నుల్క. రూ. నులక.
నువు. రూ. నువ్వు†. విశేషము
నువ్వు. తిలసస్యము. బ. తిలలు, ధాన్య
నుస. కండూతి.
నుసము. కసరు.
నుసలు. అ. క్రి. ఆలస్యముచేయు; పూన స. క్రి. ఒళ్లు విఱుచుకొను.
నుసి. పురుగులు తొలువఁగా రాలిన ప్రూనిపొడి. విశే అల్పము.
నుసిపురుగు ఘుణము, ప్రూనుతొలిచి నుసి రాల్చెడు పురుగు.
నుసుఁగు. స. క్రి తిరస్కరించు.
నుసుమ. ఎండకాలమున కన్నులయందు ముసరెడుచిన్నదోమ, సూక్ష్మమశకము
మసుము. స. క్రి. ఆకర్షించు.
నుసులు. లాఘవము. అ. క్రి. మెదలు, కదలు, చలించు.

## నూ

నూ. నూవుశబ్దముయొక్క లుప్తరూపము.
నూఁక. వృక్షవిశేషము.
నూఁగారు రోమరాజి, రోమావళి, నాభి పైని రోమరేఖ.
నూఁగు. కొన్నియాకులమీఁద కాయల మీఁద ఏర్పడియుండు చినచిన్న ముండ్లు; వడ్లు జొన్నలు మొదలగువాని రేణువు; లేఁతదనము. విశే. లేఁత. [రేణువు.
నూఁగుడు. వడ్లుజొన్నలు మొదలగువాని
నూఁగుదోస. ఏలావాలుకము†.
నూఁటిడి. భక్ష్యవిశేషము.
నూఁబిండి. నువ్వులపొడి.
నూఁబువ్వు } తిలపుష్పము.
నూఁబూవు }
నూక. తండులకణము.
నూకపొట్టు. ఉముక. [జావ.
నూకలజావ. నూకలతో పలుచగా కాఁచిన
నూకలు. తండులఖండములు. [గొట్టు.
నూకు. స. క్రి. త్రోయు; త్రోలు; పడఁ
నూకుడు. త్రోపుడు.
నూగులు. బ. నూవులు, తిలలు.
నూగుజీడెలు. బ. జీడెలు.
నూచె—ము. పొడి.
నూతనము సం. విశే. క్రొత్తది.
నూతివాయికట్టు. పీనాహము, నూతిచుట్టు కట్టిన హంసపాది మొ.
నూత్నము. సం. విశే. నూతనము.
నూదోస. నూఁగుదోస.
నూనియ. నూనె.
నూనె. తైలము.
నూనెపంకెన. నూనెనమర్చిన దువ్వెన.
నూనెముంత. గుచ్ఛబల†.
నూనెముడి. కీలుగంటు, జాఱుముడి.
నూనెయగిసె. నల్లగిసె†.
నూపురము. సం. కాలి అందె.
నూయ. నూయి.
నూయి. కూపము, బావి.
నూయిడి. నువ్వులతో చేసిన యిడి.?
నూర్చు. స. క్రి. నుఱుచు.
నూర్పిడి } నుఱుచుట; ధాన్యమును మర్దించుట.
నూర్పు }
నూఱంచుల కత్తి చేఁగొంచు జోదు. వజ్రపాణి, ఇంద్రుఁడు.
నూఱంచులకైదువు } శతకోటి, వజ్రాయుధము.
నూఱంచులవాలు }
నూఱంచులవాల్జోదు. వజ్రి, ఇంద్రుఁడు.
నూఱిపిడి. నుఱుచుట.
నూఱు. స. శతము. స. క్రి. ఆయుధము వాఁడిచేయు; సన్నెకంట మర్దించు.
నూఱుగురు. స. వందమంది, నూఱుమంది
నూఱుచే. స. క్రి నుఱుచు
నూఱుచుక్కలప్రోవు. శతభిషానక్షత్రము
నూఱుపు. నుఱుచుట. [ఱాయి.
నూఱుఱాయి, పేషణి, సన్నెకల్లు; మంగల

నూలాసు పరకులుపోయు వస్తువిశేషము
నూలిగరను. బట్టతల.
నూలు. ప్రత్తివడికిన పోఁగు.
నూలుకొను. అ. క్రి. ఒప్పుకొను; కుదురుకొను; చక్కఁబడు; పురికొను. ప్రే. నూలుకొలుపు. రూ. నూలుకొల్పు, నూల్కొల్పు
నూలుకోలు నూలుకొనుట.
నూల్కొను. రూ. నూలుకొను.
నూవు. నువ్వు.
నూవుంబువ్వు. నూఁబూవు.
నూవుచేను. తిల్యము.
నూవులు. బ. తెలికలు, తిలలు.

## నృ

నృగవుఁడు. సం. పురుషర్షభుఁడు, పురుషశ్రేష్ఠుఁడు.
నృత్తము. సం. నృత్యము.
నృత్యము. సం. శరీర హస్త నేత్రాభినయములచేత భావమును తెలుపుచు ఆడెడి ఆట, నాట్యము.
నృపతి. సం. రాజు; కుబేరుఁడు.
నృపలక్ష్మము. సం. రాజునకుఁబట్టెడు తెల్లగొడుగు.
నృపాలుఁడు సం. ఱేఁడు, రాజు.
నృపుంగవుఁడు. సం. నరపుంగవుఁడు.
నృపుఁడు. సం. ఱేఁడు, రాజు.
నృశంసుఁడు. సం. విశ. క్రూరుఁడు; ఘాతుకుఁడు.
నృసింహుఁడు. సం. నృసింహస్వామి, విష్ణువు; నరశ్రేష్ఠుఁడు.
నృహరి. సం. నరహరి, నృసింహస్వామి.

## నె

నె. నెఱ నెఱి శబ్దముల ఉపరూపము.
నెంజిలి. మనోవ్యథ.
నెంద్రడ. పాలఘన్నమను తృణవిశేషము.
నెక్కరి. ఒకానొక చెట్టు.
నెక్కొను. అ. క్రి. పాదుకొను; వ్రాలు; తోడ్పడు; వ్యాపించు; కలుగు; అతిశయించు; ఫలించు. ప్రే. నెక్కొలుపు, నెక్కొల్పు.
నెక్కోలు. నెక్కొనుట.
నెగడి. దుష్టమృగములు బెదరుటకు చలికాఁచుకొనుటకు వేసెడు మంట; పిశాచము.
నెగడు. లతాకారమున చుట్టుకొని ప్రాణిహింసచేయు జలచర విశేషము, తంతువాగము. అ.క్రి.బయలుపెఱయు; వృద్ధిపొందు; ప్రవర్తించు.
నెగపు గర్వము; మండిపడుట. [లేచు.
నెగయు-దెంచు. అ. క్రి. ఎగయు, పైకి
నెగవు ఎగవు, ఎగురుట.
నెగులు బాధ; దుఃఖము; విచారము.
నెగ్గడము. త్రొక్కిడి, సమ్మర్దము.
నెగ్గు. అ. క్రి. నిర్వహిల్లు. [కరణము.
నెగ్గురు. గుండెయదరుట యుండగు అను
నెచ్చెలి. స్నేహితుఁడు, స్నేహితురాలు.
నెచ్చు. మిక్కిలి సన్నమైన నూకల సమూహము. [చప్పుడు.
నెటిక. వ్రేళ్లు మొదలగువాని కీళ్ల కదలిక
నెటికతట్లు. బ. బాలక్రీడా విశేషము.
నెటుకురు. నెటిక విఱుగుటయందగు అనుకరణము.
నెట్టన. ద్ర.క్రి.విశ. అత్యంతము; అనివార్యముగ రూ నెట్టనము.
నెట్టపంట. క్రి.విశ నిష్కారణముగ.
నెట్టము. నెమిలియీఁకలతోఁ జేసిన దారముల పాగ.
నెట్టిక రూ. నెటిక.
నెట్టికసీల. విశ. సదాచార సంపన్నమగు స్వభావము గలవాఁడు; సదాచార సంపన్నమగు స్వభావముగలది.
నెట్టియము. చుట్టకుదురు; గుండుపాగ.
నెట్టు. పూనిక, యత్నము; స్థానము; ఉపద్రవము. స. క్రి. గెంటు, పూనిత్రోయు. బ బాలక్రీడా విశేషము. రూ. నెట్లు.
నెట్టుకొను అ.క్రి. పూనుకొను; నెలకొను; అతిశయించు, స.క్రి. బలాత్కరించు.
నెట్టుడుగాయ. బ. బాలక్రీడా విశేషము.

నెట్టె. ఉద్ది.
నెట్టెము. రూ. నెట్టియము.
నెడిమె. ద్వీపము.?
నెత్తకమ్మ. పాచికల పందెము.
నెత్తపలక } చదరంగమాడెడు పలక.
నెత్తపుఁబలక } అష్టాపదము.
నెత్తము. పాచికలాట, జూదము; పందెము; కొండమీఁది విశాల సమప్రదేశము.
నెత్తమ్మికొలనికాఁపు. వాయువు.
నెత్తమ్మిదిమ్ములనిదురమందు చంద్రుఁడు
నెత్తరి. జూదరి. [మీఁది ముడుతలు.
నెత్తుకులు. బ. పెద్దయలలు. కడుపు
నెత్తి. తల, శిరస్సు. రూ. నెత్తికాయ.
నెత్తురు. రక్తము. రూ. నెత్రు.
నెత్తురుఁబ్రొద్దు. సంధ్యాకాలము.
నెత్తురుకందు పసిపాప. రూ. నెత్రుకందు
నెత్తురుకుదుము. నెత్తురు ముద్ద.
నెత్తురుగడ్డ. వ్రణభేదము. [రాక్షసులు.
నెత్తురుద్రావుఁడు-లు. బ. అస్రపులు,
నెత్తురునీరు. అరుణవారి.
నెత్తురుపోడ. మణ్ణుఁబాము.
నెత్తురుపొత్తు. రక్తసంబంధము.
నెత్తురుబంక. మలముతో నెత్తురుబంక యును పడు వ్యాధివిశేషము.
నెత్తురువాఱు అ క్రి ఎఱ్ఱనగు.
నెత్రు. రూ. నెత్తురు.
నెత్రుకందు. లేఁతబిడ్డ.
నెనడు. ఎముకలలోనిక్రొవ్వు, మజ్జ.
నెనరు. కృతజ్ఞత; ప్రేమ. విణ. కృతజ్ఞుఁడు ప్రేమపాత్రము. [చక్కనినడుము.
నెన్నడుము. నడుము; నట్టనడిమిప్రదేశము;
నెన్నుదురు. విశాలఫాలము, చక్కని నుదురు; నుదురు.
నెన్నుదుళ్లనువ్రాయుదునేవారి. బ్రహ్మ.
నెన్నొసలు. నుదురు.
నెపమార్చు. అ.క్రి. చంపు.
నెపము. కారణము; తప్పు; మిష, కపటము, వ్యాజము.
నెప్పరము. వేగము. [శాలిని.
నెప్పరి. విణ. ఉపాయశాలి; ఉపాయ
నెప్పరించు. స.క్రి. నిరూపించు.
నెప్పళము. వేగము. [క్రమము.
నెప్పు. స్థానము, స్థైర్యము, ఉపాయము;
నెప్పుకొను. అ.క్రి. పాదుకొను.
నెమకు. స.క్రి. వెదకు, అన్వేషించు.
నెమకుడు. అన్వేషణము.
నెమరు. రోమంథము, పశువులు కొంచెమునమలి తిన్నదానిని నోటికితెచ్చుకొని మరల చక్కగా నములుట.
నెమరుచు. స క్రి. నెమరువేయు. రూ. నెమర్చు.
నెమలి. నెమిలియడుగు; మయూరము.
నెమలికన్ను. చంద్రకము.
నెమలు. నెమలి.
నెమిలి. మయూరము; నెమిలియడుగు†.
నెమిలియడుగు. పూతికరజము †. బ. కుచనఖక్షతములు.
వెమిలివడ్లు. బ. శాలిధాన్యవిశేషము.
నెమిలిసొరము. షడ్జస్వరము.
నెమురు. తైలలేపనము.
నెమ్మది. సుహృదయము; శాంతి; స్వస్థత.
నెమ్మయి. శరీరము.
నెమ్మి. ప్రేమ; సుఖము; నెమ్మది; శాంతి; క్షేమము; నెమిలి; వంజులము, తినిశము†; స్నేహము; రథనేమి.
నెమ్మిక. ప్రేమ. [యీఁకతో చేసినకలము
నెమ్మికలము. నెమిలికలము, నెమిలి
నెమ్మిజెట్టు. మయూరశిఖ† [స్వామి.
నెమ్మిరౌతు. శిఖివాహనుఁడు, కుమార
నెమ్మిఱేఁడు. కుమారస్వామి.
నెమ్మిలి. నెమిలి
నెమ్మిలిపరుఁజు. కత్తిపరుఁజు.
నెమ్ము. తడి. బ. పలకలు మొదలైనవియంట వేయ లోపలఁ జొప్పించెడి మేకులు; బండిచక్రముల రంధ్రములయందు జొప్పించెడు ఇనుపగొట్టములు.?
నెమ్ముకొను. అ. క్రి. చెమ్మగిల్లు.
నెమ్మేను. సుందర శరీరము.
నెయి. నెయ్యి.
నెయ్యపుటలుక. ప్రణయకోపము.
నెయ్యపుఱేఁడు. రతిపతి, మన్మథుఁడు.
నెయ్యమాడు. అ.క్రి. స్నేహించు.

నెయ్యమి. నెయ్యము.
నెయ్యము. స్నేహము; ప్రేమ; ఇంపు.
నెయ్యరి విణ. స్నేహితుఁడు; స్నేహితురాలు.
నెయ్యి తైలము; ఘృతము.
నెయ్యుఁడు. విణ. స్నేహితుఁడు.
నెయ్యురాలు. విణ. స్నేహితురాలు.
నెర. నెరవుశబ్దముయొక్క లుప్తరూపము.
నెరడు. విణ. గొగ్గి, విషమము.
నెరపు. వ్యాపనము. విణ అధికము. ప్రే. నించు; నెఱవేర్చు; పఱపు; వ్యాపింపఁజేయు.
నెరయిక. నెరయుట [శించు, వ్యాపించు.
నెరయు అ.క్రి. నిండు; నెఱవేఱు;ప్రకా
నెరయొంటరి. తుమ్మెద.
నెరవంజి. తీక్ష్ణగంధము†.
నెరవరి. ఉపాయశాలి
నెరవు. పూర్తి; వ్యాప్తి; మార్గము; ఒక చెట్టు.విణ.పూర్ణము;అధికము; యుక్తము; విశాలము; వ్యాపకము; వ్యాప్తము.
నెరవెంద. తీక్ష్ణగంధము†.
నెరనకర. దేవతాళము†.
నెరసు. తప్పు ; కళంకము ; దోషము ; నలుసు; గవుండ్లవాఁడుకత్తులు నూఱెడు పొడి; చిహ్నము.
నెరి. వక్రత
నెరుము. స. క్రి. రాఁచు.
నెఱ విణ. నెఱవు శబ్దముయొక్క లుప్తరూపము, గొప్ప. (నెఱమంట, నెఱవిద్దె యని.)
నెఱఁకు, రూ. నెఱను
నెఱఁకులు. ఆయువుపట్లు,మర్మస్థానములు
నెఱక వెంద్రుక.
నెఱకాఁడు. విణ. పూర్ణుఁడు.
నెఱతనము. ఆభోగము, పరిపూర్ణత.
నెఱను. మర్మము; జీవస్థానము.
నెఱపనగాఁడు. ప్రకాశింపఁజేయువాఁడు
నెఱపు. రూ. నెరపు.
నెఱయు. రూ. నెరయు.
నెఱవాది. విణ. నేర్పరి.
నెఱవిద్దె. హస్తలాఘవముగల విద్య.
నెఱవిద్దెవాండ్రు. జాతివార్తలవాండ్రు.
నెఱవు. రూ. నెరవు.
నెఱవేఱు. అ. క్రి. సిద్ధించు, ముగియు.
నెఱనరి. సింహము. విణ శూరుఁడు.
నెఱా. నెఱ.
నెఱి. అందము; బాగు, యోగ్యత; మంచి; గొప్ప; అత్యంతము; ఆచారము; వస్త్రపు కుచ్చె; క్రమము; పక్షియీఁకల చిక్కు; న్యాయము; పరాక్రమము; పూర్తి; ఠెక్కు; వక్రత; విధము; ప్రజ్ఞ. బ. వెండ్రుకలు; చుట్టవెండ్రుకలు.విణ. వక్రము.
నెఱిక. వస్త్రపుకుచ్చె; పైఁటపావడ.
నెఱిపడు. అ క్రి. సిద్ధించు, అగు.
నెఱియ. చీలిక, భూమి పగులు. అవ్య. మిగుల; బొత్తిగా.
నెఱె. రూ. నెఱియ.
నెఱ్ఱియ. రూ. నెఱ్ఱె, నెఱియ.
నెల మాసము; చంద్రుఁడు; పున్నమ; స్థానము; కర్పూరము; శశిపూవు, ఆఁడుదాని శిరోభూషావిశేషము.
నెలఁత } స్త్రీ.
నెలఁతుక } స్త్రీ.
నెలకట్టు. ఊతికట్టడపు నేల.
నెలకువ. స్థానము.
నెలకూన. బాలచంద్రుఁడు; నక్షత్రము.
నెలకొను. అ.క్రి నిలుకడయగు;నిలుచుండు
నెలగ. ధనము.
నెలచట్టు } చంద్రకాంతశిల.
నెలచేలువ } చంద్రకాంతశిల.
నెలచూలి. సౌమ్యుఁడు, బుధుఁడు.
నెలచెలియలు. చంద్రసహోదరి, లక్ష్మి.
నెలజవ్వనము. నిండుజవ్వనము.
నెలజోఁడు. సూర్యుఁడు.
నెలతాలుపు. చంద్రశేఖరుఁడు; శివుఁడు. రూ. నెలతాల్పు.
నెలతునియ. చంద్రకళ.
నెలత్రావడము చకోరపక్షి.
నెలదారి. నెలతాల్పు; శివుఁడు.
నెలదారిసింగిణి. మేరుపర్వతము.
నెలపంది. శల్యమృగము.

నెలపట్టి. నెలచూలి, బుధుఁడు.
నెలపట్టు చంద్రగ్రహణము.
నెలపాలు. చంద్రకళ.
నెలవు. ధాన్యముకొలుచువాని కీయువల [సినవంతు.
నెలపులుఁగు. చకోరపక్షి. రూ. నెలపుల్గు
నెలపొడుపు. చంద్రోదయము.
నెలబాల. ముట్టుది.
నెలబాలుఁడు. బాలచంద్రుఁడు.
నెలమేపరి. రాహువు, విధుంతుదుఁడు.
నెలయల్లుఁడు. మన్మథుఁడు.
నెలఱాయి. చంద్రకాంత శిల.రూ.నెలఱా
నెలవంక. బాలచంద్రుఁడు, చాందు, ఒక భూషణము; నఖక్షతము.
నెలవంకకోల. అర్ధచంద్రబాణము.
నెలవత్తి.పచ్చకప్పురపుపలుకు;పోఁకచెక్క
నెలవరి. విణ. నివసించువాఁడు; పరిచయముగలవాఁడు; మర్మమెఱిఁగిన వాఁడు.
నెలవారము. సోమవారము.
నెలవీసము. చంద్రకళ. [చయము.
నెలవు. గృహము; నివాసస్థానము, పరి
నెలవుకొను. రూ. నెలకొను.
నెలవెలుఁగు. వెన్నెల, చంద్రిక.
నెల్ల. శ్రీపర్ణము, నెల్లికూర†. రూ. నెలి.
నెల్లిచెట్టు. ఉసిరిక†.
నెవడు. రూ. నెగడు.
నెవము రూ. నెపము.
నెవయు. రూ. నెగయు.
నెవిలి. అప. నెమిలి.
నెవులు. రూ. నెగులు. [ఘామము.
నెవ్వ. దారిద్ర్యము, ఆపద, వలపు,
నెవ్వడి. అతిశీఘ్రము.
నెవ్వగ. అధికవిచారము.
నెవ్వము. అధికవిచారము; ఆపద.
నెళవరి. రూ. నెలవరి.
నెళవు. పరిచయము; మర్మము. [ణము.
నెళనెళ. విఱుగుటయందగు ధ్వన్యనుకర

## నే

నే. స. నాశబ్ద ప్రథమైక వచనమునకు పరశస్థిరవర్ణములు పరములగుచో ద్రుతము లోపించిన రూపము; నేయి.
నేఁజెల్ల. అవ్య. సంతాపమును దెలుపును.
నేఁడు. ఈదినము.
నేఁత. వ్యూతి, నేయుట. విణ. నేసినది. బ. సన్నబారచాఁపులు. [వాఁడు.
నేఁతకాఁడు. తంతువాయుఁడు, సాలె
నేఁతపలక. నేఁతకాడు నేయునపుడు పడుగుపేకలను ఉగ్గించునట్టి పలక.
నేఁతపురుగు. తంతువాయము, సాలె పురుగు.
నేఁతరి. నేఁతకాఁడు.
నేజ—ము. చిల్లకోల. రూ. నేజా.
నేటించు. అ.క్రి. దృఢపడు.
నేటు. నిశ్చయము. విణ. దృఢము; సత్యము; శ్రేష్ఠము.
నేటుకొను. అ క్రి. నేటించు.
నేటుసేయు. స.క్రి. నిశ్చయపఱచు.
నేత సం.విణ. ప్రభువు, స్వామి; నాయకుఁడు.
నేతికడలి. ఘృతసముద్రము.
నేతిబీఱ. ఘృతకోశాతకి†.
నేతిసంద్రము. ఘృతసముద్రము.
నేతురె. నేర్తువా.
నేతృఁడు. సం. స్వామి; నాయకుఁడు.
నేత్రచ్ఛదము. సం. కనుఱెప్ప.
నేత్రము. సం. కన్ను; తర్రితాడు; ఏఱు; తెరు; వేరు; వస్త్రము. [గుడ్డ.
నేత్రపట్టము. సం. కన్నులకుఁగట్టుకొను
నేత్రముపట్టు. మి. వస్త్రవిశేషము. రూ. నేత్రపట్టు.
నేత్రవారి. సం కన్నీరు. [మందున్నది.
నేదిష్ఠము సం. విణ. మిక్కిలి సమీప
నేని. రూ. ఏని.
నేను. స. నాశబ్దమునకు ప్రథమైకవచనము
నేపథ్యము. సం. వేషము, వస్త్రాద్యలంకారము; నాట్యస్థానము; తెరలోపలి ప్రదేశము
నేపాళము. సం. 56 దేశములలోనొకటి; ఒక చెట్టు; నేపాళపుఁజెట్టు.
నేపాళిక. సం. నేపాళపుఁజెట్టు.
నేబు. పంద్రెండు కానులనాణెము.
నేమకము. నేమము, నియమము.

నేమంబుగన్నమన్నినితల్లి. దేవగంగ.
నేమము. నియమము. సం. కాలము; మేర; ఖండము; ప్రాకారము; కపటము
నేమి. సం. బండికంటికడకమ్మి; గిఱక, తిరాసము†.
నేమించు. స. క్రి. నియమించు.
నేము. స. క్రి. ధాన్యము చేటలోఁబోసికొని యిటునటు ద్రిప్పు. స. నాశబ్ద ప్రథమా బహువచనము, మేము.
నేయము. స్నేహము; న్యాయము. సం. విణ. తీసికొని పోఁదగినది, చేర్పఁదగినది.
నేయి నెయ్యి.
నేయు. స. క్రి. కోఁతచేయు; చాఁపలు మొదలగువానిని అల్లు.
నేయుఁడు. మిత్రుఁడు.
నేరఁబోతు. విణ. తెలియనివాఁడు.
నేరమి. నేర్పుకపోవుట; అజ్ఞానము; దోషము, అపరాధము.
నేరము తప్పు, అపరాధము.
నేరాజె. విణ. సరిగతో నేసినది.
నేరిమి. నేర్పు.
నేరుచు. రూ. నేర్చు.
నేరుపరి. రూ. నేర్పరి.
నేరుపు. రూ. నేర్పు.
నేరుపుకాఁడు. రూ. నేర్పుకాఁడు.
నేరుపులాఁడు విణ. నేర్పరి.
నెరిటేఱు. జంబూనది.
నేరెడల్లులు. నదివిశేషము.
నేరెడు } జంబూవృక్షము.
నేరేడు }
నేరేడుదీవి. తొలిదీవి, జంబూద్వీపము.
నేర్చు. అ. క్రి. ఓపు. స. క్రి. అభ్యసించు
నేర్పరి. విణ సమర్థుఁడు, సమర్థురాలు.
నేర్పు. విజ్ఞానము; సామర్థ్యము, చతురత్వము. ప్రే నేరుపఁజేయు.
నేర్పుకాఁడు. విణ. సమర్థుఁడు, నేర్పరి.
నేజా. విణ. నెజా.
నెల. భూమి; ప్రదేశము; దేశము.
నేలఁగలుపు అ. క్రి. చంపు.
నేలకమి. భూకదంబము†.
నేలకలిగొట్టు. భూపాటలి†.
నేలకుఁగోలకుఁదెచ్చు స. క్రి. క్రిందుమీఁదు చేయు.
నేలగుమ్మడి భూమికర్కారువు†.
నేలగుమ్ముడు. విదారి†.
నేలగొలిమిడి. గోలోమి†.
నేలచూలి. భూపుత్రి, సీత.
నేలజమ్మి. చిన్నజమ్మి, శమీరము†.
నేలతంగెడు. అకుల్యము†
నేలతాడి. తాళమూలిక†.
నేలతామర. స్థలపద్మిని†.
నేలతాలుపు. భూధరము, కొండ; రాజు, భూధరుఁడు.
నేలఁతొళసి. భూతులసి†.
నేలనమిలి. పక్షివిశేషము.
నేలనేరెడు. భూమిజంబుక†.
నేలపట్టి. భూమిజ, సీతాదేవి; భౌముఁడు; కుజుఁడు; భూపుత్రి; నరకాసురుఁడు.
నేలపట్టిమగనిబంటు వానరము, హనుమ
నేలపల్లటి. పారావతవిశేషము.
నేలపొన్న. అంఘ్రిపర్ణిక.
నేలబువి. వల్మీకము.
నేలమామెన. దూడ పాలవేరులలో నొక రకము.
నేలమాలియ } భూగృహము, భూమిలోపలఁ గట్టిన యిల్లు.
నేలమాలె }
నేలములక. వాఁకుడు, వార్తాకి†.
నేలయడుగు పాతాళము.
నేలయునిరిక. భూధాత్రి, వితున్నకము†
నేలఁరేను. భూబదరి†.
నేలఱేఁడు. భూపతి; జమీన్‌దారు.
నేలవేము భూనింబము†.
నేలవేలుపు. భూదేవుఁడు, బ్రాహ్మణుఁడు
నేలసంపెఁగ భూమిచంపకము†.
నేలాఁపు. శ్యేనవిశేషము.
నేవ. కోపము, జుగుప్స; అపవాదము.
నేవడము. రూ. నేవళము.
నేవము రూ. నెవము.
నేవల(ళ)ము మణులు గ్రుచ్చిన హారము.
నేస్తకత్తియ. విణ స్నేహితురాలు. రూ. నేస్తకత్తె.
నేస్తకాఁడు. విణ. స్నేహితుఁడు.
నేస్తము. స్నేహము.
నేస్తి. విణ. స్నేహితుఁడు.
నేస్తురాలు. విణ. స్నేహితురాలు, చెలికత్తె.
నేహరము. రూ. నేవలము.

# నై

నైకభేదము. సం. విణ. అనేక భేదములు కలది.
నైగనిగ్యము. సం. నిగనిగలాడుట.
నైగమము. సం. ఉపనిషత్తు; వైదిక నిఘంటువులోని రెండవకాండము. విణ. పట్టణముది.
నైగముఁడు. సం. పౌరుఁడు; వర్తకుఁడు
నైచికము. సం. ఆవుయొక్క శిరఃప్రదేశము
నైచికి. సం చక్కని రూపము మంచి గుణములుఁ గలిగి సమృద్ధిగా పాలిచ్చెడి యావు. [సమ్మతి.
నైచ్యము. నీచత్వము; భక్తిచేఁ గలిగెడి
నైజము. సం. విణ. తనది; స్వాభావికము.
నైధనము. సం నిధనతార.
నైపథ్యము. సం. రూ. నేపథ్యము.
నైపుణము, నైపుణి, నైపుణ్యము } సం. నిపుణత్వము, నేర్పరితనము.
నైమిత్తికము. సం. శ్రాద్ధాదికర్మ. విణ. నిమిత్తమువలనఁ గలిగినది.
నైమిశము. సం. నైమిశారణ్యము.
నైమేయము. సం. సరకులమార్పకము.
నైయగ్రోధము. సం. మఱ్ఱిపండు.
నైయాయికుఁడు. సం. న్యాయశాస్త్రము తెలిసినవాఁడు.
నైరాశ్యము. సం. ఆశలేనితనము.
నైరృతి. సం. పెద్దమ్మ; నైరృతుఁడు.
నైరృతుఁడు. సం. చతుర్థదిక్పాలకుఁడు, మూలయేఁడు; రాక్షసుఁడు.
నైర్ఘృణ్యము. సం. దయలేనితనము.
నైర్మల్యము. సం. నిర్మలత.
నైల్యము. సం. నీలిమ. [దగిన వస్తువు.
నైవేద్యము. సం. దేవతలకు నివేదింపఁ
నైషధుఁడు. సం. నలచక్రవర్తి.
నైష్కికుఁడు. సం. టంకసాలకధికారి.
నైష్ఠికబ్రహ్మచారి. సం. యావజ్జీవబ్రహ్మచారి.
నైష్ఠికుఁడు. సం. విణ. నిష్ఠగలవాఁడు.
నైష్ఠుర్యము. సం. నిష్ఠురత.
నైసర్గికము. సం. విణ స్వాభావికము
నైస్త్రింశికుఁడు. సం. విణ. కత్తియాయుధముగాఁ గలవాఁడు. [నిస్పృహత,
నైస్పృహ్యము. సం. ఇచ్ఛలేనితనము,

# నొ

నొంచు. క్రి నొవ్వఁజేయు, నొప్పించు,
నొక్కము. పెద్దసదాపు.
నొక్కు. అదుముడువలనఁగలిగిన పల్లము; వలి, ముడుత. స. క్రి. అదుము, అణఁచు.
నొక్కుడు. నొక్కుట, పీడనము.
నొగ. యుగంధరము, కాఁడిమానికి ఆధారమై బండి మొదలగు వాని మొదట నుండెడు నిడుపాటి మ్రాను.
నొగులు. వికలమగుట; నొప్పి, దుఃఖము. అ క్రి. బడలు; వికలమగు; నొచ్చు; దారిద్ర్యములచే పీడనొందు.
నొగులుచు. క్రి. నొగులఁజేయు, ఎడలించు; నొప్పించు. రూ. నొగుల్చు.
నొచ్చెళ్ళు. బ. చొంగ.
నొచ్చు. అ. క్రి. నొప్పిజెందు; దారిద్ర్యదులచే పీడనొందు.
నొచ్చుకొను. అ. క్రి. పశ్చాత్తాపపడు.
నొచ్చుకోలు. పశ్చాత్తాపము.
నొడలదొంతి. సంశయము.?
నొడి రూ. నుడి.
నొడికాఁడు. విణ. మాటలమారి.
నొడికారము. రూ. నుడికారము.
నొడికారి విణ. మాటచమత్కారముగలవాఁడు.
నొడుగు. స. క్రి. రూ. నుడుగు.
నొడుచు. స. క్రి. తప్పులుపట్టు.
నొడుపు. తప్పులుపట్టుట,
నొడువు. స. క్రి. చెప్పు. రూ. నుడువు,
నొప్పి. తీపు; శూల, బాధ; ఆపద,
నొప్పించు. స క్రి. బాధపెట్టు.
నొప్పిగుంటి. విణ. వ్యాధిగ్రస్తుఁడు,
నొలి. వ్యథ, దుఃఖము. [చప్పరించు.
నొల్లు. స. క్రి. బిడ్డలు నోట ప్రేళ్ళిడుకొని
నొవులు. రూ. నొగులు,

నొవ్వి. } వేదన, దుఃఖము; వ్యాధి. రూ.
నొవ్వు. } నొవ్వి.
నొసలు. నుదురు, ఫాలము.
నొష్ట. ద్ర. గ్రా. నొసట.

## నో

నోఁచు. స. క్రి. నోము చేయు, వ్రతమాచరించు
నోఁత. నోఁచుట.
నోటగాఁడు. బచ్చు, వరాబు. ?
నోటిబీగము. దేవతాప్రార్థనకై దౌడల యందు కుట్టుకొనెడు చాకపు లోహపు కమ్మి. [ప్రామిసరీనోటు.
నోటు. ఇం. కరెన్సీనోటు; బ్యాంకునోటు;
నోనాటు. స. క్రి. నొవ్వనాటు ?
నోనాడు. స. క్రి నొవ్వనాడు.
నోనేయు. స. క్రి. నొవ్వజేయు ?
నోబిలుప్రైజు. ఇం. ప్రపంచమున శాస్త్ర పరిశోధనలోను సాహిత్యములోను ప్రవీణులై ప్రసిద్ధులైన వారికిచ్చు గొప్ప బహుమతి. [పోఁగొట్టు.
నోము. వ్రతము. స. క్రి. వ్రతము చేయు;
నోయు. అ. క్రి. నొచ్చు.
నోరికడి. నోటిముద్ద.
నోరు. ముఖద్వారము, ముఖబిలము
నోరుమెంగ. విణ. మూఁగ.
నోరూరు. అ. క్రి. రుచిగల వస్తువులం తిన కోరికచే నోటనీరూరు; అపేక్షించు
నోరెత్తు. అ. క్రి. మాటాడయత్నించు.
నోవరి. విణ. వ్యాధిగలవాఁడు.
నోవి } నొవ్వు.
నోవు }

## నౌ

నౌ. నవు, నవ్వు.
నౌక. సం. నావ, ఓడ.
నౌకరి. హిం. నౌక్రి, కొలువు.
నౌకరు. హిం. కొలువుకాఁడు.
నౌకాదండము. సం. ఓడ నడపు గడ.
నౌకు. నవుకు, మెత్తి.
నౌడుకొట్టు. అ. క్రి. మిణుకరించు.
నౌబతు } హిం. నవుబత్తు, చర్మ వాద్య విశేషము.
నౌబత్తు }
నౌరు. విణ. నవురు, మృదువు.

## న్ను

న్ను. అవ్య. సముచ్చయార్థకము (నేనున్ను వాఁడున్ను అని).

## న్య

న్యంకువు. సం. కొమ్ములదుప్పి; ఒకమని
న్యక్కారము } సం. తిరస్కారము.
న్యక్కృతి }
న్యక్షము. సం విణ. అధమము; సమస్తము
న్యగ్రోధము. సం. మఱ్ఱి†; జమ్మి†; బార.
న్యగ్రోధి సం. ఎలుకజీడి†.
న్యర్బుదము. సం. పది యర్బుదములు.
న్యస్తము. సం. విణ. ఉంచఁబడ్డది.

## న్యా

న్యాదము. సం. భోజనము.
న్యాయము. సం. తగవు; తప్పని ధర్మము; స్వధర్మమువలన చలింపకుండుట; తర్కశాస్త్రము. [గూడినది, తగినది.
న్యాయ్యము. సం. విణ. న్యాయముతోఁ
న్యాసము. సం. ఉనుచుట; ఇల్లడ; వాడిక.

## న్యు

న్యుంఖము. సం. ఆఱు ఓంకారముల సమూహము. విణ. మిక్కిలి సుందరము
న్యుబ్జము. సం. కర్మరంగమను మ్రాని పండు; దర్భతోఁ జేసిన స్రుక్కు. విణ. రోగముచే వంగినది; బోరగించినది.
న్యుబ్జుఁడు. సం. విణ. రోగముచే వంగినవాఁడు; క్రిందు మొంగము గలవాఁడు; గూనివాఁడు.

## న్యూ

న్యూంఖము. సం. పదునాఱు ఓంకారముల సమూహము.
న్యూనము. సం. విణ. తక్కువది; నింద్యము

## న్ర

న్రస్థిమాలి సం. శివుఁడు.

# ప

పంకజము. సం. తామర, పద్మము.
పంకజాక్షుఁడు. సం. విష్ణువు.
పంకజాసనుఁడు. సం. బ్రహ్మ.
పంకము. పాలం. సం. బురద; పాపము
పంకరుహము. సం. తామర.
పంకా. హిం. పెద్ద విసరు గఱ్ఱ.
పంకి. బురద. [పట్టించు.
పంకించు. అ. క్రి చలించు. స. క్రి.
పంకిణి. పంచుకద్రవ్యములుంచు పాత్ర.
పంకిలము. సం. విణ. బురదగలది (దేశము).
పంకెన. తడి, పదను.
పంకేజము } సం. తామర, పద్మము.
పంకేరుహము }
పంఖా. హిం. పెద్ద విసరుఁ గఱ్ఱ.
పంఖీ. హిం. చిన్న విసనకఱ్ఱ.
పంగ. ఎడముగా చాగినశాఖ, శాఖాద్వయ మూలము.
పంగటి. విణ. ఎడముగలది.
పంగటించు. స. క్రి. ఎడముగా చాఁచు.
పంగటికాళ్లవాఁడు. ప్రజ్ఞుఁడు, దొడ్డికాళ్లవాఁడు.
పంగనామము. ఊర్ధ్వపుండ్రము; నడుమ ఎడముగలుగ పంగవలె తీర్చిన తిరుమణి.
పంగనామములు పెట్టు. వా. నమ్మించి మోసగించు.
పంగము దేవబ్రాహ్మణులవృత్తులమీఁద దొరతనమువారు తీసెడు కప్పము.
పంగిడి(డీ) } ఓదము, ఏనుఁగును పట్టెడి గొయ్యి.
పంగిణి }
పంగు. భయము; ఉపస్థము.
పంగువు సం. శని. విణ. ఈఁచబోయిన కాలు గలవాఁడు, కుంటివాఁడు.
పంగెన. పంగిడి.
పంచకము. సం. యుద్ధభూమి స.అయిదు
పంచగవ్యము. సం. అయిదు విధములైన గోసంబంధి వస్తువులు. (ఆవు పేఁడ, పంచితము, పాలు, పెరుఁగు, నెయ్యి)
పంచగుప్తము } సం. తాఁబేలు.
పంచగూఢము }
పంచజనుఁడు. సం. మనుష్యుఁడు.
పంచత సం. పంచత్వము.
పంచత్వము సం. చావు; ఐదగుట.
పంచదశకము. సం. పదియేను.
పంచదశము. సం. పదియేనవది.
పంచదశి. సం. అమావాస్య; పున్నము; ఒక మహావిద్య; వేదాంతపంచదశి.
పంచనఖము. పులి; ఏనుఁగు; తాఁబేలు.
పంచనఖి సం. ఉడుము.
పంచపాత్రము. వా. లోహపాత్ర విశేషము. సం పంచపాత్రములసమాహారము
పంచబాణములు. సం. అరవిందము అశోకము చూతము నవమల్లిక నీలోత్పలము అను నైదు.
పంచబాణుఁడు. సం. మన్మథుఁడు.
పంచభద్రము. సం. అయిదుచోట్ల మంచి సుళ్ళుగల గుఱ్ఱము.
పంచభిక్ష. సం. తెలిచియున్న యైదిండ్లకు మాత్రమే వెళ్ళి భిక్ష గొనుట.
పంచమంగళము సం. స్తన శిరః స్కంధ చూళికా వక్షోమధ్యములయందు మంచి సుళ్ళుగల గజము.
పంచమము. సం.కోయిల;రాగవిశేషము; ఒకి స్వరము.విణ. అయిదవది; ఇంపైనది.
పంచమవేదము. సం. అయిదవ వేదము, భారతము. [ద్రౌపది.
పంచమి సం. పక్షమునందు అయిదవతిథి;
పంచముఁడు. వా. మాలవాఁడు. సం. విణ. నేర్పరి. [వక్త్రుఁడు.
పంచముఖుఁడు. సం. శివుఁడు. రూ.పంచ
పంచలక్షణము. సం పురాణము. (పంచలక్షణములు—సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరము, వంశానుచరితము.)
పంచవట్టె. మి. గ్రా. అయిదుపట్టెలు.
పంచవన్నియ. మి. గ్రా. పంచవన్నె.
పంచవన్నె. మి. గ్రా. అయిదురంగులు. విణ ఐదురంగులు గలది. [భేదము.
పంచవన్నెబిరుసులు. మి. బాణసంచులో
పంచశరుఁడు. సం. మన్మథుఁడు.

పంచశాఖము. సం. చెయ్యి, హస్తము.
పంచషములు. సం. బ. ఐదో ఆరో.
పంచసారము. సం. పంచదార.?
పంచాంగము. సం. తిథి వార నక్షత్ర యోగకరణములను తెలియఁజేసెడు జ్యోతిషగ్రంథ భాగము; కూర్మము; అశ్వవిశేషము; ప్రణామ విశేషము.
పంచాంగులము. సం. ఆముదపుఁజెట్టు.
పంచాననుఁడు. సం. శివుఁడు.
పంచామృతము. సం (ఆవుయొక్క) పాలు పెరుఁగు నెయ్యి చక్కెర తేనె యును నైదు.
పంచాయతి. సం న్యాయము తీర్చుటకై మధ్యస్థముగా నేర్పడిన అయిదుగురి కూటమి.
పంచారతి. అళఘూరతి.
పంచాలి. సం. గీత విశేషము.
పంచాశత్తు. సం. స. ఏఁబది.
పంచాశము. సం. విశే. ఏఁబదవది.
పంచాస్యము. సం. సింహము.
పంచాస్యుఁడు. సం. శివుఁడు.
పంచిక. సం. జూదము.
పంచితము. గోమూత్రము.
పంచితిలు(ల్లు). అ. క్రి. గోవు మూత్రము విడుచు.
పంచియ. పంచె; అంగవస్త్రము.
పంచివేఁత. ఒక్కఁడొక్కఁడింతింత యియ్య వలసినదని భాగములు చేసి కొనుట, చందా.
పంచె. ఉత్తరీయము; పురుషుఁడు కట్టు కొనెడి బట్ట; అంగవస్త్రము; వస్త్రము.
పంచె. మూరుక్రింది గోడవద్ది స్థలము.
పంచేకము. అశ్వపశ్చాత్ప్రదేశము; ఏడుము
పంచేపాక. విశే. అధికము; సమీపము.
పంచేకరపాట్లు. బ అత్యధిక దుఃఖములు.
పంచదార. శక్కర.
పంచదారతిండితేజీరౌతు. మన్మథుఁడు.
పంచేపాక } ఇంటి ప్రక్క వంచి కట్టిన
పంచేపాళి } కట్టడము, పంచ
పంచబంగాళము. విశే. అదృశ్యము; దూరము.
పంచాణము. శిల్పము.

పంచాణమువాఁడు. శిల్పి.
పంచాది. పంచ; పంచపాళ, స్తంభముల మీఁదికి దించిన చోపా.
పంచారము అతిశయము; వ్యాపనము.
పంచారించు అ క్రి. వ్యాపించు; అతి శయించు.
పంచు. స.క్రి. ఆజ్ఞాపించు; ఇచ్చు; భాగించు
పంజరము. సం. గవుసెన; శరీరము; శరీ రముయొక్క యెముకల గూఁడు; పంజే రము.
పంజి. కప్పము.
పంజియ. పంజె, బారంగి†.
పంజె. బారంగి†; దారిద్ర్యము; దరిద్రుఁడు విశే. అల్పమైనది.
పంజెతనము. దారిద్ర్యము.
పండే. అవిక;
పండేన. అ.ప్ర. నిగరమైనది.
పంజేరము. పక్షిని పెట్టి పెంచెడు గూఁడు
పంజేళము. పంచాలి.
పంజాయిూ. ఒకదినునుదివటీ.
పంజా. దివటీ; ఒకదినునుదివటీ; విడవలి మొదలగువానికట్టు; విడవలి మొదలగు వాని గంట.
పంజాలకమ్మలు. బ. రత్నములు చెక్కిన కమ్మలు.
పంట. పండుట; కృషి; ఫలము; పండిన సస్యము.
పంటకాఁపు. కృషి(పంట) చేయించువాడు; రెడ్లలో ఒక తెగవాఁడు.
పంటచెలి. భూమి.
పంటపైరుఁదొర. చంద్రుఁడు, ఓషధీశుఁడు
పంటపొలము. పండినపొలము.
పంటరెడ్లు. బ. రెడ్లలో ఒక తెగవారు.
పంటవలఁతి భూమి. రూ. పంటపొలతి.
పంటవలఁతితోడికోడలు లక్ష్మి.
పంటపాల ఉగ్రాణము; కణఁజము.
పంటి. మూతివెడల్పుగలకుండ.
పంటించు అ.క్రి. బాగుచేయు; కడఁబడు.
పంటియ. పంటె.
పంటె } సాలెవాఁడు నూలుచుట్టెడు
పంటెకఱ్ఱ } సాధనవిశేషము. రూ. పంటె కోల.
పంత్రట } చిల్లులుగల అలుఁగులు
పంత్రటకోల } మూఁడు నాలుగుగల కఱ్ఱ.

పం(త్రించు. స.(క్రి. పం(త్రతో (బోదుచు.
పండ. సం. ఉన్న దియున్నట్టు తెలిసెడి బుద్ధి, సమ్యక్ జ్ఞానము.
పండాకు. జీర్ణపత్రము.
పండావారు. బ. జగన్నాథాది క్షేత్రము లందు వసించెడి ఒకజాతి బ్రాహ్మణులు. రూ. పండాలు.
పండించు. స.(క్రి. వంచించు; ఫలింపఁజేయు.
పండితుఁడు. సం. చదువరి; తెలిసినవాడు, సమ్యక్ జ్ఞానముగలవాఁడు
పండినది. విణ. పక్వమయినది.
పండు. ఫలము. అ.(క్రి. ఫలించు; శయనించు. విణ. పండినది.
పండుఁడు. సం. నపుంసకుఁడు, పేడి.
పండుకొను. అ.(క్రి. శయనించు.
పండుగ(గు). ఉత్సవము, సం(క్రాంతి మొ॥; సంతోషము.
పండుచేఁప. మత్స్యవిశేషము, ఝషము.
పండుటాకు పండాకు.
పండురతిబుదంట. శుకము, చిలుక.
పండువ(వు). రూ. పండుగ.
పండువెన్నెల. పూర్ణచం(ద్రిక. [భేదము.
పండెట్టిది. పందెపు కోడిపుంజాలలోని
పండేరము. ధత్తురవిశేషము.
పం(డెండవది. ద్వాదశము.
పం(డెండు. స. ద్వాదశసంఖ్య.
పండ్లపాఁచి. దంతమలము, పుష్పిక.
పండ్లమాను. చేలలో పైరులోని గాదము పోవునట్లు దున్నెడు సాధనవిశేషము.
పండ్లు. బ. ఫలములు; దంతములు.
పండ్లుకొఱుకు. స.(క్రి. కోపలక్షణముగ పళ్ళుచు.
పంతకాఁడు విణ. పోటిచేయువాఁడు; స్పర్ధకలవాఁడు; (ప్రతిజ్ఞకలవాఁడు; పౌరుషముకలవాఁడు.
పంతగించు. అ. (క్రి. పోటిచేయు; (ప్రతిజ్ఞచేయు; విధించు. [షము; విధము.
పంతము. స్పర్ధ, పోటీ; (ప్రతిజ్ఞ; పౌరు
పంతు. మేలిమి. విణ. మేలు.
పంతులు. బ. చదువులయ్యవారు; కొందఱు బ్రాహ్మణులలో గొప్ప యుద్యోగస్థులకు పూజ్యవాచకము.
పంద. విణ. కోఁచ, పిఱికి; సమరభీరుఁడు
పందల. కపాలమునుండి రక్తము కాఱుచున్న తల, అప్పుడే నఱికిన తల.
పంది. సూకరము.
పందికొక్కు. మూషిక, దీర్ఘదేహి.
పందిగడ్డ. పరికెగడ్డ, శృంగాటకము†.
పందిగొరు వేఁటకాని సాధన విశేషము.
పందిపీఁట. గాఁడీ మొదలగు ఎక్కుడు బండ్ల చివరను పందిమూతివలె (మూను మొదలగు వానితోఁ జేసి యమర్చిన ఒక పటకరము.
పందిపోటు. పందీఁటె.
పందిముక్కు. పందిపీఁట. రూ. పందిమూతి.
పందియము. రూ. పందెము.
పందిరి } మండపము, గుంజలు నాటి
పందిలి } మీఁద కొయ్యలు కట్టి తెంకాయాకులు మొదలగువానిని కప్పినది.
పందివల మృగముల వేఁటాడు వలలోభేదము
పందీఁటె. పందిని పొడుచునట్టి యీఁటె.
పందుము. ఖార్యర్థము, పది తూములు.
పందెకాఁడు పందెముపెట్టి కోడి మొదలగు వానిని జగడమునకు విడుచువాఁడు.
పందెనమందుము. పదునెనిమిదితూములు
పందెము. పణము, జూదము మొదలగు వానియందు ఓడెడువాఁడు గెలిచెడు వాని కిచ్చునట్లు పంతమాడి పెట్టెడు ధనాదికము; దాయము; పాచికలు గవ్వలు మొదలగువాని పార్టిక; (ప్రతిజ్ఞ.
పందేరము. ధనాదికము పంచిపెట్టుట.
పందొమ్మందుము. పందొమ్మిదితూములు
పందొమ్మిది. స. ఏకోనవింశతి.
పంపకము. విభాగము, పంచుట; పంపుట, (ప్రేషణము.
పంపర. పంపరపనస†.
పంపరపనస మి. ఫలవృక్షవిశేషము.
పంపించు. స. (క్రి. పంచు, పుచ్చు.
పంపిణి పంచిపెట్టుట, విభాగము.
పంపు. నియోగము, ఆజ్ఞ; ఆజ్ఞాపింపఁబడిన పని; పంపకము; పరిమళ్ళ పరుష; అభిచారము, మారణకర్మము; అద్దెపేరు

నవటాకు, తులామానవిశేషము. స. క్రి. అజ్ఞాపించు; పంపించు.
పంపువడు. అ. క్రి. ఆజ్ఞాపింపఁబడు.
పంపువెట్టు. స. క్రి. ఆజ్ఞాపించు.
పంబ. చర్మవాద్య విశేషము, పణవము.
పంబలవాండ్రు. బ. పంబవాయించెడు వాండ్రు.
పంబిన. అవ్య. భృశార్థకము.
పంబు. జయము; ఎద్దుమీఁద వేసెడు పెద్ద సిద్దె. అ. క్రి. అతిశయించు. [త్రాళ్ళు.
పంబుదాళ్ళు. బ. దేనినేని ఈడ్చికట్టిన
పకడు. హిం. ప్రశస్తమైనది.
పకపక. కిలకిల. రూ. పకాపక.
పకాలి. రూ. పక్కాలి.
పకీయి. హిం. బైరాగి, భిక్షుకుఁడు.
పకిలు. ఏయుటయందగు ధ్వన్యనుకరణము
పకోడి. హిం. భక్ష్యవిశేషము. రూ. పకోడా.
పక్క. దేహాది పార్శ్వము; పక్షము; పరుండుటకై పరచినశయ్య; సహాయము; మాసములో సగము. [పల్లె.
పక్కణము. సం. బోయపల్లె, ఎఱుకు
పక్కణి. బరణి.
పక్కము. మాసార్ధము, శుక్ల(కృష్ణ)పక్షము; పార్శ్వము. విణ. తోడు.
పక్కర. గుఱ్ఱము మొదలగువానిపై వేయబడిన అంగీ. [మయిన; నిండు.
పక్కా. హిం. విణ. పక్వమయిన; సిద్ధ
పక్కాలి. నీళ్లుతెచ్చెడి తోలుసంచి
పక్కి. పక్షి. [విష్ణువు.
పక్కిడాల్వేలుపు. గరుడధ్వజుఁడు,
పక్కిణి. బరణి. [పక్షము.
పక్కియ. పక్కచెట్టు; పార్శ్వము;
పక్కియొడలివాఁడు. కిన్నరుఁడు [రుఁడు
పక్కిరాయఁడు. గరుత్మంతుఁడు, ఖగేశ్వ
పకుక్క. ఎండినపట్టు; నవ్వుట మొదలగు వానియందగు ధ్వన్యనుకరణము; ముదుసలి; ఎండిన మెతుకు.
పకుక్కగొను. స. క్రి. శరీరములోరక్తముగడ్డకట్టుకొనునట్లుచేయు; గాఢముగానాఁటు
పకుక్కన. ద్ర. క్రి. విణ. తటాలున, దబ్బున.

పకెక్క. మత్స్యవిశేషము; పిచులము†.
పకెక్కర. అంగీ; గుఱ్ఱము మొదలగువాని కవచము.
పకెక్కరాలు. అంతఃపురపు కావలికత్తె
పక్త్రిమము. సం. విణ. పండినది; వండఁబడినది. [చేటు మూఁడినది.
పక్వము. సం. విణ. పండినది; వండినది;
పక్షకము. సం. దిడ్డివాకిలి; పక్క.
పక్షచరము. సం. తన కదుపును బాసి యొంటిఁజరించెడి యేనుఁగు.
పక్షచరుఁడు. సం. చంద్రుఁడు.
పక్షతి. సం. పాడ్యమి; పిట్టయొక్క రెక్క మొదలు.
పక్షద్వారము. సం. దిడ్డివాకిలి.
పక్షపాతము. సం. ఒక పక్క కొఱుగుట.
పక్షపాతి. సం. పక్షపాతము గలవాఁడు.
పక్షభాగము. సం. ఏనుఁగుయొక్క పార్శ్వభాగము.
పక్షము. సం. నెలయందు పదియేను దినములు; పిట్ట రెక్క; ప్రక్క; ప్రక్కయిల్లు; పగ; పక్షపాతము; బలము; రాజెక్కెడి యేనుఁగు; ప్రొయ్యియొక్క ముఖభాగము; చెలికాఁడు; సహాయుఁడు; తర్కవిషయ సాధ్యము; అంపగఱి; (కేశ తత్పర్యాయములకు పరమైనచో) సమూహము.
పక్షాంతము. సం. పున్నమ; అమావాస్య.
పక్షి. సం. పిట్ట, పులుఁగు.
పక్షిణి. సం. రెండు పగళ్ళ నడుమ నున్న రాత్రి; ఆఁడుపిట్ట.
పక్షీకరించు. సం. పక్షముంచు.
పక్ష్మము. సం. రెప్ప వెండ్రుక; పక్షి త్రుప్పుడు; నూలు మొ॥వాని సన్నని తునుక; అకరువు.
పక్ష్మలము. సం. విణ. పక్ష్మము గలది.
పక్ష్మలించు. సం. అ. క్రి. రెప్పవేయు.
పగ. శత్రుత్వము; శత్రువు.
పగఁబట్టు, పగగొను } అ. క్రి. విరోధపడు.
పగచేటు. దూషించుట.
పగటిచీఁకు. గ్రుడ్లగూబ, దివాంధము.

పగటిది. విణ. అహ్నాభవము.
పగటిజోతి. సూర్యుఁడు, దినమణి.
పగటివేలుపు } సూర్యుఁడు, దివాకరుఁడు
పగటివేల్పు }
పగటు. ప్రకాశము; లావణ్యము. స. క్రి ప్రకటించు. [ఒకటి.
పగడ. పాచికలమీఁది ఒంటి చుక్క. స
పగడచౌవంచేయదుగులపక్కి. పట్పదము తుమ్మెద. [రుఁడు.
పగడపంటిదొర. విఘ్నేశ్వరుఁడు, ఏకదం
పగడపుజిట్ట. పక్షివిశేషము.
పగడపుతీఁగెలు. బ. ధాన్యవిశేషము.
పగడపురిక్క. ఆర్ద్రానక్షత్రము.
పగడము. ప్రవాళము, మణివిశేషము.
పగడసాల. పాచికలు పారెలు గల సొగటాల పలక; సొగటాల ఆట.
పగతుఁడు. శత్రువు.
పగతురాలు. శత్రురాలు. [వాఁడు.
పగదారి. విణ విరోధము వహించిన
పగదీర్చికొనుట. వైరశుద్ధి.
పగదెంచు. స.క్రి. చంపు.
పగయాఁగుట. వైరశుద్ధి.
పగఱు. బ. శత్రువులు.
పగలింటిదొర. సూర్యుఁడు, అహర్పతి.
పగలు. దినము, అహస్సు. [ధము.
పగలుకానని పుల్గు. గ్రుడ్లగూబ, దివాం
పగలువత్తి. ఒక దినుసు బాణపు సంచు, మతాబు. [కరుఁడు.
పగలుసేయువలంతి. సూర్యుఁడు, దివా
పగలొత్తులు. వా. పగలువత్తులు.
పగవాఁడు. శత్రువు.
పగిడి. కరబూజా†.
పగిది. విధము; కష్పము.
పగిదివోలె. ఇవార్థకముపై ఇవార్థకము.
పగులఁగొట్టు. స.క్రి. పగుల్చు, ఖండించు, ఛేదించు.
పగులఁబాఱు. అ. క్రి. పగులు.
పగులు. చీలిక; బీఁటిక. అ. క్రి. భిన్నమగు; చీలు. [పగుల్చు.
పగులుచు. ప్రే. పగులఁ జేయు. రూ.
పగుల్లువాఱు. అ.క్రి.చీలు;బీఁటికలువాఱు
పగ్గము. ప్రగ్రహము, గుఱ్ఱము మొదలగు వాని కళ్లెము మొదలగు వానియందు తగిల్చి యీడ్చి పట్టెడు త్రాడు; సొరె వాఁడు పశువు నీడ్చి కట్టెడు త్రాడు; తరిత్రాడు; త్రాడు. [భాషించు.
పగ్గించు. అ. క్రి. ప్రజ్ఞావాదము లు
పగ్గియ } ప్రజ్ఞావాదము, ప్రజ్ఞను దెలుపు
పగ్గె } మాట; బడాయి.
పంక్తి. సం. వరుస; ఒక ఛందస్సు; పది.
పచ. సం. పాకము, వంట,
పచంపచ. సం. మ్రాని పసుపు†.
పచనము. సం. పాకము, వండుట.
పచారి. హిం. చిల్లర దినుసులమ్మువాఁడు
పచారు. వా. విహారము.
పచేరము. విహారము. [మగునది.
పచేళిమము. సం. విణ. తనంతట పక్వ
పచ్చి. విణ. తడిగలది; ఉడుకనిది; ఎండనిది; కాలనిది; తేలనిది; మఱుఁగులేనిది ముదురనిది.
పచ్చిక. బాలతృణము, పచ్చికసవు.
పచ్చిదేఱు. అ. క్రి. పచ్చియగు.
పచ్చిపులుసు. కాఁచకుండ మిసుప పిండి, బెల్లము మొ॥ చేర్చి చేసెడి పులుసు.
పచ్చిబియ్యపు మామిడి. నార లేక కండ గల మామిడి†. [చేయని బియ్యము.
పచ్చిబియ్యము. నానఁబ్రాలు; ఉప్పుడు
పచ్చిమాట. మఱుఁగులేని మాట.
పచ్చియము. రూ. పచ్చెము
పచ్చెకాఁడు } విణ. చూచుచుండఁగా దొంగిలించువాఁడు,
పచ్చెపువాఁడు } పశ్యతో హరుఁడు.
పచ్చెము. చూచుచుండఁగా దొంగిలించుట, పశ్యతోహరణము.
పచేరణ. నటన.
పచేరించు. అ. క్రి ప్రవర్తించు. స. క్రి. ప్రకటించు; ప్రసరింపఁజేయు; అంగడియందమ్ముటకు సరకుల నమర్చు; వలపఱచు; బాణాదులను ప్రయోగించు; చాఁచు; పడపు; పసరించు.
పచేరింపు. ప్రసరణము.

పచేరము. అంగడి. [జేయు.
పచేరించు. స. క్రి. నడపు; ప్రసరింపఁ
పచేరు. వా. విహారము.
పచ్చ. హరితవర్ణము, పసరువన్నె; పీత వర్ణము, పసుపువన్నె; గరుడపచ్చ, మర కతమణి; పచ్చని చెట్టు మొనలైనది కర చరణాదులయందు పొడిపించు కొనుట చేత నేర్పడెడు పసరువన్నె రేఖ. విణ. హరితవర్ణము, పసరువన్నె గలది; పీత వర్ణము, పసుపువన్నె గలది.
పచ్చఁబ్రాలు. బ. శోధనాక్షతలు
పచ్చకన్నుల మెకము. సింహము, హర్య క్షము.
పచ్చకప్పురము. చల్లఁదనమును మంచి పరిమళమును గల యొక విధమయిన కర్పూరము.
పచ్చగంబుర. పచ్చకర్పూరము.
పచ్చగన్నేరు. పచ్చ పూవుల గన్నేరు†; ధాన్య విశేషము.
పచ్చగోరంట } కురంటకము†.
పచ్చచేమంతి }
పచ్చజనుము. శణపుష్పి†.
పచ్చజవ్వి. కలుజువ్వి, కపీతనము†.
పచ్చజొన్న. జొన్నలో భేదము.
పచ్చడము. ప్రచ్ఛదము, పఱపు మీఁద పఱచెడు దుప్పటి; వస్త్రము; కట్టు వస్త్రము; అంగవస్త్రము.
పచ్చడి. ఉప్పు కారము వేసి నూఱినది, ఊరుఁబిండి; కూరగాయదినుసులు మొ॥ వానిలో నేదేని ఖండములుచేసి చేసిన వ్యంజన విశేషము; ఖండము [పిచ్చుక
పచ్చతల పిచ్చుక. పీతముండము,బండారు
పచ్చన. పసరువన్నె; పసుపువన్నె.
పచ్చనీరుల్లి. దుర్ద్రుమము†.
పచ్చపచన. మిక్కిలి పచ్చన.
పచ్చపిట్ట } హారీతము, గిజిగాఁడు;
పచ్చపులుఁగు } బండారు పిచ్చుక.
పచ్చపెసలు. బ. ఖండికము†.
పచ్చముపాడు. విణ. మిక్కిలి శూన్యము.
పచ్చయరఁటి. పీతకదళి†; హరితకదళి†.
పచ్చయిరుగుడు. సారిణి†. [స్త్రము.
పచ్చయెన్నువిల్లు. చిగురువిల్లు, పల్లవా
పచ్చఱెక్కలపిట్ట. చిలుక.
పచ్చవలువదారి. పీతాంబరుఁడు, విష్ణువు.
పచ్చవారువపుజోదు హరిదశ్వుఁడు, సూర్యుఁడు; శుకవాహనుఁడు, మన్మ థుఁడు. రూ. పచ్చవార్వపుజోదు.
పచ్చవిలుతుఁడు. మన్మథుఁడు, ఇక్షు ధన్వుఁడు. రూ. పచ్చవిల్తుఁడు.
పచ్చవిల్తునితండ్రి. విష్ణువు, కృష్ణుఁడు.
పచ్చవిల్తుని తల్లి. శ్రీ, లక్ష్మీదేవి.
పచ్చాకు. హరితపత్రిక†.
పజ్జుఁడు సం. శూద్రుఁడు.
పజ ప్రజ, జనము.
పజదొర. బ్రహ్మ, ప్రజాపతి.
పజ్జ. వెనుక; సమీపము.
పటకా. హిం. నడుము బిగించు పట్టె.
పటకారుఁడు. సం. సాలెవాఁడు.
పటచ్చరము సం. ప్రాఁత బట్ట.
పటపట. కదలుట, కొట్టుట, కొఱుకుట, పగలుట లోనగువానియందగు ధ్వన్యను కరణము.
పటమంటపము. సం. డేరా.
పటము. పాము-పడగ. సం. బట్ట; చిత్ర రవు వ్రాయు వస్త్రాదికము; మోఁటి†.
పటలము. సం. ఇంటికప్పు; సమూహము; పరివారము; గ్రంథభాగము; నేత్రరోగ విశేషము; నొసటి బొట్టు; రత్నదోషము
పటలి. సం. సమూహము.
పటవణి. వ్యాపనము.
పటవణించు అ. క్రి. వ్యాపించు.
పటవాసకము. సం. వస్త్రములకు వాసన కట్టెడు బుక్కాము. [ప్రోఁత.
పటహము. సం. తప్పెట; యుద్ధవాద్యపు
పటా. గోనెపట్టము. రూ. పట్టా.
పటాకి. హిం. మందుసామానుజాతి.
పటాణి. గుజ్జము [లలో నొక జాతివారు.
పటాణీలు. బ. పఠానువారు, తురుష్కు
పటాపంచేము. విణ. అగోచరము; చెల్లా చెదరు. బ. కకవికలు, యథాయథలు.

పటాలము. దండు.
పటాసు. మందుసామానుజాతి.
పటిక. పటికారము, రంగద్రవ్యధ, బట్ట చాయను కాపాడునది.
పటికబెల్లము. కలకండ, ఫాణితము.
పటికము.ఒకవిధమగు తెల్లటిరాయి,స్ఫటికము
పటికారము వెలిగారము
పటికిరింత. చలనము
పటితళించు. స. క్రి. చలించు.
పటిమ. సం పటుత్వము.
పటిష్ఠము. సం. విణ. మిక్కిలిపటుత్వము గలది. [చందనవృక్షము.
పటీరము. సం.మంచిగంధము, చందనము;
పటుకాలు రూ. పట్టుకాలు.
పటుకు. పదనైచుటయందగు ధ్వన్యను కరణము. [ణము.
పటుక్కు. తెగుటయందగు ధ్వన్యను కర
పటుతాళించు. స. క్రి అటునిటు బెరుకంగజూచు.
పటుపర్ణి. సం: రెడ్డివారి నానబ్రాలు.†
పటువు. సం. ఇందుప్పు; చేఁతిపొట్ల† విణ చొరవకాఁడు; తెవులు లేనివాఁడు; నేర్పరి; సమర్థుఁడు; బలవంతుఁడు; బలము గలది.
పటుసాలె } పట్టునూలువాఁడు.
పట్టుసాలె }
పటెమంచము. పట్టెమంచము.
పటేలు. గ్రామాధికారి.
పటోలము. సం. చేఁతిపొట్ల†; పొట్ల†.
పటోలి. సం. పొట్ల†. [ము.
పట్ట. వృక్షచర్మము, చెట్టుపట్ట గోనెపట్ట
పట్టకము. సం. తమ్మపడిగము.
పట్టడ. శిల్పశాల,కమ్మరివడ్లంగి మొదలగు వారు పనులు చేయుచోటు.
పట్టణము. సం. పత్తనము, కోటచేతను అగడ్తచేతనుదుర్గమమైన ప్రధాననగరము
పట్టపగలు. కుతపము, మట్టమధ్యాహ్నము
పట్టపుటేనుఁగు. భద్రగజము.
పట్టపుదేవి. మి. ఏలికసాని, పట్టమహిషి.
పట్టపువాఁడు. గాలకాఁడు, తూలి.
పట్టభంగము, సం, సోపానము,
పట్టభద్రుఁడు పందెపు కోడిపుంజులోని భేదము సం. పట్టాభిషిక్తుఁడు.
పట్టమార్పుది పందెపు కోడిపుంజు.
పట్టము. బిరుదు;రాజ్యము;పట్టిసము.సం. రాజ్యాభిషేకకాలమున నొసటఁగట్టెడు పట్టా; పట్టునూలు, చెట్టుబెరడు; (రాజు రైతులకిచ్చెడు)పట్టా;చదుకము;(వ్రణము మొదలగు వానికి కట్టెడు) కట్టు; సన్నకల్లు; పీఁట.
పట్టసారాయి. మద్యవిశేషము.
పట్టా. రాజు రైతులకిచ్చెడు కవులు; పట్టాకత్తి; గోనెపట్టము.
పట్టాకత్తి. దోదమ్మి, రెండువైపుల వాఁడిగల పెద్దకత్తి.
పట్టి. పుత్రుఁడు; పుత్రిక. అప. పంచమీ విభక్తియందు వచ్చెడు ఒకప్రత్యయము; హేతువునందు గుణమందుక్రియయందు వచ్చును. సం. పలక; రాజ్యాభిషేకకాలమునందు నొసటఁగట్టెడుపట్టము; ఎఱ్ఱలొద్దుగు†.
పానము. పానపట్టము సం. ప్రాణము, నిట్టూర్పు; త్రాగుడు; త్రాగుడుగిన్నె; కాపు, రక్షణము; త్రాగెడి జలము మద్యము మొ.
పానలు. బ. సందేహము.
పానపట్టము. లింగపీఠము.
పానసము. వంటయిల్లు.
పానసీఁడు. వంటలవాఁడు.
పానారము. పండుపోఁక.
పానీయము. సం. జలము. విణ త్రాగఁదగినది; కాపదఁగినది.
పానీయశాలిక. సం. చలిపందిలి. [పాన్పు.
పానుపు. మంచము; పఱుపు, శయ్య. రూ.

పాప. బిడ్డ; శిశువు; తారక, కంటి నల్ల గ్రుడ్డులోని ప్రతిఫలనము.
పాపఁడు. బాలుఁడు; బిడ్డఁడు.
పాపచేలి. సం. అగలుసొంటి†.
పాపట. సీమంతము, కేశవీథి; వృక్షవిశేషము
పాపటగుజ్జెలు. బ. పాపటపద్దకు పండ్లవలె నుండునవి. [అనెడి భూషణము.
పాపటచేఱు. పాపటబొట్టు. బ. బిందీలు
పాపటనొగలు. బ. పాపటపద్దకు వేసి కాడిఁకిగట్టినవి.
పాపటపద్ద. పయిరుమీఁద దున్ను సాధనమునకు వేసెడి అడ్డకట్టె.
పాపటపలుగులు. బ. పాపటగుజ్జెలకు నేల గీచుకపోవునట్టు వేయునవి.
పాపటపొన్నులు. బ. పాపటగుజ్జెలకు వేయు పొన్నులు.
పాపటబొట్టు లలాటిక, పాపటకు సరిగా నుదుట వ్రేలెడు చేఱుచుక్క.
పాపటము. గుంటక, పైరుమీఁద గాదము పోవదున్నెడు సాధనము.
పాపటవుచ్చు. ప్రే. దాఁటవిడిచితొలఁగించు
పాపటవోవు. అ. క్రి. దారివిడిచి తొలఁగు
పాపనము. గుంటక.
పాపము. సం. దుష్కృతము విణ దుష్కృతముగలది.
పాపరిండ్లు బ. పాములకిరవులు.
పాపలగనుతావు. ఉపస్థ.
పాపాత్ముఁడు. సం. పాపచిత్తుఁడు.
పాపాలముద్ద. పాపాత్ముడు.
పాపి. సం. విణ. పాపముగలవాఁడు.
పాపిష్ఠి. సం. మిక్కిలి పాపాత్మురాలు.
పాపిష్ఠుఁడు. సం. విణ. మిక్కిలిపాపి.
పాపు. ప్రే. పోఁగొట్టు, పాయఁజేయు; దున్ను. [అధముఁడు.
పాపుఁడు. సం. విణ. పాపి; హింసకుఁడు;
పాపోసు. ముచ్చె.
పాప్మ-ము. సం. పాపము.
పామ-ము. సం. గడ్డి.
పామనుఁడు. సం. విణ. గజ్జిగలవాఁడు.
పామరుఁడు. సం. విణ. తెలియనివాఁడు; నీచుఁడు.

పాము. సర్పము. స. క్రి. ఉద్దు, రాచు.
పాముదొండ. చేఁతిదొండ†.
పాముమేఁత. వాయువు.
పాములనారిగాఁడు. పక్షివిశేషము.
పాములబిడారు. పుట్ట.
పాములమేఁత. వాయువు. [శనుఁడు.
పాములమేఁతరి. గరుత్మంతుఁడు, పన్నగా
పాములవాఁడు. పాములనుబట్టియాడించి జీవించువాఁడు, వ్యాళగ్రాహి, అహితుండికుఁడు.
పాములవేఁటకాఁడు. గరుత్మంతుఁడు.
పాయ. చీలిక; ఒకవదిలోనుండిచీలి పాఱెననది; ఖండము; చర్మము మొదలగువాని ఖండము; మునుము; మున్మ.
పాయఁబాఱు. అ. క్రి. అన్నము మొ॥ పాయు
పాయకట్టు. ఒక ముఖ్యగ్రామముతోఁ జేరిన యుపగ్రామముల సమూహము, జనపదము. [క్రయము లేని రైతు.
పాయకారి. భాగప్రకారము భూస్వాతం
పాయకుఁడు. కాల్బలము; కాల్బలమునకధిపతి
పాయఖానా. హిం మఱుగుదొడ్డి.
పాయగిలు(ల్లు). అ క్రి. తొలఁగు.
పాయగొమ్మ. పంగలకొమ్మ.
పాయపోసు. ముచ్చె. [కాలము.
పాయము. ఈడు; యౌవనము; జీవిత
పాయవట్టము. కాలియందె.
పాయవడు. అ. క్రి. చీలు; తొలఁగు; దాఁటవిడిచి తొలఁగు; వెలివడు.
పాయవాఱు. అ. క్రి. తొలఁగు.
పాయసము. సం. పాసెము, పరమాన్నము; దేవదారుబంకతోఁ జేసిన ధూపద్రవ్యము
పాయి. పాలు. సం. త్రాగుఁబోతు.
పాయికుఁడు. సం. కాలిబంటు.
పాయిఖానా. పాయఖానా.
పాయు. అ. క్రి. తొలఁగు; చిక్కుడలు; పక్వపదార్థము కాలాతిక్రమణముచే మెత్తబడి చెడు. స. క్రి. విడుచు.
పాయువు. సం. ముడ్డి, గుదస్థానము.
పాయ్యము. సం. పరిమాణము, త్రాగు మొ॥ జలము; త్రాగుట. విణ. నిందింపదగినది.

పారంగతుఁడు. సం. విణ. ఉత్తీర్ణుఁడు, గట్టెక్కినవాఁడు, కృతార్థుఁడు.
పారంపరి. సం. పారంపర్యము.
పారంపర్యము. సం. పుత్రశిష్యపరంపర. విణ. పరంపగానుండి వచ్చినది.
పారగుఁడు. సం. విణ. పారంగతుఁడు.
పారడ. రూ. పాలడ.
పారణ–ము. సం. ఉపవసించిన మఱు వాడు విహితకాలమునచేయు భోజనము.
పారతంత్ర్యము సం. పరాధీనత, ఒకరికి లోఁబడియుండుట. [మైఁది
పారత్రికము సం. విణ. పరలోకసంబంధ
పారదము సం పాదరసము. రూ. పారతము
పారదారికుఁడు. సం. పరదారరతుఁడు, వ్యభిచారి [వ్యభిచారము
పారదార్యము. సం. పరదారిగమనము,
పారదేశికుఁడు సం. విణ. అన్యదేశస్థుఁడు, దారి నడచువాఁడు.
పారమార్థికుఁడు. సం. విణ పరమార్థ బుద్ధి గలవాఁడు; ముఖ్యుఁడు.
పారము. మల్లబంధ విశేషము. సం ఆవలి దరి; సమీపము; అంతము. [మైనది.
పారలౌకికము. సం. విణ. పరలోకసంబంధ
పారవములు. బ. పావురములు.
పారవశ్యము. సం. పరవశత, పరాధీనత.
పారశవుఁడు. సం. పరస్త్రీయందుఁ బుట్టిన వాఁడు; నిషాదుఁడు.
పారశీకము. సం. 56 దేశములలోనొకటి; ఆ దేశమునందు బుట్టిన గుఱ్ఱము.
పారశ్వధికుఁడు. సం. గండగొడ్డలి యాయుధముగాఁ గలవాఁడు. రూ. పారశ్వధుఁడు.
పారసి. పారసీకదేశపు భాష. విణ. పారసీక దేశమునందు గలిగినది.
పారస్త్రైణేయుఁడు సం. పరస్త్రీయందుఁ బుట్టినవాఁడు.
పారా. హిం. కావలి. రూ. పహరా.
పారాణి. పాదములకుఁ జేయు కుంకుమాద్య లంకారము.
పారాణించు. స. క్రి. కుంకుమము మొద లగు వానితోఁ బాదముల నలంకరించు.
పారాయణము. సం. ఆవలితీరము జేరుట; సంపూర్ణముగా వేదాదుల అధ్యయనము చేయుట; మొత్తము. [తుమికి†.
పారావతము. సం పావురము; కోఁతి
పారావతాంఘ్రి. సం. మాలెరు.†
పారావారము. సం. ఈవలావలిదరులు; సముద్రము. [సంన్యాసి.
పారాశరి. వేదవ్యాసుఁడు; శుకుఁడు;
పారాశర్యుఁడు. సం. వ్యాసుఁడు రూ. పారాశరుఁడు.
పారి. తెడవ; మన్ను. సం. గిండి; ఏనుఁగు కాలి గొలుసు; మల్లచిప్ప; నీరుప్రబ్బ†; పాలుపిదుకుపాత్రము.
పారిక. దాసురాలు.
పారికాంక్షి సం. ముని; కృచ్ఛ్రచాంద్రా యణాది వ్రతశీలుఁడు.
పారికాఁపు. పరిచరుఁడు. [మండగోడ.
పారిగోడ ప్రహరిగోడ, ఆవరణముచుట్టు
పారిజాతము. సం. ఒక దేవతావృక్షము; కల్పవృక్షము. బ. ధాన్యవిశేషము.
పారిణి. సం. పచ్చయిరుగుడు†.
పారితథ్య. సం. జడబిల్ల; సిగపువ్వు.
పారితోషికము. సం. పసదనము, బహు మానము.
పారిప్లవము. సం. విణ. చలించునది.
పారిభద్రము. సం. దేవదారువు†; పర శము†; వేము†; పారిజాతము; బాడిద†.
పారిభావ్యము. సం. చెంగల్వకోష్టు†.
పారియాత్రకము. సం. ఒకానొకకొండ.
పారివాఁడు. పరిచరుఁడు.
పారివేఁట. పారివేఁట. [సభ్యుఁడు.
పారిషదుఁడు. సం. శివానుచరుఁడు;
పారిషద్యుఁడు. సం. సభాయోగ్యుఁడు.
పారిహారికుఁడు. సం. విణ. పరిహారము చేయువాఁడు. [మకుట.
పారిహార్యము. సం. సూడిగము; పరిహార
పారీంద్రము. సం. పెనుబాము; సింహము.
పారీఖత్తు హిం. విభాగపత్రము.
పారీణుఁడు. సం. విణ. పారంగతుఁడు.
పారు. అ క్రి. పరుగెత్తు; పాచేనముచేయు; పక్షుల గతివిశేషము.
పారుకాడు. అ. క్రి. పరుగెత్తు.

పారుడు పాచేకము, ద్రవములవిసర్జనము.
పారుపత్తెకాఁడు. విశ. అధికారి; పారుపత్తెముగలవాఁడు.
పారుపత్తెము. దొరతనమువారికీయవలసిన ధనమును ప్రజలవలన రాఁబట్టెడి యధికారము; అధికారము.
పారువ. జాడ.
పారువచూచు. స.క్రి. చక్కఁగాఁజూచు.
పారువము
పారువాయ } పావురము.
పారుష్యము. సం. కాఠిన్యము; పరుసఁదనపుమాట. [ఈఁదు†.
పారేవతము. సం. ఒకదినుసు ఎఱ్ఱకిత్తలి†;
పార్తెంచు. అ. క్రి. రూ. పాఱుతెంచు
పార్థక్యము.సం.పృథగ్భావము,వేర్పాటు.
పార్థివ. సం. ఒక సంవత్సరము.
పార్థివము. సం.శరీరము; భూమివికారము
పార్థివుఁడు. సం. రాజు. [త్రువు.
పార్థుఁడు. సం. అర్జునుఁడు; రాజు; మద్దిము
పార్పత్తెము. పారుపత్తెము.
పార్వెతు. ధీయవు, పంద.
పార్వణము. సం. మృగవిశేషము. విశ. పర్వకాలమున విధింపఁబడిన శ్రాద్ధాది కర్మ.
పార్వతి. సం. హైమవతి; గౌరి; ద్రౌపది, ఒక గోపిక; అందుగు†; పాలకూర†
పార్వతీనందనుఁడు. సం.కుమారస్వామి.
పార్వతేయము. సం. ప్రొద్దుతిరుగుడు† విశ. పర్వతమునందు పుట్టినది.
పార్వము. పావురము.
పార్శ్వము. సం. గృహగ్రామాదిసమీప ప్రదేశము; ప్రక్క; ప్రక్కయెముకలు.
పార్షదుఁడు. సం. శివానుచరుఁడు, సభ్యుఁడు.
పార్ష్ణి. సం. కాలిమడమ; దండ వెనుక; వెనుక; పిచ్చిది; గెలువఁదలఁపు.
పార్ష్ణిగ్రాహుఁడు. సం.దండెత్తిపోవు రాజునకు వెనుకదిక్కున నుండు శత్రువు.
పార్ష్ణిత్ర. సం. ముచ్చె. [చుండెడి సేన.
పార్ష్ణిత్రము. సం. వెంటనుండి రక్షించు

పార్సి. పారసీభాష. [త్రము.
పాఱి. త్రవ్వనట్టి యొకసాధనము, ఖని
పాఱఁజూచు. స. క్రి. దృష్టినిగిడ్చిచూచు.
పాఱఁదోలు. స. క్రి. తఱుము.
పాఱఁబోఁతు. పాఱఁబోయుట.
పాఱఁబోయు. స. క్రి. కుమ్మరించు.
పాఱనాడు. అ క్రి. పోనాడు.
పాఱమ్ము
పాఱవాతమ్ము
పాఱవాతియమ్ము } పాఱయొక్క వాదరవంటి వాదరగల బాణము.
పాఱవేయు.
పాఱవైచు } స. క్రి. విసరివేయు; వదలవిడుచు.
పాఱాడు అ. క్రి. పాఱు.
పాఱిపోవుట. పలాయనము.
పాఱు. అ.క్రి. ధావనమొనర్చు, పరుగెత్తు; ప్రవహించు; ప్రసరించు.
పాఱుఁడు. బ్రాహ్మణుఁడు.
పాఱుఁబోతు. విశ. పిఱికి.
పాఱుపక్క. బ్రాహ్మణస్త్రీ.
పాఱుటసుర. మి. బ్రహ్మరాక్షసుఁడు.
పాఱుటాకులు. బ. ముసలిముత్తైదలకు వారు వస్త్రమునకు మాఱుగా కట్టుకొనెడు యొకదినుసు ఆకులు.
పాఱుడు. ప్రవాహము; పాఱుట.
పాఱుత. బ్రాహ్మణి. [హించు.
పాఱుతెంచు. అ.క్రి. పరుగెత్తివచ్చు; ప్రవ
పాఱునీరు. ప్రవాహోదకము.
పాఱుపోఁగు. దూరదూరముగా పోయు నూలిపోఁగు.
పాఱుపోతు పిఱికివాఁడు.
పాఱులకెకిమిఁడు. బ్రహ్మ.
పాఱువాఁడు. బ్రాహ్మణుఁడు.
పాఱువేఁట. దేవోత్సవవిశేషము.
పాల. చాపము, ఒకపిట్ట; క్షీరిక†. విశ. శ్వేతము; పాటలము.
పాలంకి ఒకకూర†.
పాలంక్య. సం. కుందురువక్కము†.
పాలంక్యము. సం. పాలంకికూర†.
పాలకడలల్లుఁడు. విష్ణువు.
పాలకడలి. క్షీరాబ్ధి.
పాలకడలివెన్న. చంద్రుఁడు.

పాఁకన్ను. ధాన్యవిశేషము.
పాలకాయ. భక్ష్యవిశేషము.
పాలకి (కీ). పల్లకి, పల్యంకిక, శిబిక.
పాలకిబొంగురికర్ర (మేకర్ర). మఘా నక్షత్రము.
పాలకుఁడు సం.విణ. పరిపాలించువాఁడు.
పాలకుప్ప. పయోరాశి, క్షీరోదము.
పాలకూర. జీవంతి, మధుస్రవ†
పాలకొడిస. శ్వేతకుటజము†
పాలకొయ్య. యూపము. యజ్ఞమునందు పశు బంధనార్థమై పాతిన పైపట్టలేని కొయ్య. [నము
పాలగచ్చు. సన్న నున్న పువ్వుఁత, లేప
పాలగరువు. మీఁద ఇసుకగల తొలిపాలు నేల (లేగడి నేల).
పాలగార. పాలగచ్చు.
పాలగుంజె. యూపము.
పాలగుమ్మ. పాలపిట్ట.
పాలగుమ్ముడు. క్షీరవిదారి†.
పాలగొలిమిడి పయస్విని†.
పాలగోకుఁడు. గోఁకి రుత్తిన పాలకుండ లోని యడుగంటు.
పాలఘ్నము. సం. గడ్డికామంచి†.
పాలచేఁప. ఒకదినుసు తెల్లచేఁప.
పాలచేరులు. బ. గజసరము.
పాలచోఱ సముద్రమునసుండి మనుష్యులను భక్షించెడి తెల్లని చోఱ మీను.
పాలటేఁకు. గృహద్రుమము. [శంఖము.
పాలడ. బిడ్డలకు పాలుపోసెడు చిన్న
పాలతుత్తము. ఒకఅంగడి మందుదినుసు, ఖర్పరి.
పాలతేఁకు గృహద్రుమము†.
పాలతో తలయంటు. పాలతోఁ తలయంటి బాసచేయు, ప్రమాణము చేయు.
పాలనము. సం. రక్షణము, పరిపాలించుట
పాలపండ్లు. బ. పుట్టుదంతములు.
పాలపాప. పాలుత్రాగెడు శిశువు, స్తనప
పాలపాపఁడు. స్తనపుఁడు.
పాలపిట్ట. కికీదివి, చాషము.
పాలపూస. తెల్లని గాజుపూస.
పాలబుగ్గలు. బ. పాలంటిన బుగ్గలు.
పాలబుడుత. పాలపాపఁడు.
పాలబుద్ధులు. పాలుత్రాగునాటి బుద్ధులు; చిన్నతనపు బుద్ధి.
పాలమన్ను. ధవళమృత్తిక, సుద్ద.
పాలమీఁగడలు. బ. ధాన్యవిశేషము.
పాలము. సం. కొయ్యపడిగము; మద్దు.
పాలమున్నీటి కూఁతురు. లక్ష్మి, క్షీరసముద్రరాజతనయ. [పతి.
పాలమున్నీటియల్లుఁడు. విష్ణువు, శ్రియః
పాలమున్నీరు. క్షీరసముద్రము.
పాలలోఁబడినబల్లి. ఒక న్యాయము. (పాల లోఁబడిన బల్లి యటునిటు కొట్టుకలాడుచుండును )
పాలవంటి కులము. నిర్మలమైన వంశము.
పాలవంటి వయసు. అచ్చమైన యౌవనములోనున్న వయస్సు.
పాలవన్నె. పయ్య, పాటలవర్ణము.
పాలవాఁగు. క్షీరాబ్ధి.
పాలవిఱుగుఁడు. విఱిగినపాలు, క్షీరవికృతి
పాలవెల్లి } క్షీరాబ్ధి.
పాలసంద్రము }
పాలసత్రాళ్లు. బ.గుఱ్ఱముకాళ్ళుకట్టుత్రాళ్లు
పాలసుఁడు. రాక్షసుఁడు, పలాశి. విణ. మూర్ఖుఁడు; దుర్జనుఁడు.
పాలసున్నము. పాలగచ్చు. [దుష్టురాలు.
పాలసురాలు. రక్కసి; మూర్ఖురాలు;
పాలాడు. స. క్రి ఖండించు.
పాలానుగు. దుగ్ధతుంబి†. [పాలార్చు.
పాలారుచు. స. క్రి. ఉపేక్షించు. రూ.
పాలావు. పయస్విని, మిగుల పాలిచ్చెడి యావు. [పచ్చనిది.
పాలాశము. సం. ఆకుపచ్చన. విణ. ఆకు
పాలాస్త్రాళ్లు. రూ పాలసత్రాళ్లు.
పాలించు. స క్రి. కాపాడు.
పాలిండ్లు. బ. పయోధరములు, స్త్రీ స్తనములు. రూ. పాలిండులు.
పాలిక. సం. అంకురారోపణ సంస్కారయోగ్యమైన (నవ ధాన్యములు నాటు పోసెడు) శరావవిశేషము; పాలకురాలు
పాలికాఁపు. విణ. భాగస్థుఁడు, ధనికుక్రింద పండించిన పంటలో పాలుపుచ్చుకొను వాఁడు.

పాలిమేట్టము. పాలివాఁడు.
పాలితము. సం. పెద్దటేఁకు†. విణ. రక్షింపఁబడినది. [వాఁడు.
పాలితుఁడు. సం. విణ. పెంచుకొనఁబడిన
పాలిని. సం. నల్లతెగడ†. విణ. పాలించునది.
పాలివాఁడు. జ్ఞాతి; పాలేరువాఁడు. విణ. భాగస్థుఁడు
పాలియ. పాలిక, శరావవిశేషము.
పాలు. భాగము; వంతు; పంటలో రైతు వంతు వచ్చినభాగము; వశము; పక్షము; విషయము; సమీపము; గవాదులక్షీరము; జెముడు మర్రి మొదలగు చెట్లయందుఁ గలిగెడు తెల్లనిరసము. అ.క్రి. తెల్లబాఱు.
పాలుగొను. స. క్రి. పంచుకొను. రూ. పాల్గొను.
పాలుడు. పాండురోగము.
పాలునీరును వేఱుచేయుపక్కి. హంస.
పాలుపడు. అ.క్రి. పూనుకొను; స్వాధీనమగు
పాలుపుచ్చు. ప్రే. విభాగించు; నిర్ణయించు
పాలుపుచ్చుట. భాగాహారము.
పాలుపోవు. అ.క్రి. విభక్తమగు; నిర్ణీతమగు.
పాలుబాన. ఉభయరాసియైన అంబారములో కాఁపువానికి చేరవలసిన వర్తన ధాన్యము. [కక్కుతితి.
పాలుమాలిక. ప్రాలుమాలిక, బద్ధకము
పాలుమాలు. అ.క్రి. రూ. ప్రాలుమాలు.
పాలువెట్టు. స.క్రి. భాగించు; నిర్ణయించు
పాలెగాఁడు. చిన్న జమీన్దారుఁడు.
పాలెము. గొల్లపల్లె; ప్రధానగ్రామసమీపమందుండెడి చిన్న పల్లె.
పాలెలు. బ. బిల్లల మొలత్రాటియందలి వెండిబంగారముల బిల్లలు.
పాలేరు. మేఁడిపాలికి దున్నెడు మడఁక; పాలేరువాఁడు. [మడకవాఁడు.
పాలేరువాఁడు. విణ. మేఁడిపాలికిదున్నెడు
పాలేఱు. క్షీరనది; క్షీరాబ్ధి.
పాల్కడలి. రూ. పాలకడలి.
పాల్కడలికాన్పు. కామధేనువు.
పాల్కడలిపట్టి. చంద్రుఁడు.
పాల్గొను. స. క్రి. రూ. పాలుగొను.

పాల్పడు. అ.క్రి. పాలుపడు; అభిముఖముగా సిద్ధమగు.
పాల్మాలిక. రూ. పాలుమాలిక.
పాల్మాలు అ. క్రి. రూ. పాలుమాలు.
పావంచె. మెట్టు, సోపానము. రూ. పావంచా.
పావకము. సం. చిత్రమూలము†; జీడి†; సెల్లి†.
పావకుఁడు. సం. అగ్నిహోత్రుఁడు; సూర్యుఁడు; మంచినడవడికలవాఁడు. విణ. పవిత్రము చేయువాఁడు.
పావకోళ్లు. బ. కోయ్యతో చేసిన పాదరక్షలు, పాదుకలు.
పావటీలు. బ. మెట్లు.
పావడ. స్త్రీలు మొలకుఁ గట్టుకొనెడు వస్త్రవిశేషము; ధౌతవస్త్రము; వస్త్రము.
పావడము కానుక.
పావనము. సం. సాంతపనాదివ్రతము; జలము; గోమయము; రుద్రాక్షము; అందుగుబంకతోఁ జేసిన ధూపద్రవ్యము; పచ్చ గుంటగలిజేరు†. విణ. పవిత్రము; పవిత్రముచేయునది.
పావని. సం. ఆవు; గంగ; తులసి†; భీముఁడు; హనుమంతుఁడు. విణ. పవిత్రురాలు; పవిత్రము చేయుస్త్రీ.
పావనుఁడు. సం. పవిత్రుఁడు; పవిత్రము చేయువాఁడు.
పావలి. చిన్నజాతిగోరికూరాకు, విచిల్లిక†
పావలు. బ. పావకోళ్లు.
పావళము. పక్షిభేదము.
పావాదము రూ. పవాదము.
పావాలు. బ. రూ. పాగాలు.
పావి. పాపి.
పావిలి. పావలి†. [నాలుగవ వంతు.
పావు. పాదము, నాలవభాగము; వరాలో
పావుకోళ్లు. వా. బ. అడిగఱ్ఱలు.
పావుపావులు. మల్లవిద్యాభేదము.
పావురవుఁబలుకు. కూకిపలుకు.
పావురము. పావురాయి, పారావతము.
పావురాపలుక్కు. కూకిపలుక్కు.
పావురాయి. పావురము.

పురాలు. బ. పావురములు.
పులా. పాదరూప్యకము, రూపాయిలో నాల్గవభాగము. [నాల్గవభాగము.
పుసేరు. అఱు తులములు; సేరులో
పాశకము. సం. పాచిక.
పాశము. సం. త్రాడు; కేశ శబ్దపర్యాయములకు పరమైనచో వానిసమూహము; కర్ణ శబ్దపూర్వకమైనప్పుడు సుకర్ణము; ఛత్రి పూర్వకమైనప్పుడు కుత్సితచ్ఛత్రము.
పాశి. సం. వరుణుడు; యముడు; వ్యాధుడు. విణ. పాశధరుడు.
పాశుపతము. సం. విణ. పశుపతి యధిదైవతముగాఁగల అస్త్రము హవిస్సు మొ॥; పశుపతిమతము; ఒకపువ్వు. ఒక దర్శనము.
పాశుపతుఁడు సం. విణ. శైవుడు.
పాశుపాల్యము. సం. గవాశ్వాదిరక్షణవృత్తి
పాశ్చాత్యుఁడు. సం. విణ. పడమటివాఁడు; వెనుకటివాఁడు; వెనుకఁబుట్టినవాఁడు.
పాశ్య. సం. పాశముల సమూహము, త్రాళ్ళు
పాషండము. సం. ఒక మతము.
పాషండి. సం. } వేదబాహ్యుఁడు. రూ.
పాషండుఁడు } పాఖండుఁడు, పాఖండి.
పాషాణదారకుఁడు. సం. కాసీఁడు, ఱాయి తొలుచు పనివాఁడు. [యులి.
పాషాణదారణము. సం. టంకము, కాసె
పాషాణము. సం. ఱాయి.
పానంగు } శాలిధాన్యవిశేషము.
పానఁగు }
పాననము. విరేచనములగుట.
పాసిక. రూ. పాచిక.
పాసియము } పాయసము, క్షీరాన్నము.
పాసెము }
పాళ. పోఁక మొదలగువానికప్పుడుతోడి పూగుత్తి, కుహళి.
పాళము. విధము; సమయము; బంగారు మొదలగువాని కడ్డీ; కొలఁది.
పాళా. బంగారు మొదలగువాని కడ్డీ.
పాళి. పాళె; సారెలపోఁత; కలముచివరనుండు వ్రాతసాధనము. సం. అంచు; గుఱుతు; చోటు; వరుస; చెవికమ్మి; కొండవైత్తము; మీసములుఁగల ఆఁడుది; పేను; తొడ; ? ప్రదేశము ?
పాళియ. పాళె.
పాళియము. పాళెము.
పాళీ. కలముపాళీ, పాళె. బ జాదము.
పాళె. జాదమూడెడు పలక.
పాళెంబుదిగు. అ. క్రి. దండు విడియు.
పాళెగాఁడు. పాళెముపట్టుదొర.
పాళెము. కావలి; పాళెగానిపట్టణము; చిన్నపట్టణము; దండు; దండువిడియు చోటు. [విడిసిన స్థలము.
పాళెముపట్టు. పాళెగానిరాజ్యము,దండు

## పి

పింగ. సం. పార్వతి; గోరోజనము; ఇంగువ; కాఁడ.
పింగము. సం. కురువేరు; గోరోజనపు వన్నె; ఆ వన్నెగలది.
పింగలి. విణ. వెనుకటిది; వెనుకటివాఁడు
పింగలించు. అతిశయపుమాటలాడు.
పింగళ. సం. దక్షిణపుదిక్కునందలి ఆఁడేనుఁగు; ఒకనాడి; పైఁడికంటి,ఒక వేశ్య; ఒక సంవత్సరము.
పింగళము. సం. కోఁతి; ఒకపాము; ముంగిస; ఒకనిధి, గోరోజనమువంటివన్నె. విణ. ఆ వన్నెగలది.
పింగళి. ఒక వన్నెగల కోడిపుంజు.
పింగళుఁడు. సం. సూర్యునిప్రక్కనుండువారిలో నొకఁడు; అగ్ని; శివుఁడు.
పింగాణి. ఒకదినుసు తెల్ల మట్టిపాత్రము.
పించియము } నెమిలిపురి.
పించెము. }
పించెము. మదము, గర్వము.
పించె. కఠారి విశేషము.
పించెమన్నిగొను. స. క్రి. చంపు.
పించను. ఇం. చిరకాలము పని చేసినందుకై యిచ్చు మనవర్తి.
పించము. సం. నెమిలిపురి; శ్రీకృష్ణుని శిరోభూషణము.
పింజ. సం. హింస; దూది; పసుపు.

పింజనము. సం. దూదేకు విల్లు.
పింజము. సం. బలము; హింస. విణ కలఁత బాతినది.
పింజరము. సం. బంగారు; బోను; రక్త పింజర; అస్థిపంజరము; హరిదళము; ఎఱుపు మించిన పసుపువన్నె. విణ. ఆ వన్నెగలది.
పింజలము. సం. దర్భ; హరిదళము; పసుపువన్నె; మిక్కిలి కలఁతపాతిన సేన
పింజించు. స. క్రి. పింజెపోయు; నీళ్లు చిలుకరిలఁజిమ్ము.
పింజిక. సం. నూలిచుట్ట.
పింజూషము. సం. గులిమి.
పింజె. కచ్ఛభేదము; ముందు చెక్కుకొనెడి వస్త్రపుకుచ్చె; వెనుకఁజెక్కుకొనుదోవతికొంగు; కుచ్చిళ్లు.
పింజె. దూదేకువిల్లు; బాణపుంఖము.
పింజెకొండ. పింజ.
పింజెనగ్రోవి. చిన్నగ్రోవి. [తుచ్ఛరాలు
పింజారి. దూదేకువాఁడు; తుచ్ఛుఁడు;
పింఠ. సం. విటజన సమాశ్రయము.?
పిండపుష్పము. సం. తామరపూవు; అశోకపుఁబువ్వు; దాసనపుఁబువ్వు; నందివర్ధనపుఁబువ్వు; మెట్టనూయి.?
పిండము. సం. బ్రదుకుఁదెరువు; ఇనుము; పితృదేవతలకిచ్చెడిఅన్నపుముద్ద; శరీరము శరీరమునందుఏకదేశము; గృహమునందు ఏకదేశము; చెండు; గజకుంభము; బోళము, బలము; దట్టము; చిల్లముద్ద; దాసనపుఁబువ్వు; కవళము; ముద్ద; కడుపులోని పిండము; సమూహము.
పిండలి. ముద్ద.
పిండాభ్రము. సం. వానతూర.
పిండాలువు. సం. చారకంద†.
పిండి. పిష్టము, పొడి. సం. సమూహము; మంగ†; సార†; పిండము; పిండఖర్జూరము
పిండిక. సం. బంటికంటి నడిమితూము; పిక్కయందలిమాంసము; వేదిక, దేవతావిగ్రహాదులను ప్రతిష్ఠించెడి పీఠస్థానము.
పిండికూడు. సంకటి.
పిండికూర. ఒకదినుసుకూరాకు†.
పిండికొండ. కొండపిండి†.
పిండితము సం. అందుగుబంకతోఁజేసిన ధూపద్రవ్యము. విణ దట్టము; గుణింపఁబడినది; ఎంచఁబడినది; చేర్పఁబడినది.
పిండిదొండ తుర్యతుండి†.
పిండివీచు. మర్దనము.?
పిండిపోఁకలు. బ. గుడపిండములు.
పిండిబండ-దుబ్బు పాషాణభేది†.
పిండిమిరియము. పలుచగా వండిన వ్యంజనవిశేషము.
పిండిలము. వంతెన.
పిండివంట. పిష్టకము. (అప్పము మొదలగు అపూపము, చక్కిలము మొదలగు భక్ష్యము
పిండివడియము. పిండితోఁజేసినవడియము
పిండివించు. అ. క్రి. పొడిపొడిగాఁజేయు.
పిండీకృతము. సం. విణ. ముద్దగాఁజేయఁబడినది.
పిండీతకము. సం. మంగ†; మరువము†.
పిండు. గుంపు. స. క్రి. పాలుపిదుకు; రసముపిడుచు సం. చెండు.
పిండుకొను, పిండుగట్టు } అ. క్రి. గుంపుగూడు.
పిందియ, పిందె } రత్నాలపోఁగులు మొదలగు వానియందు జవచుట్టుచేర్పఁబడెడు తదవయవవిశేషము; నవకళాటువు, కాయయగుటకు ముందటిది.
పింపిణి. స్త్రీల వేణీవిశేషము.
పింపినలాడు. అ. క్రి. పింపిళ్లుగూయు.
పింపిసలు. బ. పింపిళ్లు.
పింపిళులు. బ. పెదవిమీఁదుగా నొకవిధమైన ధ్వనికలిగించుచు నర్తించెడి బాలికాక్రీడా విశేషము.
పింపిళ్లాడు. అ. క్రి. నర్తించు.
పింపిళ్లు. బ. ఉత్సాహము; నటవిశేషము; గంతులు; పింపిళులు.
పింపిళ్లుగూయు. అ. క్రి. బాలకులు బాలికలును పెదవిమీఁదుగానొకవిధమైన ధ్వని కలిగించుచు నర్తించు; నర్తించు.
పికపికలు. బ. విణ. చెల్లాచెదరు.
పికము. సం. కోయిల.
పికవర్ధనము. సం. కాకి.

పికిలి. పక్షివిశేషము.
పికిలిపువ్వు. పికిలిపిట్టతోఁక క్రింది ఱెక్క
పిక్క. జంఘ; స్పృక్క, ఒకానొకచెట్టు
పిక్కటిలు(ల్లు). అ. క్రి. నిండు; అతిశయించు; వ్యాపించు; పిగులు; వర్ధిల్లు.
పిక్కారు. దాళువా పంట.
పిక్కిలి. పికిలిపిట్ట.
పిక్కు. కపటము, వంచన; మర్మము, క్రొత్తబట్ట మడతలో నున్న తక్కువ చెంగు. అ. క్రి. వెఱుదీయు స. క్రి. దగాచేయు, వంచించు.
పిక్కుమెకము. వంచకము, నక్క.
పిగిలి. పిగిలిపిట్ట. [ముందుండు కుచ్చు.
పిగిలికుచ్చు. పిగిలిపిట్టయొక్క పృష్ఠభాగ
పిగిలిపిట్ట. పిగిలి. [బిరువుచే చినుఁగు.
పిగులు. అ. క్రి. వస్త్రము మొదలగునవి
పిచండము. సం. కడుపు, పశువు. [వాఁడు
పిచండిలుఁడు. సం. విణ. పెద్దకడుపు
పిచిండము సం. కడుపు; పశువు-అవయవము.
పిచిండిలుఁడు. సం. బొజ్జగలవాఁడు.
పిచుమందము } సం. వేము, వేఁపచెట్టు.
పిచుమర్దము }
పిచులము. సం. నీరుకాకి; గన్నేరు†; పక్కి†; దూది. [ఒక రాక్షసుఁడు.
పిచువు. సం. దూది; కుష్ఠభేదము; మాద;
పిచ్ఛలము. సం. సత్తు; తగరము; సీసము; కంటితెవులు.
పిచ్చి. ఉన్మాదము, వెఱ్ఱి.
పిచ్చిక. ఊరబిచ్చిక, చటకము.
పిచ్చికకుంటు } అనూరుఁడు. విణ. పంగువు, కాళ్లులేనివాఁడు
పిచ్చికుంటు. }
పిచ్చిలు } అ. క్రి. చిప్పిలు, ఉప్పొంగు.
పిచ్చిల్లు }
పిచ్చివాఁడు. విణ. ఉన్మత్తుఁడు, వెఱ్ఱివాఁడు
పిచ్చె. పిచ్చు, చింతవిత్తు.
పిచ్చె. ఉన్మాదము విణ. హీనము.
పిచ్చెపట్టు. ఉద్భత్యము.
పిచ్చెపెసలు. బ. ఒకదినుసుపెసలు.
పిచ్చెలించు. అ. క్రి. అతిశయించు; భయపడు. స. క్రి. ప్రశంసించు.

పిచ్చు. చింతవిత్తు; జంతువులకడుపులోని పిత్తకోశము.
పిచ్చుక. పిచ్చిక, చటకము.
పిచ్చుకకాలు. తృణవిశేషము, పర్పటము.
పిచ్చుకకుంటు. } రూ. పిచ్చికకుంటు.
పిచ్చుకుంటు. }
పిచ్చుకకొళ్ళు. బ. ధాన్యవిశేషము.
పిచ్చుగుంట. కుంటి, ఖంజుఁడు.
పిచ్చుగుంటివాఁడు. బ. కమ్మవారిని అడిగికొని జీవించువాఁడు.
పిచ్ఛ. సం. అంఁటి; ఒఱ; గుఱ్ఱపుకాలిపుండు; గుంపు; పోఁక; పాముయొక్క జొల్లు; బూరుగుబంక; వరుస; గంజి మీఁదిమీఁగడ.
పిచ్ఛందకము. సం. రాజగృహరచన.
పిచ్ఛము. సం. నెమలిపురి; సిగ; తోఁక.
పిచ్ఛిల. సం. ఇరుగుడు†; బూరుగు†.
పిచ్ఛిలము. సం. విణ; రసవంతమైనది; పేరినది; మీఁగడకట్టినది.
పిటకము. సం. చిన్నపెట్టె; చిన్నగంప; చెమటపొక్కు; కురుపు.
పిటము. సం. గంప.
పిట్ట. పులుఁగు, పక్షి.
పిట్టపిడుగు. క్రి. విణ. అనివార్యము.
పిట్టబాణములు. బాణసంచులోనిభేదము.
పిట్టు. వానెనమీఁద ఉడుకఁబెట్టినపిండి.
పిఠరము. సం. కవ్వపుకోల; ముస్తె†; వంటకుండ.
పిఠరి. సం. కుండ, [చరము.
పిడక. వా. పిడుక, ఏరుపిడక; ఒక జల
పిడకమొసలి. శిశుమారము.
పిడచ. వా. పిడుచ.
పిడచపోఁత. అలంకుఁజొట్ట.
పిడత. వా. పిడుత.
పిడప. పిడిచినబట్ట. [అఁడుమృగము.
పిడి. పిడికిలి, ముష్టి; త్సరువు, కత్తిపిడి;
పిడికట్టు } వింటినడుము.
పిడికిటికట్టు }
పిడికిలి. గుప్పిలి, ముడువఁబడిన వ్రేళ్లుగల చేయి, ముష్టి.
పిడికిలించు. స. క్రి. పిడికిటఁబట్టు.

పిడికిలింత. వతి. [గల తండులాదికము.
పిడికెఁడు. గుప్పెఁడు, ముష్టిపరిమాణము
పిడికోల. నాఁగేలు మొదలగువాని మేఁడి.
పిడిగంట. నిడుపు పిడిగలగంట.
పిడిగుద్దులు. బ. బాలక్రీడా విశేషము; పిడికిటిపోట్లు, ముష్టిఘాతములు.
పిడిగొట్టు. స. క్రి. ఎద్దువట్టలుగొట్టు.
పిడిమూర. ముడువఁబడిన వ్రేళ్ళు గల మూర, రత్ని.
పిడియము. బాఁకు.
పిడియేనుఁగు. ఆఁడేనుగు, హస్తిని.
పిడివాటు పనకట్టలను చేతికోలఁది ఏత్తి గింజలు రాలఁగొట్టుట; ఒడంబడిక.
పిడివాదము. మూర్ఖవాదము.
పిడివేయు. అ.క్రి.కత్తులకు పిడితయారుచేసి అమర్చు; పనులకటిలో చేయిడి త్రిప్పు
పిడిసాన. ఆస్ఫోటని, వడ్లవాఁడు కొయ్యలకుఁగాని ఔళ్లపనివాఁడు రత్నములకుఁగాని రంధ్రములు వేసెడిసాధనము.
పిడుఁజే } పసువుల దేహమందు చేరి రక్త
పిడుఁదు } ముపీల్చెడు ఒక పురుగు;
పిడుక. పిసికి పిడుచగాచేసి తట్టి ఎండఁబెట్టిన పేఁడ, కరీషము.
పిడుకమొనలి. శిశుమార భేదము.
పిడుగు. అశని.
పిడుగుకైదువు. వజ్రాయుధము. [శము.
పిడుచే. అన్నము మొదలగువానిముద్ద,కబ
పిడుచేపాఁత. అలుకుచుట్ట, అలుకుగుడ్డ.
పిడుచే.స.క్రి.రసము మొద.వానిని పిండు.
పిడుత. మిక్కిలిచిన్నకుండ. [పఁజేయు.
పిడువరించే. అ. క్రి పిడుగువలె ఘోషిం
పిడెము. పిడియము, బాఁకు.
పిడ్గు. పిడుగు.
పిణ్యాకము. సం. తెలికపిండి; ఇంగువ; చిల్లమడ్డి; కుంకుమపువ్వు.
పిత. సం. తండ్రి. (తండ్రులైదుగురు-కన్నవాఁడు, వడుగుచేసినవాఁడు, చదువు చెప్పినవాఁడు, అన్నముపెట్టినవాఁడు, వెఱపుదీర్చి కాపాడినవాఁడు.)
పితర. తండ్రి.
పితరదొర. యముఁడు, పితృపతి.
పితరుఁడు. తండ్రి. బ. మృతిపొందిన పితృవర్గమువారు, పితృదేవతలు.
పితరులచుక్క. మఘానక్షత్రము.
పితరులదణి } యముఁడు, పితృపతి.
పితరులఱేఁడు }
పితరులు. బ. పితాళ్లు
పితలబుట్టించినదొర. బ్రహ్మ.
పితలాటము. మోసము రూ.పితలాటకము.
పితామహి. సం. తండ్రితల్లి, నాయనమ్మ.
పితామహుఁడు. సం.తండ్రితండ్రి;బ్రహ్మ.
పితాళ్లు. బ. పితరులు.
పితుకు. స. క్రి. పాలుపిండు. [కుట్ర.
పితూరి హిం.రాజద్రోహము;కలహము;
పితృతిథి. సం. అమావాస్య.
పితృపతి. సం. యముఁడు.
పితృప్రసువు. సం. సాయంసంధ్య.
పితృయజ్ఞము. సం. పితృతర్పణము.
పితృవనము. సం. స్మశానము.
పితృవ్యుఁడు. సం. పినతండ్రి; పెదతండ్రి.
పిత్తము. సం. ధాతువిశేషము, పైత్యము.
పిత్తడి ఇత్తడి
పిత్తల. సం. నీరుపిప్పలి.†
పిత్తలము. ఇత్తడి. విణ. పిచ్చగలది.
పిత్తు. అపానవాయువు. అ. క్రి. అపాన వాయువు విడుచు.
పిత్ర్యము. సం. విణ తండ్రినుండిలభించినది;పితృసంబంధి(తీర్థము, శ్రాద్ధము మొ)
పిత్సంతము. సం. పక్షి. విణ. పడఁగోరుచున్నది. [టిది; తక్కువ, నీచము.
పిదప. తరువాత, వెనుక. విణ. వెనుక
పిదపిద విణ. అనుకు; మృదువు.
పిదపిదన. అనుకుఁదనము; మృదుత్వము; విణ. అనుకు; మృదువు.
పిదుకు. స. క్రి. పితుకు. [కప్పుట.
పిధానము. సం. తిరోధానము, మఱుఁగు;
పిన. విణ. పిన్న.
పినగుమ్ముడు. ఓఁకు†. [వ్యుఁడు.
పినతండ్రి. తండ్రితమ్ముడు, (కనిష్ఠ) పితృ
పినతల్లి. తల్లిచెల్లెలు, (కనిష్ఠ) మాతృష్వస
పినద్ధము. సం విణ.కట్టఁబడినది(వస్త్రము); తొడుగఁబడినది. (కవచము)

పినాకము. సం. శివునివిల్లు; త్రిశూలము.
పినాకి. సం. శివుఁడు.
పినాకిని. సం. ఒకనది; ఒకవీణె.
పినుఁగు. పీనుఁగు. విణ. లుబ్ధుఁడు.
పిన్న. బాలకుఁడు. విణ. చిన్న.
పిన్నకక్కెర. కృకణపక్షి.
పిన్నగోరఁట. సహా†.
పిన్నగ్రద్ద. ఆతాయి.
పిన్నజెమ్మి నేలజమ్మి, శమీరము†.
పిన్నటనవ్వు. చిఱునవ్వు.
పిన్నటనాడు. పిన్ననాడు.
పిన్నతనము బాల్యము.
పిన్నతుముకి. కాకితుమికి†.
పిన్నది. చిన్నది.
పిన్నదూలగోవెల. కందూర†.
పిన్ననాడు. బాల్యదశ.
పిన్ననుదురు ఏనుఁగునొసటిబుడిపి.
పిన్నవెల్లి. క్షుద్రాగ్నిమంథము†.
పిన్ననెరేడు. కాకినేరేడు†.
పిన్నపాప. కన్యక.
పిన్నపాఁపర. గోతుంబ†.
పిన్నపాల. చిఱుపాల, క్షీరావి†.
పిన్నములక. నేలములక, కంటకారిక†.
పిన్నముల్లంగి. క్షుద్రమూలకము†.
పిన్నమ్మ. తల్లిచెల్లెలు.
పిన్నయిప్ప. మధూలిక, గౌరీవాసము†.
పిన్నయేలకి. ఉపకుంచిక.
పిన్నయ్య. పినతండ్రి.
పిన్నఱికము. పిన్నతనము.
పిన్నవరగోఁగు. కమలవల్లభ†.
పిన్నవాఁడు. బాలకుఁడు.
పిన్ని. పిన్నమ్మ.
పిపాస. సం. నిరుద్రావనిచ్ఛ, దప్పి.
పిపాసితుఁడు } సం. విణ. దప్పిగొన్న
పిపాసువు } వాఁడు.
పిపీలకము. సం. చీమ.
పిపీలిక. సం. ఆఁడుచీమ.
పిప్పల. సం. పిప్పలి†.
పిప్పలము సం. జలము; బాతు; రావి†.
పిప్పలాశనము. సం. ఏనుఁగు.
పిప్పలి. సం. ఊషణము†; రావి†.
పిప్పళ్లు. సం. ఊషణము.
పిప్పి. రసమంతయు పీల్పఁగామిగినది; నిస్సారమైనది; నలిచి రసము పిండిన ఆకు మొ.
పిప్పిక. సం. పండ్లపాఁచి.
పిప్పిరి. పిప్పి.
పిప్లువు. సం. పుట్టుమచ్చ.
పిమ్మట. మనోవ్యథ. క్రి. అనంతరము, తరువాత; పరోక్షము.
పియ్యి. మలము.
పిర. కానిలో నాలవభాగము.
పిరంగి. సిపాయిలు యుద్ధమప్పుడుమందు గుండువేసి గట్టించి కాల్చెడి యినుప త్రోవి, శతఘ్ని; ఖడ్గము; అరజాట్టు;? అనుమంతిగాఁడు.?
పిరంగిచెక్క. ఏలాపర్ణి.
పిరంగీ. పిరంగి.
పిరంగు. పిరంగి.
పిరి. మెలి; పెంటి; గోనెలు మొదలగు నవి కట్టెడు త్రాడు.
పిరిగొను. అ. క్రి. పెనఁగొను, చుట్టుకొను. స. క్రి. మెలిపెట్టు.
పిరువీఁకు. పీఁకులాట; బాధ.
పిరువీఁకులాడు. అ. క్రి. పెనఁగులాడు,
పిరువీఁకుసేయు. స. క్రి. పీఁకులాడు; బాధించు.
పిర్వీఁకు. రూ. పిరువీఁకు.
పిఱ. రూ. పిర.
పిఱికి. విణ. భీరువు, పంద.
పిఱికికంద. అధైర్యము.
పిఱికిమెకము. లేడి; జింక.
పిఱు. పిఱుఁదుశబ్దముయొక్క లుప్తరూపము
పిఱుఁదు. కొలకు వెనుకటిభాగము, నితంబము; వెనుక.
పిఱుఁదుకొను. స. క్రి. వెంబడించు.
పిఱుతివియు. } అ. క్రి. వెనుదీయు,
పిఱుతివుచు } పరాఙ్ముఖమగు.
పిఱుదీయు }
పిఱుము. పరుషభావము. విణ. పరుషము
పిఱువడు. అ. క్రి. వెనుదీయు; భయపడు.
పిఱువెట్టు. స. క్రి. అనాదరించు.

పిఱువోవు / పిఱునను } అ. క్రి. వెనుదీయు.
పిఱ్ఱ. పిఱుఁదు, శ్రోణి.
పిలక. కందగడ్డలోనగువాని మొలక; కొద్దిగామంచుకొనినజుట్టు; పిలుక.
పిలపిల. మూఁగుటయందును వచ్చుటయందును పోవుటయందును బిక్కిరించుటయందునగు అనుకరణము.
పిలుఁగు. విణ. రూ. పిసుఁగు.
పిలుక. పక్షి మొదలగువానిపిల్ల.
పిలుకు గర్వము.
పిలుకుమారు. అ. క్రి. చచ్చు; నాశమొందు. రూ. పిల్కుమారు.
పిలుకుమార్చు. ప్రే. చంపు; నాశముచేయు.
పిలుకుమాలు. అ. క్రి. చచ్చు; నాశమొందు. రూ. పిల్కుమాలు.
పిలుకుమాలుచు. ప్రే. చంపు; నాశముచేయు. రూ. పిలుకుమాల్చు.
పిలుచు. స. క్రి. ఆహ్వానించు. రూ. పిల్చు.
పిలుపు / పిలుపుడు } పిలుచుట, ఆహ్వానము.
పిల్క. రూ. పిలుక.
పిల్ల. పక్షి మొదలగువానిసంతతి; బాలిక, ఆఁడుపడుచు. విణ. చిన్న. బ. బిడ్డలు.
పిల్లఁగ్రోలు / పిల్లఁగ్రోవి } మురళి.
పిల్లకాయ. బాలుఁడు.
పిల్లగడ్డము. నడుమమాత్రము కొంచెము వెండ్రుకలుగల గడ్డము.
పిల్లగాఁడు. బాలుఁడు.
పిల్లగిఱులు. బ. బాలక్రీడావిశేషము.
పిల్లజుట్టు. బాలుఱ ముందటి సిగ, కాకపక్షము.
పిల్లదీవు. బాలక్రీడావిశేషము.
పిల్లదేవి. బాలక్రీడావిశేషము.
పిల్లనగ్రోలు / పిల్లనగ్రోవి } ఊదుటకనువుగా బెజ్జములు చేసిన వెదురుగొట్టము, మురళి. [రూపకము.
పిల్లనూయి. నూతిలోపలి చిన్న నూయి,
పిల్లపీఁచెర. చల్లగడ్డ, నారాయణి, శతావరి†
పిల్లపెసర, కాకిపెసర, ముద్గపర్ణి†.
పిల్లము. సం. తడికన్ను. విణ. తడికన్నుగలది. [గంతు.
పిల్లమెఱము. తలక్రిందుగా వేసెడుగంతు;
పిల్లవ్రేలు. చిటికెనవ్రేలు.
పిల్లలఁగలిగించువేరు కాను.
పిల్లాఁడి. పిల్లాణి.
పిల్లాకము. సం. పక్షిపిల్ల.?
పిల్లాణి. స్త్రీల కాలి నాల్గవవ్రేలిసగ.
పిల్లి. మార్జాలము.
పిల్లిక్రనతనము. వైదూర్యము.
పిల్లిగడ్డ. పునుఁగుచట్టము.
పిల్లిశీలము. మి. కపటవర్తనము.
పిల్లు. కసవు.
పిల్లేరుగంతు. పిల్లమెఱము.
పిశంగము. సం. గోరోజనపువన్నె. విణ. గోరోజనపువన్నెగలది.
పిశాచకి. సం. కుబేరుఁడు. [దయ్యము.
పిశాచము. సం. దేవయోనివిశేషము; పిల్లి;
పిశాచి. సం. పిశాచస్త్రీ; జటామాంసి†.
పిశిత. సం. జటామాంసి†.
పిశితము. సం. మాంసము.
పిశున. సం. పిక్క†; కొండబెండ†.
పిశునము సం. కాకి; కుంకుమపువ్వు.
పిశునుఁడు. సం. నారదుఁడు. విణ. కొండెకాఁడు; క్రూరుఁడు; నీచుఁడు.
పిష్టకము. సం. నూఁబొడి; పిండివంట; నేత్రరోగవిశేషము. [మూఁకుడు.
పిష్టపచనము. సం. బాణలి, బూరెల
పిష్టము సం. పిండి; సీసము. విణ. పొడిచేయఁబడినది; నూఱఁబడినది; రుబ్బినది.
పిష్టాతము. సం. వస్త్రములకు వాసనకట్టెడు బుక్కా.
పిస. అవివేకము.
పిసక. తలవెండ్రుకలయందు చెమటచే బందనగొను మఱికి.
పిసరు. కడిగిః ధాన్యములో త్రోపుడుపడినది; లేశము; విన్న.
పిసాసి. పిశాచి; పిశాచము.
పిసాళము. ప్రకాశము; వికాసము; పరిహాసము; వ్యాపనము; దొంగయొత్తు.
పిసాళి. మూఢుడు; కుత్సితస్త్రీ; కుత్సి

తుఁడు. విణ. ప్రకాశముగలది; వ్యాపన
ముగలది; దొంగరొత్తుగలది.
పిసాళించు. అ. క్రి. ప్రకాశించు; పరిమ
ళించు; వ్యాపించు; పరిహాసములాడు.
దొంగరొత్తువేయు. స. క్రి. పరిహసించు
పిసి. తోలియందు బిగఁగొట్టుటకై చెక్కిన
స్తంభము పట్టె మొదలగువాని చివర.
పిసికిళ్ళు. బ. జొన్నలు మొదలగువాని
యూఁచబియ్యము; పిసుకుటలు.
పిసిడి, పిసినారి, పిసిని, పిసినిగొట్టు } విణ. పిసినివాఁడు, లోభి.
పిసుకు. స. క్రి. పిండి మొదలగువానిని
చేతమర్దించు; పాదములు మొదలగు
వానినొత్తు.
పిస్తోలు. ఇం. పిస్టల్.
పిహితము. సం. ఒక అర్థాలంకారము;
కనుకప్పుమాఁత. విణ. కప్పఁబడినది.
పిళ్ళె. కొన్నిజాతుల పేరునకు చేర్చెడు
పదము.
పిళ్ళారి. వినాయకుఁడు.
పిళ్ళు. బ. దూడలను కుడువనీని యావు
లను దూడలుచచ్చిన యావులను మరులు
కొలుపుటకై తద్యోనిద్వారమునఁ జొ
ప్పించిలాగెడు తోఁకప్రకుఅచకసవువెఁటి.

## పీ

పీఁకు. స. క్రి. పెఱుకు; తీసివేయు.
పీఁకులాట. పీఁకులాడుట.
పీఁకులాడు అ. క్రి. పెనఁగులాడు.
పీఁకువీఁకాడు. అ క్రి మిక్కిలి పెఱుకులాడు
పీఁకె. నాగస్వరము మొ॥ వాద్యముల
ముఖమునఁ జొప్పించెడు త్రోవి పుల్ల;
కాకెవలెఁజుట్టిన చిన్న ఆకుచుట్ట; త్రాగి
మిగిలిన పొగచుట్ట.
పీఁకెవాఱు. అ క్రి. చప్పటయగు; కృశించు
పీఁచేమడఁపు. హింస.
పీఁచేమణఁచు. స. క్రి. చంపు.
పీఁచేము. మదము.
పీఁచేర. నారాయణి. పిల్లపీఁచర†.

పీఁచు. గూఁడువలెఁ బెనఁచుకొనియుండు
నార.
పీఁట. పీఠము, కూర్చుండెడుపలక.
పీఁటముడి. దట్టముగా వేయబడినముడి.
పీఁటవెట్టు. అ. క్రి. తేవక యొకచోటనే
పాదుకొనియుండు
పీఁటవెట్టుమెకము. ఘృష్టి, పంది.
పీగ్గద్ద. పీతికగద్ద.
పీఠమర్దుడు. సం. నర్మదుఁడు, శృంగార
నాయక సచివులలో నొకఁడు. విణ.
ధృష్టుఁడు.
పీఠము, పీఠి } సం. కూర్చుండెడి ఆసనము, పీఁట; మంత్రసిద్ధినిగూర్చెడి
జపస్థానవిశేషము; దేవతాస్థానవిశేషము
పీఠిక. సం. గ్రంథము మొదట వ్రాసెడు
దాని పుట్టుపూర్వోత్తరము, ఉపోద్ఘా
తము, భూమిక; క్రమము.
పీడ. సం. బాధ, దుఃఖము; సిగదండ;
సరళవృక్షము. [బాధపెట్టుట.
పీడనము. సం. పరులచేఁ గలుగురాయిడి
పీడించు. సం. స. క్రి. బాధించు.
పీడితము. సం. విణ. బాధపెట్టఁబడ్డది;
పిసుకఁబడినది. [చున్నది.
పీడ్యమానము. సం. విణ. పీడింపఁబడు
పీత. ఎండ్రకాయ; కళేరము. సం. పసుపు
పీతదారువు. సం. దేవదారువు†; సరళ
వృక్షము; మ్రానిపసుపు†. [వృక్షము.
పీతద్రువు సం. మ్రానిపసుపు†; సరళ
పీతనము. సం. కుంకుమపువ్వు; దేవదా
రువు†; అంబాళము†; హరిదళము.
పీతముండము సం. పచ్చతలపిచ్చుక,
బండారుపిచ్చుక.
పీతము. సం. పుష్పరాగము; పసుపువన్నె.
విణ. పసుపువన్నెగలది; త్రాగఁబడినది.
పీతసాలకము. సం. వేఁగిస†.
పీతాంబరము. సం. [illegible]
వన్నెగల పట్టుబట్టకు పేరు. [illegible]
పీతాంబరుఁడు. సం విష్ణువు. విణ. పచ్చ
వలువధారి.
పీతి. [illegible]; గుఱ్ఱము.
పీతిగోరువంక. విట్కారిక.

[library stamp]

పితిరిగద్ద. పీఁగద్ద.
పితిరిగుంట. ముఱికిగుంట.
పితోలు. పైనుండుసన్ననిచర్మము.
పీనము. సం. సంతోషము; చెమట. విణ. లావైనది.
పినస. సం. దోస†.
పీనసము. సం. పడిసెము.
పీనస్కంధము. సం. దున్న.
పీనాహము. సం. నూయివాయికట్టు.
పీనుఁగు. ప్రాణముపాసినబొంది, శవము.
పీనుఁగుదిండి. పిశాచము
పీనుఁగుపెంట. దురవస్థ; కష్టము; పీనుఁగులప్రోఁగు.
పీనోధ్ని. సం. పెద్దపొదుఁగుగలయావు.
పీన్గు. పీనుఁగు.
పీయి. మలము.
పీయూషము. సం. అమృతము; పాలు; జున్నుపాలు; జున్నుగడ్డ.
పీరు. గుమ్మ, క్షీరధార. అ.క్రి.రూ.పీలు. హిం. మహమ్మదీయ భక్తుల జ్ఞాపకార్థమైన చిహ్నము; తురకలు వారి పండుగలో పూజించు చేతివంటి ఆకారముగల విగ్రహము.
పీరుచు. స.క్రి. పీలుచు. రూ. పీర్చు.
పీర్లపంజా. తురకల యుత్సవములోని చిహ్నము.
పీల. విణ. బక్క, కృశము
పీలి పికిలి పక్షి; ఓడకు దారి చూపెడు చుక్కాని.
పిలిక. వస్త్రాదుల పేలిక.
పీలికాఁడు. ఓడచుక్కానిత్రిప్పెడువాఁడు.
పీలితొంగళ్ళు. నెమిలి యీఁకలకుచ్చులు.
పీలిదండలు. పందిట నుంచుకొను కుచ్చుమాలికలు.
పీలు. అ.క్రి. రూ. పిగులు.
పీలుకము. సం. పక్షిపిల్ల.
పీలుచు.-(ఫలరసాదుల) జుఱ్ఱు; (నీరు గాలి పొగ మొ॥) పీల్చు.
పీలుపర్ణి. సం. చాఁగ†; దొండ†.
పీలువు. సం. గోలుగుచెట్టు; ఏనుఁగు; పరమాణువు; తాటిచెక్క; పుష్పము; బాణము.
పీవము. సం. విణ. పీనము.
పీవరము. సం. తాఁబేలు. విణ. క్రొవ్వినది; లావుది, బలిసినది.
పీవరి. సం. పెద్దపీఁచర†.

## పు

పుంఖము సం. బాణము-పిడి; డేగ; ప్రశస్తాచరణము.
పుంఖానుపుంఖము. సం. శుభాశుభరూపమయినయది; శరపరంపర.
పుంగవము. సం. ఎద్దు; ఋషభము†.
పుంగవుఁడు. సం. (ఉత్తరపదమైనచో) శ్రేష్ఠుఁడు
పుంగుఁడు. తెల్లపొదల కుష్ఠము; పులిపిరి?
పుంజము. సం. రాశి, సమూహము.
పుంజి. సమృద్ధి; వరి మొదలగు పైరు; రాశి. విణ. సమృద్ధము.
పుంజికొను. అ క్రి. గుబురుకొను.
పుంజీ. నాలుగు.
పుంజీభవించు. సం. అ.క్రి. ప్రోఁగుపడు, రాశిపడు.
పుంజె. ఎద్దడి నేల.
పుంజెము. ముప్పది యొనికల నూలు.
పుంజెలదండ. స్త్రీకంఠాభరణవిశేషము.
పుంజు. మగకోడి, కుక్కుటము.
పుంజుదాలుపు. కుమారస్వామి, కుక్కుటధ్వజుఁడు.
పుంజులవేరువిత్తు. పందెపు కోడిపుంజు.
పుంట. సంధ్యాకాలము. రూ. పుంటె.
పుండరీకము. సం. తెల్లదామర†; తెల్లగొడుగు; ఒక తీర్థము; ఒక గంధద్రవ్యము; ఆగ్నేయ దిక్కునందలి ఏనుఁగు; కప్పు; తియ్యమామిడి†; తెల్లపొదల కుష్ఠము; పులి.
పుండరీకాక్షుఁడు. సం. విష్ణువు.
పుండరీకుఁడు. సం. ఒక పరమభాగవతుఁడు
పుండలించు. అ. క్రి. అభూత కల్పనము చేయు.
పుండాకోరు. తంటాకోరు.
పుండు. వ్రణము.
పుండ్రము. సం నలుపుగలసిన యొఱ్ఱ చెఱకు†; తెల్లదామర†; నుదుటితిలకము;

పురుగు; షవ్వ్యలగురివెంద†; ఒకదేశము; ఇక్షువిశేషము.
పుంత. కాలిదారి; పశువులునడిచెడిదారి.
పుంభావము. సం. పురుషత్వము.
పుంశ్చలి. సం. జారస్త్రీ.
పుంసవనము. సం. గర్భధారణమైన రెండవ (మూడవ) మాసమున పురుష ప్రజగా పుట్టవలెనని చేసెడి సంస్కార విశేషము; పాలు.
పుకారు. హిం. కేకలు; అల్లరి; వదంతి.
పుకిలించు. స. క్రి రూ పుక్కిలించు
పుకిలింత. రూ. పుక్కిలింత.
పుక్క. రూ. బుగ్గ
పుక్కిలి. బుగ్గలోపలి భాగము,
పుక్కిలించు. స.క్రి. నీళ్లు మెదలగువానిని గండూషించు.
పుక్కిలింత. పుక్కిలించుట, గండూషము
పుచ్చికోలు. ప్రతిగ్రహము, పుచ్చికొనుట.
పుచ్చె. తలపుట్టె; టెంకాయబోండ్లముమె.
పుచ్చె. కాళింగము†.
పుచ్ఛేడిక. లజ్జ.
పుచ్ఛేడీక. సిగ్గరి; లజ్జగలవాఁడు; లజ్జగలది.
పుచ్ఛేడీకతనము. సిగ్గు.
పుచ్చు. అముదపుమడ్డి. అ.క్రి. పుప్పిపట్టు, కాయ మొదలగునది పుచ్చిపోవుట. స.క్రి. గ్రహించు, తీసికొను; పెఱుకు; వినియోగించు. ప్రే. పోఁజేయు.
పుచ్చుకొను. స.క్రి. గ్రహించు.
పుచ్చుకోలు పుచ్చుకొనుట. [వేయుట.
పుచ్ఛటి. సం. సెటికవిఱుచుట; చిటిక
పుచ్ఛము. సం. తోఁక; వెనుకప్రక్క.
పుట. సం. పుస్తకములోనిపత్రముయొక్క యొకవైపు, పేజి; పొరట.
పుటతేనె. కురుజాతేనె.
పుటపుట. అదురుటయందగుఅనుకరణము.
పుటపుటన. విణ. అధికము; ప్రవృద్ధము.
పుటపుటనగు. అ.క్రి. ప్రవృద్ధమగు.
పుటభేదము. సం. పట్టణము; చతుర్విధ వాద్యము; ఏటివంపు.
పుటభేదనము. సం. పట్టణము.
పుటము. అశ్వగతివిశేషము. సం. గుజ్జుపుగిట్ట ఔషధము పక్వముచేయు డిప్పలజంట; మూఁత; ఒండొంటికలయిక.
పుటముబ్బు. అ క్రి. మీఁదికుబ్బు.
పుటమెగయు అ.క్రి. మీఁదికెగయు; దాఁటు.
పుటి సం. దొప్ప; మూఁత; గోఁచి.
పుటిక. చిన్నగంప; చిన్నతట్ట. సం ఏలకి†.
పుటికె పుటిక.
పుటితము. సం. దోసిలి; దొప్పవలెకూర్పబడిన రెండుచేతులు. విణ. కుట్టఁబడినది; దొప్పగాఁజేయఁబడినది. [ణము.
పుటుక్కు. తెగుటయందగు ధ్వన్యనుకర
పుట్ట. వల్మీకము; చిన్నపొద; జన్మస్థానము, ఆకరము; రాశి.
పుట్టకాఁపరి. సర్పము.
పుట్టకాఁపు. ఎలుఁగుబంటి; సర్పము.
పుట్టకాలివాఁడు. విణ బోదకాలుగలవాఁడు
పుట్టకాలు. బోదకాలు, పుట్టవలెదుర్మాంసము పెరిగిన కాలు, వల్మీకపాదము.
పుట్టకూటిమేకము ఎలుఁగుగొడ్డు.
పుట్టకూడు. చీమగ్రుడ్లతోఁగలసిన పుట్టమట్టిముద్ద. [కూడుమేపుడు.
పుట్టకూడుదిండి ఎలుఁగుబంటి. రూ. పుట్ట
పుట్టకూడుమెక్కుమెకము. ఎలుఁగుబంటి.
పుట్టకొక్కు. కుక్కగొడుగు; పుట్టయందు తెల్లగా మొగ్గవలె మొలచునది, శిలీంధ్రము. [బయట పెట్టినపెద్ద మట్టితిన్నె.
పుట్టకోట. కోటకు బలముకొరకు కోట
పుట్టకోవలు. బ. పుట్టమీఁది శిఖరములు.
పుట్టగొడుగు. గోమయచ్ఛత్రిక; పుట్టయందు తెల్లగా గొడుగువలె మొలచునది, పుట్టకొక్కు.
పుట్టగోఁచి. పెద్ద కౌపీనము.
పుట్టచూలు. వల్మీకభవుఁడు, వాల్మీకి.
పుట్టచెండు. ఎగురఁగొట్టి యాడెడు వస్త్రాదికృతమైన బంతి. బ. బాలక్రీడా విశేషము.
పుట్టచెమ్మ. వల్మీకశింబి†.
పుట్టచేరు. పుట్టకొక్కు.
పుట్టతమ్మ. ఒకదినుసు తమ్మ†.
పుట్టతేనె పుట్టలో పెట్టిన పెరతేనె.
పుట్టతేలు. మండ్రగబ్బ.

పుట్టదిట్ట. సర్పము.
పుట్టపుట్టువు. రూ. పుట్టమాలు.
పుట్టపెట్టినట్టు } సర్పము, పాము.
పుట్టమనెడుగబ్బి }
పుట్టము. వస్త్రము.
పుట్టి. ఖారి, ఇరువదితూముల ప్రమాణము; ఇరువది మణుగుల యెత్తు; పేములతో పెద్దగంపవలె అల్లి మీఁద తోలుకప్పి కుట్టఁబడిన యేఱుదాఁటెడు సాధనవిశేషము; కరడిగ.
పుట్టించు. ప్రే. లేనిది కలుగఁజేయు.
పుట్టిక. రూ. పుటిక. [వా. పుట్టిల్లు.
పుట్టినిల్లు. జన్మస్థానము, మాతృగృహము
పుట్టు జన్మము. అ. క్రి. జన్మించు.
పుట్టుక. జన్మము. [శువు.
పుట్టుకచెలవజోతి. చంద్రుఁడు. హిమాం
పుట్టుకల్లరి. విణ. పుట్టుక మొదలు కల్లలాఁడువాఁడు.
పుట్టుగట్టు. ఉదయాద్రి, తూరుపుఁగొండ
పుట్టుగు. జన్మము.
పుట్టుగొడ్డు. విణ. పుట్టుక మొదలు గొడ్డుతనముగలది, వంధ్య; వంధ్యము.
పుట్టుగ్రుడ్డి } విణ. పుట్టుక మొదలు గుడ్డి
పుట్టుచీకు } వాఁడైనవాఁడు, జనుసాంధుఁడు. [చెయ్వు
పుట్టుచెయువు జాతకర్మము. రూ. పుట్టు
పుట్టుపాప. విణ. వ్యాధిచే తెల్లఁబాఱిన దేహముగలవాఁడు.
పుట్టుపునుఁగు. లోమశమృగమదము.
పుట్టుపూర్వములు మి. పూర్వచరిత్రము.
పుట్టుబడి. పుట్టుక ఉత్పత్తి.
పుట్టుమచ్చ. జడులము, పుట్టుక మొదలు దేహమునందు కలిగిన నల్లబొట్టు.
పుట్టుమూఁగ. పుట్టుక మొదలు మూఁగయైనవాఁడు.
పుట్టుమొండి విణ. పుట్టుక మొదలు మొండివాఁడు, పంగువు, కుంటి.
పుట్టువడుగు. పుట్టుక మొదలు బ్రహ్మచారియైనవాఁడు, విష్ణువు.
పుట్టువు. జన్మము. [వాఁడు.
పుట్టువెట్టి. పుట్టుక మొదలు వెట్టివాఁడైన
పుట్టెఁడు. పుట్టిప్రమాణము.
పుట్టెఁడునేల. ఇరువదికుంటల భూమి.
పుట్టిల్లు. రూ పుట్టినిల్లు.
పుడక. వా. పుల్ల; కట్టెపుల్ల.
పుడకవేయు. స క్రి. మనస్సును త్రిప్పు, మనస్సును పాడుచేయు.
పుడమి. నేల, పృథివి.
పుడమితాలుపు. శేషుఁడు; రాజు; కొండ
పుడమితేరెక్కువాఁడు. శివుఁడు, క్షోణీరథుఁడు.
పుడమిపట్టి. రూ. నేలపట్టి.
పుడమిపుఁడు. మి. రాజు.
పుడమిపుట్టు. చెట్టు, భూజము; సీత, భూమిజ.
పుడమిముద్దియకోక } సముద్రము.
పుడమిమొలనూలు }
పుడమిరా విష్ణువు.
పుడమిఱేఁడు. భూపతి, రాజు. [వుఁడు.
పుడమివేలుపు. బ్రాహ్మణుఁడు, భూదే
పుడమిశుఁడు. మి. రాజు, భూపతి.
పుడికిరించు. స క్రి. రూ. పుణికిరించు.
పుడికిరింత రూ పుణికిరింత.
పుడికిళ్లు. బ. రూ. పుణికిళ్లు.
పుడిగ. త్యాగము. [ప్రసృతి.
పుడిసిలి కుదియఁబట్టిన చేరలో సగము,
పుడిసిలించు. స క్రి. (జలము మొదలగువానిని) పుడిసిటఁబట్టు.
పుడిసిలింత. పుడిసిలించుట.
పుడిసెఁడు. చేరలో సగము.
పుడుఁకులు. బ. రూ. పుణుఁకులు.
పుడుక. పుల్ల; కట్టెపుల్ల.
పుడుకబావిలి. స్త్రీకర్ణభూషావిశేషము.
పుడుకు. ఈవి, ఇచ్చుట స. క్రి. కొంచెముగా ఇచ్చు; ఇచ్చు; (అయిదు వ్రేళ్ళతో) గ్రహించు; చీఁకటిలో తడవు.
పుడుకుఁగల్లు. చింతామణి, ఈవులరతనము
పుడుకుఁదొడుకు. కామధేనువు, ఈవుల మొదవు [మ్రాను.
పుడుకుమ్రాను. కల్పవృక్షము, ఈవుల
పుడుగ త్యాగము
పుణికిరించు. స. క్రి. కొంచెముగా ఇచ్చు (సన్నిపాత జ్వరదోషముచేత ఐదు వ్రేళ్లతో) గ్రహించు.

పుణికిరింత పుణికిరించుట.
పుణికిళ్ళు. బ. బాలక్రీడా విశేషము.
పుణుఁకులు. బ. భక్ష్య విశేషములు, గుండ్రని ఒక పిండివంట,
పుణుకు. రూ పునుకు.
పుణ్యా. సం. గంగ; తులసి; పుణ్య స్త్రీ.
పుణ్యకము పుణ్యము; ఒక వ్రతము.
పుణ్యజనుఁడు. సం. నిరృతి; యక్షుఁడు; రాక్షసుఁడు; సజ్జనుఁడు.
పుణ్యజనేశ్వరుఁడు. సం కుబేరుఁడు.
పుణ్యభూమి. సం. ఆర్యావర్తము.
పుణ్యము. సం. ధర్మము, సుకృతము. విశ. పవిత్రము; సుందరము; పవిత్రము చేయునది, [భేదము.
పుణ్యమైన మల్లయుద్ధమునఁగట్టు మైన
పుణ్యవంతుఁడు } సం.విశ. ధార్మికుఁడు,
పుణ్యాత్ముఁడు } సుకృతి.
పుణ్యాహము, సం. పుణ్యదినము, పవిత్రమైన దినము.
పుణ్యాహవాచనము. సం. దైవాది కర్మ ప్రారంభమునందు మంగళార్థము పుణ్యాహమను శబ్దమును మూడుమాఱులు చెప్పెడు ఒక శుద్ధికర్మము
పుతపుత. చలనమునందగు అనుకరణము
పుతపుతపోవు. అ.క్రి విపరీతమగు.
పుత్త. పృష్ఠము, వీఁపు.
పుత్తడ. నూలుకండె.
పుత్తడి. అపరంజి, బంగారము; పుత్తళిక.
పుత్తడికాసు. మత్స్యభేదము.
పుత్తడిచూపుల మగువ. లక్ష్మి.
పుత్తము. క్రి. పంపుదమనుట.
పుత్తళి. రూ. పుత్తడి.
పుత్తళి‒క సం బొమ్మ, పాంచాలిక.
పుత్తిక. సం. చిట్టీఁగ; ఒక తేనెటీఁగ.
పుత్తెంచు. ప్రే. పుచ్చు, పంపింపు; ఆజ్ఞాపించు. [యాగము
పుత్రకామేష్టి. సం. పుత్రప్రాప్తికై చేసెడు
పుత్రకుఁడు. సం. పుత్రుఁడు.
పుత్రజీవము గారచెట్టు‒ ఆకులవంటి ఆకులుగలిగి సంతానము గలుగఁజేసెడి ఒక ఓషధి, గర్భదాత్రి.

పుత్రి. సం. పుత్రిక, కూఁతురు.
పుత్రిక. సం. కూఁతురు; పుత్తళిక, బొమ్మ; లక్క‒దూది
పుత్రుఁడు. సం కొడుకు. (పుత్రులు పన్నిద్దఱు‒ ఔరసుఁడు, భార్యయందు తనకుబుట్టిన కొడుకు; క్షేత్రజుఁడు, ఏదేని యొక కారణమున సంతాన విచ్ఛిత్తి కలుగఁగా పెద్దల యనుజ్ఞచే తన భార్యయందు దేవరుఁడు మొదలగు వారికిఁ బుట్టిన కొడుకు; దత్తుఁడు, దత్తు తీసికొన్న కొడుకు; కృత్రిముఁడు, గుణజ్ఞుఁడని యభిమానించి పెంచుకొన్న కొడుకు; గూఢోత్పన్నుఁడు, ఎంకొమగనికిఁ బుట్టిన కొడుకు; అపవిద్ధుఁడు, తల్లిచేతఁగాని తండ్రిచేతఁగాని ఉభయుల చేతనుకాని విడువఁబడగా తెచ్చి పెంచుకొన్న కొడుకు; కానీనుఁడు, కన్యాత్వమున రహస్యముగా ఇతరునికిఁ బుట్టిన కొడుకు; సహోఢజుఁడు, గర్భిణిగానుండ తెలిసికాని తెలియకకాని వివాహముచేసికొన్న భార్యయందుఁ బుట్టినకొడుకు; క్రీతుఁడు, తలిదండ్రుల వద్ద వెలయిచ్చికొన్న కొడుకు; పౌనర్భవుఁడు, పునర్భువునందుఁబుట్టిన కొడుకు; స్వయందత్తుఁడు, తలిదండ్రులు లేక కాని తలిదండ్రులచేత అకారణముగ విడువఁబడికాని నేను నీకుఁ బుత్రుఁడు నయ్యెదనని వచ్చిన కొడుకు; జ్ఞాతిరేతుఁడు, జ్ఞాతికొడుకు.)
పుదియబొట్టు. ఊర్ధ్వపుండ్రము.
పుదీనా. హిం. పొదీనా, సువాసనగల ఒక దినుసు మొక్క.†
పుద్గలము. సం. శరీరము; ఒకపదార్థము, ద్రవ్యగుణ కాది;రూపాదులుగలది. [రుఁడు
పుద్గలుఁడు. సం. జీవుఁడు; సుందరాకా
పునర్నవము. సం. గోరు.
పునర్నవ. సం. గలిజేరు†.
పునర్భవ. సం. చంద్రరేఖ.
పునర్భవము. సం. గోరు; పునర్జన్మ. విశ. తిరుగఁబుట్టునది.
పునర్భవి. సం. జీవుఁడు.

పునర్భువు. సం. మారుమనువు.
పునర్వసు. సం. ఒక నక్షత్రము.
పునర్వసువు. సం. విష్ణువు; శివుఁడు; కాత్యాయనముని.
పునస్సంధానము. సం. విచ్ఛిన్నమై పోయిన యగ్నిని మరల హోమకుండమునందుఁ గూర్చుట.
పునస్సంస్కారము. సం. రెండవసారి చేసెడి ఉపనయనాది సంస్కారము.
పునాది. బలము నకై గోడ కడుగున భూమిలో లోఁతుగా త్రవ్వి పెట్టెడు గోడ.
పునాసలు. బ. పునర్వసువు, సూర్యుఁడు పునర్వసు నక్షత్రమందుండఁగా విత్తిన ధాన్యము, సజ్జలు కొఱ్ఱలు బొబ్బెలు మొ.
పునాసాటకడాలు బ. పునాసలు.
పునిస్త్రీ. గ్రా. భర్త బ్రదికియున్న యాఁడుది, పుణ్యస్త్రీ.
పునీతుఁడు. సం. విణ. పవిత్రుఁడు.
పునుఁగు. మార్జాలవిశేషమువలనఁగలుగు గంధద్రవ్యము; కలమధాన్యవిశేషము
పునుఁగుచెట్టము బిడాలకము; పునుఁగు ఉండునట్టి కోశము.
పునుఁగుపిల్లి. మార్జాలి, రోమశము.
పునుఁగురాజనాలు బ. మిక్కిలి వాసన గల శాలిధాన్యవిశేషము. [యొముక.
పుసుక. కపాలము, పుఱ్ఱె, తలచిప్ప,
పునుకకంచెమువాఁడు } శివుఁడు, కపాల
పుసుకతాలుపు } భృత్తు.
పుసుకదారి }
పునుకకంచెమువానివిల్లు. మేరునగము.
పునెము. రూ. పున్నెము.
పుస్క. పునుక, కరోటి.
పున్గుఁబిల్లి పునుఁగుపిల్లి.
పున్న. విణ పిన్న. [సేనపతిథి.
పున్నమ. పూర్ణిమ; శుక్లపక్షమునందు పదు
పున్నాగము. సం. సురపొన్న†; ఇంద్రుని యేనుఁగు; పురుషశ్రేష్ఠుఁడు; తెల్లగలువ; జాజికాయ
పున్నియము } పుణ్యము; సుకృతము.విణ.
పున్నెము } సుకృతముగలది.
పుప్పము పువ్వు, పుష్పము.
పుప్పి. వ్యాధిచేత పురుగుపడి గోరుమొదలగునది పుచ్చుట.
పుప్పించు. క్రే పుచ్చు; పంపించు.
పుప్పిపురుగు. నుసిపురుగు.
పుప్పు పశువులగోరిజలుత్రవస్సిపురుగులు పడెడు వ్యాధి. [పరాగము.
పుప్పొడి. పువ్వులయందలిధూళి, పువ్వ
పుబ్బ. ఒకనక్షత్రము. [వాఁడు.
పుమాంసుఁడు. సం. మనుష్యుఁడు, మగ
పుయిలోట సంకోచము; లజ్జ; భయము; అధైర్యము; ముఖప్రీతి. [మొమోటము.
పుయిలోటము. వెనుదీయుట,సంకోచము,
పుయిలోడు. అ.క్రి. వెనుదీయు;భిన్నుడగు.
పురంట. సంధ్యాకాలము.
పురందరుఁడు సం. ఇంద్రుఁడు.
పురంధ్రి. సం. పెనిమిటికొడుకులు పెద్ద కుటుంబమునుగల స్త్రీ; స్త్రీ.
పురఁటి. సంధ్యాకాలము.
పురడించు } అ క్రి. వర్ధిల్లు;విజృంభించు;
పురణించు } తిరస్కరించు; ఎదురించు.
పురతకిసులు. ఇం. పోర్చుగీసు దేశము.
పురపుర పొక్కుటయందగుఅనుకరణము.
పురపురఁబొక్కు. స.క్రి. మిక్కిలి వెత నొందు. [పడు.
పురపురలాడు. అ.క్రి. మిక్కిలియపేక్ష
పురము. సం. పట్టణము; శరీరము; ఇల్లు; మేడ; మూడు; గుగ్గిలపుచెట్టు.
పురశ్చరణము } సం. మంత్రసిద్ధికై శా
పురశ్చర్య } స్త్రము విధించిన సంఖ్య ననుసరించి నడిపెడి జపహోమతర్పణ—అభిషేక బ్రాహ్మణ భోజనములు.
పురశ్ఛదము. సం. దర్భ.
పురస్కరించు. సం. స.క్రి. ముందిడు కొను; పూజించు.
పురస్కారము. సం. ముందిడుట; పూజనము; సన్మానము; పరిగ్రహించుట; తడుపుట; శత్రువాక్రమించుట; అపదూరుపడుట.
పురస్కార్యము. సం విణ. పురస్కరింపఁదగినది. [గలది.
పురస్కృతము. సం. విణ. పురస్కారము

పురస్కృతి. సం. పురస్కారము. రూ. పురస్క్రియ. [గలవాఁడు.
పురస్కృతుఁడు. సం. విణ. పురస్కారము
పురస్సరుఁడు. సం. విణ. ముందు నడచు వాఁడు. [కుఁడు.
పురహరుఁడు. సం. శివుఁడు, త్రిపురాంత
పురాకృతము సం. విణ. పూర్వజన్మమందుఁ జేయఁబడిన శుభాశుభకర్మము.
పురాణదంపతులు. సం బ. పార్వతీపరమేశ్వరులు.
పురాణభట్టు. సం పురాణముచెప్పువాఁడు.
పురాణము. సం. సర్గ ప్రతిసర్గాది పంచ లక్షణములతోఁగూడిన బ్రాహ్మాది (అవి పదునెనిమిది—బ్రాహ్మము, పాద్మము, వైష్ణవము, శైవము, భాగవతము, నారదీయము, మార్కండేయము, ఆగ్నేయము, భవిష్యత్తు, బ్రహ్మకైవర్తము, లైంగము, వారాహము, స్కాందము, వామనము, కౌర్మము, మాత్స్యము, గారుడము, బ్రహ్మాండము) పదునెనిమిది; కార్షాపణము. విణ. అనాదియయి నను నూతనముగనే యుండెడి ఆత్మ, బ్రహ్మము; ప్రాఁతది.
పురాణించు. అ. క్రి. వర్ధిల్లు; విజృంభించు. సం. స. క్రి. పురాణము చెప్పు.
పురాతనము.సం.పరమాత్మ. విణ. అనాది గురు పరంపరచే వచ్చినట్టిది; ప్రాఁతది.
పురాతని. దేవి, దుర్గ; మాయ, ప్రకృతి.
పురాయించు. అ.క్రి. వర్ధిల్లు, విజృంభించు.
పురారి. సం, శివుఁడు.
పురావృత్తము. సం. తొల్లిటికథ.
పురి. పురికొస (త్రాడు); మెలి; నెమిలి పింఛము; ఆక్రమణము; ధాన్యము పోసి యుంచుటకు పాణకవలె గడ్డితోఁగట్టిన కూటు. సం. పట్టణము.
పురికొను. అ.క్రి. కవియు, క్రమ్ము; విజృంభించు; ఎచ్చరికదప్పుకొను.? ప్రే. పురికొలుపు.ఆజ్ఞాపించు; ప్రేరేపించు; రేఁగఁజేయు; కవియఁజేయు. రూ. పురికొల్పు.
పురిటిల్లు. వా.సూతికాగృహము.
పురిడి పక్షివిశేషము.
పురిపిట్ట }
పురిపులుఁగు } బర్హి, నెమిలి.
పురిలోము. రూ. పురులోము.
పురివిచ్చు. అ. క్రి. వేఱుపడు, విడిపోవు; నెనుదీయు.?
పురివిదుర్చు పిట్ట. నెమిలి.
పురివిప్పియాడెడు పులుఁగు. నెమిలి.
పురీతత్తు. సం. అంత్రము, ప్రేగు.
పురీషము. సం. మలము.
పురుగు. క్రిమి,కీటకము. [రూ.పురుటాలు
పురుటియాలు. ప్రసూతిక,బాలెంతరాలు.
పురుటిల్లు. అరిష్టము, సూతికాగృహము.
పురుడించు. అ. క్రి. పోలికయగు. స.క్రి. పోలు. [యము. విణ. సమానము.
పురుడు. జాతాశౌచము; జాతాశౌచసమ
పురుదము. సం. బంగారము.
పురులోము.స.క్రి.క్షౌరము మెఱయించు.
పురువు. పురుగు.సం. ఒక నది; ఒక రాజు; స్వర్గము; పరాగము. విణ. మిక్కుటము.
పురుషకారము. సం. పురుషప్రయత్నము.
పురుషదఘ్నము }
పురుషద్వయసము } సం. నిలువెఁడు.
పురుషమాత్రము }
పురుషము. సం. క్రియలమీఁది విభక్తుల సంజ్ఞ (ఇవి మూడు—ప్రథమ పురుషము, మధ్యమ పురుషము,ఉత్తమ పురుషము); నురపొన్న †; నిలువెండు; శాస్త్రము.?
పురుషమృగారతి. మి. ఆరాత్రికా విశేషము.
పురుషార్థములు. సం. బ. ధర్మము అర్థము కామము మోక్షము ప్రేమభక్తి.
పురుషుఁడు. సం. మగవాఁడు; మనుష్యుఁడు; జీవుఁడు; పరమాత్మ.
పురుషోత్తముఁడు. సం.విష్ణువు,కృష్ణుఁడు; ప్రత్యగాత్మ, పరమాత్మ.
పురుహము }
పురుహువు } సం. విణ. మిక్కుటము.
పురుహూతుఁడు. సం. ఇంద్రుఁడు.
పురూరవుఁడు. సం. ఒక రాజు.
పురే. అవ్య. ప్రశంసార్థకము. రూ. పురే.

పురోగముఁడు, పురోగామి, పురోగుఁడు } సం. విణ. అగ్రేసరుఁడు, ముందు నడచువాఁడు.
పురోడాశము. సం. యజ్ఞార్థమైన అపూపము; సోమలతారసము; హుతశేషము.
పురోణి. చిన్నయుత్తరము, చీటి
పురోధ—సుఁడు. సం. పురోహితుఁడు.
పురోభాగి సం. విణ. ఎప్పుడును ఒరుల తప్పులే వెదకువాఁడు.
పురోహితుఁడు. సం. సాంగవేదాధ్యాయియు జపహోమములననుష్ఠించువాఁడును ఆశీర్వదించువాఁడును శాంతిక పౌష్టిక కర్మలను చేయించువాఁడునైన పురోధస్సు.
పుర్రా. లక్క—చిట్ట.
పుర్వు. పురుగు.
పుఱియ. పుఱ్ఱె.
పుఱ్ఱ. విణ. ఎడమ, వామము
పుఱ్ఱచెయి, పుఱ్ఱచెయ్యి } వామహస్తము, ఎడమ చెయ్యి.
పుఱ్ఱియ. పుఱ్ఱె. [పలుచని టుఱద.
పుఱ్ఱు. పలుచని మలము; పలుచని పేడ;
పుఱ్ఱె. కరోటి, పునుక; తలచిప్ప ఎముక.
పుల. విణ. పసుపుమించిన తెలుపు వన్నె కలది.
పులకండము. కండచక్కెర.
పులకము. సం. గగుర్పాటు; పీనుఁగున కిచ్చెడి అన్నపుకబళము; ఒక పురుగు; మణిదోష విశేషము, మణులయందలి చీలిక; వజ్రమణి; హరిదళము, కదపు†; పులకము ? [జ్వరము.
పులకరము. పులకము, గగుర్పాటు;
పులకరించు. అ.క్రి. గగుర్పొడుచు.
పులకలు. సం. బ. పులకాంకురములు పొడుచుట.
పులకాంకురము. సం. గగుపొడుచుట.
పులకించు. సం. అ.క్రి. గగుర్పాటుగలుగు.
పులకోద్గమము సం. గగుపాటుచుట.
పులగము. పొంగలి, పెసరపప్పు చేర్చి వండిన యన్నము, కృసరము.

పులగలి. ధాన్యామ్లము, పులికడుగు.
పులప. కండగాని నల్లేరుగాని దంచి పెట్టిన పులుసు.?
పులపాడుచు. అ.క్రి. తెప్పవేయక మాను.
పులము. సం. గగుర్పాటు. విణ. విపులము.
పులస మీనభేదము. [గిన పుల్లఁదనము.
పులసరము పాకము చెడుటవలనఁ గలి
పులసరి. గర్విష్ఠుఁడు. [దుఃఖపడు.
పులసిలు(ల్లు) అ.క్రి. విదర్ణమగు; కలఁగు;
పులస్తి పులస్త్యుఁడు. [సంక్షేపము.
పులాకము. సం. పొల్లు; అన్నపు మెతుకు;
పులావు. హిం. ఒక విధమైన వంటకము.
పులి వ్యాఘ్రము; విణ. పులిసినది
పులికడుగు. పులిసిన కడుగునీరు, ధాన్యామ్లము.
పులికూడు పులిసినయన్నము; శీతాన్నము
పులికోచె. పులిముఖమువంటి ముఖము కలిగిన సాలెపురుగువంటి యొక పెద్దపురుగు.
పులిగంజి. పుల్లనీళ్లు, ఆరనాళము.
పులిగాయము. ఆఱిన గాయపు మచ్చ.
పులిగోరు. నడుమ వ్యాఘ్రనఖమును పతకమునకు మారుగాఁ గూర్చిన హారము; వ్యాఘ్రనఖము †
పులిగోళ్ళవంకెలు. బ. ధాన్యవిశేషము.
పులిచింతలము, పులిచింత, పులిచెంచలి } చుక్కకూర†.
పులిచెవులాకు. ఒక దినుసు మందుచెట్టు
పులిజూదము. ఒకానొక ఆట.
పులిత్రేఁపు అజీర్ణపుత్రేఁపు.
పులితోలు. వ్యాఘ్రచర్మము.
పులినము. సం. ఇసుకతిన్నె.
పులినీరు. రక్తము విఱిగి గాయము మొదలగువానియందుండి కాఱెడునీరు.
పులిపిరి—కాయ. కిణము, మాంసగ్రంథి, దేహమునందు మిరియమువలె పెరిఁగెడు దుర్మాంస విశేషము
పులిపులి. పులిపిరి. విణ. పీడితము.
పులిపులికాయ. పులిపిరి.
పులిపెంజెర. కాటుకరేకుపాము.
పులిమల. పుంగుడు. [క గా పోనీచు.
పులిమిపుచ్చు. స.క్రి. (విషయమును) తేలి

పులిమీనల నుయ్యాల లూగు. అ. క్రి. సాహసకార్యము చేయు.
పులిమెకము. మత్స్యవిశేషము.
పులిమెట్టు. తేర్బాకుడుగుయొక్క యడుగుది.
పులిమేర సీమాస్థలము.
పులియ. విస్తరాకు; ఎంగిలి విస్తరి.
పులియఁడు. పులివలె నుండుటచే కుక్కకీయఁబడిన పేరు.
పులియఁబాఱు, పులియు } అ. క్రి. పుల్లనగు.
పులియాట. బాలక్రీడావిశేషము.
పులియోర పులిహోర.
పులిరుసు రూ. పుల్లిరుసు.
పులివరుగు. పులియఁబెట్టినవరుగు.
పులిసిరి. పులుగుడు†.
పులిహోర. హరిద్రాన్నము, పులుసుకలిపిన అన్నము. వా. చిత్రాన్నము.
పులు. రత్నాదులమాలిన్యము; గడ్డి. విణ. అల్పము.
పులుఁగు పక్షి [విష్ణువు
పులుగుతత్తడిరౌతు. గరుడవాహనుఁడు,
పులుఁగుపిట్ట. గుడ్లగూబ.
పులుఁగుబొల్లఁడు గరుత్మంతుఁడు, కుందేందు ధవళుఁడు.
పులుఁగుఱాయి. పచ్చ, గరుడపచ్చ.
పులుఁగుఱేఁడు, పులుఁగులదొర } గరుత్మంతుఁడు; ఖగేశ్వరుఁడు.
పులుకంతము ఖండచక్కెర.
పులుకాసిపురువు. పచ్చతెక్క పురుగు; అల్పుఁడు.
పులుకాసిపులుఁగు చిలుక.
పులుకుపులుకు. తెప్పలు మూసి మూసి తెఱచుచు చూచుటయందగు అనుకరణము. రూ. పుల్కుపుల్కు.
పులుగరి విణ. జాడఱిఁగినవాఁడు.
పులుగాకు. ఉపద్రవము.
పులుగు. గుబులు; జాడ.
పులుగుడు వాతఘ్ని†
పులుచు, మత్స్యవిశేషము. [స్వామి.
పులుచూలి. శరవణభవుఁడు, కుమార
పులుచూలితాత. హిమాద్రి.
పులుచూలినవతితల్లి. గంగ.
పులుదిండిఱాయి. ఇంద్రనీలమణి. రూ. పులుందిండిచలువ. [దిండి.
పులుప. పులుచగానూఱిన పుల్లయూరుఁ
పులుపు. పుల్లన, అమ్లరసము.
పులుమానిసి. అల్పమనుష్యుఁడు.
పులుము కుష్ఠరోగము. స. క్రి. రుద్దు; నలుపు; పూయు; ఊడుము; కొట్టు.
పులుముడు. పులుముట. [ద్రుమము.
పులుమ్రాను. తాళనారికేళాది తృణ
పులుసు ఒకరసము, అమ్లము; చింతపండు రసము, చోష్యము. [కూర.
పులుసుఁగూర. పులుసుపెట్టి వండిన అకు
పులోషే. చక్కెర.
పులోమజ. సం. శచీదేవి, ఇంద్రాణి
పులోమజిత్తు. సం. ఇంద్రుఁడు.
పుల్కలు గరుకు.
పుల్కసుఁడు. సం బోయవాఁడు; మాలవాఁడు విణ. అధముఁడు. రూ. పుక్కసుఁడు.
పుల్కుపుల్కు. రూ. పులుకుపులుకు.
పుల్గము. పులగము.
పుల్గరి విణ రూ. పులుగరి.
పుల్పిరి. రూ. పులిపిరి.
పుల్పొడుచు. అ.క్రి. రూ. పులపొడుచు.
పుల్ల. పుడక; సమిధ; పొయ్యినిడుకట్టె. విణ. పుల్లనిది; పసుపుమించిన తెలుపు వన్నెగలది.
పుల్లంటుఱాయి ఇంద్రనీలమణి.
పుల్లకంద. ఒకదినుసుకంద†.
పుల్లగిలు(ల్లు). అ.క్రి. భయపడు.
పుల్లగూర పులుసుఁగూర.
పుల్లగొరక. నీరుకోడి. [కోల.
పుల్లతి. సాదనకాంద్రుడు గుటికి వాడెడు
పుల్లతీఁగ. తిప్పతీఁగ, సోమలత.
పుల్లదానిమ్మ అమ్లదాడిమము†. [గలది.
పుల్లన. అమ్లరసము, పులుసు. విణ. పులుసు
పుల్లనీళ్ళు. బ. పులిగంజి, కూటినీళ్లు, అరనాళకము.
పుల్లప్రత్తి. ఒకదినుసుప్రత్తి.
పుల్లప్రబ్బ. అమ్లవేతసము†.

పుల్లబచ్చలి. అత్యమ్లపర్ణి†.
పుల్లమామిడి. కొండమామిడి, కోశామ్రము†. [యుసిరిక†.
పుల్లయుసిరిక. కొండయుసిరిక†; రాచ
పుల్లరి. పసులుకసవు మేయుటకై యిచ్చెడు పన్ను.
పుల్లరుజా. మత్స్యవిశేషము
పుల్లవడు. అ.క్రి. స్తంభించు, నిశ్చేష్టమగు.
పుల్లవావిలి. తెల్లవావిలి, శ్వేతసురస†.
పుల్లవెలగ. ఒక దినుసు వెలగ†.
పుల్లసిలు(ల్లు). అ.క్రి. వివర్ణమగు; శోభపడు
పుల్లాకు. రూ. పుల్లె.
పుల్లావు. కపిలగోవు.
పుల్లియ. రూ. పుల్లె.
పుల్లిరుసు. తొండపు బ్రాటికి అనువుగా సమర్చిన చిన్న యిరుసు.
పుల్లు తృణము, కసవు. విణ అల్పము.
పుల్లుడి. ఒకానొకప్పుడు సేద్యమున కుపయోగించెడి కెల.
పుల్లుటుకుపాము. సర్పవిశేషము.
పుల్లె. విస్తరాకు; ఎంగిలి విస్తరి.
పుల్లెవ. ఒకానొక మందుచెట్టు.
పువు. పువ్వు.
పువుఁబోఁడి. రూ. పువ్వుఁబోఁడి.
పువ్వాటు. ముందు వెనుకల నుయ్యెలవలె నూఁగాడుట.
పువ్వార. ఈఁదు కొబ్బరి తాడు మొదలగు వానివంటి చెట్లయొక్క పూఁత.
పువ్వారుఁబోఁడి. పువ్వుఁబోఁడి.
పువ్విలుకాఁడు. } మన్మథుఁడు, పుష్పధన్వుఁడు.
పువ్విలుతుఁడు. }
పువ్వు పూవు, పుష్పము. [లతలు.
పువ్వుఁదీవెలు. బ. పూఁదీఁగెలు, పుష్ప
పువ్వుంబోఁడి. పువ్వుఁబోఁడి. [యాఁడుది.
పువ్వుఁబోఁడి. పువ్వువలె అందమైన
పువ్వుటెత్తు. చిత్రము వ్రాసెడు వాగర.
పువ్వుతేనె. పుష్పరసము, మకరందము.
పువ్వుదోయిళ్ళు. బ. పుష్పాంజలులు.
పువ్వులపొట్లము. చిత్రము వ్రాసెడువాగర.
పువ్వుల ముడుపు సీమంతోన్నయనము.
పుషితము. సం. విణ. పోషింపఁబడినది.
పుష్కర. సం. మెట్టతామర†

పుష్కరము. సం. ఆకాశము; జలము; తెల్లతామర; మెట్టతామరదుంప; ఏనుఁగు తొండము చివర; వాద్యముల ముఖము; కత్తివాదర; బాణము; చెంగల్వకోష్టు†; పుష్కరతీర్థము; ఒకయోగము; బెగ్గురుపక్షి; ఒక సర్పము; పుష్కరద్వీపము; ఒక మేఘరాజము. [గలస్త్రీ.
పుష్కరాక్షి. సం. తామరలవంటి కన్నులు
పుష్కరాహ్వము. సం. బెగ్గురుపక్షి.
పుష్కరి సం. ఏనుఁగు.
పుష్కరిణి. సం. నలుచదరముగా త్రవ్విన కోనేఱు; తామర కొలను; ఆఁడేనుఁగు.
పుష్కరుఁడు. ఒక యక్షుఁడు; వరుణుని కొడుకు. [ద్ధము, నిండారు.
పుష్కలము. సం. విణ. శ్రేష్ఠము; సమృ
పుష్టము. సం. విణ. పోషింపఁబడినది; బలిసినది.
పుష్టి. సం. పోషణము; బలుపు; సమృద్ధి.
పుష్పంధయము సం. తుమ్మెద, మధుపము.
పుష్పకము. సం. కుబేరుని విమానము; కుసుమాంజనము, రత్నకంకణము; కుంపటి; కృష్ణుని తేరిగుఱ్ఱములలో నొకటి.
పుష్పకేతువు. సం. కుసుమాంజనము; మన్మథుఁడు. [నందలి యేనుఁగు.
పుష్పదంతము. సం. వాయవ్య దిక్కు
పుష్పదంతుఁడు. సం. ఒక విద్యాధరుఁడు
పుష్పధన్వుఁడు. సం. మన్మథుఁడు.
పుష్పపుటము సం. అభినయహస్తవిశేషము
పుష్పఫలము. సం. వెలగ†. [విశేషము.
పుష్పమంజరి. సం. పూగుత్తి. బ. ధాన్య
పుష్పము. సం. పూవు; ముట్టురక్తము; గండివనము†; మాచిపత్రి†.
పుష్పరథము. సం. పూలతేరు, విహారయోగ్యమగురథము
పుష్పరాగము. సం. పీతమణి, పచ్చ.
పుష్పరసము. సం. పూఁదేనె.
పుష్పలావిక. సం. పూలుకోసెడి స్త్రీ; పూలబంతులు పరిములు మొ॥ గ్రుచ్చి అమ్మెడు ఆఁడుది?.
పుష్పలిహము } సం. తుమ్మెద.
పుష్పలోలుపము }
పుష్పవంతులు, సం, సూర్యచంద్రులు.

పుష్పవతి. సం. రజస్వల.
పుష్పవాటిక. సం. పూలతోఁట.
పుష్పశరుఁడు. సం. మన్మథుఁడు.
పుష్పసమయము. సం. వసంతఋతువు.
పుష్పాయుధుఁడు. సం. మన్మథుఁడు.
పుష్పించు. సం. అ. క్రి. వికసించు.
పుష్పిక. సం. గద్య; దంతమలము; లింగమలము.
పుష్పిణి. సం. రజస్వల.
పుష్పితము. సం. విణ. పూచినది.
పుష్యమి. పుష్యనక్షత్రము.
పుష్యము. సం. పుష్యమి; పుష్యమాసము; కలియుగము.
పుష్యరథము. సం. పుష్పరథము.
పుసలాయించు. స. క్రి. బుజ్జగించు.
పుసి. నేత్రమలము. దూషిక.
పుసుకు. తుమ్ముట మొదలగువాని యందగు ధ్వన్యనుకరణము.
పుస్తక భండారము. సం. గ్రంథాలయము.?
పుస్తక భాండాగారము. గ్రంథాలయము. రూ. పుస్తకభాండారము.
పుస్తకము. సం. లిఖిత పత్ర సంపుటము.
పుస్తము. సం. శిల్పము, శిల్పుల పని; పుస్తకము; మాంసపుచక్కిలము;? సాలెవాఁడు పడుగు చేయుట.?
పుస్తు. దుర్గంధము.
పుస్తె. తాలిబొట్టు, మంగళ సూత్రము; మంగళసూత్రమున గ్రుచ్చెడు బంగారు బిళ్ళ.
పుస్తెముడుపు. కంటెబొట్టు; రెండవ వివాహమైన స్త్రీ, మాఱుమనువుది.
పుళిందము. సం. 56 దేశములలో నొకటి.
పుళిందుఁడు. సం. (ఇతర భాష తెలియక అడవియందు వాసము చేయుచు మిక్కిలి జీవహింసాపరుఁడై తిరిగెడు) ఒక జాతి మ్లేచ్ఛుఁడు (బోయవాఁడు); చెంచువాఁడు?

## పూ

పూ. పుష్పము.
పూంచు. ప్రే. రూ. పూనుచు.
పూఁచి. పూఁట, బాధ్యత, జబాబుదారీ
పూఁచు. అ. క్రి. పూను.
పూఁజేప. మత్స్యవిశేషము.
పూఁట. సంధ్య; దినము; కాలము; పగటిలో సగము; ఒకఁడు చేయవలసిన పనిని నేను చేసెదనని మఱియొకఁడు పూనుట, ప్రతిభూత్వము. విణ పూఁటకాఁపు
పూఁటకాఁడు. విణ వంటవాఁడు.
పూఁటకాఁపు విణ. ప్రతిభువు, ఒకఁడు చేయవలసిన పనిని నేను చేసెదనని పూఁచీ పడువాఁడు
పూఁటకూళ్లమ్మ. వెల తీసికొని వేళ వేళకు అన్నము వండి పెట్టెడు వంటలక్క.
పూఁటకూళ్ల యిల్లు. పూఁటకూళ్ళు వండి పెట్టెడు గృహము
పూటకూళ్లవాఁడు వెల తీసికొని పూఁట పూఁట అన్నము పెట్టువాఁడు.
పూఁటకూళ్లు. బ. వెలతీసికొని వేళ వేళకు పెట్టెడు అన్నము.
పూఁటపడు. అ. క్రి. పూఁచీపడు.
పూఁటపాటు. పూఁచీపడుట.
పూఁటపెట్టు. ప్రే. పూఁచీపెట్టుట.
పూఁడులు. విణ. బ. అనేక సంవత్సరములు. రూ. పూండ్లు.
పూఁత. పూయుట, చర్చ; గంధాదులు; సున్నపుగచ్చు.
పూఁదఱి. వసంతఋతువు, పుష్పసమయము.
పూఁదేనియ. పుష్పరసము, పూఁదేనె.
పూఁపు. ఉద్యమము, పూనిక; శక్తి; శౌర్యము.
పూఁబాళ. పూగుత్తి. జ. ధాన్య విశేషము.
పూఁబిందె. మిక్కిలి లేఁత పిందె. రూ. పూఁబిందియ.
పూఁబోఁడి. పువ్వుఁబోఁడి.
పూగము. సం. పోఁక, సమూహము; పోకమ్రాను; గంగరావి.
పూగీఫలము. సం. పోఁకకాయ.
పూగుత్తి. పుష్పమంజరి.
పూచి-క. తృణభేదము; బాధ్యత, పూఁచీ
పూచినది. పుష్పితము.
పూచినమావు. మచ్చలుగల గుఱ్ఱము.
పూచీ. గ్రా. జబాబుదారీ, పూఁచీ.

పూచెండు. పుష్పకందుకము.
పూచే. అ క్రి. పుష్పించు; తప్పనుల్లు పొడుము; నిస్సారమగు.
పూజ. సం. అర్చన, దేవతాదులకు చేసెడి పరిచర్య, అర్ఘ్యపాద్యాద్యుపచారము; బహుమానము.
పూజకుఁడు. సం. విణ అర్చకుఁడు.
పూజనము. సం. అర్చన, పూజచేయుట.
పూజనీయుఁడు. సం. విణ. పూజింపఁదగిన వాఁడు. [చేయు.
పూజించే. సం. స క్రి. అర్చించు, పూజ
పూజితవ్యుఁడు. సం. విణ పూజనీయుఁడు
పూజితుఁడు, సం. వేలుపు విణ పూజింపఁబడ్డవాఁడు.
పూజె. ఘటాదుల మీఁది చిత్రము.
పూజెకుండలు } బచ్చెనపని చేసిన పెండ్లి
పూజెగులు } కుండలు.
పూజెసేయు. స. క్రి. ఘటాదులను చిత్రించు. [దగినవాఁడు.
పూజ్యుఁడు. సం. మామ. విణ. పూజింపఁ
పూజె అర్చన, పూజ.
పూజేరి. అర్చకుఁడు. రూ. పూజారి.
•పూటము. బరువు.
పూడ. గుదము, ముడ్డి.
పూడిక. నూయి మొదలగు వానియందు అడుగునపూడిన మన్ను.
పూడు. పూడిక. అ. క్రి. మట్టి మొదలగు వానిచే పల్లము నిండు; నిండు.
పూడుఁబాము. డుండుభము, మట్టిలో పూడియుండు ఇరుదలలపాము.
పూడుచే. ప్రే. పూడఁజేయు; పాఁతు. రూ. పూడ్చు.
పూడుపు. పూడ్చుట; నిక్షేపము.
పూత. వికసనము, పూచుట.
పూతక్రతాయి. సం. శచీదేవి.
పూతక్రతువు (ఁడు). సం. ఇంద్రుఁడు.
పూతన. సం. ఒక రాక్షసి; కరక†; బాలగ్రహవిశేషము.
పూతనము. సం. గజవిశేషము.?
పూతము. సం. విణ. తూర్పెత్తినది; పరిశుద్ధమయినది; వడియఁబోసినది; పవిత్రమైనది,

పూతిక. సం. పునుఁగుపిల్లి
పూతికము. సం. నెమిలడుగు చెట్టు. విణ. దుర్గంధముగలది.
పూతికరజము. సం. నెమిలడుగుచెట్టు.
పూతికాష్ఠము సం. దేవదారువు† ; సరళవృక్షము.
పూతిగంధము. సం. దుర్గంధము; గంధకము
పూతిగంధి సం. విణ. దుర్గంధము గలది.
పూతిదారువు దేవదారువు†.
పూతిఫలి. సం కారుగచ్చ†.
పూతిపునుఁగు మి. తెట్టుపునుఁగు.
పూత్యండము. సం. కస్తూరిమెకము; కంపు గల ఒక పురుగు.
పూదె. బంగారుపూస రూ. పూదియ
పూదెగట్టు. అ. క్రి. బంగారు పూసగా చేర్చడు.
పూనిక } ఉద్యమము, పూనుట; శపథము.
పూనికి }
పూనిగొల్లలు బ. గొల్లలలో నొక తెగవారు
పూనీరు. పన్నీరు.
పూను అ క్రి. కడగు. ఉద్యమించు. స. క్రి. ధరించు; వహించు.
పూనుచే. ప్రే. పూనఁజేయు రూ. పూన్చు.
పూమాక. మిక్కిలి సన్నమాక.
పూమానె. సంపెంగ మానె.
పూనె. బరణి.
పూన్కి. రూ. పూనిక.
పూన్కికాఁడు. విణ. పూనిక గలవాఁడు.
పూన్చు. ప్రే. పూంచు.
పూప. శిశువు; మిక్కిలి లేఁత కాయ; కంటిపాప. విణ లేఁత.
పూపము. సం. భక్ష్యము; పిండివంట.
పూపళిక. సం. పోళీలు, ఒక పిండివంట.
పూబంతి. పూలచెండు, పుష్పకందుకము.
పూబోడి. పూఁబోఁడి.
పూమేను. మత్స్యవిశేషము.
పూమొగ్గ. ముకుళము, అరవిరి
పూయము. సం. విఱిగిన నెత్తురు, చీము; జాదము;? పీసఁగు. ?
పూయు. స. క్రి లేపనము చేయు, చందనము మొదలగుదానిని అలఁదు; మన్ను మొదలగుదానిని మెత్తు.

పూరకము సం. మాదిఫలము†; గాలిని మెల్లఁగా లోపలికిఁ బీల్చుట.
పూరకుఁడు సం. విణ. నించువాఁడు, పూరించువాఁడు.
పూరగించు. స. క్రి. వెలివేర్చు; కదపు
పూరగిల్లు } అ. క్రి. నిండు, పూర్ణమగు
పూరటిల్లు }
పూరణము. సం. నించుట; గుణించుట ; కుడుము మొదలగు పిండివంట లోపల బెల్లము వేసి నూరిన పప్పుముద్ద మొ॥; ? కైవడిముస్తె†; బూరుగు†; గలిజేరు† ? విణ. నించునది. [బూరుగు†.
పూరణి. సం. వాపతింతువు, పేక;
పూరము సం. ప్రవాహము; జలప్రవాహము; భక్ష్యము; పూరీ; వ్రణసంశుద్ధి; అగలువత్తి; గలిజేరు†.
పూరా. హిం విణ. సంపూర్ణమైన.
పూరి. మృగముల చనుపాలు ; తృణము, గడ్డిపఱక
పూరించు. సం. స. క్రి. పూరగించు;నించు
పూరిక. సం పూరీ; బూరె. ? [బడ్డది.
పూరితము సం.విణ.నింపఁబడ్డది;గుణింపఁ
పూరిల్లు. గడ్డిల్లు, తృణకుటి.
పూరీ. సం. అపూపవిశేషము, మంటకము.
పూరుదొన్నె. ఒకానొక చెట్టు.
పూరుషుఁడు. సం. పురుషుఁడు.
పూరెడు. పూరెడుపిట్ట.
పూరేకు పుష్పదళము. బ. ధాన్యవిశేషము
పూరేడు. పక్షివిశేషము.
పూర్ణ. సం. తిథివిశేషము. [కుడుములు.
పూర్ణగర్భములు. సం. బ. బూరెలు;
పూర్ణపాత్రము. సం. తండులాది యోగ ద్రవ్య పూర్ణమైన పాత్రము;హోమాంతమున నిచ్చెడి బ్రహ్మదక్షిణ, జలపూర్ణమైన పాత్రము; పుత్రజన్మోత్సవాదుల యందు అధిపతి శరీరమునుండి సేవకులు సంతోషముతో దోఁచుకొనెడి వస్త్రాభరణాదులు.
పూర్ణమాసము. సం. పున్నమనాటి యాగము. రూ. పౌర్ణమాసము.
పూర్ణమాసి. సం. పున్నమ.

పూర్ణము. సం. విణ. నిండినది; నిండు; శక్తిగలది; సమస్తము; వింటినారిని చెవి దాఁక తిగుచుట.?
పూర్ణానకము. సం. పుత్రజన్మాద్యుత్సవ కాలమునందు సేవకులు సంతోషముచే అధిపతి శరీరమునుండి దోఁచుకొనెడి వస్త్రాభరణాదికము; తప్పెట;పాత్రము; పూర్ణపాత్రము.
పూర్ణిమ. సం. పున్నమ. [మగు.
పూర్ణీభవించు సం. అ. క్రి. నిండు, పూర్ణ
పూర్తము. సం. బావిని చెఱువును కుంటను త్రవ్వించుట గుడికట్టించుట తోఁట పెట్టించుట అన్నసత్రము పెట్టుటయనెడి స్మార్తకర్మ; పాలనము. విణ. నింపఁబడినది; కప్పఁబడినది; పాలింపఁబడినది.
పూర్తి. సం. పూరణము, నింపుట; నిండారుట; పర్యాప్తము.
పూర్ణము. కుడుములు మొదలగు పిండి వంటలలోపలఁ బెట్టెడు బెల్లము వేసి నూరిన పప్పుముద్ద. మొ.
పూర్వ. సం. తూర్పు, తొలిదిక్కు.
పూర్వకము. సం. విణ. మొదటిది.
పూర్వగంగ. సం. నర్మదానది.
పూర్వజ. సం. అక్క. విణ. మొదట పుట్టినది. [పుట్టినవాఁడు.
పూర్వజుఁడు. సం. అన్న. విణ మొదట
పూర్వదేవులు. సం. బ. తొలివేల్పులు.
పూర్వపక్షము. సం. శుక్లపక్షము; చోద్యము, శంక.
పూర్వపర్వతము. సం. తూర్పుకొండ.
పూర్వఫల్గుని. సం. పుబ్బ, ఒక నక్షత్రము
పూర్వభద్రపదము } సం. పూర్వాభాద్ర,
పూర్వభాద్రపదము } ఒక నక్షత్రము.
పూర్వమీమాంస. సం. ధర్మసూత్రములు.
పూర్వము. సం. విణ. మొదటిది, మొదటి దిక్కుది; మొదటిచోటిది; మునుపటి కాలముది. అవ్య. మొదట.
పూర్వరంగము. సం. నాటకమునకు మొదలు చేసెడి నాందీపాఠము మొ.
పూర్వరాగము. సం. శ్రవణమువలనఁగాని దర్శనమువలనఁగాని నాయికానాయ

కులకలయికకు ముందేర్పడెడి అనురాగ విశేషము. [రాత్రి.
పూర్వరాత్రము. సం. ముందటి దినము
పూర్వాషాఢ. సం. ఒకనక్షత్రము. [భాగము.
పూర్వాహ్ణము. సం. పగటియొక్క మొందటి
పూర్వులు. సం. స. బ. ముందటివారు.
పూర్వోత్తర. సం. ఈశాన్య దిగ్భాగము.
పూఱెక్క } పువ్వుదళము.
పూఱేకు }
పూలకము. సం. గడ్డిపిడికిలి; గడ్డివామి.
పూలగురివెంద. వాసంతి†.
పూలమట్ట. మత్స్యవిశేషము.
పూలము. సం. గడ్డివామి; గడ్డియున్న పిడికిలి. [పుష్పధారణము.
పూలముడుపు. గర్భిణికి చేయించెడు
పూలమ్మువాఁడు. మాలకారి.
పూలవరహా. ఒక నాణెము. [ధన్వుఁడు.
పూలవిలుతుఁడు. మన్మథుఁడు, పుష్ప
పూలి. ఒకానొక చెట్టు; పూలవరహా.
పూవత్తి. బాణసంచు విశేషము.
పూవింటి–వాఁడు } పుష్పధన్వుఁడు, మన్మథుఁడు.
పూవిలుకాఁడు }
పూవిలుతుఁడు }
పూవు. పుష్పము; కాఁకరవత్తి మొదలగు వాని యందలి పువ్వు; కంటియందు పడెడి పువ్వు; సౌందర్యము.
పూవుఁబోఁడి. రూ. పువ్వుబోడి.
పూవుగట్టు. అ. క్రి పూవుగలదియగు.
పూవుటెత్తు } చిత్రము వ్రాసెడి వాగలు.
పూవులపొట్లము }
పూష. సం సూర్యుఁడు. [నొకఁడు.
పూషుఁడు. సం. ద్వాదశాదిత్యులలో
పూస. వ్రేలు మొదలగువాని కీలు, పూస; రంధ్రము కలిగిన మణి. [హారము.
పూసకట్టెము. భక్ష్య విశేషము, మనో
పూసకామంచి. తృణవిశేషము†.
పూసగురుగింజ గురిజ, గుంజాలత.
పూసగురువెంద. గుంజాలత.
పూసయెముక కశేరుక, వెన్నుపూస.
పూసలగురివెంద. గుంజాలత.
పూసలవాఁడు. మణికారుఁడు, రత్నములు సానపెట్టువాఁడు.

# పృ

పృక్క. సం. పిక్క.
పృక్తము. సం. విణ. కూడుకొన్నది.
పృక్తి. సం. స్పర్శము.
పృచ్ఛ. సం. ప్రశ్నము, అడుగుట.
పృచ్ఛించు. సం. పశ్న చేయు, ప్రశ్నించు
పృతన. సం. సేన; సేనావిశేషము. (243 ఏనుఁగులు, 243 రథములు, 729 గుఱ్ఱములు, 1215 మంది కాల్బంటులు గల సేన). [పృతనాషాహుఁడు
పృతనాషాట్టు సం. ఇంద్రుఁడు. రూ
పృథ. కుంతీదేవి.
పృథక్పర్ణి సం. కోలపొన్న†.
పృథగ్జనుఁడు. సం. నీచుఁడు; మూర్ఖుఁడు; పాపి. [ములు గలది.
పృథగ్విధము. సం. విణ. పెక్కు విధ
పృధివి. సం. భూమి. [భము†.
పృధివీపతి. సం. రాజు; యముఁడు; వృష
పృధుకంఠము కుమ్మరి పురుగు.
పృధుకము. సం. అటుకులు; శిశువు.
వృధురోమము. సం. చేఁప. విణ. పెద్ద వెంట్రుకలు గలది. [గొప్పది.
పృధులము. సం. విణ. విరివియైనది,
పృధువు. సం. నల్లజీలకఱ ఇంగువచ్రూను; అగ్ని; ఒకరాజు. విణ గొప్పది, విరివియైనది
పృధ్వి. సం. పుడమి, భూమి; ఇంగువ చ్రూను; నల్లజిలకఱ. విణ. విరివియైనది.
పృధ్వీక. సం. ఏలకి†; నల్లజిలకఱ†; ఇంగువ చ్రూను. [పులి; చిఱుతపులి; చెట్టు
పృదాకువు సం. ఏనుఁగు; పాము; తేలు;
పృశ్ని. సం. కిరణము; బోయవాఁడు. విణ. అలిపిరి.
పృశ్నిపర్ణి. సం. కోలపొన్న†.
పృషతము. సం. దుప్పి; నీటితుంపురు. విణ. బ్రహ్మబిందువులతోఁ గూడినది.
పృషత్కము. సం. బాణము.
పృషత్తు. సం. రూ. పృషతము.
పృషదంశకము. సం. పిల్లి.
పృషదశ్వుఁడు. సం. వాయువు.

వృషదాజ్యము. సం. పెరుగుతోఁ గలపఁబడిన నేయి.
వృష్టము. సం. విణ. అడుగఁబడినది.
వృష్టి. సం. తాఁకుడు, కిరణము.
పృష్ఠచక్షువు సం. ఎలుఁగుబంటి; ఎండ్రకాయ.
[కడచినపనికి చింతించుట.?
పృష్ఠమాంసాదనము. సం. కొండెము;
పృష్ఠమాంసాదనుఁడు. సం. విణ, కొండెకాఁడు.
పృష్ఠము. సం. వీఁపు; వెనుకప్రక్క; యజ్ఞసంబంధి స్తోత్రవిశేషము;పుట, పేజీ
పృష్ఠ్యము. సం. పృష్ఠములనెడి యజ్ఞసంబంధి స్తోత్రవిశేషముల సమూహము; మోపుమోసెడు గుఱ్ఱము.
పృష్ణి. సం. సూర్యుఁడు; కాలిమడమ; వాఁచు; కిరణము ?

## పె

పె. పెనుపుశబ్దముయొక్క లుప్తరూపము; ఒక స్త్రీప్రత్యయము. (అపె, ఈపెయని.)
పెంకి. ఒకానొకతీఁగ.
పెంకు. ఇంటికి కప్పెడు ఓడుబిల్ల; కుండ మొదలగువాని పెంచిక; కరోటివిశేషము
పెంకె. విణ. మొండికట్టె; మూర్ఖుఁడు.
పెంకెపురుగు. ధాన్యమునకుఁ బట్టెడు ఒక దినుసుపురుగు.
పెంచి. పించు.
పెంచిక. కుండ మొదలగువాని పెంకు.
పెంచెము. పించియము.
పెంచె. రూ. పెనుచు.
పెంచుకొను. స. క్రి. దత్తుతీసికొను.
పెంచులబేరి. బాలక్రీడా విశేషము.
పెంజీకఁటి. కటిక చీఁకటి, గాఢాంధకారము; అవ్యక్తము, అజ్ఞానము.
పెంజెర. ఒకదినుసుకొండచిలువ.
పెంట. చీఁపురుకట్టచేత తుడిచినప్రోగు, చెత్త, అవకరము; ఎరువుకుప్ప; సమూహము; ఆవులమంద ముందున్న చోటు.
పెంటగట్టు. అ. క్రి. పెంటకైమందగట్టు.
పెంటపట్టు.పసులు మొదలగు వానిదొడ్డి.
పెంటి. పశుపక్ష్యాదులలో ఆఁడుది.
పెంటిక. ఉండ ఉండగా వేసెడు మేఁక మొదలగువాని పేఁడ
పెంటికరడు చిన్నఅల.
పెంటిజింక. ఆఁడుజింక.
పెంటిపడు. అ. క్రి. కవగూడు.
పెంటిపెంజర. పాములలో భేదము.
పెంటిపెనపరి. ఆఁడుదానితో పెనఁగులాడువాఁడు.?
పెంట్రిక } మేకలు మొదలగు దాని
పెంట్రుక } పెంటిక.
పెండ. పేఁడ.
పెండరము. గండపెండేరము. [రము†.?
పెండలము. ఒక జాతి దుంప† ; గండ
పెండారము. గండపెండేరము.
పెండారి మూక. దండు తాలూకు అల్లరి జనము.
పెండియము. పెండేరము; దొడ్డి మొదలైనవాకిటికిఁబెట్టెడు పెండెము.
పెండిలి. వివాహము. [హమగు.
పెండిలియగు. స. క్రి. పెండ్లియగు, వివా
పెండిలియాడు. స. క్రి. పెండ్లియాడు, వివాహమగు.
పెండిలిసేయు. స. క్రి. పెండ్లిచేయు, పెండ్లాడు. ప్రే. పెండ్లాడఁజేయు.
పెండె. ఇంటి వాసములమీఁద అడ్డముగా వేసి కట్టెడు కొయ్య; పొగాకు మొదలైనవాని నగయందు నగము.
పెండెకట్లు. బ. పెండెలవలె పట్టెలుగాఁ దీర్చిన విభూతి రేఖలు.
పెండెము. రూ. పెండియము.
పెండెరము. పెండేరము.
పెండేరము. రూ. పెండారము, అందె.
పెండ్లము. పెండ్లాము.
పెండ్లాడు. స. క్రి. పెండ్లియాడు.
పెండ్లాము. అగ్నిసాక్షిగా వివాహమైన భార్య.
పెండ్లి. వివాహము. బ. పెండ్లిండ్లు.
పెండ్లికుండలు. బ. పూజలుపెట్టి పెండ్లియందుపయోగించెడు కుండలు.
పెండ్లికూఁతురు. వివాహ దీక్షితురాలు, వధువు; కోడలు.

పెండ్లికొడుకు. వివాహ దీక్షితుఁడు, వరుఁడు; అల్లుఁడు.
పెండ్లిగుమ్మడి. వివాహాది శుభదినముల యందు ఉపయోగించెడు గుమ్మడి, బూడిదగుమ్మడి†.
పెండ్లినడక. పెండ్లియందువలె తిన్నగా నడచు నడక.
పెండ్లియరుఁగు. వివాహవేదిక, పెండ్లి యందు వధూవరులు కూర్చుండుటకై క్రేలెఁడు ఎత్తున చౌకముతీర్చి వేసెడు తిన్నె.
పెందగడియ. ధ్వజము.
పెందలకడ } పెందలాడ } ద. క్రి. విశ. ప్రొద్దుపోక మునుపు.
పెందిరువడి. (వైష్ణవ పరిభాషయందు) గరుత్మంతుఁడు.
పెందెరువు. రాజమార్గము.
పెందొడ. ఊరుమూలము.
పెంద్రోవ. ముక్తి.
పెంపగు. అ. క్రి. వర్ధిల్లు.
పెంపరలాడు. స. క్రి. చంపు. [చెందు.
పెంపారు అ. క్రి. గొప్పయగు, పెంపు
పెంపు. వృద్ధి. సమృద్ధి; నాశము; అతిశయము; గౌరవము; మహత్వము. ప్రే. చంపు; నాశముచేయు.
పెంపుజెందు. అ. క్రి. వృద్ధిబొందు.
పెంపుడు. విశ. పెంపఁబడినది.
పెంపుడుకొడుకు. పెంచుకొన్న కొడుకు.
పెంపుడుగున్న. కోయిల.
పెంపుడుచిలుక. పెంచిన చిలుక.
పెంపుడుతల్లి. పెంచుకొన్నతల్లి.
పెంపుమీఱు అ. క్రి. అతిశయించు.
పెకలించు. ప్రే. పెకల్చు.
పెకలు. అ. క్రి. పెల్లగిల్లు; ప్రయాణమగు.
పెకలుచే. ప్రే. పెకలించు.
పెక్కండ్రు. స. బ. అనేకులు.
పెక్కణము. అభినయముతోడి నృత్యము; మల్లరంగము.
పెక్కలి. ఒకానొక చెట్టు.
పెక్కు. స. అనేకము.
పెక్కురు. స. బ. అనేకులు.

పెక్కువ. వర్ధనము; ఆధిక్యము.
పెగడ. రూ. ప్రెగడ.
పెగలు. అ. క్రి. పెకలు.
పెగలుచే. ప్రే. పెకల్చు.
పెగ్గడ. మంత్రి. [గుమ్మడు†.
పెగ్గుమ్మడు. కార్మర్యము, పెద్ద
పెగ్గురు. బెగ్గురుపక్షి.
పెచ్చారి. విశ. మూర్ఖుఁడు.
పెచ్చు. అక్క అనుబట్టి నాణెములమార్పు మొదలగు వానియందు అధికముగా నిచ్చెడు ధనము; ఫలాదులపైనుండు తోలు. విశ. అధికము. [విజృంభించు.
పెచ్చుపెరుగు. అ. క్రి. వృద్ధిఁబొందు;
పెటపెట. పండ్లు కొఱుకుట మొదలగు వానియందగు ధ్వన్యనుకరణము; కొయ్య మొ॥ బ్రద్దలగు ధ్వని.
పెటపెటమను } పెటపెటలాడు } అ. క్రి. పెటపెట అను ధ్వని కలది యగు.
పెటిలు అ. క్రి. పెట్లు.
పెటుకు. విశ. విరసము.
పెటులు పెట్లుఁగ్రోవి. అ. క్రి. పెట్లు.
పెట్ట. కుక్కుటి, ఆఁడుకోడి; పెంటి.
పెట్టపోలి } పెట్టమారి } ఆఁడు కోడివలెనుండు పుంజు
పెట్టియ. పేటిక. రూ. పెట్టె.
పెట్టు. దెబ్బ; ఈవి, దానము, త్యాగము; మాఱు; అవృత్తి అ. క్రి. కలుగు స క్రి నిక్షేపించు, ఉంచు; పక్షులు మొ॥ గర్భమునుండి గ్రుడ్లను వెలిపుచ్చు; గ్రుడ్లు పొదిఁగి పిల్లను చేయు; ధరించు; దానము చేయు; ఇచ్చు; మోపు; గోడ మొదలగు వానిని లేపు; నాటు; కొట్టు.
పెట్టుఁజెట్టు. కల్పవృక్షము.
పెట్టుకొను. స. క్రి. ఉంచుకొను.
పెట్టుకోలు. పెట్టుకొనుట.
పెట్టుడు. ఈవి, త్యాగము.
పెట్టుబడి. మూలధనము, దేనికేని వెచ్చము నకై మొదట పెట్టిన ధనము.
పెట్టుమందు. వశ్యౌషధము.
పెట్టువడు. అ. క్రి. దెబ్బతిను.
పెట్టె. పేటిక, సొమ్ములు మొదలగునవి

యుంచెడు పెట్టె; పల్లకి నడిమి పెట్టె; బండిపరముమీఁది పెట్టె; పాము చుట్టు కొను చుట్ట. [ర్చిన బండి.

పెట్టెబండి. పరముమీఁద బెట్టెవలె నమ

పెట్టెఱుఁగుమ్రాను. కల్పవృక్షము

పెట్టెవెట్టు. అ.క్రి. (పాము) చుట్టుకొను.

పెట్రకొలికికట్టు. స. క్రి. పెడఱెక్కలు విఱిచికట్టు.

పెట్లకంబము. అదురుకేటు గొట్టము.

పెట్లదిమ్మె. అదురుకేటు గొట్టము; చేలయందు పక్షులను తోలుటకై సర్పాకారముగా చేని పట్టుకొని యుండెడు చేరు. [గలవాఁడు.

పెట్లమారి. విణ. దెబ్బలుతిను స్వభావము

పెట్లాఁగు. మల్లబంధ విశేషము.

పెట్లు. కాలి ధ్వని పూర్వకముగ బ్రద్దలగు; (చర్మము మొ॥ బ్రద్దలగు.

పెట్లుఁగ్రోవి. అదురుకేటు గొట్టము.

పెట్లుప్పు. ఒక దినుసు ఉప్పు.

పెఱిల్లు. దెబ్బ తగులుట పిడుగు పడుట మొదలగువాని యందగు ధ్వన్యను కరణము [రీతము.

పెడ. వెనుక. విణ. పెద్ద; వెనుకటిది; విప

పెడఁబాయు. స.క్రి. ఎడఁబాయు.

పెడక. కత్తివెనుక భాగము; ఆకు వెనుక భాగము.

పెడకంటి. కాఁపువారి జాతి విశేషము.

పెడకట్టె. విణ. మూర్ఖుఁడు; మూర్ఖురాలు.

పెడకట్టెమాట. విపరీత వాక్యము.

పెడకట్లు. బ. చేతులను వెనుకకు విఱిచి కట్టుట.

పెడకేలు. వెనుకకు త్రిప్పిన భుజము.

పెడగాలు. వెనుకకు మడిచిన కాలు.

పెడచెయ్యి. చేతివెనుకటి భాగము, కరపృష్ఠము.

పెడచెవి. చెవి వెనుకటిభాగము.

పెడచెవిపెట్టు. స. క్రి. వినకపోవు.

పెడచేయి. రూ. పెడచెయ్యి.

పెడతల. కృకాటిక, తలవెనుకటిభాగము

పెడదారి. కాపథము, తప్పుత్రోవ.

పెడనెల. అ ప్ర. తీర్పరి. [ములు.

పెడపట్లు. బ. వెనుకభాగమునున్న స్థల

పెడప్రొయ్యి. ప్రొయ్యిప్రక్క ప్రొయ్యి.

పెడబొబ్బ. సింహనాదము, యుద్ధము నందుత్సాహముచే చేయుధ్వని; విపరీత ధ్వని.

పెడమరలు } వెనకకు తిరుగుట. అ. క్రి.
పెడమర్లు } వెనుకకు తిరుగు.

పెడమఱు. అ. క్రి. వెనుకకు మరలు. ప్రే. పెడమరించు.

పెడమల్లె. ఒకజాతి పెద్దమల్లె.

పెడము }
పెడమొగము } వెనుకకు తిరిగిన ముఖము.

పెడమొగముపెట్టు. అ క్రి విముఖతనొందు

పెడమోము పెడ మొగము.

పెడమోమువడు. అ. క్రి వెనుకకుతిరిగిన మొగమగు, విముఖత నొందు.

పెడరేచు. ప్రే. పురికొలుపు.

పెడలు. పెరడు. [రాలు.

పెడనరకట్టె. విణ. మూర్ఖుఁడు; మూర్ఖు

పెడనరము. మౌర్ఖ్యము.

పెడిసె. అ ప్ర. పక్షివిశేషము.

పెడుచేఁడు బాలుఁడు.

పెడులు. అ. క్రి. పెట్లు.

పెడ్డ. మట్టిపెల్ల, లోష్టము.

పెణక. ఇంటియొక్క ఒక భాగపుకప్పు.

పెతరులచుక్క. పైత్రము, మఘానక్షత్రము

పెతరులసామి. యముఁడు. పితృపతి.

పెతరులు. బ. పితరులు, పితృదేవతలు.

పెత్తనగాఁడు. విణ. అధికారి.

పెత్తనము. అధికారము; పెద్దతనము, వార్ధక్యము.

పెద. విణ. రూ. పెద్ద.

పెదతండ్రి. జ్యేష్ఠ పితృవ్యుఁడు.

పెదవి. ఓష్ఠము.

పెద్ద. విణ. వృద్ధుఁడు. పెద్దవాఁడు, జ్యేష్ఠుఁడు; జ్యేష్ఠురాలు; గొప్పవాఁడు; పెద్దది; గొప్పది; అధికము; శ్రేష్ఠము; దీర్ఘము. క్రి. విణ. అత్యంతము.

పెద్దకక్కెర. కర్కరేటువు.

పెద్దకాఁకర. మహాకారవెల్లము†.

పెద్దకాఁచి. కాకాదని†.

పెద్దకాఁపు. విణ. గ్రామాధికారి, ఊరి పెత్తనముచేసెడి కాఁపు.

పెద్దకాలము. మి. చాలకాలము.
పెద్దకూఁకటిమూఁగ. కళింగవిశేషము.
పెద్దకొంగ. బలాక.
పెద్దగటిక. గండాలి†.
పెద్దగుమ్మడి. పెండ్లిగుమ్మడి†.
పెద్దగుమ్ముడు. శ్రీపర్ణి†.
పెద్దగోరంట. కురంటకము†.
పెద్దచేఁతరాని. ఝురసి†.
పెద్దచేమంతి. మహాసహా†.
పెద్దజిలకఱ్ఱ. సోపు, జీరకవిశేషము†.
పెద్దజెల్లిమెకము. సృమరము.
పెద్దతనము వృద్ధత్వము; గొప్ప; గౌర వము. [నడిపించువాఁడు.
పెద్దతల. విణ. పెద్దగానుండి కార్యముల
పెద్దతుమ్మి. మహాద్రోణము†.
పెద్దది. విణ. గొప్పది.
పెద్దదవనము. దమనక విశేషము†.
పెద్దదుప్పి. రాసుమృగము.
పెద్దదూలగోవెల. ఒక దూలగోవెల†.
పెద్దదోస. రాజకర్కటి†.
పెద్దనిదుర. మరణము.
పెద్దనిదురవోవు. అ. క్రి. చచ్చు.
పెద్దనిద్దుర. దీర్ఘనిద్ర, చావు.
పెద్దనీలి. మహానీలి†.
పెద్దనెల. జ్యేష్ఠమాసము.
పెద్దనేరేడు మహాజంబువు†.
పెద్దపల్లేరు ఏనుఁగుపల్లేరు†.
పెద్దపాఁపర. ఇంద్రవారుణి†.
పెద్దపీఁచర. పీవరి†.
పెద్దపులి. పులి, వ్యాఘ్రము.
పెద్దపులుఁగు. గుడ్లగూబ.
పెద్దపొదుగావు. పెద్ద పొదుగుగల యావు; పీనోధ్ని.
పెద్దపొల. గోమాంసము.
పెద్దబీఱ. రాజకోశాతకి†.
పెద్దబొడతరము. మహాముండిని†.
పెద్దమానేరు. మహాజ్యోతిష్మతి†.
పెద్దముత్తవపులగము. అతిబల†.
పెద్దములత. మహావార్తాకి†.
పెద్దముల్లంగి. మహామూలకము†.
పెద్దమ్మ. జ్యేష్ఠాదేవి, పెదతల్లి.

పెద్దమ్రాను. డుండుకము†.
పెద్దయాడ. స్వర్ణపారేవతము†.
పెద్దయేలకి. ఏలకి†.
పెద్దయ్య. పెదతండ్రి.
పెద్దరోగము. మి. దేహము తెగ దినెడు వ్యాధి, కుష్ఠురోగము.
పెద్దఱికము. పెద్దతనము.
పెద్దలు. బ. విణ. తెలిసినవారు; జ్యేష్ఠులయిన స్త్రీ పురుషులు.
పెద్దవరగోఁగు బృహత్పీలువు†.
పెద్దవాఁడు. జ్యేష్ఠుఁడు.
పెద్దవాకిలి. గోపురద్వారము.
పెద్దవారము మి. బుధవారము.
పెద్దవారు. పెద్దలు.
పెద్దవిన్నపము. చెవుడు, బధిరత్వము.
పెద్దవిన్నపముది. చెవిటిది.
పెద్దవిన్నపమువాఁడు. విణ. చెవిటివాఁడు
పెద్దవిరి. మహానీలి†.
పెద్దవీది. రాజమార్గము, రాజవీథి.
పెద్దవేలుపు. బ్రహ్మ.
పెద్దవ్రేలు బొటనవ్రేలు, అంగుష్ఠము.
పెద్దాకుచెట్టు. ఒకానొక అడవిచెట్టు.
పెద్దాపురి. పెద్దాపురమునందు చేయఁబడు చక్కెర.
పెద్దింటమ్మ. ఒక గ్రామదేవత.
పెన్. విణ. పెను, పెద్ద, గొప్ప.
పెన. మెలిక; బంధము; రెండు పశువులను జేర్చి బంధించెడు బంధము.
పెనఁకువ. పెనఁగులాట; చుట్టుకొనుట; మేళనము; యుద్ధము; వివాదము, కలయిక.
పెనఁకువలుగొను. అ. క్రి. మెలివడు.
పెనఁగఁబడు. అ. క్రి. పెనవేసికొను.
పెనఁగాడు } అ. క్రి. పెనఁగొను
పెనఁగియాడు }
పెనఁగు. పెనఁకువ. అ. క్రి. పెనఁగొను; చుట్టుకొను; కలయు; యుద్ధము చేయు; మాటాడు.
పెనఁగులాట. పెనఁగులాడుట. [కొను.
పెనఁగులాడు. అ. క్రి. మల్లాడు, చుట్టు
పెనఁగువడు. అ. క్రి. చేరు.
పెనఁగొను. అ. క్రి. మెలిగొను; చేరు.

పెనఁచు. క్రి. పెనఁగఁజేయు.
పెనపరి. విణ వివాదశీలుఁడు; భేద
శీలుఁడు. [పెనఁచు.
పెనపు. వివాదము; భేదము. క్రి. కలుపు;
పెనము. కందువు, స్వేదని, దోసెలు
మొ॥ కాల్చెడు గుండ్రని యినుపతగడు
పెనయు. అ. క్రి. కలయు; పెనఁగు.
పెనవెట్టు. స. క్రి. మెలివెట్టు.
పెనవేయు. స. క్రి. మెలివెట్టు; పశువు
లను ఒకటితో నొకటిచేర్చి ముడివేయు.
పెనిమిటి. భర్త.
పెను. విణ. పెనుపుశబ్దముయొక్క లుప్త
రూపము. [శాఖ.
పెనుఁగొమ్మ. చెట్టుమొదటికొమ్మ, స్కంధ
పెనుఁబాము. అజగరము.
పెనుకాకరాజోదు. చంద్రుఁడు.
పెనుచు. క్రి. పెంచు.
పెనుపంజు. కరదీపము.
పెనుపడు. అ. క్రి. అతిశయిల్లు; వర్ధిల్లు.
పెనుపరి. విణ. వృద్ధిఁబొందించువాఁడు.
పెనుపారు. అ. క్రి. పెంపారు.
పెనుపు. పెంచుట; వృద్ధి; ఆధిక్యము;
మహాత్మ్యము. [క్షేత్రము.
పెనుమసనము. మహాశ్మశానము, కాశీ
పెనుమినుకులు. బ. వేదములు.
పెనుమీనువేఁటరి. గాలకాఁడు.
పెనుమ్రాను. దుండిగము†; పెద్దమ్రాను
పెనువెల్లి. ప్రళయకాలము నందలియేకా
ర్ణవము.
పెనువ్రేలు. అంగుష్ఠము, బొటనవ్రేలు.
పెన్న. పినాకినీనది.
పెన్నడపులుఁగు. కురరపక్షి.
పెన్నింట. విణ. అధికమైనది; ఉప్పొంగి
నది; పూర్ణముగానున్నది.
పెన్నిదుర. పెద్దనిద్ర, మరణము.
పెన్నుద్ది. విణ. సరిసమానుఁడు.
పెన్నెరు. పెన్నేరు†. [ములు కలవాడు.
పెన్నెరులవాఁడు. కేశి, సాంద్రశిరోజ
పెన్నేరు. అశ్వగంధ†.
పెన్నొసలు. విశాలభాలము.
పెన్మిటి. పెనిమిటి.
పెమ్మె. పెద్దతీకము. [దూడ; ఆవు.
పెయ్య. పాలువిడిచిన ఆఁడుదూడ;
పెయ్యదూడ. పెయ్య.
పెర. తేనెతెట్టె; పరము, అన్యము.
పెరండు. పెరడు.
పెరఁడు. పెరడు.
పెరక. పెంకు.
పెరజేలు. పర్వవిశేషములు.
పెరటిచెట్టు. పెరటిలోనున్న చెట్టు;
అందుబాటులోనున్నది; తత్క్షణమే
ఉపయోగపడు వస్తువు.
పెరడు. ఇంటివెనుక భాగము, దొడ్డి.
పెరతేనె. తేనెలో నొక భేదము. రూ.
పెరదేనె.
పెరయీఁగ. ఒక దినుసు తేనెటీఁగ.
పెరయు. స. క్రి. అంటు
పెరరేచు } స. క్రి. ప్రేరేపణచేయు.
పెరరేపు }
పెరవణి. పేరణి యాట.
పెరను. మాంసము.
పెరిమ. ప్రేమ.
పెరిమె. పెద్దతీకము.
పెరుఁగాకు. పెరుఁగు తోఁటకూర.
పెరుఁగు. దధి. అ. క్రి. వర్ధిల్లు; ఎదుగు.
విణ ఏండ్లు చెల్లినవాఁడు; ఏండ్లు చెల్లి
నది, వృద్ధిపొందినది.
పెరుఁగుడు. వృద్ధి; వృద్ధినొందుట.
పెరుఁగుతోఁటకూర. శాకినీ†.
పెరుఁగుసంద్రము దధిసముద్రము.
పెరుగు. అ. క్రి. తెగు. స.క్రి. తెగిపోవు.
పెరుమాకోయిల. కాంచీపురము.
పెరుమాళ్ళడుగుబుగ్గ. గంగ, విష్ణుపది.
పెరుమాళ్ళు. బ. విష్ణువు.
పెరువు. రూ. పెరుఁగు.
పెర్క. అ. క్రి. రూ. పెఱుకు.
పెర్గు. అ. క్రి. రూ. పెరుఁగు.
పెర్వు. రూ. పెరువు.
పెఱ. స. అన్యము, మఱియొకటి,
పెఱగాయ. విణ. కుత్సితుఁడు.
పెఱపురాళి. మి. ఇతర పురములు.
పెఱమగఁడు. జారుఁడు, పరపురుషుఁడు,

పెఱయదీ. అన్యమైన స్త్రీ.
పెఱిక. ఎద్దు మొదలగువానిమీఁద వేసి మోయించెడు గోనెమూట.
పెఱికాటము. ఎద్దు దున్నలు మొదలగు వానిచే ధాన్యాదులు మోయించుట.
పెఱుకు. స.క్రి. పీఁకు; పెల్లగించు; మోయు. ప్రే. మోయించు. [ళించు.
పెఱుగు. అ. క్రి. ఉద్యమించు; విజృం
పెలరు. అ.క్రి. కంపించు.
పెలుకుఱు అ. క్రి. భయాదులచేత అంగములు విలవిలపోవు, అదిరిపడు.
పెలుచ. అతిశయము; ఆగ్రహము; ఆధిక్యము; కాఠిన్యము. విణ. అత్యంతము. ద్ర. క్రి. విణ. ఉచ్చైరర్థకము, గట్టిగా.
పెలుచన. అతిశయము; ఆటోపము; ఆగ్రహము; ఆధిక్యము; కాఠిన్యము; ఉచ్చైర్నాదము.
పెల్కుఱు. రూ. పెలుకుఱు.
పెల్చ. రూ. పెలుచ.
పెల్చన. రూ. పెలుచన. [లోష్టము
పెల్ల. ఎండి పెల్లగిలిన పలుచని మంటిగడ్డ,
పెల్లగించు. ప్రే. పెల్లగిలఁజేయు, ఉన్మూలించు, ఉత్పాటించు.
పెల్లగిలు(ల్లు). అ. క్రి. పాదు ఊడి లేచు, ఉన్మూలమగు; పాఱు.
పెల్లాటకత్తె. వేశ్య.
పెల్లిదము. అతిశయము, అధికము.
పెల్లు. అతిశయము; ఆధిక్యము. క్రి. విణ. మిక్కిలి, అత్యంతము. విణ. అధికము.
పెల్లుకొను. అ. క్రి. అతిశయిల్లు.
పెసర. ముద్గము, సస్యవిశేషము.
పెసలు. బ. పెసరధాన్యము, ముద్గములు.
పెళపెళ. చెట్లుకొమ్మలు విఱుగుట విఱుచుట మేఘములుఱుముట మొదలగువాని యందగు ధ్వన్యనుకరణము; ధ్వని విశేషము.
పెళపెళయను. అ. క్రి. తోలు మొదలగునవి పెళపెళయని ధ్వనించు.
పెళుచు. విణ. మూర్ఖుఁడు; విరసము.
పెళ్లప్రాను. దున్నినపిమ్మట మిఱ్ఱుపల్లములు సరిపడ మీఁదనీడ్చెడు పలక.
పెళ్లు. వృక్షశాఖాదులు విఱుగుట విఱుచుట మొదలగువానియందగు ధ్వన్యనుకరణము; దొడ్డి.
పెళ్లెము. మద్యముచేయుట కనేకవస్తువులు చేర్చి చేసినముద్ద, మేదకము.

## పే

పేఁట నగరము; శాఖానగరము.
పేఁటు. బీటిక, చీలిక, పగులు.
పేఁడ. గోమయము.
పేఁడగువ్వ. పారావతవిశేషము.
పేఁడపురుగు. పేఁడయందుండు ఒకదినుసు ఱెక్కలపురుగు, గోమయకీటకము.
పేఁడు. స. క్రి. త్రాడు(లేక) దారము పేను
పేఁపపాద. వేత్రగుల్మిని.
పేక. చీట్లపేక; బట్టనేఁతయందలి అడ్డనూలు, వితానము.
పేగు. రూ. ప్రేగు. [మొదటిచోటు.
పేచకము. సం. గుడ్లగూబ; ఏనుఁగుతోఁక
పేచకి. సం. ఏనుఁగు.
పేచి. భారము; తంటా; పేచీ.
పేచిక. ఒకానొక చెట్టు. [పేచి.
పేచీ. ధనాదుల విషయమైన తగాదా;
పేచీఖోరు తంటాలమారి.
పేజి. ఇం. పుట.
పేట. హారములో నొక సరము.
పేటకము. సం. పెట్టె.
పేటనఁబెట్టు. అ. క్రి. యత్నించు.
పేటము. సం. పెట్టె.
పేటాడు. అ. క్రి. ఖేదించు; సంచరించు.?
పేటి. నడికట్టు. సం. చిన్నపెట్టె.
పేటిక. సం. చిన్నపెట్టె; సమూహము.
పేటీ. రూ. పేటి.
పేటు. సరిగ మొదలగు వానితో నేసిన పట్టె; పర్వతశిఖరము.
పేడి. నపుంసకుఁడు.
పేడు. సన్న చెక్క; కట్టెపేడు.
పేడె. విణ. గడ్డము మీసములేనివాఁడు; పెట్టె; గడ్డము మీసములేనిది. (మూలి.)
పేడెత్తు. అ. క్రి. విచ్చు, తొలఁగు.
పేడెవాఁడు. పేడె.

పేణి. భక్ష్యవిశేషము. రూ. పేణీ.
పేద. భటుఁడు. విణ. పిఱికి; దరిద్రుఁడు; దరిద్రురాలు; అసమర్థుఁడు; అశక్తుఁడు.
పేదరాలు. దరిద్ర.
పేదర్కి. దారిద్ర్యము.
పేదఱికము. దరిద్రదశ, దారిద్ర్యము.
పేదఱిమి. దారిద్ర్యము; పిఱికితనము.
పేదపడు. అ. క్రి. దారిద్ర్యమునుపొందు; దైన్యమునుపొందు.
పేదవాఁడు. దరిద్రుఁడు.
పేనా. ఇం. కలము.
పేను యూకము, తలయందు పట్టెడు జంతువిశేషము స. క్రి. దారము పేఁడు.
పేనుగొఱుకుట. ఇంద్రలుప్తము.
పేనుగ్రుడ్డు. లిక్ష, ఈపి.
పేనుపిల్ల. లిక్ష.
పేన్నీళ్లు. బ. తలయంపి చల్లెడు పేఁడ కలిపిన నీళ్లు, గోమయోదకము.
పేపర. పక్షివిశేషము.
పేపరు. ఇం. పత్రము; పత్రిక.
పేము వేత్రము†.
పేముబొద్దు. గోడయంచులయందు పేము వలె ఏర్పఱచెడిబొద్దు.
పేయ. రూ. పెయ్య.
పేయగంజి. మెతుకులు గలగంజి.
పేయము. సం. నీళ్లు; పాలు; అచ్చము తేట; కాఁపుడుగంజి. విణ. త్రావఁదగినది
పేరంగి. ఖడ్గము.
పేరంటము. రూ. పేరఁటము.
పేరంటాలు. పేరంటమునకు వచ్చిన ముత్తయిదువ; మృతనువాసిని.
పేరంట్రము. పేరఁటము.
పేరఁటము. పేరంటము, వివాహాదిశుభ కార్యముల వదపుటకు ముత్తయిదువలు ఇరుగుపొరుగు ముత్తయిదువులను రమ్మని పిలుచుట; వివాహాది శుభకార్యముల యందు ఇరుగుపొరుగు ముత్తయిదువలు వచ్చి చేయు తత్సంబంధమైన కార్యము.
పేరఁటలు. బ. పేరంటాలు.?
పేరఁటాలికూర. ఒక దినుసు కూరాకు.
పేరఁటాలు. రూ. పేరంటాలు.
పేరడవి. మహారణ్యము.
పేరణము } అంగీ; భాండోపరివృత్యము;
పేరణి } కవచము.
పేరము. పరుగు; గుఱ్ఱపు పరుగు.
పేరాముదపుఁజెట్టు. రక్తైరండము†.
పేరాముదము. రక్తైరండతైలము.
పేరాముదాలు. బ. పేరాముదపు విత్తులు.
పేరి. ఇం. ఒక ఫలవృక్షము.
పేరిణి. పేరవణి.?
పేరిమ. గాంభీర్యము. [స్నేహము.?
పేరిమి. గౌరవము; అతిశయము; ప్రేమ,
పేరిమికాఁడు. విణ. గొప్పవాఁడు.
పేరివము. శైత్యము.
పేరీఁదు. ఖర్జూరము, పరూషము†.
పేరు. నామము; కీర్తి; ప్రాలంబిక, దండ. విణ. పెద్ద, గొప్ప; గొప్పది, అధికము. అ. క్రి. ఘనీభవించు; సాంద్రమగు; అతిశయించు. [ఉంగరము.
పేరుంగరము అంగుళిముద్రి, పేరుచెక్కిన
పేరుకొను. స. క్రి. పేరుపెట్టి పిలుచు; పిలుచు; ఉచ్చరించు; స్తుతించు; నెయ్యి మొ॥ ఘనీభవించు.
పేరుకొనుట. నామగ్రహణము.
పేరుకోలు. పేరుకొనుట.
పేరుగలవాఁడు విణ. ప్రతిష్ఠపొందిన వాఁడు. [చెప్పు.
పేరుగ్గుచ్చు. స. క్రి. పేరుపెట్టి పిలుచు;
పేరుచు. అ. క్రి. అతిశయించు; విజృంభించు. స. క్రి. ఒకటిమీఁద నొకటి పెట్టు; ఒకటిమీఁదనొకటిగాపెట్టి ఏర్పఱచు. రూ. పేర్చు.
పేరుటుంగరము. పేరుంగరము.
పేరుటురము విశాల†.
పేరుడు. పేరుట, ఘనీభవించుట.
పేరుపడ్డవాఁడు విణ. ప్రతిష్ఠ పొందిన వాఁడు. [కుండపెంకు.
పేరుపు. ఒకటిమీఁద నొకటి పెట్టుట;
పేరె. అడ్డ వెడెము.
పేరెద. విశాల†.
పేరెము. గుఱ్ఱపుపరుగు, పరుగు.
పేరెమువాఱు. అ. క్రి. పరుగెత్తు.
పేర్తైనవాఁడు. దొర.
పేరొజేము. మరకతమణివిశేషము.

పేరోజము. సం. విషాదిదోషముల విడి చెడి ఒక ఉపరత్నము. రూ. పేరజము.
పేరోదనము. పేరోజము.
పేరోలగము. నిండుసభ.
పేర్కొను. రూ. పేరుకొను.
పేర్కొనుట. పేరుకొనుట.
పేర్కొలు. రూ. పేరుకోలు.
పేర్చు. రూ. పేరుచు.
పేర్వు. రూ. పేరువు.
పేర్మి. రూ. పేరిమి.
పేర్మించు. మట్టెలీవలకుర సీనిత్రాడు.
పేలపిండి. సత్తువు, పేలాలు పిసికి చేసినపిండి
పేలలు. బ. లాజలు.
పేలవము. సం. విణ. పలుచనిది; మెత్తనిది.
పేలా. నీళ్ళుత్రాగెడు ఒకదినుసుపాత్ర.
పేలాలు. వా. బ. లాజలు.
పేలిక. చింపిగుడ్డ రూ. పేలిక.
పేలు. అ. క్రి. సెగచేత వేఁగియుబుకు.
పేలుచు. ప్రే. పేలఁజేయు. రూ. పేల్చు.
పేవు. రూ. పేగు.
పేశలము. సం. కోయిల; కోఁకిలి. విణ. కోమలము; నేర్పుగలది; చక్కనిది.
పేశి. సం. గ్రుడ్డు; కత్తియొఱ; మాంసపు ముద్ద.
పేశికోశము. సం. గ్రుడ్డు.
పేషణము. సం. నూఱుట.
పేషణి. సం. నూఱెడుఱాయి; సన్నెకల్లు.
పేష్కసు హిం. జమీఁదారులు ప్రభుత్వమువారికి కట్టుపన్ను.
పేష్కారు. హిం. అమల్దారు క్రింది యుద్యోగస్థుఁడు; తవణేదారునిక్రిందలెక్క వ్రాసెడువాఁడు. ?
పేసెము. గుజ్జు, గుంజు.

## పై

పై. పయి, మీఁదు, ఊర్ధ్వభాగము.
పైఁట. రూ. పయఁట, పయిఁట.
పైఁటకొంగు. కొంత ఎదరొమ్ముగా అడ్డకమ్ములు వాటించిన ఆఁడదాని కొంగు, మైజారు.
పైఁడి. బంగారు; ధనము; ఊంకువ.
పైఁడికంటి. రూ. పయిఁడికంటి.
పైఁడిచూలాలు. వసుగర్భ, భూమి.
పైఁడితామర. మెట్టతామర.
పైఁడినెలఁత. ఇందిర, లక్ష్మి.
పైఁడిప్రత్తి. కార్పాసభేదము. [చేయు.
పైఁడిముడుచు. అ. క్రి. నిశ్చితార్థము
పైఁడిముడుపు. నిశ్చితార్థము, వివాహమునకు ప్రధానము చేయుట.
పైఁడియుమ్మెత్త కాంచనము.
పైఁడిఱేఁడు. ధనాధిపతి, కుబేరుఁడు.
పైఁబట్ట. ఉత్తరీయము.
పైఁబు. వ్యర్థోక్తి.
పైకము రూ. పయికము. సం. పికముల సమూహము, కోయిలలు.
పైకొను. రూ. పయికొను. ప్రే. పైకొలుపు
పైగస్తీలు. బ. గస్తీలను కనిపట్టెడి అధికారులు.
పైజారు. ముచ్చె.
పైజారుమట్ట. మత్స్యవిశేషము.
పైర. సం. ఆఁడువారిపైఁట.
పైఠరము. సం. విణ. కుండలో వండిన పదార్థము.
పైరాణి(ణీ). జలతారు.
పైడాలము. కోపము.
పైతామహము. సం. పితామహుని సొత్తు
పైతృకము. సం. తండ్రిసొత్తు.
పైతృష్వసేయుఁడు, పైతృష్వస్రీయుఁడు } సం. మేనత్త కొడుకు.
పైత్తము. సం. విణ. పిత్తమువలనఁ గలిగినది.
పైత్రము. సం. విణ. పితృసంబంధమైనది.
పైద. పిల్లకాయ.
పైదలి. ఆఁడుది.
పైది. విణ. మీఁదనున్నది.
పైన్. అవ్య. ఊర్ధ్వార్థకము.
పైనము. ప్రయాణము.
పైనిన్. అవ్య. ఊర్ధ్వార్థకము.
పైపడు. అ క్రి. మీఱు; పైకొను.
పైపాటు. కవియుట.
పైపయిగ. ద్ర. క్రి. విణ. సులభముగా.
పైపెచ్చు. విణ. అదనము.
పైపై. అవ్య. మఱిమఱి.

పైపైగ. ద్ర క్రి. విణ. సులభముగా.
పైబట్ట. ఉత్తరీయము.
పైర. రూ. పయర.
పైరము. ఆవు.
పైరు. సస్యము, వరి మొ. [చంద్రుఁడు.
పైరులయొకిమీఁడు. ఓషధీశుఁడు,
పైరులునుఱు మేఘము.
పైలుమాను. హిం. జెట్టివాఁడు,
పైశాచము. సం నిద్రించియు ద్రాగి మైమఱచియు నున్న దానిని రహస్యముగాఁ జేపికొను వివాహము. విణ. పిశాచ సంబంధమైనది.
పైశున్యము. సం. కొండెగానితనము.
పైష్టికము. సం. పిష్టకృతమైన మద్యము. పిష్టముల సమూహము.
పైసరము. రతి.
పైసలా. హిం. తీర్పు.

## పొ

పొ. పొన్ను శబ్దముయొక్క లుప్తరూపము. అవ్య. నిశ్చయమును దెలుపును.
పొంకణము. సంచి; బుట్ట.
పొంకపడు. అ. క్రి. పొందికపడు. ప్రే. పొంకపఱుచు. [అందము.
పొంకము. పొందిక; సౌందర్యము,
పొంకించు. స. క్రి. పొందికపఱుచు.
పొంగటినెల. మార్గశీర్ష మాసము.
పొంగటిపండుగ. మకరసంక్రాంతి.
పొంగట్టు. మేరుపర్వతము.
పొంగరము. ఒకదినుసు పిండివంట.
పొంగలి. పాలుచేర్చి పొంగించునట్టి అన్నము.
పొంగలించు. అ. క్రి. నిక్కు.
పొంగారు. అ. క్రి. ఉబుకు; సంతోషించు; అతిశయించు; విజృంభించు; నిక్కు.
పొంగిలి. పశువులయాహారము.
పొంగు. ఉల్బణము; సంతోషము; గర్వము; అ. క్రి. ఉబ్బు, ఉల్బణమగు; సంతోషించు; గర్వించు.
పొంగునీళ్ళు. బ. చిట్టుడుకునీళ్లు.
పొంగుప్రాలు. బ. ధాన్యవిశేషము.
పొంగులకట్టు. శరీరమున పొంగువ్యాధిని నివారించు విద్య.
పొంచిక. పొంచు. [డుట.
పొంచేడము. గూఢనివసతి; పొంచియుం
పొంచు. ఏదేనినుద్దేశించి మఱుఁగుపడి కనుపెట్టియుండు.
పొంజే. రూ. పోఁజా
పొంటె. ద్ర. కొఱకు.
పొంత. సమీపము; తీరము.
పొంతకడవ. పొయ్యిదగ్గతి నీళ్ళకుండ.
పొంతకత్తె. కుంటెనకత్తె
పొంతకన్ను. నిలుకడగలచూపు.
పొంతనము. గ్రహమైత్రి
పొంతము. పొందు, స్నేహము.
పొందామర. బంగారువన్నె తామర; సువర్ణమయ పద్మము.
పొందామరలపంట. గంగ.
పొందిక. పొంకము; చేరిక; కలయిక.
పొందు. పొందిక; స్నేహము; సంధి; ప్రాప్తి; అభేదము; అనుకూల్యము. అ క్రి. (కన్ను) వాలు. స. క్రి. ప్రాప్తించు; కలయు. విణ. స్నేహితుఁడు.
పొందుకాఁడు. మిత్రుఁడు.
పొందుకొను. అ. క్రి. స్థిరపడు.
పొందుపడు. అ క్రి. అనుకూలించు.
పొందుపాటు. అనుకూలించుట.
పొంపిరి. సాంద్రము. విణ. సాంద్రత.
పొంపిరివోవు. అ. క్రి. అతిశయించు; వర్ధిల్లు; వ్యాపించు; పుట్టు; సంతోషించు; విజృంభించు; ప్రసిద్ధికెక్కు.
పొంపు. మెడవెనుకటిభాగము; ఒప్పు; ఉత్సాహము; పరాక్రమము.
పొంపెసలారు. అ క్రి. ఒప్పగు.
పొంబోరవెల్పు. బ్రహ్మ.
పొకారు. అ. క్రి. నాశమగు.
పొకారుచు. ప్రే. నాశముచేయు.
పొకాలు. అ. క్రి. వెడలు; పోవు.
పొక్కడ. మనోవ్యథ. [పెట్టినప్రొయ్యి.
పొక్కలి. ఎత్తుడుప్రొయ్యి; మూడురాళ్లు
పొక్కి. గుఱుతు; ఉపాయము; సమీపము.
పొక్కిపోవడి. జనశ్రుతిభేదము.

పొక్కిలి. బొడ్డు; గుంట, పల్లము; అశ్వ రావయవము.
పొక్కిలిచూలి } నాభిజన్ముఁడు; బ్రహ్మ
పొక్కిలిపాపఁడు } దేవుఁడు.
పొక్కు. దుఃఖము; బొబ్బ; ఎండిలేచిన పెల్ల; జంతువిశేషము అ. క్రి. దుఃఖించు బొబ్బలేచు; ఉలుకు.
పొక్కుడు. పొక్కు; ఎండి లేచిన పెల్ల.
పొగ. ధూమము; పొగచెట్టు. [నేత్రము
పొగకన్ను అగ్ని జనించిన శివుని భాల
పొగకట్టు. ఇంటిపైకప్పు సందులయందు పొగచేత చుట్టఁబడి కట్టువలెఁగనఁబడెడు సూర్యకిరణము.
పొగగూఁడు. ఇంటికప్పునందు పొగపోవుటకేర్పఱచిన సందు.
పొగచెట్టు. ధూమపత్రి†.
పొగచు. ప్రే. పొగయించు; సాంతాళించు
పొగచుట్ట. పొగాకుచుట్ట.
పొగచూరు అ. క్రి. పొగపట్టు.
పొగడ. వకుళము†.
పొగడిక. స్తోత్రము.
పొగడికొనుట. ఆత్మస్తుతి.
పొగడికోలు. స్తోత్రము.
పొగడిత. రూ. పొగడ్త.
పొగడు. స్తోత్రము. స. క్రి. స్తుతించు.
పొగడ్త. స్తుతించుట; స్తుతి; కీర్తి.
పొగడ్తవడు. అ. క్రి. స్తుతింపఁబడు.
పొగపు. తాలింపు, సాంతాళింపు, తిరుగఁబోఁత. ప్రే. సాంతాళించు. [సంచు.
పొగబాణము. మి. ఒకదినుసు బాణపు
పొగయు. అ. క్రి. పొగగలదియగు; కుములు
పొగరు. గర్వము; ధైర్యము; తీక్ష్ణగంధము
పొగరుఁగోయిల. గండుగోయిల.
పొగరుఁబోతు. విణ. గర్వశీలుఁడు.
పొగరుపాడ ఏనుఁగునిబ్బెము.
పొగాకు. ధూమపత్రము.
పొగుపు. తాలింపు, తిరుగఁబోఁత?.
పొగులు. అ. క్రి. పరితపించు; కుములు.
పొచ్చెము. న్యూనత; కపటము; కల్మషము. విణ. న్యూనము.
పొట. దొప్ప. [ఉబ్బు; వర్ధిల్లు.
పొటకరించు. అ. క్రి. అతిశయించు;
పొటకలు(ల్లు). రూ. పొట్టకల్లు.
పొటపొట. రాలుట పడుట కురియుట మొదలగు వానియందగు ధ్వన్యనుకరణము.
పొటమరించు } అ. క్రి. బొబ్బ మొ॥
పొటమరిలు(ల్లు) } లేచు; చిగురు మొ॥ పుట్టు.
పొటము. నాసాపుటము. అ. క్రి. పుట్టు.
పొటి. విణ. పొట్టి.
పొటిపొటి, విణ. అల్పము.
పొటుకు. చెట్టుమీఁదనుండి చినుకులు పడుటయందగు ధ్వన్యనుకరణము; ప్రొద్దుపొడుచుట యందును క్రుంకుట యందును అగు అనుకరణము.
పొటుక్కు. రూ. పొటుకు.
పొటేలు. పొట్టేలు.
పొట్ట. కుక్షి, కడుపు; వరిపొట్ట.
పొట్టకలు. రూ. పొట్టకల్లు.
పొట్టకలుకు ఎన్ను పొట్టపట్టు పరువము.
పొట్టకల్లు. బయటికిరాక లోపల బలిసియుండు ఎన్ను, కలమగర్భము.
పొట్టకూటివాఁడు విణ. కడుపుకూటికి పనిచేయువాఁడు.
పొట్టకూడు. జీతమునకు మాఱుగా పొట్టకు పెట్టెడి అన్నము. [మదము.
పొట్టక్రొవ్వు. ఆహారమువలనఁ గలిగిన
పొట్టపట్టెడ. టంగువాఱు.
పొట్టపెంజెర. ఒకదినుసు పెంజెర.
పొట్టపొంగెడుకట్టు. కడుపు ఉబ్బినపుడు దానిని పోఁగొట్టు విద్య
పొట్టపోసికొను. మానావమానములు ఎంచక కడుపు నించుకొను.
పొట్టపోసికొనువాఁడు. కుక్షింభరుఁడు.
పొట్టము. గోఁచి. [కుక్షి.
పొట్టవాఁడు. బొజ్జకడుపువాఁడు, బృహ
పొట్టి. విణ. వామనుఁడు; వామనము.
పొట్టింపుచీరణము. ఒకదినుసు చిన్న ఉలి.
పొట్టికాఁకర. పొట్టికాయలుగల కాఁకర, కర్కోటకి†.
పొట్టిత్రివిక్రముఁడు. మి. హ్రస్వస్వరూపుఁడైన త్రివిక్రముఁడు.
పొట్టిపిట్ట. పక్షివిశేషము.

పొట్టయు. తేలు.
పొట్టియావు. వామని.
పొట్టివడుగు. వామనుఁడు, విష్ణువు.
పొట్టివాఁడు. వామనుఁడు.
పొట్టు. ఊక; కాయధాన్యము మీఁది తోలు; కాయధాన్యముల త్వక్సమూహము.
పొట్టుపారలగు. అ. క్రి. పీడితమగు.
పొట్టెలు / పొట్టేలు } మేషము, గొఱ్ఱెపోతు.
పొట్రేను. భూబదరి†(
పొట్ల. పటోలిక†.
పొట్లపూమెక్క(రిక్క). పుష్యమి.
పొట్లపూరిక్కనెల. పుష్యమాసము.
పొట్లము. పోటలిక, పుష్పాలు మొదలగు వానిని ఆకులు మొదలగువానియందుంచి మడిచిన మడుపు; వస్తువులు చేర్చి పెట్టు చిన్న కాగితపు గుంపు; సేన.
పొట్లు. అ.క్రి. అప్ర. పొఁచిపట్టు.
పొడ. రూపు; చూపు; దేహమునందు పెద్దబొట్టుగా నేర్పడు రేఖ.
పొడక. రూ. పొణక.
పొడకట్టు. అ.క్రి. స్ఫురించు; కనఁబడు; ప్రత్యక్షమగు. [శివుఁడు.
పొడకోకఁగట్టుప్రోడ కృత్తివాసుఁడు,
పొడకోడి. అడవికోడి.
పొడగను / పొడగాంచు } స. క్రి. చూచు.
పొడగానువు / పొడగాన్పు } దర్శనము, చూపు.
పొడచూచు. స.క్రి. చూచు. [మగు.
పొడచూపు. అ. క్రి. కనఁబడు; ప్రత్యక్ష
పొడతామర. ఒక చర్మవ్యాధి.
పొడతెంచు. అ. క్రి. ఉదయించు; పుట్టు.
పొడదామర. పొడతామర; ఒక దినుసు పచ్చాకు†. [పొడగా నేర్పడు నీడ.
పొడనీడ. సందులగుండ తోఁచి పొడ
పొడపత్రి. ఒకానొక చెట్టు.
పొడము. అ. క్రి. పుట్టు, జనించు.
పొడమేనుమెకము. దుప్పి.
పొడయెండ. సందులగుండ తోఁచి పొడ పొడగా నేర్పడు ఎండ.

పొడలమెకము. దుప్పి. [శివుఁడు.
పొడలగింటెమువాల్పు. కృత్తివాసుఁడు,
పొడలావు. చిన్న తెల్లమచ్చలు గల ఆవు.
పొడవడఁగు. అ క్రి. చెడు; చచ్చు.
పొడవడఁచు. ప్రే. చెఱుచు; చంపు.
పొడవడు. అ. క్రి. కనఁబడు.
పొడవు. రూపు. [పడు.
పొడవుసూపు. అ. క్రి. ప్రత్యక్షమగు; అగ
పొడసుత్తె. చిన్న సుత్తె.
పొడి. చూర్ణము. విణ. ఎండినది.
పొడికాయ. పొడుము కాయ, నశ్యము నుంచుకొను కాయ. [కొట్టు.
పొడిగొట్టు. స క్రి. చేనియందలి చెట్లు
పొడిచీఁకటి. మసమసకని చీఁకటి.
పొడిపిట్ట. పక్షివిశేషము.
పొడిసేయు. స.క్రి. చూర్ణము చేయు.
పొడుగు. మీఁదు; ఉన్నతి; ఎత్తు. విణ. ఉన్నతము; ఉత్కృష్టము. అ. క్రి. ఉన్నతమగు; వర్ధిల్లు. [దీర్ఘిక.
పొడుగుమడుఁగు. ఆకాశగంగ, సుర
పొడుచు. అ.క్రి. పశువులు పొడుచుకొను, పోట్లాడు; ప్రొద్దు (రేక) చుక్క పొడుచు, ఉదయించు. స. క్రి. కొమ్ములతో పొడుచు; పిడికిలి మొదలగు వానితో గ్రుమ్ము; బల్లెము మొదలగు వాలతోఁ గ్రుచ్చు; ప్రేయు; కుట్టు (అవ) పెట్టు.
పొడుపు. పొడుచుట; పోటు; ఉదయము.
పొడుపుఁగొండ / పొడుపుగుబ్బలి } ఉదయాద్రి, తూర్పు కొండ.
పొడుపుప్రేలు. చూపుడుప్రేలు.
పొడుము. పొడి, చూర్ణము.
పొడువ / పొడువఁడు } విణ. దుర్జనుఁడు.
పొడువు. ఉన్నతి; ఎత్తు; మీఁదు. విణ. ఉన్నతము; ఉత్కృష్టము.
పొడ్డు. అ.క్రి. రూ. పొడము.
పొణక. ఈఁతబద్దలు మొదలగువానితో పల్లినబొట్ట, ధాన్యాదులుపోయు కుసూల విశేషము.
పొణకుకట్టు. తేలికయైన యొకదినుసుకట్టు.
పొణిమి. అవధానము.

పొణుకుగడ్డి. తృణభేదము.
పొతము. పొట్లము; గుంపు.
పొతుకు. ధాన్యపురాశి చుట్టుఁగీఁచెడు గీఁత.
పొత్తకము. పుస్తకము.
పొత్తము. పుస్తము; గ్రంథము; కావ్యము.
పొత్తమముత్తో. పుస్తకాభిమానిని యగు ముత్తైదువ, సరస్వతి.
పొత్తర. ఆకులు మొదలగువానికట్ట.
పొత్తరము. నూఱెడు గుండ్రాయి, శిలాపుత్రిక.
పొత్తరముల్లు. ఒకదినుసుపచ్చిక.
పొత్తి. మెత్తని సన్నని పాఁతవస్త్రము; చెట్టుమీఁదినార; పోఁక; పూగుత్తిమీఁది పట్ట; విశల్య†.
పొత్తిక. పొత్తి.
పొత్తికడుపు. వస్తి, బొడ్డుక్రిందికడుపు
పొత్తిగడ్డ. విశల్య†.
పొత్తిచీర. నారచీర†.
పొత్తిదామర. అత్తపత్తి†.
పొత్తినూలికాయ. పొత్తినూలిగూఁడు.
పొత్తినూలు. పట్టుపురుగు నేసెడు పట్టునూలు. [మెత్తని సన్ననివస్త్రము.
పొత్తియ. బాలాచ్ఛాదన వస్త్రము;
పొత్తు. స్నేహము; సంగతి, సంబంధము; అవిభక్తత; ఉమ్మడి. విణ. స్నేహితము; సంగతము; జగ్గి.
పొత్తుకత్తె. విణ. స్నేహితురాలు.
పొత్తుకాఁడు. విణ. స్నేహితుఁడు.
పొత్తుగుడుపు. జగ్గి, సహభోజనము; (ఇరువురు చేసెడి) ఏకపాత్రభోజనము.
పొత్తుటాలు. వేశ్య.
పొత్తువు. సరస్వతి.
పొత్తుసేయు. అ. క్రి. స్నేహించు.
పొత్తె. రూ. పొత్తియ.
పొత్తెము, గరిడీసాలయందు క్రిందపఱచెడి యెఱ్ఱమన్ను.
పొత్ర. రూ. పొత్తర.
పొత్రము. రూ. పొత్తరము.
పొద. గుల్మిని, ఒకటితోనొకటి పెనఁగొన్న బోదలేని చిన్న చెట్లగుంపు; నికుంజము.
పొదక. పెద్దగొంతు, పెద్దయెలుఁగు.
పొదడు. విణ. వామనుఁడు; వామనము.
పొదరిండ్లమక్క. పునర్వసు.
పొదరిల్లు. ఇంటివలెనుండు పొద.
పొదరు పొద.
పొదరుటిల్లు. పొదరిల్లు.
పొదలాడు. అ. క్రి. వర్ధిల్లు.
పొదలిక. పెంపు, వృద్ధి.
పొదలు. అ. క్రి. వర్ధిల్లు.
పొదలుకొను. అ. క్రి. పెరుఁగు; బలియు.
పొదవెట్టు. స. క్రి. సూచించు; ఆరోపించు.
పొది. పొదుఁగు; భారము; తూణీరము, అమ్ములపొది; సమూహము; మంగలవాని అడపము, క్షురధానము.
పొదికట్టు. వాకిటిముందటి పంచపాళ.
పొదిగిలి. ప్రక్కకు సందిటికిని నడిమి భాగము.
పొదిగొను. అ. క్రి. గుంపుగూడు. స. క్రి. పరివేష్టించు.
పొదిటి. విణ. పొట్టి.
పొదీనా. రూ. పుదీనా†.
పొదుఁగు. ఆవు గేదె మొదలగువానికి పాలుండెడు చోటు, ఊధము.
పొదుఁగుచేయు. అ. క్రి. (ఆవు, గేదె ఈనఁబోవుసమయమున) పెద్ద పొదుఁగు గలది యగు.
పొదుక. పొది, భారము.
పొదుగు. పొత్తిగుడ్డ. స. క్రి. క్రమ్ము; (రత్నములు మొదలగువానిని) చెక్కు; కప్పు; పక్షులు గ్రుడ్లను ఱెక్కలలో కప్పు.
పొదుగుడు. కప్పుడు.
పొదుగునీళ్లు. బ. బాలక్రీడావిశేషము.
పొదుపు. వృద్ధి.
పొదురు. అ. క్రి. పూచు. ప్రే. పొదిరించు.
పొదువు, రూ. పొదుగు.
పొద్దు. రూ. ప్రొద్దు.
పొన. రూ. పొన్న.
పొనఁటినది. తావితోఁ బెనచినది.
పొనరారు. అ. క్రి. ఒప్పు.
పొనరు. రూ. ఒనరు. [రూ. పొనర్చు.
పొనరుచు. ప్రే. కావించు; పొసఁగించు.
పొనరువడు. అ. క్రి. పొందువడు.
పొనలు. అ. క్రి. దగదగమండు.

పొనిక. ముంజిగడ్డి†. [జము; పొట్టి.
పొనుఁగు తృణవిశేషము. విణ. నిస్తే
పొనుఁగుఁజేప. మత్స్యవిశేషము.
పొనుఁగువడు / పొనుపడు } అ. క్రి. నిస్తేజమగు; ఉడుగు; నశించు; శూన్యమగు.
పొనుపు. విణ. పరాక్రమము. [మైనది.
పొన్న. పున్నాగము†. విణ. దృగ్గోచర
పొన్నంగి. పక్షివిశేషము.
పొన్నగంటి. ఒకదినుసుకూర, మత్స్యాక్షి†
పొన్నశ్రీరాజనాలు బ. ధాన్యవిశేషము.
పొన్నట్టు. అబక; చట్టువము.
పొన్నరి. మనోజ్ఞము.
పొన్నాడ. ఒక దినుసు చిఱుతపులి.
పొన్నారి. విణ. మనోజ్ఞము; స్వర్ణకారుఁడు.?
పొన్నికొమ్మ. అంచయాన.
పొన్ను. బంగారు; కోఁకలి మొదలగువాని మొనను వేసెడు లోహవలయము.
పొన్పడు. రూ. పొనుపడు.
పొమ్మ. క్రి. నిశ్చయమును దెలుపునది.
పొయి. పొయ్యి. [తల, దొంగతల.
పొయితల. అసలుతలను బోలిన అబద్ధపు
పొయ్యి. ప్రొయ్యి, అధిశ్రయణి.
పొర. అరఁటి ఉల్లి మొదలగువాని పైని పొర; కంటిపొర, నేత్రరోగవిశేషము; పాముయొక్క కుబుసము; కుచ్చితము; మడత; ప్రమాదము, అపోహ.
పొరంబోకు. పోరంబోకు.
పొరఁటినది. తావితోఁ బెనచినది.
పొరఁటు. స. క్రి. కూరాకు నీళ్లిగుర పొర్లించివండు. [చీఁపురుకట్ట.
పొరక. గడ్డిపోఁచ; ఈనపుడుక;
పొరకచేఁప. మత్స్యవిశేషము.
పొరకటి. వాకిటి చేరువ గోడ.
పొరకసుడి. ఎద్దులు మొదలగువానిమీఁది తప్పసుడి. [ధనాదికము.
పొరచి. చేబదులుగా అడిగితెచ్చుకొన్న
పొరట. పుట, పేజీ, పృష్ఠము.
పొరతెరవు. తప్పుత్రోవ.
పొరపడు. అ. క్రి. ప్రమాదపడు.
పొరపాటు. ప్రమాదము, పొరపడుట.
పొరపు. భేదము. విణ. భిన్నము.
పొరపొచ్చెము. కల్లకపటము. [నెక్కు-
పొరపోవు. అ. క్రి. నీళ్లు మొ॥ పొరదారి
పొరయు. అ. క్రి. కలుగు; పొంచు. స. క్రి. పొందు. ఫలముఁజెందు.
పొరలఁబడు. అ. క్రి పొరలు.
పొరలాట. పొరలాడుట, లుఠనము.
పొరలాడు. అ. క్రి. పొరలు.
పొరలించు స. క్రి. పొరలు౧.
పొరలిక. పొరలుట, లుఠనము.
పొరలియాడు. అ. క్రి. పొరలాడు.
పొరలు. పొరలిక. అ. క్రి. పొర్లు; ప్రవర్తిల్లు.
పొరలుచు. ప్రే. పొరలించు. [దండము.
పొరలుదండము. పొరలుచు పెట్టెడు
పొరలువెట్టు. అ. క్రి. పొరలు.
పొరల్చు. ప్రే. పొరలించు.
పొరి. లాభము; నష్టము; బలి, మరణము. ద్ర క్రి. విణ. అత్యంతము; దృఢముగా; క్రమముగా; మాటికి.
పొరిగొను. స. క్రి. చంపు; నాశముచేయు
పొరిచూపు. క్రూరదృష్టి; భేదదృష్టి.
పొరిమారుచు. ప్రే. చంపు. రూ. పొరిమార్చు.
పొరిమాలు. అ. క్రి. చచ్చు.
పొరిమాలుచు / పొరిమాల్చు / పొరివుచ్చు } ప్రే. చంపు.
పొరివోవు. అ. క్రి. చచ్చు.
పొరుగు. పార్శ్వము, ప్రక్క; ప్రాతివేశ్యకత, ఇరుగునకుప్రక్క; సమీపము.
పొరుగూరు / పొరుగునూరు } ప్రక్కనున్నగ్రామము.
పొరువు / పొర్వు } రూ. పొరుగు.
పొర్లాడు. అ. క్రి. పొరలాడు.
పొర్లిక. రూ. పొరలిక. [కూడు.
పొర్లు. అ. క్రి. పొర్లాడు; పశుమిథునము
పొర్లుకట్ట. వెల్లువ పొరలిరాక అడ్డముగా వేసెడుకట్ట.
పొర్లుగాడి. క్రోష్టుపుచ్ఛిక†.
పొర్లుట. పొరలుట; త్రొక్కుట.

పొఱడు. గూను.
పొఱడుపోవు. అ. క్రి. గూనుపడు.
పొఱయు. స. క్రి. పొందు.
పొఱివుచ్చు. ప్రే. కలఁచు.
పొఱివోవు. అ. క్రి. కలఁగు.
పొల. పొలఘు. విణ. అల్ల.
పొలఁకు త్రృణశ్రేణి†.
పొలఁతి } స్త్రీ.
పొలతుక }
పొలకు. అ ప్ర. దుండిగపు ఫలము.
పొలకువ. పోబడి, జాడ.
పొలదిండి. రాక్షసుఁడు.,క్రవ్యాదుఁడు.
పొలపము. వ్యాప్తి; వాసన; ప్రకాశము. విణ. వ్యాప్తము.
పొలపరి. విణ. జాడ తెలిసినవాఁడు; తెరువాటుకాఁడు. [కరణము
పొలపొల పొక్కుటయందగు అను
పొలమరి. పొలముకాఁపు. విణ. జాడ తెలిసినవాఁడు.
పొలమారు. అ క్రి. ప్రమాదపడు.
పొలమార్చు. ప్రే. పొలమారఁజేయు.
పొలము. కృషియోగ్యభూమి; పసులు మేయు కంచె; అడవి; ప్రదేశము; ఊరు; జాడ; విధము.
పొలముపాటు. పైరుపెట్టుట, కృషి.
పొలయలుక. ప్రణయకోపము. రూ. పొలయల్క.
పొలయిక. సంచారము; వ్యాప్తి.
పొలయు. అ.క్రి. సంచరించు;వ్యాపించు; సమీపించు; ప్రవేశించు.
పొలస. అ. ప్ర. మత్స్య విశేషము.
పొలసాడు. అ. క్రి. సంచరించు. రూ. పొలసియాడు.
పొలసు.మాంసము; మాంసపు దుర్గంధము; కల్కము, చేఁపమీఁది పొట్టు.
పొలసుదిండి. రూ. పొలదిండి.
పొలి లాభము; నష్టము; బలి, మరణము.
పొలికలను యుద్ధభూమి.
పొలితి. స్త్రీ
పొలిమేర-సమ. మి. పరిహద్దుప్రదేశము; గ్రామమధ్యము, మధ్యప్రదేశము; ఎల్ల, పరిహద్దు.
పొలియక. నాశము; మరణము.
పొలియు. అ. క్రి. చెడు; చచ్చు.
పొలివుచ్చు. ప్రే పొలిపోవఁ జేయు.
పొలివెట్టు గుడికేర్పఱచిన స్థితి.
పొలివోవు. అ. క్రి. చచ్చు; చెడు; వ్యర్థమగు; ఉడుగు; భంగపడు.
పొలు. మాంసము.
పొలుచు. అ. క్రి. ప్రత్యక్షమగు; కనఁబడు; ఒప్పు; స్థిరమగు. రూ పొల్చు.
పొలుతుక. స్త్రీ.
పొలునోరు వంకరనోరు. [పొల్వారు.
పొలుపారు. అ. క్రి. ఒప్పారు. రూ.
పొలుపు. ఒప్పు; విధము; విలాసము; సౌందర్యము; స్థైర్యము. విణ. స్థిరము; మంజులము. రూ. పొల్పు.
పొలుపువోలె. ద్ర ఇవార్థముపై ఇవార్థము.
పొలువ. విణ. దుర్జనుఁడు.
పొలువడు. అ. క్రి. తఱుఁగు, క్షయించు.
పొత్తి } స్త్రీ.
పొల్తుక }
పొల్ల. బొత్తిగా గింజపట్టని ధాన్యము. విణ అబద్ధము; వ్యర్థము; ప్రోవుడైనది; వ్యర్థుఁడు.
పొల్లకట్టు. తుచ్ఛధాన్యము; బొత్తిగా గింజపట్టని ధాన్యసమూహము.
పొల్లతనము. అపజయము; అపౌరుషము.
పొల్లవడు. అ. క్రి. వ్యర్థమగు; క్షయించు.
పొల్లవుచ్చు. ప్రే. పొల్లవోవఁజేయు.
పొల్లవోవు. అ. క్రి. పొల్లవడు.
పొల్లు. పొల్ల; నిరర్థకశబ్దము. విణ. వ్యర్థము; అసత్యము.
పొల్లుఁదనము. అపౌరుము.
పొల్లువడు. రూ. పొల్లకడు.
పొవ. పొగ.
పొవడ. పొగడ†.
పొవయు. రూ. పొగయు.
పొవరు. రూ. పొగరు.
పొవులు. రూ. పొగులు.
పొసఁగ. తుందిలుఁడు.
పొసఁగు. అ. క్రి. అనుకూలించు;లభించు; చక్కఁబడు; పొందుపడు; ఒప్పు.
పొసఁగుడు. అనుకూల్యము; ప్రాప్తి.

పానపావ. క్రి. విణ. అప్ర. త్వరితముగ.
పానరాకు. దగ్గరకై మూచూచెడి ఒకా
నొక ఆకు.
పాళవు. వీణాదండము.
పాళ్ల. పాట్లు†.

## పో

పో. నిశ్చయమును దెలుపునది; అనాదర
మును దెలుపునది. రూ. పొమ్ము.
పోఁక. పూగవృక్షము; పూగఫలము,
వక్క కాయ.
పోఁకగఁజి కాఁచు.
పోఁకపేరు. భక్ష్యవిశేషము.
పోఁకబంతిపువ్వు. ఒకానొక పుష్పము.
పోఁకముడి స్త్రీ కటివస్త్రబంధము, నీవి.
పోఁకు. మంచు కవిసిన గడ్డి.
పోఁకొత్తు. అడ కత్తెర.
పోఁగు. తంతువు, నూలిపోఁగు; పోఁగుఁ
ద్రాడు; సాసాభరణము. బ. పురుష
కర్ణాభరణము. [శేర్పఱచెడు శ్రాద్ధ.
పోఁగుఁద్రాడు. వేఁటాడుచోట చుట్టిరా
పోఁగుపోఁత. పోఁగుపోయుట.
పోఁగుపోయు. స. క్రి. సంతనకై తిన్నగా
పోఁగు పాతించు కట్టు. [పాతించు.
పోఁగువాఱు. ఆవరించుకొను; పోఁగు
పోఁగుళ్లు. బ. పోఁగులు.
పోఁగొట్టు. స. క్రి. పోకడపెట్టు.
పోఁచి. మనికట్టు మీఁది చోటు.
పోఁచీ. పోఁచి. బ. ఆఁడువారి హస్తా
భరణ విశేషము.
పోఁచే. గడ్డి మొదలగువాని పరక.
పోఁచేవాఁడు. విణ. దుష్టుఁడు.
పోఁజే. స. క్రి. వార మొదలగువాని
నలువుఱ వాయ సన్నముగాఁ దీయు.
పోఁడి. ఒప్పు. విణ. ఒప్పిదము. [విధము.
పోఁడిమి. ఒప్పు; సంపద; సౌఖ్యము;
పోఁత. పోయుట.
పోఁపు. పోఁకుగడ్డి.
పోక. పోవుట, గమనము; షడ్గుణములలో
మూడవది; యాత్ర. బ. నడత, ప్రవర్త
నము; కపట ప్రవర్తనము.



పోకడ. పోవుట, గమనము; గతి; నడత,
ప్రవర్తనము; నాశము.
పోకడపెట్టు.స.క్రి.పోఁగొట్టు;విక్రయించు.
పోకమాను. రొంపిమాను.
పోకలాఁడి.విణ.కపటప్రవర్తనముగలస్త్రీ.
పోకలాఁడు విణ. కపట ప్రవర్తనము
గలవాఁడు.
పోకారు. అ.క్రి. నశించు. [రూ.పోక్కారు.
పోకారుచే.ప్రే.పోఁగొట్టు;పోఁగొట్టుకొను.
పోకాలు. అ. క్రి. పోవు. [గలవాఁడు.
పోకిరి. విణ. దుర్మార్గ ప్రవర్తనము
పోకిళ్లు. బ. దుర్మార్గ ప్రవర్తనము.
పోకు నడవడి; నష్టి.
పోగండుఁడు. సం. విణ, వికలాంగుఁడు;
ఐదు మొదలు పదేండ్లలోపలి వయస్సు
గలవాఁడు. [పనిముట్టు.
పోగర. కమసాలవాఁడు చిత్రించెడు
పోగు. రూ. ప్రోగు.
పోగుదూబరతిండి. దూబరతిండి.
పోచిళ్లు. బ. శకునము చూచుటకై ఇరుగు
పొరుగు ఇండ్లమీఁద అక్షతలు నీళ్లు
చల్లుట. [ఆఁడుది; దాసి.
పోట. వి॰. పెద్ద. సం. మీసముగల్ల
పోటకందులు బ. తెల్లకందులు
పోటకత్తి. అడవి నఱకెడు కత్తి.
పోటకము, స్ఫోటకము, దేహమంతయు
బొబ్బలు బొబ్బలుగా లేచెడువ్యాధి
విశేషము. [తెల్లు†; ఛేఁప.
పోటగళము. సం. కిక్కిస కసవు†;
పోటనబంతి, పుట్టచెండు.
పోటముంజి. పుట్టగోఁచి.
పోటరి. విణ. శూరుఁడు.
పోటలిక. సం. పొట్లము; మూట.
పోటాపోటి, నాకంటె నాకని పైఁబడుట.
పోటి. స్పర్ధ;పోటుఁగంబము.విణ.మాఱు.
పోటిగాఁడు. విణ. పోటిగలవాఁడు.
పోటు. పొడుపు; నొప్పి; యుద్ధము;
సముద్రోల్బణము; శౌర్యము. [దికము.
పోటుగంబము. ఊఁతగానిలిపిన స్తంభా
పోటుగలుపు. రెండవసారితీయుకలుపు.
పోటుఁగోల. పోటుఁగంబము.

పోటుకాఁడు }
పోటుబంటు } విశే. శూరుఁడు.
పోటుమగఁడు }
పోటుమాసిని }
పోటుముట్టు. యుద్ధసాధనము.
పోటులాడు. రూ. పోట్లాడు.
పోటొగ్గు } అ. క్రి. యుద్ధప్రయత్నము
పోటొడ్డు } చేయు.
ఫోటోగ్రాఫు. ఇం. ఫొటోగ్రాఫి, ఛాయా
చిత్రము.
పోట్టలిక సం. పొట్లము; మూట.
పోట్లాట. పోట్లాడుట, యుద్ధము; కలహము
పోట్లాడు. రూ. పోటులాడు. [యావు.
పోట్లావు. చండి, పోడిచెడి స్వభావముగల
పోట్లాడు. అ. క్రి. యుద్ధముచేయు, పోరు.
పోడు. చిఱువేరు పైరగు నేల.
పోథము. సం. పండుపోఁక.
పోణి. విశే. ఒప్పిదము.
పోణిమి. రూ. పోఁడిమి.
పోతము. సం. పిల్ల; శిశువు; పదేండ్ల
యేనుఁగు; మనుజులెక్కి పోయెడి ఓడ;
ఇంటిచోటు; వస్త్రము.
పోతరము. క్రొవ్వు, మదము; గర్వము
పోతరాజే. మి. ఒక పురుషదేవత.
పోతరి. ఒకానొక చెట్టు. [గర్వించు.
పోతరించె. అ. క్రి. క్రొవ్వు, మదించు;
పోతవణిజుఁడు. సం. ఓడబేరగాఁడు.
రూ. పోతవణిక్కు. [వాఁడు
పోతవాహుఁడు. సం. తండేలు, ఓడగడపు
పోతాధానము. సం. చేఁపపిల్లల గుంపు.
పోతు. మగది, పశుపక్ష్యాదులలో
పురుషజాతి; మహిషము; వృషభము.
అప. తాచ్ఛీల్యమునందు వచ్చెడు ఒక
ప్రత్యయము.
పోతుకరడు. పెద్దఅల, కల్లోలము
పోతుకాఁడు. పక్షి విశేషము.
పోతుగంట రాజనములు. బ. ధాన్య విశే
షము. [వాహనుఁడు.
పోతుగుఱ్ఱముగలాఁడు. యముఁడు, మహిష
పోతుటీఁగ. మగయీఁగ.
పోతుటేనుఁగు. మగయేనుఁగు.
పోతుపిల్లి. మగపిల్లి.
పోతురాజు మి. పోతరాజు. [యముఁడు.
పోతురౌతు. మహిషవాహనుఁడు,
పోతులరాజే. మి. పోతురాజువలె
నుండుటచే కుక్కకియ్యఁబడిన పేరు.
పోతువు. సం. కొలత పాత్రముల శుద్ధి
పఱచువాఁడు.
పోత్రము సం. పందిముట్టె మొన; నాఁగ
టిదుంపమొన; వజ్రము; వస్త్రము;
ఒక ఓడ.
పోత్రి. సం. పంది, వరాహము.
పోనాడు స. క్రి. పోఁగొట్టు; నిందించు.
పోని విశే. పోలిన.
పోపడు. అ. క్రి. పోవు.
పోవరి. తెరువాటుకాఁడు.
పోపిట్ట. పక్షివిశేషము.
పోబడి. జాడ.
పోబెట్టు అనురాగమువలనఁబుట్టిన ధ్వని.
పోయు. అ క్రి. చెమట మొ॥ పుట్టు. స. క్రి
(జలాదికము) విడుచు; (నాఱు) విడుచు
(ఉరి) తగులు్చు; (బాణము) సంధించు.
పోరంబోకు. హిం. సాఁగుబడికిరాని నేల.
పోరచి కానుక. విశే. వ్యర్థము; నిస్సారము.
పోరాట-ము. కలహము; యుద్ధము; మల్లా
డుట. [చేయు; మల్లాడు
పోరాడు. అ. క్రి. కలహించు; యుద్ధము
పోరాని. విశే. అప్తమైన.
పోరామి. అప్తత; స్నేహము; సంకటము.
పోరితమాడు అ. క్రి. పోరాడు; మల్లాడు.
పోరితము. యుద్ధము; కలహము; స్పర్ధ.
పోరు. కలహము; యుద్ధము; షడ్గుణము
లలో రెండవది. అ. క్రి. కలహించు;
యుద్ధముచేయు.
పోరుకట్టు. కలహము.
పోరుదిండి నారదుఁడు, కలహాశనుఁడు.
పోరుపెట్టు. అ. క్రి. బిడ్డ ఉడుగక గట్టిగా
ఏడ్చు.
పోరువ. సెల్లా; పొర.
పోరోగిరంపుదంట } నారదుఁడు, కలహా
పోరోగిరపుఁదిండి } శనుఁడు.
పోర్మహిషుఁడు. మి. యుద్ధరంగమందలి
మహిషాసురుఁడు. [వాఁడు.
పోఱఁడు. విశే. పిల్లవాఁడు, పడుచు

పోఱి. విణ. బాలిక, పసుచుది
పోఱిగాఁడు. విణ. బాలుఁడు.
పోలఁడు. విణ. బాలుఁడు.
పోలకమ్మ. ఒక గ్రామదేవత.
పోలానిగంటలు బ. ఏనుఁగుమెడను గట్టెడు గంటలు.
పోలి. సం. పోళి, పోశి.
పోలిక. సామ్యము, ఉపమ. సం. పోళి, పోశి.
పోలికి. పోలిక, సామ్యము.
పోలిగాఁడు. ఏట్రింత.
పోలియిను } పోలీను.
పోలిను }
పోలీసు. ఇం. పురజన సంరక్షక భటుఁడు.
పోలు. ఒప్పు. అ.క్రి. ఒప్పు; యుక్తమగు; శక్యమగు. స.క్రి. సరిపోలు.
పోలుగ. పక్షి విశేషము.
పోలుగట్టు. బండినొగమీఁది తొట్టికి ఈవలావల అమర్చిన కొయ్య.
పోలుచు. ప్రే. పోలఁజేయు. రూ పోల్చు.
పోలుపొందు. సంగతి, వృత్తాంతము.
పోలువ. పోలుగపిట్ట.
పోలె. వాసెనకుడుము. ద్ర. వలె.
పోలెవాఁడు. దుష్టుఁడు.
పోలేఱమ్మ. ఒక గ్రామదేవత.
పోల్క. పోలిక.
పోవడి. పోఱడి
పోవు అ.క్రి. అగు; సమీపమునుండి దూరమున కరుగు; అరంభించు; కదచు; కలయు; చెడు; చచ్చు.
పోవుదెంచు. అ.క్రి. పోవు.
పోషకుఁడు. సం. విణ. పోషించువాఁడు
పోషణము. సం. పోషించుట, రక్షించుట; పుష్టి.
పోషించు. సం. స.క్రి. రక్షించు, కాపాడు
పోష్ట. సం. విణ. పోషించెడివాఁడు.
పోష్యము. సం. విణ. పోషింపఁదగినది.
పోసనము. పాలు; కాంతి; పైపూఁత.
పోసనాలు. క్షీరము.?
పోసరము. క్రొవ్వు; గర్వము.
పోసరించు. అ.క్రి. క్రొవ్వు; గర్వించు
పోసతెక్కి. మత్స్యవిశేషము.
పోసూడు. పాపోసు.?
పోస్టాఫీసు. ఇం. తపాలాకచ్చేరి, వార్తాలయము.
పోస్టు. ఇం. టప్పా, అంచె.
పోస్టుపోను. ఇం. కొంతకాలమువఱకు వెనుకబెట్టు.
పోస్తకాయ. హిం. గసగసకాయపైబెరడు.
పోహణ. కూర్పు; నేర్పు.
పోహణించు. స.క్రి. కూర్చు.
పోళి } ఒక దినుసు పూరి; ఒబ్బట్టు.
పోళె }

## పౌ

పౌండర్యము. సం. పుండరీకమను గంధద్రవ్యవిశేషము.
పౌండ్రదేశము. సం. 56 దేశములలో నొకటి
పౌఁజు. బారు; దండు, సేన, రాజ్యసప్తాంగములలో నేడవది. [తీర్చు.
పౌఁజుతీరు. అ.క్రి. బారుతీరు. ప్రే. పౌజు
పౌజుదారు. హిం. సేనానాయకుఁడు.
పౌఁజులకమ్మలు బ. రత్నతాటంకములు.
పౌఁజులుతీరు. అ.క్రి. బారుతీరు. ప్రే. పౌజులుతీర్చు.
పౌఁజులుసేయు. స.క్రి. పౌజులుతీర్చు.
పౌగండుఁడు. సం. ఐదేండ్లు మొదలు పదేండ్లలోపలివాఁడు.
పౌతవము. సం. త్రాసు మూర తూము మొదలగు మానము; పరిమాణము.
పౌత్తికము. సం. నేతిచాయగల తేనె.
పౌత్రి. సం. కొడుకుకూఁతురు; కూఁతురికూఁతురు. [మఁడు
పౌత్రుఁడు. సం. కొడుకుకొడుకు, మను
పౌనఃపున్యము. సం. మరలమరల.
పౌనర్భవుఁడు. సం. మాఱుమనువుదానికొడుకు. [నందు పుట్టినది.
పౌరము. సం. కామంచి. విణ. పురము
పౌరస్త్యము. సం. విణ. మొదటిది; మొదటిదిక్కున్నది. [వాఁడు.
పౌరాణికుఁడు. సం. పురాణము తెలిసిన
పౌరుఁడు. పురజనుఁడు. బ. పురజనము.

పౌరుషము. సం. మగతనము; పురుషప్రయత్నము; పరాక్రమము. విణ. నిలివెడు.
పౌరుషేయము. సం. పురుషుడు చేసినపని. విణ. పురుషుఁడు చేసినది.
పౌరోగవుఁడు. సం. విణ. వంటయింటి అధికారి. [మగునది.
పౌరోహితము. సం. పురోహితునకు ధర్మ్య
పౌరోహిత్యము. సం. పురోహితుని కృత్యము
పౌర్ణమాసి } సం. పూర్ణిమ, పున్నమ.
పౌర్ణమి }
పౌలస్త్యుఁడు. సం. కుబేరుఁడు; రావణుఁడు.
పౌలి. సం. గుగ్గిళ్లు
పౌలు. అ. క్రి. పగులు.
పౌలోమి. సం. శచీదేవి.
పౌషము. సం. పుష్యమాసము.
పౌషి. సం. పుష్యమితోఁగూడిన పున్నమ
పౌష్కరము. సం. చెంగల్వకోష్టు†
పౌష్పకము. సం. కుసుమాంజనము.
పౌష్పము. సం. విణ. పుష్పములచే చేయఁదగినది; పుష్పసంబంధమైనది.
పౌళి. సం. గుగ్గిళ్లు.

## ప్ర

ప్ర. సం. ఉప. ప్రకర్షార్థకము.
ప్రంగి. పంగ. ఎడముగా చాఁగిన శాఖ.
ప్రండి. కవ్యకుబ్జము.
ప్రకంపనము సం. పెనుగాలి.
ప్రకటనము. సం. ప్రకటించుట.
ప్రకటము. సం. విణ. వెల్లడి, స్ఫుటము.
ప్రకటించు. సం. స. క్రి. వెల్లడిచేయు.
ప్రకటితము. సం. విణ. ప్రకటింపఁబడినది.
ప్రకరణము. సం. ప్రస్తావము; గ్రంథభాగము; నాటకభేదము. [చెదరిన పువ్వు
ప్రకరము. సం. అగరు; సమూహము;
ప్రకర్షము. సం. అతిశయము, మేలు.
ప్రకాండము. సం. చెట్టునడిమి నిడుఁగొమ్మ; స్కంధము, చెట్టుబోద. విణ. ప్రశస్తవాచకము.
ప్రకామము. సం. క్రి. విణ. ఇచ్ఛవచ్చినట్లు.
ప్రకారము. సం. పోలిక; భేదము.
ప్రకాశము. సం. ఎండ; వెలుఁగు; తళ
యాడించుచు నవ్వెడు నవ్వు. విణ. మిక్కిలి ప్రసిద్ధము; బయలుపడినది.
ప్రకాశించు సం. అ. క్రి. వెలుఁగు; మెఱయు.
ప్రకీర్ణకము. సం. వింజామరము, సురటి; విరివి; గుత్తము. [చల్లఁదగినది.
ప్రకీర్యము. సం. నెమలియడుగు†. విణ.
ప్రకృతము. సం. విణ. చక్కఁగా చేయఁబడినది; ప్రకరణము వలన పొందఁబడినది, ప్రస్తుత విషయము.
ప్రకృతి. సం. ప్రత్యయము రాక ముందున్న శబ్దస్వరూపము; ఉపాదాన కారణము; ఒక ఛందస్సు; పౌరవర్గము, ప్రజలు; ప్రధానము, సత్త్వాదిగుణ సామ్యావస్థ; స్వభావము; స్వామ్యాది (సప్త ప్రకృతులు—స్వామి, అమాత్యుఁడు, సుహృత్తు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము); అవ్యక్తాది. (అష్టప్రకృతులు—అవ్యక్తము, మహత్తు, అహంకారము, పంచతన్మాత్రలు.)
ప్రకృష్టము. సం. విణ. ప్రకర్షముగలది.
ప్రకోపము సం ముమ్మరము.
ప్రకోపించు. సం. అ. క్రి. ముమ్మరించు.
ప్రకోష్ఠము. సం. తొట్టికట్టు; ముంజేయి, మోఁచేయి మణికట్టు వీని, మధ్యభాగము.
ప్రక్క. పక్క, పార్శ్వము; పక్షము.
ప్రక్కి } పక్క, పిచులము†.
ప్రక్కె }
ప్రక్రమము. సం. క్రమము; ఉపక్రమము, కార్యారంభము; అవసరము, తరవాయి.
ప్రక్రాంతము. సం. విణ. ఆరంభింపఁబడినది; అతిక్రమింపఁబడినది; కదపఁబడినది
ప్రక్రియ. సం. అధికారము; ప్రకరణము; మేలైన కార్యము; శబ్దరూపము కలిగిన విధము.
ప్రక్వణము } సం. వీణాధ్వని
ప్రక్వాణము }
ప్రక్షాళకుఁడు. సం. విణ. చక్కఁగా కడుగువాఁడు.
ప్రక్షాళనము. సం. చక్కఁగా కడుగుట.
ప్రక్షాళించు. సం. స. క్రి. చక్కఁగా కడుగు. [బడినది.
ప్రక్షాళితము. సం. విణ. చక్కఁగా కడుగఁ

ప్రక్షిప్తము. సం. విణ. చక్కఁగా విసరి వేయఁబడ్డది; చేర్పఁబడ్డది.
ప్రక్షీణము. సం. విణ. మిక్కిలి క్షయించినది. [రూ. ప్రక్షేపణము.
ప్రక్షేపము సం. చక్కఁగా విసరివేయుట.
ప్రక్షోభించు. సం. అ. క్రి మిక్కిలి కలఁతపడు. [సము.
ప్రక్ష్వేడనము. సం. ఇనుపబాణము, నార
ప్రఖరము. సం. గుఱ్ఱపు పక్కెర; కంచరగాడిద; కుక్క. విణ. మిక్కిలి కఠినమైనది. [కెక్కినది.
ప్రఖ్యాతము. సం. విణ. మిక్కిలి ప్రసిద్ధి
ప్రఖ్యాతి. సం. మిక్కిలి ప్రసిద్ధి.
ప్రఖ్యాతుఁడు సం. విణ. ప్రసిద్ధుఁడు.
ప్రఖ్యుఁడు. సం. విణ (ఉత్తరపదమైనచో) తుల్యుఁడు.
ప్రగండము సం. దండ చేయి.
ప్రగతజానుకుఁడు. సం. విణ దొడ్డికాళ్ల వాఁడు. [నది; ఎడము గలది.
ప్రగతము. సం. విణ. బొత్తిగా పోయి
ప్రగల్భ. సం. స్త్రీయాంతర్భేద విశిష్ట నాయికా విశేషము, ప్రౌఢ నాయిక.
ప్రగల్భత
ప్రగల్భత్వము } సం. ప్రతిభ.
ప్రగల్భుఁడు. సం.విణ. ప్రతిభగలవాఁడు
ప్రగాఢము. సం. క్రి. విణ. పెల్లు. విణ. అధికము; దృఢము.
ప్రగుణము. సం.విణ. ఋజువు. సరియైనది
ప్రగ్గ. రూ. ప్రంగ.
ప్రగ్గడ. మంత్రి.
ప్రగ్గము. పగ్గము.
ప్రగ్రహము. సం. చెఱ, ఖైదు; చెఱఁబడ్డది; బంగారు; నియమనము; భుజము; ప్రమాణపసుపు†; కిరణము; ప్రగ్రాహము
ప్రగ్రాహము. సం. త్రాసు తూనిక కోల మొదలైనవాని త్రాడు; గుఱ్ఱము మొదలగువానిని గట్టెడు పగ్గము
ప్రగ్రీవము. సం. మేడ; ప్రాసాదమునందలి కిటికీ; ఒఱగుగిండు; కలశము.?
ప్రఘణము. సం. ఇనుపగుదియ; రాగి బిందె; ప్రఘాణము.

ప్రఘాణము. సం. తలవాకిటికి ప్రక్కనుండెడు చిన్నగది.
ప్రఘారము. సం. రెప్పగా తడుపుట; జలాదిధార ? [గలది.
ప్రఘూర్ణము. సం.విణ. మిక్కిలితిరుగుడు
ప్రచండము. సం. తెల్లగన్నేరు†. విణ. చేరరానిది; వాఁడిమిగలది; సాధ్యము గానిది; సహింపశక్యము గానిది.
ప్రచండుఁడు. సం. విణ. ప్రతాపశాలి; ఎదిరింపరానివాఁడు.
ప్రచక్రము. సం. ప్రయాణమైన సేన.
ప్రచయము. సం. గుంపు; ప్రసగము; అభివృద్ధి; పూలుకోయుట; దొంగతనముతో ఫలపుష్పాదుల త్రుంచుట; సమూహము; అనుదాత్తస్వర విశేషము.?
ప్రచలాకము. సం. నెమలిపింఛము.
ప్రచలాకి నెమలి.
ప్రచలాయితుఁడు. సం. విణ. కునికిపాటు గలవాఁడు.
ప్రచారము. సం సంచారము; వ్యవహారము; ప్రవేశనిర్గమమార్గము;? సంగతి;? కులాచారము.?
ప్రచురము. సం. విణ. అధికము.
ప్రచేతసుఁడు సం. వరుణుఁడు; ఒకముని విణ. గొప్ప మనసుకలవాఁడు. రూ. ప్రచేతుఁడు, ప్రచేతస్సు.
ప్రచోదనము. సం. ప్రేరేపించుట.
ప్రచోదని. సం. వాఁకుడు† [నది.
ప్రచోదితము. సం. విణ. ప్రేరేపింపఁబడి
ప్రచ్ఛదపటము. సం. నిచోళము.
ప్రచ్ఛదము. సం. కప్పడు.
ప్రచ్ఛన్నము. సం. లోపలిద్వారము. విణ కప్పఁబడ్డది.
ప్రచ్ఛర్దిక. సం. వాంతిరోగము.
ప్రచ్ఛాదనము. సం. ఉత్తరీయము; ఆచ్ఛాదనము.
ప్రచ్ఛాదించు. సం. స క్రి. కప్పు.
ప్రచ్ఛాదితము. సం విణ. కప్పఁబడినది.
ప్రజ. సం. సంతానము; జనము.
ప్రజననము. సం. పుట్టుక; యోని; ప్రజనము
ప్రజనము. సం. గర్భముధరించుట; పశువులు చూలుకట్టుకాలము; జన్మము;

ఆఁడుపశువును మగపశువుచాలు సేయఁ ప్రవర్తించుట; ఆవు ఎనుము మొదలగు వాని తొలిచూలు;? చూలు.?

ప్రజవి. సం.విణ. మిక్కిలివడిగలవాఁడు.

ప్రజాత. సం. బాలెంతరాలు.

ప్రజాపతి.సం బ్రహ్మ; విశ్వకర్మ; కశ్యప ప్రజాపతి; దక్షాదిప్రజాపతి; ఒకసంవత్సరము. [డ్లాము.

ప్రజావతి. సం. తోడఁబుట్టినవాని పెం

ప్రజ్ఞ. సం. ఎఱుక; ఆత్మ, బ్రహ్మము; ప్రాజ్ఞురాలు; బుద్ధి. బ సామర్థ్యమును దెలిపెడి మాటలు.

ప్రజ్ఞానము సం. కూటస్థజ్ఞానము; బుద్ధి; గుఱుతు, ఆనవాలు; దేనిచేత సమస్తము నెఱుఁగుట సంభవించుచున్నదో అట్టి బ్రహ్మ చైతన్యము.

ప్రజ్ఞాపత్రిక సం. పుస్తకమునందు గుఱుతుకు వేసిన కాగితము.

ప్రజ్ఞుఁడు. సం. పండితుఁడు. విణ. పంగటి కాళ్లవాఁడు.

ప్రజ్ఞువు. సం. విణ. పంగటి కాళ్లవాఁడు.

ప్రజ్వలనము. సం. మండుట; ప్రకాశించుట. [ప్రకాశించు.

ప్రజ్వలించు. సం. అ. క్రి. మండు;

ప్రజ్వలితము. సం. విణ. మండినది; ప్రకాశించినది.

ప్రడీనము. సం. పక్షి వేగముగా వాలుట; పక్షి పైకెగయఁ బ్రయత్నించుట.

ప్రణతి. సం. నమ్రత; నమస్కారము.

ప్రణతుఁడు. సం.విణ. నమ్రుఁడు, వంగినవాఁడు; మిక్కిలి నమ్రతగలవాఁడు; నమస్కరించినవాఁడు;స్తోత్రము చెయ్యబడ్డవాఁడు.

ప్రణమిల్లు. సం. అ. క్రి. నమస్కరించు.

ప్రణయకోపము. ప్రేమముయొక్క కుటిల ప్రచారమువలన కారణము లేకయే నాయికానాయకులకుఁ గలిగెడు కోపము,

ప్రణయము. సం. ప్రేమ, స్నేహము; ప్రార్థన; వినయము; విశ్వాసము; పరిచయము; మంచిమాటలాడుట.

ప్రణయించు. సం. అ. క్రి. ప్రకాశించు. స. క్రి. జ్వలింపఁజేయు ?

ప్రణయిని. సం. ప్రియురాలు. విణ. ప్రేమగల స్త్రీ

ప్రణవము. సం. ఓంకారము.

ప్రణాదము. సం. అనురాగమువలనఁ బుట్టినధ్వని; గట్టి మోఁత, చెవుడు.

ప్రణామము. సం. నమస్కారము.

ప్రణాళి. సం. నీళ్లు పోవుదారి; నీళ్లు పోవుటకు భూమిలో పాఁతిన త్రోవి. రూ. ప్రణాళిక, ప్రణాళము. [ప్రార్థన.

ప్రణిధి. సం. వేగులవాఁడు, హర్కారా;

ప్రణిపత్తి. సం. ప్రణిపాతము.

ప్రణిపాతము. సం. అభివాదనము.

ప్రణిహితము. సం. విణ. ఒప్పుకొనఁబడినది; ఉంచఁబడినది; పొందఁబడినది.

ప్రణీత. సం. యజ్ఞపాత్ర విశేషము.

ప్రణీతము. సం. మంత్రముచేత సంస్కరింపఁ బడిన అగ్ని. విణ చేయఁబడినది; చొప్పింపఁబడినది; త్రోయఁబడినది; నీళ్లుపోసి వండ.బడినది. [బడినది.

ప్రణుతము. సం. విణ. మిక్కిలి పొగడఁ

ప్రణుతి. సం. మిక్కిలి పొగడిక.

ప్రణుతించు. సం.స.క్రి. మిక్కిలిపొగడు.

ప్రణేయము. సం.విణ వశ్యము, అధీనము.

ప్రతతి. సం. తీఁగె; విరివి, విస్తారము; సమూహము.

ప్రతనము. సం.విణ.పురాతనము,ప్రాఁతది

ప్రతలము. సం. పాతాళ విశేషము; చాఁచిన వ్రేళ్లుగల అఱచేయి.

ప్రతాపము. సం. కోశబలముల వలనఁ గలిగిన ప్రభావము; వేఁడిమి;

ప్రతాపనము. సం. తెల్లజిల్లేడు†.

ప్రతాపించు సం.అ.క్రి.ప్రతాపముచూపు.

ప్రతారకుఁడు. సం. విణ. మోస పుచ్చువాఁడు

ప్రతారణము.సం.మోసపుచ్చుట వంచన.

ప్రతారించు సం. స.క్రి. మోస పుచ్చు.

ప్రతారితుఁడు. సం. విణ. మోసపుచ్చఁబడినవాఁడు.

ప్రతి. సం. అవ్య. సమానము; మాఱు.

ప్రతికర్మము. సం. వస్త్రాద్యలంకరణము.

ప్రతికారము. సం. మాఱుచేఁత.
ప్రతికూలము. సం. విరుద్ధాచరణము. విణ అనుకూలము కానిది, వ్యతిరిక్తము.
ప్రతికృతము. సం. విణ. మాఱు చేయఁబడినది. [మాఱుచేఁత.
ప్రతికృతి. సం. ప్రతిమ; మాఱురూపు;
ప్రతికృష్టుఁడు. సం. విణ. దురాచారము చేత నిందింపఁబడినవాఁడు.
ప్రతిక్రియ. సం. ప్రతీకారము, మందు.
ప్రతిక్షిప్తుఁడు. సం. విణ. ఆక్షేపింపఁబడినవాఁడు; అడ్డగింపఁబడినవాఁడు; పంపఁబడినవాఁడు. [తీసికొనఁబడినది.
ప్రతిగృహీతము. సం. విణ. దానముగా
ప్రతిగ్రహము సం పుచ్చుకొనుట; దానము పుచ్చుకొనుట; దానద్రవ్యము; సేనకు వెనుకటిబలము; తమ్మపడిగము; గ్రహభేదము. [పుచ్చుకొను.
ప్రతిగ్రహించు. సం. స. క్రి. దానము
ప్రతిగ్రహీత. సం. విణ. దానము పుచ్చుకొనువాఁడు. [గ్రహించుట
ప్రతిగ్రాహము. సం. తమ్మపడిగము; ప్రతి
ప్రతిగ్రాహ్యము. సం. విణ. పుచ్చుకొనఁదగినది.
ప్రతిఘటనము. సం. మాఱొడ్డుట.
ప్రతిఘటించు. సం. అ. క్రి. మాఱొడ్డు.
ప్రతిఘము. సం. కోపము; మూర్ఛ; ప్రతిఘాతము.
ప్రతిఘాతము. సం. ప్రతిబంధము; మాఱుదెబ్బ; పగతీర్చుకొనుట; వధము.
ప్రతిఘాతనము. సం. వధము.
ప్రతిఘాతి. సం. విణ పగతీర్చుకొనువాఁడు; వధించువాఁడు.
ప్రతిచ్ఛాయ. సం, పోలిక; ప్రతిబింబము.
ప్రతిజాగరము. సం. ముందువెనుకలాలోచించుట; ఎచ్చరిక.
ప్రతిజోక. మి. నాట్యములలోనొకభేదము
ప్రతిజ్ఞ. సం. ఏదేనొకపనిని తప్పక చేసెదనని దృఢముగా చెప్పుట; ప్రతిన, చేసెదను చెప్పెదను అను మొ॥; శబ్దము నిత్యము పర్వతము వహ్నిమంతము అను మొ॥; అంగీకారము [ప్రతిజ్ఞచేయఁబడ్డది.
ప్రతిజ్ఞాతము. సం. విణ. అంగీకరింపఁబడ్డది;
ప్రతిజ్ఞాతవ్యము. సం. విణ ప్రతిజ్ఞచేయఁదగినది: అంగీకరింపఁదగినది.
ప్రతిజ్ఞానము. సం. అంగీకారము.
ప్రతిజ్ఞేయము. సం. విణ. ప్రతిజ్ఞ చేయఁదగినది; అంగీకరింపఁదగినది.
ప్రతిదానము. సం. వస్తువుల మారకము; దాఁచుకొన్న సొమ్ము తిరుగనిచ్చుట.
ప్రతిదారణము. సం. యుద్ధము.
ప్రతిదినము. సం. ప్రతిరోజు.
ప్రతిధ్వని, ప్రతిధ్వానము } సం. మాఱుమ్రోఁత
ప్రతిన. పంతము; ప్రతిజ్ఞ.
ప్రతినిధి. సం ప్రతిమ; బదులు, మాఱు; ముఖ్యసమము; ముఖ్యునకు సమానుఁడు.
ప్రతినివిష్టము. సం విణ. పట్టుపట్టఁబడినది
ప్రతినివిష్టుఁడు. స. విణ. దురభినివేశము గలవాఁడు.
ప్రతినివేశము. సం. అక్కఱ, పట్టు.
ప్రతిపక్షి సం. శత్రుఁడు ? [సమానుఁడు.
ప్రతిపక్షుఁడు. సం శత్రువు; ప్రతివాది;
ప్రతిపత్తి సం. గౌరవము; తెలివి; నేర్పు; ప్రవేశము; ప్రాప్తి; పదప్రాప్తి.
ప్రతిపత్తు. సం. పాడ్యమి; బుద్ధి.
ప్రతిపన్నము. సం. విణ. అంగీకరింపఁబడినది; తెలియఁబడినది.
ప్రతిపాదకము. సం. విణ. ఇచ్చునది; కలిగించునది; తెలుపునది; నిరూపించునది.
ప్రతిపాదనము. సం. ఇచ్చుట; కలిగించుట; తెలుపుట; నిరూపించుట.
ప్రతిపాదించు. సం. స. క్రి. కలిగించు; తెలుపు; నిరూపించు; ఇచ్చు.
ప్రతిపాదితము. సం. విణ. ప్రతిపాదింపఁబడినది. [దగినది.
ప్రతిపాద్యము. సం. విణ. ప్రతిపాదింపఁ
ప్రతిపాలకుఁడు. సం. విణ. రక్షకుఁడు.
ప్రతిపాలనము. సం. రక్షణము.
ప్రతిపాలించు. సం. స. క్రి. రక్షించు.
ప్రతిఫలనము సం. ప్రతిబింబించుట, మాఱురూపము తోఁచుట; పోలిక.
ప్రతిఫలించు. సం. అ. క్రి. మాఱురూపము తోఁచు.

ప్రతిఫలితము. సం. విణ. ప్రతిఫలించినది
ప్రతిబంధకము. సం. విణ అడ్డగించునది.
ప్రతిబంధము. సం. అటకావు, అడ్డగింత; అడ్డగించుట.
ప్రతిబంధించు. సం. స. క్రి. అడ్డగించు
ప్రతిబద్ధుఁడు. సం. విణ. అడ్డగింపఁబడిన వాఁడు; మనసు చెడినవాఁడు.
ప్రతిబింబము, సం. ప్రతిఫలనము; ప్రతిమ, పోలిక.
ప్రతిబింబించు. సం. అ. క్రి. ప్రతిఫలించు
ప్రతిబింబితము. సం. విణ. ప్రతిఫలించినది
ప్రతిభ. సం. అప్పటప్పటికి వికసించెడు బుద్ధి; జ్ఞానమునకు బీజముగా నుండెడి ఒక సంస్కారము; దీప్తి.
ప్రతిభటుఁడు. సం. శత్రువు.
ప్రతిభయము. సం. భయానకరసము. విణ భయంకరము, భయానకరసము గలది.
ప్రతిభావంతుఁడు. సం. విణ బుద్ధి ప్రకాశము గలవాఁడు. [దారుఁడు.
ప్రతిభువు. సం. పూఁటకాఁపు, జామీను
ప్రతిమ. సం. శిలాదినిర్మితవిష్ణ్వాదిదేవతామూర్తి; ఏనుఁగుదంతముల కట్టు; ఏనుఁగు దంతముల నడిమిచోటు; ఏనుఁగు కుంభస్థలము క్రింది భాగము; ప్రతిబింబము; పోలిక; బొమ్మ. [తిరగఁబెట్టెడి ఒద్దిక.
ప్రతిమానము. సం. ప్రతిబింబము; ప్రతిమ;
ప్రతిమాల. సం. అంతాదిగ్రంథము.
ప్రతిముక్తము. సం. విణ. ధరింపఁబడినది.
ప్రతిముఖము. సం. ఒక నాటక సంధి.
ప్రతియత్నము, సం. ఇచ్ఛ; ప్రతీకారము; సంస్కారము; అనుకూల్యము
ప్రతియాతన, సం. ప్రతిమ; అనురూపమైన బాధ.
ప్రతియోగము. సం. విరోధము
ప్రతియోగి. సం. విణ. విరోధి.
ప్రతిరోజు. ప్రతిదినము. [చుట; లూటీ
ప్రతిరోధము. సం. ఎదిరించుట; నిరోధించు
ప్రతిరోధి. సం. ఎదిరించువాఁడు; నిరోధించువాఁడు; లూటీ చేయువాఁడు.
ప్రతిలోమము. సం. విణ, అవరోహణ క్రమము గలది.

ప్రతివసథము. సం. గ్రామము.
ప్రతివసించు. సం. అ క్రి. ఉండు, వసించు
ప్రతివాక్యము. సం మాఱుమాట.
ప్రతివాది. సం. విణ. విరోధి; వాదికి ప్రతిపక్షమువాఁడు [పక్షముగా మాటాడు.
ప్రతివాదించు. సం. అ. క్రి. వాదికి ప్రతి
ప్రతివాసి. సం విణ. ఇరుగు పొరుగుల నుండువాఁడు.
ప్రతివిధానము. సం. మాఱుసేఁత.
ప్రతివిష. సం. అతివస,
ప్రతివేశము. సం ఇరుగు పొరుగు ఇల్లు.
ప్రతివేశుఁడు. సం. విణ. ఇరుగుపొరుగు ఇంటివాఁడు. [పని పంచుట,
ప్రతిశాసనము. సం. సేవకులను పిలిచి
ప్రతిశీర్షకము. సం. అమ్ముట; కొనుట; మాఱకపు వస్తువు; వస్తువుల మాఱకము; కుదువ.
ప్రతిశ్యాయము. సం. పడిసెము.
ప్రతిశ్రయము. సం. గృహము; ప్రాపు; సభ; యాగశాల.
ప్రతిశ్రవము. సం. అంగీకారము.
ప్రతిషిద్ధము. సం. విణ. నిషేధింపఁబడ్డది;
ప్రతిషేధకుఁడు. సం. విణ. నిషేధించువాఁడు.
ప్రతిషేధము. సం. నిషేధము; అడ్డగింత.
ప్రతిషేధించు. సం. స. క్రి. అడ్డగించు; నిషేధించు. [కాయింపు.
ప్రతిష్టంభము. సం. అడ్డగింత, అట
ప్రతిష్టబ్ధము సం. విణ. అడ్డగింపఁబడినది.
ప్రతిష్ఠ సం. ఉనికి; భూమి; గౌరవము; నాలుగవ ఛందస్సు; దేవతా విగ్రహాదులకు పూజ్యతను సంపాదించెడి ఒక సంస్కారము; స్థానమునుండి జారకుండుట, స్థైర్యము.
ప్రతిష్ఠాపించు } సం. స క్రి. శాశ్వతముగా
ప్రతిష్ఠించు } నిలుపు.
ప్రతిష్ఠితము. సం. విణ ప్రతిష్ఠ గలది; శాశ్వతముగ నిలుపఁబడినది.
ప్రతిసరము. సం. ఏనుఁగు కుంభముల క్రిందిచోటు; కంకణము, చేతఁగట్టు కొను తోరము; భూషణము; పూల

దండ, మంత్రివిశేషము; సేన వెనుకటి దిక్కు; ప్రణశుద్ధి. విశే. నియోగింపఁదగినది.
ప్రతిసర్గము. సం. మన్వాదులు చేసెడి సృష్టి. (పురాణలక్షణములలో నొకటి.)
ప్రతిసీర. సం. పరదా, తెరచీర.
ప్రతిసూర్యకము. సం. తొండ.
ప్రతిస్పర్ధ. సం. పోటీ.
ప్రతిస్పర్ధి. సం. విశే. పోటీ పడువాఁడు.
ప్రతిస్పర్ధించు. సం. అ. క్రి. పోటీచేయు.
ప్రతిహతి. సం. అడ్డగింత.
ప్రతిహతుఁడు. సం. విశే. అడ్డగింపఁబడిన వాఁడు; మనసు చెడినవాఁడు.
ప్రతిహారకుఁడు. సం. మాయావి. విశే. తీసికొని పోవువాఁడు.
ప్రతిహారి }
ప్రతిహరుఁడు } సం. ద్వారపాలకుఁడు.
ప్రతిహానము. సం. గన్నేరు†.
ప్రతీకము. సం. అంగము; ప్రతిను. విశే. వ్యతిరేక క్రమముగలది.
ప్రతీకారము. సం. పగదీర్చుకొనుట; చికిత్స.
ప్రతీకాశము. సం. సామ్యము. విశే. సమానమైనది. [ఎదురు చూచుట.
ప్రతీక్షణము. సం. అభిలషితార్థమునకై
ప్రతీక్షించు. సం. అ. క్రి. అభిలషితార్థమునకై ఎదురు చూచు.
ప్రతీక్ష్యుఁడు. సం. పూజ్యుఁడు.
ప్రతీచి. సం. పడమర. [నందు పుట్టినది.
ప్రతీచీనము. సం. విశే. పశ్చిమ దిక్కు
ప్రతీతము. సం. విశే. ప్రసిద్ధికెక్కినది; ఎఱుగఁబడినది; ఆదరింపఁబడినది; సంతోషము నొందినది. [సంతోషము.
ప్రతీతి. సం. ప్రసిద్ధి; ఎఱుక; ఆదరము.
ప్రతీతుఁడు. సం. విశే. ప్రతీతిగలవాఁడు.
ప్రతీపదర్శిని. సం. స్త్రీ.
ప్రతీపము. సం. వామభాగము; ఒకఅర్థాలంకారము. విశే. ప్రతికూలము. [తండ్రి.
ప్రతీపుఁడు. సం. పగవాఁడు; శంతనుని
ప్రతీరము సం. (నద్యాది) తీరము.
ప్రతీవాపము. సం. విక్షేపించుట; కరఁగిన లోహములను పొడిచేయుట; జనోపద్రవము.?

ప్రతీహారము. సం. ద్వారము; పూర్వము నేను వీనికి మేలుచేసితినిగాన నిప్పుడు వీఁడు నాకు మేలుచేయునని యెంచిచేయు నట్టి సంధి. [పాలకుఁడు.
ప్రతీహారి. సం. ద్వారపాలకురాలు; ద్వార
ప్రతీహారుఁడు. సం. ద్వారపాలకుఁడు.
ప్రతున్నము. సం. విశే. మిక్కిలి వ్యథ నొందినది.
ప్రతోదము. సం. కొరడా; ములుకోల.
ప్రతోళి సం. నడువీది; బజారు. [సము†.
ప్రత్త. విస్తులలోనుండు దూది; కార్పా
ప్రత్నము. సం. విశే పురాతనము; ప్రాతది
ప్రత్యంతపర్వతము. సం. పెద్దకొండచేరువ నుండు చిన్నగుట్ట. [ప్రత్యగాత్మ.
ప్రత్యక్కు. సం. పడమర; విలక్షణవస్తువు,
ప్రత్యక్శ్రేణి సం. ఎలుకచెవి†; దంతి†.
ప్రత్యక్పర్ణి. సం. ఉత్తరేను†; ఎలుకచెవి†
ప్రత్యక్పుష్పి. సం. ఉత్తరేను†.
ప్రత్యక్షము. సం. సాక్షాత్కారము. క్రి. విశే. కన్నుల యెదుట. విశే. చక్షురాదీంద్రియ గోచరమైనది.
ప్రత్యక్షవాది. సం. చార్వాకుఁడు.
ప్రత్యగ్రము. సం. విశే. నూతనము; శోధింపఁబడినది. [శత్రుసైన్యము; నిమ్నము.
ప్రత్యనీకము సం. ఒక అర్థాలంకారము;
ప్రత్యనీకుఁడు. సం. శత్రువు; ప్రతివాది.
ప్రత్యయము. సం. సుప్తిఙాదులు; నిశ్చయము; విశ్వాసము; ప్రసిద్ధి; జ్ఞానము; ఆచారము; శపథము; వశము; హేతువు; అవకాశము;? యుద్ధము?
ప్రత్యయితుఁడు. సం. విశే. నమ్మఁబడిన వాఁడు; ఆప్తుఁడు.
ప్రత్యర్థి. సం. శత్రువు; ప్రతివాది.
ప్రత్యవసానము. సం. భోజనము.
ప్రత్యవసితము. సం. విశే. భుజింపఁబడినది.
ప్రత్యవాయము. సం. కర్మనియమాది లోపముచేత నేర్పడెడి పాపము; ఆచారలోపము.
ప్రత్యహము. సం. అవ్య. ప్రతిదినము.
ప్రత్యాకారము. సం. ఖడ్గాదుల యొఱ.
ప్రత్యాఖ్యాతము. సం. విశే. నిరాకరింపఁబడినది.

ప్రత్యాఖ్యానము. సం. నిరాకరించుట.
ప్రత్యాదిష్టము. సం. విణ. నిరసింపఁబడినది.
ప్రత్యాదేశము. సం. నిరాకరించుట.
ప్రత్యాబ్దికము. సం. ప్రతి సంవత్సరము చేసెడు శ్రాద్ధము.
ప్రత్యామ్నాయము. సం. విణ. ముఖ్యమయినది లేనందున దానికి బదులుగా విధింపఁబడ్డది.
ప్రత్యాలీఢము. సం. విలుకాఁడు ఎడమకాలు ముందఱికి చాఁచి నిలుచుట.
ప్రత్యాశ. సం. అభిలాష.
ప్రత్యాసత్తి. సం. సంగతి, సమీప సంబంధము; సామీప్యము. [చేరిక యైనది
ప్రత్యాసన్నము. సం. విణ. సంగతము,
ప్రత్యాసారము. సం. వ్యూహము వెనుక నుండు మఱియొక వ్యూహము.
ప్రత్యాహారము. సం. విషయముల నుండి ఇంద్రియములను మరలించుట; అంతర్ముఖత; (వ్యాకరణమున) వర్ణసంగ్రహము.
ప్రత్యుత్క్రమము. సం. ప్రయోగము, నాట్యాది ప్రదర్శనము; యుద్ధమునకై న భటుల యుద్యమము.
ప్రత్యుత్తరము. సం. మాఱుత్తరము.
ప్రత్యుత్థానము. సం. అభ్యాగమనము.
ప్రత్యుద్గతుఁడు. సం. విణ ఎదురేగినవాఁడు
ప్రత్యుద్గమము. సం. అభ్యాగమనము.
ప్రత్యుద్గమించు. సం. అ. క్రి. ఎదురేగు.
ప్రత్యుషము } సం. ప్రాతఃకాలము
ప్రత్యూషము }
ప్రత్యూషుఁడు. సం. ఒకవసువు.
ప్రత్యూహము. సం. చెఱుపు, విఘ్నము.
ప్రత్యేకము. సం. వేఱువేఱు.
ప్రత్యేకించు. సం. అ. క్రి. ప్రత్యేకమగు.
ప్రథ. సం. ప్రఖ్యాతి, ప్రసిద్ధి.
ప్రథనము. సం. విస్తారము.
ప్రథమపురుషము. సం. అన్యుఁడు కర్తగాఁగల క్రియారూపము. [ము, శ్రేష్ఠము.
ప్రథమము సం. విణ. మొదటిది; ముఖ్య
ప్రథితి. సం. ప్రసిద్ధి.
ప్రథితుఁడు. సం. విణ. ప్రసిద్ధుఁడు.
ప్రథిమ. సం. విరివి. రూ. ప్రథిమము.
ప్రదకిణము. సం. ప్రదక్షిణము.?
ప్రదకిణము. సం. ప్రదక్షిణించుట.
ప్రదకిణించు. సం. స. క్రి. వలగొను, దేవతాదుల నుద్దేశించి కుడివైపుగా చుట్టివచ్చు.
ప్రదరము. సం. బాణము; చీలుట; విఱుగుట; ఆఁడుదానికి కలుగు రక్తస్రావరోగము. [చూపువాఁడు.
ప్రదర్శకుఁడు. సం విణ. విశదపఱచి
ప్రదర్శనము. సం. సందర్శించుట; విశదపఱచి చూపుట. [చూపఁబడినది.
ప్రదర్శితము. సం. విణ. విశదపఱచి
ప్రదానము. సం. గొప్ప యీవి.
ప్రదీపనము సం. విషభేదము విణ ప్రకాశింపఁజేయునది.
ప్రదీపము. సం. దీపము.
ప్రదేశనము. సం. కానుక. [స్థలము.
ప్రదేశము. సం. దేశము; జాట్టిలి; లొడితెఁడు;
ప్రదేశిని. సం. జాట్టనవ్రేలు. రూ. ప్రదేశని.
ప్రదోషము. సం. మిక్కిలిదోషము; మునిమాపు, రాత్రిమొదలు; సూర్యుఁడస్తమించిన పిదప రెండు గడియలకాలము.
ప్రద్యుమ్నుఁడు. సం. మన్మథుఁడు.
ప్రద్యోతనుఁడు. సం. సూర్యుఁడు.
ప్రద్రావము. సం. పలాయనము, పాఱుట. రూ ప్రద్రవము. [ధనము గలది.
ప్రధనము. సం. యుద్ధము. విణ. గొప్ప
ప్రధానము సం. పరమాత్మ; మూలప్రకృతి; బుద్ధితత్త్వము; మంత్రి; సేనానాయకుడు మొ. విణ ముఖ్యము.
ప్రధానుఁడు. సం. కార్యసహాయుఁడు, సేనానాయకుఁడు మొ. విణ. ముఖ్యుఁడు.
ప్రధావించు. సం. అ. క్రి. పరుగెత్తు.
ప్రధి. సం. బండి కంటికదకమ్మి; గొప్పబుద్ధి. విణ దొడ్డబుద్ధిగలవాఁడు; మిక్కిలి ధ్యానించువాఁడు.
ప్రధ్వంసము. సం. వినాశము.
ప్రన్న. విణ. మనోజ్ఞము, ఇంపైనది.
ప్రన్నన. మనోజ్ఞత, ఇంపు, ఒప్పు.
ప్రప. సం. చలిపందిరి.

ప్రపంచము. సం. లోకము; అవిద్యాకల్పిత జగచ్చిత్రము, సంసారము; శబ్దవిస్తరము; ద్వైతభేద విస్తారము; విరివి; వ్యత్యాసము; మోసపుచ్చుట.

ప్రపంచించు. సం. స. క్రి. విస్తరించు.

ప్రపంచితము. సం. విణ. విస్తరింపఁబడినది.

ప్రపత్తి, ప్రపదనము } సం. భక్తిపరులు చేయు శరణాగతి, స్వప్రవృత్తి నివృత్తి, గతి వేఱులేదని పాదములు పట్టుకొనుట. [పాదము చివర.

ప్రపదము. సం. ముంగాలు, మీఁగాలు,

ప్రపథము. సం. మంచిమార్గము.

ప్రపన్నుఁడు. సం. విణ. ప్రపత్తి చేసిన వాఁడు [తీరము.

ప్రపాతము సం కొండచఱియ; నద్యాది

ప్రపానము. సం. గుఱ్ఱపు పైపెదవిచోటు

ప్రపితామహి. సం. ముత్తవ్వ. ప్రపితామహుని భార్య.

ప్రపితామహుఁడు. సం. ముత్తాత, పితామహుని తండ్రి; బ్రహ్మ.

ప్రపున్నాటకము. సం తగిరస†.

ప్రపౌండరీకము. సం. పుండరీకమను గంధద్రవ్యము. [కూఁతురు.

ప్రపౌత్రి. సం. మునుమనుమరాలు, పౌత్రుని

ప్రపౌత్రుఁడు. సం. పౌత్రుని కొడుకు, మునుమనుమఁడు.

ప్రప్వ. శకలము.

ప్రప్రపితామహి. సం. ప్రపితామహునితల్లి.

ప్రప్రపితామహుఁడు. సం. ప్రపితామహుని తండ్రి.

ప్రఫుల్లము. సం. విణ. వికసించినది.

ప్రబంధకల్పన. సం. ఇంచుక సత్యమైన అర్థముగల కాదంబర్యాది రచన.

ప్రబంధము. సం. కావ్యము; రచన; సందర్భము; ప్రవాహము.

ప్రబర్హము. సం. విణ. ముఖ్యము, శ్రేష్ఠము.

ప్రబలము. సం. చిగురు. విణ. మిక్కిలి బలము గలది.

ప్రబలు. అ. క్రి. అతిశయిల్లు; వృద్ధినొందు.

ప్రబుద్ధము. సం. విణ. వికసించినది.

ప్రబుద్ధుఁడు. సం. విణ. మేలుకొన్న వాఁడు; పండితుఁడు; జ్ఞాని.

ప్రబోధనము. సం. సమ్యగ్జ్ఞానము; మెలఁకువ; అనుబోధముగల సుగంధిద్రవ్యము కస్తూరి మొ॥; అనుబోధము.

ప్రబోధము. సం. మెలఁకువ; జ్ఞానము; యథార్థజ్ఞానము.

ప్రబోధించు. సం. స. క్రి. చక్కఁగా తెలుపు; మేలుకొలుపు.

ప్రబ్బ—లి. ప్రబ్బలిఁగ, శకలము†.

ప్రబ్బికొను. అ. క్రి. ప్రబ్బుకొనుట.

ప్రబ్బు. నింద. అ. క్రి. వ్యాపించు; స్థితి నొందు; ప్రబలు. స. క్రి. నిందించు; కలియు. [సూర్యుని భార్య; దుర్గ.

ప్రభ. సం. వెలుఁగు; కుబేరుని పట్టణము;

ప్రభంజనుఁడు. సం. వాయువు. విణ. చక్కఁగా విఱుచువాఁడు.

ప్రభవ. సం. ఒక సంవత్సరము.

ప్రభవము. సం. పుట్టుక; మొదట ప్రకటమగు స్థానము; పుట్టుకకు కారణమైనది; ఎఱుక; పరాక్రమము; జలోత్పత్తి స్థానము.

ప్రభవించు. సం. అ. క్రి. పుట్టు.

ప్రభాకరుఁడు. సం. సూర్యుఁడు; అగ్ని; చంద్రుఁడు; మీమాంసకులలో నొక తెగకు చెందినవాఁడు.

ప్రభాతము. సం. ప్రాతఃకాలము.

ప్రభావము. సం. మహిమ; కోశబలముల వలనఁ గలిగిన తేజము; శక్తి.

ప్రభిన్నము. సం. మదపుటేనుఁగు. విణ. మిక్కిలి భేదపడినది.

ప్రభువు. సం. విష్ణువు. విణ. అధిపతి; నిగ్రహానుగ్రహ సమర్థుఁడు.

ప్రభూతము. సం. విణ. అధికము; బయల్వెడలినది. [మొదలగునది.

ప్రభృతి. సం. అవ్య. మొదలు. విణ.

ప్రభ్రష్టకము. సం. కొప్పునవ్రేలెడుదండ.

ప్రమ. సం. ప్రమితి, యథార్థజ్ఞానము.

ప్రమత్తుఁడు. సం. విణ. ప్రమాద పడిన వాఁడు; మిక్కిలి మదించినవాఁడు.

ప్రమథనము. సం. వధము.

ప్రమథాధిపతి. సం. శివుఁడు. [మజ్జిగ.

ప్రమథితము. సం. నీళ్లుపోయక చిలికిన

ప్రమథుఁడు. సం. ఒక శివపార్శ్వదుఁడు; భూతవిశేషము. బ. కైలాసమందుండు శివభక్తులు.
ప్రమద. సం. ఉత్తమస్త్రీ.
ప్రమదము. సం. సంతోషము. విణ. మిక్కిలి మదముగలది.
ప్రమద(దా)వనము. అంతఃపుర యోగ్యమైన రాజోద్యానము
ప్రమనుఁడు. సం. సంతోషము నొందిన మనస్సు గలవాఁడు రూ. ప్రమనస్సు.
ప్రమాణము.సం.ప్రత్యక్షాదిజ్ఞానకరణము, నేత్రము మొదలగు జ్ఞానేంద్రియము; పరిమాణము, కొలత; అంగుళీమానము, జేన మూర మొ॥; నిత్యము; మేర; శాస్త్రము; ఎఱుఁగునది. (ప్రత్యక్షాది ప్రమాణములు ఎనిమిది—ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శాబ్దము, అర్థాపత్తి, అనుపలబ్ధి, సంభవము, ఐతిహ్యము.) [గాఁ జేసికొను.
ప్రమాణీకరించు సం. స.క్రి. ప్రమాణము
ప్రమాత. సం.విణ. ద్రష్ట, జ్ఞాత, ఎఱిఁగెడువాఁడు; లౌకికములు వైదికములునగు సమస్తవ్యవహారముల యందు జాగరూకుఁడైయుండెడి జీవుఁడు.
ప్రమాతామహి. సం. మాతామహుని తల్లి
ప్రమాతామహుఁడు. సం. మాతామహుని తండ్రి.
ప్రమాథి. సం. ఒక సంవత్సరము.
ప్రమాదము. సం ఏమఱుపాటు, తప్పుట; వా. అపాయము.
ప్రమాది. సం.విణ. ప్రమాదముగలవాఁడు
ప్రమాపణము. సం. వధము.
ప్రమితి. సం. ప్రమ, యథార్థజ్ఞానము.
ప్రమిద. మల్లకము, దీపము వెలిఁగించెడు పాత్రము. వా. ప్రమిదె.
ప్రమీతము. సం. విణ. యజ్ఞమునందు చంపఁబడినపశువు; చచ్చినది.
ప్రమీతుఁడు. సం.విణ చచ్చినవాఁడు.
ప్రమీల. సం. కునికిపాటు.
ప్రముఖము. సం. పున్నాగము†. విణ మొదలగునది; ముఖ్యము.
ప్రముఖుఁడు. సం. విణ. ముఖ్యుఁడు; మొదటివాఁడు. [వాఁడు.
ప్రముదితుఁడు. సం.విణ. సంతోషించిన
ప్రమేయము. సం. విణ. ఎఱుఁగఁబడెడి విషయము, శబ్దాది.
ప్రమోద. సం. ఒక సంవత్సరము.
ప్రమోదము. సం, సంతోషము.
ప్రమోదించు. సం. అ.క్రి. సంతోషించు,
ప్రమ్మిద. ప్రమిద.
ప్రమ్ము. స.క్రి. పరివేష్టించు.
ప్రయతుఁడు. సం.విణ. పవిత్రుఁడు; పరిశుద్ధుఁడు; నియతాత్ముఁడు.[యత్నము.
ప్రయత్నము. సం. యత్నము; మిక్కిలి
ప్రయత్నించు. సం. అ.క్రి. యత్నించు; చక్కఁగా యత్నించు.
ప్రయస్తము. సం.విణ. నేయి మసాలా మొ॥ వానిచేత పోతాళింపఁబడినకూర.
ప్రయాగము. సం.తీర్థరాజము, ప్రయాగ; ధాన్యవిశేషము; ఉత్తమయజ్ఞము; గుఱ్ఱము.
ప్రయాగుఁడు సం. ఇంద్రుడు. [నము.
ప్రయాణము సం. బయలుదేఱుట, పయ
ప్రయాణించు. సం.అ క్రి. ప్రయాణమగు.
ప్రయాతము. సం, విణ. ప్రయాణమై పోయినది.
ప్రయామము. సం. జయఘంట మొదలగు వాఁగుండ ధాన్యాదుల వెలను ప్రసిద్ధపఱచుట; వెలకీయఁదగినవస్తువు; మహార్ఘ్యములైన ధాన్యాదులయందలి జనుల యాదరాతిశయము.
ప్రయాసపడు. మి. అ.క్రి. శ్రమపడు,
ప్రయాసము. సం. శ్రమము.
ప్రయుక్తము. సం.విణ ప్రయోగింపఁబడినది; మిక్కిలి కూడుకొన్నది.
ప్రయుతము సం. పదిలక్షలు.
ప్రయోక్త. సం.విణ. ప్రయోగించువాఁడు
ప్రయోగము. సం. అనుష్ఠానము, నడపుట అస్త్రశస్త్రాదులఁ బ్రయోగించుట; మంత్రతంత్రాదులను నడపుట; పంపు, అభిచారము; తారకాణము;శర్త్రకర్మక్రియలకూడిక.

ప్రయోగించు. సం. అ క్రి. అనుష్ఠించు; చేయు; నడపు; మంత్ర తంత్రాదులను నడపు; గ్రంథమునందు వాక్యమును ఉపయోగించు.

ప్రయోజకుఁడు. సం. విశ. ప్రయోగించు వాఁడు; కార్యము నెఱవేర్చువాఁడు.

ప్రయోజనము. సం. కార్యము; హేతువు

ప్రరోహము. సం. మొలక.

ప్రలంబఘ్నుఁడు. సం. బలరాముఁడు.

ప్రలంబము. సం. మిక్కిలి వ్రేలాడుట; కంఠమున వ్రేలెడి ముత్యాలహారము. మొ॥; స్తనము; కొమ్మ; గిలకతాడు;? తగరము.?

ప్రలంబుఁడు సం. ఒక రక్కసుఁడు.

ప్రలంభము. సం. ప్రాప్తి, చక్కఁగా లభించుట.

ప్రలాపము. సం. ప్రేలడము, (వెఱ్ఱివాఁడు మొదలగువారి) అర్థశూన్యమయినమాట.

ప్రలాపించు. సం. అ. క్రి ప్రేలు.

ప్రలోభనము. సం. ఆశ పెట్టుట; మృగములను పట్టుటకు పెట్టు మచ్చు.?

ప్రలోభము. సం. మిక్కిలి లోభము.

ప్రలోభించు. సం. స. క్రి. ఆసగొనఁజేయు.

ప్రల్లఁదనము. ప్రల్లదము.

ప్రల్లటీఁడు } విశ. ప్రల్లదుఁడు.
ప్రల్లదకాఁడు }

ప్రల్లదము. పారుష్యము; దుర్భాషణము; దుష్కృత్యము.

ప్రల్లదీఁడు } విశ. దుష్టుఁడు; దుర్భాష
ప్రల్లదుఁడు } ణము లాడువాఁడు.

ప్రల్లదురాలు. విశ దుష్టురాలు; దుర్భాషణములాఁడు స్త్రీ. [వాఁడు.

ప్రవక్త. సం. విశ. చక్కఁగా మాటలాడు

ప్రవచనము. సం. వేదము; వేదాంగము; అధ్యాపనము; గొప్పమాట; అర్థానుసంధానపూర్వకముగా మాటలాడుట.

ప్రవచనీయము. సం. విశ. ప్రవచనయోగ్యమైన విషయము.

ప్రవణము. సం. చతుష్పథము. విశ. వాటపు పల్లము; ఆసక్తము.

ప్రవణుఁడు. సం. విశ. ఆసక్తిగలవాఁడు; నమ్రుఁడు; సమర్థుఁడు; ఉదారుఁడు.

ప్రవయుఁడు. సం. విశ. ముదుసలి.

ప్రవరము. సం. గోత్రము; గోత్రప్రవర్తకులైన ఋషుల గణము; అగలు; సంతతి. విశ. శ్రేష్ఠము.

ప్రవరుఁడు. సం. విశ. శ్రేష్ఠుఁడు.

ప్రవర్గ్యము సం. వేదవిహితమైన ఒకకర్మ.

ప్రవర్తకుఁడు. సం. విశ. ప్రేరకుఁడు; ప్రవర్తింపఁజేయువాఁడు, నడపువాఁడు.

ప్రవర్తన-ము. సం. నడత, నడపు, నడపుట.

ప్రవర్తించు. సం. అ. క్రి. నడచు. రూ. ప్రవర్తిల్లు. పొందు. ప్రే. [ప్రవర్ధించు.

ప్రవర్ధిల్లు. సం. అ. క్రి. మిక్కిలి వృద్ధి

ప్రవహణము. సం. మనుష్యులు మోయు వాహనము, పాలకి మొ.

ప్రవహము. సం. బయల్వెడలుట; వాయువు; వాయువిశేషము

ప్రవహించు సం. అ. క్రి. పాఱు, వెల్లివిరియు

ప్రవహ్లిక. సం. గూఢార్థముగల కవితా విశేషము; సమస్య.

ప్రవాణి. సం. లాక, సాలెవాని సలాక.

ప్రవాదము. సం. కారణము లేక యే కలిగి లోకమునందంతట వ్యాపించిన మాట, బజాఱుకబురు; సంవాదము; పరంపరగా వచ్చిన వాక్యము

ప్రవారణము. సం. స్వర్గాది ఫలమును గోరి చేయుదానము; నివారణము; కోరినది యిచ్చుట.

ప్రవాసనము. సం. వధము; వెడలఁగొట్టుట.

ప్రవాసము. సం. పరదేశ నివాసము; పరదేశగమనము; పరస్థలము.

ప్రవాహము. సం. వెల్లువ; ప్రవృత్తి; అవిచ్ఛిన్నముగా ప్రవర్తించుట; వ్యవహారము; పరంపర; పాఱుట.

ప్రవాహిక. సం. గ్రహణి, పాచవాలు.

ప్రవాళము. సం. పగడము; వీణాదండము; చిగురు.

ప్రవిదారణము. సం. పోరు.

ప్రవిష. సం. అతివస.

ప్రవిష్టుఁడు. సం. విశ. ప్రవేశించినవాఁడు

ప్రవీణుఁడు. సం నేర్పరి. [వాఁడు.

ప్రవృత్తుఁడు. సం. విశ. ప్రవర్తించిన

ప్రవృత్తి. సం. నడవడి; వర్తమానము; ప్రవేశము; బ్రతుకుతెరువు.
ప్రవృద్ధము. సం. విశే. పెఱిఁగినది; అధికముగా పెరిగినది.
ప్రవేకము. సం. విశే. ముఖ్యము.
ప్రవేణి. సం. ఏనుఁగుమీఁదఁ బఱచెడి ఎఱ్ఱకంబళి; సర్పాకారముగా అల్లిన జడ.
ప్రవేశనము. సం. ప్రవేశపెట్టుట; సింహద్వారము.
ప్రవేశము. సం. చొచ్చుట, చొరవ.
ప్రవేశించు. సం. అ. క్రి. చొచ్చు.
ప్రవేష్టము. సం. చేయి, భుజము.
ప్రవ్యక్తము. సం. విశే. విస్పష్టము.
ప్రవ్రజితుఁడు. సం. సంన్యాసి.
ప్రవ్రజ్య. సం. సంన్యాసము; వేదబాహ్యమైన రక్తవస్త్రాది.
ప్రవ్వ. కుండ.
ప్రశంస. సం. పొగడిక, స్తోత్రము.
ప్రశంసించు. సం. స. క్రి. స్తోత్రముచేయు
ప్రశస్తము. సం. శుభకార్యము. విశే. నేయి నూనె మొదలగువానిచే పొగడఁబడినది; ప్రశంసింపఁబడినది; శ్రేష్ఠమైనది
ప్రశస్తి. సం. ప్రశంస, స్తుతి.
ప్రశస్యము. సం. విశే. ప్రశంసింపఁదగినది
ప్రశాంతి. సం. మిక్కిలి శాంతి.
ప్రశాంతుఁడు. సం. విశే. మిక్కిలి శాంతి నొందినవాఁడు.
ప్రశ్న—ము. సం. అడుగుట. [ర్చుట.
ప్రశ్రయము. సం. అనునయము, ఓదా
ప్రశ్రితుఁడు. సం. విశే. వినీతుఁడు
ప్రష్ట. సం. విశే. అడిగెడివాఁడు.
ప్రష్ఠవాహము. సం. పనుపఱచుటకు కాఁడి మోపెడి యెద్దులదాపునఁ గట్టెడి కోడె.
ప్రష్ఠుఁడు. సం. విశే. అగ్రేసరుఁడు, శ్రేష్ఠుఁడు.
ప్రష్ఠౌహి. సం. రూ. పష్ఠౌహి.
ప్రసంగము. సం. తగులాటము; విషయవిస్తరము; ప్రస్తావము, మాటలాడుట.
ప్రసంగించు. సం. స. క్రి. ఏదేని ఒక విషయము విస్తరించి చెప్పు; ప్రస్తావించు.

ప్రసక్తి. సం. ప్రసంగము; ప్రస్తావము.
ప్రసక్తించు. సం. అ. క్రి. ప్రస్తావమునకు వచ్చు.
ప్రసన్న. సం. కల్లు.
ప్రసన్నత. సం. సుముఖత; నిర్మలత.
ప్రసన్నము. సం. విశే. సుముఖమైనది; నిర్మలమైనది.
ప్రసన్నుఁడు. సం. సుముఖుఁడైనవాఁడు.
ప్రసభము. సం. బలాత్కారము.
ప్రసరణము } సం. అంతట సేన వ్యాపించుట; వ్యాపించుట.
ప్రసరణి }
ప్రసరము. సం. వేగము; వ్యాపనము; మార్గము; యుద్ధము; వినయము.?
ప్రసరించు. సం. అ. క్రి. వ్యాపించు. రూ. ప్రసరిల్లు.
ప్రసర్పణము. సం. ప్రసరణము.
ప్రసవబంధనము. సం. ఆకులు మొదలగువాని తొడిమ. [బిడ్డ; పండు.
ప్రసవము. సం. కానుపు; పువ్వు; పుట్టుక;
ప్రసవించు. సం. స. క్రి. (బిడ్డను) కను.
ప్రసవ్యము. సం. విశే. అనుకూలము; ప్రతికూలము; ప్రసవరోగ్యము; కుడి;? ఎడమ.?
ప్రసహము. సం. బలాత్కారముగా పొడిచి భక్షించెడి పక్షి కాకి గూబ గ్రద్ద మొ. [నము; అన్నము; సేవ.
ప్రసాదనము. సం. తేర్చుట; బహుమా
ప్రసాదన. సం. సేవ.
ప్రసాదము. సం. ప్రసన్నత, నిర్మలత. (రూ. ప్రసత్తి). కావ్యగుణములలో నొకటి; అనుగ్రహము; స్వాస్థ్యము; భగవదర్పితమైన అన్నము మొ.
ప్రసాదించు. సం. స. క్రి. అనుగ్రహించి యిచ్చు. [వేషము, అలంకారము.
ప్రసాధనము. సం. సిద్ధింపఁజేసికొనుట;
ప్రసాధని. సం. దువ్వెన.
ప్రసాధించు. సం. స. క్రి. అలంకరించు.
ప్రసాధితుఁడు. సం. విశే. వస్త్రాదులచేత అలంకరింపఁబడినవాఁడు.
ప్రసారణము. సం. చాఁచుట; తిగుచుట.
ప్రసారణి. సం. గొంతెమగోరు.

ప్రసారము. సం. వ్యాపనము; గడ్డి మొదలగునవి వ్యాపించుట.
ప్రసారి. సం. విణ. వ్యాపించునది.
ప్రసారితము. సం. విణ. చాపఁబడినది; తిగువఁబడినది.
ప్రసితి. సం. బంధించుట;కట్టైడుసాధనము
ప్రసితుఁడు. సం. విణ. తత్పరుఁడు, ఆసక్తుఁడు. [అలంకరింపఁబడినది.
ప్రసిద్ధము. సం. విణ. ప్రసిద్ధి కెక్కినది;
ప్రసిద్ధి. సం. అంతట ఎఱుకపడుట, ఖ్యాతి; అలంకారము.
ప్రసిద్ధుఁడు. సం. విణ. పేరుపడ్డవాఁడు.
ప్రసువు. సం. తల్లి; అఁడుగుఱ్ఱము; అరఁటి†; ఒకటితో నొకటి పెనఁగొన్న ద్రాక్షతీఁగ మొ.
ప్రసూత. సం. బాలెంతరాలు.
ప్రసూతము. సం. పువ్వు. విణ. పుట్టినది.
ప్రసూతి.సం. తల్లి; కానుపు; పుట్టుక; బిడ్డ.
ప్రసూతిక. సం. బాలెంతరాలు.
ప్రసూతిజము. సం. బాధ; దుఃఖము.
ప్రసూనము. సం పువ్వము; ఫలము. విణ పుట్టినది.
ప్రసృత. సం. కాలిపిక్క.
ప్రసృతము. సం. చేర. విణ. కొనసాఁగి పెరిఁగినది; తీర్పఁబడినది; బయల్వెడలినది; వ్యాపించినది.
ప్రసృతి. సం. చేర, పుడిసిలి.
ప్రసేకము.సం.చల్లుట;జాఱుట;కాఱుట.
ప్రసేవకము. సం. కరిది, వీణెకాయ; దాఁగర; దారపు సంచి.
ప్రసేవము. సం. ఎండపుఁదట్ట; దాఁగర; వీణెకాయ; తోలుతిత్తి.
ప్రస్తారము. సం. డాయి; రత్నము;చిగుళ్లు మొదలగువానిచే ఏర్పఱచిన శయ్య; దర్భల పిడికిలి. [ప్రస్తారముచేయు.
ప్రస్తరించు. సం.స.క్రి. విస్తరించు;ఛందః
ప్రస్తవము. సం. విషయము, ప్రస్తావము
ప్రస్తారము. సం. ఛందస్సులు మున్నగువాని భేదముల (గురులఘువుల) నెఱిఁగించెడి ఒక సంకేతము; పాన్పు;ఆకులసెజ్జ; పచ్చికయడివి.

ప్రస్తావము. సం. స్తుతి; ముచ్చట; ప్రారంభము; అవసరము; చెప్పుట; ²సమయోచితము.² [తెచ్చు.
ప్రస్తావించు. సం. స క్రి. ప్రస్తావమునకు
ప్రస్తుత. సం. పొదుఁగుచేసిన ఆవు.²
ప్రస్తుతము. సం.విణ. మిక్కిలి స్తుతింపఁబడినది; ప్రసక్తికి తేఁబడినది; చెప్పఁబడినది; ప్రవర్తించినది; మొఱపెట్టినది.
ప్రస్తుతి.సం.స్తోత్రము;(ఎదుట)స్తుతించుట
ప్రస్తుతించు. సం. (ఎదుట) స్తుతించు.
ప్రస్థపుష్పము, సం. మరువము†.
ప్రస్థము. సం. పర్వతముమీఁది ఫలకాకారమయినశిల; తూము, నాలుగుకుంచములకొలఁది; కుంచము, నాలుగుమానికల కొలఁది.
ప్రస్థానత్రయము. సం. ఉపనిషత్తులు భగవద్గీతలు బ్రహ్మసూత్రములు - అను వీని భాష్యరూపముగా (భాష్యటీకారూపముగా) నుండెడి ఉపదేశోపాయములు మూడు.
ప్రస్థానము. సం. ప్రయాణము; దండయాత్ర; ఉపదేశసాధనము.
ప్రస్థాపించు. సం. స. క్రి. చక్కఁగా స్థాపనముచేయు, నిలుపు.
ప్రస్థాపితము.సం.విణ.చక్కఁగా స్థాపింపఁబడినది;నిలుపఁబడినది; తరలింపఁబడినది
ప్రస్థితము. సం. సణ. ప్రయాణమై పోయినది.
ప్రస్ఫోటనము. సం. చేట; వికాసనము; ప్రకాశనము; దెబ్బ; చెరుగుట.
ప్రస్రవణము. సం. సెలయూట; చెమట; ప్రవాహము.
ప్రస్రావము. సం. మూత్రము.
ప్రస్న. బ్రహ్మబిందువు.²
ప్రహతము. సం. విణ. కొట్టఁబడినది; పొడి చేయఁబడినది; విస్తరింపఁబడినది.
ప్రహరణము. సం.యుద్ధము, ఆయుధము; దెబ్బ, కొట్టుట.
ప్రహరము. సం. జాము; దెబ్బ.²
ప్రహరి. ప్రాకారము, ఇంటిస్థలము చుట్టు వేసిన గోడ. సం. గస్తీలు.

ప్రహరించు. సం. స. క్రి. దెబ్బతీయు, కొట్టు.

ప్రహరిచరించు
ప్రహరిచుట్టు
ప్రహరిదిరుగు } అ. క్రి. ప్రదక్షిణించు.

ప్రహరుషము. ప్రహర్షము.

ప్రహర్షము. సం. ఆనందము.

ప్రహసనము. సం. పెద్దనవ్వు; ఆక్షేపము; హాస్యరస ప్రధానమైన ఒక దృశ్య కావ్యము. [ఆక్షేపించు.

ప్రహసించు. సం. స. క్రి. పెద్దగానవ్వు;

ప్రహసితము. సం. కిరకింపము తోఁ గూడిన నవ్వు. [అట చేయు.

ప్రహస్తము. సం. చాఁచిన వ్రేళ్లుగల

ప్రహస్తుఁడు. సం. ఒక రాక్షసుఁడు.

ప్రహారకుఁడు. సం. విశ. ప్రహరించువాఁడు

ప్రహారము. సం. దెబ్బ; కొట్టుట

ప్రహారి. సం. విశ. దెబ్బకేయువాఁడు.

ప్రహి. సం. బావి, నుయ్యి.

ప్రహితము. సం. విశ. పంపఁబడినది; ఉంచఁబడినది; విడువఁబడిన బాణము మొ

ప్రహితుఁడు. సం. విశ. పంపఁబడినవాఁడు. ప్రేరేపింపఁబడినవాఁడు.

ప్రహేళిక. సం. ప్రవహ్లిక. [వాఁడు.

ప్రహ్లన్నుఁడు. సం. విశ. సంతోషించిన

ప్రహ్లాదము. సం. సంతోషము

ప్రహ్లాదుఁడు. సం. పరమభాగవతవిశేషము.

ప్రహ్వము. సం. విశ. నమ్రము; ఆసక్తము; అనుకూలము; మహిమాన్వితము.

ప్రళయము. సం. కల్పాంతము, మన్వంతర ప్రళయము; అపాయము; మృత్యువు; మూర్ఛ; ఒక సాత్త్విక భావము.

## ప్రా

ప్రా. విశ. ప్రాఁతశబ్దముయొక్క లుప్త రూపము.

ప్రాంగణము. సం. ముంగిలి; పణవ వాద్యము. [స్థానము.

ప్రాంతదుర్గము. సం. ఒక నృపాశ్రయ

ప్రాంతము. తీరము; సమీపము. సం. చివర, తుది, కొన, అంచు.

ప్రాంతరము. సం. అడవి; తోఁట; దవ్వయిన యెడారిత్రోవ; పొలిమేర.?

ప్రాంశువు. సం. విశ. ఉన్నతము.

ప్రాఁకు. తీఁగయల్లుటకు సమీపమున నిడు కొయ్య మొ॥; మాలిన్యము. అ. క్రి. ఎక్కు; తొమ్ముతో జరగు.

ప్రాఁకుడు. ప్రాఁకట; పాఁచి, మాలిన్యము.

ప్రాఁకుదెంచు. అ. క్రి. ప్రాఁకు.

ప్రాఁకులాడు. అ. క్రి. ప్రాఁకి యెక్కు.

ప్రాఁకొను. అ. క్రి. పాఁచిపట్టు.

ప్రాఁగబ్బము వేదము.

ప్రాఁచి రూ. పాఁచి. [తనువు.

ప్రాఁచెదువులపెట్టె. సూర్యుఁడు. త్రయీ

ప్రాఁచెదువులు. బ. వేదములు.

ప్రాఁత. భృత్యుఁడు; వస్త్రము; జీర్ణ వస్త్రము. విశ. పురాతనము; పూర్వము; జీర్ణము.

ప్రాఁతగిలు(ల్లు). అ. క్రి ప్రాఁతవడు.

ప్రాఁతపంచాంగము. మి. పూర్వపు వ్యవహారము..

ప్రాఁతబట్ట పటచ్చరము.

ప్రాఁతవడు. అ. క్రి. ప్రాఁతదియగు.

ప్రాఁపడు. అ. క్రి. ప్రాఁతగిల్లు; అలవడు.

ప్రాఁబలుకు టెంకి. త్రయీతనుఁడు, సూర్యుఁడు. [ప్రాఁబలుక్కులు.

ప్రాఁబలుకులు బ. వేదములు. రూ.

ప్రాక. రూ. పాక.

ప్రాకటము. విశ ప్రసిద్ధము.

ప్రాకామ్యము. సం. ఒక ఐశ్వర్యము.

ప్రాకారము. సం. కోట, గుడి మొదలగు వాని చుట్టు గోడ.

ప్రాకృతము. సం. ఒకానొక భాష. (ఇది షడ్విధము—ప్రాకృతము, శౌరసేని, మాగధి, పైశాచి, చూళికా పైశాచి, అపభ్రంశము) [నీచుఁడు.

ప్రాకృతుఁడు. సం. విశ. పామరుఁడు,

ప్రాకెవ
ప్రాకెన్న } రూ. పాకెన.

ప్రాక్కు. సం. తూర్పు దిక్కు.

ప్రాక్తనము. సం. విశ. పురాతనము.

ప్రాగల్భ్యము. సం. దిట్టతనము; పరుల

సెదుర్కొనఁగల శక్తి; ప్రతిభాతి
శయము; స్త్రీలయొక్క అయత్నమైన
ఒక శృంగారచేష్ట; భయరాహిత్యము.
ప్రాగ్భారము. సం. అతిశయము; పర్వత
శిఖరము.
ప్రాగ్రసరుఁడు. సం. విణ. అగ్రేసరుఁడు.
ప్రాగ్రహరము } సం. విణ. శ్రేష్ఠము.
ప్రాగ్ర్యము }
ప్రాగ్వంశము. సం. హవిర్గృహమునకు
ముందున్న సభాగృహము. [ధార.
ప్రాఘారము. సం. నేయి మున్నగువాని
ప్రాఘూర్ణికుఁడు. సం. అతిథి
ప్రాచి. సం. తూర్పు; పచ్చారు చెట్టు.
ప్రాచితము. ప్రాయశ్చిత్తము.
ప్రాచీన. సం. చిఱుబొద్ది†.
ప్రాచీనతిలకుఁడు. చంద్రుఁడు.?
ప్రాచీనబర్హి. సం. ఇంద్రుఁడు; ఒక రాజు.
ప్రాచీనము. సం. కంచెకోట. విణ. పూర్వ
దిశయందుఁ గలిగినది; పూర్వకాలము
నందుఁగలిగినది. [వేసికొన్న జందెము.
ప్రాచీనావీతము. సం. అపసవ్యముగా
ప్రాచీనులు. సం. బ. పూర్వులు, పెద్దలు.
ప్రాచుర్యము.సం. ప్రచురత్వము, బాహు
ళ్యము. [వరుణుని కొడుకు.
ప్రాచేతసుఁడు. సం. వాల్మీకి మహాముని;
ప్రాచ్యము. సం. శరావతి యను నది
యెల్లగాఁగల ప్రాగ్దక్షిణముల మధ్యదే
శము. విణ. తూర్పుదిక్కునందలిది.
ప్రాజనము. సం. ములుకోల.
ప్రాజాపత్యము. సం. సంన్యాసాశ్రమము
నకు మొదటచేసెడి ఒకయిష్టి
ప్రాజాపత్యము. సం. ప్రయాగక్షేత్రము;
వివాహవిశేషము; పంద్రెండే డ్లుచేసెడి
ఒక వ్రతము; సత్యలోకము; తపస్సు.
విణ. ప్రజాపతి అధిదేవతగాఁగలది.
ప్రాజిత. సం. సారథి.
ప్రాజ్ఞ సం. బుద్ధి; ప్రాజ్ఞురాలు.
ప్రాజ్ఞి. సం. ప్రాజ్ఞురాలు; ప్రాజ్ఞుని భార్య;
సూర్యుని భార్య.
ప్రాజ్ఞుఁడు. సం. కారణదేహాభిమానియగు
జీవుఁడు, అవిద్యోపాధికుఁడు. విణ. పం
డితుఁడు; సమర్థుఁడు; బుద్ధిమంతుఁడు;
వేదవేత్త.
ప్రాజ్యము. సం. విణ. అధికము. [ధిపతి.
ప్రాడ్వివాకుఁడు. సం. మునసబు, న్యాయా
ప్రాణగొడ్డము. ప్రాణహింసకము.
ప్రాణదుఁడు. సం. విష్ణువు.
ప్రాణనాథుఁడు. సం. మగఁడు; యముఁడు
ప్రాణము. సం. గాలి; హృదయమందలి
గాలి, ఊపిరి; కావ్యజీవము; బలము;
బోళము. బ. ఉసురు; అచ్చులు; విణ.
నిండింపఁబడినది; (పంచప్రాణములు—
ప్రాణము, అపానము, వ్యానము, ఉదా
నము, సమానము). [చెలి.
ప్రాణవయస్య. సం. ప్రాణసమానురాలైన
ప్రాణాచారము. ప్రాయోపవేశము.
ప్రాణాచారముపడు. అ.క్రి ప్రాయోపవే
శము చేయు.
ప్రాణాయామము. సం. ముఖనాసికల
యందు సంచరించెడి వాయువును గాయ
త్రీమంత్రపూర్వకముగా నిరోధించుట,
రేచకపూరకకుంభకరూపమైనయది.
ప్రాణి. సం. జీవుఁడు విణ.జీవి, శరీరధారి,
ప్రాణము గలది.
ప్రాణిద్యూతము. సం. ప్రాణులజూదము,
కోడిపందెము గుఱ్ఱపు పందెము మొ.
ప్రాతికూల్యము. సం ప్రతికూలముగా
నుండుట.
ప్రాతిపదికము. సం. ధాతుభిన్నమును
ప్రత్యయభిన్నమును ప్రత్యయాంతభిన్న
మునై అర్థము గలిగియుండు శబ్దము.
ప్రాతిభావ్యము. సం. పూఁట, పూఁచీ
పడుట;జమీను, పూఁటపడువాఁడిచ్చెడి
ద్రవ్యము.
ప్రాతిహార(రి)కుఁడు. సం. మాయావి.
ప్రాథమకల్పికుఁడు. సం. వేదాధ్యయ
నము చేయ నారంభించిన శిష్యుఁడు;
శిక్షాగ్రంథమును చదువువాఁడు.
ప్రాథమికుఁడు. సం.విణ. మొదట అధ్య
యనము చేయువాఁడు; మొదటఏర్పడిన
వాఁడు. [ప్రాధాన్యము.
ప్రాథమ్యము. సం. మొదలుగాఉండుట;

ప్రాధీయపడుట. అ.క్రి. వేడుకొనుట.

ప్రాదుర్భవించు. సం. అ.క్రి. ఆవిర్భవించు.

ప్రాదుర్భావము. సం. ఆవిర్భావము.

ప్రాదుర్భూతము. సం. విణ. ఆవిర్భవించినది

ప్రాదేశనము. సం. దానము.

ప్రాదేశమాత్రము. సం. విణ. జానెడుతేఁడు.

ప్రాదేశము. సం. జాట్టిలి, చూపుడువ్రేలిని బొటనవ్రేలిని చాఁచి పట్టిన కొలఁత.

ప్రాధాన్యము. సం. ప్రధానముగా నుండుట శ్రేష్ఠత్వము. [పొందువాఁడు.

ప్రాపకుఁడు. సం. విణ. ప్రాపించువాఁడు,

ప్రాపణము. సం. ప్రాప్తించుట.

ప్రాపణీయము సం. విణ. ప్రాపింపఁదగినది.

ప్రాపించు. సం. స. క్రి. పొందు.

ప్రాపు. ఆశ్రయము, ఆసరా.

ప్రాప్తము. సం. విణ. లభించినది, పొందఁబడినది; కూడుకొన్నది. [రూపరి.

ప్రాప్తరూపుఁడు. సం. విణ. పండితుఁడు;

ప్రాప్తి. సం శుభోదయము, ధనాద్యభివృద్ధి; అష్టైశ్వర్యములలో ఒకటి; పొందుట.

ప్రాప్తించు. సం. అ. క్రి. కలుగు, ప్రాప్తమగు

ప్రాప్యము. సం. విణ. పొందఁదగినది.

ప్రాబల్యము. సం. ప్రబలుట, ప్రబలముగా నుండుట.

ప్రాభవము. సం. ప్రభుత్వము, దొరతనము

ప్రాభాతికము. సం. విణ. ప్రాతఃకాలము నందలిది.

ప్రాభృతము. సం. కానుక.

ప్రామాణికము సం విణ. శాస్త్ర ప్రామాణ్యము గలది.

ప్రామాణికుఁడు. సం. విణ. మేర మీఱనివాఁడు; శాస్త్రము నెఱిఁగినవాఁడు; శాస్త్రము ననుసరించువాఁడు.

ప్రామాణ్యము. సం. ప్రమాణముగా నుండుట; మూడు కాలములయందు బాధింపఁబడని అర్థము విషయము గలదిగా నుండుట.

ప్రామిడి. క్రౌర్యము. విణ. క్రూరము.

ప్రామినుకులు. బ. వేదములు. రూ. ప్రామిన్కులు.

ప్రాము. స.క్రి. కాచు; పూయు; మూయు; తుడుచు; అలుకు, పులుము; పీడించు; ఖండించు.

ప్రాముఖ్యము. సం. ప్రాధాన్యము.

ప్రాముడు. పులుముడు.

ప్రాయము. సం. వయస్సు; తపస్సు, వ్రతాదికము; మరణార్థము. సర్వసంగ పరిత్యాగ పూర్వకముగా చేసెడి ఉపవాసము; చావు; బాహుళ్యము; (ఉత్తర పదమైనచో) సమానము.

ప్రాయశ్చిత్తము. సం. పాపపరిహారార్థము చేసెడు కర్మము. [సౌమంగల్యము.

ప్రాయి. పౌరుషము; భాగ్యము;

ప్రాయిఁడి. విణ. దీనుఁడు; పౌరుషహీనుఁడు; దీనము; భాగ్యహీనము.

ప్రాయికము. సం. విణ. తఱచుగా కలుగునది

ప్రాయేఱు. సముద్రము.

ప్రారంబము. సం. ప్రయత్నము; ఆరంభించుట; ఆరంభము. [ఆరంభించు.

ప్రారంభించు. సం. అ.క్రి. ప్రయత్నించు;

ప్రారబ్ధము సం. సుఖదుఃఖాద్యనుభవము నకై వచ్చిన యిప్పటి శరీరమునకు కారణముగా నుండెడి కర్మవిశేషము. (త్రివిధ ప్రారబ్ధము — స్వేచ్ఛా ప్రారబ్ధము, పరేచ్ఛా ప్రారబ్ధము, అనిచ్ఛా ప్రారబ్ధము) విణ. ప్రారంభింపఁబడినది.

ప్రార్థకుఁడు. సం. విణ. అడుగువాఁడు. ? వేఁడువాఁడు ? [వేఁడికోలు.

ప్రార్థన—ము. సం. అడుగుకొనుట, యాచన,

ప్రార్థనీయము. సం. విణ అడుగుకొనఁదగినది. [వేఁడుకొను.

ప్రార్థించు. సం. స. క్రి. అడుగుకొను,

ప్రార్థితము సం విణ. అడుగుకొనఁబడినది; వేఁడబడినది; శత్రువుచే అడ్డగింపఁబడినది.

ప్రాలంబము. సం. మెడనుండి సరిగా నాభిమున వ్రేలెడు పూదండ మొ.

ప్రాలంబిక. సం. మెడనుండి బొడ్డువఱకు వ్రేలెడు బంగారు బొట్టుదండ బంగారు గొలుసు మొ. [అక్షతలు.

ప్రాలు. బ. వరిబియ్యము; తలఁబ్రాలు,

ప్రాలుమాలిక. సోమరితనము. రూ. ప్రాల్మాలిక.
ప్రాలుమాలు. అ. క్రి. సోమరితనముపొందు రూ. ప్రాల్మాలు.
ప్రాలేయము. సం. మంచు. [దోషము.
ప్రావ. పద్ధతి. విణ. అనుకూలము; యుక్తము;
ప్రావరణము. సం. పైబట్ట; ముసుఁగు.
ప్రావారము. సం. పైబట్ట; కంబళి; చర్మము.
ప్రావీణ్యము. సం. నేర్పు.
ప్రావు. అ. క్రి. వ్యాపించు; పరఁగు.
ప్రావృట్టు. సం. వర్షఋతువు.
ప్రావృతము. సం. విణ. ఆవరించినది; కప్పుకొనిన బట్ట; చుట్టుకొనినబట్ట.
ప్రావృష. సం. వర్షాకాలము.
ప్రావృషాయణి. సం. దూలగొండి†.
ప్రావృషిజము. సం. గాలివాన. విణ. వర్షాకాలమునఁ బుట్టినది.
ప్రావృషేణ్యము. సం. కదప†; కొండిస†. విణ. వర్షాకాలమునఁ బుట్టినది.
ప్రావేలుపు. పూర్వదేవుఁడు, అసురుఁడు. రూ. ప్రాకేల్పు.
ప్రాశ్యము సం. భోజనము.
ప్రాశస్త్యము. సం. ప్రశస్తముగా ఉండుట
ప్రాశించు. సం. స. క్రి. భుజించు; పానము చేయు.
ప్రాశితము. సం. విణ. భుజింపఁబడినది; పానము చేయఁబడినది.
ప్రాశ్నికుఁడు. సం. విణ. సభ్యుఁడు; ప్రశ్న చేయువాఁడు.
ప్రాసంగము. సం. శిక్షణమునకై కోడె మెడమీఁదఁ గూర్పఁబడు రెండవ కాఁడి
ప్రాసంగికము. సం. విణ. ప్రసక్తిని బట్టి వచ్చినది.
ప్రాసంగ్యము. సం. కాఁడిమోసెడి ఎద్దు.
ప్రాసఁగు. సస్యవిశేషము.
ప్రాసము. సం. పద్యపాదమున రెండవ అక్షరము; ఈఁటె.
ప్రాసాదము. సం. దేవళము; నగరు.
ప్రాసికుఁడు. సం. విణ. ఈఁటెకాఁడు.
ప్రాహ్ణము. సం. ఉదయము మొదలు పది గడియలవఱకుఁ గలకాలము, లేఁబగలు,

## ప్రి

ప్రిదులు. అ. క్రి. విరియు; సడలు; తగ్గు; ఊడు; జాఱు; తొలఁగు.
ప్రిన్సిపాలు. ఇం. కళాశాలాధ్యక్షుడు.
ప్రియ. విర సం. ప్రియురాలు.
ప్రియంగువు. సం. గోఁగులు†; నల్లావలు†; పిప్పలి†; ప్రేంకణము†; కుంకుమము.?
ప్రియంపడు. అ. క్రి. ఇష్టపడు.
ప్రియంవదుఁడు. సం. ఒక ఖేచరుఁడు. విణ. ఇచ్చకమాడువాఁడు.
ప్రియకము. సం. కుంకుమము; చిత్రవర్ణము గలజింక; తుమ్మెద; కడిమి†; ప్రేంకణము†; వేఁగిస†.
ప్రియత సం. చెలిమి, స్నేహము.
ప్రియదర్శిని. సం. జమ్మి†.
ప్రియపడు. అ. క్రి. ఇష్టపడు.
ప్రియము. విణ. హెచ్చువెలగలది. సం. వృద్ధియనుఓషధి; ఇష్టవస్తు దర్శనముచేఁ గలిగెడు సంతోషము. విణ. ప్రేమపాత్రము; ఆనందదాయకము; శ్రోతకు తత్కాలమున విననింపైన మాట,
ప్రియవాది. సం. విణ. ఇచ్చకమాడువాఁడు
ప్రియవాదిక. సం. వివాహాది ప్రయుక్త మంగళవాద్యము;? వివాహాది ప్రయుక్త మంగళవాద్యధ్వని.?
ప్రియాల. సం. ద్రాక్షటి†.
ప్రియాలము. సం. మొరలి, మోరటి†.
ప్రియుఁడు. సం. ప్రాణనాథుఁడు; ఇష్టమైనవాఁడు.
ప్రియురాలు. సం. ప్రియమైనది, భార్య

## ప్రీ

ప్రీణనము. సం. తృప్తి, తనివి; తృప్తిఁ బుట్టించుట; సంతోషపెట్టుట.
ప్రీతి. సం. సుఖము, సంతోషము; ప్రేమ, స్నేహము; ఒక గ్రహయోగము; మన్మథుని భార్య.
ప్రీతిదత్తము. సం. అత్తగారిచేతఁగాని మామగారిచేతఁగాని ప్రేమచే నియ్యఁ

బడినదియు పాదవందన కాలమున ందియ్యఁబడినదియు నైన స్త్రీ ధనము.

ప్రీతుఁడు. సం విణ. సంతోషపడ్డవాఁడు.

## ప్రు

ప్రుంగుడు. తెల్లకుష్ఠము.

ప్రుచ్చు. అ.క్రి. పుచ్చిపోవు.

ప్రుప్పి. ప్రుచ్చుట; మణిదోష విశేషము.

ప్రువ్వు. పురుగు.

ప్రుష్టము. సం. విణ. కాల్పఁబడినది.

## ప్రూ

ప్రూవు. పురుగు.

## ప్రె

ప్రెక్కణము. అభినయముతోడి నృత్యము; మల్లరంగము.

ప్రెగడ. ప్రెగ్గడ, మంత్రి.

ప్రెగ్గడ. అమాత్యుఁడు, మంత్రి; ప్రధాన పురుషుఁడు; యువరాజు.

ప్రెగ్గడసాని. మంత్రిభార్య.

ప్రెబ్బు. ప్రబ్బు†.

ప్రెబ్బలి. ప్రబ్బు†.

ప్రెబ్బొత్తి. క్రి. విణ. నిశ్చయము గా.

ప్రెవడ. మంత్రి.

ప్రెసిడెన్సి. ఇం. రాజధాని, రాష్ట్రము.

## ప్రే

ప్రేంకడము }
ప్రేంకణము } ప్రియాలము†.
ప్రేంకనము }

ప్రేంఖ. సం. ఒకఅశ్వగతి; డోల; నృత్యము; సంచారము. [చుట; సంచలనము.

ప్రేంఖణము. సం. ఒకరూపకము; కంపిం

ప్రేంఖితము. సం. విణ. ఊచఁబడినది, కదలింపఁబడినది.

ప్రేంఖోళిక. సం. చాతాళి.

ప్రేంఖోళితము. సం. విణ. ప్రేంఖితము.

ప్రేఁపచెట్టు. వేత్రము†.

ప్రేఁపుడు. విణ. అధికుఁడు

ప్రేఁబ్రాలు. బ. పేలగింజలు.

ప్రేక్ష. సం. బుద్ధి; ఆలోచన; చూచుట; నృత్యముచూచుట.

ప్రేక్షణము. సం. నేత్రము; చూచుట.

ప్రేక్షకుఁడు }
ప్రేక్షణికుఁడు } విణ. చూచువాఁడు.

ప్రేక్షణీయము. సం. విణ. చూడఁదగినది.

ప్రేక్షాధామము. సం. గఁడీసాల.?

ప్రేక్షితము. సం. విణ. చూడఁబడినది.

ప్రేగు. అంత్రము.

ప్రేచు. స. క్రి. ప్రేరేపించు.

ప్రేతపురము. సం. యమపట్టణము.

ప్రేతము. సం. నరకమందుండు ప్రాణి; భూతవిశేషము. విణ. పీనుఁగు.

ప్రేతవనము. సం. శ్మశానము.

ప్రేపు. వేకువ.

ప్రేమ. సం. రమ్యమైనవానిని చూడవలెననెడి కోరిక; స్నేహము; యువతీయువకుల భావబంధము; హర్షము.

ప్రేమటము. వేత్రభేదము†.

ప్రేమము. సం. ప్రేమ.

ప్రేము. పేము, వేత్రము†.

ప్రేముడి. ప్రేమ. [బాధపడు.

ప్రేముడించు. అ.క్రి. ప్రియపడు; శోకించు;

ప్రేయసి. సం. ప్రియురాలు. [వాఁడు.

ప్రేరకుఁడు. సం. విణ. ప్రేరేపణ చేయు

ప్రేరణ—ము. సం. ప్రేరేపించుట, నియోగించుట; విధి. [దగినది.

ప్రేరణీయము సం. విణ. ప్రేరణచేయఁ

ప్రేరించు సం. స. క్రి. ప్రేరేపించు.

ప్రేరితము. సం. విణ ప్రేరేపింపఁబడినది.

ప్రేరేచు. స. క్రి. ప్రేరేపించు.

ప్రేరేపకుఁడు విణ ప్రేరణచేయువాఁడు

ప్రేరేపణ—ము. వా. ప్రేరణము.

ప్రేరేపించు } వా. స. క్రి. ప్రేరించు,
ప్రేరేపు } ప్రేరణచేయు.

ప్రేలడము. ప్రేలుట, ప్రలాపము.

ప్రేలరి. విణ వదరుఁబోతు, వాచాటుఁడు.

ప్రేలలు. బ. పేలలు.

ప్రేలిక. పేలిక.
ప్రేలు. అ. క్రి వదరు, తలుచుమాట్లాడు. వ్రేగు; వ్రేగియుబుకు; తుపాకి మొ॥ ప్రేలు
ప్రేలుచు. ప్రే. వ్రేచు; తుపాకి మొ॥ ప్రేల్చు. రూ. ప్రేల్చు.
ప్రేలుడు. ప్రలాపము; ప్రేలుట.
ప్రేలువాఁడు. విణ. వాచాటుఁడు.
ప్రేవు. ప్రేగు.
ప్రేషకుఁడు. విణ. పంపువాఁడు.
ప్రేషణము. సం. పంపుట; ప్రేరణము.
ప్రేషణీయుఁడు. సం. విణ. పంపఁదగిన వాఁడు.
ప్రేషము. సం. పంపుట.
ప్రేషితుఁడు. సం. విణ. పంపఁబడిన [వాఁడు.
ప్రేష్ఠము. సం. విణ. మిక్కిలి ప్రియమైనది, ఆత్మ, బ్రహ్మము.
ప్రేష్య. సం. పరిచారిక.
ప్రేష్యుఁడు. సం. భృత్యుఁడు. విణ. పంపఁదగినవాఁడు.

## ప్రై

ప్రైషము. సం. ప్రేషణము; మర్దనము; క్లేశము; ఉన్మాదము.

## ప్రొ

ప్రొద్దు. బ్రధ్నుఁడు, సూర్యుఁడు; కాలము; దినము; పూఁట; ఉషఃకాలము.
ప్రొద్దుఁగల్లు. సూర్యకాంతశిల.
ప్రొద్దుఁగొడుకు, ప్రొద్దుకూన, ప్రొద్దుచూలి } యముఁడు; శనైశ్చరుడు కర్ణుఁడు; సుగ్రీవుఁడు. రూ. ప్రొద్దుపట్టి.
ప్రొద్దుచ్చు. స.క్రి. ప్రొద్దుపుచ్చు, కాలము వెళ్ళఁబుచ్చు.
ప్రొద్దుచెంట, ప్రొద్దుజోఁడు, ప్రొద్దుజోఁడుకోడె } చంద్రుఁడు.
ప్రొద్దుదిరుగుడు. సూర్యావర్తి.
ప్రొద్దునెలకనుదోయి. విష్ణువు.
ప్రొద్దుపట్టు. సూర్యగ్రహణము.
ప్రొద్దురిక్క. ఉత్తరనక్షత్రము.
ప్రొద్దురిక్కనెల. ఫాల్గునమాసము.
ప్రొద్దుఱాయి. సూర్యకాంతశిల.
ప్రొద్దులనెల. ప్రసవమాసము.
ప్రొద్దులు. బ. ప్రసవదినములు.
ప్రొప్రయిటరు. ఇం. యజమాని.
ప్రొయి, ప్రొయ్యి } అధిశ్రయణి.

## ప్రో

ప్రోఁక. సమూహము; ప్రోవు.
ప్రోఁగు. రూ. పోఁగు.
ప్రోఁగులు బ. పోఁగులు.
ప్రోజే రూ. పోఁజా.
ప్రోక. ప్రోగు, రాశి.
ప్రోక్తము. సం. చెప్పఁబడ్డది.
ప్రోక్షణము. సం. (నీళ్లు) చిలుకరించుట, చల్లుట; యజ్ఞమునందు పశువును వధించుట.
ప్రోక్షించు సం. స.క్రి ప్రోక్షణముచేయు.
ప్రోక్షితము. సం. విణ. చిలుకరింపఁబడినది, చల్లఁబడ్డది; యజ్ఞమునందు వధింపఁబడినది. (పశువు.)
ప్రోగు. రాశి.
ప్రోగ్రాము. ఇం. కార్యక్రమము.
ప్రోచికోలు. బలహీనమైన గవాదికమును కాపాడి యనుభవించుకొనుట. విణ. వ్యర్థము.
ప్రోచిల్లు. రూ. పోచిల్లు.
ప్రోచె. దారము. [లిడి పోషించు.
ప్రోచు. స. క్రి. పాలించు, అన్నపానాదు
ప్రోడ, ప్రోడఁడు } ప్రోఢుఁడు, ప్రౌఢుఁడు.
ప్రోఢి. సం. ప్రౌఢి.
ప్రోఢుఁడు. సం. విణ. ప్రౌఢుఁడు.
ప్రోతము. సం. వస్త్రము. విణ. కుట్టఁబడినది; గ్రుచ్చఁబడ్డది.
ప్రోథము. సం గుఱ్ఱపుముక్కు; గర్భపిండము; పిఱుఁదు; జీర్ణవస్త్రము. విణ. తెరువరి; ప్రసిద్ధికెక్కినది; స్థాపింపఁబడినది.
ప్రోది. పోషణము; వైభవము.

ప్రోదిగొను } స. క్రి. పోషించు.
ప్రోదిసేయు }

ప్రోపడు. అ. క్రి. పోషింపఁబడు.

ప్రోపరి. విశే. పోషకుఁడు; రక్షకుఁడు.

ప్రోపు. పోషణము; రక్షణము.

ప్రోయాలు. ఇల్లాలు; స్త్రీ; సౌభాగ్యవతి

ప్రోలు. పట్టణము.

ప్రోలుగుడుపు. అప్ర. స క్రి. ప్రేరేపించు. రూ. ప్రోల్గుడుపు.

ప్రోవడి. ప్రతిష్ఠ.

ప్రోవు. రూ. ప్రోగు.

ప్రోవుకొను. అ. క్రి. రాశిపడు. ప్రే. ప్రోవుకొలుపు. [లుగా పెట్టు.

ప్రోవెట్టు అ. క్రి. ప్రోవుపెట్టు, కుప్ప

ప్రోషము. సం. కాల్చుట.

ప్రోషితభర్తృక. సం. మగఁడు దేశాంతరగతుఁడైయుండ వ్యాకులపడెడి స్త్రీ.

ప్రోషితుఁడు సం. విశే. దేశాంతరగతుఁడు.

ప్రోష్ఠపదము. సం. భాద్రపదమాసము.

ప్రోష్ఠి. సం. ఎగిరియెగిరి పడెడు మత్స్యవిశేషము.

ప్రోహము. సం. ఏనుఁగుకాలు; పర్వము; గొప్పయూహ; ఏనుఁగు మోఁకాలు;? కూర్పు;? నేర్పు;? విశే. నేర్పరి.?

ప్రోహుఁడు. సం. తార్కికుఁడు.?

## ప్రౌ

ప్రౌఢ. సం. స్వీయాంతర్భేద విశిష్టనాయికా విశేషము ప్రౌఢ, ముప్పదియేండ్లకుపైన ఏఁబది యేండ్లకు లోపు వయస్సుగల స్త్రీ.

ప్రౌఢి. సం. ప్రతిభ; ఉద్యమము; ఉత్సాహము; సామర్థ్యము; హేతోక్తి, ప్రౌఢివాదము.

ప్రౌఢిమ—ము. సం. నేర్పు ?

ప్రౌఢుఁడు సం. విశే ప్రౌఢ, నేర్పరి; దిట్ట, ప్రగల్భుఁడు; ప్రవృద్ధుఁడు.

ప్రౌష్ఠపద. సం. పూర్వాభాద్ర; ఉత్తరభాద్ర. రూ. ప్రోష్ఠపద.

ప్రౌష్ఠపదము. సం. విశే ప్రోష్ఠపదయందుఁ బుట్టినది రూ. ప్రోష్ఠపదము.

## ప్ల

ప్లక్షము. సం. జువ్వి†; కలుజువ్వి; రావి†; ఒక ద్వీపము.

ప్లవ. సం ఒక సంవత్సరము.

ప్లవంగ. సం. ఒక సంవత్సరము.

ప్లవంగమము }
ప్లవంగము } సం. కప్ప; కోఁతి.
ప్లవగము }

ప్లవము సం. కయివడిముస్తె†; గంధతృణము; పడవ, తెప్ప; కప్ప; కోఁతి; పొట్టేలు; కన్నెలేడు; నీరుకాకి; నీరుకోడి; వాటపుఁబల్లనేల; గంతు, దాఁటు; జువ్వి†; కాకిదుమ్మిక†; ?ప్లుతస్వరము.?

ప్లవుఁడు. సం. మాలవాఁడు.

## ప్లా

ప్లాక్షము. సం. ప్లక్షఫలము.

## ప్లి

ప్లీడరు. ఇం. న్యాయవాది.

ప్లీహము. సం. కడుపులో ఎడమ ప్రక్కనుండెడు మాంసఖండము.

ప్లీహశత్రువు. సం. ములుమోదుగు†; రావి†.

## ప్లు

ప్లుతము. సం. వేగమున అంతమేరయు ఘనముగాఁబోయెడు అశ్వధారా విశేషము, నిబ్బరము; మూడు మాత్రల కాలముగల స్వరము. [కాలినది.

ప్లుష్టము. సం. విశే. కాల్పఁబడినది.

## ప్లో

ప్లోషము. సం. సంతాపము, దహించుట.

## ప్సా

ప్సాతము. సం. విశే. భక్షింపఁబడినది.

# ఫ

ఫంజి—క. సం. బారంగి†.
ఫకీ౫. హిం. భిక్షుకుఁడు, బైరాగి.
ఫక్కి. రీతి, ప్రకారము.
ఫక్కిక. సం. పూర్వపక్షము; నిందితమైన వ్యవహారము. [ఉక్తి; ప్రేమత
ఫక్తు. హిం. క్రి. విశ. మాత్రము; ఊరక;
ఫణ—ము. పాఁప (పాము) పడగ.
ఫణి. సం. పాము, పతంజలిమహర్షి.
ఫణిజ్ఝకము సం. మరువము†; తులసి†; రామతులసి†.
ఫణితల్పగుఁడు. సం. శేషశాయి, విష్ణువు.
ఫణితార సం. ఆశ్లేషనక్షత్రము.
ఫణితి. వాక్కు.
ఫయిసలా. పరిష్కారము. [వారు.
ఫరంగులు. బ. ఫరంగిజాతివారు; ఫ్రెంచి
ఫరదు. పావుతావు కాగితము.
ఫరమానా. హిం. ఆజ్ఞాపత్రము.
ఫరమాయించు. స. క్రి. ఆజ్ఞాపించు.
ఫరుజు. హిం. పిడి [ఫర్మానా.
ఫర్మానా. హిం. రాజాజ్ఞ, శాసనము. రూ.
ఫర్మాయించు. హిం. అ. క్రి. ఆజ్ఞాపించు.
ఫర్మాయిషి హిం. ఏదైన నొకపని చేయ వాజ్ఞాపించుట.
ఫలకము. సం. పలక; కేడెము, డాలు; బల్ల.
ఫలపూరము. సం. మాదిఫలము†.
ఫలము. సం. పండు; పంట; ప్రయోజనము; లాభము; జాజికాయ; కొడిసె†; కేడెము; బాణముములికి; నాగఁటికఱ్ఱు; ధనము; చిదాభాసము; త్రిఫల. విశ. పెంటచేసినది
ఫలముపాటు. లాభము, ప్రయోజనము.
ఫలవంతము సం. విశ. పండ్లు గలది; ప్రయోజనము గలది; సఫలము.
ఫలసాయము. పంట
ఫలాధ్యకము. సం. పాల†.
ఫలాధ్యక్షుఁడు. సం. పరమేశ్వరుఁడు.
ఫలానా. హిం. విశ. అముకము; ఒకానొక; అట్టి రూ. ఫలాని.
ఫలాశనము. సం. చిలుక. [సఫలము.
ఫలి. సం. ప్రేంకణము†. విశ. పండ్లుగలది;
ఫలించు. సం. అ. క్రి. పండు; నెఱవేఱు
ఫలితము సం. వృక్షము. విశ. ఫలించినది; సిద్ధించినది. [సఫలము.
ఫలినము. సం. విశ. పండ్లుగల చెట్టు;
ఫలిని. సం. తరిగొఱ్ఱి†; ప్రేంకణము†.
ఫలియించు. సం. అ. క్రి. ఫలించు.
ఫలేగ్రహి. సం. విశ. ఫలించునది.
ఫలేరుహ సం కలిగొట్టు†.
ఫలోదయము. సం. స్వర్గము; లాభము; సంతోషము; ఫలప్రాప్తి.
ఫల్గునుఁడు. సం. అర్జునుఁడు.
ఫల్గువు. సం. కుక్కమేడి†. విశ తుచ్ఛము, వట్టిది; సారము లేనిది.
ఫసందుచేయు. గౌరవించు. [ఒక శకము.
ఫసలీ. హిం. పంట. కురక సంవత్సరము;

# ఫా

ఫాంటము. సం. ఒక కషాయము. విశ. ఆయాసము లేక చేసినది.
ఫాజీ. హిం. స్వల్పమైనది; పనికిమాలినది.
ఫాణితము. సం. కండ చక్కెర; పటిక బెల్లము.
ఫాదరులు. ఇం. బ. క్రైస్తవదేవాలయములలో నుండువారు, క్రైస్తవ మతబోధకులు. [వతిన.
ఫామేదా. హిం. విశ. చేయి తిఱిగిన, అల
ఫాయిదా. హిం. లాభము; వడ్డి.
ఫారం. ఇం. లెక్కలచిట్టా.
ఫారసి. హిం ఒక భాష. రూ పారసి.
ఫారా. హిం. ప్రహారిదిరుగు.
ఫాలనేత్రుఁడు సం. శివుఁడు.
ఫాలము. సం. నాఁగటికఱ్ఱు. విశ. నూలిచే చేయఁబడినది.
ఫాలుఁడు. సం. బలరాముఁడు; శివుఁడు.
ఫాల్గునము. సం. ఫాల్గున మాసము; ఏఱుమద్ది†.
ఫాల్గునుఁడు. సం. అర్జునుఁడు.
ఫాల్గునికము. సం. ఫాల్గునమాసము.

## ఫి

ఫితూరి. రాష్ట్రసంకులము.
ఫిరంగము. సం. ఒక ద్వీపము.
ఫిరంగి. శతఘ్ని.
ఫిరంగు కత్తి; కత్తులలో భేదము. బ. సం.ఫిరంగద్వీపవాసులు.
ఫిరాయించు. హిం. స.క్రి. మార్చు.
ఫిర్కా. హిం. ఒక భాగము.
ఫిర్యాది. హిం. వాది.
ఫిర్యాదు. హిం. మొఱ, విన్నపము; దావా.

## ఫీ

ఫీజు. ఇం. బ. ఈ పనికి ఇంత యిత్తుమని ఒడఁబడిన ద్రవ్యము; జీతము మొ.

## ఫు

ఫురసత్తు. హిం. అవకాశము.
ఫుల్లము.సం.విణ వికసించినపుష్పాదికము.
ఫుల్లికము. సం. పాము.

## ఫే

ఫేణి. సం. ఫేణీ, భక్ష్యవిశేషము.
ఫేనము. సం. సముద్రపునురుఁగు;నురుఁగు
ఫేనిక. సం. భక్ష్యవిశేషము, ఫేణీ.
ఫేనిలము. సం రేగుఁబండు; కుంకుడు†. విణ. నురుఁగు గలది.
ఫేరవము. సం. నక్క.
ఫేరవుఁడు. సం. రాక్షసుఁడు.
ఫేరువు. సం. నక్క.
ఫేల—ము. సం. ఎంగిలి రూ. ఫేలి.
ఫేషాణి మొదటిపంక్తి.

## ఫో

ఫోనోగ్రాపు. ఇం.ధ్వనులనుగ్రహించి తిరుగ ఉచ్చరించు యంత్రము.

## ఫ్రా

ఫ్రాంసు ఇం. ఫ్రెంచివారు.

## ఫ్లా

ఫ్లానెలు. ఇం. ఉన్నివస్త్రము.

---

# బ

బంక. నిర్యాసము, చెట్లయందుఁగలిగెడు జిగటగలవస్తువు; ఒక వ్యాధి.
బంకమన్ను. జిగటగల ఒక దినుసుమట్టి.
బంకముచ్చు. విణ. లోభి, పిసినారి.
బంటు. సందువీథి. విణ. శూరునివలెనటించువాఁడు; కావలివాఁడు; తలవాకిటిపహరా.
బంకెత. విణ. లబ్బురాలు.
బంకోటు. జన్మఖైదు చేయఁబడిన వారిని పంపు ద్వీపాంతరము.
బంగనబయులు. బట్టబయలు.
బంగరము, బంగరు } బంగారము, సువర్ణము.
బంగరుకొండ. రూ. బంగారుకొండ.
బంగరుజూబిలీ. గోల్డెన్ జూబిలీ, సువర్ణోత్సవము.
బంగరుపిచ్చిక.బంగారువన్నెగల ఒకపక్షి
బంగరుపురుగు. క్షుద్రజలచరభేదము.
బంగరువు. బంగారు.
బంగల. కుంపటి.
బంగళా. ఇం. వసతిగృహము.
బంగారము, బంగారు } సువర్ణము. విణ. దుర్లభము.
బంగారుకంటి. కనకాక్షి; గూబ.
బంగారుకడుపువాఁడు. బ్రహ్మ, హిరణ్యగర్భుఁడు
బంగారుకుండ. సువర్ణఘటము విణ. మనోజ్ఞుడు.
బంగారుకొండ. హేమాద్రి, మేరుపర్వతము. విణ. మంచివాఁడు; సుకృతి
బంగారుతామరపంటచేను. ఆకాశగంగ.
బంగారుఁతీగెలు బ. వడ్లలో భేదము.
బంగారుపూఁత. బంగారు మలామా.

బంగారుబొమ్మ. సువర్ణప్రతిమ; స్త్రీ విశేషము.
బంగారునీరు. సువర్ణోదకము; బంగారు మలామాకు పనికివచ్చుటకై కరగినబంగారు
బంగాళదుంప. ఆలుకము†.
బంగాళదేశము. మి. 56 దేశములలో నొకటి, వంగదేశము.
బంగాళము. వా. వంగ దేశము. సం. భైరవరాగపుత్రుఁడు.
బంగాళా. హిం. పెద్దయిల్లు.
బఁగాళి. సం. భైరవరాగపత్ని.
బంగి. గంజాయి, భంగ†. హిం. బంగీ.
బంగిముచ్చు. విణ. బంగితాఁగువాఁడు.
బంగీ.హిం టప్పామీదవచ్చువస్తువులకట్ట
బంజరు. హిం. బీడునేల.
బంజారి. హిం. లంబాడీవాండ్రు
బంటి. అప.నీళ్ళుకాలఁదిని దలిపెను ప్రత్యయము; లోఁతుయొక్క ప్రమాణము. (మొలబంటి నీరుఅని)
బంటు. భటుఁడు, సేవకుఁడు, దాసుఁడు భక్తుఁడు. విణ శూరుఁడు.
బంటుమెకము. అడవిపంది.
బంట్రౌతు. బంటు; గుఱ్ఱపురౌతు.
బంద. వెడలుపుటాయి; ఱాయి; పొన్పు లేని రాఁకలి, రాఁకటి బంద; ఘోర కృత్యములచే బిచ్చమెత్తెడు ఒక నీచ జాతి. విణ. దుష్టుఁడు; మూర్ఖుఁడు; అఱిగినది, మొద్దువాఱినది.
బందఁగి. బోను; దీముపిట్ట.
బందఁడు. విణ. బంద.
బందగు. బోను.
బందగుఁడు. విణ. బందఁడు.
బందతల. బట్టతల, వెండ్రుకలులేని తల.
బందది. బందజాతి స్త్రీ; మూర్ఖురాలు.
బందము. వస్తువు, పదార్థము.
బందరము } బండారము.
బందరువు }
బందఱాయి. అఱిగిన ఱాయి.
బందవలము పంచిమొదలు;సామర్థ్యము.
బందవాఁడు. ఱాయియెత్తుకవచ్చి అడుగు కొనెడివాఁడు, బంద.
బండాట-ము. బందతనము, దౌష్ట్యము.

బండారము. భొక్కసము, ఖజానా, సంచికట్టు, భాండారము.
బండారి.భాండారి,భొక్కసమున కధికారి
బండారు ఱాతిమీఁదఱాచి పూసికొనెడు పసులు; బండారము.
బండారుఁడు.సం.బట్టలను కాచువాఁడు.
బండారుపిచ్చి(చ్చు)క. పీతముండము, పచ్చతల పిచ్చుక.
బండాలము. సామగ్రి; సామర్థ్యము.
బండి. శకటము; రథము.
బండికన్ను. నాభి, రథచక్రనాభి.
బండికలు.బాలక్రీడావిశేషము. [మేకు.సి
బండికల్లు. రథచక్రము; పదనశిల; చాయ
బండిగిల్లు.అ.క్రి కదగండ్లుపడు,కష్టపడు.
బండిగురి(వు)గింజె. } కాంబోజిలత.
బండిగురి(వు)వెంద }
బండిపెరిపిట్ట. చక్రవాకము.
బండిబాట. రథ్య, ఘంటాపథము.
బండిమొగ్గరము. శకటవ్యూహము.
బండియిరుసు రథచక్రద్వయమునకు అమర్చిన దూలము.
బండిరిక్క. రోహిణీనక్షత్రము. [సీల.
బండిసీల.బండి పొరలకుండుటకు అమర్చిన
బఁడు. బండాట; దుర్వాక్యము.
బంతి. కందుకము, చెండు; పంక్తి; పది; పంక్తి పుష్పము†.
బంతికట్టు. ధాన్యము నూర్చునపుడు ఎడ్లవరుసకుఁ గట్టెడు పలుపు.
బంతికుడుపు. అనేకులు చేరి భుజించుట, పంక్తిభోజనము. [పుష్పము†.
బంతిచెట్టు. ఒకజినుసు చేమంతి, పంక్తి
బంతిదూగులాట. బాలక్రీడావిశేషము.
బంతులుగట్టు.అ.క్రి వరుసగా చేర్పడు; ప్రత్యేకపంక్తిగా కూడుకొను.
బంతులుసాఁగు. అ. క్రి. వరుసగానుండు, పంక్తులవలె నుండు. [కాగితములు.
బంద. రెండు ఘరదులు,రెండు పావుతావు
బందకము. తాకట్టు.
బందడము. దొంతికుండ.
బందన. జగటు; బంక; పంకము.
బందనగొను. అ. క్రి. జిగురుకొను.

బందము. దూలముపై గుజ్జులకు బిగువునిమిత్తము లంకెగా నమర్చినపట్టె; గవుండ్లవాఁడు చెట్టెక్కునపుడు రెండు కాళ్లకు తగిలించుకొనెడు త్రాడు; పశువులకు రెండుకాళ్లు చేర్చి కట్టెడుత్రాడు.
బందరము. దొంతికుండ.
బందరు. ఖడ్గభేదము; కత్తి. [కుండ.
బందలము. దొంతికుండ, నోరు వెడలుపు
బందా-కోరు. విణ. చెఱఁబడ్డవాఁడు.
బందారు. ఒకానొక చెట్టు; బాలక్రీడా విశేషము.
బందాలు. బ. బంధింపఁబడియుండువారు.
బంది. నిర్బంధము; చెఱ. సం. విణ. చెఱఁబడ్డవాఁడు; చెఱఁబడ్డది.
బందికాఁడు. బందిపోటుదొంగ.
బందికానా, బందిఖానా. హిం. చెఱసాల, కారాగృహము.
బందిగము. చెఱసాల.
బందిపట్టు, బందిపోటు. పదిమంది చేరి నిర్బంధపఱిచి కొట్టి దోఁచుట.
బందియ. చెఱసాల.
బందివాదులమాత. హాడుముండ.?
బందు. బంధము, నిరోధము, కట్టివేత; బోరువపక్షి; ఆవరణము; గోపనము; పెట్టె మొదలగువాని మూలల బిగించెడి యినుము మొదలగువాని తగడు.
బందుకట్టు. జాతి కట్టుపాటు.
బందుగుఁడు. చుట్టము, బాంధవుఁడు.
బందుబస్తు. హిం. బందోబస్తు, భద్రము, జాగ్రత.
బందువు. బంధువు.
బందువుఁడు. బాంధవుఁడు.
బందె. బశువుల చెఱ; పశువుల దండుగ; నిర్బంధము; ఖైదు.
బందెకత్తె. విణ. చెఱలో వేయునది.
బందెకాఁడు. విణ. చెఱలో వేయువాఁడు
బందెకానా. కారాగృహము.
బందెగొను. స. క్రి. చెఱబెట్టు.
బందెడ. శ్వేతసునాసఁ. [గలవాఁడు
బందెలపోతు. విణ చెఱవేయుస్వభావము
బందెలమారి. తంటాలమారి.
బందోబస్తు. హిం. ఏర్పాటు; భద్రము; పరిష్కారము. [కుదువ.
బంధకము. సం. చెఱసాల; మాఱకము;
బంధకి. సం. జారస్త్రీ; ఆఁడేనుగు; ఆటకత్తె.? [తెక్కారము.
బంధచ్యుతకము. సం. చిత్రకవితా చమ
బంధనము. సం. కట్టు; కట్టుటకుఁదగిన సాధనము; కట్టుట; ఖైదుచేయుట; కాలు; చెఱ; చెఱసాల; కుదువ;? తొడిమ.?
బంధనాలయము. సం. చెఱసాల.
బంధము. సం. కట్టు; చెఱ; కావ్యరచనా విశేషము; సంయోగ విశేషము. (బంధత్రయము — మూలబంధము, ఉడ్యాణబంధము, జాలంధర బంధము.)
బంధస్తంభము. సం. (ఏనుఁగును కట్టెడు) కట్టుఁగంబము
బంధించు. సం. స క్రి. కట్టు.
బంధుజీవకము. సం. మంకెనపు. రూ. బంధుజీవము.
బంధుత. సం. బంధు సమూహము.
బంధుర. సం. వేశ్య.
బంధురము. సం. మకుటము; కలహంస; బకపక్షి; నూనెమడ్డి; ఆఁడు గుడ్డి; మంకెనపు. విణ. బంధూరము.
బంధూరము. సం. విణ. వంగినది; మధ్యోన్నతమును పార్శ్వానతమునైనది; రమ్యమైనది.
బంధులుఁడు. సం. అంకుటాలి కొడుకు.
బంధువు. సం. చుట్టము; తనగోత్రము వాఁడు; సంబంధము చేసినవాఁడు; స్నేహితుఁడు; మంకెనపు.
బంధూకము, సం. మంకెనపు; వేఁగిసపు.
బంపు. పండ్లపాఁచి, పాఁకుడు.
బంబ. విణ. స్థూలము.
బంబం. శంఖాది ధ్వన్యనుకరణము.
బంబోతు. విణ. మిక్కిలి బలిసినవాఁడు.
బంభరము. సం. తుమ్మెద. [అత్యధికము.
బంహిష్ఠము. సం. విణ. బహు, తఱుచు,
బకదారి. పారావతము; పారావతవిశేషము
బకము. సం. కొంగ, వక్కుకొంగ; బకపుష్పము.

బకవేషి సం. విణ. కొంగవలె వేషము వేయువాఁడు; వంచకుఁడు.
బకవైరి. సం. శ్రీకృష్ణుఁడు; భీమసేనుఁడు.
బకాను. చిఱువేరు†.
బకానుచెక్క. ఎఱ్ఱచాయచేసెడి చెక్క.
బకాయ. హిం. నిలువసొమ్ము, వెనుకటిబాకి
బకాయి. బాకీయున్న పన్ను.
బకాల్. హిం కోమటి, మైనపు వత్తు లమ్మువాఁడు.
బకుఁడు. సం. ఒక రాక్షసుఁడు; కుబేరుఁడు.
బకేడా. హిం. కలహము.
బకోటము. సం. బకము; వాలుకొంగ.
బక్క విణ. బక్కటిల్లినది; బక్కటిల్లినవాఁడు. బ. గని క్రొవ్వువారు.
బక్కటిల్లు. అ. క్రి. కుశించు; కృశించు.
బక్కనీళ్లు } నీళ్లు అధికముగాఁ జేర్చిన
బక్కమజ్జిగ } మజ్జిగ.
బక్కవాఁడు విణ. కృశాంగుఁడు.
బగబగ. మండుటయందగు ధ్వన్యనుకరణము.
బగలు. హిం. ప్రక్క.
బగళ. సం దేవీవిశేషము; ఒకమహావిద్య.
బగళంబుసేయు స. క్రి. తొలఁగించు. రూ బగళము(మ్ము)సేయు.
బగళము. తొలఁగుడు.
బగి. ప్రక్క.
బగిన. వృక్షవిశేషము.
బగిసి గౌరవము; భాగ్యము. [ణము.
బగిలు. సంతాపమువందగు ధ్వన్యనుకర
బగుతుఁడు. భక్తుఁడు.
బగ్గముపాడు. మిక్కిలి పాడు.
బగ్గరి. విణ. బగ్గని మండిపడువాఁడు.
బగ్గి. బూడిద.
బగ్గీ. గుఱ్ఱపుబండి.
బగ్గు. మండుటయందగు ధ్వన్యనుకరణము
బగ్గుండి. రక్తవర్ణ చూర్ణము, గులాలు.
బగ్గుమను. అ. క్రి. బగ్గునమండు.
బగ్గె. పొద.
బచ్చెన. పూఁత, వర్ణము. [తీఁగెబచ్చలి†.
బచ్చలి. కలంబి, ఆకుకూరలలో నొకటి,
బచ్చు. వైశ్యుడు; బొక్కసమునకధికారి; వెండి బంగారముల నాణెము చూచువాఁడు, సరాబు.
బజంత్రీ. హిం. మేళము; మేళగాఁడు. బ. బాజాకారీలు.
బజాయించు. అ. క్రి. బాజావాయించు.
బజీతు. అవమానము. విణ. భంగముకొందినది.
బజ్జి. ఎనిచి పలుచనగా చేసెడు పచ్చడి.
బజ్జీ. భక్ష్యవిశేషము.
బజెగడుగుది. నిలుకడలేని స్త్రీ.
బజెగేడి. రంగుపూసినబొమ్మ.
బజాఱము వ్యభిచారము.
బజాఱి. ధూర్తస్త్రీ; వ్యభిచారిణి.
బజాఱించు. అ. క్రి. వ్యభిచరించు.
బజాఱు. అంగడివీథి; ప్రలాపము.
బజాఱుమాట. ప్రవాదము.
బజ్జెడి. పాదన్యాసభేదము.
బటాకబయలు. విణ. బట్టబయలు.
బటానీలు బ. గుండ్రసెనగలు, కలాయము.
బటాబయలు. విణ. బట్టబయలు.
బటాబూరము. పెద్దఱికము.
బటారము. విణ గొప్ప. [షము.
బటాసాలు బ. ఫేణకములను భక్ష్యవిశే
బటువడిదము. చక్రము.
బటువ్రాలాయఁడు. ఇంద్రుఁడు.
బటువు. గుండ్రన; గుండ్రని బంగరు ఉంగరము; బటువుబిల్ల. విణ. గుండ్రనిది; దృఢము.
బటువుఁగత్తి } చక్రము.
బటువుఁగైదువు }
బటువుగుబ్బలి. చక్రవాళ పర్వతము.
బటువుగువ్వ. చక్రవాకము.
బటువుబిల్ల. గుండ్రని తలగడ.
బటువువాలు. చక్రము.
బట్ట. పటము, వస్త్రము; పసులదేహము మీఁది తెలుపు మొదలగువాని చాలు. విణ. కేశశూన్యము. (తల.)
బట్టజడిమి. ధూళికదంబము†.
బట్టగుర్తు. విణ. సిగ్గుమాలినవాఁడు.
బట్టతల. ఇంద్రలుప్తకము, వెంట్రుకలులేని తల. [ఖర్వాటుఁడు.
బట్టతలవాఁడు. విణ. ఇంద్రలుప్తకుఁడు,

బట్టబయలు. శుద్ధాకాశము, నిరావరణ స్థలము, మిక్కిలిబయలు. విశే. మిక్కిలి బహుళైనది.
బట్టమేఁక. పక్షివిశేషము.
బట్టావు. పెద్ద తెల్లమచ్చలుగల ఆవు.
బట్టి. వాగ్ధోరణి; కుమ్మరి ఆవము.
బట్టికాఁడు. చిలుక; గోరువంక. [కట్టు.
బట్టినగోల. ఎద్దమీఁద గోనె తెత్తి వేసెడు
బట్టీ. బట్టి.
బట్టు. బట్టువాఁడు, స్తుతిపాఠకుఁడు.
బట్టె. కాళ్ళుద.
బట్ల. శరావవిశేషము.
బట్లు. బ. స్తుతిపాఠకులు.
బట్లె. బట్ల. [యిచ్చుట.
బట్వాడా హిం కూలి మొ॥ పంచి
బడ. పెద్ద; మిక్కిలి.
బడగులు. అవ్య. నీలగిరులలో నుండు నొక జాతి జనులు, బడగరులు.
బడగొండ. కొండవలె పెద్ద ఆకారము గలిగి నీళ్ళు గలిగిన మేఘము.
బడప. ఆపద; కష్టము
బడబ. తార్చునది, తార్చువాఁడు. సం. ఆఁడుగుఱ్ఱము; బ్రాహ్మణస్త్రీ.
బడబడ. పాఱుట వాగుట మొదలగు వాని యందగు ధ్వన్యనుకరణము.
బడబాగ్ని
బడబానలము
బడబాముఖము } సం. సముద్రములో నుండెడి అగ్ని.
బడరుఁడు. పాములవాఁడు; ఈశ్వరుఁడు
బడలిక. శ్రమము, అలపు.
బడలు. శ్రమము. అ. క్రి. శ్రమపడు.
బడలుపడు. అ. క్రి బడలు, బలహీనత నొందు.
బడవ
బడవా } తార్చునది; తార్చువాఁడు. వా. ఒక తిట్టు.
బడాయి. హిం. అతిశయము; గర్వము; ఆత్మస్తుతి.
బడాయించు. హిం. అ. క్రి. అభివృద్ధి యగు. స. క్రి. అభివృద్ధి చేయు.
బడాయఖోరు. హిం. అతిశయముగా మాటలాడువాఁడు, ఆత్మస్తుతి గల వాఁడు.

బడి పారశాల; దిట్టము; క్రమము. ద్ర. వెంబడి. ఉప. భావార్థమునందు వచ్చెడి యొకానొక ప్రత్యయము; గుణార్థము. (ఇబ్బడి, ముబ్బడి ఇత్యాది.)
బడికోడి. చేఁగోడి.
బడికోలు. పోలిక.
బడిత. పరిఘము, ఇనుపకట్ల గుదియ.
బడితపారము. చావిన పారము.
బడితెలు. బ. గోడమీఁదముదురుకట్టువవి.
బడిద్రిప్పు. స. క్రి. దిగఁదుడుచు.
బడిపనులు. కొలంవుడు పనులు.
బడిపెద్ద. ఉపాధ్యాయులకు సహాయత్వము వహింపఁగల ముఖ్యముగువిద్యార్థి
బడిబడి. మాటిమాటికి.
బడిమి. బడియుట; భూతబలి; చక్రాకారభ్రమణము.
బడియ. చిన్న దుడ్డుఁగఱ్ఱ; శవయానము.
బడియు. స. క్రి. దిగఁదుడుచు.
బడిలి. రంధ్రము. [ఘన్ను.
బడివారడి ప్రతి మనుష్యునకు వేసెడు
బడిశము. సం. చేఁపలను పట్టెడుగాలము
బడిసివాటు. దిగఁదుడుపు. విశే. దిగఁదీసి వేసినది.
బడుగు. శవము. విశే కృశము; అశక్తుడు
బడువ. విశే. పల్లపునేల.
బడువు. విశే. బడుగు.
బడె. బడియ.
బద్దు. మగగుతి. [హము.
బణము. క్రొత్తయి తడి పాత్రల సమూ
బతము. వ్రతము.
బతినీ. ఒక దినుసు పట్టువస్త్రము.
బతిమాలడము
బతిమాలిక } పరిదేవనము, దేవరింపు, ప్రసాదనము; బతిమాలుట.
బతిమాలు స. క్రి. దైన్యముతో వేఁడుకొను
బతిమాలుచు. ప్రే. బతిమాలఁజేయు.
బత్తడిక
బత్తళి—క } అమ్ములపొది.
బత్తాయి. బతావియ యనుద్వీపమునుండి వచ్చిన నారింజ†
బత్తి. భక్తి.
బత్తియము. బత్తెము.

బత్తీసు. హిం. ముప్పదిరెండు.
బత్తుఁడు. కమసాలెవారి వడ్లవారి పట్టపుఁ పేరు; భక్తుఁడు.
బత్తెము. భోజనముకై యిచ్చెడుద్రవ్యము
బదటు. సురతము ?. [వా. బదలాము.
బదనామి. హిం. అవమానము; చెడుపేరు.
బదనిక. వంద, బంద. చెట్టుమీఁద మొలచునట్టి ఓషధీ విశేషము.
బదర. పగులు. సం. పాఁచితీఁగ; ప్రత్తి చెట్టు; సన్నరాష్ట్రము†; కాశేకి†.
బదరము. సం. రేఁగుపండు; ప్రత్తికాయ; ప్రత్తిచెట్టు.
బదరి. సం. రేఁగు†; గంగరేఁగు†; ప్రత్తి†.
బదరికము పెట్టె.
బదలాయించు. హిం. స, క్రి. మార్చు.
బదులు. ప్రతి, మాఱు; చేబదులు; అప్పు, ఋణము.
బదులుమాట. మాఱుమాట, ప్రతివాక్యము
బద్ద. పండు(లేక) కాయయొక్క ఖండము; వెదురు మొదలగువాని ఖండము; చీలిక. విణ. పలుచనిది రూ. బ్రద్ద.
బద్దకము. పాలుమాలిక; మాంద్యము.
బద్దకించు. అ క్రి. పాలుమాలు, మందగించు
బద్దకుఁడు. విణ. మందుఁడు, సోమరి; మూర్ఖపుఁ బట్టుగలవాఁడు.
బద్దపరి. పేములతో అల్లిన కడెము.
బద్దపరికి పలుచని బిళ్ల ?.
బద్దర. శకలము. ? [చెక్క లు.
బద్దలు. బ. కాయధాన్యముల పప్పులు;
బద్దించు స. క్రి. (సరిగా ఉన్నదా లేదా అని) కొలిచినది తిరుగ కొలుచు.
బద్దియ. బద్ద.
బద్దుర. అబద్ధము, అసత్యభాషణము.
బద్దె. దశ వస్తి, వస్త్రము మొదలు; అపరకర్మము చేయునప్పుడు జందెముగా వేసికొనెడు వస్త్రఖండము.
బద్ర. పంచ్రెండు.
బద్రము. విణ. భద్రము, పదిలము.
బధిరితము. సం. విణ. బధిరము గాఁ జేయఁబడినది.
బధిరుఁడు. సం. విణ. చెవిటివాఁడు.
బద్ధము. సం. విణ. కట్టఁబడినది,

బద్ధుఁడు. సం. విణ. కట్టఁబడ్డవాఁడు.
బధ్యము. సం. నీళ్ళురాకుండ కట్టినకట్ట.?
బనాతు. హిం. ఒక విధమైన ఉన్నిబట్ట.
బనాతుపింజరులు. బనాతు పట్టుకుచ్చులు
బనాయించు. హిం. స. క్రి, కల్పించు.
బనారసు. హిం. వరాణసి, కాశి.
బన్నపడు. అ. క్రి. భంగమునొందు.
బన్నము. భంగము, అవమానము; ఆపద; మోసము. [కారిణమగు మాటలాడు.
బన్నములాడు. అ, క్రి. నిందించు; అవమాన
బన్నసరము } నానావిధములైన మణులు
బన్నసరి } గ్రుచ్చిన హారము; పగడముల గుండ్లు గ్రుచ్చిన పేరు.
బభ్రువు. సం. కపిలగోవు; ముంగిస; విష్ణువు; బ్రహ్మ; శివుఁడు; అగ్ని; గోరోజనపువన్నె. విణ. ఆవన్నెగలది.
బమ భ్రమ, భ్రాంతి.
బమవుర్వు } తుమ్మెద.
బమి }
బమ్మ. బ్రహ్మ. [బమ్మరిలు, బమ్మరిల్లు.
బమ్మరించు. అ. క్రి. భ్రమించు. రూ.
బమ్మచారి. బ్రహ్మచారి, వటుఁడు.
బమ్మతండ్రి } విష్ణువు, ప్రపితా
బమ్మదేవరతండ్రి } మహుఁడు.
బమ్మర. భ్రాంతి.
బమ్మరక్కసి. బ్రహ్మరాక్షసి.
బమ్మాచారి. బ్రహ్మచారి.
బమ్మిడి. వంత, బాధ.
బమ్మెర. భ్రాంతి.
బమ్మెరపోక. భ్రమపడుట.
బమ్మెరపోవు. అ. క్రి. భయపడు.
బయకాఁడు. గాయకుఁడు; వీణెకాఁడు; సంగీతోపాధ్యాయుఁడు; భోగము మేళము వెనుక బల్లములఁగొట్టువాఁడు
బయకారము. యౌవనమునందు బయలుపడు శృంగారచేష్ట.
బయకారి. విణ. విలాసవతి [వెలుపల.
బయటన్. అవ్య. బహిర్గతము, వెలి,
బయలు. వెలి, బాహ్యము, బహిఃప్రదేశము; చెట్టుచేమలేని చోటు; నిరావరణ స్థలము; ఆకాశము, విణ. శూన్యము,
బయలుదామర, మెట్టదామర.

బయలుదేఱు. అ. క్రి. నిర్గమించు.
బయలుపడు. అ. క్రి. ప్రకాశితమగు. రూ. బయల్పడు. [మొనర్చు.
బయలుపఱుచు. స. క్రి. ప్రకాశమాన
బయలుమెఱయు. అ. క్రి. బయలు పడు.
బయలువెడలు అ. క్రి. బయలుదేఱు.
బయలువోవు. అ. క్రి. బయలుపడు.
బయానా. హిం. సంచకరువు, ముందుగా నిచ్చు రూకలు.
బయావారి హిం. విణ. వివరమైనది.
బయిజే. అజ్ఞానము.
బయిట. ద్ర. బాహ్యము.
బయిటనున్నది. బుతుమతి.
బయిడాలము. కోపము.
బ్రయిరవాసము. ఉత్తరీయము.
బయిరాగి. బైరాగి.
బయిరి. రూ. బైరి.
బయిలగు. అ. క్రి. బయలగు.
బయిలు. బయలు. [నము.
బయినణ వీణె పొరకాయయొక్క బంధ
బయిసి. గౌరవము; భాగ్యము.
బయిసుక. ప్రతిజ్ఞ, నియమనము.
బయ్యంకలు. బ. కవిళ్లు.
బయ్యఁడు. విణ. మందుఁడు.
బరక. విణ. కఱకైనది.
బరకము. దూదిబరువు.
బరగడ. ధాన్యపు రాశి మొదలగువాని మీఁద వేసెడు మట్టి ముద్ర.
బరగడము. వృక్షవిశేషము.
బరడు. చింత మొదలగువానిపై బెరడు, గఱుకైన పట్ట మొ. [పాత్రము.
బరణి. కాటుక మొ॥ యుంచు కొనెడు
బరణిచుక్క. భరణీనక్షత్రము.
బరతరఫు. హిం. ఉద్యోగమునుండి త్రోసి వేయుట.
బరతుపిట్ట. పక్షివిశేషము [భేదము
బరపట. తృణవిశేషము. బ తృణధాన్య
బరమా. పిడిసాన. [పారవశ్యము.
బరవసము. ధైర్యము; ఉత్సాహము;
బరాతము. హిం. లిఖితపూర్వకమైనఆజ్ఞ
బరాబరి-క. హెచ్చరిక. విణ సరియైన.
బరావర్దు హిం. మదింపు, ఉజ్జాయింపు.

బరి. పార్శ్వము; గిఱి; బరిగోల; దొంగ; శత్రువు. విణ. బరిగిశబ్దముయొక్క అప్త రూపము.
బరికట్టె. అలుఁగులేనియీఁటె.
బరికాఁడు. మావటివాఁడు.
బరికాయ. కొంటె, భ్రష్టుఁడు.
బరికె. గఱుకులుగల యెండినతాటిమట్ట. విణ. చింపిరి.
బరిగమ్మి. బరికట్టె.
బరిగి. విణ. ఏమియుతెలినిది.
బరిగిరౌతు. పల్లము వేయని గుఱ్ఱముమీఁద నెక్కెడు రౌతు.
బరిగోల. ఏనుఁగు ప్రక్కలు పొడిచి బెదరించుటకై అర్ధచంద్రాకారముగా ఉక్కుతో చేసిన అలుఁగుగల కోలు దండము; బాణము.
బరిచి } ఈఁటె, కుంతము, పొడిచెడి
బరిచీ } ఒక ఆయుధము.
బరిజోగి. విణ. పాములవాఁడు.
బరిడెగవ్వ. భక్ష్యవిశేషము.
బరిడెపురుగు బొద్దిఁక
బరిణె. బరణి, భరణి.
బరిణెచుక్క. భరణీనక్షత్రము.
బరిణెపురుగు. బొద్దిఁక.
బరితము. కోయిల.
బరితోలు. పార్శ్వచర్మము.
బరిదెగినది విణ. విశృంఖలము.
బరిపోటు. మల్లబంధవిశేషము.
బరిమేను. దిగంబరదేహము.
బరివాఁగె. పార్శ్వము; పురోభాగము.
బరివెంక. పక్కిచెట్టు, ఖరపత్రి.
బరిస. ఇనుపకట్ల గుదియ, పరిఘము.
బరిహి. బర్హి, నెమిలి.
బరుకు. స. క్రి. తోలు లేచునట్లుగీఱు; గీఱు
బరుజే. కింకిణి, గజ్జెలు.
బరువడి. ద్ర. మరల.
బరువనము. బరవసము. [మొ.
బరువు. భారము; సరకులు నింపిన కంట్లము
బరునద్దనరము. అంబష్ఠి.
బరుసు. విణ. కఱకైనది; గఱుకు; అమసృణము. [పరిహాసము.
బర్కరము. సం. ప్రాయపుపశువు; మేఁక;

బర్బర. సం. వాయింటత్†. [నొకటి.
బర్బరదేశము. సం. 56 దేశములలో
బర్బరము. సం. శారంగి†; బొబ్బగలం†;
బర్బర దేశము. విణ. గిఱుకులుంగలది.?
బర్బరుఁడు. సం. విణ. పామరుఁడు;
మూర్ఖుఁడు.
బర్బురము } తుమ్మ†.
బర్బూరము }
బర్హపుష్పము. సం. గండివనము;
పచ్చాకు; మాచిపత్రి. [బర్హ పుష్పము†.
బర్హము. సం. నెమిలి పింఛము; ఆకు;
బర్హి. సం. నెమిలి; దర్భ†.
బర్హిచూడము. సం. నెమిలిజుట్టుచెట్టు.
బర్హిణము. సం. నెమిలి.
బర్హిధ్వజ. సం. పార్వతీదేవి.?
బర్హిపుష్పము. సం. బర్హ పుష్పము†.
బర్హిర్బుజము. సం. నల్లజీడి†.
బర్హిర్ముఖుఁడు. సం దేవత, వేలుపు.
బర్హిశ్శుష్మ. సం. అగ్నిహోత్రుఁడు. రూ.
బర్హిశ్శుష్ముఁడు.
బర్హిష్కేశుఁడు. సం. అగ్నిహోత్రుఁడు
బర్హిషము. సం. కురువేరు†.
బర్హిస్సు. అగ్ని; దర్భ†.
బఱటు. స. క్రి. గోఁకు; పైఁగాగోఁకు
బఱబఱ. ఈడ్చుట ఊఁచుటమున్నగువాని
యందగు ధ్వన్యనుకరణము.
బఱ్ఱె. మహిషి, గేదె. [షము.
బల. సం. ముత్తవపులగము†; విద్యావిశే
బలఁగము. పరిజనము, పరివారము.
బలకరము. కావలి. సం. విణ. బలము
గలుగఁజేయునది.
బలకరించు. అ. క్రి. వ్యాపించు;
బలకాయించు. అ. క్రి. అతిశయించు.
బలకొట్టు. అ. క్రి. ఆఁ అనిక్రుతిపట్టు.
బలకొను. అ. క్రి. అతిశయించు.
బలదేవుఁడు సం. బలరాముఁడు; వాయువు
బలపడు. అ. క్రి, అధికమగు.
బలపము. ఖటికశిల, పలక వ్రాసెడు
సాధనము; చోరసాధన విశేషము.
బలభద్రిక. సం. కలంక్రాంత†.
బలభద్రుఁడు. సం. బలరాముఁడు.
బలము. విణ. అధికము. సం. బోకము;
రసము; రూపము; సత్తువ; బలుపు; సేన;
కాకి. విణ. బలము గలది.
బలముఱి. శరీరబలము కలవాఁడు.
బలయు. స. క్రి. పరివేష్టించు.
బలరాముఁడు. సం. కృష్ణునియన్న.
బలవంతము. బలాత్కారము. క్రి. విణ.
బలాత్కారముగా. సం. విణ. బలముగలది.
బలవంతుఁడు. సం. విణ. బలముకలవాఁడు.
బలవిన్యాసము. సం. వ్యూహమునొడ్డుట.
బలసూదనుఁడు. సం. ఇంద్రుఁడు.
బళా. అవ్య బళా, ప్రశంసార్థకము.
బలాక. సం. పెద్ద వెంటి కొక్కెర;
వెంటికొక్కెర.
బలాకము. సం పెద్దకొక్కెర; కొక్కెర.
బలాత్కరించు. సం. స. క్రి. బలత్కా
రము చేయు.
బలత్కారము. సం. ప్రసభము, బలవం
తము, మిక్కిలి నిర్బంధించుట.
బలాదూరు. హిం. దిగఁదుడుపు, చేటును
దూరపఱచుటకు నిచ్చు బలి.
బలానుజుఁడు. సం. శ్రీకృష్ణుఁడు.
బలారా. అవ్య. బళా. రూ. బలారె.
బలారాతి. సం. ఇంద్రుఁడు. రూ. బలారి.
బలాసము. సం. తెమడ, కఫము.
బలాహకము. సం. 'మేఘము. శ్రీకృష్ణుని
తేరి గుఱ్ఱములలోనొకటి; సర్పవిశేషము;
పర్వతము.
బలి. సం. కప్పము; పన్ను; భూతబలి;
(పూజార్థమైన) కానుక; చామరదండము;
బలిచక్రవర్తి. విణ. బలముగలవాఁడు.
బలిజె. శూద్రజాతి విశేషము.
బలిజెది. బలిజె స్త్రీ.
బలిజెవాఁడు. బలిజె.
బలితము. విణ. బలిష్ఠము; స్థూలము.
బలితుఁడు. కలవాఁడు, బలవంతుడు,
లావరి.
బలిధ్వంసి. సం. విష్ణువు, త్రివిక్రముఁడు.
బలిపుష్టము. సం. కాకి; పక్కికొంగ.?
బలిపెట్టు. మి. స. క్రి. చంపు.
బలిభుక్కు. సం. కాకి; ఊరఁబిచ్చుక.
బలిమి. దేహబలము; సత్తువ; బలాత్కా
రము, బలవంతము.

బలిమికాఁడు. విశే. బలవంతుఁడు.
బలియు. అ. క్రి. పెంపుచెందు; స్థూలించు; అధికమగు; చుట్టుకొను.
బలియుఁడు. విశే. బలవంతుఁడు.
బలివారు. మి. స. క్రి. చంపు.
బలిష్ఠము. సం. విశే. మిక్కిలిబలముగలది.
బలిసద్మము. సం. పాతాళలోకము
బలిసినవాఁడు కలవాఁడు; స్థూలదేహుఁడు.
బలీయము. సం. విశే. మిక్కిలిబలముగలది
బలీవర్దము. సం. ఎద్దు. [రూపము.
బలు. విశే. బలువు శబ్దముయొక్క లుప్త
బలుఁడు. సం. బలరాముఁడు; ఒక రాక్షసుఁడు. విశే. బలము గలవాఁడు.
బలుగు. ఉపశాఖ. [విశేషము.
బలుగుత్తి. సస్యవిశేషము. బ. శాలిధాన్య
బలునంజెమెకము స్థూలపాదము, ఏనుఁగు
బలుపు. పుష్టి; బలము, స్థౌల్యము.
బలుపుకొను. అ. క్రి. అతిశయించు.
బలురక్కసి, బలురక్కెస } గణహాసకము†.
బలువిడి. విధము; ధాటి; కష్టాయము; బలిష్ఠము; బలవంతము; బలాత్కారము తత్క్షణము; అత్యంతము
బలువిప్పగళ్ళపొత్తులసద్ది. చంద్రుఁడు.
బలువు. బలము. విశే. గురుపదార్థము; అధికము; పెద్ద. [తుఁడు.
బలువుఁడు. విశే. బలియుఁడు, బలవం
బలుసు. కసింద. గాంగేరుకము†.
బలుహజ్జమెకము. స్థూలపాదము, ఏనుఁగు.
బలె. ద్ర. వలె.
బలే. అవ్య. బళా; చుమా; చూడుమా.
బల్గము. రూ. బలఁగము.
బల్చారలమెకము. పెద్దపులి.
బల్తలమెకము. మహామృగము, ఏనుఁగు.
బల్పు. రూ. బలుపు.
బల్పుకొను. అ. క్రి. అతిశయించు.
బల్బజము. సం. తృణవిశేషము, మొందవ†.
బల్మి. రూ. బలిమి.
బల్ల. దారు ఫలకము, కూర్చుండుటకై కాళ్ళమర్చిన యెత్తుపలక; కడుపులోనొ దుర్మాంసపు బిల్ల; కంచము.
బల్లకట్టు వెడలుపైన అడుగు గల పడవ.
బల్లగోడ. బల్లలతో కూర్చిన గోడ.
బల్లగోల. పంట్రం.
బల్లాదదట్టి. ఒక దినుసు కాసె.
బల్లి. పల్లి, గృహగోధిక.
బల్లిదము. విశే. మిక్కిలి బలము గలది.
బల్లిదుఁడు. విశే. మిక్కిలి బలము గలవాఁడు.
బల్లియము. బల్లెము.
బల్లు. తెల్లవాఱుటయందగుఅనుకరణము; విఱుగుటయందగు ధ్వన్యనుకరణము.
బల్లెకోల. కుంతము, బల్లెము.
బల్లెము భల్లము, బారెఁడు కఱ్ఱకు పెద్ద అలుఁగుచేసిన పొడుచునట్టి ఒకానొక ఆయుధము.
బల్విడి విధము: తత్క్షణము; కష్టాయము.
బవ. సం. ఒక కరణము
బవంతము. కపటము.
బవంతి. చతుశ్శాలము, నాలుగుప్రక్కల నాలుగిండ్లు కలిపికట్టిన కట్టడము; చిత్రవర్ణము; చిత్రవర్ణము గల చీర.
బవనిక. రూ. బదనిక.
బవరము. యుద్ధము.
బవరి. సాంద్రము.?
బవని. జాతరయందలి బవనీలనృత్యము.
బవనీఁడు. జాతరయందు సుద్దులుచెప్పుచు బవనియాడువాఁడు.
బవిరలు. బ వర్తులాకారమైన కొనచెవి-భూషణములు.
బవిరి. విశే. సంద్రము; రేచితము; సాంద్రము; భ్రాంతి.
బవిసనము. బయిసణ. [శుభము.
బవిసి. భాగ్యము, నియతి; గౌరవము;
బవిళి. మూర్ఛ.
బవిసెన. బయిసణ
బవ్రి. బవిరి.
బష్కయణి. సం. తఱపియావు.
బష్కయము. సం. తఱపిదూడ.
బస. విడిది, వాసస్థానము.

బసవఁడు } వృషభము; అచ్చుకేసిన
బసవన (న్న) } యాఁబోతు.
బసవన్నాట. బాలక్రీడావిశేషము.
బసివి. కులట.
బసుమము. భస్మము.
బస్తకము. సం. రోమకలశణము.
బస్తము. సం. మేఁకపోతు.
బస్తా. హిం కట్ట, మూట.
బస్తీ. హిం. పట్టణము
బహదరు. హిం. గౌరవసూచకమైన బిరుదు. రూ. బహద్దరు.
బహిత్రము. సం నౌకావిశేషము.
బహిరంగము. సం. వెలుపటి అవయవము. విశే. బయలుపడినది.
బహిర్ద్వారము. సం. తలవాకిలి.
బహిర్లాపి సం ఉత్తరము వేఱుమాటల యందణఁగి యుండునట్లు అడుగునట్టి విషమసమస్య.
బహివడు. అ. క్రి. వెలివేయఁబడు.
బహివెట్టు. స. క్రి. వెలివేయు.
బహిష్కరించు. సం. స.క్రి. వెలివేయు.
బహిష్కరణము } వెలివేయుట.
బహిష్కారము }
బహిష్కృతుఁడు. సం. విశే. వెలివేయఁబడినవాఁడు.
బహుకరి. సం. చీఁపురు.
బహుకరుఁడు. సం. విశే. ఖలపువు.
బహుధా. సం. అవ్య. అనేకవిధములు.
బహుధాన్య. సం. ఒక సంవత్సరము.
బహుపాదము. సం. మఱ్ఱి. రూ. బహుపాత్తు. [కాఁడు.
బహుప్రదుఁడు. సం. విశే. మిక్కిలియీవి
బహుమతి } సం. సన్మానము.
బహుమానము }
బహురూపధారణము. సం. నాటకములో నొక భేదము [వేషముశేయు.
బహురూపమాడు స.క్రి. నాటకములో
బహురూపము. సం. ఊసరవెల్లి;సజ్జరసము
బహురూపుఁడు. సం.విష్ణువు;శివుడు;మన్మథుఁడు. పెక్కురూపములుకలవాఁడు.
బహువారకము. సం. విరిగి. [లయినది.
బహువిధము. సం. విశే. అనేక విధము
బహువ్రీహి. సం. ఒక సమాసము.
బహువు. సం. విశే. అధికము; పెక్కు.
బహుసుత. సం. పిల్లపీఁచరకి. విశే. పెక్కండ్రు కొడుకులు గాని కూఁతులు గాని కల అఁడుది.
బహుళ. సం.ఆవు; పెద్దయేలకి చిట్టేలకి; నీలిచెట్టు; ఒకదేవి; కృత్తికానక్షత్రము. బ. వ. కృత్తికలు.
బహుళము. సం. ఆకాశము; అగ్ని; కృష్ణపక్షము. విశే. అధికము, విస్తారము; అనేకము.
బహుళుఁడు. సం. అగ్నిహోత్రుఁడు.
బహుళీకృతము. సం. విశే. తూర్పారఁబట్టిన ధాన్యము.
బహూకరించు సం. స. క్రి. గౌరవించు.
బహూకృతి. సం. బహూకరించుట. రూ. బహూకరణము.
బహూదరు. రూ. బహదరు.
బహ్వాశి. సం. విశే. తిండిపోతు.
బళకరము. రూ. బలకరము.
బళా. అవ్య. మెచ్చుటను తెలుపునది, ప్రశంసార్థకము.
బళాయి. విశే. బలవంతుఁడు.
బళారె(రే). అవ్య. బళా.
బళి. అవ్య. బళీ.
బళిర(రా). అవ్య. బళా.
బళిరయ్య. అవ్య. బళా.
బళిరె(రే) అవ్య. బళా.
బళీ. అవ్య. ప్రశంసార్థకము.
బళిరె(రే). అవ్య. బళీ.

## బా

బాంకా. బాఁకా.
బాంకి. ఇం. ధననిధి, బ్యాంకు.
బాండువ. కుండ, భాండము.
బాండ్లి. గ్రా. వంటచేయుటయందు వాడు కొను లోహపాత్ర.
బాంది. హిం. పనికత్తె.
బాంధకినేయుఁడు. సం. కొలటేయుఁడు, గుడిసెవాటుదానికొడుకు.
బాంధవము. సం. చుట్టఱికము.

బాంధవుఁడు. సం. చుట్టము; జ్ఞాతి, సగోత్రుఁడు; మిత్రుఁడు; సంబంధము చేసిన వాఁడు.
బాఁకా. వాద్యవిశేషము, బాకా.
బాఁకు. కటారి, మొలలో నుంచుకొనెడి ఆయుధవిశేషము. [అల్లసాని.
బాఁకుదారు. కత్తులు మొదలగునవి చెక్కు
బాఁజా. శ్యేనవిశేషము. [గొప్పది.
బాఁతి. ప్రీతి. విణ ప్రియము; దుర్లభము;
బాఁదు స.క్రి. కొట్టు, ప్రహరించు.
బాఁదుకొను. స. క్రి. బాఁదు; కొట్టుకొను
బాఁపఁడు. బ్రాహ్మణుఁడు.
బాఁపత. బ్రాహ్మణస్త్రీ.
బాఁపన. బ్రహ్మకులము.
బాఁపనక్క. బ్రాహ్మణస్త్రీ.
బాఁపనచీమ. వృక్షములయందు గోరోజనపు వర్ణముగల ఒక దినుసు పెద్దచీమ, బ్రాహ్మణి.
బాఁపనది. బ్రాహ్మణ స్త్రీ.
బాఁపనయ్య, బాఁపనవాఁడు, బాఁపనుఁడు } బ్రాహ్మణుఁడు.
బాఁపతికము. బ్రాహ్మణత్వము.
బాకా. హిం. బాఁకా, కాహళ, ఊదు వాద్య విశేషము.
బాకి. అప్పు విణ. విస్మృతము.
బాకినోటిమెకము. తెఱనోటి మెకము, పంచాస్యము, సింహము.
బాకిళ్ళమారి. విణ. దుష్టుఁడు.
బాకీ. శేషము; ఋణము.
బాకు. ఆయుధవిశేషము.
బాగములు. బ. వత్తిన పోఁకలు.
బాగరి. విణ. అందగాఁడు, అందగత్తె.
బాగలు. బ. బాగములు.
బాగా. అశ్వపంక్తి.
బాగాలు. బ. బాగములు.
బాగు. క్షేమము; అంగీకారవాక్యము; అందము; విధము. విణ. క్షేమముగలది; అందముగలది; యోగ్యము, సమీచీనము.
బాగుచేయు. స.క్రి. శుభ్రపఱచు, చక్కపఱచు.
బాగుదార. చిన్నకత్తి.

బాగులాఁడి విణ అందగత్తె.
బాగెము. భాగ్యము, సుకృతము.
బాగోగులు బ. మంచిచెడ్డలు; సరిగా నున్నది సరిగా లేనిది.
బాజాలు. హిం. బ. డోలు తప్పెట మొదలగు వాద్య విశేషములు.
బాజారు. బజారు, వీథి; అంగడివీథి.
బాజాఱము. చీఁకటి తప్పు.
బాజాఱి. ధూర్తస్త్రీ.
బాజాఱు. బజారు; అంగళ్ళవీథి.
బాజే. విణ. కాంతి; ప్రక్క.
బాజేగస్తు. విణ. మరల ఇచ్చివేయఁబడిన
బాజేబందు. సందిటఁగట్టుకొనెడుభూషణ విశేషము.
బాట. పథము, మార్గము, దారి.
బాటసారి. విణ. దారి నడచువాఁడు, పథికుఁడు. [బడబాగ్ని.
బాడబము. సం. బడబా సమూహము
బాడబుఁడు. సం. బ్రాహ్మణుఁడు.
బాడబ్యము సం. బ్రాహ్మణసమూహము
బాడవ. ఆవ, పల్లపునేల.
బాడాసువు. సం. బాడిస.?
బాడిగ. అద్దె, ఒకఁడొకని సొత్తు నుపయోగించుకొనుటకై ఆ సొత్తుగలవానికిచ్చెడు ధనము, బండిఅద్దె ఇంటి అద్దె మొ. రూ బాడిగె.
బాడిత. బాడిద†. రూ. బాడిస.
బాడిద-ము. పారిభద్రము†.
బాడిస. వాసి, వడ్లవాఁడు కొయ్యచెక్కెడు కొఱముట్టు రూ. బాడిసె.
బాడు. ప్రావరణము, ముసుఁగు.
బాడుగోలు. విణ. మానహీనుఁడు
బాడుదల. అవమానించుట; ప్రాణముతో నున్న తల, జీవగ్రాహముగా పట్టుకొనుతల.
బాడువ. పల్లపునేల.
బాడె. పంకము, బురద.
బాఢము. సం. ప్రతిజ్ఞ; అతిశయము. క్రి.విణ పెల్లు. విణ. అధికము; దృఢము.
బాణ. సం. బాణమూలము; నల్లగోరంట†.
బాణకఱ్ఱ. బాణాకఱ్ఱ, కొంచెము వంపుగా

నుండి కణుపులుంగలిగిన బలమగు పొడుగు కఱ్ఱ.
బాణపుంఖి. సం వెంపలి†.
బాణము. సం. అమ్ము (మన్మథుని పంచబాణములు— మోహనము, ఉన్మాదనము, సంతాపనము, శోషణము నిశ్చేష్టాకరణము); ఆవు పొదుఁగు; తెల్లగడ్డి కాఁడ.
బాణలి. కేఁచుట మొదలగువానికి ఉపయుక్తమగు లోహపాత్ర విశేషము.
బాణవిద్య. సం. ధనుర్విద్య.
బాణసంచు. మి. గ్రా. తుపాకిమందుతో చేసి వేడుకకు కాల్చెడు పగలువత్తులు బిరుసులు మొ.
బాణా. దండాయుధము.
బాణారి సం. శ్రీకృష్ణుఁడు.
బాణాసనము. సం విల్లు.
బాణుఁడు. సం. బాణాసురుఁడు.
బాతళించు అ. క్రి. తత్తఱపడు.
బాతాఖాని. హిం. వదరుఁబోతు.
బాతిని. హిం. రహస్యముగా పంపఁబడు దూత, వేఁగువాఁడు.
బాతు. కరారి పక్షి. [కలము.
బాతుకలము. బాతు యీకలతో చేసిన
బాతువు. బాతు.
బాద. బాధ.
బాదము. బాదామువృక్షము.
బాదర. జానకిత్రాడుంచెడి కర్ణాటకపు తుపాకిచెవి. సం. ప్రత్తి†.
బాదరము. బాదర. సం. నూలు; ప్రత్తి†. విణ నూలిచే నేయఁబడినది.
బాదరాయణి. సం. వ్యాసుఁడు; శుకుఁడు
బాదరాయణుఁడు. సం. బదరికాశ్రమనివాసి, వేదవ్యాసమహర్షి.
బాదరించు. అ. క్రి. సమానమగు.
బాదరు. బాదర.
బాదామము. సం. బాదముకాయ.
బాదాము రూ. బాదము.
బాధ. సం. దుఃఖము; కష్టము; పీడ; అన్యయింపమి; ప్రతిబంధకము; అసత్యత్వ ప్రతీతి;
బాధకము. సం. విణ. బాధించునది.
బాధించు. సం. స. క్రి. బాధచేయు; బాధపెట్టు.
బాధితము. సం. విణ. బాధింపఁబడినది.
బాధిర్యము. సం. చెవుడు.
బాధ్యత. పుఁచీ. సం. బాధ్యత్వము, బాధింపఁదగియుండుట.
బాధ్యము. సం. విణ. బాధింపఁదగినది.
బాన. కడవ; ఏతపుకడవ; పెద్దకుండ.
బానగిలు (ల్లు) అ. క్రి. బలాత్కృతమగు.
బాన ము. వంట; వంటసాల.
బానసీఁడు. విణ. వంటవాఁడు; దాసుఁడు.
బానిన. దాసి. వా. బానిస.
బానినము. దాస్యము.
బానిసీఁడు. దాసుఁడు.
బాపనపోటు. బ్రాహ్మణులు యుద్ధముచేయుట, అస్వాభావికము.
బాపు. అవ్య. బళి.
బాపురె } అవ్య. బళి.
బాపురే }
బాబతు. హిం. రీతి; విషయము; పద్దు.
బాబయ్య. తండ్రి; పినతండ్రి; పూజ్యుడు.
బాబా. గుజ్జము. [డు.
బాబారౌతు. అశ్వవాహకుఁడు, కుబేరుఁ
బాబు. తండ్రి; పూజ్యుఁడు; కోమలామంత్రణము. [భంగము; మోసము.
బాము. జన్మము; దుఃఖము; చిక్కు;
బార. వ్యామము, వాలుగుమారలు, అడ్డముగా చాఁచిన రెండు చేతులకొడి జోమ్ముకొలత; పండ్రెండు.
బారంగి. భార్గి, ఒకానొక మందుచెట్టు.
బారకము. బరువు. [స్వామి.
బారకయిపోటరి. షణ్ముఖుఁడు, కుమార
బారకాఁడి. క్రొత్త కోడెలను ఎద్దులతో చేర్చి మరపుటకు కట్టెడుకాఁడి.
బారకాసు. ఇం. సైనికులుండు నివాసము.
బారకించు. అ. క్రి. భారమగు.
బారతసేనలు. బ. ధాన్యవిశేషము.
బారపట్టె. కురుజాలమీఁద (లేక) స్తంభములమీఁద అడ్డముగా అమర్చెడు నిడుపాటి పట్టె. [కొలఁది నూలువడుకు.
బారపోయు. స. క్రి. చేయి చాఁగునంత
బారబలావతీలు. హిం. పన్నిద్దఱు గ్రామ

సేవకులు (నంబి, రెడ్డి, కరణము, పురోహితుఁడు, తలారి, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, చాఁకలి, మంగలి, మాల, మాదిగ).
బారమేనులప్రోడ } ద్వాదశాత్ముఁడు.
బారరూపులవేలుపు }
బారసాల. నామకరణము.
బారసి. ద్వాదశి.
బారా. రూ. బార. [కము.
బారాది. విణ. బహుళము, అధికము; అనే
బారి. ఏనుఁగు కాలు గట్టెడు గొలుసు; నిర్బంధము; హింస; కపిలె యెద్దులకు నిర్బంధముగా నేర్పఱచిన దారి; దుఃఖము; ఉపద్రవము; శత్రుసమ్ముఖము.
బారికాఁడు. పల్లెకాపలా వాఁడు.
బారికె. గ్రామమునందు దినబత్తెము లేక వెట్టిపని చేయువాఁడు.
బారిజేము } పారిభద్రము†.
బారిదము }
బారిముద్ర. మి. దీనారభేదము.
బారినమరు. స. క్రి. హింసించు, చంపు.
బారినము. శేషము.
బారిస్టరు. ఇం. న్యాయవాదులలో ముఖ్యుఁడు, పెద్దప్లీడరు.
బారీ. బారిగొలుసు.
బారు. సమూహము; పంక్తి, వరుస.
బారుచేపు. పెక్కు మూలలుగల రేకు; చాలా నిడివిగల బట్ట.
బారుచేయు. గ్రా. స. క్రి. తుపాకిలో మందుగుండు వేసి కూరు.
బారుదూలము. నిడుపాటి దూలము.
బారుపట్టె. బారపట్టె.
బారువ. ఇరువది మణుఁగుల కొలఁది.
బారెఁడు. విణ. బారకొలఁది; జట్టెఁడు.?
బార్హతము. సం. బృహతీఫలము.
బాల. సం. బాలాత్రిపురసుందరి; స్త్రీ; నారికేళము†; పసుపు†; మల్లె†. విణ. పదునాఱేండ్ల యువతి; మూర్ఖురాలు; కన్య, ఎనిమిదేండ్లలోపలిది.
బాలకుఁడు. సం. పిల్లవాఁడు; మూడేండ్లలోపలిశిశువు. విణ. తెలియనివాఁడు.
బాలతనయము. సం. చంద్ర†.
బాలతృణము. సం. లేఁతకసవు, పచ్చిక.
బాలబందు. హిం. దేవనాగరలిపిని బోలు లిపి విశేషము. [వాలము; పరుపేరు†.
బాలము. సం. అయిదేండ్ల యేనుఁగు పిల్ల;
బాలమూషిక. సం. చిట్టెలుక.
బాలవ. సం. ఒక కరణము. [విశేషము.
బాలసంగడము. మి. గ్రా. మల్లసాధన
బాలాజి. తిరుపతి వేంకటేశ్వరులు.
బాలింత-రాలు. వా. పురుటాలు, బాలెంత.
బాలింతబోలు. వా. బాలెంతబోలు.
బాలిక. సం. కన్య; ఆఁడుది; పిఁక; చెవికమ్మ; ఎనిమిదేండ్లలోపలి చిన్నది.
బాలిశము. సం. తలగడ. [వెకి; శిశువు.
బాలిశుఁడు. సం. విణ. మూర్ఖుఁడు, అవి
బాలీసు. ఒఱగుదిండు. [వాఁడు.
బాలుఁడు. సం. పదునాఱేండ్ల లోపలి
బాలెంతబోళము. బాలెంతలకిచ్చెడి ఔషధ విశేషము. రూ. బాలెంతబోలు.
బాలెంత-రాలు. పురుటాలు, ప్రసూత.
బాలేయము. సం. చిన్నముల్లంగి†; గాడిద. విణ మెత్తనిది; పూజాయోగ్యము.
బాలేయశాకము. సం. బారంగి†.
బాల్యము. సం. చిన్నతనము, పిండతనపు వయోవస్థ.
బావ. అక్కమగఁడు; మగనియన్న; తనకంటెఁ బెద్దవాఁడైన మేనత్త మేనమామల కొడుకు.
బావంచి. వాకుచి, కారుగచ్చ†.
బావి కూపము; దొరువు; చెఱువు; పల్లము.
బావిడి. హిం. బావి. [భూషావిశేషము.
బావిలీ. ఆఁడుది కొనచెవిని ధరించెడి
బావిలీగొలుసు. మగవాఁడు కొనచెవిని ధరించెడి భూషావిశేషము.
బావుకొను. స. క్రి. అన్నము మొ॥ చేతినిండయెత్తి నోటనిడుకొను; అనుభవించు.
బావుటా. హిం. జెండాగుడ్డ.
బావురు మహామార్జాలము. [గండుపిల్లి.
బావురుఁబిల్లి. బావురని కూసెడి పెద్ద
బావురుగడ్డము. పిల్లిగడ్డము; మేఁకగడ్డము.
బావురుగాఁడు. బావురుఁబిల్లి.
బావురుమను. అ. క్రి. (జనశూన్యమగుటచే) బావురుమని మాఱుమ్రోఁత కలదియగు.

బాష్పము. సం. కన్నీరు; తోఁటకూర, కోయగూర; ఆవిరి; ఇనుము.
బాష్పిక. ఇంగువమానుగు; తోఁటకూర
బాస. భాష, సంస్కృతాదిభాష; ప్రమాణము; వ్రతము; సంకేతము; మాట, వచనము; శపథము, ప్రతిజ్ఞ.
బాసట. విణ. సహాయము.
బాసనము. వంటపాత్రము.
బాసము. జాతె. [ముని.
బాసవాలు గీర్వాణుఁడు, దేవత; ఋషి.
బాసవాలుదిట్టరులు. బ గీర్వాణులు, దేవతలు. [రుఁడు.
బాసవాల్దొర. దేవేంద్రుఁడు; ఋషీశ్వ
బాసాడు. అ. క్రి. మాటాడు, భాషించు
బాసికదండ. లలామకము, తలముందు ప్రక్కనుంతఁబడిన పువ్వుహారము
బాసికపట్టు. పద్మాసనము.
బాసికము. లలాటిక, వివాహకాలమందు వధూవరులకు నొసటఁగట్టెడు ముక్తికాది హారవిశేషము.
బాహ. సం. బాహువు. [నియోగములు.
బాహత్తరినియోగము. మి. డెబ్బదిరెండు
బాహప్పళించే. అ. క్రి. భుజాస్ఫాలనము చేయు. [రంగము.
బాహాటము విణ. బయలుపడినది; బహి
బాహాస్ఫాలనము. సం. భుజములను చఱచుట. (మల్లయుద్ధమున.) [మూర్ఛిల్లు.
బాహిరపోవు. అ. క్రి. బయలుపడు;
బాహిరము. విణ. బయలుపడినది; వెలియైనది, బాహ్యము.
బాహుజుఁడు. సం. రాచవాఁడు, క్షత్రియుఁడు. విణ. భుజమునందు పుట్టినవాఁడు
బాహుద. సం ఒకయేఱు.
బాహుదము. సం. బాహుపురి [రము.
బాహుపురి. మి. సందికడియము, కేయూ
బాహుపురులు. బ. ధాన్యవిశేషము.
బాహుమూలము. సం. చంక. [మాసము.
బాహులము. సం. బాహుకవచము; కార్తిక
బాహులేయుఁడు. కుమారస్వామి.
బాహుల్యము. సం. ఆధిక్యము, విస్తారము.
బాహువు. సం. మోఁచేతి పైభాగము, భుజము; (మొత్తము) చేయి.

బాహ్యము బయలు. సం. విణ వెలుపలిది.
బాహ్లికము } సం. ఇంగువ, కుంకుమపువ్వు;
బాహ్లీకము } 56 దేశములలో ఒకదేశము; ఆదేశపుగుఱ్ఱము.
బాహ్లికుఁడు. సం ఒకరాజు. [రము.
బాళి. కాంక్ష; ప్రేమము; మూర్ఛ; విచా
బాళెలు. బ. పువ్వువిశేషములు.

## బి

బింకము. బిగువు; గర్వము; నిక్కు; గర్వోక్తి; శూరత. [శూరత.
బింకెము. గర్వము; బడాయి, గర్వోక్తి;
బింగిలు బ. చదువుకొను పిల్లవాండ్రకు బడిపంతులు వేయు ఒకశిక్ష.
బింతి. పంక్తి. [సంభేదము, విఱుగుట.
బిందము బృందము, సమూహము;
బిందియ. రూ బిందె.
బిందీ. పాపటబొట్టు.
బిందుతంత్రము. సం. చదరంగము; నెత్తపలక; పాచిక.
బిందువు సం. శివస్వరూపము; నీటిబొట్టు, చుక్క; సున్న; లేశము; శుక్లము; నాదజన్యమైన చిచ్ఛక్తియొక్క అవస్థా విశేషము; భ్రూమధ్యము;? దంతక్షత విశేషము ?
బిందె. నీళ్లుతెచ్చుకొనెడి ముత్తిడిపాత్ర; గొంతు సన్నగా నుండెడి లోహపాత్ర విశేషము.
బింబకము. సం ఊసరవెల్లి.
బింబము. సం. ప్రతిబింబము; దొండపండు; ప్రతిమ, సమానము; ఊసరవెల్లి; చంద్రసూర్యాదిమండలము; స్వరూపము.
బింబసి. సం. అతిసారరోగము ?
బింబిక. సం. దొండతీగె. రూ బింబ.
బింబితము. సం. విణ. ప్రతిబింబించినది.
బింబోష్ఠి. సం. దొండపండువంటి పెదవి గలస్త్రీ; స్త్రీ.
బికారి. విణ. భిక్షుకుఁడు; అప్రయోజకుఁడు; దరిద్రుఁడు; వికృతవేషధారి.
బికాన. విణ భిక్షుకుఁడు.
బిక్కరము. భిక్షము.

బికిరాలమారి. విణ. తిరిపగొట్టు; భిక్ష మెత్తుస్వభావము గలవాఁడు.
బిక్క. విణ. విరుపేద; ఛిన్నము.
బిక్క. అక్షోటము†.
బిక్కరించు. స.క్రి. వెక్కిరించు;వెక్కిరించు
బిగ. ద్ర. క్రి. విణ. బిగియ.
బిగాది విణ. ధూర్తుఁడు.
బిగి. దృఢత, బిగువు; గర్వము
బిగించు. ప్రే. బిగియించు.
బిగితము. విణ. దృఢము.
బిగిబద్ద. రెండు గాఁడికమ్ములకు నడుమ వేయు బిగువుబద్ద
బిగియు. అ. క్రి. దృఢముగు, బిగువు చేయు
బిగుచు ప్రే బిగియఁజేయు, బిగించు.
బిగుతు. విణ. వదులుకానిది. [ తాళ్లు
బిగువాళ్ళు. కట్టెలు మోపు కట్టెడు కట్టు
బిగువు. బింకము; బిగిబద్ద; ద్రాటితో గాలి చెడు ఒక వినును కొలత; శౌర్యము; దృఢము. విణ. పట్టనిగి, దృఢము.
బిగువుకొను. అ. క్రి. బిగువగు,దృఢముగు, పట్టకుండు.
బిగ్గ. ద్ర. క్రి. విణ. రూ బిగ.
బిగ్గర. ద్ర.క్రి. విణ గట్టిగ; దృఢముగ.
బిచానా. హిం పడక. [వాఁడు.
బిచ్చగాఁడు. భిక్షుకుఁడు, బిచ్చ మెత్తు
బిచ్చప. అడుగుకోలు.
బిచ్చము. భిక్ష.
బిజ్జేఁగు. స. క్రి. బొంకు.
బిటారము. విలాసవిశేషము.
బిటారి. విణ. బిటారము గలది.
బిటికి. పలువభార్య
బిట్టబిజ్జ. మిక్కిలి బిగువు.
బిట్టాడు. అ క్రి. హెచ్చుగా మాట్లాడు.
బిట్టు. అవ్య. శీఘ్రము; శీఘ్రముగా; అతిశయము, మిక్కిలి; దృఢము,దృఢముగ.
బిట్టుధోఁగు. అ క్రి. చచ్చు ?
బిట్టుబిల్లు. అవ్య. తటాలున.
బిడ. రూ. బిడ్డ; ఒక స్త్రీ ప్రత్యయము. (అబిడ, ఈబిడ అని )
బిడము. సం. అట్టుప్పు [దాని నుంచుట.
బిడాయించు. హిం. ఒకదానిలో మటొక
బిడారము. వాసస్థానము; విడిది.
బిడారు. వాసస్థానము; లంబాడితండ; దండు విడియుచోటు.
బిడాఱు. సరకులు నింపిన గోనెలు కంట్లములు బరువులు మొదలగువాని సమూహము.? [చట్టము.?
బిడాలకము. సం హరిదళము; ఘనుగు
బిడాలము. సం పిల్లి; కనుగ్రుడ్డు; నేత్రౌషధ విశేషము.
బిడాలవణము సం. అట్టుప్పు.
బిడియము సిగ్గు. [గలది.
గదువు అవకాశము. విణ. అవకాశము
బిడెము. సిగ్గు. [జన్ము.
బిడౌజుఁడు. సం. ఇంద్రుఁడు. రూ. బిడౌ
బిడ్డ శిశువు; కొడుకు; కూఁతురు.
బిడ్డఁడు. మగశిశువు; కొడుకు.
బిడ్డకుట్టు. అమనస్యము, ప్రసవవేదన.
బిడ్డతల్లి. బాలింతరాలు.
బిడ్డలతల్లి. కుటుంబిని.
బిడ్డె. బిడ్డ.
బిత్తరపోవు. అ. క్రి. చలించు.
బిత్తరము. శృంగార చేష్ట; ప్రకాశము. విణ చంచలము; సరసము.
బిత్తరములాడు. అ. క్రి. ప్రకాశించు.
బిత్తరి. శృంగారచేష్టలుగల స్త్రీ; స్త్రీ. విణ ప్రౌఢ, పటుశరీరముగలది.? శృంగార చేష్టకలది.
బిత్తరించు అ. క్రి. సరసమాడు; ప్రకాశించు; చలించు; ఊఁగాడు.
బిత్తరిజింకతాల్పు శశి, చంద్రుఁడు.
బిత్తల. దిసమొల [మొలది.
బిత్తలి. విణ. దిసమొలవాఁడు; దిస
బిత్తెడ. చక్కిలములు మొదలగువానిని వేల్చిరెయిత్తెడు లోహసాధనవిశేషము.
బిద్ద. నరకము.
బిద్దము విణ. భిన్నము.
బిద్దు అ. క్రి. చచ్చు.
బిద్దె. నరకము [యొకానొకజాతి.?
బిద్దెమువాఁడు. ఆటపలన జీవించెడు
బిబ్బరించు. అ. క్రి. (పులి) కూయు.
బిబ్బరింత. పులికూఁత.

బిబ్బిలికాయ. ఆఁడుదాని కాలి మూఁడవ వ్రేలి యాభరణము. [స్త్రీ.
బిబ్బి. తోరణము; తురకపూలయందు పుర
బిబ్బుకడుపువేల్పు. వినాయకుఁడు.?
బిబ్బోకము. సం. నాయికకు గర్వాతిశయముచేత ఇష్టవస్తువునం దేని యు కలిగెడు అనాదరము, స్త్రీలయొక్క ఒక శృంగారచేష్ట.
బిభీషిక. సం. భయప్రదర్శనము, బెదరింపు
బిమ్మిటి. మనోవ్యథ; వివశత; సంకోచము. విణ. వివశము.
బిమ్మిటిగొను } అ. క్రి వివశత్వము
బిమ్మిటిపోవు } నొందు; మూర్ఛిల్లు.
బియ్యము. తండులము, నిస్తుషధాన్యము.
బిరడ. తంబుఱ మొదలగువాని తీఁగెలు చుట్టెడు తటిమేకొయ్య; బెండకాయ బుఱ్ఱ మొదలగువాని మూతికి వేసెడు తటిమెన కొయ్యతునుక మొ.
బిరబిర } ద్ర క్రి. విణ. అతిశీఘ్రముగ.
బిరాన }
బిరికిలు. మెడను కట్టుకొనెడు భూషా విశేషము.
బిరుదము. సం. సామర్థ్యచిహ్నము
బిరుదరి. } విణ బిరుదుగలవాఁడు.
బిరుదాయత్తు }
బిరుదు. శూరలాంఛనము; సామర్థ్య చిహ్నము; ప్రతిజ్ఞ. విణ. సమర్థుఁడు; శూరుఁడు; సమర్థము.
బిరుదులాఁడు. విణ. ప్రతిజ్ఞావంతుఁడు.
బిరుసు. కాఠిన్యము. బ. బిరుసుఁగ్రోవి. విణ. కఠినము.
బిరుసుఁగ్రోవి ఒక దినుసు బాణసంచు.
బిఱబిఱ. రూ. బిరబిర.
బిఱాన } ద్ర.క్రి. విణ అతిశీఘ్రముగా,
బిఱీన } ఝుటితిత్యర్థకము
బిఱీలున }
బిఱుబిఱ్ఱు తాలు మొదలగువాని పగుట యందగు ధ్వన్యనుకరణము
బిఱుసు. కాఠిన్యము. బ. బిఱుసుఁగ్రోవి విణ. కఠి ము.
బిఱ్ఱు బిగువు; దృఢము.
బిఱ్ఱుబిగియు. అ.క్రి. మిక్కిలిబిగిసికొను.

బిఱ్ఱు. వేగము; తడిక బిగువుగా నిలుచుటకై దారముగట్టి ఈడ్చి అనించెడు కొయ్య; ఉద్ధతి. అ.క్రి. బిగుసగు. విణ. ఉద్ధతము; దృఢము.
బిలకము. సం. పల్లిక. [శ్రవణము.
బిలము. సం. రంధ్రము; గుహ; ఉచ్చై
బిలమెట్లు. బ. ఒకతరహా చెప్పులు.
బిలిబిలి. ముద్దుముద్దు.
బిలుకుమార్చు. స.క్రి చంపు.
బిలుకురు. ఉడ్డుగుడుచు.
బిలువము. బిల్వముు.
బిలేశయ సం. ఉడుము; ఏదుపంది.
బిలేశయము సం. ముంగిస; పాము; ఎలుక.
బిల్కుమార్పు. హింస.
బిల్కాత్. హిం. మొత్తమునిచ్చు గుత్త.
బిల్ల. పలుచని గుండ్రని వస్తువు; గుండ్రని తిలకడ; ఖండము; నీచజాతివారి కర్ణ భూషావిశేషము; (సూర్య చంద్రుల) బింబము; కపిలెరాట్నము; టార్చుపని వాఁడు దిండున కంటించెడు చక్రము; మెడ మొదలగుచోట్లయందుగుండ్రముగా లేచెడు నెత్తురుగడ్డ. విణ. గుండ్రనిది.
బిల్లకట్టు. అ.క్రి. మెడ మొదలగుచోట్ల యందు నెత్తురుగడ్డకట్టు.
బిల్లకట్టులు. బ. తములపాకుల సుడెలకు క్రిందనుమీఁదనుసంతనచేసికట్టెడుకట్టలు
బిల్లగోళ్ళు బ. బాలక్రీడావిశేషము.
బిల్లచెప్పులు. బ. తోలుబిల్లల కుచ్చులమర్చిన చెప్పులు.
బిల్లవాలు. చక్రాయుధము.
బిల్లి—క. సూర్యచంద్రుల బింబము.
బిల్లు. కాసనము.
బిల్వపత్తిరి } మి. బిల్వదళము.
బిల్వపత్రి }
బిల్వబిద్దెము. బాలక్రీడావిశేషము.
బిల్వము. సం. మారేడుపండు; మారేడు; పలమెత్తు.
బిస. యంత్రపు కీలు; యంత్రము; పీతపు మాక్రింది యగభాగము.
బిసకంఠిక. సం. చిన్న పెంటికొక్కెర; పెంటికొక్కెర.
బిసజము. సం. పద్మము.

బిసప్రసూనము. సం. పద్మము.
బిసబిస. వేగము. [తీఁగ
బిసము. సం. తామరతూఁడు; తామర
బిసరుహము. సం. పద్మము.
బిసాతు. హిం. శక్తి; బలము.
బిసి. తడికను కట్టెడి బిట్టు.
బిసిని. సం తామరతీఁగ; తామరకొలను; తామరతంపర.
బిసిబిసి. విశే. లగువుబిగువుగలది.
బిసివోవు. అ.క్రి. పట్టువదలు.
బిస్త. నరకము.
బిస్తము. సం. కర్ష మెత్తుబంగారు, మాడ.
బిస్తి. హిం. నీళ్ళు తెచ్చెడి తోలు సంచి.
బిస్సు. వేగమునందగు అనుకరణము.
బిళ్ళ బిల్ల, పలుచని గుండ్రని వస్తువు.
బిళ్ళకట్టు. బ బిల్లకట్టులు.
బిళ్ళకుడుములు. బ. మోదకవిశేషములు, బిళ్ళలుగానుండెడి కుడుములు.
బిళ్ళదున్న. ఋశ్యమృగము.
బిళ్ళు. సోద్రకము†.

## బీ

బీఁట. పగులు.
బీఁటగిలు(ల్లు) } అ. క్రి. పగులువాఱు, భేదిల్లు.
బీఁటలువాఱు
బీఁటలువోవు
బీఁటిక. పగులు, భూమి మొ॥ పగులుట.
బీకము. ఊఁదెడు వాద్యవిశేషము.
బీకర. బీఱు†.
బీగము. తలుపు మొదలగువానికి వేసెడు తాళము; తాళపు చెవి.
బీజకోశము సం. తామరదుద్దు.
బీజపూరము. సం. మాదీఫలము†.
బీజము. సం. విత్తు, విత్తు; నిర్మూట; వృషణము; రేతస్సు; కారణము; బలము.
బీజాకృతము. సం. విశే. ఘత్తి దున్నిన పొలము. [పుట్టినవాఁడు.
బీజ్యుఁడు. సం. విశే. గొప్పవంశమునందు
బీటివేలం. చిరకాలమునుండి దున్నక విడిచిన పొలము.
బీటినరులు. బ. ధాన్యవిశేషము.

బీడు. దున్నని భూమి; మెట్టయైనయినుము. విశే. నికృష్టము.
బీతు. భయము.
బీతుకొను. అ. క్రి. భయపడు.
బీతుకొలుపు. ప్రే. భయపెట్టు.
బీద. విశే. భయము నొందినది; అకించనుఁడు; దరిద్రుఁడు; దరిద్రురాలు.
బీదతనము. దారిద్ర్యము.
బీదలపెనుబాద. వాయువు.
బీదవాఁడు విశే. దరిద్రుఁడు.
బీభత్సము. సం. ఒక రసము. విశే. వికృతము; రోఁతగలది; నిందితము; క్రూరము; పాపము గలది.
బీభత్సుడు } సం. వివ్వచ్చుఁడు, అర్జునుఁడు.
బీభత్సువు
బీమా. హిం. కొంతద్రవ్యము నిచ్చుట కొడఁబడు ఒక పద్ధతి, ఇన్సూరెన్సు.
బీర బీఱు†.
బీరగాఁడు వీర్యవంతుఁడు; బలశాలి.
బీరనరము. పీతనాడి
బీరము. వీరరసము; వీర్యము; గర్వము.
బీరాఁజు. స.క్రి. తుడిచి కుప్పవేయు.
బీరిఁగు. ఇం. విశే. నటుపెద్ద.
బీరిపెము. కృపణము.
బీరు. ఇం. ఒక విధమైన సారాయి.
బీరువ. అంతస్తుఅంతస్తుగా అడ్డపలకలమర్చిన నిలువుపెట్టె.
బీఱు. ఒక చెట్టు; ఒక తీఁగె. విశే. పెద్ద, అతిశయమైనది.
బీఱు. విశే. వ్యర్థము.
బీఱువడు } అ. క్రి. వ్యర్థమగు; బలహీనమగు; భంగపడు.
బీఱువాఱు
బీఱువోవు

## బు

బుంగ. చిన్నమూతి గల కుండ; తాటాకులతో అల్లిన పండ్లు మొ॥ కట్టెడు చిన్నబుట్ట; కంట్లములో సగము.
బుంగనామము. నడుమఎడము లేక తీర్చిన తిరుమణి
బుంద్రము. గుద్దలికాలు.

బుక్క. పిష్టాతకము, వస్త్రములకు వాసన గట్టెడి గందవొడి.
బుక్కనము. సం. కుక్కయొక్క మొఱుగు
బుక్కము. సం. శ్రౌతమునందు ప్రసిద్ధమైన మాంసము. [బుక్క.
బుక్కా. పెండ్లిండ్లలోఁ జల్లుకొనునది;
బుక్కాపకీరు. హిం. నిరుపేద.
బుక్కాము. పుక్కాడి; బుక్క.
బుక్కావాఁడు కుంకుమము గందవొడి మొ॥ యమ్మువాఁడు.
బుక్కు. ఇం. పుస్తకము.
బుగడ. ఆఁడువారు కొనచెవిని ధరించెడి భూషావిశేషము. [ధ్వన్యనుకరణము.
బుగబుగ. బుగులుకొనుటయందగు
బుగులు. గుబులు.
బుగులుకొను. అ. క్రి. గుబులుకొను; చిప్పిలు; విజృంభించు; వ్యాపించు.
బుగులుపుచ్చు. క్రి. బయలుపఱచు.
బుగులుపోవు. అ. క్రి. బయలుపడు; ప్రకాశితమగు. [ధ్వన్యనుకరణము.
బుగులుబుగులు. క్రక్కుటయందగు
బుగ్గ. తాలువు, చెక్కిలి; బుద్బుదము, నీటిబుడ్డ; పర్వతాదులయందుండి సంతతధారగా పైకుబికి వచ్చెడు నీరు.
బుగ్గి. బూడిద; ధూళి; మన్ను.
బుచ్చి. విణ. అల్పము, చిన్న.
బుచ్చిగాఁడు. విణ. చిన్నవాఁడు.
బుచ్చివాఱు. అ.క్రి. చిన్నపోవు.
బుజ. కుండలీకరణము, సున్న; భుజము.
బుజపత్తిరి. భూర్జపత్రము†. రూ. బుజపత్రి.
బుజము. భుజము. [యుఁడు.
బుజముపుట్టువు. బాహుజుఁడు; క్షత్రి
బుజ్జగము. బుజ్జగింత.
బుజ్జగించు. స.క్రి. ఉపలాలించు, ఓదార్చు.
బుజ్జగింత, బుజ్జగింపు } ఉపలాలనము; బుజ్జగించుట; సాంత్వనము.
బుజ్జగింపుమాట. సాంత్వనవాక్కు.
బుజ్జవము. బుజ్జగింత.
బుటా. హిం. వస్త్రములమీఁద నేయుపూవు
బుటుకు, బుటుక్కు } మునుఁగుటయందగు ధ్వన్యనుకరణము.

బుట్ట, బుట్టిక } నారలతోఁగాని వెదురుబద్దలతోఁగాని, తాటాకులు మొదలగువానితోఁగాని అల్లినది.
బుట్రేవు. గుడ్లగూబ
బుడక. స్నానము.
బుడకోడి. నీరుకోడి.
బుడగ బుగ్గ; బుద్బుదము.
బుడబుడ. చెంబు మునుఁగుట నీళ్ళనుండి వెడలుట మొదలగువానియందగుధ్వన్యనుకరణము. [బ. వా. వ్రీహిభేదము.
బుడమ. ఒకదోస, మృగోర్వారువు†.
బుడము. మొదలు.
బుడికిస్సు. బాలక్రీడావిశేషము.
బుడిగ. ఎద్దుమీఁది రొకవై పుసిద్ద; పిడత. రూ. బుడిగె.
బుడిగి. విణ. పొట్టి.
బుడిపి. పోటుచేత దేహమునందు ఉబ్బుగా లేచెడు బొప్పి; చెఱకు మొదలగువానికణుపు; ప్రాణియందలిముడి; బుడ్డి
బుడిబుడి. తొట్రుపాటు. విణ. అల్పము.
బుడిబుడుక్కు. ఉడుకు.
బుడిపడు. అ క్రి. తొట్రుపడు.
బుడుక. మునుక.
బుడుకు. భక్ష్యవిశేషము.
బుడుగు. విణ. పొట్టి.
బుడుత-డు. బిడ్డ; బాలుఁడు. విణ. పొట్టి.
బుడుతనెలతాల్పు. ఖండేందుశిఖుఁడు, శివుఁడు.
బుడుబుడుక్క. డుబుడక్క. [వాఁడు.
బుడుబుడుక్కలవాఁడు. డుబుడక్క
బుడుమలు. వ్రీహివిశేషము.
బుడ్డ. కురండము, అండవృద్ధి; నీరుబుగ్గ.
బుడ్డకాఁకర. ఒకకాఁకర†. [కోరాడు.
బుడ్డగించు. అ. క్రి. పంది ముట్టెతో
బుడ్డగింపు. బుడ్డగించుట.
బుడ్డపక్కె. మత్స్య విశేషము.
బుడ్డపిడుఁదు. పశువులకు పట్టెడు ఒక దినుసు పిడుఁదు.
బుడ్డబుడుసర. ఓషధీ విశేషము.
బుడ్డవాఁడు. విణ. అండవృద్ధిగలవాఁడు.
బుడ్డి-గ. చిన్నమూతిగల నిడుపాటి కాచపాత్ర విశేషము; చిన్నమూతి కుండ

బుడ్డిచెంబు చిన్న చెంబు.
బుడ్డితపేల. చిన్న తపేల.
బుడ్డిపిడత. చిన్న పిడత.
బుడ్డిముంత. చిన్న ముంత
బుడ్పి. రూ. బుడిపి.
బుత్త. ఆఁడుగుఱి.
బుత్తి భుక్తి, భోగము.
బుదువారము. వా. బుధవారము.
బుదుఁడు. బుధగ్రహము.
బుదువారము. బుధవారము ?
బుద్ది బుద్ధి, తెలివి.
బుద్దిమెకము. నక్క.
బుద్ధము. సం. విణ. తెలియఁబడినది; జ్ఞాన స్వరూపము.
బుద్ధి. సం. అంతఃకరణ వృత్తులు నాలుగింటిలో రెండవది. (పండ, మేధ, చార్వి, గృహీతి, ధౌతి, చత్వారి అని యిది ఆఱు విధములు గలది.)
బుద్ధిగుణములు. సం. బ. శుశ్రూష శ్రవణము శ్రవణము గ్రహణము ధారణము ఊహము అపోహము అర్థవిజ్ఞానము తత్త్వజ్ఞానము అని యెనిమిది.
బుద్ధిమంతుఁడు. సం. విణ. బుద్ధిగల పురు[షుఁడు.
బుద్ధిమతి. సం. బుద్ధిమంతురాలు.
బుద్ధుఁడు. సం. బుద్ధదేవుఁడు; విద్వాంసుడు. విణ. తెలియఁబడినవాఁడు
బుద్బుదము. సం. బుడగ; ఒక గర్భావస్థ.
బుధప్రకాశము. (బుధునకు మిక్కిలి ప్రకాశము గలిగిన జగము చీఁకటి యగును) మరల కనపడకపోవుట.
బుధప్రియము. సం. మరకతరత్నము.
బుధవారము. సం. ఒక వారము.
బుధితము. సం. విణ. తెలియఁబడినది.
బుధుఁడు. సం. బుధగ్రహము; పండితుఁడు; దేవత.
బుధ్నము. సం. చెట్టు వేరు; ఊడ.
బుధ్నుఁడు. సం. శివుఁడు.
బుబ్బుదము బుద్బుదము.
బుభుక్ష. సం. ఆఁకలి, భుజింప నిచ్ఛ.
బుభుక్షితుఁడు, బుభుక్షుకుఁడు } సం. విణ. ఆఁకలిగొన్న వాఁడు. రూ. బుభుక్షువు.
బుభుత్స సం. తెలియఁగోరిక.
బుమోజా. శర్కరాభేదము.
బుయ్యి. ఆఁడుగుఱి.
బుయ్యారము. చెఱసాల.
బురక. విణ వామనుఁడు; పొట్టిది
బురకఁడు. పుత్రుఁడు.
బురకా. హిం. గవిసెన; ముసుఁగు.
బురజలు. బ. మువ్వలు, చిఱుగజ్జియలు.
బురడా అసత్యము.
బురణించు. తిరస్కరించు ?
బురద. అడుసు.
బురదకమ్మి. కదపక్రిందికమ్మి.
బురదగుంట. గేదెలు మొ॥ పొర్లు బాడి గుంట.
బురదదుక్కి ఊడ్చుటకు సిద్ధము చేసిన [పొలము.
బురదపాము. నీరుపాము.
బురబుర. మజ్జిగ మొదలగునవి పులియు నపుడు శరీరమందు దెబ్బతగులునప్పుడు కలిగెడుపొంగు; పొంగుటయందగు అను కరణము.
బురమా. పిడిసాన.?
బురికి. వామనుఁడ.
బురుంజా. బురుజా.
బురుక. బిడ్డ. విణ. వామనము, పొట్టిది; గుజ్జుమంతల యొందుండెడు తుగాయి.?
బురుకఁడు. బిడ్డఁడు, కేఁటకుక్క. విణ. పొట్టివాఁడు; చిన్నపిల్లవాఁడు.
బురుజా. హిం. సాలావయవము, కోట గోడయందుండు దిబ్బ. బ. మూల కొత్తళములు.
బురుడా. అసత్యవచనము. రూ బురుడు.
బురుడుఁడు. సం. మేదరవాఁడు.
బురుద పంకము?
బురుమా. బరమా.
బురుసా. ఎఱ్ఱపట్టు; పట్టు.
బురుసు. ఇం. వెండ్రుకలకుంచె.
బుఱటకొమ్ము. చిమ్మనగ్రోవి
బుఱ్ఱ. కొబ్బెరకాయ మొదలైన వాని గుల్ల; ఎండిన సొరకాయ; షీణె మొదలగువానికాయ; పాములవాని నాగసరము; తలపుఱ్ఱె. విణ. పెద్ద.
బుఱ్ఱకత్తి. చెట్లకొమ్మలు నఱకెడు మోట [కత్తి

బుఱ్ఱకాయ. సొరకాయ కమండలువు
బుఱ్ఱకొమ్ము. చిమ్మనగ్రోవి.
బుఱ్ఱగుంజు. డొక్కబుఱ్ఱలోని కొబ్బరి.
బుఱ్ఱటకొమ్ము. చిమ్మనగ్రోవి.
బుఱ్ఱజింక. బుఱ్ఱముక్కు గల జింక.
బుఱ్ఱతలము. బుఱ్ఱయేఁతము.
బుఱ్ఱపిట్ట. పారావత విశేషము.
బుఱ్ఱబాడిన త్రాళ్లు చెక్కుడు బాడిస.
బుఱ్ఱముక్కు. పెద్దరంధ్రములు గలముక్కు
బుఱ్ఱముక్కువాఁడు. విణ. ఖురణసుఁడు.
బుఱ్ఱి. తలపిఁగూఁపు. [కరణము.
బుఱ్ఱు. పక్షి ఎగురుట యందగు ధ్వన్యను
బులాకి. హిం. నాసాభరణము, ముక్కు
క్రింద నుంచుకొను ఆభరణ విశేషము.
బులియు. అ. క్రి. సుఖించు.
బులుపు: సుఖము; విలాసము, వేడుక.
బుల్ల. మగబుజె.
బువి. భువి, నేల.
బువ్వ. అన్నము.
బువ్వకుడుపు. అన్న'ప్రాశనము.
బువ్వము— బంతి వివాహమున నాలుగవనాటి రాత్రి బంధువులయిన మగవారు ఆఁడువారు అందఱును ఒకటిగా కూర్చుండి వేడుకగా భుజించుట.
బుసము. సం. బుసము.
బుస. పాము మొదలైనవాని ఫూత్కారము; నిశ్శ్వాసము [కొట్టు; నిట్టూర్చు
బుసకొట్టు. అ.క్రి. పాము మొ॥ బుస
బుసకొట్టుపుట్టువు సర్పము.
బుసబుస. నీళ్ళుపొంగుట మొదలగువాని యందగు ధ్వన్యనుకరణము.
బుసబుసలాడు. అ.క్రి బుసకొట్టు.
బుసము. సం. ఉముక; పెసర మినుము మున్నగువాని కాఁద పొట్టు పొల్లు మొ॥; మీఁగడతీసిన పెరుగు;[?] పిడక.[?] రూ. బూసము.
బుసి. నిగులు; ధాన్యముమీఁది పొట్టు.
బుసిపోవు. అ.క్రి. చెడు; భంగపడు.
బుసుకుజొన్న. ఒకదినుసుజొన్న†.
బుస్తము. సం. వేఁచినమాంసము; పనస మున్నగు పండ్ల చెత్త.
బుస్సు. పాము మొ॥ బుసకొట్టుటయందగు ధ్వన్యనుకరణము.

## బూ

బూంది. ఒకదినుసు తినుబండము.
బూఁచెము. పిశాచము.[?]
బూఁజు. ఎండసోఁకమిచే తడివస్తువుల మీఁదఁగలుగు కొంచెముమాసిన తెలుపు.
బూఁజుగులు. అయిరేని.
బూఁజుపట్టు. అ.క్రి. బూఁజుగలదియగు.
బూఁదు. బూఁజు.
బూఁదుపారు. అ.క్రి. బూఁజుపట్టు.
బూక. విణ. బూటకము, మాయ.
బూగర. తమిఁదలు మొదలగు ధాన్యముల మీఁదిపొట్టు; ఇండ్లవాసములకుఁబట్టెడు బూజి.
బూగరమండె. నూర్చిన వరి రాశి.
బూగరరాశి. మి. నూర్చిన జొన్నల రాశి.
బూచి. భూతము. [కియ్యఁబడిన పేరు.
బూచిగాఁడు. బూచివలెనుండుటచేతుక్క
బూచివాఁడు. బూచి.
బూచికన్నులకచ్చె. బాలక్రీడావిశేషము.
బూచెము. భూతము.[?]
బూచేలయొకిమీఁదు } భూతేశుఁడు,
బూచేలఱేఁడు } శివుఁడు.
బూటకము. మాయ; వంచన; అబద్ధోక్తి.
బూటకీఁడు } విణ. మాయావి; వంచ
బూటకుఁడు } కుఁడు.
బూడిద. భస్మము; గోమయ భస్మము; పిడక కచ్చికల భస్మము.
బూడిదగుమ్మడి. పెండ్లిగుమ్మడి†.
బూడిదపండు. విభూతియుండ.
బూడిదపన్ను. శ్మశానమునందు శవమును కాల్చుటకై యిచ్చెడుపన్ను.
బూడిదె. బూడిద, విభూతి.
బూడ్ద. బూడిద.
బూడ్డి. బూడిద.[?]
బూతనాదుఁడు. భూతేశుఁడు, శివుఁడు; కుక్కుకీయఁబడిన పేరు.
బూతపిల్లి. పూతిక.
బూతము. భూతము, పిశాచము; ప్రాణి.

బూతాటము. బూతులాడుట.
బూతి. బూది; తిండి.
బూతు. పలువమాట; పలువతిట్టు; పలువ తిట్టు తిట్టువాఁడు.
బూతులు బ. స్తుతి పాఠకులు.
బూద. సాలకుంద.
బూది. భూతి, బూడిద.
బూదిచఱచు. అ.క్రి. బూజుపట్టు.
బూదె. చతుర్దశితిథి; శివరాత్రి.
బూబు. హిం. తురకస్త్రీ
బూమి. భూమి. [కపటము.
బూమియ. మాఱువేషము; మాయ; వంచన,
బూమె. బూమియ; అబద్ధోక్తి.
బూమెకత్తియ } విణ. బూమెలుగలది.
బూమెకత్తె }
బూమెకాఁడు. విణ బూమెలుకలవాఁడు.
బూమెలాఁడి. విణ. బూమెకత్తె.
బూమెలాఁడు విణ బూమెకాఁడు
బూర. వాద్యవిశేషము. విణ. స్థూలము.
బూరఁడు. విణ. విజృంభించినవాఁడు.
బూరకాలివాఁడు. విణ. ఏనుఁగుకాలివాఁడు
బూరకాలు. ఏనుఁగుకాలు.
బూరగ. నాగసరమునకు సుతియిచ్చెడు వాద్యవిశేషము; తార.
బూరగడ్డి. తృణవిశేషము.
బూరగొమ్ము. శృంగము, కొమ్ము వలె వంకరగా నుండు వాద్య విశేషము; శంఖము. [కృష్ణుఁడు.
బూరగొమ్ముతుపాసి. శంఖి, విష్ణువు,
బూరట. ఉల్బణము.
బూరటించు. ప్రే. బూరటిల్లఁజేయు.
బూరటిలు(ల్లు). అ. క్రి. ఉబ్బు; నిండు.
బూరదిప్పకాయ. భక్ష్యవిశేషము.
బూరా. బూర.
బూరియ. బూరె.
బూరుగ. బూర. వా. బూరుగు†
బూరుగు. శాల్మలి†.
బూరుగుదీవి. శాల్మలద్వీపము.
బూరుగుదూది. శాల్మలీతూలము.
బూరువు. బూరుగు†.
బూరె. భక్ష్యవిశేషము.
బూరెలమూఁకుడు. బుజీషము, పిండి వంటలు వండుటకు ఉపయుక్తమగు లోహపాత్ర విశేషము. రూ. బూర్లె మూఁకుడు.
బూర్నీసు. గ్రా. మెత్తని కంబళి.
బూల. శేత త్రాటిమానిలోని పేడు; నిస్సారము.
బూలి. విణ. నిస్సారమైనది.
బూసము. సం. బుసము. [పట్టు.
బూసి. ఇండ్ల వాసములకు పట్టెడు పాచి

## బృ

బృంద. సం. తులసి†; రాధాదేవి.
బృందము సం. సమూహము.
బృందారకుఁడు. సం. దేవత. విణ. సుందరుఁడు; శ్రేష్ఠుఁడు.
బృందావనము. సం. తులసీవనము; శ్రీవైష్ణవ క్షేత్రవిశేషము, రాధాకృష్ణుల క్రీడా భూమి; గోలోకమండలి పరమధామము. [మయినది.
బృందిష్ఠము. సం. విణ మిక్కిలి మనోజ్ఞ
బృంహితము. సం. గీఁక, ఏనుఁగు ఘీంకారము.
బృసి. సం వ్రతుల ఆసనము. రూ. బృషి.
బృహతి సం. వాఁకుడు†; ములక†; ఒక ఛందస్సు; ఉత్తరీయము; విశ్వావసుని వీణ. విణ గొప్పది.
బృహతిక. సం. ఉత్తరీయము; బృహతి.
బృహత్కుక్షి. సం. విణ. పెద్ద కడుపు వాఁడు. [బ్రహ్మము.
బృహత్తు. వా. బుద్ధ. సం. విణ గొప్పది;
బృహత్ఫలువు సం. పెద్దవరగోఁగ†
బృహదేల సం ఏల, పెద్దయేలకి†
బృహద్బీజము. సం. అండవృద్ధి; అంబాళము†.
బృహద్భానువు(ఁడు). సం. అగ్ని.
బృహద్రథుఁడు. సం ఇంద్రుఁడు.
బృహన్నల. సం. అజ్ఞాతవాసములోనున్న అర్జునుని మాఱుపేరు. రూ. బృహన్నలుఁడు.
బృహన్నలము. సం. పెద్దకిక్కస†.
బృహన్మరిచము. సం. మిరెపకాయ

బృహస్పతి. సం. దేవ గురువు.
బృహస్పతివారము. సం. గురువారము.

## బె

బెంగ. మనోవ్యథ; విరహవ్యథ; కూఁత.
బెంచి. ఇం. బల్ల.
బెండ. గోజిహ్వ, ఎద్దునాలికె చెట్టు.
బెండగిల్లు అ.క్రి పెల్లగిల్లు, ప్రయాణమగు.
బెండు. బెలుగు† విశ. నిస్సారము.
బెండుపలుకు. సారములేని మాట.
బెండుమానిసి. బలహీనుఁడైన మనుష్యుఁడు.
బెండువడు. అ క్రి. బలహీనతనొందు.
బెందడి. అడుసు; కంకరి.
బెకబెకలాడు. అ క్రి. కప్పలు కూయు.
బెక్కణ. పెరవణి.
బెక్కొట్టు. అ.క్రి. వాపోవు.
బెగడు. భయము. అ.క్రి భయపడు.
బెగడువడు అ.క్రి. భయపడు. ప్రే. బెగడు పఱచు.
బెగద. సిస్తు.
బెగ్గడిలు(ల్లు). అ క్రి. భయపడు.
బెగ్గడు. అ.క్రి. భయపడు.
బెగ్గలము. విహ్వలత; భయము.
బెగ్గలించు. అ.క్రి విహ్వలించు; భయపడు
బెగ్గలికము. భయము.
బెగ్గిలు. రూ. బెగ్గిల్లు.
బెగ్గిలుట. భయము.
బెగ్గిల్లు. అ క్రి. భయపడు; చింతించు; చలించు; చెదరు; విహ్వలించు.
బెగ్గురము, బెగ్గురు } సారసపక్షి.
బెగ్గోడి. ఒకజాతికోడి.
బెజ్జము. రంధ్రము.
బెట్ట. విశ. తీక్ష్ణము, వేంద్రము.
బెట్టించు. స.క్రి. నిర్బంధమునుండి మరలించు; తోలు; చిమ్ము.
బెట్టిదము. ఉద్ధతి; క్రౌర్యము. విశ. ఉద్ధతము; క్రూరము; కఠినము; దుస్సహము. బ. నిష్ఠురవచనము. [కఠినుఁడు.
బెట్టిదుఁడు. విశ. ఉద్ధతుఁడు; క్రూరుడు;
బెట్టిదురాలు. విశ. బెట్టిదముగలది.
బెట్టు. గౌరవము; ఉద్ధతి; అతిశయము. విశ. ఉద్ధతుఁడు. క్రి.విశ. అత్యంతము; గట్టిగా; దృఢముగా.
బెడఁకు. రూ. బెణఁకు.
బెడఁగారు. అ.క్రి. అందగించు.
బెడఁగు. అందము; ఒప్పు; విలాసము. అ క్రి. అందగించు. విశ అధికము; మనోజ్ఞము.
బెడఁద. బాధ; ఆపద; కీడు.
బెడక. గోనె, ధాన్యపుబస్తా.
బెడద. భక్ష్యవిశేషము.
బె[illegible]గ. సిస్తు.
బెడిదము. భయంకరత; కాఠిన్యము. విశ. భయంకరము; అధికము; కఠినము. బ. పరుషవచనము. [నుఁడు; క్రూరుఁడు.
బెడిదుఁడు. విశ. భయంకరుఁడు; కఠి
బెడిదురాలు. విశ. బెడిదముగలది. [మగు.
బెడియు. అ.క్రి. తప్పు; (కార్యము) వికల
బెడ్డ. వా. మంటిగడ్డ.
బెణఁకు. చలనము; తొలఁగుడు; విలాసము. అ క్రి. చలించు; తొలఁగు. [నవి ?
బెణుగులు. బ. పందిరికి అడ్డముగా వేయు
బెత్త. రూ. బెత్తిలి.
బెత్తము. వేత్రము, పేము†; వేత్రము.
బెత్తికలు. ఎండి లేచిన మట్టిపెళ్ళలు.
బెత్తిలి తర్జని మొదలైన నాలుగు వ్రేళ్ళ అడ్డకొలత.
బెత్తు బెత్తిక; గౌరవము; బెత్తము.
బెత్తెఁడు. బెత్తిలిప్రమాణము. [శాసనము.
బెదరింపు. బెదరించుట, జడిపించుట,
బెదరు. భయము. అ.క్రి. భయపడు.
బెదరుపడు. అ. క్రి భయపడు.
బెదరుపోతు. విశ. భయశీలుఁడు; భయశీలురాలు.
బెబ్బులి. వ్యాఘ్రము; చందమామ. [పిట్ట.
బెబ్బులుఁగు. దార్వాఘాటము, వడ్రంగి
బెరడు రూ. బరడు.
బెరయు. అ. క్రి. కలుగు; వ్యాపించు; చేరు. స.క్రి. పొందు.
బెరసు. విశ. క్రూరము; ముతక.
బెరికి. కొఱఁత, న్యూనత.

బెరుకు. భేదము; ప్రయోజనము.
బెఱిక. ధాన్యపుగోనె.
బెలంచి. అ.ప్ర. పక్షి విశేషము.
బెలము. బిలము, బొక్క.
బెలయు. అ.క్రి. వ్యాపించు. [సారా.
బెల్లపుసారా. చెఱకు పానకము వండిన
బెల్లము గుడము, చెఱకుపాలు కాఁచఁగా నైన ముద్ద; మగగుటి.
బెల్లి విణ. వంచకము; వంచకుఁడు, వంచకురాలు.
బెల్లించు. స.క్రి. వంచించు.
బెల్లింపు. వంచనము. [మాట.
బెల్లింపుమాట. ఇచ్చకపుమాట; బుజ్జగింపు
బెసుకు. అ.క్రి బెడియు.
బెస్త. బోయీ, చేఁపలను పట్టియు పల్లకి మొదలగువానిని మోసికొనియు జీవించెడు ఒక జాతివాఁడు.
బెస్తవాఁడు. బోయీ.
బెహారము. వాణిజ్యము, వ్యాపారము.
బెహారి. వణిజుఁడు, వ్యాపారి.
బెళఁకు మిఱుమిట్లుగొలుపు కాంతి; చలనము. అ.క్రి చలించు; ఒరయు.
బెళఁగు. రూ. బెదఁగు.
బెళగు. అ క్రి తోము.
బెళగువ్వ } పక్షివిశేషము.
బెళవ }
బెళుకు. బెళఁకు; తళతళమను ప్రకాశము అ.క్రి. తళతళమని ప్రకాశించు.

## బే

బే. రూ. అంబే. హిం. విణ. విరుద్ధము.
బేఁటు. ఎండిన యడుసు మొదలగువాని పెల్ల; కొండ మొదలగువాని యందలి చీలిక.
బేగడ. అభ్రకము.
బేగి క్రి. విణ. వేగముగ.
బేజరూరు. హిం. విణ. అనావశ్యకము.
బేజారు. హిం. అలమిక.
బేటము. అనురాగము, వలపు. [పప్పు
బేడ పరకరూపాయి బ. కాయధాన్యముల
బేసికంటి. త్రినేత్రుఁడు, శివుఁడు.
బేడిగ. పన్ను.
బేడిజెము. మాయ, టక్కు.
బేడిదము విణ. బెడిదము.
బేడిస శకులము అను మత్స్యము; శఫరి.
బేడౌలు హిం. విణ. వికారమైన.
బేతాళము. సం. ఒకభూతము; భూతావిష్టమైన శవము.
బేతాళుఁడు. సం. శివుని ఒక ద్వారపాలకుడు; ఒక భైరవుఁడు, శివగణాధ్యక్షుడు.
బేది. విరేచనము, పాచనము.
బేనారసు హిం. విణ హక్కుదారులేని.
బేపరవా. హిం. విణ. లక్ష్యములేని.
బేమరమ్మతు హిం. విణ శిథిలమైన.
బేరకత్తె. విణ. వ్యాపారిణి, బేరమాడునది. రూ. బేరకత్తియ [వాఁడు.
బేరకాఁడు. విణ వ్యాపారి, బేరమాడు
బేరజెము. కుత్సితపునడక బ. పరుషవచనము. విణ. ధూర్తుఁడు; కుత్సితుఁడు; కుత్సితురాలు.
బేరము. వాణిజ్యము, వర్తకవ్యాపారము; వెలకు వస్తువునిచ్చి కొలఁది నడుగుట సం. శరీరము; ప్రతిమ.
బేరి. వాద్యవిశేషము; వైశ్యుఁడు.
బేరీజు. హిం. రాజునకిచ్చుపన్నుమొత్తము; లెక్కవివరము.
బేరికోమటి. వా. కోమటిజాతిలో భేదము.
బేరుండము. గండభేరుండము.
బేల. విణ. మూఢుఁడు; మూఢురాలు.
బేలతనము. మౌఢ్యము
బేలరి విణ. మోసకాఁడు.
బేలాయఖు విణ. హిం. తగియుండని.
బేలు. మోసము.
బేలుకవి. మి వంచనసేయుకవి.
బేలుదనము. వంచన, మోసము.
బేలుపడు. అ. క్రి. మోసపోవు. రూ. బేల్పడు ప్రే. బేలుపఱచు. [పుచ్చు.
బేలుపోవు. అ. క్రి. బేలుపడు. ప్రే. బేలు
బేలువెట్టు. స. క్రి. మోసపుచ్చు
బేసము. వేషము; గుజ్జు, గుంజు.
బేసరి. నాసాభరణ విశేషము.
బేసి విణ విషమము, సరికానిది.
బేసికంటిమామ. హిమవంతుఁడు.

బేసికంటివేల్పు. త్రినేత్రుఁడు, శివుఁడు.
బేసికైదువజోదు. పంచశరుఁడు, మన్మథుఁడు.
బేస్తవారము. గురువారము.
బేహరము. వ్యాపారము.
బేహారి. వ్యాపారి. [వ్యవహారము.
భేహారము. వాణిజ్యము, వ్యాపారము,
బేహారి. వణిజుఁడు, వ్యాపారముచేత జీవించువాఁడు, వైశ్యుఁడు.

## బై

బైక. దోహదము, వేవిళ్లు.
బైజ. అజ్ఞానము.
బైట, ద్ర. బాహ్యమున.
బైడాలము. కోపము. సం. కపటము.
బైరవానము. ఉత్తరీయము.
బైరాగి. సం. విణ. విరాగి, వీతరాగుఁడు, సనకసనందనాది.
బైరి. శ్యేనభేదము. [పడు.
బైలగు. అ. క్రి. ప్రకాశితమగు, బయలు
బైలు. బయలు, బాహ్యము.
బైసణ. రూ. బయిసణ.
బైసి. భాగ్యము; గౌరవము; నియతి; మర్యాద; కీర్తి; పుట్టుపూర్వోత్తరము.
బైనుక. నియమము, ప్రతిజ్ఞ.

## బొ

బొంకణము. విబూదిపంచి.
బొంకప్ప. మత్స్యవిశేషము.
బొంకరి. విణ. అసత్యవాది.
బొంకి. రూ. బోఁకి. [బొంకఁజేయు.
బొంకించు. స. క్రి. మోసపుచ్చు. ప్రే.
బొంకు. అబద్ధము, అసత్యవచనము. విణ. అసత్యము. స. క్రి. అసత్యమాడు, అబద్ధమాడు.
బొంకులాఁడి. విణ. అసత్యములాడునది.
బొంకులాఁడు. విణ అసత్యములాడువాఁడు
బొంగ. జలప్రసరణ విశేషము; అల్పముఖభాండము. [రము. భ్రమరకము.?
బొంగరము. బాలురాడుకొను బొమ్మ
బొంగరాలు. భక్ష్యవిశేషము.
బొంగు ఎండినలావు బోలువెదురు.
బొంగువెదురు. కీచకము, గాలి సోఁకున మ్రోఁగెడు బోలు వెదురు†; బోలు వెదురు.
బొండ-కొయ్య. ద్రుపదము, తప్పుచేసినవారి కాలుచేతులకు తగిలించెడు దారుయంత్ర విశేషము. రూ. బొండ్రమాను.
బొండము / బొండలము / బొండాము — లేంకాయమీఁది బొనిక; నారికేళ ఫలము; పూగ ఫలము; పోఁకకాయ.
బొండిగ. తొడిమ.
బొందు. కంఠము. విణ. గుండ్రనైనది.
బొందుగ. కంఠనాళము.
బొందుమల్లె. గుండుమల్లె†.
బొందువ. కంఠనాళము.
బొండెము. కంచెకై అమర్చిన ముండ్లతడక.
బొండ్లము / బొండ్లాము / బొండ్లెము — బొండము.
బొంత. కంథ; చలికప్పుకును పఱపునకును ఉపయోగముగా దూదిమొదలగువానిని జేర్చి దట్టముగా కుట్టిన గంత. విణ. పెద్ద.
బొంతకత్తియ. కుంటెనకత్తె.
బొంతకాకి. మాలకాకి, ద్రోణకాకము.
బొంతజెముడు. ఒకదినుసుజెముడు†.
బొంతరఁటి. పెద్దకాయలుగల ఒకదినుసు అరఁటి†.
బొంతరాయి. శిలాభేదము.
బొంతు జొన్నలు మొదలగువాని గింజలయడుగుననుండు కుదురువంటి పొట్టు. బ. పొట్టతోనున్న జొన్నలు.?
బొంద. రంధ్రము; తాడు ఈఁదు వెంబడలగు చిన్నచెట్టు; కుప్పసస్యము; గర్తము, గుంట.
బొందఁడు. నా. చిన్నపిల్లవాఁడు.
బొందకోల. మల్లసాధనాయుధవిశేషము.
బొందడము. కవచము. [వాఁడు.
బొందడీడు. విణ కవచము ధరించిన
బొందపక్కె. మత్స్యవిశేషము.

బొందపువ్వు. తాటిమోవును పట్టియుండెడు నూఁగుపూవు.
బొందళము. కవచము.
బొంది. స్థూలదేహము, దేహము.
బొందియ. బంగారు.
బొందిలీలు. బ. బుందేల్ ఖండము నందలి ప్రజలు.
బొందివేఁట. కొఁజాలు మొదలగు గూళ్ళలో నుంచు పక్షులతో నాడెడు వేఁట.
బొందు. చొక్కాయమడివేసెడి సన్న నాడా; పువ్వుసరము; నూలిబొందు, తంతుసమూహము; గింజపట్టనివరి మొ॥
బొందుపోవు. అ. క్రి. వరిమొ॥ వెన్ను దీయ రొాగ్యము గాకపోవు.
బొందె. అరఁటి ఊఁచ.
బొంపిరి. అతిశయము; పూర్ణము.
బొంపిరిపోవు. అ క్రి. అతిశయించు.
బొక్క. నోరునిండ; నోరునిండిన పొడియగు తినుబండము; కన్నము; కలుగు; బిలము; కఱ్ఱమొదలగువాని రంధ్రము; శవమును పూడ్చెడు పల్లము; గర్తము.
బొక్కణము. విబూదిసంచి.
బొక్కనియ. (కఱ్ఱపు) బొక్కెన.
బొక్కబెరడు. సర్పభేదము.
బొక్కలాఁడు. సర్పము; కన్న గాఁడు.
బొక్కసము ధనాగారము, సప్తాంగములలో నొకటి, కోశము; భాండాగారము; మూట.
బొక్కి. విణ. పండ్లులేనిది; మాంసము లేనిది.
బొక్కిబొమ్మువాఁడు. విణ. గడులంఁడు.
బొక్కిస. వస్త్రములు పెట్టెడు పెట్టె.
బొక్కిసా. చిన్నమూట.
బొక్కు. నిండిననోరు. స క్రి. ఏదేని నోరు నిండ వేసికొని తిను.
బొక్కులాడు స క్రి. బొక్కు.
బొక్కెఁడు. నోటెఁడు.
బొక్కెన. నీరపిప్పలి†; గుఱ్ఱములకు దానా పెట్టెడి తోలుసంచి; నూతిలో నీళ్ళుచేదెడి లోహపాత్ర విశేషము; ఓడలో నీళ్లుదేవి పాఱఁబోయు తోలు సంచి.
బొడ మంచపుకోఁడు శిఖరము; గంద పట్టెమీఁది గుబ్బ; చెఱువుకట్ట మొదలగు వానియందు నీళ్లుదూఱి వచ్చెడు రంధ్రము; చనుమొన; బుగడ.
బొగడము. సొగటాలపాళి గడులు నడపెడు కాయ.
బొగడనరులు బ. ధాన్యవిశేషము.
బొగ్గు. ఇంగాలము, మండి చల్లారిన కట్టె తునుక.
బొచ్చె. కుండ మొదలగువాని పెంకు; తల పుర్రె; మత్స్యభేదము.
బొచ్చు. గొఱ్ఱె మొదలగువాని వెంట్రుకలు; కేశసమూహము.
బొచ్చుమెకము. భల్లూకము.
బొజేఁగు. విటుఁడు.
బొజ్జ. ఉదరము, కడుపు.
బొజ్జదేవర. లంబోదరుఁడు, వినాయకుడు
బొజ్జవాఁడు. విణ పెద్దకడుపువాఁడు, తుందిలుఁడు.
బొటనవ్రేలు, బొటమనవ్రేలు, బొటవ్రేలు } అంగుష్ఠము, పెద్దవ్రేలు
బొటిమ. మొటిమ, అవగండము.
బొట్ట. వెదురుబద్దలు మొదలగువానిచే అల్లిన గాదె.
బొట్టడి. దొర్లించెడు నల్లటాయి.
బొట్టనగోలలు. బ. బాలక్రీడా విశేషము.
బొట్టనవ్రేలు. బొటనవ్రేలు.
బొట్టము. గోఁచి.
బొట్టవ్రేలు. బొటనవ్రేలు.
బొట్టి బ్రాహ్మణశ్రేష్ఠ వాచకము.
బొట్టియ. బాణము మొదలగువాని చివర నెగ్గుఱుచెడు తామరమొగ్గవంటి ములికి; కొడుకు; కూఁతురు.
బొట్టియఁడు. కొడుకు.
బొట్టియకోల. దుపుదక్కవాఁడు శకునము చెప్పునపుడు చేతితోఁ బట్టుకొను చిన్న సన్నపు కఱ్ఱ.
బొట్టు తిలకము; అనుస్వారము; జలాది బిందువు; మంగళసూత్రమునందు గ్రుచ్చెడు స్వర్ణాభరణ విశేషము. బ. అట్లొట్లు.
బొట్టుగు. తిలకవృక్షము†.
బొట్టుదారము. బొట్టును గ్రుచ్చెడు మంగళసూత్రము.

బొట్టువు బుట్టగు†
బొట్ర. కొడుకు; కూఁతురు.
బొట్రేఁడు బాలుఁడు.
బొట్టకోల. తామర మొగ్గవంటి ములికిగల బాణవిశేషము. [వాచకము
బొట్లు. బ. బిందువులు, బ్రాహ్మణ శ్రేష్ఠ
బొడబొడ. కాఱుట మ్రోయుట యందగు ధ్వన్యనుకరణము.
బొడిగ బాలకుఁడు.
బొడిప. చెట్లయందలి బుడిపి.
బొడిమ పాకకొర్ర బీడ.
బొడియ. రెండు సిద్దెలకు వేసెడు పేట.
బొడ్డ. అత్తి†.
బొడ్డనబావి. వడుమకిల్ల నూయిగలకోనేఱు
బొడ్డనరము. హైరుగా మొలచు ఒకదినసు చిన్న చెట్టు. [గోడ
బొడ్డు నాభి, నూతిచుట్టు ఎత్తుగా పెట్టిన
బొడ్డుఁ(పేపిక. చుట్టు కల్లాము నడిమి చావడి [గంటగల గుఱ్ఱము
బొడ్డుగంటిహయము. మి. బొడ్డునందు
బొడ్డుపుడక. ఒకదినుసు మానికొఱుట్టు.
బొడ్డుబంటి విణ నాభిఘ్నము.
బొడ్డుపల్లె. వృత్తిఫషిషి†.
బొణిగ. సాకితొన్న చేతిసిద్దె. బ. పొట్టువీడి బద్దలగని కాయధాన్యము; బొంతువిడని జొన్నమొ|; ధాన్యవిశేషము; కొయ్యగంట. రూ. బొణిగ.
బొత్త. తామ్రాది పాత్రముల చిల్లి; రంధ్రము.?
బొత్తాను. ఇం. గుండి. రూ. బొత్తాము.
బొత్తి. మడత. [లంట; సర్వథా
బొత్తిగ. ద్ర.క్రి. విణ. అమూలము, మొద
బొత్తు. బాలతాళము ?
బొద. తృణవిశేషము.
బొది ఓడలు చేసెడు చోటు.
బొప్పి వృద్ధదారకము†; గడ్డిమోళ్ళు.
బొప్పెఁక. బరణిపురుగు.
బొద్దు. గోడలు మోపెలగువాని అంచుల యందేర్పఱచెడు తపవయవ విశేషము బ. హస్తాభరణవిశేషము.
బొద్దుకీటు. గోడ మీఁద బొద్దొఱచి పెట్టెడు కీటు.

బొనము. వెఱుఁగు
బొప్పఁడు. విణ మూఢుఁడు.
బొప్పాయి. ఒక ఫలవృక్షము.
బొప్పి. పోటుచేత దేహమునందు ఉబ్బుక లేచెడు బుడిపి. [పెద్ద అఱపు.
బొబ్బ. పొక్క; సింహనాదము; కేక,
బొబ్బట్టు. భక్ష్యవిశేషము.
బొబ్బమెకము. సింహము, కంఠీరవము,
బొబ్బర. చెట్టు బెరడు; రాజమాషము, సస్యవిశేషము. బ. ధాన్యవిశేషము, అల సందలు. [అఱచు.
బొబ్బరించు. అ.క్రి. బొబ్బవేయు; పెద్దగా
బొబ్బరింత. బొబ్బరించుట; సింహనాదము
బొబ్బలగొట్టు. విణ. భీతిగలవాఁడు.
బొబ్బలి. ఒకానొక చెట్టు.
బొబ్బాటము. బొబ్బరింత.
బొబ్బిడు. అ.క్రి. కేకపెట్టు.
బొబ్బిలికాయ పాదాంగుష్ఠాభరణము.?
బొబ్బెట్టు. బొబ్బరింత.
బొమ. రూ. బొమ్మ.
బొమముడి. భ్రూభంగము, కోపముచేత రెండు కనుబొమలు కదియుట.
బొమముడిపాటు. బొమముడిపడుట.
బొమముడివెట్టు. అ.క్రి. కోపలక్షణ మగపఱచు.
బొమిక. ఎముక. రూ. బొమికె.
బొమికము } కికీటము.
బొమిడిక-ము
బొమిడికము
బొమ్మ. బ్రహ్మ; భ్రూవు, కనుబొమ; పుత్తళిక; ప్రతిమ; బిరుదచిహ్నము; అవమానచిహ్నము. విణ. అల్పము.
బొమ్మంచు. ఎఱుపు. బ. ఎఱుపువన్నె వస్త్రము. విణ. ఎఱ్ఱనిగి.
బొమ్మఁడు. బ్రాహ్మణుఁడు.
బొమ్మచారి. మి. బ్రహ్మచారి.
బొమ్మచుక్క. రోహిణీనక్షత్రము; అభిజి న్నక్షత్రము.
బొమ్మజెముడు. సింహుండము†.
బొమ్మదాయ. మద్గురము, నేలనడఁగి యుండు మత్స్యము.

బొమ్మతండ్రి. విష్ణువు. [విశేషము.
బొమ్మపెండ్లిండ్లు. బ. బాలికా క్రీడా
బొమ్మముడి. బొమముడి.
బొమ్మమేడి. బ్రహ్మమేడి†.
బొమ్మర. భ్రాంతి.
బొమ్మరక్కసి. బ్రహ్మరాక్షసి.
బొమ్మరము. బొంగరము. బ. బాలక్రీడా విశేషము.
బొమ్మరవోవు. అ.క్రి. భ్రమించు.
బొమ్మరాకాసి. బ్రహ్మరాక్షసి; బ్రహ్మరాక్షసుఁడు.
బొమ్మరిక్క. రూ. బొమ్మచుక్క.
బొమ్మరిల్లు. బాలికలు బొమ్మలనుంచి ఆడుకొనెడు చిన్నయిల్లు.
బొమ్మఱాయి. శిలాభేదము;
బొమ్మలాట. పాంచాలికాక్రీడ; తోలుబొమ్మలనాడించెడు నాటకము.
బొమ్మసారి } బొమ్మాసారి } వటుఁడు; బ్రహ్మచారి.
బొమ్మికము } బొమ్మిడికము } బొమ్మిడీకము } కిరీటము.
బొరిగ. గడ్డిపెల్లగించెడు గుద్దలి.
బొరియ. కలుఁగు;కొబ్బరిబొండపుచెక్క.
బొరిలింగకాయ. భక్ష్యవిశేషము.
బొరుగులు } బొరువులు } బ. పేలగింజలు, ధానలు.
బొరుసు. కణిఁతి; అంబరీషము; వేఁపుడు చట్టి;సెనగపప్పు మొ॥ వేయించెడిమండ.
బొఱియ బిలము; పర్వతబిలము; చిన్న గొయ్యి; లోపలనీరింకిపోయి యెండిన కొబ్బరిబొండము.
బొఱియచూలి. వాల్మీకి.
బొజ్జ. బొజ్జకడుపు; కడుపు.
బొజ్జజిట్ట. పక్షివిశేషము.
బొజ్జవాఁడు. విణ. తుందిలుఁడు.
బొజ్జియ } బొజ్జె } బొజ్జెము.
బొల్లఁడు. బొల్లిగుఱ్ఱము. [వాఁడు; తెల్లనిది.
బొల్లి. శ్విత్రము, తెల్లనిపొడ. విణ. తెల్లని
బొల్లికోడి. జలకుక్కుటము.
బొల్లిగద్ద } బొల్లిగ్రద్ద } బొల్లినెమ్మొగముపిట్ట } కుందేందు ధవళుఁడు, గరుత్మంతుఁడు.
బొల్లిపూస. ఇంద్రవల్లి†.
బొల్లిబూసర. కర్ణస్ఫోటి†.
బొల్లిమోరమెకము. ఎలుఁగుబంటి.
బొల్లియావు. ముఖమందు తెలుపుగల యావు. [మాడు.
బొల్లు. అసత్యము, అనృతము, అసత్య
బొల్లులమారి. అసత్యవాది.
బొవుబొవు. శునకధ్వని. [ణము.
బొసబొస. వెడలుటయందగు ధ్వన్యనుకర
బొసిక. గుంకాయ మొదలగువాని పైతోలు. [తుందిలుఁడు.
బొసుక. విణ. బలిసినది; బలవంతుఁడు;
బొసుకు. లజ్జ.
బొళుకుబొళుకు. క్రక్కుట మొదలగు వానియందగు ధ్వన్యనుకరణము.
బొళ్ల. పొట్ల†.

# బో

బోండా. భక్ష్యవిశేషము.
బోఁకి. కుత్సితపాత్రము; జలగడుగుదోనె; కరోటివిశేషము; పెంకు.
బోఁకె. ఎముక. [బోఁటివాఁడు) అని.
బోఁటి. విణ. వంటి; వంటివాఁడు (నీ
బోఁడియ. స్త్రీ.
బోకాణము. కుం. బొక్కెన.?
బోగపుచేడియ. వేశ్య.
బోగమాట. బోగముదాని నృత్యము.
బోగము. భోగము; లంజెవెల; వెల
బోగముచాన } బోగముది } బోగములేమ } వేశ్య, వెలయాలు.
బోగి. సంక్రాంతి పండుగకు తొలిదినము. విణ. భోగముగలవాఁడు;భోగముగలది.
బోగిణి. ఒకతరహా గిన్నె.
బోగు. పూనిక.
బోగుబడి. విణ. దూఁబఱఁదిండి.
బోటి. విణ. స్త్రీ; చెలికత్తె; దూతి.

బోటికత్తియ. చెలికత్తె, దాసి. రూ. బోటికత్తె.
బోటితనము. జాణతనము.
బోటిఱాళ్ళు. బాలక్రీడావిశేషము.
బోటు. కొండ మొదలగువానియందు ఉబ్బుగానుండు చోటు. విణ. ప్రౌఢుఁడు; ధూర్తుఁడు. ఇం. పడవ.
బోడ. సన్న్యాసి; మ్రోడు. విణ. బోడిది; కొమ్ములురాని పశువు; బోడివాఁడు.
బోడఁడు. విణ. బోడివాఁడు.
బోడతరము } శ్రావణి†.
బోడవరము }
బోడి. విణ. ముండితము; ముండితుఁడు.
బోడించు. స. క్రి. బోడిచేయు.
బోడింపు. బోడిచేయుట.
బోడిక. బాలకుఁడు; సేవకుఁడు.
బోడిగ. అల్పముఖ భాండము.
బోడివాఁడు. విణ. ముండితుఁడు.
బోడు. విణ. బోడివాఁడు; బోడిదైనది.
బోణి. మొట్టమొదట సరకు అమ్మగా వచ్చిన సొమ్ము; స్త్రీ.?
బోద. పక్షి మొదలగువాని పిల్ల.
బోదకాలు. శ్లీపదము.
బోదన. బోధనము, కలుపుట.
బోదలా. బోజీ.
బోదారసింగి. ఒకానొక చెట్టు.
బోదియ. స్కంధము, అడుగునుండి కొమ్మల మొదళ్లపర్యంతము గల వృక్ష భాగము; బోదపేఁట. [గోము; బోద.
బోదు. సాగరము మోపెడి ఎద్దు గంత;
బోదులా. బోదు.
బోదె. రూ. బోదియ; ఈవలావల కాలువ తీర్పఱచిన కట్ట, మళ్ళకు కట్టెడి కాలువ.
బోదెకొయ్య. కడపక్రింది కమ్మి.
బోదెపేఁట. స్తంభములమీఁద దూలముల క్రింద నుండునది.
బోధ. సం. తెలివి; బోధించుట.
బోధకరుఁడు. సం. వైతాళికుఁడు.
బోధకుఁడు. సం. ఉపాధ్యాయుఁడు. విణ బోధించువాఁడు.
బోధచేయు. మి. స. క్రి. బోధించు.
బోధనము. సం. బోధించుట, కలుపుట; ఆకళింత; మేల్కొనుట.
జేధనీయము. సం. విణ. బోధింపఁదగినది.
బోధపడు. మి. అ. క్రి. ఆకళింతకువచ్చు.
బోధము. సం. ఆకళింత, తెలివి; మేలుకువ; వృత్తిజ్ఞానము; ఆత్మజ్ఞానము, చైతన్యము. [జ్ఞానము.
బోధి. సం. రావి†; సమాధి విశేషము;
బోధించు. సం. స క్రి. కలుపు, తెలియఁజేయు
బోధిక సం. సోదకత్తె. [వాఁడు.
బోధితుఁడు. సం. విణ. బోధింపఁబడిన
బోధిద్రుమము. సం. రావిచెట్టు†.
బోధ్యము. సం. విణ. బోధనీయము.
బో కత్తియ. అన్నముచేసి పెట్టునది. రూ. బోనకత్తె.
బోనకాఁడు. అన్నముచేసి పెట్టువాఁడు.
బోనకావడి. అన్నపు కావడి.
బోనపుటిల్లు. వంటయిల్లు.
బోనపుట్టిక. భోజనపాత్రము.
బోనము. భోజనము; అన్నము.
బోనముకత్తె. బోనకత్తె.
బో-ముపెట్టె. తోలుకప్పిన గుండ్రని పెట్టె
బోను. (మృగములు మొదలగువానిని పట్టెడు) కూట యంత్రము; పెంపుడు మృగములుండుటకై చుట్టుకమ్ములమర్చి చేసిన ఒక విధమైన పెట్టెము.
బోనుపొయ్యి. అటునిటు తీసికొనిపోఁదగిన వంటిపొయ్యి.
బోమ. తిమ్మిరి.
బోము. బలవంతము.
బోయ. కిరాతుఁడు; కైవర్తుడు.
బోయఁడు. భారవాహకుఁడు.?
బోయవాఁడు. రూ. బోయ.
బోయత. బోయది.
బోయనేఁడు. కొమ్మకాఁడు, బోయఁడు.
బోయి. రూ. బోయీ.
బోయీ. బెస్త, పల్లకి మోయువాఁడు.
బోయీఁడు. బోయి.
బోయెత. బోయది.
బోయెవాఁడు. లుబ్ధకుఁడు, బోయ.
బోర. ఎద, ఱొమ్ము.

బోరగించు. ప్రే. బోరగిల్లఁజేయు.
బోరగిలిపడక. బోర్ల పరుండుట.
బోరగిలు(ల్లు). అ. క్రి. ఱొమ్ము భూమి (పడక)నాను; ఱొమ్ము భూమి (పడక) నానేఁబరుండు.
బోరతలుపులు. బోరుతలుపులు.?
బోరన. గ్రా.క్రి. విణ. శీఘ్రముగ.
బోరప్రాఁకుడు. ఉరగము, పాము.
బోరిషము. వేషము.
బోరు, వానకురియుట గాలివీచుటయుండగు ధ్వన్యనుకరణము. విణ పెద్ద, గొప్ప.
బోరుకలఁగు. అ. క్రి. మ్రోఁగు.
బోరుకాడించు. ప్రే. బోరుకాడఁజేయు.
బోరుకాడు. అ. క్రి. (బిడ్డలు) స్నానము చేయు
బోరుకొను. అ. క్రి. మ్రోఁగు. ప్రే. బోరుకొలుపు.
బోరుతలుపులు. బ. నగరు మొదలగువాని వాకిటి పెద్ద రెక్క తలుపులు.
బోరులు. బ బోరుగులు.
బోరువ. ఒక దినుసు పెద్ద గద్ద.
బోరెంపోతు. తిండిపోతు, క్రొవ్వినవాఁడు
బోరేము. దూది మొదలగునాని మూట.
బోర్కాడించు. రూ. బోరుకాడించు.
బోర్కాడు. రూ. బోరుకాడు.
బోర్డు. ఇం. కార్యనిర్వాహక సభ; పెద్ద కొయ్యపలక.
బోర్తలుపులు. రూ. బోరుతలుపులు.
బోర్లపక్క. బాలక్రీడా విశేషము.
బోళము. సం. బాలెంతబోళము.
బోలు. విణ. లోపల ఏమియు లేనిది.
బోలె. ఓటికుండ; కుండబొచ్చె; కరోటి విశేషము; కమండలువు చిప్ప.
బోలెము. వేగము.
బోసి. విణ. పండ్లులేనిది; అలంకారము లేనిది.
బోసివడు. అ. క్రి. బోసివోవు.
బోసివోవు. అ. క్రి. బోసియగు. ప్రే. బోసిపుచ్చు.
బోసేయు. స. క్రి. భుజించు.
బోళము. బాలెంతి బోలు.
బోళా. విణ. కపటములేని, దాపరములేని.

# బౌ

బౌగుణి. దాక; తప్పేల.

# బ్యా

బ్యాంకి. ఇం. బ్యాంకు, ధననిధి.

# బ్ర

బ్రక్క. విణ. దీనుఁడు, బక్క. [జేయు.
బ్రతికించు ప్రే. బ్రతుకఁజేయు, జీవింపఁ
బ్రతుకు. జీవనము; స్థితి. అ. క్రి. జీవించు.
బ్రతుకుఁదెరువు. జీవనోపాయము.
బ్రదికించు. రూ. బ్రతికించు.
బ్రదిమి. జీవనము.
బ్రదుకు. రూ. బ్రతుకు.
బ్రదుకుఁదెరువు. జీవనోపాయము.
బ్రద్ద. తునక; చీలిక; పేడు.
బ్రద్దపరి. పేడుతో నల్లిన కేడెము.
బ్రద్దర. తునుక, చీలిక,
బ్రద్దలవాడు. బ. క్షేత్రధరులు.
బ్రధ్నము. సం. చెట్టువేరు.
బ్రధ్నుఁడు. సం. సూర్యుఁడు; శివుఁడు.
బ్రమయు. అ. క్రి. భ్రమించు.
బ్రమరిదిరుగు } అ. క్రి. చుట్టివచ్చు.
బ్రమరివాఱు }
బ్రమ్మి. సోమెద, సోమవల్లరి†.
బ్రమ్మెత. బ్రహ్మహత్య [కరణము.
బ్రల్లు. బల్లు, కూలుటయందగు ధ్వన్యను
బ్రహ్మ. సం. చతుర్ముఖుఁడు, నలువ; (నవ బ్రహ్మలు—భృగువు, పులస్త్యుఁడు, పులహుఁడు, అంగిరసుఁడు, అత్రి, క్రతువు, దక్షుడు, వసిష్ఠుఁడు, మరీచి.) విష్ణువు; బ్రాహ్మణుఁడు; ఒక ఋత్విజుఁడు.
బ్రహ్మకాయ. మి. తన విషయము లందు శ్రద్ధలేకపోయినను ఇతరుల విషయము లను వస్తువులను గ్రహించుటయందు నిపుణుఁడు.
బ్రహ్మచర్యము. సం. ఆశ్రమవిశేషము; బ్రాహ్మీస్థితి; వీర్యధారణము; గురువుల

హాసాది రూపమైన తపస్సు; వ్రతవిశేషము.
బ్రహ్మచారి. సం. ముంజిత్రాడు మొదలగు వానిని ధరించి వేదముచదివి బ్రహ్మచర్యవ్రతమునందుండువాఁడు; వడుగైన వాఁడు; బ్రహ్మచర్యము గలవాఁడు.
బ్రహ్మణ్యము. సం. గంగరావి†.
బ్రహ్మణ్యుఁడు. సం విష్ణువు; శని. విణ బ్రహ్మరతుఁడు; బ్రహ్మహితుఁడు.
బ్రహ్మత్వము. సం. బ్రహ్మస్వరూపము, బ్రహ్మభావము.
బ్రహ్మదండి. పీత పుష్పి†
బ్రహ్మదర్భ. సం. కుశీనుసు ఓమము.†
బ్రహ్మదారువు. సం. గంగరావి†.
బ్రహ్మనాభుఁడు సం. విష్ణువు.
బ్రహ్మపుత్రము. సం. ఒకనదము; విషభేదము. [సనకసనందనాదులు
బ్రహ్మపుత్రుఁడు. సం. నారదుఁడు. బ.
బ్రహ్మబంధువు. సం. జాతిమాత్ర బ్రాహ్మణుఁడు; వేదాధ్యయనాదులు లేని బ్రాహ్మణజాతి. [తుంపర
బ్రహ్మబిందువు. వేదపారమునందలినోటి
బ్రహ్మభూయము. సం. బ్రహ్మత్వము.
బ్రహ్మము. సం. పరమాత్మ; వేదము; తత్త్వము; తపస్సు; యథార్థము; జ్ఞానము; ఒకయోగము.
బ్రహ్మమేఖల. సం. బ్రహ్మచారులుధరించెడి ముంజగడ్డి మొలత్రాడు.
బ్రహ్మమేడి. కాకోదుంబరిక†.
బ్రహ్మయజ్ఞము. సం. వేదపాఠము.
బ్రహ్మరంధ్రము. సం. నడునెత్తి, తలమీఁది రంధ్రము
బ్రహ్మరథము. సం. రథముగా నేర్పడిన బ్రాహ్మణ్యము;ప్రతిపొందిన సన్మానులను తీసికొనిపోయెడు వాహనము ?
బ్రహ్మరీతి. సం. హొన్నిత్తడి.
బ్రహ్మలిపి సం. బ్రహ్మవ్రాఁత; చదువుటకు వీలుకాని వ్రాఁత. [సమృద్ధి
బ్రహ్మవర్చసము. సం. సదాచారాధ్యయన
బ్రహ్మవాది. సం. వేదాంతి.
బ్రహ్మవ్రాఁత మి. నొసటవ్రాసిన వ్రాఁత, లలాటలిఖితరేఖ.

బ్రహ్మసభ. సం. బ్రహ్మవిదులసభ.
బ్రహ్మసాయుజ్యము. సం. బ్రహ్మత్వము.
బ్రహ్మసువు. సం. మన్మథుఁడు; అనిరుద్ధుఁడు.
బ్రహ్మసూత్రము. సం. యజ్ఞోపవీతము, జందెము; ఉత్తరమీమాంస.
బ్రహ్మాంజలి. సం. వేదాధ్యయనకాలమున గురుపాదములకు చేసెడి అభివాదనము.
బ్రహ్మాణి. సం. సరస్వతి; దుర్గ.
బ్రహ్మారణ్యము. సం. వేదపారభూమి.
బ్రహ్మావర్తము. సం. ఢిల్లీకి వాయువ్యభాగమున నుండెడు దేశవిశేషము.
బ్రహ్మాశ్రమము. సం. సన్న్యాసాశ్రమము
బ్రహ్మాసనము. సం. ధ్యానోపాయభూతమైన పద్మస్వస్తిక దండాద్యాసనము; తొడపై కాలు వేసికొని దండము వలె కూర్చుండుట.
బ్రహ్మి. సం. వేదవిదుఁడు.

## బ్రా

బ్రాంది. ఇం. ఒక విధమైన మద్యము.
బ్రాఁతి ప్రేమ. విణ. అధికము;దుర్లభము; ప్రియము. [చేయుట.
బ్రాహ్మణచెఱ. మి. బ్రాహ్మణులను ఖైదు
బ్రాహ్మణబ్రువుఁడు. సం. తనను బ్రాహ్మణునిగాఁ జెప్పికొనెడి అధమ బ్రాహ్మణుఁడు.
బ్రాహ్మణము.సం. బ్రాహ్మణసమూహము; మంత్రేతరమయిన వేదభాగము.
బ్రాహ్మణయష్టిక. సం. బారంగి†.
బ్రాహ్మణాయనుఁడు. సం సదాచారము గల వంశమునఁబుట్టిన బ్రాహ్మణుఁడు.
బ్రాహ్మణార్థము. పితృకార్యములయందు భోజనమునకుఁ బోవుట
బ్రాహ్మణి. సం. బాఁపనది; నలికండ్లపాము; బారంగి†; ఒక ఎఱ్ఱచీమ.
బ్రాహ్మణుఁడు. సం. బాఁపఁడు; వేదాధ్యయన తదర్థజ్ఞానాది సంపన్నుఁడు; బ్రహ్మవేత్త.
బ్రాహ్మణ్యము. సం. బ్రాహ్మణ సమూ

హము; బ్రాహ్మణ భావము; బ్రాహ్మణ ధర్మము.

బ్రాహ్మణ్యుఁడు. సం. బ్రాహ్మణహితుఁడు.

బ్రాహ్మము. సం. పెద్దవ్రేలి మొదటనుండెడు బ్రహ్మతీర్థము; విద్యయు నాచారముఁగల వరునిఁ దానే పిలిచి వధూసహితముగ వస్త్రాదులచే నలంకరించి పూజించి కన్యనిచ్చి చేయు వివాహము. విశ. బ్రహ్మసంబంధమైనది.

బ్రాహ్మి. సం. దేవి; ఒకమాతృక; సరస్వతి; పొన్నగంటికూర; బారంగి†; సోమిద†.

## బ్రు

బ్రుంగు. అ.క్రి. పూఁడు; మఱుఁగు; మునుఁగు; మరణించు.

బ్రుంగుడు. విశ మఱఁగినది; మునిఁగినది.

బ్రుంగుడువడు. అ.క్రి. మఱుఁగువడు. ప్రే. బ్రుంగుడువఱుచు.

బ్రుంగుడువాటు. మఱుఁగువడుట.

బ్రుంగువడు. అ.క్రి. మగ్నమగు; మఱుఁగువడు.

బ్రుంచు. ప్రే. బ్రుంగఁజేయు.

బ్రుయ్యు. అ.క్రి. నశించు.

## బ్రె

బ్రెయిను. ఇం. మేధస్సు.

## బ్రే

బ్రేణీలు. బ. భక్ష్యవిశేషము.

## బ్రై

బ్రైను. ఇం. శక్తి; మేధస్సు.

## బ్రో

బ్రోది. వృద్ధి.

## బ్లా

బ్లాంకెటు. ఇం. బనాతుపచ్చడము.

## భ

భంగ. సం. జనపపైరు; బంగి, గంజాయి†

భంగపడు. మి.అ.క్రి. అవమానపడు.

భంగపాటు. మి. భంగపడుట.

భంగపెట్టు మి. స క్రి. భంగపఱుచు.

భంగము సం. చెఱుపు; తరంగము; తునుక; ఓటమి; అవమానము; రోగము; రోగవిశేషము, విఱుచుకపోవుట; వంకరగుట.

భంగి. సం. శిరస్సు నడుము పాదములు ఇంచుక వంచి ఒయ్యారముగా నిలుచుండుట; భంగము; తరంగము; నేర్పుతోఁ గూడిన నానావిధశబ్దరచన; ప్రకారము.?

భంగించు. సం. స క్రి. భంగపఱుచు.

భంగురము సం. విశ. నశించునది; వంకరైనది. [జేఁమ పండెడి పొలము.

భంగ్యము. సం. విశ. గంజాయి (శేక)

భంజకము. సం. విశ. విఱుచునది.

భంజనము. సం. విఱుపు.

భంజళి. సం. అశ్వగతి విశేషము.?

భంజించు. సం. స. క్రి. విఱుచు.

భంటాకి. సం. ములక†.

భండనము. సం. యుద్ధము; కవచము; అపకారము; బెదరించుట.

భండారము. సం, ఖజానా, పంచికట్టు.

భండించు. సం. అ. క్రి, భండనముచేయు

భండీరము. సం. దిరిసెనము†; చిట్టికూర†

భండీరి. సం. మంజిష్ఠ†.

భండుఁడు. సం. అశ్లీలములు పలుకువాఁడు

భంబు. సం. నక్షత్రము; గ్రహము; గృహము.

భక్తకూటువలు. మి. భక్తసమూహములు

భక్తబండారి. మి భక్తుఁడైన బండారి.

భక్తము. సం. అన్నము విణ. భాగింపఁ బడినది.
భక్తి. సం. సేవ; (ఇది అష్టవిధము — భాగవతవాత్సల్యము, భగవత్పూజ యందను మోదము, భగవదర్చన, భగవద్విషయము నందదంభము, భగవత్కథాశ్రవణేచ్ఛ, స్వరనేత్రాంగ వికారము, సదాభగవదనుస్మరణము, అమాంసభక్షణము. నవవిధ భక్తి—శ్రవణము, కీర్తనము, స్మరణము, పాదసేవ, అర్చనము, వందనము, దాస్యము సఖ్యము, ఆత్మనివేదనము.) భయవినయములతోఁ గూడిన స్నేహము; భాగము; రచన.
భక్తుఁడు. సం. భక్తిగలవాఁడు.
భక్షకుఁడు. సం. విణ. తిండిపోతు.
భక్షణము. సం. తిండి, తినుట.
భక్షణీయము. సం. విణ. భక్షింపఁదగినది.
భక్షించు. సం. స.క్రి. తిను, భుజించు.
భక్షితము. సం. విణ. తినఁబడినది.
భక్ష్యకారుఁడు. సం. విణ. పిండి వంట చేయువాఁడు అమ్మువాఁడును. రూ. భక్షకారుఁడు.
భక్ష్యము. సం. పిండివంట; తినుబండము. (పంచభక్ష్యములు—భక్ష్యము, భోజ్యము లేహ్యము, చోష్యము, పానీయము.) విణ. తినఁదగినది. [వ్రణము.
భగందరము. సం. మర్మస్థానమునందలి
భగణము. సం. నక్షత్రసమూహము.
భగము. సం. శ్రీ; వీర్యము; ఇచ్ఛ; జ్ఞానము; వైరాగ్యము; కీర్తి; మాహాత్మ్యము; ఐశ్వర్యము; అణిమాద్యష్టవిధసిద్ధి, ధర్మము; మోక్షము; యోని; యత్నము.
భగవంతుఁడు. సం. సమగ్రమైన ఐశ్వర్యము ధర్మము యశస్సు శ్రీ జ్ఞానము వైరాగ్యము గలవాఁడు, సృష్టి ప్రళయము భూతభవిష్యత్తులు విద్య అవిద్య తెలిసినవాఁడు, విష్ణువు, శివుఁడు; బుద్ధదేవుఁడు. విణ. పూజ్యుఁడు. రూ. భగవానుఁడు.
భగవతి. సం. మహాసరస్వతి, దుర్గ, పరాప్రకృతి, పరాశక్తి. విణ. పూజ్యురాలు.
భగవత్పూజ్యపాదులు. సం. బ. శ్రీశంకరాచార్యులు. రూ. భగవత్పాదులు.
భగిని. సం. తోఁబుట్టువు, తోడఁబుట్టినది
భగీరథుఁడు. సం. ఒక రాజర్షి. [నొకఁడు.
భగుఁడు. సం. ద్వాదశాదిత్యులలో
భగ్నము. సం. విణ. భంగము నొందినది.
భజనము. సం. సేవించుట; భాగించుట.
భజమానము. సం. విణ. సేవించుచున్నది; భాగించుచున్నది; న్యాయముగా లభించినది.
భజమానుఁడు. సం. విణ. శరణాగతుఁడు.
భజించు. సం. స.క్రి. సేవించు; భాగించు.
భజిష్ణువు సం. విణ. భజించు స్వభావము గలవాఁడు. [భాగింపఁదగినది.?
భజిష్యము. సం. విణ సేవింపఁదగినది;?
భజేన్యము. సం. విణ. సేవింపఁదగినది.
భటము సం. దినముయొక్క పదునేనవ భాగము; ఒక సంకరజాతి.
భటిత్రము. సం. కఱుకుట్లు. [కుఁడు.
భటుఁడు. సం. కాలిబంటు; వీరుఁడు; సేవ
భట్టారకుఁడు. సం. (నాట్యపరిభాషయందు రాజు; ముని; సూర్యుఁడు; గద్యచోటి;? సూత్రధారుఁడు.? విణ. పూజ్యుఁడు.
భట్టిని. సం. బ్రాహ్మణ స్త్రీ; (నాట్యపరిభాషయందు) రాజు పెండ్లాము.
భట్టు—ఁడు. సం. బట్టువాఁడు; పండితుఁడు; వేదవేత్త.
భత్యఖర్చులు. బ బత్తెముఖర్చులు.
భద్ర. సం తిథివిశేషము; గంగ; సుభద్ర; కృష్ణుని అష్టమహిషులలో నొకతె.?
భద్రకాళి. సం. ఒక దుర్గామూర్తి; పార్వతీదేవి.
భద్రకుంభము. సం. జలాదులతో నింపిన కుండ; రాజద్వారమునం దుంచిన జలపూర్ణమైన స్వర్ణకలశము.
భద్రదారువు. సం. దేవదారువు†; సరళము†.
భద్రపర్ణి. సం. గుమ్ముడు†.
భద్రబల. సం. గొంతెమగోరు.
భద్రము. పదిలము, జాగ్రత్త. సం. శుభము; మంగళము; బంగారు; నాగముస్తె; ఒక కరణము; గజజాతి విశేషము; ఎద్దు; కాటుకపిట్ట. విణ. శుభకరము; శ్రేష్ఠము.

భద్రము న్తకము. సం. ఛాగముస్త్రీ.
భద్రయవము. సం. కొడిసెకాయ.
భద్రశ్రీ. సం. చందనము†.
భద్రాకరణము. సం. వపనము, క్షౌరము.
భద్రాసనము. సం. రాజుకూర్చుండు పీఠము.
భద్రుఁడు. సం. రామభద్రుఁడు; బలభద్రుఁడు; వీరభద్రుఁడు. విణ. శ్రేష్ఠుఁడు.
భయంకరము. సం. విణ. భయమును పుట్టించునది. [వెఱపుపుట్టించునది.
భయము. సం. జడుపు, వెఱపు. విణ.
భయానకము. సం. భయానకరసము; పులి; రాహువు. విణ. భయంకరము.
భయాపహుఁడు. సం. విష్ణువు విణ. భయము తొలఁగించువాఁడు. [కలుగఁజేయునది.
భయావహము. సం. విణ. భయమును
భరంతు. హిం. ఇంటిమట్టము. [గాఁడు.
భరటుఁడు. సం. కుమ్మరవాఁడు; జీత
భరణము. సం. భరించుట, కూలి; జీతము; వెల; ఇరువదితూముల మానము ?
భరణి. సం. ఒకనక్షత్రము; బరిణె; భూమి;? చెరువుతూము ?
భరణ్యము. సం. కూలి; జీతము; వెల.
భరతంపుటొజ్జ. మి. నాట్యశాస్త్రోపాధ్యాయుఁడు.
భరతము. సం. నాట్యశాస్త్రము.
భరతుఁడు. సం. శ్రీరాముని తమ్ముఁడు; దుష్యంతునికొడుకు; భారతవర్ష ప్రసిద్ధికి కారణమైన ఋషభదేవుని కుమారుఁడు; భరతముని, నాట్యశాస్త్రకర్త; నట్టువుఁడు.
భరద్వాజము. సం. ఏట్రింత.
భరద్వాజుఁడు. సం. ఒకఋషి.
భరము. సం. అతిశయము; బరువు; బారువ ?
భరించు. సం. స.క్రి. మోచు; ప్రోచు; తాలుచు. రూ. భరియించు.
భరితము. సం. నింపఁబడినది; పోషింపఁబడినది; మోయఁబడినది.
భరము. సం. తేజస్సు; స్వరూపమైన తేజస్సు. రూ. భర్గస్సు. [యణుఁడు.
భర్గుఁడు. సం. శివుఁడు; సూర్యనారా
భర్జనము. సం. భృష్టి, వేఁచుట.
భర్జించు. సం. స.క్రి. వేఁచు.
భర్త. సం. పరమాత్మ; మగఁడు. విణ. మోచువాఁడు; ప్రోచువాఁడు; తాల్చువాఁడు.
భర్తి. హిం. సంపూర్తి. రూ. భర్తీ.
భర్తృదారకుఁడు. సం. (నాట్యపరిభాషయందు) రాజకుమారుఁడు.
భర్తృదారిక. సం. (నాట్యపరిభాషయందు) రాజకుమారిక.
భర్త్సనము. సం. బెదరింపుమాట.
భర్మము సం. బంగారము; జీతము.?
భలూకము. సం. ఎలుఁగుబంటి రూ. భల్లుకము.
భల్లము. సం. బల్లెము; ఒకబాణము; ఎలుఁగుబంటి. [భల్లాతకి, భల్లాతము.
భల్లాతకము. సం. జీడి, నల్లజీడి†, రూ.
భల్లారే. అవ్య. బళిరే, ఆశ్చర్యార్థకము.
భల్లుకము, భల్లూకము } సం. ఎలుఁగుబంటి; కుక్క; కోఁతి.?
భవదీయము. సం. విణ. నీది; మీది.
భవనము సం. అగుట; ఉండుట, ఉనికి; గృహము.
భవనాని. గ్రా. అక్షయపాత్ర; బీదలకిచ్చుటకై పైకము వేయఁబడు పెట్టె.
భవము. సం. జన్మము; సంసారము; ప్రాప్తి; శుభము; సత్తు; పాపము.?
భవమోక్షణము. సం. విణ. జన్మరాహిత్యము, ముక్తి.
భవాదృశము. సం. విణ. నీవంటిది. మీవంటిది. [వాఁడు; మీవంటివాఁడు.
భవాదృశుఁడు. సం. విణ. నీవంటి
భవాని. సం. పార్వతీదేవి.
భవికము. సం. మేలు. విణ. మేలుగలది.
భవిత. సం. విణ. కాఁగలవాఁడు.
భవితవ్యము. సం. విణ. ఉండఁదగినది; కాఁదగినది; పుట్టఁదగినది.
భవిష్ణువు సం. విణ. అగునట్టిది; ఉండునట్టిది; పుట్టునట్టిది; అగుస్వభావముగలవాఁడు. [కానున్నది; రానున్నది.
భవిష్యత్తు. సం. రాఁబోవుకాలము. విణ.
భవిష్యము. సం. భవిష్యత్తు; భాగ్యము,? శుభము.?

భవుఁడు. సం. శివుఁడు.
భవ్య సం. పార్వతి; గజపిప్పలి†.
భవ్యము, సం. శుభము; ఎముక. విణ. శుభమైనది; సత్యమైనది; సుందరమైనది; యోగ్యమైనది; కాఁగలది; రాఁగలది.
భషకము సం. శునకము.
భషణము } సం. కుక్కయొక్క మొఱుఁగు.
భషితము }
భసలము. సం. తుమ్మెద.?
భసితము. సం. భస్మము.
భస్త్ర. } సం. తిత్తి,(కమ్మరవాని)కొలిమి
భస్త్రిక. } తిత్తి; తోలుతిత్తి.
భస్త్రికుఁడు. విణ. తోలుతిత్తితో నీళ్ళు తెచ్చువాఁడు.
భస్మగంధిని. సం. రేణుకయను గంధద్రవ్యము. [రేణుక†.
భస్మగర్భ. సం.పచ్చపూవులయిరుగుడు†;
భస్మము. సం. ఏదయినను కాలి తెల్లగానైన పొడి; బూది, బూడిద.
భస్మాంగరాగుఁడు. సం. శివుఁడు.
భస్మీకరించు. సం.స.క్రి. భస్మముచేయు.
భళా } ప్రశంసార్థకము, మెచ్చుట.
భళి-ర } రూ. భళిరా, భళిరే.
భళి }

## భా

భా. సం. సూర్యుని వెలుఁగు; ప్రకాశము; జ్ఞానము.
భాంగీనము. సం. విణ. గంజాయి (శణ) జనముపండెడి పొలము.
భాండము, సం. తొడవు; గుఱ్ఱపుఁ దొడవు; కుండ మొదలగుమట్టిపాత్రము; మూలధనము; సంచి మొదలు; సామాన్యముగాపాత్రము; వస్తువు, పదార్థము.
భాండాగారము. సం. ఖజానా, బొక్కసము; ఉగ్రాణము.
భాండి. సం. మంగలిపొది; మంజిటి†.
భాండీరము. సం. మఱ్ఱి†; బృందావనమందలి మఱ్ఱివనము; వస్త్రవిశేషము.?

భాగధేయము. సం.అదృష్టము; భాగ్యము కప్పము. [అంశము; వైపు; భాగ్యము.
భాగము. సం. పాలు; నాలుగవపాలు;
భాగించు. సం. స.క్రి. భాగములుచేయు.
భాగినేయి. సం. మేనకోడలు, తోడఁబుట్టినదాని కూఁతురు.
భాగినేయుఁడు. సం. మేనల్లుఁడు.
భాగీరథి. సం. గంగానది.
భాగ్యము. సం. పురాకృత శుభాశుభకర్మము, అదృష్టము. వ్య. ధనధాన్యాదిసమృద్ధి. విణ భావింపఁదగినది.
భాజనము, సం. పాత్రము; యోగ్యము; యోగ్యుఁడు.
భాటకము. సం. బాడిగె, అద్దె.
భాణము. సం. దశరూపకములలోనొకటి ఒక నాటకము.
భాతి. విధము. స. ప్రకాశము.
భాద్రపద. సం. పూర్వభాద్రపద; ఉత్తరభాద్రపద (నక్షత్రములు).
భాద్రపదము. సం. భాద్రపదమాసము.
భాద్రమాతురుఁడు. సం. సాధ్వి తల్లిగా కలవాఁడు.
భానుఁడు. సం. సూర్యుఁడు.
భానుమంతుఁడు. సం. సూర్యుఁడు. విణ. కిరణములు గలవాఁడు.
భానువారము. సం ఆదివారము.
భానువు. సం.సూర్యకిరణము;సూర్యుఁడు.
భామ. సం. సత్యభామ; కోపముగలస్త్రీ; స్త్రీ.
భామము. సం. కోపము; ప్రకాశము.
భామిని. సం. కోపముగలస్త్రీ; స్త్రీ.
భాముఁడు సం. సూర్యుఁడు; పూజనీయుఁడు; భగినీపతి. [స్నేహితుఁడు.
భాయి. హిం. తోడఁబుట్టినవాఁడు;
భారికుఁడు.సం.విణ.బరువుమోయువాఁడు
భారతము. సం మహాభారతము; అయిదవ వేదము; భారతవర్షము, హిమవత్పర్వతమునుండి సేతువువఱకుఁ గల దేశము.
భారతి. సం. సరస్వతి; వాక్కు; ఒక నాట్యవృత్తి; పక్షివిశేషము.

భారతుఁడు. సం. నట్టువుఁడు.
భారద్వాజము. సం. ఏట్రింత.
భారద్వాజి. సం. అదవిప్రత్తి.
భారద్వాజుఁడు. సం. ఒకఋషి; ద్రోణాచార్యుఁడు.
భారము. సం. బరువు; బారువ, పుట్టి.
భారయష్టి. సం. కావడిబద్ద.
భారవాహుఁడు. సం. బరువుమోయువాఁడు.
భారి. హి. విణ గొప్ప.
భారీ. హిం. గొప్ప పొడుగు.
భార్గవప్రియము. సం. వజ్రమణి.
భార్గవి. సం. లక్ష్మి; పార్వతి; గఱిక; వారుణీవిద్య. [రాముఁడు.
భార్గవుఁడు, సం. శుక్రుఁడు; పరశు
భార్గి. సం. బారంగి. రూ. భార్జి.
భార్య. సం. అగ్నిసాక్షిగా పెండ్లాడిన పెండ్లాము. [జవదాఁటనివాఁడు.
భార్యాటికుఁడు. సం. పెండ్లాముమాట
భాలనేత్రుఁడు. సం శివుఁడు.
భాలము. సం. నుదురు. వ్య. ఫాలము.
భాలలోచనుఁడు. సం. శివుఁడు. రూ. భాలాక్షుఁడు. వ్య. ఫాలలోచనుఁడు.
భాలూకము. సం. ఎలుఁగుగొడ్డు.
భావ. సం. ఒక సంవత్సరము.
భావజుఁడు. సం. మన్మథుఁడు.
భావన. సం. తలఁపు; ధ్యానము; సంస్కారవిశేషము; వాసనకట్టుట.
భావము సం. సత్తు, ఉనికి; మనోవికారము; అభిప్రాయము; ఆత్మ; పుట్టుక; ధాత్వర్థరూపక్రియ; స్వభావము; పదార్థము; విభూతి; ఇత్యాది.
భావి. సం. విణ. భవిష్యత్తు.
భావించు. సం. అ క్రి. ఎంచు. స. క్రి. మనసులో నూహచేయు; ధ్యానించు
భావికము. సం. ఒక అర్థాలంకారము.
భావితము. సం. విణ. పొందఁబడినది; భావింపఁబడినది; కర్పూరాదులచేత వాసనకట్టినది. [విద్వాంసుఁడు.
భావుఁడు. సం. (నాట్యపరిభాషయందు)
భావుకము. సం. శుభము. [ధ్యాయుఁడు.
భావుకమోజు. ఏ. భావుకమునకు ఉపా
భావుకుఁడు. సం. తోఁదఁబుట్టినదాని మగఁడు.
భావ్యము. సం విణ. అవశ్యముకాఁదగినది.
భాష. సం. సంస్కృతాది; మాట; వాక్కు; సరస్వతి; ప్రతిజ్ఞ.
భాషణము. సం. మాటాడుట.
భాషాంగము. సం. విణ. నాటకములలో భేదము.
భాషించు. సం. అ. క్రి. మాటాడు.
భాషితము. సం. మాట, వాక్కు. విణ. మాటాడినది.
భాష్యము. సం. సూత్రవ్యాఖ్యానగ్రంథ విశేషము, సూత్రభాష్యము, గీతాభాష్యము, వ్యాకరణ భాష్యము మొ. విణ. చెప్పఁదగినది. [చక్కనిది.
భాసంతము. సం. గింపపులుఁగు. విణ.
భాసమానము. సం. విణ. ప్రకాశించుచున్నది.
భాసము. సం. కోడి; గ్రద్ద; ప్రకాశము.
భాసిల్లు. సం. అ. క్రి. ప్రకాశించు. రూ. భాసిలు, భాసించు.
భాసురము. సం. పటికపు రాయి. విణ. ప్రకాశించునది; స్వయంప్రకాశమైన ఆత్మ.
భాస్కరప్రియము. సం కెంపు.
భాస్కరుఁడు. సం. సూర్యుఁడు; అగ్ని.
భాస్వంతుఁడు. సం. సూర్యుఁడు. విణ. ప్రకాశించువాఁడు.
భాస్వరుఁడు. సం. సూర్యుఁడు; అగ్ని.

## భి

భిండిపాలము. వా. విడిచివాటు గుదియ.
భిందిపాలము. సం. విడిచివాటు గుదియ, సాఁగు, ఇనుప అలుఁగుగల దండము.
భికారి. హిం. దరిద్రుఁడు.
భిక్ష. సం. బిచ్చము; బిచ్చమెత్తిన వస్తువు; తిరిపెము; కడిగొలఁది అన్నము; యాచన; కూలి; సేవ. [వాఁడు.
భిక్షాగామి. సం. విణ. భిక్షాటనము చేయు
భిక్షించు. సం. స. క్రి. బిచ్చమెత్తు.
భిక్షుఁడు. సం. సన్న్యాసి.

భిక్షుకుఁడు. సం. బిచ్చగాఁడు, తిరిపమెత్తెడువాఁడు; భిక్షాన్నముచే జీవించెడు యతిబ్రహ్మచారి విద్యార్థి గురుసేవకుఁడు మొ.
భిక్షుకి. సం. బిచ్చకత్తె.
భిక్షువు. సం. భిక్షుకుఁడు.
భిత్తము. సం. ఖండము, తునుక.
భిత్తి సం. భేదము; గోడ; ప్రదేశము.
భిత్తిక.సం. బల్లి; గోడ;పిడుగు;?చల్లగడ్డ.?
భిద. సం. భేదము; భేదనము; భేదోపాయము.
భిదురము } సం. వజ్రాయుధము.
భిదువు }
భిదేళిమము. సం.విణ. పగులునట్టిది;భేదింపఁదగినది.
భిన్నము. సం. అర్థదోషములలో నొకటి; నీలరత్నదోషము.విణ పగిలినది;చీలినది; బద్ధలైనది; విరిసినది; వేఱుపడినది; ఇతరము, వేరైనది. [వాఁడు.
భిల్లుఁడు. సం. బోయవాఁడు; చెంచు
భిషక్కు. సం. వైద్యుడు.
భిస్స. సం. అన్నము.
భిస్సట. సం. (అన్నపు) మాఁడుచెక్క.

## భీ

భీ. సం. భయము.
భీకరము. సం. విణ వెఱపు పుట్టించునది.
భీతము. సం. వెఱవు. విణ. వెఱచినది.
భీతి. సం. వఱఁకు, వెఱపు, భయము.
భీతిలు(ల్లు). సం.అ.క్రి. వెఱచు,భయపడు.
భీతుఁడు. సం. భయపడినవాఁడు.
భీమము. సం. భయానకరసము. విణ. భయంకరము.
భీమసేనుఁడు. సం. ధర్మరాజు తమ్ముఁడు
భీముఁడు సం. భీమసేనుఁడు; ఒకరాజు, విదర్భరాజు;శివుఁడు.విణ.భయంకరుఁడు
భీరుఁడు. సం. విణ. భయపడువాఁడు, వెఱపరి. [పీఁచఁ†.
భీరువు. సం. వెఱపరి; వెఱపు గలది; పిల్ల
భీలుకుఁడు. సం. వెఱపరి.రూ.భీరుకుఁడు
భీషణము } సం. భయానకరసము. విణ. భయంకరము.
భీష్మము }
భీష్మసువు. సం గంగానది; అనిరుద్ధుఁడు
భీష్ముఁడు. సం. శాంతనవుఁడు, గంగాపుత్రుఁడు; శివుఁడు. విణ.భయంకరుఁడు

## భు

భుగ్నము. సం. కుక్క మొఱుగుట.?
భుక్తము. సం. విణ. భుజింపఁబడినది;అనుభవింపఁబడినది.
భుక్తి. సం. భోజనము; అనుభవము.
భుగ్నము. సం. విణ. వంగినది; వికిగినది; వంకరైనది.
భుజము సం. చేయి, బాహువు.
భుజంగభుక్కు. సం. నెమిలి.
భుజంగమము. సం. పాము.
భుజంగము. సం. పాము.
భుజంగుఁడు. సం. విటుఁడు.
భుజంగాక్షి. సం. సర్పాక్షి†.
భుజగజగత్తు. సం. నాగలోకము.
భుజకీర్తి. బాహుపురి.
భుజగము. సం. పాము.
భుజపత్రము. సం. బుజపత్రి†.
భుజశిరస్సు. సం. మూఁపు.
భుజాంతరము సం. రొమ్ము.
భుజించు.సం.స. క్రి. తిను; అనుభవించు.
భుజిష్య. సం. దాసి; వేశ్య.
భుజిష్యము. సం. చేతకట్టుకొనెడు తోరము. [సేవకుఁడు.
భుజిష్యుఁడు. సం. విణ. స్వతంత్రుఁడు;
భువనము.సం.లోకము;జలము;ఆకాశము
భువనేశ్వరి. సం.మణిద్వీపాధివాసిని,దేవి; ఒక మహావిద్య. [శివుఁడు.
భువనేశ్వరుఁడు. సం.ఏకాంబరేశ్వరుఁడు
భువి. సం. భూమి.

## భూ

భూకదంబము. సం. నేలకడిమి†.
భూకము. సం. బొక్క; కాలము.
భూగృహము. సం. నేలమాళిగ.

భూచక్రగొడుగు. మి. లోపలి భాగమున భూమండలము చిత్రింపఁబడిన గొడుగు, ఒక రాజ చిహ్నము.
భూచక్రము. సం. భూమండలము.
భూచ్ఛాయ. సం. చీఁకటి; రాహువు.
భూచ్ఛాయము. సం. చీఁకటి.
భూజము. సం చెట్టు.
భూజాని. సం. విష్ణువు; రాజు.
భూత. సం. బహుళ చతుర్దశి.
భూతకేశము. సం మరులుజడ†.
భూతకేశి. సం. తెల్లవావిలి†; నల్లవావిలి†.
భూతధాత్రి. సం. భూమి.
భూతము. సం. పృథివ్యాది; (పంచ భూతములు—పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము.) ప్రాణి; పిశాచాది; బాలగ్రహాది; దేవయోని విశేషము. విణ. తగినది; కడచినది; నిక్కువమయినది; పొందఁబడినది; తెలసినది; (ఉత్తర పదమైనచో) సమానమైనది. [దేవము.
భూతయజ్ఞము. సం. భూతబలి, వైశ్వ
భూతవేశి. సం. వావిలి†.
భూతసంప్లవము. సం. ప్రళయము.
భూతాత్మము. సం. దేహము.
భూతాత్ముఁడు. సం. విరాట్టు; హిరణ్యగర్భుఁడు; ఈశ్వరుఁడు.
భూతావాసము. సం. తాండ్రి†
భూతి. సం. అణిమాద్యైశ్వర్యము; సంపద; భస్మము; సత్తు; పుట్టుక; ఏనుఁగుళ్ళంగారము.
భూతి(తీ)కము. సం. ఓమము†; కర్పూరము; కామంచి కసవు; చిప్పకసవు†; నేలవేము†.
భూతులసి. సం. నేలతులసి†.
భూతేశుఁడు. సం. శివుఁడు.
భూదారము. సం. పంది.
భూదేవుఁడు సం. బ్రాహ్మణుఁడు.
భూధరము. సం. పర్వతము.
భూధవుఁడు. సం. రాజు; విష్ణువు.
భూనింబము. సం. నేలవేము†.
భూపతి. సం. రాజు.
భూపది. సం. మల్లియ.
భూపాటలి. సం. నేల కలిగొట్టు†.
భూపాలుఁడు } సం. రాజు.
భూపుఁడు }
భూపూగము. సం. తోఁటపోఁక†.
భూబదరి. సం. నేలరేను. [వృతము.
భూభవము. సం. భూమినుండి పుట్టినది,
భూభుజుఁడు. సం. రాజు.
భూభృత్తు. సం. కొండ; రాజు.
భూమి సం. పుడమి, నేల; చోటు; స్థానము.
భూమిక. సం. నాట్యమున మాఱువేసము దాల్చుట; రచన; ఉపోద్ఘాతము; అవతారిక. (పంచభూమికలు—క్షిప్తము, మూఢము, విక్షిప్తము, ఏకాగ్రము, నిరుద్ధము. సప్తభూమికలు—శుభేచ్ఛ, విచారణ, తనుమానస, సత్త్వాపత్తి, అసంసక్తి, పదార్థభావన, తుర్యగ.)
భూమికర్కారువు. సం. నేలగుమ్మడి†.
భూమిచంపకము. సం. నేలసంపెఁగ†.
భూమిజ. సం. సీత.
భూమిజంబుక. సం. కాకినేరేడు†; నేలనేరేడు†. [సురుఁడు.
భూమిజుఁడు. సం అంగారకుఁడు; నరకా
భూమిస్పృశుఁడు. సం. కోమటి; మనుష్యుఁడు.
భూమ్యామలకి. సం. నేలయుసిరిక†.
భూయస్సు. సం. అవ్య. విణ. అత్యధికము.
భూయిష్ఠము. సం విణ. విస్తారమైనది; అపార మహిమగలది. [విస్తారమైనది.
భూరి. సం. బంగారము; ఒకసంఖ్య. విణ.
భూరిఫేన. సం. సంబరేను. [మాయువు.
భూరిమాయము. సం. నక్క రూ. భూరి
భూరిరంధ్రము. సం. అట్టు.
భూరివాన. మి. గొప్పవాన.
భూరుండి. సం. గురుగు†.
భూరుహము. సం. వృక్షము.
భూర్జము సం. బుజపత్తిరి†.
భూవరుఁడు. సం రాజు.
భూష. సం. ఆభరణము.
భూషణము సం. తొడవు, ఆభరణము; అలంకరించుట; పొగడుట.
భూషించే. సం. స. క్రి పొగడు.

భూషితుఁడు. సం. విణ. అలంకరింపఁబడిన వాఁడు. [వాఁడు.
భూష్ణువు. సం. విణ. అగుస్వభావము గల
భూసుత. సం. సీతాదేవి
భూసురుఁడు. సం. బ్రాహ్మణుఁడు.
భూస్తృణము. సం. చిప్పకసవు†.

# భృ

భృంగము. సం. లవంగపుచెక్క; తుమ్మెద కూఁకటిమూఁగ; గుంటగలిజేరు†.
భృంగరాజము. సం. గుంటగలిజేరు, గుంటకలగర; గండుతుమ్మెద; కూఁకటిమూఁగ.
భృంగరిటి. సం. నందికేశ్వరుఁడు.
భృంగారము. సం. గుంటగలిజేరు†; బంగారుగిండి.
భృంగారి. సం. చిమట. [నందికేశ్వరుఁడు.
భృంగి. సం. అతివస†; భృంగీశ్వరుఁడు,
భృంగుఁడు. సం. విటుఁడు.
భృగువు. సం. కొండచరియ; వారుణి, ఒక ఋషి; జమదగ్ని; శుక్రుఁడు; శివుఁడు.
భృతకుఁడు. సం. జీతగాఁడు.
భృతము. సం. విణ. భరింపఁబడినది.
భృతి. సం. కూలి; జీతము; వెల; భరించుట.
భృతిభుజుఁడు సం కూలివాఁడు; జీతగాఁడు
భృత్య. సం. కూలి; జీతము.
భృత్యాచారము. సం. విణ దాసభావము; సేవకభావము.
భృత్యుఁడు. సం. జీతగాఁడు; బంటు.
భృశము. సం. క్రి. విణ. అతిశయము. విణ. అధికము.
భృష్టము. సం. విణ. వేఁచఁబడినది.
భృష్టి. సం. వేఁపుడు; శూన్యవాటిక.

# భే

భేకము. సం. కప్ప; మేఘము.
భేకి సం. ఆఁడుకప్ప.
భేటీ. హిం. దర్శనము; సమ్మేళనము.
భేదకుఁడు. సం. విణ. భేదించువాఁడు.
భేదనము. సం. భేదించుట; బ్రద్దలు చేయుట; పుల్లప్రబ్బలి†.
భేదము సం. భేదనము; వేఱిమి; తేలు; బ్రద్దలగుట; విశేషము; ఒక ఉపాయము
భేదించు. సం. స. క్రి. భేదిల్లఁజేయు; భిన్నమగు. [యినది.
భేదితము. సం. విణ. భేదింపఁబడినది; తేలి
భేదిల్లు. సం. అ. క్రి. బ్రద్దలగు; తేలగు; చీలు.
భేద్యము. సం. విణ. భేదింపఁదగినది.
భేరి. సం. వాద్యవిశేషము, నగారా.
భేరుండము. సం. గండభేరుండపక్షి. విణ. భయంకరము.
భేలుఁడు. సం. విణ. మూర్ఖుఁడు; పిఱికి; చలించువాఁడు. [ఔషధము.
భేషజము. వా. బడాయి. డంబము సం.
భేష. సుందరతరము; ప్రశంసనీయము.

# భై

భైక్షము. సం. భిక్షాసమూహము.
భైమి. సం. దమయంతి.
భైరవము. సం. ఒక నదము; భైరవరాగము; భయానకరసము. విణ. భయంకరమైనది.
భైరవరక్ష. సం. శ్రీరామరక్షవంటిది.
భైరవి. సం. ఆనందభైరవి, కరాళశక్తి, చాముండేశ్వరి; ఒక మహావిద్య; ఒక దేవీమూర్తి; భైరవరాగపత్ని; మాళవరాగపత్ని విశేషము.
భైరవుఁడు. సం. ఆనందభైరవుఁడు; ఒక శివగణాధిపతి; రుద్రుఁడు, కాలభైరవుఁడు. విణ. భయంకరుఁడు.
భైషజ్యము. సం. ఔషధము.

# భో

భోక్త. సం. అవిద్యోపహితమైన ఆత్మ, జీవుఁడు. విణ. భుజించువాఁడు; అనుభవించువాఁడు. [అనుభవింపఁదగినది.
భోక్తవ్యము. సం. విణ. భుజింపఁదగినది;
భోగగృహము. సం. పడకటిల్లు.
భోగము. సం. సుఖము; భోజనము; అనుభవము; శరీరము; పాముయొక్క పడగ; పాముయొక్క శరీరము; ధనము;

రాజ్యము; వేశ్యాదులకిచ్చెడు భరణము; పాలనము (అష్టభోగములు — గృహము, శయ్య, వస్త్రము, ఆభరణము, స్త్రీ; పుష్పము, గంధము, తాంబూలము.)

భోగరాయఁడు. మి. భోగి.

భోగవతి. సం. పాతాళగంగ; నాగపట్టణము; భోగముగల స్త్రీ.

భోగి. సం. పాము; రాజు; మంగలి. విణ. అనుభవశాలి, భోగముగలవాఁడు.

భోగించు. సం. అ. క్రి. సుఖించు, అనుభవించు.

భోగిని. సం. ఆఁడుఁబాము; భోగముగల స్త్రీ; పట్టపురాణికంటె తక్కువైన రాజభార్య.

భోగ్య. సం. భోగముది

భోగ్యము. సం. ధనము; ధాన్యము; ఫలము. విణ. అనుభవింపఁదగినది; అనుభవింపఁబడెడి శబ్దాది విషయము.

భోజనము. సం. ఆహారము, తిండి.

భోజ్యము సం.విణ. భుజింపఁదగినది; నాలుకచే చప్పరించి మ్రింగఁదగిన అన్నము పప్పు పాయసము మొ॥; అనుభవింపఁబడెడి శబ్దాది విషయము.

భోక్రణము. సం. బొక్రన.?

భోషాణము. పెద్ద పెట్టె.

## భౌ

భౌంక్రియ. సం. విణ. కుక్క మొఱుఁగు.

భౌతికము. సం. ముత్తెము. విణ. భూతసంబంధమైనది. [నరకాసురుఁడు.

భౌముఁడు. సం. కుజుఁడు, అంగారకుఁడు;

భౌరికుఁడు సం. ఖజాంచి, బంగారుసాలెపు బండారమున కధికారి.

## భ్ర

భ్రంశము. సం. చలించుట; జాఱుట.

భ్రకుంసుఁడు. రూ. భ్రూకుంసుఁడు.

భ్రకుటి. సం. బొమముడి.

భ్రమ. సం. భ్రమము.

భ్రమణము. సం. తిరుగుడు.

భ్రమము. సం. భ్రాంతి; లేనిదితోఁచుట; తిరుగుడు; నీళ్లు వెలికిఁబోవుటకేర్పఱచిన తూము మొ॥; కత్తులసాన; బర్మా.

భ్రమయు సం. అ. క్రి. భ్రమపడు.

భ్రమరకము. సం. తుమ్మెద; ముంగురులు; బర్మా; బొంగరము.?

భ్రమరము. సం. తుమ్మెద; బర్మా.

భ్రమరించు. సం. అ. క్రి. తిరుగు.

భ్రమి. సం. తిరుగుడు; కత్తులసాన; సేనావిశేషము; బర్మా.

భ్రమించు. సం. అ. క్రి. తిరుగు; భ్రమపడు. రూ. భ్రమియించు. [పడినది.

భ్రష్టము. సం. విణ. జాఱినది, క్రింద

భ్రష్టుఁడు. సం. విణ. స్వధర్మమునుండి జాఱినవాఁడు, పతితుఁడు. రూ. భ్రష్టు.

## భ్రా

భ్రాంతము. సం. విణ. భ్రాంతి నొందినది; గిరగిర తిరిగినది.

భ్రాంతి. సం. అధ్యాసము, మిథ్యామతి; భ్రమణము; ఒక అర్థాలంకారము. [నది.

భ్రాజితము. సం. విణ. ప్రకాశము నొంది

భ్రాజిల్లు. సం. అ. క్రి. ప్రకాశించు.

భ్రాజిష్ణువు. సం.విణ. ప్రకాశించు స్వభావము గలవాఁడు; పరమాత్మ.

భ్రాత. సం తోఁడఁబుట్టినవాఁడు.

భ్రాతృజుఁడు. సం. ఆఁడుదానికి మేనల్లుఁడు; తోఁడఁబుట్టినవాని కొడుకు.

భ్రాతృవ్యుఁడు. సం. తోఁడఁబుట్టినవాని కొడుకు; శత్రువు. [కొడుకు.

భ్రాత్రీయుఁడు. సం. తోఁడఁబుట్టినవాని

భ్రామరము. సం. తెల్లని తేనె; సూదంటురాయి. విణ. భ్రమరసంబంధమైనది.

భ్రామిక. సం. విణ. ఆశ; కోరిక.

భ్రాష్ట్రము. సం. మంగలము, వేపుడుచట్టి.

## భ్రు

భ్రుకుంసుఁడు. సం. రూ. భృకుంసుఁడు, భ్రూకుంసుఁడు.

భ్రుకుటి సం. బొమముడి. రూ. భృకుటి.

## భ్రూ

భ్రూకుంసుఁడు. సం. స్త్రీ వేషముధరించి నాట్యమాడెడు పురుషుఁడు.

భ్రూకుటి. సం. బొమముడి.

భ్రూణము. సం. చూలాలు; గర్భస్థ శిశువు, గర్భపిండము.

భ్రూభంగము. సం. బొమముడి, బొమముడిపాటు.

భ్రూవు. సం. కనుబొమ. బ. భ్రూలు.

## భ్రే

భ్రేషము. సం. పతనము, జాఱుట; తన కుచితమయిన ధర్మమునుండి చలించుట.

## మ

మంకు. విశ. మొండి, మూర్ఖుఁడు; దుర్జనుఁడు; దుష్టస్త్రీ.

మంకుతనము. మొండితనము, మూర్ఖత్వము

మంకెన. బంధూకము†; ఎద్దుమీఁద నీళ్ళబిందెలు తెచ్చునపుడు ఆ బిందెలక్రింద కుదురుగా సంతనచేసి యుంచఁబడు బెత్తపు బుట్టల జత.

మంకెనలు. బ. ధాన్యవిశేషము.

మంకెలు. బ. బాలక్రీడా విశేషము.

మంక్షణము, మంకుణము } సం. పిక్కలకుఁ దొడిగికొను కవచము.

మంగ. పిండీతకము†.

మంగల. క్షౌరకజాతి.

మంగలకత్తి. క్షురము.

మంగలకత్తిరావు. కృత్తికా నక్షత్రము.

మంగలపక్కి. మత్స్యవిశేషము.

మంగలపిట్ట. ఏట్రింత.

మంగలము. బోరుసు, వేఁపుడు చట్టి.

మంగలవాఁడు, మంగలి } క్షౌరకుఁడు.

మంగలికోళ్ళు. బ. సన్నాయి.

మంగలిపని. క్షౌరము.

మంగళ. సం. పార్వతి; తెల్లగఱిక†.

మంగళదేవత. సం. లక్ష్మి.

మంగళము. సం. శుభము; క్షేమము; నిత్యము; ప్రశస్తకార్యములఁ జేయుట; గ్రంథారంభమున చేసెడి ప్రార్థనాదికము. విశ. శుభప్రదము; క్షేమంకరము.

మంగళవారము. సం. భౌమవారము.

మంగళసూత్రము. సం. బొట్టుదారము; మాంగళ్యతంతువు; తాలిబొట్టు.

మంగళహారతి, మంగళారతి } మి. మంగళకరమయిన ఆరతి, మంగళారాత్రికము.

మంగళాశాసనము. సం (వైష్ణవపరిభాషయందు) ఆశీర్వాదము.

మంగళుఁడు. సం. అంగారకుఁడు.

మంగళ్య. సం. పార్వతి; మల్లెపూవాసనగల అగరు; గోరోజనము; జమ్మి†; తెల్లవస†; సదాప†.

మంగళ్యము. పెరుఁగు; శిలుగ్రాంత†; మారేడు†; రావి†; చిఱుసెనగలు†. విశ. శుభకరము; సుందరము.

మంగి. మంగలవాఁడు.

మంగు. రూ. మాఁగు.

మంగుడు. ముఖమునందలి నల్లనిపొడ.

మంచము. సం. మంచె; మంచెము.

మంచి. మేలు. విశ. యోగ్యము; ఇష్టోక్తి; సాధువు; సామము, చతురుపాయములలో మొదటిది; శ్రేష్ఠము.

మంచిగంధము. శ్రీచందనము†.

మంచిది. అవ్య. అంగీకారార్థకము.

మంచినీళ్ళు. బ. మధురాంబువులు, పానయోగ్యమగు జలము.

మంచినూనె. తలంటుకొను తైలము.

మంచిపాము. నాగుఁబాము.

మంచిబెల్లము. చెఱుకురసముతో చేసిన బెల్లము.

మంచిమాట. సువచనము.

మంచిముత్తెము. అకృత్రిమమైన మౌక్తికము.

మంచియ. మంచె.
మంచివాఁడు. మంచి; బంగరుకొండ.
మంచె. చిన్నచేను మొదలగుచోట్ల కూర్చుండుటకై యెత్తుగా వేసెడు చప్పరమువంటి పందిరి; మంచము.
మంచెపుకోళ్లు. బ. ఖట్వాంగములు.
మంచెపుతొడగర. విణ. మంచము నంటుకొనిన వాఁడు.
మంచెపుపట్టెలు. బ. ఖట్వాదారువులు.
మంచెము. మంచము, ఖట్వ.
మంచు. హిమము. క్రి. మనుచు.
మంచుఁగొండ. హిమవత్పర్వతము.
మంచుకారు. హేమంతఋతువు.
మంచుకొండ. హిమవత్పర్వతము.
మంచుటిలదాల్పు. హిమాద్రి.
మంచుతఱి. హేమంతఋతువు.
మంచుత్రాగుడుపులుఁగు. చకోరము.
మంజరి. సం. చిగిరించిన లేఁత కొమ్మ; చిగురుగుత్తి; బొట్టుగు†; పెద్దముత్తెము; పూఁచిన లేఁతకొమ్మ; ఒక ఛందస్సు.
మంజిటి. మంజిష్ఠ†.
మంజిడి. చిత్రవర్ణవస్త్రము; నీలవస్త్రము.
మంజిమ-ము. సం. మనోజ్ఞత.
మంజిష్ఠ. సం. ఒకానొక లత; మిక్కిలి ప్రకాశించెడి యెఱుపు.
మంజిష్ఠారాగము. సం. బయటికిని విశేషముగా కనఁబడుచు లోపలను ఎప్పటికి వీడకుండెడు గాఢానురాగము.
మంజీరము. సం. కాలిఅందె, నూపురము.
మంజులము. సం. పాఁచి, నాఁచు; పొదరిల్లు; కూకురుగుండఁగి పక్షి. విణ. ఒప్పిదమైనది, సుందరమైనది.
మంజువాణి. సం. మంచిమాటలుగల స్త్రీ.
మంజువు. సం. విణ. మనోజ్ఞము, మనోహరము.
మంజూరు. హిం. అంగీకారము.
మంజూష. సం. పెట్టె.
మంజేన. మంజూష; చేపెట్టె.
మంజోతి } మంజోళి } వజ్రముల ఎత్తు.

మంట. అగ్నిజ్వాల; కోపము; చుఱుకు మనెడి నొప్పి.
మంటకము. సం. పూరీ, భక్ష్యవిశేషము.
మంటచెమురు ఎఱ్ఱగాఁ గాలిన గరిఁటెలోఁ బోయఁగా మండెడు చమురు.
మంటనేయి. మంటచమురు.
మంటపము. సం. మండపము.
మంటమారి విణ. జ్వలనశీలుఁడు, కోపశీలుఁడు, మిక్కిలి కోపదారి.
మంటికుండ. కుండ. [యిలు.
మంటినూనె. మట్టితైలము. వా. కిరసనా
మండ. తరుశాఖ; ఉపశాఖ; బొరుసు, వేఁపుకుకుచ్చు; చీలమండ; సం. ఉసిరిక.
మండకంచెము. అంచుకట్టిన కంచము.
మండనము. సం. అలంకారము; అలంకరించుట. విణ. అలంకరించునది.
మండపము. చవిక. సం. చుట్టును నడుమను మఱుఁగు లేక స్తంభములు నిలిపి కట్టిన కట్టడము; చావడి. [పము.?
మండపి. సం. ఒక బచ్చలి†; చిన్న మండ
మండము. చేఁపలఁబొడుచు చిల్లకోల. సం. మీఁగడ; గంజి; నూనె మొదలగువాని తేట; ఆముదపుఁజెట్టు; భూషణము; ఒకదినును కూరాకు.
మండలము. సం. పరివేషము; దేశము; కుష్ఠము; విలుకాఁడు; రెండుకాళ్ళతో మండలాకారముగా నిలుచుట; పన్నిద్దఱు రాజులు; సమూహము; వలయాకారముగాఁ దీర్చిన యొక వ్యూహము; కుక్క; సూర్యచంద్రాదుల బింబము; రేఖాకార చతురస్రాది మండలము.
మండలాగ్రము. సం. పెద్దకత్తి.
మండలి. సం. సూర్యుఁడు; మండలేశ్వరుఁడు; గుండ్రముగా ఏర్పడిన గుంపు; పాము; పిల్లి; కుక్క.
మండలేశ్వరుఁడు. సం. అధీశ్వర సార్వభౌములకంటె ఇతరుఁడైన రాజు, చతుశ్శత (400) యోజనపరిమితమైనభూమికి రాజు.
మండవాయి. గుల్మవాయువు.
మండహారకుఁడు. సం. గమళ్లవాఁడు.
మండాటము. దైన్యముతో యాచించుట.

మండాడు స క్రి. దైన్యముతో యాచించు.
మండాము. రూ. మండము. [పాదము.
మండి ఒక కాలు నేలమోకరించుట,ఆలీఢ
మండిగంద్రలు. బ. ధాన్యవిశేషము.
మండిగము. వాకిటిక్రింద అడ్డుగా నమ
ర్చిన కొయ్య, గడప శిల. [వాఁడు.
మండితుఁడు సం.విణ. అలంకరింపఁబడి-
మండియ. జొన్నకంకులు పొగాకు మొద
లగునవి బ్రుగ్గుటకై పోగుచేసి మీఁద కప్పి
పెట్టుట.
మండిలూటి. బయట పొటమరింపక
లోపల నణిగియుండు వ్రణము.
మండీ. రూ. మండి.
మండు అ. క్రి. అగ్ని ప్రజ్వలించు;చుఱుకు
. మని నొచ్చు; ఈర్ష్యాదులచేతపించు.
మండునెల. వసంతఋతువు.
మండువా ఒకతట్టు గోడలేని గుఱ్ఱాల
పాక; దూలముల సరియెత్తున స్తంభముల
మీఁదికి దించిన పాక.
మండూకపర్ణము. సం. దుండిగము.
మండూకపర్ణి. పొన్నగంటి†; బెండ†;
మంజిష్ఠ†.
మండూకము సం కప్ప; దుండిగము†.
మండూకుఁడు. సం. ఒక ఋషి.
మండూరము. సం. ఇనుపచిట్టెము; ఇనుప
చిట్టెముతో చేసిన సిందూరము.
మండె. కచ్చెలదించి కంకిగోసి ప్రోగు
చేసినది. [పూరి
మండేఁగ. (పంచదార వేయని) గోదుమ
మండెము. మండలాధిపతుల భూమండ
లము.
మండ్ర. ఒక ముండ్లచెట్టు.
మండ్రగబ్బ. నల్లని పెద్ద తేలు.
మండ్రాటకాఁడు. విణ. పోరాడువాఁడు.
మండ్రాటము. సంతాపము.
మండ్రాడు. అ. క్రి. సంతాపించు.
మంత. సం. విణ. ఆలోచించువాఁడు;
మననము చేయువాఁడు.
మంతనము. మంత్రణము, ఆలోచన;
ఏకాంతము; రహస్యము; త్రిశక్తులలో
మూఁడవది.

మంతరము ప్రసవోపాయము; జాలవిద్య
మంతరసాని. మంత్రసాని.
మంతవ్యుఁడు. సం. విణ. మననముచేయఁ
దగినవాఁడు, పరమాత్మ; ఆలోచింపఁ
దగినవాఁడు.
మంతిరి. మంత్రి.
మంతిరించు. అ. క్రి. మంత్రించు.
మంతు. ప్రసిద్ధి; మంత్రి; చదరంగమున
మంత్రిగానుంచుకొన్న కాయ;
మంత్రము,
మంతుకెక్కినవాఁడు. విణ. ప్రసిద్ధుఁడు.
మంతువు. సం. తెలివి,బుద్ధి; అపరాధము;
మనుష్యుఁడు; రాజు.
మంతుసాని. మంత్రిభార్య. [వాఁడు.
మంత్రకాఁడు. ఇంద్రజాలవిద్య నెఱిగిన
మంత్రజిహ్వుఁడు. సం.అగ్నిహోత్రుఁడు.
మంత్రణ-ము సం. రహస్యాలోచన.
మంత్రతంత్రతులాలామాలములు. మి. వివి
ధమైన కుటిలోపాయములు.
మంత్రము. రూ. మంతరము. సం. రహ
స్యపు మాట; దేవతా సాక్షాత్కారము
చేసుకొనెడిమంత్రము; గాయత్రి మొ॥;
బ్రాహ్మణమునకంటె వేఱైన వేదభాగ
ము; మననము చేయువానిని రక్షించునది
మంత్రవాది. వ్య. మాంత్రికుఁడు.
మంత్రసాని. సావిక,సుఖముగా ప్రసవింప
నుపాయము చేసెడు చికిత్సకురాలు.
మంత్రాంగము. సం. తంత్రము, మంత్రి
త్వము.
మంత్రి. సం. బుద్ధిసహాయుఁడు; సహా
యుఁడు, రాజ్యకార్యములు తెలిసిన
ప్రధాని.
మంత్రించు. సం. అ. క్రి. మంత్రము
చేయు,మంత్రముపఠించు;ఆలోచనచెప్పు
మంథదండము. సం. కవ్వము.
మంథనము. సం. త్రచ్చుట; కవ్వము.
మంథని పెరుఁగు త్రచ్చెడు కుండ.
మంథము. సం. కవ్వము; కంటినొప్పి;
అంబలి.
మంథరజ్జువు. సం. కవ్వపుత్రాడు.
మంథరము. సం. కవ్వము. విణ. చొరవ

లేనిది; మెల్లగాఁ బోవునది; వంకరైనది; విరివియైనది.
మంథాద్రి. సం. కవ్వపుఁగొండ, మందరగిరి. రూ. మంథశైలము, మంథాచలము మొ.
మంథానము. సం. కవ్వము.
మంథుఁడు. సం. సూర్యుఁడు.
మంథోదధి. సం. పాలసముద్రము.
మంద. గోష్ఠము; ఊరికి వెలుపల పశువులుండు చోటు; పశుసమూహము, గోబృందము; గొల్లపల్లె, వ్రజము.
మందకట్టు. గొల్లపల్లెలవారు ఏర్పఱచుకొన్న ఏర్పాటు. [వాఁడు.
మందగామి. సం. విణ. మెల్లగా నడచు
మందగించు. అ. క్రి. మందమగు.
మందగొను. అ. క్రి. మందగాఁగూడు
మందట. సమీపము; అడఁకువ; వ్యవహార యోగ్యము. [ఎదిరించు.
మందటలాఁడు. అ. క్రి. తగవులాడు;
మందటిలు(ల్లు). అ. క్రి. అడఁగు.
మందడి. మందుర, గుఱ్ఱపుశాల.
మందడీఁడు. గుఱ్ఱపువాఁడు.
మందపసరము. మందలోనుండెడి పశువు (సామాన్యముగా పశువు); గోవు.
మందపిచ్చుక. ఖంజరీటము.
మందప్రోయాలు. గొల్లది.
మందము. విణ. దట్టము; స్థూలము; దళసరి. సం. గజజాతివిశేషము. విణ. చొరవలేనిది; మెల్లనిది; కొంచెము.
మందరము. సం. కవ్వపుఁగొండ, మందరపర్వతము; స్వర్గము; మందారవృక్షము. విణ. అలసము; బహుళము.
మందరి. వైద్యుఁడు.
మందల. మేర; మనుగడ; సమీపము.
మందలించు. స. క్రి. చెప్పు; ఆజ్ఞాపించు; మనవిచేయు; హెచ్చరించు; తలఁచు.
మందలింపు. వ్యవహారము.
మందస-ము. పెట్టె.
మందస్మితము. సం. చిఱునవ్వు.
మందహాసము. సం. చిఱునవ్వు.
మందాకిని. సం. గంగ; ఆకాశగంగ; ఒకానొకవృత్తము.
మందాకు. ఓషధి.
మందాక్షము. సం. సిగ్గు.
మందారము. మేఘావరణము. సం. కల్పవృక్షము; ఒక దేవతావృక్షము; జిల్లేడు†; బాడిదము†. [కాలంబలము.
మంది. జనసమూహము; పరిజనము;
మందిరము. సం. దేవతాగృహము; ఇల్లు; పట్టణము; సముద్రము.
మందీభవించు. సం. అ. క్రి. మందమగు.
మందు. ఔషధము; వశ్యౌషధము; ప్రతిక్రియ; ఉపాయము. విణ. దుర్లభము.
మందుఁడు సం. శనిగ్రహము. విణ చొరవలేనివాఁడు; అల్పుఁడు; ఇచ్చవచ్చినట్టుతిరుగువాఁడు; నిర్భాగ్యుఁడు; మూర్ఖుఁడు; వ్యాధిగ్రస్తుఁడు; చిత్తశుద్ధిలేనివాఁడు.
మందుపట్టడ. బాణసంచు చేసెడుశాల.
మందుభాయి. నల్లమందు తినువాఁడు.
మందుమల. మందుచెట్లుండు కొండ, ద్రోణము.
మందుర. సం. పడక; గుఱ్ఱాలశాల.
మందురా. చంద్రుఁడు.
మందురికుఁడు. సం. గుఱ్ఱపువాఁడు.
మందులమారి. విణ. మర్దు మందుపెట్టువాఁడు; మర్దు మందుపెట్టునది.
మందెమేలము. ఉపేక్ష; చనవు; స్నేహము, ప్రేమము.
మందేహుఁడు. సం. ఆశచెడినవాఁడు.
మందోష్ణము. సం. కనువెచ్చ, ఇంచుకవేఁడి, విణ ఇంచుకవేఁడియైనది.
మంద్రము. సం. విణ. శిరమందు పుట్టెడి గంభీరధ్వని.

మంపిలు(ల్లు). అ. క్రి. మత్తిల్లు.
మంపు. మత్తు; మైకము.
మంపుగొను. అ. క్రి. మత్తిల్లు.
మంబరము. దహనము.
మంబరసేయు. స. క్రి. దహించు.
మంబె. నితంబ పార్శ్వము.
మకరందము. సం. పూఁదేనె.
మకరకంఠి. సం. నడుమ మొసలి ముఖ మేర్పఱచిన కంఠభూషా విశేషము.
మకరకుండలము. సం. మొసలిముఖ మేర్పడఁజేసిన పురుషుని కర్ణభూషా విశేషము.
మకరకేతనుఁడు. సం. మన్మథుఁడు.
మకరతము. మరకతము.
మకరతోరణము సం. మొసలిరూప మేర్పడఁజేసిన తోరణము.
మకరధ్వజుఁడు. సం. మన్మథుఁడు.
మకరము సం. పెద్దచేఁప; మొసలి, ఒక నిధి; ఒకరాశి; అభినయహస్తవిశేషము.
మకరాంకుఁడు. సం. సముద్రుఁడు; మన్మథుఁడు.
మకరాలయము. సం. సముద్రము.
మకరాశ్వుఁడు. సం. వరుణుఁడు.
మకరిక. సం. మకరికా పత్రము.
మకరికాపత్రము. సం. స్త్రీలకు చెక్కిళ్లు మొదలగు తావులయందు లత్తుకతో వ్రాసెడు మకరరూపమగు రేఖ.
మకరివల. మృగములను బట్టెడు ఒక దినుసువల. [నిలుచుస్థలము.
మకాము. హిం. బస; ప్రయాణమునందు
మకిల. ముఱికి, మాలిన్యము; వలువు; కళంకము.
మకుటము సం. కిరీటము.
మకురము. సం. అద్దము; పొగడ; కుమ్మరి సారెఁద్రిప్పుడుకఱ్ఱ.
మకురు. విణ. మూర్ఖము
మకురుతనము. మూర్ఖ్యము, మొండితనము.
మకుష్ట(ష్ఠ)కము. సం. అడవిపెసలు
మకూలకము. సం. దంతిచెట్టు.
మక్క. బిడ్డలుఁగన్న స్త్రీకి పొత్తికడుపునఁబుట్టెడి అపాయకరమైన నెత్తురుగడ్డ; కాలఖండము; నితంబైకపార్శ్వము.
మక్కనగాయ. మక్క(గడ్డ).
మక్కల్లము. సం. ఒకశూలరోగము.
మక్కళించు. అ. క్రి. తిరుగుకొను; సరిపడు; సరిపోలు. ప్రే. తిరుగుకొనఁజేయు; సరిపఱచు; సరిపోల్చు.
మక్కా } తురకల పుణ్యక్షేత్రము.
మక్కా
మక్కి. విణ. నిస్సారము.
మక్కు. మాలిన్యము. అ. క్రి. కాంతిహీనమగు; నవయు; చచ్చు. స. క్రి. గీఱు.
మక్కువ. కూరిమి, ప్రేమ.
మక్కెలు. బ. ఎముకలు.
మక్తా. హిం. గుత్త.
మక్షిక. సం. ఈఁగ.
మఖము. సం. యజ్ఞము.
మగ. పుంస్త్వము; [శౌర్యము.
మగఁటిమి. పౌరుషము, మగతనము;
మగఁడు. పురుషుఁడు, పెనిమిటి; రాజు; శూరుఁడు. [ధర్మము.
మగచెయ్వులు. బ. మగపనులు, గ్రామ్య
మగతనము. పౌరుషము; శూరత్వము.
మగది. పురుషజంతువు.
మగధము. 56 దేశములలో నొకటి.
మగధుఁడు. సం. వంశావళి చదివెడువాడు
మగనాలు. పతివత్ని, మగఁడుగలఆఁడుది
మగనిపేరెదనున్నవగలాఁడి. లక్ష్మి.
మగనిసైఁదోడు. దేవరుఁడు; వసాండ్ర.
మగపంతము. శూరత్వము.
మగపాడి. శౌర్యము.
మగపోఁడుములు. బ. గ్రామ్యధర్మము.
మగమాని కవునాలు. వజ్రాయుధము.
మగమానికము. వజ్రము, రవ.
మగఱాతివాలు. వజ్రాయుధము.
మగఱాయి. వజ్రము.
మగవాఁడు. పురుషుఁడు; శూరుఁడు.
మగిడి. పాములవాఁడు ఊఁదెడువాద్యవిశేషము.
మగుడ. ద్ర. అవ్య. పునరర్థకము, తిరుగ.
మగుడఁబడు } అ. క్రి. మరలు.
మగుడు.
మగుడుచే. ప్రే. మగుడఁజేయు; మరలించు. రూ. మగుడ్చు.

మగులు. గోడమీఁది కప్పు. [గోడ.
మగులుగోడ. మగులు పెట్టినగోడ, కప్పుపై
మగువ. స్త్రీ.
మగ్గపుగుంత. సాలెవాఁడు నేయుటకుఁ గూర్చున్నప్పుడు కాలు చాఁచుకొనెడు పల్లము.
మగ్గము. సాలెవాఁడు నేసెడుయంత్రము.
మగ్గరి. సాలెవాఁడు.
మగ్గు. అ. క్రి. ఉక్కచే చెమ్మగిల్లిచెడు.
మగ్గుడు. మగ్గుట.
మగ్గుడుపాఱు. అ. క్రి. మగ్గు.
మగ్దూరు. హిం. అధికారము; శక్తి.
మగ్నము. సం. విణ. మునిఁగినది.
మగ్నుఁడు. సం. విణ. మునిఁగినవాఁడు.
మఘ. సం. ఒకనక్షత్రము. [యజ్ఞము.?
మఘము. సం. ఒక దీవి; ఒక పూవు;
మఘవంతుడు. సం. ఇంద్రుఁడు.
మఘవగోపము. సం. ఇంద్రగోపము.
మఘవుఁడు. సం. ఇంద్రుఁడు.
మఘి. సం. మొక్కజొన్నలు.
మఘోని. సం. శచీదేవి.
మచర్చిక. సం. శ్రేష్ఠవాచకము.
మచ్చిక. ప్రేమ, మోహము; కాంక్ష; ఉపలాలనము. వా. మచ్చికె.
మచ్చికపడు. అ.క్రి. మరులుకొను; మరగు.
మచ్చిగ. రూ. మచ్చిక.
మచ్చెకంటి. మత్స్యాక్షి, చేఁపలవంటి కన్నులుగల స్త్రీ; స్త్రీ.
మచ్చెము. మత్స్యము, చేఁప.
మచ్చ. తిలకము, పుట్టినపుడే దేహమునందుఁ గలిగిన నల్లని (రేక) యెఱ్ఱని చుక్క; గాయము మొదలైనవి మానిన పిమ్మట దేహమునం దేర్పడెడు గుఱుతు, కిణము.
మచ్చమాయు. అ క్రి. నశించు.
మచ్చము. గుఱుతు.
మచ్చరము. మత్సరము; ద్వేషము.
మచ్చరి. ద్వేషి; చోరుఁడు; మాత్సర్యశీలుఁడు. [ర్యము నొందు.
మచ్చరించు. అ. క్రి. ద్వేషించు; మాత్స
మచ్చరికము. మాత్సర్యము; ద్వేషము; పోటి.

మచ్చరికించు. రూ. మచ్చరించు.
మచ్చరీఁడు. విణ. మత్సరము కలవాఁడు.
మచ్చవెన్నుఁడు. పార్థుఁడు, అర్జునుఁడు.
మచ్చు. మీఁద కట్టడములేని మిద్దెటిల్లు; చొక్కపొడి; మృగాదులు వలలోఁ దగులుకొనుటకై వలకు సమీపమున నుంచఁబడు ఆహారము, ప్రలోభనము; వన్నె సరిగానున్నదని చూచుకొనుటకై యగసాలెవాఁ డిచ్చెడు వెండి బంగారముల కమ్మి. బ. వన్నె యొరసి పరీక్షించుటకై యగసాలె మొదలగు వారుంచుకొనియుండెడు వెండి బంగారముల కమ్ములు.
మచ్చుకత్తి. కొమ్మలునరికెడుమోటకత్తి.
మచ్ఛము. సం. చేఁప. [చెప్పిన, ఈ.
మజుకూరు. అదీనవము. హిం. పైన
మజుబతు. హిం. విణ. గట్టి.
మజూరి హిం. దినపుకూలి.
మజ్జ. సం. చెట్టుచేవ; ఎముకల యందలి నేయి, కొవ్వువంటి పదార్థము.
మజ్జన బావి. స్నానము చేయు బావి.
మజ్జనము. సం. మునుఁగుట; స్నానము.
మజ్జిగ. చల్ల, తక్రము.
మజె. / మజో. / మజ్జె. } అవ్య. ప్రశంసను తెలుపునది.
మజ్జరి. చక్కని రూపమును మంచి ప్రాయమును గలిగి సమృద్ధిగ పాలిచ్చెడు యావు.
మజ్జరె(రే) / మజ్జా / మజ్జారె(రే) } అవ్య. మజో, ప్రశంసార్థకము. రూ. మజ.
మటమట. రూ. మలమల.
మటమటలాడు. అ.క్రి జ్వలించు, మండు.
మటిక. గోరుచిక్కుడు†.
మటుమాయ-ము. మిక్కిలిమాయము.
మటుమాయకాఁడు / మటుమాయలాఁడు } విణ. మిక్కిలి మాయగలవాఁడు
మట్ట. కొబ్బరిచెట్టు తాటిచెట్టు మొదలగువాని కొమ్మ; ఆవులు మొదలగువాని తోఁక.

మట్టగించు. స. క్రి. తగ్గించు; అడఁచు
మట్టగిడుసు. మత్స్యభేదము.
మట్టపలక. మట్టముచూచెడు పలక.
మట్టమధ్యాహ్నము. మి. పట్టపగలు.
మట్టము కొలఁది. విణ. తక్కువ; పొట్టి; సమము.
మట్టసము. విణ. కుఱుచైనది; పరిమితము.
మట్టసి. విణ. పొట్టివాఁడు. [వ్యాపించు.
మట్టాడు. అ. క్రి. నడచు; సంచరించు;
మట్టి. మృత్తిక.
మట్టిక. గోరుచిక్కుడు†.
మట్టితైలము. మి. మట్టివలన దీసెడునూనె
మట్టియ. మట్టె; మగవాని కాలి రెండవ వ్రేలిమించు బ. ఆఁడుదాని కాలి రెండవ వ్రేలిమెట్టెలు.
మట్టు. త్రొక్కుడు; కుదురు; ప్రదేశము; మితి; పర్యంతము. స. క్రి. త్రొక్కు. విణ. తక్కువ; మితము.
మట్టుకాఁకర. కర్కోటిక†.
మట్టుకొను. అ. క్రి. కుదురుకొను ప్రే. మట్టుకొలుపు.
మట్టుచేయు. స. క్రి. తగ్గించు.
మట్టుపడు. అడఁగు అ. క్రి. కుదురుపడు ప్రే. మట్టుపఱుచు.
మట్టుపెట్టు. స. క్రి. చంపు.
మట్టుబచ్చలి. దుంపబచ్చలి, ఉపోదక†.
మట్టుబీఱ. ఒక దినుసుబీఱ†.
మట్టుమిగులు. } అ. క్రి. అతిక్రమించు.
మట్టుమీఱు.
మట్టె. మగవాని కాలిరెండవ వ్రేలిమించు బ. ఆఁడుదాని కాలిరెండవ వ్రేలిమెట్టెలు విణ. బిట్టుచాలుగలది.
మట్ర. దున్నునపుడు కొంద్రతిరుగక నడుమ నిలిచెడు కొంచెము తావు.
మఠము. సం. దేవగృహము; సంన్యాసులు మొదలగువారు ఉండెడుచోటు.
మఠ్యము. సం. తాళభేదము, పదిమాత్రల కాలము.
మడ. ప్రవాహమార్గము.
మడఁక. మడుపు; అరక.
మడఁగు. అ. క్రి. వంగు; మరలు.
మడఁచు. ప్రే మడఁగఁజేయు.

మడఁతి } స్త్రీ.
మడఁతుక
మడఁది. స్త్రీ, మడఁగియుండునది.
మడకత్తి. లావుకత్తి.
మడచెట్టు. ఒకానొకచెట్టు.
మడత. వళి, (వస్త్రపు) మడపు; (కడుపు మీఁది) ముడుపు; భక్ష్యవిశేషము.
మడత్రొక్కు. స. క్రి. తాటాకులుదొంతిగా అఁణగఁద్రొక్కు
మడమ. గుదికాలు, పార్ష్ణి.
మడవ. మళ్ళకు పాదులకు నీళ్లుపాఱెడు కాలువముఖము.
మడవచేఁప. మత్స్యవిశేషము.
మడవు. అ. క్రి. విముఖమగు; నిష్ఫలమగు
మడి ధౌతవస్త్రము, మడుఁగుబట్ట; కేదారము, వరిపొలము; చాకపుపాదు; శుద్ధి విణ. పరిశుద్ధము; వృత్తియందు ఉత్తరపదమైనమడుఁగు శబ్దమునకు ఆదేశముగా వచ్చెడి రూపము. (ఇనుమడి, ముమ్మడి యని.)
మడికాసు. వెండి, రజతము
మడికానుగట్టు కైలాసము, రజతాద్రి
మడికానుమలఱేఁడు. కైలాసాధిపతి, శివుఁడు.
మడిచేలు వైష్ణవస్త్రీలు ముందుండి యొత్తి వెనుకకు చెక్కుకొను కోకచేలు.
మడిపెసలు. బ. మడియందు పైరగు నల్ల పెసలు.
మడిమంచె—ము విణ బలహీనము.
మడియుఁడు విణ. మూఢుఁడు.
మడియాలు చాకలత.
మడియించు. స క్రి. చంపు.
మడియు. అ. క్రి. మరణించు, దునుఁగు.
మడివేలు. చాకలవాఁడు.
మడినంచి. మడుఁగు వస్త్రములంచు కొనెడు పంచి.
మడినంది. చంక.
మడుఁగు. గుణము, రెట్టి; హ్రదము; కొలను; పరిశుద్ధి; పరిశుద్ధవస్త్రము; ఎనిమిదిపిసెల కొలఁది; అడఁకువ. బ. ఆకుమడుపు. విణ. పరిశుద్ధము. అ. క్రి. అడఁగు; వంగు.

మదుఁచే. క్రి. మదుఁగఁజేయు.
మదుపు. మడత; మడుఁగువస్త్రము. బ ఆకుచుట్టలు. స. క్రి. చంపు.
మదువు. రూ. మడుఁగు.
మదువులు. బ. ఆకుమదుపు.
మద్గు. రూ. మడుఁగు.
మద్ది. కిట్టము, నూనెమొదలగువానియందు అడుగు. నిలిచెడుమురికి. విణ. మూఢుఁడు
మద్దు. ఇనుపగుండు.
మద్దుకత్తి మచ్చుకత్తి, మోటకత్తి.
మద్దువు సం. గుమ్మెట, టుకుము.
మణఁగు రూ. మడఁగు.
మణి. సం. పచ్చటాయి మొ॥; ముత్యము మొ॥; మంతి; మనికట్టు; మేఁక మెడ చన్ను; మగవాని కామ చివర; సర్వవిశేషము.
మణికట్టు. మి. మణిబంధము.
మణికము. సం. కాఁగు, బాన.
మణికారుఁడు. సం. రత్నములకు సాన పట్టువాఁడు. [మణిగె.
మణిగ. అప్ర. మళిగ, దుకాణము. రూ.
మణిగణనికరము. సం. ఒక వృత్తము.
మణిగము. అధికారము.
మణిగాననము. సన్న సున్నపు పూఁత.
మణితము. సం. కూకిపలుకు.
మణిపుష్పకము సం. సహదేవుని శంఖము. [కలిపిన కవిత్వము.
మణిప్రవాళము. సం. రెండు భాషలు
మణిబంధము. సం. చేతి మణికట్టు.
మణిభిత్తు సం వజ్రము, రవ్వ.
మణిరంజనము. సం. వర్ణపు తీగ.
మణివకాఁడు. విణ. అధికారి.
మణివము. అధకారము.
మణిసరులు. బ. ధాన్య విశేషము.
మణిసిల. కొండమీఁది యొకదినుసు, రొట్టమన్ను.
మణిహము. వాణిజ్యము
మణుఁగు. రూ. మడుఁగు
మణుఁగుఁబూలు బ. జంతికెల లో భేదము, భక్ష్య విశేషము. రూ. మణుఁగుఁ బువ్వులు.
మణుఁచు. క్రి. అణఁచు; వంచు.
మణువు. రూ. మడుఁగు.
మతెదారు. హిం గ్రామవ్యవహారి.
మతంగజము. సం. ఏనుఁగు. [వాఁడు.
మతంగుఁడు. సం. ఒక ఋషి; మాదిగ
మతకము. మాయ; కపటము.
మతకరి. విణ. మాయావి.
మతము. సం. అభిప్రాయము; సమ్మతి; శాస్త్రము. విణ. సమ్మతము; తెలియఁబడినది; పూజింపఁబడినది. (త్రిమతములు—అద్వైతము, విశిష్టాద్వైతము, ద్వైతము—వైష్ణవము, మాధ్వము, స్మార్తము షణ్మతములు—వైష్ణవము, శైవము, శాక్తము, గాణపతము, సౌరము, కాపాలికము.) [తాత్పర్యము,
మతలబు. హిం. విషయము, సంగతి.
మతల్లిక. సం ప్రశస్తవాచకము, మిన్న.
మతాబు. చంద్రజ్యోతి.
మతి. సం. శాస్త్రచింతనాదులచేఁ గలుగు వర్థ నిర్ణయ జ్ఞానము; యిచ్ఛ; తలఁపు.
మతిమతి. సం. బుద్ధిమంతురాలు.
మతిమంతుడు. సం. బుద్ధిమంతుఁడు.
మత్కుణము. సం. నల్లి; నారికేళము†; కొమ్ములులేని యేనుఁగు. [మగవాఁడు.
మత్కుణుఁడు. సం. గడ్డము మీసములేని
మత్తకాసిని. సం. ఉత్తమ స్త్రీ.
మత్తము. సం. మదముపట్టినఏనుఁగు. విణ. మదముపట్టినది.
మత్తవారణము. సం. ఇంటిముంగిలి యావరణము; మదించినఏనుఁగు; ఒఱగుదిండు?; గావు తలగడ;? కటకటా.?
మత్తా. హిం. మత్తు.
మత్తాబు. చంద్రజ్యోతి.
మత్తాలంబము. సం. ఇంటిముంగిలి ఆవరణము; కటకటా.?
మత్తి కామము.
మత్తికాఁడు. విణ. కాముకుఁడు.
మత్తిలు(ల్లు). అ క్రి. మదించు, మత్తుగొను.
మత్తు. మంపు, మదము, గజాదిమదము.
మత్తుఁడు. సం. విణ. మదించినవాఁడు, మత్తుగొన్న వాఁడు.

మత్సరము. సం. ఈర్ష్య, ఓర్వలేకపోవుట; క్రోధము. విణ. ఈర్ష్యకలది; క్రోధము గలది.
మత్స్యండి. సం. కండచక్కెర, పటిక బెల్లము.
మత్స్యధాని. సం. మీలబుట్ట.
మత్స్యపిత్త. సం. కటుకరోహిణి†.
మత్స్యబంధనము. సం. చేఁపల గాలము.
మత్స్యము. సం. చేఁప; 56 దేశములలో నొకటి.
మత్స్యవేధనము. సం. చేఁపలగాలము.
మత్స్యాక్షి. సం. పొన్నగంటికూర; సోమిద కూర; మచ్చెకంటి.
మథనము. సం. త్రచ్చుట.
మథించు. సం. స. క్రి. త్రచ్చు.
మథితము. సం. నీళ్లు కలియని పెరుఁగు త్రచ్చిన మజ్జిగ. విణ. త్రచ్చఁబడినది; ఒరియఁబడినది.
మథుర. సం. మధురానగరము.
మదకలము. సం. మదపుటేనుఁగు. విణ. మత్తుచేత వ్యక్తముకాని మాటలంకలది.
మదట. విణ. మత్తము; మత్తుఁడు; మత్తురాలు.
మదనగంధులు. బ. ధాన్యవిశేషము.
మదనచేతులు. బ. దంతెలు.
మదనము. సం. ఆమని; ఉమ్మెత్త†; మంగ†; మయినము. [పిల్లి.?
మదని. సం. కస్తూరి; మద్యము; జవాది
మదనుఁడు. సం. మన్మథుఁడు.
మదపుటేనుఁగు. మత్తగజము.
మదమడఁచు. మి. స. క్రి. చంపు.
మదము. సం. క్రొవ్వు; ఏనుఁగుక్రొవ్వు; రేతస్సు; ఏనుఁగు రేతస్సు; కస్తూరి; గర్వము; సంతోషము. (త్రిమదములు — విద్యామదము, ధనమదము, కుల మదము. అష్టమదములు—అన్నమదము, అర్థమదము, స్త్రీమదము, విద్యామదము, కులమదము, రూపమదము, ఉద్యోగమదము, యౌవనమదము.)
మదల. విణ. దురాగ్రహముగలవాఁడు.
మదలతనము. అలసత్వము.
మదశౌండము. సం. జాజికాయ†.
మదస్థానము. సం. మద్యపానము; కల్లంగడి.
మదహస్తి. మత్తహస్తి, మదపుటేనుఁగు.
మదావలము. సం. గజము.
మది. హృదయము; మతి.
మదించు. అ. క్రి. తలఁచు. స. క్రి. మదింపుచేయు. సం. అ. క్రి. క్రొవ్వు. రూ. మదియించు.
మదింపు. అంచనా.
మదికొలంకు. మానససరోవరము.
మదికొలంకువులుగు } మానసౌకము,
మదికొలనునెక్కొనుపిట్ట } హంస.
మదిమది. నెమ్మది, నిశ్చింతత.
మదిర. సం. కల్లు.
మదిరాక్షి. సం. మదముకప్పినకన్నులుగల స్త్రీ; స్త్రీ.
మదీయము. సం. విణ. నాది
మదుగు. ఆమడు; చేలకు నీళ్లు పారెడు కాలువ.
మదువు. ఆకుపచ్చ.
మదుము. రూ. మదుగు.
మదురు. గోడమీఁది కప్పు. అ. క్రి. కమియు.
మదురుగోడ. మదురుపెట్టినగోడ.
మదురువు. మద్యము; మత్తు.
మదులు. వా. మదురుగోడ.
మదువు. రూ. మదుగు.
మదోత్కటము. సం. మదపుటేనుఁగు. విణ. మిక్కిలి మదించినది.
మద్దతు. హిం. సహాయము.
మద్గురము. సం. బొమ్మడాయచేఁప.
మద్గువు. సం. నీరు;నీరుకాకి; కన్నెలేడి; ఒకచేఁప ?
మద్దళ. మృదంగము.?
మద్ది. అర్జునము†.
మద్దికాయలు. బ. బాలకుల చెవితమ్మెల నుంచెడు భూషణవిశేషము.
మద్దు. పద్దు.
మద్దెల. చర్మవాద్యవిశేషము, మర్దలము.
మద్దెలరూపుచుక్క (రిక్క). ధనిష్ఠా నక్షత్రము.
మద్దెళన. ముష్టియుద్ధాదిమ గతిభేదము.
మద్యము. సం. సుర, కల్లు.
మద్రదేశము. సం. 56 దేశములలో నొకటి.
మధుక. అతిమధురము†; తిప్పతీఁగె.?
మధుకము. సం. అతిమధురము; ఒకపక్షి; ఇప్ప†; నెమలి.?

మధుకరము. సం. తుమ్మెద. [వాఁడు.
మధుకుఁడు. సం. వంశావళిఁ జదువు
మధుక్రమము. సం. మరల మరల సురను గ్రోలుట.
మధుద్రుమము. సం. ఇప్ప†. [గ్రోలునది.
మధుపము. సం. తుమ్మెద. విణ. మధువు
మధుపర్కము. వా. పెండ్లిలో వధూ వరులకిచ్చెడు వస్త్రము. సం. షోడశోపచారములలో నొకటి, చక్కెర తేనె పెరుఁగు నెయ్యి నీరు కలసిన యది; నెయ్యి పెరుఁగు తేనె; పెరుఁగుతోఁగూడిన తేనె. [నీలిచెట్టు.
మధుపర్ణి. సం. గుమ్ముడు†; తిప్పతీఁగ;
మధుమేహము. సం. మూత్రరోగ విశేషము.
మధుయష్టిక. సం. అతిమధురము†.
మధుర. సం. ఒక మోక్షపురి; సదాప†; అడవిసదాప†; పాలకూర.
మధురకవిత్వము. సం. చతుర్విధ కవిత లలో నొకటి.
మధురత్రిఫలము. సం. ద్రాక్ష కాశ్మర్య ఖర్జూరఫలములు.
మధురము. సం. బెల్లము; జిలకఱ†; విషము; తియ్యన. విణ. తియ్యనిది; ఇంపైనది. [పాల†; పాల†.
మధురస. సం. చాఁగ†; ద్రాక్ష; పిన్న
మధురాక్కర. మి. అక్కరలలో భేదము.
మధురాలాప. సం. గోరువంక.
మధురిక. సం. అడవిసదాఁప†.
మధురిపువు(ఁడు). సం. విష్ణువు.
మదురిమ—మ. సం. తియ్యన.
మధులిట్టు. సం. తుమ్మెద. రూ. మధులిహము.
మధువారము. సం. మధుక్రమము.
మధువు. సం. పాలకూర; నీరు; పాలు; కల్లు; తేనె; పూఁదేనె; చైత్రమాసము; వసంతఋతువు; ఇప్ప†; ఇప్పపూవుల సారా; అతిమధురము†; గోరంట†.
మధువ్రతము. సం. తుమ్మెద.
మధుశిగ్రువు. సం. ఎఱ్ఱపువ్వుల మునగ†.
మధుశ్రవ. సం. తెల్ల గురిజ†.
మధుశ్రేణి. సం. చాఁగ†.
మధుష్ఠీలము. సం. ఇప్ప†.
మధునఖుఁడు. సం. మన్మథుఁడు.
మధునన్యకము. సం. ఈఁద†; ఖర్జూరము†
మధుసారధి. సం. మన్మథుఁడు.
మధుసూదనము. సం. తుమ్మెద.
మధుసూదనుఁడు. సం. విష్ణువు.
మధుస్రవ. సం. పాలకూర.
మధూకము సం. ఇప్ప చెట్టు.
మధూచ్ఛిష్టము. సం. మైనము.
మధూలకము. సం. నీరిప్ప, కొండయిప్ప. విణ. మధురము.
మధూలి. సం. మామిడి †; అతి మధురము †; తియ్యమాదిఫలము † కల్లు.? పూఁదేనె ?
మధూలిక. సం. చాఁగ†; పుప్పొడి.?
మధ్య. సం. ఒక ఛందస్సు; స్వీయాంతర్భేద విశిష్ట నాయికా విశేషము; నడితరముది.
మధ్యదేశము. సం. కురుక్షేత్ర ప్రయాగ హిమాద్రి వింధ్యముల మధ్య దేశము.
మధ్యమ. సం. యువతియై కామము లజ్జయుఁగల నాయిక; రజస్వల; దుద్దు; నడిమివ్రేలు; బుద్ధియుక్తమైహృదయము నుండి కలిగిన నాదరూపమగు వర్ణము; నడితరముది; మధ్యమ తరగతి స్త్రీ.
మధ్యమ పురుషమము. సం. ఎదుటనున్న వాఁడు కర్తగాఁగల క్రియారూపము.
మధ్యమము. సం. నడుము; మధ్య దేశము; 16 నుండి 70 యేండ్ల వరకుఁగల వయస్సు; ఒక స్వరము. విణ. నడిమిది.
మధ్యమ లోకము. సం. భూలోకము.
మధ్యము. సం. అవకాశము; నడుము; మధ్యప్రదేశము; నృత్తగీతవాద్యముల మధ్య మానము; ఒక సంఖ్య. విణ. నడితరముది; నడిమిది; తక్కువది.
మధ్యముఁడు సం. మధ్యమతరగతి మనుష్యుఁడు. విణ. నడిమివాఁడు; తక్కువ వాఁడు.
మధ్యరాత్రము. సం. నడురేయి.
మధ్యరాత్రి. సం. నడురేయి.?

మధ్యలోకము సం. భూలోకము. రూ. మధ్యమలోకము.
మధ్యవర్తి } సం. విణ. నడుమనుండి
మధ్యస్థుఁడు } పక్షపాతము లేక యిరు తెగలవారికి సరిగా న్యాయము చెప్పు వాఁడు; మధ్యముఁడు.
మధ్యాక్కర. మి అక్కరలలో భేదము.
మధ్యాహ్నము. సం. పట్టపగలు, పగలు రెండుజాముల వేళ; మూఁడుభాగములుగ విభజింపఁబడిన దినమందలిమధ్య భాగము
మధ్వాసవము. సం. ఇప్పపువ్వులకల్లు.
మన. స. మనముఅనుదానికి ప్రాతిపదికము
మనఃప్రభవుఁడు. సం. మన్మథుఁడు.
మననము. సం. ధ్యానము; శ్రవణము చేసిన యర్థమును అద్వితీయముగా ఉపనిషదర్థమున కనుగుణమైన యుక్తులతో అనుసంధించుట.
మనమఁడు. వా. మనుమఁడు.
మనమరాలు. వా. మనుమరాలు.
మనము. స నీవును నేనును; మీరును మేమును. సం. మనస్సు
మనవర్తి. వా. మనువర్తి.
మనవి. సం. విజ్ఞాపనము, విన్నపము.
మనశ్శిల. సం. మణిసిల.
మనన. ఆయుస్సు.?
మనవగు. అ.క్రి. ఇష్టమగు; కోరికపుట్టు.
మననరి. మి. విణ. బుద్ధిమంతుఁడు; ధీరుఁడు.
మనసిజుఁడు. సం. మన్మథుఁడు.
మనసు. విణ. ఇష్టము. సం. మనస్సు.
మనస్కరించు. సం. అ.క్రి. మనసుంచు.
మనస్కారము. సం. ఏదేనొకవిషయమున మనస్సు స్థిరముగా ఉండుట; మనస్సు సుఖమునందు ఆసక్తిగలదియగుట.
మనస్తాపము. సం. మనస్సులో బాధ.
మనస్వి. సం. విణ. మంచిమనస్సుగలవాఁడు.
మనస్సు. సం. మానసము, హృదయము.
మనాయించు. గ్రా. స.క్రి. లక్ష్యపెట్టు; విను; లోఁబడు.
మని. మణి.

మనికట్టు. మణిబంధము.
మనికి. మనట, జీవించుట; వసించుట; వాసస్థానము; స్థానము.
మనితకపడు. అ.క్రి. దుఃఖపడు.
మనికితపాటు. దుఃఖపడుట.
మనికితము. దుఃఖము; మనోవ్యథ.
మనితము. సం. విణ. తెలియఁబడినది.
మనికిపట్టు వాసస్థానము; ఉనికి; గృహము.
మనికికాఁడు. గృహస్థుఁడు
మనికులు. బ. వాస్తవ్యులు, స్థలజ్ఞులు.
మనియకాఁడు అధికారి;నియామాన్యుఁడు
మనిసి. వా (మనుజ సామాన్యము) మనుష్యుఁడు; స్త్రీ.
మనీష. స. ప్రజ్ఞ; బుద్ధి.
మనీషి. సం విణ. ధీరుఁడు, విద్వాంసుఁడు, బుద్ధిమంతుఁడు.
మను. ఋశ్యవాచకమైన మనుస్శబ్దము యొక్క లుప్తరూపము; మట్టి; నేల. అ. క్రి జీవించు; వర్తించు; బ్రతుకు.
మనుఁగు. అ. క్రి. చచ్చు.
మనుఁబెంటి. మనుఁబడి.
మనుఁబిడి. ఆఁడు ఋశ్యమృగము.
మనుఁబోతు. ఋశ్యమృగము,బిళ్ళదున్న.
మనుకువ. వాసస్థానము; చెలిమి.
మనుగడ. జీవనము; జీవనోపాయము.
మనుగుడుపు. అల్లము [రూ. మంచు.
మనుచు స. క్రి. పోషించు; బ్రతికించు.
మనుజాశనుఁడు. సం. రాక్షసుఁడు.
మనుజుఁడు. సం. మనుష్యుఁడు.
మనుజేంద్రుఁడు. సం. నృపతి, రాజు.
మనుదిండి. ఒకదినుసుపాము, మాతులాహి
మనుపరి. విణ కాపరి, రక్షకుఁడు.
మనుపాల. పాలకూర.
మనుపీనుఁగు. జీవచ్ఛవము, కదలుశవము
మనుపు. పోషణము,రక్షణము. [పే.రూ. మనుచు.
మనుపెంటి. ఆఁడు ఋశ్యమృగము.
మనుపోతు } ఋశ్యమృగము.
మనుబిళ్ళ }
మనుమఁడు. పౌత్రుఁడు, కొడుకు కొడుకు; దౌహిత్రుఁడు, కూఁతురుకొడుకు.

మనుమరాలు. పౌత్రి, కొడుకుకూఁతురు; కూఁతురుకూఁతురు. [యిచ్చు సొమ్ము.

మనువర్తి. గ్రా. అనాథలకు జీవనమునకై

మనువు. జీవనము; వర్తనము; మగని వరించుట; వివాహము; మఁగఁడు. అ. క్రి. చచ్చు. సం. మంత్రము; వైవస్వతాది. (వీరు పదునలుగురు — స్వాయంభువుఁడు, స్వారోచిషుఁడు, ఉత్తముఁడు, తామసుఁడు, రైవతుఁడు, చాక్షుషుఁడు, వైవస్వతుఁడు, సూర్యసావర్ణి, దక్షసావర్ణి, బ్రహ్మసావర్ణి, ధర్మసావర్ణి, రుద్రసావర్ణి, రౌచ్యుఁడు, భౌత్యుఁడు)

మనువృత్తి మి. మనువర్తి.

మనుష్యధర్ముఁడు. సం. కుబేరుఁడు.

మనుష్యయజ్ఞము. సం. అతిథిపూజ.

మనుష్యుఁడు. సం. మానిసి, మానవుఁడు.

మనెదారి. ప్రభువు, అధిపతి.

మనోగుప్త. సం. మణిసిల.

మనోజవసుఁడు. సం. విణ. తండ్రితో సమానుఁడు. రూ. మనోజవుఁడు.

మనోజుఁడు. సం. మన్మథుఁడు.

మనోజ్ఞము సం. విణ. సుందరము, మనోహరము.

మనోభవుఁడు. సం. మన్మథుఁడు.

మనోరథము సం. ఇచ్ఛ

మనోరమము. సం విణ. మనోజ్ఞము.

మనోవర్తి. గ్రా. రూ. మనువర్తి, మనోవృత్తి.

మనోహతుఁడు. సం. విణ. కార్య విఘాతాదులచే మనస్సున ఉత్సాహము చెడినవాఁడు.

మనోహరము. సం. బంగారు; భక్ష్య విశేషము. విణ. మనోజ్ఞము.

మనోహ్వా. సం. మణిసిల.

మన్కి. రూ. మనికి.

మన్దిండి. రూ. మనుదిండి.

మన్న అడ్డగింపు.

మన్నఁడు ప్రభువు.

మన్నన. సమ్మానము, గౌరవము, వినయము చూపుట, గొప్పచేయుట.

మన్నా. గ్రా. అటకాయింపు.

మన్ని. జీవనము; మన్య, పెడతలయందుండు నరము. [ించు; మన్ననచేయు.

మన్నించు స. క్రి. సమ్మానించు; గౌర

మన్నింపు మన్నించుట; అపరాధ సహనము.

మన్నిక సమ్మానము.

మన్నిగొను స. క్రి. చంపు

మన్నియఁడు } ప్రభువు.
మన్నీఁడు }

మన్ను. ఋశ్య మృగము; యుద్ధ సాధన విశేషము; భూమి; మృత్తిక.

మన్నుఱేఁడు } భూపతి, రాజు.
మన్నెకాఁడు }

మన్నెదొర రాజు; అరణ్యదేశమునకు దొర.

మన్నెము. రాజులు సమ్మానించి యిచ్చిన కొంత భూభాగము.

మన్నెముల్లు. మేకల కాలి గిట్టలలోని ముల్లుతీసెడు పెద్దసూది. [దారు.

మన్నెవాఁడు అధిపతి, భూపతి; జమీ

మన్నెఱికము మండలేశ్వరత్వము; మన్నెపు దొరతనము. రూ. మన్నెర్కము.

మన్నెలు. బ. నతివిశేషము.

మన్మఁడు. మనుమఁడు.

మన్మథ. సం. మన్మథసంవత్సరము.

మన్మథబాణములు. బ. ధాన్యభేదము. సం. పంచబాణములు.

మన్మథము. సం. కామచింత; వెలఁగ.

మన్మథరసము సం. వీర్యము.

మన్మథుఁడు సం. మరుఁడు; మదనుఁడు.

మన్మనము. సం. రతికాలమున ఆలుమగల గుసగుసలు.

మన్య సం. పెడతలయందుండు పెద్ద నరము; పూర్ణచంద్రుఁడు గల దినము.?

మన్యము గ్రా. మండెము.

మన్యువు. సం. కోపము; దైన్యము; యజ్ఞము; శోకము.

మన్వంతరము. డెబ్బదియొక్క మహాయుగముల కాలము; అంతపరిమితిగల మనువుల యధికారము.

మపుష్టకము. సం. అడవి పెసలు.

మప్రితము. విణ. మితము, పరిమితము.

మప్పు. స. క్రి. మరపు; అలవరుచు.

మబ్బు. మేఘము; చీఁకటి; అజ్ఞానము; మద్యపాన మదము.
మబ్బుకొను అ. క్రి. మంపుకొను.
మబ్బుత్రోవ. మేఘద్వారము, ఆకాశము.
మబ్బుపగ. ప్రభంజనుఁడు, వాయువు.
మబ్బుపువ్వులవెల్లి. సముద్రము.
మబ్బుపూనిసువు అగ్ని.
మబ్బుమేపరి మబ్బుపగ. [ఇంద్రుడు.
మబ్బురవుతు. మేఘవాహనుఁడు,
మబ్బురావుంటనము } మత్తు వస్తువులు
మబ్బురావుంటు } కలిపిచేసిన విందు
మబ్బురూపరి. ఐరావతము.
మబ్బువిప్పు. ప్రభంజనుఁడు, వాయువు.
మభ్యపెట్టుట. స క్రి. మోసముచేయుట, ఉపాయముగా దాఁటవేయుట.
మమత సం మమత్వము, నాదియనెడి భావము.
మమ్మ-రె(రే) } అవ్య. ప్రశంసను తెలుపునది.
మామ్మా-రె(రే)
మమ్మాయి. లేహవిశేషము.
మమ్మ. సముద్రము మీఁద ఓడలకు విఘాతముగ వీచెడు సుడిగాలివిశేషము.
మయము మధ్యభాగము. సం ఒంటె; కంచర గాడిద.
మయష్టకము. సం అడవిపెసలు.
మయి. శరీరము; విధము; తడవ, పార్శ్వము; వెంబడి; కొన్నిగాడల తృతీయా విభక్తియందు వచ్చెడి ప్రత్యయము.
మయికము. మదము, మత్తు; భ్రమ.
మయికొను. అ.క్రి. సమ్మతించు.
మయికోలు. ఇచ్చగింత, సమ్మతి.
మయిజోలు పయిటకొంగు
మయితాలుపు దేహి, ప్రాణి.
మయిద. మదము; గోరంట†.
మయిదానము. గ్రా. మైదానము. రూ. మయిదానం. [చొక్కాపొడి.
మయిదు. మదము; మాయ; చొక్కా,
మయి పువత్తి దీపము వెలిఁగించువత్తి.
మయినము. మధూచ్ఛిష్టము, మైనము.
మయిమయి అనాయాసము. క్రి. విశ. అనాయసముగా.
మయిమఱపు. పారవశ్యము.
మయిమఱుపు. కవచము.
మయిల. కృష్ణవర్ణము; చీఁకటి; మాలిన్యము; అశుచి; మలినవస్త్రము. విశ. మలినము; అశుచి.
మయిలకోక. మాసినకోక.
మయిలవన్నె. మయిలవర్ణము.
మయిలారు. ఒక క్షుద్రదేవత.
మయిలారువాఁడు. కోమట్ల నడిగికొని జీవించువాఁడు.
మయిలు మైలు.
మయిలుతుత్తము. తుత్థము, మ్రానిపసుపున వండిన అంజనవిశేషము.
మయివడి. సమ్మతి; అనుకూల్యము; విధము; సౌమ్యత విశ. అనుకూలము.
మయిసుగ్గువజీరు; అనంగుఁడు, మన్మథుఁడు.
మయుఁడు. సం. అశ్వముఖుఁడు, కిన్నరుఁడు; అసురశిల్పి. [మము.
మయువు. సం. కిన్నరుఁడు; మృగవిశే
మయుష్టకము. సం. అడవిపెసలు.
మయూఖము. సం. కిరణము; కాంతి; జ్వాల. [ఉత్తరేణు†.
మయూరకము. సం. మయిలుతుత్తము;
మయూరతుత్థము. సం. మయిలుతుత్తము
మయూరము. సం. నెమిలి; నెమిలిజుట్టు; ఓమము†; ఉత్తరేణ†.
మయూరవిదళ. సం. నల్లతెగడ†.
మయూరారి. సం. ఊసరవెల్లి.?
మయూరు. మేజరు.
మయ్యంకి. తాళము.
మయ్యార. శ్మశ్రువు.
మర. కీలు; తిరుగుడుచీల; తిరుగుడునొక్కు
మరందము. సం. పూఁదేనె.
మరందలు. మరఁదలు.
మరక. కఱ; డాగు.
మరకట్టు. తిరుగుడుచీలను తిరుగకుండ కట్టిశేయు విద్య.
మరకతపట్టు. మి. వస్త్రవిశేషము.
మరకతము. సం. గారుత్మతము, పచ్చ.
మరకము ఎనిమిదిపళ్లు; తూము.
మరకాఁడు. నావికుఁడు, ఓడనడపువాడు.
మరగాలు. కృత్రిమపాదము.

మరగు. అ. క్రి. పరిచితమగు; ఆశపడు. స. క్రి. ఆశించు; మోహించు.
మరగొమ్ము. గుజ్జుమీఁది పల్లమునకు ముందు వెనుకల సానికకై యెత్తుగా సేర్పఱచియుండు భాగము.
మరచుట్టు. తిరుగడ; మరయుంగరము.
మరణము. సం. చావు, ప్రాణము విడుచుట.
మరణించు. సం.స.క్రి. చచ్చు; ప్రాణము విడుచు.
మరతకము. సం. పచ్చ.?
మరపు. క్రే. మరగఁజేయు; సేర్పు.?
మరమేకు. తిరుగుడుచీల.
మరమ్మతు. హిం. బాగుచేయుట.
మరల. అవ్య. పునరర్థకము.
మరలఁబడు. అ. క్రి మరలు.
మరలఁబాటు. మరలఁబడుట
మరలు. అ. క్రి. నివర్తిల్లు, తిరుగు, వెనుకకు తిరుగు. [మా॰ల్చు.
మరలుచు. క్రే. మరలఁజేయు. రూ.
మరవలి మనుఁగుడుపు.
మరసాన. ఔల్లపనివాని సాధనవిశేషము.
మరాటము. లాంగలి†.
మరాటి. మహారాష్ట్రుఁడు
మరాటివాఁడు. మరాటి. రూ. మరాఁటీ.
మరాటీదేశము 56 దేశములలో నొకటి. మహారాష్ట్రము.
మరాళము. సం. హంస.
మరి. వారము, తడవ. అవ్య. మఱియు.
మరించు. సం. అ. క్రి. మరణించు.
మరిగ. రాతిచిప్ప, మెత్తని సబ్బురాతి నుండి తయారుచేసిన చిప్ప.
మరిగొమ్ము. కలుఁజు.
మరిచము. సం. మిరియము†
మరిడిమహలక్ష్మి. ఒక దేవత.
మరిడివ్యాధి. కలరాజాడ్యము
మరియాద. క్రమము; మర్యాద; న్యాయము.
మరీచము. సం. మిరియము†.
మరీచి. సం. కిరణము; సప్తఋషులలో . ఒకడు; ఒక ప్రజాపతి.
మరీచిక. సం. ఎండమావులు. .
మరు. వృత్తియందు మారుశబ్దమునకాదేశరూపము.
మరుఁడు. స్మరుఁడు, మన్మథుఁడు.
మరుచివ్వ. మన్మథ యుద్ధము, రతి.
మరుతేజి. మన్మథుని వాహనము, చిలుక.
మరుతేరు. వాయువు.
మరుత్తు. సం. వాయువు; దేవత; ఒక రాజు; మొక్క ము; పిక్క†?
మరుత్ప్వద్మాకరము. సం.విశ. సురదీర్ఘిక, ఆకాశగంగ.
మరుత్పాలుఁడు. సం. దేవేంద్రుఁడు.
మరుత్వంతుఁడు. సం. దేవేంద్రుఁడు; హనుమంతుఁడు; మేఘుఁడు.?
మరుత్సఖుఁడు సం. అగ్నిహోత్రుఁడు; ఇంద్రుఁడు. [మణుఁడు, శివుడు.
మరుద్భుక్కటకుఁడు సం నాగభూ
మరునయ్య. విష్ణువు.
మరునయ్యతేజి. గరుత్మంతుఁడు.
మరునల్లై. భృంగము, తుమ్మెద.
మరునిడాలు. మీనము; మకరము.
మరునిల్లు. మన్మథగృహము, యోని.
మరున్మాల. సం. పిక్క†.
మరుపని సురతము.
మరుమామ. చంద్రుఁడు.
మరురాణి. రతిదేవి.
మరులు. పిశాచము; మోహము, కామము.
మరులుఁదీఁగ. మరులుజడ†.
మరులుకొను అ క్రి. మోహించు. క్రే. మరులుకొలుపు.
మరులుదేవ } మట్టినతోడ సేమరులు
మరులుమాతంగి } పుట్టించెడి యోషధి. మదనము†
మరులుమ్మెత } మరులు జడ†
మర్లమాతంగి }
మరులుఱేఁడు. భూతేశుఁడు, శివుఁడు.
మరువకము. సం. మరువము†; మంగ†.
మరువము వాసనగల ఒకచిన్నచెట్టు, ప్రస్థపుష్పము.
మరువు. సం. నిర్జలప్రదేశము; పర్వతము.
మరుసాము. మన్మథయుద్ధము.
మరూకము. సం. నెమిలి.

మర్కటకీటము. సం. సాలెపురుగు.
మర్కటము. సం. కోఁతి. రూ. మర్కటకము.
మర్కటి. సం. నిప్పులపస్నె కానుగు†; దూలగొండి†; ఆఁడుకోఁతి.
మర్కారి. పడవ నడిపించువాఁడు.
మర్తబు. హిం. విశే. పరిష్కారమైన.
మర్త్యము. సం. భూలోకము.
మర్త్యుఁడు. సం. మనుష్యుఁడు.
మర్దనము. సం. మర్దించుట.
మర్దలధ్వని సం. గుండిలము.
మర్దలము. సం. మద్దెల.
మర్దించే. సం. స. క్రి. నలుపు; నూఱు; పిసుకు, ఒత్తు.
మర్దితము. సం. విశే. మర్దింపఁబడినది.
మర్నాడు. మఱునాడు.
మర్మము. సం. సంధి; ఆయుము, జీవస్థానము; కిటుకు; కపటము, రెపము ?
మర్మరము. సం. పెళపెళ, ఆకులయు వస్త్రములయు మ్రోఁత.
మర్మస్పృక్కు. సం. విశే. మర్మమును దాఁకునది.
మర్యాద. సం. మేర; తీరము; కట్టుపాటు, నిర్ణయము; సమ్మానము.
మర్లుఁబాము. మనుదిండి, మాలుధానము.
మర్షము. సం. క్షమ, ఓర్పు
మఱ. మఱచుధాతువు విశేష్యరూపము; విస్మృతి; పరాకు; కీలు.
మఱఁదలు. తమ్మునిభార్య; తనకంటె చిన్నదగు మేనత్త మేనమామలకూఁతురు; భార్యచెల్లెలు, కేలికుంచిక.
మఱఁది. చెల్లెలి మగఁడు; మేనమామకొడుకు; మగని తమ్ముడు; భార్యతోఁబుట్టువు, శ్యాలకుఁడు.
మఱక. కఱ; మేఁకపద్ద.
మఱకువ. అజ్ఞానము; పరాకు.
మఱగాలు. కృతిమపాదము.
మఱచే స. క్రి. మఱపుఁజెందు, విస్మరించు. ప్రే. మఱపించు.
మఱపు. విస్మృతి; పరాకు; అజ్ఞానము; పారవశ్యము; ప్రమాదము.
మఱలు. అ. క్రి. మళ్లు, మరలు.
మఱి. అవ్య. వెండియు; ఇంకను; అనంతరము.
మఱిగ. జొద్దెలవలె బలపపురాతితోఁ జేయఁబడిన పాత్రము.
మఱిమఱి. అవ్య. మఱియు మఱియు; అత్యంతము. [మఱొకటి.
మఱియొకటి. స. అన్యము. వేఱొకటి,
మఱియొకఁడు. స. అన్యుఁడు.
మఱియొకతె. స. అన్య; అన్యస్త్రీ.
మఱు. వృత్తియందు మఱుగు మఱుసమాఱు శబ్దముల కాదేశరూపము. (మఱుపడు, మఱునాఁడు, మఱుమాటయని.) [సంతాపించు.
మఱుఁగు. చాటు అ. క్రి. చాటగు;
మఱుఁగుడు సంతాపము. [స్థానము.
మఱుఁగుదొడ్డి. పాయిఖానా, విష్ఠావిసర్జన
మఱుఁగుపడు. అ. క్రి. మఱుఁగు.
మఱుఁగుపెరడు. మఱుగుదొడ్డి.
మఱుఁగువెట్టు. స క్రి. చాటువెట్టు.
మఱుకువ. సంతాపము.
మఱుగుజ్జు. విశే. గూనివాఁడు; గూనిది.
మఱునాఁడు. మఱుసటిరోజు, పరదినము.
మఱుపడు. అ. క్రి. మఱుఁగగు.
మఱుపుట్టువు మఱుజన్మ
మఱుమాట ప్రతివచనము
మఱుమ్రోఁత. ప్రతిధ్వని.
మఱువ. కుంద. విశే. మూఁగ.
మఱువకందు. కుంభసంభవుఁడు, అగస్త్యుఁడు.
మఱువవాఁడు. విశే. మూఁగ.
మఱువు. కవచము; చాటు; మర్మము; పుట్టుమచ్చ.
మఱువెట్టు. స. క్రి మఱుఁగువెట్టు
మఱున. విశే. ఆవలిది.
మఱునంజే. సాయంసంధ్య.
మఱ్ఱాకు. మఱ్ఱియాకు.
మఱ్ఱి. వటవృక్షము; అఱకము.
మఱ్ఱె మఱ్ఱి†.
మఱ్ఱెయు. అఱకము.
మల. పర్వతము, కొండ.

మలంక. చిక్కు; చుట్టు; మెలిక. విణ. వంకర. [గల మానవిశేషము.
మలంకతూము, పది కుంచముల కొలంది
మలంకపుట్టి. ఇన్నూఱు కుంచముల కొలంది గల మానవిశేషము. [మెఱుపు.
మలంకమెఱుపు. ధనురాకారము గు
మలంకవాలు. పాదరక్ష.
మలంగ. ఎద్దుపై గంతలోడి పొడుగోనె.
మలంగు. అ. క్రి. తిరుగు; సురలు; వంకిగొను.
మలంచే క్రే. మలంగంజేయు. స. క్రి. తొలంచు.
మలంపు. వర్తనము. క్రే. మలంగంజేయు.
మలంపుగొను. అ. క్రి. వర్తించు.
మలక తురక; మూంగడు.
మలకడము పాదరక్ష.
మలగొంగ. ఇంద్రుండు, నగవైరి.
మలగొను. అ. క్రి. మెలిగొను.
మలచేము. విణ. అధికము; గొప్ప.
మలదాయ. నగవైరి, ఇంద్రుండు.
మలప. దూడచచ్చి పాలిచ్చెడు ధేన్వాదికము.
మలపు. ఆధిక్యము క్రే. త్రిప్పు; మరలించు.
మలపువు. సం. కుక్కమేడి†.
మలమనికి పక్షి; కాకి; సింహాసు; కోంతి. రూ. మలమన్కి [ధ్వన్యనుకరణము.
మలమల మాండుట మఱుంగుటయందగు
మలమానము. సం. అధికమాసము.
మలము. సం. అణవాది; వాతాది; (ద్వాదశమలములు, వస, శుక్లము, రక్తము, మజ్జ, మూత్రము, విష్ఠ, పింజూషము, నఖము, శ్లేష్మము, అశ్రువు, దూషిక, స్వేదము.) కిట్టము; దుష్టము; పాపము; మలినము.
మలయ. సం. గెల్ల తెగడ†.
మలయజము. సం. చందనవృక్షము; చందనము.
మలయము. సం. మంచిగంధపు చెట్లకు స్థానమైన ఒకకొండ; ఆరామము; ఒక దేశము, మలబారు.
మలయజసిరి. మి. వస్త్ర విశేషము.
మలయమ్మ పార్వతి.
మలయిక విహారము.

మలయు. అ. క్రి. తిరుగు; పెనంగు వ్యాపించు; ఉద్యమించు; ఉద్రేకించు తపించు.
మలయువు. సం. కుక్కమేడి†.
మలరు. పూవు.
మలవిలుకాని తేరు. వృషభము.
మలసూడు. నగవైరి, ఇంద్రుండు.
మలహరుండు. సం. శివుండు.
మలహరుగుడి. మి. శివాలయము.
మలాక. శ్రీఖడము†. సం. ఆండేనుంగు కాముకి; కుంటెనకత్తె.
మలాకా. మలాకాదేశ సంబంధమైనది.?
మలాము. బంగారపు నీరు మొదలగువాని పూంత
మలాము మలాము; పుంటికిపూసెడుమందు
మలారము. మట్టిగాజుల గుది; నిడుపకొయ్యకొనను రెల్లులుకట్టి వీధి మొదలగునది ఊడ్చు సాధనము.
మలికితము. సం దేహము.
మలిగ. మళిగ.?
మలిగండ్లు మలిచి తీయందగిన తాలు.
మలినము. సం. విణ. మాసినది; నల్లనిది; దూషితమైనది.
మలినముఖము. సం. కొండముచ్చు
మలినముఖుండు. సం. దుర్జనుండు; చచ్చినవాండు; అగ్ని.?
మలిని. సం. ఋతుమతి.
మలిమిడి. పశుపార్శ్ని రోగము.
మలిమ్లుచము. సం మలమాసము; దోమ.?
మలిమ్లుచుండు. సం. దొంగ; అగ్ని; వాయువు.
మలీమసము. సం. ఇనుము. విణ మాసినది.
మలు. విణ రూ. మఱు.
మలుంగు మత్స్య విశేషము.
మలుకారు. ముక్కారుపంటలలో రెండవ కారు; శీతకాలము.
మలుకు. దారము మొదలగువాని పెడ రెదురుగా తగిలించి మరల పెడమర్లత్రిప్పినది. రూ. మలుక్కు.
మలుకువ. కుటిలి. [మెల్లు; వశీకరము.
మలుగు. కుంటి. అ. క్రి. అఱు, ఉపశ

మలుచే. స. క్రి. బియ్యము మొదలగునవి
 తాళ్లుపోవ చెఱుగు; తతిమెఁ బెట్టు;
 తాతిని తొలంచు. రూ. మలు్పు.
మలుచూలు. రెండవ చూలు.
మలుపక్కము. కృష్ణపక్షము.
మలువు. క్రే. అర్పు; నశింపఁజేయు.
మలునంజ. సాయంసంధ్య.
మలునమర్త. రెండవసారిముట్టుతయగుట
మల్క. తురక. రూ. మలుక్కఁడు.
మల్గు. తుంటి.
మల్ల. మంటి కించము.
మల్లకము సం దీపపు ప్రమిద.
మల్లకుఁడు. విణ. గడుసర
మల్లగుల్లము. వాదులాట. [చేయు.
మల్లచఱచు. అ. క్రి. భుజాస్ఫాలనము
మల్లచఱపు. మల్ల చఱచుట.
మల్లట. రూ. మల్లాట.
మల్లడి. తాపము, పరితాపము; పెనఁకువ.
మల్లడించు. అ. క్రి. పెనఁగొను; అతిశ
 యించు.
మల్లడిగొను. అ. క్రి. పెనఁగొను; పరిత
 పించు. క్రే. మల్లడిగొలుపు.
మల్లము సం. ప్రమిద; మల్ల.?
మల్లరము. విణ. మదించినది.
మల్లసాల. భోజనశాల.
మల్లాట. పెనఁగు.
మల్లాడు. అ క్రి. పెనఁగులాడు.
మల్లామడి. విణ. పీడితుఁడు; పీడితము.
మల్లారము. రూ. మలారము.
మల్లిక సం. మల్లెతీఁగె; పానపాత్రము;
 వర్ణపాత్రము. [తెల్లహంస
మల్లికము. సం. మాసిన ముక్కుకాళ్లుగల
మల్లికాక్షము. సం. మల్లికము; తెల్లని
 కన్నులుగల గుఱ్ఱము.
మల్లియ మల్లెతీఁగె.
మల్లు. కోఁతి; జెట్టి పెనఁకువ.
మల్లుఁడు. సం. జెట్టి విణ. శ్రేష్ఠుఁడు.
మల్లుకట్టు స. క్రి. అడ్డగించు. [పెనఁగు.
మల్లుపెనఁగు. అ. క్రి. జెట్టి పెనఁకువగా
మల్లె. తృణశూన్యము, మల్లిక; మల్ల; ఉప
 శాఖ. బ. స్ఫోటకపు బొబ్బలయందుఁ
 గలుగు పురుగులు; ధాన్యవిశేషము.
మల్లెజేగురు. రాపులుఁగు.
మల్లెమొగ్గలు. కంఠ భూషావిశేషము.
మల్లెలగుడి. మల్లెపూ గుత్తివలె మనోజ్ఞ
 మగుటచేత కుక్కకియ్యబడిన పేరు.
మల్లెశ్రీగంధులు. మి.బ. ధాన్యవిశేషము.
మవురి. జీనుఁగోవి.
మవ్వము. కోమలత. విణ. కోమలము.
మశకము. సం. దోమ; దేహము మీఁదయు
 రోగము.
మశకహరి. సం. దోమతెర. రూ. మశకారి.
మశూచి-క. స్ఫోటకము.
మషాఖతు హిం. భూమిని బాగుచేయుట
మషాతు. హిం. నేల కొలుచుట.
మషాతుదారు పొలము కొలుచువాఁడు.
మషాలు. హిం. దివిటీ.
మషాల్చి. హిం. దివిటీలు పట్టువాఁడు;
దీపములు వెలిఁగించువాఁడు. రూ. మషాల్తి.?
మషి. సం. సిరా, కాగితముప్రాసెడుమసి.
మషిమణి. సం. మసిబుడ్డి, సిరాబుడ్డి
మస. విలాసము.
మసఁగు. అ. క్రి. రేఁగు, విజృంభించు.
మసక-సె. ఇంచుకనలుపు; మునిచీఁకటి.
మసకము. సంభోగేచ్ఛ; సంభోగము;
 అహిరతి.
మసకపుఁబాము. సురతమొనరించుసర్పము.
మసకలుపారుట. మసకము.
మసకొను అ క్రి. సంభోగేచ్ఛగొను.
 క్రే మసకొలుపు.
మసటు. మాలిన్యము. రూ. మసడు.
మసవరు. మూడురకాలు.
మసనము. శ్మశానము.
మసర. ధూసరవర్ణము. విణ. అదన్నెగలది.
మసరపప్పు. హంస.?
మసరు. ఆవేశము.
మసలిక మాంద్యము. విణ. మందము.
మసలు. అ. క్రి. ఆలస్యముచేయు; నీళ్లు
 సలసలకాఁగు; సంచరించు; వెనుకదుతి
 రుగు; తెడయక; ఆలస్యముచేయక.?
మసలుకొను. అ. క్రి. మసలు.
మసారము. సం నీలరత్నము.
మసాల. హిం. సంభారము, మిర్చి

మెంతులు జీలకఱ్ఱ మొ|| పోగపుసామగ్రి;
గుఱ్ఱమునకిచ్చు మందు. రూ. మసాలా.
మసి. నలుపు; కాలినమసి; బొగ్గు;
మయిల. సం. కాగితము వ్రాసెడు
కాటుక, సిరా. [చిలుము.
మసికట్టు. బంగారు మొదలగువాని
మసికోఁతి. కొండముచ్చు.
మసిబుడ్డి. మి. సిరాబుడ్డి.
మసిలె. టాకుబండి.?
మసీదు. తురకలగుడి. [మసూర.
మసుర. సం. వేశ్య; చిఱుసెనగలు. రూ.
మసూరము. సం. తలగడ; చిఱుసెనగలు
మసూరవిదళ. సం. నల్లతెగడ†.
మసూరి-క. సం. శీతలావ్యాధి, మశూచిక.
మసృణ. సం. నల్లగిసె†. [నిది.
మసృణము. సం. విణ. నున్ననిది; చిక్క
మసెల. అటుక.
మసోదు. హిం. చిత్తువ్రాసినది. [దము.
మస్కరము. సం. వెదురు†; వెదురుదం
మస్కరి. సం సన్న్యాసి.
మస్టు. రూ. మసటు.
మస్తకము. సం. శిరస్సు.
మస్తకి. హిం. ఒకమందునూనెను.
మస్తము సం. తల, శిరస్సు.
మస్తరించు. స. క్రి. లోపఱచు.
మస్తరు. అధీనత, లోఁకువ.
మస్తిష్కము. సం. తలలోనుండెడి మెదడు
మస్తీ. మదించిన యేనుఁగు.
మస్తు. మదము; గర్వము; సమృద్ధి.
మస్తువాఁడు. విణ. మత్తుఁడు; గర్వి; సంప
న్నుఁడు.
మస్తువు. సం. పెరుఁగుమీఁది మీఁగడ.
మహ. మహా.?
మహంతు. దేవస్థానములకు ధర్మకర్తృ
త్వము జఱిగించు బైరాగి.
మహజోతులు. బ. దీపభేదము.
మహజరు } హిం. పెక్కుమందిచేరి
మహజర్నామా } వ్రాసికొను అర్జీ.
మహతాబు. మతాబా.
మహతి. సం. నూఱుతంతులుంగల వీణ,
నారదునివీణ; తెలుఁగు వ్యాకరణమున
తిర్యగితర స్త్రీ వాచక శబ్దములకుసంజ్ఞ;
విణ. గొప్పది.
మహత్తత్త్వము. సమష్టిబుద్ధి.
మహత్తు. సం. దొరతనము; గొప్పతనము;
సమష్టిబుద్ధి; ప్రభావము; తెనుఁగువ్యాక
రణమున పురుషవాచక శబ్దములకుసంజ్ఞ.
విణ. గొప్పది.
మహదాజ్ఞ. ఎఁ. మహాజ్ఞ.
మహనాడు. అశేషకులస్థులయొక్క కూటము
మహనీయుఁడు సం విణ. గొప్పవాఁడు;
పూజ్యుఁడు.
మహము. సం. ఉత్సవము; తేజము.
మహమ్మదీయుఁడు. మహమ్మదుమతస్థుడు
మహమ్మదు. సం. మహమ్మదీయ మత
ప్రవక్త.
మహలు హిం. రాజమందిరము.
మహస్సు. సం. తేజస్సు. [స్సాలు.
మహసూలు. హిం. పంట. రూ. మహ
మహసూలుదార్లు. హిం. బ. పంటకాఁపులు
మహాంగము. సం ఒంటె.
మహాకందము. సం రాచఉల్లి, వెల్లుల్లి†;
ముల్లంగి†. [భటుఁడు.
మహాకాలుఁడు. సం. శివుఁడు; ఒక శివ
మహాకాళి. సం. దుర్గ, పార్వతి.
మహాకులీనుఁడు. సం. విణ. కులీనుఁడు.
మహాకులుఁడు. సం. విణ. ఉత్తమ వంశ
మునఁ బుట్టినవాఁడు.
మహాక్కర. మి. అక్కరలలో భేదము.
మహాగణులు. వ్య. బ. జంగాలగురువుల
బిరుదు.
మహాగ్రీవము. సం. ఒంటె. [రాచబీఱ†.
మహాజాలి సం. పచ్చపువ్వుల బీఱ†;
మహాదేవి. దుర్గ, పార్వతి.
మహాదేవుఁడు. సం. శివుఁడు.
మహాధనము. సం. చిల్లమడ్డి; బంగారు;
కృషి. విణ. గొప్ప వెలగల వస్త్రము;
గొప్ప వెలగల వస్తువు. [నందము.
మహానందము. సం. మోక్షము, బ్రహ్మా
మహానటుఁడు. సం. శివుఁడు.
మహానసము. సం. వంటయిల్లు.
మహానిశ. సం. అర్ధరాత్రము.

మహానీలము. సం. సింహళ ద్వీపము నందుఁ గలిగిన ఒక నీలరత్నము; గుంట కలగర†; పెద్దనేరేడు†. [విశేషము.
మహానీలుఁడు. సం. దేవయోని సర్ప
మహాపథము. సం. రాజమార్గము; ఆకాశము; స్మశానము.
మహాపద్మము. సం. ఒకనిధి; దేవయోని సర్పవిశేషము; లక్షకోటిసంఖ్య.
మహాపెద్ద. మి. చాల గొప్పవాఁడు.
మహాప్రళయము. సం. లోకనాశము, బ్రహ్మప్రళయము.
మహాబల. సం. చిట్టాముదము†; నులితడ†.
మహాబలము. సం. సీసము.
మహాబలుఁడు. వాయువు; బుద్ధుడు. విణ. మిక్కిలి బలముగలవాఁడు.
మహాబిలము. సం. ఆకాశము.
మహామంచి. మి. మిక్కిలిమంచి.
మహామహిముఁడు. సం. మిక్కిలి మహిమ గలవాఁడు.
మహామాత్రుఁడు. సం. కార్యసహాయుఁడు, సేనానాయకుఁడు మొ॥; ముఖ్యమంత్రి; మావటీడొర; సంపన్నుఁడు.
మహామృగము. సం. ఏనుఁగు; శరభము.
మహామృత్యువు. సం. రుద్రుఁడు.
మహాయశస్కుఁడు, మహాయశుఁడు } సం. విణ. మిక్కిలి కీర్తి గలవాఁడు.
మహాయుగము. సం. నాలుగు యుగముల కాలము.
మహారంభము. సం. ఒక ఉప్పు.
మహారజతము. సం. బంగారు.
మహారజనము. సం. కుసుమ పువ్వు; బంగారు.
మహారణ్యము. సం. పెద్దయడవి.
మహారథుఁడు. సం. పది(లేక)పదునొకండు వేలమంది విలుకాండ్రతో పోరు యోధుఁడు; తనను సారథిని గుఱ్ఱములను కాపాడుకొనుచు యుద్ధము చేసెడు వీరుఁడు.
మహారాజికుఁడు. సం. గణదేవతావిశేషము
మహారాజు. సం. చక్రవర్తి; ఒకబుద్ధుఁడు.
మహారాత్రి. సం. నడిరేయికిపిమ్మట రెండు ముహూర్తముల కాలము; దుర్గాష్టమి.

మహారాష్ట్రము. సం. 56 దేశములలోనొకటి
మహారౌరవము. సం. ఒక నరకము.
మహార్ఘము. సం. విణ. మిక్కిలివెలగలది
మహాశంఖము. సం. సంఖ్యావిశేషము; నొసలు; కణతయెముక; పుఱ్ఱెయెముక.
మహాశయుఁడు. సం. సముద్రుఁడు. విణ. గొప్ప యభిప్రాయము గలవాఁడు.
మహాశూద్రి. సం. గొల్లత; గొల్లని యిల్లాలు.
మహాశూద్రుఁడు. సం. గొల్ల.
మహాశ్వేత. సం. తెల్ల(నల్ల) నేలగుమ్మడు†.
మహాసహ. సం. కారుమినుము†; పెద్ద గోరంట†.
మహాసహము. సం. గొజ్జఁగి†.
మహాసేనుఁడు. సం. కుమారసామి. విణ. గొప్పసేనాధిపతి.
మహి. సం. భూమి. ఆవు.
మహికర్ణము. సం. పుట్ట. [యోగ్యము.
మహితము. సం. విణ. గొప్పది; పూజ్యము;
మహిమ—ము. సం. మాహాత్మ్యము, గొప్పతనము; ఒకఐశ్వర్యము.
మహిషము. సం. దున్నపోతు.
మహిషవాహనుఁడు. సం. యముఁడు.
మహిషి. సం. పట్టపురాణి; ఒకచెట్టు; గేదె.
మహిళ. సం స్త్రీ; మదించినస్త్రీ; ప్రేంకణము†; రేణుక†.
మహీక్షితుఁడు. సం. రాజు; ఱేఁడు.
మహీధ్రము. సం. పర్వతము.
మహీరుహము. సం. చెట్టు.
మహీలత. సం. ఎఱ్ఱ, వానపాము.
మహీసుత. సం. సీత. [కానురుఁడు.
మహీసుతుఁడు. సం. అంగారకుఁడు; నర
మహేంద్రము. సం. ఒకకొండ.
మహేంద్రి. సం. బొంతరిఁటి†.?
మహేంద్రుఁడు. సం. ఇంద్రుఁడు.
మహేచ్ఛుఁడు. సం. విణ. గొప్ప అభిప్రాయముగలవాఁడు.
మహేరణ. సం. అందుగు†.
మహేశ్వరుఁడు. సం. శివుఁడు; గొప్పప్రభువు
మహేశ్వరి. సం. పార్వతి.
మహోక్షము. సం. దొడ్డయెద్దు.
మహోత్పలము. సం. పద్మము, తామర†.

మహోత్సాహుఁడు. సం. విణ. అద్భుత కార్యారంభము కలవాఁడు.
మహోదధి. సం. సముద్రము.
మహోదయము. సం. కన్యాకుబ్జము; అధిపత్యము; అభివృద్ధి; మోక్షము.
మహోదరము. సం. ఉదరవ్యాధివిశేషము
మహోద్యముఁడు. సం. విణ. గొప్పవియగు కార్యములఁజేయ యత్నించు వాఁడు.
మహౌషధము. సం. వెల్లుల్లి; సొంటి; పిప్పలి; అతివస; వసనాభి.
మళయాళము. మలయపర్వతము చుట్టుపట్టు దేశము, 56 దేశములలో నొకటి.
మళిగ. చింతపండు మిరపకాయలు మొదలగు పలు సరుకుల విశేషముగా నుంచుకొని అమ్మకము చేసెడి యిల్లు.
మళ్లు. అ.క్రి.రూ. మరలు. ప్రే.మళ్లించు.

## మా

మా. అవ్య. బహు.విణ. మిక్కిలి.సం.లక్ష్మి.
మాంగల్యము. సం. మంగళము; తాళిబొట్టు; శుభకార్యము. విణ. మంగళసాధనము.
మాంజిష్ఠము.సం.ఎఱుపు; ఎఱుపుమించిన పసుపువన్నె; ఆ వన్నెగలచీర. విణ. ఎఱ్ఱనిది.
మాంత్రికుఁడు. సం. మంత్రశాస్త్రము తెలిసినవాఁడు. [పట్టుచీర.
మాందాళి. కృత్రిమ మరకతము; పచ్చ
మాంద్యము. సం. ఆలస్యము; రోగము.
మాంసము. సం. నంజుడు, నీచు.
మాంసలుఁడు. సం. విణ. బలిసినవాఁడు; బలిమిగలవాఁడు.
మాంసశష్కులి. సం. మాంసపుచక్కిలము
మాంసి. జటామాంసి†; తక్కోలము†; కారుకొల్లి†.
మాంసికుఁడు. సం. కటికవాఁడు, మృగపక్ష్యాదుల మాంసము విక్రయించి జీవించువాఁడు.
మాఁకు. మ్రాను.
మాఁగాయ. మామిడికాయ ఊరుగాయ.

మాఁగు. మాలిన్యము; ముఖమునందలి నల్లనిపొడ. అ. క్రి. కమియఁబండు.
మాఁగుడు. మాలిన్యము, నలుపు.
మాఁగుడువాఱు / మాఁగువడు / మాఁగువాఱు } అ. క్రి. మాయు, మలినమగు.
మాఁటినంగ. కాముకి. [లముకొను.
మాఁటు. తగులము; మాఁటు. అ. క్రి. తగు
మాఁటుమణఁగు / మాఁటుమణుఁగు } అ. క్రి. జంజాటముడిగినిశ్చబ్దమగు; రూ. మాఁటుమడఁగు, మాటుమడుఁగు.
మాఁటువడు. అ. క్రి. తగులువడు.
మాఁడు. దగ్ధిక, అడుగంటిమాఁడిన అన్నము మొదలగునది; ఇంటియొక్క పైభాగపు కప్పు. అ. క్రి. దగ్ధమగు.
మాఁడుచు. ప్రే. మాఁడించు.
మాఁడుచెక్క. మాఁడు, భిస్సట.
మాఁడెము. రూ. మండెము.
మాఁతు. చదరంగపుఆటయందుబంటుతో గాక తక్కినవానితో రాజునుగట్టుట.
మాకందము. సం. మామిడి†; పరిమళము గల మామిడి†.
మాకరి. మాలకరి.
మాకొను. స. క్రి. కఱచు.
మాక్షికము. సం. తైలవర్ణముగల తేనె; తేనె.
మాగధి. సం. అడవిమొల్ల†; పిప్పలి†; షడ్విధప్రాకృత భాషలలో నొకటి.
మాగధుఁడు. సం. బట్టువాఁడు, వంశవీర్యాదులనుపొగడియుపజీవించువాఁడు.
మాగాణి. వరిపంట పెట్టెడునేల; దేశము.
మాగాని. దేశము, విలాతి. (తూర్పు మాగాని యని.)
మాగిలి. మాగాణి.
మాఘము. మాఘమాసము.
మాఘ్యము. సం. మొల్ల†.
మాచి. ఒకచెట్టు. సం. కాఁచి†.
మాచిపత్తిరి / మాచిపత్రి } స్థౌణేయము†.
మాచెనపక్కె. మత్స్య విశేషము.
మాచేకమ్మ. పోట, మగతొమ్మయి మీసములు గలిగిన ఆఁడుది.

మాషేం. హిం. గంజాయి బెల్లము మొద లగునవి చేర్చి సిద్ధముచేసిన మత్తువస్తువు.
మాట. వాక్కు, వచనము; పదము; నింద; వృత్తాంతము; ప్రతిజ్ఞావచనము.
మాటకాఁడు. విణ. వక్త, సభయందు భయములేక మాటాడువాఁడు. [వాఁడు.
మాటకారి. విణ. వాగ్మి, యుక్తిగామాటాడు
మాటలమారి. విణ. వావదూకుఁడు, మిక్కిలి మాటలాడువాఁడు. [పోవుట
మాటతప్పు. అ.క్రి. వాగ్దత్తము నెఱవేర్పక
మాటలల్లువాఁడు. కవి.
మాటాడు. అ. క్రి. స. క్రి. వచించు; అను.
మాటికి } అడుగడుగుకు, చీటికి
మాటిమాటికి } మాటికి, ముహురర్థకము.
మాటీఁడు. మావటీఁడు.
మాటు. చాటు, మఱుఁగు; గుటకాని దాగుడుగొయ్యి, ఉపశయము; తడవ, ఆవృత్త్యర్థము. స.క్రి. మఱుఁగుపఱచు.
మాటుపడు. అ. క్రి. మఱుఁగుపడు, అగపడక పోవు.
మాఠరుఁడు. సం. సూర్యుని ప్రక్కనుండు వారలలో నొకఁడు; వ్యాసుఁడు.
మాడ. సువర్ణము, వరాలోసగము, పది దళకము, రెండు రూపాయలు విలువ గలనాణెము.
మాడపట్టు. బ్రహ్మరంధ్ర స్థానము.
మాడి. అడవియులవ†.
మాడికి. ద్ర. విధము.
మాడు. అ. క్రి. మెలయు. [మాడువు.
మాడుగు. మార్త్ర్యము, మిద్దెటిల్లు. రూ.
మాడ్కి. ద్ర. విధము.
మాడ్కివోలె. ఇవార్థకముపైయివార్థకము.
మాడ్పు. ఒకచెట్టు. [ముత్యాలహారము.
మాణవకము. సం. ఇరువదిపేటల
మాణవకుఁడు. సం. బాలకుఁడు.
మాణవము. సం. పదునాఱుపేటల ముత్యాలహారము.
మాణవుఁడు. సం. బాలకుఁడు.
మాణవ్యము. సం. బాలకుల సమూహము
మాణిక్య. సం. బల్లి.
మాణిక్యము. సం. కెంపు.
మాణిమంథము. సం. సైంధవ లవణము.

మాత. సం. తల్లి; బ్రాహ్మ్యాది; లక్ష్మి; పార్వతి; నేల; ఆవు. (తల్లులైదుగురు— రాజుభార్య, అన్నభార్య, గురువుభార్య, భార్యతల్లి, తనతల్లి).
మాతంగము. సం. ఏనుఁగు.
మాతంగి. సం. దేవి; ఒకమహావిద్య; మతంగముని కన్య.
మాతంగుఁడు. సం. మాల, ఒకకిరాతజాతి
మాతగొరక. మత్స్యవిశేషము.
మాతరపితరులు. సం. తలిదండ్రులు. రూ. మాతరపితలు.
మాతరిశ్వుఁడు. సం. వాయువు.
మాతలి. సం. ఇంద్రునిసారథి.
మాతాపితరులు. సం. తల్లిదండ్రులు. రూ. మాతాపితలు.
మాతాబి. జలతారు.
మాతామహి. సం. తల్లి తల్లి, అమ్మమ్మ.
మాతామహుఁడు. సం. తల్లి తండ్రి, తాత. బ. తల్లి వంశమువారు.
మాతుల. సం. మేనమామభార్య.
మాతులపుత్రకము. సం. ఉమ్మెత్తకాయ.
మాతులము. సం. ఉమ్మెత్త†; మఱ్ఱుఁ బాము. [యొక్క భార్య.
మాతులాని. సం. జనము†; మేనమామ
మాతులాహి. సం. (ఉమ్మెత్తతోని) మఱ్ఱుఁబాము.
మాతులి. సం. మేనమామభార్య; జనుము.
మాతులుంగకము } సం. మాదీఫలపు
మాతులుంగము } చెట్టు.
మాతులుఁడు. సం. మేనమామ.
మాతులేయుఁడు. సం. మేనమామకొడుకు.
మాతృక. సం. తల్లి; దాది; పార్వతి; వర్ణమాల; అసలుగ్రంథము. (సప్తమాతృకలు—బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండ)
మాతృకము. సం. తల్లియొక్క సొత్తు.
మాతృష్వసేయి } సం. తల్లితోఁబుట్టిన
మాతృష్వస్రీయ } దాని కూఁతురు.
మాతృష్వసేయుఁడు } సం. తల్లితోఁ
మాతృష్వస్రీయుఁడు } బుట్టినదాని కొడుకు.
మాత్ర. చిన్నమందుఉరుంట; గోసెపరిధి,

సం. శబ్దాది విషయము; నేత్రాదివృత్తి; అక్షరావయవము; వృత్తాంశము; కొంచెము; కొలఁది; త్రుటి; పరివారము; భూషణము; ధనము. అవ్య. మాత్రమున, మాత్రాన.
మాౘత్రము. ఇతర వ్యవచ్ఛేదకము. సం. అవధారణము, నిశ్చయము; పరిమాణము; సర్వము. [చూచి ఓర్వలేకుండుట.
మాత్సర్యము. సం. చలము, ఒరులగొప్పను
మాద. ఒక రోగము.
మాదము. సం. రూ. మదము.
మాదవళము, మాదళము, మాదావళము, మాదావళి } కపిలవర్ణముగల చీర.
మాదింగ. మాదిఁగ. [కుట్టువాఁడు.
మాదిగ. మాదిగవాఁడు, చెప్పులు
మాదిగకత్తి. భిందిపాలము.
మాదిఫలము. మాతులుంగము†. రూ. మాదీఫలము.
మాదిరి. సామ్యము. విణ. సమానము.
మాదృశుఁడు. సం. విణ. నావంటివాఁడు.
మాదెన. స్థూల పుష్పము†.
మాౘ్ద్రి. విణ. మాదిరి. సం. పాండురాజు రెండవభార్య, మద్ర రాజపుత్రి.
మాధవకము. సం. ఇప్పపువ్వులకల్లు.
మాధవకరము. గ్రా. మాధుకరము.
మాధవము. వైశాఖమాసము; వసంత ఋతువు.
మాధవి. సం. పువ్వుల గురివెంద†; మాదిఫలము†; సదాప†; ఇప్పపూలకల్లు; కల్లుబెల్లము; తేనె; కండచక్కెర; లక్ష్మి; గోమహిష్యాది సమృద్ధి; కుంటెనకత్తె.
మాధవుఁడు. సం. విష్ణువు; వసంతుఁడు.
మాధుకరము. సం. మధుకర వృత్తి, తుమ్మెదలు పువ్వులయందు పూఁదేనెను గ్రహించునట్లు భిక్షుకులు గృహస్థుల యిండ్లకుబోయి భిక్షగ్రహించిజీవించుట
మాధురి. సం. మాధుర్యము; కల్లు.
మాధుర్యము. సం. తీపు; కావ్యగుణములలో నొకటి; పక్షులు మొదలగునవి వచ్చుటకు బోయవేసెడు ఈల.?

మాధ్యస్థ్యము. సం. మధ్యస్థుఁడు చేయుతీర్పు
మాధ్వి. సం. పుష్పద్రవములతో చేసిన సారా, మద్యము.
మాధ్వీకము. సం. ఇప్ప పువ్వులకల్లు.
మాన. సం. మానిక.
మానన. సం. మన్నన.
మాననీయము సం. విణ. మన్నింపఁదగినది.
మానము. సం. త్రాసు (త్రివిధ మానములు-తూఁచునది తులామానము,-అంగుళము బెత్తెడు జేన మొ॥ అంగుళీమానము, గిద్ద సోల మొ॥-ప్రస్థమానము.); కొలఁది; మానిక; చిత్తోన్నత్యము; గర్వము; స్త్రీలకు పురుషులయెడఁగలుగు కోపవిశేషము; అభిమానము.
మానవతి. సం. అభిమానముగల స్త్రీ; స్త్రీ
మానవుఁడు. మనుష్యుఁడు.
మానసము. సం. మనస్సు; మానససరస్సు; అభిప్రాయము.
మానసించు. సం. అ. క్రి. తలఁచు.
మానసౌకసము. సం. హంస.
మానా. హిం. వరవడి.
మాని. సం. విణ. అభిమానముగలవాఁడు.
మానిక. సం. నాలుగు సోలల కొలఁది.
మానికదారి. భోగముది.
మానికము. కెంపు; రత్నము.
మానికె. కుడపము; మణి.
మానితము. సం. విణ. మన్నింపఁబడినది.
మానిని. సం. మానవతి.
మానిపుక్కిటిపులుఁగు, మానిపోటుపులుఁగు } దార్వాఘాటము, వడ్రంగిపిట్ట.
మానిసి. మానుషుఁడు, మనుష్యుఁడు; మానుషి, మనుష్యస్త్రీ; భటుఁడు.
మానిసికోఁతి. మానిసి యంతయెత్తుగల కోఁతి, పెద్దకోఁతి. [సుఁడు.
మానిసిదిండి. మనుజాశనుఁడు, రాక్ష
మానిసిరౌతు. నరవాహనుఁడు, కుబేరుఁడు
మానిసిఱేఁడు. నరపాలుఁడు.
మానిసిసింగము. నృసింహుఁడు.
మానీఁగ. భృంగ విశేషము.?
మాను. ౘ్రమాను, చెట్టు; కొమ్మలక్రిందిభాగము, స్కంధము; మనోజ్ఞత. స. క్రి. విడుచు. విణ. మనోజ్ఞము.

మానుచే. క్రి. మనఁజేయు, మానించు
రూ. మాన్చు. [కసిందవేరు ?
మానుపసుపు. కాలేయకము†; ఎఱ్ఱ
మానుపు. రూ. క్రి. మానుచు.
మానుపోటువు. దార్వాఘాటము.
మానుషి. సం. మనుష్యస్త్రీ.
మానుషుఁడు. సం. మనుష్యుఁడు.
మానుష్యకము. సం. మనుష్యుల
సమూహము.
మానెఁడు. విశే. కుడప ప్రమాణము;
రెండు దోసెళ్ల ప్రమాణము.?
మానెరు. మానేరుతీఁగె.
మానేజరు. ఇం. మేనేజరు.
మానేరు. జ్యోతిష్మతి, ఎక్కుడుఁదీఁగె.
మానైనవాఁడు. విశే. అందగాఁడు;
సౌభాగ్యుఁడు.
మానోజ్ఞకము. సం. మనోజ్ఞత.
మాన్యము. పన్నుపట్టక అనుభవించునట్లు
సన్మానించి యియ్యఁబడిన భూమి. విశే.
మన్నింపఁదగినది.
మాపు. సాయంకాలము; రాత్రి (రేపు
మాపు అని); మైల, మాలిన్యము (బట్ట
మాపుఅని). క్రి. మాయఁజేయు,
పోఁగొట్టు (రూపుమాపెనని.)
మాపుడు. మైల.
మాపు. హిం. క్షమింపు. అ. క్రి. మాపుచేయు.
మాబాగు. మిగుల మంచిది.
మామ. మాతులుఁడు; శ్వశురుఁడు.
మామకీనము. సం. విశే. నాది, నాయది.
మామకుఁడు. సం. మేనమామ. విశే.
నా వాఁడు.
మామమామ. విష్ణువు. [వలదనుట.
మామా. అవ్య. మాను మాను, వలదు
మామిడి. చూతము, ఆమ్రము†.
మామిడిగుత్తులు. బ. ధాన్య విశేషము.
మామిలీయతు. హిం. నిర్వాహకత్వము.
మామిళ్లమ్మ. ఒక గ్రామదేవత.
మామూలు. హిం. వాడుక.
మామెల. శారిబ, గూడపాల†.
మాయ. సం. అవిద్య; ఇంద్రజాలాది
విద్య; బుద్ధి; ఒక మోక్షపురి, హరి
ద్వారము; పీతాంబరము; కపటము.

మాయకాఁడు } మి. మాయగలవాఁడు,
మాయగాఁడు } మాయావి.
మాయదారి }
మాయపోతు. విశే. మాయలమారి.
మాయము. మాయ. విశే. అదృశ్యము.
మాయలమారి. విశే. మాయలాఁడి;
మాయలాఁడు.
మాయలాఁడి. మాయాశీలురాలు.
మాయలాఁడు. విశే. మాయాశీలుఁడు.
మాయాకారుఁడు. సం. మాయకాఁడు.
మాయాదేవీసుతుఁడు. సం. శాక్య బుద్ధ
దేవుఁడు.
మాయావి సం. విశే. మాయచేయువాఁడు.
మాయి. మఱుఁగు; నలుపు. సం. విశే.
మాయగలవాఁడు, మహేశ్వరుఁడు.
మాయికము. సం. విశే. మిథ్యయైనది.
మాయికుఁడు. సం. మాయావి.
మాయు. అ. క్రి. మలినమగు; నశించు.
అవ్య. మాయురె.
మాయుకము. సం. గజవిశేషము.?
మాయురె. అవ్య. బళిరె.
మాయువు. సం. పిత్తము.
మాయూరము. సం. మయూరముల సమూ
హము. విశే. మయూరసంబంధమైనది.
మారకము. సం, విశే. చంపునది.
మారకుఁడు. సం. విశే. చంపువాఁడు.
మారజిత్తు. సం. బుద్ధదేవుఁడు.
మారణము. సం. చంపుట; అభిచార
విశేషము; లోహదోషములను విఱుచుట.
మారాటము. రూ. మాఱాటము.
మారాము. మర్మము, కీలు.
మారి. అప. తాచ్ఛీల్యమునందు వచ్చెడు
ఒక ప్రత్యయము; ఒక గ్రామదేవత;
అంటురోగము; ఉపద్రవము. సం. మార
ణము; మసూరికారోగము; వర్షము;
జనక్షయము; ఒక శక్తి; చండి.
మారించే } అ. క్రి. నాశముచేయు,
మారిమసంగు } చంపు.
మారిమసలు }
మారిష. సం. దక్షునితల్లి.
మారిషము. సం. చిత్తెకూర. [అర్యుఁడు.
మారిషుఁడు. సం. (నాట్యోక్తియందు)

మారీపత్తు. హిం. వశము.
మారు. ప్రతి; మజ్జిగ.
మారుండము. సం. పాముగ్రుడ్డు.
మారుఁడు. సం. మన్మథుఁడు.
మారుకట్టు. ఇం. అంగడి.
మారుగడ. మాఱుకము.
మారుతము. సం. వాయువు. [భీముఁడు.
మారుతాత్మజుఁడు. సం. హనుమంతుఁడు;
మారుతి. సం. స్వాతీనక్షత్రము; హనుమంతుఁడు; భీమసేనుఁడు.
మారుతుఁడు. శత్రువు.
మారుపు. ఒకవిధమైన చేప.
మారుమలయు. అ. క్రి. ఎదిరించు.
మారెదు } మారేడు } బిల్వము†.
మారొడ్డు. అ. క్రి. ప్రతిఘటించు.
మార్కము. మాఱుకము, ఒకటిచ్చి మఱియొకటి పుచ్చికొనుట.
మార్కవము. సం. గుంటగలగర†.
మార్కు. ఇం. గుర్తు, పాఠములు చదివినందుకిచ్చు సంఖ్య.
మార్కెట్టు. ఇం. అంగడి.
మార్కొను. అ. క్రి. సం. క్రి. ఎదిరించు.
మార్గణ. సం. వెదకుట; యాచించుట.
మార్గణము. సం. బాణము; వెదకుట.
మార్గణుఁడు. సం. విణ. యాచకుఁడు.
మార్గము. సం. త్రోవ; మృగశీర్ష నక్షత్రము; మార్గశీర్ష మాసము; అన్వేషణము; సంగీత విశేషము; కస్తూరి.
మార్గవులు. మి. మాఱుకవులు.
మార్గశిరము } మార్గశీర్షము } సం. ఒక మాసము.
మార్గితము. సం. విణ. వెదకఁబడినది.
మార్గ్యము. సం. విణ. వెదకఁదగినది; సంస్కరింపఁదగినది.
మార్చు. స. క్రి. వర్ధించు. ప్రే. చంపు; నాశముచేయు; మాఱుపఱచు; ఒకటిచ్చి ఒకటి పుచ్చుకొను.
మార్జన. సం. మద్దెలమ్రోఁత.
మార్జనము. సం. తుడుపు; తోముడు; శరీరశుద్ధి; ప్రోక్షణము; లొద్దుగు†.
మార్జని. సం. చీఁపురు.
మార్జనీయము. సం. విణ. తుడువఁదగినది.
మార్జారము. సం. పిల్లి; పునుఁగుపిల్లి.
మార్జారి. సం. ఆఁడుపిల్లి; ఆఁడుపునుఁగుపిల్లి.
మార్జాలము. సం. పిల్లి; మార్జారము.
మార్జించు. సం. స. క్రి. శుద్ధిపఱచు.
మార్జిత. సం. కొన్నిసంబారువులుచేర్చి పక్వముచేసిన పెరుఁగు, సిగిరి.
మార్తాండుఁడు. సం. సూర్యుఁడు.
మార్తుఁడు. శత్రువు. [చువాఁడు.
మార్దంగికుఁడు. సం. మృదంగమువాయిం
మార్దవము. సం. మెత్తన. [నవము.
మార్ద్వీకము. సం. ద్రాక్షకల్లు; ద్రాక్షా
మార్పడు. అ. క్రి. మాఱుపడు.
మార్పు. మాఱుపు; ఒకటిచ్చి మఱియొకటి పుచ్చుకొనుట.
మార్పెట్టు. అ. క్రి. ఎదిరించు.
మార్బలము. మి. శత్రుబలము.
మార్మలయు. అ. క్రి. ఎదిరించు.
మార్మాట. మాఱుమాట.
మార్షుఁడు. సం. రూ. మారిషుఁడు.
మార్ష్టి. సం. మార్జనము. [గునది.
మాఱంకము. విణ. ఎదిరించునది; ఎదుర
మాఱకము. సం. మాఱుపు.
మాఱట. విణ. ప్రతిరూపము.
మాఱటగద్దె. ప్రతిరూపమైనది; సింహాసనము.
మాఱటనోరు. మాఱునోరు.
మాఱటరతి. రతిదేవితో సమానమైన సౌందర్యముగల స్త్రీ.
మాఱాకు. ప్రాపుఁగోయ్య, ఉపఘ్నము.
మాఱాటము. మాటాడుట; కలహము.
మాఱాడు అ. క్రి ఎదురాడు. స. క్రి. ప్రతివచనము చెప్పు.
మాఱు. ప్రతి; ఎదురు; ఆవృత్తి; తరవ; తిరుగ; రెండవతడవ పెట్టఁదగిన భోజ్యపదార్థము; అంతర్ధానము. అ. క్రి. వశించు; మాఱుపడు; వేఱురూపమగు. విణ. ప్రతి; పెద; రెండవది; మఱియొకటి; ప్రతినిధి.
మాఱుఁదల్లి. సవతితల్లి, వీమాత.
మాఱుకొను. అ. క్రి. స క్రి. ఎదురుకొను.

మాఱుగడ. మాఱకము. [రూ. మార్చు.
మాఱుచు. క్రి. మాఱుఁజేయు; చంపు.
మాఱుతుఁడు. శత్రువు.
మాఱుదల. వ్యత్యాసము, మాఱుపాటు.
మాఱుదారి. తప్పుత్రోవ, పెడదారి.
మాఱునీళ్ళు. బ. ముట్టునీళ్ళకు మఱుసటి నాఁటి స్నానము. [మగు.
మాఱుపడు. అ.క్రి. భేదపడు; అదృశ్య
మాఱుపాటు. వ్యత్యాసము; మాఱుపడుట
మాఱువు. వినిమయము, ఒకటిచ్చి మఱియొకటి పుచ్చుకొనుట.
మాఱుపెట్టు. అ.క్రి. ఎదిరించు.
మాఱుబేరము. చిల్లర(మాఱకపు)బేరము
మాఱుమగఁడు. ఉపపతి.
మాఱుమనువు. (ఆఁడుదాని) ద్వితీయ వరణము, రెండవవివాహము.
మాఱుమనువుది. దిధిషువు, రెండవపెండ్లాడిన స్త్రీ.
మాఱుమసలు. అ.క్రి. సరిగా ఎదిరించు.
మాఱుమాట. ప్రతివచనము, ఉత్తరము.
మాఱుమూల. ఎదురుమూల.
మాఱుమొగము. పెడమొగము, విముఖము
మాఱుముఖమువడు. అ. క్రి. పెడమొగమగు
మాఱుమ్రోఁత. ప్రతిధ్వని.
మాఱురూపు. మఱియొకరూపు.
మాఱొడ్డు. ప్రతిఘటనము. అ. క్రి. ప్రతిఘటించు. [పుష్పహారము.
మాల. చండాలుఁడు. సం. పిక్క†; హారము;
మాలఁడు. చండాలుఁడు.
మాలకము. సం. వేము†; గగ్గెర; దిబ్బ
మాలకరి. మాలాకారుఁడు; వనపాలకుఁడు
మాలకాకి. ద్రోణకాకము.
మాలతి. సం. జాజి†; యువతి.
మాలనూలు. మాలలు నేయు సన్ననూలు.
మాలపల్లె. చండాలవాటిక. [వము.
మాలము. సం. దిబ్బ; చండాలజాతి విశే
మాలఱ్ఱము. మాలఱికము, చండాలత్వము, హీనత్వము.
మాలఱికము. మాలఱ్ఱము.
మాలవాఁడు. చండాలుడు. [వాఁడు
మాలాకారుఁడు. సం. పూదండలుకట్టిఅమ్ము

మాలాతృణకము. సం. చిప్పకసవు†.
మాలిక. సం. పూదండ; మెడఁబెట్టుకొనెడు తీఁగ; విరజాజి†; మాడుగు; ఒకనదిపే కూఁతురు; పంక్తి, సమూహము.
మాలికాఁడు. కైవర్తకుఁడు.
మాలికుఁడు. మాలాకారుఁడు.
మాలిన్యము. సం. మఱికి.
మాలిమి. స్నేహము, మచ్చిక; వాత్సల్యము; ఓడనడుపువిధానము; మాలిమికాఁడు.
మాలిమికాఁడు. ఓడనడుపు విధానము నెఱిఁగినవాఁడు.
మాలియ. మాలిక; మాడుగు.
మాలి. సం. మాలాకారుఁడు. విణ. మాలగలవాడు; తోఁటమాలి.
మాలిమ. హిం. గుఱ్ఱమునుతోముట.
మాలు. అ. క్రి. చెడు; నశించు.
మాలువాఁడు. మాలుఁబోతు. విణ. నీచుడు; అల్పుఁడు.
మాలుగు. సోమరితనము; మాలుగు. అ. క్రి సోమరితనముఁబొందు. రూ. మాల్గు
మాలుగుఁడు. అలసత్వము.
మాలుగుఁబోతు. సోమరి.
మాలుగులు. బోయలభుజములపై మెత్తలు
మాలుచు. క్రి. మాలఁజేయు. రూ. మాల్చు.
మాలుధానము. సం. ముత్తుఁబాము.
మాలూరము. సం. మారేడు†; వెలఁగ†.
మాలె. పుష్పమాలిక; మాడుగు.
మాలెత. మాలది, చండాలస్త్రీ.
మాల్యము. సం. పూదండ; పుష్పము.
మాల్యవంతము. సం. ఒక పర్వతము.
మావఁతుఁడు. మావటివాఁడు.
మావటము. తమలపాకులకట్ట.
మావటి
మావటికాఁడు
మావటివాఁడు
మావటీఁడు
} హస్తిపకుఁడు, హస్త్యారోహుఁడు.
మావలి. సుగంధిపాల†.
మావి. జరాయువు, మనుష్యాదిగర్భస్థ పిండమునకు రక్షకముగా మీఁదక్రమ్ముకొనియుండుపొర; మామిడి†.
మావిడి. మామిడి†.
మావికొమ్మయిలువులుఁగు. కోకిలము.

మావు. గుఱ్ఱము; అశ్వసంగమము; పల్లెవాఁడు చేఁపలఁబట్టెడి ఒకసాధనము.
మావుమోమువాఁడు తురంగవదనుఁడు, కింపురుషుఁడు.
మావెలఁగ. వరుణము, ఉలిమిరి†.
మాషపర్ణి. సం. కారుమినుము†.
మాషము. సం. మినుము†; అయిదుగురిగింజలయెత్తు; త్వగ్దోషభేదము. విణ. మూర్ఖము.
మాషీణము } సం. విణ. మినుములు పండు
మాష్యము } పొలము.
మాస. పక్షిభేదము.
మాసటి } కూరుఁడు; మల్లుఁడు. విణ.
మాసటీఁడు } శ్రేష్ఠుఁడు.
మాసము. మాషము, రెండున్నర చిన్న మెత్తు. సం. నెల. (ఇవి పండ్రెండు— చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము, ఆషాఢము, శ్రావణము, భాద్రపదము, ఆశ్వయుజము, కార్తికము, మార్గశిరము, పుష్యము, మాఘము, ఫాల్గునము.)
మాసరము. సం. అన్నపు గంజిమీఁది మీఁగడ. విణ. వ్యాప్తము? దీర్ఘము.?
మాసి. మైల. వా. మానిసి.
మాసిక. అతుకు; చిక్కు.
మాసికము. సం. అబ్దికమువలెను నెల నెలకు చేసెడు శ్రాద్ధము. విణ. మాస సంబంధమైనది.
మాస్టీఁడు. రూ. మాసటీఁడు.
మాహాత్మ్యము. సం. గొప్పతనము; విలక్షణత; ప్రభావము.
మాహిష్యుఁడు. సం. క్షత్రియునకు వైశ్యస్త్రీయందుఁ బుట్టినవాఁడు; అంతఃపురము కావలికి తగినవాఁడు.
మాహేంద్రము. సం. దినముయొక్క పదుమూడవ భాగము.
మాహేయి. సం. ఆవు.
మాహేశ్వరి. సం. ఒకమాతృక.
మాళవదేశము సం. 56 దేశములలోనొకటి.
మాళిగ. మాడుగు.

## మి

మింగడ. రూ. మీఁగడ.
మింగనగొండి. భక్షకుఁడు.
మించిలి. జిబిలిక, నిశాంకుశ†.
మించు. పురుష పాద తర్జన్యాభరణము; మెఱుపు; ప్రకాశము; ఆధిక్యము. అ.క్రి. అతిశయించు; అతిక్రమించు.
మించుఁగాలు. దక్షిణపాదము.
మించుఁబోఁడి. మెఱుపువలె అందమైన స్త్రీ; స్త్రీ. రూ. మించుఁబోణి.
మించుదల. అతిక్రమణము; ఆధిక్యము.
మింజుమలే. హిం. అవ్య. దానిలో నొక పాలు.
మింటిచెట్టు. కల్పవృక్షము.
మింటిచూలి. వాయువు.
మింటితెరువరి. ఖగుడు, సూర్యుఁడు; అసురుఁడు.
మిండ. రక్తపుచ్ఛిక. విణ. వృత్తియందు మిండఁడుయొక్క లుప్తరూపము.
మిండఁడు. విటుఁడు; పురుషుఁడు. విణ. అధికుఁడు.
మిండగాఁడు }
మిండగీఁడు } మిండఁడు, విటుఁడు.
మిండగీఁడు }
మిండత. జారిణి.
మిండరికము. జారత్వము.
మిండలకోరి. జారిణి.
మిండాటము. జారతనము.
మిక్కటము. విణ. మిక్కిలి; వెక్కసము.
మిక్కణ. పతిపత్ని. [అత్యంతము.
మిక్కిలి. విణ. అధికము; శ్రేష్ఠము;
మిక్కిలివాఁడు. విణ. అధికుఁడు.
మిక్కిలికంటిదేవర (వేలుపు). త్రినేత్రుఁడు; శివుఁడు.
మిక్కిలికన్ను. త్రిపురాంతకుని ఫాలనేత్రము. రూ. మిక్కిలి కను.
మిక్కిలు. అ.క్రి. అతిశయించు; మీఱు.
మిక్కుటము. విణ. మిక్కిలి, వెక్కసము
మిగత. శేషము; అధికము; లాభము.
మిగుల. క్రి.విణ. మిక్కిలి; అత్యంతము.

మిగులు. శేషము; లాభము. అ. క్రి. శేషించు, అతిశయించు; మట్టుమీఱు.
మిగులుచే. ప్రే. మిగులఁజేయు; రూ. మిగులుచు.
మిటమిట. కాయుట మండుటయందగు [ధ్వన్యనుకరణము.
మిటమిటన. మిటమిటయనుట.
మిటమిటలాడు. అ. క్రి. ఎగసిపడు.
మిటాయి. హిం. పిండివంట. రూ. మిఠాయి.
మిటారము. నిక్కు; అతిశయము.
మిటారి ప్రమద, మదముగలస్త్రీ; స్త్రీ; విలాసవతి; గడుసు. విణ. మదముగలది, నిక్కుగలది; ఉన్నతిగలది.
మిటారించు. అ.క్రి. నిక్కు;విజృంభించు; అతిశయించు.
మిటారింపు. విలాసము. [తము; తీక్ష్ణము
మిట్ట. దిబ్బ; ఉన్నతభూమి. విణ. ఉన్న
మిట్టపండ్లవాఁడు. దంతురుఁడు. [ములు
మిట్టపండ్లు. బ. ముందటికి వచ్చిన దంత
మిట్టమిఱ్ఱు. అత్యున్నతభూమి. విణ. అత్యున్నతము.
మిట్టాడు. అ క్రి. సంచరించు.
మిట్టించు. అ.క్రి. ఎగురు.
మిట్టిపడు. అ.క్రి. ఎగిరిపడు.
మిట్టిపాటు. మిట్టిపడుట.
మిట్టు. అ.క్రి. ఎగురు.
మిడి. గర్వము. విణ. మిడిసిపాటుగలది.
మిడిగ్రుడ్లవాఁడు. విణ. ఉన్నేత్రుఁడు.
మిడిగ్రుడ్లు. బ.ముందటికువచ్చినకనుగ్రుడ్లు.
మిడినాగు. ఎగిరిఎగిరిపడు సర్పవిశేషము.
మిడిపండ్లవాఁడు. విణ. మిట్టపండ్లవాఁడు.
మిడిపండ్లు. బ. మిట్టపండ్లు.
మిడిమాని. సూరుఁడు.
మిడిమేలము. మిడిసిపాటు.
మిడియ. వేదవాక్యము.
మిడియు. అ.క్రి. ఎగురు; వెలికుఱుకు.
మిడివోవు. అ. క్రి. తక్కు; తొలఁగు
మిడిసిపడు. అ. క్రి. మిట్టిపడు.
మిడిసిపాటు. గర్వము, మిడిసిపడుట.
మిడుఁగు. మిడుఁగుఱు.
మిడుఁగుఱుఁబురుగు. ఖద్యోతము.
మిడుఁగుఱు. అగ్నికణము; ఖద్యోతము; మిణుఁగుఱుఁబురుగు. బ. స్ఫులింగములు
మిడుకు. జీవనము; పరిదేవనము. అ. క్రి. బ్రదుకు; త్రుళ్ళు; కదలు; సంచరించు; దుఃఖించు, పరితపించు; ఎండు.
మిడుకుమాలు అ క్రి. ఉండు.
మిడుగుఱాయి కతినశిల.
మిడుచు. స. క్రి ద్రవద్రవ్యమును బొట్టు బొట్టుగా విడుచు; నెటికవిఱుచు.
మిడుత. శలభము, ఒకదినుసు పెక్కులు, పురుగు [మిఱుకు.
మిడుమిడుకను అ క్రి పరితపించు; మిఱకరము ఏమియుతోఁచక భ్రమించుట
మిఱకరించు. అ. క్రి. ఏమియు తోఁచక భ్రమించు.
మిణుఁగు. రూ. మిడుఁగు. [లింగములు.
మిణుగుఁఱు. రూ. మిడుఁగుఱు. బ.స్ఫు
మిణుఁగుఱుఁబురుగు. ఖద్యోతము.
మితంపచుఁడు. సం. విణ. లోభి.
మితము. సం. విణ.కొలువఁబడినది; తెలియఁబడినది; తూఁచఁబడినది.
మితి. సం. పరిమాణము, కొలఁది;గడువు, హద్దు.
మిత్ర. స్నేహితుఁడు. [శంఖపుష్పిక†.
మిత్తి. మృత్యుదేవత;-చావు, మృత్యువు;
మిత్తిక. మన్ను, మృత్తిక.
మిత్తిగొంగ. శివుఁడు, కాలకాలుఁడు.
మిత్తిచూలు. కేతుగ్రహము.
మిత్తిమిత్తి. మహామృత్యువు, శివుఁడు.
మిత్తివేటకాఁడు. శివుఁడు, మృత్యుంజయుఁడు.
మిత్రము. సం. స్నేహితుఁడు; దండెత్తిపోవువాని శత్రుదేశమున కావలిదేశపు రాజు.
మిత్రుఁడు.సం.సూర్యుఁడు;స్నేహితుఁడు
మిథము సం. అవ్య అన్యోన్యము, పరస్పరము. [పట్టణము.
మిథిల. సం. విదేహనగరము, జనకరాజ
మిధునము. సం. ఆలుమగలజత; ద్వయము; మిథునరాశి.
మిథ్య. సం. అవ్య. అసత్యము.
మిథ్యాదృష్టి. సం. నాస్తికత.

మిథ్యామతి. సం. భ్రాంతి.
మిదిల. మిథిల.
మిద్దియ. మిద్దె
మిద్దె. చంద్రశాల, మూడువుమీఁద చదునుగాపలకలు కప్పి గచ్చు పూసినకప్పు; తామరపూవు మొదలగు వానిలోపలి దిమ్మె; ఉంగరముమీఁద దిమ్మెవలె చేర్పించెడి రదవయవవిశేషము.
మిన. కాంతి.
మినమిన. తళతళయను కాంతివిశేషము.
మినమినవాఁడు. మేరుడు.
మినమినలాడు. అ.క్రి. మినమిన యని మెఱయు.
మినహాయించి. అవ్య. వినా, విడిచి.
మినహాయింపు. తగ్గింపు; తీసివేత.
మిను. ఆకాశము.
మినుకు. మినుకుమినుక్కు మను కాంతి; కిరణము; తాళిబొట్టు; చిన్న బంగారు నాణెము. బ. వేదము; వాక్కు. అ.క్రి. మినుకు మినుక్కుమను.
మినుకుఁజేడియ. సరస్వతి, వాగ్దేవి.
మినుకుతెరువరులు. దేవతలు.
మినుకుమినుకుమను. అ.క్రి. మినుకుమినుక్కుమని మెఱయు.
మినుకులదణి. బ్రహ్మ.
మినుకులబరణి } త్రయీతనువు,
మినుకులయిక్క } సూర్యుఁడు
మినుకులు. బ. వేదము; వాక్కు.
మినుక్కురను. అ. క్రి. మినుక్కుమని మెఱయు.
మినుచూలు. వాయువు, నభస్వంతుఁడు.
మినుపపోఁక. భక్ష్యవిశేషము.
మినుమినుకను. అ క్రి. మినుకుమినుకుమను
మినుము. మాషము, సస్యవిశేషము. బ ధాన్యవిశేషము.
మినువాఁక. గంగ.
మినువాఁకతేఁబుట్టువు. కూఁతుఁడు
మినుసికగలాఁడు } వ్యోమకేశుఁడు,
మినుసిగవేల్పు } శివుఁడు.
మిన్కులచదువరి విప్రుఁడు, అధీతి.
మిన్కులు. బ. వేదము; వాక్కు.
మిన్న రత్నము; భూషణము. విణ. శ్రేష్ఠము †
మిన్నక. అవ్య. ఊరక.
మిన్ను. ఆకాశము.
మిన్నుకొలఁకు. ఆకాశగంగ, సురదీర్ఘిక.
మిన్నుమన్ను. రోదసి, ఆకాశము భూమియు.
మిన్నువాఁక. స్వర్ణది, ఆకాశగంగ.
మిన్నువాఁకతాలుపు } శివుఁడు, గంగా
మిన్నువాఁకదారి } ధరుఁడు.
మిన్నేఱు. ఆకాశగంగ, స్వర్ణది.
మిన్వాఁక. రూ. మిన్నువాఁక.
మిమ్మటము. విణ. మిక్కుటము.
మిర. సం. మేర, మార్యాద.?
మిరాసి. హిం. పారంపర్యముగా వచ్చు సొత్తు, హక్కు. [హక్కుగలవాఁడు.
మిరాసిదారు. పరంపరా ప్రాప్తమైన
మిరిమిడి. తళతళ. [రువు.
మిరియము. మరీచము, ఒకదినుసు సంబా
మిరెపకాండ్ర. ఒక ముండ్లచెట్టు.
మిరెపకాయ. బృహన్మరీచము.
మిరెము. రూ. మిరియము.
మిర్మిట్లు. బ. రూ. మిఱుమిట్లు.
మిర్యము. మిరియము.
మిఱిమిఱి. మించు; తళతళ.
మిఱు. విణ. మిఱుమిట్లుగలిగి.
మిఱుమిట్లు. బ. (కన్నులు) మిక్కిలి మిట్టుటలు. రూ. మిఱుమిట్టులు.
మిఱుమిట్లుగొను. అ. క్రి. (కన్నులు) మిక్కిలి చెదరు.
మిట్టు. ఉన్నతభూమి. విణ ఉన్నతము.
మిట్టుచూపు. ఊర్ధ్వదృష్టి.
మిట్టెదు శిఖరము.
మిలమిల. మినమిన; మెదలుట మెలఁగుట యందగు ధ్వన్యనుకరణము.
మిలమిలన. మినమినలాడుట.
మిలమిలలాడు. అ. క్రి. మినమినలాఁడు.
మిలాయించు హిం స క్రి. కలుపు.
మిలు. బ. మీలు, చేఁపలు
మిల్లి. చిన్నగరిఁటె.
మివ్వులు. అ. క్రి. రూ మిసులు
మిశ్రణము. సం. కలుపుట.
మిశ్రము } సం. విణ. కలిపినది; కలసి
మిశ్రితము } నది; కలపఁబడినది.

మిశ్రీకరించు సం. స. క్రి. కలుపు.
మిశ్రేయ. సం. సదాప†.
మిష-ము. సం. నెపము.
మిషి. సం. జటామాంసి†.
మిస. కాంతివిశేషము. [అనుకరణము.
మిసమిస. మెఱయుట యందగు
మిసమిసమను. అ. క్రి. మిసమిసయని మెఱయు.
మిసి. మత్స్యవిశేషము సం. జటామాంసి†; ఓమము†; సదాప†; అడవి సదాప†.
మిసికల్లు. మత్స్యవిశేషము.
మిసిమి. నూతనకాంతి; నవనీతము.
మిసిమింతుఁడు. విణ. అలసినవాఁడు
మిసిమింతురాలు. విణ. అలసినది,
మినుకు అ. క్రి. కదలు. [కాంతి.
మిహ మృకత్వము. విణ. శ్రేష్ఠము;
మిహిక. సం. మంచు.
మహిరుఁడు సం. సూర్యుఁడు.
మిళిందము. సం. తుమ్మెద.
మిళితము సం. విణ. మిశ్రము.
మిళ్ళ. మిల్లిగరిఁటె.

## మీ

మీ. విణ. మీఁదుశబ్దముయొక్క ఉత్త రూపము. [శరభమృగము
మీఁగండ్లమెకము. ఊర్ధ్వ లోచనము,
మీఁగడ. సంతానిక, కాఁగిన పాలమీఁది తెట్టె; మస్తువు, మండము, పెరుఁగు మీఁది తెట్టె. [తోడి పెరుఁగు.
మీఁగడపెరుఁగు. శ్రీఘనము, మీఁగడ
మీఁగాలు. పాదోపరిభాగము, పాదపృష్ఠము.
మీఁజేఁయి. కరోపరిభాగము,కరపృష్ఠము.
మీఁదిసాకిరి. ఉత్తరసాక్షి.
మీఁదు. పరము; ఊర్ధ్వము, ఉపరిభాగము; భవిష్యత్కాలము; దేవతకని నియమించిన ముడుపు.
మీఁదుమిక్కిలి. క్రి.వి ణ. కడుమిక్కిలి, అత్యంతము; పైఁగా
మీటి. ఏతపుమ్రానిక్రిందియుఱభాగము.
మీటింగు. ఇం. సమావేశము.
మీటు. ఉద్రేకము; గొప్ప; పెంపు. విణ. అధికము. స. క్రి. ఎగఁజిమ్ము; పొడుచు; కుట్టు; వీణెమీటు.
మీఢము. సం. విణ. తడుపఁబడినది.
మీనకేతనుఁడు. సం. మన్మథుఁడు.
మీనము, సం. మత్స్యము, చేఁప; మీనరాశి.
మీనవల్లంకి | మీనవల్లిక } వర్తికము, నీటికుతికిమత్స్యములనుపట్టెడుపక్షివిశేషము.
మీనాక్షి ఒకదేవి; కుబేరుని కూఁతురు; మచ్చెకంటి.
మీను. మత్స్యము.
మీనురూపురిక్క. రేవతీనక్షత్రము.
మీనుమొపలినిడెంబులమేటి. మన్మథుఁడు మకరకేతనుఁడు, మీనకేతనుఁడు.
మీమాంస. సం. కర్మబ్రహ్మప్రతిపాదకశాస్త్రము; ప్రమాణములచేత నిజము గ్రహించుట; (మీమాంసలు రెండు — పూర్వమీమాంస (ధర్మసూత్రములు); ఉత్తరమీమాంస(బ్రహ్మసూత్రములు).
మీమాంసకుఁడు. సం. మీమాంసాశాస్త్రజ్ఞుఁడు. [వర్ధిల్లు స. క్రి. అతిక్రమించు.
మీఱు. అ.క్రి. అతిశయించు; కడచు;
మీలడొంగ. మీనవల్లంకి. [లంకారము.
మీలనము. సం. కనుమూయుట; ఒకఅర్థా
మీలముచ్చు. మీనవల్లంకి.
మీలవల్లంకి. మీనవల్లిక.
మీలితము. సం. విణ. మూయఁబడినది.
మీలు. బ. మత్స్యములు.
మీవడ. రూ. మీఁగడ.
మీస. శ్మశ్రువు, మీసము.
మీసకట్టు. మీసముయొక్కఏర్పాటు.
మీసము. శ్మశ్రువు. మగవాని పైపెదవి మీఁది వెండ్రుకలవరుస.
మీసర. మృగశిర.
మీసరము. విణ. శ్రేష్ఠము.

## ము

ము. అప. అమహత్తులకును మహాన్నపుంసకములకును ప్రథమైక వచనమునందు వచ్చెడి ప్రత్యయము (వనము, జలము

అని); అస్మచ్ఛబ్ద ప్రథమా బహువచనము (మేముఅని); ఇదితరువాతి యక్షరమునకు ద్విత్వముపుట్టించితాన త్రివాచకము అగును(ముప్పేలంపులు,ముక్కంటియని) విణ. వృత్తియందు మూడుశబ్దమునకు ఆదేశముగావచ్చెడు రూపము; ముందు శబ్దముయొక్క లుప్తరూపము.
ముంగ. ఎన్నులమోవు. విణ. మూఁగ.
ముంగడ. ముంగల.
ముంగతనము. మూర్ఖత.
ముంగమురము, ముంగమురాము, ముంగమురారి, ముంగయిమురారి } ముంజేతధరించెడు కటకవిశేషము.
ముంగర. ముక్కర. [పూర్వకాలము.
ముంగల. ముందుచోటు;ముందు;ఎదురు;
ముంగలి. విణ. మీఁదటి; ముందు నడచునది; ముందునడచువాఁడు.
ముంగలిది విణ. ఎదుటనున్నది.
ముంగలు. అ. క్రి. ముందునడచు.
ముంగాము పొట్లముగాచుడిచిన తాటాకు మట్ట; బెల్లముపెందలగువానిని నించిన బరువులోసగము.
ముంగాముచీర. ఆడువారుకట్టుకొనెడు ఒకదినుసునారకోక.
ముంగామురము, ముంగామురారి, ముంగాముదుగు } ముంగామురవు, ముంజేతధరించెడు సువర్ణ కటకభేదము.
ముంగాలు. ప్రపదము, పాదాగ్రము. బ. ముంగాళ్లు.
ముంగి.ముంగిస. [డు మూర్ఖునిస్వభావము.
ముంగిముశాతనము. గ్రా.మానముగానుం
ముంగిలి. గృహాంగణము; అంకణము యొక్క మధ్యప్రదేశము; అంకణము; మధ్యప్రదేశము.
ముంగిస. ముంగి, నకులము. [చివర.
ముంగిసమ్రాను. ముంగిసరూపుగలము.స
ముంగురులు. అలకలు, నొసటిపైగునిసి యాడెడు ఉంగరపువెండ్రుకలు.
ముంగేలు. ముంజేయి.
ముంగైమురారి. ముంగాముదుగు.
ముంగొంగు. చెఱఁగుకొన,ముందటికొంగు.
ముంగొన. ముందటికొన.
ముంగోపము. మి. ఓర్పులేక తటాలున వచ్చు కోపము.
ముంగోపి.విణ.ఓర్పులేకతటాలున కోపము చేసికొనువాఁడు.
ముంగోలు.విణ. మొదటిది,ప్రాథమికము.
ముంచే. ప్రే. ముసుఁగుఁజేయు. [కప్పు
ముంచేకొను. స. క్రి. ఆక్రమించుకొను;
ముంజకేశుఁడు. సం. విష్ణువు.
ముంజము. సం. పానిక, ముంజిగడ్డి.
ముంజి.మాంజి,బ్రహ్మచారి కట్టుకొనెడు ముంజదర్భ మొలత్రాడు.
ముంజికాఁడు. బ్రహ్మచారి.
ముంజికోక. నారచీర.
ముంజె. లేఁత తాటికాయలోని గిజరు.
ముంజెయి, ముంజెయ్యి, ముంజేయి } మణికట్టు వఱకుఁ గల మోచేతి క్రింది చేయి, ప్రకోష్ఠము.
ముంజెరమ. నాసాపుటము. [గము
ముంజోరు. కొనిగ, చూరు ముందటిభా
ముంటఁజేల్చు. స. క్రి. పోఁజా.
ముండ.విధవ.బ.వేశ్య.సం.బోడతలది†. విణ. బోడిది.
ముండనము. క్షౌరము.
ముండము. సం. తల.
ముండమోపి. విధవ, ముండమోసినది.
ముండమోయు.అ.క్రి.వైధవ్యమునొందు; వ్యర్థమగు.
ముండరి, ముండలమారి } విణ. వైశికుఁడు,వేశ్యా సంగమశీలుఁడు.
ముండలు. బ. వేశ్య.
ముండి.సం.మంగలవాఁడు;బోడతలవాఁడు†; బోడితలవాఁడు; వయసున కొమ్ములు రాని మృగము.
ముండితము. సం. విణ. గొఱుఁగఁబడ్డది.
ముండితుఁడు సం. విణ. తల బోడియైన వాఁడు; తల గొఱుగఁబడినవాఁడు.
ముండుఁడు సం. గాహువు; ఒక అసురుఁడు. విణ. బోడితలవాఁడు; తెగిన చేతులుంకాళ్లు మొదలగునవి కలవాఁడు.
ముండులవాన. అడవిపంది విడిచిన ముండ్ల వంటి యాకలు.

ముండ్లకంచె } ఆవేష్టకము, వెలుగు.
ముండ్లకంప }

ముండ్లపంది. శల్యము, ఏదుపంది.

ముంఁడెము కబంధము.

ముంత. జోడ్తవెలవంటి మ్రానిపాత్రము; మానిక; వాడుకొనెడు చెంబు; మృత్పాత్రవిశేషము.

ముంతపొగ. మూతికికట్టుటకు కాల్చి ముంతలో వేసిన మిరపకాయల పొగ.

ముంతమామిడి. అగ్రబీజము, ముంతలం తేసి కాయలుగల మామిడిచెట్టు.

ముందడి. దష్టు, దుష్టము.

ముందర. మునుపు; మొదలు; ఎదురు

ముందరడుగు వెనుకకుపెట్టు. అ. క్రి. వెనుదీయు.

ముందరిపప్పు. గ్రా. ముంతమామిడిపప్పు

ముందఱ. రూ. ముందర.

ముందఱిమ్రాను. అరిణిపిలు పుటకై అడ్డముగాఁగట్టబడిన మ్రాను.

ముంవల. శిరోగ్రభాగము. [భాగము.

ముందు. ఎదురు; పూర్వకాలము; ప్రథమ

ముందుపడు. అ. క్రి. ముందగు

ముంపు. ముంచుట; గుంపు.

ముంపుగొను. అ. క్రి. గుంపుగూడు.

ముకద్దం. హిం. గ్రామపుపెద్ద. రూ మొఖద్దం. [మొఖద్దమా

ముకద్దమా. హిం. వ్యవహారము, పని. రూ.

ముకాబిలా. హి. సంప్రతింపు. రూ. మొఖాబిలా.

ముకాసా. గ్రా. పన్నులేకుండ నియ్యఁబడిన గ్రామము. రూ. మొఖాసా.

ముకు. ముక్కు.

ముకుందము. సం. ఎఱ్ఱదామర; నవనిధులలో ఒకటి; పాదరసము; ఒక రత్నము; కుందురువు†.

ముకుందుఁడు సం. మోక్షదాత, విష్ణువు

ముకుఁగోళ్ళు బ. నాసారంధ్రములు.

ముకుఁజెఱమ. నాసాపుటము.

ముకుఁద్రాడు. నాథము, ఎద్దులముక్కునఁ గ్రుచ్చెడు దారము.

ముకుగొయ్యి. మనలాగ బాధపెట్టు సాధనము.

ముకుటము. నారమడి, క్షౌమవస్త్రము. సం. కిరీటము.

ముక దూలము. ముక్కునడిమి యెముక.

ముకుదొమ్మ. మత్స్యవిశేషము.

ముకుబంతి. గోవులకు శైత్యముచే నాసారంధ్రములయందుఁ గలిగెడు శేశావృతపిండరూప వ్యాధివిశేషము.

ముకురము. స. అద్దము; పొగడ†; మల్లె†; మొగ్గ; కుమ్మరిలాతము.

ముకులు. బ. చూచుకములు.

ముకుష్టకము. సం. అడవిపెసలు.

ముకుళము. సం. మొగ్గ; అరవిరిమొగ్గ; అభినయ హస్తవిశేషము.

ముకుళించు. సం. అ. క్రి. మొగుడు, ముడుచుకొను. [ముడుచుకొనినది.

ముకుళితము. సం. విణ. ముకుళించినది,

ముకుళీభవించు. సం. అ క్రి. ముకుళించు

ముకూలకము. సం. దంతిచెట్టు.

ముక్క. తునుక, ఖండము.

ముక్కంటి త్రినేత్రుఁడు, మూడుకన్నులు గలవాఁడు, శివుఁడు. [రుఁడు.

ముక్కంటిచెలి. త్ర్యంబకసఖుఁడు, కుబే

ముక్కంటిమొక్క. ఉత్తరభాద్ర నక్షత్రము. [చూడామణి.

ముక్కంటితలపువ్వు. చంద్రుఁడు, శివ

ముక్కంటితొలిపట్టి. వినాయకుఁడు.

ముక్కంటిపండు. నారికేళఫలము.

ముక్కంటిపండుల మెక్కెడు దిండిఁడు. వినాయకుఁడు.

ముక్కంటిపట్టి వినాయకుఁడు.

ముక్కంటిమల } కైలాసపర్వతము.
ముక్కంటియిల్లు }

ముక్కంటిమావు. శివవాహనము, వృషభము.

ముక్కంటియమ్ములపాది. సముద్రము.

ముక్కంటివిల్లు. మేరుగిరి, మేరుధనువు.

ముక్కంటివెలఁది. భవాని, పార్వతి.

ముక్కంటిసొమ్ము. సర్పము, నాగభూషణము.

ముక్కఁడి. దక్కుచాలించి ఆహారమునకు పోవు పుడు అగకలన్నిటి నొక్కచో ప్రోగుచేసి యొక్కటిగాఁ జేర్చి నిలిపి

పట్టి యీ అంకలకాండ్ల మొత్తము; అనే
కులకు ఒకపెట్టున తెగిలెడు వ్యాధి,
సాంక్రమికామయము.
ముక్క్రద్దము. సులోచనము, కంటిజోడు.
ముక్కన్ను. మూడవకన్ను, ఫాలనేత్రము.
ముక్కపురుగు. తవుటిపురుగు.
ముక్కర. అడ్డబాస, నాసికాభరణభేదము
ముక్కరమాను. పుల్లిరుసు తిరుగుచట్టము.
ముక్కరము. నాసికారంధ్రము, ముకు
గ్రోళ్లు.
ముక్కలు. నాసికాభరణవిశేషము.
ముక్కలిపీట. ముక్కాలిపీట.
ముకాక. మూడు కాకలసమాహారము
ముకావి. మూడు కావులు.
ముకారు మూడుకారులు.
ముకాలిపీట. మూడు కాళ్ళ పీట.
మూడుకాళ్ళమర్చిన యెత్తుబల్ల.
ముకాలు. మూడు కాళ్ళు, ముప్పాతిక.
ముకాలుగయి. త్రిపాదఘటిక.
ముక్కిండి. ముక్కిడి. విగతనాసికుడు.
ముక్కిడి. విణ ముక్కుపోయినవాడు.
ముక్కిడి. ఒకచెట్టు.
ముక్కు. పక్షిముక్కు, చంచువు; చూచు
కము; నాసిక. అ. క్రి చెడు; పెద్దైన
కష్టమైన పనిని చేయునపుడు శ్వాసమును
బిగబట్టు.
ముక్కుగంటము ముకుదూలము.
ముక్కుగమ్మి. ముక్కుపోగు, అడ్డబాస
ముక్కుగొయ్య రూ. ముకుగొయ్య.
ముక్కుగోలది. విణ. నాసికాదఘ్నము.
ముక్కుగ్రోళ్ళు. } బ నాసా రంధ్ర
ముక్కుజెఱమలు } ములు.
ముక్కుద్రాడు. రూ ముకుద్రాడు.
ముక్కుటము. నారమడి, క్షౌమవస్త్ర
భేదము
ముక్కుదాడిమ. ఒకచెట్టు.
ముక్కుదూలము. రూ. ముకదూలము.
ముక్కుపూరెడు. ఒకటినుచు పూరేకుపిట్ట
ముక్కుపొడి. నస్యము.
ముక్కుపోగు. ముక్కుగమ్మి, నతు.
ముక్కుబంటి. విణ. నాసికాదఘ్నము.
ముక్కుముంగర. ఒకానొక అడవిచెట్టు.
ముక్కులు. బ మిక్కిలి చిన్నవాకలు;
భిక్షువిశేషము.
ముక్కున. మూడుకుంచములు వా. ముక్క
ముక్కూరు. అ. క్రి. అజ్ఞతనుపొందు.
ముక్కొంకులు. బ. మూడువంకరలు.
ముక్కొటిక. త్రిపురములు.
ముక్కొను. అ. క్రి ఎదురుకొను.
ముక్కొమ్ముమెకము. ఋశ్యమృగము,
మనుబోతు [రాంతకుడు.
ముక్కొటికలకంటు. శివుడు, త్రిపు
ముక్కోటి. మి. ముక్కోటి యేకాదశి.
ముకోణము. మి. త్రికోణము
ముక్కోపము. గ్రా. ముంగోపము.
ముక్కోపి గ్రా. ముంగోపి.
ముక్కోల. త్రిదండము. [టాలు
ముక్త సం. ముత్తెము; ముత్తరాలు; అంకు
ముక్తకంచుకము. సం. కుబుసము విడి
చిన పాము. [ముక్తి నొందినది.
ముక్తము. సం విణ. విడిచిపెట్టబడినది;
ముక్తసరి. సంగ్రహము.
ముక్తసరు. హిం. సంగ్రహమైన.
ముక్తాఫలము. సం. ముత్యము.
ముక్తాయింపు. ముగింపు.
ముక్తావళి సం. ముత్యాలహారము.
ముక్తాస్ఫోటము. సం. ముత్తెపుచిప్ప
ముక్త్యారి. హిం స్వతంత్రుడు.
ముక్తి. సం. మోక్షము, విడుపు [వాడు.
ముక్తుడు. సం. మోక్షమును పొందిన
ముఖజుడు సం. బ్రాహ్మణుడు.
ముఖభూషణము. సం. తాంబూలము.
ముఖము సం. మొగము, మోము; నోరు;
మాట; ఒక నాటకసంధి; ఇల్లు మొదలగు
వాని ముందటి భాగము; మొదలు;
ద్వారము; ప్రధానము; ఉపాయము.
ముఖరము సం. విణ మిక్కిలిమ్రోగు
నది; అసంబద్ధవచ ములాడువది.
ముఖరుడు. సం. విణ. ప్రేలరి.
ముఖవాననము. సం. ముఖమును పరిమ
ళింపజేయు కర్పూరము మొ.
ముఖవీణ. సం. మొగవీణె. ? [చావడి.
ముఖశాల. సం. మొగసాల, తలవాకిటి
ముఖ్యము. సం. ప్రధానము, శ్రేష్ఠము.

ముఖ్యుఁడు సం. సజాతీయులలో శ్రేష్ఠుఁడు.
ముగండి. ముక్కుఁడి.
ముగము. ముఖము.
ముగతి పతివత్ని.
ముగించు. ప్రే సమాప్తము చేయు.
ముగింపు. సమాప్తి
ముగితి. ముక్తి, మోక్షము.
ముగియిక. ముగింపు.
ముగియు. అ.క్రి. సమాప్తమగు.
ముగువ. స్త్రీ. విణ. ముగ్ధ స్త్రీ.
ముగుదుఁడు. విణ. ముగ్ధుఁడు
ముగురు. మూఁడుశబ్దమునకు మహన్మహత్యర్థక బహువచనాంతాదేశము.
ముగ్గ. అప్ర. ఒకచెట్టు.
ముగ్గు. రంగవల్లిక. అ క్రి కాయమాఁగు.
ముగ్గురు స. బ. రూ. ముగురు. [ధ్యము
ముగ్గొయ్య. అగ్రదండము. విణ. అసా
ముగ్ధ.సం స్వీయాంతర్భేదవిశిష్ట నాయికా విశేషము; ఉదయించుచున్న యౌవనముగల స్త్రీ; స్త్రీ.
ముగము. సం. విణ. తెలివి లేనిది; శ్రోత్రి; సుందరమైనది.
ముచ్చి. చిత్రకారుఁడు.
ముచ్చిక. వంకాయ తాటికాయ మొదలగువాని తొడిమక్రింది బిల్ల.
ముచి కొను. అ. క్రి. ముసరుకొను.
ముచ్చిచ్చు. త్రేత, అగ్నిత్రయము.
ముచ్చిరి. విణ. శోకము నొందినవాఁడు; దుఃఖము నొందినవాఁడు.
ముచ్చిరితనము. మనోవ్యథ.
ముచ్చిరు. అ. క్రి శోకించు; దుఃఖించు.
ముచ్చిలి. ముచ్చిలిగుంట.
ముచ్చిలించు. స. క్రి. దొంగిలించు.
ముచ్చిలిక. వాదిప్రతివాదులమధ్యస్థులకు మీరు తీర్పుచేసిన ప్రకారము ఒప్పుకొనియెదమని వ్రాసియిచ్చెడు ఒడంబడిక; సేద్యము చేయు కాఁపులు నేలకలవానికి వ్రాసియిచ్చెడు ఒడబడిక. [అవటువు.
ముచ్చిలిగుంట. పెదతలయందలి గుంత,
ముచ్చిలిపాటు కుంకిపాటు.
ముచ్చిలు. స. క్రి. దొంగిలించు.
ముచ్చివాఁడు. చిత్రకారుఁడు.
ముచ్చివుక ముప్పావులా.
ముచ్చె మీఁగాలు గుదిగాలు సైతముకప్పుకొని యుండెడు పాపోసు, పాశ్చిత్రి.
ముచ్చెబంగారు. కాకిబంగారము.
ముచ్చెఱువు జలములు. మి. బ. మూఁడు చెఱువులనీళ్లు, ఒకసామెత.
ముచ్చెలక. దగులము చేడ. ? [కారుఁడు.
ముచ్చెవాఁడు. మాదిగ వాఁడు, చర్మ
ముచ్చె. ముడ్డియందలి పూస, త్రికము.
ముచ్చెంగి. మత్స్యవిశేషము.
ముచ్చట. సల్లాపము; వాక్యము; వృత్తాంతము; కోరిక; ప్రేమము; వేడుక.
ముచ్చటకాఁడు. విణ. కోరికకలవాఁడు.
ముచ్చటపడు. అ. క్రి. కోరు.
ముచ్చటించు. అ. క్రి. ముచ్చటలాడు.
ముచ్చట్లు. బ మూఁడుప్రదేశములు.
ముచ్చముడుఁగు. అ.క్రి. మిక్కిలిముడుఁగు
ముచ్చవలము. మూఁడు చేవలములు.
ముచ్చవుకము. పంౘదెండు.
ముచ్చు. రూ. ముచ్చు.
ముచ్చుట్టు. మూఁడుచుట్లు.
ముచ్చుప్రొద్దు. అర్ధరాత్రము.
ముచ్చుబొడుపు. దొంగపిల్లవాఁడు.
ముచ్చౌకము. పంౘదెండు.
ముజ్జగన్మాత మి. త్రిలోకమాత, మూఁడు లోకములకు తల్లి.
ముజ్జగములు. మి. త్రిలోకములు.
ముజేరా. హిం. తిరుగరావలసినసొమ్ము.
ముజేముదారు. హిం. లెక్కలను పరీక్షించు నొక యుద్యోగస్థుఁడు.
ముటము. ముద్దపికుక. [పిడుకలు.
ముటాలు. బ. గ్రా. వంటచెఱుకు; ముద్ద
ముట్టగొలుచు. స.క్రి. తుదివఱకుకొలుచు
ముట్టఁబడు అ. క్రి. డయ్యు.
ముట్టడము } నిర్బంధము; ముట్టడించుట.
ముట్టడి }
ముట్టడించు. స. క్రి. ఊరు కోట మొదలగు దానిని చుట్టుకొని నిర్బంధించు.

ముట్టణము. రూ. ముట్టడము.
ముట్టించు. ప్రే. ముట్టఁజేయు, తాఁకించు; కాల్చు; రగుల్చు.
ముట్టికాళ్లవాఁడు. విణ. ముట్టుమోఁకాళ్లు గలవాఁడు, సంహతజానుకుఁడు.
ముట్టియ. ముట్టె.
ముట్టు. తాఁకుడు; స్త్రీ రజస్సు; కొలముట్టు, పరికరము. స. క్రి. తాఁకు; శత్రువును దాఁకు; మర్మము దాఁకు; ముట్టడించు; కడముట్టు. విణ. రజస్వల.
ముట్టుకొను. స క్రి. ముట్టడించు, అక్రమించు. ప్రే. ముట్టుకొలుపు.
ముట్టుకోలు. ముట్టడి.
ముట్టుకోలుగొను, ముట్టుకోలుపట్టు, ముట్టుకోలుపఱచు. స క్రి. ముట్టడించు రూ. ముట్టుకోల్గొను, ముట్టుకోల్పట్టు, ముట్టుకోల్పఱచు.
ముట్టుత రజస్వల.
ముట్టునీళ్లు. బహిష్ఠయైన స్త్రీ నాలవనాడు చేయు స్నానము.
ముట్టుపడు. అ. క్రి. సంకటపడు.
ముట్టుపాటు. సంకటము.
ముట్టునందు. అవతలకు పోవ దారి లేని సందు.
ముట్టె. పందిముక్కు, పోత్రము; పశుపశ్వాదుల మూతి.
ముట్టెచేఁప. మత్స్యవిశేషము.
ముట్టెమెకము. పంది, పోత్రి.
ముట్టెమోపు. కార్యనిర్వాహకసమయము
ముట్లచవిక. ముట్టువాండ్రుండెడి యిల్లు.
ముట్లుడిగినది. విగతార్తవ.
ముట్లెనది. ఋతిమతి.
ముఠా. హిం. జనసమూహము; కొన్ని గ్రామములు
ముఠాను. తలపుట్టకు సరిపోవుబుట్టటోపి
ముడి. గ్రంథి, దారము మొదలగు వాని ముడి; వెండ్రుకల ముడి; చెట్టు మొదలగు వాని బుడిపె; ఎద్దు మూఁపురము; కలహము; ముడివలె వ్రాసెడి కొన్ని హల్లులరూపాంతరములు సంధి. విణ. ఖండము కానిది; వికసింపనిది.
ముడికాఁడు. విణ. సంధానము చేయువాఁడు; ధూర్తుఁడు; దంభకూరుఁడు.
ముడికాళ్ళవాఁడు. విణ. ముట్టికాళ్ల వాఁడు, గాడివకాళ్ళవాఁడు.
ముడికొక్కు. ఒక పురుగు.
ముడిగిబ్బ ఆఁబోతు.
ముడిగొను. స. క్రి. ముడుచు; ముడి వేయు. ప్రే ముడికొలుపు.
ముడిచె సాంక్రామికరోగము.
ముడిబట్ట అంచు కమ్ములు లేని వస్త్రము.
ముడిబొమ. ముడివడ్డ కను బొమ.
ముడియు. పందెము; బట్టలు మొదలగు వాని మూట.
ముడియవిడుపు. ముడివిడుచుదాంగ. రూ. ముడియవిడ్చు.
ముడియువైచు. అ. క్రి. నిశ్చయముగా చెప్పు
ముడివడు. అ. క్రి. బద్ధమగు; ముడిగలదియగు; సంధిలు; పెనఁగొను; అతిశయించు; కలుగు.
ముడివాటు. ముడివడుట.
ముడివెట్టు. స. క్రి. ముడివేయు.
ముడుఁగఁబాఱు. అ. క్రి. ముడుఁగు.
ముడుఁగు. అ. క్రి. ముకిళించు; తగ్గు; సంకోచించు; చేష్టలుడుగు.
ముడుఁగుఁదామర. పొత్తిదామర, నమస్కారి.
ముడుఁచు స క్రి ముడివెట్టు. ప్రే ముడుఁగఁజేయు, ఆకుంచనము చేయు.
ముడుకు. మోఁకాలు.
ముడుచు. స. క్రి. ముడివేయు.
ముడుత. వళి; వస్త్రపు నెఱి; కడుపుమీఁది ముడుత.
ముడుపరి. ముడుపుపట్టిన వాఁడు.
ముడుపు. ధనముముడిచినమూట; భూమణాదులమూట; ధనము.
ముడుము. మోఁకాలు.
ముడుసు ముడ్డిపూస; ఎముక; గ్రంథిలాస్థి.
ముడేకము. ఏగాని.
ముడ్డి. రూ. మూడి, గుదము; కటివెనుకభాగము.
ముడ్డిపూస. వెన్నెముకక్రింది చివరపూస. త్రికము.
ముడ్డు రూ. ముడుపు.
ముణకరాములు. గ్రా. ఎటుతోఁచనిస్థితి.
ముణించు స. క్రి. ముడుచు.
ముణుఁగు. అ. క్రి. మునుఁగు
ముణుఁగుఁదామర. రూ. ముడుఁగుఁదామర
ముతంగి. సం. తెల్లగిసె.
ముతరాచ. ఒకశూద్రజాతి.
ముతుక. విణ. దళసరి, లావు.

ముత్త. విశ. వృద్ధ; వృద్ధుఁడు.
ముత్తడము. సరము.
ముత్తనియ్యవ్రేలు. చూపుడువ్రేలు.
ముత్తర. మల్లబంధవిశేషము.
ముత్తరము. మూడుతరములు.
ముత్తరంగలు. కడుపుమీఁది త్రివళులు.
ముత్తరాచ. ఒక శూద్రజాతి.
ముత్తరులు. బ. మూడుకాలములు
ముత్తవపులగము. చిట్టాముదము, బల.
ముత్తవ } వృద్ధపితామహి
ముత్తవ్వ }
ముత్తాత. వృద్ధ పితామహుఁడు.
ముత్తి. మోక్షము, ముక్తి.
ముత్తిగ. తొమ్మిది.
ముత్తియము. ముత్తెము, మౌక్తికము.
ముత్తిరాచ వా ముతరాచ.
ముత్తిరాజులు. బ. వా. ముతరాచవారు; వాహనములు మోయువాండ్లు.
ముత్తునియ. మూడు తునుకలు.
ముత్తుము. మూడుతూములు.
ముత్తువ. చిట్టాముదపుఁజెట్టు.
ముత్తెపుఁజిప్ప. శుక్తి, భక్ష్యవిశేషము.
ముత్తెపుఁబంట. చెఱకు.
ముత్తెపురిక్కనెల. చైత్రమాసము.
ముత్తెపునవతు. చిత్తానక్షత్రము.
ముత్తెము. రూ. ముత్తియము, మౌక్తికము.
ముత్తెరువులాఁడి. త్రిపథగ, ఆకాశగంగ.
ముత్తెసరము. ముక్తాహారవిశేషము.
ముత్తెసరి. ముక్తాహారము; సస్యవిశేషము
ముత్తెసరులు. బ. ధాన్యవిశేషము.
ముత్తైద } పుణ్యస్త్రీ, సుమంగలి;
ముత్తైదువ } వృద్ధసువాసిని.
ముత్తౌవ. వా. చిట్టాముదపుఁజెట్టు.
ముత్తౌవు సరస్వతి;? జననీజనకులపల్లి.?
ముత్తో. ముత్తయిదువ.
ముత్త్యపుసరులు. బ. మౌక్తికహారములు.
ముత్త్యము. మౌక్తికము.
ముత్త్యాలకుచ్చె. పారితథ్యావిశేషము.
ముత్త్యాలతాటంకములు. మి. ముత్త్యములతో చేసిన చెవిపోగులు:
ముత్త్యాలమ్మ. ఒక గ్రామదేవత.
ముత్త్రోవ. మూడుత్రోవలు.

ముత్త్రోవద్రిమ్మరి. త్రిపథగ, ఆకాశగంగ.
ముదము. సం. సంతోషము.
ముదముద. సంకోచము.
ముదల. ఆజ్ఞ; లక్ష్యము; గనిమ చేరిక నేల.
ముదలకించు స. క్రి. మార్కొను.
ముదలపెట్టు స. క్రి. ఆజ్ఞాపించు.
ముదలించు. స. క్రి. అడుగు; మార్కొను
ముది. వార్ధక్యము. విశ. వృద్ధుఁడు; వృద్ధురాలు.
ముదికాకి. అల్లకోస.
ముదిగారము. మార్ధవ్యము.
ముదిత. స్త్రీ. సం. పరకీయాభేదము.
ముదితము. సం. విశ. సంతోషము నొందినది.
ముదిమి. వార్ధక్యము.
ముదిమివాఁడు. వృద్ధుఁడు
ముదియ. ముగ్ధస్త్రీ. [జ్యేష్ఠుఁడు.
ముదియనివారిలోఁబెద్ద. బ్రహ్మ, సుర
ముదియనివారు. నిర్జరులు, దేవతలు.
ముదియు. అ. క్రి. ముదిమిపొందు.
ముదిరము. సం. మేఘము.
ముదిరుఁడు. సం. విటుఁడు; కాముకుఁడు.
ముదివాఁడు } వృద్ధుఁడు.
ముదిసినవాఁడు }
ముదుక. విశ. ముదుగు; వృద్ధుఁడు; వృద్ధురాలు.
ముదుకఁడు. విశ వృద్ధుఁడు.
ముదుకసరులు. బ. ధాన్యవిశేషము.
ముదుగు. విశ. లావు, నూలిపోఁగు మొదలగువాని లావు.
ముదుటుంగరము. ముద్దుటుంగరము.
ముదురు. అ. క్రి. కాయమొ॥ పరిణమించు; వర్ధిల్లు. విశ. వృద్ధము; వృద్ధుఁడు; లేఁతది కానిది. [మొగ్గ, కోరకము.
ముదురుమొగ్గ. పుష్పించుటకు సిద్ధమైన
ముదునలి. విశ. వృద్ధుఁడు; వృద్ధురాలు.
ముద్గపర్ణి. సం. పిల్లపెసర†.
ముద్గము. సం. పెసర†. బ. పెసలు.
ముద్గరము. సం. ఇనుపగుదియ; సమ్మెట; దిమ్మిస. [ముగ్ధస్త్రీ.
ముద్ద. కబళము; ఉండ; పిండము;

ముద్దకజ్జూరము. పిండఖర్జూరము†.
ముద్దకమ్మర. తా యి కరఁగి యినుము కాసెడి కమ్మరజాతి.
ముద్దకర్పూరము. ఘనసారము.
ముద్దకవ్వము. కఱ్ఱబిల్ల తగిలించినకవ్వము
ముద్దకొలిమి. తాయి యినుముగా కరఁగెడు కొలిమి.
ముద్దతు. హిం. కాలపరిమితి.
ముద్దయ్య. కుమారస్వామి.
ముద్దర. ముద్ర.
ముద్దరాలు. విణ. ముగ్ధ స్త్రీ.
ముద్దాడు. స. క్రి. చుంబనాదిపూర్వకముగా లాలనముచేయు; ఆదరించు.
ముద్దాయి. హిం. ప్రతివాది.
ముద్ది. ఆపద.
ముద్దిడు. స క్రి. చుంబనముచేయు.
ముద్దియ. ముగ్ధిక, ముగ్ధ స్త్రీ.
ముద్దీఁటె. ఏనుఁగును పొడిచెడి బరిగోల.
ముద్దు. ముద్ర; చుంబనము; చిన్నవాండ్లయందలి ప్రేమ; తామరదుద్దు; మనోజ్ఞత. విణ. మనోజ్ఞము.
ముద్దుఁడు. విణ. ఏమియుఁ దెలియనివాఁడు; ముగ్ధుఁడు.
ముద్దుగలకాళ్ళపురువు. భృంగము
ముద్దుగలతల్లులబిడ్డఁడు. కుమారస్వామి
ముద్దుగుమ్మ మనోజ్ఞురాలగు స్త్రీ; స్త్రీ
ముద్దుటుంగరము. అక్షరములు చెక్కిన ఉంగరము, అంగుళిముద్ర. [చేయు
ముద్దుపెట్టుకొను. స. క్రి చుంబనము
ముద్దుప్రాలు. బ. ధాన్యవిశేషము.
ముద్దుమాట. బాలుర మధురవాక్యము.
ముద్దురాలు, ముద్దులగుమ్మ, ముద్దులాఁడి } మనోజ్ఞురాలగు స్త్రీ; స్త్రీ.
ముద్దులాఁడు. విణ ముగ్ధుఁడు, మనోజ్ఞుఁడు
ముద్దె. తామరదుద్దు.
ముద్ర. సం అక్షరములుచెక్కినఉంగరము మొ॥; అచ్చు, లిపివిశేషము; చిహ్నము; నికా, ముద్ర వేసినది; సుముఖాదిముద్ర
ముద్రగడ. రాజదండము
ముద్రణము. సం. ముద్రించుట.
ముద్రపలక. మి. ముద్ర వేసెడు పలక.
ముద్రించు. సం. స. క్రి. ముద్రాంకితము చేయు.
ముద్రిక. సం. ముద్దుటుంగరము.
ముద్రితము స. విణ ముద్రింపఁబడినది; ముకుళితమయినది.
మున్. అవ్య. ముంగలన్.
మునక. స్నానము.
మునగ. శిగ్రువు†.
మునప. ఏతపుమ్రానిమీఁది యరభాగము
మునసపు, మునసబు } హిం. న్యాయముతీర్పు వఠికారి, ప్రాడ్వివాకుఁడు.
ముని. విణ. మును శబ్దముయొక్క అప్త రూపము; అగ్రము; ఆరంభము. సం. ఋషి, వసిష్ఠాది, బుద్ధదేవుఁడు; అగిసియ†
మునికొంగు. ముంగొంగు.
మునికోల. ప్రాజనము, కశ, ఎడ్లను బొడుచు కఱ్ఱ. రూ. ములుకోలు.
మునిచీకటి. ప్రొద్దు గ్రుంకిన తోడనే పర్వెడు పలుచని చీకటి. [పుత్రుఁడు.
మునిమనుమఁడు. ప్రపౌత్రుఁడు, పౌత్రుని
మునిమనుమరాలు. ప్రపౌత్రి, పౌత్రుని పుత్రిక.
మునిమాపు. ప్రదోషము, సంధ్యాకాలము
మునిముంగల మొట్టమొదట.
మునిముచ్చు. విణ. ఎచ్చుకాఁడు, పశ్యతోహరుఁడు, పశ్యతోహరురాలు.
మునియేఁడు. పరారి, నిరుటికి తొలిసంవత్సరము.
మున్నివేళ్ళు. బ. కొనవ్రేళ్ళు.
మునిషీ. హిం. విణ. చదువుచెప్పువాఁడు; లేఖకుఁడు. [శ్రేష్ఠుఁడు.
మునీంద్రుఁడు. సం. బుద్ధదేవుఁడు; ఋషి
మును. ముందు; మొదలు; తు॥.
మునుఁగు. అ. క్రి. మునుకవేయు; మరణించు; అడఁగు, నశించు; మఱుఁగుపడు.
మునుక. మునుఁగుట; మునుక వేయుట
మునుకు అ. క్రి సంతాపించు; మాఱు పలుకు; పలుకు.
మునుకువ. పూనిక, ప్రయత్నము.
మునుకొని అవ్య. ముందుగా. [షము.
మునుకొను. అ. క్రి ముందగు, మాందు
మునుకోలు. ముందగుట.

మునుగ. మునగ† [అగ్రతిము.
మునుగట్టు. తూరుపుఁగొండ, పూర్వ
మునుచిఁకటులవిచ్చుమొగ్గ. చంద్రుఁడు.
మునుచు. అ క్రి.ముందగు ప్రే.మునుఁగఁ
జేయు.
మునుపటిది. విశ. పూర్వకాలసంబంధి.
మునుపటివాఁడు. విశ పూర్వపువాఁడు.
మునుపడు అ క్రి. ముందగు.
మునుపు. ముందు, పూర్వము.
మునుము. సైరుకోఁత కేర్పఱచుకొన్న మితి; వరుస; ఎదురు; ఎదుటిచోటు; సేనాముఖము; తఱుచుఁదనము. విశ. తఱుచు.
మునుముకొను. అ.క్రి. వరుసపెట్టు.
మున్కొను. అ.క్రి మునుకొను,ముందగు.
మున్గు అ.క్రి. మునుఁగు.
మున్నడి. అవ్య. క్రి విశ. ముందుగా.
మున్నరక. జ్యైష్ఠ్యము; తొలికక్ష్య.
మున్నాడి. అవ్య. క్రి విశ. ముందుగా.
మున్నిడు అ.క్రి స్వాధీనము చేయు.
మున్నీటిచూలి క్షీరోదజ, లక్ష్మి.
మున్నీటిపట్టి. అబ్జుడు, చంద్రుఁడు.
మున్నీటియగ్గి. బడబాగ్ని.
మున్నీరు. సముద్రము.
మున్ను. పూర్వము, ముందు; మొదలు.
మున్నుడి తొలిపలుకు, పీఠిక.
మున్నూఱు. త్రిశతి, మూడునూఱులు.
మున్నాలు. త్రిరాత్రి, మూడు పేటలు.
మున్నెరిక. పూర్వరాగమువలనఁ గలిగిన విరహతాపము.
మున్నేఁడు. రూ. మునియేఁడు,
మున్పు. రూ. మునుపు.
మున్ము. రూ. మునుము.
మున్ముందు. ప్రప్రథమము.
మున్పు మునపటు.
ముప్పండ్రు. బ. ముప్పదిమంది.
ముప్పటిలు. అ క్రి. ఉపశమిల్లు.
ముప్పది స. మూడుపదులు, త్రింశత్తు.
ముప్పదిరెంటిగుంపు. దేవతీవత్సరము.
ముప్పరువునేల. లోకత్రయము.
ముప్పలము. మూడుపలములు.
ముప్పాతిక. మూడుపాతికలు.
ముప్పావు మూడుపావులు.
ముప్పావులా. మూడు పావులాలు.
ముప్పిండి విశ.ముప్పిఁడి,ముప్పులేనివాడు
ముప్పిడి. బాఁకు.
ముప్పిర. మూడు పిరలు. [పిరలుగలది.
ముప్పిరి. మూడుపిరులు. విశ. మూడు
ముప్పిరిగొను. అ. క్రి. మూడుపిరులుగా
పెనఁగొను; పెనఁగొను.
ముప్పు. వార్ధక్యము; విపత్తు; మోసము.
ముప్పూఁట. మూడుపూఁటలు.
ముప్పేట. మూడు పేటలు.
ముప్పొంగు. అ. క్రి. మూడు పొంగులు పొంగు, ఉప్పొంగు.
ముప్పొత్తులు. బ. అశ్రద్ధ. [ముఁడు,
ముప్పొకలాఁడు. భగవంతుఁడు, త్రివిక్ర
ముప్పై. గ్రా. ముప్పది.
ముప్రొద్దు. మూడుపూఁటలు.
ముబ్బడి. విశ. ముమ్మడి, త్రిగుణము.
ముబ్బడించు. అ. క్రి. ముబ్బడియగు,
త్రిగుణమగు. [తనువు.
ముబ్బానవాల్గీము. సూర్యుఁడు, త్రయీ
ముబ్బె. నితంబపార్శ్వము.
ముబ్బేడ మూడు బేడలు.
ముముక్షువు. సం. విశ. ముక్తి నొంద నిచ్ఛగలవాఁడు.
ముమూర్ష సం. చావనిచ్ఛ.
ముమూర్షువు. సం. చావనిచ్ఛగలవాఁడు.
ముమ్మడి. త్రిగుణము. [త్రిగుణమగు.
ముమ్మడించు. అ. క్రి. ముమ్మడియగు,
ముమ్మడుఁగు. విశ. మూడు మడుఁగులు గలది.
ముమ్మనుమఁడు. మునిమనుమఁడు.
ముమ్మనుమరాలు. ముని మనుమరాలు.
ముమ్మరము. విశ. అధికము, అగ్గలము.
ముమ్మరించు. అ. క్రి. అతిశయించు.
ముమ్మాటు } త్రిరావృత్తి.
ముమ్మాఱు }
ముమ్మూడు. మూడుమూళ్లు, తొమ్మిది.
ముమ్మూల. మూడు మూలలు. విశ. మూడు మూలలుగలది.
ముమ్మొనవాలు. త్రిశూలము.

ముమ్మొనవాలుదాలుపు } శూలి, శివుఁడు.
ముమ్మొనవాలుదాల్పు }
ముమ్మొటు. మూర్ధశిరోమణి.
ముయ్యంచు. మూడుమూలలు. విణ. మూడుమూలలుగలది.
ముయ్యంచుతుంగ. మూడంచులతుంగ†.
ముయ్యగ్గి. త్రేత, అగ్నిత్రయము.
ముయ్యడ. అణిమానికలు, మూడుఅడ్డలు
ముయ్యాకు(బొన్న). పాలపర్ణి†. [మిది.
ముయ్యాఱు. మూడుఆఱులు, పదునెని
ముయ్యేలగుట్ట. మూడు ఎల్లలు కలియు చోటు; మూడుదారులు కలియుచోటు.
ముయ్యేడు. మూడేర్లు, ఇరువదియొకటి.
ముయ్యేఱు. త్రిపథగ, ఆకాశగంగ.
ముర. సం. గ్రంథద్రవ్య విశేషము.
మురంగి. సం. మునుగ†.?
మురజము. సం. మద్దెల, మృదంగము.
మురటి. పుచ్ఛము.?
మురము. అందుగు†.
మురముర. మూలుగుటయందగు ధ్వన్యను కరణము; అణఁగుటయందగు ధ్వన్యను కరణము.
మురమురలాఁడు. అ.క్రి కోపముగపరుచు
మురళి. పిల్లనగ్రోవి; అశ్వధారావిశేషము.?
మురళించు. స. క్రి. తిరస్కరించు.
మురారి. సం. శ్రీకృష్ణుఁడు, విష్ణువు.
మురాళము. దిగఁదుడుచుట.
మురాళించు. స. క్రి. దిగఁదుడుచు.
మురి. గర్వము, నడకయందలి కులుకు.
మురించు. (దే. త్రిప్పు.
మురికాఁడు. విణ. గర్విష్ఠుఁడు.
మురికి. వా. మాలిన్యము.
మురికొను. స. క్రి. ఖండించు.
మురిడీగొలును ముంజేత వేసికొనెడు బంగారు మెలికగొలుసు.
మురిపము } నడకయందలి కులుకు, విలాసము; గర్వము, శృంగార గర్వము.
మురిపెము }
మురియ. ఖండము.
మురియఁబడు. అ. క్రి. అతిశయించు.

మురియు. అ. క్రి. నడచునప్పుడు కులుకు; శృంగారగర్వ మగపఱచు, గర్వించు; తిరుగు; తెగు; ముక్కలగు, విఱుగు.
మురుఁడు. సం. ఒక అసురుఁడు.
మురుగు. పట్టెలు తీర కడ్డీగా కొట్టించి ముంజేత ధరించెడి స్వర్ణాభరణము; అల్లిక వేసిన బంగారుకమ్మి.
మురుపు సంతోషాతిశయము.?
మురుము. అందుగు†.
మురువనడ. అశ్వగతివిశేషము.
మురువు సౌందర్యము; గర్వము; మురుగు; విలాసము; శృంగారగర్వము. విణ. సుందరము, మంజులము. [నిప్పు.
ముర్మురము. సూర్యునిగుఱ్ఱము; ఉముక
ముర్మురుఁడు. సం. మన్మథుఁడు.
ముర్వు. కర్ణభూషావిశేషము; సౌందర్యము
ముఱకటము త్రిప్పట.
ముఱకటించు. స. క్రి. త్రిప్పు
ముఱకము. నిక్కు, ఉద్ధతి.
ముఱముఱమను } అ. క్రి. కోప వికారము చూపు.
ముఱముఱలాఁడు }
ముఱి విణ. అల్పము; దర్పితము; శౌర్యము.
ముఱికి కల్మషము, మాలిన్యము.
ముఱికిచెమట. మలినస్వేదము, కొంచు.
ముఱికినాడు. ఒకానొక దేశము; బ్రాహ్మణులలో నొక తెగవారు.
ముఱిచీఁకటి } గబ్బుచీఁకటి.
ముఱిముఱిచీఁకటి }
ముఱిముఱి. కొంచెము కొంచెము. (ముఱి ముఱిచీఁకటియని.)
ముఱియు. అ.క్రి. గర్వించు.
ముఱు. తునుక; ముఱ్ఱుఁబాలు.
ముఱుగు. అ క్రి. క్రుళ్ళు; నలఁగు.
ముఱుగుడు. విణ. ముఱిగినది.
ముఱుగుత్రోవ. దుర్గంధపు మార్గము.
ముఱ్ఱు. ముఱ్ఱుబాలు.
ముఱ్ఱుఁబాము మాతులాహి.
ముఱ్ఱుఁబాలు. పీయూషము, ఆవులు మొదలగునవి యీనినతరువాత మూడు దినములలోని పాలు.
ములక. వార్తాకి†.

ములికి. బాణము; బాణపుటలుఁగు; బొంగరముమొనను గ్రువ్వఁబడియుండు ఇనుపముక్క.
ములికినాడు ఒకానొక దేశము.
ములు. ముల్లు, కంటకము; త్రాసుముల్లు; పరిముల్లు; ముల్లయుద్దాయుధాగ్రము.
ములుక. వా. ములక.† [కత్తి
ములుకత్తి. ముల్లుతీసెడు ఒకదినుసుచిన్న
ములుకోల. ముల్లుగఱ్ఱ.
ములుగ. అర్బుదఫలి† ?
ములుగు. మూలుగుట; బొక్కసము. అ. క్రి. మూలుగు; అఱచు.
ములుగొలిమిడి కోకిలాక్షము.
ములుగోరంట. ఝింటీ†.
ములుచీఁత. రూ. ముల్లుచీఁతి†.
ములుచె విశే. న్యూనము; మూఢుఁడు, ధూర్తుఁడు.
ములుచేఁదనము. పలుచఁదనము.
ములుజెముడు. త్రికంటకము†.
ములుతారు. మృగములను పట్టెడు యొక దినుసు వల.
ములుతోఁటకూర కంటక శాకిని†.
ములుత్రాసు. చిన్నత్రాసు.
ములుదోస. సోమశి†.
ములుపంది. శల్యము.
ములుబంతి. చోరసాధన విశేషము.
ములుము బావులనీళ్ళు పాఱించి పండించెడు పొలము.
ములుమోదుగు. రోహితకము†.
ములువాలుగ. మత్స్యవిశేషము.
ములువెంపలి. కంటకపుంఖి†.
ములువెలఁగ. చతురశ్రికము†.?
ములువెలమ. వికంకతము†.
ములుసూపు. అ. క్రి. మీఱు, అతిశయించు.
ముల్కి. రూ. ములికి.
ముల్చ. విశే. రూ ములుచ.
ముల్తుద ముల్లుతుద†.
ముల్లంగి. మూలకము, ఒకదినుసుగడ్డ.
ముల్లంగిపిట్ట. పక్షివిశేషము.
ముల్లముస్తె. ములుచీఁతి†.
ముల్లాకుటాయి. పత్రపరశుభేదము.
ముల్లియ. మొల్లె.
ముల్లు. రూ. ములు.
ములుకోల, ముల్లుగఱ్ఱ } తోత్రము, ప్రాజనము, ఎడ్లను పొడిచెడి మునికోల
ముల్లుచీఁత. అలర్కము, మండ్లముస్తె.
ముల్లుపుచ్చికొఱ్ఱుదుచు. అ. క్రి. మునుపటి కంటె నెక్కువ బాధకలుగు.
ముల్లె. ధనపు ముడి; ముడుపు; మూట.
ముల్లెవిప్పుడువాఁడు. కన్నపుదొంగ.
ముల్లోకనాథుఁడు. వి. మూడులోకములకు నాథుఁడు.
ముల్లోకనుతుఁడు. వి మూడులోకముల పొగడ్తనందినవాఁడు.
ముల్లోకపాత్రుఁడు వి మూడులోకములయందును గౌరవింపఁబడువాఁడు.
ముల్లోకములు. వి.బ మూడులోకములు.
ముల్లోకవంద్యుడు. వి. మూడులోకములచే పొగడ్తగన్నవాఁడు.
ముల్లోకవిభుఁడు. వి. మూడు లోకములకు ప్రభువు.
ముల్లోకార్చితుఁడు. వి. మూడులోకములచే అర్చింపఁబడినవాఁడు.
మువురు స. ముగ్గురు.
మువ్వ మొనలో మూడు సందులు గల పెద్ద గజ్జె; ఒకపట్టణము. బ. పాదమున ధరించెడి పెద్ద గజ్జెలు. [గలది.
మువ్వంక. త్రిభంగి విశే. మూడువంకలు
మువ్వంచె. మూడుపంచలు. విశే. మూడు పంచలుగలది.
మువ్వంచేకు. ముయ్యాకు పొన్న†.
మువ్వంటు. నెలలోపలిమూడుపురుడులు
మువ్వకోడె. కాఁడికిని గంతకును క్రొత్తగా అలవఱిచెడి యెద్దు.
మువ్వగలవన్నెమెకము. పెద్దపులి.?
మువ్వదోనె. అడుగున ఒంటిపలకగలదోనె
మువ్వన్నె. మూడువన్నెలుగలది.
మువ్వన్నెకాఁడు. సూర్యుఁడు.
మువ్వన్నెమెకము. పెద్దపులి.
మువ్వన్నెవిల్లు. ఇంద్రధనుస్సు.
మువ్వపసరము. మువ్వకోడె.
మువ్వరుస. మూడు వరుసలు.
మువ్వీసము. మూడు వీసములు.

ముప్పూరు. స బ. ముగ్గురు
ముప్పేట్టి. మూడు విధములైన పరిచర్యలు
ముప్పేతలు. బ. మూడు విధములైన దుఃఖములు.
ముప్పేలుపులయిక్క. సూర్యుఁడు.
ముప్పేసములు. బ. మూడు వేషములు.
ముషితము. సం దొంగిలఁబడినది; అపహరింపఁబడినది.
ముష్కకము. సం. మొక్కపు చెట్టు.
ముష్కము. సం. వృషణము; మొక్కపు చెట్టు; మొత్తము.
ముష్కరి. ముష్కరుఁడు. సం. విణ బలవంతుడు; కుటిలుఁడు.?
ముష్కరుఁడు. సం. విణ. కుటిలుఁడు?; ఘూర్ఖుఁడు?; పొడవైన వృషణములుగల వాఁడు.
ముష్టి. సం. కత్తిపిడి; పిడికిలి; సమృద్ధి; ముసిఁడి†; అభినయహస్త విశేషము.
ముష్టింపచేఁడు. సం. విణ దరిద్రుఁడు.
ముష్టిముష్టి. సం. పిడికిలి పోటుల చే నొనర్చు యుద్ధము.
మునగెన. గుసగుస.
మునధరు. మూడురకాలు.
మునద్ది హిం. లేఖకుఁడు.
మునన్నాబు. అందలము ప్రక్క తెర.
మునమున. ముసురుట మొదలగువాని యందగు ధ్వన్యనుకరణము; కోపము గలుగు చిటచిట; పందిమూల్గునట యందగు ధ్వన్యనుకరణము.
మునమునమను. అ. క్రి. ముసముసయని శబ్దించు; చిటచిటలాఁడు. రూ ముస ముసయను.
మునరు. అ. క్రి. క్రమ్ము, మూఁగు.
మునలము. సం. అయోగ్రము, రోఁకలి.
మునలి విణ. వృద్ధుఁడు; వృద్ధురాలు; వార్ధక్యము నొందినది. సం. ఉడుము; ఎలుక జీడి†; నేలతాడు†; బల్లి; బలరాముఁడు.
మునలితనము. కారు, వార్ధక్యము.
మునలిది. వార్ధక్యమునొందినది.
మునలివాఁడు వృద్ధుఁడు. [యుఁడు.
మునల్మాను. హిం. తురక, మహమ్మదీయుఁడు.
మునల్యుఁడు సం. విణ ముసలము చేత చంపఁదగినవాఁడు.
ముసాంబ్రము. ఒక మందు దినుసు.
ముసాపు(బు). సానుదువాన, ముసురు వాన.
ముసి. విణ బొంకు.
ముసించు. అ. క్రి చెడు
ముసిఁడి } ముష్టి, విషముష్టి†.
ముసిణి }
ముసినగవు } స్మితము, చిఱునగవు.
ముసిముసినగవు } రూ. ముసిముసినవ్వు.
ముసుఁగు. ముసుఁగు.
ముసుండము. సం. ఇనుపకట్లలాటి కట్టు.?
ముసుండి. సం. కొయ్యగుదియ.?
ముసుఁగు. అవగుంఠనము; ముసుగుడు, తలమీఁద కప్పుకొనుట.
ముసుఁగుడు. కప్పడు.
ముసుఁగుడువడు అ. క్రి కప్పడువడు.
ముసుగుబొంద. మట్టలు ఊడని తాడు మొదలగు చిన్నచెట్టు.
ముసుఁగువడు. అ. క్రి. కప్పడువడు.
ముసుఁగువాఱు అ క్రి. ముసుఁగువడు.
ముసుకు. వా. ముసుఁగు.
ముసురు. సంతతవృష్టి; వర్షము.
ముసురుకవియు } అ. క్రి. క్రమ్ము.
ముసురుకొను }
ముసురుమూతి కోపవికారముగలముఖము
ముసువు. ముసుఁగు.
ముస్త సం. నిడుముస్తె†.
ముస్తకము. సం. కయివడిముస్తె†; నిడుముస్తె, తుంగముస్తె†.
ముస్తాదు. హిం. విణ సిద్ధమైన, తగియున్న
ముస్తాబు అలంకారము. విణ. ముస్తైదు.
ముస్తియ ముస్తె†
ముస్తీదు. విణ. ఆయిత్తము, సిద్ధము.
ముస్తీబు ఛా. విణ. ముస్తీదు.
ముస్తె నిడుముస్తె, తుంగ†; తుంగగడ్డ.
ముస్తెలమేషరి. పంది.
ముస్తైదు. విణ. సిద్ధముగనున్న.
ముహూర్తము. సం. పండ్రెండుక్షణముల కాలము, రెండుగడియలకాలము; అల్ప కాలము.

ముళ్లమాటలు. బ. మాయమాటలు.
ముళ్లయతి మి. కలహాశనుఁడు, నారదుఁడు.

## మూ

మూ. విణ. మూడుశబ్దముయొక్క లుప్తరూపము.
మూఁక. సమూహము; సేన.
మూకవిప్పు. విణ. చెదరఁగొట్టునది.
మూఁకుడు. శరావము, కుండమీఁద మూసెడు తట్టవంటిమట్టిపాత్రము; తట్టవంటి మట్టిపాత్రము; మూఁత.
మూఁగ. దోమ; పక్షివిశేషము. విణ. మూకుఁడు, మూఁగవాఁడు.
మూఁగఁబాఱు. అ.క్రి. మూఁగు
మూఁగతీఁట. దట్టముగా తేలినతీఁట.
మూఁగది. మూకస్త్రీ. [లోని భేదము.
మూఁగబిట్టుకోడి. పందెపు కోడిపుంజు
మూఁగబోతు.పొట్టుతోఁగూడినధాన్యము
మూఁగమొగ్గలు. వికసించనిమొగ్గలు.
మూఁగవాఁడు. విణ మూఁకుడు.
మూఁగి. నోరుమెంగ.
మూఁగు. అ.క్రి.ముసురుకొను, చుట్టుకొను
మూఁడిగ్నులు. మి. త్రేత, అగ్నిత్రయము.
మూఁడు. స. రెండునొకటి. అ క్రి కలంగు; మునిగియు. [గించు. రూ. మూడ్చు.
మూఁడుచు. ప్రే. మూఁడఁజేయు, కలి
మూఁత. అచ్ఛాదము, మూయుట; మూయుటకుఁదగి మూఁకుడు మొదలగునది.
మూఁతబల్ల వాచూరుపట్టె, ముంజూరు మూయుబల్ల.
మూఁపు. భుజశిరము. [కుదము.
మూఁపురము. ఎద్దుయొక్క భుజశిరము,
మూఁపురములయెద్దు. అచ్చుటెద్దు.
మూకు. సం. మూగవాఁడు; దీనుఁడు
మూకుఁడు. సం. ఒక అసురుఁడు. విణ రూ. మూకు.
మూగురు. స. బ. ముగ్గురు
మూగేలు. చుంచెలుక. [వాసనచూచు
మూచూచు స. క్రి. ఆఘ్రాణించు,
మూజేవాని. గ్రా. నోటిమాటలు.

మూటి బట్టలు మొదలగువాని ముడియు.
మూటము. రూ. ముటము.
మూడమంచు. దట్టమైనమంచు, హిమాని
మూఢవకాలము. వైశ్యకాలము
మూఢవకాలమువాఁడు. వైశ్యుఁడు.
మూఁడి ముడ్డి.
మూడు. స. రెండునొకటి, త్రివాచకము.
మూఢుఁడు. సం. విణ. తెలివితేనివాఁడు; బాలుఁడు.
మూతము. సం రాజులు చేతిక్రిందనుంచు కొను తలగడ?. విణ. కట్టఁబడినది.
మూతి. నోటి పైభాగము; ముఖము.
మూత్రకృచ్ఛ్రము. సం. నీరుడిరోగము.
మూత్రము. సం. నీరు, కాలుమడి,ఉచ్చ.
మూత్రించు. స. అ. క్రి. కాలుమడుచు, నీరు విడుచు. [విడిచినవాఁడు.
మూత్రితుఁడు సం. విణ. మూత్రము
మూదల తార్కాణ, నిరూపణము.
మూదలించు. స క్రి. నిరూపించు; ఎచ్చరించు.
మూదలిక. మూదల, తార్కాణ.
మూదేవి పెద్దమ్మ.
మూన. వస్త్రగాలితము చేయఁగా రాలక నిలిచినది, రాగులు ఆముదాలు మేలు రాని కాఁగా మిగిలినపొల్లు; మూఁగబోతు.?
మూను. స. క్రి. వస్త్రగాలితముచేయు.
మూయి. వ్యవధానము.
మూయు. స. క్రి. మూఁతపెట్టు; కప్పు.
మూర. రెండు జేనలకొలఁది, హస్తము. విణ నిడుపైనది.
మూరకోక. బారచాఁపు.
మూరకోల. గజపుకోల.
మూరిఁబోవు. అ. క్రి. అతిశయించు; వర్ధిల్లు; విజృంభించు;సఫలమగు; నశించు.
మూరు. అ. క్రి. అతిశయించు.
మూరుకొండ. రూపగంధి.
మూరుకొను. స. క్రి. మూచూచు.
మూరుతము. ముహూర్తము.
మూరెఁడు. విణ. రెండుజేనలకొలఁది.
మూర్కొను. రూ. మూచూచు.

మూర్ఖు—ఁడు. సం. విణ. తెలిసి తెలియని వాఁడు; అవివేకి. [దప్పట

మూర్చ. సం. రోగాదులచేత స్మృతి

మూర్ఛన. సం. సంగీతమునందు క్రమముగా సప్తస్వరములయొక్క ఆరోహణావరోహణములు. [గలవాఁడు.

మూర్ఛాలుఁడు. సం.విణ. మూర్ఛరోగము

మూర్ఛితుఁడు. సం. విణ. మూర్ఛిల్లినవాఁడు; మూఢుఁడు; పొడువైనవాఁడు

మూర్ఛిల్లు. సం. అ. క్రి. సొమ్మసిల్లు, మూర్ఛపోవు.

మూర్తము. రూ. మూరుతము. సం. విణ. కఠినమైనది; మూర్ఛారోగము గలది; స్వరూపముగలది.

మూర్తి. సం. శరీరము; స్వరూపము; కాఠిన్యము; ప్రతిమ. (త్రిమూర్తులు—బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుఁడు.)

మూర్తిమత్తు. సం. విణ. మూర్తిగలది.

మూర్ధజములు. సం. బ. తలవెండ్రుకలు.

మూర్ధము. సం. శిరస్సు.

మూర్ధాభిషిక్తుఁడు. రాచవాఁడు; రాజు, పట్టాభిషిక్తుఁడైన రాజు; మంత్రి; మూర్ధావసిక్తుఁడు.

మూర్ధావసిక్తుఁడు. సం. క్షత్రియ స్త్రీకి బ్రాహ్మణునకుఁ బుట్టినవాఁడు.

మూర్వ. సం. చాఁగ†.

మూల. విదిక్కు, కోణము; గొంది; కొప్పు. సం. మూలనక్షత్రము.

మూలకము. సం. ముల్లంగి†.

మూలగ. మజ్జ.

మూలదుంప. మి. గ్రా. మూలకారణము, మొదటిగడ్డ. [మొదలు.

మూలధనము. సం. అసలుసొమ్ము, సంచి

మూలఫల. సం. కొమ్మనగొలిమిడి†.?

మూలబందరువు. మి. మూలధననిక్షేపము

మూలబంధము. సం. ఒకయోగబంధము; పునాది.?

మూలము సం. చెట్టువేరు; ఊడ; మొదలు; సంచిమొదలు; సమీపము; ఒకనక్షత్రము; మెట్టతామరదుంప.?

మూలమట్టము. గోడలమూలలను సరిచూచెడు మూడుమూలల మట్టపలక.

మూలమట్టు. మి. అవ్య. క్రి. విణ. ఆమూలము.

మూలయేలునేర్పరి. నిర్ఋతి.

మూలఱాయి. వజ్రమణి. రూ. మూలఱా.

మూలఱేఁడు నిర్ఋతి, నైర్ఋతుఁడు.

మూలాధారము. సం. గుదస్థానమునందుండెడు నాడుల కాధారమైన చక్రము.

మూలిక. వా. మందాకు†.

మూలికము. సం. వృక్షము

మూలికుఁడు. సం. వృక్షమూలమునఁ గూర్చుండి తపముచేయుటయే వ్రతముగాఁ గలవాఁడు.

మూలుగు. కుంథనము; మూలుగుట; అంబుదఫలి, ప్రసాధని†?. అ.క్రి. నొప్పివలని బాధచే ఒకవిధముగా ధ్వనిచేయు; కూయు. రూ మూల్గు.

మూలుగులు. మాలుగులు.

మూల్యము. సం. వెల, ధర; జీతము.

మూవ. మువ్వ. విణ. రూ. మూఁగ.

మూవురు. స. రూ. మూగురు.

మూష. సం. మూస.

మూషకపర్ణి. సం. ఎలుకచెవి†.

మూషకము. సం. ఎలుక.

మూషిక. సం. ఆఁడెలుక; పందికొక్కు.

మూషికము. సం. ఎలుక. [నది.

మూషితము. సం. విణ. దొంగిలింపఁబడి

మూస. మూష, బంగారము మొదలగు వానిని గరఁగెడు కరువు; విగ్రహములు పోయునది.

మూసకము. ఎలుక.

మూసవముఱికి. అప్రయోజకుఁడు.

మూసిక. మంగళసూత్రమునందు తాళిబొట్టుకు ఈవలావల గ్రుచ్చి కట్టుకొనెడు నానుక్రోవి.

మూసిగంతలు. బ. దాఁగుడుమూఁతలు.

## మృ

మృగణ. సం. అన్వేషణము.

మృగతృష్ణ. సం. ఎండమావులు.

మృగదంశకము. సం. కుక్క.

మృగధూర్తకము. సం. నక్క.

మృగనాభి. సం. కస్తూరి
మృగపాలిక. సం. కస్తూరిపిల్లి.
మృగమదము. సం. కస్తూరి.
మృగము. సం. పశువు; జింక, లేడి; గజవిశేషము; మృగశీర్షము; అన్వేషణము; వేఁట; వేఁడుట.
మృగయ సం. వేఁట, వెదకుట.
మృగయుఁడు. సం. బోయ, వేఁటకాఁడు; బ్రహ్మ.
మృగరిపువు. సం. సింహము.
మృగవాహనుఁడు. సం. వాయువు.
మృగవ్యము. సం. వేఁట.
మృగశిరము. సం. ఒక నక్షత్రము.
మృగశీర్షము. సం. మృగశిర.
మృగాంకుఁడు సం. చంద్రుఁడు; శివుఁడు.
మృగాక్షి. సం. లేడికంటి
మృగాజీవము. సం. సివంగి.
మృగాజీవుఁడు సం. బోయవాఁడు.
మృగాదనము. సం. సివంగి.
మృగాదనుఁడు. సం. బోయవాఁడు.
మృగితము. సం. విణ. వెదకఁబడినది.
మృగతృష్ణాంబువు సం. ఎండమావినీరు.
మృగేంద్రము, మృగేంద్రుఁడు } సం. సింహము, మృగరాజు.
మృగేర్వారువు. సం. కోడిబుడమలు, ఒక ధాన్యము.
మృగ్యము. సం. విణ. వెదకఁదగినది.
మృజ. సం. మార్జనము; నూనె మొదలైనవాని పూఁత
మృడాని సం. పార్వతి.
మృడుఁడు. సం. శివుఁడు. [తూడు.
మృణాళము. సం. వట్టివేరు; తామర
మృతము. సం. మృతి; యాచనావృత్తి. విణ. మృతిఁబొందినది.
మృతాలకము. సం. తొగరిమన్ను.
మృతి సం. మరణము
మృతుఁడు. సం. విణ. చచ్చినవాఁడు.
మృత్తాలకము. సం తొగరిమన్ను.
మృత్తిక, మృత్తు } సం. మన్ను; తొగరిమన్ను.
మృత్యుంజయుఁడు. సం. శివుఁడు.
మృత్యుప్రసూనము. సం. చెఱుకు†.

మృత్యువు. సం. మరణము; చంపునది; యముఁడు.
మృత్యుసూతి. సం. ఆఁడుపీత.
మృత్స, మృత్స్న } సం. మంచిమన్ను; తొగరిమన్ను.
మృదంగము. సం. మద్దెల; తప్పెట; వెదురు†.
మృదుకవిత. సం విణ. చతుర్విధ కవితలలో అకుకవిత్వమునకు పర్యాయముగా నుపయుక్తమైనది.
మృదుత్వక్కు. సం. బుజపత్తిరి†.
మృదులము. సం. విణ. కోమలము, మెత్తనిది. [మారము.
మృదువు. సం. విణ. మెత్తనిది; సుకు
మృద్వీక. సం. ద్రాక్ష†; నల్లద్రాక్ష†.
మృధము. సం యుద్ధము. [అబద్ధము.
మృష. సం. అవ్య. అసత్యము; దబ్బఱ,
మృష్టము. సం. విణ. శోధితము, పరిశుద్ధము, కడుగుట మొదలగువానిచేతఁగరఁగరికైనది

## మె

మె. స్త్రీవాచక ప్రత్యయము. (అమె, ఈమెయని)
మెంచ. తురక.
మెండియము. రూ. మెండెము.
మెండీఁడు. చూపుడువ్రేలు.
మెండు అధిక్యము; అతిశయము; మిట్టు. విణ. అధికము.
మెండుకొను. అ. క్రి. అతిశయించు; విజృంభించు; నిండుకొను. ప్రే. మెండుకొలుపు.
మెండెము. చూపుడు వ్రేల వేసి కొనెడి యుంగరము.
మెండొడ్డు. అ. క్రి. ఎదిరించు.
మెంతి. మేథి, సస్యవిశేషము; కూరలలో వేసెడి ఒక వస్తువు.
మెంతిపెరుఁగు. తిరుగఁబోసిన పెరుఁగు.
మెంతిమజ్జిగ. చల్లకడి, తిరుగఁబోసినచల్ల
మెంతికాయ. మెంతితో నూరఁబెట్టిన మామిడికాయ. [గింజలు.
మెంతులు బ. సంబారుదినుసు, మెంతి
మెంబరు. ఇం. సభ్యుఁడు.

మెకపుటాము. కస్తూరి, మృగమదము.
మెకము. మృగము, జింక; చతుష్పాద జంతువు.
మెకములకొలముసామి. సింహము, మృగ[రాజు.
మెకములతిండి. మృగాదనము, సివంగి; వ్యాఘ్రము.
మెకములతేఁడు. సింహము, మృగేంద్రుఁడు
మెకములసామి. సింహము, మృగరాట్టు.
మెకములసూడు. వ్యాఘ్రము.
మెకమెకపడు. అ. క్రి. ఉద్ధతినొందు
మెకమెకపాటు. ఉద్ధతి; ఆఁకలియొవ్వట్టియార్తి.
మెక్కు. స. క్రి. తిను, భక్షించు.
మెగము. మృగము.
మెగ్గ. ఊట.
మెచ్చు. శ్లాఘనము; బహుమానము; ప్రీతి. స. క్రి. శ్లాఘించు; లక్ష్య పెట్టు. విశ. శ్లాఘ్యము; హృదయంగమము.
మెచ్చులచెట్టు. కల్పవృక్షము. [స్త్రీ.
మెచ్చులాఁడి. శ్లాఘ్య, మెచ్చుకొనఁదగి
మెచ్చులాఁడు. విశ శ్లాఘ్యుఁడు, మెచ్చుకొనఁదగినవాఁడు.
మెటిక. సోపానము.
మెటికలువిఱుచుట. అంగుళిమోటనము.
మెట్ట నీరాసరా లేకుండ పండెడు చేను; పాదము; పర్వతము; మెరక నేల; ఉన్నతభూమి.
మెట్టజీలుగు సస్యవిశేషము.
మెట్టతమ్మి } స్థలపద్మిని.
మెట్టదామర }
మెట్టపంట. మెట్టచేనిపంట.
మెట్టవాలుపిట్ట. కోడి, చరణాయుధము. రూ. మెట్టవాల్పిట్ట.
మెట్టిక. సోపానము.
మెట్టనిల్లు. స్త్రీయొక్క అత్తగారిల్లు.
మెట్టియ. మెట్టె.
మెట్టు. త్రొక్కుడు; సోపానము; తిప్ప; కొండ; సుంకముపుచ్చుకొనెడుఘట్టము; పులిమజ్జిగ; అభిఘాతము; అంకెలవెంసి. బ. చెప్పులు; పావకోళ్లు; వీణెసరకట్లు. స. క్రి. త్రొక్కు.
మెట్టుఁబ్రాలు. తలఁబ్రాలు.
మెట్టుకు. ప్ర. తుదకు; మొత్తమునకు.
మెట్టుచేలు. గంగ, విష్ణుపది.
మెట్టె రూ. మట్టె.
మెట్లగుంటక. గుంటకభేదము.
మెట్లు. బ. పాదరక్షలు; సోపానములు
మెడ. గళము, కంఠము, గ్రీవ, మెడకాయ.
మెడకాయ. మెడ, కంధర.
మెడకొంకులు బ. జత్రువులు, మెడ ముందటి యడ్డయెముకలు.
మెడకోణము బాధపెట్టు సాధనము.
మెడనూలు. బంగారుతీఁగెల హారము.
మెడపొంపు } మెడ వెనుకటిభాగము.
మెడవంపు }
మెడవల. చేఁపల వలలో భేదము.
మెడవాలు. చాకలవాఁడు; చాకలది.
మెడిదము. ధ్వని.
మెదుద. పులిమజ్జిగ.
మెణకరి బ్రహ్మచారి.
మెణత. మెల్లె.
మెతుక. విశ. మృదువైనది, మందము.
మెతుకు. పులాకము, అన్నముయొక్క కణము; అన్నము.
మెతువు. విశ. మృదువైనది, మందము.
మెత్త. శయ్య, పఱుపు; సాగరముమోపెడి యెద్దుగంతమీఁది పఱుపు; గుఱ్ఱపుపల్లము; పల్లకిమోయువారు భుజముపై నొత్తకుండుటకై వేసికొను దూదిచేసి కుట్టిన బిల్ల. విశ. మృదువైనది.
మెత్తఁబడు. అ. క్రి. మృదువగు; అణఁగు.
మెత్తఁబాటు మృదుత్వము; అలసత్వము.
మెత్తబాఱు. అ. క్రి. మెత్తఁబడు.
మెత్తగిల్లు అ. క్రి. మెత్తనగు.
మెత్తదము, మెత్తుట.
మెత్తడి. మత్స్యవిశేషము.
మెత్తన. మృదుత్వము; శాంతి. విశ. మృదువు. క్రి. విశ తిన్నగా.
మెత్తర. మల్లబంధ విశేషము.
మెత్తెసగోడ. ఏడూకము, లోపల ఎముకలుంచి పెట్టినగోడ
మెత్తు. మన్ను మొదలగుదానినిదళముగా

పూసినపూఁత. స. క్రి. మన్ను మొదలగు దానిని దళముగాపూయు.
మెదడు. తలయందుండు క్రొవ్వు. మస్తిష్కము; మేధస్సు.
మెదలిక. మెదలుట.
మెదలు. అ క్రి. కొంచెముచలించు; సంచరించు. [మెదల్చు.
మెదలుచే. ప్రే మెదలఁజేయు. రూ.
మెదించే. స. క్రి. మర్దించు.
మెదికాళ్లు. కొయ్యకాళ్లు.
మెదుక. పిసక. విణ. మదము;మందుఁడు.
మెదుకగొను అ. క్రి. పిసకపట్టు.
మెదుకు మెతుకు, పులాకము.
మెదుగు. అ. క్రి. ధాన్యము పొట్టపోవ నలఁగు; నలఁగు.
మెదుఁకుడు. పాఁతవస్త్రము.
మెదుచే. స. క్రి. మర్దించు.
మెదుపు. ప్రే. మెదుగఁజేయు.
మెదువు. విణ. మృదువు; మందము.
మెనుపు. స క్రి (కవ్వముతో) ఎమచు.
మెనసురేషన్. ఇం. భూమి కొలత సంబంధమైన శాస్త్రము.
మెప్పు. శ్లాఘనము; ప్రీతి; వరము.
మెయి. శరీరము, విధము; పార్శ్వము; వె బడి. అప. కొన్నిరొడల తృతీయా విభక్తియందు వచ్చెడి ప్రత్యయము.
మెయికొను. అ క్రి. సమ్మతించు; కలుగు; అనుకూలించు స. క్రి అంగీకరించు.
మెయికోలు. అంగీకారము, సమ్మతి.
మెయితాలుపు. దేహధారి, ప్రాణి.
మెయితాలుపులసామి. వరుణుఁడు.
మెయిపాలు. సమభాగము.
మెయిమఱపు. మైమఱపు, పారవశ్యము.
మెయిమఱువు. కవచము.
మెయిమెయి. రూ మయిమయి.
మెయివడి. రూ. మెయివడి.
మెర. అవ్య ప్రశంసనార్థకము.
మెరక. మిట్టనేల, ఉన్నతభూమి.
మెరఁపాలము. మిట్టపొలము.
మెరమెర. మనోవ్యథ;సంశయము;భేదము
మెరమెరపడు. అ. క్రి. సంశయపడు.
మెరమెరపాటు. సంశయపడుట.

మెరమెరలాడు. అ క్రి. బాధపడు.
మెఱఁగు. ఉత్కృష్టకాంతి.
మెఱచే. అ క్రి. తళుక్కునిప్రకాశించు.
మెఱపు. విద్యుత్తు; ప్రకాశము; ఉత్కృష్టకాంతి. [వంటి మెఱపు.
మెఱపుఁదీఁగె. జ్యోతిష్మతిలత; తీఁగ
మెఱము. విల్లమెఱము. స. క్రి. సాటీన శలాకాదికము ఇటునటు మెదల్చు.
మెఱమెచ్చు. మిక్కిలిమెచ్చు.
మెఱయు. అ. క్రి. ప్రకాశించు; బయలు పడు. ప్రే. బయలుపఱచు.
మెఱవడి అతిశయము; ఉద్రేకము; ఊరేగింపు; ధైర్యము; సొంపు; గౌరవము. విణ. ప్రకాశితము. [దియ్యము.
మెఱికలు. బ. పొట్టపిడియు పిడని
మెఱియ. గుండ్రాయి.
మెఱియఁడు. విణ. చలింపనివాఁడు.
మెఱియత. విణ. చలింపనిస్త్రీ.
మెఱుఁగుజిడ్డు. తళతళ మనెడు కాంతి; మెఱపు; నెయ్యిమొదలైనవాని జిడ్డు.
మెఱుఁగుఁబోఁడి. మెఱపువలె మనోజ్ఞరాలగు స్త్రీ; స్త్రీ.
మెఱుఁగుడుఁబురుగు(వు). ఖద్యోతము, మిడుఁగుఱుఁబురుగు. రూ. మెఱుఁగుడుఁబుర్వు. [రాజము.?
మెఱుఁగుడుజెట్టి. ఒకదినుసుజెట్టి, కుట
మెఱుఁగునూనె. మెఱుఁగునకై పెట్టెలు మొదలగువానిమీఁద పూసెడు పూఁత నూనె.
మెఱుఁగునల్లలు. కట్లదండ.
మెఱుఁగురిక్క. పగదము;మిక్కిలికాంతి గల నక్షత్రము.
మెఱుకు. స. క్రి. పెఱుకు.
మెఱుపు. రూ. మెఱపు.?
మెఱుము. విద్యుత్తు. అ. క్రి. మెఱచు. స. క్రి. పొడుచు.
మెలఁకువ. ప్రబోధము, మేలుకొనుట; వర్తనము; జాగరూకత; జీవనము; సంచారము.
మెలఁకువకాఁడు. విణ. జాగరూకుఁడు.
మెలఁగు అ. క్రి. వర్తించు; జాగరూకతతో వర్తించు; సంచరించు; జరగు.

మెలఁచు. ప్రే. మెలఁగఁజేయు.
మెలఁత } స్త్రీ.
మెలఁతుక }
మెలక. కపటము, వంచన.
మెలకు. అ. క్రి. జ్వలించు, మండు
మెలన. గ్రామముచుట్టు నుండుబయలు.
మెలపు. నేర్పు; జాగరూకత; మెత్తఁబాటు; భ్రమణము; చలింపమి. ప్రే. మెలయఁజేయు. [తో వర్తించు; పెనఁగు.
మెలయు. అ. క్రి వర్తించు; జాగరూకత
మెలిక. పెన, మెలుసు, పురి, వేష్టనము
మెలిగొను. అ. క్రి. పెనఁగొను.
మెలిగ్రుక్క. మణితము.
మెలిదారము. జాళ్లపనివారు దిండు ప్రక్కకొయ్యలకుఁగట్టెడు బిగిదారము.
మెలియు అ. క్రి. పెనగు.
మెలివడు. అ. క్రి. మెలిగొను.
మెలివెట్టు. స. క్రి. మెలివేయు.
మెలుచు. ప్రే. మెలియఁజేయు, పెనఁచు
మెలుతుక. స్త్రీ.
మెలుసు. మెలిక.
మెల్త } స్త్రీ.
మెల్తుక }
మెల్పు. మృదుత్వము.
మెల్ల. విణ. కంటికడ కొఱగినది; మెల్లైనది. క్రి. విణ. తిన్నగా.
మెల్లకంటి. కాకి. విణ. కేకరుఁడు; కేకర.
మెల్లకంటివాఁడు. విణ. కేకరుఁడు.
మెల్లన. తిన్నన; అల్లన; శనైరర్థకము.
మెల్లా. వా. చవిక.
మెల్లె. 'ఉపశాఖ.
మెసఁగు } స. క్రి. తిను, భక్షించు.
మెసవు }
మెహదా. ఆయుధవిశేషము. [పాటు.
మెహనతు. హిం. బహుమతి; కష్టము,

## మే

మే. శరీరము; విధము; పార్శ్వము.
మేంరుఁడు. సం. మాపటీఁడు.
మేండించు. స. క్రి. భేదించు.
మేండుఁడు. సం. మాపటీఁడు.
మేంఢము సం. పొట్టేలు.
మేఁక. ఛాగి; ఛాగము.
మేఁకతిండి. తోఁడేలు, వృకము.
మేఁకపోతు. ఛాగము. [వ్యర్థము.
మేఁకయఱితిచన్ను. అజాగళ స్తనము;
మేఁకరాసి. మేషరాశి.
మేఁకసారము. గాంధారస్వరము.
మేఁగు. స. క్రి. పూయు; మెత్తు; ఆవరించు.
మేఁడి. నాఁగటిదుంపవెనుకనిలిపినకొయ్య
మేఁడికఱ్ఱ. మేఁడి. [భాగము.
మేఁడికోరు. సేలయొడయనికి వచ్చు ధాన్య
మేఁడిచీల మేఁడిజాఱిరాకుండ వేసినచీల.
మేఁడితోఁక. దున్నెడువాఁడు పట్టుకొనుటకు మేఁడిచివరను అడ్డముగా చెక్కిన చిన్న కొయ్య. [భాగము.
మేఁడిపాలు సేద్యకాఁపునకువచ్చుధాన్య
మేఁడిసోగ. మేఁడితోఁక,
మేఁత పశ్వాద్యాహారము;
మేఁతరి. కొందఱుకిల్లులలో ముఖ్యుఁడు. విణ తిండిపోతు.
మేఁతలాఁడు } అ. క్రి. మేఁతమేయు.
మేఁతాఁడు }
మేకము. సం. మేఁక.
మేకరాశి. సం. మేషరాశి.
మేకు. గూటము.
మేకొను. అ క్రి. సమ్మతించు; కలుగు; పూను. స క్రి. పొందు ప్రే. మేలుకొలుపు.
మేకోలు. మేకొనుట.
మేఖల. సం. ఎనిమిది పేటలుగల స్త్రీల మొలనూలు; కొండనడుము; ఖడ్గము వ్రేలాడు త్రాడు.
మేఖలకన్యక. సం, నర్మదానది.
మేగలి. పూనిక.
మేఘజ్యోతి సం. వజ్రాగ్ని, పిడుగు
మేఘశంబరము. సం. ఉఱుము.
మేఘద్వారము సం. ఆకాశము.
మేఘనాదము. సం. ఉఱుము; చిల్లికూర.
మేఘనాదానులాసి. సం నెమిలి.
మేఘనాదుఁడు. సం. ఇంద్రజిత్తు; వరుణుడు.
మేఘనామము. సం విదుము స్తై
మేఘపుష్పము. సం. నీరు; తూర; శ్రీకృష్ణుని తేరి గుఱ్ఱములలో నొకటి.

మేఘము. సం. మబ్బు; ఏనుఁగు కాలి యందలి మదము; ముస్తె†
మేఘవన్నె. మి. వస్త్రవిశేషము
మేఘవాహనుఁడు. సం. ఇంద్రుఁడు.
మేఘుఁడు. సం. మబ్బు.
మేచకము. సం. చీఁకటి; నెమలిపురికన్ను; నలుపు. విణ. నల్లనిది
మేచె. పల్వలము.
మేజస్ట్రీటు. ఇం దండనాధికారి.
మేజా. హిం. బల్ల.
మేజువాని. హిం. విందు. [వేయు జోడు.
మేజోడు. పాదరక్షలకు లోపల కాలికి
మేట. ఎక్కలి.
మేటరి. విణ. మేటి.
మేటి. అధిపుఁడు; శ్రేష్ఠుఁడు; రాశి, కుప్ప; కసవువామి. విణ. శ్రేష్ఠము. ఇం. చిల్లఱ పనులు చేయు సేవకుఁడు.
మేటినిరుమోలి. వరణుఁడు.
మేటిల్లు. అ. క్రి. అతిశయించు
మేరము. సం. పొట్టేలు.
మేరుఁడు. సం. మాపటీఁడు.
మేడ. హర్మ్యము; సౌధము.
మేడము. యుద్ధము; కలయిక, మేలము
మేడముపొడుచు. అ క్రి. యుద్ధముచేయు.
మేడి. ఉదుంబరము, అత్తి†.
మేడియము. రూ. మేడెము.
మేడు. ఉన్నతభూమి.
మేడుపడు. అ. క్రి. అజ్ఞతఁబొందు.
మేడెము. చెక్కడపు జామికీ యంచు పనితరము.
మేడ్పడు. అ. క్రి. అజ్ఞతఁబొందు
మేఢ్రము. సం. మగగుఱి; పొట్టేలు.
మేతాలుపు. దేహధారి, ప్రాణి.
మేథి. సం. మెంతి†, మెంతులు.
మేదకము. సం. పల్లెము.
మేదకుఁడు. విణ. కపటములేనివాఁడు.
మేదతనము. ఆర్జవము, సాధుత్వము.
మేదర. వెదురుచాఁపలు మొదలగునవి యల్లి జీవించెడు యొకానొక జాతి.
మేదరవాఁడు. మేదరి.
మేదరసాని. మేదరివానిభార్య.
మేదరది. మేదరజాతి స్త్రీ.
మేదరి. కటకారుఁడు.
మేదస్సు. సం. మాంసమునందుండు క్రొవ్వు
మేదావి. ఔపాసనాగ్ని మని.
మేదించు. స. క్రి. వర్ధించు.
మేదిని సం. భూమి. [ౘది.
మేదురము. సం. విణ. చిక్కనైన నునుపై
మేధ. సం. ధారణాశక్తిగల బుద్ధి, మఱపు లేని బుద్ధి.
మేధము. సం. యజ్ఞము.
మేధావి. సం. చిలుక. విణ. మేధగల వాఁడు, పండితుఁడు.
మేధి. సం. పసులఁగట్టుటకు కళ్ళమునఁ బాఁతిన గుంజ. [పవిత్రమైనది.
మేధ్యము. సం. ముంజికసవు౹. విణ.
మేన. తోడఁబుట్టిన దానియొక్కయు తండ్రి తోడఁబుట్టిన దానియొక్కయు తల్లితోడఁబుట్టినదానియొక్కయు దేహ సంబంధము. సం. మేనక. [అప్సరస.
మేనక. సం. హిమవంతుని భార్య; ఒక
మేనకాత్మజ. సం. పార్వతి.
మేనగోడలు. భాగినేయి, తోడఁబుట్టిన దాని కూఁతురు.
మేనత్త. పితృష్వస.
మేనబావ. జ్యేష్ఠ మాతులేయుఁడు, తన కంటె పెద్దవాఁడైన మేనత్త మేన మామల కొడుకు.
మేనమఱఁదలు. కనిష్ఠ మాతులేయి, తన కంటె చిన్నదైన మేనత్త మేనమామల కూఁతురు.
మేనమఱఁది. కనిష్ఠ మాతులేయుఁడు, తన కంటె చిన్నవాఁడైన మేనత్త మేన మామల కొడుకు. [బుట్టినవాఁడు.
మేనమామ. మాతులుఁడు, తల్లి తోడఁ
మేనయత్త. రూ. మేనత్త
మేనయల్లుఁడు. రూ. మేనల్లుఁడు.
మేనఱికము తోడఁబుట్టినదానియొక్కయు తండ్రితోడఁబుట్టిన దానియొక్కయు దేహసంబంధ భావము.
మేనల్లుఁడు. భాగినేయుఁడు.
మేనవడిన. జ్యేష్ఠమాతులేయి, తనకంటె పెద్దదైన మేనత్త మేనమామలకూఁతురు.
మేనా. పల్లకి.

మేని. కాంతి.
మేను. శరీరము; జన్మము; పార్శ్వము.
మేనుందీగ. లతవలె కోమలమైన శరీరము. రూ. మేనుందీవ, మేనదీగ.
మేనతాలుపు. దేహధారి, ప్రాణి.
మేనుతాలుపులసామి వరుణుడు
మేనేజరు. ఇం పై యధికారి, కార్య నిర్వాహకుడు.
మేపచ్చున చిహ్నము.
మేపరి. విణ. భక్షకుడు, తినువాడు.
మేపు. మేత; దోసపిండి మొదలైనదానికి నూతి కూడ జేర్చిడి మిన పకప్పు మొ. ప్రే మేయజేయు.
మేపుట్టువు. తనుజుడు, కొడుకు; తనుజ, కూతురు. [మేయు.
మేవుమేయు. అ. క్రి. పశ్వాదులు మేత
మేమర్వు. కవచము.
మేమఱపు. మైమఱపు.
మేమఱువు. దేహత్రాణము, కవచము.
మేము అస్మచ్ఛబ్ద ప్రథమాబహువచనము.
మేమొదు. సమ్మతి. [యాసముగా.
మేమెయి. అనాయాసము. క్రి.విశే. అనా
మేయు. స. క్రి. పశ్వాదులు మేతగిను.
మేర. హద్దు, ఎల్ల; మర్యాద; ఏర్పాటు.
మేరగట్టు. చక్రవాళపర్వతము.
మేరతప్పు. అ. క్రి. హద్దుమీఱు.
మేరు. మేరువు.
మేరుధనుడు. సం. శివుడు.
మేరువు. వీణాగ్రము; సారువ; శిఖరము నందుంచెడు మణి; హారమధ్యమునందు వ్రేలెడు మణి. సం. సుమేరువు, బంగరు కొండ [వార్ధకము.
మేల్ మేలు, క్షేమము. అవ్య. ప్రశంస
మేలమాడు స. క్రి. పరిహాసము చేయు
మేలము. పరిహాసము. [రూపము.
మేలి. మేలిమి శబ్దముయొక్క లుప్త
మేలిచ్చుపులుగు. అరిష్టనేమి, గరుత్మంతుడు. [యేనుగులు.
మేలిమదావళములు. బ. శ్రేష్ఠములైన
మేలిమి. అపరంజి, తప్తకాంచనము; గౌరవము; ఔత్కృష్ట్యము; ఆధిక్యము.
మేలిమిమెట్టువిల్కాడు. మేరుధన్వుడు, శివుడు.
మేలిల్లు. మేడ, సౌధము.
మేలు. శుభము; ఉపకారము; పుణ్యము; సుకృతము; లాభము; విశేషము; వలపు; మదము; ప్రేమము. విణ శుభకరమైనది; అధికము; శ్రేష్ఠము; యోగ్యము; ఉపరి, ఊర్ధ్వము. అవ్య. మెచ్చుట, ప్రశంస వార్థకము. [మెట్టు:
మేలుకట్టు. ఉల్లడ, చందువ, వితానము;
మేలుకను. అ. క్రి. మేలుకొను.
మేలుకనుపు ప్రే. మేలుకొలుపు.
మేలుకమ్మిచీర ఓర మూడంగుళముల వెడల్పు చాయనూలితో నేసిన అంచులు గల కోక.
మేలుకాంచు అ. క్రి. మేలుకొను.
మేలుకాంచుట } అవబోధము.
మేలుకొంట }
మేలుకొను అ క్రి. నిద్రదెలియు. స క్రి. మోహించు.
మేలుకొలుపు. ప్రే. మేలుకొనజేయు. బ: సుప్రభాత గేయములు.
మేలుకోలు. అవబోధము, మేలుకొనుట:
మేలుచేయి. ఆధిక్యము, హెచ్చు. విణ: హెచ్చైనది; హెచ్చైనవాడు; గెలుపు గలది; గెలుపుగలవాడు.
మేలుతరము. మిన్న, శ్రేష్ఠము.
మేలుపడు. అ. క్రి. వలపుగొను.
మేలుబంతి. విద్యార్థులు చూచి ఒరవడి వ్రాయుటకై మీద మొదట వ్రాసిన అక్షరముల పంక్తి; చూచి యేదేని ఒక పని నేర్చుకొనుటకుగాని చేయుటకుగాని మొదట నేర్పడిన మాదిరి: విణ. శ్రేష్ఠము; శ్రేష్ఠుడు; శ్రేష్ఠురాలు:
మేలుమచ్చు. సౌధము; చంద్రశాల. బాలికా క్రీడావిశేషము.
మేలురాసి. తూర్పెత్తిన ధాన్యపుప్రోగు.
మేలువాడు. విణ. వలపుకాడు; సుకృతి, మంచివాడు. [పొందు.
మేల్కను. అ. క్రి. మేలుకొను, జాగ్రత్త
మేల్కనుపు. ప్రే. మేలుకొలుపు.
మేల్కొంట. అవబోధము.

మేల్కొను. మేలుకొను, ప్రబోధము నొందు
మేల్కొలుపు ప్రే. మేలుకొలుపు, ప్రబోధము గలిగించు.
మేల్గాపరి. వేశ్య.?
మేల్పడు. అ. క్రి. వలపుగొను.
మేల్తైవచ్చు. అ. క్రి. అచ్చివచ్చు
మేల్బంతి. రూ. మేలుబంతి.
మేల్మచ్చు. సాధము, మేలుమచ్చు.
మేవ. మత్స్యవిశేషము; ఉపాయనము.
మేవకి. నమ్రత; ఉపాయము. విణ. ఉచితము. [ఉపాయముగలవాఁడు.
మేవడికాఁడు. విణ. నమ్రతగలవాఁడు;
మేవు. స. క్రి. పూయు; ఆవరించు
మేషము. సం. పొట్టేలు; మేషరాశి; అజశృంగి†.
మేషాండుఁడు. సం. ఇంద్రుఁడు.
మేషి. సం. ఆఁడుగొఱ్ఱె.
మేస్టరు. ఇం. యజమాని; ఉపాధ్యాయుఁడు
మేస్త్రి. పనివారలమీఁద పెద్ద.
మేహనము. సం. మగగుఱి; మూత్రము.
మేహము. సం. రోగవిశేషము.
మేళ. సం. కలయిక; కాటుక; సిరా; నీలి†.
మేళకము. సం. కలయిక.
మేళగాఁడు. విణ. మేళము వాయించువాఁడు; సూత్రధారుఁడు; వేశ్యాది జనసమూహములోని వాఁడు.
మేళగించు. అ. క్రి. జతగూడు; కలియు. ప్రే. జతగూర్చు; కలుపు. [చేయు.
మేళనమిచ్చు. సం. అ. క్రి. కలియునట్లు
మేళనము. సం. కలయిక.
మేళపుఁబెద్ద. మేళగాఁడు.
మేళము. నాగసరము మొదలగు వాద్యముల జత; మేళగాండ్రయు నటులయు సమూహము. సం. కలయిక; రాగానుగుణముగ స్వరస్థానములయందు మెట్లు కుదుర్చుట; వేశ్యాది జనసమూహము.
మేళవించు. రూ. మేళగించు.
మేళామణి. సం. సిరాబుడ్డి.
మేళామందము. సం. సిరాబుడ్డి.

## మై

మై. అవ. కొన్నియెడల తృతీయా విభక్తియందు వచ్చెడి ప్రత్యయము; శరీరము; విధము; శౌర్యము; తడవ.
మైఁగను. ఇంద్రుఁడు, సహస్రాక్షుఁడు.
మైకము. మత్తు
మైకొను. అ. క్రి. సమ్మతించు.
మైకొలుపు. ప్రే. సమ్మతింపఁజేయు.
మైకోలు సమ్మతి.
మైగిలుపు. అంగవిక్షేపము.
మైజారు. కొంత ఎదయెదముగా అద్దకమ్ములు వాటించిన ఆఁడుదాని చీరకొంగు.
మైజారుచీర. స్త్రీ వస్త్రభేదము.
మైతాలుపు. దేహధారి, ప్రాణి.
మైత్రము సం. దినముయొక్క మూడవ భాగము; అనూరాధ నక్షత్రము.
మైత్రావరుణి. సం. అగస్త్యుఁడు.
మైత్రి } సం. స్నేహము, మిత్రభావము మిత్రకర్మము.
మైత్ర్యము }
మైథునము. సం. రతి, సంగమము, గ్రామ్యధర్మము; కలయిక.
మైద. గోరంట†; మైకము; మదము.
మైదా. హిం. శ్వేత గోధూమచూర్ణము.
మైదానము. హిం. బయలుభూమి.
మైదీఁగె. లతవలె కోమలమైన దేహము.
మైదు మాయ; మైకము; మోహావభస్మము, చొక్కపొడి.
మైనపుజిడ్డి. మైనపుగుడ్డ.
మైనపువత్తి సిక్థవర్తి; దీపము వెలిగించుటకై మైనముతో చేసినవత్తి.
మైనము. మధూచ్ఛిష్టము, సిక్థకము.
మైనరు. ఇం. స్వాతంత్ర్యమున కుఁదగినయీడు రానివాఁడు.
మైనాకుఁడు. సం. పార్వతీదేవితమ్ముఁడు. రూ. మైనాకము.
మైనికుఁడు. సం. జాలరి.
మైపూఁత. అంగరాగము,
మైపోక. విణ. తేలిక.
మైమయి. రూ. మయిమయి, మై మై.
మైమఱచు. అ. క్రి. పారవశ్యమునొందు,

మైమఱపు. పారవశ్యము.
మైమఱువు. కవచము.
మైమోజే. గగుర్పాటు.
మైయొరపు. దేహసమ్మర్దము.
మైరేయము. సం. ఆరెపూలకల్లు; మద్యము.
మైల. రూ. మయిల.
మైలక్రోవి. మురళి.
మైలచేయతొండ. ఒకదినుసు తొండ.
మైలపడు. అ. క్రి మలినమగు, అశుచియగు.
మైలారు. ఒక క్షుద్రదేవత.
మైలావు. పొగవన్నె యావు.
మైలు. అర్ధక్రోశము.
మైలుతుత్తము రూ. మయిలుతుత్తము.
మైవడి. రూ. మయివడి. [మందుదినుసు.
మైసాకి. పొగవేయుట కుపయోగించు ఒక

## మొ

మొంగ. సస్యమంజరీభారము.
మొంటె. బాలికలాడుకొను చిన్న చేట.
మొండరి. విణ. మొండికట్టె.
మొండాడు. అ. క్రి. మొండాటలాడు.
మొండి. విణ. చేతులు కాళ్లు తెగినవాఁడు; మూర్ఖుఁడు; కొంత తెగినది; మొక్కపోయినది; వట్టిది.
మొండికట్టె. విణ. మూర్ఖుఁడు; మొండితనము గలవాఁడు; మూర్ఖురాలు.
మొండియము. మొండెము.
మొండు. విణ. మొండి.
మొండె. మొండెము.
మొండెపుగాము. రాహువు.
మొండెపురక్కసుఁడు. కబంధుఁడు.
మొండెము. కబంధము, తలతెగిన శరీరము
మొకద్దమా. హిం వ్యవహారము.
మొకమ(మా)లు. ఒక మేలుదినుసు పట్టు
మొకమాట. బాలక్రీడావిశేషము.
మొకము. రూ. మొగము.
మొకరము. రూ. మొక్కరము.
మొకరరు. హిం. విణ. నిర్ణయింపఁబడిన.
మొకరి. విణ. మ్రోఁగునది; అసంబద్ధ వచనము లాడునది. [రుగా పెట్టుట.
మొకాబిలా. సంప్రతించుట; ఎదురెదు

మొక్క. శాఖ; మొలక; చిగురుమొలక; చిన్నచెట్టు. బ. ఒకదినుసు జొన్నలు. విణ. భగ్నము; వ్యర్థము; మొనయడఁగినది.
మొక్కఁడు. విణ. బలిసినవాఁడు.
మొక్కచెడు. అ. క్రి. అవమానపడు.
మొక్కజొన్న. నక్షత్రకాంతివిస్తారము†. మొక్కటీఁడు; ముష్కరుఁడు; కొమ్ములు లేని యేనుఁగు.
మొక్కట్టు. ముఖవైఖరి.
మొక్కడము. దిట్టతనము.?
మొక్కడి } చిన్న కొమ్ములు గల
మొక్కడీఁడు } యేనుఁగు.
మొక్కపడు. అ. క్రి, అవమానపడు. ప్రే. మొక్కపఱచు.
మొక్కపుఁజెట్టు. గోళీధము.
మొక్కపోవు. అ. క్రి. కుంఠితమగు, మొనయడఁగినదగు; భంగపడు. ప్రే. మొక్కపుచ్చు. రూ. మొక్కలుపోవు.
మొక్కమామిడి. జీడిమామిడి†.
మొక్కము. మోక్షము, మొక్కపుఁజెట్టు
మొక్కరము. స్తంభము; గడెమ్రాను.
మొక్కలము. ముష్కరత్వము; శౌర్యము; ధైర్యము; ఉత్సాహము. బ. ముష్కరవచనము. విణ. ముష్కరము; అప్రతిహతము.
మొక్కలి. విణ. ముష్కరుఁడు; శూరుఁడు.
మొక్కలించు. అ. క్రి. మొక్కలము చేయు; ఉత్సహించు.
మొక్కలింపు మొక్కలము చేయుట.
మొక్కలికాఁడు. విణ. ముష్కరుఁడు.
మొక్కలీఁడు. విణ. ముష్కరుఁడు; శూరుఁడు.
మొక్కలుఁడు విణ. శూరుఁడు.
మొక్కళి. పనికుచ్చె; ఈంద్రవాఁడు; ముందువెనుక చూడని వాఁడు; తళుకు కాంతి. [ముడుఁగు.
మొక్కు. దండము. అ క్రి. దండముపెట్టు;
మొక్కుబడి. దేవతాప్రార్థన.
మొక్కుసొక్కుసామి. సూర్యుఁడు, నమస్కార ప్రియుఁడు.
మొఖాసా. హి. తీరువలేనిభూమి, మాన్యము

మొగ. ద్వారము; అప్రాణివస్తుముఖము; మొదలు; మొగ్గ; మొన.
మొగకట్టు. అ. క్రి. మ్రోగు
మొగకొను. అ. క్రి. అభిముఖమగు. ప్రే. మొగకొలుపు. [వెగటు.
మొగచేటు. విణ. మొగము కొట్టునది,
మొగడ. మొగ్గ.
మొగడించు అ. క్రి. ముకుళించు.
మొగడు. ఇంటినడికొప్పు.
మొగతప్పు } అ. క్రి. విముఖమగు.
మొగతిరుగు }
మొగదల. ఎదురు; ముందటిభాగము.
మొగదారమ్మ. ఒక గ్రామదేవత.
మొగపడు. స. క్రి. చూచు
మొగపాళము. ఇల్లు మొదలగువాని ముందటిభాగము.
మొగపిటికి. తాఁబేలు.
మొగపు. పారాదుల ముఖభాగము.
మొగపుదీఁగె. ముఖభూషావిశేషము.
మొగపుముత్యము. కొలికి ముత్యము.
మొగబీరచెట్టు. ములుగొలిమిడి.?
మొగమాట-ము ముఖప్రీతి.?
మొగమిచ్చు. ముఖప్రీతి.?
మొగమిచ్చు. అ. క్రి. సుముఖుఁడగు.
మొగము. (సర్వావయవములు గల) ముఖము; ఎదురు; ద్వారము. విణ. ముఖ్యము.
మొగముట్టు. అశ్వముఖాలంకారము.
మొగముతెలుపుమెకము భల్లూకము.
మొగమున. ద్ర. తోడుతో, సహాగ్రకము.
మొగమోట-ము. దాక్షిణ్యము; సంకోచము. [సంకోచించు.
మొగమోడు. అ క్రి. దాక్షిణ్యపడు;
మొగరంబము. తుమ్మెద.
మొగరము. స్తంభము, వ్యూహము.
మొగరాడు. మొగరము.
మొగరించు. స. క్రి. ఆక్రమించు.
మొగలాయిలు. బ. మహమ్మదీయులలో శ్రేష్ఠ కులమువారు.
మొగలి. కేతకి†
మొగలింగ. ఉలిమిరి†.
మొగలిపనస. అనాస, ఒక ఫలవృక్షము.
మొగలిరేకు. స్త్రీ శిరోభూషణవిశేషము; కంఠనఖక్షతములు.
మొగలివాకిలి. తలవాకిలి, పుఖారము.
మొగలేఱు. సువర్ణముఖరీనది.
మొగవడము. ఏనుఁగుమీఁద కప్పెడు నల్లకంబళము.
మొగవాళము. రూ. మొగపాళము.
మొగవీణె వాద్యవిశేషము, ముఖవీణ.
మొగసరి. మొగిముట్టు.
మొగసల } నగరి తలవాకిటిచావడి; తల
మొగసాల } వాకిటి పంచ. [దల.
మొగాళము. ఏటి కాలువయొక్క మొగ
మొగి. పూనిక; మొత్తము; విధము; ఆవృత్తి. (ఒక మొగియని.) ద్ర. ముంగల.
మొగిటి-పురువు. గోదపురుగు.
మొగియు. అ. క్రి. పూను, కవియు.
మొగిలివిరుసీరు. దివ్యోదకము.
మొగిలు. మేఘము.
మొగిలుదొంతికలు. బ. అగడపలు.
మొగుచు. ప్రే రూ. మొగుడుచు.
మొగుడు. అ. క్రి. ముకుళితమగు.
మొగుడుచు. ప్రే. మొగుడఁజేయు.
మొగుడుదామర. అత్తపత్తి, నమస్కారి†.
మొగుడ్చు. ప్రే. మొగుడుచు.
మొగులు. మేఘము; కదంబము†.
మొగులుకడిమి. ప్రావృషేణ్యము, నీరు కడిమి†.
మొగులుదారి. మేఘద్వారము, ఆకాశము
మొగులువిరి. జలము, మేఘపుష్పము.
మొగులువిరిపాది. ఉదధి, సముద్రము,
మొగులెక్కు ప్రోడ. మేఘవాహనుఁడు, ఇంద్రుఁడు.
మొగుల్పుట్టువు. విద్యుత్తు.
మొగువు నలి.
మొగ్గ. ముకుళము; గణికాదులు శిరము పాదములలోఁ జేర్చ విల్లువలె వెలికిల వంగుట.
మొగ్గరము. వ్యూహము.
మొగ్గలము. విణ. రూ. మొక్కలము.
మొగ్గవాలు. అ. క్రి. గణికాదులు శిరము

; పాదములతోఁ జేర విల్లువలె వెలికిల వంగుట. [చెదరగు.
మొగ్గవిచ్చు. అ. క్రి. వికసించు; చెల్లా
మొటారు. ఇం. మోటారు.
మొటిక. మొటిక; తునుక.
మొటిమ. యువగండము, ప్రాయమునందు మొంగమునలేచెడు చిన్న గుల్ల. విణ. పొట్టి.
మొటిమె. మొటిమ.
మొట్ట. ప్రోష్ఠి. [మొదలు.
మొట్టమొదలు. ప్రప్రథమము, మిక్కిలి
మొట్టి. వామనుఁడు.?
మొట్టిక. మొటిక. [మొట్టుట.
మొట్టికాయ. తలమీఁద వ్రేళ్లకణుపులతో
మొట్టికాయలమెప్పు. వినాయకుఁడు.
మొట్టిమెకము. అడవిపంది.? [వేయు.
మొట్టు. మొట్టికాయ. అ. క్రి. మొట్టికాయ
మొట్టె. మత్స్యవిశేషము; (దీని భేదములు బడిమొట్టె, వానమొట్టె) కబంధము.?
మొట్లమారి. విణ. మొట్టికాయలు తినువాఁడు.
మొత్త. వాకిటిలోపలి ప్రక్కగోడ; గూడ మొదలగువానితో చల్లు నీళ్లు పాఱెడు కాలువ మొదట పచ్చికపెళ్లలు మొద లగువానిచే నేర్పఱుపఁబడిన మిట్ట; కట్ట;? మూలస్థానము.?
మొత్తపిరి. ఏతపు కడవక్రింద మొత్తగా నుండుటకై అరిణ మొదట నుంచెడి అల్లిక పిరి.
మొత్తము. సమూహము; తలుచు; లెక్క మొత్తము. విణ. తటుచైనది.
మొత్తు. ప్రహారము, దెబ్బ. స. క్రి. ప్రహ రించు, కొట్టు. నలుచు.
మొత్తుకోళ్లు. బ. పెడబొబ్బలు.
మొత్తులాడు. అ. క్రి. కొట్లాడు.
మొత్తువడు. అ. క్రి. కొట్టువడు.
మొదట. క్రి. ప్రథమము, ముందు; మూల మున. ఆదియందు.
మొదటిది. విణ. అనఁగు.
మొదటిదిక్కునుబాహారి. ఇంద్రుఁడు.
మొదటిపలుకులు. వేదములు.
మొదటివాఁడు. అగ్రజుఁడు.
మొదటివేల్పు. సరిశ్వేత్తుఁడు, బ్రహ్మ; విఘ్నేశ్వరుఁడు.
మొదటిసొమ్ము. అసలు, మూలధనము.
మొదటిహత్తి. ఐరావతము. [వాఁడు.
మొదలారి. అరవశూద్రులలో నొక తెగ
మొదలిగాము. సూర్యుఁడు.
మొదలియారి. మొదలారి, అరవశూద్రు లలో నాయకజాతి.
మొదలు. ఆది; పూర్వము; మూలము; వృక్షమూలము; మూలధనము; ప్రభృత్యర్థకము.(ఇంద్రుఁడు మొదలగువారుఅని.)
మొదలుకొను. అ. క్రి. ప్రారంభించు. స. క్రి. మొదలుచేయు.
మొదలుపెట్టు. అ. క్రి. ప్రారంభించు.
మొదలు తామరగన్న ముద్దుకొడుకు. పద్మభవుఁడు, బ్రహ్మ.
మొదవ. తృణవిశేషము, బల్బజము†.
మొదవు. పాఁడియావు, బాలగర్భిణి.
మొదుక. కఱకు, దట్టము.
మొదుకన. కఱకుఁదనము; బరువు.
మొద్దఁడు. విణ. మూఢుఁడు; లావైన వాఁడు
మొద్దు. స్థాణువు, మోదు; కొమ్మలునఱికిన మాను. విణ. లావు; మూఢుఁడు; మూఢురాలు; వాఁడిలేనిది. [తమగు.
మొద్దువోవు. అ. క్రి. వాఁడిలేనిదగు; కుంఠి
మొన. అగ్రము; తీక్ష్ణాగ్రము; చతురంగ బలముగల సేన; వ్యూహము; ముందు, సేనాముఖము.
మొనకట్టు. ఉత్సాహము; ఒక స్తంభన వనమూలిక. అ. క్రి. ఉత్సహించు. విణ. ఉత్సాహకరము. [శూరుఁడు.
మొనకాఁడు. సేనాధిపతి; విణ. ముఖ్యుఁడు;
మొనకొను. అ. క్రి. మొనయు.
మొనగాఁడు. రూ. మొనకాఁడు.
మొనగాలు. అశ్వగతివిశేషము.
మొనచేయు. అ. క్రి. ఎదురుకొను.
మొనదప్పు. అ. క్రి. విముఖమగు
మొనపు. పూనిక. ప్రే పూనఁజేయు; కలంగఁజేయు. [ప్రయత్నము చేయు.
మొనయు. అ క్రి. కలుగు; పూను; యుద్ధ
మొనరు. అ. క్రి. ఒప్పు.

మొసలు. శస్త్రవిద్యాభేదము.?
మొసనరి. విణ. కూరుఁడు.?
మొన్న. ప్రగతదినము, నిన్నటికి నిన్న.
మొప్పలు. బ. చేఁప మెడకిరుప్రక్కల నుండు ద్వారములు.
మొప్పియు. రూ. మొప్పె
మొప్పె. అశుభము. [ముప్కరురాలు.
మొప్పె విణ. కఱకు; ముప్కరుఁడు;
మొఫస్సు. సంగ్రహము
మొయిలు. మేఘము.
మొయిలుఱేఁడు. వరుణుఁడు.
మొయులు. మేఘము.
మొర. రూ. మోర.
మొరడు. స్థాణువు, మోడు.
మొరపనేల. శర్కరావద్దేశము.
మొరము. ధ్వని. [యినుక.?
మొరము శర్కర, గులకఱాయి; గండ్ర
మొరయిక. ధ్వని.
మొరయు. అ. క్రి. మ్రోయు.
మొరలి. రాజాదనము, మోరటి†.
మొరమ. మొరము; మోటు.
మొరసునేల. మొరపనేల.
మొరిఁటి. బాలికలాడుకొను చిన్నచేఁట.
మొర్సు రూ. మొరము.
మొఱ. ఆర్తనాదము.
మొఱఁగు. వంచన. అ. క్రి. పొంచు. స. క్రి. వంచించు; చాటుచేయు. (కన్మొఱఁగి యని.) విణ. వంచకుఁడు.
మొఱఁగుడు. వంచనము.?
మొఱక. న్యూనత, వెలితి. విణ. న్యూనము
మొఱకదము. దార్ఢ్యము. [పరుషము.
మొఱకు. విణ. మూర్ఖుఁడు; మూర్ఖురాలు;
మొఱకుఁడు. విణ. మూర్ఖుఁడు.
మొఱకుతనము. తరటు, మూర్ఖత్వము.
మొఱమొఱ మర్మరము.[యని మ్రోయు.
మొఱమొఱలాడు. అ. క్రి. మొఱ మొఱ
మొఱలాడు అ. క్రి. ఆర్తనాదముచేయు.
మొఱవ. విణ. మొక్కపోయినది.
మొఱవవోవు. అ. క్రి. మొక్కపోవు.
మొఱనడము. ఉడుపకుక్క.
మొఱికి. రూ. మొఱ్ఱి.
మొఱుఁగసాగుమెకము. కుసకము.

మొఱుఁగు. కుక్కకూఁత; కూఁత. అ. క్రి. కుక్కకూయు; కూయు.
మొఱుఁగుడు. మొఱుఁగు, భషణము.
మొఱువు. రూ. మొఱుఁగు.
మొఱ్ఱ. మొఱ, ఆర్తనాదము. [న్యూనము
మొఱ్ఱి. వెలితి, అంగన్యూనత. విణ. అంగ
మొఱ్ఱివోవు. అ. క్రి. అంగన్యూనమగు.
మొల. కటిప్రదేశము; నడుము; మేకు; త్రాసుముల్లు.
మొలక. అంకురము; అంకురితబీజము; అర్శస్సు, ఆసనమునందలి దుర్మాంస విశేషము. విణ. లేఁత.
మొలకకట్టు. స. క్రి, రొంపియందు చల్లుటకుఁగాను విత్తనము మొలకెత్త తడిపి ముడియకట్టు.
మొలకట్టు. మొలనూలు; కట్టుకోక.
మొలకత్తి. వక్రఖడ్గము, బాఁకు.
మొలకబంగారము. పుట్టలలో పురుగుల వల్ల కలిగెడు బంగారు.
మొలకలికి. అంకురములు.? [గుజ్జాకోల.
మొలకిడియమ్ము. మొలలో దోపుకొను
మొలకెత్తు. అ. క్రి. మొలచు.
మొలకొలికి. నా. మొలగులికి. [విశేషము.
మొలగులికి. సస్యవిశేషము.బ.శాలిధాన్య
మొలచు. అ. క్రి. అంకురించు.
మొలతెంచు. అ. క్రి. కలుగు, పుట్టు.
మొలత్రాడు. పురుషుని కటిసూత్రము.
మొలత్రాసు. మొలగలత్రాసు.
మొలదట్టి. కచ్ఛభేదము.
మొలనూలు. రశన, ఆఁడువారు అలంకారార్థము ధరించెడు కటిసూత్రము.
మొలవ. అంకురము.
మొలవేయు. స. క్రి. నాటు.
మొలాము. రూ. మలాము.
మొలుగు. నల్లచాయచెక్క.
మొల్క. మొలక.
మొల్చు. అ. క్రి. మొలచు.
మొల్ల. మాఘ్యము, కుందము†.
మొల్లమి. సాంద్రత; వర్గము?. విణ. సాంద్రము. [తఱచైనది; అధికము.
మొల్లము. ధనము; వర్గము?; తఱచు.విణ.
మొల్లాము. మలాము.

మొవ్వు. రూ. మోవు.
మొవుడు. అ. క్రి. రూ. మొగుడు.
మొవ్వ. రూ. మోవు.
మొనరు. పెరుఁగన్నము.
మొనలి. మకరము.
రోచిష్ణువు. (ఁడు). సం. విశే. ప్రకాశించు వాఁడు.
రోచిస్సు. సం. కాంతి; సూర్యకిరణము.
రోజు. హిం. దినము.
రోజుగుజస్తు. కడచిన దినము.
రోటు ఈఁచ.
రోటువోవు. అ.క్రి. ఈచఁబోవు.
రోడ్డు. ఇం. మార్గము. [కన్నీరు.
రోదనము. సం. ధ్వనియుక్తమైన ఏడ్పు;
రోదని. సం. తీఁటకసింద†.
రోదసి. } సం. భూమి; ఆకాశము;
రోదస్సు. } భూమ్యాకాశములు.
రోదించు. సం. అ క్రి. రోదనము చేయు.
రోధము. సం. అడ్డు, ప్రతిబంధము.
రోధస్సు. సం. నద్యాదుల తీరము; ఒడ్డు.
రోధించు సం. స.క్రి. అడ్డగించు.
రోపట్టు. వేశ్యాభృతి. [బాణము.
రోపణము. సం. మోపుట; పైరుచేయుట;
రోపము. సం. బాణము; రోపణము.
రోబంటరి. అడవిపంది. [చర్వణము.
రోమంథము. సం. నెమరు, పశువుల చర్విత
రోమకర్ణకము. సం. చెవులపిల్లి.
రోమము. సం. (ముఖము శిరము తక్కఁ దక్కిన శరీరమునందుఁ గల వెండ్రుక.
రోమరాజి. సం. నూఁగారు.
రోమవిక్రియ. సం. గరుపొడుచుట.
రోమశము. సం. పంది; గొఱ్ఱె; విశే. వెండ్రుకలు అధికముగఁ గలది.

రోమశి. సం. ముఱందోస†.
రోమశుఁడు. సం. ఒక ఋషి; శరీరము నందు నిడు రోమములు గలవాఁడు.
రోమ హర్షణము. సం గరు పొడుచుట; కాంద్ర†.
రోమహర్షణుఁడు. సం. సూతమహర్షి.
రోమాంచము. సం. గరుపొడుచుట.
రోమావళి. సం. నూఁగారు.
రోయి. వేశ్యకిచ్చెడు శుల్కము; (రాదపు) పందెము; కొదువ; ఎరవు, చేబదులు; అపవాదము.
రోయని. రోహిణి?
రోయావి ధనదానము.
రోయు. అ. క్రి. అసహ్యపడు. స. క్రి. వెదకు; నిందించు; విడుచు.
రోరవము. రౌరవమనెడి నరకము.
రోలంబము. సం. తుమ్మెద
రోలు. ఱోలు.?
రోలుమ్రాను. ఉరక.?
రోవి. వృక్షవిశేషము.?
రోవెల. వేశ్యాశుల్కము?
రోవెలఁది. వేశ్య, గణిక.
రోశంస. సం. ఇచ్ఛ.?
రోషము. సం. కోపము.
రోషించు. సం. అ. క్రి. కోపించు.
రోసము. రోషము.
రోసించు. అ. క్రి. రోషించు.
రోసుబడి. గ్రా. విణ. రోఁతగొట్టు.
రోహణము. సం. ఎక్కుట; ఒకకొండ.
రోహము. సం. ఎక్కుట; మొలక.
రోహి. సం.మఱ్ఱి†; ములుమోదుగ†; రావి†
రోహిణము. సం.మఱ్ఱి†; ములుమోదుగ†; చిప్పకపవు†.
రోహిణి. సం. ఒక నక్షత్రము; అంగిటి ముల్లు; ఆవు; తొమ్మిదేండ్లకన్య; బలరాముని తల్లి; కటుకరోహిణి†; తెల్ల చంద్ర†.
రోహిణీవల్లభుఁడు. సం. చంద్రుఁడు.
రోహితకము. సం. ములుమోదుగ†; కెంపు.
రోహితము. సం. కుంకుమము; నెత్తురు; ఎఱుపు; ఎఱ్ఱచేఁప; కేసరిమృగము; ములుమోదుగ†; చక్కఁగానున్న యింద్రధనుస్సు. విణ. ఎఱ్ఱనిది.
రోహితాశ్వుఁడు. సం. అగ్నిహోత్రుఁడు; హరిశ్చంద్రుని కొడుకు.
రోహిత్తు. సూర్యుఁడు; లేడి; ఒక లత
రోహిషము. సం. కొడగొట్టి; కామంచి†

## రౌ

రౌత. రాహుత్తుఁడు.?
రౌతు. గుఱ్ఱపు రవుతు.
రౌద్రము. సం. నవరసములలో నొకటి; ఒక సంవత్సరము; ఎండ; దినముయొక్క మొదటిభాగము. విణ. భయంకరము; తీక్ష్ణము.
రౌను. ఇం. ప్రయాణము. .
రౌప్యము. సం. రూ. రూప్యము.
రౌమకము. సం. సంభరిదేశమున రు యనెడి గనియందుఁ బుట్టిన ఉప్పు.
రౌరవము. సం. ఒక నరకము. విణ. భయంకరము.
రౌలు. రూ. రగులు.
రౌలుకోలు. రగులుకొను
రౌలుచు. ప్రే. రూ రగులుచు.
రౌహిణేయము. సం. దినము యొక్క తొమ్మిదవ భాగము; గరుడపచ్చ; ఆవుదూడ. విణ. ఆవునకు సంబంధించినది.
రౌహిణేయుఁడు. సం. బలరాముఁడు; బుధుఁడు
రౌహిషము. సం. కామంచి†; కొండగొట్టి

## ఱ

ఱంకాట. జారత్వము చేయుట.
ఱంకాడు. అ. క్రి. జారత్వముచేయు.
ఱంకియ. రంకె.
ఱంకు. జారత్వము.
ఱంకుఁబోతు. జారిణి; జారుఁడు.
ఱంకుటాలు. జారిణి.
ఱంకుతెవులు. సుఖరోగము.
ఱంకుమగఁడు. జారుఁడు.
ఱంకుఱాలు. ఱంకుటాలు, జారిణి.
ఱంకులరాట్నము ఉత్సవ కాలమునందు చేయుకటకపు బొమ్మలు ఎక్కి త్రిప్పించెడు చుట్టు తొట్లేర్పఱచిన వలయాకారపు యంత్రవిశేషము.
ఱంకులాఁడి. జారస్త్రీ.
ఱంకులాఁడు. జారుఁడు.
ఱంకువోవు. అ. క్రి. జారత్వము చేయు.
ఱంకె. వృషభధ్వని; ధ్వని; కేక.
ఱంకెత. విణ. జారిణి.
ఱంకెలిడుమెకము ఆఁబోతు.
ఱంతిలు(ల్లు). అ. క్రి. కలకలధ్వనిచేయు.
ఱంతు. ఉత్సవము; కలకలధ్వని; కేలిక.
ఱంతె. కలకలధ్వని.
ఱంపకాఁడు. క్రకచి, ఱంపముతో కఱలు తుండలగునాని కోయువాఁడు.
ఱంపము. క్రకచము, పలకలు తుండలగునవి కోసెడు సాధనము.
ఱంపియ. రంపిణి.
ఱంపిలు(ల్లు). అ. క్రి. వ్యాపించు; వర్ధిల్లు; విజృంభించు; అతిశయించు; వాపోవు.?
ఱంపు. ఉచ్చు; కలకలము; రాపిడి.
ఱంపె. చర్మకారుఁడు తోలు కోసెడు సాధనవిశేషము; తాటాకులు పట్టగించి కోసెడు సాధనవిశేషము.
ఱక్కు. గీటు; గీఱ. స. క్రి. గీఱు.
ఱట్టడి } నింద, దూఱు, అపకీర్తి.
ఱట్టు }
ఱప్ప. చిన్నఱాయి.
ఱయిక. రవిక.
ఱవ. వజ్రము;? చిట్టు.?
ఱవఱవ. కోపవికారము.
ఱవఱవలాడు. అ. క్రి. కోపవికారముచూపు
ఱవలి. ధ్వని; నిషాదాది సంగీతస్వరము.
ఱవిక. కంచెల, కంచుకము.
ఱవ్వ. నింద, అపవాదము. అపకీర్తి.
ఱవ్వమానిసి. నిందపడ్డ మానిసి.
ఱవ్వాడు. స. క్రి. నిందించు.

## ఱా

ఱా. ఱాయిశబ్దముయొక్క ఉత్తరరూపము; కలు, శిల. [ధూర్తురాలు.
ఱాఁగ. విణ. ఉద్ధతుఁడు; ధూర్తుఁడు;
ఱాఁగతుంగ. భద్రముస్తకము†.
ఱాకట్టు. రత్నస్థాపనము; ఱాతికట్టు.
ఱాచు. స. క్రి. రాపుడుచేయు; రుద్దు.
ఱాతిగుండె. కఠినహృదయము.
ఱాతినార ఓషధీవిశేషము.
ఱాతినేల. కుట్టిమము.
ఱాతిపాఁచి. ఓషధీవిశేషము.
ఱాతిపువ్వు. రాపువ్వు†.
ఱాతియులి. టంకము, కాసెయులి.
ఱాతివాలు. వజ్రాయుధము.
ఱాపు. అనుమర్దనము, రాయిడి.
ఱాపువ్వు. అశ్మపుష్పము†.
ఱాయి. శిల, రాయి.

## ఱి

ఱింగు. కొక్కుల గాలిచప్పుడు.
ఱికము. అప. భావార్థక ప్రత్యయ విశేషము. (పెద్దఱికము, కొన్నఱికము, చుట్టఱికము అని.) [బొబ్బలు.?
ఱిక్క. పశువులఁ దోలునప్పటిధ్వని. బొ.
ఱిక్కించు. స. క్రి. నిక్కించు.
ఱిచ్చని. శ్చేష్టత్వము.
ఱిచ్చవడు. అ. క్రి. చేష్టలుడుగు.
ఱిచ్చవాటు. చేష్టలుడుగుట.
ఱిప్ప. రూ. ఱివ్వ.
ఱిమ్ము. స. క్రి. చిమ్మనఁగ్రోవితో జలాదికముఁజిమ్ము. [ధ్వనుకరణము.
ఱివ్వు. పక్షి మొ॥ ఎగయుటయందగు ధ్వ

ఱివ్వన. ద్ర. అవ్య. క్రి. విశే. ఝడిత్యర్థకము, శీఘ్రముగా.

## ఱు

ఱు. అప. ఒకానొక బహువచన ప్రత్యయము (విలుకాఱు, వేఁటకాఱు అనునెడ.)
ఱువ్వ. స. క్రి. రూ. ఱువ్వు.
ఱువ్వు. ఱెక్కల గాలిచప్పుడు; కూలుట యందగు ధ్వన్యనుకరణము. స. క్రి. విసరి వేయు.
ఱువ్వఁబులుఁగు. ఖంజరీటము.

## ఱూ

ఱూవు. స. క్రి. ఱువ్వు.

## ఱె

ఱెక్క. పక్షము.
ఱెక్కచేవు. కొన్ని మూరలు గల ఱెక.
ఱెక్కపాయలు. ఒక ధాన్యవిశేషము.
ఱెక్కలతలుపు ద్వితయకవాటము.
ఱెప్ప. కనుఱెప్ప, పక్ష్మలము.
ఱెప్పపాటు. నిమిషము, ఱెప్పవాల్పుట.
ఱెప్పవేయనిమెచ్చుముూఁకకేళాకూళి. దేవగంగ.
ఱెబ్బ. చెట్టుకొమ్మ.?
ఱెల్లు. శరము, కాశతృణము.
ఱెల్లుమోలి. కుమారస్వామి, శరజన్ముఁడు. శరవణభవుఁడు. రూ. ఱెల్లుచూలి.
ఱెల్లుదీవి. కుశద్వీపము.

## ఱే

ఱేఁచే. వనశునకము, పులిని చంపెడి చిన్న కుక్కవంటి మృగవిశేషము.
ఱేఁడు రాజు, దొర; మగఁడు.
ఱేకు పుష్పదళము; తగడు; ఈఁక; అంచుకమ్ములులేనివస్త్రము; దుప్పటిలోపగము
ఱేకుమడఁచే. స. క్రి. అణఁగఁద్రొక్కు.
ఱేపు. ప్రాతఃకాలము; వెనుకటి రోజు; పరదినము.
ఱేయు. అ. క్రి. అతిశయించు; విజృంభించు.
ఱేల. అరగ్వధము†.

## ఱై

ఱైక. ఱవిక.

## ఱొ

ఱొచ్చె. తిరస్కారము; బురద; అపవాదము; సందడి.
ఱొడ్డ. విశే. ఎడమ. (ఱొడ్డచేయిఅని.)
ఱొడ్డు. విశే. అధికము.
ఱొప్పు. స. క్రి. తోలు;? కొట్టు.?
ఱొమ్ము. వక్షము.

## ఱో

ఱోలు. ఉలూఖలము, దంచుట రుబ్బుట మొదలగువానికి ఉపయోగించెడు సాధనము. అ. క్రి. అలయు, రోదనము చేయు.
ఱోలుమాను. ఉత్తరాని తిరిగెడు ఉతక.

## ల

ల. అప. ద్వితీయా బహువచనమందు వచ్చెడు ప్రత్యయము (వనములు, పొదలు అని); తృతీయాది బహువచనము పరమగుచుండఁగా వచ్చెడు ఆగమము. (రాముల చేత, దవికల కొఱకు, వనము లని అను నెడ.)
లంక. దీవి; తలవాకిటి ప్రక్కగది; కలాయము† సం. రావణుని పట్టణము; ఒకానొక రాక్షసి; గుడిసె పాటుకి.
లంకణము. లంఘనము; జ్వరాదులచేత నుండెడి యుపవాసము.
లంకపొలము. ఏరు విడిచిన పొలము.

లంకాధిపతి. సం. రావణాసురుఁడు.
లంకించు. అ.క్రి. తగులు. స క్రి. పెన చేయు; అవమానించు.
లంకింపు. చౌర్యము.
లంకిణి. ఒకవిధమైన బట్ట; ఒక రాక్షసి.
లంకియ. సంగము; తగులుపాటు; పెన.
లంకె. రూ. లంకియ; లంకెపలుపు.
లంకెపలుపు. (రెండు పశువుల మెడకు) లంకె వేసెడు పలుపు.
లంకెపాటు. తగులము.
లంకెపీఁట. (గొఱ్ఱె యొద్ద మెడకు) పెన వేసెడి ప్రాని పలక.
లంకె మానిసి. దాసుఁడు.
లంకెవెట్టు. స. క్రి. తగులువఱచు; పెన చేయు. [పి(యి)క.
లంకోపి(యి)క. సం.పిక్కి† రూ. లంకా
లంగ. లంఘనము, దాఁటు.
లంగగొను. స క్రి. లంఘించు; దాఁటు.
లంగము. సం. సంగము
లంగరు. నీను, ఓడలు నిలుచుటకై అడుగున దిగవేసెడు వాఁగేలువంటి యినుప సాధనము. [కేగ్పులచిన అన్న పత్రము.
లంగరుఖానా. హిం. పనిచేయలేని బీదల
లంగా. హిం. అంగదట్టము.
లంగుఁడు. సం. విటుఁడు.
లంగోటి. గ్రా.హిం. గోఁచి.
లంఘ సం. లంగ.
లంఘనము. సం. దాఁటు; దూఁకుడు; గుఱ్ఱపు దూఁకుడు; లంకణము.
లంఘి. సం విశే. అతిక్రమించునది.
లంఘించు. సం.అ.క్రి. దూఁకు. స. క్రి. దాఁటు.
లంచము. సం. లంచేము. ?
లంచెగొండి. విశే. లంచము తీయువాఁడు.
లంచేము. కార్యమును చక్కఁబెట్టుకొనుటకై యొకనికి రహస్యముగానిచ్చు పామ్ము, ఉత్కోచము.
లంజ. సం. వేశ్య, జారస్త్రీ. ?
లంజిక. సం. వేశ్య.
లంజియ. } లంజిక, వేశ్య
లంజె. }
లంజెకాఁడు. విటుఁడు.
లంజెత. వేశ్య.
లంజెబేడిస. మత్స్య విశేషము.
లంజెఱికము. లంజెతనము.
లంజెవవరము గొంతెమగోరు†.
లంటఁడు గ్రా. గుండువలెనుండువాఁడు.
లండి } విశే. కుత్సితుఁడు; కుత్సితురాలు.
లండీ }
లండు—(బోతు) }
లంద. విశే తుందిలుఁడు.
లంపట—ము. శ్రమము; ఆపద.
లంపటపడు. అ. క్రి. శ్రమపడు.
లంపటుఁడు. సం. విశే. అత్యాసక్తి గలవాఁడు, విషయాసక్తుఁడు.
లంపతు. దాసీపుత్రుఁడు;రాజసేవకుఁడు.
లంపాకము. సం. ఒక దేశము. విశే. ఆసక్తిగలది.
లంపు. దొంగమేఁత; వర్గము.?
లంపులమారి.విశే.దొంగమేఁతమేయునది.
లంబకర్ణము. సం. చెవులపిల్లి; మేకపోతు; ఏనుఁగు. [వ్రేలాడుహారముమొ
లంబనము. సం. వ్రేలుడు; బొడ్డువఱకు
లంబమానము. సం. విశే. వ్రేలాడునది.
లంబము. సం. క్షే! త్రాదులయందు వ్రేలాడెడి రేఖాసూత్రము. విశే. దీర్ఘము; వ్రేలాడునది.
లంబాడి. హిం. ఒకజాతిజనము.
లంబి. కుటుంబము.
లంబిక. సం. కొండనాలుక.
లంబికాయోగము. సం. కొండనాలుకతో నాలుకను చేర్చుట, ఒక యోగము.
లంబితము. సం. విశే. వ్రేలాడెడి హారము మొ.
లంబీ రూ లంబి.
లంబు. స్థౌల్యము; గొప్పతనము.
లంబుషము సం. ఏడుపేటల ముత్యాల హారము.? [హారవిశేషము.
లంబెన. గొంతుకయందు వ్రేలుచున్న
లంబోదరుఁడు సం. వినాయకుఁడు.
లంభనము. సం. తిట్టుట; దూషించుట; లాభము; ధ్వని;
లంభించు. సం. స.క్రి. తిట్టు; దూషించు.
లకుచము. సం. కమ్మరేఁగు, గజనిమ్మ†.

లకుముకి. చిట్టిభము, ఆకసమునందుండి ఱెక్కలార్చుచు పొంచుకొని నీటి లోపలనుండు మత్స్యమును పట్టుకొని పోయి తినెడు పక్షివిశేషము.
లకోటా. హిం. కవరు, ఉత్తరములోన నుంచు కాగితపు సంచి; ఉత్తరమును అతికించుట.
లకోరి. ఆయుధవిశేషము, క్రూరబాణము.
లకోరీ. ఒక పావురము; లకోరి.
లక్క. లాక్ష,ఒకానొకచెట్టుబంక;లక్ష.?
లక్కతెవులు. ఒకదినుసు చీడ.
లక్కనము. లక్షణము, ఆనవాలు; వ్యాకరణాదిశాస్త్రము.
లక్కనుఁడు. లక్ష్మణుఁడు.
లక్కపెట్టె.చిత్రపేటిక.రూ.లక్కపెట్టియ
లక్కబియ్యము లక్కపొడి, లాక్షాశకలములు.
లక్కాకు. ఆఁడువారు చుట్టికమ్మచెవి నుంచుకొనెడు లక్కపూసిన తాటాకు.
లక్కిమి. లక్ష్మి.
లక్కుమనుఁడు. లక్ష్మణుఁడు, లక్ష్మణస్వామి. రూ. లక్కుమనుఁడు.
లక్ష. సం. నూఱువేలు.
లక్షకము. సం. లక్షణచే అర్థమును(లక్ష్యార్థమును) బోధించు శబ్దము.
లక్షణ. సం. ఒకశబ్దవృత్తి; ఆఁడుబెగ్గురు.
లక్షణము. సం. చిహ్నము; గుఱుతు; చూపు; వ్యాకరణాది సూత్రము; పేరు; బెగ్గురు.
లక్షము. సం. గుఱి; నెపము.
లక్షించు. సం. స.క్రి. గుఱిచేయు; చూచు.
లక్ష్మణ. సం. ఆఁడుబెగ్గురు.
లక్ష్మణము. సం. గుఱుతు; పేరు.
లక్ష్మణుఁడు. సం.శ్రీరాముని తమ్ముఁడు. విణ. శ్రీమంతుఁడు. [మాళ్యము.
లక్ష్మము. సం. చిహ్నము, గుఱుతు;
లక్ష్మి. సం. విష్ణుపత్ని; సంపద; (వస్త్రభూషణాదులవలనఁ గలిగిన) శోభ; మెట్టతామర†; బుద్ధి†; వృద్ధి†; గొల్లజీడు†; క్రొంకణము†;పసుపు†,జమ్మి†.
లక్ష్మీపతి. సం. విష్ణువు; ప్రభువు.

లక్ష్మీవంతుఁడు. సం. విణ. భాగ్యవంతుఁడు; ఒప్పిదముగలవాఁడు.
లక్ష్మీశుఁడు. సం. విష్ణువు.
లక్ష్యము. సం. గుఱి; లక్షణచే తెలియఁదగిన యర్థము; చూడఁదగినది.
లగడ చిమిడినయన్నము.
లగనము. లగ్నము.
లగాము. హిం. కళ్లెము, ఖలీనము.
లగాయతు. హిం. మొదలు. [లవుడి.
లగుడము సం. దండము, కఱ్ఱసాఁగు,
లగుడు శ్యేనవిశేషము.
లగువు. లాఘవము, చులుకన; గంతు. విణ లఘువు, చులుక.
లగ్గ. ముట్టడించి కోటనుప్రాఁకుట.
లగ్గడింపు. కోటమీఁదనుండి శత్రువులపై దొర్లించెడి ఱాతిబండ.
లగ్గపట్టు. స. క్రి. ముట్టడించికోటనెక్కు.
లగ్గమగు. అ. క్రి. స్వాధీనమగు.
లగ్గము. లగ్నము.
లగ్గు. మేలు, శుభము; ఉత్తరక్రియ.
లగ్నకుఁడు. సం. పూఁటకాఁపు.
లగ్నము. సం. మేషాది రాశ్యుదయము; మదపుటేనుఁగు. విణ. తగులుకొన్నది; సిగ్గుఁబొందినది.
లఘిమ — ము. సం. చులుకఁదనము, చులుకన, తేలిక; ఒకవిభూతి, ఒకసిద్ధి.
లఘిష్ఠము. సం. విణ. మిక్కిలిచులుకనైనది;మిక్కిలితేలికయైనది. [వాఁడు.
లఘిష్ఠుఁడు. సం. విణ. మిక్కిలిచులుకని
లఘుకము. సం. లోఁటపోఁక†.?
లఘుద్రాక్ష. సం. కిసుమిసు†.
లఘులయము. సం. తెల్లవట్టివేరు†.
లఘువు. సం. వట్టివేరు†; పిక్క†; వల్ల అగలు†; గంతు.? క్రి. విణ. శీఘ్రము, వేగము. విణ. పడిగలది;చులుకనిది;చేవలేనిది; ఒప్పిదమైనది; హ్రస్వాక్షరము.
లఘ్వి. సం. ఒకబండి. విణ. చులుకనైనది. కుఱుచయైనది.
లచ్చి. లోకమాత, లక్ష్మీదేవి; సంపత్తి, సంపద. [త్రుఁడు.
లచ్చికొమరుఁడు. మన్మథుఁడు, శ్రీపు
లచ్చికోడలు. సరస్వతి.

లచ్చితండ్రి. క్షీరసముద్రరాజు.
లచ్చిదొరబూరగొమ్ము. శంఖము.
లచ్చినెచ్చెలి. పార్వతి.
లచ్చిమగఁడు విష్ణువు, లక్ష్మీపతి.
లచ్చియన్న. చందమామ, చంద్రుఁడు.
లచ్చిఱేనెడమకన్ను చంద్రుఁడు.
లచ్చివారము. బేస్తవారము, గురువారము.
లచ్చిసవతి భూదేవి.
లచ్చనము. లక్షణము, గుఱుతు; వ్యాకరణశాస్త్రము.
లచ్చనుఁడు. లక్ష్మణుఁడు.
లజ్జ. సం. సిగ్గు. [వాఁడు.
లజ్జాళువు. సం. విణ. సిగ్గరి, సిగ్గుపడు
లజ్జించు. సం. అ క్రి. సిగ్గుపడు.
లజ్జితము. సం. విణ. సిగ్గుపడినది.
లటపటంబులు బ. జగడములు.
లటపటలు బ. గప్పాలుకొట్టుట.
లటక్కు. మ్రింగుట మొదలగువానియందగుధ్వన్యనుకరణము.
లటహము. సం. వాద్యవిశేషము.
లటుక్కు. రూ. లటక్కు.
లట్టము. సం కప్పెర.?
లట్టు. పడియ; గాఁడి.
లట్టువ. చిటిక.
లట్వ. సం. ఒకవాద్యము; ఊరఁబిచ్చుక; భ్రమరకము, బొంగరము ?
లట్వము. సం. గుఱ్ఱము; ఒకజాతి; ఒకరాగము; లావుకపిట్ట; లడ్డు ?
లడాయి. హిం. యుద్ధము, జగడము.
లడి. నిడువుగా చుట్టిన సరిగ మొదలగువానిచుట్ట.
లడ్డిగ—ము. ప్రయాణము పోవునప్పుడు నెయ్యినూనె మొ|| పోసికొనిపోయెడు చిన్నమూతికల పాత్రవిశేషము.
లడ్డు లడ్డుకము, మిఠాయిఉండ, భక్ష్యవిశేషము.
లడ్డుకము. సం. లడ్డు.
లడ్డువము. లడ్డు.
లత సం తీఁగె; ఎక్కుడుదీఁగ; గరిక †; పూలగురివెంద †; ముత్యాలహారపు పేట?; కొమ్మ; పిక్క †; ప్రేంకణము †; చీమ?; సాలెపురుగు?; కస్తూరిలత.

లతకూన. మి. లేఁతతీఁగవంటి స్త్రీ.
లతాంతము. సం. పుష్పము.
లతాంతాయుధుఁడు | సం. పుష్పబాణుఁడు
లతాంతాస్త్రుఁడు | మన్మథుఁడు.
లతాడోల. సం. తీఁగెయుయ్యాల.
లతాప్రతానని. సం. ఒకటితో నొకటి పెనఁగొన్న తీఁగలు మొ.
లతార్కము. సం. పచ్చనీరుల్లి†.
లతిక. సం. తీఁగె; హార విశేషము. ?
లత్త. దెబ్బ; అపద. సం. ఒక యోగము.
లత్తిక. ఒక దినుసు గచ్చకాయ. సం. ఉడుము.
లత్తిచేఁప. మత్స్యవిశేషము.
లత్తుక అలక్తకము, లాక్షారసము,
లత్తుకబొత్తులు. బ. ధాన్య విశేషము.
లద్ది. ఏనుఁగుగుఱ్ఱము మొదలగువానిమలము
లద్దిపిప్పి. ఒక దినుసు చీడపురుగు,
లద్దిపురుగు. మగ్గిన మ్రాను మొదలగువానియందు కలిగెడు తెల్లని క్రిమి విశేషము.
లద్దియ. నేయువాఁడు వస్త్రపు చివరకు విడిచెడు కచ్చు.
లద్దె. లద్దియ; అశ్వాదుల పేఁడ.
లపక విత్తను.
లపనము. సం. పలుకు; ముఖము; కంఠధ్వని. [బడినది.
లపితము. సం. మాట. విణ. మాటలాడఁ
లపేటా. చుంగు విడిచికట్టిన నెత్తిరుమాలు
లప్ప విణ. రాశి; ప్రాణి విశేషము.
లప్పము మ్రానిపెట్టె మొదలగువాని సందుగొందులకు మెత్తెడు ఒక దినుసు సున్నపు ముద్ద. [వారు.
లప్పీలు. హిం. ఉరకలలో ఒక జాతి
లబ్ధము. సం. లాభము; భాగహారము చేయఁగా నేర్పడుసంఖ్య. విణ. పొందఁబడినది. [తుఁడు.
లబ్ధవర్ణుఁడు. సం. విద్వాంసుఁడు, పండి
లబ్ధి. సం. ప్రాప్తి; లాభము; కలిమి.
లభించు. సం. అ క్రి. ప్రాప్తించు.
లభ్యము. సం విణ. లభింపఁదగినది, పొందఁదగ్గది; యుక్తము; లాభము.

లమ. లతికా విశేషము. [మాట.
లమిడి. హిం. బాంది స్త్రీ, ఒక తిట్టు
లయ. మోసము; సం. తౌర్యత్రిక సామ్య
[?]ము; తాళముయొక్క కాలము?
లయకాఁడు. గాయకుఁడు.
లయకారి. వంచకుఁడు.
లయము. సం. నీటి వట్టివేరు; నాశము; ఏకీభావము. [మగు.
లయించు. సం. అ. క్రి. నశించు; సక్త
లయ్య. వేశ్య.
లరయిడి. మగగుతి ?
లలంతిక. సం. కంఠాభరణము; బొడ్డు వఱకు వ్రేలాడు హారము మొ.
లలన. సం. విలాసవతి యగు స్త్రీ; స్త్రీ; నాలుక.
లలాట పట్టిక. సం. విశాలమైన నొసలు.
లలాటము. సం. నుదురు, నొసలు. [మొ.
లలాటిక. సం. పాపటబొట్టు, బాసికము
లలామకము. సం. నొసట వ్రేలాడెడి మాల; శిరమున కట్టిన దండ; బాసికము.
లలామము. సం. గుఱుతు; టెక్కెము; తోఁడవు; నొసట నుంచుకొనెడు బొట్టు; గుఱ్ఱము నొసటి చుక్క; తోఁక; కొమ్ము; ప్రభావము; గుఱ్ఱము; (ఉత్తర పదమైనచో) శ్రేష్ఠము, ప్రధానము.
లలాముఁడు. సం. విణ. ప్రధానమైన వాఁడు, శ్రేష్ఠుఁడు.
లలి. క్రమము; ప్రేమ; వికాసము; ఉత్సాహము; విలాసము; అత్యంతము?
లలిత. సం. దుర్గ.
లలితము. సం. సుకుమారత్వముచేత నగు అంగ విన్యాసరూపమైన స్త్రీలయొక్క శృంగార చేష్టా విశేషము. విణ. ఈప్సితము; మధురము; సుందరము; మృదువైనది.
లవంగపుఁజెట్టు. వరాంగకము †.
లవంగము. సం. దేవకుసుమము, లవంగపు మొగ్గ, కరాంపువు.
లవణము. సం. ఉప్పు; (త్రిలవణము—సైంధవము, బిడము, రుచకము.) ఉప్పన; ఉప్పునీటి సముద్రము; విణ. ఉప్పనిది.
లవణాకరము. సం. ఉప్పు సముద్రము; ఉప్పళము.
లవణి. బిగువు.
లవణుఁడు సం. ఒక అసురుఁడు.
లవణోదధి. } ఉప్పునీటి సముద్రము.
లవణోదము. }
లవనము సం. (పైరు మొదలగువాని) కోఁత; కోయుట. [ద్రవ్యము.
లవనను. ఇం. జీవనార్థమయి యిచ్చు
లవము. సం కొంచెము; సూక్ష్మకాలము; చేటు; కోఁత, కోయుట.
లవలవ. విణ. భేదిల్లినది. [వృక్షము.
లవలి. సం. కోమల వల్కల, ఒక ఫల
లవాజుమా. గ్రామసేవకుల జీతములకై తీసికొనఁబడు కొద్ది పన్ను.
లవించు. సం. స. క్రి. కోయు.
లవిటి. టెక్క మొదలు; తోఁక; చెవిటి;? అశ్వపుచ్ఛము.?
లవిత్రము. సం. కొడవలి.
లవుఁడు. సం. శ్రీరాముని కొడుకు.
లవుటి. పక్షిపుచ్ఛము.?
లవుడి. పరిఘము. రూ. లవుణి.
లశునపటుత్వము. సం. ఒక మణిదోషము,
లశునము. సం. వెల్లుల్లి †; కెంపునందలి దోషవిశేషము.?
లష్కరు. హిం. లస్కరు.
లసుకు. స. క్రి. నాశముచేయు.
లస్కరు. దండు, సైన్యము.
లస్తకము. సం. పిడికట్టు; వింటినడిమిపిడి
లహరి. పెద్దఅల; ప్రవాహము.?

## లా

లాంగలము. సం. నాఁగలి; తాడు †, ఒక పువ్వు; గృహదారు విశేషము; మగగుతి.
లాంగలి. సం. బలరాముఁడు; తరిగొఱ్ఱి †; (రూ. లాంగలికి.) నీరు పిప్పలి †; టెంకాయ †; పాము.
లాంగూలము. సం. తోఁక; మగగుతి; అభినయహస్త విశేషము.
లాంఛనము. సం. గుఱుతు; పేరు.
లాంతరు. ఇం. దీపముపెట్టుటకై అద్దములతో చేసినది.

లాంపట్యము. సం. లంపటభావము.
లాఁక. పక్షియీఁక.
లాఁకకట్టు. విరిచికట్టిన పెదచేతుల కట్టు.
లాఁగ. బిలము.
లాఁగడాఁగుడు. సర్పము, బిలేశయము.
లాఁగరి. చెవి.
లాఁగించు. అ. క్రి. లంఘించు.
లాఁగు. లంఘనము; చల్లాడము; మల్లబంధ విశేషము. బ. మల్లవిద్యాభేదము; వేశ్యా కన్యలు చేయు లగువులు.? [పొంచు.
లాఁచు. అ. క్రి. కవియు; కాంక్షించు;
లాఁత. లాయుట.
లాఁతసేయు. అ. క్రి. లాయు.
లాఁతి. వ. అన్యము, పరాయి.
లాఁతివాఁడు. అన్యుఁడు.
లాఁతు. విణ. అధికము.
లాఁపరా. జలద్వార ముఖమున తృణాదికము చొరకుండ నమర్చియుండెడు గండ్లజాయి.
లాఁపు. లాఁచుట.
లాకకట్టు. లాకలతోడ చుట్టియుంచిన పని ముగియని పడుగు. రూ. లాకకట్టు.
లాకలు. బ. పాలెవాఁడు పడుగునందక్కడక్కడ చొప్పించెడు వెదురు బద్దలు.
లాకు. ఇం. నీటికాలువల నీటికి తాళము వలెనుండు యంత్రము.
లాక్ష. సం. లక్క; లక్ష.?
లాక్షణికుఁడు. సం. విణ. లక్షణజ్ఞుఁడు.
లాక్షాప్రసాదనము. సం. ఎఱ్ఱలొద్దుగు.
లాగము, లాఘవము.
లాగి. విణ. లఘువు, సులభము.
లాగించు. స. క్రి. కొనిపోవు.
లాగు. సమ్మతి; విధము, ఆకర్షణము. స. క్రి. ఆకర్షించు ఈడ్చు.
లాగుకొను. స క్రి. అపహరించుకొను.
లాగులాడు. అ. క్రి. పెనఁగులాడు.
లాఘవము. సం. లఘుత్వము; ఆరోగ్యము.
లాచారు హిం. విణ. నిరాధారముగానుండు
లాచి. గుఱ్ఱముమీఁదను గాడిదమీఁదను వేసెడు గోనె; చిన్నబండిమీఁద తెచ్చు భారము. రూ. లాచీ.
లాచు. అ. క్రి. ఒరయు, రాచు.
లాజము. సం. వట్టివేరు; నానబియ్యము.
లాజలు. సం. బ. పేలాలు; అక్షతలు.
లాటదేశము. సం. 56 దేశములలోనొకటి.
లాటరీ. ఇం. చీట్లు వేసి వస్తువులనమ్మట.
లాటి. పక్షివిశేషము.
లాటీ. దుడ్డుకఱ్ఱ, లవుడి.
లాటు. ఇం. ఏలములో నొకపద్దు.
లాడము. గుఱ్ఱపుగొరిజలకు కొట్టెడి యినుప తగటిబిల్ల.
లాడి. పెద్దపుండు; పుండు పక్వమైనపుడు దానినుండి కారెడుచీము; లవుడి; బలి ?
లాడియ. లాడె.
లాడువాఁడు అందగాఁడు.?
లాడె. బరువుమోసెడి యెద్దు వీఁపున బరువెక్కించుట. రూ. లాడియ.
లాతము. యోగదండము; యతులు ధరించు దండము. రూ. లాతాము.
లాదు హిం. కట్టడములలో వంపులు కట్టునపుడు వాని కాధారముగా కట్టు కట్టడము.
లాబము. వా. లాభము.
లాభము. సం. క్రయవిక్రయముల వలన వచ్చిన విశేష ధనము; వడ్డి; ప్రాప్తి, దొరకుట. [వేరు.
లామజ్జకము. సం. నీటివట్టివేరు, తెల్లవట్టి
లాయఖు. హిం. విణ. తగిన.
లాయము. అశ్వశాల.
లాయరు ఇం. న్యాయవాది.
లాయిలాపా. హిం. శ్రమ. [డాయు.?
లాయు. అ. క్రి. ఉద్రేకించు, విజృంభించు;
లాల. సం. చొంగ, చొల్లు.
లాలనము. సం. లాలించుట, బుజ్జగము.
లాలము. ఉల్లారు క్రింది జాలరు.
లాలస. సం. అధికేచ్ఛ; ఔత్సుక్యము; యాచన. విణ. ఆసక్తురాలు.
లాలసరి. గుఱ్ఱపు పల్లముమీఁది యుల్లారు క్రింద వ్రేలెడు జల్లులదండ.
లాలసుఁడు. సం. విణ. విషయముల యందు ఆసక్తుఁడు.
లాలాటికము. సం. విణ. లలాటసంబంధమైన చేరుచుక్క బొట్టుమొ.

లాలాటికుఁడు. సం. విణ. ప్రభువుయొక్క మొగముఁజూచుచుండువాఁడు, పనులఁ జేయు నేర్పు లేని సేవకుఁడు.
లాలి. ఉయ్యెల; డోలిక నూచునప్పుడు పాడెడి పాట.
లాలించు. సం. స. క్రి. లాలనముచేయు, బుజ్జగించు.
లాలిత్యము. సం. లలితభావము.
లాలు. విణ. ఎఱుపు.
లాలుకుంచెము. ఎఱ్ఱనికుచ్చులు; గంగిరెద్దు వాండ్రు పట్టుకొను పవరపు కుచ్చులు.
లాలూచి. హిం. ఆశ్యాశ; నైచ్యము.
లావకము. సం. లావుకపిట్ట.
లావణము. కొలంవునకు క్రొత్తగావచ్చిన కొలంవుడుకానిని పట్టికయందు వ్రాసికొనుట. [ముందుగానిచ్చెదుధనము.
లావణి. పనులుమేసెడు బీటినేలకై
లావణ్యము. సం. నీడ ప్రతిబింబించెడి శరీరకాంతివిశేషము; ఉప్పన;రూపము, సౌందర్యము.
లావము. సం. లావుకపిట్ట; కోయుట.
లావరి. విణ. స్థూలాంగుఁడు; స్థూలాంగి.
లావఱు. అ. క్రి. బలహీనమగు.
లావాదేవి. హిం. ఇచ్చిపుచ్చుకొను సంబంధము.
లావిల. పక్షివిశేషము.
లావు. ఎక్కువ మొదలు; బలము; సామర్థ్యము; ఆధిక్యము; అతిశయము; స్థౌల్యము; విణ. అశక్యము.
లావుక. లావకము, ఒక పక్షి.
లాసకము. సం. నెమిలి
లాసకుఁడు. సం. నర్తకుఁడు, ఆటకాఁడు
లాసము. సం. ఆట; నృత్యము; స్త్రీ నాట్యము.
లాసిక. సం. ఆటకత్తె, నర్తకి.
లాస్ఫోటని. సం. పిడి సాన.
లాస్యము. సం. స్త్రీల నృత్యము; తౌర్యత్రికము.
లాహిరి. మైకము. రూ. లాహిరీ.
లాహిరిమోదము. చిలుము, గంజాయి గొట్టము.
లాళము. రూ. లాడము.

## లి

లింగఁడు. శివుఁడు; జంగమయ్య.
లింగకట్టుమాత్ర. మి. గ్రా. లింగాకారముగా చేసిన రసవస్తువుల గుళిక.
లింగకాయ. మి. గ్రా. లింగధారులు లింగము నుంచి కట్టుకొనెడు వెండి బంగారములతో చేసిన పజ్జకాయ.
లింగదొండ. మి.గ్రా. లింగాకారపు ఒక దినుసు దొండ †
లింగపొట్ల. మి.గ్రా. ఒక దినుసు పొట్ల†.
లింగబలిజెలు. మి. గ్రా. లింగధారులయిన బలిజెవారు.
లింగము.సం.శివమూర్తివిశేషము;గుఱుతు; మగగుఱి; అనుమానము; ప్రధానము, ప్రకృతి; మహదాదిస్థూలాంతము; వ్యాప్యము; సూక్ష్మశరీరము; వేషము.
లింగరాజు. మి. కూఁకటిమూఁగ.
లింగవృత్తి. సం. కాఁటదమ్మఁడు, వేషధారి.
లింగశరీరము. సం. సూక్ష్మదేహము.
లింగి. వ్యాపకము;బ్రహ్మచారి యతి మొ॥; ఆత్మ; వేషధారి.
లింగిని. సం. లింగదొండ†.
లింపాకుఁడు. సం. మూర్ఖుఁడు.?
లికుచము. సం. రూ. లకుచము.
లిక్కి. కు లవిత్రము. గడ్డి మొ॥ కోసెడు చిన్న కొడవలి.
లిక్ష. సం. తలవెండ్రుకలయందు పుట్టెడి ఈరు, ఈపి; ఎనిమిది త్రసరేణువుల పరిమాణము.
లిఖించు. సం. స. క్రి. వ్రాయు.
లిఖితము. సం. లిపి, వ్రాఁత, వ్రాయి. విణ. వ్రాయఁబడినది.
లిఖితవ్యము. సం. విణ. వ్రాయఁదగినది.
లిఖితుఁడు. సం. వ్రాఁతసాక్షి, పత్రము వ్రాసికొను వానిచే రప్పింపఁబడిన పత్రమందు సంతకముచేసిన సాక్షి; ఒకముని.
లిఖియించు. సం. స. క్రి. వ్రాయు.
లిగాడు. గ్రా. బీద.

లిగువు. సం. మృగము; మూర్ఖుఁడు; మనస్సు; భూతలము.
లిద్ది. దంచి మిక్కిలి లోఁతుపడిన ప్రాని తోటికిఁగొట్టెడు గూటము; పడిసెము చేత ఊపిరి రాక ముక్కుడఁచుకొనుట.
లిపి. సం. వ్రాయి, వ్రాఁత, అక్షర విన్యాసము; లిఖితాక్షరము.
లిపిక(కా)రుఁడు } సం. లేఖరి, వ్రాయస
లిపీక(కా)రుఁడు } కాఁడు.
లిప్తకము. సం. విషముపూసిన బాణము.
లిప్తము. సం. విణ. పూయఁబడినది; భుజింపఁబడినది; లిప్తకము.
లిప్స. సం. కోరిక, ఇచ్ఛ.
లిబి. లిపి.
లిబ్బి. ధనము; రాశి; నిధి.
లిబ్బిదొర. ధనాధిపుఁడు, కుబేరుఁడు.
లిబ్బివడఁతి. లక్ష్మీదేవి.
లిబ్బిరాయఁడు } ధనాధిపతి, కుబేరుఁడు.
లిబ్బులదొర } రూ. లిబ్బులమేటి.
లిభి. సం. లిపి.?
లిమ్మ. మాంసాదులమీఁద మూసురుకొను ఈఁగలను తోలెడు రెమ్మ.
లియ్యము. విణ. లయించినది.
లివ. లాఘవము. [ధ్వన్యనుకరణము.
లివలివ. దంతములు కదలుటయందగు
లీక్ష. సం. లిక్ష.

## లీ

లీఢము. సం. విణ. ఆస్వాదింపఁబడినది.
లీనము. సం. విణ. లయించినది; కరఁగినది; మఱుఁగుపడినది.
లీల. విధము. సం. క్రీడ; విలాసము; శృంగారచేష్ట; ప్రేమాధిక్యమున వేష భాషాదులచేత ప్రియుని అనుకరించు నట్టిస్త్రీశృంగారచేష్టావిశేషము; క్రియ.
లీస్టు. ఇం. పట్టీ, జాబితా.

## లు

లు. అప. ప్రథమా బహువచన ప్రత్యయము. (రాములు, వారులు, ధనములు అని.)

లుంగ. వస్త్రభారము.
లుంగము సం. మాదీఫలము†.
లుంగి. ఉల్లాయ కుప్పసములు చేర్చికుట్టిన పావడ. [రించువాఁడు.
లుంటాకుఁడు. సం. దొంగ. విణ. అపహ
లుంఠనము. సం. గుఱ్ఱముపొర్లాడుట; భూమిమీఁది పొర్లిక; దోపిడి.
లుకలుక పరుగెత్తుటయందును పురుగులు తొలుచుటయందును అగుధ్వన్యనుకరణము.
లుకలుకలాడు. అ. క్రి. తరఁబడు.
లుక్కు. సం. లోపము; కోఁత.
లుగచెడు అ క్రి. బాగుతప్పు.
లుగ్గాను. హిం. నష్టము.
లుచ్చా. హిం. నీచుఁడు
లుఠనము. సం. భూమిమీఁది పొర్లిక; భూమిమీఁది గుఱ్ఱపుపొర్లిక.
లుఠితము. సం. విణ. భూమిమీఁద పొర్లాడినది. (గుఱ్ఱము.) [గంట.
లుడుగు. ఎద్దుమెడనుకట్టు నొకవిధమైన
లుప్తము. సం. దొంగసొమ్ము, దొంగిలించిన సొత్తు. విణ. లోపించినది; కోయఁబడినది.
లుబ్ధకుఁడు } సం. బోయవాఁడు. విణ.
లుబ్ధుఁడు } లోభి, పిసినివాఁడు; ఆసగలవాఁడు.
లులాయము. సం. దున్నపోతు.
లులాయి. సం. గేద.
లులి. తక్కువ. [లింపఁబడినది.
లులితము. సం. విణ. చలించినది; కద
లులివడు. అ క్రి. హీనమగు.
లుల్లిగాఁడు. విణ. కీడ్పడినవాఁడు; అధముఁడు.

## లూ

లూటి } కొల్ల; ఉపద్రవము; దాడయం
లూటీ } దలి వ్రణము; వ్రణరంధ్రము.
లూడుపులు. బ. అప. పాదరక్షలు.
లూత. సం. సాలెపురుగు; అఁడుచీమ; మర్మవ్రణము.
నము. సం. విణ. కోయ్యఁబడ్డది.

లూమము. సం. తోఁక.
లూలామాలము. వంచన, మోసము.
లూలి. గ్రా. కుట్టని.

## లె

లెంక. భటుఁడు; సేవకుఁడు.
లెంట. అప్ర. పటికము.
లెంప. చెంప, ప్రక్క.
లెంపకాయ. చెంపకాయ.
లెంబి. రూ. లంబి.
లెక్క. పరవా, లక్ష్యము; సఖ్య.
లెక్కగొను. స క్రి. లెక్కచేయు, లక్ష్యముచేయు. [ఎన్నికచేయు.
లెక్కపెట్టు. స. క్రి. లక్ష్యముచేయు;
లెక్కవాఁడు కరణము.
లెక్కసేయు } స. క్రి. లెక్కపెట్టు.
లెక్కించే }
లెక్చరరు. ఇం. ఉపన్యాసకుఁడు.
లెక్చరు. ఇం. ఉపన్యాసము. [పెం.
లెప్పము. గతి; లక్ష్యము, సున్న పుగచ్చు
లెస్స. శుభము, క్షేమము. విణ. క్షేమయుక్తము; యోగ్యము; శ్రేష్ఠము; బాగు, అంగీకారార్థకము.
లెస్సవాఁడు. విణ. యోగ్యుఁడు.

## లే

లే. విణ. లేఁత శబ్దముయొక్క లుప్తరూపము. అవ్య. నిశ్చయార్థకము (ఓలే, దానికంటె ఇది విశేషములే యని.)
లేఁక. లెంక.
లేఁగ. తర్ణకము, క్రొత్తగాఁగలిగిన దూడ; మేతపట్టని దూడ; దూడ, వత్సము.
లేఁగటియావు. ధేనువు, లేఁగటిదూడ గలయావు.
లేఁగప్పు. లేఁతకప్పు.
లేఁగరువలి. మందమారుతము,
లేఁగనవు. బాలతృణము.
లేఁగొడుకు. కడగొట్టు బిడ్డఁడు.
లేఁగొన. చిగురుకొమ్మ.
లేఁగొమ్మ. లేఁగొన.
లేఁగొను. సెన్నడుము.
లేఁజందురుఁడు బాలచంద్రుఁడు.
లేఁజిగురు. క్రొంజిగురు.
లేఁజీకటి. మందాంధకారము.
లేఁజెక్కులు. బ. పాలబుగ్గలు.
లేఁజెమట. చిరుచెమట.
లేఁదెప్పుడు. అవ్యక్తధ్వని.
లేఁజొఁవు. పండని దోసకుల జత
లేఁజొన చిన్నది, సుకుమారి,
లేఁజోలు. పసిబిడ్డ. [రము.
లేఁత. విణ. తరుణము; మృదువు; సుకుమా
లేతమొగ్గ క్షారకము.
లేఁతయెఱుపు అరుణవర్ణము.
లేఁతాము. నవదళము?
లేఁదగిరిన. తగిరిప మొలక†.
లేఁదడి. విణ. ఇంచుక తడిసినది.
లేఁదరఁగ. చిన్నయల.
లేఁదాఁకు. తాఁకు.
లే దూఁడు బాలమృణాలము.
లేఁదెర. పండని తెర.
లేఁదేఁటి. చిన్న తుమ్మెద.
లేఁబగలు. ప్రాహ్ణము.
లేఁబట్టి పసిబిడ్డ
లేఁబాఁపఁడు. అడ్డపట్టు పాఁప, శిశువు
లేఁబాయము లేఁ ప్రాయము.
లేఁబెయ్య. లేఁతదూడ.
లేఁబొద. చిన్నపొద.
లేఁబొన్న. పొన్న మొలక.†
లేఁబొర. సన్నపొర.
లేఁబోక. మందగమనము.
లేఁప్రొద్దు. అపరాహ్ణము.
లేక. లేఖ, జాబు; ఎడము లేక మిక్కిలి చేరికయగు వృక్షాదుల వరుస; సమూహము.
లేకరి. లేఖకుఁడు. [యోజకుఁడు.
లేకి రాలిన ధాన్యపు గింజలు. విణ. అప్ర
లేకి బతుకు ఉంఛవృత్తి, లేకిగింజ లేరుకొని బ్రతికెడు బ్రతుకు
లేకివాఁడు విణ. లేకిగింజ లేరుకొని బ్రతికెడువాఁడు; అప్రయోజకుఁడు.
లేకుండు. అ. క్రి. లేకపోవు; శూన్యమగు.
లేఖ. సం. ఎడము లేక మిక్కిలి చేరిక

యగు వృక్షాదుల పంక్తి; లిపి; జాబు; ఇచ్చిపుచ్చుకోలు పత్రము.
లేఖకుఁడు. సం. లేఖరి; వ్రాయసకాఁడు; కరణము. [బుజపత్తిరి †.
లేఖనము. సం. వ్రాఁత, వ్రాయి; వాంతి;
లేఖని. సం. వ్రాసెడు కలము.రూ లేఖిని.
లేఖనికుఁడు. సం. జాబులు కొనిపోయి యిచ్చువాఁడు; తన గుఱుతిడి యొకరిచే వ్రాయించువాఁడు.
లేఖనీయము. సం విణ. వ్రాయఁదగినది.
లేఖర్షభుఁడు. సం, దేవేంద్రుఁడు
లేఖహారకుఁడు. సం. జాబులు తీసికొని పోయియిచ్చువాఁడు.
లేఖితము. సం. విణ. లిఖితము.
లేఖుఁడు. సం. దేవత.
లేఖ్యము. సం. వ్యవహార విషయమైన వ్రాఁత. విణ. వ్రాయఁదగినది.
లేగాడ్పు. మందమారుతము.
లేచు. అ. క్రి. ఉత్థితమగు; మేలుకొను; పొటమరించు.
లేచివరాలు. ఈడువచ్చిన స్త్రీ.
లేజోటి. చిన్నది, స్త్రీ.
లేట. కొమ్మ, శాఖ.
లేటమొగము. పెడమొగము.
లేటమొగమువడు. అ.క్రి. విముఖమగు
లేటి. జింక; ఆడుజింక; మగజింక.
లేటిమ్రోగలమేటి. మృగాంకుఁడు, చంద్రుఁడు. [వెనుకటిది.
లేటు. ఇం. ఆలస్యము. విణ పూర్వపుది;
లేడి. లేటి, కురంగము. బ. లేళ్లు.
లేడికంటి. మృగాక్షి, లేడి కన్నులవంటి కన్నులుగల స్త్రీ.
లేదు. నఞర్థకము; ఎలుఁగుబంటి.
లేదుబంతి(టి). బొంకు.
లేనగవు. స్మితము, చిఱునగవు.
లేనడుము. కృశోదరము. [దము.
లేనిమాట. అభ్యాఖ్యానము, అబద్ధపు జగ
లేనెల బాలచంద్రుఁడు [పూయువాఁడు.
లేపకుఁడు సం.సున్నము మొదలగువానిని
లేపనము. సం. అలుకుట; పూయుట; పూఁత; భోజనము.?

లేపము. సం. పూఁత; భోజనము; సున్నము మొ. [ప్రే. లేవఁజేయు.
లేపు.పడకమీఁద పఱచెడు పఱుపు;జాలు.
లేప్యము. సం.పూఁత.విణ.పూయఁదగినది.
లేబరము. విణ. శూన్యము.
లేబిత్తరి చిన్నది, స్త్రీ.
లేబుడుత. పసిబిడ్డ.
లేమ. రామ, స్త్రీ. విణ. లేఁత.
లేమరి. ఉన్మాథుఁడు.
లేమావి. లేఁతమామిడి చిగురు.
లేమావిలాయపు తేజిరవుతు. శుక వాహనుఁడు, మన్మథుఁడు.
లేమి కలుగమి; ఉండమి; దారిద్ర్యము.
లేమిడి. దారిద్ర్యము.
లేమోక. లేఁతమొలక.
లేయనఁటి. లేఁతయరటి.
లేలిహానము. సం. పాము. విణ మాటిమాటికి లేహనము చేయునది.
లేలేదు. నఞర్థకము.
లేవ. గుజ్జుపు తలాటము; కుథము.
లేవఁజాలనివాఁడు. ఖంజుఁడు, కుంటి.
లేవడి. లేమి; దారిద్ర్యము. విణ.దరిద్రము.
లేవుడి. హిం. దొంగను కట్టి వీథివీథికి త్రిప్పుట;అవమానపఱచుట. [కొంచెము.
లేశము. సం. కొంచెపుఁదనము. విణ.
లేసు విణ. చులకన; సులభము.
లేహనము. సం. నాకుట.
లేహము. సం. భోజనము; నాకుట.
లేహ్యము. సం. నాకి భుజింపఁదగినమందు; నాకి భుజింపఁదగిన వ్యంజనవిశేషము; అమృతము. విణ. నాకఁదగినది.

## లై

లైను. ఇం. వరుస.
లైసెన్సు ఇం. సెలవు చీటి.

## లొ

లొంక. కోన. [పీయు.
లొంగు. అ క్రి. లోఁబడువగు; తగ్గు; వెను
లొండు. జలాశయవిశేషము.

లొంప. కొంప, అల్పగృహము.
లొంపు. ఒకతెగ.
లొగ్గడి. క్షోభము, కలగుండు.
లొగ్గడిం(జేయు. అ. క్రి లోఁబడునట్లు చేయు; కలగుండు పడఁజేయు.
లొగ్గడిల్లు. అ. క్రి. క్షోభించు.
లొచ్చు } తక్కువ. విణ. న్యూనము.
లొజ్జు }
లొట. విణ. అణఁగినది.
లొటకజిట్ట. లొట్టకన్ను జిట్ట.
లొటలొట. పోవుటయందగు ధ్వన్యనుకరణము. [ధ్వనించు.
లొటలొటమను. అ. క్రి. లొటలొటయని
లొటారము. బిలము, బొక్క; రంధ్రము; సుషిరము; శూన్యము; కుండపెంకులధ్వని.
లొటిపిట. ఒంటె.
లొటిపిట్ట. ఒంటె.
లొట్ట. మగగుజి; రుచిగల పదార్థములను భుజించునపుడు నాలుకను అంగిటఁజేర్చి పుట్టించెడు ధ్వని; పల్లము, గుంట. విణ అణఁగినది.
లొట్టకంటివాఁడు. క్లిన్నాక్షుఁడు.
లొట్టకన్ను. దించుకొనిపోయిన కన్ను.
లొట్టకన్నుజిట్ట. పక్షివిశేషము.
లొట్టకాయ. మగగుజి.
లొట్టపోవు. అ. క్రి. అణఁగు.
లొట్టవేయు అ.క్రి. రుచిగలపదార్థములను భుజించునప్పుడు నాలుకను అంగిటఁజేర్చి ధ్వనిపుట్టించు; అబబముచేయు.
లొట్టి. కల్లుదించెడు కుండ.
లొట్టిపిట(ట్ట) ఒంటె.
లొట్టిముచ్చు. విణ. త్రాగుఁబోతు.
లొట్టియ. ఒంటె.
లొట్టె ఒంటె, ఉష్ట్రము.
లొట్టెనుఁగు. ఒంటె; మహోష్ట్రము.
లొడపెట్టు స. క్రి. ద్రవద్రవ్యమును చేర్చి కలపెట్టు [కరణము. విణ. వదులు.
లొడలొడ. నీళ్ళుటయందగు ధ్వన్యను
లొడితె } ప్రాదేశము.
లొడితెలి }
లొడితెడు. విణ. ప్రాదేశమాత్రము.
లొడుకు. విణ. పనికిమాలినది.
లొడుగు. ఆవుమెడను కట్టెడు ఘంటా విశేషము.
లొడ్డ. ఎదము.
లొడ్డు. విణ. అధికము.
లొత్త. పల్లము.
లొద్ద రాశి.
లొద్ది. లోయ.
లొద్దుగు. లోధ్రము, గాలవము†.
లొబ్బెన. కంఠహార విశేషము.
లొల్ల. దున్నినచేల మిట్టపల్లములు లేక సరుదునట్టి బల్ల.
లొల్లి. విణ ఘనము, కలుచు.
లొల్లిగాఁడు. దరిద్రుఁడు; బికారి.

## లో

లో. అవ. నిర్ధారణషష్ఠియందు వచ్చెడు లోపల వర్ణకముపకుమాఱు గావచ్చునది; లోను శబ్దముయొక్క సప్తమీ విభక్తియందు నాక్షరము లోపింపఁగా మిగిలిన రూపము; వ్యుత్పత్తియందులోను లోపల శబ్దములకుమీఁది వర్ణములు లోపింపఁగా మిగిలిన రూపము. (లోఁబడు, లోచూపుము)
లోఁకువ. విణ అధీనము; తక్కువ.
లోఁగడ. అంతరాళము; గతకాలము; పూర్వము.
లోఁగా. క్ర. గ్రా. లోపల; క్రిందట.
లోఁగలి } గృహాంతర్భాగము; గృహము; బవంతి.
లోఁగిలి }
లోఁగు. అ. క్రి. లోకువఁగు; అడఁగు; చొచ్చు; వెనుదీయు.
లోఁగొను. స క్రి. లోపలనడఁచుకొను; స్వాధీనము చేసికొను.
లోఁచు ప్రే లోఁగఁజేయు.
లోఁడు. స. క్రి. త్రేలు మొదలగువానితో కల్లగించు.
లోఁతపి. విణ. ఉత్తానము, లోఁతులేనిది.
లోఁతు. నిమ్నము, మిక్కిలిపల్లము. విణ. మిక్కిలిపల్లమైనది.
లోఁబడు అ. క్రి. అధీనమగు.
లోకజిత్తు. సం. బుద్ధదేవుఁడు.

లోకజ్ఞుఁడు. సం. విణ. లోకము తెలిసిన వాఁడు, ప్రాజ్ఞుఁడు.
లోకతంత్రము. సం. లోకవ్యాపారము. (ఇదిపంచవిధము—ధృతి, దాక్ష్యము, దేశము, కాలము, పరాక్రమము.)
లోకనము. సం. ఆలోకనము.
లోకపాలుఁడు సం దిక్పాలుఁడు; రాజు.
లోకబాంధవుఁడు. సం. సూర్యుఁడు.
లోకమాత. సం. లక్ష్మీదేవి.
లోకము. సం. జగత్తు, జనము. [లోకములు మూఁడు—స్వర్గము, మర్త్యము, పాతాళము. పక్షాంతరమున పదునాలుగు—భూలోకము, భువర్లోకము, సువర్లోకము, మహర్లోకము, జనలోకము, తపోలోకము, సత్యలోకము. (ఈయేడును ఊర్ధ్వలోకములు.) అతలము, వితలము, సుతలము, రసాతలము, మహాతలము, తలాతలము, పాతాళము. (ఈయేడును అధోలోకములు.) ఇవి. 14.]
లోకస్థుఁడు. సం. లోకములో నుండు వాఁడు. [రామాయణము
లోకాభిరామవార్తలు. సం. బ. లోకాభి
లోకాయతము. సం. చార్వాకదర్శనము, స్వభావమునకుఁ గర్తృత్వము చెప్పునట్టి మతము. [లోకాయత మతస్థుఁడు.
లోకాయతికుఁడు. సం. చార్వాకుఁడు;
లోకాలోకము. సం. భూమిని చుట్టుకొని యుండు కొండ, చక్రవాళము
లోకేశుఁడు. సం బ్రహ్మ. [దేవుఁడు.
లోకైకవేల్పు. మి. లోకమున కొక్క (దే
లోగ్రుక్క. మణితము.
లోచకము. సం. కాటుక; కంటినల్లగ్రుడ్డు.
లోచకుఁడు. సం. మందమతి
లోచనము. సం. కన్ను.
లోచమస్తకము సం. ఓమము†.
లోచేవి. ఆత్మానందము, జ్ఞానామృతము.
లోచెయి. కరతలము, అఱచెయ్యి; మర్మము. విణ. మర్మము తెలిపెడివాఁడు; రూ. లోచెయ్యి.
లోచూపు. జ్ఞానదృష్టి అంతర్ముఖత.
లోట. చిన్నపాత్రము.
లోటు. నష్టి; లోపము; తక్కువ.
లోటుపోవు. అ. క్రి. నష్టియగు; లోపమగు.
లోడి. మల్లులుసాదనకు త్రిప్పెడుసాధన విశేషము. రూ. లోడీ.
లోడు. ఒఱగుదిండు.
లోతక్కువ. విణ. నీచము, కొదువ.
లోతొడ. తొడకులోపలి భాగము.
లోధ్రము. సం. లొద్దుగు†.
లోన్ } అవ్య. అంతరర్థకము.
లోనన్ }
లోనగు. అ. క్రి. స్వవశమగు.
లోను. లోపల; మొదలు. (ఇంద్రుఁడు లోనగు దేవతలు, రాజులోనగుమనుష్యులు అని.) విణ. లోఁకువ.
లోపము. సం. మఱుఁగుపాటు; తక్కువ.
లోపల. లోను, అంతరము. అప. నిర్ధారణ షష్ఠియందువచ్చెడు ప్రత్యయము. (దేవతలలోపల ఇంద్రుఁడు అధికుఁడు అని.)
లోపాయకారి. విణ రహస్యముగా నొకరి పక్షమున నున్న.
లోపాముద్ర. సం. అగస్త్యముని భార్య.
లోపాశకము. సం. నక్క.
లోపించు. సం. అ. క్రి. మఱుఁగుపడు; తక్కువపడు.
లోప్త్రము. సం. దొంగిలించిన సొమ్ము.
లోబంటరి. అడవిపంది.
లోబిత్తరి. మల్లబంధ విశేషము
లోభము. సం. పిసినితనము.
లోభి సం. విణ పిసినివాఁడు.
లోమము. సం. రోమము.
లోమశ. సం. జటామాంసి†; దూలగొండి†. వస†; వెలమపంది†.
లోమశము. సం. గొఱ్ఱె; పూతిమార్జాలము, బూతపిల్లి.
లోమశుఁడు. సం. రోమశుఁడు.
లోమొన. మల్లబంధ విశేషము.
లోయ కొండనెఱియ, కొండపగులు.
లోల. సం. నాలుక; లక్ష్మి.
లోలము. సం. విణ. మిక్కిలి యిచ్ఛ గలది; కదలునది.
లోలాయపడు. అ. క్రి. శ్రమపడు.
లోలితము. సం. విణ. ఊఁచఁబడినది.

లోలుఁడు. సం. విణ. చంచలుఁడు; ఆసక్తుఁడు.
లోలుపుఁడు / లోలుభుఁడు } సం. విణ మిక్కిలి యిచ్ఛ గలవాఁడు, లుబ్ధుఁడు.
లోలొంక. మల్లబంధ విశేషము.
లోవ. లోయ; రథపీఠముమీఁది చట్టపు అంచు; చూరు.
లోవయినము. కడచినది.
లోవరి కత్తుక, తొట్టికట్టు.
లోవాడికాఁడు చోరుఁడు.
లోవి. వంటకుండ; నీళ్లు తెచ్చుకొనెడి ఇత్తడిపాత్రము; బిందె.
లోవిడి. పూర్వము, మునుపు.
లోవు. అ. క్రి. లొంగు.
లోవెలి బాహ్యాభ్యంతరములు.
లోవైనము. విణ. కడచినది.
లోష్టము / లోష్టువు } సం. గడ్డ, మంటిపెల్ల
లోసబురు గ్రా. ఒడ్డుకు దూరమున సముద్రయానము చేయుట.
లోహంపి. లోవి.
లోహకారకుఁడు. సం. కమ్మరవాఁడు.
లోహజిత్తు. సం. వజ్రము, రవ్వ.
లోహపృష్ఠము. సం. రాపులుఁగు.
లోహమారకము. సం. పొన్నగంటికూర; శాలించశాకము.
లోహము సం. ఇనుము; అగలు; బంగారుము. (పంచలోహములు — బంగారు, వెండి, ఇత్తడి, కంచు, ఇనుము. రాగి, తగరము, సత్తు. ఇవి మూఁడు చేరి అష్టలోహములనఁబడును. నవలోహములనియను ఒక వాడుకకలదు.)
లోహలుఁడు. సం. విణ. స్ఫుటముగాని మాటలుగలవాఁడు.
లోహాభిసారము సం. ఆయుధములు ధరించిన రాజులకు నివాళి యిచ్చుట.
లోహిక. సం. లోహపాత్రము.
లోహితకము సం. కెంపు.
లోహితచందనము. సం. కుంకుమపువ్వు.
లోహితము. సం రక్తచందనము; హరిచందనము; చెందిరము; నెత్తురు; ఎఱుపు; ఒకనదము. విణ. ఎఱ్ఱనిది.
లోహితాంగుఁడు. సం. కుజుఁడు.
లోహితాశ్వుఁడు. సం. అగ్నిహోత్రుఁడు.
లోహితుఁడు సం లోహితాంగుఁడు.

## లౌ

లౌకికము. సం. విణ. లోక వ్యవహారసిద్ధమైనది.
లౌడి. లవుడి, పరిఘము. రూ. లౌణి.
లౌను ఇం. జీవనార్థము ఇచ్చుద్రవ్యము.
లౌల్యము. సం. లోలత్వము.
లౌహము. సం. విణ. లోహవికారమైనది.
లౌహిత్యము. సం. ఎఱ్ఱన; నదవిశేషము.

## వ

వంక. దిక్కు; పక్షము; వంకర, వంపు; వాఁగు; అపరాధము [దారి.
వంకదార. కోటవాకిటి ముందటివంకర
వంకము. నఱుచువపుకు కసవును క్రిందుమీఁదుగా త్రిప్పికోసెడువంకరకొయ్య. సం. ఏటి రెండుదరుల నడుము; గుఱ్ఱపు జీను; గుఱ్ఱము ముందటివైపు?
వంకర. వక్రత్వము. విణ. వక్రము.
వంకరటింకర. విణ. అనేకవిధములుగా వక్రమైనది.
వంకరబోను. మృగాదులఁబట్టువలభేదము
వంకరవోవు. అ. క్రి. వంకరయగు.
వంకరతొండమువాఁడు. వక్రతుండుఁడు, వినాయకుఁడు.
వంకనన్నములు. బ. శాలిధాన్యవిశేషము.
వంకాము. రూ. వంకము.
వంకాయ వార్తాకము.
వంకి. బాఁకు.
వంకివి. బాఁకు.
వంకియ. సస్యవిశేషము. రూ. వంకె.

వంకి. స్త్రీలు సందిట ధరించెడుభూషావిశే
షము.
వంక్యము. సం. వక్రము; ఒంకె.
వంక్షణము. సం. గజ్జ, పొత్తికడుపున
కును తొడకును నడిమిసందు.
వంగ. వంగచెట్టు.
వంగఁదీయు. స. క్రి. వంచు.
వంగకాయ. వంకాయ.
వంగడము. వంశము, కులము.
వంగదేశము. సం. 56దేశములలో ఒకటి
వంగపండు. పక్షివిశేషము
వంగము. సం. తగరము; వంగ†; పత్తి;
నూలిచీర; వంగదేశము.
వంగసము. వంశము.
వంగాకుబుడమలు. బ. ధాన్యవిశేషము.
వంగించు. స. క్రి. గోడిపెట్టు.
వంగు. అ. క్రి. నమ్రమగు, ఒఱగు,
ముందటికి వాలు.
వంగుడు. బీఁటిక, స్ఫోటము.
వంగుళ్లు. బ. నట్టొట్లు.
వంచకము. సం. నక్క; ఇంటిముంగిస
విణ. మోసముచేయునది.
వంచకుఁడు. సం. విణ. ధూర్తుఁడు, మోస
కాఁడు, చెడ్డవాఁడు.
వంచన-ము సం. దగా, మోసము.
వంచి. స. ఒకటి. [దగాచేయు.
వంచించు. సం. స. క్రి. మోసపుచ్చు,
వంచితము సం. విణ మోసగింపఁబడినది
వంచితుఁడు. సం. విణ. వంచింపఁబడిన
వాఁడు.
వంచియ } కసవుమొ॥ కోయువారువాని
వంచె } నుంచుకొనుటకై వెనుకపిఱుఁ
దులమీఁద జాఱఁగట్టుకొనెడి యొడి;
కూమెఁడుగింజలు పట్టెడుగోనె.?
వంచె. ఒకటి; చీట్లలో ఆసు. విణ
ముఖ్యము.
వంచెదివియ. తృణ విశేషము.
వంచెన వంచన
వంచెము. రూ. వంచ. [లించు.
వంచేడించు. అ క్రి బెదరు. రూ. వంచా
వంచే. గ్రా. వంగఁజేయు. [ప్రబ్బ†
వంజులము. సం. అశోకము†; నెమ్మి†;

వంజెఱఁగు. స్త్రీ పార్శ్వచేలాంచలము.
వంజె వంధ్య; గొడ్రాలు; గొడ్డుటావు;
గొడుగు లోపలి శలాకల కాసరాగా
నేర్పఱచిన కమ్ములు.
వంజెరము. మత్స్య విశేషము.
వంజే. వంజరము.
వంట. పాకము. బ. ఏరుపిడక. (వృత్తి
యందు వంటమోపు, పిడుకవంట అని.)
వంటకట్టియలు. } ఇంధనములు. బ.
వంటకట్టెలు. } వంటకై పొయ్యి
మంట వేసెడు కట్టెలు.
వంటకత్తియ. } పాచిక, పాచకు
వంటకత్తె. } రాలు.
వంటకము. అన్నము. సం. భాగము.
వంటచెఱకు. వంటకట్టెలు; గుడపాక
యోగ్యమైన యిక్షువు. [లిననూనె.
వంటచమురు. పిడివఁటలు తేల్చి మిగి
వంటపుట్టి. వంటచేసిపెట్టి జీవించునది.
వంటపూటివాఁడు. వంటవాఁడు
వంటబ్రాహ్మణుఁడు. మి. వంటచేయు
బ్రాహ్మణుఁడు.
వంటయిల్లు మహానసము, పాకశాల.
వంటయుప్పు విడంగము, వండినయుప్పు.
వంటరాయి. మన్నువండి చేసిన మణి
విశేషము, పచ్చ. [పాచిక, వంటకత్తె.
వంటరి పాచకుఁడు, వంటవాఁడు;
వంటలక్క. పాచిక, వంటకత్తె. [వాఁడు.
వంటవాఁడు. పాచకుఁడు, వంటచేయు
వంటసరకు. ఇంధన సమూహము, కట్టెలు.
వంటసాల. వంటయిల్లు.
వంటి. విణ. బోఁటి అవ్య. పోని, వదర్థకము
వంటియము. తాలూకా, ఒకనాక్రింది
రాజ్యమునందు కొంతభాగము.
వంటిల్లు. వండుకొనుయిల్లు, రసవతి.
వంటు. అనుకూల్యము.
వంటెము. రూ. వంటియము. [పెట్టె.
వంట్రము. ఔషధములపంచి; మందుల
వంఠుఁడు. సం. బ్రహ్మచారి; సేవకుఁడు.
విణ. పొట్టివాఁడు.
వండ. అపద; వండలి, ఎండినబురద.
సం. అంకుటాలు. విణ. వికలాంగి.
వండము. సం. తోఁక తెగిన పశువు.

వండలి చెఱువు మొదలగు వాని యడుగున నుండెడి యెండిన బురద.
వండు వండలి. స. క్రి. వంటచేయు.
వంత ఏడ్పు; ఏఱు; సంతాపము, మనోవ్యథ
వంతకత్తియ. కుట్టని.
వంతవేయు. అ. క్రి. కన్నువేయు.?
వంతు. భాగము; వరుస; సామ్యము; పోటి.
వంతెన. సేతువు, ఏఱు మొదలగువానికి నీళ్లుపోవుటకు కన్నులు విడిచి మీఁద నడచిపోవునట్లు కట్టిన కట్ట. [బదనిక.
వంద గడ్డిరాని. స. నూఱు, శతము. సం.
వందకము. సం. బదనిక†; చిఱుతేఁకు.?
వందనమాల. సం. ద్వారమందు కట్టిన తోరణము [ముఖము.
వందనము. సం. నమస్కారము; స్తుతి;
వందఱ. ఖండము, తునుక.
వందఱలాడు. స. క్రి. ఖండించు.
వందారువు సం. విణ. గోత్రనామములు చెప్పి పాదములు సోఁక మ్రొక్కువాఁడు
వంది. సం. బట్టువాఁడు, వంశావళిఁ జదువువాఁడు; రాజాదులను స్తుతి చేసి జీవించువాఁడు.
వందించు. సం. స. క్రి. స్తుతించు.
వందితుఁడు. సం. విణ. నమస్కరింపఁ బడినవాఁడు; స్తుతింపఁబడినవాఁడు.
వందు అ. క్రి దుఃఖపడు; విచారపడు.
వందురు. దుఃఖము. అ. క్రి. క్లేశపడు; దుఃఖపడు.
వందె. తృణలతి విశేషము.
వందొందు. మత్స్యవిశేషము.
వంద్యుఁడు. సం. విణ. నమస్కరింపఁ దగినవాఁడు; స్తుతింపఁదగినవాఁడు.
వంధ్య. సం. గొడ్రాలు; గొడ్డుటావు.
వంధ్యము. సం. విణ. ఫలింపనిది (చెట్టు మొ)
వంపు. వంగుట; వంకర. విణ. వంగినది; వంకరైనది.
వంశకము. సం అగరు.
వంశనర్తి. సం. దొమ్మరి.?
వంశము. సం తండ్రితాతలు మొదలయిన వారి పరంపర, కులము; ఒక పురాణ లక్షణము; వెదురు†; పిల్లంగ్రోవి; వెన్నెముక; సమూహము,
వంశరోచన. సం. త్వక్క్షీర†.
వంశానుచరితము. సం. ఒక పురాణ లక్షణము, రాజవంశచరిత్ర వర్ణనము.
వంశి. సం. పిల్లంగ్రోవి.
వంశికము. సం. అగరు.
వక(కా)వకలు. బ. చెదరుటలు; బ్రద్దలు.
వకిలు. హిం. లాయరు, న్యాయవాది.
వకుళము సం. పొగడ†.
వక్క. ఉడుకఁబెట్టిన పోఁకచెక్క.
వక్కణ-ము వ్యాఖ్యానము; జాబునందు మొదట వ్రాయుపద్ధతి.
వక్కణించు. స. క్రి. వచించు.
వక్కరము. వక్రత; వంకర. విణ. వంకరైనది; వక్రము.
వక్కరాలు. విణ. కుటిల స్త్రీ. [మలయు.
వక్కరించు. అ. క్రి. తిరుగఁబడు; మాఱు
వక్కలు. బ. పోఁకలు.
వక్కళించు. అ. క్రి. రూ. వక్కరించు.
వక్కలాకులు. } తాంబూలము.
వక్కాకు. }
వక్కాణ. రూ. వక్కణ.
వక్కాణము. సమాచారము. [వ్రాయుచు.
వక్కాణించు. స. క్రి. వ్యాఖ్యానించు,
వక్క. విణ. కృశము; బక్క. [కట్టియ.
వక్కికట్టె. విణ. కృశుఁడు. రూ. వక్క
వక్కు. బకము. అ. క్రి. కృశించు; బక్కటిల్లు.
వక్కుపులుఁగు. బకము, వక్కుకొంగ.
వక్త. సం. విణ. నలుగురిలో నిర్భయముగా మాటలాడువాఁడు, పండితుఁడు.
వక్తవ్యము. సం. మాట. విణ. చెప్పఁదగినది; నిందింపఁదగినది. [వస్త్రము.
వక్త్రము సం. నోరు; ముఖము; ఒక
వక్రతమములు. సం. బ. ఐ ఔ లు.
వక్రము. సం. ఏరువంకర. విణ. వంకరైనది; క్రూరమైనది; అడ్డమైనది.?
వక్రములు. సం. బ. ఎ ఒ లు.
వక్రాంగి. సం. కటుకరోహిణి † విణ. వంకరైన దేహము గలది. [బడు.
వక్రించు. సం. అ. క్రి. మరలు, మరలఁ

వక్రిమ-ము. సం. వంకర. విణ. కుటిలము; వంగినది.
వక్రుఁడు. సం. కుజుఁడు; శని.
వక్షము. సం. ఱొమ్ము. రూ. వక్షస్సు.
వక్షోరుహము. సం. స్తనము.
వగ. విచారము; దుఃఖము; శోకము; ఆలోచన; విధము; గతి, విలాసము; శృంగార చేష్ట.
వగకత్తె. విణ. వగలాఁడి [వన్నెకాఁడు
వగకాఁడు. విణ. విటుఁడు; విలాసకాఁడు,
వగచు. అ. క్రి. పశ్చాత్తాపపడు; ఏడ్చు; దుఃఖించు. స. క్రి. విచారించు; ఆలోచించు; తలఁచు. [జేయు.
వగదెంచు. క్రి. పరిష్కరించు; వగదగఁ
వగదెగు. అ. క్రి. పరిష్కృతమగు.
వగపు. విచారము; శోకము; చింత; మనోవ్యథ. అ. క్రి. వగచు.
వగరము. రూ. వగరు.
వగరు. శ్వాసరోగము; ఉబ్బసము.
వగరుచు. అ. క్రి. నిట్టూర్చు. రూ. వగర్చు.
వగరుపు. శ్వాసరోగము. రూ. వగర్పు.
వగలాఁడి. విణ. విలాసవతి, శృంగారచేష్టలుంగల స్త్రీ.
వగలాఁడు. రూ. వగకాఁడు.
వగ్గిరా. హిం. పొందవలెనని.
వగ్గు. రూ. వక్క.
వగ్రహము. సం. వఱపు, అనావృష్టి.
వచ. సం. వస; గోరువంక.
వచనము. సం. మాట.
వచము. సం. చిలుక.
వచస్సు. సం. వచనము.
వచించు. సం. స. క్రి. పలుకు, భాషించు, మాటాడు. రూ. వచియించు.
వచ్చు. చెట్టుకుఁబట్టి పొత్తిగా నాశము చేసెడి యొకదినుసు చీడ; ఇచ్చు.
వచ్చు. అ. క్రి. అగపించు, చనుదెంచు, దూరమునుండి సమీపమునకు నడచు; కూడు.
వచ్చుబడి. ధనాగమము.
వచ్చురాములు. బ. రాకయు, పోకయు.
వజీరు. హిం. మంత్రి; రాజు. [రాజు.
వజీరుఁడు. శూరుఁడు, జోదు; వజీరు;
వజ్జిరము. సముద్రపు మత్స్య విశేషము; వజ్రము.
వజ్జీరుఁడు. రూ. వజీరుఁడు
వజ్రంపుదళుకులు. బ. ధాన్యవిశేషము.
వజ్రకము. సం. పాలుకాఁచెడిగిన్నె; వజ్రక్షారము; తామరవిత్తు ?
వజ్రకీటము. సం. సాలగ్రామము లోపల నుండి తొలిచెడుపురుగు.? [చేసినగార.
వజ్రగార. మి. క్రా. వజ్రములంబోలి
వజ్రతుండుఁడు. సం. గరుత్మంతుఁడు.
వజ్రద్రుమ. సం. ఆకుజెముడు.†
వజ్రనిర్ఘోషము. పిడుగుమ్రోఁత. రూ. వజ్రనిష్పేషము.
వజ్రపుష్పము. సం. నువ్వులపువ్వు.
వజ్రము. సం. ఒకరత్నము, రవ; వజ్రాయుధము; పిడుగు; ఒకగ్రహయోగము. వాకిళ్లలనతికించుచుఒకబంక, సరేసు.
వజ్రలేపము. సం. వజ్రమునుకరగించి రెండువస్తువులంటించుటకుఁ బూయుట.
వజ్రవల్లి. సం. నల్లేరు†.
వజ్రహావము. సం. శివునికత్తి ?
వజ్రాంగి. సం. వజ్రమయకవచము; ? నల్లేరు†; అడవిగోదుము†.
వజ్రావర్తము. సం. రామస్వామివిల్లు.?
వజ్రి. సం. ఇంద్రుఁడు; బుద్ధుఁడు; ఆకుజెముడు†.
వజ్రిక. సం. మూలుజెముడు† ?
వజ్రీఁడు. రూ. వజీరుఁడు.
వజె. వస†.
వజ్జె. ఉపాయము.
వటకము. సం. వడియము; వడ, గారె.
వటగ. విణ. నేర్పరి
వటము. సం. త్రాడు; ఉండ, గోళము†; దండ; మఱ్ఱి†; గవ్వ; వడ, గారె.
వటారము. నగరు; గుడారము.
వటారి. విణ. పెద్దగ్రము. రూ. వతారి.
వటారు. నగరు. [పురుగు; వడియము.
వటి. సం. త్రాడు? కొండ నాలుక; చెద
వటించు. అ. క్రి. వస్తుపడు.
వటివేరు. రూ. వట్టివేరు.

వటుకుఁడు. సం. బ్రహ్మచారి; బాలకుఁడు; ఒక భైరవుఁడు.
వటువు. సం. బ్రహ్మచారి; బాలుఁడు.
వట్ట. చెఱకు గానుగకు వేసెడిఅడ్డమాను; వృషణము. [పెట్టు నష్టము.
వట్టము. తరుగు, చిల్లర మార్పునపుడు
వట్టికాలు. పిక్కవెలుపటి కాలు.
వట్టిచేఁప. ఉప్పుమత్స్యము.
వట్టిది. విణ. రిక్తము, ఏమియు లేనిది; ప్రయోజనము లేనిది; అసత్యము.
వట్టిమాట. అపవాదము; లేని మాట; ఉపాలాపము
వట్టియావు. పాలులేని యావు.
వట్టివడియము మినుప పిండితోఁ జేసిన వడియము. [పము, గశేరుక.
వట్టివరి. సస్యవిశేషము బ. ధాన్య విశే
వట్టివేరు. ఉశీరము †
వట్టు. వరుగు; ఎండిన పక్క; దూలము మొ॥ వానికి బలమునకయి వేసెడు కట్టు. అ.క్రి. ఇంకు; కృశించు
వట్రము. ధాన్యాదులు నించిన గోనె.
వట్ర. విణ. గుండ్రము; వర్తులము.
వట్రన. గుండ్రన; వర్తులత్వము.
వట్రపడు. అ.క్రి. తగ్గు.
వట్రపెట్టు. అ.క్రి తగ్గించు; లక్ష్య పెట్టు.
వట్రము. వక్కాకు తిత్తి. విణ. హ్రస్వము.
వట్రించు. అ. క్రి తిరుగు.
వట్రిలు(ల్లు) అ.క్రి. ఒప్పు; ప్రవర్తిల్లు; తిరుగు; కలుగు.
వట్రువ. గుండ్రము; ఉకారము.
వట్రువముసె. చక్రలు† [తర వాయువు.
వట్రువసుడి. ఉకారముయొక్క రూపాం
వఠర. విణ శఠర, సమర్థుఁడు.
వఠారి. విణ రూ. వఠర.
వడ. వటము, గారె; మినపకాయలు మొ॥ సంబారువులు చేర్చి చేసిన గారె; తాపము; శ్రమము; సెగ; వడగాలి.?
వడఁకాఁడు. అ.క్రి. వడఁకు. [చలించు.
వడఁకు. కంపము. అ. క్రి. కంపించు;
వడఁబోయు. స.క్రి. వడియఁబోయు.
వడకు. ఉత్తరపు దిక్కు?.

వడకుఁగొండ. } హిమవత్పర్వతము.
వడకుగుబ్బలి }
వడకుత్రోవ. ఉత్తరాయణము.
వడగల్లు. కరకము, కరోపలము.
వడగవ్వ. మత్స్య విశేషము.
వడగాలి ఉష్ణవాయువు; వేసంగి కాల మందలి నిప్పు గాలి.
వడగొను అ క్రి. తాపముఁబొందు.
వడచు స క్రి. పోయు, కార్చు. రూ. వడుచు.
వడచెక్కలిక. కుబేరుఁడు.
వడదెస. ఉత్తరపు దిక్కు.
వడదోలు పేఁటకాఁడు శరీరమునకుఁ గప్పుకొనెడు నిడుపు తోలు; గవుండ్ల వాఁడు మొలకు కట్టుకొనెడు నిడుపు తోలు.
వడపప్పు. శ్రమ పరిహారార్థ మిచ్చెడు నానఁబెట్టినసంబారువు చేర్చిన పెసరపప్పు
వడపిందెలు. బ. తాపమును పోఁగొట్టు నటువంటి ఊరగా చేసిన మామిడి పిందెలు.
వడము. మోకు; దండ.
వడముడి. భీముఁడు.
వడలు. ఒడలు. అ.క్రి. పుష్పాదులు వాడు; గాడుపులు. [శరణము.
వడవడ వడఁకుట యందగు ధ్వన్యను
వడవడఁకు. అధికకంపము.
వడవు. విధము.?
వడారము. క్రి. విణ. బొత్తిగా.
వడి. శీఘ్రము, వేగము; శౌర్యము; కాలము; దారముపిరి; పిరిబిగువు; పిరిబిగువునఁబడుదిక్కు; పద్యయతి.
వడిఁగట్టు. స.క్రి. పాత్రము నోటికి గుడ్డకట్టి నీళ్లు మొదలగువానిని వడియఁబోయు.
వడిఁబెట్టు. స క్రి. వడిఁగట్టు; శోధించు,
వడికాఁడు. విణ. వేగవంతుఁడు; శూరుఁడు.
వడిగలతనము. విణ శౌర్యము.
వడిగొను. అ. క్రి. మెలిపడు; వేగము కలుగు. ప్రే. వడిగొల్పు.
వడిపెట్టు. స. క్రి. మెలిపెట్టు; నులుము.
వడియ. చిలుకకొయ్య.
వడియఁగట్టు. రూ వడిఁగట్టు.
వడియఁబోఁత. వడియఁబోయుట.

వడియఁబోయు. స. క్రి. బియ్యము మొదలగు వానిని కడిగి నీళ్లు వడియనుంచు
వడియము. వటకము, భోజనమప్పుడు నంజుకొను వ్యంజన విశేషము.
వడియు. అ. క్రి. స్రవించు, కారు; జారు; ఇంకు; కృశించు.
వడివాఁడు. శూరుఁడు.
వడివేయు. స. క్రి. వడిపెట్టు
వడుకు. స. క్రి. శదురు మొదలగు వానిని త్రిప్పి దూదిని నూలుగా నీడ్చు
వడుకుడు. వడుకుట, వయనము.
వడుగఁడు. వటువు, బ్రహ్మచారి.
వడుగు విధము; వటువు, బ్రహ్మచారి; ఉపనయనము [వానిని దించు
వడుచే. ప్రే కార్చు; నూనె మొదలగు
వడుపు. వడియుట.
వడువు. రూ. వడుగు.
వడువువోలె. ఇవార్థముపై ఇవార్థము.
వడును మోటుతనముగా చలువచేయుటచే వస్త్రమునందు పడుగు పేకలు సందిచ్చి వంకరగా తొలఁగుట.
వడుసుడి. (రాజులకిచ్చు) దండువు.
వడునుపోవు. అ. క్రి. వస్త్రము వడును కలదియగు.
వడె. చిలుకకొయ్య.
వడ్డన. వడ్డించుట, పరివేషణము.
వడ్డి. వృద్ధి, అప్పిచ్చినవానికి అప్పుపుచ్చుకొన్నవాని వలన నెలకు నూటికింతయని పెచ్చుగా వచ్చు ధనము.
వడ్డించు. స. క్రి. పరివేషించు, భోజ్య పదార్థము పళ్లెమునందుంచు.
వడ్డికివడ్డి చక్రవృద్ధి
వడ్డిబ్రతుకు. వృద్ధిజీవనము, వడికిచ్చి బ్రదికెడు బ్రతుకు. [చువాఁడు
వడ్డిమేపరి. వార్ధుషికుఁడు, వడ్డి చేత జీఁ
వడ్డీ. వా. తేమానము, వృద్ధి.
వడ్డెన. వడ్డించుట.
వడ్రంగము. వడ్రంగిపని, తక్షణము.
వడ్రంగి. కట్టెపనిచేయువాఁడు, వర్ధకి, తక్షు
వడ్రంగిపిట్ట. దార్వాఘాటము
వడ్రము. రూ. వడ్రంగము.
వడ్రవాఁడు. వడ్రంగి.
వడ్ల వడ్రంగిపని
వడ్లంగి. వడ్రంగి
వడ్లంగిపిట్ట వడ్రంగిపిట్ట.
వడ్లకంకణము. ఒకదినుసుకొంగ.
వడ్లచిలుక. క్రిమివిశేషము.
వడ్లత. వడ్లని.
వడ్లది. తక్షుస్త్రీ.
వడ్లవాఁడు. స్థపతి. ?
వడ్లు. బ. శాలిధాన్యము, వరిగింజలు.
వణఁకు. కంపము. అ. క్రి. వడఁకు.
వణిక్కు. సం. వ్యాపారము; ఒకకరణము; క్రయవిక్రయములు చేయువాఁడు. రూ. వణిజుఁడు
వణిజ్య-ము. సం. వాణిజ్యము.
వణితము. వంటెము, తాలూకా.
వతంసము. సం. శిరోభూషణము; చెవి కొనముంచుకొనెడి పువ్వు పల్లవాది, పూగమ్మ.
వతంసితము సం. విణ. సిగబంతిగాఁ జేయఁబడినది, శిరోభూషణము.
వతను. హిం. వాడుక, మామూలు.
వత్త. వరుగు.
వత్తి. వర్తి, దీపపు వత్తి; దశ, బద్దె.
వత్తె. దశ, బద్దె.
వత్స. సం కూఁతురు; పడ్డ.
వత్సకము. సం. కొడిసె †.
వత్సతరము. సం. దమ్యము.
వత్సదేశము. సం. 56 దేశములలోనొకటి
వత్సనాభము. సం విషభేదము, వసనాభి.
వత్సనాభి. వా కుక్కకియ్యఁబడిన పేరు.
వత్సము. సం. రొమ్ము; సంవత్సరము; తటిపిదూడ.
వత్సరము. సం. సంవత్సరము.
వత్సలము. సం వాత్సల్యగసము; తృణాగ్ని
వత్సలుఁడు సం. విణ. వాత్సల్యము గలవాఁడు; ప్రేమగలవాఁడు.
వత్సాదని తిప్పతీఁగ†. [శిష్యుఁడు
వత్సుఁడు సం. బాలుఁడు; బిడ్డఁడు;
వదడు. ధూళి.
వదనము సం. నోరు; ముఖము.
వదనిక. జీవంతి, బదనిక†.
వదర. విణ. వదరుఁబోతు.

వదరు. చేఁతిసా †; సొరకాయ. అ. క్రి. ప్రేలు, ఉపయోగములేని మాటలు ఊరక మాటాడు; అదరు.

వదరుఁగప్ప. భేకభేదము.

వదరుఁబోతు. విణ. ప్రేలరి.

వదలు. విసర్జనము, విడుపు. అ. క్రి. విడిపోవు; ఊడు. స. క్రి. విడుచు, విసర్జించు

వదాన్యుఁడు. సం. విణ. మిక్కిలి యిచ్చువాఁడు, సెలదాత; ప్రియవాది, మనోజ్ఞముగా మాటలాడువాఁడు.

వదావదుఁడు. సం. విణ. వక్త.

వదావళి. వదరుఁబోతుతనము, ప్రలాపము.

వది. ఏనుఁగు మొదలగువానిని బట్టుటకై త్రవ్వఁబడి ముండ్లు మొదలగు వానిచే కప్పఁబడిన పల్లము. సం. కృష్ణపక్షము.

వదిన. వా. వదినె.

వదినియ. వదినె.

వదినె. అన్నభార్య; భార్యకక్క; జ్యేష్ఠమాతులేయి, తనకంటె పెద్దదగు మేనత్తమేనమామల కూఁతురు.

వదియ తృణతతి విశేషము

వదుఁడు. సం. విణ. వక్త.

వదులు. అ. క్రి. సడలు; బిగువుతప్పు. విణ. బిఁతు కానిది.

వదులుడి. భీఁటిక.

వదె. తృణతతి విశేషము.

వద్ద. రూ. ఒద్ద, దగ్గఱ.

వద్ది బస్త్రాంత్రి†?

వద్దు. వలదు, అక్కఱలేదనుట.

వధము. సం. చంపుట, మారణము.

వధించు. సం. స. క్రి. చంపు.

వధువు. సం. ఆఁడుది; భార్య; క్రొత్త పెండ్లికూఁతురు: కోడలు; గంట్లకచోరము†; పిక్క†; ప్రేంకణము†; మామెన†

వధూటి. సం. స్త్రీ; కన్యక; కోడలు.

వధూనిక. సం. వదినె?

వధ్యుఁడు. సం. విణ. చంపఁదగినవాఁడు.

వనచరము. సం. వానరము.

వనచరుఁడు. కిరాతుఁడు, బోయ.

వనజ. సం. పిల్లపెసర†.

వనజము. సం. పద్మము; ఏనుఁగు; ముస్తె†

వనట. వనరుట; వగపు; మనోవ్యథ; శోకము; పరిదేవనము.

వనతిక్తిక. సం. చిరుబొద్ది†; కరక†.

వనదీపము. సం. అడవి సంపెఁగ†.

వనధి. సం. జలధి, కడలి.

వనపు. పరిదేవనము; వనరుట.

వనప్రియము. సం. కోయిల; చార†?

వనబంధము. సం. చెఱువు.

వనమాల. సం. ఆకులు పువ్వులు చేర్చి కట్టిన తోమాలె; విష్ణువు ధరించుమాలిక.

వనమాలి. సం. విష్ణువు.

వనము. సం. అడవి; తోఁట, తోఁపు; జలము; కొండయూట, సెలయేఱు; ప్రవాసము; గృహము; సమూహము.

వనరు. అ. క్రి. శోకించు; దీనాలాపములాడు; విలపించు.

వనశృంగాటము. సం. పల్లేరు†.

వనస్పతి. సం. పూవకయె కాచెడుచెట్టు; చెట్టు. [జంతువు.

వనాటము. సం. వనమునందు చరించునట్టి

వనాయుజము. సం. అరబ్బీదేశపుగుఱ్ఱము.

వని. సం. అడవి; వానప్రస్థుఁడు.

వనిక. సం. అడవి; తోఁపు.

వనిత. సం. స్త్రీ; మిక్కిలి యనురాగముగల స్త్రీ; నల్లదంటె. †.

వనితము. సం. విణ. యాచింపఁబడినది; సేవింపఁబడినది.

వనీపకుఁడు. సం. విణ. యాచకుఁడు.

వనేచరము. సం. వనచరమృగము.

వనౌకసము. సం. వానరము. రూ. వనౌకము

వన్నియ. తెలుపు మొదలగువర్ణము; వర్ణన; బంగారు యొక్క మేలిమి; వర్ణపుపూఁత; ప్రత్యయము; అలంకారము; అందము; కాంతి; వర్ణపుచీర; ప్రసిద్ధి; విధము; అంకవన్నె.

వన్నియలపిట్ట. చకోరము.

వన్నె. వన్నియ; వదిన. [సౌందర్యవతి.

వన్నెకత్తియ. వన్నెకత్తె, విలాసవతి;

వన్నెకత్తె. సొగసుకత్తె, శృంగారచేష్టలుగల స్త్రీ, వన్నెకత్తియ.

వన్నెకాఁడు. విణ. సొగసుకాఁడు.

సౌందర్యవంతుఁడు; విలాసవంతుఁడు, శృంగారవంతుఁడు.
వన్నెచీర. చిత్రవర్ణపు వస్త్రము.
వన్నెచెట్టు. వర్ణపువ్వుము†
వన్నెపులుఁగు. చకోరపక్షి.
వన్నెపూలు. బ. శాలిధాన్యవిశేషము.
వన్నెయొల్లె. చిత్రవర్ణముగల చిన్నచీర.
వన్నెలపులుఁగు. జీవంజీవము, చకోరము.
వన్నెలాఁడి. విణ. విలాసవతి, శృంగారచేష్టలుగల స్త్రీ, సొగసుకత్తె.
వన్నెలాఁడు విణ. విలాసవంతుఁడు, శృంగారవంతుఁడు, సొగసుకాఁడు.
వన్నెవెదురు. వృత్తపత్రము, ఒకదినుసు కూరాకు†.
వన్య. సం. వనసమూహము.
వన్యము సం.విణ.అడవియందుఁ బుట్టినది.
వప సం. కడుపులో బొడ్డుక్రింద నుండెడి యుల్లిపొరవంటి క్రొవ్వు; బెజ్జము; శరీరమునందలి చమురువంటి పదార్థము.
వపనము. సం. క్షౌరము, గొఱుగుట; విత్తుట; చేయుట. [రూ. వపుస్సు.
వపువు. సం. శరీరము; చక్కని రూపము.
వప్త. సం తండ్రి. విణ. విత్తెడువాఁడు.
వప్రక్రీడ. సం. ఏనుఁగు మొదలగునవి కొమ్ములు మొదలగువానితో ఏటిదరులు మొదలగువానిని కోరాడెడియాట (పెల్లగించుట).
వప్రము. సం. సీసము; కోట; పుట్టకోట; వరిమడి; తీరము; కొండచెత్తము, పర్వత సానువుల క్రిందిభూమి.
వమథువు. సం ఏనుఁగుతొండపుతుంపురు; వమనము.
వమనము. సం. వాంతి; పీడనము.
వమి. సం. వమనము; అగ్ని.
వమ్ము. నాశము. విణ. వ్యర్థము.
వమ్మువోవు. అ. క్రి. వ్యర్థమగు; నష్టమగు.
వమ్రి-క. సం. చెదలు. రూ. వమ్రము.
వయనము. సం. నేత, నేయుట.
వయసు.ఈడు,ప్రాయము.రూ.వయస్సు.
వయసుది. ఈడు వచ్చినది.
వయసువాఁడు. ఈడు వచ్చినవాఁడు.
వయస్థ. సం. ఉసిరిక†; కరక†; కాకోలి†; చిట్టెలక†, తిప్పతీఁగ†; బూరుగు†; సోమెద†. విణ. ప్రాయపుది.
వయస్థుఁడు. సం. యువకుఁడు.
వయస్య. సం చెలికత్తె.
వయస్యుఁడు. సం. స్నేహితుఁడు.
వయస్సు. సం. ఈడు, ప్రాయము, యౌవనము; పక్షి.
వయాళి. విహారము; రథము.?
వయించు. స.క్రి. విక్షేపించు, పడవేయు, గిరాటువేయు; కలంచు. రూ. వయుంచు.
వయిజాతి ఒకానొక తెగ కోమటిజాతి.
వయిజాతిదొండ. ఊసరవెల్లి.
వయినము. తపిసీలు, వివరము; ఉపాయము; కారణము; క్రమము; విధము.
వయి. ప్రక్క; ఒడుపు, లక్ష్యము; ఉపాయము.
వయిపుకాఁడు. ఉపాయశాలి.
వయిమాలము. అధికము.
వయిరవులు, వయిరాలు } కట్టెనిప్పు.
వయిల. శ్యేనభేదము.
వయిసిక. కపటము.
వయిళము. క్రి. విణ. శీఘ్రముగ.
వయ్యంది. కుంపటి.
వయ్యము. విణ. వ్యర్థము.
వయ్యాళి. రూ. వయాళి.
వర. సస్యవిశేషము. బ. ధాన్యవిశేషము.
వరండకము. సం. నోరుఉడికెడిరోగము.?
వరండము. సం. మొటిమ; నడిమితిన్నె; గడ్డికుప్ప; సమూహము.
వరఁకు. చిక్కు. రూ. వరము.
వరఁగలించు అ క్రి. ప్రకాశించు.
వరఁత రూ. వ్రంత.
వరకము. సం. వరగలు. గ్రా. కఠినముగా పనిచేయించు శిక్ష.?
వరకు. బంగారు మొదలగువాని రేకు; మొలాము;? వలపు;? వంచన.?
వరగ. వరకము, పెద్దారుగ హైరు. బ. ఆ ధాన్యము.
వరగలించు. అ. క్రి. ప్రకాశించు.?
వరజే. చాలు.

వరట. పేఁదయెండిన చెక్క. సం. ఆఁడు హంస; కణుఁదురీఁగ.
వరటము. సం. హంసము. [ఒక యేఱు.
వరణ. సం. కాశికి నుత్తరపు టెల్లయైన
వరణము. సం. వరించుట; వేష్టనము; చేలకట్టు; కోట; ప్రహరి; వంతెన; ఉలిమిరి † [ఏనుఁగు నడిమి తోలుమోకు.
వరత్ర. సం. తోలు వారు; దూష్య,
వరదుఁడు. సం. విణ. మిక్కిలి అనుగ్రహము గలవాఁడు; వరమిచ్చువాఁడు.
వరను. రూ. వరఁకు.
వరపట. ద్ర. బహిఃకర్థకము.
వరబడి. కఱవు.
వరము. సం. కుంకుమపూవు; అభీష్టము; శ్రేష్ఠము; దేవతాదుల వలన పొందఁబడు కోరిక; వరించుట; నవ నిధులలో ఒకటి. అవ్య. ఇంచుక ప్రియమైనది; మంచిదనుట. [కేర్పఱచిన కాలువ.
వరవ. చెఱువునకు నీళ్లు రాబట్టుట
వరవర్ణిని. సం. పురుషుని మెప్పు వడసిన స్త్రీ; ఉత్తమ స్త్రీ; పసుపు; గోరోజనము; లక్క; ప్రేంకణము †
వరవుడము. దాస్యము.
వరవుడు. దాసి; సేవకుఁడు.
వరహా. వరాహముద్రగల ఒక బంగారు నాణెము. [గల సువర్ణముద్ర.
వరా. వరహా, తొమ్మిది చిన్నముల యెత్తు
వరాంగకము. సం. లవంగపు పట్ట..
వరాంగము. సం. శిరస్సు; ఆఁడు మగల :గుఱి; లవంగపు పట్ట; ఏనుఁగు. [త్రాడు
వరాటకము. సం. గవ్వ; తామరదుద్దు;
వరాటకుఁడు. సం. విణ. అనామధేయుఁడు
వరాటిక. సం. గవ్వ.
వరాణసి. సం. కాశీపట్టణము,
వరారోహ. సం. ఉత్తమ స్త్రీ; గొప్ప పిఱుఁదులుగల స్త్రీ.
వరారోహుఁడు. సం. మావటివాఁడు.
వరాశి. సం. ముతుక బట్ట. [వాఁడు.
వరాసి. సం. ముతుకబట్ట; కత్తిఁ బట్టిన
వరాహము. సం. అడవి పంది; వరహా; ఒక కొండ; వరాహుఁడు. [హము.
వరాహుఁడు. సం. విష్ణువు, ఆదివరా
వరి. సస్యవిశేషము; శాలిధాన్యము. సం. పిల్లపీఁచరు †.
వరించు. సం స. క్రి. కోరు.
వరిక. పక్షి విశేషము.
వరికూడు. శాల్యన్నము.
వరిగ వా. వరగ.
వరిగలు. వా. వరగలు.
వరిగుండము నీటిబూరకము.?
వరిగెలు. వా. వరకములు.
వరిబీజము. ఒక వృషణవ్యాధి.
వరియ. తోత్రము.
వరియించు. రూ. వరించు.
వరివసితుఁడు. సం. విణ. ఉపాసింపఁబడినవాఁడు; సేవింపఁబడిన గుర్వు దేవత మొ.
వరివస్య. సం. ఉపాసన; సేవ; పూజ.
వరివస్యితుఁడు. సం. విణ. వరివసితుఁడు.
వరిష్ఠము. సం. మిరియము; రాగి; తీతువు. విణ. మిక్కిలి విశాలము; మిక్కిలి శ్రేష్ఠమైనది. [మిక్కిలి గొప్పవాఁడు.
వరిష్ఠుఁడు. సం. మిక్కిలి శ్రేష్ఠుఁడు;
వరీయస్సు. సం. ఒక యోగము.
వరీయుఁడు. సం. విణ. మిక్కిలి శ్రేష్ఠుఁడు; మిక్కిలి పడుచువాఁడు.
వరుఁడు. సం. పెండ్లికొడుకు; మగఁడు; అల్లుఁడు; అధిపతి. విణ. శ్రేష్ఠుఁడు.
వరుగు. ఎండవేసిన కాయ దినుసు; గృధ్ర విశేషము. : : [శేఁప.
వరుగుఁజేఁప. ఉప్పు మత్స్యము, ఉప్పుఁ
వరుజు. మడిగవిమ, మళ్ళకుఁగట్టిన గట్టు.
వరుణపాశము. సం. సొరఁడు.?
వరుణము. సం. ఉలిమిరి†; జలము; దినము యొక్క పదునాలవ భాగము.
వరుణాత్మజ. సం. కల్లు.
వరుణుఁడు. సం. ఒక దిక్పాలకుఁడు.
వరుమానము. వచ్చుఁబడి, రాబడి.
వరుస. పంక్తి; పరంపర; వంతు; క్రమము; బంధుత్వక్రమము; సామ్యము; విధము.
వరుసమొగ్గరము. దండవ్యూహము.
వరూథము. సం. కవచము; గృహము; చక్రరంధ్రములఁ దొప్పించు సెమ్మెలు;? రథముపైకప్పెడివ్యాఘ్రచర్మాదికము.?

వరూథిని. సం. సేన; ఒకయచ్చర.
వరేణ్యుఁడు. సం. విశే. ముఖ్యుఁడు, శ్రేష్ఠుఁడు. [తీయనమూహము, తెగ.
వర్గము. సం. వర్గు, అధ్యాయము; సజా
వర్గావర్తి. మార్పు.?
వర్గించు. సం. స. క్రి. వర్గుచేయు.
వర్గు. పేరువరుసగాత్రాసినలెక్క; వర్గువు.
వర్గువు. వర్గము, గ్రంథభాగము.
వర్చస్కము. సం. మలము.
వర్చస్సు. సం. తేజము; మంచిరూపము; మలము; శుక్లము. [వధము.
వర్జనము. సం. విడుపు; ఈవి; హింస;
వర్జనీయము సం. విశే. వర్జింపఁదగినది.
వర్జించు. సం. స. క్రి. విడుచు.
వర్జితము. సం. విశే. విడిచిపెట్టఁబడ్డది; తీసివేయఁబడ్డది.
వర్జ్యము. సం. విడువఁదగిన దోషయుక్త కాలము విశే. విడువఁదగినది.
వర్ణకము. సం. మైపూఁత; పూఁత; చందనము; పీలిరంగుమెు. (ఆంధ్రవ్యాకరణమునందు) ప్రత్యయము.
వర్ణకుఁడు. సం. బట్టువాఁడు.
వర్ణకారిక. సం. ముగ్గు.
వర్ణనము. సం. పొగడ్త, స్తోత్రము.
వర్ణపుష్పము. సం. పెద్దగోరింట†; వన్నెపూలు, ఒకధాన్యము; వన్నెచెట్టు.
వర్ణము. సం. అక్షరము; పూఁత; బంగారు; రూపము; మైపూఁత: భేదము; శుక్లాది; (ఇవి ఐదు—శుక్లము, కృష్ణము, పీతము, హరితము, రక్తము.) బ్రాహ్మణాదిః; (బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రజాతులు) స్తుతి; యశము; గుణము; ఏనుఁగుమీఁద పఱచెడు చిత్రకంబళము.
వర్ణరూపిణి. సం. సరస్వతీదేవి.
వర్ణాటుఁడు. సం. గాయకుఁడు; చిత్తరువు వ్రాయువాఁడు; స్త్రీ వలన జీవనము చేయువాఁడు.
వర్ణి సం. బ్రహ్మచారి; చిత్తరువువ్రాయువాఁడు; వ్రాఁతకాఁడు.
వర్ణించు. సం. స. క్రి స్తుతించు.
వర్ణిత. సం. తెలుపు మొదలగువన్నె; బంగారువన్నె.
వర్ణితము. సం. విశే. స్తుతింపఁబడినది.
వర్ణిలింగి. సం. వేషధారి. [గుజ్జుపుడెక్క.
వర్తకము. బేరము. సం. వెలిచెపిట్ట;
వర్తకుఁడు. బేరము చేయువాఁడు.
వర్తనము. సం. ప్రవర్తనము, నడవడి; జీవనము.
వర్తని. సం. త్రోవ; కాలిజాడ; కదురుబిల్ల; కనుఱెప్ప. [వర్తించువాఁడు.
వర్తనుఁడు. సం. విశే. పొట్టివాఁడు;
వర్తమానము. వృత్తాంతము. సం. విశే. జరగుచున్నది; నడచుచున్నది.
వర్తి. సం. వృత్తి; దీపపువత్తి; దీపము; పరిమళద్రవ్యాదులు కూర్చి మాత్రెసగండపుబిల్ల; అత్తరుబిల్ల; పూసెడు వాగర; కాటుక; తరుస. విశే. వర్తించువాఁడు.
వర్తించు. సం. అ. క్రి. ప్రవర్తించు, ఉండు
వర్తిక సం. పిట్టింత; జుట్టుపు†.
వర్తికము. సం. పూనకల్లంకి.
వర్తిధూపము. సం ఊఁదువత్తి.
వర్తిలు(ల్లు). రూ. వర్తించు.
వర్తిష్ణువు(ఁడు). సం. విశే. వర్తించువాఁడు.
వర్తులము. సం. విశే. గుండ్రనిది.
వర్తులాభరణము. సం. బవిర.
వర్త్మము. సం. త్రోవ; కనుఱెప్ప
వర్ది. వర్తమానము; అజ్ఞ.
వర్ధకి. సం. వడ్లంగి, వడ్లవాఁడు.
వర్ధనము. సం. పెరుఁగుట; సఱకుడు. విశే. పెరుఁగునది.
వర్ధమానకము. సం. మూఁకుడు.
వర్ధమానము. సం. ఆముదపుఁ జెట్టు; మూఁకుడు; రాజగృహరచనావిశేషము; అభినయహస్తవిశేషము. విశే. వృద్ధి నొందుచున్నది.
వర్ధమానుఁడు. సం. విష్ణువు. విశే వృద్ధి నొందుచున్నవాఁడు.
వర్ధించు. ప్రే. పెంచు.
వర్ధితము. సం. విశే. వృద్ధినొందింపఁబడినది, పెంచఁబడినది; నఱకఁబడినది; నిండినది
వర్ధిల్లు. సం. అ. క్రి. పెరుఁగు. [వాఁడు.
వర్ధిష్ణువు(ఁడు). సం. విశే. వృద్ధినొందు
వర్ధ్రి. సం. తోలువాఱు.

వర్మము సం. కవచము. [నాడు.
వర్మితుడు. సం. విశే. కవచము తొడిగిన
వర్మువు. సం కవచము. [ముఖ్యురాలు.
వర్య సం. తనంతటనుగనివరించునట్టి.స్త్రీ;
వర్యుడు. సం. విశే. శ్రేష్ఠుడు.
వర్ష. సం. ఋ వానకాలము.
వర్షణము. సం. వాన కురియుట.
వర్షము సం. సాం; సంవత్సరము; మేఘము; జంబూద్వీపము; భారతాది; (ఇవి తొమ్మిది-భారతము, రమ్యకము, కింపురుషము, హరి, భద్రాశ్వము, కురువు, హిరణ్మయము, ఇలావృతము, కేతుమాలము.) [కావలివాడు.
వర్షవరుడు సం. కొజ్జా; అంతఃపురపు
వర్షాభువు. సం అడుకప్ప; ఎఱ్ఱ; గలిజేఱు; కప్ప; పట్టుపురుగు. విశే. వర్షాకాలమునందు బుట్టినది.
వర్షాభ్వి. సం. ఆడుకప్ప
వర్షాశనము. వా. రాజులు మొదలగువారు విద్వాంసులు మొదలగువారికి సంవత్సరమున కొకతూరి యిచ్చెడు సంవత్సరగ్రాసద్రవ్యము.
వర్షించు సం అ. క్రి. వాన కురియు.
వర్షీయుడు. సం. విశే మిక్కిలి వృద్ధు.
వర్షోపలము సం. వాన కురియునప్పుడు పడెడి రాయి. వడగల్లు.
వర్ష్మము. సం. శరీరము; మిక్కిలి చక్కని రూపము; కొలత.
వఱ. మేర.
వఱకు. అవ్య. వరకు, దాక, పర్యంతము.
వఱగొద్దము వంకరమాట.
వఱడు. గంధిలము, పెద్దజాతికుక్క; నక్క.
వఱద. ప్రవాహము; అతిశయించిన ప్రవాహము.
వఱదగుడి. సూర్యాదిపరివేషము.
వఱదవాఱు. అ. క్రి. ప్రవహించు; నెఱ . దలువాఱు.
వఱపు. వానలేమి, అవగ్రహము.
వఱల. అప. వృద్ధతపస్వి.
వఱలు. అ క్రి. ఒప్పు; ప్రకాశించు; ప్రవర్తిల్లు; వ్యాపించు.
వఱువట్లు. బ. మిక్కిలి రొంటుటలు.
వఱువట్లుగొను. అ. క్రి మిక్కిలిరయుండు.
వఱువాత. క్రి. ప్రాతఃకాలమున.
వఱువాయి. ప్రభాతకాలము.
వఱ్ఱియ. చీటిక.
వఱ్ఱు. ప్రవాహము; అతిశయము, హాలాదికి
వఱ్ఱె. చీటిక.
వఱ్ఱొద్దు అ. క్రి. ప్రవహించు.
వల. ఆనాయము, మత్స్యములను పట్టెడు జాలము; మృగములు పక్షులు మొదలగువానిని బట్టెడు వాగురి; కామము. విశే. వలను శబ్దముయొక్క అంతరూపము.
వలందావారు. దబ్బివారు.
వలందుబాజే. వలందావారి సైన్యము.
వలకు-వు. దిక్కు. [అనుకూలము.
వలంతి. స్త్రీ. విశే నేర్పరి; అధీనము;
వలకట్టు. స. క్రి. అనుకూలపఱచు.
వలకడ. దక్షిణదిక్కు.
వలకాక. మన్మథ తాపము.
వలకాడు కాముకుడు. [పించునది.
వలకారి. విశే. వలపించు వాడు; వల
వలకోట. ప్రేమయను దుర్గము.
వలక్షము. సం. తెలుపు విశే. తెల్లనిది.
వలగొను. స. క్రి. ప్రదక్షిణించు, చుట్టివచ్చు
వలగ్నము. సం. దేహముయొక్క మధ్యము, నడుము. [మోహించు.
వలచు. అ. క్రి. పరిమళించు. స. క్రి. కోరు;
వలచుట్టు. వలగొనుట. స క్రి. వలగొను.
వలజ. సం. చక్కని రూపుగల స్త్రీ; భూమి. [పురద్వారము; యుద్ధము.
వలజము సం. వరిమడి; పైరు; ధాన్యరాశి;
వలతి. స్థానము. [వద్దు; కూడదనుట.
వలదు. అధిక్యము. విశే. అధికము. అవ్య.
వలదొర. రతిపతి.
వలన. అప. పంచమీ విభక్తియందువచ్చెడు ఒక ప్రత్యయము. (నీ వలన, నా వలన అని.) [గుడు; ఇష్టి.
వలనము. సం. కంటిపాప తిరుగుడు; తిరు
వలను. దిక్కు; నైపుణ్యము; పార్శ్వము; ఉపాయము; నేర్పు; ప్రదక్షిణము; శకునము; విధము; ఒప్పిదము; శుచిత్వము; అనుకూల్యము. విశే. కుడి; దక్షిణము; యుక్తము.

వలపక్షము. మి. పక్షపాతము.
వలపల. దక్షిణ భాగము, కుడివైపు.
వలపలగిలుక. రేఫముయొక్క రూపాంతర నామము.
వలపలించు. స. క్రి. ప్రదక్షిణించు.
వలపు. పరిమళము; ఇచ్ఛ; గంధము; మోహము; యువక యువతీ సంభృత ప్రేమ.
వలపుకత్తియ } విం. కాముకి.
వలపుకత్తె
వలపుకాఁడు. విణ. కాముకుఁడు.
వలపుకీలు. నీవీబంధము
వలపుమోపరి. గంధవహుఁడు, వాయువు.
వలపురాయఁడు. రతిపతి, మన్మథుఁడు.
వలపురుగు. తేలు.
వలబిటాకు. విటంకము.
వలభి. సం. ముంజూరు, కోణిగ; చంద్రశాల.
వలమానము. సం. విణ. తిరుగుచున్నది; చలించుచున్నది.
వలము. విస్తారము; స్థౌల్యము. విణ. స్థూలము; విస్తృతము.
వలమురి. దక్షిణావర్త శంఖము; విష్ణుశంఖము.
వలమురితాలుపు. శంఖి, విష్ణువు.
వలయము. సం. (చేతి) కడియము; కంఠమాల; చుట్ట.
వలయితము. సం. విణ. చుట్టఁబడినది.
వలయు. అ. క్రి. ఇష్టమగు; ఆవశ్యకమగు; యుక్తమగు; విహితమగు; వలయితమగు.
వలయును. క్రి. వలెను.
వలరాచేపని. గ్రామ్యధర్మము, రతి.
వలరాజు. రతిపతి, మన్మథుఁడు.
వలరాజుతల్లి. లక్ష్మీదేవి
వలరాజునూడు. శివుఁడు.
వలఱేఁడు. కైవర్తుఁడు; మన్మథుఁడు.
వలవంత. మన్మథవ్యథ.
వలవదు. వలదు, వద్దు.
వలవల. ఏడ్చుటయందు ప్రాలుటయందు అగు ధ్వన్యనుకరణము.
వలవలన. విణ. వదిలినది.
వలవాఁడు. వాగురికుఁడు.
వలస. రాజోపద్రవాదులచే దేశమువిడిచి పరదేశమునకుఁబోవుట.
వలసతియు అ. క్రి. వలస పోవు.
వలసపోవు. అ. క్రి. రాజోపద్రవాదులచే దేశమువిడిచి పరదేశమునకుఁబోవు.
వలసినది. విణ. ప్రియము, అపేక్షితము.
వలాహకము. సం. మేఘము; శ్రీకృష్ణుని రథపుగుఱ్ఱములలో నొకటి; పర్వతము.
వలాహకుఁడు. సం. రాక్షసుఁడు ?
వలి. శైత్యము; కంపము. విణ. శీతము. సం. కడుపుమీఁదిముడుత; ముడుత.
వలికి. బెగ్గురుపక్షి; శ్మశానము.?
వలికిరి. శబ్దము. ?
వలిగొను. అ. క్రి. చలిగొను; వణఁకు.
వలితండ్రి. ఆకాశము.
వలితము. సం. విణ. చుట్టఁబడినది; చలనము నొందినది.
వలితిప్ప. హిమవత్పర్వతము.
వలినుఁడు. సం. విణ. వళులుగలవాఁడు.
వలిపని. శైత్యోపచారము.
వలిపము. మడుఁగువస్త్రము; సన్నని తెల్లవస్త్రము. విణ. పరిశుద్ధమైనది; తెల్లనిది.
వలిపిరి. చలి; వడఁకు.
వలిపిరిగొట్టు. విణ వడఁకువాఁడు.
వలిపె. సూక్ష్మవస్త్రము.
వలిపెము. వలిపము.
వలిభము. సం. అఁడుదానికోకకుచ్చెళ్లు ?
వలిభుఁడు. సం. విణ. వళులుగలవాఁడు
వలిగట్టు. శీతనగము, మంచుకొండ. రూ. వలిగుబ్బలి, వలిగొండ, వలిమలము.
వలిమలకూఁతురు. హైమవతి, పార్వతి.
వలిమలల్లుఁడు. గిరిశుఁడు, శివుఁడు.
వలిమిడి. పశువులకు కాలిమడమల యందుఁగలిగెడి రోగవిశేషము.
వలిమొలక. వాయుపుత్రుఁడు
వలియు. అ. క్రి సన్నగిల్లు; దయ్యు.
వలిరుఁడు. సం. మెల్లకంటివాఁడు.
వలివెలుఁగు. హిమాంశువు, చంద్రుఁడు. రూ. వలివెల్గు.
వలీకము. సం. ఇంటిచూరు.
వలీముఖము. సం. కోఁతి
వలుఁద. విణ. స్థూలము; పృథువు.
వలుకు. వళుకు.

వలువ-ము } సన్న వస్త్రము; వస్త్రము.
వలువు }
వలె. ద్ర. 'వలయును' అనుదాని కాదే శము; ఉపమావాచకము. (చంద్రుని వలెవని).
వలెవాటు. వల్లెవాటు. [తునియ.
వల్కము. సం. తోట, చెట్టు పట్ట;
వల్కలము. సం. నార, చెట్టుపైతోట.
వల్గ. సం. వాగె, గుఱ్ఱపు నోట కళ్లెము తగిలించెడి పగ్గము.
వల్గనము } సం. వేగముగా విడువఁబడి
వల్గితము } మీఁదికిఁ గాళ్లు కదలించుచు పాఱెడి అశ్వధారా విశేషము.
వల్గువు. సం. కప్ప పెంద్రుక; మేఁక పోతు. విణ. కోమలము; సుందరము.
వల్చు. అ. క్రి. స. క్రి. వలచు.
వల్ద. విణ స్థూలము; పృథువు.
వల్పము. విణ. పరిశుద్ధము; తెల్లనిది.
వల్పు. వలపు.
వల్మీకపాదుఁడు. సం. పుట్టకాలివాఁడు.
వల్మీకము. సం. పుట్ట. రూ. వల్మికము.
వల్మీకశింబి. సం. పుటతమ్మి†.
వల్ల. విణ. అనుకూలము. ద్ర. వలన.
వల్లకాఁడు. ఒలికి, శ్మశానము.
వల్లకి. సం. వీణె.
వల్లడి. అకారణమైన ఆపద; కొల్ల.
వల్లడికాఁడు. అకారణమైన ఆపద చేయు వాఁడు; చోరుఁడు.
వల్లభ. సం. ప్రియురాలు. [ప్రియము.
వల్లభము. సం. మేలిజాతి గుఱ్ఱము. విణ
వల్లభుఁడు. సం. విణ. ప్రియుఁడు, మగఁడు; అధిపతి.
వల్లము. వరపోల జాతె
వల్లరసి. ఒకానొక చెట్టు.
వల్లరి. సం. చిగిరించిన లేఁతకొమ్మ; తీఁగ; పూగుత్తి; చిగురుగుత్తి.
వల్లవుఁడు. సం. గొల్లవాఁడు; వంట వాఁడు; భీముఁడు.
వల్లి. సం. తీఁగె. [వేయించు.
వల్లించే. స. క్రి. వల్లెవేయు. ప్రే. వల్లె
వల్లిక. సం. తీఁగె. [యము.
వల్లిగము. బొక్కెనమీఁది యినుప వల
వల్లియ. వల్లెత్రాడు.
వల్లిహూరణము. సం. పుల్లబచ్చలి†?
వల్లువము. వరపోల జాతె.
వల్లూరము సం. ఎండినచేఁప; పంది సంజాడు; ఎండిన మాంసము.
వల్లె పశుబంధన రజ్జువు; వరుణుని పాశము చెప్పినది మరల మాఁటిఁ జెప్పుట. అవ్య. అంగీకారార్థకము; మంచిదనుట.
వల్లెతాలుపు. పాశి, వరుణుఁడు. రూ. వల్లె త్రాడు దాల్పు. [పట్టుకొనెడి త్రాడు.
వల్లెత్రాడు. వల్లె; ఎద్దు కొమ్ములకు వేసి
వల్లెవాటు. త్రాకువలె నుండునట్లు మడత పెట్టి వైచుకొన్న ఉత్తరీయము.
వల్వ-ము వస్త్రము; సన్న వస్త్రము.
వల్వంత. దుఃఖము.
వశ. సం. ఆఁడేనుఁగు; గొడ్డుటావు; గొడ్రాలు; కూఁతురు; పెండ్లాము; స్త్రీ. విణ. లోఁకువైనది.
వశంవదుఁడు. సం. విణ. మధురముగా మాటలాడువాఁడు; నీకు వశుఁడనయితి ననెడివాఁడు.
వశక్రియ. సం. వశీకరణము; వశము చేసి కొనెడు మంత్రతంత్రాది కర్మము.
వశము. సం. లోఁకువ; ఇచ్ఛ; ప్రభుత్వము. విణ. లోఁకువైనది.
వశవర్తి. సం. విణ. విధేయుఁడు.
వశి. సం. విణ. వ్యసనములు లేనివాఁడు; జయము గలవాఁడు.
వశికము. సం. విణ. శూన్యము.
వశి(సి)రము. సం. ఇందుప్పు; ఉత్తరేను;† గజపిప్పలి†.
వశిష్ఠుఁడు. సం. బ్రహ్మర్షి విశేషము.
వశీకరణము. సం. వశక్రియ; తత్సాధన మయిన మణి మంత్రాదులు. [లేయు.
వశీకరించు. సం. స. క్రి. లోఁకువగాఁ
వశ్యము. సం. అధీనము చేసికొనుట. విణ. లోఁకువైనది. [లోఁబడినవాఁడు.
వశ్యుఁడు. సం. అనుకూల మయినవాఁడు.
వశ్యౌషధము. సం. పెట్టుమందు.
వషట్కృతము. సం. విణ. హోమము చేయఁబడినది. (హవిస్సు.)

వస. వచ, ఒక మందు దినుసు. సం. వచ.
వసంతకడిమి. ధూళికదంబము†.
వసంతఘోషి. సం. కోకిల.
వసంతద్రుమము. సం. మామిడి†.
వసంతము. పసుపు సున్నము కలిపిన ఎఱ్ఱనినీళ్లు. సం. వసంతఋతువు; వసంత రాగము.
వసంతుఁడు. సం. వసంతకాలము, వసంతఋతువు, మన్మథుని చెలికాఁడు.
వసతి. సౌఖ్యము. విణ. సౌఖ్యకరము.
వసం. ఇల్లు; ఉనికి; రేయి; శిబిరము.
వసనము. సం. ఉనికి; బట్ట.
వసనాభి. గ్రా. వత్సనాభము.
వసపడు } అ. క్రి. వశపడు.
వసపోవు }
వసమదు, అ. క్రి. నిర్వేదించు, అలయు
వశము వశము, అధీనత. విణ. అధీనము, వశ్యము.
వసల(లా). కొయ్యకు అదుకు వేసెడు కొయ్య. [క్రుక్కినుండెడు కట్టడము
వసార(రా). పంచాది, కూటము నకు
వసి. మిక్కిలి; కొనచక్కని కొయ్య; మీఁదు మొనగా నాటిన మేకు; ముల్లు. సం. ఉ. క్రి.
వసించు. సం. అ. క్రి. ఉండు, వాసము చేయు. రూ. వసియించు.
వసిగొను. అ. క్రి. పూను, ఉత్సహించు.
వసిగోడ. లోపల వసికొయ్యలు నాటి పెట్టిన గోడ.
వసివాళ్లు. బ. మిక్కిలి వాడుటలు.
వసిష్ఠుఁడు. సం. బ్రహ్మమానసపుత్రుఁడు, ఒక బ్రహ్మర్షి.
వసుంధర. సం. భూమి. [ఒక పువ్వు†.
వసుకము. సం. చవుటుప్పు; జిల్లేడు†;
వసుగర్భ. సం. భూమి.
వసుదేవుఁడు. సం. శ్రీకృష్ణుని తండ్రి
వసుధ } సం. భూమి, రత్నగర్భ.
వసుమతి }
వసులపాఁతట ఒకదినుసు పందెపుపుంజు.
వసులు. అ. క్రి. తొలఁగు.
వసువు. సం. బంగారు; రత్నము; ధనము; ఒక పువ్వుము†; జలము; కిరణము; అగ్ని; వసురాజు; గణదేవతా విశేషము. (అష్టవసువులు— ఆపుఁడు; ధ్రువుఁడు; సోముఁడు; అధ్వరుఁడు, అనిలుఁడు, ప్రత్యూషుఁడు, అనలుఁడు, ప్రభాసుఁడు. విణ. మధురము.
వసూలు హిం. పోగుచేయుట.
వస్తాదు. హిం. ఉపాధ్యాయుఁడు; యజమానుఁడు; కసరత్తునేర్పువాఁడు.
వస్తి. సం. బట్టచెంగటిబద్ద; పొత్తికడుపు
వస్తువు. సం. బంగారము, దినుసు, సరకు, పదార్థము; కావ్యాచారమునమండలార్చిక యందు మధువు.
వస్త్యము. సం. ఇల్లు.
వస్త్రము. సం. వలువ, బట్ట. [జీతము; వెల.
వస్నము. సం. వస్త్రము; ధనము; కూలి;
వస్నస. సం. సన్నపునరము. [ఒకపదవ.
వహనము. సం. మోయుట, వహించుట;
వహము. సం. ఎద్దుమూఁపురము; వాహనము. [నుపయుక్తము.
వహవా. వహ్వా. ఆశ్చర్యసంతోషార్థము
వహి. దస్తరము, లెక్కపుస్తకము; పుస్తకము; విధము. సం. ఎండ్రి విణ కొలు.
వహించు. సం. స. క్రి. తాల్చు; ధరించు. రూ. వహియించు.
వహేలనము. సం. తెగడిక, అవహేళనము.
వహ్ని. సం. అగ్ని; చిత్రమూలము†.
వహ్నిశిఖము. సం. కుంకుమపువ్వు; కుసుమపువ్వు.
వాహ్నిసంజ్ఞకము. సం. చిత్రమూలము†.
వళకము. సం. తెలుపు. విణ. తెల్లనిది.
వళవు విధము; ఉపాయము.
వళాగ్రము. సం. క్రయుకభేదము ?
వళావళి. కుతూహలము; విజృంభణము.
వళావళికాఁడు. వ్యర్థభాషణుఁడు.
వళావళికాయ. కుతూహలముతో మరెడువాఁడు.
వళి. వడి. సం. కడుపుమీఁది ముడుత; ముడుత; యుక్త్యకరము. ?
వళిరుఁడు స. విణ ముల్లకంటివాఁడు.
వళుకు. తగవు; అపదేశము.

# వా

వా. నోరు; ఖడ్గధార.
వాఃకిటి. సం. నీరుపంది.
వాఃపతి. సం. వరుణుఁడు.
వాంచె. ప్రే. వంచు.
వాంఛ సం. కోరిక, ఇచ్ఛ.
వాఁఛించె. సం. స.క్రి. కోరు.
వాంఛితము. సం.విణ కోరఁబడినది.
వాంతము. సం.విణ. వాంతియొత్తఁబడినది; వెడలఁగ్రక్కఁబడినది.
వాంతి. సం. వమనము; వెడలఁగ్రక్కుట.
వాంశికుఁడు. సం. పిల్లంగ్రోవి యూఁదు వాఁడు. [వంకరయైనది.
వాఁక. వైపు; వఱద; గొందకాలువ. విణ.
వాఁకతాలుపు శివుఁడు, గంగాధరుఁడు.
వాఁకుడు. కంటకారిక.
వాఁగడుపు. వాఁపుగల కడుపు.
వాఁగరత. భత్రుత్రతీరము. రూ. వాగర్తి.
వాఁగు. అ.క్రి. వదరు; ప్రోఁగు; సైన్యము; కొండవాఁగు. బ. అలలు.
వాఁగుడు. ధ్వని, ప్రోఁగుడు.
వాఁచు. అ.క్రి. వాఁచిపోవు; ఊఁదు.
వాఁడి. ఆయుధాదులనైశిత్యము, పదను; శౌర్యము విణ. పదనైనది; తీక్ష్ణము; ప్రాగము; త్రిశస్త్రులలో మొదటిది. విణ. నిశితము.
వాఁడిగలాఁడు శూరుఁడు. [పోవు.
వాఁడిచెడు. అ. క్రి. కుంఠితమగు, మొక్క
వాఁడిమగఁడు. విణ. శూరుఁడు.
వాఁడిమి. తేజము; శౌర్యము.
వాఁడిముక్కువాఁడు. విణ. ఖరణఖుఁడు.
వాఁడు. స. (తచ్ఛబ్దమునకు మహదర్థక ప్రథమైక వచనరూపము.) ఆపురుషుడు; సంబంధార్థము; (నావాఁడు, వారి వాఁడు అని.) జాతివాచకము. (పుంగలవాఁడు చాకలవాఁడు అని) [వేసెడు చూఁడు.
వాఁత. తెవులుగొంటులైన పశ్వాదులకు
వాఁపి. విణ. వాఁపురోగముగలవాఁడు.
వాఁపిరి. ఏఁకరుట, ఏఁకట.
వాఁపిరిగొట్టు. విణ. వాపిరివాఁడు.
వాఁపు. శోఫరోగము, శ్వయథువు, ఊఁదు, ఏఁకట.
వాకట్టు. (మంత్రమూలికాదులచేత చేసెడు) వాగ్బంధనము. విణ. వాగ్బంధనము చేయునది. [విచారించుట.
వాకబుచేయుట. హిం. తెలిసికొనుట;
వాకము విణ వాటము.
వాకాటు, వాగ్వివాదము.
వాకిటిలెంకలు. ద్వారపాలకులు.
వాకిలి. తలుపు; ద్వారము.
వాకు. రూ. వాక్కు.
వాకుచి సం. కారుగచ్చకి.
వాకొను. అ.క్రి. మాటాడు; అను. ప్రే. వాకొల్పు, వాకొలుపు.
వాకొనుట. వచనము. [వాగ్దేవి.
వాక్కు. సం. పలుకు, మాట; పలుకుఁజెలి,
వాక్పతి. సం. బ్రహ్మ; బృహస్పతి; కవీశ్వరుఁడు, విణ. చొక్కఁగా మాటలాడువాఁడు.
వాక్యము. సం. పదపదార్థముల యొక్క పరస్పర సంబంధము చెడక యేకార్థత్వముగలిగి క్రియతోఁడ గాని కర్తతోఁడ గాని ముగిసెడి పదసముదాయము; మాట, కర్తృకర్మ క్రియాసంబంధముగల మాట.
వాక్రుచ్చు. స. క్రి. పేరుచెప్పు; చెప్పు.
వాగ. సం. వాగె, పగ్గ. [తూలిక.
వాగఱ. చిత్రకారుఁడు చిత్తరువు వ్రాసెడు
వాగఱా. చెఱువునకు నీరువచ్చు కాలువ.
వాగలము, వాగళ(ళ్ల)ము } ఖలముఖము, కళ్లెమునకు ముందుభాగము; కళ్లెము చుట్టు.
వాగాయిత్తము. వా. వాగ్వివాదము.
వాగియ. గుఱ్ఱపు వాగె.
వాగీశుఁడు. సం. రూ. వాక్పతి.
వాగీశ్వరి. సం. వాగ్దేవి.
వాగుజి. సం. బావంచి, కారుగచ్చకి.
వాగుర. సం. ఉరి, మృగములను పట్టెడి వల, బోను మొ.
వాగురికుఁడు. వేఁటకాఁడు, వాగురాజీవి.
వాగె. గుఱ్ఱపునోటకళ్లెముతగిలించెడిపగ్గము

వాగ్గులికుఁడు సం. అడపకాఁడు, తాంబూలదుఁడు.
వాగ్దేవి. సం. పలుకుఁజెలి, వాణి, సరస్వతి.
వాగ్మి. సం. చిలుక; బృహస్పతి. విణ. ప్రశస్తముగా మాటలాడువాఁడు, మాటకారి; సమర్థుఁడు.
వాఙ్మయి. సం. శబ్దబ్రహ్మమయి, వాగ్దేవి.
వాఙ్ముఖము. సం. ఉపన్యాసము, వాగుపక్రమము.
వాచ. సం. వాక్కు.
వాచంయముఁడు. సం. ముని, మౌని; మితభాషి. [శబ్దము.
వాచకము సం. వాచ్యార్థము తెలిపెడు
వాచస్పతి. సం. బృహస్పతి.
వాచాటుఁడు. సం. విణ. వదరుఁబోతు.
వాచాలుఁడు. సం. విణ. వదరుఁబోతు, తఱచు మాటలాడువాఁడు.
వాచించు. సం. స. క్రి. చెప్పు; చదువు.
వాచికము. సం. సమాచారము, వర్తమానము.
వాచ్యము. సం. అభిధచేఁ దెలియఁదగిన యర్థము. విణ. చెప్పఁదగినది; నిందింపఁదగినది.
వాచేగడము. పరిదేవనము.
వాచేరము. పరిదేవనము. [యాచించు.
వాచేఱచు. అ. క్రి. మొఱపెట్టు, దీనవృత్తితో
వాచవి. రుచి, నోటిరుచి.
వాచేరపము. పరిదేవనము.
వాచేరు. అ. క్రి. మొఱపెట్టు.
వాచూరు, ఇంటి ముంజూరు.
వాచూరుపట్టె. ఇంటిముంజూరుమూయునది
వాజపేయము. సం. యాగవిశేషము.
వాజము. సం. నెయ్యి; నీళ్లు; హవిస్సు; అంపగఱి; పక్షిఱెక్క; వేగము; ధ్వని; యజ్ఞము; అన్నము.
వాజి. సం. గుఱ్ఱము; పక్షి; బాణము.
వాజిదంతకము. సం. అడ్డసరము†.
వాజిబీ. హిం. విణ. సరియైన, న్యాయమైన.
వాజె. ఓజ; రోఁత. విణ రోఁతగలది.
వాజెము. పక్షి విశేషము.
వాటపడు. అ. క్రి. అనుకూలమగు.
వాటపద్యములు. గ్రా. బ. ఆటవిడుపు పద్యములు.
వాటము. విణ. జాఱుపుగా నుండునది; అనుకూలమయినది; పక్తమయినది; పొందికయినది; ఓర. సం. మార్గము; తోఁట; చుట్టు వెలుగువేసిన చోటు; వెలుగు; ఇండ్ల వరుస; భాగము.
వాటి సం. కూర మొదలగువాని తోట; కంచెతోట; కుటీరము; ఇంటితోఁట.
వాటిక. సం. తోఁట; ఇండ్ల వరుస.
వాటు. వైచుట; హతి. [పోయెడు కాలు.
వాటుఁగాలు. నడచునపుడు పక్కవాటుగా
వాటురాయి. దొంగలు వైచుటకు అనువుగా ఏరి తీసికొని పోయెడు రాయి.
వాటులాడు. అ. క్రి. కొట్లాడు.
వాట్యాలకము. సం. ముత్తవ పులగము†.
వాట్లీఁడు. విణ కొట్లాడువాఁడు.
వాడ. తావి; వీథి; ఇండ్ల వరుస.
వాడఁబాఱు. అ. క్రి. వాడు.
వాడకట్టు. వాటిక, వాడ, వీథి.
వాడగన్నేరు. కరవీరము, ఒక దినుసు గన్నేరు.
వాడగాలి. మలయ మారుతము.
వాడనిపువ్వులమ్రాను. కల్పవృక్షము.
వాడవదినె. వేశ్య; కులట. [యిల్లడ.
వాడిక. ఉపనిధి, చెప్పక చూపక యుంచిన
వాడు. మ్లాని, పుష్పాదులు వాడుట. అ. క్రి. ఖిన్నుఁడగు; మ్లానమవు. స. క్రి. ఉపయోగపఱుచు.
వాడుక. పనిపడుట, ఉపయోగము; అభ్యాసము, వ్యవహారము, లౌకికప్రసిద్ధి.
వాడుకపడు. అ. క్రి. అలవడు, పనుపడు.
వాడుకొను. స. క్రి. జనులు ప్రవాదముగా చెప్పుకొను; ఉపయోగపఱుచుకొను.
వాడుచు. ప్రే. వాడించు, వాడఁజేయు.
వాడుదల. వాడుక, అభ్యాసము.
వాడుదెంచు, వాడుపడు, వాడుపాఱు } అ. క్రి. మ్లానమగు.
వాడుముట్లు. బ. గృహోపకరణములు.
వాడెదవ. చెఱకు చివర, ఇక్ష్వగ్రము.
వాణి. సం. వాక్కు; సరస్వతి; నేఁత.

వాణిజ్యము. సం. వ్యాపారము; ఒక వైశ్యవృత్తి. [మత్తురాలు.
వాణిని. సం. నర్తకి, ఆటకత్తె; విదగ్ధ;
వాణీశుఁడు. సం బ్రహ్మ
ఘాతందయము. సం. పాము.
వాతకము. సం. సోమిదము†.
వాతకి. సం.విణ. వాతరోగముకలవాఁడు.
వాతకుంభము. సం. పిన్నుదురు.[వాఁడు
వాతగానివాఁడు. ఒట్టలకు రంగు వేయు
వాతఘ్ని సం. ఎక్కుడుదు†; పెన్నేరు†, ముయ్యాకుపొన్న†;శిముడి†;పులుగుడు†?
వాతపూరణము. సం.విణ ధ్వజవిశేషము, వ్యాసమాస్తాకృతిగల్గిన వాతపూరితచిహ్నము; శివాధిక్యమును తెలుపుకొల్పుటకు శైవులు ప్రదర్శించుమతచిహ్నము.
వాతపోత(థ)ము. సం. మోదుగు†.
వాతప్రమి సం. గాలికి ఎదురు నడిచెడి మృగము
వాతము. సం. వాయువు
వాతమృగము సం. వాతప్రమి.
వాతరట్టు. విణ. వదరుపోతు. [వాఁడు.
వాతవాఁడి. విణ వాక్పారుష్యము గల
వాతసారథి సం. అగ్నిహోత్రుఁడు.
వాతసుతుఁడు. సం. వాయుపుత్రుఁడు.
వాతాయనము సం. కిటికీ.
వాతాయువు. సం. జింక.
వాతారి. సం. ఓమము; ఎఱ్ఱాముదము†; కందర†; శొరింద†; జీడి†; జెముడు†; నల్లవావిలి†; పిల్లపీచర†; పుత్రదాత్రి†; భారంగి†; వాయువిళంగము†.
వాతికాసు. వా. లంచము.
వాతిబియ్యము. దహనము చేయునపుడు బంధువులుపీనుఁగునోట వేసెడుబియ్యము
వాతులము. సం.వాయుసమూహము.విణ. వాతరోగి; వెఱ్ఱెత్తినది. [చంచి.
వాతూలము. సం. వాతులము;గాలిసుడి
వాతెర(ఱ). అధరము, పెదవి.
వాతెఱకెంపు. దంతక్షతము.
వాత్య. సం. వాయుసమూహము,తుపాను.
వాత్సకము. సం. వత్సములసమూహము.
వాత్సల్యత. సం. దయాళుత్వము.

వాత్సల్యము సం.ప్రేమ;వాత్సల్యరసము. విణ. వాత్సల్యముగలది.
వాత్స్యాయనుఁడు. సం.కామసూత్రములు రచించినఒకముని; న్యాయసూత్రభాష్యకర్తయైన ఒక ఋషి.
వాదడుచు అ. క్రి వాదాడు, వాదించు.
వాదనము సం. వాద్యము;వాయించుట.
వాదము. సం వాగ్వివాదము; సవాదము; తగవు.
వాదర (ఖడ్గాగ్ర) తీక్ష్ణధార.
వారాడు. అ. క్రి వాదించు.
వాది. సం. తగవునకు పోయినవాఁడు; రసవాదము నెఱింగినవాఁడు. విణ. వాదించువాఁడు. [లాడు.
వాదించే. సం. అ. క్రి. వాదాడు; తగవు
వాదిదు. అ. క్రి. వాదముచేయు; వాదమునిడు. [వాద్యములు.
వాదిత్రము. సం. వాద్యము;చతుర్విధమైన
వాదు. వాదము.
వాదులాఁడు. విణ. వాదాడువాఁడు.
వాదోడు. మాటకుసహాయము; పనులకు నాలికచేతులు మొదలగుఁగల తెవుళ్లను పరికింప నోటఁజొప్పించి నోయితెఱపించుటకై యేర్పఱచిన దార్వాయసరూపయంత్రవిశేషము.
వాద్దెము. వాద్యము.
వాద్యము సం. వాయిదము. (చతుర్విధవాద్యములు—తతము, అవనద్ధము, సుషిరము,ఘనము—వీణాదితంత్రీవాద్యము, మృదంగాది చర్మవాద్యము, సన్నాయి మొదలైన సుషిరవాద్యము, తాళాది ఘనవాద్యము.)
వార్ధ్రీణసము. సం. ఛాగవిశేషము; ఖడ్గమృగము; ఎఱ్ఱనికంఠము శిరస్సు తెల్లని ఱెక్కలుంగల ఒకపక్షి.
వాన. వర్షము; వర్షాకాలము.
వానకాళ్లు. బ. వర్షధారలు.
వానకోయిల. గాతికపక్షి; సర్పవిశేషము. రూ. వానకోవెల.
వానజొలిపులుఁగు. హంస.
వానతఱి. వర్షాకాలము; వర్షఋతువు.

వాననెచ్చెలి. వా. కోయిల; వరుణుఁడు

వానపాము } గండూపదము, ఎఱ్ఱి.
వానపేగు }

వానప్రస్థము. సం. మూడవ ఆశ్రమము; ఇప్పి†; మోదుగు†.

వానప్రస్థుఁడు. సం. తృతీయాశ్రమస్థుఁడు

వానము. సం. కట్టుపని; చాఁప; గతి; వాసన; సారంగము. విణ. వరుగు, ఎండినకాయ మొ॥; అడవిది.

వానరము సం. కోఁతి.

వానరాయి. వర్షోపలము.

వానస్పత్యము. సం. పూచి కాచెడు చెట్టు

వానాయుజము. సం. వనాయు దేశము నందుఁబుట్టినగుఱ్ఱము రూ. వనాయుజము

వాని. రూ. వాఁడి.

వానించు. స. క్రి. వలచు.

వానీఁడు. వానెకులము వాఁడు; కుబేరుఁడు.

వానీరము. సం. ప్రబ్బ†.

వాను. స. క్రి. కుండలము చేయు.

వానె. వైశ్యకులవిశేషము.

వానెత. వానెకులముగాఁడుది.

వానేయము. సం. కైవడిముస్తె†.

వాపదండము. సం. సేఁతపలక.

వాపము. సం. గొఱుగుట; విత్తుట; సేయుట.

వాపసుచేయు హిం. స. క్రి మార్చు, మఱి యొకటియిచ్చు; మరల నిచ్చివేయు, తిరస్కరించు.

వాపారము. మి. కంరపారము.

వాపి. సం. నడబావి, దీర్ఘిక; కోనేఱు.

వాపితము. సం. విణ. గొఱుగఁబడినది; విత్తఁబడినది.

వాపు. రూ. వాయింపు.

వాపుచ్చు. స. క్రి. నోరుతెఱచు; చెప్పు.

వాపోక. అఱచుట; ఏడ్చుట. [చేయు.

వాపోవు. అ. క్రి. ఆక్రందించు; రోదనము

వాప్యము. సం. చెంగల్వకోష్టు†.

వామ. సం. దుర్గ; కామిని; సుందరి, స్త్రీ.

వామదేవుఁడు. సం. శివుడు; ఒకముని.

వామన. పక్షివిశేషము.

వామనగాయ. ఊరుఁగాయకు ఉపయుక్తమైన ఒక దినుసు కాయ. [ఖండము

వామనగొమ్ము. ఊరవేసిన వామనగాయ

వామ-పాతుకాఁడు. పక్షివిశేషము.

వామనము. సం. దక్షిణపు దిక్కునందలి యేనుఁగు; ఊడుగు†.

వామనములు. బ. వామనగాయలు.

వామనుఁడు. సం. విష్ణుమూర్తి విశేషము. విణ. పొట్టివాఁడు; భజింపఁదగినవాఁడు.

వామము సం. ధనము; స్తనము. విణ. ఎడమది; సుందరము; ప్రతికూలము.

వామలూరము. సం. పుట్ట. రూ. వామలూరువు.? [స్త్రీ; స్త్రీ.

వామలోచన సం. చక్కని కన్నులుగల

వామి గడ్డిరాసి. సం. ఆఁడు గుఱ్ఱము; ఆఁడు గాడిద; ఆఁడు ఒంటె; ఆఁడునక్క

వాముఁడు. సం. శివుఁడు; మన్మథుఁడు

వాము. వా. ఓమము†; బంధుత్వము స. క్రి. జాఱు; జవురు; చేతుల కుప్పఁజేసి ఎత్తు.

వాయ. దంచుటకై ఱోటిలో నొకతూరి పోసెడుధాన్యము; కొండసందిచ్చినసేల.

వాయదండము. సం. సాలెవాఁడు సేఁత నరితట్టెడు పలక.

వాయనము. సం. వ్రతోద్యాపన కాలము నందు స్త్రీలు ముత్తయిదువులకు ఉపాయనముగా నిచ్చెడు మోదకము మొ.

వాయఘు. విణ. వ్యర్థము.

వాయవ్యము. సం. విణ. వాయు సంబంధమైన దిక్కు మొ. [ద్రవము.

వాయసము. సం. కాకి; అగలు†; సరళ

వాయసారాతి, సం. గుడ్లగూబ.

వాయసి. సం. కాఁచి†; కాకిమేడి†

వాయసోలి. సం. కాకోలి†

వాయి. నోరు; ముఖము; కత్తియంచు; వాయువు. [మోయించు.

వాయించు. స క్రి. వాదనము చేయు, వ్రమోయించు.

వాయింట. అజగంధ† [చుట.

వాయింపు. (వీణాది) వాదనము, వాయించుట.

వాయిదము. వాద్యము.

వాయిదా. హిం. గడువు.

వాయిదార పంకలుగల కత్తి

వాయివిడం(ళం)గము చిత్రతండులు, క్రిమిఘ్నము† రూ. వాయువిడం (ళం) గము.

వాయుపుత్రుఁడు. సం. హనుమంతుఁడు, భీముఁడు. రూ. వాయునందనుఁడు; వాయుసుతుఁడు మొ.
వాయువు. సం. వాతము; గాలి (పంచప్రాణములు — ప్రాణము మొ. పంచోపవాయువులు — నాగము; కూర్మము; కృకరము; దేవదత్తము; ధనంజయము)
వాయువేగి. సం. సుక్కకియ్యఁబడిన ఒక పేరు.
వాయుసఖుఁడు. సం. అగ్నిహోత్రుఁడు.
వాయోడు. అ.క్రి. మాట పిరికియగు.
వార. ఎనిమిది పుంజముల నూలు; (లెక్కల యందలి) ఎచ్చుతక్కువలు; దరి.
వారంటు. ఇం. ఒకనిని పట్టుకొనుటకు అధికార పత్రిక.
వారఁబట్టు. స.క్రి. ఆపోశించు. [అనుట
వారక. అవ్య. సంతతము, శమింపక
వారకము. లేనికాలమునందు వృద్ధ్యాదులు లేక యుపయోగార్థ మొకరికిచ్చి కలిగిన కాలమునందు మరలఁ బుచ్చుకొనెడు ధనము మొ. సం. ఒక గుఱ్ఱపు నడక. వి. వారించునది
వారడ. తాటాకు వారిన చివ్వ.
వారడి నష్టి, లోపము.
వారడు. స.క్రి అప చాలించు.
వారణ ఒప్పగా ? సం. చెలియలికట్ట ?
వారణబుస. సం. అరటి†. రూ. వారణవృష. [ఏనుఁగు; కవచము.
వారణము. శ్యేనభేదము. సం. నివారించుట;
వారణాసి. సం కాశి.
వారధి. వంతెన.
వారము. గుఱ్ఱము. సం. సూర్యాదివాసరము; (ఇవియేడు-సూర్యవారము (ఆదివారము, భానువారము), సోమవారము, మంగళవారము, బుధవారము, బృహస్పతివారము, శుక్రవారము, శనివారము) ఏడుదినములు; తడవ; సమూహము; వాకిలి; క్షణము; కల్లుగిన్నె; కుబ్జకము†
వారముఖ్య. సం జనులచేత సత్కరింపఁబడిన వేశ్య, ఉత్తమవేశ్య.
వారయాత్రికుఁడు. సం. పెండ్లిచుట్టము.? బ వరునితో వచ్చినవారు, పెండ్లికొడుకు వంకవారు.?
వారవాణము. సం. కవచము; చొక్కా.
వారసు. హిం. ఆస్తి-కర్త.
వారస్త్రీ. సం. వేశ్య. రూ. వారకాంత, వారాంగన మొ.
వారాణసి. సం. కాశి.
వారాంనిధి. సం సముద్రము.
వారాశి. సం సముద్రము. రూ. వారిరాశి.
వారాహి. సం. ఒకమాతృక; అడవియాఁడుపంది; పాఁచితీఁగ; నేలతాడు†.
వారి. సం. ఉదకము; కురువేరు†; వాక్కు, సరస్వతి; కుండ; ఏనుఁగుల కొట్టము.
వారించు. సం. స. క్రి. నివారించు.
వారిజభవుఁడు సం. బ్రహ్మ. రూ. వారిజభువు మొ.
వారిజము. సం. తామర; శంఖము; శంబూకము; లవంగము†; దొనయుప్పు.
వారిపేము. బాడిద†: కొండబూరుగు†.
వారిజవైరి. సం. చంద్రుఁడు.
వారిణి చిన్నచేఁపలను బట్టెడు సాధనవిశేషము; తోలుమోకు.?
వారిణపీఁట. కాఁడి యెడికోల నడుమనుండుపలక. [ముస్తె†; కురువేరు†.
వారిదము. పారిభద్రము†. సం. మేఘము;
వారిధి. సం. సముద్రము, వారినిధి.
వారిపర్ణి. సం. నాఁచు†.
వారివాహము. సం. మేఘము.
వారు స క్రి. రెండుచేతులతో తాటాకు ఓర చివ్వు. అ క్రి. ఉడుగు; వడియు. స. వాండ్రు. (ఆ స్త్రీలు; ఆ పురుషులు.) పూజ్యవాచకము. (అయ్యవారు అని.)
వారుఁడు. సం. శివుడు.
వారుచే. అ.క్రి. స.క్రి. ప్రే. వార్చు.
వారుణి. సం. పడమటిదిక్కు; కల్లు; శతభిష నక్షత్రము; ఒక దినుసు గఱిక†; అగస్త్యుఁడు.
వారుపు రూ. వార్పు.
వారుపు-డు. గంజి.
వారువపుసేన్నము. అశ్వమేధయాగము.
వారువము. గుఱ్ఱము.

వార్చు. అ.క్రి. ఆచమించు. (సంధ్యవార్చె
నని) స. క్రి. ప్రతీక్షించు, కనిపట్టు;
ప్రే వారఁజేయు. (గంజివార్చెనని.)
వార్డరు. ఇం.చెరసాలలోనుండుబంట్రౌతు.
వార్త. సం. వర్తమానము, వృత్తాంతము;
వర్తనము; జీవనోపాయము; అర్థానర్థ
వివేచనవిద్య; వార్తాకము†.
వార్తకాఁడు. మి. వార్తావహుఁడు.
వార్తము. సం పొల్లు; ఆరోగ్యము. విశ.
రోగముతీఱినది; జీవనోపాయముగలది.
వార్తాకము. సం. వంగ†; వంకాయ
వార్తాకి. సం. ములక†; నేలములక†.
వార్తావహుఁడు సం. కృషివాణిజ్యాదుల
చేత జీవించెడి వర్తకుఁడు; వార్తలు
గొనిపోవువాఁడు.
వార్తికము. సం. ఉక్తానుక్త దురుక్తార్థ
ములను వ్యక్తము చేసెడు గ్రంథము;
ఏట్రింత.
వార్తికుఁడు. సం. చారుఁడు; వైశ్యుఁడు;
దూత, వార్తలు గొనిపోవువాఁడు.
వార్ధకము. సం. ముసలితనము; వృద్ధుల
సమూహము.
వార్ధక్యము. సం. ముసలితనము, నలువది
యేండ్ల తరువాతి యవస్థ.
వారి. సం. సముద్రము. [వాఁడు.
వార్ధుషికుఁడు. సం విశ. వడ్డి చేత జీవించు
వార్పు ఆచమనము; గంజి
వార్మణము. సం కవచముల సమూహము
వార్వపుటగ్గి. బడబాగ్ని.
వార్వము. గుఱ్ఱము.
వార్షికము సం. కలుఁ|కాంత† విశ.వాన
కాలమునఁగలిగినది; సంవత్సర సంబంధ
మైనది. [పెద్దవింటికోల.
వాఱంటువిల్లు. తాళ్లపనివారవాఱుగట్టిన
వాఱు. సన్నగాఁ గోసిన తోలు.
వాఱెన. నొగతో కాఁడిని చేర్చి కట్టెడు
వాఱు మొ||; ఏఁడికోలతో కాఁడిని చేర్చి
కట్టెడువాఱు మొ||; ముంగిసద్రమానితో
గడను చేర్చికట్టెడు వాఱు మొ.
వాఱెనపీఁట. ఏఁడికోలను కాఁడికిని
నడుమ చేరికగా నుండెడుకొయ్య.

వాలకము. మోసము; వేషము; ఆకారము
సం. ఉంగరము; నూడిగము.
వాలధి సం. కుచ్చుగలతోఁక, ఏనుఁగు
గుఱ్ఱము మొదలగువాని తోఁక.
వాలపాశ్యము. సం. జడబిళ్ల; నాగిడిబిళ్ల;
సిగపూవు. [డుక; కత్తి.
వాలము. బెబ్బులి. సం. తోఁక; తలవెం
వాలయించు. ప్రే నిర్బంధించు.
వాలఱుగుడు. వాలిఁడికోతి.
వాలవాయజము. సం. వైడూర్యము.
వాలహస్తము. సం. కేశసమూహము;
వెంట్రుకలకుచ్చుగల తోఁక.
వాలాయము నిర్బంధము. విశ. అనివా
ర్యము; నిరంతరము. క్రి. విశ. అవ
శ్యము; అత్యంతము. [నిర్బంధపఱుచు.
వాలాయించు. అ. క్రి. నిర్బంధపడు. ప్రే.
వాలారు. విశ. వాఁడియైనది.
వాలారు. స. క్రి. కులుకు; కత్తిని ఝళి
పించు. [రుఁడు.
వాలి. సం.ఇంద్రాంశముచేఁ బుట్టిన వాన
వాలిఁడి. తోఁకలేనికోఁతి. విశ తోఁక
లేనిది. [అంగిటిగుంట.?
వాలిక. విశ. దీర్ఘము; వాఁడియైనది. సం.
వాలు. కత్తి; దైర్ఘ్యము; వాఁడిమి; ప్రతా
పము. అ. క్రి. అతిశయించు; పక్షి మొ||
క్రిందికిదిగు; ఒఱగు; రొమ్ము మొ|| వంగు.
స. క్రి. అతిక్రమించు. విశ. దీర్ఘము;
వాఁడి; క్రూరము [గలస్త్రీ; స్త్రీ.
వాలుఁగంటి. విశాలములయిన కన్నులు
వాలుక. సం. ఇసుక.
వాలుకము. సం. నూఁగుదోస†.
వాలుకొంగ. బకము
వాలుగ. మత్స్యవిశేషము; మత్స్యము.
వాలుగటెంకి. మత్స్యవిశేషము. [థుఁడు.
వాలుగడాలు. మీనకేతనుఁడు, మన్మ
వాలుగదుపు. బొజ్జ.
వాలుగపాము. మత్స్యవిశేషము.
వాలుచు. ప్రే. వాలఁజేయు.
వాలుమేకృ. శుక్రుఁడు.
వాలుచూపు. ఓరచూపు.
వాలుడు. వాతారి†.

వాలుపు. వాల్చుట.
వాలుప్రొద్దు. పెత్తురుఁబ్రొద్దు, ప్రదోషము.
వాలుమగఁడు. విణ. శూరుఁడు
వాలుమెకము అడవిపంది.
వాలువ. రూ. వాలుగ.
వాలూరు. అ. క్రి ఆలస్యముగు.
వాలెము. రూ. వాలాయము.
వాల్కము సం. విణ నారది, చీరము.
వాల్గంటి రూ. వాలుగంటి.
వాల్గడుపు. వాలుగడుపు.
వాల్చు. రూ. వాలుచు.
వాల్మికము. సం. ఇంద్రధనుస్సు. ?
వాల్మీకి. సం. శ్రీమద్రామాయణమును రచించిన ఒకమహర్షి. రూ. వాల్మికి.
వాల్మీకుఁడు. సం. వాల్మీకి.
వాల్పు. రూ. వాలుపు.
వాల్లభ్యము. సం. దొరతనము.
వావదూకుఁడు. సం. విణ. వాగ్మి, వక్త, చక్కఁగా మాటలాడువాఁడు.
వావాదు. వాజ్ముఖము.
వావి. బంధురీతి, బంధుక్రమము.
వావింట. వాయింట.†
వావిక. కంఠము మొదటిగుంట.
వావిరి. క్రమము; అనుగతి; ఉత్కృష్టము. విణ. అత్యంతము; అనుగతము; ఉత్కృష్టము.
వావిలి. నిర్గుండి†.
వావురము. అశ్వము.
వావృత్తము. సం. విణ. వరింపఁబడినది.
వాశి. సం. బాడిస
వాశిక. సం. అడ్డసరము†.
వాశిత. సం ఆఁడేనుఁగు; స్త్రీ.
వాశితము. సం మృగపక్ష్యాదుల యఱపు విణ. వాసన కట్టఁబడినది.
వాస. ఇంటికి మీఁద పఱపెడు వాసము.
వాసంతము. సం. ఒంటె, కోయిల; తెమ్మెర. విణ. ఉంచబడినది; వసంతఋతువునఁ బుట్టినది.
వాసంతి సం. అడవిమొల్ల†; పువ్వుల గురివెంద†; బట్టకడిమి†.
వాసకము. సం. ఇల్లు; అడ్డసరము†.
వాసకసజ్జిక. సం. పడకిల్లు సింగారించి తాను సింగరించుకొని ప్రియుని కొఱకు వేచియుండెడు నాయిక.
వాసగృహము సం పడకిల్లు.
వాసతేయి. సం. రాత్రి.
వాసన. సం. పరిమళము; ప్రత్యాశ; మునుపు అనుభవించినదాని స్మృతి.
వాసనకొడుపు. మి. పెద్దయూఁదువత్తి.
వాసనగడ్డి. గంధతృణము, భూతికము†.?
వాసనము. సం. వాసనకట్టుట; వస్త్రము. విణ వసనసంబంధమైనది.
వాసనరాజనాలు. బ. ధాన్యవిశేషము.
వాసపోయు అ. క్రి. వాసాలు పఱుపు.
వాసము. ఇంటికి మీఁద పఱపెడు పట్టె. సం. వస్త్రము; గృహము; నివాసము; అడ్డసరము†. [పొడి.
వాసయోగము. సం బుక్కా మొదలైన
వాసరము సం. దినము, ప్రొద్దు.
వాసవుఁడు సం. ఇంద్రుఁడు.
వాసస్సు. సం. వస్త్రము.
వాసాగారము సం. పడకటిల్లు; ఈట్టిల్లు.
వాసి. తారతమ్యము; భేదము; ఆధిక్యము; లాభము; ప్రసిద్ధి; పరిమితి. [బాడిస. బాగు. విణ. ఉత్కృష్టము; స్వస్థము. సం.
వాసించు. సం. అ. క్రి. వసించు. స. క్రి. వాసనకట్టు.
వాసిగ్రోలు. మురళి.
వాసిత. సం. ఆఁడేనుఁగు; స్త్రీ.
వాసితము. సం. వార్తము. విణ వాసన కట్టినది, పరిమళింపఁ జేయఁబడినది.
వాసియ. మురళి, పిల్లంగ్రోవి.
వాసుకి. సం. సర్పరాజము.
వాసుదేవుఁడు సం. శ్రీకృష్ణుఁడు, విష్ణువు.
వాసువు. సం. నాట్య పరిభాషయందు బాలిక.
వాసె. పిల్లంగ్రోవి.
వాసెగ్రోలు. పిల్లంగ్రోవి.
వాసెన. అవిసిపోక రొంపటి కుండ మూతి మూసికట్టిన గుడ్డ.
వాసెనకట్టు. వాసెనగుడ్డ కట్టుమంత్రికట్టు.
వాసెనకుడుము. ఇడ్డెన, అవంతిక.
వాస్తవము. సం. యథార్థము....
వాస్తవికము. సం. విణ. యథార్థమైనది.

Vignana Kendra

వాస్తవ్యము. సం. వసింపఁదగినది, ఉండఁదగినది. [స్థుఁడు ?
వాస్తవ్యుడు. సం. వసించువాఁడు; గృహ
వాస్తుకము. సం. చక్రవర్తి కూర †. రూ. వాస్తూకము.
వాస్తువు. సం. గృహము; గృహనిర్మాణమునకుఁ దగిన భూమి; ఒక దైత్యుఁడు; వాస్తుకము †
వాస్తైనవాఁడు. గ్రా. విణ. ఖ్యాతుఁడు.
వాస్తోష్పతి. సం. ఇంద్రుఁడు.
వాస్త్రము సం. విణ వస్త్రముచేతఁ గప్పఁబడిన రథము.
వాస్యము. సం. విణ. ఆచ్ఛాదింపఁదగినది.
వాహద్విషము సం. దున్నపోతు.
వాహనము. సం. ఎక్కఁదగిన యేనుఁగు గుఱ్ఱము పాలకి మొ.
వాహము. సం. గుఱ్ఱము; ఎద్దు; భుజము; వాయువు; ఇరుస
వాహసము. సం. పెనుఁబాము; నీళ్ళు పోవు తూము; నీరు చెంచలి †.
వాహితము. సం. విణ. దాఁటఁబడినది; దూకఁబడినది. [క్రింది చోటు.
వాహిత్థము. సం. ఏనుఁగు కుంభస్థలమునకు
వాహిని. వాగ్ధోరణి. సం. నది; సేన; సేనా విశేషము (ఎనుబదియొక్క రథములు, అన్ని ఏనుఁగులు, ఇన్నూటనలువది మూడు గుఱ్ఱములు, నన్నూట ఏవురు కాల్బంట్రును గలది). [సముద్రుఁడు.
వాహినీపతి. సం. సేనానాయకుఁడు;
వాహ్యము. సం వాహనము. విణ. మోయఁదగిన యెద్దు మొ.
వాహ్యాళి. స్వారి.
వాళి. పసులుపోవు దారి; వాడుక.

## వి

వి. అప. ది అనుదానికి బహువచనము (పెద్దవి, మంచివి అని); సంబంధార్థ బహువచనము (వానివి, నీవి అని).
వింగడము. విణ. విస్తీర్ణము; సుందరము; వింతయైనది; విపరీతము; వేఱైనది.
వింగడించు. స క్రి విభజించు.

వింజామర–ము. మి. తెల్లనిచామరము.
వింజిలి. మత్స్య విశేషము.
వింధ్యె. వింధ్య పర్వతము.
వింట ఆకర్ణించుట, వినుట.
వింటాలము. మల్లబంధ విశేషము.
వింటికోల. ఊళ్ళపనివానియొక్క ధనురాకారమైన సాధన విశేషము.
వింటినారి. ధనుర్గుణము.
వింటిపట్టు. ధన్వంతరము.
వింటిపసి. కామధేనువు.
వింటిరాసి. ధనూరాశి.
వింటివాఁడు. విలుకాఁడు.
విందు విందు.
వింత. ఆశ్చర్యము; అపూర్వము; అన్యము.
వింతరాలు విణ అన్యరాలు; వింతయైన స్త్రీ. [వాఁడు.
వింతవాఁడు విణ అన్యుఁడు; వింతయైన
విందు. బంధుమిత్రాదులకు పెట్టెడుభోజనము; ఆతిథ్యము, ప్రార్థనాపూర్వకముగా పెట్టెడు భోజనము; బంధువు; అతిథి
విందుపుడుగు ఒక దినుసు సాలెపురుగు.
విందువు. (ఁడు) సం విణ వేత్త, తెలిసినవాఁడు.
వింధ్య. సం. లవలి†; సన్నయేలకి.†
వింధ్యము. సం. ఒక పర్వతము.
వింధ్యుడు. సం. బోయవాఁడు.
వింశతి. సం. స ఇరువది విణ. ఇరువది సంఖ్యగలది
వింశము. సం.విణ ఇరువదవది. [వెలఁగ.
వికంకతము. సం. ములువెలమ†; ఉల్లి
వికచము. సం. కేశగ్రహము. విణ. వికసించినది; బోడిది, వెంట్రుకలు లేనిది.
వికట. సం. మాయాదేవి. [వాఁడు.
వికటకవి. సం. వికటముగా మాటలాడు
వికటము సం.విణ. వికృతము; విశాలము; సుందరము. [వంకరయగు.
వికటించు. సం. అ. క్రి ఎదురు తిరుగు;
వికత్థనము. సం. మిథ్యాప్రశంస; ఆత్మస్తుతి; మిష. [వేపెడి దూలములు.
వికరణి దూలములు. బ చిప్ప పెంకులు
వికర్తనుఁడు. సం సూర్యుఁడు.

వికర్మ. సం. శాస్త్రనిషిద్ధమైనకర్మ.
వికర్మికుఁడు. సం. అంగడి పారుపత్తెకాఁడు ?.
వికలము. సం.విణ. విచ్ఛేదము నొందినది.
వికలుఁడు. సం.విణ. వ్యాకులత్వము గలవాఁడు.
వికల్పము సం. అవాంతరకల్పము; ఒక యర్థాలంకారము; భ్రాంతి; మాఱుదల ద్వైశ్యము.
వికవిక. నవ్వుటయందగుధ్వన్యనుకరణము
వికస. సం. మంజిష్ఠ.
వికసనము. సం. వికాసము.
వికసించు సం.అ. క్రి.విరియు;ప్రకాశించు
వికసితము సం విణ వికసించినది.
వికసిలు (ల్లు) అ.క్రి. వికసించు.
వికసుఁడు. సం. చంద్రుఁడు.
వికస్వరము. సం విణ. వికసించునది.
వికారము సం. తన్మయము; మనస్సుయొక్కగాని రూపముయొక్కగాని మాఱుపాటు; తెవులు. (షోడశవికారములు — ఏకాదశేంద్రియములు, పంచమహాభూతములును.) జననాది. (ఇవి ఆఱు — పుట్టుట, ఉండుట, వృద్ధినందుట, మార్పునొందుట, క్షీణించుట, నశించుట.) [వికారముగలది.
వికారి. సం. ఒక సంవత్సరము విణ.
వికావిక నవ్వుట కేరుటయందగు ధ్వన్యనుకరణము. విణ చెల్లాచెదరు.
వికాసము సం. తెలివి; వికసించుట.
వికాసి. స. విణ. వికాసముగలది.
వికిరము.సం. వెదచల్లుట; ఏనుఁగు; కుంభస్థలమధ్యము; పక్షి; వృక్షము; ఖండము; శ్రాద్ధకాలమునందు నిమంత్రితులు భుజించినపిమ్మట విస్తరముందు వేసెడు అన్నము; నూయి.
వికిరణము. సం. వెదచల్లుట; జిల్లేడు†.
వికీర్ణము. సం. విణ. వెదచల్లఁబడినది; చెదరినది.
వికుర్వాణుఁడు సం. విణ. సంతోషము నొందిన మనస్సుకలవాఁడు.
వికృతము. సం. ఒక సంవత్సరము. విణ వికారము నొందినది; తెవులునొందినది; రోఁతయయినది.
వికృతి. సం. వికారము; ఒక ఛందస్సు.
విక్కము. సం. ఏనుఁగుపిల్ల.
విక్కవిరియు అ. క్రి. మిక్కిలి విరియు.
విక్కు. అ. క్రి. విజృంభించు; గర్వించు, ఒడలు విఱుచుకొను.
విక్రమ సం. ఒక సంవత్సరము.
విక్రమము. సం. అతిక్రమణము; మిక్కిలి బలము; పరాక్రమము; క్రముతప్పుట; పాదము.
విక్రమార్కుఁడు. సం. కలియుగమున ఒకశకకారుఁడైన నృపతిశ్రేష్ఠుఁడు.
విక్రమించు సం. అ.క్రి. వీర్యముచూపు; శౌర్యముచూపు.
విక్రముఁడు.సం.విష్ణువు;విక్రమార్కుఁడు
విక్రయము. సం అమ్మకము, అమ్ముడు.
విక్రయి. సం. విక్రయికుఁడు.
విక్రయించు. సం. స. క్రి. అమ్ము.
విక్రయికుఁడు సం. అమ్మెడువాఁడు.
విక్రాంతి సం. విక్రమము; అశ్వగతి.
విక్రాంతుఁడు. సం. విణ. శూరుఁడు; విక్రయించినవాఁడు.
విక్రియ. సం. వికారము. [బడినది
విక్రీడితము. సం. విణ. మిక్కిలి ఆడఁ
విక్రీతము. సం. విణ. విక్రయింపఁబడ్డది.
విక్రేత సం. అమ్మెడివాఁడు.
విక్రేయము. సం. విణ. అమ్మఁదగినది.
విక్లబము సం.వ్యాకులత. విణ. భయముచేత వివశమయినది.
విక్లబుఁడు. సం. విణ. వ్యాకులత గలవాఁడు; భయశోకాదులచేత చేతులు కాళ్లు విలవిల పోవువాఁడు.
విక్షావము. సం. దగ్గు; తుమ్ము; ధ్వని.
విక్షిప్తము సం. విణ. విక్షేపముగలది; ఎగురవేయఁబడినది; విసరివేయఁబడినది.
విక్షేపము. సం. ఎగురవేయుట; విసరివేయుట; విడుచుట; వేయుట, కదలిక.
విక్షేపించు. సం స. క్రి. ఎగురవేయు; విసరివేయు.
విఖుఁడు. సం విణ. ముక్కుఁడి.
విఖ్యాతము సం.విణ విఖ్యాతిఁజెందినది.

విఖ్యాతి. సం. మిక్కిలి ప్రసిద్ధి.
విఖ్యాతుఁడు. సం. విణ. సుప్రసిద్ధుఁడు.
విఖ్యుఁడు. సం. ముక్కుపోయిన వాఁడు, ముక్కిఁడి. రూ. విఖ్రుఁడు [భాగము.
విగడియ విఘటిక, గడియలో అఱువదవ
విగతము. సం. విణ. బొత్తిగాపోయినది; వెలుఁగులేనిది. [విభజనము.
విగమము. సం. నాశము; అపాయము;
విగళనము. సం. మిక్కిలి జాఱుట.
విగళితము. సం. విణ. మిక్కిలిజాఱినది.
విగాఢము. స. విణ. విగాహితము.
విగాహము. సం. మునుఁగుట రూ. విగాహనము.
విగాహించు. సం. అ. క్రి. మునుఁగు.
విగాహితము. సం. విణ. మునిఁగినది.
విగిరి. స్ఫోటభూమి.
విగుణము. సం. విణ. విరుద్ధగుణముగలది.
విగుణుఁడు సం.విణ.గుణములులేని వాడు.
విగుర్వించు. స. క్రి. చక్కఁగానిలుచు.
విగ్రహము. సం. శరీరము; విభాగము; విస్తారము; యుద్ధము; రాజషడ్గుణములలో నొకటి. [ఎదుర్కొను.
విగ్రహించు. సం. అ. క్రి. పోరు. స.క్రి.
విగ్రుఁడు. సం.విణ. ముక్కిఁడి,విఖ్యుఁడు.
విఘటిక. సం. విగడియ. [శేషము.
విఘసము. సం. దేవతాతిథుల భుక్త
విఘాతము. సం. అడ్డంకి; పెద్ద దెబ్బ; చెఱుపు; వధము.
విఘాతించు. సం. స. క్రి. చెఱుచు;చంపు.
విఘ్నపడు. మి అ. క్రి అడ్డిపడు.
విఘ్నము. సం. అడ్డంకి, ప్రతిబంధము.
విఘ్నరాజు. సం. వినాయకుఁడు.
విఘ్నశాకము. సం. తోఁటకూర.?
విచక్షణుఁడు. సం. విణ. చదువరి. నేర్పరి; తెలిసినవాఁడు.
విచయనము. సం. వెదకుట.
విచర్చిక. సం. గజ్జి.
విచారణ. సం. విచారము, ప్రమాణముల చేత పరిశీలించుట, చర్చ.
విచారణీయము. సం. విణ. విచారణ చేయఁదగినది.
విచారపడు. మి. అ. క్రి. సంతాపించు.
విచారము. చింత సం. తత్త్వనిర్ణయము; విమర్శ; వివేకము. [నది.
విచారించు. చింతించు సం. అ. క్రి. ఆలోచించు.
విచారితము. సం. విణ. ఆలోచింపఁబడి
విచార్యము సం.విణ.ఆలోచింపఁదగినది.
విచికిత్స. సం. సంశయము. [నము†.
విచికిలము. సం. ఒకదిసనుమల్లె†; దవ
విచిత్రము. సం. చోద్యము, ఆశ్చర్యము; చిత్రవర్ణము. విణ. ఆశ్చర్యకరము;చిత్రవర్ణముకలది.
విచిల్లిక. సం. పావలి†. ?
విచేష్టించు. సం. అ క్రి.మిక్కిలిచేష్టించు.
విచ్చేయు. మి. గా. అ. క్రి. (పెద్దలు) వచ్చు; పోవు. [చుట్ట.
విచ్చు. నాలుగువ్రేళ్లకు చుట్టి తీసిన నూలి
విచ్చలవిడి స్వాతంత్ర్యము. విణ. స్వతంత్రము.క్రి విణ యథేచ్ఛము. [యథేచ్ఛ.
విచ్చవిచ్చులు. అవ్య. యథాయథలు,
విచ్ఛాయ. రత్నదోష విశేషము.
విచ్చు. అ. క్రి. విరియు; చీలు. ప్రే. విరియఁజేయు. రూ. విచుచు.
విచ్చుకత్తి. ఒఱ దూసిన కత్తి.
విచ్చుటాకు. చెవ్వాకు.
విచ్చుమొగ్గ. విరియు మొగ్గ; చెల్లాచెదరగుట. విణ చెల్లాచెదరైనది; చెల్లాచెదరు చేయునది.
విచ్ఛాయము. సం. మణి. విణ. నీడలేనిది; కాంతిలేనిది; చాయపోయినది.
విచ్ఛిత్తి. సం. ఎడఁబాటు;వస్త్రభూషణాద్యలంకారము కొలఁదిగా నుండినను మిక్కిలి యొప్పిదమును తోఁపఁజేసెడు స్త్రీలయొక్క శృంగార చేష్టావిశేషము; మైపూఁత; నఱకుడు.
విచ్ఛిన్నము. సం. విణ. ఎడఁబడినది; పూయఁబడినది;నఱకఁబడినది;వంకరైనది
విచ్ఛేదము. సం. ఎడఁబాటు; నఱకుడు.
విజనము సం. విణ నిర్మనుష్య స్థలము.
విజయ. సం. జయతిథి; పార్వతి; పార్వతి యొక్క చెలికత్తె; ఒక సంవత్సరము; దినముయొక్క అఱవ భాగము.

విజయంచేయు. మి.అ.క్రి. (పెద్దలు) వచ్చు; పోవు. [ముత్యాల పోగము
విజయచ్ఛందము. సం. ఏనూఱు పేటల
విజయదశమి సం. (ఆయుధములు మొదలగువానిని బూజించెడు) ఆశ్వయుజ శుద్ధదశమి.
విజయము. సం. మిక్కిలి గెలుపు; దినముయొక్క ఆఱవ భాగము [పోవు.
విజయముచేయు. అ.క్రి. (పెద్దలు)వచ్చు;
విజయి సం. విణ. విజయము గలవాఁడు.
విజయుఁడు. సం. అర్జునుఁడు,విష్ణు ద్వారపాలకులలో నొకఁడు.
విజాతి. సం. విభిన్న జాతి.
విజాతీయము. సం. విణ. విలక్షణము; వేఱు ధర్మములు గలది.
విజిగీష. సం. మిక్కిలి జయింప నిచ్ఛ
విజిగీషువు. సం. విణ విజిగీషగలవాఁడు.
విజితుఁడు. సం. విణ. జయింపఁబడినవాఁడు. [పెరుఁగు మొ.
విజిలము. సం.విణ. మీఁగడ గట్టిన
విజృంభణము. సం. మిక్కిలి విజృంభణము.
విజృంభించు. సం. అ.క్రి చెలరేఁగు; వికసించు; సామర్థ్యమును చూపు.
విజృంభితము. సం. విణ. వికసించినది, అపులించినది.
విజ్ఞప్తి. సం. విన్నపము.
విజ్ఞాతుఁడు. సం. విణ. ప్రసిద్ధుఁడు.
విజ్ఞానము సం. శాస్త్రాదులయందలి జ్ఞానము; విశేష జ్ఞానము; కార్యము; శిల్పశాస్త్ర జ్ఞానము.
విజ్ఞాపనము. సం. విన్నపము.
విజ్ఞాపించు. సం. స.క్రి. విన్నవించు.
విజ్ఞుఁడు సం. విణ. నేర్పరి; నిపుణుఁడు.
విజ్ఞు. తన్నుకొనుటయందగు ధ్వన్యనుకరణము. అ.క్రి. వ్యాపించు.
విజ్జోడు. విణ. సరికానిది; జోడుకానిది.
విజ్జోడుపడు. అ. క్రి. భేదపడు.
విటంకము. సం. కపోతపాలిక.
విటకత్తె మి. గ్రా. విటురాలు, విటి.
విటకాఁడు. మి. గ్రా. విటుఁడు.

విటతటము } విణ. తాఱుమాఱు,
విటతాటనము } ఈవలిదావలను అవలి
విటతాటనము } దీవలను అనుట.
విటపము. సం. చిగురు; చిగిరించినకొమ్మ; కొమ్మ; బోదలేనిచెట్టు;వృక్షవిస్తారము.
విటపి. సం.వృక్షము; మఱ్ఱిచెట్టు.
విటపుఁడు. సం. విటరాయఁడు.
విటరాయఁడు. విటశ్రేష్ఠుఁడు.
విటి. సం. విటకత్తె; పచ్చచందనము.†
విటుఁడు. సం. విటకాఁడు, జారుఁడు.
విటుకులాఁడి. విటురాలు.
విట్ఖదిరము. సం. కంపుతుమ్మ, తెల్లతుమ్మ.
విట్చరము. సం. ఊరఁబంది.
విట్టము. నిర్ణయము. ?
విట్టు. సం. మలము.
విట్సారిక. సం. పీతి గోరువంక.
విడంగము. సం. వాయువిడంగము†. విణ. నేర్పరి. [ఫుట.
విడంబన—ము. సం. అనుకరించుట; మోసపుచ్చు; విస్తరించు. ?
విడంబించు. సం. స. క్రి. అనుకరించు; మోసపుచ్చు; విస్తరించు. ?
విడఁద్రొక్కు. స. క్రి. విడుచు.
విడఁబడినది. విణ బరిదెగినది.
విడనాడు. స. క్రి. విడుచు, త్యజించు.
విడవలి. ఇండ్లకు కప్పెడు తృణవిశేషము.
విడి. అరుణకాంతి; ప్రతాపము; క్రొత్తపద్మరాగకాంతి, విసర్జనము; క్రోధము; పరాక్రమము; ప్రతికాయలోని జడ. విణ.అరుణము; ప్రత్యేకమైనది; విడువఁదగినది; పనినుండి విడిచినది. క్రి. విణ. ఒంటరి.
విడిగోలు. మాఱుపు. విణ పనిలేనిది.
విడిచిపుచ్చు. స. క్రి. విడిచిపెట్టు, త్యజించు. [లము.
విడిచివాటు గుదియ. సాఁగు, భిందిపా
విడిదల. విడియుచోటు, విడిమట్టు.
విడిది. విడియుట; విడిసినచోటు, బస.
విడిదిల్లు. వసతిగృహము.
విడిపట్టు. విడిదిచోటు.
విడిపోవు. అ. క్రి. శ్లథమగు; వదలు.
విడిమట్టు. వాసస్థానము; శాఁపురము; విడిది; దండువిడిసిన స్థలము.

విడిముడి. ధనము.
విడిముడిగలవాఁడు. ఆఢ్యుఁడు.
విడియ–ము. తాంబూలము.
విడియు. అ. క్రి. ప్రయాణమై పోవువారు దారిలో నొకచోట దిగు; వీడు; జాఱు.
విడివడు. అ.క్రి. వీడు; జాఱు; తెగనుండి వేఱుపడు; నిర్బంధమునుండి తొలఁగు.
విడివాటుబడియు. విడిచివాటుగుదియు.
విడివేఁట. డేగవేఁట.
విడివేవు. అ.క్రి. వదలు.
విడు. అ.క్రి. వీడు. ప్రే. విడుచు.
విడుగడ } విడుదల, విడుపు, విమోచ
విడుగర } నము.
విడుగు. అ. క్రి. వికసించు.
విడుచు. ప్రే. త్యజించు, విడఁజేయు, విమోచనముచేయు.
విడుట. విడుచుట.
విడుత. తడవ, ఆవృత్త్యర్థము.
విడుదల. కడతేఱుట; విడుగర, విమోచనము.
విడుపరి. విణ. పరిత్యాగశీలుఁడు; త్యాగశీలుఁడు.
విడుపు. పరిత్యాగము, విడుచుట; విమోచనము; త్యాగము, దానము.
విడుమర. విడుదల; కడతేఱుట.
విడువడు. అ.క్రి. విడివడు.
విడువు. సం. గజకుంభమధ్యము; నీరేనుఁగు?.
విదూరము. సం. రూ. విదూరము.
విడెము. తాంబూలము.
విడ్చు. ప్రే. రూ. విడుచు.
విడ్డూరము. మౌర్ఖ్యము. విణ. మూర్ఖము.
విడ్పు. రూ. విడుపు.
విడ్యము. రూ. విడియము.
విడ్వరము. సం. ఉపద్రవము.
విత. రూ. వితా.
వితండ. సం. స్వపక్షనిర్వాహణము లేక పరపక్షము నాక్షేపించు వాదము.
వితండము. సం. తలుపునకు వేసెడు తాళము.?
వితంతువు. సం. విధవ.
వితంసము. సం. మృగములను పక్షులను బట్టెడు ఉరిత్రాడు.
విततము. సం. చేతితో కొట్టి వాయించు వాద్యము (భేరి, పటహము, ఢక్కాదులు)?. విణ. విరివిచేయఁబడినది, విస్తృతము.
వితతి. సం. విరివి,విస్తారము;సమూహము?
వితథము. సం. అబద్ధపుమాట. విణ. అసత్యము, అబద్ధము.
వితమరి విణ. కార్యదక్షుఁడు.
వితము. విధము.
వితరణము. సం. దానము, త్యాగము.
వితరణి సం. విణ. దాత.
వితర్కము సం. ఊహ; సంశయము
వితర్కించు. అ. క్రి. ఊహించు; సంశయించు.
వితర్ది–క. సం. అరుఁగు.
వితస్తి. సం. జేన.
వితా. విణ వ్యర్థము. అవ్య.వృథార్థకము
వితాకు. నిశ్చేష్టత; పారవశ్యము; పరాకు. విణ. నిశ్చేష్టితుఁడు; పరవశుఁడు; నిశ్చేష్టితురాలు.
వితాకుఁడు. విణ. నిశ్చేష్టితుఁడు.
వితాకుపడు. అ. క్రి. నిశ్చేష్టతనొందు.
వితానము. సం. వృత్తవిశేషము; మేలుకట్టు; యజ్ఞము; విరివి; సమూహము; అవసరము. విణ. మందము; శూన్యము.
వితావిత. విణ. మిక్కిలి వ్యర్థము.
వితీర్ణము. సం. విణ. దాఁటఁబడినది; ఇయ్యఁబడినది.
వితీర్ణి. సం. ఈవి.
వితున్నకము. సం. కొత్తిమిరి; మయిలుతుత్తము; నేలయుసిరిక†. పాఁచి†.
వితున్నము. సం. నీరు చెంచలి కూర †;
విత్త. మిక్కిలి చిన్న గోవె.
విత్తనము. విత్తు, బీజము.
విత్తము. సం. ధనము. విణ. తెలియఁబడినది; పొందఁబడినది; ప్రసిద్ధి నొందినది; విచారింపఁబడినది.
విత్తు. బీజము, విత్తనము; వీర్యము. స.క్రి. చల్లు, విత్తనములు మొలువ వేయు.
విదగ్ధుఁడు. సం. విణ. నేర్పరి; చోరవకాఁడు.
విదరము. సం. వ్రచ్చుట; చీల్చుట.
విదర్భ. సం. నీళ్ళు తక్కువ భూమి.

విదర్భదేశము. సం. 56 దేశములలో ఒకటి. [మిక్కిలి ఛేదించుట.
విదళనము. సం. మిక్కిలి ఖండించుట;
విదళము. సం. బద్దలు, పప్పు బేడలు, కందులు మొదలగువాని పప్పు.
విదళించు. సం. స. క్రి. మిక్కిలి ఖండించు; మిక్కిలి ఛేదించు; బ్రద్దలు చేయు.
విదళితము. సం విణ మిక్కిలి ఖండింపఁబడినది; మిక్కిలి ఛేదింపఁబడినది.
విదారకము. సం. చెలమ; పిల్లనూయి. విణ. చీల్చునది.
విదారణము. సం. బ్రద్దలు చేయుట, చీల్చుట; చంపుట; యుద్ధము.
విదారి. సం. తెల్లనేలగుమ్మడి†; ముయ్యాకు పొన్న†; ఒక కంఠ రోగము.
విదారించు. సం. స క్రి. చీల్చు.
విదారిగంధ. సం. ముయ్యాకు పొన్న †
విదిక్కు. సం. మూల, ఆగ్నేయాది కోణము. [అంగీకరింపఁబడినది.
విదితము. సం. విణ. తెలియఁబడినది;
విదియ. ద్వితీయ, (పక్షమందు) రెండవతిథి
విదీర్ణము. సం. చీల్చఁబడినది.
విదురు. అ. క్రి. రూ. విదులు.
విదురుఁడు. సం. ధృతరాష్ట్రునితమ్ముఁడు విణ. తెలియుకట్టివాఁడు; తెలిసినవాఁడు; ధీరుఁడు.
విదురుచు స. క్రి. విదిలించు. రూ. విదుర్చు
విదురుపు. విదిలించుట. రూ. విదుర్పు.
విదులము. సం. ప్రబ్బ†; నీరుప్రబ్బ†.
విదులు. అ. క్రి. రాలు.
విదులుచు. స. క్రి. విదులఁజేయు.
విదులుపు. విదులించుట. రూ. విదుల్పు.
విదుల్చు. స. క్రి. విదులించు, బాదించు; దులుపు.
విదువు. సం. ఏనుఁగు కుంభస్థలమధ్యము.
విదుషి. సం. విద్వాంసురాలు, చక్కఁగా చదువుకొనిన స్త్రీ. [దేశవిశేషము.
విదూరము. సం. వైదూర్యమణి పుట్టెడు
విదూషకుఁడు. సం. ధృష్టనాయకునికి నర్మసచివుఁడు, శృంగారనాయక సచివులలో నొకఁడు. విణ. పరులను దూఱువాఁడు.
విదేశము. సం. అన్యదేశము.
విదేశీయుఁడు. సం. విణ అన్యదేశస్థుఁడు.
విదేహదేశము. సం 56 దేశములలో నొకటి. [దేహములేనిది.
విదేహము. సం. విదేహదేశము. విణ.
విద్దియ. విద్య.
విద్దియము. రూ. విద్దెము.
విద్దె విద్య.
విద్దెము. బాలక్రీడావిశేషము.
విద్య. సం చదువు; బ్రహ్మజ్ఞానము. (చతుర్విద్యలు – అన్వీక్షికి, త్రయి, వార్త, దండనీతి) షడ్విద్యలు :– ఆకర్షణము, స్తంభనము, మారణము విద్వేషణము, ఉచ్చాటనము, మోహనము. చతుర్దశవిద్యలు—చతుర్వేదములు, షడంగములు, మీమాంస, న్యాయశాస్త్రము, పురాణములు, ధర్మశాస్త్రము. అష్టాదశవిద్యలు–చతుర్దశవిద్యలు, ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వవేదము, అర్థశాస్త్రము.)
విద్యమానము. సం. విణ. వర్తమానము.
విద్యాధరుఁడు. సం. జీమూతవాహన పుష్పదంతాది దేవయోనివిశేషము.
విద్యార్థి. సం. చదువువాఁడు.
విద్యావంతుఁడు. సం. విణ. విద్యగలవాఁడు. [మెఱుఁగులేనిది.
విద్యుత్తు. సం. మెఱపు; సంధ్య. విణ.
విద్యోతించు. సం. అ. క్రి. వెలుఁగు.
విద్రధి. సం. కడుపులోనిదుర్మాంసపుబిల్ల.
విద్రవము } విద్రావము } సం. (యుద్ధమువలన) పాఱిపోవుట; బుద్ధి; నింద; కాఱుట. [పాఱిపోయినవాఁడు.
విద్రవితుఁడు. సం. విణ. (యుద్ధమువలన)
విద్రుచు. స. క్రి. రూ. విదురుచు.
విద్రుతము. సం. విణ. కరఁగఁబడినది.
విద్రుమము. సం. పగడము; పగడపుఁజెట్టు; చిగురు. విణ. చెట్లులేని భూమి గొందె మొ.
విద్రుమలత. సం. నల్లయుత్తిక†.
విద్వాంసుఁడు. చదువరి; పండితుఁడు. విణ. ఎఱుకగలవాఁడు. [తెలిసినస్త్రీ.
విద్వాంసురాలు సం. పండితురాలు, విణ.

విద్విషుఁడు. సం. శత్రువు.
విద్వేషణము. సం. విరోధము; వైరము పుట్టించుట, షడ్విద్యలలో నొకటి.
విద్వేషము సం. పగ, విరోధము.
విద్వేషి. సం. విశ. విరోధి.
విద్వేషించు. సం. అ. క్రి. పగగొను.
విధ. సం. సమృద్ధి.
విధము. సం. ప్రకారము; విధి; జీతము; గజకబళము. [స్త్రీ.
విధవ. సం. ముండమోపి, మగఁడు చచ్చిన
విధాత. సం. బ్రహ్మ.
విధాతృఁడు. సం. బ్రహ్మ; మన్మథుఁడు.
విధానము. సం, చేయుట; ఆజ్ఞ; పూజ; గజకబళము; ఉపాయము; ధనము; ప్రకారము; విధి; వేదము. [ంది.
విధాయకము, సం. ఆజ్ఞ.? విశ. విధించు
విధాయకుఁడు } సం. విశ. విధించు
విధాయి } వాఁడు.
విధి. సం. బ్రహ్మ; చేయుట; కాలము; భాగ్యము; అలంకారవిశేషము; శాస్త్ర విధి, నియోగము, ఏర్పాటు. (ఇది త్రివిధము—అపూర్వవిధి, నియమవిధి, పరిసంఖ్యావిధి.) [ఏర్పాటుచేయు.
విధించు. సం, స. క్రి. కట్టడచేయు,
విధిసారథి. సం. శివుఁడు.
విధుంతుదుఁడు, సం. రాహువు.
విధుతము. సం. విశ. విడువఁబడినది; కదలింపఁబడినది.
విధురము. సం, వియోగము, ఎడఁబాటు; వైకల్యము. విశ ఎడఁబాటునొందినది; వైకల్యము నొందినది.
విధురుఁడు. సం. భార్య చచ్చినవాఁడు.
విధువనము. సం. కదలించుట, విదిలించుట. [రము.
విధువు. సం. చంద్రుఁడు; విష్ణువు; కర్పూ
విధూతము. సం. విశ. కదలింపఁబడినది; విడువఁబడినది.
విధూతి. సం. కదలించుట.
విధూననము. సం. అశ్వాదులు ఒడలు విదుల్చుట; విదుల్చుట; విసరి వేయుట.
విధేయుఁడు. సం. విశ. వినయగ్రాహి, చెప్పినట్టు వినువాఁడు; ధర్మోపదేశము గ్రహించువాఁడు.
విద్ధకర్ణి. సం. చిఱుబొద్ది†.
విద్ధము. సం. విశ. తొలువఁబడినది. రంధ్రము చేయఁబడినది; త్రోయఁబడినది; బాధింపఁబడినది; సమానమైనది.
విధ్వంసము. సం. మిక్కిలిధ్వంసము.
వినత. సం. గరుత్మంతునితల్లి; వంపు పెట్టె
వినతము. సం. విశ. వంగినది; గురుశిక్షితమైనది.
వినతి. సం. వినయము; నమస్కారము.
వినతుఁడు. సం. నమ్రుఁడు వంగినవాఁడు; గురుశిక్షితుఁడు.
వినని వాఁడు. విశ. బధిరుఁడు.
వినమి. బాధిర్యము.
వినమితము. సం. విశ. మిక్కిలివంగినది.
వినమ్రము. సం. తగరము. విశ. మిక్కిలి వంగినది. [ధర్మము.?
వినయము. సం. నమ్రత; గురుశిక్ష;
వినా. సం. అవ్య. లేక.
వినాయకుఁడు. సం. విఘ్నేశ్వరుఁడు; బుద్ధదేవుఁడు; గరుత్మంతుఁడు; గురువు.
వినాడి. సం. విగడియ.
వినాయకుపిరి. బాలక్రీడావిశేషము.
వినాశము. సం. మిక్కిలి నాశము.
వినిందించు. సం. స. క్రి. మిక్కిలినిందించు
వినికి. ఆకర్ణనము, వినుట.
వినికిడి వినికి.
వినిమయము. సం. ఒకటిచ్చి మఱియొకటి పుచ్చుకొనుట, వస్తువులమార్పు; కుదువ
వినియుక్తము. సం. విశ. వినియోగింపఁబడినది.
వినియోగము. సం. ఉపయోగము; నియమనము. [పఱచు.
వినియోగించు. సం. స. క్రి. ఉపయోగ
వినిర్గతము. సం. విశ. బయలు వెడలినది.
వినీతము. సం. చక్కఁగా మోపెడి గుఱ్ఱము.
వినీతుఁడు, సం. వర్తకుఁడు. విశ. జితేంద్రియుఁడు; గురువుచేత శిక్షింపఁబడని వాఁడు;. గురువు చేత శిక్షింపఁబడిన వాఁడు; వినయముగలవాఁడు.

విను. ఆకాశము. స. క్రి. ఆకర్ణించు.
వినుకలి. వినికి; వినుటవలనఁ గలుగు మోహము.
వినుకలికంటి. పాము, చక్షుశ్శ్రవము.
వినుకులు. బ. ధ్వనులు.
వినుకెంపు. సూర్యుఁడు, ద్యుమణి.
వినుచు. అ.క్రి. వినవచ్చు ప్రే.వినిపించు
వినుచూలి. వాయువు, నభస్వంతుఁడు.
వినుజొట్టుదేవర. శివుఁడు, వ్యోమకేశుఁడు.
వినుద్రిమ్మరి. ఖేచరుఁడు; కేలుపు.
వినుప్రోలు. స్వర్గము.
వినుప్రోల్దొర. ఇంద్రుఁడు.
వినుమనుమఁడు. భీముఁడు.
వినుమానికము. ద్యుమణి, సూర్యుఁడు.
వినుమిటారులు. బ. అచ్చరలు, స్వర్వేశ్యలు.
వినుమ్రాను. కల్పవృక్షము.
వినురతనము. సూర్యుఁడు, ద్యుమణి.
వినులంజెలు. బ అచ్చరలు, స్వర్వేశ్యలు.
వినువలను. స్వర్గము. రూ విన్వలను.
వినువాఁక. గంగ, స్వర్నది. [రుఁడు.
వినువాఁకమోఁపరి. శివుఁడు, గంగాధ
వినువారలమానికము. చింతామణి.
వినుసిగదేవర. శివుఁడు, వ్యోమకేశుఁడు.
వినోదము. సం. వేడుక; వినోదించుట.
వినోదించు. సం. అ. క్రి. క్రీడాదులచేత ప్రొద్దుపుచ్చు; క్రీడించు.
విన్కలి. రూ. వినుకలి.
విన్కి. రూ. వినికి.
విన్న. విణ. వివర్ణమైనది.
విన్నఁబడు. అ. క్రి. వివర్ణమగు.
విన్నఁబాటు. విన్నఁబడుట, వైవర్ణ్యము.
విన్నఁబోవు. అ. క్రి. వివర్ణమగు
విన్నన. వైవర్ణ్యము; న్యూనత.
విన్ననువు. నేర్పు; విధము.
విన్నపత్రిక. మి. గ్రా. విజ్ఞాపనపత్రిక.
విన్నపము. మనవి, విజ్ఞాపనము.
విన్నము. సం. విణ. పొందఁబడినది; తెలియఁబడినది; విచారింపఁబడినది.
విన్నవాఁడు. విణ. వినినవాఁడు.

వేనలి జడ; కొప్పు; వెండ్రుక; సర్పాకారముగా అల్లిన జడ.
వేనీళ్ళు. బ. ఉష్ణోదకము.
వేనవేలు విశే. బ. పెక్కువేలు.

వేప. అపలాపము. [కంపము.?
వేపధువు. సం. కంపము; వణఁకు; స్వర
వేపనము. సం. కంపనము, వణఁకుట.
వేపితము. సం. విణ. కంపితము.
వేమ–ము. సం. నేఁతపలక.
వేమఱు / వేమారు / వేమాఱు } ద్ర. క్రి. విణ పలుమాఱు, మాటిమాటికి.
వేము. వేఁపచెట్టు, నింబము.
వేయంచులకైదువ / వేయంచులవాలు } విష్ణుచక్రము, సహస్రారము.
వేయి. స. సహస్రము.
వేయికన్నులవాఁడు / వేయికన్నులవేల్పు } సహస్రాక్షుఁడు, ఇంద్రుఁడు.
వేయిచేతులదొకిమీఁడు సహస్రబాహువు కార్తవీర్యార్జునుఁడు.
వేయిచుంగలపాగగలదిట్ట. నాగకంకణుఁడు, శివుఁడు. [సూర్యుఁడు.
వేయిచేతులదిట్ట. సహస్రకరుఁడు,
వేయిచేతులతేఁడు. సహస్రకిరణుఁడు, సూర్యుఁడు; కార్తవీర్యార్జునుఁడు.
వేయిచేతులసామి. సహస్రకరుఁడు, సూర్యుఁడు. [శేషుఁడు.
వేయిమోములవాఁడు. సహస్రముఖుఁడు,
వేయు. వైచు; దిగవిడుచు; ఉంచు.
వేరమి. వైరము.
వేరము. విరోధము;? శీఘ్రము.?
వేరు. వృక్షలతాదుల మూలము. స. అన్యము. [పనస†.
వేరుపనస. వేరునందు పండ్లు పండెడు
వేరుపరుపు. శోధనము.
వేరుబడు. అ.క్రి. భేదమగు.
వేరువిత్తు. విణ. నాశకము; నాశకుఁడు.
వేర్పడు. అ క్రి. భేదపడు.
వేర్పాటు. భేదము; విరోధము.
వేఱడము. భేదము.
వేఱీఁడి. విణ. వెఱ్ఱివాఁడు; వెఱ్ఱిది.
వేఱీఁడించు. స క్రి. అవివేకమొందఁజేయు
వేఱిమి. భేదము.
వేఱు. భేదము; విభాగము. స. అన్యము.
వేఱుపడు. అ.క్రి. భేదపడు; విభక్తమగు.
వేఱుపాటు. భేదము; విరోధము. [పుచ్చు.
వేఱుపోవు అ. క్రి. వేఱుపడు. [ప్రే వేఱు
వేఱుబందము. భేదము, వేఱుపాటు.
వేఱొకటి. స. మఱియొకటి, అన్యము.
వేఱొకఁడు. స. మఱియొకఁడు, అన్యుఁడు
వేఱొకతె స. మఱియొకతె, అన్య.
వేల. సముద్రతీరము, చెలియలికట్ట; పాలిమేర; హద్దు; ఉప్పెన; కాలము, వేళ; రాజభోజనము; అనాయాస మరణము; రాగము; బుధుని భార్య; దాస్యము ?
వెలము. వేదము; శిబిరము; పాళెము.
వెలాకోలము. ఉన్మాదము; హేళనము.
వెలిమి. హోమము.
వెలిమికర్ర. సమిధ. రూ. వెలిమికట్టియ.
వెలిమిబొట్టు. రక్ష. [సము
వెలు [ప్రేలు; వేయియొక్క బహువచ
వెలుచు. స.క్రి. హోమాగ్నియందు నేయి మొదలగువానిని సమర్పించు. రూ. వేల్చు
వెలుపు. దేవత; దేవతాస్త్రీ; జ్యోత్స్యము.
వెలుపుఁజెట్టు. దేవతరువు, కల్పవృక్షము.
వెలుపుఁదెరువు సురవర్త్మము, ఆకాశము
వెలుపుఁబెద్ద. సురజ్యేష్ఠుఁడు, బ్రహ్మ.
వెలుపుగమికాఁడు. సేనాని, కుమారస్వామి, బ్రహ్మ.
వెలుపుగాణ. గంధర్వుఁడు.
వెలుపుగిడ్డి. కామధేనువు.
వెలుపు జడదారి. నారదుడు, దేవర్షి.
వెలుపుటావు. కామధేనువు.
వెలుపుటెంకి. దేవళము.
వెలుపుటేరు. సురనది, గంగ.
వెలుపుటేలిక దేవేంద్రుఁడు.
వెలుపుటొజ్జ. బృహస్పతి, సురాచార్యుడు
వెలుపుదాయ. అసురుఁడు, సురద్విషుఁడు
వెలుపుబానిన. వేశ్య.
వెలుపుబాస. సంస్కృతము, దేవభాష.
వెలుపుబోనము. అమృతము.
వెలుపుమల మేరుపర్వతము, సురాలయము
వెలుపు మానికము చింతామణి.
వెలుపురాయఁడు / వెలుపుతేఁడు } దేవేంద్రుఁడు, సురపతి, ఇంద్రుఁడు.
వెలుపులగౌరు. ఐరావతము.
వెలుపులత్రోవ. సురవర్త్మ, ఆకాశము.

వేలుపులబువ్వ } విధువు, చంద్రుఁడు.
వేలుపులబోనము }
వేలుపు·మూఁక పేరిటి వెలఁది మగఁడు.
కుమారస్వామి, దేవసేనాపతి. [యము.
వేలుపులయిక్క. స్వర్గము, త్రిదశాల
వేలుపులయిల్లు. సురాలయము, మేరు
పర్వతము. [స్త్రీలు.
వేలుపులు. బ. ఇంద్రాది దేవతలు; దేవతా
వేలుపుసాని. దైవజ్ఞ, సోదకత్తె.
వేల్పు రూ. వేలుచు.
వేల్పు. రూ. వేలుపు.
వేల్పుగమికాఁడు. రూ. వేలుపుగమికాఁడు
వేల్పుగాఱ. వేలుపుగాఱ.
వేల్పుగిడ్డి. కామధేనువు.
వేల్పుగొండ మేరుపర్వతము.
వేల్పుచెలులు. బ. అప్సరసలు.
వేల్పుజెట్టు. దేవతరువు, కల్పవృక్షము.
వేల్పుటింకి. స్వర్గము. [రుఁడు.
వేల్పుటేటి మగఁడు. శివుఁడు, గంగాధ
వేల్పుటేటినవతి. పార్వతి.
వేల్పుటేటినవతికొడుకు. కుమారస్వామి,
పార్వతీనందనుఁడు.
వేల్పుటెఱు. ఆకాశగంగ, గంగ.
వేల్పుటేలికలు. బ. దేవతాప్రభువులు.
వేల్పుటొజ్జ. బృహస్పతి.
వేల్పుడు. పూజ.
వేల్పుదణిగన్నతఁడు శివుఁడు.
వేల్పుదళవాయి. సేనాని, కుమారస్వామి
వేల్పుదాయలు. బ. అసురులు, సురద్వి
షులు.
వేల్పుదెరువు. ఆకాశము, సురవర్త్మము.
వేల్పుదొర. దేవేంద్రుఁడు, ఇంద్రుఁడు.
వేల్పుదొరతేజి. ఉచ్చైశ్శ్రవము.
వేల్పుదొరవిల్లు ఇంద్రధనుస్సు.
వేల్పుఁబెద్ద· బ్రహ్మ, సురజ్యేష్ఠుడు.
వేల్పుబానిస. వేశ్య.
వేల్పుబోనము. అమృతము.
వేల్పుమల. మేరుపర్వతము.
వేల్పుమావు. ఉచ్చైశ్శ్రవము.
వేల్పురాచుక్క. జ్యేష్ఠా నక్షత్రము.
వేల్పుఱేఁడు. దేవేంద్రుఁడు, ఇంద్రుఁడు.

వేల్పులకూడు. } అమృతము.
వేల్పులబోనము }
వేల్పులగిడ్డి. కామధేనువు.
వేల్పులమిత్తి. అడవిపంది.
వేల్పులమొగము. అగ్ని.
వేల్పులసాని. దైవజ్ఞ, సోదకత్తె.
వేల్పులు. బ. వేలుపులు.
వేల్పువెజ్జ. ధన్వంతరి. బ. స్వర్వైద్యులు
అశ్వినీకుమారులు.
వేల్పునువారంపు విడిది. సముద్రము.
వేళ్మి. యజ్ఞము.
వేల్లంతరము. సం. వెలుతురు†; ఏటుమద్ది†
వేల్లజము. సం. మిరియము.
వేల్లనము. సం. ఉరవము; అప్పడాలకఱ్ఱ;
చలనము. [నము.
వేల్లము. సం. వాయువిడంగము†; చల
వేల్లితము. సం. గమనము; అశ్వధారా
విశేషము. విణ. కంపించినది; కదలింపఁ
బడినది; వంకరైనది.
వేవన్నెలపసిడిగట్టు. మేరుపర్వతము.
వేవిన. వేకువ. [బ. వేవిళ్ళు.
వేవిలి. పాలము; నిరుడుదున్నిన పొలము.
వేవిళ్ళు. బ. భక్షణవస్తు వాంఛాతిశయ
రూప గర్భలక్షణ విశేషము; గర్భిణీస్త్రీ
యొక్క వాంత్యాది వికారములు
వేవు. అ. క్రి. రూ. వేగు.
వేవుజాము. తెల్లవాఱుజాము.
వేవురు. స. బ. రూ. వేగురు.
వేవెలుఁగు. సూర్యుఁడు,సహస్రాంశువు.
రూ. వేవెల్గు.
వేశంతము. సం. పడియ, కుంట.
వేశము. సం. వేశ్యలవాడ; ఇల్లు; వేషము.
వేశవారము సం. మసాల, వంటసంగా
రము. రూ. వేసవారము.
వేశ్మము. సం. గృహము.
వేశ్య. సం. భోగముది.
వేశ్యము. సం. వేశ్యాగృహము.
వేషము· సం· వస్త్రాభరణాది రూపమైన
యలంకారము; తన తీరువిడిచి వారియొక
విధమున అలంకరించుకొనుట; స్త్రీలు
మొదలైన వారివలె వేసెడు వేషము,

వేష్టకము. సం. కంచెకోట; చెట్టుబంక; పాగ. విణ. చుట్టుకొనునది.
వేష్టనము. సం. చుట్టుకొనుట; పాగ; చెవి వెలుపలిభాగము. [కంచెకోట.
వేష్టము. సం. చుట్టుకొనుట; చెట్టుబంక;
వేష్టించు. సం. స. క్రి. చుట్టుకొను.
వేష్టితము. సం. కంచెకోట. విణ. చుట్టుకొనఁబడినది. [వాఁడు.
వేష్టితుఁడు. సం.విణ. చుట్టుకొనఁబడిన
వేష్టువ. గ్రా. దోవతి.
వేసంగి, వేసఁగి } వేసవి, ఎండాకాలము, గ్రీష్మఋతువు.
వేసగాఁడు. విణ. వేషధారి, స్త్రీలు మొదలైనవారి వేషములు వేయువాఁడు.
వేసట. శ్రమము, అలయిక.
వేసడ. శ్యేనభేదము. [విశేషము.
వేసడము. వేసరము, కంచరగాడిద; శ్యేన
వేసము. వేషము.
వేసరము. శ్రమము. సం. కంచరగాడిద.
వేసరి. విణ. బాధకుఁడు.
వేసరించు. ప్రే. శ్రమపఱుచు.
వేసరు. అ.క్రి. శ్రమపడు; నొచ్చు; విసుగు; విచారముఁబొందు.
వేసలు. చిన్నకుండ, దాఁక.
వేసవారము. సం. రూ. వేశవారము.
వేసవి. రూ. వేసంగి.
వేసారు. అ క్రి. వేసరు.
వేస్త్రము. రూ. వేసడము.
వేహత్తు. సం. చూలుపడిన వెనుక ఆఁబోతు పైకొనుటచే ఈఁగకపోయిన యావు.
వేళ. సం. ఉచితసమయము.
వేళము. క్రి.విణ. త్వరితముగ.
వేళాకోళము. చిక్కు. విణ. చిక్కయినది.

## వై

వైకక్షము. సం. జందెమువలె వేసికొనెడు పూదండ. రూ. వైకక్షకము.
వైకటికుఁడు. సం. రత్నములను సాన బెట్టువాఁడు. [కలిగినది.
వైకల్పికము. సం. విణ. వికల్పముచేతఁ
వైకల్యము సం. వికలత్వము [ధాయము.
వైకుంఠము. సం. విష్ణువుయొక్క పరమ
వైకుంఠుఁడు సం. విష్ణువు.
వైకృతము. సం. విణ. వికృతినుండి కలిగినది. [టాయి.
వైక్రాంతము. సం. వజ్రమువంటి ఒక
వైఖరి. సం. కంఠగతమైన నాదరూపముగు వర్ణము. [వైష్ణవ విశేషము.
వైఖానసుఁడు. సం. వానప్రస్థుఁడు;
వైగుణ్యము. సం. విగుణముగానుండుట.
వైఘ సం. మథుర సమీపమునందుండెడి యొక నది.
వైచక్షణ్యము. సం. విచక్షణత.
వైచిత్రి, వైచిత్ర్యము } సం. విచిత్రముగానుండుట
వైచు. స. క్రి. విక్షేపించు; పడవేయు; విసరివేయు.
వైజననము. సం. ప్రసవమగు నెల.
వైజయంతము. సం. ఇంద్రభవనము; ఇంద్రధ్వజము.
వైజయంతి. సం. జెండా, టెక్కెము; విష్ణుదేవుని మాలిక; తక్కెలి†.
వైజయంతికుఁడు. సం. విణ. పతాకము పట్టినవాఁడు. [ఇంద్రుఁడు.
వైజయంతుఁడు. సం. కుమారస్వామి;
వైజాత్యము. సం. విజాతిత్వము.
వైజ్ఞానికుఁడు సం విణ. నేర్పరి.
వైజాతి రూ. వయిజాతి
వైజాతితొండ. ఊసరవెల్లి.
వైడము క్రి. విణ. శీఘ్రముగా. [ర్యము.
వైడూర్యము. సం. పిల్లకన్తినము, వైదూ
వైణవము సం. వెదురుబియ్యము. విణ. వెదురునకు సంబంధించిన కత్తి మొ.
వైణవికుఁడు. సం. పిల్లంగ్రోవి యూఁదువాఁడు.
వైణికమౌని. సం. విణ. ఎల్లప్పుడు వీణ గలముని, నారదుఁడు.
వైణికుఁడు. సం. వీణవాయించువాఁడు.
వైణుకము. సం. వేణుకము.
వైణుకుఁడు. సం. వైణవికుఁడు.
వైతంసికుఁడు. సం. మృగ పక్ష్యాదులను జంపి విక్రయించి జీవించువాఁడు.

వైతనికుఁడు. సం. కూలికిపనిచేయువాఁడు
వైతరణి. సం. నరకమందుండెడి ఒక యేఱు; రాక్షసుల తల్లి.
వైతాళికుఁడు. సం. వేకువను రాజులకు మేలుకొలుపులు పాడువాఁడు. విణ మేలుకొలుపువాఁడు
వైదగ్ధి
వైదగ్ధ్యము } సం. నేర్పు.
వైదర్భి. సం. రీతి విశేషము; దమయంతి; రుక్మిణి. [బడినది.
వైదికము. సం. విణ. వేదమునందుఁ జెప్పఁ
వైదికుఁడు. సం. వేదవేత్త; వేదము చదువువాఁడు. వ్య. వేదము తెలిసిన బ్రాహ్మణుఁడు.
వైదుషి
వైదుష్యము } సం. విద్వాంసునితనము, పాండిత్యము.
వైదూర్యము. సం. వైడూర్యము, విదూర దేశమునఁ బుట్టిన రత్నము.
వైదేహకుఁడు. సం. బ్రాహ్మణస్త్రీ వైశ్యులకుఁ బుట్టినవాఁడు; బట్టువాఁడు; వర్తకుఁడు.
వైదేహి. సం. సీతాదేవి; వర్తకురాలు; గోరోజనము; పసుపు; పిప్పలి†.
వైద్యనాధుఁడు. సం. శివలింగవిశేషము.
వైద్యమాత. సం. అడ్డసరము†.
వైద్యకము. సం. ఆయుర్వేదము. [చికిత్స.
వైద్యము. సం. రోగచికిత్సాశాస్త్రము;
వైద్యుఁడు. సం చికిత్సకుఁడు; అశ్వినీకుమారునిచే బ్రాహ్మణస్త్రీయందు కలిగినవాఁడు.
వైద్యుతరుచి. సం. మెఱుపుకాంతి.
వైధవ్యము. సం. విధవాత్వము.
వైధాత్రుఁడు. సం. సనత్కుమారుఁడు.
వైధృతి. సం. ఒక యోగము.
వైధేయుఁడు సం. విణ. మూర్ఖుఁడు.
వైనతేయుఁడు. సం. గరుత్మంతుఁడు; అనూరుఁడు.
వైనము. వివరము, విభజనము; ఉపాయము; కారణము; క్రమము; విధము.
వైనీతకము. సం. రెండుమూఁడు జోళ్ళు ఎద్దు కట్టినబండి (లేక) తేరు (లేక) అనేకులు మోయునట్టి అందలము.

వైపరీత్యము సం. తడఁబాటు.
వైపు. ప్రక్క, తట్టు, భాగము; ఒడుపు; లక్ష్యము; ఉపాయము
వైపుకాఁడు. విణ ఉపాయశాలి.
వైపుల్యము. సం. విరివి, విపులత.
వైభవము సం. విభవము; ప్రాభవము.
వైమనస్యము. సం. దుఃఖము నొందిన మనస్కునివానితనము.
వైమాత్రేయుఁడు. సవతితల్లికొడుకు.
వైమానికుఁడు సం. విణ. విమానమున సంచరించువాఁడు
వైమాలము. విణ అధికము.
వైముఖ్యము సం. విముఖత.
వైయర్థ్యము సం. వ్యర్థత. [చదివినస్త్రీ.
వైయాకరణి సం. వ్యాకరణశాస్త్రము
వైయాకరణుఁడు సం. వ్యాకరణశాస్త్రము చదివినవాఁడు
వైయాఘ్రము సం. పులితోలుతో కప్పఁబడిన రథము.
వైయాత్యము. సం. అవినీతుని భావము.
వైరనిర్యాతనము. సం. వైరశుద్ధి.
వైరము. సం. విరోధము.
వైరపులు. కట్టెగిప్పు.
వైరశుద్ధి. సం. పగతీర్చుకొనుట.
వైరస్యము సం. వెగటు.
వైరాగి సం. బైరాగి; వైరాగ్యసంపన్నుఁడు
వైరాగ్యము. సం. విషయములుతుచ్ఛము లనెడి బుద్ధిచేతఁ గలిగెడి రాగాభావము
వైరారోహము సం అంతకంతకు చల మెచ్చెడి గొప్పయుద్ధము.
వైరాలు. వైరపులు.
వైరి. సం శత్రువు
వైరించు. సం. అ. క్రి. పగగొను.
వైరూప్యము. సం. విరూపత.
వైరోచనుఁడు. సం బలిచక్రవర్తి.
వైల. శ్యావవిశేషము.
వైలక్షణ్యము. సం. విలక్షణత.
వైలక్ష్యము విలక్షత.
వైవధికుఁడు సం. గూఢ వార్తావహుఁడు
వైవస్వ్యము. సం. వెలవెలవోవుట.
వైవశ్యము. సం. వివశత.

వైవస్వతుఁడు. సం. యముఁడు; ఒక మనువు; శనైశ్చరుఁడు.

వైవాహికము. సం. విణ. వివాహసంబంధ [మైనది.

వైశసము. సం. హింస; ఒకనరకము.

వైశాఖము సం. వైశాఖమాసము; కవ్వము.

వైశారద్యము. సం. విశుద్ధి, విశారదత్వము, నేర్పు.

వైశాల్యము. సం. వెడల్పు.

వైశికము. సం. వేశ్యాగృహము.

వైశికుఁడు. సం. బహు వేశ్యోపభోగరసికుఁడు, శృంగారనాయకులలోనొకఁడు.

వైశేషికము. సం. (సప్తపదార్థములను చెప్పునట్టి) తర్కశాస్త్రము.

వైశేషికుఁడు. సం. తర్కశాస్త్రము నెఱిఁగినవాఁడు.

వైశ్యుఁడు. సం. కోమటి.

వైశ్రవణుఁడు. సం కుబేరుఁడు.

వైశ్వదేవము. సం. హోమబలిదానాతిథిభోజనాత్మకమైనదియు ప్రాతస్సాయంకాలములయందు గృహస్థునకు విహితమైనదియు నగు కర్మవిశేషము.

వైశ్వానరుఁడు. సం. అగ్నిహోత్రుఁడు.

వైషమ్యము. సం. కఠిమి; విషమముగానుండుట.

వైషయికము. సం. విణ. విషయసంబంధ [మైనది.

వైష్ణవము. సం. విష్ణువు దేవుఁడుగాఁగల ఒక మతము. విష్ణుసంబంధమైనది.

వైష్ణవి. సం. దుర్గ, ఒకమాతృక. [వాఁడు.

వైష్ణవుఁడు. సం. విష్ణుదేవు నుపాసించు

వైసారిణము. సం. చేఁప.

వైసిక. కపటము.

వైస్వర్యము. సం. విస్వరత్వము.

వైహళి. వాహ్యాళి. [మైనది.

వైహాయసము. సం.విణ. విహాయససంబంధ

వైహాళి. పెద్దసభ.

వైళము. క్రి. విణ. శీఘ్రముగా.

## వో

వోఢ. సం. సారథి, తేరునడుపువాఁడు; మోపరి, వహించువాఁడు.

## వ్య

వ్యంగము. సం. కప్ప. విణ. కొనటి; వికలాంగము.

వ్యంగ్యము. సం. వ్యంజనావృత్తి చే నెఱుఁగఁదగిన యర్థము.

వ్యంజకము. సం. అభినయము; వైఖరీరూపమగు శబ్దము. విణ. వ్యంజనావృత్తిచేఁదెలుపునది; వ్యక్తముచేయునది.

వ్యంజన. సం. ఒకశబ్దవృత్తి.

వ్యంజనము. సం. పప్పు కూర నేయి పెరుఁగు మొ॥; అంగము; ఆలంబుగల గుఱి; చిహ్నము; గడ్డము; మీసము, హల్లు; పర్యగ్నికరణాది పశుసంస్కారము.

వ్యంజితము. సం. విణ. ప్రకాశితము; బయలుపఱుపఁబడినది.

వ్యంసకుఁడు. సం. మోసకాఁడు.

వ్యక్తము. సం. విణ. తెల్లమైనది, స్ఫుటమైనది; ప్రత్యక్షము; స్థూలము.

వ్యక్తి. సం. జనుఁడు; జాతికి వేఱైజాతికి ఆశ్రయమైన స్వరూపము.

వ్యక్తుఁడు. సం. విణ. పండితుఁడు.

వ్యగ్రుఁడు. సం. విణ. వ్యాకులుఁడు; ఒకటతగిలిన మనస్సు గలవాఁడు.

వ్యజనము. సం. విసనకఱ్ఱ.

వ్యడంబకము. సం. ఆముదపుఁజెట్టు.

వ్యతికరము సం. కలఁత; దుఃఖము; వ్యసనము; కలుపుట, మిశ్రణము.

వ్యతిక్రమము. సం. క్రమవిపర్యయము; అతిక్రమము. [మాఱుపడినది.

వ్యతిరిక్తము. సం. విణ. వేఱుపడినది;

వ్యతిరేకము. సం. వేఱు; విరోధము; మాఱు; ఒక యర్థాలంకారము.

వ్యతిపాతము. సం. ఒకయోగము; పలాయనము, పాఱిపోవుట; ఒక మహోత్పాతము.

వ్యత్యయము. సం. వ్యత్యాసము, తడఁబాటు; వ్యతిక్రమము, ఈవలిది అవల అవలిది ఈవల.

వ్యత్యస్తము. సం. విణ. వ్యత్యాసము గలది. [యము.
వ్యత్యాసము. సం. వ్యతిక్రమము, వ్యత్య
వ్యథ. సం. బాధ, కష్టము, దుఃఖము.
వ్యథితము. సం. దుఃఖితము; పీడితము.
వ్యధము. సం. తొలంచుట.
వ్యధితము. సం. విణ. తొలంపఁబడినది.
వ్యధ్వము. సం. చెడ్డత్రోవ.
వ్యపదేశము. సం. కపటము; చెప్పుట; సంజ్ఞ; నెపముపెట్టి తన యభిలాషను దెలుపుట.
వ్యపేతము. సం.విణ. తొలఁగిపోయినది.
వ్యభిచరించు. సం. అ.క్రి. తప్పిచరించు; అంకుపోవు.
వ్యభిచారము. సం. తప్పిచరించుట; అంకు.
వ్యభిచారి. సం. శృంగారభావ విశేషము; (ఇవిముప్పదిమూఁడు—నిర్వేదము, గ్లాని, శంక, అసూయ, మదము, శ్రమము, ఆలస్యము, దైన్యము, చింత, మోహము, స్మృతి, ధృతి, వ్రీడ, చపలత, హర్షము, ఆవేగము, జడత, గర్వము, విషాదము, ఔత్సుక్యము, నిద్ర, అపస్మారము, సుప్తి, విబోధము, అమర్షము, అవహిత్థి, ఉగ్రత, మతి, వ్యాధి, ఉన్మాదము, మరణము, త్రాసము, వితర్కము.)
వ్యభిచారిణి. సం. అంకుటాలు.
వ్యయ. సం. ఒకసంవత్సరము.
వ్యయము. సం. లగ్నమునకు పండ్రెండవయిల్లు; ఖర్చు, వెచ్చము, వ్రయము; క్షీణించుట; నశించుట.
వ్యయించు. సం. క్షీణించు; నశించు. స.క్రి. వెచ్చించు. [నశించినది.
వ్యయితము. సం.విణ. వెచ్చింపఁబడినది;
వ్యర్థము. సం. విణ. ప్రయోజనములేనిది.
వ్యవకలనము. సం. తీసివేఁత, ఒకసంఖ్యలో ఒకసంఖ్యను త్రోయుట.
వ్యవకలితము సం. విణ. వ్యవకలనము చేయఁబడినది. [నొందినది.
వ్యవచ్ఛిన్నము. సం. విణ. వ్యవచ్ఛేదము
వ్యవచ్ఛేదము. సం. ఖండించుట; భాగించుట; భాగహారము; తారతమ్యము; బాణగమనము.
వ్యవధ. సం. కప్పు; మఱుఁగు.
వ్యవధానము } సం. ఎడము; కప్పు;
వ్యవధి } మఱుఁగు.
వ్యవసాయము. సం. ఉద్యోగము, ప్రయత్నము; జీవనోపాయము; నిశ్చయము. వా. కృషి, సేద్యము. [వాఁడు.
వ్యవసాయి. సం. విణ వ్యవసాయముగల
వ్యవసితము. సం. నిశ్చయము; వ్యవసాయము. విణ. అనుష్ఠింపఁబడినది; నిశ్చయింపఁబడినది; మోసపుచ్చఁబడినది.
వ్యవస్థ. సం శాస్త్రనిరూపిత నియమము, రచనానియమము. [బడినది.
వ్యవస్థితము. సం. విణ. వ్యవస్థచేయఁ
వ్యవహరించు. సం. అ. క్రి. వివాదము చేయు. స.క్రి. వాడుకచేయు.
వ్యవహర్త. సం. న్యాయాధిపతి. విణ. వ్యవహరించువాఁడు. [రముచేయు.
వ్యవహారమాడు. సం. స. క్రి. వ్యవహా
వ్యవహారము. సం. తగవు; న్యాయము; వ్యాపారము; వాఁడుక; విచారణ; వాదము.
వ్యవహారి. సం. బేహారి; వ్యాపారము చేయువాఁడు. [గలది.
వ్యవహితము. సం. విణ. వ్యవధానము
వ్యవాయము. సం. తేజము; మఱుఁగు; సంగమము. [ఒంటరితనము.
వ్యష్టి. సం. వేఱుపాటు, ఒంటిపాటు,
వ్యసనము. సం. ఆపద; కామక్రోధములవలనఁ బుట్టిన దోషము. (ఇవియేడు—పానము, స్త్రీ, మృగయ, ద్యూతము వాక్పారుష్యము; దండపారుష్యము; అర్థదూషణము) ఆసక్తి; పాపము; అశుభము; భ్రంశము; నిష్ఫలమైన ప్రయత్నము; దైవమువలని యనిష్టఫలము.
వ్యస్తము. సం. విణ. వేఱుపడినది; వ్యాకులతబొందినది; వ్యాపించినది.
వ్యళీకము. సం. అప్రియము; అకార్యము; అచ్చెరుపాటు; అసత్యము; లజ్జ; వంచన; అపరాధము; బాధ.

# వ్యా

వ్యాకరణము. సం. శబ్దశాస్త్రము.
వ్యాకీర్ణము. సం. విణ. చెదరినది.
వ్యాకులము. సం. విణ. కలఁతనొందినది.
వ్యాకులితము. సం. విణ. వ్యాకులము.
వ్యాకృతి. సం. వేఱుపఱుచుట; విశదపఱుచుట; భాషాంతరపఱుచుట; వ్యాకరణము.
వ్యాకోచము. రూ. వ్యాకోశము ?
వ్యాకోశము. సం. విణ. వికసించినది. రూ. వ్యాకోచము.
వ్యాఖ్య. సం. వివరణము, వ్యాఖ్యానము
వ్యాఖ్యాత సం. విణ. వ్యాఖ్యానము చేసినవాఁడు.
వ్యాఖ్యాతము. సం. వ్యాఖ్యానము చేయఁబడినది; స్పష్టముగా చెప్పఁబడినది.
వ్యాఖ్యానము. సం. అర్థవివరణము చేయుట.
వ్యాఘాతము. సం. ఒకయోగము; ఒక అర్థాలంకారము; ప్రతిబంధము; దెబ్బ.
వ్యాఘూర్ణనము. సం. తిరుగుడు. [నది.
వ్యాఘూర్ణితము సం. విణ తిరుగుడుపడి
వ్యాఘ్రనఖము. సం. పులిగోరు; పులిగోరు†; ఒక అభరణము; ఒక గంధద్రవ్యము; నఖకృతవిశేషము.
వ్యాఘ్రపాదము. సం. ములువెలఁగ†.
వ్యాఘ్రపుచ్ఛము సం. ఆముదపుఁజెట్టు.
వ్యాఘ్రము. సం. పెద్దపులి; పెద్దా (ఎఱ్ఱా) ముదపుఁజెట్టు; ఉత్తరపదమైన చో శ్రేష్ఠవాచకము. [ట్రింత
వ్యాఘ్రాటము. సం. భరద్వాజపక్షి, ఏ
వ్యాఘ్రి. సం. వాఁకుడు†; ఆఁడుపులి.
వ్యాజము. సం. కపటము; చెడ్డతనము; మిష, నెపము. [యోక్త.
వ్యాజ్యెగాఁడు. వివాదపడినవాఁడు, అభి
వ్యాజ్యెమాడు. అ. క్రి. వివాదపడు.
వ్యాజ్యెము. వివాదము, అభియోగము.
వ్యాధి. సం. చెంగల్వకోష్టు†; రోగము.
వ్యాధిఘాతము. సం. ఱేల†.
వ్యాధితుఁడు. సం. విణ. వ్యాధిగలవాఁడు, రోగి. [వాఁడు; దుష్టుఁడు.
వ్యాధుఁడు. సం. ఎఱుకలవాఁడు, బోయ
వ్యానము. సం. శరీరమంతట వ్యాపించియుండు వాయువు, పంచప్రాణములలో నొకటి. [విష్ణువు.
వ్యాపకుఁడు. సం. విణ. వ్యాపించువాఁడు
వ్యాపనము. సం. వ్యాపించుట; ఆచ్ఛాదించుట. [దగినది.
వ్యాపనీయము సం విణ. వ్యాపింపఁ
వ్యాపన్నము. సం. విణ. మృతినొందినది.
వ్యాపాదనము. సం. చంపుట.
వ్యాపాదము సం. ద్రోహచింత
వ్యాపాదితము. సం. విణ. చంపఁబడినది.
వ్యాపారము సం. పని; ఉద్యోగము; వాణిజ్యము.
వ్యాపారి. సం. విణ. వ్యవసాయము గలవాఁడు, వ్యాపారముగలవాఁడు.
వ్యాపి సం. విష్ణువు, వ్యాపించువాఁడు; వ్యాపించునది; ఆత్మ, పూర్ణవస్తువు.
వ్యాపించు. సం.అ.క్రి. నెరయు, క్రమ్ము, అంతట ప్రసరించు.
వ్యాపృతి సం వ్యాపారము [గలవాఁడు.
వ్యాపృతుఁడు సం. విణ. వ్యాపారము
వ్యాప్తము. సం. విణ. వ్యాపించఁబడినది; ప్రసిద్ధికెక్కినది; పొందఁబడినది.
వ్యాప్తి. సం. వ్యాపించుట; ప్రసిద్ధికెక్కుట; పొందుట.
వ్యాప్యము. సం. లింగము; చెంగల్వకోష్టు†. విణ. వ్యాపింపఁదగినది.
వ్యామము. సం. బార.
వ్యామోహము. సం. అత్యంతమోహము.
వ్యాయతము. సం. విణ. దృఢమైనది; దీర్ఘమైనది; అధికమైనది; వ్యాపారము గలది.
వ్యాయామము. సం. కసరత్తు, దేహపరిశ్రమము; సాము; బార.
వ్యాయోగము. సం. రూపకవిశేషము.
వ్యాలోలము. సం.విణ.మిక్కిలిచలించినది
వ్యావర్తకము. సం. భేదకము.
వ్యావర్తనము సం. వెనుకకు మరలుట; చుట్టుట; ఇతరేతరవియోగస్థానము.

వ్యావహారికము. సం. వ్యవహార సిద్ధము.
వ్యావహారికుఁడు. సం. మంత్రి.² విణ. వ్యవహారము తెలిసినవాఁడు.
వ్యావృత్తము. సం. విణ. వెనుకకు మరలినది; చుట్టఁబడినది. [వ్యతిరేకము.
వ్యావృత్తి. సం. నిరసనము, ఖండనము;
వ్యాసంగము. సం. మిక్కిలి అసంగము.
వ్యాసక్తుఁడు. సం. విణ. అత్యాసక్తిగలవాఁడు
వ్యాసము. సం. విరివి, విస్తారము. వా. ఏదేని ఒక విషయమును విరివిగా వ్రాయుట.
వ్యాసుఁడు. సం. వేదవ్యాసుఁడు, కృష్ణద్వైపాయనుఁడు, బాదరాయణుఁడు, పారాశర్యుఁడు. [వ్యర్థమైనది.
వ్యాహతము. సం. విణ. బాధింపఁబడినది;
వ్యాహారము. సం. పలుకు, వాక్కు.
వ్యాహృతము. సం. విణ. వచింపఁబడినది.
వ్యాహృతి. సం. ఉచ్చారణము, పలుకు, వ్యాహారము; భూః భువః అను మొ.
వ్యాళగ్రాహి. సం. పాములవాఁడు. రూ. వ్యాళగ్రాహుఁడు.
వ్యాళము. సం. పాము; చిఱుత పులి; దుష్టపయేనుఁగు. విణ క్రూరమైనది. రూ. వ్యాడము.
వ్యాళాయుధము. సం. పులిగోరు†; నఖి† రూ. వ్యాడాయుధము.

## వ్యు

వ్యుత్క్రమము. సం. వ్యతిక్రమము.
వ్యుత్థానము.. సం. అడ్డపాటు; సమాధి నుండి లేచుట; ప్రతికూలప్రవర్తనము; స్వాతంత్ర్యము [శబ్దసంభవప్రకారము.
వ్యుత్పత్తి సం. శాస్త్రాదిజన్య పరిజ్ఞానము;
వ్యుత్పన్నుఁడు. సం. విణ. శాస్త్రాదిజన్య పరిజ్ఞానము కలవాఁడు. [గించునది.
వ్యుత్పాదకము. సం.విణ. వ్యుత్పత్తిని కలి
వ్యుషితము. సం. చలిది.
వ్యుష్టము. సం. ప్రాతఃకాలము. విణ. పర్యుషితము. [స్తోత్రము.
వ్యుష్టి. సం. ఫలము; ప్రసిద్ధి; సమృద్ధి;

## వ్యూ

వ్యూఢము. సం. విణ. వ్యూహముగా ఉంచఁబడినది(సేన); ఉంచఁబడినది; దట్టమైనది; విశాలమైనది.
వ్యూతి. సం. నేఁత నేయుట.
వ్యూహము. సం. చక్కనియూహ; మొగ్గరము, దండునుతీర్చుట, యుద్ధార్థమైన సేనారచన; సమూహము; రచన. (వ్యూహభేదములు–దండము, భోగము, మండలము, అసంహతము. క్రౌంచచక్ర గోమూత్రికాదులు వీని యవాంతర భేదములు.)

## వ్యో

వ్యోకారుఁడు. సం. ఇనుముపనిచేయువాఁడు, కమ్మరవాఁడు.
వ్యోమకేశుఁడు. సం. శివుఁడు.
వ్యోమము సం. ఆకాశము; జలము.
వ్యోమయానము. సం. విమానము.
వ్యోషము. సం. త్రికటుకము.

## వ్ర

వ్రంత. ఏఱు; పల్లము.
వ్రక్క. ఖండము, తునుక, బ్రద్ద.
వ్రక్కలించు.స. క్రి. భేదించు; వ్రక్కలు చేయు.
వ్రక్కలింత. భేదము.
వ్రక్కవాయు } అ.క్రి. లెగు, చిన్నమగు;
వ్రక్కవాఱు } చీలు, భిన్నమగు.
వ్రచ్చు. అ.క్రి. వ్రయ్యు. స.క్రి. భేదించు; చీల్చు, బ్రద్దలుచేయు; గోళ్ళతో చీల్చు; నఖక్షతముచేయు.
వ్రజము. సం. పసులమంద; పసులదొడ్డి; సమూహము; త్రోవ. [ప్రయాణము.
వ్రజ్య. సం. గమనము; వర్గము; తిరుగుట;
వ్రణము. సం. గాయము; కురుపు; కిణము
వ్రతతి. సం తీఁగె; విరివి.

వ్రతము. సం. శాస్త్రవిహితమైన ఉపవాసాది పుణ్యకర్మానుష్ఠానము; నియమము

వ్రతి. సం. యజమానుఁడు; వ్రతముగలవాఁడు. వ్రతిభేదములు—ఋషి, స్నాతకుఁడు, యతి, స్థాండిలుడు, ద్వయాతిగుఁడు, మౌలికుఁడు, లోచకుఁడు, ఔర్వ్యుఁడు, ఖపుటుఁడు.

వ్రప్పు చీలిక.

వ్రయము. సం. వ్యయము, ఖర్చు.

వ్రయ్య. ఖండము, వ్రక్క, బ్రద్ద, చీలిక.

వ్రయ్యఁబడు<br>వ్రయ్యవాయు<br>వ్రయ్యవాఱు } అ. క్రి. వ్రయ్య, భేదిల్లు, చీలు.

వ్రయ్యు. అ. క్రి. బ్రద్దలగు.

వ్రశ్చనము. సం. ఛేదనము; అకుఱాయి.

## వ్రా

వ్రాఁకుడు. వాఁకుడు†.

వ్రాఁత. లేఖనము, వ్రాయుట; లిపి.

వ్రాఁతకాఁడు. లేఖకుఁడు, లేఖరి, వ్రాయువాఁడు; కరణము?

వ్రాఁతచావడి గ్రంథకుటి, లేఖ్యశాల.

వ్రాఁతపని. లేఖనక్రియ; రంగువేయువాఁడు వస్త్రముల యంచులయందు రంగులతో వ్రాసెడు చిత్రము.

వ్రాతబల్ల. వ్రాఁతకాండ్రు కాగితము లుంచుకొని వ్రాయు నాలుగు కాళ్ళ చౌకపు వాటపు పలక.

వ్రాఁతసాకరి. లిఖితుఁడు.

వ్రాజె. వా. అప్రయోజకుఁడు

వ్రాతము. సం. గుమి, సమూహము.

వ్రాత్యుఁడు. సం. (యోగ్యకాలమున) ఉపనయనాది సంస్కారములేనివాఁడు.

వ్రాయనకాఁడు. లేఖరి, లేఖకుఁడు.

వ్రాయనప్రవృత్తి. మి. లేఖనవృత్తి.

వ్రాయనము. వ్రాఁత; జాబు. [బొట్టు.

వ్రాయి. అక్షరము; లేఖ; పాఁచికమీఁది

వ్రాయించు. స. క్రి. లిఖింపఁజేయు.

వ్రాయిఁడి. విశే. వ్రాఁతరానివాఁడు, నిరక్షరుఁడు.

వ్రాయు. స. క్రి. లిఖించు.

వ్రాలు. అక్షరములు; సంతకము, హస్తాక్షరములు. అ. క్రి. పక్షిక్రిందికి దిగు; ఒఱగు; మీఱు; తగ్గు. [వ్రాల్చు.

వ్రాలుచు. ప్రే. వ్రాలఁజేయు. రూ.

## వ్రి

వ్రిచ్చు. కాంతి. ?

## వ్రీ

వ్రీడ. సం. సిగ్గు.

వ్రీలు. అ. క్రి. చీలు, విదారితమగు.

వ్రీలుపడు. అ క్రి. బలహీనమగు.

వ్రీహి. సం. వరిగింజ, వడ్లగింజ; వడ్లు; ఎఱ్ఱజిలమవడ్లు; ధాన్యము.

వ్రీళ. సం. సిగ్గు.

## వ్రే

వ్రే. గొల్లకులము.

వ్రేఁకటి. గర్భము.

వ్రేఁకన<br>వ్రేఁకము } భారము, బలువు; అతిశయము.

వ్రేఁగు భారము, బలువు అ. క్రి. వేఁగు

వ్రేఁగుపడు. అ. క్రి. భారపడు.

వ్రేఁచు. ప్రే. వేఁగఁజేయు.

వ్రేఁడు. గొల్లవాఁడు, గోపకుఁడు.

వ్రేఁత. వ్రేయుట; దెబ్బ.

వ్రేఁపు-డు వ్రేఁపుడు. రూ. వేఁపు-డు.

వ్రేటు. వ్రేఁత.

వ్రేటుగొను. స. క్రి. కొట్టు.

వ్రేత. గొల్లది, గోపిక. [కృష్ణుఁడు.

వ్రేతలమేలువాఁడు. గోపాలుఁడు, శ్రీ

వ్రేపల్లె. ఘోషము, గొల్లపల్లె. రూ. వ్రేపల్లియ.

వ్రేయు. స. క్రి. కొట్టు; నఱకు.

వ్రేలఁబడు. అ. క్రి. వ్రేలాడు.

వ్రేలాడు. అ. క్రి. లంబితమగు, వ్రేలు. రూ. వ్రేలియాడు. [వ్రేలాడు; మునుఁగు.

వ్రేలు. అంగుళము, అంగుళి. అ. క్రి.

వ్రేలుకాడు. వా. అ. క్రి. వ్రేలాడు.

వ్రేలుచు. క్రి. వ్రేలఁజేయు, వ్రేల్చు; కడుగు.
వ్రేలుడు. విణ. లంబితము, వ్రేలాడినది.
వ్రేలుబొట్టన. బాలక్రీడావిశేషము.?
వ్రేలుమిడి. త్రుటి, చిటిక.
వ్రేల్మిడి. త్రుటి; అంగుళిసంజ్ఞ.
వ్రేల్మి. వేలిమి, యజ్ఞము.
వ్రేల్మిడి. త్రుటి; ఘాతి.?
వ్రేలెడు. విణ. అంగుళప్రమాణము.

# వ్రై

వ్రైహేయము. సం. విణ. వడ్లుపండెడి పొలము; ధాన్యములు పండఁదగినపొలము.

---

# శ

శంక సం. సంశయము; భయము; విచారము ?
శంకరభగవత్పాదులు బ. సం. శ్రీ శంకరాచార్యులు, నరుఁడుగా నవతరించిన విశ్వేశ్వరుఁడు.
శంకరాభరణము. రాగవిశేషము.
శంకరుఁడు. సం. శివుఁడు; శంకరాచార్యుఁడు విణ సుఖమును గలుగఁజేయువాఁడు. [పడు. రూ. శంకిల్లు.
శంకించు. సం అ క్రి. సందేహించు; భయ
శంకితుఁడు. సం. విణ. సంశయించినవాఁడు; భయపడినవాఁడు. [నము.
శంకుకర్ణము సం. గాడిద; ఒక సిద్ధస్థా
శంకుల. సం. పోఁకత్తు; ఉలి.?
శంకువు సం. మోడు; జానెఁడుకొయ్యమేకు, గసిక; ఈఁటె; మేకు; నీరుపంది; సంఖ్యావిశేషము.
శంఖచరి. సం. పాపటబొట్టు.
శంఖనఖము. సం. నత్తగుల్ల.
శంఖపాణి. సం. విష్ణువు. [విశేషము.
శంఖపాలకుఁడు. సం. విణ. నాగసర్ప
శంఖము. సం. సంకు, చిందము; నొసటియెముక; గజదంత మధ్యభాగము; లక్షకోట్లు; ఒకనిధి; సర్పవిశేషము; నఖియనెడి ఒక గంధద్రవ్యము.
శంఖిని. సం. కట్లఁతీగ; పద్మపుతీఁగ; స్త్రీజాతి విశేషము.
శంప. సం. మెఱపు.
శంపాకము. సం. రేల†.
శంబము. సం, వజ్రాయుధము; కోఁకలికొందలగువాని తొన్న. విణ. సుఖము కలది.
శంబరము. సం. ఉదకము; ఒక చేఁప; గవయమృగము కంటె పెద్దదియగు మృగవిశేషము.
శంబరారి. సం. మన్మథుఁడు.
శంబరి. సం. ఎలుకచెవి†.
శంబరుఁడు. సం. ఒకరాక్షసుఁడు.
శంబలము. సం. దారిబత్తెము; మాత్సర్యము; తీరము.
శంబాకృతము. సం. విణ. ద్విహాల్యము.
శంబుకము } సం. కప్పచిప్ప.
శంబువు }
శంబూకము. సం. కప్పచిప్ప; ఏనుఁగు కుంభస్థలము కడచోటు.
శంబూకుఁడు. సం. ఒక శూద్రతపస్వి; ఒక రాక్షసుఁడు.
శంభము. సం. విణ. శుభముగలది.
శంభళి. సం. కుంటెనకత్తె. రూ. శంబలి.
శంభువు. సం. శివుఁడు; విష్ణువు; బ్రహ్మ; బుద్ధదేవుఁడు. రూ. శంభుఁడు.
శంస. సం. మాట; స్తోత్రము; ఇచ్ఛ; చెప్పుట. [చుట.
శంసనము. చెప్పుట; స్తుతించుట; ఇచ్ఛిం
శంసితము. సం. విణ. నిశ్చయింపఁబడినది; హింసింపఁబడినది; స్తుతింపఁబడినది; అనుష్ఠింపఁబడిది. [తినాగసము†.
శకటము. సం. బండి; బండిపరిమాణము;
శకటరేఫ. సం. తెనుఁగున బండి ఱ అను అక్షరము.

శకము. సం. 56 దేశములలో నొకటి, శాకము దేశము; ఒక మ్లేచ్ఛజాతి; శక దేశ జనము.వా.ఒకని పరిపాలనముతోఁ జేరిన సంవత్సరము.
శకలము. చెట్టుమీఁది పట్ట; నార; రాగ ద్రవ్యము; తునుక.
శకలి. సం. చేఁప. [రూ. శకారి.
శకాంతకుఁడు. సం. విక్రమార్కుఁడు.
శకాబ్దములు. సం. బ. శకకారకులైన మహాపురుషుల మరణదినము మొదలు కొని ప్రవర్తిల్లిన సంవత్సరములు.
శకుంతము. సం. పక్షి; భాసపక్షి; ఒక పురుగు.
శకుంతి. సం. పక్షి.
శకుఁడు సం. శకదేశస్థుఁడు; శాలివాహనుఁడు, ఒక నృపశ్రేష్ఠుఁడు.
శకునము. సం. వలను, శుభాశుభసూచక నిమిత్తము; పక్షి; పక్షివిశేషము.
శకుని. సం. చిందపిట్ట; నల్లపిచ్చుక; పక్షి; ఒక కరణము; దుర్యోధనుని మేనమామ.
శకులము. సం. చేడిస మీను.
శకులాకికము. సం. తిఁగగతిక†.
శకులాదని. సం. కటుకరోహిణి†; నీరు పిప్పలి†.
శకులార్భకము. సం. కుచ్చుమీను.
శకులి. సం. చేఁప. [దూడ.
శకృత్కరి. సం. వత్సము, ఏడాదిలోని
శకృత్తు. సం. మలము.
శక్తి. సం. బలము; సామర్థ్యము; పార్వతీదేవి; చిల్లకోల; ఇచ్ఛాది; (ఇవిమూడు— ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి.) ఉత్సాహాది (ఇవి మూడు—ఉత్సాహశక్తి, ప్రభుశక్తి, మంత్రశక్తి); వసిష్ఠుని కొడుకు.
శక్తిధరుఁడు. సం. కుమారస్వామి.
శక్తుఁడు.. సం. విణ. శక్తిగలవాఁడు, సమర్థుఁడు.
శక్యము. సం. విణ. అలవి, సాధ్యము.
శక్రగోపము. సం. ఇంద్రగోపము.
శక్రధనువు. సం. ఇంద్రధనుస్సు.
శక్రపాదపము. సం. దేవదారువు.
శక్రపుష్పి. సం. వెన్న వెదురుకూర.
శక్రభువనము. సం. స్వర్గము. రూ. ఇంద్రభవనము.
శక్రవల్లిక. సం. పెద్దపాఁపర†.
శక్రుఁడు. సం. ఇంద్రుఁడు.
శక్లుఁడు. సం. విణ. ప్రియవాది.
శక్వరము. సం. ఎద్దు. [ఒడ్డాణము,
శక్వరి. సం. ఒక ఛందస్సు; ఒక నది;
శచి సం. శచీదేవి; ఇంద్రునిభార్య; పిల్లపీఁచర†.
శచీపతి. సం ఇంద్రుఁడు.
శఠగోపము. సం. శఠారి,విష్ణుపాదచిహ్నములుగల పాత్రవిశేషము.
శఠగోపముపెట్టు. మి.అ. క్రి. టోపీవేయు
శఠమతి. సం. మొండిపట్టువాఁడు,కుత్సితమతి.
శఠించు స. క్రి. మూర్ఖపుపట్టు పట్టు.
శఠుఁడు. సం. చతుర్విధ శృంగార నాయకులలో నొకఁడు; మధ్యస్థపురుషుఁడు విణ. కుత్సితుఁడు; కపటి; ధూర్తుడు మూర్ఖుఁడు; మొండివాఁడు.
శణపర్ణి. సం. సోమిదము†.
శణపుష్పి—క. సం. గిలక†.
శణము. సం. జనుము†. [వల త్రాడు
శణసూత్రము. సం. జనపనారతోఁ నల్లి.
శతకము. నూఱు. విణ. నూఱు శ్లోకములుగల గ్రంథము. నూటయొనిమిది సంఖ్యగలది. [కోట్లు
శతకోటి. సం. వజ్రాయుధము; నూఱు
శతఘ్ని సం నాలుగుమూరల నిడివిగల యినుప ముండ్లకఱ్ఱ; కానుగు†; ఫిరంగి
శతతార. సం. శతభిషానక్షత్రము.
శతద్రువు. సం. నూఱుపాయలై పాఱెడి యొకానొకనది.
శతధృతి సం. బ్రహ్మ; ఇంద్రుఁడు.
శతపత్రకము. సం. వడ్లంగిపిట్ట.
శతపత్రము. సం. పద్మము; నెమిలి బెగ్గురు; వడ్రంగిపిట్ట; రాచిలుక.
శతపది. సం. కట్లజెఱ్ఱి; చెవిచొరుపాము రోఁకటిబండ.
శతపర్వ. సం. శుక్రుని భార్య.
శతపర్వము. సం. వెదురు†.
శతపర్వికి సం. గతిక†; వస†.
శతపుష్ప. సం. సదాప†.

శతప్రాసనము. సం. గన్నేరు†
శతవిషము సం. ఒకవత్సత్రము.
శతమన్యువు. సం. ఇంద్రుడు.
శతమానము. సం. పల మెత్తు వెండి; తూమెడు; 320గురిగుంజలయెత్తువెండి; నూటికొలది. [అనంతము.
శతము. సం. వంద; నూఱు; అనేకము;
శతమూలి. సం. పిల్లపీచర†. [పీచర.
శతవీర్య సం. తెల్లగఱిక; నల్లద్రాక్ష; పిల్ల
శతవేది. సం. పుల్లప్రబ్బ†.
శతహ్రద. సం. మెఱుపు; వజ్రాయుధము.
శతాంగము. సం. యుద్ధమున కుపయోగించెడు రథము; రథము.
శతానందము. సం. విష్ణురథము.
శతానందుడు. సం. బ్రహ్మ; విష్ణువు; గరుడుడు.
శతారము సం. వజ్రాయుధము.
శతావరి. సం. పిల్లపీచర†; శచీదేవి.
శతాహ్వయ. సం. సదాప†.
శత్రువు. సం. పగవాడు; దండెత్తిపోవు వాని దేశమునకు అవలిదేశపురాజు. (శత్ర్వాదిరాజమండలము-శత్రుమిత్రులు తన్మిత్రులు, తన్మిత్రమిత్రులు, పార్ష్ణిగ్రాహుడు, ఆక్రందకుడు, ఆసారులిరువురు, మధ్యముడు, ఉదాసీనుడు)
శని. సం. శనైశ్చరుడు,ఛాయాపుత్రుడు
శనిప్రియము. సం. నీలరత్నము.
శనివారపుజడి. మి. మానని, తప్పని. (శనివారమునాడువచ్చిన వాన తిరుగ శనివారము వచ్చుదనుక పోదని లోకములో వాడుక.) [వారము.
శనివారము. సం. ఏడవవారము, మంద
శనైశ్చరుడు. సం శనిగ్రహము.
శపథము. } సం. ఒట్టు; తిట్టు.
శపనము. }
శపించు. సం. స. క్రి. తిట్టు.
శఫము. సం. అశ్వాది పశుజాతియొక్క డెక్క; చెట్టువేరు.
శఫరము } చేప; ఎగిరిపడెడు
శఫరి } మత్స్యము
శబరాలయము. సం. బోయపల్లె.
శబరి. ఎం. శబర స్త్రీ.
శబరుడు. సం. ఆకులుకట్టుకొని అడవియందు తిరిగెడు బోయవాడు; శివుడు
శబలము. సం. చిత్రవర్ణము, మిశ్రవర్ణము విణ. చిత్రవర్ణముగలది.
శబలి. సం. చిత్రవర్ణముగల యావు.
శబ్దగ్రహము. సం. చెవి.
శబ్దనుడు. సం. విణ శబ్దించువాడు.
శబ్దము. సం.ధ్వని; వ్యాకరణశాస్త్ర శిక్షితమైన వాక్కు.
శబ్దశాసనుడు. సం. శబ్దమును అనుశాసించువాడు, వ్యాకరణాచార్యుడు.
శబ్దశాస్త్రము. సం. వ్యాకరణము.
శబ్దించు. సం. అ. క్రి. శబ్దముచేయు, మ్రోయు.
శబ్దితము సం. విణ. శబ్దముచేయబడినది.
శమత్వము. సం. శమముగలిగియుండుట,
శమథము. సం. శాంతి.
శమథుడు. సం. మంత్రి.
శమనము. శాంతింపజేయుట; శాంతి బొందుట, అడగుట; వధము.
శమనస్వస. సం. యమునానది.
శమనుడు. సం. యముడు.
శమము. సం. శాంతి, కామక్రోధాదులు లేక యడగియుండుట.
శమలము. సం. మలము.
శమి. సం. జమ్మి†; పెసలు మొదలగువాని పైపొట్టు. విణ. శమముగలవాడు.
శమించు. సం. అ. క్రి. అడగు; శాంతిబొందు రూ. శమియించు.
శమితము.. సం. విణ. శమించినది.
శమీధాన్యము. సం. మినుములు మొదలైన కాయధాన్యము.
శమీరము. చేలజమ్మి†.
శమేనా. గుడ్డతో నిర్మింపబడిన కుటీరము.
శమ్య. సం. కాడిచీల; యజ్ఞాంగకులాలకారకాష్ఠవిశేషము.
శమ్యాకము. సం. రేల†; పఱపు.
శయనము. సం. పఱపు; శయ్య; నిద్ర; సురతము. [కొను.
శయనించు. సం. అ.క్రి. పరుండు, పండు

శయనీయము. సం. పఱపు, శయ్య; విణ. పడకకుఁదగినది.
శయము. సం. హస్తము; శయ్య; పాము
శయాళువు. సం. కుక్క; నక్క; పెనుఁబాము. విణ. నిదురపోతు.
శయించు. సం. అ. క్రి. శయనించు.
శయితుఁడు. సం విణ. నిదురపోతు;నిద్రించినవాఁడు.
శయువు. సం. పెనుఁబాము.
శయ్య. సం. పఱపు; పదగుంఫనము; పడక, మంచము మొ.
శరంశము. సం. పక్షి; తొండ; పరడు.
శరండుఁడు.సం.ధూర్తుఁడు; కాముకుఁడు.
శరజన్ముఁడు. సం కుమారస్వామి
శరణము. సం. రక్షణము; గృహము.
శరణాగతి. సం. శరణుచొచ్చుట, ప్రపదనము, ప్రపత్తి; ఆశ్రయించుట
శరణీయుఁడు సం. విణ శరణుచొచ్చఁదగినవాఁడు.
శరణు. రక్షకము; శరణాగతి; నమస్కారము. [బొందు.
శరణుబొచ్చు. మి. స. క్రి. శరణాగతిని
శరణ్యుఁడు. సం. వాయువు. విణ. రక్షించువాఁడు; శరణుచొచ్చఁదగినవాఁడు.
శరత్తు, శరద } సం. శరదృతువు; సంవత్సరము.
శరధి, శరనిధి } సం. సముద్రము; అమ్ములపొది
శరభము సం. మహాసింహము, ఎనిమిదికాళ్లమృగము; ఒంటె.
శరభుఁడు. సం. ఒక వానరుఁడు.
శరము. సం. బాణము; తెల్లు†; జలము; పాలు పెరుఁగుమీఁది మీఁగడ.
శరవణభవుఁడు. స్కందుఁడు, కుమారస్వామి.
శరవ్యము. సం. గుఱి; లక్ష్యము.
శరారి. సం. ఆడేలు, బాతు.
శరారువు. సం. విణ. చంపునది.
శరావతి సం. ఒకనది.
శరావము. సం. మూఁకుడు.
శరాసనము. సం. విల్లు. రూ. శరాసము.
శరీరము. సం, దేహము,
శరీరయాత్ర. దేహయాత్ర, దేహము యొక్క మనుగడ.
శరీరి. సం. జంతువు, ప్రాణి, జీవుఁడు. విణ. శరీరముకలవాఁడు.
శర్కర. సం. చక్కెర, పంచదార; మొరము; మొరపనేల; పెంచిక; మధుమేహము; వ్రయ్య.
శర్కరకము. సం. కమలాఫలము†.
శర్కరిలము. సం. విణ. మొరప.
శర్ధనము. సం పిత్తుట, అపానశబ్దము.
శర్ధించు. సం.అ.క్రి. పిత్తు.
శర్మము సం. ఆనందము, సుఖము. విణ. సుఖము గలది (ము లోపించిన) బ్రాహ్మణుని ఉపపదము.
శర్వరి. సం. రాత్రి; పసుపు; స్త్రీ; ఒక సంవత్సరము; సంధ్య.
శర్వలి. సం. రేజా, చిల్లకోల.
శర్వాణి సం. పార్వతీదేవి.
శర్వుఁడు. సం. శివుఁడు.
శలకము సం. సాలెపురుగు.
శలభము. సం. మిడుత. [శలలము.
శలము. సం. ఏదుపంది ముల్లు. రూ.
శలలి. సం. ఏదుపంది; ఏదుపందిముల్లు
శలాక. సం, సలాక, గొడుగు మొదలగువానికమ్మి;వీణమొదలగువానినివాయించెడు కోడుపు; వాగఱ; తోమరము.
శలాటువు. సం. ఒకమూలము. విణ. పండనిది; కాయ. [మీఁది పొలుసు.
శల్కము సం. ముక్క; నార; చేఁప
శల్యకము. సం. ఏదుపందివంటి మృగవిశేషము?; మ్రంగి; ఒక పక్షి.
శల్యము. సం. ఎముక; బాణము; సలాక; విషము; కొయ్యమేకు; చిల్లకోల; ఏదుపంది; మ్రంగి†; ఆయుధపుటలుఁగు.
శల్యుఁడు. సం. నకులసహదేవుల మేనమామ.
శల్లకి. సం. ఏదుపంది; అందుగు†.
శవము. సం. జలము; పీనుఁగు.
శశకము సం. కుందేలు.
శశధరుఁడు. సం. చంద్రుఁడు.
శశము సం. కుందేలు; చెవులపిల్లి; బోళము; లొద్దుగు†.

శశవిషాణము. సం. కుందేటికొమ్ము.
శశాంకుఁడు. సం. చంద్రుఁడు.
శశాదనము. సం డేగ.
శశి. సం. చంద్రుఁడు
శశిప్రభము. సం. అసత్యము; తెల్లగలువ.
శశోర్ణము. సం. కుందేటిబొచ్చు
శశద్వాలుఁడు. సం. కుమారస్వామి.
శష్కులి. సం. చక్కిలము; బయటిచెవి.
శష్పము. సం. లేఁతగడ్డి; ప్రతిభాహాని. వా. వెంద్రుక.
శసనము. సం. యజ్ఞమునందలి పశువధము
శస్తము. సం. శుభము. విణ. శుభకర మైనది; స్తుతింపఁబడినది; ప్రశస్తమైనది
శస్త్రమార్జుఁడు సం సానపెట్టువాఁడు.
శస్త్రము. సం. ఆయుధము; లోహము; ఇనుము; ఖడ్గము.
శస్త్రాజీవుఁడు. సం. విణ. ఆయుధకర్మ చేత జీవించువాఁడు. [ధరించువాఁడు.
శస్త్రి. సం. చురకత్తి. విణ. శస్త్రమును

## శా

శాంఖికుఁడు. సం. రూ. శాంబవికుఁడు.
శాండిల్యము. సం. మారేడు†.
శాండిల్యుఁడు. సం. ఒక ముని.
శాంతము సం. ఒకరసము; ఓర్పు; చిత్తోప శమము. విణ. శాంతిఁబొందినది; నిరు పాధికమగు ఆత్మ. [మరలుట.
శాంతి. సం. శమము; ఓర్పు; చాలించుట;
శాంతించు. సం. అ. క్రి. శాంతిబొందు.
శాంతుఁడు. సం. విణ. శాంతిగలవాఁడు.
శాంబరి సం. మాయ; గారడి. [దీక్ష.
శాంభవదీక్ష సం. శివదీక్ష; లింగధారణ
శాంభవి. సం. పార్వతి; నల్లగఱిక.
శాకటము. సం. బండియెద్దు. విణ. బండిది
శాకము. సం. కూర; (ఇది ఆకు, పువ్వు, కాయ మొదలగు భేదములచే పది విధ ములు గలది) టేకు†; శాకద్వీపము; శక్తి
శాకశాకటము, శాకశాకినము } సం. కూరమడి.
శాకిని. సం. ఒక దుర్గాసహచరి; కూరలుగల పొలము; ఇంటితోఁట; దేవీశక్తి.

శాకునము. సం. శకునశాస్త్రము.
శాకునికుఁడు సం. పక్షుల వేఁటకాఁడు.
శాక్వరము. సం. ఎద్దు.
శాక్తీకుఁడు. సం. శక్త్యాయుధముతో పోరుసలుపువాఁడు.
శాక్తుఁడు. సం. శక్తిని ఉపాసించువాఁడు
శాక్యముని, శాక్యసింహుఁడు } గౌతమబుద్ధుఁడు, శాక్యవంశమునకుఁ జెందినబుద్ధుఁడు.
శాఖ. సం. చెట్టుకొమ్మ; వేదభాగము; చేయి. [నము చేయువాఁడు.
శాఖారండుఁడు. సం. అన్యశాఖాధ్యయ
శాఖానగరము. సం. పాలెము; పేఁట.
శాఖామృగము. సం. కోఁతి.
శాఖి. సం. చెట్టు; వేదము; తురక, విణ. అంతర్భాగములు గలది.
శాటము. సం. వస్త్రవిశేషము; దుప్పటి.
శాటి. సం. ఒకవస్త్రము; చీర.
శాఠ్యము. సం. కపటము; వ్యాజము.
శాణము. సానరాయి; ఒరగల్లు; నాలుగు మాషములఎత్తు.
శాణా. జాణ, సమర్థుఁడు.
శాణాతనము. గ్రా. జాణతనము.
శాణికుఁడు సం. సానపెట్టువాఁడు.
శాణితము. సం. విణ. సానపెట్టఁబడినది.
శాతకుంభము. సం. బంగారు; ఉమ్మెత్త†.
శాతము. సం. సుఖము. విణ. వాఁడి చేయఁబడినది; కృశించినది. [స్త్రీ.
శాతోదరి. సం. కృశించినకడుపుగల స్త్రీ;
శాత్రవము. సం. శత్రుత్వము; సమూహము.
శాత్రవుఁడు. సం. శత్రువు. [బురద.
శాదము సం. లేఁతపచ్చిక; అడుసు,
శాద్వలము. సం. విణ. లేఁతపచ్చిక కలది.
శానము. సం. కత్తులసాన; స్వర్ణచ్ఛేదన సాధనవిశేషము ?
శాపము. సం. ఒట్టు; తిట్టు.
శాపించు. సం. స. క్రి. శపించు.
శాబకము. సం శిశువు; పిల్ల.
శాబరము. సం. లొద్దుగు†; శివకృతతంత్ర విశేషము. విణ. శబరసంబంధమైనది.
శాబాసు. హిం. బాగుబాగు అనుట.
శాబ్దము. సం. విణ. శబ్దసంబంధమైనది.

శాబ్దికుఁడు. సం. వైయాకరణుఁడు.
శామనము. సం. శాంతి; వధము.
శామాకము. సం. చామలు.
శామిత్రము. సం. యజ్ఞము; యజ్ఞ పశు బంధనము; యజ్ఞపాత్రము.
శాయిక. సం. శయనము, పరుండుట.
శారద. సం. సరస్వతీదేవి; దుర్గ.
శారదగాఁడు. హాస్యగాఁడు.
శారదము. సం. పచ్చపెసర†; సంవత్సరము; ఏడాకులరఁటి†. విణ. శరత్కాలమందుఁబుట్టినది; క్రొత్తది; ప్రతిభ లేనిది.
శారది. సం. ఏడాకులరఁటి†; నీరుపిప్పలి†
శారభటము. సం. దినముయొక్క నాలంగవ భాగము.
శారము. సం. చిత్రవర్ణము; జూదపుసారె; వాయువు. విణ. చిత్రవర్ణముగలది.
శారి. సం. గోరింక, గోరువంక పిట్ట; యుద్ధార్థము ఏనుఁగుమీఁద పరచిన చాఁదోలు; వ్యవహార విశేషము; జూదపుసారె.
శారిక. సం. గోరింక, గోరువంకపిట్ట; వీణ మొదలగు వానిని వాయించుకోఁడుపు; నక్షత్రము. [పాశి. రూ. శారిఫలకము.
శారిఫలము. సం. నెత్తపలక, సొగటాల
శారిబ. సం. మామె †
శారీరము సం. విణ. శరీర సంబంధమైనది. వా. కంఠస్వరము.
శార్కరము. సం. పాలనురుఁగు. విణ. మొరపనేల
శార్ఙ్గము. సం. విష్ణుదేవునివిల్లు; విల్లు. విణ. శృంగసంబంధమైనది. [విష్ణువు.
శార్ఙ్గి. సం. శార్ఙ్గమనుధనుస్సుగల వాఁడు,
శార్దూలము. సం. పులి; ఒకపక్షి
శార్దూలుఁడు. సం వ్యాఘ్రమానురుఁడు; (ఉత్తర పదమైనచో) శ్రేష్ఠుఁడు.
శార్వరము. సం. కటికచీఁకటి. విణ. చంపునది.
శార్వరి. సం. రాత్రి.
శాల. సం. ఇల్లు; ఇంటియందు కొంత భాగము; పెనుఁగొమ్మ; చావడి.

శాలము. సం. ఒకచేఁప; మద్దిచెట్టు.
శాలి. సం. (బుద్ధిశాలి-అనుమొదలగు) ఒక ప్రత్యయము; వరి; గంధమార్జాలము.
శాలివాహనుఁడు. సం శకకర్తయైన ఒక నృపుఁడు.
శాలిహోత్రము. సం. గుఱ్ఱము.
శాలిహోత్రుఁడు. సం. అశ్వశాస్త్రప్రవర్తకుఁడైన ఒక ఋషి. [వాఁడు.
శాలీనుఁడు. సం. విణ. దిట్టతనము లేని
శాలూకము. సం. తామర మొదలగువాని దుంప; జాజికాయ.
శాలూరము. సం. కప్ప. [పొలము.
శాలేయము. సం. సదాప†. విణ. వరిపండు
శాల్మలి. సం. బూరుగు†; ఒకద్వీపము.
శావము. సం. మృతసూతకము.
శాశ్వతము. సం. విణ. నిత్యము; ఎల్లప్పుడు ఒక్కరీతినుండు పరమాత్మ; నాశము లేనిది [మాత్మ.
శాశ్వతుఁడు. సం. వేదవ్యాసుఁడు; పర
శాష్కులికము. సం. చక్కిలముల సమూహము. [వాఁడు.
శాష్కులుఁడు. సం. విణ. మాంసముతిను
శాసకుఁడు. సం. విణ. శాసించువాఁడు.
శాసనము. సం. దానపట్టా, రాజు తాను దానముచేసిన భూమికై వ్రాసియిచ్చిన కౌలు; ఆజ్ఞ; శిక్ష; శాస్త్రము.
శాసించు. సం. స. క్రి. ఆజ్ఞాపించు; శిక్షించు. [వాఁడు.
శాస్త. సం. బుద్ధదేవుఁడు. విణ. శాసించు
శాస్తి. సం. ఆజ్ఞ; రాజదండనము.
శాస్త్రజ్ఞుఁడు. సం. శాస్త్రము తెలిసినవాఁడు.
శాస్త్రము. సం. నియమనగ్రంథము. (ఇవి యాఱు — తర్కము, వ్యాకరణము, ధర్మము, మీమాంస, వైద్యము, జ్యోతిషము.) విణ శస్త్రమువలనఁ గలిగినది.
శాస్త్రవిదుఁడు. సం. విణ. శాస్త్రము తెలిసిన వాఁడు.
శాస్త్రి. సం. విణ. శాస్త్రవిదుఁడు.
శాస్త్రీయము సం. విణ శాస్త్రప్రోక్తము.
శాస్యము. సం. విణ. శాసింపఁదగినది.

## శి

శింఘాణము. సం. ఇనుపచిట్టెము; చీమిడి; కాచపాత్రము.
శింజ. సం. వింటినారి; నగలమ్రోఁత.
శింజితము. సం. భూషణములమ్రోఁత.
శింజిని. సం. వింటినారి; కాలియందె.?
శింబ
శింబి } సం. పెసలు గినుములు మొదలగు వానిపై పొట్టు; తంబట్రేఁగ చిక్కుడు.
శింబికము. సం. నల్లపెసలు†.
శింశప. సం. ఇరుగుడు†.
శికస్తు. శిథిలమగు; చెల్లాచెదరగు.
శిక్యము. సం. కావడియుట్టి; ఉట్టి. [నది.
శిక్యితము. సం. విణ ఉట్టియందుంచఁబడి
శిక్ష. సం. షడంగములలో నొకటి; విద్యాభ్యాసము. వా. దండనము, శిక్షించుట.
శిక్షణము. సం. విద్యాభ్యాసము.
శిక్షించు. సం. స. క్రి. శిక్షచేయు.
శిక్షితుఁడు. సం. విణ. శిక్షింపఁబడినవాఁడు; నేర్పరి.
శిఖ. సం. సిగ, జుట్టు; నెమిలిసిగ; సెగ, అగ్నిజ్వాల; చెట్టుకొమ్మచివర; కొన; ఊఁద; కొమ్ము; తలిగొట్టి†; కిరణము.
శిఖండకము. సం. పిల్లజుట్టు, జులపాలు; నెమిలిపురి. [పురి.
శిఖండము. సం. చివర; కొన; జుట్టు; నెమిలి
శిఖండి. సం. అడవిమొల్ల†; ద్రుపదరాజు కొడుకు; నెమిలి; నెమిలిపురి; కోడి; బాణము.
శిఖరము. సం. పర్వతశిఖరము; చెట్టుకొన; మంచపుకోడుకొన; కొన; కచ్చు; పండినదానిమ్మవిత్తువంటి కెంపుతునుక; శిలావిశేషము; అభినయహస్తవిశేషము.
శిఖరి. సం. కొండ; చెట్టు; ఉత్తరేను†.
శిఖరిణి. సం. సిగరి, పెరుఁగుతో ననేక ద్రవ్యములు కలిపి చేసినది; వృత్తవిశేషము; ఉత్తమస్త్రీ; రోమావళి; మల్లె†.
శిఖాతరువు. సం. దీపస్తంభము.
శిఖావంతుఁడు. సం. అగ్ని.
శిఖావళము. సం. నెమిలి.
శిఖి. సం. అగ్ని; నెమిలి; కోడి; చెట్టు; కేతుగ్రహము; బాణము; ఎద్దు. విణ. సిగగలవాఁడు.
శిఖిముఖి. సం చెకుముకిరాయి.
శిఖిగ్రీవము. సం. మయిలుతుత్తము.
శిఖివాహనుఁడు. సం. కుమారస్వామి.
శిగ్రుజము. సం. మునగవిత్తు.
శిగ్రువు. సం. మునగ†; కూర.
శితద్రువు సం. రూ. శతద్రువు. [యైనది.
శితము. సం. విణ. వాఁడియైనది; బక్క
శితశూకము. సం. యవధాన్యము.
శితసారకము. సం. తుమ్మికి†. [నల్లనిది.
శితి సం. తెలుపు; నలుపు. విణ. తెల్లనిది;
శితికంఠము సం. కూకురుగుద్దంగి.
శితికంఠుఁడు సం. శివుఁడు.
శితిసారకము. సం. తుమ్మికి†.
శిథిలము. స. విణ. సంధులు వదలినది; శీర్ణమయినది; వదులయినది.
శిపివిష్టుఁడు. సం. విష్ణువు; శివుఁడు; బట్టతలవాఁడు; కుష్ఠరోగముగలవాఁడు.
శిఫ. సం. చెట్టుఊద; పదుగొమ్ము; మూలము; దుంప; నది; జటామాంసి†.
శిఫారసు. హిం. ఉపకారము చేయుమని ఒకరిని గుఱించి చెప్పుట.
శిబి. సం. హింసించెడిపశువు; శిబిచక్రవర్తి, పదియాఱుగురు రాజులలో నొకఁడు.
శిబిక. సం. పల్లకి, పాలకీ.
శిబిరము. సం. దండు దిగిన స్థలము.
శిర. సం. బోలునరము; ఈనె.
శిరము. సం. తల; పిప్పలివేరు.
శిరసావహించు. సం. స. క్రి. తలయందు ధరించు.
శిరసు. సం. రూ. శిరస్సు.
శిరస్కము
శిరస్త్రము.
శిరస్త్రాణము } సం. బొమిడికము, తలపాగ; ఇనుపకుళ్లాయి; టోపి.
శిరస్యము. సం. స్నానాది సంస్కారము చేత గరగరికయైన తల వెండ్రుక.
శిరస్సు. సం. తల; శిఖరము; పేశాగ్రము; వృక్షాదులచివర; ప్రధానము.
శిరాలుఁడు. సం. విణ. మిక్కిలి నరములు గలవాఁడు.

శిరీషము. సం. దిరిసెనముf.
శిరోగృహము. సం. చంద్రశాల, మిద్దెయిల్లు
శిరోజము. సం. తలవెంట్రుక.
శిరోధి. సం. మెడ, కంఠము.
శిరోరుహము. సం. తలవెంట్రుక.
శిల. సం. రాయి; కడపక్రిందిద్రొక్కుడుఁ గమ్మి; మణిసిల.
శిలము. సం. కోఁతకోసిన మళ్ళయందు జాతి పడిన వెన్ను మొ॥ దానిని యేఱి కొని బ్రదుకుట.
శిలాక్షరము. సం. రాతిపైఁ జెక్కఁబడిన యక్షరము; శాశ్వతమైనది. [విశేషము.
శిలాజతువు. సం. సిలాజిత్తు, పర్వతధాతు
శిలాపాకి. సం. గురిగింజ.?
శిలాపుత్రము. సం. పొత్రము; గుండ్రాయి
శిలి. సం. గండూపది, అఁడుఎఱ్ఱి.
శిలీంధ్రము. సం. అరఁటిపువ్వు; కుక్క గొడుగు; ఎఱ్ఱి.
శిలీముఖము. సం. బాణము; తుమ్మెద.
శిలోంఛము. సం. ఉంఛము.
శిలోచ్చయము. సం. పర్వతము.
శిల్పకారుఁడు. సం. కాసెవాఁడు.
శిల్పము. సం. పనితనము, చిత్తరువు వ్రాయుట మొదలగు శిల్పపని; నృత్తగీత వాద్యాది చతుష్షష్టి బాహ్యక్రియలు.
శిల్పి. సం. కాసెవాఁడు, వడ్లంగి మొదలగువాఁడు. (వీరేవురు — వడ్లంగి, సాలె, మంగలి, చాకలి, ముచ్చి.)
శివ. సం. పార్వతి; నక్క; ఉసిరికf; నేలయుసిరికf; కరకf; జమ్మిf.
శివంకరుఁడు. సం. విణ. మేలుచేయువాఁడు.
శివకము. సం. పశువులనుగట్టు గూటము, మేకు. [కవి, వీరశైవకవి.
శివకవి. సం. శివునిగూర్చి కవిత్వము చెప్పు
శివఘర్మజుఁడు సం. అంగారకుఁడు.
శివతాతి. సం. విణ. శుభముచేయువాఁడు.
శివమరులు. మి. శివసంబంధమైన నృత్యము. [పువ్వుముf
శివమల్లి. సం. లింగమల్లె, మోదుగ, బక
శివము. సం. శుభము; సుఖము; జలము; వేదము; మోక్షము; ఒకయోగము; తియ్యమామిడిf; నూఁగుదోసf; గుగ్గిలపుఁ జెట్టు; మేకు. విణ. శుభకరము.
శివుఁడు. సం. ఈశ్వరుఁడు, ముక్కంటి.
శివుకరవాలు మి. శివుని యాయుధము.
శివైక్యము. సం. విణ. శివునితో నొకటి యగుట. [చల్లనిది.
శిశిరము. సం. శిశిరఋతువు; చల్లన. విణ.
శిశుకము. సం. శిశువు; ఉలంచమీను; పిడక మొసలి. [మారచక్రము.
శిశుమారము. సం. పిడకమొసలి; శిశు
శిశువు. సం. పండ్లురానిపిల్ల; బిడ్డ.
శిశ్నము. సం. మగగుఱి
శిశ్విదానుఁడు సం. విణ. సదాచారుఁడు; దురాచారుఁడు.
శిష్టి. సం. ఆనతి, ఆజ్ఞ.
శిష్టుఁడు. సం. విణ సదాచారసంపన్నుడు; సజ్జనుఁడు; శ్రద్ధగలవాఁడు; విధేయుఁడు; ఆజ్ఞాపింపఁబడినవాఁడు.
శిష్యుఁడు. సం. దగ్గఱఁజేరి సేవచేయుచు విద్యాభ్యాసము చేయువాఁడు.
శిస్తు. భాగధేయము, పన్ను.

## శీ

శీకరము. సం. తుంపర; ఏనుఁగుతొండము చివరయందు పుట్టెడు మదము.
శీకుఁడు. సం. హింసగలవాఁడు.
శీఘ్రము. సం. నీటివట్టివేరు; ఖండికంటి యాకు. క్రి. విణ. త్వరితముగ, వేగముగ. విణ. వడిగలది.
శీత. సం. నాఁగటిచాలు.
శీతకము. సం. చలికాలము.
శీతకరుఁడు. సం. చంద్రుఁడు. రూ. శీతమయూఖుఁడు, శీతాంశువు మొ.
శీతకుఁడు. సం. విణ. సోమరి.
శీతగువు(ఁడు). సం. చంద్రుఁడు.
శీతనగము. సం. హిమవత్పర్వతము.
శీతభానువు(ఁడు). సం. చంద్రుఁడు.
శీతభీరువు. సం. మల్లెf.
శీతము. సం. చల్లన; ప్రబ్బf; విరిగిf విణ. చల్లనిది; అలసమైనది.

శీతలము సం. పర్వతధాతు విశేషము; చందనము; సోమిదము† విణ. చల్లనిది.
శీతశివము. సం. ఇందుప్పు; జాతిపువ్వు; జమ్మి†; అడవిసదాప†. [వాఁడు.
శీతాళువు(ఁడు). సం. చలిని సహింపలేని
శీతు. సం. చలికాలము.
శీధువు. సం. పక్వమైన చెఱకురసమునఁ జేసినకల్లు; ఏనుఁగుకన్నులయందు పుట్టెడుమదము; మద్యము; ఆసవము; చెఱకుపానకము.
శీర్ణము సం. విణ. పడలినది; సన్నగిల్లినది
శీర్షకము. సం. రూ. శిరస్కము.[వాఁడు.
శీర్షచ్ఛేద్యుఁడు. సం. విణ. తలకొట్టఁదగిన
శీర్షణ్యము. సం. తలపాగ; తలవెంట్రుక; శిరస్త్రాణము; శిరస్యము.
శీర్షము. సం. శిరస్సు. [నము
శీలనము. సం. దివ్యప్రబంధముల పరిశీల
శీలము సం. స్వభావము; మంచినడవడి.
శీలించు. సం. అ క్రి. వాడుకపఱుచు; పరిశీలించు.
శీలుఁడు. సం. శీలముగలవాఁడు; ? మంచి స్వభావముగలవాఁడు. ?

## శు

శుంఠ. వా. తెలియనివాఁడు.
శుంఠి. సం. సొంటి.
శుంఠుఁడు. సం. విణ. మూఢుఁడు.
శుండ. సం. ఏనుఁగు తొండము; కల్లు; కల్లుత్రాగెడియిల్లు; నీటియేఁనుఁగు; వేశ్య; తామరతీఁగ.
శుండాలము. సం. ఏనుఁగు.
శుండి. సం. నల్లేరు†.
శుంభుఁడు. సం. ఒక అసురుఁడు.
శుకజిహ్వము సం. ఏనుఁగు.? [షము
శుకతుండము. సం. అభినయహస్త విశే
శుకనాసము. సం. దుండిగము†. [నము†.
శుకము. సం. మాచిపత్రి†; చిలుక; దిరిసె
శుకవాహుఁడు. సం. మన్మథుఁడు.
శుకుఁడు. సం. వ్యాసకుమారుఁడు; రావణునిమంత్రి.
శుక్కు. సం. దిగులు; మనోవ్యథ.
శుక్తము. సం. పులికడుగు; మాంసము; పులుసు. విణ. పుల్లనిది; పరుషమైనది; పవిత్రమైనది.
శుక్తి. సం. ముత్తెపుచిప్ప; శంఖము; నత్తగుల్ల; పుఱ్ఱెపెంచిక; ఏనుఁగుజలగ; గుఱ్ఱపుసుడి; ఒక నేత్రవ్యాధి; నఖమను గంధద్రవ్యము.
శుక్తిజము. సం. ముత్యము.
శుక్తిమంతము. సం. ఒక కులపర్వతము.
శుక్రము. సం. రేతస్సు; కంటిపువ్వు; జేష్ఠమాసము; తెలుపు. విణ. తెల్లనిది.
శుక్రలుఁడు. సం. విణ. వీర్యవృద్ధి గలవాఁడు. [వారము.
శుక్రవారము. సం. భృగువారము, ఆఱవ
శుక్రశిష్యుఁడు. సం. అసురుఁడు.
శుక్రుఁడు సం. అసురులగురువు; అగ్నిహోత్రుఁడు.
శుక్ల. సం. శుక్లసంవత్సరము.
శుక్లము. సం. వెండి; వీర్యము; శుక్లపక్షము; తెలుపు విణ. తెల్లనిది.
శుక్లాపాంగము. సం. నెమిలి.
శుచి సం. అగ్ని హోత్రుఁడు; ఉపధాశుద్ధుఁడయినమంత్రి; శృంగార రసము; గ్రీష్మఋతువు; జ్యేష్ఠమాసము; ఆషాఢ మాసము; తెలుపు. విణ. తెల్లనిది; పవిత్రము; పరిశుద్ధమై అనుపహతమైనది.
శుచిరోచి. సం. చంద్రుఁడు. [మైన యది.
శుద్ధచైతన్యము. సం. సర్వధర్మములకతీత
శుద్ధము. సం. తెలుపు. విణ తెల్లనిది; పరిశుద్ధమైనది; దోషములేనిది; కేవలము
శుద్ధాంతము. సం. రాజుల అంతఃపురము; అంతఃపురమందుండు రాజస్త్రీ; అశౌచాంతము; వెనుకటిలొట్టికట్టు. [త్వము.
శుద్ధి. సం. శోధనము; మార్జనము; నిర్మల
శునకము. సం. కుక్క.
శునకుఁడు. ఒకముని.
శుని. సం. కుక్క; ఆఁడుకుక్క.
శునిరము సం. ఆఁడుకుక్కలసమూహము.
శుభంయువు. సం. విణ శుభముతోఁ గూడుకొన్నవాఁడు.
శుభకృత్తు. సం. ఒకసంవత్సరము.

శుభదంతి. సం. వాయువుదిక్కునందలి ఆఁడేనుఁగు. విణ. చక్కనిపండ్లుగలది. రూ. శుభ్రదంతి.
శుభము. సం. మంగళము; ఒకయోగము. విణ. మంచిది; మంగళకరమైనది.
శుభాంగి. సం. రతిదేవి; కుబేరునిభార్య.
శుభ్రము. సం. అభ్రకము; తెలుపు; ఒక యోగము. విణ. తెల్లనిది; ప్రకాశించునది.
శుభ్రాంశువు(ఁడు). సం. చంద్రుఁడు.
శుల్కము. సం. సుంకము; ఉంకువ; వరుని నుండి ధనము తీసికొనుట; యజ్ఞాదులయందు సమర్పింపఁదగిన ద్రవ్యము.
శుల్బము. సం. రాగి; త్రాడు
శుశ్రూష. సం. వినవిచ్చు; పెద్దలు చెప్పినట్టు వినుట; గుర్వాదులసేవ; చెప్పుట.
శుశ్రూషకుఁడు, శుశ్రూషువు } సం. విణ. శుశ్రూష చేయువాఁడు; వినవిచ్చగలవాఁడు.
శుష్కము. సం. విణ. ఎండినకట్టె మొ॥; రసములేనిది; వట్టిది; కేవలము.
శుష్కించు, శుష్కీభవించు } సం. అ. క్రి. ఇంకు; ఎండు
శుష్మము. సం. బలము; సామర్థ్యము; తేజస్సు; నిప్పు, అగ్ని.
శుష్మఁడు. సం. అగ్నిహోత్రుఁడు.

## శూ

శూకకీటము. సం. తేలు; కంద్రిగ
శూకధాన్యము. సం. వడ్లు యవలు మొ.
శూకము. సం. తేలుకొండి; యవగోధూమాదులముల్లు; కనికరము.
శూకలము. సం. శిక్షింపబడనిదుష్టాశ్వము.
శూకశించి. సం. దూలగొండి†.
శూద్ర. సం. శూద్రజాతి స్త్రీ
శూద్రి. సం. శూద్రుని భార్య.
శూద్రుఁడు. సం. నాలవ జాతివాఁడు.
శూన్య. సం. మల్లె†.
శూన్యము. సం. సున్న. విణ. తక్కువైనది; అపూర్వమైనది; వట్టిగి, లేనిది.
శూరసేనదేశము. సం. 56 దేశములలో నొకటి.
శూరుఁడు. సం. సూర్యుఁడు; వసుదేవుని తండ్రి. విణ. యుద్ధమున సాహసముగలవాఁడు.
శూర్పణఖ. సం. ఒకరాక్షసి.
శూర్పము. సం. చేట; రెండుతూముల కొలఁది.
శూర్మి. సం. లోహప్రతిమ.
శూల. సం. కొఱ్ఱు; వేశ్య; నొప్పి.
శూలకుట్టు. మి. శూలనొప్పి.
శూలపాణి. సం. శివుఁడు.
శూలము. సం. అమ్మెడువస్తువు; త్రిశూలము, ముమ్మొనవాలు; మిక్కిలిపదనుగల ఇనుపకొఱ్ఱు; రోగవిశేషము; ఒకయోగము; బాధ; టెక్కెము.
శూలాకృతము. సం. కఱకుట్లు.
శూలి. సం. శివుఁడు. విణ. శూలరోగముగలవాఁడు; శూలముబట్టినవాఁడు.
శూల్యము. సం. శూలాకృతము.

## శృ

శృంఖల. సం. మగవాని మొలనూలు; ఏనుఁగుకాలిసంకెల; సంకెల.
శృంఖలకము. సం. కాళ్లకుబొండకొయ్య వేసిన ఒంటెపిల్ల.
శృంఖలము. సం. సంకెల; ఏనుఁగుకాలి సంకెల; మొలత్రాడు.
శృంఖలితము. సం. విణ. సంకెలవేయఁబడినది.
శృంగబేరము. సం. అల్లము†.
శృంగము. సం. కొమ్ము; కొమ్ముబూర, బూరగొమ్ము; కొండచఱియ; చిమ్మనగొట్టము; పర్వతశిఖరము; గుఱుతు; దొరతనము; ప్రాధాన్యము; జీవకము, వేఁగిస†.
శృంగాటకము. సం. నాలుగుత్రోవలు కలసినదారి; పరికెగడ్డ.
శృంగారము. సం. సౌందర్యము; గందవొడి; లవంగము; సిందూరము; నవరసములలో నొకటి; ఏనుఁగు అలంకారము; అలంకారము; సురతము.
శృంగారయోని. సం. మన్మథుఁడు.
శృంగారవనము. సం. ఉద్యానవనము.
శృంగారి. సం. ఏనుఁగు; పోఁక†. విణ. శృంగారము గలవాఁడు.

శృంగారించు. సం. స. క్రి. అలంకరించు.
శృంగారిలు. సం. స. క్రి. ఒప్పు.
శృంగి. సం. అతివస; మత్స్యరూపివిష్ణువు పాఁపమీను; కుండలము మొదలగునగల బంగారు; ఏనుఁగు; కొండ; పసువు; ఋష్యశృంగమునీశ్వరుడు†. విశ. కొమ్ముగలది.
శృంగిణి. సం. ఆవు.
శృంగిబేరము. సం. అల్లము.?
శృంగీకనకము. సం. కుండలము మొదలైన నగల బంగారు.
శృతము. సం. పాకము, కాఁచుట, విశ. కాఁచఁబడినది; వండినది.

## శే

శేఖరము. సం. సిగన జుట్టిన పూలదండ.
శేఖరించు. సం. అ. క్రి. గొప్పపడు.
శేపము. సం. శిశ్నము. రూ. శేపస్సు.
శేఫము. సం. శిశ్నము. రూ. శేఫస్సు.
శేఫాలిక. సం. నల్లవావిలి†.
శేముషి. సం. బుద్ధి.
శేలువు సం. విరిగి†.
శేవధి. సం. నిధి, పద్మశంఖాది.
శేవలము. సం. నీటిపాఁచి.
శేష. సం. అనుగ్రహముతో స్వనిర్మాల్యము నొసఁగుట.
శేషము. సం. మిగులు; వధము. విశ. పరార్థముగాఁ బ్రవర్తించునదై అప్రధానముగా నుండునది.
శేషశయనుఁడు సం. శేషుఁడే శయ్యగాఁ గలవాఁడు, నారాయణుఁడు.
శేషాక్షతలు. సం. విశ. అనుగ్రహించి యిచ్చిన యక్షతలు.
శేషాచలము. సం. తిరుమల. రూ. శేషశైలము, శేషాద్రి మొ.
శేషి. సం. అంశి, సర్వజనసంరక్షకుఁడైన శ్రీమన్నారాయణుఁడు;
శేషించు. అ. క్రి. మిగులు. [రాముఁడు.
శేషుఁడు. సం. వేయి తలల సర్పము; బల

## శై

శైక్షుఁడు. సం. వేదాధ్యయనము నారంభించిన శిష్యుఁడు.
శైఖరికము. సం. ఉత్తరేణు†.
శైత్యము. సం. చలువ. వా. జలుబు.
శైథిల్యము. సం. శిథిలత్వము.
శైనేయుఁడు. సం. సాత్యకి.
శైబికుఁడు. సం. బెస్త, బోయి.
శైలధన్వుఁడు. సం. శివుఁడు. [పర్వతము.
శైలము. సం. రసాంజనము; తాళువు†;
శైలాటము. సం సింహము.
శైలాలి. సం. నటుఁడు, మేళగాఁడు.
శైలి సం. సంకేతము, పరిభాష; శాస్త్రీయ వ్యవహారము.
శైలూషము. సం. మారేడు†.
శైలూషికి. సం. శైలూషజాతి స్త్రీ.
శైలూషుఁడు. సం. నటుఁడు; ధూర్తుఁడు; తాళధారకుఁడు; మేళముకట్టి జీవించువాఁడు.
శైలేయము. సం. ఇందుప్పు; మురి†; తాళపువ్వు†; తుమ్మెద. విశ. కొండతో పరిదైనది.
శైలేయి. సం. పార్వతి.
శైవము. సం. శివుఁడు దేవుఁడుగాఁగలటి మతము. విశ. శివసంబంధమైనది.
శైవలము. సం. నీటిపాఁచి; పద్మకాష్ఠము
శైవలిని. సం నది.
శైవాలము. సం. నీటిపాఁచి.
శైవుఁడు. సం. శివభక్తుఁడు.
శైశవము. సం. శిశుత్వము, బాల్యము; వండ్లురాని చిన్నతనము. [భావము.
శైష్యోపాధ్యాయిక. సం. గురుశిష్య అ

## శొ

శొంఠి. గ్రా. శుంఠి.

## శో

శోకము. సం. మనోవ్యథ, వగపు, వ్యాకులత.

శోకించు. సం. అ. క్రి. పుత్రమరణాది దుఃఖముచేత తపించు, దుఃఖించు.
శోచనము. సం. వగచుట.
శోచనీయము } సం. విణ. శోకింపఁదగినది
శోచితవ్యము }
శోచిష్కేశుఁడు. సం. అగ్నిహోత్రుఁడు.
శోచిస్సు. సం. వెలుఁగు, తేజస్సు; సూర్యకిరణము.
శోచ్యము. సం. విణ. శోకింపఁదగినది.
శోణకము. సం. దుండిగము†.
శోణము. సం. ఎఱుపు; ఎఱ్ఱనిగుఱ్ఱము; శోణానదము; అగ్ని; దుండిగము†. విణ. ఎఱ్ఱనిది.
శోణరత్నము. సం. కెంపు.
శోణితము. సం. నెత్తురు.
శోణిమ-ము సం ఎఱుపు.
శోథము సం వాఁపురోగము.
శోధకుఁడు. సం. విణ. శోధించువాఁడు
శోధనము. సం. శుద్ధిచేయుట; పరిష్కరించుట; వెదకుట; మలము.
శోధని సం. చీఁపురుకట్ట.
శోధించు. సం. స. క్రి. (కడుగుట మొదలగువానిచే) శుద్ధిచేయు; పరిష్కరించు; వెదకు; పరిశీలించు.
శోధితము. సం. విణ. శోధింపఁబడినది.
శోధ్యము. సం. విణ. శోధింపఁదగినది.
శోఫము. సం. శోథము.
శోఫఘ్ని. సం. గలిజేరు†.
శోభ. సం. సొంపు, వస్త్రభూషణాది ప్రయుక్తమైన కాంతి; కాంతి; ఇచ్ఛ
శోభన-కృత్తు. సం. ఒక సంవత్సరము.
శోభనము. సం. ఒక యోగము విణ. సుందరము; మంచిది.
శోభాంజనము. సం. మునగ†. [రూ. శోభిల్లు.
శోభించు. సం. అ. క్రి. ప్రకాశించు.
శోభితము. సం. విణ. ప్రకాశించునది.
శోషణము. సం. శోషిల్లుట; ఒక మన్మథబాణము; శుష్కింపఁజేయుట. విణ. శోషింపఁజేయునది.
శోషము. సం. క్షయరోగము; శోషిల్లుట.
శోషించు. సం. అ. క్రి ఇంకు; ఎండు. రూ. శోషిల్లు.

## శౌ

శౌంఠ్యము. సం. శుంఠత్వము, మూఢత్వము
శౌండి. సం. పిప్పలి†. [వాఁడు.
శౌండికుఁడు. సం. సురాజీవి, గవల
శౌండుఁడు సం. విణ. కల్లుత్రాగి మత్తిల్లినవాఁడు; ప్రసిద్ధుఁడు.
శౌకము. సం. శుకసమూహము.
శౌక్తికేయము. సం. ముత్యము.
శౌక్లికేయము సం. విషభేదము
శౌక్ల్యము సం. శుక్లత్వము
శౌచము సం. శుచిత.
శౌద్ధోదని. సం. శాక్యబుద్ధదేవుఁడు.
శౌరి. సం. విష్ణువు, కృష్ణుఁడు.
శౌర్యము. సం శక్తి, బలము; ఉత్సాహము; ప్రౌఢి.
శౌల్కము సం. విణ శుల్కసంబంధమైనది.
శౌల్కికుఁడు. సం. శుల్కాధ్యక్షుడు.
శౌల్బికుఁడు. సం. రాగిపనివాఁడు, కంచరి
శౌష్కలుఁడు. సం. విణ. ఎండినమాంసము నమ్మువాఁడు; మాంసము తినువాఁడు.

## శ్చ్యో

శ్చ్యోతము. సం. కాఱుట; జాఱుట; నేయిమున్నగువాని ధార.

## శ్మ

శ్మశానము. సం. ఒలికి, వల్లకాడు.
శ్మశ్రువు. సం. గడ్డము మీసాల వెండ్రుకలు

## శ్యా

శ్యామ సం. కాళికాదేవి; యౌవనమధ్యస్థురాలు; యమున; నల్లపిచ్చుక; రేయి; నల్లతెగడ †; నీలి †; ప్రేంకణము†; బావంజి†; మామెన†.
శ్యామము సం. ఇందుప్పు; మిరియము; ఆకుపసుపు; నలుపు; మబ్బు; కోయిల, బొద్దికూర; ప్రయాగయందలి మఱ్ఱి†; విణ. ఆకుపచ్చనిది; నల్లనిది.

శ్యామల. సం. పార్వతి, కాళి, దుర్గ.
శ్యామలము. సం. నలుపు; రావి†. విణ. నల్లనిది. [ధాన్యవిశేషము.
శ్యామాకములు. సం॰ బ. చామలు, తృణ
శ్యామిక. సం. నలుపు; దోషము.
శ్యావము. సం॰ కోఁతిపన్ను విణ. కోఁతి పన్నుగలది.

## శ్యే

శ్యేతము. సం. తెలుపు. విణ. తెల్లనిది.
శ్యేనము. సం. డేగ; తెలుపు.
శ్యేని. సం. ఆఁడుడేగ.

## శ్యో

శ్యోనాకము. దుండిగము†.

## శ్ర

శ్రథనము.సం.విణ.కట్టు; కూర్పు;విడుపు
శద్ధధానుఁడు. సం. విణ. శ్రద్ధగలవాఁడు.
శ్రద్ధ. సం. అక్కఱ; ఇచ్ఛ; గురువేదాంతాది వాక్యములయందు విశ్వాసము.
శ్రద్ధాళువు. సం. కవిళ్లుగలస్త్రీ. విణ. శ్రద్ధగలది; శ్రద్ధగలవాఁడు.
శ్రమంపడు. మి. అ. క్రి. శ్రమపడు.
శ్రమణి. సం.తపస్సంపన్నురాలు;సంన్యాసిని; బౌద్ధసంన్యాసిని.
శ్రమణుఁడు. సం. యతి; బౌద్ధసంన్యాసి. విణ. నింద్యజీవనము కలవాఁడు.
శ్రమము. సం. అలసట, ప్రయాసము; అలవాటు; వ్యాయామము, సాము.
శ్రయణము. సం. ఆశ్రయించుట.
శ్రవణము. సం. చెవి; వినికిడి; శ్రవణనక్షత్రము; ఆత్మను బ్రహ్మముగావినుట
శ్రవణీయము. సం విణ. వినఁదగినది; ఆత్మ, బ్రహ్మము.
శ్రవము. సం. చెవి.
శ్రవస్సు. సం. చెవి; కీర్తి.
శ్రవిష్ఠ. సం. ధనిష్ఠానక్షత్రము.

## శ్రా

శ్రాంతి సం. శ్రమము; విశ్రాంతి. ?
శ్రాంతుఁడు సం యతి. విణ. శ్రాంతిఁ బొందినవాఁడు, అలసినవాఁడు.
శ్రాణ సం. కాఁపుడుగంజి. [ర్థము.
శ్రాణము. సం. విణ. తైలపక్వమైన పదా
శ్రాద్ధదేవుఁడు. సం. యముఁడు.
శ్రాద్ధము. సం. శాస్త్రోక్తపద్ధతి ననుసరించిన పితృకర్మ.విణ॰ శ్రద్ధతోఁగూడినది.
శ్రాయము. సం ఆశ్రయించుట. విణ. శ్రీదేవత గాఁగల హవిస్సు లెం.
శ్రావణము. సం. వినిపించుట;ఒకమాసము
శ్రావణికము. సం. శ్రావణమాసము.
శ్రావము. సం. వినుట.
శ్రావ్యము. సం. విణ. వినఁదగినది.

## శ్రి

శ్రితుఁడు.సం.విణ.ఆశ్రితుఁడు, సేవితుఁడు

## శ్రీ

శ్రీ. సం. లక్ష్మి; ఐశ్వర్యము; అవిద్య; విద్య; వృద్ధి; శోభ; సాధనము; కీర్తి; బుద్ధి; సరస్వతి; మారేడు†; ఒకరాగము త్రివర్గసంపత్తి; విషము; సాలెపురుగు ?
శ్రీకంఠుఁడు. సం. విషము కంఠమందుగల వాఁడు, శివుఁడు. [రుఁడు.
శ్రీకరుఁడు. సం. విష్ణువు. విణ. సంపత్క
శ్రీకారము. సం. శ్రీఅను అక్షరము.
శ్రీకార్యము. సం. గుడిపారుపత్తెము ?
శ్రీఖండము. సం. చందనము.
శ్రీగిరి. సం. శ్రీశైలము.
శ్రీఘనము సం. పెరుఁగు.
శ్రీఘనుఁడు. సం. బుద్ధదేవుఁడు.
శ్రీచూర్ణము. సం. తిరుచూర్ణము.
శ్రీజుఁడు. సం. మన్మథుఁడు.
శ్రీతాళము. సం తాటిచెట్టువంటి ఒక చెట్టు, విశాలదళ వృక్షము.

శ్రీదుఁడు. సం. కుబేరుఁడు. [జైనుఁడు.
శ్రీధరుఁడు.సం విష్ణువు; బుద్ధదేవుఁడు; ఒక
శ్రీనగము. సం. శ్రీశైలము. [రుఁడు.
శ్రీనివాసుఁడు. సం. విష్ణువు; వేంకటేశ్వ
శ్రీపతి. సం. విష్ణువు; ప్రభువు.
శ్రీపర్ణము. సం. కూర నెల్లి†; తామర†; మారేడు†?.
శ్రీపర్ణి-క. సం. గుమ్మడు†; ఓఁడు†.
శ్రీపర్వతము. సం. శ్రీశైలము.
శ్రీపీఠము. సం. శ్రీవిద్యాచక్రపీఠము.
శ్రీపుత్రుఁడు. సం మన్మథుఁడు.
శ్రీఫలము. సం. మారేడు†.
శ్రీఫలి. సం. ఉసిరిక†; నీలి†.
శ్రీమంతము. సం. బొట్టుగు†.విణ.సంపద గలది; ఒప్పిదము గలది.
శ్రీమంతుఁడు. సం. విష్ణువు; శివుఁడు; కుబేరుఁడు; ఇంద్రుఁడు. విణ. సంపద గలవాఁడు, భాగ్యవంతుఁడు;ఒప్పిదము గలవాఁడు.
శ్రీముఖి. సం. ఒక సంవత్సరము.
శ్రీముఖము. సం. గురువు మొదలగు పెద్దలు వ్రాసి పంపెడి పత్రిక.
శ్రీముద్రాంకము. సం. వైష్ణవులు ధరించు శ్రీచక్ర చిహ్నము.
శ్రీరంగనీతులు. వ్య. తామాచరింపక యితరులకు చెప్పెడి నీతులు.
శ్రీరంగము. సం. ఉభయ కావేరీ మధ్యమున నుండు ఒక దివ్య క్షేత్రము.
శ్రీరామరక్ష. వ్య. నిరపాయము; వజ్రకవచమునకు పర్యాయము.
శ్రీలుఁడు. సం. విణ. సంపదగలవాఁడు; ఒప్పిదముగలవాఁడు.
శ్రీవత్సము. సం. విష్ణువుయొక్క ఱొమ్మునందలి మచ్చ; మహాపురుషలక్షణభూత దక్షిణావర్త శ్వేతరోమావర్తము; ఒక సారంగము.
శ్రీవత్సలాంఛనుఁడు. సం. విష్ణువు.
శ్రీవత్సాంకము సం. ఆఁబోతు.?
శ్రీవత్సాంకుఁడు. సం. విష్ణువు.
శ్రీవాసము. సం. వృక్షధూపము; పద్మము
శ్రీవృక్షకము. సం. గుఱ్ఱపుఱొమ్మునఁగల తెల్లనిసుడి.
శ్రీవృక్షకి. సం. ఱొమ్మున కంఠమున ముఖమున తెల్లని సుడిగల గుఱ్ఱము.
శ్రీవృక్షము. సం. మారేడు†; రావి.
శ్రీవేష్టము. సం. వృక్షధూపము.
శ్రీశుఁడు. సం. విష్ణువు.
శ్రీశైలము సం. శివక్షేత్ర విశేషము.
శ్రీసంజ్ఞము. సం. లవంగము.
శ్రీహస్తిని. సం. గురుగు†.

## శ్రు

శ్రుతము. సం. వినికి; వేదము; శాస్త్రము విణ. వినఁబడినది. [సంగీతశ్రుతి; సుద్ది.
శ్రుతి. సం. వేదము; చెవి; వినికి; సుతి;

## శ్రే

శ్రేణి. సం. పంక్తి; వరుస; ఇంటికురుజుల మీఁద వేసెడి పట్టెలు; సమానులైన శిల్పుల వరుస; బొక్కెన.
శ్రేణిక. సం. డేరా ?
శ్రేయము. సం. శుభము; ధర్మము; పుణ్యము; మోక్షము. విణ ప్రశస్తము,శ్రేష్ఠమయినది. రూ. శ్రేయస్సు. [బొద్ది.
శ్రేయసి. సం. కరక†; గజపిప్పలి†;చిఱు
శ్రేష్ఠము. సం. విణ. ప్రశస్తమయినది.
శ్రేష్ఠి. సం. కులమునందు శ్రేష్ఠుఁడయిన శిల్పి. వ్య. వైశ్యుని ఉపపదము.
శ్రేష్ఠుఁడు. సం. కుబేరుఁడు.విణ. మేలిమిఁ బొందినవాఁడు, ప్రశస్తుఁడు.

## శ్రై

శ్రైష్ఠ్యము సం. మేలిమి, శ్రేష్ఠత్వము.

## శ్రో

శ్రోణ. సం. గంజి, పులికడుగు.
శ్రోణి సం.పిఱుఁదు; మొల, కటిప్రదేశము.
శ్రోణిఫలకము. సం. విశాలమైన శ్రోణి.
శ్రోణుఁడు. సం. పిచ్చుక కుంటు.
శ్రోత. సం. విణ. వినువాఁడు.

శ్రోతవ్యము సం. విణ. వినఁదగినది; ఆత్మ, బ్రహ్మము.
శ్రోత్రము. సం. చెవి. [పాలము?
శ్రోత్రియము. సం. అల్పము గాపన్ను ఇచ్చు
శ్రోత్రియుఁడు. సం. వేదము చదివిన వాఁడు; విద్య ఆచారము గలవాఁడు.

## శ్రౌ

శ్రౌతము. సం. అగ్నిత్రయము. విణ. వేదమునందు విధింపఁబడినది.

## శ్ల

శ్లక్ష్ణము. సం. విణ. సన్నము.
శ్లక్ష్ణుఁడు. సం. విణ. అల్పుఁడు; ప్రియము పలుకువాఁడు. [బలహీనము.
శ్లథము. సం. విణ. శిథిలము; దుర్బలము,

## శ్లా

శ్లాఘ సం. పరిచర్య; ఇచ్ఛ; ప్రశంస, స్తుతించుట, మెచ్చుట.
శ్లాఘనీయము. సం. విణ. శ్లాఘ్యము.
శ్లాఘించు సం. స. క్రి. పొగడు, ప్రశంసించు
శ్లాఘ్యము. సం. విణ. శ్లాఘింపఁదగినది.

## శ్లి

శ్లిష్టము. సం. విణ. శ్లేషతోఁగూడినది.

## శ్లీ

శ్లీలము. సం. విణ. సంపదగలది.

## శ్లే

శ్లేష. సం. కలయిక; ఒక అర్థాలంకారము; ఒక శబ్దాలంకారము; కావ్య గుణములలో నొకటి.
శ్లేష్మఘ్నుఁడు. సం. విణ. శ్లేష్మలుఁడు.
శ్లేష్మము. సం. కఫము, తెమడ.
శ్లేష్మలుఁడు. సం. విణ. కఫరోగి.
శ్లేష్మాతకము. సం. విరిగి†.

## శ్లో

శ్లోకము. సం. సంస్కృత పద్యము, కీర్తి.

## శ్వ

శ్వదంష్ట్ర. సం. పల్లేరు†.
శ్వనిశ. సం. కొన్నికుక్కలు ఉపవాసము చేసెడి కృష్ణచతుర్దశినాటి రాత్రి.
శ్వపచుఁడు. సం. చండాలుఁడు; కుక్క మాంసము వండి తినువాఁడు.
శ్వభ్రము. సం. రంధ్రము, బొక్క; గుంట,
శ్వయథువు. సం. వాఁపురోగము.
శ్వవృత్తి. సేవ, చాకిరి.
శ్వశురుఁడు. సం. మామ, ఆలు మగల తండ్రి. బ. అత్తమామలు.
శ్వశుర్యుఁడు. సం. మగనితోఁబుట్టువు; భార్యతోఁబుట్టువు.
శ్వశ్రువు. సం. అత్త, ఆలుమగలతల్లి.
శ్వశ్శ్రేయసము. సం. శుభము, మేలు; సుఖము; మోక్షము. విణ శుభకరము.
శ్వసనము. సం శ్వాసము; వాయువు; మంగ†
శ్వసనుఁడు. సం. వాయుదేవుఁడు.
శ్వసితము. సం. శ్వాసము; నిట్టూర్పు; పూత్కారము.

## శ్వా

శ్వానబర్బుర. సం. కుక్కవాయింట†.
శ్వానము. సం. కుక్క.
శ్వాపదము. సం. వ్యాఘ్రాది క్రూరజంతువు
శ్వావిధము. సం. ఏదుపంది.
శ్వాసకాసము. సం. ఉబ్బసముతోఁడిదగ్గు; ఉబ్బసమును పుట్టించెడి దగ్గు.
శ్వాసము. సం. ఊపిరి; రొంపు, ఒక వ్యాధి; ప్రాణవాయువు.

## శ్వి

శ్విత్రము. సం. తెల్లపొడల కుష్ఠు.
శ్విత్రి. సం. విణ శ్విత్రరోగము గలవాఁడు

## శ్వే

శ్వేత. సం. గవ్య; కట్లతీఁగ; తెల్లకలిగొట్టు†.
శ్వేతకుటజము. సం. పాలకొడిసె†.
శ్వేతగరుత్తు. సం. హంస.
శ్వేతపత్రము. సం. హంస; తెల్లయిరుగుడు†
శ్వేతపాకి. సం. తెల్లగురిగింజ†.
శ్వేతపింగళము. సం. సింహము.
శ్వేతబృహతి. సం. తెల్లములక†.
శ్వేతమరిచము. సం. మునగవిత్తు; తెల్ల మిరియము.
శ్వేతము. సం. తెలుపు; వెండి; శ్వేతద్వీపము; కైలాసపర్వతము; తెల్లపులుము సీసము; శంఖము; తెల్లమబ్బు; దినము యొక్క రెండవభాగము. విణ. తెల్లనిది
శ్వేతయూకము సం. చీరపేను.
శ్వేతవాహనుఁడు. సం. అర్జునుఁడు; చంద్రుఁడు. [శ్వేతవాహి.
శ్వేతవాహుఁడు. సం. అర్జునుఁడు రూ.
శ్వేతసురస సం. తెల్లవావిలి†.
శ్వేతుఁడు. సం. శుక్రుఁడు.

## ష

షండము. సం. పద్మాదుల సమూహము; సమూహము; ఆఁబోతు; హెగ్గడి; పేడి.
షండుఁడు. సం. నపుంసకుఁడు.
షట్కము. సం. ఆఱు.
షట్కర్ముఁడు. సం. యజనయాజనాధ్యయనాధ్యాపనదానప్రతిగ్రహములనెడు షట్కర్మలుగలవాఁడు, బ్రాహ్మణుఁడు
షట్కాష్టకము సం. వివాహసంబంధగ్రహదోష విశేషము.
షట్పదము. సం. తుమ్మెద.
షడభిజ్ఞుఁడు సం. బుద్ధదేవుఁడు
షడాననుఁడు. సం. కుమారస్వామి. రూ. షణ్ముఖుఁడు మొ.
షడ్గ్రంథ. సం. గంట్లకచోరము†, వస†.
షడ్గ్రంథము. సం. గంట్లకానుగు, ఆఱుకణుపులకానుగు†.
షడ్జము. సం. సప్తస్వరములలో నొకటి.
షడ్డకుఁడు. సం. తోడియల్లుఁడు.
షడ్బిందువు. సం. విష్ణువు; ఒకపురుగు.
షడ్భాగము. సం. కప్పము; ? మిడుఁగులు. ?
షణ్ముఖి. సం. ఒక యోగముద్ర.
షణ్ముఖుఁడు. సం. కుమారస్వామి.
షరతు. హిం. ఒడంబడిక.
షరా. హిం. అనుబంధము.
షరాఖత్తు. హిం. పాలికాపుతనము.
షరాపు హిం. చిల్లరమార్చువాఁడు.
షరాయి. హిం. లాగు.
షర్టు. ఇం. లోపలధరించు చొక్కాయి.
షష్టి. సం. స. అఱువది.
షష్టికము. సం. సట్టికలు, అఱువదిదినములలో పండెడు వడ్లు.
షష్టిక్యము. సం. విణ. సట్టికలుపండెడు నేల
షష్టితమము. సం. విణ అఱువదవది.
షష్ఠము సం. విణ. ఆఱవది.
షష్ఠి. సం. ఆఱవతిథి; పార్వతి.
షష్ఠ్యంతములు. సం. బ. తెలుఁగుకావ్యావతారికలలో కృతినాయకునకుఁ జెప్పు షష్ఠీవిభక్త్యంత పద్యములు.
షహరు హిం. పట్టణము.

## షా

షాకు. ఆయువ్యయములు లిఖించుపద్ధతి.
షాడబ(వ) ము. సం ఆఱుస్వరములుగల రాగము; మధ్వాది పదార్థములతోఁ జేరిన గసవిశేషము.
షాడ్గుణ్యము. సం. ఐశ్వర్యాదిగుణములు; సంధివిగ్రహాది రాజషడ్గుణములు;
షాణ్మాతురుఁడు. సం. కుమారస్వామి.
షాణ్మాసికము. సం మృతుని ఆఱవనెలకు ముందఱిరోజున చేసెడి ఒక శ్రాద్ధము.

## షి

షికారీ. హిం. వేఁటకాఁడు.
షికారు. హిం. వేఁట; సవారి మీఁద పోవుట; వాహ్యాళి.
షిద్గుఁడు. సం. విటుఁడు; కాముకుడు.

## షు

షురువు. హిం. ఆరంభము.

## షో

షోడశకము. సం. పదియాఱు; ఈ సంఖ్య గల ఒక గణము — పంచభూతములు, పంచకర్మేంద్రియములు, పంచజ్ఞానేంద్రియములు, మనస్సు. [పండుగ.
షోడశపండువు. మి. పదునాఱు రోజుల
షోడశము. సం. విణ. పదియాఱవది.
షోడావాటరు. ఇం. షోడాకలిపిననీరు.

## ష్ఠీ

ష్ఠీవనము. సం. ఉమి, ఉమ్మి; ఉమియుట.

---

# స

సం. సం. ఉప. ఇది సంస్కృత పదములకు ముందు నిలిచి చక్కఁగా చక్కని మిక్కిలి అను నర్థములుంగలదియగును.
సంకట. ఆపణద్రవ్యము.
సంకటపడు. మి. అ. క్రి. ఇఱుకుపడు.
సంకటపాటు. మి. సంకటపడుట.
సంకటము. సం. దుఃఖము; ఇఱుకు. విణ ఇఱుకైయిన స్థలము.
సంకటి. ఉడికిన రాగిపిండి మొ॥; మిక్కిలి ఉడికిన అన్నము మొ.
సంకరము సం. విణ. ఒండొంటి కలయిక, కలగలపు; అవకరము; పాలును నీరును కలసిన విధమువనైన అర్థాలంకారముల యొక్క పరస్పర సంబంధము.
సంకర్షణుఁడు. సం. బలరాముఁడు.
సంకలనము సం. కూడిక, కూర్చుట.
సంకలితము. సం. విణ. కూర్చఁబడినది; రాశిగా చేయఁబడినది.
సంకలియ. సంకెల.
సంకల్పజము. సం. కామము.
సంకల్పజుఁడు. సం. మన్మథుఁడు.
సంకల్పము. సం. కోరిక; మనస్సున తలఁచుకొనుట; ఎన్నిక; మనోవ్యాపారము.
సంకల్పించు. సం. స. క్రి. ఎంచు.
సంకసుకుఁడు. సం. విణ. నిలుకడలేనివాఁడు; దుర్జనుఁడు.
సంకారము. సం. అగ్ని చటాత్కారము; అవకరము. [సమీపమైనది.
సంకాశము. సం. విణ. సమానమైనది;
సంకీర్ణము. సం. విణ. సంకటము; ఒకటితో నొకటి కలసినది; ఎడములేకుండనిండినది; వ్యాకులమైనది. [శంఖవలయము.
సంకు. శంఖము; కవ్యాకుల్కము. బ.
సంకుచించు. సం. అ. క్రి. సంకోచము నొందు [దినది.
సంకుచితము. సం. విణ. సంకోచమునొం
సంకుదారి విష్ణువు.
సంకుమదము. సం. జవ్వాజి.
సంకులము. సం. విణ. అస్పష్టవాక్యము; పొసఁగనిమాట; ఒకటితో నొకటి కలసినది; వ్యాపించినది.
సంకులవాఁడు. శాంఖికుఁడు.
సంకువు. సం. జవ్వాజిపిల్లి. [త్కారము.
సంకృతి. సం. ఒకఛందస్సు; అగ్ని చటా
సంకెల. కాలికట్టగు ఇనుపగొలుసు.
సంకేతము. సం. సంజ్ఞ, సైగ; రహస్యస్థలము; శబ్దనిష్ఠమైన అర్థబోధనశక్తి విశేషము; పేరు; ఏర్పాటు; ఒడఁబాటు; నిర్దేశము.

సంకేతించు. సం. స. క్రి. పేరుపెట్టు; ఏర్పాటుచేయు; నిర్దేశించు.

సంకోచపిశునము. సం. కుంకుమపువ్వు.

సంకోచము. సం. కుంకుమము; ముకుళీభావము; ఇముడ్చుట; సంక్షేపము; ఒకచేఁప.

సంకోచించు. సం. అ. క్రి. సంకోచమునొందు

సంక్రందనుఁడు. సం. ఇంద్రుఁడు.

సంక్రమణము. సం. సూర్యుఁడు ఒకరాశి నుండి మఱియొకరాశికి ప్రవేశించుట; చక్కఁగానడచుట.

సంక్రమము. సం. నీటికట్ట మొదలగునది; వంతెన; చేనిగట్టు; సంక్రమణము.

సంక్రమించు. సం. అ. క్రి. ప్రవేశించు.

సంక్రాంతి. సం. మేషాది సంక్రమణము; మకరసంక్రమణము.

సంక్రామము. సం. వంతెన.

సంక్షిప్తము సం. విణ. సంక్షేపింపఁబడినది

సంక్షేపణము. సం. సంక్షేప పఱచుట.

సంక్షేపము. సం. సంగ్రహము. క్లుప్తము చేయుట. [చేయు; క్లుప్తముచేయు.

సంక్షేపించు. సం. స. క్రి. సంక్షేపము

సంక్షోభణము. సం. కలఁతపెట్టుట.

సంఖ్య. సం. లెక్క; (దశగుణోత్తరములైన సంఖ్యావిశేషములు — ఏక, దశ, శత, సహస్ర, అయుత, లక్ష, నియుత, కోటి, అర్బుద, శంఖ, ఖర్వ, నిఖర్వ, మహాపద్మ, శంకు, సాగర, అంత్య, మధ్య, పరార్ధములు.) విచారణ; సమ్యక్ జ్ఞానము.

సంఖ్యము. సం. యుద్ధము.

సంఖ్యాతము సం. విణ. లెక్కపెట్టఁబడినది.

సంఖ్యానము. సం. సంఖ్య; లెక్కపెట్టుట.

సంఖ్యావంతుఁడు. సం. పండితుఁడు.

సంఖ్యేయము. సం. విణ. లెక్కపెట్టఁదగినది.

సంగడము. శెట్టిసాదన కుపయోగమైన యినుపగుండు; స్నేహము; చేరిక; పరివారము; సమీపము; జత; సేన; సహాయము

సంగడి. స్నేహము; జత; రెండు తాటిబొందులు జతగాకట్టిన తెప్ప; సమీపమ్ము; పార్శ్వము; వెనుక; సమూహము; విధము; వర్గము; మిశ్రభావము.

సంగడికత్తె. చెలికత్తె, సఖి.

సంగడికాఁడు. స్నేహితుఁడు.

సంగడీఁడు స్నేహితుఁడు.

సంగతము. సం. స్నేహము; చేరిక. విణ. యుక్తము; యుక్తియుక్తమైనవాక్యము.

సంగతి. సం. చేరిక, కలయిక; జ్ఞానము; సహవాసము. [ముదుఁగు.

సంగమదుఁగు. ఊరికిసమీపమునందుండు

సంగమము. సం. కలయిక; మైథునము.

సంగము. సం. కూడిక, కలయిక, చేరిక; తగులము.

సంగరము. సం. జమ్మిపండు; యుద్ధము; ప్రతిజ్ఞ; అంగీకారము; ఆపద; విషము.

సంగాడి. స్నేహితుఁడు. [కత్తియ.

సంగాతకత్తె. మిత్రురాలు. రూ. సంగాత

సంగాతకాఁడు. మిత్రుఁడు.

సంగాతము. స్నేహము.

సంగాతి స్నేహితుఁడు.

సంగి. సం. విణ సంగముకలవాఁడు.

సంగీతము. సం. దర్శించుటకగు ఆటపాట వాయిదము. (ఇది మార్గమని దేశియని ద్వివిధము—మార్గము బ్రహ్మాదులచేత మహేశ్వరుని యొద్దనుండి వెదకి తేఁబడి భరతాదులచే ప్రయోగింపఁబడినది. దేశి దేశదేశములందలిజనులకుహృదయరంజకమైన విధముగా నేర్పడినది) విణ. చక్కఁగా గానము చేయఁబడినది.

సంగీర్ణము. సం. విణ అంగీకరింపఁబడినది.

సంగోరు. పంటయందు సగముకోరు.

సంగ్రహము సం. సమ్యగ్గ్రహణము; స్వీకారము; సంపాదనము; సాంక్షేపము సంక్షిప్తగ్రంథము.

సంగ్రహించు. సం. అ. క్రి. చక్కఁగాగ్రహించు; సంక్షేపించు.

సంగ్రామము. సం. పోరు, యుద్ధము.

సంగ్రాహము. సం. డాలుపిడి; పిడికిటఁబట్టుట; పిడికిలి.

సంఘము సం. గుమి; ప్రాణిసమూహము.

సంఘర్షణము / సంఘర్షము } సం. ఒరయిక; పోటీ; వివాదము; గాలి -

సంఘాతము. సం. సమూహము; గట్టి దెబ్బ; ఒక నరకము. [గుంపుగూడు.
సంఘీభవించు. సం. అ. క్రి. పిండుగట్టు,
సంచము. సం. గ్రంథమును వ్రాయుటకై ఏర్పఱచిన కాగితములకట్ట.
సంచయనము. సం. ప్రోగుచేయుట.
సంచయము. సం. ప్రోగు; కూడబెట్టుట; సమూహము.
సంచరణము. సం. సంచారము.
సంచరము. సం. మార్గము.
సంచలియించు సం. స. క్రి. సంచలించు, మిక్కిలి కదలు.
సంచారము సం. తిరుగుట; నడక.
సంచారి. సం. ఒక శృంగారభావము. విణ. సంచరించువాఁడు.
సంచారిక. సం. కుంటెనకత్తె; జత; ముక్కు
సంచి. గోణి; గోణీభేదము; ధనము మొదలైనవియుంచెడు గుడ్డలు మొదలైనవానితోఁగుట్టిన తిత్తి. [కులు.
సంచిక. చేర్చికట్టిన కుట్టిన కొన్ని కాటా
సంచికట్టు. సంచికట్టుకొని యదేపనిగా ప్రవర్తించువాఁడు. (వైద్యుఁడు)
సంచితము. సం. విణ. ప్రోగుచేయఁబడినది; రచింపఁబడినది.
సంచిమొదలు. మూలధనము.
సంచీ. రూ. సంచి.
సంచేయము. సం. విణ సంచయము చేయఁదగినది.
సంచేకరము, సంచేకరువు, సంచేకారము } క్రయవిక్రయములు మొదలైనవాని గట్టికై ముందిచ్చెడు ధనము, సత్యంకారము.
సంచేము. బంగారు.
సంచే. జాడ; అందము; విధము.
సంజాయిషీ. హిం. సమాధానము.
సంజీవనము. సం. వాలుగిండ్లబవంతి
సంజీవకరణి. సం. ఓషధీవిశేషము.
సంజీవని సం. ప్రాణధారణ హేతువైన ఒక ఓషధి.
సంజీవి. వా. సం. సంజీవని.
సంజ్ఞ సం. చేయి మొదలగువానితోడి సైఁగ; పేరు; తెలివి; సంకేత పరిభాష; గాయత్రి; సూర్యుని భార్య.
సంజ్ఞపనము. సం. చంపుట; విన్నవించుట.
సంజ్ఞపితము. సం. విణ. చంపఁబడినది.
సంజ్ఞప్తి. సం. చంపుట; విన్నవించుట.
సంజ్ఞువు సం విణ. ముడికాళ్ళ వాఁడు. రూ. సంజ్ఞుడు. [వేఁడిమి.
సంజ్వరము. సం. సంతాపము, కాఁక;
సంజె. సంధ్య, సంధ్యాకాలము.
సంజెపడు అ. క్రి. సంధ్యాకాలమగు.
సంజోక. ఉభయముఖములయందు కాఁకడి కొనముడిగల దుబుదక్క నడిమిత్రాడు. [మీఁదికెగురుట.
సండీనము. సం. పిట్టు మొదలైన వాని
సంత. చెంత; నిర్ణయింపఁబడిన దినము నందుండెడు అంగళ్ల వరుస; వేదపారము
సంతకన్ను. నిలుకడలేని చూపు. (సంతలో నొకదానిపై దృష్టి స్థిరముగానుండదు.)
సంతకము. వ్రాఁతకర్త యొక్క చేవ్రాలు. దస్కతు, హస్తాక్షరములు.
సంతతము. సం. క్రి. విణ. ఎల్లప్పుడు, నిరంతరము. విణ. ఎడతెగనిది.
సంతతి. సం. గోత్రము, కులము, సంతానము, పుత్రపౌత్రపారంపర్యము; శిష్యప్రశిష్య పరంపర; వరుస; విరివి.
సంతన. చేరిక. [అలుత్తపడు.
సంతనకట్టు. అ. క్రి. చేరు, సంఘీభవించు;
సంతనచేయు. స. క్రి. ప్రోగుచేయు.
సంతపడు అ. క్రి. ఒద్దికపడు. ప్రే. సంతపఱచు.
సంతపెట్టు. స. క్రి. ఒద్దికపఱచు.
సంతప్తము. సం. విణ. మిక్కిలి తాపము నొందినది.
సంతప్తుఁడు. సం. విణ. శ్రాంతుఁడు; ఆఁకలిదప్పులచేత పీడింపఁబడినవాఁడు; అగ్న్యాదులచేతపింపఁజేయఁబడినవాఁడు
సంతబసివి. బజారుపడఁతి
సంతమసము. సం. అంతటనిండిన చీఁకటి
సంతరించు. స. క్రి. పరిపఱచు; నేకరించు; కలిగించు; రచించు; ధరించు; సంగ్రహించు; పోషించు.
సంతర్పణము. సం. తృప్తిపఱచుట.

సంతసపడు. అ. క్రి. సంతోషపడు.
సంతసము. సంతోషము. [సంతసిల్లు.
సంతసించు. అ. క్రి. సంతోషించు. రూ.
సంతానము. సం. బిడ్డ; పుత్రపౌత్ర పారంపర్యము, వంశము, కులము; ఒక దేవ వృక్షము. (సప్త సంతానములు— తటాకము, నిధి, అగ్రహారము, దేవాలయము, వనము, ప్రబంధము, పుత్రుఁడు)
సంతానిక. సం. పాలమీఁది మీఁగడ.
సంతాపనము. సం. మన్మథబాణవిశేషము
సంతాపము. సం. ఉష్ణము, కాఁక; మన్మథ తాపము; ఎండతాపము.
సంతాపించు. సం. అ. క్రి. మిక్కిలితపించు.
సంతాపితము. సం. విణ. మిక్కిలి తాపము నొందినది. [చేత పీడింపఁబడినవాఁడు.
సంతాపితుఁడు. సం. ఎండ మొదలగువాని
సంతు. సంతానము; కులము.
సంతొసము సంతోషము.
సంతోషము. సం. సంతసము.
సంతోషించు / సంతోషిల్లు } సం. అ. క్రి. సంతోషపడు.
సంతోసము. సంతోషము.
సంతోసించు / సంతోసిల్లు } అ క్రి. అలరు, ఆనందపడు
సంద. సంధ్యాకాలము.
సందంశము. సం. పటుకారు; అభినయ హస్తవిశేషము.
సందడి. జనసమూహధ్వని; జనసమ్మర్దము; అతిశయము. విణ. సంకులము.
సందడించు / సందడిల్లు } అ. క్రి. సందడి చేయు; అతిశయించు.
సందడికాఁడు. విణ. సామాన్యుఁడు.
సందడిగొను. అ. క్రి. సందడించు. [ప్రే. సందడిగొలుపు.
సందడిపడు. అ క్రి. సందడించు.
సందరము. సముద్రము.
సందర్భము. సం. కూర్పుట, కూర్పు; రచన; ప్రకరణము; ప్రబంధము యొక్క కూర్పు; పుష్పాలు మొదలగువానిని గ్రుచ్చుట; ప్రబంధము; సమయము; అనుకూలము.
సందర్భించు సం. అ. క్రి. సమయమగు.
సందానము. సం. కట్టు, బంధము; పలుపు, పసులనుగట్టెడు దామెన.
సందానితము సం. విణ. కట్టఁబడినది; కూర్పఁబడినది.
సందానిని. సం. గోశాల. [పోవుట.
సందావము. సం. యుద్ధమువలనఁ బాఱి
సంది. సం. దండచేయి, ప్రగండము; సంధి, షడ్గుణములలో మొదటిది.
సందికడియము కేయూరము, సందిట వేసికొను కడియము.
సందిగ్ధము. సం. సందేహము. శబ్దదోషములలో నొకటి. విణ. సందేహముగలది.
సందితము. సం. విణ. సందానితము.
సందిదండ. కేయూరము, సందిటఁగట్టుకొనెడు భూషణము.
సందియపడు అ. క్రి. సందేహపడు.
సందియము సందేహము.
సందిలి. ప్రగండము, దండచేయి.
సందిలిదండలు. బ. అంగదములు.
సందు ఇఱుకువీథి; కలయిక; సొరంగము ఏకమగుట; అఁడుగుజె; ఎడము; సంధి; సందుకట్టు; సందర్భము; రంధ్రము.
సందుకట్టు. మధ్యకాలము.
సందుకా. హిం. చిన్నపెట్టె.
సందుకొను. అ. క్రి. వ్యాపించు. స. క్రి. కూడు; పరిగ్రహించు.
సందుగొట్టు. అ. క్రి. సందుదవులు.
సందుఁడు. స్కందుఁడు, కుమారస్వామి.
సందుదవులు. అ. క్రి. సందుదోషముతగులు
సందుదోషము. మి. బిడ్డలకు మానసంధియందుఁగలుగు బాలగ్రహదోషము.
సందువంకలు. ప్రగండ నఖక్షతములు.
సందుసీసము. మల్లబంధ విశేషము.
సందె. సంధ్య.
సందెజాము సంధ్యాకాలము.
సందెమల్లియ. రుద్రాక్షితీఁగె.
సందేశము. సం. వర్తమానము, కబురు, సమాచారము.
సందేశహరుఁడు. సం. దూత, హర్కారా.
సందేహము సం. సంశయము; ఒక యర్థాలంకారము.

సందేహి. సం. విణ. సందేహముగలవాఁడు.
సందేహించు. సం. అ. క్రి. సంశయించు.
సందోహము. సం. సమూహము.
సంద్రము. సముద్రము.
సంద్రావము. సం. యుద్ధమువలనఁ బాఱుట
సంద్రుఁడు. సముద్రుఁడు.
సంధ. సం. ప్రతిజ్ఞ; మేర; సంధ్య; ఉనికి
సంధాత. సం. విణ. సంధాయకుఁడు.
సంధానము. సం. కూర్చుట; బాణము వింటినారియందు కూర్చుట; కల్లుసేయుట.
సంధాకరణి సం ఓషధీ విశేషము.
సంధానించు సం. స. క్రి. కూర్చు.
సంధానితము. సం. విణ. కూర్చఁబడినది.
సంధాయకుఁడు. సం. విణ. సంధానము చేయువాఁడు, కూర్చువాఁడు.
సంధి. సం. కూడిక, కలయిక; కూర్చుట; శత్రువుతోడిపొందు; ముఖాది; (ముఖము, ప్రతిముఖము, గర్భము, విమర్శము, నిష్ఠ అని యివి నాటకము నందలి పంచసంధులు.) సందు; కన్నము సొరంగము; ఆఁడుగుఱి; ఒకవాద్యము.
సంధించు సం అ. క్రి. కూడు. స. క్రి. కూర్చు. [కలసినది.
సంధితము. సం. విణ. కూర్చఁబడినది;
సంధిత్స. సం. సంధింపనిచ్ఛ.
సంధిత్సువు. సం. విణ. సంధింప నిచ్ఛగలవాఁడు. [నిచ్చెడి యావు.
సంధిని. సం. పెడావు; అకాలమునఁ బిదుక
సంధిల్లు. సం. కూడు, చేరు, తగులువడు.
సంధుక్షణము సం. రాఁజఁబెట్టుట.
సంధుక్షితము. సం. విణ రాఁజఁబెట్టఁబడినది, బాగుగా రగుల్కొల్పఁబడినది.
సంధ్య. సం. ప్రొద్దుపొడుచుటకు ముందు రెండు గడియలవఱకును ప్రొద్దుగ్రుంకిన వెనుకమూడు గడియలవఱకును గలకాలము; రేయి పగలు వీని నడుమనుండు కాలము; ప్రాతర్మధ్యాహ్న సాయంకాలముల సంధిసమయము; ఈ మూడు వేళల విధింపఁబడినకర్మ; ఈమూడు వేళల చేసెడి ఉపాసన; ఒకనది; సంధి; కూర్చుట; ప్రతిజ్ఞ; మేర; త్రిసంధి పుష్పము, చింతనము, ధ్యానము.

సంన్యాసము. సం. రూ. సన్న్యాసము.
సంపంగి. చంపకము†.
సంపంగిపూవడ్లు. బ. ధాన్యవిశేషము.
సంపఁగియ. సంపెఁగ†.
సంపఁగె. చంపకము†. బ. ధాన్యవిశేషము
సంపతిల్లు. అ. క్రి. సమృద్ధమగు.
సంపత్తి. సం. సంపద; సమృద్ధి.
సంపత్తు, సంపద } సం. ఐశ్వర్యము; గుణోత్కర్షము; హారభేదము.
సంపన్నము. సం. విణ. సంపదతోఁగూడినది; సమృద్ధమైనది; నిండారినది; సాధింపఁబడినది.
సంపన్నుఁడు. సం. విణ. సంపదగలవాఁడు
సంపరాయము. సం. యుద్ధము.
సంపర్కము. సం. కలయిక; చేరిక.
సంపాకము. సం. తేలు†.
సంపాటము. చెక్కడపుపనియందు ఒమ్మచ్చును అందు చెక్కుడు రత్నములను లక్కయుగూడఁ జేర్చికూఁచెడి తూనిక. సం. కదురు. [విశేషము.
సంపాతము. సం. చక్కనిపాటు; పక్షిగతి
సంపాదకుఁడు. సం. విణ. సంపాదించువాఁడు.
సంపాదనము. సం. గడించుట.
సంపాదించు. సం. స. క్రి. గడించు.
సంపాదితము. సం. విణ. సంపాదింపఁబడినది. [దగినది.
సంపాద్యము. సం. విణ. సంపాదింపఁ
సంపాసారి. కోమటి, వైశ్యుఁడు.
సంపు. సమృద్ధి. ప్రే. చంపు.
సంపుటము. సం. బరణి; ముకుళనము.
సంపుటించు. సం. స. క్రి. ముకుళించు.
సంపూర్ణము. సం. విణ. నిండారినది.
సంపృక్తము. సం. విణ. కలసినది.
సంపెంగ చంపకము†.
సంపెఁగ. సంపఁగె. బ. ధాన్యవిశేషము.
సంపెట. కశ; ఇనుము సాఁగఁగొట్టెడి సమ్మెట. [వాఁడు.
సంప్రతి. లెక్కసరిచూచు పెద్దకరణము
సంప్రతించు. స. క్రి. లెక్క పొందరైనవి సరిచూచు. [వొకటి; చక్కనియావి.
సంప్రదానము. సం. షట్కారకములలో

సంప్రదాయము. సం. గురుపారంపర్యము; గురుపరంపరచేతవచ్చినది; వంశపుతీరు.?
సంప్రధారణ. సం (దేనిచేని యుదియుక్త మని) సమర్థించుట.
సంప్రధారణము. సం. విచారణ; వ్యవహారమునందు నిశ్చయమును బుట్టించు నట్టి లిఖిత సాక్ష్యాదులు.
సంప్రయోగము. సం. చక్కని ప్రయోగము; మూలికాదులతోఁ జేసెడి యుచ్చాటనాదిక్రియ; సంగమము.
సంప్రసారణము. సం. ఇ ఉ ఋ ఌ వర్ణ ములు య వ ర ల వర్ణములకు మాఱుగా వచ్చుట.
సంప్రహారము. సం. యుద్ధము; గమనము.
సంప్రేషణము.సం. ద్వాదశాహశ్రాద్ధము.
సంప్రేషము. సం. నియోగము.
సంప్రోక్షణము. సం. ఉదకాదులను బ్రోక్షించి చేసెడు ఒక సంస్కారము; చిలుకరించుట; పరిశుద్ధిచేయుట.
సంప్రోక్షించు. సం.స.క్రి. సంప్రోక్షణము చేయు. [వికసించినది.
సంపుల్లము. సం విణ. చక్కగా విరిసినది,
సంబంధము. సం. తాలూకు;చుట్టఱికము; కూడిక. (నవవిధ సంబంధములు— పితృపుత్ర సంబంధము, రక్ష్యరక్షక సంబంధము, శేషిశేషసంబంధము, భర్తృ భార్యా సంబంధము, జ్ఞాతృజ్ఞేయ సంబంధము, స్వస్వామిసంబంధము, శరీరశరీరసంబంధము, ఆధారాధేయ సంబంధము, భోక్తృభోగ్యసంబంధము)
సంబంధి. సం. చుట్టము, సంబంధముచేసిన వాఁడు. విణ. సంబంధముగలవాఁడు; సంబంధము గలది. [స. క్రి. కూర్చు.
సంబంధించు. సం. అ. క్రి. సంబంధపడు
సంబడము. దారిబత్తెము; బత్తెము;జీతము
సంబడించు. అ. క్రి. సంబళించు.
సంబరము. సంభ్రమము, వేగిరపాటు; సంతోషము; వేడుక;ఉత్సవము; పండుగ
సంబరి. రూ. సంబళి. సం. ఎలుకజీడీ†; పిల్లపీఁచర†. [సంబరిణి.
సంబరేను. సాతల, చర్మకష† వా.
సంబలము. సం. జలము; దారిబత్తెము.

సంబవులు. బ. పాదరక్షలు; పావకోళ్లు.
సంబళకాఁడు. జీతకాఁడు.
సంబళము. సం. దారిబత్తెము; బత్తెము; జలము. వ్య. జీతము.
సంబళి. అవ్య. తొలఁగుము.
సంబళించు. అ.క్రి. పల్లపడు; తెప్పిలు.
సంబళిక. అడపము.
సంబాకృతము. సం.విణ. ద్విహల్యము.
సంబాగు—వు. ఏఱుదాఁటెడుసాధనము.
సంబాధము. సం. ఇఱుకు; అఁడుగుఱి.
సంబారము. వేశవారము.
సంబారు. రూ. సంబారము.
సంబావు. సస్యవిశేషము. బ. కుసుమధా న్యము. [పేర్చు; కలిగించు.
సంబాళించు. స.క్రి. ఆదరించు; పెఱ
సంబాళిగలు. బ.పావకోళ్ళు;పాపోసులు.
సంబుద్ధి. సం. సంబోధనము.
సంబెరము. జలము.
సంబెళ. అడపము.
సంబోధనము. సం. పిలుపు, ఆహ్వానము.
సంబ్రమము. సంబరము. [రుక.?
సంభరువు. సం. పావకోళ్లు.? రూ. సంభ
సంభళి. సం. కుంటెనకత్తె.
సంభవము. సం. పుట్టుక; హేతువు; కూడిక, చేరిక; ఆధేయ మాధారమును మీఱకుండుట.
సంభవించు. సం.అ.క్రి. పుట్టు; ప్రాప్త మగు, రూ. సంభవిల్లు.
సంభారము. సం. చక్కఁగాపోషించుట; చక్కఁగాధరించుట;సమూహము; సర్వ పూర్ణత్వము; ఉపకరణము, సాధనము.
సంభావన—ము సం. సమ్మానము, బహుమానము; తలఁపు; యోగ్యత; ఒక అలంకారము. [దగినది.
సంభావనీయము. సం. విణ. సంభావింపఁ
సంభావించు. సం.అ.క్రి. చక్కగాతలఁచు. స.క్రి. బహుమానించు, సమ్మానించు.
సంభావితము. సం.విణ. చక్కగాఁతలఁపఁ బడినది; సమ్మానింపఁబడినది.
సంభావ్యము. సం.విణ.సంభావింపఁదగినది
సంభాష—ణము. సం. ఆభాషణము.

సంభాషించు. సం. అ. క్రి. చక్కఁగా మాటాడు.
సంభూతము. సం. విశే. పుట్టినది.
సంభృతము. సం. విశే. చక్కఁగా ధరింపఁబడినది; చక్కఁగా ధరింపఁబడినది.
సంభృతి. సం. చక్కఁగా ధరించుట; చక్కఁగా ధరించుట.
సంభేదము. సం. నదీనదసంగమము; నది సముద్రముతో కలియుట; విభేదించుట; కూడిక. [భోగము.
సంభోగము. సం. సంగమము; సంతోషము;
సంభోగించు. సం. అ. క్రి. రమించు; అనుభవించు. భయము; ఆదరము.
సంభ్రమము సం. తొందర, తొట్రుపాటు;
సంభ్రమించు. సం అ. క్రి. వేగిరపడు, తొందరపడు.
సంమృష్టము. సం. విశే. శోధింపఁబడినది.
సంయతము. సం. విశే. కట్టఁబడినది.
సంయత్తు. సం. పోరు, యుద్ధము.
సంయమనము. సం. బంధనము; వ్రతము; యమలోకము.
సంయమని. సం. యమపురి.
సంయమము సం. ఇంద్రియనిగ్రహము; హింసాదులవలన విరమించుట; వ్రతాదులకంగమై తొలిదినము చేయఁదగిన యాచారము; ధారణ ధ్యానము సమాధి యను నీ మూడింటి సంజ్ఞ. [గలవాఁడు.
సంయమి. సం. ముని. విశే. సంయమము
సంయామము. సం. రూ. సంయమము.
సంయావము. సం. గోధూమ భక్ష్యవిశేషము, సారెసత్తులు.
సంయిబుద్ధి. పిరాబుడ్డి ?
సంయుక్తము సం. విశే. కూడుకొన్నది.
సంయుగము. సం. యుద్ధము.
సంయోగము. సం. కూడిక.
సంయోజితము. సం. విశే. మఱియొక దానితో కూర్పఁబడినది.
సంరంభము. సం. కోపము; ఆటోపము; ఉత్సాహము.
సంరంభి. సం. విశే. సంరంభముగలవాఁడు.
సంరంభించు. సం. అ. క్రి. ఆటోపించు, వేగిరపడు.

సంరబ్ధము. సం. విశే. సంరంభమునొందినది
సంరావము. సం. ధ్వని.
సంరూఢము. సం. విశే. పెరిగినది; మొలచినది; వృద్ధినొందినది; పుట్టినది.
సంరోధించు. సం. నిరోధించు.
సంలాపము. సం ప్రీతితోడి పరస్పర సంభాషణము.
సంవత్సరము సం. ఏఁడాది. (ఇవి యఱువది— ప్రభవ, విభవ, శుక్ల, ప్రమోద, ప్రజాపతి, అంగిరస, శ్రీముఖ, భావ, యువ, ధాత, ఈశ్వర, బహుధాన్య, ప్రమాది, విక్రమ, వృష, చిత్రభాను, స్వర్భాను, తారణ, పార్థివ, వ్యయ, సర్వజిత్తు, సర్వధారి, విరోధి, వికృతి, ఖర, నందన, విజయ, జయ, మన్మథ, దుర్ముఖి, హేమలంబ, విలంబ, వికారి, శర్వరి, ప్లవ, శుభకృత్తు, శోభకృత్తు, క్రోధి, విశ్వావసు, పరాభవ, ప్లవంగ, కీలక, సౌమ్య సాధారణ, విరోధికృత్తు, పరిధావి, ప్రమాథి, ఆనంద, రాక్షస, అనల, పింగళ, కాళయుక్త, సిద్ధార్థి, రౌద్ర, దుర్మతి, దుందుభి, రుధిరోద్గారి, రక్తాక్షి, క్రోధన, క్షయకృత్తు. [సంవననము.
సంవదనము. సం. వశీకరణము. రూ.
సంవసము. సం. సప్తపదార్థములలో నొకటి, ధ్యానము.
సంవర్తకము. సం. బలరాముని నాఁగలి.
సంవర్తము సం. ప్రళయము; మేఘవిశేషము; తాండ్రకి.
సంవర్తిక. సం. లేఁతతామరపూరేకు.
సంవర్తుఁడు. సం. ఒకముని; ఒక అవధూత; ఒక మేఘనాయకుఁడు.
సంవసథము. సం. ఊరు, గ్రామము.
సంవసించు. సం. స. క్రి. నివసించు.
సంవాదము. సం. సమాచారము, సందేశము; సంభాషణము.
సంవాహకుఁడు. సం. ఒళ్ళుపిసుకువాఁడు
సంవాహనము సం. చక్కఁగా మోసికొనిపోవుట; కాళ్లు మొ॥ పిసుకుట.
సంవిత్తి. సం. తెలివి; సమాచారము.
సంవిత్తు. సం. బుద్ధి; జ్ఞానము; సంకేతము; ప్రతిజ్ఞ; అంగీకారము; ఆచారము;

యుద్ధము; సంభాషణము; నామధేయము; సంతోషము.

సంవిత్ప్రదము. సం. విజ్ఞానపదము.

సంవీతము. సం. హారమువలె వేసికొన్న జందెము. విణ. చుట్టుకొనఁబడినది.

సంవృతము. సం. విణ. చుట్టుకొనఁబడినది

సంవృత్తము. సం. కలిగినది; ఐనట్టిది.

సంవేగము. సం. వేగిరపాటు, తొందర.

సంవేదము. సం. అనుభవము, ఎఱుక. రూ. సంవేదనము.

సంవేశము. సం. పీఠము; నిద్ర. [చ వడి.

సంవేశిని. సం. మొగసాల, తలవాకిటి

సంవ్యానము. సం. పైబట్ట; బట్ట.

సంశప్తకుఁడు. సం. తిరుగనని ఒట్టుఁబెట్టుకొని యుద్ధము చేయువాఁడు.

సంశయము. సం. సందేహము, అనుమానము

సంశయాళువు సం. విణ సంశయించు స్వభావముగలవాఁడు.

సంశయించు సం. అ. క్రి. సందేహించు.

సంశయిత. సం. విణ. సంశయించువాఁడు

సంశ్రయము. సం. ఆశ్రయము, అండ.

సంశ్రయించు. సం. అ క్రి. ఆశ్రయించు.

సంశ్రవము. సం. అంగీకారము.

సంశ్రితము సం. విణ. ఆశయించినది.

సంశ్రుతము సం. విణ. అంగీకరింపఁబడినది.

సంశ్లిష్టము. సం. విణ కౌఁగిలింపఁబడినది

సంశ్లేషము. సం. ఆలింగనము.

సంశ్లేషించు. సం. స. క్రి కౌఁగిలించు.

సంసక్తము. సం. విణ. కదిసినది, చేరినది; తగులుపడినది.

సంసక్తి. సం. కదియిక, చేరిక.

సంసత్తు. సం. సభ.

సంసరణము. సం. సంసారము; పట్టణము నుండి వెడలుట; పురద్వారము; ఇఱుకు లేక దండునడచుట; యుద్ధప్రారంభము.

సంసరించు. సం. అ. క్రి. పుట్టు.

సంసర్గము సం. సంబంధము; చేరిక.

సంసారము సం. ఆలుబిడ్డలతోడియునికి; శరీరధారణము.

సంసారరజ్జు. సం. సంసారబంధము.

సంసారి. సం. సంసారముగల గృహస్థు.

సంసిద్ధి. సం. చక్కఁగా లభించుట; ముక్తి; స్వభావము; చక్కని సిద్ధి; మత్తురాలు.

సంసృతి. సం. సంసారము.

సంసృష్టము. సం. విణ సంసర్గము నొందినది; శోధింపఁబడినది.

సంసృష్టి. సం. తిలతండులములు కలసిన విధమునవైన అర్థాలంకారముల యొక్క పరస్పర సంబంధము; సంసర్గము.

సంస్కరించు. సం. స. క్రి. చక్కఁజేయు బాగుచేయు; సంస్కారము చేయు.

సంస్కారము. సం. చక్కఁజేయుట; శోధించుట; వ్యుత్పత్తి; మున్ను అనుభవించినది తలఁపునకు వచ్చుట; పాకము; తిరుగఁబోఁత; శ్రౌతస్మార్త కర్మానుష్ఠానము చేత అదృష్టవిశేషమును గలిగించెడి గర్భాధానాది క్రియాకలాపము [ఇవిపదునాఱు—గర్భాధానము, పుంసవనము, సీమంతము, జాతకర్మ, నామకరణము, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము, ప్రాజాపత్యము, సౌమ్యము, ఆగ్నేయము, వైశ్వదేవము, గోదానము, సమావర్తనము, వివాహము, అంత్యేష్టి (అపరకర్మ) ]

సంస్కృతము. సం. దేవభాష. విణ. నిర్మలము గావింపఁబడినది; బాగుచేయఁబడినది; అలంకరింపఁబడినది; శాస్త్రశిక్షితమైనది; పక్వము చేయఁబడినది; శ్రేష్ఠమైనది.

సంస్క్రియ. సం. సంస్కారము; శవదహనాదిక్రియ; నిర్మలము గావించుట

సంస్తరము. సం. చిగుళ్లు మున్నగువానిచే నిర్మించినపాన్పు; పూలసెజ్జ; యజ్ఞము.

సంస్తవము సం. పరిచయము; చక్కనిస్తుతి

సంస్తావము సం. యజ్ఞమునందు ద్విజాలు స్తోత్రము చేయుశాల.

సంస్త్యాయము. సం. గృహము; విస్తారము; సన్నివేశము; సమూహము.

సంస్థ. సం. ఉనికి; మేరమీరకుండుట; నాశము; వ్యవస్థ, కట్టుపాటు; సామ్యము; ప్రళయము. [వా. ని.

సంస్థిత. సం. విణ. సుస్థిరముగా న ను

సంస్థానము సం. సన్నివేశము; చతుష్పథము; మృత్యువు; చిహ్నము; ఆకృతి; చక్కనియునికి; మంచిస్థానము. విణ. ఉత్తమ స్థానముగలది.
సంస్థితము. సం. విణ. నిలుపఁబడినది; చచ్చినది; చక్కఁగా ఉండినది.
సంస్థితి. సం. చావు; చక్కనియునికి.
సంస్పర్శ. సం. కోరింద†
సంస్పర్శము. సం. చక్కని స్పర్శము. సంబంధము; స్పర్శము. [సంస్ఫేటము.
సంస్ఫోటము. సం. యుద్ధము. రూ.
సంహతము. సం.విణ. చక్కఁగాఁజేరినది; దృఢసంయోగము గలది.
సంహతలము. సం. వ్రేళ్ళు ఒకటికొకటి కలిపి చాఁచి, కూర్చిన చేదోయి, కై మోడ్పు.
సంహతి. సం. సమూహము.
సంహననము సం. శరీరము, [చేయుట.
సంహరణము సం. చంపుట, నాశము
సంహరించు. సం. స. క్రి. చంపు.
సంహర్త } సం విణ. సంహరించు
సంహారకుఁడు } వాఁడు.
సంహారము. సం. సంహరణము; నరక భేదము; ప్రళయము; సంక్షేపము.
సంహిత. సం. వర్ణసంయోగము; వేదము నందలి భాగము; భాగవత సంహిత సూతసంహిత మొ॥; మన్వాది ప్రోక్త ధర్మశాస్త్రము. [మిళితము.
సంహితము. సం. విణ. కూడుకొనినది;
సంహూతి. సం. అనేకులు చేరి పిలిచిన పిలుపు.
సంహృతము. సం.విణ సంహరింపఁబడినది
సంహృతి. సం. సంహారము.
సకలము. సం. విణ. సమస్తము; కళతోఁ గూడినది; సగుణబ్రహ్మము.
సకలాతిహౌదాలు. బ. ఉన్నతోఁ చేయఁ బడిన పరుపులుగల హౌదాలు.
సకలా(ళా)తు. మేలైన కంబళిదినుసు.
సకి. సఖి, చెలికత్తె; ఆఁడుది.
సకివ. కృతిమపక్షి; కీఁచుకీఁచుమను ధ్వని; కీచుబిళ్ల; బొమ్మ.
సకినంపుఁబులుఁగు. శకునాక్షి, సకినము చెప్పెడు గూబవంటి పక్షివిశేషము.
సకినము. శకునము; శుభాశుభసూచక వాక్కు.
సకినలమంచము. సం. కీఁచుకీఁచుమని మ్రోఁగెడు మంచము, రవమంచము; కోళ్లు బొమ్మలుగా చేసిన మంచము.
సకినాలవులుఁగు. శకునాక్షి.
సకియ. సఖి, చెలికత్తె; ఆఁడుది.
సకిలించు. అ. క్రి. హేషించు, గుఱ్ఱము కూయు.
సకిలింత } హేష, గుఱ్ఱపుకూఁత.
సకిలింపు }
సకుఁడు చెలికాఁడు, సఖుఁడు.
సకృత్తు. ఒకమాఱు.
సకృత్ప్రజము. సం. కాకి; సింహము.
సక్తము. సం.విణ. ఒకటతగిలినది; అంటుకొనినది; తగులుపడినది.
సక్తుఁడు. సం. విణ. తగులుపడినవాఁడు.
సక్తుఫల. సం. జమ్మి†.
సక్తువు. సం. పేలపిండి, పొడిపిండి.
సక్థి. సం. తొడ, ఊరువు.
సఖి. సం. చెలికత్తె; స్నేహితుఁడు; సహాయుఁడు.
సఖుఁడు. సం. స్నేహితుఁడు; సహాయుఁడు.
సఖ్యము. సం. స్నేహము.
సగంధుఁడు. సం. జ్ఞాతి. విణ. గంధముతోఁ గూడినవాఁడు.
సగటు. చదరంగమునందు శకటము; సామాన్యము. [సరాసరి.
సగటుసమాఱు. గ్రా. అవ్య. సమారమి,
సగతు. గుఱ్ఱపుపల్లముమీఁద కెంపులు చిగుళ్ళనుపచ్చలు ఆకులును రవలు పూవులును గా సంతరించి ఏర్పఱచిన బంగారు తీఁగె మోడిపని.
సగము. అర్ధము, అర్ధభాగము.
సగరుఁడు. సం. ఒకచక్రవర్తి.
సగర్భ్యుఁడు. సం.ఒక తల్లికడుపునఁబుట్టిన వాఁడు, తోఁబుట్టువు.
సగిన. రూ. సకిన.
సగిలించు. అ.క్రి. రూ. సకిలించు.
సగిలింత. రూ. సకిలింత.
సగుటు. సరాసరి.
సగోత్రుఁడు. సం. దాయ, జ్ఞాతి,

సగ్గారి. నక్క.
సగ్గాలము. సృగాలము, నక్క.
సగ్గిసముగ్గిసలు. బ. ఉడ్డుగుడుపు.
సగ్గు. అ.క్రి. అడఁగు; తగ్గు; క్రుళ్ళు.?
సగ్గుబియ్యము. ఒక విధమైన కృత్రిమ ధాన్యము.
సగ్గిడ. చెంబు.
సగ్ధి. సం. పొత్తు, పొత్తుగుడుపు, నలుగురు ఒకచోటఁజేరి భుజించుట.
సచివుఁడు. సం. మంత్రి; స్నేహితుఁడు; సహాయుఁడు. (శృంగార నాయకునకు సచివులునలువురు — పీఠమర్దుఁడు, విటుఁడు, చేటుఁడు, విదూషకుఁడు.)
సచ్చేము. చిల్లరరొక్కము పవ్వ.
సచ్చు. అ.క్రి. రూ. చచ్చు.
సచ్ఛూద్రుఁడు సం. గొల్ల; మంగలి.
సజగ్ధి. సం. రూ. సగ్ధి.
సజావు. హిం.విణ. క్రమమైన; స్పష్టమైన.
సజ్జ. సం. కవచము; అలంకరణము.
సజ్జక. సం. పడకిల్లు.?
సజ్జన. సం. రాజాదులు ఎక్కుటకై అలంకరించి యేనుఁగును సిద్ధపఱచుట.
సజ్జనము. సం. యుద్ధమునకై సేనను సిద్ధపఱచుట; పదార్థములనొకచోఁజేర్చుట; బెత్తములవారు సందడిలేక తొలఁగించుట; రక్షణకై సైన్యమునుంచుట, పారా; కావు; శిబిరరక్షణము కొఱకు చుట్టు బెట్టిన వెలుగు.
సజ్జనుఁడు. సం. సాధువు; కులీనుఁడు, వేద విహితాచారము గలవాఁడు.
సజ్జితము. సం. విణ. కవచముతొడిగినది; అలంకరింపఁ బడినది.
సజ్జుఁడు. సం విణ. కవచము తొడిగిన వాఁడు; అలంకరింపఁ బడినవాఁడు
సజ్జె. సస్యవిశేషము; బుట్ట; శయ్యాగృహము. సూతికాగృహము. విణ. అమితము; బ. గంటెలు, ధాన్యవిశేషము.
సజ్జెకము. విణ. మనోజ్ఞము.
సజ్జెకట్టు. విణ. అమితము;
సజ్జెనకోల. బెత్తము.
సజ్జెపట్టు. శయ్యాగృహము.
సజ్జెరసము. సర్జరసము.
సజ్జెకారము. సర్జికాక్షారము, సర్జకవృత్తమున నెత్తెడియుప్పు.
సజ్జారము. ఏనుఁగును కట్టుచోటు.
సట. కపటము, మోసము. సం. వ్రతుల జడ; జూలు.
సడ. తసి, దట్టమగునాఱు వరుస.
సడగరము. తొట్రుపాటు, సంభ్రమము.
సడపు. స. క్రి. అపహరించు.
సడలు. ఊడుట; జాఱుట; వదలుట. అ. క్రి ఊడు; జాఱు; వదలు; వీడిపోవు.
సడలుచు. ప్రే. సడలఁజేయు. రూ. సడల్చు. [సడలించు.
సడలువడు. అ. క్రి. సడలు. ప్రే. సడలు
సడవ. త్రోవ.
సడి. అపకీర్తి; నింద; జాడ.
సడించు. స. క్రి. దంచు. [బియ్యము.
సడింపులు. ఎసటిపోఁతలుగా దంచిన
ఎడికుడక. భక్ష్యవిశేషము
సడికె. ముక్కు మెడత్రాడు, రూ. సడికియు.
సడిసన్న. నిర్లక్ష్యము.? విణ సడి చనినట్టి.
సడుగు. ఒడ్డారము. ? [పర్యా.
సడ్డ. శ్రద్ధ, అక్కఱ; గణన, లక్ష్యము,
సడ్డకుఁడు. తోడియల్లుఁడు. [చేయు.
సడ్డసేయు. స. క్రి. లక్ష్యపెట్టు, గణన
సణుగు బాధ.
సత స ఏడు, సప్తకము.
సతకడములు. బ. చదువులు.
సతతపసులటెంకి. స్వర్ణది, సురదీర్ఘిక, ఆకాశగంగ.
సతతము సం. క్రి. విణ. ఎల్లప్పుడు. విణ. నిరంతరము, ఎడతెగనిది.
సతనాలుకలదునీఁడు } అగ్ని, సప్త
సతనాల్కలజేజే } జిహ్వుఁడు.
సతము. విణ సతతము, శాశ్వతము.
సతహుమాదణి. సప్తాశ్వుఁడు, సూర్యుఁడు.
సతాయించు. హిం. స. క్రి. హింసించు, బాధించు.
సతి సం. సాధ్వి, పతివ్రత; దక్షపుత్రి, సతీదేవి, పార్వతి; స్త్రీ.
సతీనకము. సం. లంకలు, సూఁగుదోసకాయ; గుండ్రని సెనగలు, బటాణీలు.

సతిపతి సం. శివుఁడు.
సతీర్థ్యుఁడు. సం. సహపాఠి.
సత్కరించు. సం. స క్రి. సమ్మానించు.
సత్కారము సం. సమ్మానము.
సత్కార్యము. సం. వేదవిహితకర్మము.
సత్కృతి. సం. సమ్మానము [బడినవాఁడు.
సత్కృతుఁడు. సం. విణ. సత్కరింపఁ
సత్క్రియ. సం. సత్కారము.
సత్త. సత్తువ సం. ఉనికి; మంచితనము.
సత్తముఁడు. సం. విణ. అందఱికంటె మంచివాఁడు; అందఱికంటె పూజ్యుఁడు; శ్రేష్ఠుఁడు. [సత్రము.
సత్తరువు. అన్నప్రదానగృహము,
సత్త. స. ఏడు, సప్తకము
సత్తి. శక్తి, పార్వతి; ఆయుధవిశేషము; బలము; శక్తిఋషి. వశిష్ఠునికొడుకు.
సత్తికాలువు. కుమారస్వామి, శక్తిధరుడు
సత్తిదొరవెనలి. ఆకాశము.
సత్తినెచ్చెలి. లక్ష్మి.
సత్తిరా. శివుఁడు.
సత్తిరాపగఱు. మన్మథుఁడు.
సత్తు. లోహభేదము, సీసము; పేలపిండి; సత్త్వము; సత్యము. సం. నక్షత్రము.? విణ. ఉన్నది, ఉన్నవస్తువు; ఆత్మ, బ్రహ్మము; చదువరి; పూజ్యము; శ్రేష్ఠము; సత్యము; సాధువు, మంచిది.
సత్తువ. శక్తి, శరీరబలము.
సత్తెనంగ. సస్యవిశేషము.
సత్పథము. సం. మంచిమార్గము; సదాచారము; నక్షత్రమార్గము.?
సత్యంకారము. సం. క్రయవిక్రయముల గట్టిమాటకై ముందిచ్చెడి ధనము, జట్టి, బంచకరువు, బయానా.
సత్యము. సం. నిజము; ఒట్టు; కృతయుగము; సత్యలోకము. విణ. నిజమయినది; త్రికాలాబాధ్యమైనది, ఆత్మ, బ్రహ్మము.
సత్యవచనుఁడు. సం. ఋషి. విణ. సత్యవాది. [కూర. విణ. సత్యముగలది.
సత్యవతి. సం. వ్యాసునితల్లి; సోమిద
సత్యావతీసుతుఁడు. సం. వ్యాసుఁడు
సత్యాకృతి. సం. సత్యంకారము.
సత్యానృతము. సం. వ్యాపారము, వాణిజ్యము.
సత్యాపనము. సం. సత్యంకారము.
సత్రము. సం. ధర్మశాల, అన్నప్రదానగృహము; అనేకదినములు చేసెడియజ్ఞము; నిరంతరదానము; అరణ్యము; కపటము. విణ. మంచివారిని కాపాడునది.
సత్రశాల. సం. నిత్యాన్నదానము చేసెడుగృహము. [వాఁడు.
సత్రి. సం. ఎడతెగక దానముచేయు
సత్త్వము. సం. సత్తు; బలము; సత్వగుణము స్వభావము; మనస్సు; ప్రయత్నము; ప్రాణము; ద్రవ్యము; పిశాచాది; జంతువు.
సత్వరము. సం. క్రి. విణ. త్వరితము, వేగము. విణ. వడిగలది.
సద. ఆకుమీఁదినూఁగు.
సదనము. సం. ఇల్లు; జలము.
సదమదమగు. అ. క్రి. నలఁగు.
సదమదము. విణ. నలఁగినది; సంహారము
సదమదముసేయు, సదమదమొనర్చు } స. క్రి. నలఁచు; చంపు. రూ. సదమదమొనరించు.
సదము. సం. రూ. సదస్సు.
సదరహి హిం. విణ. సదరు.
సదరు విణ. పైనచెప్పిన, అ.
సదరుబోయులు. బోయలలో నొకజాతి.
సదసద. విణ. సదమదము.
సదస్యము. వ్య. మహాదాశీర్వాదపుసభ.
సదస్సు. సం. సభ, ధర్మజ్ఞులసభ, యజ్ఞసభ. రూ. సదము
సదస్యుఁడు. సం. యజ్ఞవిధిపరీక్షాధికారి; సభ్యుఁడు; సభవారితోఁబాటు కూర్చుండినవాఁడు.
సదా. సం అవ్య. ఎల్లప్పుడు.
సదాగతి. సం. వాయువు; స్వర్గము; మోక్షము; సూర్యుఁడు; మంచిప్రభువు.
సదాటు. విణ దృఢము. [రుఁడు.
సదాతనుఁడు. సం. విష్ణువు. విణ. శాశ్వ
సదానీర. సం. కరతోయానది.
సదాప. మిశ్రేయ+.
సదాముస్తె. ఒకానొక చెట్టు

సదావృత్తి. వ్య. బైరాగులు మొదలగు వారికిచ్చెడు వంటసామగ్రి.
సదాశివుఁడు. సం. శివుఁడు.
సదృక్షము. సం.విణ పరి, సమానము.
సదృశము సం.విణ. సమానము; తగినది.
సదేశము. సం. సమీపము. విణ. సమీపమైనది.
సద్దు. ధ్వని.
సద్మము. సం. ఇల్లు; జలము.
సద్యము. సం. అవ్య. అప్పుడు, వెంటనే
సధర్మము. సం.విణ. సమానము; ధర్మముతోఁ గూడినది. [వాఁడు.
సధ్ర్యంచుఁడు. సం. విణ. కూడఁబోవు
సనగ. రూ. సెనగ.
సనత్కుమారుఁడు. సం. వైద్యశాస్త్రకర్తయగు బ్రహ్మకుమారుఁడు, సనత్సుజాతుఁడు.
సనదు. దానపత్రము; యోగ్యతాపత్రము ప్లీడర్లకిచ్చు పట్టా; ఆజ్ఞాపత్రము.
సనాతనము. సం. విణ. శాశ్వతము.
సనాతనుఁడు. సం. బ్రహ్మ; విష్ణువు; శివుఁడు; బ్రహ్మమానసపుత్రుఁడు.విణ. శాశ్వతుఁడు.
సనాథ. సం. మగవాలు.
సనాథము. సం.విణ. నాథుఁడుగలది.
సనాభి. సం. జ్ఞాతి. విణ. సమానుఁడు.
సని. శనిగ్రహము సం. అధ్యేషణ.
సనివారము మి. శనివారము. [మైనది.
సనీడము. సం. సమీపము. విణ. సమీప
సను. అ. క్రి. రూ. చను.
సనెకలు. రూ. సన్నెకల్లు.
సన్న. సైగ, హస్తాదులచేత చేసెడుసంజ్ఞ
సన్నకద్రువు. సం. మోరటి†.
సన్నగాఁడు. చీమ. విణ. అల్పుఁడు.
సన్నగాలి. మందమారుతము.
సన్నగాళె. తిరుచిన్నము, వాద్యవిశేషము
సన్నగిలు } అ. క్రి. సన్నమగు, క్షీణించు
సన్నగిల్లు } రూ. సన్నగించు.
సన్నదు. రూ. సనదు.
సన్నద్ధుఁడు. సం.విణ.సిద్ధమయినవాఁడు; యుద్ధము కు సిద్ధమైనవాఁడు, కవచము తొడిగినవాఁడు.
సన్నన. సన్నఁదనము.
సన్నపాకులగన్నేరు. శతపుంతము†.?
సన్నపిల్లి. సాలెపురుగు.
సన్నపుబట్ట. సుచేలము.
సన్నపువల. జాలభేదము.
సన్నపువాఁడు. విణ. అల్పుడు.
సన్నమండెఁగలు. బ.శాలిధాన్యవిశేషము.
సన్నము. తనుత్వము; నాణెము; పలిపె. విణ. శ్లక్ష్ణము, సూక్ష్మము.సం.అల్పము; పొట్టిది. కృశించిన ; అవసన్నము; శిథిలము.
సన్నయము. సం. వెనుక నున్నదండు; సమవాయము; సమూహము.
సన్నయేల°. చిట్టేలకి†.
సన్నరాష్ట్రము. రాస్న†.
సన్నవాఱు, అ. క్రి. పల్నగిల్లు.
సన్ననన విణ సులభము.
సన్నహనము సం. కవచాదులు తొడుగుట; ప్రయత్నించుట.
సన్నాయి. నాగసరము.
సన్నాసి. సంన్యాసి.
సన్నాహము. సం. కవచము; ప్రయత్నము.
సన్నాహ్యము సం. యుద్ధమునకుఁ దగిన యేనుఁగు; సన్నాహయోగ్యము.
సన్ని. తుపాకి కొనను చెక్కియుండెడు బాఁకువంటికత్తి. [చుట.
సన్నికర్షణము. సం. సమీపము; సమీపించ
సన్నికర్షము. సం. సమీపము, చేరువ.
సన్నికల్లు. వా. సన్నెకల్లు.
సన్నికృష్టము. సం. సమీపము. విణ. సమీపించినది; సమీపమైనది.
సన్నిధానము. సం. సమీపము;ఆశ్రయము
సన్నిధి. సం. సమీపము, చేరువ; దాపున నుండుట.
సన్నిపాతము. సం. జన్ని; కలయిక.
సన్నిభము. సం. విణ. సమానము.
సన్నివిష్టుఁడు. సం. విణ. సమీపించినవాఁడు; ఉన్నవాఁడు; కూర్చుండినవాఁడు.
సన్నివేశము సం. రచన; పట్టణాదులకు వెలుపలనుండెడి మైదానము.
సన్నిహితము. సం. విణ. సమీపించినది.

సన్ని. రూ. సన్ని. [ముచేయఁబడినది.
సన్నుతము. సం. విణ. చక్కఁగా స్తోత్ర
సన్నుతి. సం. చక్కని స్తోత్రము; చక్కఁ
గాస్తుతించుట. [త్రముచేయు
సన్నుతించు. సం. స.క్రి. చక్కఁగాస్తో
సన్నె-కల్లు. నూఱెడుఱాయి, పేషణి.
సన్న్యసించు. సం.స.క్రి. కామ్యకర్మము
లనువిడుచు; సంన్యాసదీక్షను గైకొను.
సన్న్యస్తము సం.విణ.సంన్యసింపఁబడినది.
సమర్పింపఁబడినది.
సన్న్యాసము.సం.కామ్యకర్మములవిడుపు;
తురీయాశ్రమము; బ్రహ్మస్థితి.
సన్న్యాసి.సం.విణ సన్న్యాసముగలవాఁడు
సన్మాననము. సం. గౌరవించుట.
సన్మానము. గౌరవము.
సన్మానించు. సం.స.క్రి. గౌరవించు.
సన్మానితము. సం విణ. గౌరవింపఁబడి
నది; సమర్పింపఁబడినది. [గ్గము.
సన్మార్గము. సం. సదాచారము; వేదమా
సన్య. సంజ్ఞ, సైగ.
సపంక్తి. సం. సమానమైన పంక్తి.
సపత్ని. సం. సవతి.
సపత్నుఁడు సం. శత్రువు.
సపము. వా. శవము.
సపర్య. సం. పూజ; సేవ.
సపాట-ము. విణ. మట్టము.
సపిండీకరణము. సం చచ్చినపంన్రెండవ
దినమునందుఁ జేసెడు సంవత్సరాంత
శ్రాద్ధము. [జ్ఞాతి.
సపిండుఁడు. సం. ఏడు తరముల లోపలి
సపీతి. సం. సహపీతి, ఆత్మీయులు పది
మంది చేరి యేక కాలమున చేసెడి
పానము.
సప్తకము. సం. స ఏడు. [మొలనూలు.
సప్తకి. సం. ఏడుపేటలుగల ఆఁడుదాని
సప్తజిహ్వుఁడు. సం అగ్నిహోత్రుఁడు.
(సప్తజిహ్వలు—కాళి, కరాళి, మనో
జవ, సులోహిత, సుధూమ్రవర్ణ,
స్ఫులింగిని, విశ్వరుచి)
సప్తతంతువు. సం. యజ్ఞము.
సప్తతి. సం. స. డెబ్బది.

సప్తదశకము. సం పదునేడు.
సప్తదశము. సం. విణ. పదునేడవది.
సప్తపత్రము. సం. ఏడాకులపొన్న†;
ఏడాకులరఁటి†
సప్తపది సం. ఏడడుగులు;ఏడుపదములు
సప్తపర్ణము. సం. రూ. సప్తపత్రము.
సప్తమము. సం. విణ. ఏడవది.
సప్తమి సం ఏడవతిథి. [గింజ†;సంబరేను†
సప్తల. సం. విరజాజి†; కలిగొట్టు†; గురి
సప్తహస్తుఁడు. సం. అగ్నిహోత్రుఁడు.
సప్తార్చి. సం. అగ్నిహోత్రుఁడు. విణ.
క్రూరదృష్టిగలవాఁడు.
సప్తాశ్వుఁడు. సం. సూర్యుఁడు.
సప్తి. సం. గుఱ్ఱము.
సప్పుఁజెక్క. ఆశ్లేషానక్షత్రము.
సప్పము. సర్పము. [గూడినది.
సఫలము.సం. విణ.సార్థకము;ఫలముతోఁ
సఫేదు. హిం. తెలుపు. విణ. తెల్లనిది.
సబ్ కలెక్టరు ఇం. కలెక్టరుక్రింది యధికారి.
సబబు. హిం. కారణము.
సబము. పీనుఁగు, శవము.
సబరము. పీనుఁగు.
సబళము. అత్తలము, ఆయుధవిశేషము.
సబాము. స్వభావము.
సబాసు. అవ్య. సెబాసు.
సబిడి. ఆయుధవిశేషము.
సబురు. హిం. ఓడప్రయాణము.
సబ్బండు. హిం. విణ. అనేకభేదములు
గలది; అబద్ధోక్తి.
సబ్బు. సోపు,బిడ్డునుముఱికినిపోఁగొట్టెడు
ఒక విధమైన కారము, మలారి.
సబ్బుబియ్యము. రూ. సగ్గుబియ్యము.
సబ్రహ్మచారి. సం. (వేదాధ్యయనము
నందు) సహపాఠి.
సభ. సం. పదిమంది కూర్చుండు
చావడి; గృహము; పెద్దలసమూహము;
కొలువుకూటము;సమూహము;జూదము;
వేదవిదులైనవారి సన్నిధి.
సభర్తృక. సం. ముత్తైదువ.
సభాజనము. సం. గమనాగమనాదుల
యందు బంధుమిత్రాదుల నాలింగనా

దులచేత సంతోషపఱచుట, క్షేమాదుల నడుగుట; సుఖపెట్టుట.
సభాసదుఁడు } సం. సభ్యుఁడు, సభలో
సభాస్తారుఁడు } నున్న వాఁడు.
సభికుఁడు. సం. జూదమాడించువాఁడు.
సభ్యము. సం. హోమ రహితాగ్ని. విణ. సభకు సంబంధించినది.
సభ్యుఁడు. సం. విణ. సభయందుండు వాఁడు సాధువు; విశ్వాసపాత్రుఁడు; సత్కుల ప్రసూతుఁడు.
సమ. సం. సంవత్సరము. [దామర†.
సమంగ. సం. మంజిటి†; ముడుఁగు
సమంజసము. సం. న్యాయము. విణ న్యాయముతోఁ గూడినది; యోగ్యమైనది; మంచిది.
సమంతదుగ్ధ. సం. జెముడు†.
సమంతభద్రుఁడు. సం. బుద్ధదేవుఁడు.
సమకట్టు. సన్నాహము. అ. క్రి. ఉద్యోగించు, యత్నించు. స. క్రి. సిద్ధపఱచు; ఏర్పఱచు; చేయు.
సమకుఱు }
సమకూడు } అ. క్రి. చేకూఱు, లభించు; సంభవించు, సిద్ధించు.
సమకూరు }
సమకూరుచు. ప్రే. సమకూరఁజేయు. రూ. సమకూర్చు.
సమకొను. అ. క్రి. లభించు; సిద్ధించు.
సమకొల్పు ప్రే. లభింపఁజేయు, సిద్ధింపఁజేయు; సిద్ధపఱచు; వహించు.
సమకోలు. లభించుట, సిద్ధించుట; సమ్మతి.
సమక్షము. సం. ఎదుట; ప్రత్యక్షము.
సమగ్రము. సం. విణ. సమస్తము.
సమగ్రిమ-ము. సం. సమగ్రత.
సమజము. సం. అడవి; పశుసమూహము.
సమజ్ఞ. సం. కీర్తి, యశము. సమత్వము.
సమచౌకము. మి. విణ. నలుచదరము
సమజ్య. సం. సభ, కీర్తి. [సమత్వము.
సమత. సం. కావ్యగుణములలో నొకటి;
సమత్వము. సం. బ్రాహ్మిస్థితి; సామ్యము; సమవర్తిత్వము; మధ్యస్థత్వము.
సమదర్శి. సం. విణ. సర్వభూతములను సమముగాఁ జూచువాఁడు, సర్వత్ర బ్రహ్మదృష్టి గలవాఁడు.
సమదృష్టి. సం. సర్వభూతములను సమముగాఁ జూచు చూపు, సర్వత్ర బ్రహ్మదృష్టి. విణ. సమదర్శి
సమధికము. సం. విణ. అధికము; మిక్కిలి యెక్కువ.
సమధిగమము. సం. పొందుట.
సమను. ఇం. విచారణకై న్యాయాధికారులవలనఁ బిలువఁబడుట.
సమన్వితము. సం. విణ. కూడుకొన్నది,
సమపదము. సం. విలుకాఁడు రెండు కాళ్ళతో సమముగా నిలుచుట.
సమభిహారము. సం. చెప్పినది త్రిప్పి చెప్పుట; అత్యంతము.
సమము. సం. విణ. సమానము; సమస్తము; సాధువు; బ్రహ్మము.
సమయపడు. మి. అ. క్రి. సంకేతితమగు
సమయము. సం. శపథము; ఆచారము; కాలము; ఉచితకాలము; సిద్ధాంతము; బుద్ధి; సంకేతము; ఆజ్ఞ.
సమయు. అ. క్రి. చచ్చు; నశించు.
సమరత. సమర్త.
సమరథుఁడు. సం. ఒక్క విలుకానితో సరిగా నిలిచి పోరెడి యోధుఁడు.
సమరము సం. యుద్ధము.
సమరసము సం. ఏకరసము, అభిన్న స్వభావము, అభేదము; సమానరాగము.
సమర్త. స్త్రీ ప్రథమఋతువు.
సమర్తాడు. అ. క్రి. రజస్వలయగు.
సమర్థనము. సం. పట్టినది తగినట్టు నెఱవేర్చుట; శంకను తొలఁగించుట, సమాధానము నొసఁగుట.
సమర్థము. సం. విణ అన్వయ యోగ్యమైన యర్థము గలది; హితమయినది; శక్తిగలది.
సమర్థించు. సం. స. క్రి. పట్టినది తగినట్టు నెఱవేర్చు; శంకను తొలఁగించు, సమాధానము నొసఁగు.
సమర్థుఁడు సం. విణ. నేర్పరి; బలవంతుఁడు, గట్టివాఁడు.
సమర్థకుఁడు. సం. విణ. వరమునిచ్చువాఁడు

సమర్యాదము. సం. సమీపము. విణ. మర్యాదతోఁ గూడినది.

సమవకారము. సం. రూపక భేదము.

సమవర్తి. సం. యముఁడు విణ. అంతట సమముగా వర్తించువాఁడు.

సమవాయము. సం. సమూహము; కూడిన సంబంధము, కూడుకొనుట.

సమవేతము. సం. విణ. కూడిన సంబంధము నొందినది, కూడుకొన్నది.

సమశయ్య. సం. విణ. సమానముగా శయనించుట. [వినా. కలసియుండునది.

సమష్టి. సం. సమస్తము; సమూహము.

సమష్టిల. సం. ఏఱువంగ†; గురజకూర.

సమసకము రూ. సమాసకము.

సమసనము. సం. సంక్షేపము; సమాసమున పదముల నేకము చేయుట.

సమసారము. సంసారము.?

సమసీసము. మల్లబంధ విశేషము.

సమసుప్తి. సం. మహాప్రళయము.

సమస్తము. సం విణ. అంతయు, సర్వము; సఫలము; పిండీకృతము.

సమస్య. సం. కై పదము, కవిశక్తి పరీక్ష కొఱకు ఇచ్చెడి పద్యపాదము.

సమాంసమీన. సం. ఏఁటేఁట నీనెడి యావు

సమాకర్షి, సం. విణ. దూరము వ్యాపించునట్టి పరిమళము. [యాకర్షించు.

సమాకర్షిలచే. సం. స. క్రి. మిక్కిలి

సమాఖ్య. సం. యశము; బందుకట్టు; పేరు.

సమాగతము. సం విణ. చక్కఁగా వచ్చినది; పొందికగలది.

సమాగమము. సం. చక్కనిరాక; పొందిక

సమాఘాతము సం. యుద్ధము; వధము.

సమాచారము. సం. సదాచారము; చక్కఁగా నడపుట. వా. వృత్తాంతము.

సమాజము. సం. పశువులకంటె నితరమైన మనుష్య సమూహము; ప్రామాణికులుండు స్థలము, సభ; ఉత్సవములలో గలగుంపు; ఏనుఁగు.

సమాజ్ఞ. సం. కీర్తి.

సమాధానపడు మి. అ. క్రి. సమ్మతిపడు. ప్రే. సమాధానపఱుచు.

సమాధానము. సం. తత్పరత, చిత్తైకాగ్రత; జవాబు, ఉత్తరము.

సమాధి. బ్రాహ్మీస్థితి; ఒక యర్థాలంకారము; కావ్యగుణములలో నొకటి; సమర్థనము; నియమము; నిశ్చలబుద్ధి; ధ్యానము.

సమానము. సమ్మతి. సం. నాభియందలి వాయువు, పంచప్రాణములలో నొకటి. విణ. తుల్యము; ఒకటి; సాధువు.

సమానోదర్యుఁడు. సం. ఒకతల్లి కడుపునఁ బుట్టినవాఁడు, తోఁబుట్టువు.

సమాపకము. సం. విణ. ముగించునది; వధించునది. [వధించుట.

సమాపనము. సం. ముగించుట, పరిపుచ్చుట,

సమాప్తము. సం విణ. సమాప్తినొందినది.

సమాప్తి. సం. ముగియిక; అవసానము, అంతము

సమాప్తించే. సం. స. క్రి. సమాప్తముచేయు

సమాప్యము. సం. విణ. ముగియఁదగినది; చావఁదగినది.

సమాలంభము. సం. మైపూఁత, చందనము మొదలగువాని పూఁత; నలుఁగు పెట్టుట; చంపుట.

సమావృత్తుఁడు. సం. వేదాధ్యయనానంతరము ఇఁక గృహస్థుఁడవు కమ్మని గురువుచే ననుజ్ఞపొందినవాఁడు.

సమావేశము. సం. ఒకచోటఁ గలసియుండుట; ప్రవేశము.

సమావేశితము. సం. విణ. ఒకచోటఁ గలసియుండినది; ప్రవేశించినది.

సమాశ్రయణము. సం. శరణాగతి.

సమాసంజనము. సం. తగులము.

సమాసంజితము. సం. విణ. తగిలినది.

సమాసకము. సం. శుద్ధాంధ్రపదముల సమూహము.

సమాసము. సం. సంక్షేపము; విభక్తి లోపముచేసిన పదముల యేకీభావము.

సమాసార్థ. సం. సమస్య.

సమాహారము. సం. రాశిచేయుట; సంక్షేపము. రూ. సమాహరణము.

సమాహితుఁడు. సం. విణ చక్కఁగా ఉంచఁబడినవాఁడు; అంగీకరింపఁబడినవాఁడు; సమాధియందున్నవాఁడు.

సమాహృతము. సం. విణ. సంక్షేపింపఁ బడినది. [క్షేపము.

సమాహృతి. సం. సంక్షిప్తగ్రంథము; సం

సమాహ్వయము. సం. పేరు; ప్రాణిద్యూతము; యుద్ధము. [సంగమము.

సమితి. సం. సమూహము; యుద్ధము;

సమిత్తు. సం. యుద్ధము; సమిధ.

సమిధ. సం. చిదుగు; వంటచెఱకు; హోమకాష్ఠము.

సమిన్మహి. సం. యుద్ధభూమి.

సమీకము. సం. యుద్ధము;

సమీకరణము. సం. ఒకటిగాఁజేయుట.

సమీకృతము. సం. విణ. ఒకటిగా చేయఁ బడినది.

సమీక్ష. సం. తత్వము; బుద్ధి; చక్కఁగా చూచుట; మీమాంసాశాస్త్రము; యత్నము. [చక్కఁగా నిరూపించుట.

సమీక్షణము. స. చక్కఁగా చూచుట;

సమీక్ష్యకారి. సం. విణ. చక్కఁగా ఆలోచించి పనలు చేయువాఁడు.

సమీచీనము సం. సత్యము. విణ. సత్యమైనది; మంచిది; పరిశుద్ధమైనది; తగినది

సమీపము సం. చేఱువ, దగ్గఱ. విణ. చేరువైనది.

సమీపించు. సం. అ. క్రి. చేరువయగు.

సమీరణము సం. వాయువు; మరువము†

సమీరణుఁడు సం. వాయువు; బాటసారి

సమీరము. సం. వాయువు.

సమీరితము సం. విణ. చేర్పఁబడినది; పాఱవేయఁబడినది.

సమీరుఁడు. సం. వాయువు.

సమీహితము. సం. విణ. కోరఁబడినది.

సముందనము. సం. తేమము, తడియుట.

సముఁడు. సం విణ. సమానుఁడు, పరమాత్మ

సముఖుఁడు. సం. విణ. మాటలమారి.

సముచ్చయము. సం. రాశిగా చేయుట; ఒక అర్థాలంకారము; చకారార్థము (అదియు ఇదియు అని).

సముచ్ఛ్రయము సం. ఉన్నతి; మిక్కిలి పొడుగు; దైర్ఘ్యము; విరోధము. రూ. సముచ్ఛ్రాయము. [పొడుగైనది.

సముచ్ఛ్రితము. సం. విణ. మిక్కిలి

సముజ్ఝితము సం. విణ. విడిచిపెట్టఁబడినది

సముతు. కట్టుపాటు; తాలూకాలో నొక భాగము. [పట్టువరుచు.

సముతుపడు. అ. క్రి. పట్టువడు. ప్రే.

సముత్థానము. సం. ప్రయత్నము; వ్యాధినిర్ణయము. [పాతిన సేనము.

సముత్పింజము. సం మిక్కిలి కలఁత

సముదయము. } సం. ఊర్ధ్వగతి, పైకి
సముదాయము. } లేచుట; చక్కని యుదయము; సమూహము; యుద్ధము.

సముదాయించు. అ క్రి ఓదార్చు.

సముదీర్ణము. సం. విణ. స్తుతింపఁబడినది; అత్యధికము.

సముద్గకము. సం. బరిణి; నగలపెట్టె, సంపుటము. రూ. సముద్గము.

సముద్దారు—ఁడు. హిం. కొన్ని గ్రామములకధికారి.

సముద్ధతుఁడు. సం. విణ గురువుచే శిక్షింపఁబడనివాఁడు, అవినీతుఁడు.

సముద్ధరణము. సం. మీఁదికెత్తుట, ఉద్ధరించుట. [పూసికొను.

సముద్ధూళించు. సం. స. క్రి. (విబూది)

సముద్భాషించు సం. స. క్రి. స్తుతించు.

సముద్ర నవనీతము. సం. చంద్రుఁడు; అమృతము.

సముద్రము. సం. మున్నీరు, సాగరము. (సప్తసముద్రములు—లవణ సముద్రము, ఇక్షు సముద్రము, సురా సముద్రము, సర్పిస్సముద్రము, దధి సముద్రము, క్షీరసముద్రము, జలసముద్రము.)

సముద్రాంత. సం. తీఁటకసింద†; ప్రత్తిపిక్క† [బుట్టినది.

సముద్రియము. సం. విణ. సముద్రమునఁ

సముద్రుఁడు. సం. మున్నీరు, సరిత్పతి.

సమున్నద్ధుఁడు. సం. విణ. గర్వించినవాఁడు; చదువని తన్ను చదువరిగా నెంచుకొనువాఁడు; పుట్టినవాఁడు

సమున్నము. సం. విణ. ఆర్ద్రము.

సమున్నయము. సం. ఎగఁజిమ్ముట; చక్కని నీతి; పైకిఁ దీసికొనిపోవుట; మిక్కిలి రొత్తు.

సమూఢము. సం. విణ. ప్రోగుచేయఁబడినది; అప్పుడు పుట్టినది; వంగినది.
సమూరువు సం. చక్కని ఊరువులుంగల హరిణ విశేషము. [రూ. సమూహి ?
సమూహము. సం. గుంపు,సముదాయము.
సమూహ్యము. సం. యజ్ఞాగ్ని.
సమృద్ధి. సం. మిక్కిలి సంపద; మిక్కిలి వృద్ధి; నిండారుట. [గలవాఁడు.
సమృద్ధుఁడు. సం. విణ. మిక్కిలి సంపద
సమేతము. సం. విణ. కూడుకొన్నది.
సమేలము ఒద్దిక; చేరిక.
సమేళము. మిశ్రభావము.
సమ్మంధము. సంబంధము.
సమ్మకరల చీర. స్త్రీ వస్త్ర విశేషము.
సమ్మతము సం. విణ. సమ్మతింపఁబడినది. [ఇష్టము.
సమ్మతి. సం. అంగీకారము,అనుజ్ఞ;ఇచ్ఛ,
సమ్మతించు. సం. అ. క్రి. ఒప్పుకొను, అంగీకరించు. రూ. సమ్మతిల్లు.
సమ్మదము. సం. సంతోషము.
సమ్మర్దము. సం. రాయిడి; సంకులము; యుద్ధము.
సమ్మాననము. సం. గౌరవించుట.
సమ్మానము. సం. గౌరవము.
సమ్మానించు. సం. స. క్రి. గౌరవించు.
సమ్మానితము.సం విణ.గౌరవింపఁబడినది
సమ్మార్జనము. సం. విణ. శోధనము.
సమ్మార్జని. సం. శోధని, చీఁపురు.
సమ్మాళిగలు. బ. రూ. సంబాళిగలు.
సమ్మితము. సం. విణ. సరితూఁగినది, సమానము.
సమ్మియ. సమ్మె. [చేర్చు.
సమ్ముఖమిచ్చు. సం. స. క్రి. దగ్గఱకుఁ
సమ్ముఖము. సం. విణ. అభిముఖము.
సమ్ముదము. సం. మిక్కిలి సంతోషము.
సమ్మూర్ఛనము. సం. మిక్కిలి మూర్ఛ వొందుట; అంతటను వ్యాపించుట.
సమ్మృష్టము. సం. విణ. శోధింపఁబడినది.
సమ్మె. కట్టుపాటు.
సమ్మెట. పెద్దసుత్తె, ముద్గరము.
సమ్యక్కు. సం.సత్యవాక్కు;సమంజసము
సమ్రాట్టు. సం. రాజమండలమున కధిపతి యైనవాఁడు, రాజసూయయాగము చేసినవాఁడు, సార్వభౌముఁడు.
సయాము. గ్రా. స్వకీయము, సొంతము.
సయాట—ము. రూ. సయ్యాట.
సయి. సహశబ్దార్థకము.
సయికము. అల్పము;
సయికిలు. ఇం. సైకిలు, ద్విచక్రిక.
సయిగ. సంజ్ఞ, సైగ.
సయింపు. శాంతము.
సయిఁచు. అ. క్రి. సయించు, రుచించు. స. క్రి. ఓర్చు, సహించు.
సయిఁపు—డు. శాంతము, సైఁచుట.
సయితము. అవ్య. సహితము, సైతము.
సయితుఁడు. సవిత, సూర్యుఁడు.
సయిదోడు. సైదోడు, తోఁబుట్టువు.
సయిరణ. శాంతము.
సయిరించు. అ. క్రి. సైరణచేయు.
సేరు. 24 తులములయెత్తు; ధాన్యమాన విశేషము.
సేరుంబావు సవాసేరు.
సేల వస్త్రము.
సేలు. అప్ర రూ. సాలు.
సేవ. సం. కొలువు, శుశ్రూష, సేవ్యానుకూల కారిత్వము, సిసువరకము, సేవియ.
సేవంతి సం. శతపత్రి, లాక్షాపుష్ప, గులాబి†.
సేవకము. సం వీణాకరిపె
సేవకుఁడు. సం. అనుజీవి, కొలువుకాఁడు
సేవతి. సం పిన్నగోరంట†.
సేవనము. సం కొలువు; కట్టు.
సేవి సం విణ. సేవకుఁడు
సేవించు. సం. స క్రి కొలుచు; భక్తితో సేవింపఁదగినవారి చిత్తమునకనుసరించు.
సేవిక సం సేవియ, సేమ్యా.
సేవితుఁడు సం. విణ. సేవింపఁబడినవాఁడు.
సేవియ. సేమ్యా, గోదుమనూకతో సన్నగా తాలికలుచేసి పాలు పోసి వండెడు భక్ష్యవిశేషము.
సేవు దొంతి కుండ.
సేవె. రూ. సేవియ.
సేవ్య సం. బృంద†.
సేవ్యము. దున్నిసిద్ధముచేసినపొలము.సం. వట్టివేరు†; నీటివట్టివేరు†; రావి†; ఎఱ్ఱగన్నేరు†. విణ సేవింపఁదగినది.
సేవ్యుఁడు. సం. సేవింపఁదగినవాఁడు.
సేస. అక్షత; సేసఁబ్రాలు; పాపట.
సేసఁబ్రాలు. బ. తలఁబ్రాలు.
సేసకొప్పు. కొండెసిగ.
సేసలు. అక్షతలు.
సేళము. కారంభ, ప్రియంగువు†.

## సై

సై. ఉప. సహశబ్దార్థకము.
సైంధవము. సం ఇందుప్పు, లవణోత్తమము, సైంధవలవణము; గుఱ్ఱము; సింధుదేశము; అందుఁబుట్టిన గుఱ్ఱము. విణ. సింధువునఁబుట్టినది.
సైంహికేయుఁడు సం. రాహుగ్రహము.
సైఁచు అ. క్రి ఓర్చుకొను; రుచించు. స. క్రి. సహించు,ఓర్చు.
సైఁదము. గోదుమపిండి.
సైఁపు. ఓర్పు.
సైఁపుడు ఓర్పు.
సైకతము సం ఇసుకతిన్నె; ఇసుకనేల.
సైకతలింగము. సం. ఇసుకలింగము.
సైకము. సూక్ష్మత్వము. విణ సూక్ష్మము, చిన్నది.
సైగ. సయిగ, హస్తాదుల సంజ్ఞ.
సైడ్డు. ఇం ప్రక్క, పుట.
సైతము. అవ్య సహితము, కూడ.
సైతవాహిని. సం. బాహుదానది.
సైతాను. హిం. పిశాచముల యధిపతి.
సైదోడు. తోఁబుట్టువు.
సైపు. హిం. కత్తి.
సైద్ధాంతికుఁడు సం. విణ సిద్ధాంతము తెలిసినవాఁడు.
సైనికుఁడు. సం. కొత్వాలు, సేనాధిపతి. విణ. సేనతోఁజేరినవాఁడు.

సైన్యము. సం. సేన.
సైన్యుఁడు సం విణ సైనికుఁడు.
సైబు. ఆయుధవిశేషము.
సైరంధ్రి ద్రౌపది; గట్టువాలు; అంతః
 పురవు కావలికత్తె ? రూ. సైరింధ్రి.
సైరణ. సహనము.
సైరించు. అ. క్రి. సహించు, సైరణచేయు.
సైరింధ్రుఁడు సం. వేఁటాడెడి యొక
 సంకరజాతివాఁడు.
సైరికము. సం. దున్నెడియెద్దు. విణ
 నాఁగలి సంబంధమయినది [హాలికుఁడు.
సైరికుఁడు. సం. దున్నెడువాఁడు,
సైరిభము. సం. కారెనుపోతు; స్వర్గము.
సైరేయకము. సం. గోరంట†.
సైలరు. ఇం. ఓడలమీఁదపనిచేయువాఁడు.

## సొ

సొంటి. శుంఠి, పక్వముచేసియెండఁబెట్టిన
 అల్లము.
సొంటు. తప్పు, దోషము.
సొంతము విణ. స్వకీయము.
సొంపారు
సొంపిలు
సొంపిల్లు } అ. క్రి. యోగ్యమగు; శోభించు; సొంపగు.
సొంపు సమృద్ధి; సంతోషము; ప్రసన్నత;
 యోగ్యత; కాంతి; సుఖము; సౌందర్యము.
సొకనాని. దేవాలయముఖద్వారప్రదేశము.
సొక్కు. వా. ఇంచుకంత శరీర విస్మృతి.
సొగటము. అడ్డసార.
సొగటాలు. బ. పగడసాలాట; జూద
 మాడెడు సారెలు.
సొగటు. వాడు
సొగవు
సొగయిక } చొక్కు, పారవశ్యము.
సొగయు. అ. క్రి చొక్కు, మూర్ఛిల్లు.
 ప్రే సొగయించు.
సొగసు. అందము; పారవశ్యము; విలా
 సము; శృంగారము.
సొగసుకత్తె. విటకత్తె. విణ. అందగత్తె;
 శృంగార చేష్టలుగల స్త్రీ.
సొగసుకాఁడు. విటకాఁడు. విణ. అంద
 గాఁడు; శృంగారచేష్టలుగలవాఁడు.

సొగియించు. అ క్రి. సుఖించు.
సొగియు. అ క్రి ఇంపగు, మ్లానమగు; చొక్కు
సొచ్చెము. పెచ్చు; నిర్మలము, స్వచ్ఛము.
సొజ్జె. బియ్యము వేఁచివండిన రవ్వము.
సొజ్జెబూరె. భక్ష్యవిశేషము.
సొటసొట. కార్శ్యము
సొటసొటవోవు అ క్రి కృశించు. రూ
 సొటసొటలువోవు.
సొట్టి. రూ. చొట్టి.
సొడ్డు. కొఱఁత, న్యూనత, ఆటలలో
 నోడినవానిమీఁద వేయుదెబ్బ
సొత్తు సత్వము, సొమ్ము; హక్కు, స్వత్వము
సొద. చితి, పీనుఁగును లొపలనుఁ బెట్టిన
 కట్టెలు మొదలగువానిప్రోగు. చితాగ్ని.
సొన. గ్రుడ్డులోనిజీవ; బెండ మొదలగువాని
 మీఁది నూఁగు; ఊట కాలువ; చెట్టు
 కాయ మొ॥ కోయఁగా స్రవించెడి
 రసము; ద్రవవిశేషము
సొనచిక్కుడు ఉలవకాయవంటి
 కాయలుగల ఒకచెట్టు. [రూ సొన్నా.
సొన్న—ము. స్వర్ణము, బంగారు; మాడ
సొన్నాపట్టెరుమాలా. బంగారంచురుమాలు
సొన్నాయి. సుషిర వాద్యవిశేషము. ?
సొన్నారి స్వర్ణకారుఁడు, కంసాలి.
సొబగు. సౌభాగ్యము, సౌందర్యము.
సొబగుఁడు. విటుఁడు. విణ. చక్కని
 వాఁడు, సుభగుఁడు.
సొబను. బడబచూలు.
సొమక
సొమ్మ } మూర్ఛ
సొమ్మగొను
సొమ్మవోవు
సొమ్మవిల్లు } అ. క్రి. మూర్ఛిల్లు. రూ. సొమ్మలువోవు. సొమ్మసిలు
సొమ్ము. స్వము, ధనము; గోసమూహము;
 భూషణము. విణ. అధీనవస్తువు.
సొర. అనుగు†; చితి; ఒకజాతిమీను
సొరంగ—ము. బిలము, గుహావలెతొలిచిన
 రంధ్రము, సురంగ.
సొరగు మూర్ఛ. అ. క్రి. లీనమగు.
సొరదొఁకి. విణ. దురాచారుఁడు
సొరవు విణ. కృశము
సొరము. స్వరము, కంఠధ్వని; షడ్జాది.

సొరిది. వృక్షాదులపంక్తి, వరుస; క్రమము; అత్యంతము.
సొరుగాకు ఎండాకు. [మ్లానమగు
సొరుగు. మూర్ఛ అ. క్రి. మూర్ఛిల్లు;
సొరుగులపెట్టె అఱలమర్చిన పెట్టె.
సొఱ అలాబువు, అనుగు; తుంబి†.
రూ. సొఱ్ఱ. [పంక్తి.
సొలపు నిస్త్రాణత, పారవశ్యము; మూర్ఛ;
సొయిమిక. వైముఖ్యము.
సొలయు. అ. క్రి నిస్త్రాణమగు; మూర్ఛపోవు; వెనుదీయు; వైముఖ్యమునొందు, శైథిల్యమునొందు.
సొలిమిడి మూర్ఛ
సొలోపు. ఇం ఏటవాలు ప్రదేశము.
సొవ సవ, జాడ
సొసాయించు మందలించు, హెచ్చరించు

## సో

సోఁకు. స్పర్శము; వాయువు; రాక్షసుఁడు. అ. క్రి స్పృశించు, తగులు; గ్రహమావేశించు.
సోకుజుక్క మూలనక్షత్రము.
సోఁకుటొజ్జ. శుక్రుఁడు, దైత్యగురువు.
సోఁకుడు. స్పర్శము; గ్రహావేశము; పిశాచము, రాక్షసుడు.
సోఁకుడుముడుఁగు. ఓషధీవిశేషము.
సోఁకుదయ్యము స్పర్శనము, గాలి
సోఁకుమూకలగొంగ విష్ణువు, దైత్యారి.
సోఁకుమూకలదఱి నైరృతి.
సోఁకులఱేఁడు. నైరృతి.
సోఁగు. సరము.
సోఁపు ఒకానొక మసాలాదినుసు
సోఁపుఁబిండి, చమని, చణకపిష్టము.
సోగ. దైర్ఘ్యము; చాఁపు; ఉపశాఖ. విణ. దీర్ఘము.
సోజరు. ఇం. సైనికుఁడు.
సోటిక. న్యాయము.
సోడు మాడపట్టు. [తలకెక్కు.
సోడుముట్టు. స. క్రి. అంతటవ్యాపించు;
సోఢ. సం విణ. సమర్థుఁడు, సహించువాఁడు, ఓపువాఁడు, ఓర్చువాఁడు.

సోఢము. సం. విణ. ఓర్వఁబడినది, సహింపఁబడినది.
సోణము. నాసామూలము.
సోత్ప్రాసము. సం. ఎత్తిపొడుపుమాట.
సోద. గచ్చు, గార.
సోదన శోధనము; శకునార్థము రామాయణము మొదలయిన గ్రంథములయందు దారము వేసి శోధించుట.
సోదనదివియ } సం శోధనదీపిక, రహస్య
సోదనదీవియ } ప్రదేశములను చూపు దివియ రూ. సోదనదీవె.
సోదరి సం తోడఁబుట్టినది
సోదరుఁడు } సం. తోడఁబుట్టినవాఁడు.
సోదర్యుఁడు }
సోదించు. స. క్రి. శోధనముచేయు.
సోదియ } రాఁగల మేలుకీడులనుగూర్చి
సోదె } చేయుప్రశ్నము.
సోదెకత్తె. దైవజ్ఞ, వి. ప్రశ్నిక, సోదచెప్పు స్త్రీ. రూ. సోదెకత్తియ.
సోదెము } చోద్యము, ఆశ్చర్యము. విణ.
సోద్దెము } ఆశ్చర్యకరమైనది.
సోధ్రకము. సం. బిల్లు†.?
సోన కొద్దివాన; వాన.
సోనంగి. శునకజాతి.
సోనబల్లి. లూత.
సోపనము సోపానము, మెట్టు.
సోపప్లవుఁడు. సం విణ ఉపరక్తుఁడు.
సోపానము. సం. మెట్టు.
సోబ. శోఫము, వ్యాధివిశేషము.
సోబతు. హిం. తోడు, సహవాసము.
సోబనము. శోభనము, మంగళము.
సోబనవారము. మంగళవారము.
సోబాన. ఒకదినుసు పెండ్లిపాట
సోబె. సిబ్బెము, సిధ్మము. రూ. సోబియ.
సోమ శ్రమము; పరాక్రమము.
సోమకర్కటి. సం. కరపుచ్చ, కరబూజ†.
సోమధార. సం. ఆకాశగంగ; ఆకాశవీథి.
సోమపీథి } సం. యజ్ఞమునందు సోమ
సోమపుఁడు } పానముచేసినవాఁడు. రూ. సోమపీతి.
సోమము. పరాక్రమము. సం. సోమలత; సోమలతయొక్కరసము; జలము; కర్పూ

రము, దినము యొక్క పదునొక్కండవ భాగము [వాఁడు.
సోమయాజి సం. సోమయాగము చేసిన
సోమరాజి సం. కారుగచ్చ†.
సోమరి. విణ. మందుఁడు.
సోమరిపోతు సోమరితనము.
సోమలత సం. సోమవల్లి, తిప్పతీఁగె.
సోమవల్కము సం. వెలిచండ్ర† తేఁకు†
సోమవల్కలము. సం వెలిచంద్ర†
సోమవల్లరి. సం. పొన్నగంటి కూర; సోమెదకూర.
సోమవల్లి సం తిప్పతీఁగె
సోమవారము సం ఇందువారము.
సోమసూత్రము. సం పానవట్టమునుండి నీరుపోవుదారి.
సోమాపి సోమయాజి
సోమాపెట్టుఁజెట్టు ఇంద్రుఁడు
సోమించు అ. క్రి పరిపోలు; పరాక్రమించు; విజృంభించు; వ్యాపించు.
సోమింద బ్రమ్మి†, కణపచ్చి ?
సోమిద. తిప్పతీఁగె†.
సోమిదమ. సోమిదమ్మ.
సోమిదము. కణపచ్చి†.
సోమిదమ్మ } సోమయాజిభార్య
సోమినాని }
సోము. సుఖము. విణ. ఆసక్తము.
సోముఁడు. సం. చంద్రుఁడు; శివుఁడు; కుబేరుఁడు; వాయువు; యముఁడు; ఒకవసువు; సుగ్రీవుఁడు.
సోమెద శాకవిశేషము, సోమవల్లరి.
సోమోద్భవ. సం నర్మదానది
సోయగము. అందము; కాంతి.
సోరంగి. మత్స్యవిశేషము.
సోరణ-గండె } గవాక్షము. రూ. సోరణము, సోర్ణగండ్లు
సోరణగండ్లు }
సోరి పంక్తి
సోరు. పెట్టుపప్పు, సోరుపప్పు
సోరువా. హిం. మాంసపుచారు.
సోల నికుంచకము, ధాన్యమానవిశేషము.
సోలము మత్తు; సొక్కు.
సోలింత. సోలుట. [మునొంది వ్రాలు.
సోలు. అ. క్రి. మైకాద్యులచేత వివశత్వ

సోలుదారులు. ఇం. ఇంగ్లీషునిపాయీలు.
సోల్లుంఠనము. సం. దెప్పు, ఎత్తిపొడుపు మాట; స్తుతినింద. రూ. సోల్లుంఠము.
సోవతము బలి, ఆహారము.
సోన ఆశ్లేష [సోళాందొప్పి.
సోళాదొప్పి ద్యూతవిశేషము. రూ.
సోళ శూన్యము.

## సౌ

సౌందర్యము. సం చక్కఁదనము.
సౌకర్యము సం.అనాయాసము,సౌలభ్యము
సౌకుమార్యము. సం. మార్దవము; కావ్యగుణములలో నొకటి.
సౌఖశాయనికుఁడు. సం. విణ సుఖనిద్రయాయని ప్రశ్నముచేయువాఁడు.
సౌఖ్యము సం సుఖము.
సౌగంధికము. సం. చెంగలువ, కల్హారము; దానిమ్మగింజవంటి కాంతిగల కెంపు; కామంచిగడ్డి; గంధకము
సౌగంధ్యము. సం మంచివాసన.
సౌగంధికుఁడు. సం. సుగంధిద్రవ్యముల వ్యాపారి
సౌచి-కుఁడు. సం బట్టలుకుట్టువాఁడు.
సౌజన్యము. సం. మంచితనము.
సౌదామని } సం. మెఱుపు; మాలాకారమైనమెఱుపు,ఒకఅప్సరఃస్త్రీ
సౌదామ్ని }
సౌదాయికము. సం. స్త్రీకితల్లితండ్రి భర్త మన్నగువారివలన లభించిన ధనము.
సౌధము సం.నగరు,రాజగృహము; మేడ.
సౌనందము సం బలరాముని ముసలము.
సౌనికుఁడు. సం. వధనువిధించు అధికారి; కటిక, మృగపక్ష్యాదులను జంపి విక్రయించి జీవించువాఁడు.
సౌపానము సం. సోపానము ?
సౌప్తికము సం ముచ్చిలిపోటు; మహాభారతమునందలి యొక పర్వము.
సౌభాగినేయి సం. భాగ్యవతి-కూఁతురు.
సౌభాగినేయుఁడు సం. భాగ్యవతి-కొడుకు.
సౌభాగ్యము. సం. సుభగత్వము; ఒకయోగము.
సౌభ్రాత్రము.సం.మంచితోఁబుట్టుఁదనము ఉత్తమ సోదరభావము.

సౌమనస్యము. సం. ప్రేమ, మంచిమనస్సు గలిగియుండుట; శ్రాద్ధమునందు పిండ దానానంతరము బ్రాహ్మణహస్తము నందిచ్చెడు పుష్పదాన మంత్రము.
సౌమిత్రి. సం. లక్ష్మణుఁడు. రూ. సౌమిత్రుఁడు.
సౌమ్య సం. సౌమ్యసంవత్సరము.
సౌమ్యము. సం సోముఁడు దేవతగాఁ గలది.
సౌమ్యుఁడు. సం బుధగ్రహము. విణ. మంచివాఁడు; తిన్ననివాఁడు; ఒప్పిన వాఁడు. [బోళము.
సౌరభము సం మంచివాసన; కుంకుమము;
సౌరభేయము. సం. ఎద్దు.
సౌరభేయి సం ఆవు
సౌరభ్యము. సం. పరిమళము; ఒప్పిదము; గుణగౌరవము
సౌరభ్యుఁడు సం. కుబేరుఁడు
సౌరము సం. ఒకమతము. విణ. సూర్యునకు సంబంధించినది
సౌరాష్ట్రదేశము. సం 56 దేశములలో నొకటి, సూరతు. [సూరతు.
సౌరాష్ట్రము. సం. కంచు; రాగవిశేషము;
సౌరాష్ట్రికము. సం. విషభేదము. విణ. సౌరాష్ట్రదేశమునఁ బుట్టినది.
సౌరి. సం. శనిగ్రహము, యముఁడు.
సౌరికుఁడు. సం. కల్బిలి, కల్లమ్మువాఁడు
సౌరు చక్కఁదనము; విధము. విణ. సుందరము.
సౌరైనది విణ. సుందరమైనది.
సౌరైనవాఁడు. విణ. సుందరమైనవాఁడు.
సౌవర్చలము. సం. సజ్జికాక్షారము; నల్ల ఉప్పు.
సౌవస్తకరణి. సం. ఓషధీవిశేషము.
సౌవిదల్లుఁడు } సౌవిదుఁడు } సం. అంతఃపురపు కావలివాఁడు. [ఒకటి.
సౌవీరదేశము. సం. 56 దేశములలో
సౌవీరము. సం. ఫులికడుగు; సురమా, సౌవీరాంజనము; రేఁగుఁబండు; సౌవీర దేశము. [యుండుట.
సౌశీల్యము. సం. మంచి శీలము గలిగి

సౌష్ఠవము సం. చక్కఁదనము, తిన్నదనము; నాట్యాంగవిశేషము.
సౌహార్దము } సౌహార్ద్యము } సం సుహృద్భావము, సఖ్యము.
సౌహిత్యము. సం. తనివి, తృప్తి.
సౌహృదము } సౌహృదయ్యము } సం. సౌహార్దము.

## స్క

స్కందుఁడు. సం కుమారస్వామి.
స్కంధపట్టిక. సం. తలుపునకమర్చెడు గందపట్టె ?
స్కంధము సం. మూఁపు; బోదె, చెట్టు కొమ్మలక్రిందిమాను; వ్యూహము; సమూహము; శరీరము. [స్కంధత్రయము-ఆదానము, నిదానము, చికిత్స ఇవివైద్య శాస్త్రమునందలివి. స్కంధపంచకము - రూప వేదనా విజ్ఞాన సంజ్ఞా సంస్కార స్కంధములు ఇవిబౌద్ధశాస్త్రోక్తములు.]
స్కంధశాఖ. సం. మ్రాని మొదటికొమ్మ.
స్కంధావారము. సం దండు విడిసిన చోటు; దండు
స్కంధుఁడు సం. రాజు.
స్కన్నము. సం. విణ. జాఱినది.

## స్ఖ

స్ఖలనము. సం. జాఱుపాటు; తొట్రుపాటు
స్ఖలించు. సం. అ. క్రి. జాఱు; తొట్రుపడు. రూ. స్ఖలియించు.
స్ఖలితము. సం. వెనుకద్రొక్కుట. విణ. జాఱినది; తడఁబడినది, తొట్రుపడినది.

## స్ఖా

స్ఖాలిత్యము. సం. జాఱిపోవుట; క్రమము తప్పుట; తప్పిపోవుట. వ్య. పొరపాటు.

## స్టా

స్టాంపు ఇం బిల్లు; ముద్రవేసిన కాగితము; ముద్ర

## స్టి

స్టీమరు. ఇం పొగయోడ, ధూమనౌక.

## స్టే

స్టేషన్. ఇం. స్థానము, ఉండుతావు. [పోలీసుస్టేషన్, రైలుస్టేషన్ అని.]

## స్త

స్తంబకరి. సం. ధాన్యము; వడ్లు.

స్తంబఘనము } సం. గడ్డి దుబ్బు మొ॥
స్తంబఘ్నము } పెకలించెడి కొడవలి పాఱ మొ.

స్తంబము. సం. గడ్డి మొ॥; వరిమున్నగు వానిదుబ్బు; బోదలేని లత[పొద] మొ.

స్తంబేరమము. సం. ఏనుఁగు

స్తంభనము. సం. మ్రానుపడఁజేయుట; మంత్రశక్తిచేత అగ్ని మొదలగు వాని శక్తినణఁగఁ జేయుట; ఒక మన్మథ బాణము.

స్తంభవలి. వ్య. కంబవల్లి.

స్తంభము. సం. కంబము; మ్రానుపాటు, స్తబ్ధముగుట; నిలిచిపోవుట; జడత్వము.

స్తంభయిత. సం. విశే. స్తంభింపఁజేయు వాఁడు.

స్తంభించు. సం. అ. క్రి. నిలిచిపోవు; జడమగు; మ్రానుపడు. స. క్రి. మ్రానుపడఁజేయు.

స్తనంధయి. సం. చంటిపాప.

స్తనంధయుఁడు. సం. చంటిపాపఁడు, పాలుత్రాగెడి పిల్లవాఁడు.

స్తనము. సం. కుచము, చన్ను.

స్తనయిత్నువు. సం. మేఘము; ఉఱుము.

స్తనితము. సం. ఉఱుము.

స్తన్యము. సం. చనుపాలు

స్తబకము. సం. వికసించిన పూగుత్తి; సమూహము.

స్తబ్ధము. సం. విశే. అణఁగినది; ముడిఁగినది; నిలిచిపోయినది, మ్రానుపడినది.

స్తబ్ధరోమము. సం. పంది, వరాహము.

స్తబ్ధుఁడు. సం. విశే. స్తంభించినవాఁడు

స్తవము. సం. పొగడిక, స్తోత్రము.

## స్తి

స్తిమితము. సం. విశే. కదలనిది; తడిసినది.

## స్తు

స్తుతము. సం. విశే. స్తోత్రముచేయఁబడినది

స్తుతి. సం. పొగడిక, స్తోత్రము.

స్తుతించు. సం. స. క్రి. పొగడు, స్తోత్రము చేయు. రూ. స్తుతియించు.

స్తుతిపాఠకుఁడు. సం. బట్టువాఁడు. వా. భట్రాజు

స్తుత్యము. సం. విశే. స్తోత్రముచేయఁ [దగినది.

## స్తూ

స్తూపము. సం. మన్నుమున్నగువానితిన్నె.

## స్తే

స్తేనుఁడు సం. దొంగ.

స్తేమము సం. తడియుట.

స్తేయము సం. దొంగతనము.

స్తేయి సం. దొంగ.

## స్తై

స్తైన్యము. సం. దొంగతనము.

## స్తో

స్తోకకము. సం. వానకోయిల.

స్తోకము. సం. నీటిబొట్టు; వానకోయిల. విశే. కొంచెము

స్తోత్రము సం. స్తుతి, కొనియాడుట

స్తోమము సం. సమూహము; స్తోత్రము; యజ్ఞము; ధనము.

## స్త్రీ

స్త్రీ. సం. భార్య; ఆఁడుది (స్త్రీజాతులు నాలుగు — పద్మిని, చిత్రిణి, హస్తిని, శంఖిని)

స్త్రీఘోషము. సం. ప్రభాతము ?

స్త్రీధనము. సం. స్త్రీద్రవ్య విశేషము. (ఇది షడ్విధము— అధ్యగ్నికృతము, అధ్యావాహనికము, ప్రీతిదత్తము, భ్రాతృసౌదాయికము, మాతృసౌదాయికము, పితృసౌదాయికము.)

స్త్రీధర్మిణి సం. ఋతుమతి, ముట్టుది.

స్త్రీభూషణము. సం. మొగలి ?

స్త్రీరంజనము. సం. తాంబూలము.?

స్త్రీనభము. సం. స్త్రీల సమూహము

## స్త్రై

స్త్రైణము. సం. స్త్రీకి సంబంధించినది.

## స్థ

స్థండిలము. సం. వ్రతము పూనినవాఁడు పండుకొనుటకు బాగుచేసి అలికి దర్భాదులచే సంస్కరింపఁబడిన భూమి; అగ్నిహోత్రము నుంచుటకై సంస్కరించిన స్థానము.
స్థగనము. సం. కప్పు, ఆచ్ఛాదనము.
స్థగితము. సం. విణ. కప్పఁబడినది.
స్థపతి. సం. ఇండ్లుకట్టెడి శిల్పి; రాజు; బృహస్పతి సవనముచేత యజించినవాఁడు; అంతఃపురపు కావలివాఁడు; వడ్లవాఁడు.౨ విణ. శ్రేష్ఠుఁడు.
స్థపుటము. సం.విణ.మధ్యానతముపార్శ్వోన్నతమునైనది.
స్థలకరణము (నాలుగైదు పల్లెలు గ్రామకరణీకముల వంటి) గ్రామకరణీకములుగల 20 (లేక) 30 ఊళ్లకు అధికారి.
స్థలపద్మిని. సం మెట్టతామర†.
స్థలము. సం.బాగుచేయని నేల, మెట్టనేల; ప్రదేశము.
స్థలి సం. రూ. స్థలము.
స్థవిరుఁడు. సం. విణ. ముదుసలి.
స్థవిష్ఠము. సం. విణ. మిక్కిలి స్థూలము.
స్థవిష్ఠుఁడు. సం.విరాట్టు, వైశ్వానరుఁడు. విణ. అందఱికంటె మిక్కిలి లావైనవాఁడు.

## స్థా

స్థాండిలుఁడు. సం. స్థండిల భూమియందు శయనించెడి వ్రతి.
స్థాణువు. సం. ఈశానుఁడు, శివుఁడు; మేకు, మోడు, కొమ్మలులేని చెట్టు.విణ. స్థిరమయినది
స్థాత. సం. విణ. ఉండువాఁడు.
స్థాతవ్యము. సం విణ. ఉండఁదగినది.
స్థానకము. సం. పట్టణము; పాదు.
స్థానము.సం.చోటు.ప్రదేశము;గృహము; పోలిక; ౼ ఉనికి; త్రివర్గమునందొకటి, శత్రువుతో సమముగానుండుట; విలుకాని యుద్ధమప్పటి నిలుపు. (ఇది పంచవిధము-ప్రత్యాలీఢము, ఆలీఢము, సమపదము, వైశాఖము, మండలము.)
స్థానాపతి. సం మధ్యవర్తి.౨
స్థాని. సం.విణ.స్థానముగలది. [ధ్యక్షుఁడు
స్థానికుఁడు. సం స్థానరక్షకుఁడు, స్థానా
స్థానీయము సం. పట్టణము. విణ. స్థానమునకు సంబంధించినది; స్థానము నఁ గలిగినది.
స్థాపకుఁడు సం. విణ. స్థాపించువాఁడు.
స్థాపత్యుఁడు సం. అంతఃపురపు కావలివాఁడు [పుంసవనము.
స్థాపనము, సం. స్థాపించుట; సమాధి,
స్థాపని సం. చిఱుబొద్ది†.
స్థాపించు సం. స క్రి నిలుపు.
స్థాపితము. సం. విణ. నిలుపఁబడినది; నిశ్చయింపఁబడినది.
స్థామము. సం సామర్థ్యము.
స్థాయి. సం. విణ. ఎప్పటికి ఉండునది, స్థిరము; ఉండువాఁడు.
స్థాయిభావము. సం. రత్యాదిభావము; నవరసముల యందుండెడి స్వాదుగుణము.
స్థాయుకుఁడు. సం. ఒక్కగ్రామమున కధిపతి.
స్థాలము. సం. కంచము.
స్థాలి. సం. వంటకుండ; కలిగొట్టు†.
స్థాలీపులాకన్యాయము. సం. కుండెఁడన్నమునకు ఒక మెతుకును పట్టిచూచుట అనెడు న్యాయము.
స్థావరము. సం. వింటినారి; కొండ. విణ. కదలనిది, వృక్షము పర్వతము మొ.
స్థావిరము. సం. ముదిమి. [బుదగ.
స్థాసకము. సం. చార్చిక్యము; జలాదుల
స్థాస్నువు. సం విణ. చిరకాలముఉండునది

## స్థి

స్థితము. సం విణ. ఉన్నది; నిలుచున్నది; ప్రతిజ్ఞ చేయఁబడినది; మర్యాదతోఁ గూడినది. [మేర.
స్థితి. సం. ఉనికి; కూర్చుండుట; నిలుకడ;

స్థితుఁడు. సం. విణ. ఉన్నవాఁడు; నిలుచున్నవాఁడు.
స్థిర. సం. భూమి; ముయ్యాకుపొన్న†.
స్థిరము. సం. కొండ; మెట్టు; మోక్షము. విణ. కదలనిది. [రము.
స్థిరవారము. సం. శనివారము, మందవా
స్థిరాయువు సం. బూరుగు†.
స్థిరుఁడు. సం. శని. విణ. నిలుకడగలవాఁడు; నిర్వికారుఁడు, ఆత్మ, బ్రహ్మము

## స్థా

స్థూణ. సం. గృహస్తంభము; ఇనుపప్రతిమ, సూర్మి.
స్థూరి. సం. బరువుమోసెడి గుఱ్ఱము.
స్థూలదంతకము. సం. ఉదుటి.
స్థూలనాసము. సం. పంది.
స్థూలపుష్పకము. సం. బకపుష్పము†.
స్థూలము. సం. డేరా?. విణ. లావు, బలిసినది, బుద్ధిలేనిది, జడము.
స్థూలలక్షుఁడు. సం. విణ. నెఱదాత, మిక్కిలి యీవికాఁడు.
స్థూలి. సం. సొట్టిపిట్ట.?
స్థూలోచ్చయము. సం. పెద్దరాయి; మొటిమ ఏనుఁగునడిలోరపునడ; అసాకల్యము.

## స్తై

స్తైమము. సం. స్థిరత, స్థైర్యము.
స్థేయుఁడు. సం. పురోహితుఁడు; తీర్పరి. విణ. మిక్కిలి స్థిరుఁడు.

## స్థై

స్థైర్యము. సం. స్థిరత్వము, నిశ్చలత్వము; జాపత్రి.?

## స్థౌ

స్థౌణేయము. సం. రూ. థౌణేయము.
స్థౌరి. సం. వీఁపునబరువుమోసెడుగుఱ్ఱము. రూ. స్థూరి, స్థోరి.
స్థౌల్యము సం. లావు, స్థూలభావము.

## స్న

స్నపనము. సం. స్నానము; అభిషేకించుట.
స్నపితము. సం. విణ స్నానముచేసినది.
స్నవము. సం. స్రవణము, కాఱుట.
స్నస సం. బోలుసరము.

## స్నా

స్నాతకుఁడు. సం వేదాధ్యయనము సమాప్తము గావించి; వివాహముకోరుచు స్నాతకవ్రతము చేసికొన్నవాఁడు
స్నాతుఁడు. సం. విణ స్నానముచేసిన
స్నానము సం. మునుక. [మునిఁగెడి.
స్నానీయము. సం స్నానసాధనమైన
స్నాయి సం. స్నానముచేయువాఁడు
స్నాయువు. సం. బోలుసరము.

## స్ని

స్నిగ్ధము. సం విణ స్నేహముగలది; చిక్కనగలది; నునుపుగలది
స్నిగ్ధుఁడు. సం. స్నేహితుఁడు

## స్ను

స్నుక్కు. సం. జెముడు†.
స్నుతము. సం. విణ కాఱినది.
స్నువు. సం. కొండనెత్తము
స్నుష. సం. కోడలు.
స్నుహి. సం. జెముడు†.

## స్నే

స్నేహము. సం. చెలిమి; తైలము; చమురుగల పదార్థము, [ఘృతము, మజ్జ, వస.]
స్నేహించు. సం అ.క్రి స్నేహముచేయు.
స్నేహితుఁడు. సం. మిత్రుఁడు, చెలికాఁడు.

## స్నై

స్నైగ్ధ్యము. సం స్నిగ్ధభావము, స్నేహము.

## స్ప

స్పందనము } సం. కదలిక; అదరుట.
స్పందము }
స్పర్ధ సం. పోటి; పోలిక; క్రమపమున్నతి; వాదిప్రతివాదుల సంఘర్షణము.
స్పర్ధాళువు. సం. విణ స్పర్ధగలవాఁడు.
స్పర్శనము. సం. తాఁకుడు; ఈవి; వాయువు

స్పర్శమణి. సం. పరుసవేది.
స్పర్శము. సం. ఈవి; తాఁకుడు; రోగము అంటురోగము; స్పర్శమణి.
స్పర్శవేధి. సం. పరుసవేది. ౨
స్పర్శస్పందము. సం. కప్ప.
స్పశము సం. యుద్ధము.
స్పశుఁడు. సం. వేగులవాఁడు.
స్పష్టము. సం. విణ. వెల్లడియైనగి; స్ఫుటమైనది. వా. విభజన.

## స్పృ

స్పృక్క. సం. పిక్క†.
స్పృక్కు. సం. స్పర్శము. ౨. విణ. (ఉత్తరపదమైనచో) స్పృశించునది.
స్పృశి. సం. వాఁకుడు†. [కొను.
స్పృశించు. సం. స. క్రి. తాఁకు, ముట్టు
స్పృశ్యము. సం. విణ. స్పృశింపఁదగినది.
స్పృష్టము. సం. విణ. తాఁకఁబడినది.
స్పృష్టి. సం. తాఁకుడు, తగులుట, స్పర్శము
స్పృహ సం. కోరిక.
స్పృహణీయము. సం. విణ. కోరఁదగినది.
స్పృహ్యము. సం. మాదిఫలము†. విణ. కోరఁదగినది.

## స్పౄ

స్పౄష్ట. సం. విణ. తపింపఁజేయు రోగము.

## స్ఫ

స్ఫట–ము. సం. పాముయొక్క పడగ.
స్ఫటి. సం. పాము; పటిక, పటికారము.
స్ఫటికము. సం. ధాతశిల, పటికపుఱాయి; సూర్యకాంతమణి; చంద్రకాంతమణి

## స్ఫా

స్ఫాతి. సం. వృద్ధి.
స్ఫారము. సం. బంగారు మున్నగువాని తళుకు. విణ. విపులము, విశాలము; అధికము

## స్ఫి

స్ఫిక్కు. సం. స్త్రీ యొక్క పిఱుఁదులమీఁది యున్నత ప్రదేశము.
స్ఫిరము. సం. విణ. అధికమైనది.

## స్ఫీ

స్ఫీతము. సం. విణ. వికసించినది; వృద్ధి నొందినది.

## స్ఫు

స్ఫుటనము. సం. చీలుట; పగులుట; వికసించుట.
స్ఫుటము. సం. విణ. స్పష్టమైనది; వికసించినది.
స్ఫురణము. సం. అదరుట; తోఁచుట; ప్రకాశించుట.
స్ఫురించు. సం. అ. క్రి. అదరు; తోఁచు; ప్రకాశించు.
స్ఫురితము. సం. స్ఫురణము. విణ అదరినది; తోఁచినది.
స్ఫులింగము. సం. మిణుఁగురు, నిప్పురవ.

## స్ఫూ

స్ఫూర్జకము. సం తుమ్మికి†
స్ఫూర్జథువు సం పిడుగుమ్రోఁత.
స్ఫూర్తి. సం. స్ఫురణము; ప్రతిభ.

## స్ఫే

స్ఫేష్ఠము. సం విణ మిక్కిలియధికమైనది

## స్ఫో

స్ఫోటకము. సం. బొబ్బలుపొక్కుడురోగ విశేషము.
స్ఫోటము. సం. భేదించుట౨ కురుపు; శబ్దభేదము.

## స్ఫ్య

స్ఫ్యము. సం. ఖడ్గాకారమైన యజ్ఞ కాష్ఠము.

## స్మ

స్మయము. సం. గర్వము.; ఆశ్చర్యము.
స్మరణము. సం. తలఁపు; జ్ఞప్తి.
స్మరధ్వజము. సం. ఉపస్థము
స్మరమందిరము. సం. ఆఁడుగుఱి.
స్మరసఖుఁడు. సం. వసంతుఁడు, చంద్రుడు. ౨
స్మరహరుఁడు. సం. శివుఁడు.

స్మరాంకుశము. సం. (పెంచిశిద్దిన) గోరు.
స్మరించు. సం. స. క్రి. తలఁచు.
స్మరుఁడు. సం. మన్మథుఁడు
స్మర్త సం. విణ. స్మరించువాఁడు.

## స్మా

స్మారితుఁడు. సం విణ. తలఁపుసాకిరి.
స్మార్తము. సం. స్మృత్యుక్తకర్మము. విణ. స్మృతికిసంబంధించినది.

## స్మి

స్మితము. సం. అధరమునందుమాత్రము (ప్రకాశించెడు) చిఱునవ్వు. విణ వికసించినది
స్మితి సం. స్మితము. ?

## స్మృ

స్మృతము. సం. విణ. తలఁపఁబడినది.
స్మృతి సం. తలఁపు; జ్ఞప్తి; మన్వాదిప్రణీతమైన ధర్మశాస్త్రము; బుద్ధి; ఒకయర్థాలంకారము.

## స్మే

స్మేరము. సం. విణ. చిఱునగవుగలది; వికసించినది.

## స్య

స్యందనము సం. కాఱుట; జలము; తినాసము†; రథము.
స్యందము. సం. కాఱుట.
స్యంది. సం. విణ స్రవించునది.
స్యందిని. సం. లాల, చొంగ.
స్యదము సం. వేగము, వడి.
స్యన్నము సం. విణ. కాఱినది. [మణి.
స్యమంతకము సం. విష్ణుహస్తమునందలి
స్యమీకము. సం. కాలము; మేఘము; చెట్టు; పుట్ట.
స్యాలకుఁడు సం. భార్యతోఁబుట్టువు
స్యాలిక. సం భార్యతోఁడఁబుట్టినది.
స్యాలుఁడు. సం. భార్యతోఁబుట్టువు.

## స్యూ

స్యూతము. సం. దాఁగిర, పల్లిక. విణ. కుట్టఁబడినది.
స్యూతి సం. కుట్టు; సంతతి.
స్యూనము. సం. కిరణము; దాఁగిర; నూలిసంచి.

## స్ర

స్రంసనము. సం. క్రింద పడుట.
స్రంసి సం. గొనుగు†; పోఁక. ?
స్రక్కు సం పూదండ.
స్రగ్గు. అ. క్రి. రూ. వగ్గు
స్రగ్వి సం విణ పూలదండగలవాఁడు.
స్రజము సం పూదండ.
స్రవ. సం చాఁగ†.
స్రవంతి. సం నది.
స్రవణము. సం. కాఱుట.
స్రవము. సం కాఱుట. [యించు.
స్రవించు సం అ. క్రి. కాఱు రూ. స్రవి
స్రష్ట సం. బ్రహ్మదేవుఁడు
స్రస్తము సం. విణ చ్యుతము, జాఱినది.

## స్రా

స్రావకము. సం. విణ కార్చునది
స్రావణము. అగసాలెవాని కొలిముట్టు.
స్రావము సం కాఱుట.
స్రావి. రూ. స్రవి.

## స్రు

స్రుక్కఁబడు. అ క్రి. స్రుక్కు; దుఃఖించు.
స్రుక్కు. చిక్కు; దుఃఖము, శోకము బ. కడుపుమీఁది ముడుతలు. అ క్రి. వెనుదీయు; భయపడు; ముడుఁగు; ముడుతపడు, తగ్గు; దుఃఖించు; చింతించు; మూర్ఛిల్లు; సంకోచించు; వాడు; చట్టుకొను. సం. గరిటెవంటి ఒక హోమపాత్రము.
స్రుగ్విహ్యుఁడు. సం. అగ్నిహోత్రుఁడు. ?
స్రుష్ఠము. సం. ఒకహోమపాత్ర. స్రుక్కు.
స్రుతము. సం. విణ. కాఱినది.

Vignana

స్రుతి. సం. కాలువ.
స్రువ. సం. గందుగు†; చాగ†.
స్రువము. సం. ఒక యజ్ఞ పాత్ర.
స్రువావృక్షము. సం. ములువెలగ†.

## స్రో

స్రోతము. సం. రూ. స్రోతస్సు.
స్రోతస్విని సం. నది.
స్రోతస్సు. సం ప్రవాహము; నది; ఇంద్రియము బ. నవరంధ్రములు.
స్రోతోంజనము.సం. నీలాంజనము,సురమా

## స్లే

స్లేటు. ఇం. రాతిపలక.

## స్వ

స్వఃపతి. సం. ఇంద్రుడు.
స్వకము, స్వకీయము } సం. విశే. తనది.
స్వచ్ఛందము. సం క్రి. విశే. యథేచ్ఛము మనసువచ్చినట్టు. విశే. స్వతంత్రము
స్వచ్ఛందుడు. సం. విశే. స్వతంత్రుడు
స్వచ్ఛము. సం. ముత్తెము; స్ఫటికము.విశే నిర్మలము.
స్వజనుడు. సం. జ్ఞాతి; తనవాడు.
స్వతంత్రము. సం. విశే, సొంతము; స్వచ్ఛందము.
స్వతంత్రించు సం. అ. క్రి. ఒకరి యను మతి లేక తానుగా ఏర్పడు.
స్వతంత్రుడు. సం. విశే. ఒకరి ప్రేరణ లేనివాడు.
స్వధితి. సం. పరశువు, గండ్రగొడ్డలి.
స్వనము. సం. శబ్దము, ధ్వని
స్వనితము సం. ఉరుము విశే మ్రోసినది.
స్వప్నక్కు సం. విశే నిదురపోతు.
స్వప్నము సం. కల; నిదుర. ధర్మము
స్వభావము. సం. నైసర్గికగుణము, సహజమైన
స్వభువు. సం విష్ణువు, బ్రహ్మ
స్వము సం. ధనము; తాను విశే. తనది
స్వయంపాకము. వ్యా. తనచే వండుకొనఁ బడెడి ఆహారము
స్వయంభువు. సం బ్రహ్మ; మన్మథుడు.
స్వయంవర. సం తనంతట మగని వరించు నట్టి స్త్రీ.
స్వయంవరము సం కన్య తనకుఁదానే పతిని ఎన్నుకొనుట; రాజుల ఒక వివాహము
స్వరము సం అచ్చు, అకారాది; వేద స్వరము [ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము]; షడ్జాది సంగీతస్వరము [స, రి, గ, మ, ప, ధ, ని], ముక్కు గాలి; ప్రాణుల కంఠధ్వని
స్వరాట్టు సం బ్రహ్మము; సూర్యుడు
స్వరితము సం వేదస్వర విశేషము. [దీనిభేదము దీర్ఘ స్వరితము]
స్వరువు సం వజ్రాయుధము; యూప స్తంభముయొక్క తునుక; బాణము; యజ్ఞము.
స్వరూపము సం స్వభావము; తనరూపము
స్వర్గము సం దేవతలుండు లోకము.
స్వర్ణకారుడు. సం కంసాలి
స్వర్ణక్షీరి సం. రెడ్డివారి నానఁబ్రాలు†.
స్వర్ణది సం. ఆకాశగంగ
స్వర్ణపారేవతము సం పెద్దఈడ†; ఒక దినుసు కిత్తలి†. [నాగకేసరము
స్వర్ణము. సం. బంగారము; ఉమ్మెత్త†;
స్వర్భాను సం. ఒక సంవత్సరము
స్వర్భానువు. సం. రాహువు.
స్వర్లోకము సం స్వర్గము
స్వల్పము. సం.విశే మిక్కిలిఅల్పమైనది.
స్వవాసిని సం. పేరంటాలు, పుట్టినింట నుండెడు స్త్రీ.
స్వస సం తోడఁబుట్టిన స్త్రీ.
స్వస్తి సం అవ్య శుభము
స్వస్తికము. సం తూర్పున ఉత్తరమున వాకిళ్లుగలయిల్లు, చమకము; ఆసనవిశే షము, మంగళద్రవ్యము; అభినయహస్త విశేషము; పాము-పడగమీఁది నల్లని రేఖలు
స్వస్తిముఖము. సం. జాబు
స్వస్తిముఖుడు. సం. బ్రాహ్మణుడు, బట్టువాడు
స్వస్థము. సం విశే నెమ్మదిగానుండునది, స్వరూపస్థితిగలది
స్వస్రీయ సం. మేనకోడలు.

స్వస్రీయుఁడు. సం మేనల్లుఁడు

## స్వా

స్వాంతము సం. మనస్సు; గుహ.
స్వాగతము. సం. కుశలప్రశ్నము; సుఖము తోడిరాక; వృత్తవిశేషము
స్వాచ్ఛ్యము. సం. స్వచ్ఛత్వము.
స్వాతంత్ర్యము. సం. స్వతంత్రత.
స్వాతి. సం. స్వాతిదేవి, సూర్యునిభార్య; స్వాతినక్షత్రము
స్వాదనము సం. రుచిచూచుట, భుజించుట
స్వాదము సం. రుచి, రుచిచూచుట.
స్వాదితము సం విణ. రుచిచూడఁబడినది
స్వాదుకంటకము. సం. పల్లేరు; ములువెలఁగ†. [మన్మథుఁడు.
స్వాదువన్యుఁడు సం తియ్యవిలుకాఁడు
స్వాదురస సం. కారుగొలిమిడి†; ద్రాక్ష†.
స్వాదువు. సం విణ ఇంపయినది, గరగరికైనది, మంచిది; తీపి, తియ్యనిది.
స్వాదూదము సం మంచినీళ్లసముద్రము.
స్వాద్వి. సం. ద్రాక్ష†.
స్వాధీనపతిక సం. చెప్పినట్లు వినెడి మగఁడుగల శృంగారనాయిక.
స్వాధీనుఁడు. సం.విణ తనకు లోఁబడైన వాఁడు [వేదము; జపము.
స్వాధ్యాయము. సం వేదాధ్యయనము;
స్వాధ్యాయి. సం. వేదాధ్యయనము చేయువాఁడు; పట్టణము వందలివర్తకుఁడు.
స్వానము. సం. ధ్వని.
స్వాపతేయము. సం ధనము.
స్వాపము. సం. నిద్ర; శయనము; అజ్ఞానము; తిమ్మిరి. [గలిగినది.
స్వాభావికము. సం విణ స్వభావముచేతఁ
స్వామి. సం రాజు, ఒడయుఁడు; దేవుఁడు; కుమారస్వామి. విణ అధికారి.
స్వామిని. సం. ఒడయరాలు.
స్వామ్యము. సం. ఆధిపత్యము; హక్కు; సొంతము [అష్టస్వామ్యములు - విక్రయ, దాన, వినిమయ, జల, తరు, పాషాణ, నిధి, నిక్షేపస్వామ్యములు ]
స్వారాజ్యము. సం. స్వర్గలోకపు దొరతనము; స్వాతంత్ర్యము, బ్రహ్మత్వము.
స్వారాట్టు సం ఇంద్రుఁడు.
స్వారి విహారము.
స్వాస్థ్యము సం. స్వస్థత, నెమ్మది; ఆరోగ్యము; అన్నవస్త్రాదులు కలుగుటచేత నేర్పడెడి సంతోషము
స్వాహా సం. అగ్నిభార్య, స్వాహాదేవి.
స్వాహాప్రియుఁడు సం. అగ్నిహోత్రుఁడు.

## స్వి

స్విన్నము సం విణ స్వేదముతోఁగూడినది

## స్వీ

స్వీకరించు సం. స క్రి. అంగీకరించు, తనదిగా చేసికొను.
స్వీకర్త. సం విణ. స్వీకరించువాఁడు.
స్వీకారము సం. స్వీకరించుట.
స్వీకృతము సం విణ స్వీకరింపఁబడినది.
స్వీయ సం. పతియందు అనురాగముగల నాయిక.
స్వీయము సం. విణ తనది.
స్వీయుఁడు. సం విణ తనవాఁడు.

## స్వే

స్వేదజములు. సం. బ. (భూమియొక్క) చెమటవలనఁ బుట్టిన యీఁగలు పురుగులు మొ.
స్వేదని సం. కంచువు, పెనము.
స్వేదము. సం. చెమట; చెమటపోయుట.

## స్వై

స్వైరము. సం. స్వచ్ఛందము.
స్వైరి. సం విణ స్వతంత్రుఁడు, యథేచ్ఛముగా తిరుగువాఁడు
స్వైరిణి. సం. జార స్త్రీ.
స్వైరిత. సం. స్వతంత్రత, యథేచ్ఛముగా తిరుగుట.
స్వైరుఁడు. సం. విణ. స్వతంత్రుఁడు; సోమరి

## హ

హంకరించు అ. క్రి. అహంకరించు.
హంకారము. అభిమానము, అహంకారము
హంగామా. హిం. కొంతకాలము ఉండునట్టి యధికారము.

హంజ. పాదము.
హండ. సం. పెద్ద మృత్పాత్రము. (వా. ...హపాత్రము) (వా. హండా) రూ. హండి [వాఁడు.
హంత-కుఁడు సం విణ. హింసించు
హంభ. సం. గోధ్వని. [శూరుఁడు ?
హంవీరుఁడు సం. క్షత్రియుఁడు?. విణ.
హంస. సం అంచ, నీళ్లువిడిచి పాలుత్రాగెడి పక్షి; యోగివిశేషము; పరమాత్మ; అశ్వమేధ సంబంధమైన గుఱ్ఱము; మంత్రవిశేషము; ఉచ్ఛ్వాసనిశ్వాస రూపమైన వాయువు; మాత్సర్యము; (ఉత్తర పదమైనచో) శ్రేష్ఠము; విధినిషేధముల వదలి ఆత్మారాముఁడై విరాజిల్లెడి ఒక అవధూత.
హంసకము సం. అందె, కాలికడియము.
హంసతిలకము. సం. రాగిడిబిళ్ల.?
హంసపక్షము.సం.అభినయహస్తవిశేషము
హంసపదము. సం హంసలు నివసించుచోటు, మానససరోవరము; కొలను?
హంసపాదము సం. వ్రాఁతయందు తప్పు గలచోటునుంచెడు హంస పాదాకారమైన గుఱుతు.
హంసపాది. గోధాపది†.
హంసము. సం హంస
హంసవాహనుఁడు. సం. బ్రహ్మ.
హంసవాహిని సం. సరస్వతి.
హంసాయి హిం. ఇరుగుపొరుగువాఁడు.
హంసాస్యము సం. అభినయ హస్త విశేషము.?
హంసి-క. సం. ఆఁడుహంస
హంసుఁడు సం సూర్యుఁడు; జీవుఁడు; విష్ణువు; శివుఁడు; లోభగుణములేనిరాజు
హంసోదకము.సం పగలు సూర్యకాంతిచే తప్తమైన రాత్రి చంద్రకాంతిచే చల్లనైన ఏలకులు మొ॥ కలిపినపానీయము
హక్కస్సు హిం. పగ
హక్కు. హిం. భాధ్యత.
హక్కుదారు. హిం. బాధ్యతగలవాఁడు, ఆస్తి-కర్త.
హజరతు. హిం. గౌరవార్థపదము.

హజారము } హజూరు } రాజసభ, ఆస్థానము.
హజ్జ. పాదము.
హట్టము సం.అంగళ్లబజారు. [ము
హట్టవిలాసిని సం. నఖము నెడుగంధద్రవ్య
హఠము. సం పట్టు; బలాత్కారము; హఠయోగము [వాఁడు ?
హఠవాది. సం. విణ. పట్టుపట్టి సాధించు
హఠాత్కరించు. సం అ. క్రి. బలాత్కారము చేయు.
హఠాత్తు. తటుక్కున, తలవనితలంపు.
హడపము. రూ. అడపము.
హణిగ అవధానము.
హణిగలు బ. నతివిశేషము.
హతకుఁడు. సం. విణ. నీచజనుఁడు, పనికిమాలినవాఁడు
హతాహతి. సం దెబ్బలుతినుట. ?
హతము సం. విణ. కొట్టఁబడినది; చంపఁబడినది
హతి సం. దెబ్బ, కొట్టు.
హతుఁడు. సం. విణ. కొట్టఁబడినవాఁడు; నిర్విణ్ణుఁడు; మనస్సు చెడినవాఁడు.
హత్తము హస్తము, తొండము.
హత్తి. హస్తి, ఏనుఁగు.
హత్తించు. స. క్రి. కూర్చు, చేర్చు.
హత్తు రూ. అత్తు
హత్య. సం. చంపుట.
హదను. సమయము.
హద్దు మేర; ఆజ్ఞ
హననము. సం. హత్య.
హనుమ-ఁడు. హనుమంతుఁడు.
హనుమంతుఁడు } హనుమానుఁడు } సం. ఆంజనేయుఁడు.
హనువు. సం. నఖము నెడు గంధద్రవ్యము; చావు; ఆయుధము; వ్యాధి; కటుమర; చెక్కిలిమీఁది భాగము
హన్నము. సం. పురీషము.
హన్నుఁడు. సం విణ. ఏఁగినవాఁడు
హమాంబాపతు. హిం. మొత్తము.
హమాగ. కృతాన్నశ్రేష్ఠకము

హమేషా హిం. అవ్య ఎల్లప్పుడు
హయగ్రీవుఁడు సం విష్ణ్వవతారవిశేషము; ఒక అసురుఁడు.
హయపుచ్ఛి. సం. కాఁకిమినుము†
హయమారకము సం. గన్నేరు†
హయము. సం గుఱ్ఱము [కుబేరుఁడు.
హయవాహనుఁడు సం. సూర్యపుత్త్రుఁడు
హయాము హిం కాలము; ఏలుబడి.
హరకత్తు. హిం ఆటంకము.
హరకాలా. వేగులవాఁడు
హరణము. సం. హరించుట; అరణము; భాగహారము.
హరబ్బి. దేశవిశేషము, ఆదేశపుగుఱ్ఱము.
హరి. సం. హరివర్ణము; విష్ణువు; ఇంద్రుఁడు; సూర్యుఁడు; చంద్రుఁడు; యముఁడు; సింహము; గుఱ్ఱము; కోఁతి; పాము; నెమిలి; బ్రహ్మ; హంస; వాయువు; శ్రీగురువు; భర్తృహరి; కోయిల; కిరణము; కప్ప; చిలుక విణ. ఆకుపచ్చనిది; పసుపుపచ్చనిది.
హరించు. సం. అ క్రి అడఁగు. ప్రే. అడఁచు
హరికేశుఁడు. సం శివుఁడు.
హరిగ. కేడెము
హరిగోలు రూ అరిగోలు
హరిచందనము సం చెందిరము, వెన్నెల, మిక్కిలిచల్లగానుండెడి పసుపువన్నెగల చందనము; ఒక దేవతావృక్షము
హరిణము సం. లేడి; తెలుపు విణ తెల్లనిది.
హరిణక్రీడనము. సం. బాలక్రీడావిశేషము
హరిణి సం. ఆఁడుజింక; ఒక అప్సరస్త్రీ; సుందరి; బంగారుప్రతిమ; వృత్తవిశేషము; అడవిమొల్ల†. విణ పచ్చనివన్నెగలది.
హరిత. సం. గరిక.
హరితకము. సం కూర; ముసుగ†.
హరితపత్రిక. సం. చిత్రమూలము†; పచ్చాకు.?
హరితము. సం. పచ్చిక†; ఆకుపచ్చ వర్ణము; పచ్చగుఱ్ఱము; పచ్చపిట్ట, గిజిగాఁడు; పచ్చాకు†; పచ్చపెసర†; సింహము. విణ. ఆకుపచ్చనిది.
హరితాళము. సం. హరిదళము.
హరిత్తు. సం దిక్కు; ఆకుపచ్చవర్ణము; పచ్చనిగుఱ్ఱము; సింహము; గరిక. విణ. ఆకుపచ్చనిది
హరిదశ్వుఁడు సం. సూర్యుఁడు.
హరిదళము పసుపువన్నెగల ఒకధాతువు
హరిద్ర. సం పసుపు.
హరిద్రాభము సం. పసుపువర్ణము. విణ. పసుపువన్నెగలది.
హరిద్రువు సం మ్రానిపసుపు†
హరిన్మణి. సం. గరుడపచ్చ, మరకతము.
హరిప్రియ. సం. లక్ష్మి; భూమి; గంగ; సరస్వతి; తులసి†; ద్వాదశి.
హరిబువ్వము. బువ్వము బంతి.
హరిమంథకము సం సెనగ†.
హరివంతుఁడు. సం ఇంద్రుఁడు
హరివాణము. తట్ట, చిన్నపళ్లెరము.
హరివాలుకము. సం. మూఁతుగబుడమ, నూఁగుదోస†. [పాదము.
హరివాసరము. సం. ద్వాదశీ ప్రథమ
హరిశరుఁడు. సం. శివుఁడు.
హరిశ్చంద్రుఁడు. సం. ఒక చక్రవర్తి, త్రిశంకుపుత్త్రుఁడు.
హరిహయుఁడు సం. ఇంద్రుఁడు; సూర్యుఁడు
హరీతకి. సం. కరక†.
హరుఁడు సం. శివుఁడు, ఈశానుఁడు.
హరువు ఉపాయము; మనోజ్ఞత; నాణెమైనపని విణ మనోజ్ఞము; నాణెము
హరువుకాఁడు. కార్యదక్షుఁడు.
హరుషము. హర్షము. రూ. హరుసము.
హరుసించు. అ. క్రి. సంతోషించు.
హరేణువు. సం. రేణుక†; బటాణి†.
హర్కారా. హిం. వార్తాహరుఁడు.
హర్త. సం. విణ. హరించువాఁడు.
హర్మ్యము. సం. మిద్దెటిల్లు, ధనికులమేడ
హర్యక్షము. సం. సింహము.
హర్యక్షుఁడు. సం. కుబేరుఁడు.
హర్యశ్వుఁడు సం. ఇంద్రుఁడు
హర్షకుఁడు. సం. విణ. సంతోషింపఁజేయువాఁడు.
హర్షణము. సం. సంతోషపడుట, ఒక యోగము; నేత్రరోగవిశేషము, విణ.

సంతోషింపఁజేయువాఁడు.
హర్షమాణుఁడు సం. విణ. సంతోషము నొందిన మనసుగలవాఁడు.
హర్షము. సం. సంతోషము; ఒకయోగము
హర్షి-తుఁడు. సం విణ. సంతోషముగల వాఁడు.
హర్షించు. సం. అ. క్రి. సంతోషించు.
హలము. సం. నాఁగలి.
హలాయుధుఁడు. సం. బలరాముఁడు
హలాహలము. సం. ఒకవిషము; ఒల్లి; గుఱ్ఱపునొసలు; నాఁగలి;నలికండ్లపాము.
హలి. సం బలరాముఁడు; మడకఁదున్ను వాఁడు.
హలిని. సం తతిగొఱ్ఱు†.
హలిప్రియ. సం. కల్లు.
హలిప్రియము. సం. కడిమి†.
హల్కా. అల్పము, నీచము.
హల్య. సం. నాఁగళ్ల సమూహము.
హల్యము సం దున్నినపొలము
హల్లకము. సం ఎఱ్ఱకలువ.
హల్లకల్లోలము రూ అల్లకల్లోలము.
హల్లాసేయు. అ క్రి. లగ్గయెక్కు.
హల్లీసకము. సం. స్త్రీల మండలాకార నృత్యము.
హల్లులు. సం. వ్యంజనాక్షరములు. [?]
హల్లోహలము. సం.² అధికము;కలవరము; చీకాకు, ఉప్పొంగుట; తొట్రుపాటు.
హవణించు. ప్రే. అలంకరించు; ధరించు చక్కఁబఱచు; ఉంచు.
హవణింపు. అలంకరణము.
హవణిక. అలంకారము; అవధానము.
హవణిల్లు అ. క్రి. ప్రకాశించు; విజృంభించు.
హవణు. ఒప్పిదము.
హవనము. సం. హోమము.
హవనీయము. సం. విణ. హోమము చేయఁదగినది.
హవము. సం. ఆజ్ఞ; పిలుపు; యజ్ఞము.
హవాలా. హిం. అధీనము.
హవిర్భుక్కు. సం. అగ్ని.
హవిష్యము. సం. హవిస్సు; నెయ్యి.
హవిస్సు. సం. అగ్ని హోత్రమునందు వేల్చుటకు ఇవురఁబెట్టినయన్నము; హోమయోగ్యమైనద్రవ్యము; నెయ్యి.
హవుసు రూ హౌసు
హవుసుకాఁడు. భోగి; విటుఁడు; సౌందర్యవంతుఁడు
హవ్యము. సం. దేవతలకీయఁదగినయన్నము
హవ్యవాహనుఁడు, హవ్యవాహుఁడు సం. అగ్నిహోత్రుఁడు. రూ. హవ్యవాట్టు. [భేదము.
హసంతి. సం. కుంపటి; ఒకమల్లె; శాకినీ
హసదు. విణ అప్ర. దొడ్డవాఁడు.
హసనము. సం. నవ్వు; హాస్యరసము.
హసని. సం. హోమకుండము; కుంపటి.
హసము. సం నవ్వు; హాస్యరసము.
హసాదు. అవ్య జయ జయ శబ్దముతో గొప్పవారిని సంబోధించుపదము; గొప్పవారి యాజ్ఞను విధేయులు మంచిదని యంగీకరించియుండుట యందును వచ్చును.
హసావళి నిచోళము, దుప్పటి
హసించు. సం అ క్రి. నవ్వు.
హసితము. సం. అట్టహాసము; నవ్వు. విణ. వికసించినది; నవ్వినది.
హస్త. సం. హస్తనక్షత్రము.
హస్తతలము సం. అఱచేయి.
హస్తము. సం. చేయి; ఏనుఁగుతొండము; మూర; మూరెఁడు; (కేశపర్యాయములకు పరమైనపుడు) వాని సమూహము (కేశహస్తము మొ.)
హస్తవారణము. సం చేతితో అడ్డగించుట; చంపవచ్చిన వాని నడ్డగించుట.
హస్తి. సం. ఏనుఁగు.
హస్తినఖము. సం. పట్టణపువాకిట వాటముగా నేర్పఱచినమట్టిదిబ్బ; కోటబురుజు
హస్తిన(నా)పురము. సం. ఢిల్లి.
హస్తిని. సం. ఆఁడుఏనుఁగు; ఢిల్లి; స్త్రీ జాతి విశేషము.
హస్తినీపురము. సం. ఢిల్లి.
హస్తిపకుఁడు. సం. మావటివాఁడు.
హస్తిపురము. సం. ఢిల్లి.
హస్తిమశకాంతరము. సం. ఏనుఁగునకు దోమకుఁగల వాసి.

హస్తిమల్లము సం. ఐరావతము.
హస్తిమల్లుఁడు సం. వినాయకుఁడు.
హస్త్యారోహుఁడు సం మావటీఁడు
హళంది. రూ. అళఁది.
హళహళి—క. త్వర.
హళాహళి. కలకలధ్వని; త్వర; శౌర్యము.
హళ్లి. అభావమును తెలుపుగుర్తు.

## హా

హా. సం. అవ్య. విషాదవిస్మయశోకాదులను తెలుపునది
హాకిము హిం. యజమాని; సేనానాయకుఁడు; వైద్యుఁడు. [ముగు.
హాజరు హిం విశ. వచ్చియున్న, ప్రత్యక్ష
హాజారము. ఆస్థానము.
హాటకగర్భుఁడు. సం. బ్రహ్మ.
హాటకము. సం. బంగారము; ఉమ్మెత్త†.
హాని. సం తక్కువగుట; కీడు
హాషిక. రూ. ఆమిక.
హాయనము. సం. సంవత్సరము; అగ్నిజ్వాల; ధాన్యవిశేషము.
హాయి. సుఖము.
హారకుఁడు. సం. దొంగ; జూదరి. విశ. దోఁచుకొనువాఁడు.
హారతి ఆరతి, నీరాజనము.
హారము. సం. హారిచరిత్రము; ముత్యాలదండ; యుద్ధము. విశ. మనోహరము.
హారి. సం. ముత్యము; పథికజనసమూహము విశ. రమ్యమయినది; హరించువాఁడు; హారముగలవాఁడు.
హారిద్రము. సం. కడిమి†, పసుపువర్ణము. విశ. పచ్చనిది.
హారీతము. సం. పచ్చపిట్ట; కపటము.
హారీతుఁడు. సం ఒకముని.
హారువు. జూదమునందలి పరిభాష.
హార్దము. సం. స్నేహము; అభిప్రాయము
హార్యము. సం తాండ్ర†. విశ. హరింపఁదగినది.
హాల. సం. కల్లు.
హాలము. సం. నాఁగేలు.
హాలహలము. సం హాలాహలవిషము.
హాలాహలము. సం. నలికండ్లపాము; బల్లి; శివుఁడుకంఠమందుధరించినవిషము.
హాలికుఁడు సం. సేద్యకాఁడు రూ. హాలికుఁడు [రము.
హాలుసాలు. హిం. నడచుచున్న సంవత్స
హాలెము. అత్యంతము.
హావడి. ఉపద్రవము.
హావము. సం. భ్రూనేత్రాదివికారములచే కొంచెము తెలియఁదగినమనోవికారము; స్త్రీలశృంగారచేష్ట.
హావళి. ఉపద్రవము.
హాస. క్రొత్త.
హాసము. సం. నవ్వు, (ఇది స్మితము, హసితము, విహసితము, ప్రహసితము, అపహసితము, అతిహసితము అని యాఱువిధములుగలది) హాస్యరసము; ప్రకాశము
హాసించు సం. అ క్రి. నవ్వు.
హాసిక. సం. నవ్వు.
హాస్తికము. సం. హస్తిసమూహము.
హాస్తినము. సం. ఢిల్లి.
హాస్యము సం. నవ్వు; హాస్యరసము
హాస్సిలు. హిం. పన్ను.
హాహా. సం అవ్య. ఆశ్చర్యమును దుఃఖమును తెలుపును.
హాహుఁడు. సం ఒక దేవగాయకుఁడు.
హాళి. ఆసక్తి, సంతోషము.

## హి

హింగునిర్యాసము. సం. ఇంగువరసము; వేఁపచెట్టు.
హింగుపత్రి ఇంగువాకు†.
హింగువు సం. ఇంగువ.
హింగుళము. సం. ఇంగిలీకము.
హింగుళి సం. ముండ్లములక†.
హింజలము. సం. నిరుగన్నేరు†.
హిండనము. సం. భ్రమణము; రతి; గతి; వ్రాయుట; క్రీడ.
హింతాలము. సం. గిఱకతాడు†.
హిందూ. హిందువు ?
హిందోళము. సం. ఒకరాగము; డోలి.
హింస. సం. చంపుట; దొంగిలించుట కట్టుట కొట్టుట మొ.
హింసకుఁడు. సం. విశ. హింసించువాఁడు

హింసనము సం. హింసించుట.
హింసించు. సం. స. క్రి. చంపు, బాధించు.
హింసితుఁడు. సం. విణ హింసింపఁబడినవాఁడు.
హింస్ర. సం. ఒక చెట్టు; జటామాంసి; వస; నాడి.
హింస్రము. సం విణ. చంపెడిజంతువు.
హిక్క. సం. ఎక్కిలి, వెక్కిలి, ఒక వ్యాధి.
హిజరి. హిం. మహమ్మదీయశకము
హిజారు కాలికి తొడిగికొను చట్ట.
హిజ్జలము సం. ఎఱ్ఱగన్నెరు†.
హిడింబారి. సం. భీముఁడు.
హితము సం. విణ పథ్యము; మేలుచేయునది; ధరింపఁబడినది, పోయినది; ఇష్టమైనది.
.హితవరి. రూ. ఇతవరి.
హితవు హితము, ఇతవు.
హితుఁడు. సం. విణ. ఆప్తుఁడు, హితము చెప్పువాఁడు; ఇష్టుఁడు.
హిమ. సం. చిట్టేలకి†.
హిమకరుఁడు, హిమధాముఁడు } సం. చంద్రుఁడు
హిమము. సం మంచు; హేమంతఋతువు చందనము†. విణ. చల్లనిది.
హిమవంతము, హిమవంతుఁడు } సం. హిమవత్పర్వతము, నగాధిరాజు.
హిమవాలుక. సం, కర్పూరము.
హిమాంబువు. సం. మంచునీరు; పన్నీరు.?
హిమాంశువు. సం. చంద్రుఁడు.
హిమాచలము. సం. మంచుకొండ. రూ హిమాద్రి మొ.
హిమాని. సం. హిమసమూహము.
హిమాలయము. సం హిమవత్పర్వతము
హిమావతి సం. రెడ్డివారి నానఁబ్రాలు†.
హిమాహ్వయము. సం. కర్పూరము
హిమిక సం, గడ్డిగట్టఁబడిన మంచు
హిరణ్మయము. సం. ఒకవర్షము విణ సువర్ణవికారమైనది.
హిరణ్యగర్భుఁడు. సం. బ్రహ్మ.
హిరణ్యబాహువు. సం. శివుఁడు.
హిరణ్యము. సం. బంగారము; మాడ; ధనము; గవ్వ; రేతస్సు.
హిరణ్యరేతసుఁడు సం అగ్ని; సూర్యుఁడు, శివుఁడు. రూ. హిరణ్యరేతుఁడు.
హిరణ్యవాహము. సం. శోణనదము.
హిరాణీలు బ. తురకలలో నొకజాతి.
హిలమోచిక. సం. చిలుకకూర.
హిహి. అవ్య. ఇసీ

## హీ

హీనము. సం. విణ తక్కువైనది; అల్పమైనది, నీచమైనది; దూఱఁదగినది, విడువఁబడినది
హీనుఁడు. సం తక్కువవాఁడు; నీచుఁడు
హీర. సం. చీమ; లక్ష్మి.
హీరము. సం వజ్రరత్నము.

## హు

హుంకరించు సం. అ. క్రి. హుమ్మని ధ్వనించు.
హుంకారము. సం. హుమ్మనిధ్వనించుట.
హుంకారించు. సం అ. క్రి. హుంకారముచేయు.
హుంకృతి సం. హుంకారము
హుండీ హిం సొమ్మిచ్చుటకాజ్ఞాపత్రి.
హుకుమతి. హిం. ఆజ్ఞ.
హుకుము హిం ఆజ్ఞ; ఆజ్ఞాపత్రము.
హుజూరు హిం. సముఖము, సమక్షము
హుటాహుటి. అతివేగము విణ. వేగవంతము
హుడుక్కము సం ఉడుక, దక్కి.
హుడుకు. ఉడుక.
హుతభుక్కు. సం అగ్నిహోత్రుఁడు.
హుతవహుఁడు, హుతాశనుఁడు, హుతాశుఁడు } సం అగ్ని, అగ్నిహోత్రుఁడు
హుమా-యి గుఱ్ఱము.
హురుమంజి మౌక్తికము
హురుమత్తు విణ గొప్ప, పెద్ద.
హురుముంజి(జీ) ఆర్మజ్ దేశము.
హుర్మత్తు. విణ. గొప్ప, పెద్ద
హుర్మంజి రూ. హురుముంజి
హుసార, హుసారు } హిం. జాగ్రత్త రూ హుషారు
హుళక్కి. వా. హుళిక్కి.

హుళికి } అభావము; అసత్యము
హుళిక్కి }

## హూ

హూ ఆవులించుట యందగు ధ్వన్యను కరణము
హూణభాష సం ఇంగ్లీషుభాష.
హూణము. సం దేశవిశేషము; మ్లేచ్ఛ జాతి విశేషము.
హూతము. సం. విణ. పిలువఁబడినది.
హూతి. సం. పిలుపు
—హూర్ఛనము సం. వంకర.
హూహువు సం ఒకానొక దేవగాయకుఁడు
హూహూ. దే చలియందగుధ్వన్యనుకరణము

## హృ

హృతము. సం. విణ హరింపఁబడినది.
హృతి. సం. హరించుట.
హృదయంగమము. సం. విణ. సమంజసము, వినుటకింపైనమాట; మనోహరము.
హృదయము సం మనస్సు; అభిప్రాయము; గుండెకాయ; ఱొమ్ము.
హృదయాళువు సం. విణ. మంచిమనస్సు కలవాడు. [ఱొమ్ము.
హృది సం మనస్సు; గుండెకాయ,
హృద్య. సం. వృద్ధియనెడి ఔషధి.
హృద్యము. సం. విణ. మనసుకింపైనది, మనసుకు హితమైనది; మనసునందు పుట్టినది; ప్రియమైనది, ఇష్టమైనది
హృషీకము. సం. ఇంద్రియము.
హృషీకేశుఁడు. సం విష్ణువు.
హృష్టి. సం. సంతోషము.
హృష్టుఁడు సం విణ సంతోషించినవాడు

## హె

హెగ్గడి. కొజ్జా, అంతఃపురపు కావలివాఁడు; అంతఃపురపు కావలికత్తె. బ హెగ్గళ్లు
హెగ్గడికత్తె అంతఃపురపు కావలికత్తె.
హెగ్గడికాఁడు. అంతఃపురపు కావలివాఁడు
హెగ్గడీఁడు హెగ్గడికాఁడు [గుణించు.
హెచ్చించు. స. క్రి. వృద్ధిపొందించు;
హెచ్చిరిల్లు. రూ. ఎచ్చిరిల్లు.
హెచ్చిల్లు. అ. క్రి. వర్ధిల్లు రూ. హెచ్చిలు.
హెచ్చరించు. రూ. ఎచ్చరించు.
హెచ్చరిక. రూ. ఎచ్చరిక.
హెచ్చరికించు. రూ. ఎచ్చరికించు.
హెచ్చు. రూ. ఎచ్చు.
హెచ్చుఆవలి. తారస్వరము
హెత్తు. ఇం విణ పయినుండు.
హెడ్మాష్టరు ఇం. పాఠశాలా ప్రధానోపాధ్యాయుఁడు.

## హే

హేజీబు. మంత్రి
హేడుఁడు సం. హెగ్గడి ౨ విణ. మూర్ఖుఁడు.
హేతి సం. అగ్నిజాల, సూర్యకిరణము; ఆయుధము.
హేతువు సం కారణము [మంచు కాలము
హేమంతము. సం హేమంతఋతువు,
హేమకారుఁడు. సం అగసాలెవాఁడు.
హేమదుగ్ధకము సం మేడి†
హేమపుష్పకము సం అశోకము†; సం పెంగ†; లొద్దుగు†.
హేమపుష్పిక సం అడవిమొల్ల†.
హేమము. సం. బంగారు; ఉమ్మెత్త†.
హేమలంబ. సం. ఒకసంవత్సరము.
హేమాంగుఁడు. సం. బ్రహ్మ; గరుత్మంతుఁడు
హేమాద్రి సం మేరుపర్వతము.
హేమాహేమీలు. బ విణ అధికులు, గొప్పవారు
హేమించు సం. అ. క్రి. బంగారమగు.
హేయము సం. విణ విడువఁదగినది.
హేరంబుఁడు. సం. వినాయకుఁడు; శౌర్యగర్వితుఁడు.
హేర(రా)వళి. పాదపన్నెకోక.
హేరామి. హింసించుట, ఉపద్రవపెట్టుట.
హేరాళము. సం. విణ. అతిశయమైనది.
హేల సం స్త్రీల విలాసము; శృంగార చేష్ట; తిరస్కారము.
హేలాగతి. సం. అవలీల.
హేవాకము. సం. చిద్రూపము.?

హేష. సం. (గుఱ్ఱముయొక్క) సకిలింత.
హేషించు. సం. అ. క్రి. గుఱ్ఱము సకిలించు
హేషితము. సం. హేష.
హేళనము సం. అపహాస్యము, అవమానము
హేళి సం. సూర్యుఁడు; హేల.

## హై

హైన్యము. సం. హీనత్వము
హైమనము సం. మార్గశీర్ష మాసము; హేమంతఋతువు; షష్టికధాన్యము. విణ. విణ. మంచుచేతఁగలిగినది.
హైమము సం. పేకువన మంచు వలనఁగలిగిన జలము. విణ మంచుచేత కలిగినది; బంగారుచేత కలిగినది.
హైమవతి సం. పార్వతీదేవి; గంగానది; కరక†; తెల్లవస†; రెడ్డివారి నానఁ ప్రాలు†.
హైయంగవీనము. సం అప్పుడుచిలికితీసిన ఆవువెన్న; ఆవెన్న కాఁచిన నెయ్యి
హైరాను హిం విణ. తొందరపడిన; ఎటుతోఁచని.

## హొ

హొ. విణ హోయన్నశబ్దము యొక్క లుప్త రూపము.
హొంజూబిలీ. సువర్ణోత్సవము, ఏఁబది యేండ్లపండుగ.
హొంత పరిశ్రమము
హొంతకాఁడు } జెట్టివాఁడు; మాయల
హొంతకారి } మారి. ?
హొంబట్టు. బంగారపుపట్టు. [యిత్తడి.
హొన్నిత్తడి. రాజరీతి, బంగారును బోలిన
హొన్ను. బంగారు.
హొన్నుచాయగలాఁడు. లక్ష్మణుఁడు.
హొమ్మ విణ. ఒమ్ము
హొయలు విలాసము.
హొయలుకాఁడు అందగాఁడు.
హొయలుబండి. గాడీ.
హొరంగు. విలాసము.
హొరవలి. హేరవళి.

## హో

హో. పిలుచుటయందగు ధ్వన్యను కరణము అవ్య. ఆశ్చర్యార్థకము.
హోడము సం. నావ, ఓడ
హోత సం. ఋగ్వేదము తెలిసిన ఋత్విక్కు; హోమము చేయువాఁడు.
హోత్రి. సం శివుని అష్టమూర్తులలో నొకటి, యజమానుఁడు.
హోదా. హిం. ఉద్యోగము; అధికారము.
హోమము సం. వైశ్వదేవము, దేవయజ్ఞము; అగ్నియందు వేల్చుట. [ద్రవ్యము.
హోమ్యము సం. నెయ్యి విణ హోమ
హోర సం శాస్త్రవిశేషము; రెండునర గడియకాలము; గంట; లగ్నము; రేఖాభేదము; రాశ్యర్థము ఉపాయము. ?
హోరాట. ఆటోపము, సంభ్రమము.
హోరాహోరి. క్రి. విణ. అవిరామము; తెప్పగా ? [నుకరణము.
హోరు గ్రా. వాయువుయొక్క ధ్వన్య
హోలాక } సం. వసంతోత్సవము,
హోలిక } హోలి
హోళి. కామునిపండుగ కడపటినాఁడు తగులఁబెట్టుటకై పోగుచేసెడి గడ్డికంప.
హోళిగ. భక్ష్యవిశేషము.
హోళిపండుగ. కామునిపండుగ.

## హౌ

హౌదా హిం అంబారి; ఏనుఁగుమీఁది ఆస్తరణము; చేడోలు.
హౌసు సొగసు; ఒయ్యారము.
హౌసుకాఁడు. సొగసుకాఁడు, ఒయ్యారకాఁడు. [కీయ ప్రజాసభ.
హౌసాఫ్‌కామన్సు ఇం ఇంగ్లండులోని

## హ్ర

హ్రదము. సం (నీరూరెడి) లోఁతుమడుగు.
హ్రదిని. సం. ఏఱు.
హ్రసిష్ఠము. సం. విణ మిక్కిలిహ్రస్వమైనది.
హ్రస్వగవేధుక. సం. లీలు†.

హ్రస్వము. సం. లఘ్వక్షరము విణ. కుఱుచ, పొట్టి; కొంచెము.
హ్రస్వాంగము. సం. జీవకము†.

## హ్రా

హ్రాదిని సం వజ్రాయుధము; ఏఱు; మెఱుపు; అందుగు†.
హ్రానము. సం. తగ్గుదల.

## హ్రి

హ్రిణీయ సం. సిగ్గు.

## హ్రీ

హ్రీ. సం. సిగ్గు, పార్వతీదేవి.
హ్రీణము సం విణ సిగ్గునొందినది.
హ్రీణుఁడు సం విణ సిగ్గుపడ్డవాఁడు.
హ్రీతము సం విణ. హ్రీణము
హ్రీతుఁడు. సం. విణ. సిగ్గుపడ్డవాఁడు.
హ్రీబేరము. సం. కురువేరు†.

## హ్రే

హ్రేష సం. హేష.

## హ్లా

హ్లాదనము సం. సంతోషించుట; సంతోషము.
హ్లాదము. సం. సంతోషము.
హ్లాదిని. సం అందుగు; ఆనందభైరవి, పరాశక్తి, చిచ్ఛక్తి.

ఇది శ్రీమన్మహేశ్వర పదపద్మారాధనపారీణ తత్కరుణాకటాక్షలబ్ధ నవనసాహిత్యాంధ్రగీర్వాణకవితాచాతురీధురీణ ఉద్భటారాధ్యాన్వవాయగురుమల్లికార్జున భక్తిపరాయణ వైశ్యకులపద్మాకరపద్మమిత్ర మామిడివంశపాథోరాశినిశీథినీకళత్ర వ్యాళకూళనగోత్రపవిత్ర విద్వదనుగ్రహపాత్ర భద్రమాంబాసూర్యనారాయణపౌత్ర విజయలక్ష్మివేంకనార్యపుత్ర వేంకటార్యవిరచితంబగు నాంధ్రదీపికానామకగ్రంథంబునందు సర్వంబును సమాప్తము.

(ఇయ్యది శాలివాహనశకవర్షంబులు ౧౮౨౯ అగు వర్తమాన వ్యావహారిక చాంద్రమానాక్షయనామసంవత్సర వైశాఖ శు౧౧ శుక్రవారము ది ౨౨ మేయి అన ౧౯౦౭ సంవత్సరమున సంపూర్ణము చెయ్యబడ్డది )

ఓంతత్సత్।

Vignana ... Ac. No 25091

చెన్నపురి-శ్రీ లక్ష్మీ-దేవనాగరి ప్రెస్సులయందు ముద్రితము.

# శబ్దార్థ కల్పతరువు

జగద్గురువులచేతను దేశనాయకులచేతను మహాత్ములచేతను పండితప్రకాండముల చేతను పత్రికలచేతను ప్రశంసింపబడిన ఏకైక సంస్కృతసంస్కృతాంధ్రమహాకోశము.

ఇప్పుడి రాష్ట్రపతి రాధాకృష్ణ మహోదయులచే అభిమానించి అభినందించి ఆవిష్కరింపబడెను. ప్రతి గ్రంథాలయమునను ప్రతి పాఠశాలలోను అవశ్యము ఉండ వలసినదిగా విద్యాశాఖ వారిచేత అప్రూవుడు చేయబడినది.

శబ్దార్థకల్పతరువు-అభిప్రాయములు కొన్నిమాత్రము—

"వ్యుత్పన్నానాం వ్యుత్పిత్సూనాంచ మహాంతముపకారం కల్పయత్యయం మహాన్ కోశః" శృంగేరి శ్రీ జగద్గురు శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వాములవారు.

"తత్రభవద్భిః సుమహత్తర మహర్ఘం కార్యం సంపాదితమ్"

శ్రీ [illegible] శంకరాచార్యులవారు.

"ఏతాదృగ్గ్రంథ నిర్మాణం వాఙ్మయతపఃకల్పమేవ"

గురుజీ శ్రీ మా. సదాశివరావ్ గోళ్వల్కర్.

"ఆప్‌కే ఇస్ గ్రంథసే ఆంధ్ర సాహిత్యకీ శ్రీ వృద్ధి హోగీ"

శ్రీ [illegible] గారు.

"కోశాంతర గవేషణక్లేశాపహారీ కోశోఽయమ్"

శ్రీ సచ్చిదానందేంద్ర సరస్వతీ స్వాములవారు.

"పండితానాం విద్యార్థినాంచమహతే ఉపయోగాయ భవతి" శ్రీ సి కుంజన్ రాజా

"సముపలభ్యాహమిమం సాక్షాత్కల్పతరుమివానందమానంద మన్వభవమ్"

శ్రీ ముదిగొండ వేంకటరామ శాస్త్రిలవారు.

"ఈ కల్పతరువు సారస్వతాంబరమున నొక యుజ్జ్వలతార"

శ్రీ పల్లెపూర్ణ ప్రజ్ఞాచార్యులవారు.

"ఈగ్రంథము ప్రతిగ్రంథాలయమును ప్రతివిద్యానిరతుని కరకమలము నలంకరించును"

శ్రీ జటావల్లభుల పురుషోత్తముగారు.

"ఈప్సిత పదార్థ ప్రదానమున ఇది నిజముగా కల్పతరువే."

శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిలవారు.

"ఈనిఘంటువును ప్రకటించి తాము ఆంధ్రలోకమునకు అపారముగా ఉపకరించితిరి." శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారు.

"ఈ నిఘంటువు మహోపకారకమైనది" శ్రీ బత్తుల కామాక్షమ్మగారు.

"ఆంధ్ర సాహిత్యములకు మీరు చేసిన సాహాయ్యము మఱవఁదలఁచికొనినను మఱవఁబడదు" శ్రీ వేటూరి శివరామ శాస్త్రిలవారు.

"ఇది సామాన్య గ్రంథముగాదు. 'భూలోకకల్పతరువే."

ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్యులవారు.

శ్రీ వాసవీ గ్రంథప్రచారణ సమితి

మచిలీ పట్టణము.